GOVERNMENT OF TAMILNADU

పదవ తరగతి

STANDARD TEN

సాంఘిక శాస్త్రము

SOCIAL SCIENCE

TELUGU MEDIUM

Department of School Education

Untouchability is Inhuman and a Crime

10th_History_Unit_1.indd 1 22-03-2023 13:26:58

Government of Tamil Nadu

First Edition - 2019

Revised Edition - 2020, 2022, 2023

Reprint - 2021, 2024

(Published under New Syllabus)

Content Creation

State Council of Educational
Research and Training
© SCERT 2019

Printing & Publishing

Tamil NaduTextbook and
Educational Services Corporation

www.textbooksonline.tn.nic.in

10th_History_Unit_1.indd 2 22-03-2023 13:26:58

ఈ పుస్తకమును ఎలా ఉపయోగించాలి

అభ్యసన లక్ష్యాలు
పాఠ్యభాగ పరిమితి అందించబడి ఉంటుంది.

పరిచయం
పాఠ్యభాగములో చర్చించబోవు అంశము పరిచయం చేయబడుతుంది.

QR కోడ్
దృశ్య మరియు శ్రవణ పరికరముల సహాయంతో అనుభవాత్మక అధ్యయనమును విద్యార్థులలో కలిగిస్తుంది.

మీకు తెలుసా?
పాఠ్యాంశమునకు సంబంధించిన అదనపు సమాచారమును పెట్టె రూపంలో అందించి విద్యార్థుల ఉత్సాహాన్ని పెంపొందిస్తుంది.

సంక్షిప్త సమాచారం
విద్యార్థులు సంక్లిష్ట సమాచారాన్ని సరళంగా నేర్చుకొనే విధంగా దృశ్య అంశాలు అందించబడి ఉంటుంది మరియు క్లిష్ట అంశాలను సులభంగా గ్రహించునట్లు ఇవ్వబడి ఉంటుంది.

చరిత్రతో సరదా
'చేయుట ద్వారా నేర్చుట' కొరకు ఇవ్వబడిన కృత్యాలు వ్యక్తిగతంగా గానీ సమూహాలుగా గానీ చేయదగినవి.

సారాంశము
పునఃశ్చరణ కొరకు చిన్న చిన్న వాక్య రూపంలో ముఖ్యమైన అంశాలు వివరించబడి ఉంటుంది.

మూల్యాంకనం
స్వీయ-అభ్యాసము మరియు స్వీయ మూల్యాంకనం కొరకు ఇవ్వబడినది.

పదకోశం
అర్థం తెలియని పదాలు మరియు సాంకేతిక పదాలు సారాంశం చివరన స్పష్టత కొరకు వివరించబడి ఉంటాయి

పరిశీలనా గ్రంథాలు
అంతర్జాల వనరుల నుండి మరింత అభ్యసన కొరకు ఇవ్వబడిన పుస్తకముల జాబితా

అంతర్జాల కృత్యము
కృత్యాలను అభ్యసించడానికి వైజ్ఞానిక సాంకేతికతను ఉపయోగించుట ద్వారా విద్యార్థులు పాఠ్యభాగమునకు సంబంధించిన అంకాత్మక వనరులను పొందగలరు.

10th_History_Unit_1.indd 3 22-03-2023 13:26:59

విషయ సూచిక

అధ్యాయము	పాఠ్య శీర్షిక	పుట సంఖ్య	నెల
	చరిత్ర		
1	మొదటి ప్రపంచ యుద్ధం మరియు దాని పరిణామాలు	01	జూన్
2	రెండు ప్రపంచ యుద్ధముల మధ్య ప్రపంచము	17	జూలై
3	రెండవ ప్రపంచ యుద్ధం	28	జూలై
4	రెండవ ప్రపంచయుద్ధం తర్వాత ప్రపంచము	41	ఆగష్టు
5	19 వ శతాబ్దంలో సాంఘిక మరియు మత సంస్కరణోద్యమములు	55	ఆగష్టు & సెప్టెంబరు
6	ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకముగా తమిళనాడులో జరిగిన తొలి తిరుగుబాట్లు	66	అక్టోబర్
7	వలసపాలన వ్యతిరేక ఉద్యమములు మరియు జాతీయవాదం పుట్టుక	78	అక్టోబర్
8	జాతీయ వాదము – గాంధీ శకము	93	నవంబర్
9	తమిళనాడులో స్వాతంత్ర్య పోరాటం	111	నవంబర్
10	తమిళనాడులో సాంఘిక మార్పులు	122	నవంబర్ & డిసెంబర్
	భూగోళశాస్త్రము		
1	భారతదేశం – ఉనికి, నైసర్గిక స్వరూపం మరియు నదీ పరివాహక వ్యవస్థ	136	జూన్
2	భారతదేశము – శీతోష్ణస్థితి మరియు సహజ వృక్షజాలము	151	జూన్
3	భారతదేశం – వ్యవసాయం	162	జూలై
4	భారతదేశం – వనరులు మరియు పరిశ్రమలు	179	ఆగష్టు
5	భారతదేశం – జనాభా,రవాణా, సమాచార వ్యవస్థ మరియు వాణిజ్యం	196	ఆగష్టు
6	తమిళనాడు – భౌతిక భూగోళశాస్త్రం	211	అక్టోబర్
7	తమిళనాడు – మానవ భూగోళశాస్త్రం	231	నవంబర్

10th_History_Unit_1.indd 4 22-03-2023 13:26:59

పౌరశాస్త్రం			
1	భారత రాజ్యాంగము	251	జూన్
2	కేంద్ర ప్రభుత్వము	260	జూలై
3	రాష్ట్ర ప్రభుత్వము	271	ఆగష్టు
4	భారతదేశపు విదేశాంగ విధానము	281	అక్టోబర్
5	భారతదేశ అంతర్జాతీయ సంబంధాలు	290	నవంబర్
అర్థశాస్త్రము			
1	స్థూల దేశీయోత్పత్తి మరియు దాని పెరుగుదల : ఒక పరిచయం	305	జూన్
2	ప్రపంచీకరణ మరియు వర్తకము	316	జూలై
3	ఆహార భద్రత మరియు పౌష్టికాహారం	325	ఆగష్టు
4	ప్రభుత్వము మరియు పన్నులు	335	అక్టోబర్
5	తమిళనాడులోని పారిశ్రామిక సమూహాలు	343	నవంబర్

B5CT8

అంతర్జాల పుస్తకము

BGVN1

మూల్యాంకనము

10th_History_Unit_1.indd 5 22-03-2023 13:26:59

చరిత్ర

అధ్యాయం - 1

మొదటి ప్రపంచ యుద్ధం మరియు దాని పరిణామాలు



అభ్యసన లక్ష్యాలు

మనం తెలుసుకోవలసినది:

- వలసరాజ్యాల ఆధిక్యత కొరకు ఐరోపా గొప్ప శక్తుల మధ్య శత్రుత్వము, ఘర్షణలకు దారి తీసిన విధము.
- తూర్పు ఆసియాలో జపాను బలమైన మరియు మరింత శక్తివంతమైన దేశంగా ఆవిర్భవించుట.
- ఆఫ్రికాపై వలస వాదం (Colonialism) యొక్క ప్రభావం.
- మొదటి ప్రపంచయుద్ధ కారణాలు, యుద్ధక్రమము మరియు దాని ఫలితాలు.
- వర్సైల్స్ ఒడంబడిక మరియు దాని నిబంధనలు.
- రష్యా విప్లవము యొక్క కారణాలు, గమనము మరియు ఫలితాలు.
- నానాజాతి సమితి స్థాపన, పనితీరు మరియు వైఫల్యము.

5TMGF

పరిచయం

1914వ సంవత్సరమును ప్రపంచ చరిత్రలోనే ఒక గొప్ప మలుపుగా చెప్పవచ్చు. 1789 లో మొదలైన రాజకీయ మరియు సామాజిక మార్పులు 1914 లో ప్రారంభమైన మొదటి ప్రపంచ యుద్ధంనాటికి ఉచ్ఛస్థాయికి చేరి 20వ శతాబ్దపు గమనానికి ఒక రూపాన్ని తీసుకొచ్చెను. కాబట్టి చరిత్రకారులు దీనిని "సుదీర్ఘ 19వ శతాబ్దం" అని పిలిచిరి. ఇది ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక వనరులను ఆకర్షించిన తొలి పారిశ్రామిక యుద్ధం. అంతేకాకుండా అధిక సంఖ్యలో పౌరులను కూడా భాదింపులకు గురి చేసినది. ఈ యుద్ధం వల్ల ప్రపంచ రాజకీయ పటము పునర్నిర్మించబడినది. యుద్ధం చివరిలో మూడు ప్రధాన సామ్రాజ్యాలు శిధిలమై కనిపించెను అవి: జర్మనీ, ఆస్ట్రియా – హంగేరి మరియు ఒట్టోమన్లు. రష్యా విప్లవం ఈ యుద్ధ ఫలితంగా రూపొందిన అతి పెద్ద సంఘటన. ఈ విప్లవం ప్రపంచ చరిత్రలోనే ప్రత్యేకతను పొందిన విప్లవాలలో ప్రధానమైనదిగా నిలిచెను. మొట్టమొదటిసారి ప్రపంచ దేశాలు నానాజాతి సమితి ద్వారా ప్రపంచ శాంతిని నెలకొల్పుటకు ప్రయత్నించినవి.

1.1 వలస స్థావరాల కొరకు పోటీ

పెట్టుబడిదారీ దేశాలు మార్కెట్ల కొరకు పోటీపడుట

పెట్టుబడిదారీ పరిశ్రమల యొక్క లక్ష్యం మరింత ఎక్కువగా ఉత్పత్తి చేయడమే. ఈ విధంగా ఉత్పత్తి చేయబడిన మిగులు సంపదను పరిశ్రమలు, రైలు మార్గాలు, ఆవిరి నౌకలు నిర్మించుటకు మరియు ఇలాంటి ఇతర నిర్మాణాల కొరకు ఉపయోగించిరి. 19వ శతాబ్దపు ద్వితీయార్ధంలో సమాచార వ్యవస్థ మరియు రవాణా రంగంలో ఏర్పడిన విప్లవం ఆఫ్రికా మరియు ఇతర ప్రాంతాలలో ఐరోపా విస్తరణకు దోహదపడెను.

19వ శతాబ్దపు ఆశ్చర్యకరమైన విషయం ఏమనగా ఐరోపా ఆధిపత్యశక్తిగా ఉద్భవించడం. అదే సమయంలో ఆసియా మరియు ఆఫ్రికా వలసస్థావరాలుగా మారి దోపిడీలకు గురి కావడం. ఐరోపాలో ఇంగ్లాండు సర్వోన్నతమైన స్థానాన్ని పొందడంతో పాటు ప్రపంచ పెట్టుబడిదారి దేశాలకు నాయకత్వం వహించెను. మార్కెట్లు మరియు ముడిపదార్థాల అవసరాలు (Demands) నిరంతరం పెరుగుతూ ఉన్నందువల్ల వాటి దోపిడిల కొరకు తమ సామ్రాజ్యాన్ని విస్తరింపజేయాలని పెట్టుబడిదారి దేశాలు ప్రపంచ వ్యాప్తంగా పోటీకి దిగాయి.

10th_History_Unit_1.indd 1 22-03-2023 13:26:59

పెట్టుబడిదారీ గుత్తాధిపత్య ఆరంభం

1870 తరువాత పరిశ్రమలు మరియు వస్తు మార్కెట్లలో ఆర్థిక లాభాలను ఆకాంక్షించే పెట్టుబడి జత కావడమే సామ్రాజ్యవాద ముఖ్య లక్షణం. ఇది 19వ శతాబ్ధపు ద్వితీయార్ధంలో స్పష్టంగా కనిపించినది. స్వేచ్ఛా వాణిజ్యమనే ప్రాచీన భావనలు పతనమయ్యెను. అమెరికాలో సహకార సంస్థలు, జర్మనీలో వ్యాపార సంస్థల కూటమి ఉండెను.

సహకార సంస్థ అనునది వస్తువులను ఉత్పత్తి చేసి పంపిణీ చేయుటలో నిమగ్నమైన ఒక పారిశ్రామిక సంస్థ. ఇవి తమ సొంత ప్రయోజనముల కోసం వస్తు సరఫరా మరియు ధరలపై అధిక నియంత్రణ కలిగి ఉంటుంది.

సామ్రాజ్యవాదం మరియు దాని ముఖ్య లక్షణాలు

పెట్టుబడిదారీ విధానం అనివార్యంగా సామ్రాజ్యవాదమునకు దారితీసింది. పెట్టుబడిదారీ విధానపు అత్యున్నత దశయే సామ్రాజ్యవాదం అని లెనిన్ తెలిపెను. వలస స్థావరములు మిగులు ఉత్పత్తి వస్తువులకు మార్కెట్లుగానే కాకుండా ఇతర కారణములుగా కూడా ఉపయోగపడినవి. సామ్రాజ్యవాదం కేవలం వలస స్థావరాలే కాదు, ఇది ఒక సైనికీకరణ మరియు సంపూర్ణ యుద్ధానికి సంబంధించి ఒక పరిపూర్ణ వ్యవస్థగా మారెను.

1.2 సామ్రాజ్యవాద శక్తుల మధ్య పోటీ

ఐరోపా

19వ శతాబ్దంలో ఐరోపా శక్తులు అనేక ఇతర దేశాలలో వలస స్థావరాలను ఏర్పరిచెను. వీరు 1880 సం॥ నాటికి ఆసియా దేశాలలో అధిక సంఖ్యలో వలసరాజ్యాలను ఏర్పరుచుకొనిరి. కేవలం ఆఫ్రికా మాత్రమే మిగిలియుండెను. 1881-1914 సం॥ల మధ్యకాలంలో ఆఫ్రికాను చేజిక్కుంచుకొని వలస రాజ్యాలుగా విభజించుకొనిరి. ఐరోపాలో 1870 సం॥ తరువాత ఇంగ్లాండు, ఫ్రాన్స్, బెల్జియం, ఇటలీ మరియు జర్మనీ దేశాలు వలసస్థావరాల పోటీలో చేరాయి.

గొప్ప శక్తుల మధ్య ఘర్షణలు

పారిశ్రామిక అభివృద్ధి మరియు విస్తారమైన సామ్రాజ్యంపై ఆధిపత్యం ఉన్నప్పటికీ ఇంగ్లాండు సంతృప్తి చెందలేదు. ఇంగ్లాండు, జర్మనీ మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాలతో పోటీపడింది. ఈ దేశములు ఇవి చౌకగా వస్తువులను ఉత్పత్తి చేసి ఇంగ్లాండు యొక్క మార్కెట్లలోనికి దూసుకు వెళ్ళాయి. ఈ జాతీయ శతృత్వం ఆసియా, ఆఫ్రికా మరియు ఐరోపాలలో ఈ శక్తుల మధ్య తరచుగా ఘర్షణలకు దారి తీసింది.

ఆసియా: జపాను పురోభివృద్ధి

ఆసియాలో జపాన్ ఈ కాలంలో (మెయిజీ శకం 1867-1912), పాశ్చాత్యదేశాలను అనుసరించి పలు అనేక అంశాలలో ఆ దేశాలకు సమానంగా మారినది. పాలకుల యొక్క దృక్పదం అప్పటికీ భూస్వామ్యంగా ఉన్నప్పటికీ, జపాన్ పాశ్చాత్య విద్య యంత్రాంగాన్ని మరియు సాంకేతిక విద్యను చేపట్టినది. ఆధునిక సైన్యం, నౌకాదళంతో జపాను ఒక పారిశ్రామిక శక్తిగా ఉద్భవించినది. 1894లో చైనాపై యుద్ధాన్ని ప్రకటించినది. చైనా-జపాన్ యుద్ధం (1894-95)లో చిన్న దేశమైన జపాన్ చేతిలో చైనా పరాజయం చెందడం ప్రపంచ దేశాలను ఆశ్చర్యమునకు గురిచేసినది. మూడు గొప్ప అధికార దేశాలైన రష్యా, జర్మనీ మరియు ఫ్రాన్సు దేశాలు జపాన్‌ను హెచ్చరించినప్పటికీ జపాన్ పోర్టు అర్థర్‌తో కూడిన లియోటాంగ్ ద్వీపకల్పాన్ని ఆక్రమించుకొన్నది. ఈ చర్య ద్వారా జపాను తూర్పు ఆసియాలో బలమైన దేశంగా ఋజువు చేసుకొన్నది.

అయినప్పటికీ, జపాను ఐరోపా శక్తులను దృష్టిలో ఉంచుకొని 'పోర్టు అర్థర్' పై తన ఆధికత్యను విరమించుకొనినది. దీనిద్వారా రష్యా ప్రయోజనం పొందతలచి మంచూరియాకు పెద్ద సైన్యాన్ని పంపినది. 1902లో జపాను ఇంగ్లాండుతో ఒక ఒప్పందమును కుదుర్చుకొని, రష్యాను మంచూరియాల నుండి సైనికదళాలను ఉపసంహరించాలని కోరింది. రష్యా, జపాను దేశాన్ని తక్కువగా అంచనా వేసింది. కనుక రెండు దేశాల మధ్య 1904లో యుద్ధం ప్రారంభమైంది. ఈ యుద్ధంలో జపాను రష్యాను ఓడించి పోర్టు అర్థర్‌ను తిరిగి పొందినది. ఈ యుద్ధం తర్వాత జపాను "గొప్ప శక్తుల ఆకర్షణీయ కేంద్రంలో" చేరింది.

జపాన్ సాయుధబల దౌత్యం

1905కు తర్వాత జపాను, కొరియాయొక్క స్వదేశీ మరియు విదేశీ విధానాలను నియంత్రించెను. జపాను కొరియాను స్వాధీనం చేసుకొన్నందుకు 1910లో ప్రముఖ జపానీయ దౌత్యవేత్త హత్యకు గురయ్యెను. 1912లో మంచురాజవంశం పతనమైన తరువాత చైనాలో జరిగిన గందరగోళాలు జపాను విస్తరణకు అవకాశం కల్పించినవి. జపాను షాన్‌టంగ్‌ను తమకు బదిలీ చేయడానికి మరియు

10th_History_Unit_1.indd 2 22-03-2023 13:26:59

10th_History_Unit_1.indd 3 22-03-2023 13:26:59

మంచూరియా మీద తమ పట్టును గుర్తించాలని కోరినది. ఈ సాయుధ బల దౌత్యం చైనా మరియు ఐరోపా శక్తుల రెండింటికీ ద్వేషాన్ని రేకెత్తించినది.

వలసవాదం మరియు దాని పతనం

1876న ఆఫ్రికాలో కేవలం 10 శాతం ఐరోపా పాలనలో ఉండినది. 1900 సం॥ము నాటికి ఆచరణాత్మకంగా మొత్తం ఆఫ్రికా వలసరాజ్యం చేయబడింది. బ్రిటన్, ఫ్రాన్సు మరియు బెల్జియం జర్మనీ మరియు ఇటలీకి కొన్ని ప్రాంతాలను విడిచిపెట్టి ఖండమును విభజించుకొనిరి. అంతేగాక బ్రిటన్, ఫ్రాన్సు, రష్యా మరియు జర్మనీ దేశాలు చైనాలో "ప్రభావిత మండలాలు" స్థాపించినవి. జపాను, కొరియా మరియు తైవాన్‌ను స్వాధీనపరచుకొనినది. ఫ్రాన్సు ఇండో చైనాను స్వాధీనపరుచుకొన్నది. అమెరికా పిలిప్పైన్స్‌ను, స్పెయిను నుండి తీసుకొన్నది. బ్రిటన్ మరియు రష్యా ఇరాన్ విభజనను అంగీకరించినవి.

ఆఫ్రికాలో వలసవాదుల కట్టడికి ఐరోపా చేసిన మొదటి ప్రయత్నాలు రక్తపాత యుద్ధాలకు దారి తీసింది. అల్జీరియా మరియు సెనగల్‌ను జయించడానికి ఫ్రెంచి సుదీర్ఘమైన తీవ్ర యుద్ధమును ఎదుర్కొనవలసి వచ్చినది. బ్రిటిష్ దేశం జులూస్ చేతిలో (1879) మరియు సుడాన్‌లు సూడాన్‌లు సైన్యం చేతి (1884) లో పరాజయం పొందింది. అడోవా (1896) నందు ఇథియోపియా దేశ సైన్యం చేతిలో ఇటలీ దేశ సైన్యం వినాశకరమైన ఓటమిని ఎదుర్కొన్నది.

1.3 మొదటి ప్రపంచ యుద్ధ కారణాలు, క్రమము మరియు ఫలితములు

అ) కారణాలు

ఐరోపా కూటమిలు మరియు ఎదురు కూటమిలు

1900లో ఐదు ఐరోపా గొప్ప శక్తులు రెండు సాయుధ శిబిరాలుగా విభజించబడినవి. ఒక శిబిరంలో కేంద్ర శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా-హంగేరి మరియు ఇటలీ ఉండినవి. ఇవి బిస్మార్క్ మార్గదర్శకంలో 1882 లో త్రిపక్ష కూటమిని స్థాపించినవి. దీని ప్రకారం జర్మనీ, ఆస్ట్రియా పరస్పర సహాయములు చేసుకొనును. మరొక కూటమిలో ఫ్రాన్సు, రష్యా ఉండినవి. 1894 లో జరిగిన ఒప్పందం ప్రకారం ఈ రెండు దేశాలలో ఏదేని దేశంపై జర్మనీ దాడికి పాల్పడిన పక్షంలో పరస్పరం సహాయం చేయవలెనని తీర్మానించిరి. ఈ విధంగా ఇంగ్లాండు వేరుచేయబడినది. విడిగా ఉన్న ఇంగ్లాండు తమ ఒంటరి విధానమును విడిచిపెట్టి జర్మనీతో కలవడానికి రెండు సార్లు ప్రయత్నించినది. కానీ ఫలితం దక్కలేదు. ఫ్రాన్సు, రష్యాతో మైత్రి కొనసాగించడంతో జపాను రష్యాపట్ల విరోధాన్ని పెంచుకొని బ్రిటన్ (1902)తో స్నేహ సంబంధాలకు ఇష్టపడింది. మొరాకో మరియు ఈజిప్టుపై వలసవాద వివాదాలను పరిష్కరించేందుకు బ్రిటన్‌తో సత్సంబంధాన్ని పెంపొందించాలని భావించిన ఆంగ్లో-జపానీయుల కూటమి ఫ్రాన్సును ప్రోత్సహించినది. దీని ఫలితంగా మిత్ర పక్ష కూటమి (1904)లో ఏర్పడెను. ఫ్రాన్సు ఈజిప్టులో బ్రిటిషు ఆక్రమణలను గుర్తించడానికి అంగీకరించింది. బ్రిటన్ తర్వాత ప్రష్యా, ఆఫ్ఘనిస్తాన్ మరియు టిబెట్టులకు సంబంధించి రష్యాతో ఒక ఒప్పందమును కుదుర్చుకొనెను. తద్వారా బ్రిటన్, ఫ్రాన్సు మరియు రష్యా త్రిపక్ష కూటమి ఏర్పడినది.

జాతీయవాదం హింసాత్మక భావనలు

జాతీయవాదం అభివృద్ధి చెందడంతో "నా దేశం సరైనదో కాదో నేను దానిని ఆదరిస్తాను" అనే వైఖరి అభివృద్ధి చెందినది. ఒక దేశంపై ఉన్న ప్రేమ మరొక దేశాన్ని ద్వేషించు స్వభావాన్ని కల్పించును. ఇంగ్లాండు యుద్దోన్మాదం (jingoism), ఫ్రాన్సు దురభిమానం (chauvinism) మరియు జర్మనీ కుల్తుర్ (Kultur) మొదలైనవి తీవ్రవాద జాతీయ వాదంగా మారి యుద్ధ ఆరంభానికి దోహదపడినవి.

జర్మనీ చక్రవర్తి యొక్క దూకుడు వైఖరి


రెండవ కైజర్ విలియం

జర్మనీ చక్రవర్తి రెండవ కైజర్ విలియం జర్మనీ మాత్రమే యావత్ ప్రపంచమును పరిపాలించునటువంటి అర్హత కలిగినదని ప్రకటించెను. జర్మనీ నావికాదళం విస్తరించబడినది. 1805లో ట్రఫాల్గర్ యుద్ధము నందు నెపోలియన్ ఓటమి వరకు సముద్రం ఇంగ్లాండు ప్రత్యేక హక్కుగా భావించబడినది. జర్మనీ దూకుడు దౌత్యం జర్మనీ నావికాదళం పురోగతి తమకు వ్యతిరేకంగా మాత్రమే నిర్దేశించబడిందని బ్రిటన్ భావించింది. కావున బ్రిటన్ నౌకాదళ విస్తరణను వేగవంతంగా చేపట్టగా రెండు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తలు ఏర్పడెను.

జర్మనీతో ఫ్రాన్సు శత్రుత్వం

ఫ్రాన్స్ మరియు జర్మనీ పాత ప్రత్యర్థులు. 1871లో జర్మనీతో పొందిన పరాజయం ఆల్సేస్ మరియు లోరైన్ ప్రాంతములను కోల్పోవడం వంటి చేదు జ్ఞాపకాలు

10th_History_Unit_1.indd 4 22-03-2023 13:27:00

ఫ్రాన్సు ప్రజల మనస్సు నుండి చెరిగి పోలేదు. మొరాకో వివాదంలో జర్మనీ జోక్యం ఈ చేదు జ్ఞాపకాన్ని మరింత రగిల్చెను. మొరాకో వివాదంపై ఇంగ్లాండు ఫ్రాన్సుతో ఏర్పరచుకొన్న ఒప్పందాన్ని జర్మనీ సమ్మతించలేదు. కావున రెండవ కైజర్ విలియం మొరాకో సుల్తాన్ యొక్క స్వాతంత్రాన్ని అంగీకరించడంతో పాటు మొరాకో భవిష్యత్తును నిర్ణయించే అంతర్జాతీయ సమావేశమును ఏర్పరచమని కోరెను.

బాల్కన్ దేశాలలో సామ్రాజ్యవాద శక్తుల రాజకీయాలు

1908న టర్కీలో ఒక బలమైన ఆధునిక ప్రభుత్వమును స్థాపించు ప్రయత్నంగా యువ టర్కీ విప్లవము జరిగినది. ఇది ఆస్ట్రియాకు మరియు రష్యాకు బాల్కన్ దేశాలతో తమ కార్యకలాపాలను మళ్ళీ ప్రారంభించుటకు అవకాశమును కల్పించినది. ఈ సందర్భంగా ఆస్ట్రియా మరియు రష్యా దేశాలు కలిసి ఒప్పందం చేసుకొనిరి. దీని ప్రకారం బోస్నియా, హెర్జెగోవినా ప్రాంతాలను ఆస్ట్రియా ఆక్రమించుకొనును. రష్యా తమ యుద్ధ నౌకలను స్వతంత్రంగా డార్డనెల్లీ, బోస్పోరస్ రేవుల మార్గం ద్వారా మధ్యదరా సముద్ర ప్రాంతములకు తరలించుటకు స్వేచ్ఛా ఒప్పందమును కుదుర్చుకొనిరి. దీని తరువాత బోస్నియా మరియు హెర్జెగోవినాను ఆక్రమించుకొందుమని ఆస్ట్రియా ప్రకటించినది. ఆస్ట్రియా ప్రకటనపై సెర్బియాలో తీవ్రమైన వ్యతిరేకత రేకెత్తినది. ఈ విషయంలో జర్మనీ ఆస్ట్రియాకు మద్దతునిచ్చెను. ఆస్ట్రియా సెర్బియాపై దండయాత్ర చేసినప్పుడు సెర్బియాకు రష్యా మద్దతునిస్తే, ఆస్ట్రియాకు సహాయంగా యుద్ధరంగంలోకి చొరబడుతానని జర్మనీ తెలిపెను. ఆస్ట్రియా, సెర్బియా దేశాల మధ్య ఈ శత్రుత్వం 1914లో యుద్ధానికి కారణమైనది.

బాల్కన్ యుద్ధాలు

18 వ శతాబ్దం ప్రథమార్థంలో నైఋతి ఐరోపాలో టర్కీ ఒక శక్తివంతమైన దేశంగా విరాజిల్లెను. ఒట్టోమన్ సామ్రాజ్యం బాల్కన్ మరియు హంగేరిని దాటి పోలెండు వరకు విస్తరించియుండెను. సామ్రాజ్యంలోని బాల్కన్ ప్రాంతాలలో అనేక టర్కీయేతర ప్రజలుండిరి. బాల్కన్ ప్రాంతానికి చెందిన తురుష్కులు మరియు వివిధ దేశములకు చెందిన టర్కీయేతర జాతి ప్రజలు అత్యంత భయానక సామూహిక హత్యలు మరియు దురాగతములకు పాల్పడిరి. ఆర్మేనియన్ జాతి సామూహిక హత్యాకాండ దీనికి ఒక భయానక ఉదాహరణ.



18వ శతాబ్దం ద్వితీయార్థంలో, టర్కీ సామ్రాజ్యములోని రాజకీయ, ఆర్థిక అస్థిరతను అనుకూలముగా మార్చుకొన్న గ్రీకులు మరియు ఇతర దేశాలు ఒకటి తరువాత మరొకటి తురుష్కుల అధీనము నుండి బయటపడిరి. మాసిడోనియాలో వివిధ జాతులకు చెందిన ప్రజలుండిరి. కావున మాసిడోనియాను తమ ఆధీనంలో ఉంచుకొనుటలో గ్రీసు, సెర్బియా, బల్గేరియా మరియు మాంటెనెగ్రో దేశముల మధ్య పోటీ నెలకొన్నది. 1912 మార్చి నెలలో బాల్కన్ లీగ్‌ను స్థాపించిరి. ఈ సంస్థ మొదటి బాల్కన్ యుద్ధం (1912–13) లో టర్కీ సైన్యంను ముట్టడించి ఓడించెను. 1913 మే నెలలో సంతకం చేయబడిన లండన్ ఒడంబడిక ప్రకారం అల్బేనియా అను నూతన దేశం ఏర్పడినది. మాసిడోనియాను ఇతర బాల్కన్ దేశాలు తమకు తామే పంచుకొనిరి. కాన్‌స్టాంటినోపుల్ పరిసర ప్రాంతములకు మాత్రమే టర్కీని పరిమితం చేసిరి.

మాసిడోనియా విభజనతో బల్గేరియా సంతృప్తి చెందలేదు. కావున సెర్బియా, గ్రీసులపై బల్గేరియా దాడిచేసెను. అయితే, యుద్ధంలో బల్గేరియా చిత్తుగా ఓడిపోయెను. 1913 ఆగస్టులో జరిగిన బుకారెస్ట్ ఒప్పందంతో రెండవ బాల్కన్ యుద్ధం ముగింపుకు వచ్చెను.

తక్షణ కారణం

బాల్కన్‌లో జరిగిన ఈ సంఘటనలలో చివరిది బోస్నియాలోని సెరాజీవో అనుచోట సంభవించినది. 1914 జూన్ 28న, చక్రవర్తి ఆస్ట్రియా-హంగేరి చక్రవర్తి ఫ్రాంజ్ జోసఫ్ మేనల్లుడు మరియు వారసుడు అయిన ఫ్రాంజ్ ఫెర్డినాండ్‌ను ఫ్రిన్సిప్ అను బోస్నియా సెర్బియను హత్య చేసెను. ఆస్ట్రియా దీనిని సెర్బియాను కైవసం చేసుకొనుటకు అవకాశముగా తీసుకొనెను. జర్మనీ మొదట దాడి తామే చేయ్యాలని నిర్ణయించెను. ఆగష్టు 1వ తేదిన జర్మనీ, రష్యాపై యుద్ధ ప్రకటన చేసినది. జర్మనీ, ఫ్రాన్సుల మధ్య గొడవలు ఏవీ లేకుండెను, కాని ఫ్రాన్సు, రష్యాల మధ్య కూటమి ఉన్నందున జర్మనీ, ఫ్రాన్సు మరియు రష్యా దేశాలకు వ్యతిరేకంగా యుద్ధం చేయుటకు

10th_History_Unit_1.indd 5 22-03-2023 13:27:00

నిర్ణయించెను. పైగా ఈ సంఘటన తమ అనుకూలంగా ఉపయోగించుకొనుటకు జర్మనీ ప్రయత్నించెను. బెల్జియం తటస్థతను జర్మనీ ఉల్లంఘించి దాడి చేయడం వలన ఈ యుద్ధంలో ఇంగ్లాండు ప్రవేశించుట అనివార్యమయ్యెను.

ఆ) యుద్ధ క్రమము

రెండు యుద్ధ శిబిరాలు

కేంద్ర శక్తులు

పోరాడుతున్న దేశాలు రెండు వేర్వేరు పక్షములుగా విభజించబడ్డాయి. కేంద్ర శక్తుల కూటమిలో జర్మనీ, ఆస్ట్రియా-హంగేరి, టర్కీ మరియు బల్గేరియా కలసి ఉండినవి. ప్రారంభంలో జర్మనీ, ఆస్ట్రియాతో కూటమిగా ఉండిన ఇటలీ వైదొలొగెను. ట్రెంటినో నగరం ఈశాన్య ఇటలీలో అమరియుండెను. అయితే ఆస్ట్రియా-హంగేరి పాలనలో వుండిన ట్రెంటినో నగరంలో అధిక సంఖ్యలో ఇటలీ ప్రజలు ఉండిరి. దీనిని ఆక్రమించుటకు చేపట్టిన ప్రయత్నములో జర్మనీ సహకరించక పోవడమే ఇటలీ వైదొలగుటకు కారణమయ్యెను. అందుచే యుద్ధం సమయంలో ఇటలీ తటస్థముగా ఉండెను. అయితే ఈశాన్యంలో ఉన్న ప్రాంతములను పొందవలెననే ఉద్దేశ్యంతో యుద్ధంలో చేరుటకు నిర్ణయించెను. 1915 ఏప్రిల్‌లో ఫ్రాన్సు, ఇంగ్లాండు మరియు ఇటలీ దేశాలు లండన్‌లో రహస్య ఒప్పందములో సంతకం చేసిరి. దీని ప్రకారం యుద్ధం అనంతరం తాము కోరుకొన్న ప్రాంతమును తమకు ఇవ్వాలనే షరతులతో కేంద్ర శక్తులకు వ్యతిరేకంగా ఇటలీ యుద్ధ ప్రవేశమునకు అంగీకరించెను.

మిత్రపక్ష దేశాలు

కేంద్ర శక్తులను వ్యతిరేకించిన తొమ్మిది మిత్రపక్ష దేశాలు: రష్యా, ఫ్రాన్సు, బ్రిటన్, ఇటలీ, అమెరికా, బెల్జియం, రొమేనియా, సెర్బియా మరియు గ్రీసు. రొమేనియా మరియు గ్రీసు వరుసగా 1916-1917 సంవత్సరాలలో కేంద్రశక్తులకు వ్యతిరేఖంగా యుద్ధాన్ని ప్రకటించాయి. కానీ దేశాలు ఈ యుద్ధంలో చాలా తక్కువ పాత్రను పోషించాయి. చాలా మంది అమెరికన్లు తమ దేశం తటస్థంగా ఉండాలని కోరుకొన్నందున అమెరికా మొదటి మూడు సంవత్సరములు ఇంగ్లాండ్ మరియు ఫ్రాన్స్‌కు నైతిక మద్దతును మరియు విలువైన సామాగ్రిని అందించింది.

జార్ చేపట్టిన శాంతి ప్రయత్నాలు

రష్యా చక్రవర్తి రెండవ జార్ నికోలస్ దేశాలన్నింటిని సమావేశపరచి విశ్వ వ్యాప్త శాంతి శకాన్ని తీసుకురావలెనని సూచించెను. అతడు ఏర్పాటు చేసిన శాంతి సమావేశాలు 1899 మరియు 1907 సంవత్సరాలలో హాలండు దేశంలో ది హేగ్ నగరంలో జరిగెను. కానీ ఎటువంటి ఫలితములు లేకపోయెను.

పశ్చిమ రంగ లేదా ఫ్రెంచ్ కూటమి యుద్ధం

జర్మనీ, బెల్జియం ప్రజల వ్యతిరేకతను చిన్నాబిన్నం చేసి తిరుగు లేని విజయాన్ని సాధించింది. మిత్రపక్ష రాజ్యాల వైపు యుద్ధం చేయు భారము ఫ్రెంచి సైనిక భుజాలపై పడినది. ఒక నెలలోనే పారిస్ నగరం దాదాపు ఓటమి పొందు స్థితికి చేరుకొన్నది.

టెన్నెన్‌బర్గ్ మరియు మార్నే యుద్ధాలు

అదే సమయంలో రష్యా సైన్యం తూర్పు ప్రష్యాపై దండెత్తెను. జర్మనీ వీరిని ఓడించెను. మార్నే యుద్ధములో (1914 సెప్టెంబరు నెల ప్రారంభమున) ఫ్రెంచి సైన్యం జర్మనీపై విజయం సాధించెను. ఈ విధంగా పారిస్ రక్షించబడినది. మార్నే యుద్ధం సొరంగ యుద్ధానికి ఒక చిరస్మరణీయమైనదిగా నిలిచినది.



టెన్నెన్ బర్గ్ యుద్ధం

సొరంగ యుద్ధము: యుద్ధ వీరులచే త్రవ్వబడు సొరంగాలు శత్రుసైన్య కాల్పుల నుండి తమను రక్షించుకొని భద్రంగా నిలుచుటకు సహాయపడినది. మొదటి ముఖ్యమైన సొరంగ మార్గాలు ఒకదానికొకటి వెనుక ప్రక్కనున్న సొరంగాలతో కలుపబడియుండెను. ఈ సొరంగ మార్గాలలో, ఆహారం, ఆయుధాలు, ఉత్తరాలు మరియు ఆదేశాల సైనిక వీరులు మొదలైనవి వచ్చి చేరును.



10th_History_Unit_1.indd 6 22-03-2023 13:27:00

వెర్డన్ యుద్ధం

1916 ఫిబ్రవరి మరియు జూలై నెలల మధ్యలో జర్మని ఫ్రాన్స్ యొక్క ముఖ్యకోట అయిన వెర్డన్‌పై దాడి చేసెను. ఐదు నెలల పాటు జరిగిన వెర్డన్ యుద్ధంలో రెండు మిలియన్ల యుద్ధ వీరులు పాలుపంచుకొనిరి. వారిలో సగం మంది వీరులు హత్యకు గురైరి. జర్మన్లకు వ్యతిరేకంగా ఇంగ్లాండు దాడి సొమ్మే నదీ తీరం సమీపమున జరిగినది. నాలుగు నెలలపాటు జరిగిన సామ్మేనది యుద్ధంలో తొలిరోజు ఇంగ్లాండు 20,000 మంది యుద్ధవీరులను కోల్పోయెను. అయినప్పటికీ వెర్డన్ యుద్ధం మొదటి ప్రపంచయుద్ధంలో మిత్రపక్ష దేశాలకు అనుకూలంగా విజయం వరిస్తుందని నిర్ణయించింది.

తూర్పు రంగ యుద్ధం లేక రష్యా కూటమి యుద్ధం

తూర్పు భాగ యుద్ధంలో రష్యా సైన్యం ఆస్ట్రియా సైన్యాన్ని మళ్ళీ మళ్ళీ ఓడించెను. అదే సమయంలో రష్యా సైన్యం జర్మనీ సైన్యంచే ఓడించబడెను. రష్యా సైన్యం కనీస శిక్షణ లేకుండా, తగినంత యుద్ధదళాల ముందు ఏర్పాట్లు లేకుండినందున అధిక నష్టాన్ని పొందెను. 1917 లో జార్ చక్రవర్తి పాలన అక్టోబరు విప్లవము ద్వారా తొలగించబడినది. రష్యా శాంతిని కోరి జర్మనీతో 1918 మార్చి 3వ తేదీన బ్రెస్ట్-లిటోవ్స్క్ ఒప్పందముపై సంతకము చేసెను.

మధ్య ప్రాచ్యంలో చిన్న రణ రంగాలు

టర్కీ కూడా మిత్ర దేశాల పక్షమున యుద్ధం చేసినది. ప్రారంభంలో టర్కీ విజయాలు సాధించినది, మిత్ర దేశాలు ప్రత్యేకించి వెనుకబడినప్పటికి, గల్లిపోలీ ప్రాంతాలలో వెనుకవబడింది. చివరిలో టర్కీ ఓటమి చెందింది. తురుష్కులు సూయజ్ కాలువపై దాడి చేయుటకు ప్రయత్నించిరి. అయితే ఈ ప్రయత్నముతో అపజయాన్ని పొందిరి. ఇంగ్లాండు మొదట ఇరాక్‌లో తర్వాత పాలస్తీనాలో మరియు సిరియాలోను టర్కీ సైన్యంతో యుద్ధం చేసినది.

దూర ప్రాచ్య యుద్ధం

చైనా కూడా మిత్రపక్ష దేశాలతో చేరినది. షాంటుంగ్ మాగాణంలో చైనాకు జర్మనీ ఇచ్చిన కీయాచౌ ప్రాంతాన్ని జపాన్ వశపరచుకొనెను. దూర ప్రాచ్య ప్రాంతంలో ఇతర యుద్ధాలు జరగలేదు. ఈ సమయాన్ని తమకు అనుకూలంగా మార్చుకొనిన జపాన్ చైనాను భయపెట్టి అధిక విలువైన రాయితీలను మరియు ప్రత్యేక హక్కులను పొందినది.

బాల్కన్ ప్రాంతము

ఆస్ట్రియా-జర్మనీ సైన్యాలు బల్గేరియా సహకారంతో సెర్బియాను పూర్తిగా నాశనం చేసెను. సెర్బియా జర్మనీ పరిపాలన క్రిందికి వచ్చెను. యుద్ధ తీరును పసిగట్టిన రుమేనియా 1916 ఆగస్టులో మిత్రరాజ్యాలతో కలిసెను. అయితే రుమేనియా కూడా ఆస్ట్రియా-జర్మనీ సైన్యముల వశమయ్యెను.

ఆఫ్రికాలో జర్మనీ వలస స్థావరాల స్థితి

తూర్పు మరియు పశ్చిమ ఆఫ్రికాలో ఉండిన జర్మనీ వలస స్థావరాలు కూడా మిత్రరాజ్యాల దాడికి గురయ్యెను. ఈ వలస స్థావరాలు జర్మనీకి చాలా దూరంలో ఉండడం వల్ల జర్మనీ నుండి త్వరితంగా ఎటువంటి సహాయాన్ని పొందలేక మిత్రరాజ్యాలకు లొంగిపోవు స్థితి ఏర్పడినది.

ఆస్ట్రియా దాడికి కుప్ప కూలిన ఇటలీ

ఇటలీ 1916 మే లో మిత్రరాజ్యాలతో కలసి యుద్ధం చేసెను. ఆస్ట్రియాకు వ్యతిరేకంగా పోరాడిన ఇటలీ నిరంతరముగా తన ప్రతిఘటనను కొనసాగించెను. అయితే ఆస్ట్రియాకు సహాయంగా జర్మనీ బరిలోకి దిగినప్పుడు ఇటలీ పరిస్థితి తలక్రిందులయ్యెను.

కేంద్రశక్తుల విజయాలు

కేంద్రశక్తులు విజయవంతంగా బెల్జియం మరియు ఫ్రాన్సు ఈశాన్య ప్రాంతాలను, పోలెండు, సెర్బియా మరియు రుమేనియాలను ఆక్రమించుకొనెను.

పశ్చిమ ప్రాంతం మరియు సముద్రాలు యుద్ధ కేంద్రములుగా ఉండెను. సముద్ర మార్గాలను మిత్రరాజ్యాలు నియంత్రించడంవల్ల కేంద్రశక్తులకు చేరవలసిన ఆహారం మరియు ఇతర వస్తువుల రవాణా నిలిపి వేయబడినది. దీనివలన జర్మనీ మరియు ఆస్ట్రియాలో మహిళలు మరియు పిల్లలు ఆకలితో అలమటించారు. జర్మనీ ఇంగ్లాండుపై వాయు మార్గంలో దాడి చేసెను. లండన్ నగరంపై మరియు పరిశ్రమలు గల ప్రాంతములపై బాంబులు విసరబడినవి. తర్వాత ప్రజలను లక్ష్యంగా చేసుకొని బాంబులు విసరబడినవి. జర్మనీ విషవాయువును ప్రయోగించెను. తర్వాత ఇరు పక్షాలు ఈ విష వాయువులను ఉపయోగించిరి.

నౌకాధళ యుద్ధం మరియు అమెరికా యుద్ధ ప్రవేశం

1916 సం॥ ఉత్తర సముద్రంలో ఒక నౌకాదళ యుద్ధం (జట్లాండ్ యుద్ధం) జరిగెను. ఈ యుద్ధంలో ఇంగ్లాండు

10th_History_Unit_1.indd 7 22-03-2023 13:27:00

విజయాన్ని సాధించెను. దీని తర్వాత జర్మనీ జలాంతర్గామి యుద్ధాన్ని ప్రారంభించెను. ఇవి మిత్రరాజ్యాల నౌకలను ఆటంకపరచినవి. వీటిలో ప్రసిద్ధిచెందిన ఎండెన్ నౌక మద్రాసుపై బాంబులు విసిరెను. తమ నౌకలకు ఆటంకము కలిగించినందుకు ప్రతిచర్యగా 1917 జనవరిలో తటస్థ దేశాల నౌకలను కూడా ముంచి వేస్తామని జర్మనీ ప్రకటించెను. లూసిటానియా అనే అమెరికా నౌక జర్మనీ జలాంతర్గామిచే దాడి చేయబడి ముంచి వేయబడెను. దీనివల్ల అనేక మంది అమెరికా ప్రజలు మరణించారు. ఇందుకు అమెరికా తీవ్ర ఆగ్రహం చెందెను. అమెరికా అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్ జర్మనీకి వ్యతిరేకంగా 1917 ఏప్రిల్ నెలలో యుద్ధమును ప్రకటించెను. అమెరికా తన గొప్ప ఆర్థిక బలంతో యుద్ధంలో దిగెను. ఇది మిత్రరాజ్యాల విజయాన్ని ముందుగానే నిర్ణయించెను.



లూసిటానియా నౌక నీటమునుగుట

ఇ) యుద్ధ విరమణ మరియు వర్సైల్స్ ఒడంబడిక

1918 నవంబరులో జర్మనీ లొంగిపోయెను. యుద్ధ విరమణ నవంబర్ 11, 1918 నుండి అమలులోకి వచ్చెను. జర్మనీ అధ్యక్షుడు కైజర్ రాజీనామా తర్వాత జర్మనీలో చోటు చేసుకున్న రాజకీయ సమస్యల కారణంగా, జర్మనీ కఠినమైన షరతులను తప్పనిసరి పరిస్థితులలో అంగీకరించెను.

పారిస్ శాంతి సమావేశము

యుద్ధ విరమణ ఒప్పందంపై సంతకం జరిగిన రెండు నెలల తర్వాత 1919 జనవరిలో పారిస్ శాంతి సమావేశము ప్రారంభమయ్యెను. ఉడ్రోవిల్సన్ (అమెరికా అధ్యక్షుడు), లాయిడ్ జార్జ్ (ఇంగ్లాండు ప్రధానమంత్రి), క్లెమెన్స్యూ (ఫ్రాన్స్ ప్రధానమంత్రి) ఈ సమావేశంలో ప్రముఖ పాత్రను పోషించారు.


SATURDAY, JUNE 28, 1919.
PEACE SIGNED
--OFFICIAL
Evening News
LATE EXTRA

వార్త పత్రిక ప్రకటన



పారిస్ శాంతి సమావేశము

మరొక యుద్ధాన్ని ఎదుర్కోవలసి ఉంటుందన్న భయంతో జర్మనీ ప్రభుత్వం ఒడంబడికను నిర్బంధ పరిస్థితులలో అంగీకరించెను. 1919 జూన్ 28న శాంతి ఒప్పందంపై వర్సైల్స్ అద్దాలమేడలో సంతకం చేసారు.

ఒప్పందం యొక్క నిబంధనలు

1. యుద్ధాన్ని ప్రారంభించి జర్మనీ నేరం చేసింది కనుక యుద్ధం వల్ల ఏర్పడిన నష్టాన్ని జర్మనీ నష్టపరిహారంగా చెల్లించాలి. కేంద్ర శక్తులన్నింటిని నష్టపరిహారం చెల్లించమని ఆదేశించబడినది.
2. జర్మనీ సైన్యము 100,000 సైనికులకు మాత్రమే పరిమితం చేయబడింది. చిన్న నౌకాధళాన్ని ఉంచుకొనుటకు అనుమతించబడెను.
3. ఆస్ట్రియా, జర్మనీ సమాఖ్య నిషేధించబడినది.
4. జర్మనీ యొక్క అన్ని కాలనీలు నానాజాతి సమితి ఆధీనములోనికి వచ్చినవి.
5. రష్యాతో జరిగిన బ్రెస్ట్‌లిటోవస్క్ ఒప్పందము మరియు బల్గేరియాతో జరిగిన బుకారెస్ట్ ఒప్పందాన్ని ఉపసంహరించుకోవాలని జర్మని బలవంత పెట్టబడెను.
6. ఆల్సేస్ లోరైన్ ప్రాంతము ఫ్రాన్స్‌కు తిరిగిఇవ్వబడెను.
7. రష్యా ప్రాంతాలుగా ఉండిన ఫిన్‌లాండ్, ఎస్టోనియా, లాట్వియా, లుథువెనియా దేశాలు స్వతంత్ర దేశాలుగా మారెను.
8. ఉత్తర స్లెస్‌విగ్, డెన్మార్క్‌నకు మరియు కొన్ని చిన్న జిల్లాలు బెల్జియంకు ఇచ్చారు.
9. పోలెండ్‌ను పునర్నిర్మించారు.
10. రైన్‌లాండ్ మిత్ర రాజ్యాల ఆక్రమణల క్రింద ఉండెను. రైన్‌లాండ్ తూర్పు తీర ప్రాంతాలు సైనిక రహిత ప్రాంతముగా మార్చిరి.

10th_History_Unit_1.indd 8 22-03-2023 13:27:00

అమెరికా అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్ మిత్ర దేశాలు అనుసరించుటకు 14 అంశాలను ప్రతిపాదించెను. ఆ 14 అంశాలలో క్రింది అంశాన్ని అతి ముఖ్యమైనదిగా వక్కాణించెను. అతి పెద్ద దేశాలు మరియు చిన్న దేశాలు అను భేదము లేకుండా అన్ని దేశాల రాజకీయ స్వాతంత్ర్యానికి ఆ దేశాల సరిహద్దుల సమగ్రతకు పరస్పరము హామీయిచ్చే ఒక సంస్థను రూపొందించాలి.

మిత్ర రాజ్యాలు ఆస్ట్రియా, హంగేరి, బల్గేరియా, టర్కీ దేశాలతో వేర్వేరు ఒప్పందాలపై సంతకం చేసెను. టర్కీతో జరిగిన సెవ్‌రస్ ఒప్పందమును (Treaty of Sevres) సుల్తాను ఆమోదించినప్పటికి ముస్తాఫా కెమాల్ పాషా మరియు అతని సహచరులు వ్యతిరేకత వల్ల విఫలమయ్యెను.

మొదటి ప్రపంచ యుద్ధ పరిణామాలు

మొదటి ప్రపంచ యుద్ధము ఐరోపా సాంఘిక మరియు రాజకీయాలపై తీవ్ర ప్రభావాన్ని చూపినది. నిర్బంధ సైనిక సేవ ద్వారా, వాయుధళాల ద్వారా మునుపటి కంటే అధిక సంఖ్యలో ప్రజలను యుద్ధములో పాల్గొనునట్లు చేసి అధిక నష్టాన్ని ఏర్పరచింది. 4 సం॥లలో 8 మిలియన్ల ప్రజలు మరణించారు. అదేవిధంగా రెండింతలు ప్రజలు గాయపడిరి. వారిలో కొంతమంది జీవితకాలమంతా అంగ విహీనులుగా మారిరి. దీని తరువాత 1918లో ఇన్‌ఫ్లూయాంజా (influenza) వ్యాధి వలన అనేక మిలియన్ల ప్రజలు మరణించారు. దీని ఫలితంగా అన్ని దేశాల యందు స్త్రీ, పురుష అసమతుల్యత ఏర్పడి పురుషుల సంఖ్య తగ్గిపోయెను.

మొదటి ప్రపంచయుద్ధం మరియు దాని పరిణామాలు చరిత్రలో ఒక గందరగోళ కాలముగా నిలిచిపోయెను. వాటన్నింటిలో U.S.S.R (Union of Socialist and Soviet Republics) లేదా సోవియట్ రష్యా ఆవిర్భావం అతి ముఖ్యమైనదిగా వుండెను. పశ్చిమ ఐరోపా దేశాలు పడ్డ కష్టాలనుండి తప్పించుకొన్న అమెరికా, యుద్ధ తదనంతర కాలంలో అతి వేగంగా అభివృద్ధి చెందెను. అప్పుల దేశంగా యుద్ధములో ప్రవేశించిన అమెరికా యుద్ధం తరువాత ప్రపంచానికి ఋణాలిచ్చే దేశముగా మారెను.

ఈ కాలంలో జాగృతి చెందిన వలస రాజ్యాలు వాటి స్వాతంత్ర్యం కొరకు చేసిన ప్రయత్నాలు మరొక ముఖ్యమైన ఘటనగా చెప్పవచ్చును.

టర్కీ మళ్లీ ఒక దేశంగా పునర్నిర్మాణం చెందుటకు ముస్తాఫా కెమల్ పాషా పోషించిన పాత్రకు కృతజ్ఞత చెప్పాలి. కెమల్ పాషా ఆ దేశానికి స్వాతంత్ర్యాన్ని సముపార్జించి ఆధునీకరణ చేసి పూర్తిగా మార్చి వేసెను.

భారతదేశంపై ప్రభావం

మొదటి ప్రపంచ యుద్ధం భారతదేశముపై గుర్తించదగ్గ ప్రభావాన్ని ఏర్పరచెను. యుద్ధ రంగానికి ఐరోపా ముఖ్య కేంద్రమైనప్పటికీ ప్రపంచములో మిగిలిన ప్రదేశాలలో కూడా యుద్ధాలు జరిగినవి. ఐరోపా, ఆఫ్రికా, పశ్చిమ ఆసియా ప్రాంతాలలో యుద్ధము చేయుటకు ఆంగ్లేయులు భారతీయులను అధిక సంఖ్యలో తరలించారు. యుద్ధం ముగిసిన తరువాత ఈ సైనికులు కొత్త భావనాలతో భారతదేశానికి తిరిగి వచ్చారు. ఆ ఆలోచనలు భారతదేశ సమాజముపై ప్రభావాన్ని చూపింది. యుద్ధ ఖర్చులకు భారతదేశం £ 230 మిలియన్ పౌండ్లు రొక్కముగాను, £ 125 మిలియన్ల పౌండ్లు రుణముగాను ఇచ్చినది. భారతదేశము £ 250 మిలియన్ల పౌండ్ల విలువ కలిగిన యుద్ధసామాగ్రిని పంపెను. (£ - పౌండ్ స్టెర్లింగ్ సంకేత చిహ్నం) దీని కారణంగా భారతదేశంలో అధిక ఆర్థిక ఇబ్బందులు ఏర్పడెను. యుద్ధ చివర దశలో ప్రపంచమంతా వ్యాపించిన ఇన్‌ఫ్లూయంజా వల్ల భారతదేశం కూడా అధికంగా భాదలకు గురయ్యెను.

యుద్ధ పరిస్థితులు ఇండియాలో హోమ్ రూల్ ఉద్యమము ఆవిర్భావానికి దారి తీసెను. యుద్ధ సమయంలో కాంగ్రెస్ తిరిగి ఐక్యత చెందెను.

ఇంగ్లాండ్ ఇండియా యొక్క విధేయతను మెచ్చుకొని ప్రతిఫలాన్ని ఇస్తుందనే నమ్మకంతో ఈ యుద్ధంలో భారతీయులు ఉత్సాహముతో పాల్గొన్నారు. కానీ భారతీయులు నిరుత్సాహానికి గురైరి. ఈ విధంగా మొదటి ప్రపంచయుద్ధం భారతదేశ సమాజం, ఆర్థిక, రాజకీయాల పై అనేక రకాలుగా ప్రభావాన్ని ఏర్పరచినది.

1.4 రష్యా విప్లవం మరియు దాని ప్రభావం

పరిచయం



మొదటి ప్రపంచ యుద్ధ ఫలితంగా ఏర్పడిన రష్యా విప్లవం ప్రపంచ చరిత్రలోనే ప్రత్యేకమైనది. ఈ యుద్ధం వల్ల ఏర్పడిన భారీ నష్టాలు మరియు కష్టాలు రష్యాలో నెలకొన్న సాంఘిక, రాజకీయ, ఆర్థిక స్థితులను తీవ్ర స్థాయికి చేర్చెను. 1917లో వాస్తవానికి 2 విప్లవాలు జరిగెను. ఒకటి మార్చిలో జరగగా మరొకటి నవంబరులో జరిగెను. జార్ చక్రవర్తి

10th_History_Unit_1.indd 9 22-03-2023 13:27:01

పదవిని త్యజించిన తరువాత పరిపాలనను చేపట్టిన బూర్జువా ప్రభుత్వాల యుద్ధము కొనసాగుటకు ఇష్టపడెను. అయితే ప్రజలు దీనికి వ్యతిరేకత చూపిరి. కనుక వారి అధ్యక్షుడు లెనిన్ మార్గదర్శకత్వమున రెండవ అతిపెద్ద విప్లవం జరిపెను. పరిపాలనను చేపట్టిన లెనిన్ రష్యాలో కమ్యూనిస్ట్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసెను.

విప్లవానికి గల కారణాలు

సాంఘిక కారణాలు

రష్యాలో పీటర్ చక్రవర్తి (Peter the Great) మరియు రెండవ కేథరిన్ సాంఘిక పరిస్థితులను మార్చకుండా పాశ్చాత్యీకరణ (westernisation) చేయదలపెట్టిరి. రష్యా రైతులు రష్యా సంపన్న భూస్వామ్యుల భూములలో బానిసలుగా కట్టివేయబడ్డారు. క్రిమియన్ యుద్ధంలో రష్యా ఓటమి పొందిన తర్వాత కొన్ని సంస్కరణలు ప్రవేశ పెట్టిరి. 1861లో రెండవ జార్ అలెగ్జాండర్ (Tsar Alexander II) బానిస పద్ధతిని రద్దుచేసి వారికి విముక్తి కలిగించారు. కానీ వారి జీవనానికి తగినంత భూమిని వారికి ఇవ్వలేదు. ఈ రైతులే విప్లవానికి కారకులైరి. దేశంలో పారిశ్రామీకరణ కారణంగా కార్మికుల సంఖ్య పెరిగెను. అతి తక్కువ వేతనం కారణంగా వారు ఇబ్బందులకు గురయ్యారు.

విప్లవకారుల పాత్ర

ఇదే సమయంలో మేధావులలో విప్లవ ఆలోచనలు వ్యాపించెను. వారిని జార్ చక్రవర్తి అణిచివేయడం వల్ల సామ్యవాదాన్ని చేపట్టిన విద్యార్థుల ద్వారా తమ ఆలోచనలను రైతులలో ప్రచారం చేశారు. కాలక్రమేణా తమ నమ్మకాన్ని కోల్పోయిన విద్యార్థులు ఉగ్రవాదాన్ని చేపట్టారు. ఈ ఉగ్రవాదం అభివృద్ధి చెంది యూదులు, పోల్‌లు వంటి అనేక అల్ప సంఖ్యాక వర్గాలు చేరడం వల్ల విప్లవకారుల సంఖ్య పెరిగెను. వెంటనే మార్క్సిస్ట్ తత్వాల ఆధారంగా కొత్త ఆలోచనలు రూపొందినవి. పైగా సామ్యవాద ప్రజాస్వామ్య కార్మిక పార్టీ ఏర్పడెను.

జార్ నిరంకుశత్వం

రోమనోవ్ వంశానికి చెందిన రెండవ జార్ నికోలస్‌కు ప్రభుత్వ పాలనా అనుభవము తక్కువగా ఉండెను. అతని భార్య సరినా అలెగ్జాండ్రా (Tsarina Alexandra) అధికార దాహాన్ని కలిగిన వ్యక్తిత్వం కలిగి ఉండడం వలన నికోలస్ ఆమె చెప్పుచేతల్లో ఉండెను. వలస ప్రాంతాలను చేపట్టు పోటీ నుండి తప్పుకోరాదని మంచూరియాలో రష్యా వ్యాప్తిని ఇతను ప్రోత్సహించెను. ఇది 1904లో జపాన్‌తో యుద్ధానికి దారితీసింది. ఈ రష్యా–జపాన్ యుద్ధంలో రష్యా యొక్క ఓటమి సమ్మెలు మరియు అల్లర్లకు దారి తీసెను. జార్ వ్యతిరేకత అధికమయ్యెను. 1905 సం॥ జనవరి 22న గపాన్ అనే మతాధికారి స్త్రీలు, పురుషులు మరియు చిన్నపిల్లలు పాల్గొన్న ఊరేగింపును సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరంలో గల జార్ శీతాకాల రాజ భవనం వద్దకు పాదయాత్రను ఏర్పాటుచేసెను. ప్రజా ప్రతినిధులు కలిగిన జాతీయ శాసనసభ వ్యవసాయము మరియు పారిశ్రామిక రంగాలలో సంస్కరణలు చేపట్టాలని కోరారు. అయితే పోలీసులు మరియు సైనికులు ఊరేగింపుపై కాల్పులు జరిపిరి. వందలమంది ప్రజలు మరణించిరి, వేలకొలది ప్రజలు గాయపడిరి. Bloody Sunday అని పిలువబడిన ఈ రోజున జరిగిన సంఘటనలు సమ్మెలు, అల్లర్లు, హింసలకు దారితీసినది. జార్ నికోలస్ ఒక రాజ్యాంగాన్ని ఏర్పరచి డ్యూమా అనే పార్లమెంటును స్థాపించమని ఒత్తిడి చేసెను. అయితే వామ పక్ష పార్టీలకు ఇది సంతృప్తిని కలిగించలేదు. వారు కార్మికుల ప్రతినిధులు కలిగిన సోవియట్ కౌన్సిల్‌ను పీటర్స్‌బర్గ్‌లో నిర్మించారు. ట్రాట్స్కి (Trotsky) దాని అధ్యక్షుడుగా ఉండెను.



రెండవ జార్ నికోలస్

జార్ చక్రవర్తి వ్యతిరేకత మరియు డ్యూమా రద్దు

రష్యా మొదటి ప్రపంచయుద్ధంలో ఫ్రాన్స్ ఇంగ్లాండు దేశాల కూటమిలో చేరడం వల్ల రష్యా రాచరికం (monarchy) తాత్కాలికంగా బలపడినది. జార్‌ను మార్చే ఉద్దేశంతో అంతఃపుర విప్లవము జరుగుతుందని పుకారు వ్యాపించెను. అందువలన నికోలస్ తనను సైన్యాధ్యక్షునిగా ప్రకటించుకొనెను. 1916 చివరిలో జార్ చక్రవర్తి మరియు సెరీనాలపై తీవ్రంగా ప్రభావితం చేయుచున్న రాస్‌పుతిన్‌ను, జార్ చక్రవర్తి కుటుంబానికి చెందిన ఒకరు హత్య చేశారు. పీటర్స్‌బర్గ్ నగర సోవియట్ అభ్యర్థులను ఖైదు చేసిరి. జార్ చక్రవర్తి ఉద్దేశాలను వ్యతిరేకించినా డ్యూమాను రద్దు చేసి కొత్తగా ఎన్నికలు జరిపించబడినవి. ప్రభుత్వ విధానాలలో మార్పు లేకుండా 1917 విప్లవంతో నాల్గవ డ్యూమా ముగింపుకు వచ్చెను.

ప్రఖ్యాత తిరుగుబాట్లు

ఈ స్థితిలో వస్త్ర పరిశ్రమలలో పనిచేస్తున్న మహిళల్లో (వీరి భర్తలు సైనిక దళాల్లో పని చేశారు) ఏర్పడిన రొట్టెల

10th_History_Unit_1.indd 10 22-03-2023 13:27:01

కొరత వారిని సమ్మెలో పాల్గొను స్థితికి చేర్చింది. రష్యా సామ్రాజ్య రాజధాని నగరమైన పెట్రోగ్రాడ్‌లో పారిశ్రామిక ప్రాంతాల ద్వారా వారు ఊరేగింపుగా వెళ్ళారు. అధిక సంఖ్యలో మహిళా కార్మికులు "కార్మికులకే రొట్టె" అనే నినాదంతో పరిశ్రమలలో పనిచేసే కార్మికులను ఉద్దేశించి చేతులను ఊపి "బయటకు రండి పనిచేయడం నిలపండి" అని గళమెత్తి చాటడం వల్ల నగరంలోని 400,000 మంది కార్మికులు మరుసటి రోజున (ఫిబ్రవరి 24) ఉద్యమంలో పాల్గొన్నారు.



1917 నాటి విప్లవం

జార్ పదవిని త్యజించుట

సమ్మెను విరమింపజేయుటకు ప్రభుత్వం తన దళాలను (troops) ఉపయోగించెను. అయితే వెంటనే సైనిక శిబిరాలలో తిరుగుబాట్లు ప్రారంభమయ్యెను. జార్ ఒక సైనిక శాసన (martial law) ప్రకటనను చేసెను. అయితే అతని ప్రకటన నగరంలో ప్రసారం జరగలేదు. ఎందువలననగా ఆ పని చేయుటకు అక్కడ ఎవరూ లేరు. దీని తర్వాత జార్ పెట్రోగ్రాడ్‌కు తిరిగి రాదలచెను. రైల్వే కార్మికులు అతను ప్రయాణంచేస్తున్న రైలును మార్గ మధ్యమున నిలిపివేశారు. ఇలాంటి చర్యలవల్ల భయపడిపోయిన సైనికాధికారుల పెట్రోగ్రాడ్‌నందు కొంతమంది నాయకులు జార్‌ను పదవిని త్యజించమని అభ్యర్థించారు. ప్రజల పోరాటాలకు తర్వాత మార్చి 15న రెండవ నికోలస్ తన పదవిని త్యజించెను.

తాత్కాలిక ప్రభుత్వం

ప్రభుత్వ విధులను నిర్వహించుటకు రెండు సమాన వ్యవస్థలు ఉండెను. అందులో ఒకటి పాత డ్యూమాకు చెందిన బూర్జువా రాజకీయవాదులు కలిగిన వ్యవస్థ, మరొకటి కార్మికుల ప్రతినిధుల మండలి లేక సోవియట్. సోవియట్‌ల ఆమోదంతో డ్యూమా ఒక తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పరిచెను. సోవియట్‌లో మెన్షివిక్‌లు అధిక్యతను కలిగి ఉండగా అల్ప సంఖ్యాకులుగా ఉన్న బోల్షివిక్‌లు భయస్తులుగా, నిర్ణయాత్మక శక్తిగా లేకుండిరి. లెనిన్ రాకతో ఈ పరిస్థితిలో మార్పు వచ్చెను.

తమిళ విప్లవ కవి భారతియార్ ఫ్రెంచ్ విప్లవాన్ని ఆహ్వానిస్తూ ఈ కవితా గీతాన్ని రచించెను.

నవీన రష్యా,
మహాకాళి పరాశక్తి రష్యాపై తన చల్లని చూపును ఉంచింది
ఫలితంగా అక్కడ ఒక మహా విప్లవభేరి మ్రోగింది
నియంతను భయభ్రాంతులకు గురిచేసింది
దేవతలంతా మహదానందం పొందారు
అసుర శక్తులంతా వెక్కి వెక్కి ఏడ్చి ఇక కన్నీటి బొట్టు చిందక మరణించారు.
ప్రపంచ జనులారా! ఇక్కడ సంభవించిన క్రొత్తదనాన్ని వీక్షించండి.

తాత్కాలిక ప్రభుత్వము విఫలమగుట

విప్లవం జరుగునప్పుడు లెనిన్ స్విట్జర్లాండ్‌లో ఉండెను. విప్లవము కొనసాగించాలని ఇతడు భావించెను. "అధికారాలన్నీ సోవియట్‌లకే" అనే అతని నినాదం కార్మిక నాయకులను కదిలించెను. యుద్ధ సమయంలో ఏర్పడిన కొరతల బీభత్సానికి గురైన ప్రజలు "రొట్టె, శాంతి, భూమి" అనే నినాదంతో ఆకర్షింపబడ్డారు. అయితే తాత్కాలిక ప్రభుత్వం రెండు ముఖ్యమైన పొరపాట్లను చేసెను. భూమి పునఃపంపిణీ డిమాండుపై తీసికోవలసిన నిర్ణయాన్ని వాయిదా వేయడం మొదటిది. మరొకటి యుద్ధములో కొనసాగాలని తీసుకున్న నిర్ణయం. సహనాన్ని కోల్పోయిన సైనిక రైతులు తమ భాద్యతల నుండి తప్పుకొని భూకబ్జాలను చేసిరి. ఈ సంఘటన పెట్రోగ్రాడ్‌లో బోల్షివిక్‌ల ఆధ్వర్యంలో జరిగిన ఉద్యమాన్ని తీవ్రస్థాయికి చేర్చెను. ప్రభుత్వం ప్రవదను నిషేధించి బోల్షివిక్‌లను ఖైదు చేసెను. ట్రాట్స్కి కూడా ఖైదు చేయబడెను.

లెనిన్ నాయకత్వంలో బోల్షివిక్ పార్టీ పరిపాలనను చేపట్టుట

అక్టోబర్‌లో లెనిన్ బోల్షివిక్ పార్టీ కేంద్రకమిటీని తక్షణ విప్లవం గురించి తీర్మానం చేయమని కోరెను. ట్రాట్స్కీ ఒక సవివరమైన ప్రణాళికను తయారు చేసెను. నవంబర్ 7 న ముఖ్యమైన ప్రభుత్వ భవనాలను శీతాకాల రాజ భవనం మరియు ప్రధానమంత్రి కార్యాలయాలతో సహా సాయుధ పారిశ్రామిక కార్మికులు మరియు విప్లవకారులు కైవసం చేసుకొనిరి. 1917 నవంబర్ 8న రష్యాలో కొత్త

10th_History_Unit_1.indd 11 22-03-2023 13:27:01

లెనిన్ 1870 సం॥ మధ్య ఓల్గా సమీపంలో విద్యావంతులైన తల్లిదండ్రులకు జన్మించారు. కార్ల్‌మార్క్స్ ఆలోచనలతో ప్రభావితమైన ఇతను స్వాతంత్ర్యమునకు మార్గము సామూహిక పోరాటమని నమ్మెను. సెయింట్ పీటర్స్‌బర్గ్ నగరంలో కర్మాగారాలలో పనిచేయు కార్మికులలోని అధ్యయన సమూహాలకు (study groups) లెనిన్ మార్క్సిజం గురించి తరగతులు నిర్వహించడంలో తన సమయాన్ని వెచ్చించెను. 1895లో ఇతనిని ఖైదు చేసి సైబీరియా జైలులో ఉంచిరి. పార్టీ యొక్క వ్యవస్థాగత వ్యూహాలలో ఏర్పడిన సమస్యల వల్ల పార్టీ చీలిపోయెను. వారిలో మెజారిటీ బోల్షివిక్‌ల మద్ధతును లెనిన్ పొందెను. తరువాత అది బోల్షివిక్ పార్టీగా మారెను. వీరికి ప్రత్యర్థులైన అల్పసంఖ్యాకులు (మెన్షివ్స్‌ట్వో) మెన్షివిక్‌లు అని పిలువబడ్డారు.



లెనిన్

కమ్యూనిస్ట్ ప్రభుత్వం పరిపాలనను చేపట్టెను. లెనిన్ ఈ ప్రభుత్వమునకు అధ్యక్షుడయ్యెను. బోల్షివిక్ పార్టీకి కమ్యూనిస్ట్ పార్టీ అనే కొత్త పేరు పెట్టిరి.

విప్లవ ఫలితాలు

రష్యా కమ్యూనిస్ట్ పార్టీ ఒక నిర్ధిష్ట కాలంలో రష్యాలో నిరక్షరాస్యతను, దారిద్ర్యమును నిర్మూలించగలిగెను. రష్యా పారిశ్రామిక మరియు వ్యవసాయ రంగాలలో గుర్తించదగిన అభివృద్ధిని సాధించినది. ఓటు హక్కుతో సహా మహిళలకు సమాన హక్కులను ఇచ్చారు. పరిశ్రమలను, బ్యాంకులను జాతీయం చేసిరి. భూమిని సామాజిక ఆస్తిగా ప్రకటించిరి. పేద రైతులకు భూమిని విభజించి ఇచ్చిరి. యుద్ధము నుండి వైదొలగక పోవడమే తాత్కాలిక ప్రభుత్వ విఫలానికి ముఖ్య కారణమని భావించిరి. కావున లెనిన్ తక్షణమే శాంతి కొరకు ప్రయత్నాలు చేపట్టెను. కేంద్రశక్తుల కఠినమైన నిబంధనలు గూర్చి పట్టించుకోకుండా కొత్త ప్రభుత్వాన్ని ఏర్పరుచుటకు యుద్ధము నుండి వైదొలిగెను. 1918న బ్రెస్ట్‌లిటోవిస్క్ ఒప్పందంపై సంతకం జరిగినది.

ప్రపంచ వ్యాప్తంగా రష్యా విప్లవ ప్రభావం

రష్యా విప్లవము ప్రపంచ వ్యాప్తంగా ప్రజలలో భ్రమను రగిలించినది. అనేక దేశాలలో కమ్యూనిస్ట్ పార్టీలు ఏర్పడినవి. రష్యా కమ్యూనిస్టు ప్రభుత్వం వలన దేశాల స్వతంత్రము కొరకు పోరాడమని ప్రోత్సహించెను. భూసంస్కరణలు, సమాజ సంక్షేమం, కార్మికుల హక్కులు మరియు లింగ సమానత్వం వంటి కీలక అంశాలపై ప్రపంచ వ్యాప్తంగా చర్చలు మొదలయ్యెను.

ప్రవ్‌ద అనగా "సత్యము (Truth) అని అర్థము వచ్చే ఒక రష్యా పదము. ఇది 1918 నుండి 1991 వరకు సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఒక అధికారిక వార్తాపత్రిక.

1.5 నానాజాతి సమితి

నిర్మాణము మరియు అంగాలు

నానాజాతి సమితి ఏర్పాటు ఒప్పందము పారిస్ శాంతి సమావేశములో జరిగెను. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత జరిగిన ప్రతి ఒప్పందము నందు దీనిని చేర్చిరి. అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్ చేసిన ఒత్తిడి వల్ల ఇది సాధ్యమయ్యెను. ఈ సంస్థ యొక్క రాజ్యాంగాన్ని రూపొందించడంలో ఇంగ్లాండ్, అమెరికా దేశాల ఆలోచనలు చేర్చబడినవి.

ఈ సంస్థ 5 అంగములను కలిగి ఉండెను. అవి సాధారణ సభ, సలహా సంఘము, సచివాలయము, అంతర్జాతీయ న్యాయస్థానము మరియు అంతర్జాతీయ కార్మిక సంఘము. ప్రతి సభ్య దేశము సాధారణ సభలో ప్రతినిధిగా ఉంటుంది. ఉండాలి. సలహా సంఘం ఒక కార్య నిర్వహణ సంస్థ, బ్రిటన్, ఫ్రాన్స్, ఇటలీ, జపాన్ మరియు అమెరికా దేశాలను ఈ సభ యొక్క శాశ్వత సభ్యులుగా ప్రకటించిరి. ప్రతి సభ్యునికి ఒక ఓటు హక్కు ఉంటుంది. కావున అన్ని నిర్ణయాలు ఏకగ్రీవంగా ఉండాలి. చిన్న దేశాలు కూడా తిరస్కరణ (వీటో) హక్కు కలిగి ఉండినవి.

నానాజాతి సమితి యొక్క సచివాలయం (Secretary) జెనీవాలో గలదు. బ్రిటన్‌కు చెందిన సర్ ఎరిక్ డ్రుమాండ్ దీని మొదటి ప్రధాన కార్యదర్శి (Secretary General) గా పనిచేసెను. సంస్థ యొక్క సిబ్బందిని సలహా సంఘము (Council) యొక్క ఆలోచనల ప్రకారం ప్రధాన కార్యదర్శి ద్వారా నియమిస్తారు. అంతర్జాతీయ న్యాయస్థానం ది హేగ్‌లో గలదు. ఈ న్యాయస్థానం 15 మంది న్యాయమూర్తులను కలిగి ఉంటుంది. అంతర్జాతీయ కార్మిక సంఘంలో సచివాలయం మరియు సాధారణ సమావేశం ఉంటాయి, ఇందులో ప్రతి దేశం నుండి నలుగురు ప్రతినిధులు ఉంటారు.

10th_History_Unit_1.indd 12 22-03-2023 13:27:01

నానాజాతి సమితి లక్ష్యాలు

నానాజాతి సమితి యొక్క రెండు లక్ష్యాలలో మొదటిది యుద్ధాలను నివారించి ప్రపంచంలో శాంతిని నెలకొల్పడం. రెండవది సామాజిక మరియు ఆర్థిక వ్యవహారాలలో అంతర్జాతీయ సహకారాన్ని ప్రోత్సహించుట. నానాజాతి సమితి మధ్యవర్తిగాను మరియు ఇరు పక్షాల సమాధాన కర్తగా ఉండి వారి సమస్యలను ప్రారంభంలోనే పరిష్కరించదలచెను. మధ్యవర్తి తీర్పును ఉల్లంఘించి యుద్ధాలు జరిగినచో యుద్ధానికి కారణమైన దేశంపై ఈ సమితి ఆర్థిక ఆంక్షలను తర్వాత సైనిక ఆంక్షలను విధించును.

అమెరికా (సభ్యతము లేని దేశము), జర్మనీ (ఓటమి పొందిన దేశము) మరియు రష్యా వంటి గొప్ప దేశాలు ఈ సంస్థలో లేనందువల్ల ఈ లక్ష్యాలను సాధించుటలో సమస్యలు అధికమయ్యెను. జర్మనీ, రష్యా వరుసగా 1926, 1934 సంవత్సరాలలో ఈ సంస్థలో చేరెను. 1933న జర్మనీ వైదొలగెను. 1939లో రష్యాను బహిష్కరించిరి.

నానాజాతి సమితి యొక్క కార్యకలాపాలు

1920 మరియు 1925 మధ్యకాలంలో అనేక సమస్యలను తీర్చుటకు నానాజాతి సమితి ముందుకొచ్చెను. మూడు సమస్యలను తీర్చుటలో ఈ సంస్థ విజయం సాధించెను. 1920న స్వీడన్ మరియు ఫిన్‌లాండ్ మధ్య ఆలాండ్ ద్వీపాల సార్వభౌమత్వంపై వివాదం తలెత్తెను. నానాజాతి సమితి ఆ దీవులు ఫిన్‌లాండ్‌కు చెందుతుందని తీర్పునిచ్చెను. తరువాత సంవత్సరము పోలాండ్ మరియు జర్మని మధ్య ఎగువ సిసీలియా (Upper Silesia) ప్రాంతంలో తలెత్తిన సరిహద్దు సమస్యను పరిష్కరించడానికి ఈ సంస్థను కోరారు. ఆ సమస్య విజయవంతంగా పరిష్కరించబడెను. మూడవ వివాదం గ్రీస్ మరియు బల్గేరియా మధ్య నెలకొనెను. గ్రీసు బల్గేరియాపై దండెత్తినప్పుడు నానాజాతి సమితి యుద్ధ విరమణ చేయమని ఆజ్ఞాపించెను. విచారణ తర్వాత గ్రీసుపై నేరంమోపి గ్రీసు యుద్ధ నష్టాన్ని చెల్లించాలని తీర్మానించెను. ఈ విధంగా 1925 న లోకర్నో ఒడంబడికపై సంతకము జరుగు వరకు నానాజాతి సమితి విజయవంతముగా కొనసాగెను. లోకర్నో ఒడంబడిక ప్రకారం జర్మనీ, ఫ్రాన్స్, బెల్జియం, ఇంగ్లాండు, ఇటలీ దేశాలు పశ్చిమ ఐరోపాలో పరస్పరం శాంతికి హామినిచ్చినవి. దీని తర్వాత జర్మనీ నానాజాతి సమితిలో కలిసెను. సలహా సంఘము (Council) లో శాశ్వత స్థానమివ్వబడెను. రెండు సంవత్సరములు తర్వాత అమెరికా మరియు రష్యా సమితిలో రాజకీయేతర కార్యక్రమాల్లో పాల్గొనుటకు ప్రారంభించినవి.

ఉల్లంఘనలు

నిరాయుధీకరణను ఏ విధంగా సాధించాలి అనునది ఐరోపా శక్తులు ఎదుర్కొన్న ప్రధాన సమస్యలలో ఒకటి. 1925 లో నానాజాతి సమితి యొక్క సలహా సంఘము నిరాయుధీకరణ సమావేశాన్ని నిర్వహించడానికి ఒక కమిటీని ఏర్పాటు చేసింది. అయితే సమావేశం 1932 ఫిబ్రవరిలో మాత్రమే జరగాలని ప్రతిపాదన వచ్చింది. ఈ సమావేశంలో ఫ్రాన్స్‌కు సమానంగా తాను కూడా ఆయుధాలను సమకూర్చుకొనుటకు జర్మనీ అనుమతిని కోరినప్పుడు అది తిరస్కరించబడెను. అక్టోబర్‌లో హిట్లర్ సమావేశం నుండి మరియు నానాజాతి సమితి నుండి జర్మనీని ఉపసంహరించుకొనెను.

1931 సెప్టెంబర్‌లో జపాన్ మంచురియా పై దాడి చేసెను. నానాజాతి సమితి జపాన్ దాడిని ఖండించెను. జర్మనీని అనుసరించి జపాన్ కూడా సమితికి రాజీనామా చేసెను. ఇటలీ, ఇథియోపియాపై దాడి చేసిన సందర్భంలో సమితి ఇటలీకి వ్యతిరేకంగా కొన్ని ఆంక్షలను విదించెను. ఆంక్షలు అమలులోనికి వచ్చినప్పుడు ఇటలీ 1937లో సమితికి రాజీనామా చేసెను. ఆ తర్వాత ఏర్పడిన రైన్‌లాండ్, ఆస్ట్రియా, చెకోస్లోవియా, పోలాండ్ సమస్యల్లో సమితి పాల్గొనకుండా జరిగిన సంఘటనలకు సాక్ష్యంగా ఉండెను. 1939 డిసెంబర్ న ఫిన్లాండ్‌పై దాడి చేసినందుకు రష్యాను బహిష్కరించడమే సమితి యొక్క చివరి నిర్ణయం. సమితి యొక్క సాధారణ సభ దాని తర్వాత సమావేశం కాలేదు. నానాజాతి సమితి చివరకు 1946 లో రద్దు చేయబడెను.

వైఫల్యానికి కారణాలు

నానాజాతి సమితి మొదటి ప్రపంచయుద్ధంలో విజయం సాధించిన దేశాల సంస్థగా కనిపించెను.

సమితికి సైనిక బలం లేనందువల్ల తన నిర్ణయాలను అమలు చేయుటకు సాధ్యం కాలేదు.

శాంతి కొరకు ఈ సంస్థను స్థాపించిన స్థాపకులు జాతీయవాదం యొక్క శక్తిని తక్కువగా అంచనా వేశారు. "సామాజిక భద్రత" (collective security) అనే నియమాన్ని ఆచరణలోనికి తీసుకురాలేకపోయారు.

నియంతలచే నాయకత్వం వహించబడిన ఇటలీ, జపాన్, జర్మనీ వంటి దేశాలు సమితి యొక్క ఆదేశాలను తిరస్కరించినప్పుడు ఇంగ్లాండ్, ఫ్రాన్స్ దేశాలు మాత్రమే నిర్ణయాత్మక శక్తులుగా ఉండిరి.

10th_History_Unit_1.indd 13 22-03-2023 13:27:01

సారాంశము

- మార్కెట్‌లకు మరియు ముడిపదార్థాలకు పెరుగుతున్న డిమాండ్ ఏవిధంగా వలసరాజ్యాల స్థాపన కొరకు పెట్టుబడిదారి దేశాల మధ్య పోటీకి దారి తీసినది మరియు దాని ఫలితంగా ఐరోపా గొప్ప శక్తుల మధ్య జరిగిన ఘర్షణలు చర్చించడమైనది.
- ఆసియాలో జపాన్ ఒక సామ్రాజ్యవాద శక్తిగా ఉద్భవించడాన్ని వక్కాణించబడినది.
- ఐరోపా రెండు యుద్ధ శిబిరాలుగా విచ్ఛిన్న చెందడం దాని ఫలితంగా ఏర్పడిన కూటములు మరియు వ్యతిరేక కూటములను గూర్చి వివరించబడినది.
- మొదటి ప్రపంచయుద్ధానికి కారణాలైన హింసాత్మక జాతీయవాద భావనలు, జర్మనీ దూకుడు వైఖరి, అల్సేస్ మరియు లోరైన్ ప్రాంతాలను కోల్పోవడం వల్ల ఫ్రాన్స్‌కు జర్మనీతో ఏర్పడిన శత్రుత్వం, బాల్కన్‌లో అధికార రాజకీయం మొదలగు వాటిని వివరించడమైనది.
- జలాంతర్గాముల యుద్ధాన్ని జర్మనీ ప్రయోగించిన విధము, యుద్ధంలో అమెరికా ప్రవేశము, మిత్రదేశాలు పొందిన విజయాన్ని సంక్షిప్తంగా సూచించబడినది.
- పారిస్ శాంతి సమావేశం మరియు వర్సైల్స్ ఒడంబడిక నిబంధనలు విశ్లేషించబడినవి.
- మొదటి ప్రపంచ యుద్ధ ముగింపు, రష్యా విప్లవ కారణములు, తీరు మరియు ఫలితములు వివరించబడినవి.
- నానాజాతి సమితి పాత్ర. శాంతి కొరకైన చర్యలు వివరించబడినవి.

A-Z పదకోశం

monopoly	గుత్తాధిపత్యం
devastating	విధ్వంసకరము
jingoism	యుద్ధోన్మాదం
chauvinism	విపరీత దేశభక్తి.
intelligentsia	మేధావి వర్గం.
kultur	జర్మనీ సంస్కృతిని అత్యున్నతమైనదిగా తలచుట.
repulse	వైరిని తరిమి కొట్టట.
torpedo	విధ్వంసము
bourgeois	మధ్యతరగతి వ్యక్తి

మూల్యాంకనం

SAXLQ

I. సరైన సమాధానమును ఎన్నుకొనుము.

1. మొదటి ప్రపంచ యుద్ధ చివరిలో శిథిలమైన మూడు ప్రధాన సామ్రాజ్యాలు ఏవి?
   అ) జర్మనీ, ఆస్ట్రియా–హంగేరి మరియు ఒట్టోమాన్లు.
   ఆ) జర్మనీ, ఆస్ట్రియా–హంగేరి మరియు రష్యా.
   ఇ) స్పెయిన్, పోర్చుగల్ మరియు ఇటలీ.
   ఈ) జర్మనీ, ఆస్ట్రియా–హంగేరి, ఇటలీ.
2. 19వ శతాబ్దపు చివరి దశలో తూర్పు ఆసియాలో ఉద్భవించిన శక్తివంతమైన దేశం ఏది?
   అ) చైనా ఆ) జపాన్
   ఇ) కొరియా ఈ) మంగోలియా
3. సామ్రాజ్యవాదము పెట్టుబడిదారీల ఉన్నత దశ అని చెప్పిన వారు ఎవరు?
   అ) లెనిన్ ఆ) మార్క్స్
   ఇ) సన్‌యాట్ సెన్ ఈ) మావోట్సేతుంగ్

10th_History_Unit_1.indd 14 22-03-2023 13:27:01

4. మార్నె యుద్ధం దేనికి చిరస్మరణీయమైనది?

అ) వాయు యుద్ధ విధానము.

ఆ) సొరంగ యుద్ధ విధానము.

ఇ) జలాంతర్గామి యుద్ధము.

ఈ) నౌకా యుద్ధ విధానము.

5. నానాజాతి సమితి యొక్క మొదటి కార్యదర్శి ఏ దేశానికి చెందినవారు?

అ) బ్రిటన్ ఆ) ఫ్రాన్స్

ఇ) డచ్ ఈ) అమెరికా

6. ఫిన్‌లాండ్ పై దాడి చేసి నందుకు నానాజాతి సమితి నుండి బహిష్కరించబడిన దేశం ఏది?

అ) జర్మనీ ఆ) రష్యా

ఇ) ఇటలీ ఈ) ఫ్రాన్స్

II. ఖాళీలను పూరింపుము.

1. _____ సంవత్సరమున జపాన్ చైనాపై యుద్ధాన్ని ప్రకటించెను.
2. 1913 మే నెలలో సంతకం చేయబడిన _____ ఒప్పందం ప్రకారము అల్బేనియా అను కొత్త దేశము రూపొందెను.
3. _____ సంవత్సరమున జపాన్ ఇంగ్లాండుతో మిత్రత్వాన్ని ఏర్పాటు చేసుకొనెను.
4. బాల్కన్ నందు _____ అనే మిశ్రమ జాతుల ప్రజలు ఉండిరి.
5. టన్నెన్‌బర్గ్ యుద్ధంలో _____ అధిక నష్టాలకు చవిచూసెను.
6. పారిస్ శాంతి సమావేశంలో ప్రతినిధిగా పాల్గొన్న ఫ్రాన్స్ ప్రధానమంత్రి _____
7. _____ సంవత్సరమున లొకర్నో ఒడంబడికపై సంతకం చేయబడెను.

III. సరైన కథనాన్ని ఎన్నుకొనుము.

1. i) టర్కీ సామ్రాజ్యము, బాల్కన్ ప్రాంతంలో అనేక టర్కీయేతర జాతి ప్రజలను కలిగియుండినది.

ii) టర్కీ కేంద్ర శక్తుల పక్షమున యుద్ధము చేసెను.

iii) సూయజ్ కాలువపై దాడి చేయుటకు టర్కీ చేసిన ప్రయత్నం తిప్పికొట్టబడెను.

అ) i మరియు ii సరైనది

ఆ) i మరియు iii సరైనది

ఇ) ii మరియు iii సరైనవి

ఈ) i, ii మరియు iii సరైనది.

2. కథనం: కాలనీలు ఏర్పరుచుటకు ఐరోపా దేశాలు చేసిన తొలి ప్రయత్నాలు రక్తపాతంతో కూడిన యుద్ధముతో ముగిసినది.

కారణం : సొంత దేశ ప్రజల నుండి తీవ్రమైన వ్యతిరేకత ఉండెను.

అ) కథనం మరియు కారణం రెండూ సరియైనవి.

ఆ) కథనం సరియైనది కాని కారణం సరియైనది కాదు.

ఇ) కథనం మరియు కారణం రెండూ సరియైనవి కావు.

ఈ) కథనం సరికాదు; కారణము సరియైనది.

IV. జతపరుచుము

1	బ్రెస్ట్– లిటోవిస్క్ ఒడంబడిక	- వర్సైల్స్
2	జింగోయిజమ్	- టర్కీ
3	కెమెల్ పాషా	- జర్మనీతో రష్యా
4	ఎండన్	- ఇంగ్లాండ్
5	అద్దాలమేడ	- మద్రాసు

V. క్లుప్తంగా జవాబులివ్వండి

1. చైనా– జపాన్ యుద్ధం యొక్క ప్రాముఖ్యతను నీవు ఏ విధంగా అంచనా వేయుదువు?
2. త్రిపక్ష కూటమిలో గల దేశాల పేర్లను తెలుపుము.
3. ఐరోపాలో జాతీయవాదం యొక్క మూడు తీవ్రవాద రూపాలు ఏవి?
4. సొరంగ యుద్ధ విధానము గురించి నీకు ఏమి తెలియును?
5. ముస్తఫా కెమాల్ పాషా యొక్క పాత్ర ఏమి?
6. నానాజాతి సమితి వైఫల్యమునకు గల కారణాలను ఏవైనా రెండింటిని తెలుపుము.

10th_History_Unit_1.indd 15 22-03-2023 13:27:01

VI. క్రింది ప్రశ్నలకు వివరంగా జవాబులిమ్ము

1. మొదటి ప్రపంచ యుద్ధమునకు ముఖ్య కారణములను చర్చించుము.
2. జర్మనీకి సంబంధించిన వర్సైల్స్ ఒప్పందం యొక్క నిబంధనలను వ్రాయండి.
3. లెనిన్ నాయకత్వంలో రష్యా విప్లవ గమనాన్ని వివరించుము.
4. నానాజాతి సమితి చేసిన పనులను అంచనా వేసి, దాని వైఫల్యానికి కారణములను వివరింపుము.

VII. కృత్యము

1. మొదటి ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న దేశాల రాజధాని నగరాలు మరియు యుద్ధ ప్రాంతాలను చిత్రపటంలో గుర్తించుటను గూర్చి విద్యార్థులకు బోధించుట.

VIII. భూపట నైపుణ్యము

ప్రపంచ పటంలో క్రింది దేశాలను గుర్తించుము.

1. గ్రేట్ బ్రిటన్	2. జర్మనీ
3. ఫ్రాన్స్	4. ఇటలీ
5. మొరాకో	6. టర్కీ
7. సెర్బియా	8. బోస్నియా
9. గ్రీకు	10. ఆస్ట్రియా– హంగేరి
11. బల్గేరియా	12. రొమేనియా

పరిశీలన గ్రంథాలు

1. R.D. Cormvell, *World History in the Twentieth Century*, London: Longman, 1972
2. David Thomson, *Europe since Napoleon*, Harmondsworth: Penguin, 1990
3. Eric Hobsbawm,*The Age of extremes*, 1914 – 1991, London: Abacus, 1994.
4. Hew Strachan, *The Oxford Illustrated History of the First World War*. Oxford: Oxford University Press, 2014).



అంతర్జాల కృత్యము

మొదటి ప్రపంచయుద్ధం – పరిణామాలు

ఈ కార్యచరణ ద్వారా మీరు మొదటి ప్రపంచ యుద్ధం యొక్క కాలమానం గూర్చి నేర్చుకుంటారు.



సోపానాలు

- బ్రౌజర్ తెరచి దిగువ ఇవ్వబడిన URL ను టైప్ చేయండి లేదా QR కోడ్‌ను స్కాన్ చేయండి.
- పైన ఇవ్వబడినవి తెలుసుకొనుటకు 'Interactive Timeline' ను క్లిక్ చేయండి.
- కాలమానము క్లిక్ చేసి సంఘటనలను చూడవచ్చును.

Website URL:

https://www.theworldwar.org/

DKF1Y

10th_History_Unit_1.indd 16 22-03-2023 13:27:01

అధ్యాయం - 2

రెండు ప్రపంచ యుద్ధముల మధ్య ప్రపంచము



అభ్యసన లక్ష్యాలు

మనం తెలుసుకోవలసిన అంశాలు

- మొదటి ప్రపంచ యుద్ధానంతర పరిణామాలు గొప్ప ఆర్థిక మాంద్యానికి దారితిసినవి.
- వర్సైల్స్ సంధిలో చోటుచేసుకొన్న న్యాయసమ్మతం కాని అంశాలు మరియు ఇటలీలో ముస్సోలినీ నాయకత్వంలో ఏర్పడిన ఫాసిస్టు ప్రభుత్వము మరియు హిట్లర్ నాయకత్వంలో ఏర్పడిన నాజీ ప్రభుత్వం.
- వలస ప్రపంచములో వలస వ్యతిరేక పోరాటాలు మరియు వలస నిర్మూలన విధానము: ఆగ్నేయ ఆసియాలోని ఇండో-ఫ్రెంచ్ మరియు దక్షిణ ఆసియాలోని భారతదేశ సమాచార అధ్యయనం.
- ఆఫ్రికాలో ఐరోపావారు వలస స్థావరాలు ఏర్పాటు-దక్షిణాఫ్రికాలో బ్రిటన్: సమాచార అధ్యయనం
- దక్షిణ అమెరికాలో స్వతంత్ర పోరాటాలు మరియు రాజకీయ పరిణామాలు.

పరిచయం

మొదటి ప్రపంచ యుద్ధం ఐరోపా సామ్రాజ్యవాద ఆధారిత ప్రపంచ పెట్టుబడిదారీ విధానాన్ని శిథిలము చేసింది. ఐరోపా శక్తులు యుద్ధానంతరం ఆర్థికంగా మరియు రాజకీయంగా బలహీనపడినాయి. శ్రామికులు మరియు అధికార వర్గాల మధ్య ఏర్పడిన సంఘర్షణల ఫలితంగా ఇటలీ మరియు జర్మనీలో ఫాసిజం ఆవిర్భవించింది. యుద్ధానంతరం వలసరాజ్యాలు బలహీనం కావడంతో వలస వ్యతిరేక పోరాటాలు బలం పుంజుకున్నాయి.

మనము ముందు అధ్యాయములో చూసినట్లు పాశ్చాత్య ప్రపంచంలో ఏర్పడిన సంక్షోభము ఫలితముగా మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభమయినది. ప్రస్తుతం మనము మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఏర్పడిన సాంఘిక మరియు రాజకీయ పరిణామ క్రమాన్ని అధ్యయనం చేద్దాం.

2.1 గొప్ప ఆర్థికమాంద్యం

మొదటి ప్రపంచ యుద్ధానంతర పరిణామాలు

మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో ఉన్నటువంటి వ్యాపార విజృంభణ యుద్ధానంతరం కూడా కొనసాగునని భావించి అనేక పరిశ్రమలు విస్తరించబడినవి. అయితే యుద్ధం ముగిసిన తరువాత యుద్ధ సమయంలో అవసరమైన ఉత్పత్తులను అందించిన పరిశ్రమలు ఆ ఉత్పత్తులను నిలిపివేయడం లేక మార్పులు చేయడము చేసినది. వర్సైల్స్ సంధి ఏర్పరచిన రాజకీయ చిక్కులు పరిస్థితులను మరింత దిగజార్చింది. సంరక్షణ వాదము లేదా రక్షణ హద్దు అని తమకు తాముగా ప్రకటించుకొన్న ఒక కొత్త తరహా ఆర్థిక జాతీయవాదం ప్రపంచ వ్యాపారాన్ని దెబ్బతీసింది. యుద్ధము ప్రతి ఐరోపాదేశాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి పెద్ద భారాన్ని మోపింది.

అమెరికాలో స్టాక్ మార్కెట్ పతనము

మొట్టమొదటి భారీ పతనం 1929 అక్టోబర్ 24న సంభవించెను. ఇది పెట్టుబడిదారులు మరియు వినియోగదారుల లో అసంతృప్తిని కలిగించడముతో ప్రజలు పెద్ద మొత్తంలో తమ వాటా (షేర్లను) అమ్మి పెట్టుబడులను ఉపసంహరించుకొనిరి. అయితే కొనుగోలుదారులు ఎవరూ లేరు. వెనువెంటనే అమెరికా బ్యాంకులు కూడా నష్టములను చవిచూసినవి. విదేశాలలో పెట్టుబడి పెట్టిన అమెరికా ఆర్థిక సంపన్నులు తమ మూలధనాన్ని వెనుకకు రప్పించడానికి ఒత్తిడి చేసిరి.

10th_History_Unit_2.indd 17 28-01-2023 10:04:47

అంతర్జాతీయ మారక విధానము విచ్ఛిన్నము

ఇంగ్లాండు నందలి వ్యయము నందు కోతలు మరియు పన్నుల పెంపు వంటి అత్యవసర చర్యలు చేపట్టినప్పటికి పరిస్థితులు మెరుగుపడలేదు. కాబట్టి ఇంగ్లాండు బంగారు ప్రమాణమును తగ్గించడానికి నిర్ణయించెను. వెనువెంటనే పెద్ద సంఖ్యలో దేశాలు బంగారు ప్రమాణాన్ని వదిలి పెట్టాయి. ప్రతి దేశం కూడా రక్షణాత్మక విధానాన్ని అనుసరించి దేశ కరెన్సీ (నగదు) విలువను తగ్గించాయి. ద్రవ్య విలువ తగ్గించటంతో ఋణదాతలు అప్పులు నిలిపివేయమని ఒత్తిడి చేసిరి. ఇది ప్రపంచవ్యాప్తంగా ఋణాల వ్యత్యాసానికి దారితీసింది. ఈ విధంగా వివిధ దేశాలు తమ ఆర్థిక ప్రయోజనాలను కాపాడటానికి చేపట్టిన రక్షణాత్మక చర్యలు ప్రపంచ ఆర్థిక కార్యకలాపాలలో మునుపు ఎన్నడూ లేని పతనానికి దారితీసింది. దీని ప్రభావం ఎక్కువగాను మరియు సుదీర్ఘకాలంపాటు కొనసాగడం వలన ఆర్థికవేత్తలు మరియు చరిత్రకారులు దీనిని గొప్ప ఆర్థికమాంద్యముగా పిలిచిరి.

ద్రవ్య విధానంలో బంగారు విలువ అనేది ఒక దేశ నగదు (కరెన్సీ) లేక కాగిత నగదు విలువ నేరుగా బంగారంతో అనుసంధానించబడి ఉంటుంది.

రాజకీయాలలో దీని ప్రతిధ్వని

ఆర్థిక మాంద్యం అనేక దేశాల రాజకీయ స్థితిగతులనే మార్చివేసెను. ఇంగ్లాండు 1931లో జరిగిన సాధారణ ఎన్నికలలో లేబర్ పార్టీ పరాజయం పొందెను.ఆర్థిక మాంద్యం అనంతరం జరిగిన ఎన్నికలలో అమెరికా సంయుక్త రాష్ట్రాల ప్రజలు సుమారు 20 సంవత్సరాలపాటు రిపబ్లికన్ పార్టీని తిరస్కరించిరి.

2.2 ఫాసిజం మరియు నాసిజం ఆరంభం

(అ) ఇటలీయందు యుద్ధ ప్రభావం

పశ్చిమ ఐరోపాలో పూర్వపు రాజరిక అధికారాన్ని వ్యతిరేకించిన దేశాలలో ఇటలీ ముందు వరుసలో నిలిచింది. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో ఇటలీ ప్రాథమిక కర్తవ్యం ఆస్ట్రియాను ఆక్రమిత దక్షిణ అంచున నిలిపియుంచుట. అదే సమయంలో ఆంగ్లేయులు, ఫ్రెంచ్ వారు, అమెరికన్లు ఫ్లాండర్స్ యుద్ధంలో జర్మనీని ఇబ్బందులకు గురిచేసి అదుపులో ఉంచుటకు ప్రయత్నించిరి. యుద్ధంలో పాల్గొన్నందువలన ఆర్థికంగా భారీ మొత్తంలో ఖర్చు అయ్యింది.అంతేకాక యుద్ధానంతరం యుద్ధ నష్టపరిహారం క్రింద ఇటలీ తాను ఊహించిన దాని కంటే తక్కువగా పొందింది. యుద్ధములో ఇటలీ భారీ మొత్తంలో నష్టపోవడంతో సామ్యవాదులు మరియు ఆస్ట్రియన్ కాథలిక్ అనుకూల వాదులు ఇరువురును అప్రతిష్ట పాలైరి. సామ్యవాదులు కూడా వర్సైల్స్ సంధి ద్వారా కేవలం నిమిత్తమాత్రం పొందిన భూభాగంలో అంతే అసంతృప్తిని వ్యక్తం చేసిరి. యుద్ధ ఫలితంగా ద్రవ్యోల్బణం ఏర్పడింది. నిరంతరం నిరసనలు దీక్షలు కొనసాగెను. వెర్సైల్స్ నందు అణచివేతకు బాధ్యులైన పాలకులపై ప్రజలు తిరుగబడిరి.

ముస్సోలిని పురోగమనం

వర్సైల్స్ సంధిలో మరోసారి నష్టపోయిన తదనంతరం 1919 సంవత్సరం నవంబరు ఎన్నికలలో బోల్షివిజం (సోవియట్ రష్యాలోని కమ్యూనిజం) అనుచరులుగా ప్రకటించుకొన్న ఇటాలియన్ సామ్యవాదులు మూడవ వంతు సభ్యులు విజయం సాధించిరి. ఒక కంసాలి కుమారుడైన ముస్సోలిని తొలుత ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయునిగా తదనంతరం పత్రిక ప్రతినిధి (జర్నలిస్టు)గా సామ్యవాద భావాలను కలిగియుండెను. ఒక ఉద్వేగభరిత ఉపన్యాసకునిగా ముస్సోలిని యుద్ధంలో ఇటలీ పాల్గొనకూడదన్న వాదనకు వ్యతిరేకంగా సామ్యవాదులు చేపట్టిన హింసాత్మక సంఘటనలకు మద్దతునిచ్చెను. 1919లో ఫాసిస్టు పార్టీ ప్రారంభమైన వెంటనే ముస్సోలిని అందులో చేరెను. ఫాసిస్టులు ఆధిపత్యం, బలము మరియు క్రమశిక్షణ వైపు నిలబడగా పారిశ్రామికవేత్తలు, జాతీయవాదులు, విరామ సైనికులు, మధ్య తరగతి వర్గాలు మరియు అసంతృప్తిగా ఉన్న యువకులు మద్దతు తెలిపిరి. ఫాసిస్టులు స్వేచ్ఛగా హింసను ప్రేరేపించిరి. 1922 అక్టోబర్‌లో ఒక సుదీర్ఘ మంత్రివర్గ సంక్షోభం అనంతరం ముస్సోలిని ఫాసిస్టు దండయాత్ర చేపట్టి రోమ్ వైపు కదిలెను. దళబల ప్రదర్శనను చూసిన రాజు ముస్సోలినిని ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించెను. సమర్థత కొరవడిన డెమోక్రటిక్ పార్టీ నాయకులు కూడా కలిసిపోయి తీర్మానానికి మద్దతు ఇవ్వడంతో ముస్సోలిని విజయం మరింత సులభమయ్యెను.

ఫాసిజం ఒక విధమైన తీవ్రవాద అధికారతత్వ ప్రచండ జాతీయవాదంతో కూడిన నిరంకుశ అధికారమును, వ్యతిరేకులను ఉక్కుపాదంతో అణిచి వేయుట, సమాజం మరియు ఆర్థిక వ్యవస్థపై శక్తివంతమైన నియంత్రణ వంటి లక్షణాలను కలిగియుండెను. ఇది ఐరోపాలో 20వ శతాబ్దం ప్రారంభంలో ప్రాధాన్యతను పొంది ఉండెను. – వికీపీడియా.

ముస్సోలిని ఆధ్వర్యంలో ఫాసిస్టులు

1924 ఎన్నికలలో భయాందోళనల మధ్య 65 శాతం ఓటర్లు ఫాసిస్టులకు అనుకూలంగా ఓటు వేసిరి. మెట్టోయిట్టీ

10th_History_Unit_2.indd 18 28-01-2023 10:04:47

అనే ఒక సామ్యవాద నాయకుడు ఎన్నికల నిజాయితీని ప్రశ్నించగా హత్యకు గురయ్యెను. ప్రతిపక్షాలు నిరసనను తెలియజేస్తూ పార్లమెంటును బహిష్కరించాయి. ప్రతిగా ముస్సోలిని ప్రతిపక్ష పార్టీలను రద్దుచేసి, పత్రికా స్వేచ్ఛకు ఆంక్షలు విధించెను. ప్రతిపక్ష నాయకులను చంపించెను లేక ఖైదు చేసెను. డ్యూస్ (నాయకుడు) అనే పేరుతో 1926 లో ముస్సోలిని నిరంకుశ శాసనాధికారాన్ని చేపట్టెను. నిరసన దీక్షలు మరియు ఫ్యాక్టరీల మూసివేతలను రద్దు చేస్తూ చట్టము చేసెను. యూనియన్లు మరియు ఉద్యోగులు కార్పోరేషన్లుగా ఏర్పడి వేతనాలు మరియు పని చేసే పరిస్థితుల సమస్యలను పరిష్కరించుకొన్నవి. 1938 లో పార్లమెంటు రద్దుచేయబడెను. పార్లమెంటు స్థానంలో ఫాసిస్టు పార్టీ విధానాలు మరియు కార్పొరేషన్లు తీసుకురాబడినది. కొత్తగా వచ్చిన ఈ వ్యవస్థతో ముస్సోలిని ఆర్థిక విధానాలపై పూర్తి ఆధిపత్యాన్ని చలాయించడమే కాక అధ్యక్షుడిగా పరిపాలన మరియు సైనిక బలగాలపై తిరుగులేని అధికారాన్ని పొందెను.


ముస్సోలిని

పోపుతో ముస్సోలిని ఒప్పందము

ఫాసిస్టు పార్టీకి గౌరవాన్ని తీసుకురావాలనే ఉద్దేశంతో ముస్సోలిని వాటికన్ సిటీని స్వతంత్ర రాజ్యంగా గుర్తించి రోమన్ క్యాథలిక్ చర్చి మన్ననలను పొందెను. ప్రతిఫలంగా చర్చి ఇటలీ రాజ్యానికి గుర్తింపు నిచ్చెను. రోమన్ క్యాథలిక్ నమ్మకం ఇటలీ మతంగా మారి పాఠశాలలో తప్పనిసరిగా మత బోధన చేయాలని ఉత్తర్వులు జారీ అయ్యెను. పైన చెప్పిన నిబంధనలను కలిపి 1929లో లేటరన్ సంధిపై సంతకం చేసిరి.

గొప్ప ఆర్థిక మాంద్యం కాలంలో ఇటలీ

గొప్ప ఆర్థిక మాంద్యం కాలంలో చేపట్టిన నూతన వంతెనల నిర్మాణం, రోడ్లు మరియు కాలవలు, వైద్యశాలలు మరియు పాఠశాలల నిర్మాణం వంటి గొప్పగా ప్రచారం పొందిన ప్రజా పనులేవి నిరుద్యోగ సమస్యకు పరిష్కారం చూపలేకపోయినవి. 1935 లో ముస్సోలిని ఇథోయోఫియాపై దాడి చేసెను. ఈ దాడి ప్రజలను తమ ఆర్థిక ఇబ్బందుల నుండి పక్కదారి పట్టించుటకు ఉపయోగపడెను.

(ఆ) యుద్ధానంతరం జర్మనీ

1918 నుండి 1993 వరకు జర్మనీ ఒక రిపబ్లిక్ దేశముగా నుండెను. జర్మనీ నందు ఫాసిజం విజేతగా నిలవడానికి అనేక కారణాలు కలవు. 1871 నుండి 1914 వరకు జర్మనీ ఆర్థిక, రాజకీయ మరియు సాంస్కృతిక అంశాలలో కళ్ళు చెదిరే పురోగతిని సాధించింది. జర్మనీ విశ్వవిద్యాలయాలు, శాస్త్రవిజ్ఞానం, తత్వశాస్త్రం, సంగీతం ప్రపంచ ప్రఖ్యాతి పొందినవి. జర్మనీ పారిశ్రామిక ఉత్పత్తులు బ్రిటన్ మరియు అమెరికా కంటె అధిగమించినవి.

మొదటి ప్రపంచ యుద్ధంలో జర్మనీ ఓటమి మరియు యుద్ధానంతర అవమానము జర్మనీ ప్రజలకు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. తర్వాత ఏర్పడిన ఆర్థిక మాంద్యము ప్రజలను మరింత తీవ్ర నిరాశకు గురిచేసింది. ప్రజలు గణతంత్ర ప్రభుత్వంపై వ్యతిరేకతను ప్రదర్శించడం ప్రారంభించిరి.

జర్మన్ ఫాసిజం వికాసం

జర్మన్ ఫాసిజంను 1919 లో మ్యూనిచ్ నందు ఏడు మంది సభ్యుల కూటమి సమావేశమై నేషనల్ సోషలిస్ట్ జర్మన్ వర్కర్స్ పార్టీ (నాజీ పార్టీ పేరుతో పిలిచిరి) స్థాపించిరి. వారిలో అడాల్ఫ్ హిట్లర్ ఒకరు. మొదటి ప్రపంచ యుద్ధసమయంలో ఇతడు బవేరియన్ సైన్యంలో సేవలందించెను. ఒక గొప్ప వక్తగా ప్రజలను విపరీతంగా ఆకట్టుకునే రీతిలో ప్రసంగించేవాడు. 1923 లో హిట్లర్ బవేరియాను హస్తగతం చేయుటకు ప్రయత్నించెను. ఇతడు మ్యూనిచ్ శివారు ప్రాంతం నుండి సన్నద్ధం లేని జాతీయ విప్లవం ప్రారంభించడం ఇతని ఖైదుకు దారి తీసింది. ఇతడు ఖైదీగా ఉన్న సమయంలో మైన్‌కాంఫ్ (నా పోరాటం) అనే పేరుతో స్వీయచరిత్రను రచించి తన రాజకీయ భావజాలాన్ని తెలిపెను. 1932 లో జరిగిన అధ్యక్ష ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీకి 6,000,000 ఓట్లు పోల్ అయ్యెను. పెట్టుబడిదారులు మరియు భూస్వాములు మేల్కొని ఫాసిజంనకు మద్దతు తెలపగా హిట్లర్ ఈ అద్భుత అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అధికారంలోకి రావడానికి ప్రయత్నించెను.


హిట్లర్

10th_History_Unit_2.indd 19 28-01-2023 10:04:47

సామ్యవాద ప్రజాస్వామ్య పార్టీ (Social Democratic) ని సాధారణ జర్మనీ కార్మిక సంఘం 1863 మే 23న లీప్‌జిగ్ నందు స్థాపించినది. దీని స్థాపకుడు ఫెర్డినాండ్ లాస్సెల్లె. జర్మనీలో ఉన్నత వర్గాలు 19వ శతాబ్దం చివరన క్రొత్తగా ఐక్యత చెందిన రీచ్ భద్రతకు మరియు స్థిరత్వానికి ముప్పు ఏర్పడుననే భయంతో సామ్యవాద పార్టీ ఆవశ్యకతను గుర్తించిరి. కావున బిస్మార్కు ఈ పార్టీని 1878 నుండి 1890 వరకు బహిష్కరించెను.

1945 నందు హిట్లర్ పతనానంతరం, సామ్యవాద ప్రజాస్వామ్య పార్టీ పునరుజ్జీవం చెందెను. వైమర్ కాలం నుండి హిట్లర్‌ను ఎదిరించి నిలిచిన ఏకైక పార్టీ ఇదియే.

హిట్లర్ నాజీ ప్రభుత్వం

కమ్యూనిస్టులు, ప్రజాస్వామ్య సామ్యవాదులతో కలసి పని చేయడానికి అంగీకరించకపోవడంతో రిపబ్లికన్ ప్రభుత్వం పతనమయ్యెను. థెరూపన్ పారిశ్రామికవేత్తలు, బ్యాంకర్లు, జంకర్లు అధ్యక్షుడు హిండన్‌బర్గ్ వైపు నిలువగా 1933లో హిట్లర్ ఛాన్సలర్‌గా నియమింపబడెను. హిట్లర్ ఆధ్వర్యంలోని మూడవ రీచ్‌గా పిలువబడే నాజీ ప్రభుత్వం పార్లమెంటరీ ప్రజాస్వామ్యానికి అంతం పలికెను.

హిట్లర్ వైమర్ రిపబ్లిక్ జెండాను (卐) తొలగించి ఆ స్థానంలో జాతీయ సామ్యవాదం యొక్క స్వస్తికా పతకములను ఎగురవేసెను. జర్మనీని అత్యున్నత కేంద్రీకృత దేశంగా మార్పు చేసెను. నాజీ పార్టీ తప్ప మిగిలిన అన్ని పార్టీలను చట్ట వ్యతిరేకమైనదిగా ప్రకటించెను. గోధుమ రంగు చొక్కాలు (brown-shirts) సైన్యం మరియు జాక్ బూట్ల ముట్టడి సేనలు విస్తరించబడినది. హిట్లర్ యువసేన మరియు కార్మిక సమాఖ్య ఏర్పరచబడినది. కార్మిక సంఘాలు రద్దు చేయబడినవి. వాటి నాయకులు ఖైదు చేయబడిరి. ఆందోళనలు చేయుట చట్ట వ్యతిరేకమైనదిగా ప్రకటించబడెను. వేతనాలను ప్రభుత్వమే నిర్ణయించెను. కార్మిక సమాఖ్యను ఉపయోగించి నాజీలు పరిశ్రమలను అదుపులో ఉంచుకొనిరి. పత్రికలు, కళారంగం, సినిమాలు, రేడియో మరియు విద్య వంటి అన్ని రంగాలను పూర్తిగా ప్రభుత్వ అధీనంలోకి తీసుకువచ్చిరి.

నాజీ పార్టీ ప్రచారం 'జోసఫ్ గోబెల్స్' ఆధ్వర్యంలో కొనసాగెను. ఇతడు ప్రణాళికాబద్ధంగా ప్రజాభిప్రాయాన్ని మార్చి ప్రచారం చేసెను.

యూదులపై నాజీ విధానము

యూదుల అణచివేత విధానాన్ని కొనసాగించిన హిట్లర్ ప్రభుత్వం యూదు ప్రజలపై ఉక్కుపాదం మోపింది. యూదులను ప్రభుత్వ ఉద్యోగాల నుండి తొలగించి, విశ్వవిద్యాలయాల నుండి బహిష్కరించి వారి పౌరసత్వాన్ని రద్దు చేసింది. యూదుల వ్యాపారాలన్నింటిని మూయించి వారి ఆస్తులపై దాడి చేసింది. రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో ఏర్పాటు చేసిన యుద్ధ శిబిరాలు, సిపాయిల శిబిరాలు చుట్టూ నిర్మించే విద్యుత్ కంచెల నిర్మాణం, పహారా బురుజుల నిర్మాణాలలో యూదులను బలవంతపు కూలీలుగా పని చేయించిరి. తర్వాత వారిని సమూలంగా ఊచకోత కోయడానికి వాయు కోష్టాలకు తరలించిరి. నాజీలు ఈ చర్యను 'అంతిమ పరిష్కారం' (ఫైనల్ సొల్యూషన్) అని వర్ణించిరి.

వర్సైల్స్ సంధి ఉల్లంఘన

1934 ఆగస్టులో హిండెన్ బర్గ్ మరణించెను. హిట్లర్ చాన్సిలర్ పదవితో పాటు అధ్యక్ష పదవిని మరియు సైన్యాధ్యక్ష పదవిని కూడా చేపట్టెను. హిట్లర్ విదేశాంగ విధానము నందు జర్మనీ సైనిక బలగాన్ని పెంచుకోవడం మరియు వర్సైల్స్ సంధి షరతులను రద్దు చేసుకోవడం వంటివి ఉద్దేశించబడినది.

2.3 వలసవాద వ్యతిరేక ఉద్యమాలు – ఆసియాలో వలస స్థావరాల విముక్తి ప్రక్రియ

(అ) ఫ్రెంచ్ ఇండో- చైనా

వలసవాద వ్యతిరేక ఉద్యమ ఆవిర్భావం

ఇండో–చైనా (ప్రస్తుత కాంబోడియా, లావోస్, వియత్నాం) మొదటి నుంచి ఫ్రెంచివారి దురాక్రమణపై తీవ్ర అసంతృప్తిని కలిగియుండెను. ఇండో–చైనా ప్రజలు తమపై బలవంతంగా రుద్దిన ఫ్రెంచి భాష మరియు సంస్కృతిని ప్రతిఘటించి (1887) విప్లవ భావాలను వారి నుండి నేర్చుకొనిరి. మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో ఇండో–చైనా ప్రజలు సుమారు 100,000 మంది ఫ్రాన్స్‌కు వెళ్ళి వారి తరపున యుద్ధంలో పాల్గొని తిరుగు ప్రయాణంలో ఫ్రెంచివారు ఏ విధంగా యుద్ధం చేశారు, ఎలా నష్టపోయారన్న ప్రాథమిక సమాచారాన్ని తెలుసుకొన్నారు. చైనా ప్రధాన భూభాగంలోని కమ్యూనిస్టు భావజాలం కూడా ప్రభావితం చేసింది. ఇండో– చైనా తగినంత సంపదను వలస శక్తుల నుండి మాత్రమే పొందగలిగిందని అనేకమంది నమ్మిరి.

10th_History_Unit_2.indd 20 28-01-2023 10:04:47

హో చి మిన్ (1890-1969) టాంగ్‌కింగ్ నందు జన్మించెను. హో చి మిన్ 21వ ఏట ఐరోపాకు వెళ్ళెను. లండన్ హోటల్లో వంటవానిగా పనిచేసి తరువాత పారిస్‌కు వెళ్ళెను. పారిస్ శాంతి సమావేశంలో వియత్నాం స్వాతంత్ర్రం కోసం ప్రయత్నించెను. వార్తా పత్రికలలో ఇతని కథనాలు ప్రత్యేకించి ఫ్రెంచి వలసలపై విచారణ అను కరపత్రం ఇతనిని సుప్రసిద్ధ వియత్నాం జాతీయవాదిగా గుర్తించాయి. 1921లో ఇతడు ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ స్థాపక సభ్యుడిగా ఉండెను. రెండు సంవత్సరముల తరువాత ఇతడు మాస్కో వెళ్ళి విప్లవాత్మక పద్ధతులను అధ్యయనం చేసెను. 1925లో ఇతడు యువ విప్లవ ఉద్యమాన్ని స్థాపించెను.

వలస విముక్తి ప్రక్రియలో వలస శక్తులు తమ వలస స్థావరాల అధికారిక మరియు చట్ట పరిధిని స్థానిక జాతీయ ప్రభుత్వాలకు బదిలీ చేయడం జరిగింది.

వియెట్ మిన్ ఆగమనం

ఇండో-చైనాలో ప్రధాన రాజకీయ పార్టీగా వియత్నాం నేషనలిస్ట్ పార్టీ కొనసాగుచుండెను. 1927 లో ప్రారంభమైన ఈ రాజకీయ పార్టీని సంపన్న మరియు మధ్యతరగతి వర్గాల ప్రజలు ప్రారంభించిరి. 1929 లో వియత్నామి సైనికుల తిరుగుబాటులో ఫ్రెంచ్ గవర్నర్ జనరల్‌ను హతమార్చడానికి చేసిన ప్రయత్నం విఫలమైనది. ఈ సంఘటన తరువాత కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో రైతుల తిరుగుబాటు ప్రారంభమయ్యెను. ఈ తిరుగుబాటు అణచివేయబడినది. దీనిని శ్వేతభీతి (వైట్ టెర్రర్) గా పిలిచిరి. వేల సంఖ్యలో తిరుగుబాటుదారులు చంపబడిరి.



హో చి మిన్

శ్వేత భీతి (వైట్ టెర్రర్) తరువాత హో చి మిన్ మాస్కోకు వెళ్ళి 1930వరకు మాస్కో మరియు చైనాలో నివసించెను. 1940లో జర్మనీ చేతిలో ఫ్రాన్స్ పరాజయం పొందినది. హో చి మిన్ మరియు అతని అనుచరులు ఈ సంఘటనలను వియత్నామిల వివాదము నందు పురోగమించడానికి సద్వినియోగపరచుకొనిరి. 1941 జనవరిలో వియత్నాం సరిహద్దును దాటి లోనికి వెళ్ళి వియత్నాం స్వాతంత్ర సమితి లేదా వియట్ మిన్‌ను ఏర్పాటు చేసిరి. ఇది విభిన్న వియత్నామీల జాతీయ భావానికి ప్రాధాన్యతనిచ్చింది.

(ఆ) భారతదేశంలో వలస స్థావరాల నిర్మూలన

ప్రావిన్సులలో ద్వంద్వప్రభుత్వం

భారతదేశమునందు 20వ శతాబ్దం ప్రారంభంలో ప్రత్యేకించి 1905 స్వదేశీ ఉద్యమం ఆరంభంలో వలస నిర్మూలనా ప్రక్రియ ప్రారంభమయ్యెను. మొదటి ప్రపంచ యుద్ధారంభం రాజకీయ మరియు ఆర్థిక వ్యవస్థలో వేగవంతమైన మార్పులను తీసుకు వచ్చింది. 1919 నాటి భారత ప్రభుత్వ చట్టం ద్వంద్వ పరిపాలనను ప్రవేశపెట్టెను. ఇది కొన్ని ప్రావిన్సులలో ఎన్నికలను నిర్వహించి సభలను ఏర్పరచి, భారతీయ మంత్రులను నియమించి బదిలీ అంశాల శాఖలను అప్పగించినది. భారత జాతీయ కాంగ్రెస్ ద్వంద్వ ప్రభుత్వాన్ని తిరస్కరించి శాసనసభలను బహిష్కరించాలని నిర్ణయించింది.

భారతదేశ పారిశ్రామీకరణకు కొరవడిన చర్యలు

పంచదార, సిమెంటు, రసాయనాలు వంటి కొన్ని ఎంపిక చేయబడిన పరిశ్రమలకు పక్షపాతంతో రక్షణ కల్పించినప్పటికీ వలస ఆర్థిక విధానంలో ఎటువంటి మార్పు లేకుండెను. బ్రిటీష్ ఇనుము, ఉక్కు పరిశ్రమలకు కొనుగోలు ఒప్పందాల ద్వారా భద్రత కల్పించి కొన్ని రాయితీలు కల్పించిరి. అయితే స్థానిక పరిశ్రమల విషయంలో మద్ధతును, "సాంకేతిక సలహాలు, విద్య మరియు క్రొత్త పరిశ్రమలలోని ప్రారంభ కర్మాగారాల స్థాపన" రూపంలో ఇచ్చిరి. ఈ విధానాన్ని కూడా అనేక బ్రిటీష్ సంస్థలు వ్యతిరేకించడంతో త్వరితగతిన దీనిని రద్దు చేసిరి.

భారతదేశ వ్యవసాయంపై ఆర్థిక మాంద్యం ప్రభావం

గొప్ప ఆర్థిక మాంధ్యం (1929) భారతదేశ వ్యవసాయం మరియు స్వదేశీ తయారీ రంగాలను కోలుకోలేని దెబ్బతీసింది. వ్యవసాయ ఉత్పత్తుల విలువ సగానికి సగం తగ్గినప్పటికీ రైతులు చెల్లించాల్సిన భూమి

10th_History_Unit_2.indd 21 28-01-2023 10:04:47

కౌలు యధావిధిగా ఉండినది. వ్యవసాయ ఉత్పత్తుల ధరలను చూసినట్లయితే రైతులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన దానిని రెండింతలు పెంచినది. ధరలు విపరీతంగా పడిపోవడంతో భారత జాతీయ నాయకులు స్వదేశీ ఆర్థిక రక్షణ కొరకు డిమాండ్ చేసిరి. 1930లలో భారత జాతీయ కాంగ్రెస్ సమర ప్రజా ఉద్యమంగా ఆవిర్భవించినది.

భారత ప్రభుత్వ చట్టం, 1935

ఆంగ్లేయులు భారత జాతీయ నాయకులను శాంతింపచేయడానికి భారత ప్రభుత్వ చట్టమును 1935 లో అమలుకు తెచ్చిరి. ఈ చట్టము స్థానిక ప్రభుత్వాలకు గొప్పగా అధికారాలను అప్పజెప్పి, ప్రత్యక్ష ఎన్నికలను ప్రవేశపెట్టెను. 1937 నాటి ఎన్నికలలో కాంగ్రెస్ చాలావరకు ప్రావిన్సులో ఘన విజయాన్ని సాధించింది. అయితే కాంగ్రెస్ మంత్రివర్గ ప్రముఖులనెవ్వరినీ సంప్రదించకుండానే ఆంగ్లేయులు రెండవ ప్రపంచ యుద్ధంలో భారతదేశాన్ని చేర్చడంతో కాంగ్రెస్ మంత్రివర్గం రాజీనామా చేసింది.

2.4 ఆఫ్రికాలో వలసవాద వ్యతిరేక ఉద్యమాలు

ఆఫ్రికాలో వలస స్థావరాల ఏర్పాటు

16వ శతాబ్దంలో ఆఫ్రికా తీర ప్రాంతాల్ని కనుగొన్న తర్వాత కొన్ని ఐరోపా వలస స్థావరాలు స్థాపించబడ్డాయి. అయితే 19వ శతాబ్దం చివరి భాగం వరకు ఆఫ్రికా లోపలి ప్రాంతాలు బయట ప్రపంచానికి తెలియదు. 1875 తరువాత ఐరోపా వలసలు ప్రారంభమయ్యెను. 1884–85 లలో జరిగిన బెర్లిన్ వలస సమావేశం, ఆఫ్రికాను వివిధ వలస శక్తుల అధికార ప్రభావం కింద విభజించుటకు తీర్మానించినది. అయితే ఆంగ్లేయులకు మరియు దక్షిణాఫ్రికాలోని బోయర్స్ మధ్య జరిగిన యుద్ధములో ఈ తీర్మానం తిరస్కరించబడినది.

బోయెర్స్ యుద్ధం

సుదీర్ఘ కాలంగా బ్రిటీష్ వలస స్థావరాలు మరియు కేప్ కాలనీ మరియు రెండు బోయెర్ స్వతంత్ర రాష్ట్రాలు అయిన ట్రాన్స్‌వాల్ మరియు ఆరెంజ్ ఫ్రీ స్టేట్‌ల మధ్య శత్రుత్వం కొనసాగింది. 1886లో ట్రాన్స్‌వార్‌నందు బంగారం బయల్పడిన తరువాత జోహాన్స్‌బర్గ్‌నందు దాని పరిసర ప్రాంతాలలో ఇంగ్లాండుకు చెందిన గనుల త్రవ్వకదారులు స్థిరనివాసం ఏర్పరచుకొనిరి. బోయెర్లు వీరితో విరోధించి వారిని యుట్‌లాండర్స్ (విదేశీయులు)గా పరిగణించిరి. బోయెర్లు వారిపై అధిక మొత్తంలో పన్నులు మోపడమే కాక వీరి రాజకీయ హక్కులను తిరస్కరించిరి. ఈ విధంగా దక్షిణాఫ్రికాలో ఆధిపత్యం ఆంగ్లేయులదా లేక బోయెర్లదా అనే ప్రశ్న ఉత్పన్నమైంది.ఆంగ్లేయులు దాడి చేస్తారనే భయంతో బోయెర్లు ఆయుధాలు చేపట్టి ఎదురుదాడికి సిద్ధపడిరి.



బోయెర్స్ యుద్ధం

1899-1902ల మధ్య మూడు సంవత్సరాల కాలంలో బోయెర్ల యుద్ధం ముగిసింది. ప్రారంభంలో బోయెర్లు విజయం సాధించిరి. అయితే 1900 ప్రథమార్ధంలో బోయెర్ సైన్యం పరాజయం పొందింది. ప్రెటోయను ఆక్రమించిరి. బోయెర్లు గొరిల్లా తరహా యుద్ధమును చేపట్టిరి. ఇది సుమారు రెండు సంవత్సరాలు కొనసాగెను. దీనికి ప్రతీకారంగా ఆంగ్లేయులు తోటలను మరియు పంటలను నాశనం చేసిరి. బోయెర్ మహిళలు మరియు పిల్లలను గృహనిర్బంధ శిబిరాలలో ఉంచిరి. ఆహారం, వైద్యం మరియు పారిశుద్ధ్యం కొరత కారణంగా సుమారు 26,000 మంది మరణించిరి. ఆంగ్లేయులు రెండు బోయెర్ రాష్ట్రాలను ఆక్రమించిరి. అయితే త్వరితగతినే స్వీయ పరిపాలనకు బోయెర్లు వాగ్దానాన్ని పొందిరి. 1907 నాటికి ట్రాన్స్‌వాల్ మరియు ఆరెంజ్ ఫ్రీ స్టేట్‌లకు పూర్తి బాధ్యతాయుత ప్రభుత్వాన్ని అప్పగించిరి. నాలుగు రాష్ట్రాలను యూనియన్‌గా ఏర్పరిచిరి. 1909లో బ్రిటీష్ పార్లమెంట్‌లో దక్షిణాఫ్రికా చట్టం ఆమోదించి కేప్‌టౌన్ నందు యూనియన్ పార్లమెంటును ఏర్పరచెను. దక్షిణ ఆఫ్రికా యూనియన్ 1910 మే నెలలో అవతరించెను.

ఆఫ్రికనెర్లు అని కూడా పిలవబడే బోయర్లు దక్షిణాఫ్రికాలో స్థిరపడిన డచ్చి నివాసితుల వారసులు. వారి భాష ఆఫ్రికన్.

10th_History_Unit_2.indd 22 28-01-2023 10:04:47

దక్షిణాఫ్రికాలో జాతీయ రాజకీయాలు

దక్షిణాఫ్రికాలో ప్రధానంగా రెండు రాజకీయ పార్టీలు కలవు. అవి ఆంగ్లేయుల ఆధ్వర్యంలోని యూనియనిస్ట్ పార్టీ మరియు పెద్ద సంఖ్యలోని ఆఫ్రికనెర్ల (బోయెర్లు) ఆధ్వర్యంలోని సౌత్ ఆఫ్రికన్ పార్టీ. సౌతాఫ్రికా పార్టీకి చెందిన బోథా మొదటి ప్రధానమంత్రిగా ఆంగ్లేయుల సహకారంతో పరిపాలించెను. అయితే సౌత్ ఆఫ్రికా పార్టీకి చెందిన ఒక మిలిటెంట్ వర్గము హెర్జోగ్ నాయకత్వంలో నేషనల్ పార్టీ ఏర్పరచెను. హెర్జోగ్ ఒక ద్వంద్వ సిద్ధాంతాన్ని రూపొందించెను. నల్లజాతీయులపై శ్వేతజాతీయుల ఆధిపత్యం మరియు బ్రిటీష్ వారిపై ఆఫ్రికనెర్ల ఆధిపత్యాన్ని కోరుకొనెను. 1920 ఎన్నికలలో నేషనల్ పార్టీ 44 స్థానాలలో గెలుపొందెను. ఈ సందర్భంలో ఆంగ్లేయుల ఆధ్వర్యంలోని యూనియన్ పార్టీని సౌత్ ఆఫ్రికన్ పార్టీలో విలీనం చేసిరి. దీనితో మిలిటెంట్ ఆఫ్రికనెర్ల ఆధ్వర్యంలోని నేషనల్ పార్టీపై స్మట్స్ ఆధిక్యం సాధించెను.



స్మట్స్

నల్ల జాతీయులకు వ్యతిరేకంగా జాతి వివక్ష విధానం

ఆఫ్రికనెర్లు నల్లజాతి వారిపై మరియు అల్పసంఖ్యాక భారతీయులపై కఠినమైన జాతివివక్ష విధానాన్ని అనుసరించిరి. పట్టణాలలో కొన్ని ప్రాంతాల స్థానిక నివాసితులను నిర్ధారించడానికి 1923లో ఒక చట్టం రూపొందించబడింది. 1913 నాటికి రూపొందించిన ఒక చట్టం నల్లజాతి మరియు శ్వేత జాతి రైతులను వేరుపరచినది. ఈ చట్టం దేశంలోని చాలా ప్రాంతాలలో నల్లజాతీయుల భూమిని పొందటానికి అవకాశం లేకుండా చేసెను. 1924 ఎన్నికలలో కార్మిక ఉద్యమ మద్దతుతో విజయం సాధించిన నేషనల్ పర్టీలో శ్వేతజాతి గనుల త్రవ్వకదారుల పెద్ద మొత్తంలో ఉండిరి. 1924లో రూపొందించిన చట్టం నల్లజాతివారు ఆందోళనలు చేయుటయు వ్యాపార యూనియన్లలో చేరుట వంటి వాటిని నిషేధించెను. స్థానిక నల్లజాతీయులు అన్ని రంగాలలో ముఖ్యంగా సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో అణిచివేతకు గురియైరి.

దక్షిణాఫ్రికాలో జాతివివక్ష

జాతి వివక్ష అనగా వేర్పాటు వాదము అని అర్థం. ఇది 1947లో నేషనలిస్ట్ పార్టీ యొక్క జాతి విధానంగా మారెను. 1950 నుండి క్రమం తప్పకుండా అనేక చట్టాలు రూపొందించి అమలు చేయబడినవి. దేశం మొత్తము విభిన్న జాతులతో విభిన్న ప్రాంతాలుగా విడిపోయెను. శ్వేత జాతీయులు మరియు శ్వేత జాతీయేతరులు మధ్య వివాహ బంధాలు నిషేధించబడినవి. దాదాపు అన్ని పాఠశాలలు ప్రభుత్వ అధీనంలోనికి తెచ్చి తద్వారా విద్యను శ్వేత వర్ణాల వారికి వలే కాకుండా ఆఫ్రికన్లకు ప్రత్యేకంగా అమలుచేసిరి. విశ్వవిద్యాలయ విద్యను కూడా విభజన చేసిరి. దక్షిణాఫ్రికాలో శ్వేత జాతి మరియు నల్లజాతి రాజకీయ సమానత్వం నమ్మకంపై జాతివివక్ష ఆధారపడి యుండెను. అనగా నల్ల వారి పాలన అని అర్థం. 1912లో స్థాపించిన ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ (ANC) జాతి బేధాలపై పోరాటం చేసెను. ప్రతీకార చర్యల వలన కాంగ్రెస్ అనేక మంది నాయకులను కోల్పోయెను. ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌ను రద్దు చేసి దాని నాయకుడు నెల్సన్ మండేలాను ఊచల వెనుకకు నెట్టిరి. అంతర్జాతీయ ఒత్తిడి ఫలితంగా దక్షిణాఫ్రికాలో జాత్యహంకార పాలన అంతమయ్యెను. 1990లో ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌పై నిషేధాన్ని ఎత్తివేయగా మండేలా 27 సంవత్సరాల తరువాత విడుదలయ్యెను. తరువాత జరిగిన ఎన్నికలలో ఆఫ్రికన్లకు ఓటు హక్కు కల్పించగా ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ ఘన విజయం సాధించి నెల్సన్ మండేలా దక్షిణాఫ్రికాకు మొట్టమొదటి నల్లజాతి అధ్యక్షుడయ్యెను. జాతి వివక్ష రద్దు అయినప్పటికీ శ్వేత జాతీయులే ఆర్థిక పరిధిలో పూర్తి ఆధిపత్యాన్ని కలిగియున్నారు.



నెల్సన్ మండేలా

BEUFH

2.5 దక్షిణ అమెరికాలో రాజకీయ పరిణామాలు

మాయన్లు మరియు అజెటెక్స్

ఐరోపావారు అమెరికాను కనుగొనడానికి పూర్వమే అక్కడ మూడు కేంద్రాలలో నాగరికతలు వెలసిల్లి

యుండెను. మాయన్, ఇవకా, అజెటెక్ నాగరికతలు అత్యంత పురోగతిని సాధించినవి. ఈ నాగరికత ప్రాంతాలలో అనేక రాజ్యాలుండెను. అత్యంత పటిష్టమైన నిర్మాణాత్మకమైన ప్రభుత్వాలు ఉండెను. సుమారు 11వ శతాబ్దం నాటికి పెద్ద నగరాలు మాయపన్ నాగరికతతో కలసికట్టుగా ఏర్పడెను (మాయన్ నాగరికత కేంద్రంగా స్థానిక అమెరికన్స్, అమెరికన్ ఇండియన్స్) సుమారు 100 సంవత్సరాల తరువాత కలిసికట్టుగా ఉన్న నాగరికత కనుమరుగయ్యెను. 12వ శతాబ్దం చివరినాటికి మాయపన్ నాగరికత అంతమైనప్పటికీ ఇతర నగరాలు కొనసాగెను. 14వ శతాబ్దంలో మెక్సికోకు చెందిన అజెటెక్స్ మాయన్ దేశాన్ని ఆక్రమించిరి. వీరు టెనోచ్‌టిట్‌లన్ నందు రాజధాని నగరాన్ని స్థాపించిరి. సుమారు 200 సంవత్సరాలు అజెటెక్స్ వారి సామ్రాజ్యాన్ని పరిపాలించిరి.

ఐరోపా వలసవాదం మరియు దాని ప్రభావం

16వ శతాబ్దంలో (సుమారు 1519) అజెటెక్స్ పరిపాలన ఉచ్చస్థితిలో ఉన్నప్పుడు స్పెయిన్‌కు చెందిన హెర్నాన్ కోర్టెజ్ కొద్దిమందితో సాహసకృత్యాలు చేపట్టే నాటికి మొత్తం సామ్రాజ్యం పతనావస్థకు చేరింది. మెక్సికన్ నాగరికత పతనమైంది. దీనితో మహా నగరము టెనోచ్‌టిట్‌లన్ కూడా నాశనమైనది. ఇది ప్రపంచంలోనే ఒక పెద్ద జాతి విధ్వంసకాండ. మరొక ప్రసిద్ధ విజేత స్పెయిన్‌కు చెందిన ఫ్రాన్సిస్కో పిజారో. ఇతను ఇంకా సామ్రాజ్యం పై దండెత్తెను. తర్వాత స్పెయిన్ వారు పెరును తమ రాజ్యాధికార ప్రాంతాలలో భాగంగా కలుపుకొనిరి.



పిజారో

18వ శతాబ్దం చివరి నాటికి లాటిన్ అమెరికా అంతటా రాజకీయ స్వేచ్ఛ, పరిపాలన స్వతంత్రము మరియు ఆర్థిక స్వావలంబన కోసం డిమాండ్ చేయడం ప్రారంభించిరి. హైతియన్ బానిసలు, వలసవాదులు, బ్రిటిష్ సేనలు, ఫ్రెంచి వలస రాజ్యాల మధ్య రక్తపాత ఘర్షణలు జరిగినవి. 1791-1804 మధ్య ఘర్షణలు టెస్సెంట్‌ల జావెర్చర్ నాయకత్వంలో కొనసాగి చివరకు ఫ్రాన్సు వలస అధికారం నుండి హైతియన్ ప్రజలు స్వతంత్రం పొందిరి. హైతీ ఈ విధంగా ఫ్రెంచి వలసాధిపత్యం నుండి మరియు బానిసత్వము నుండి విముక్తిని పొందిన మొదటి కరేబియన్ దేశంగా ఖ్యాతి పొందింది.

స్పెయిన్ మరియు పోర్చుగల్‌కు చెందిన నెపోలియోనిక్ దండయాత్ర ప్రభావం



సైమన్ బొలివర్



మొదటి పెడ్రో

అమెరికా మరియు ఫ్రెంచి విప్లవాలు లాటిన్ అమెరికన్‌లకు సరికొత్త ప్రేరణ ఇచ్చింది. 1808 లో స్పెయిన్ మరియు పోర్చుగల్‌కు చెందిన నేపోలియోనిక్ దండయాత్ర ఫలితంగా దక్షిణ అమెరికాలో పోరాటం మరింత వేగం పుంజుకొన్నది. ఎల్ లేబరేటర్‌గా పిలవబడే సైమన్ బొలీవర్ నాయకత్వంలో అప్పటికే స్వాతంత్ర ఉద్యమ ధీరత్వం పురోగమించింది. బ్రెజిల్ విషయానికి వస్తే నెపోలియన్ చేతిలో పోర్చుగల్ ఓటమి చెందిన సందర్భంలో పోర్చుగల్ రాజ కుటుంబం లిస్బన్ నుండి పారిపోయి తదనంతరం బ్రెజిల్ వలస రాజ్యం నుండి స్వతంత్ర దేశంగా మార్పు చెందే సమయంలో సాయమందించిరి. మొదటి పెడ్రో పోర్చుగీసు సింహాసనాన్ని పరిత్యజించి బ్రెజిల్‌కు స్వతంత్రాన్ని ప్రకటించెను.

మన్రో సిద్ధాంతం

1815లో నెపోలియన్ పతనానంతరం స్వతంత్రం కొరకు పోరాటాలు తీవ్రతరమైనవి. కొంతమంది ఐరోపా రాజులు దక్షిణ అమెరికాలోని విప్లవ పాలన అణచివేయడానికి స్పెయిన్ రాజు సహాయము కోరిరి. అయితే అమెరికా అధ్యక్షుడు మన్రో ప్రసిద్ధ మన్రో సిద్ధాంతముతో ముందుకు వచ్చి ఐరోపావారు ఎవరైనా ఉత్తర లేక దక్షిణ అమెరికా విషయంలో జోక్యం చేసుకొన్నట్లయితే అమెరికా సంయుక్త రాష్ట్రాలతో యుద్ధం చేయవలసి ఉంటుందని ప్రకటించెను. ఈ హెచ్చరిక ఐరోపా రాజ్యాలకు భయాందోళనను కలిగించినది. 1830 నాటికి దక్షిణ అమెరికా మొత్తం ఐరోపా అధికార ప్రభావం నుండి స్వేచ్ఛను పొందినది. ఈ విధంగా అమెరికా సంయుక్త రాష్ట్రాలు దక్షిణ అమెరికా గణతంత్ర రాజ్యాలను ఐరోపా బారినుండి రక్షించినది. అయితే రక్షకుడైన అమెరికా సంయుక్త రాష్ట్రాల బారి నుండి రక్షించుకోవడానికి ఎవరు లేకుండిరి.

లాటిన్ అమెరికా జాతీయ వాదుల మధ్య అనైక్యత

లాటిన్ అమెరికన్ జాతీయవాదులు స్పెయిన్ మరియు పోర్చుగల్‌తోనే కాకుండా తమ మధ్యలో తామే

10th_History_Unit_2.indd 24 28-01-2023 10:04:48



పోరాటాలు చేసుకొనిరి. 1821లో మెక్సికో నుండి మధ్య అమెరికా విడిపోయెను. తర్వాత (1839) మధ్య అమెరికా ఐదు రిపబ్లిక్ రాజ్యాలుగా విడిపోయెను. (కోస్టారికా, ఎల్ సల్వేడర్, గౌటిమీలా, హొండ్యూరస్, నికరగువ) 1828లో బ్రెజిల్ నుండి ఉరుగ్వే వేరుపడెను. 1830లో బొలివర్‌చే ఏర్పరచబడిన గ్రాన్ కొలంబియా రిపబ్లిక్ నుండి వెనిజులా మరియు ఈక్విడార్ వేరుపడెను.

అమెరికా సామ్రాజ్యవాద ఆసక్తి

20వ శతాబ్దం ప్రారంభములో అమెరికా సంయుక్త రాష్ట్రాలు 1898 లో స్పెయిన్‌ను జయించి క్యూబా మరియు ఫోర్టిరికోను ఆక్రమించుకున్నది. 1898 నుండి 1902 వరకు క్యూబా అమెరికా సైనిక పాలనలో నుండెను. చివరకు అమెరికన్లు క్యూబాను వదిలి వెళ్లినప్పటికీ వారు క్యూబాలో ఒక నౌకాశ్రయాన్ని తమ ఆధీనములో ఉంచుకొనిరి. ఈ సిద్ధాంతానికి రూజ్‌వెల్ట్ 1904లో ఒక ముఖ్యమైన సవరణ చేసెను. ఇది లాటిన్ అమెరికాలో శాంతిభద్రతల పరిరక్షణ కొరకు అమెరికా జోక్యానికి ఆస్కారాన్ని కల్పించింది. ఈ సవరణ చట్టం అమలు తరువాత అమెరికా రాజకీయంగానే కాకుండా ఆర్థికాంశాలలో తిరుగులేని అధికారాన్ని చెలాయించింది.

దక్షిణ అమెరికాలో గొప్ప ఆర్థికమాంద్యం

గొప్ప ఆర్థిక మాంద్యం సృష్టించిన పరిస్థితులు అనేక వర్గాలలో పెరుగుతున్న అంచనాలను సమకూర్చడంలో ఒలిగార్కిక్ పరిపాలనకు కష్టతరమయ్యెను. మెక్సికో నందు ఉన్నత వర్గాలలోని అసంతృప్తి విభాగం, మధ్యతరగతి మేధావులు, వ్యవసాయ వర్గాలు హింసాత్మక సామాజిక నిరసనలు చేపట్టిరి. అన్ని ప్రాంతాలలో వచ్చిన ఎన్నికల సంస్కరణల ఫలితంగా క్రొత్త సామాజిక వర్గాలు బ్యాలెట్ పెట్టెల ద్వారా రాజకీయ అధికారాన్ని చేపట్టిరి.


థియోడర్ రూజ్‌వెల్ట్

అమెరికా జోక్యాన్ని లాటిన్ అమెరికా నిరసించెను. వారి డాలర్ సామ్రాజ్యవాదంపై అయిష్టతను తెలిపెను. రాజకీయ జోక్యంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో అమెరికా 1933 తర్వాత తమ విధానాన్ని మార్చుకొనెను. ఫ్రాంక్లిన్ డీ రూజ్‌వెల్ట్ తన "మంచి ఇరుగుపొరుగు" విధానం ద్వారా అమెరికా విదేశ అంతర్గత వ్యవహారాలలో జోక్యం చేసుకోదని లాటిన్ అమెరికాకు ఆర్థిక మరియు సాంకేతిక సహాయాన్ని అందిస్తుందని వెల్లడించెను.

డాలర్ సామ్రాజ్యవాదం, పదాన్ని అమెరికా సంయుక్త రాష్ట్రాలు తమ ఆర్థిక సాయం ద్వారా ఇతర ప్రాంతాలపై ఆధిపత్యాన్ని చలాయించుట కొరకు ఉపయోగించినది.

10th_History_Unit_2.indd 25 28-01-2023 10:04:48

సారాంశము

- మొదటి ప్రపంచ యుద్ధం ముగిసిన పిదప వలస వ్యతిరేక పోరాటాల ప్రారంభాన్ని తీవ్రతరం చేసింది.
- పారిస్ శాంతి సమావేశంలో ఓటమిపాలైన దేశాలకు వ్యతిరేకంగా తీసుకున్న కఠిన నిర్ణయాలు పాలకులను స్థిరపరచి, ఫాసిజం ఉద్భవించడానికి ప్రత్యేకించి ఇటలీ మరియు జర్మనీలలో అనుకూల వాతావరణం ఏర్పడింది.
- 1929లో అమెరికాలో ఆకస్మికంగా ఏర్పడిన ఆర్థిక పతనం వెనువెంటనే పెట్టుబడిదారీ దేశాలపై ప్రభావం చూపి తత్ఫలితంగా రాజకీయ, సామాజిక రంగాలలో మార్పులు తెచ్చింది.
- యుద్ధ కాలంలో భారతదేశమునందు వలసవాద నిర్మూలన ప్రక్రియ వేగవంతమయింది.
- మన్రో సిద్ధాంతం ఐరోపాను లాటిన్ అమెరికాలో వలస స్థావరాల ఏర్పాటును అడ్డుకుని తదనంతరం వారికి త్వరితగతినే సార్వభౌమాధికారాన్ని కలిగించుటకు భరోసానిచ్చెను. తరవాత దీనిని లాటిన్ అమెరికాలో తమ దేశంపై అమెరికా వారి జోక్యం మరియు వనరుల దోపిడీగా భావించిరి.

A-Z పదకోశం

solidarity	**ఏకీభావం, సంఘీభావం**
slump	**మాంద్యం**
bankruptcy	**దివాలా ఎత్తడం**
devaluation	**మూల్యన్యూనీకరణ, విలువ తగ్గింపు**

intimidation	**భయము**
Demoralised	**విశ్వాసం కోల్పోవుట**
bolstered	**బలం చేకూర్చడం**
manipulate	**ఉపాయంగా చేయు**
annulling	**రద్దు చేయడం**

మూల్యాంకనం

T3RIQ

I. సరైన సమాధానమును ఎన్నుకొనుము.

1. ఇటలీ ఎవరితో లాటెరన్ సంధిపై సంతకం చేసింది?
   అ) ఇటలీ ఆ) రష్యా ఇ) పోపు ఈ) స్పెయిన్
2. ఎవరి దురాక్రమణతో మెక్సికన్ నాగరికత కనుమరుగయ్యెను?
   అ) హెర్మాన్ కోర్టెస్ ఆ) ఫ్రాన్సిస్కో పిజారో
   ఇ) టౌస్సాన్ట్ లావెర్ ట్యూర్ ఈ) మొదటి పెడ్రో
3. పెరూను ఎవరు తమ రాజ్యంలో భాగంగా కలుపుకొనిరి?
   అ) ఆంగ్లేయులు ఆ) స్పెయిన్ వారు
   ఇ) రష్యన్‌లు ఈ) ఫ్రెంచి
4. అమెరికా సంయుక్త రాష్ట్రాలకు చెందిన ఏ అధ్యక్షుడు లాటిన్ అమెరికా వైపు "మంచి ఇరుగుపొరుగు" సిద్ధాంతాన్ని ప్రతిపాదించేవారు.
   అ) ఫ్రాంక్లిన్ డీ రూజ్‌వెల్ట్ ఆ) ట్రూమెన్
   ఇ) ఉడ్రోవిల్సన్ ఈ) ఐసెన్ హూవర్
5. ప్రపంచంలోని ఏ ప్రాంతం డాలర్ సామ్రాజ్యవాదమును ఇష్టపడలేదు?
   అ) ఐరోపా ఆ) లాటిన్ అమెరికా
   ఇ) ఇండియా ఈ) చైనా

II. ఖాళీలను పూరింపుము

1. సోషల్ డెమోక్రటిక్ పార్టీ వ్యవస్థాపకుడు _____.
2. నాజీ పార్టీ ప్రచారకర్త _____.
3. వియత్నాం నేషనల్ పార్టీని స్థాపించిన సంవత్సరం _____.
4. జర్మనీ నాజీ పార్టీలో రహస్య రక్షక దళమును _____ అందురు.
5. దక్షిణాఫ్రికా యూనియన్ _____ సంవత్సరము మే నెలలో ఆరంభమయ్యెను.
6. ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ నాయకుడు నెల్సన్ మండేలాను____ సంవత్సరములు జైలులో బంధించిరి.
7. బోయెర్స్‌ను _____ అని కూడా పిలిచెదరు.

III. సరైన కథనాన్ని ఎన్నుకొనుము

1. i) మొదటి ప్రపంచ యుద్ధ సమయంలో ఇటలీ ప్రాథమిక కర్తవ్యం, ఆస్ట్రియన్లను ఆక్రమిత దక్షిణ ఫ్రంటు నందు ఉంచుట.

10th_History_Unit_2.indd 26 28-01-2023 10:04:48

ii) ఇటలీ స్వీకరించిన చాలా కాలం తర్వాత జర్మనీ ఫాసిజంను స్వీకరించెను.

iii) అమెరికాలో మొట్టమొదటి అతిపెద్ద మార్కెట్ పతనం 1929 అక్టోబర్ 24న సంభవించింది.

iv) ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్‌పై విధించిన నిషేధాన్ని 1966లో ఎత్తివేసిరి.

అ) i) మరియు ii) సరైనవి

ఆ) iii) సరైనది

ఇ) iii) మరియు iv) సరైనవి

ఈ) i), ii) మరియు iii) సరైనవి.

2. **కథనం:** ఒక క్రొత్త ఆర్థిక జాతీయవాదమనే భావన అది స్వతహాగా వెలిబుచ్చిన రక్షణ వాదము ప్రపంచ వ్యాపారాన్ని దెబ్బతీసింది.
కారణం: దీనికి ప్రధాన కారణం అమెరికా సంయుక్త రాష్ట్రాలు అప్పులపాలైన దేశాలకు ఆర్థిక సాయం అందించుటకు ఇష్టపడలేదు.

అ) కథనం, కారణం రెండూ సరైనవి.

ఆ) కథనం సరైనది; కానీ కారణం సరైనది కాదు

ఇ) కథనం, కారణం రెండూ తప్పు

ఈ) కథనం తప్పు; కథనానికి కారణానికి సంబంధం లేదు.

3. **కథనం:** ఆఫ్రికాను వివిధ వలసరాజ్యాల అధికార ప్రభావం క్రింద విభజించాలని బెర్లిన్ వలసవాదుల సమావేశం 1884–85 తీర్మానించెను.
కారణం: దక్షిణాఫ్రికాలో ఆంగ్లేయులు మరియు బోయెర్ల మధ్య జరిగిన యుద్ధం, ఏమైనప్పటికీ ఈ తీర్మానం తిరస్కరించబడినది.

అ) కథనం, కారణం రెండు సరైనవి

ఆ) కథనం సరైనది; కానీ కారణం సరైనది కాదు

ఇ) కథనం, కారణం రెండూ తప్పు

ఈ) కథనం తప్పు; కథనానికి కారణానికి సంబంధం లేదు.

IV. జతపరుచుము

1. ట్రాన్స్‌వాల్	-	జర్మనీ అధ్యక్షుడు
2. హిండెన్‌బర్గ్	-	హిట్లర్
3. మూడవ రీచ్	-	ఇటలీ
4. మట్టోట్టి	-	బంగారం

V క్లుప్తంగా జవాబులిమ్ము

1. ఇండో – చైనాలో శ్వేతభీతి (వైట్ టెర్రర్) గురించి నీకేమీ తెలియును?
2. ఒట్టావా ఆర్థిక శిఖరాగ్ర సమావేశం ప్రాధాన్యతను చర్చించుము.
3. ముస్సోలిని రోమ్ వైపు పయనం ఫలితమేమి?
4. 1884-85 నాటి బెర్లిన్ వలసవాద సమావేశం ప్రాధాన్యతను తెలుపుము.
5. గొప్ప ఆర్థిక మాంద్యం భారతదేశ వ్యవసాయంపై ఎటువంటి ప్రభావాన్ని చూపింది?
6. డాలర్–సామ్రాజ్యవాదం నిర్వచింపుము.

VI. వివరంగా జవాబులిమ్ము

1. జర్మనీలో హిట్లర్ పురోగమించడానికి దారితీసిన పరిస్థితులను తెలుపుము.
2. యుద్ధ మధ్యకాలంలో (1919-39) భారతదేశము నందు వలస నిర్మూలన ప్రక్రియ ఎట్లు ప్రారంభమయ్యెనో వివరించుము.
3. దక్షిణాఫ్రికాలో జాతీయవాద రాజకీయ ఆవిర్భావం మరియు పురోగతిని వివరించుము.

VII. కృత్యము

1. 1929లో అమెరికా నందు స్టాక్ మార్కెట్ పతనానంతరం ఒక్కొక్క రంగము మరియు ఒక్కొక్క వర్గపు ప్రజలు ఏవిధంగా బాధితులైయ్యారో తెలిపే పనిని విద్యార్థులకు కేటాయించి ప్రాజెక్టును చేయించుట.
2. వియత్నాం యుద్ధంపై ఒక సమూహ ప్రాజెక్టు రూపొందించుట. వియత్నాంపై అమెరికా చేపట్టిన సాయుధ దళాల దాడులు, దానిని వియత్నాం ప్రజలు ధైర్యంతో ఎదుర్కొన్న తీరుకు సంబంధించిన చిత్రాలను సేకరించి ఒక పుస్తకంలో అంటించుట.

పరిశీలన గ్రంథాలు

1. Richard Overy (ed.) *Complete History of the World* (London: HarperCollins, 2007)
2. Chris Harman, *A People's History of the World* (New Delhi: Orient Longman, 2007).
3. R.D. Cornwell, *World History in the Twentieth Century* (London: Longman, 1972).
4. E.H. Gombrich, *A Little History of the World* (London: Yale University Press, 2008).
5. Jawaharlal Nehru, *Glimpses of World History* (New Delhi: Penguin Books, 2004).

10th_History_Unit_2.indd 27 28-01-2023 10:04:48

అధ్యాయం - 3

రెండవ ప్రపంచ యుద్ధం



అభ్యసన లక్ష్యాలు

- మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత జరిగిన రాజకీయ మరియు ఆర్థిక అభివృద్ధి రెండవ ప్రపంచ యుద్ధానికి దారితీసెనని తెలుసుకొనుట.
- సాధారణ యుద్ధతీరును అర్థం చేసుకొనుట, ప్రత్యేకంగా యుద్ధ మలుపుకు కారణమైన ముఖ్య ఘటనలను గురించి తెలుసుకొనుట.
- రెండవ ప్రపంచ యుద్ధ ఫలితాలను గురించి తెలుసుకొనుట.
- "హోలోకాస్ట్" మరియు నాజీ జర్మనీలో యూదులపై జరిగిన సామూహిక హత్యలను గురించి తెలుసుకొనుట.
- రెండవ ప్రపంచ యుద్ధం తరువాత శాంతిని నెలకొల్పుటకు స్థాపించిన అంతర్జాతీయ సంస్థల గురించి తెలుసుకొనుట.

పరిచయం

20వ శతాబ్దం ప్రథమార్థం ఈ ప్రపంచాన్ని బీభత్సానికి గురి చేసి అధిక నష్టాలను కలిగించిన రెండు అతిపెద్ద యుద్ధాలకు సాక్ష్యంగా నిలిచెను. మొదటి ప్రపంచ యుద్ధం 1914న ప్రారంభమై 1918లో మరియు రెండవ ప్రపంచ యుద్ధం 1939న ప్రారంభమై 1945లో ముగిసెను. ప్రపంచము ఇంతకు మునుపు అనేక యుద్ధాలను ఎదుర్కొన్నప్పటికీ ఈ రెండు యుద్ధాలను మాత్రమే ప్రపంచ యుద్ధాలు అని అంటారు. ఎందుకంటే ఈ రెండు యుద్ధాలలో ఘర్షణలు జరిగిన ప్రాంతాలు విస్తారంగా ఉండెను. పైగా ఈ యుద్ధాల వల్ల మరణించిన ప్రజలు మరియు సాయుధ దళాల సంఖ్య చాలా అధికంగా ఉండెను. ఈ రెండు యుద్ధాలు ఐరోపా, ఆసియా మరియు ఆఫ్రికా ఖండాల అనేక సరిహద్దులలో జరిగెను.

ఈ రెండు యుద్ధాలలోను బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా మరియు అమెరికా వంటి మిత్ర రాజ్యాల యొక్క సంయుక్త దళాలు జర్మనీ నేతృత్వంలోని యుద్ధ కూటమికి వ్యతిరేకంగా యుద్ధం చేసెను. రెండవ ప్రపంచ యుద్ధంలో ఇటలీ మరియు జపాన్, జర్మనీ మిత్ర దేశాలుగా ఉండెను.

3.1 రెండవ ప్రపంచ యుద్ధ కారణాలు, గమనం మరియు ఫలితాలు

(అ) కారణాలు

మొదటి ప్రపంచ యుద్ధం గొప్ప యుద్ధంగా మరియు అన్ని యుద్ధాల అంతానికి జరిగిన యుద్ధంగా సూచించబడినది. యుద్ధకాంక్ష దేశాలు, ముఖ్యంగా మిత్రపక్ష దేశాలకు మరోసారి ఒక సుదీర్ఘ ఘర్షణ జరగాలనే ఆలోచన లేకుండెను. ఇదియే మొదటి ప్రపంచ యుద్ధానంతరం ఈ దేశాల కార్యక్రమాలను నడిపించే ప్రధాన శక్తిగా ఉండెను. తిరిగి పుంజుకున్న జర్మనీ చేపట్టిన దురాక్రమణలు మరియు జపాన్ వేగవంతమైన అభివృద్ధియే రెండవ ప్రపంచ యుద్ధానికి గల సన్నిహిత మరియు ప్రధాన కారణాలు. అయినప్పటికీ ఈ యుద్ధానికి గల కారణాలు చాలా క్లిష్టమైనవి. వాటిని వివరంగా తెలుసుకొనుటకు ప్రయత్నిద్దాం.

జర్మనీ మరియు వర్సైల్స్ ఒడంబడిక (1919)

1919 జూన్‌లో సంతకం జరిగిన వర్సైల్స్ ఒడంబడికతో మొదటి ప్రపంచ యుద్ధం ముగిసెను. ఆ ఒప్పందం యొక్క అనేక నిబంధనలలో ప్రత్యేకించి మూడు అంశాలు జర్మనీ

10th_History_Unit_3.indd 28 27-01-2023 11:31:18

ప్రజల మధ్య తీవ్ర అసంతృప్తిని కలిగించినది. (i) జర్మనీని తన పశ్చిమ, ఉత్తర మరియు తూర్పు సరిహద్దులలో గల అనేక ప్రాంతాలను వదిలిపెట్టమని నిర్బంధించిరి. (ii) జర్మనీ నిరాయుధీకరణకు గురిచేసి అత్యల్ప పరిమాణంలో మాత్రమే సైనిక దళాలను (సైన్యము, నౌకాదళము మరియు వైమానిక దళము) ఉపయోగించుటకు అనుమతించెను. (iii) మిత్రదేశాలకు యుద్ధం వల్ల ఏర్పడిన సైనికుల మరియు ప్రజల ప్రాణ నష్టానికి జర్మనీయే యుద్ధ నష్టాన్ని చెల్లించాలని కోరిరి.

నానాజాతి సమితి వైఫల్యం

అమెరికా అధ్యక్షుడు ఉడ్రోవిల్సన్ ప్రయత్నం వల్ల నానాజాతి సమితి రూపొందినదని మొదటి అధ్యాయంలో చూసాము. ఈ సమితి దేశాల మధ్య సమస్యలు తలెత్తినప్పుడు మధ్యవర్తిగా జోక్యం చేసుకొని సమస్యలు పరిష్కరించునని మరియు దురాక్రమణలు చేపట్టు దేశాలకు వ్యతిరేకంగా చర్యలు చేపడుతుందని ఆశించిరి. కానీ అమెరికా దీనిలో సభ్య దేశంగా చేరలేదు. ఎందుకంటే యుద్ధం తర్వాత అమెరికా ప్రపంచ రాజకీయాలలో లేక ఐరోపా రాజకీయంలో పాల్గొనడానికి ఆసక్తి కనబరచక తన సాంప్రదాయ ఒంటరి వాదానికే కట్టుబడి ఉండెను. ఇతర మిత్ర దేశాలు కూడా జోక్యం లేని వైఖరినే అనుసరించిరి. దీని ఫలితంగా నానాజాతి సమితి ఒక నిరుపయోగమైన అంతర్జాతీయ సంస్థగా మిగిలిపోయెను.

యుద్ధానంతర సంక్షోభం మరియు జర్మనీ

పై తెలిపిన విధంగా వర్సైల్స్ ఒడంబడిక యొక్క ముఖ్యమైన 3 నిబంధనలు, ప్రత్యేకంగా యుద్ధ నష్టానికి సంబంధించిన నిబంధన జర్మనీలో తీవ్ర అసంతృప్తిని కలిగించింది. మొదటి ప్రపంచ యుద్ధం తర్వాత దశాబ్ద కాలంలో అనేక దేశాలు ఎదుర్కొన్న సమస్యలు ఇటలీ (ముస్సోలినీ), జర్మనీ (హిట్లర్) మరియు స్పెయిన్ (ఫ్రాంకో) దేశాలలో తీవ్ర నియంతృత్వ పరిపాలనకు దారితీసెను.

మొదటి ప్రపంచ యుద్ధం తరువాత జర్మనీ తీవ్ర నిరుద్యోగ సమస్యతోబాటు తీవ్ర ద్రవ్యోల్బణాన్ని అనుభవించెను. అంతేకాక ఆ దేశ నగదుకు పూర్తిగా విలువ లేకుండా పోయెను. సామాన్య ప్రజలు రొట్టెలను (Bread) కొనుటకు ఒంటి చక్రపు చేతి బండ్లలో డబ్బులు తీసుకుపోవడం వంటి అనేక చిత్రాలు 1920లలో కనిపించెను. అనేక చర్చల తర్వాత జర్మనీ చెల్లించాల్సిన యుద్ధ నష్టాన్ని తగ్గించిరి.

అడాల్ఫ్ హిట్లర్ ప్రవేశం

జర్మనీ ప్రజలలో నెలకొన్న సాధారణ అసంతృప్తిని ఉపయోగించుకొని తన గొప్ప ప్రసంగాలతో మరియు ఉద్రేకపరచే మాటలతో, జర్మనీ యొక్క అద్భుతమైన సైన్యాన్ని పూర్వస్థితికి తిరిగి తీసుకొస్తానని చెప్పి అడాల్ఫ్ హిట్లర్ ప్రజలను తన వైపుకు మరల్చుకొనెను. ఇతను జాతీయ సామ్యవాద పార్టీ (National Socialist party) ని స్థాపించెను. దీనిని "నాజీ పార్టీ" అని పిలిచిరి. జర్మన్లు స్వచ్ఛమైన ఆర్యజాతికి చెందిన ఉన్నతమైన వారు అను భావన మరియు యూదులపై తీవ్ర ద్వేషం అను రెండు ప్రధాన భావాలను ఆధారం చేసుకొని అతను తనకు కావలసిన మద్ధతును కూడగట్టుకొనెను. 1933 లో పరిపాలనకు వచ్చిన హిట్లర్ 1945 వరకు జర్మనీని పరిపాలించెను.

వర్సైల్స్ ఒప్పందము యొక్క నిబంధనలను ప్రత్యక్షంగా వ్యతిరేకించి హిట్లర్ జర్మనీలో సైనిక ఆయుధ పునరుద్ధరణ చేపట్టెను. సాయుధ దళాల నియామకాలు, ప్రభుత్వ ఖర్చులతో నిర్మించిన సైన్యానికి అవసరమైన ఆయుధాలను మరియు సైనిక, వైమానిక, నౌకా దళాల యంత్రాంగాన్ని నిర్మించుట వల్ల జర్మనీ యొక్క ఆర్థికస్థితి పునర్జీవం పొందడంతోబాటు నిరుద్యోగ సమస్య తీరెను.

ముస్సోలిని ఇథియోపియాపై చేపట్టిన దండయాత్ర వలన ఇటలీతో ఉన్న సంబంధాన్ని బ్రిటన్ మరియు ఫ్రాన్స్ తెంచుకొనెను. అదే సమయంలో జర్మనీ మరియు ఇటలీ మధ్య సత్సంబంధం ఏర్పడెను. హిట్లర్ 1936న సైనిక రహిత ప్రాంతంగా భావించబడిన రైన్‌లాండుపై దండెత్తెను. ఇటలీ మరియు జర్మనీ కలిసి రోమ్–బెర్లిన్ ఒడంబడికను కుదుర్చుకొనెను. తర్వాత దీనితోపాటు జపాన్ కలియడంతో రోమ్–బెర్లిన్–టోక్యో కూటమి (Rome-Berlin-Tokyo Axis) రూపొందెను. 1938 న హిట్లర్ ఆస్ట్రియా మరియు జెకోస్లోవికియాపై దండెత్తెను. సుడటన్‌లాండులో జర్మన్ భాషను మాట్లాడు ప్రజలు ఉండిరి. జర్మను భాష మాట్లాడే ప్రజలుండే ప్రాంతాలన్నీ ఒకే దేశంగా ఐక్యం చేయాలని హిట్లర్ కోరెను.

మిత్రదేశాల జోక్యం లేకుండుట

ఇదే సమయంలో ఇటలీ మరియు జపాన్ దురాక్రమణలు చేపట్టిరి. ఇటలీ 1935 లో ఇథియోపియాపై, 1939 లో అల్బేనియాపై దండెత్తెను. ఇథియోపియా చక్రవర్తి హెయిలీ సెలాస్సీ నానాజాతి సమితికి విజ్ఞప్తి చేసెను. కానీ అతనికి ఏ విధమైన సహాయము అందలేదు.

10th_History_Unit_3.indd 29 27-01-2023 11:31:18



10th_History_Unit_3.indd 30
27-01-2023 11:31:19

తూర్పు ప్రాంతాలలో జపాన్ దళము విస్తరింపు విధానాన్ని చేపట్టెను. 1931 లో జపాన్ మంచూరియాపై దండెత్తెను. 1937 లో చైనాపై దాడిచేసి బీజింగ్‌ను ముట్టడించెను. ఈ చర్యలన్నింటిని మిత్రదేశాలు నిర్లక్ష్యం చేసెను. నానాజాతి సమితి ఎటువంటి చర్యను చేపట్టలేకపోయెను.

ఈ విధంగా జర్మనీ, ఇటలీ మరియు జపాన్ దేశాలు సైనిక చర్యలను చేపట్టినపుడు బ్రిటన్ మరియు ఫ్రాన్స్ దేనిలోనూ జోక్యం చేసుకోలేదు. బ్రిటన్ మనోభావము మరొక యుద్ధ ప్రారంభానికి అనుకూలముగా లేదు. బ్రిటన్ ప్రధాన మంత్రులు బాల్డ్‌విన్ మరియు చాంబర్లిన్‌లు అధికారికంగా తమకు చెందని ప్రాంతాలలో జరుగు సంఘటనల యందు జోక్యం చేసుకొనుట న్యాయమైనది కాదని భావించారు. అమెరికా బయట ప్రపంచాన్ని గురించి ఏ మాత్రం శ్రద్ధ వహించకుండా ఆర్థిక మాంద్యం తర్వాత ఆర్థిక పునరుద్ధరణపై శ్రద్ధ వహించెను.

మ్యూనిచ్ ఒడంబడిక

సోవియట్ రష్యా మరియు పాశ్చాత్య దేశాల మధ్య పరస్పరము ఒకరిపై మరొకరికి నమ్మకము లేకుండెను. 1938 లో బ్రిటన్ ప్రధానమంత్రి చాంబర్లిన్ జర్మనీతో మ్యూనిచ్ ఒడంబడికను కుదుర్చుకొనెను. ఇది చెకోస్లోవికియాపై దండెత్తి అచ్చట జర్మన్ భాషను మాట్లాడు ప్రాంతమైన సూడటన్‌లాండును ఐక్యము చేసెకొనుటలో ఒప్పందముగా ఉండెను. అయితే 1939 లో సోవియట్ యూనియన్ జర్మనీతో పరస్పర దురాక్రమణ నిరోధక ఒప్పందాన్ని కుదుర్చుకొనెను. మిత్రదేశాల అసమర్థత మరియు సైనిక దళాలను అభివృద్ధి చేయుటలో వారు చూపించిన నిర్లక్ష్యము కూడా రెండవ ప్రపంచ యుద్ధానికి కారణాలయ్యెను.

మ్యూనిచ్ ఒడంబడికలో తాము ఏ ఇతరదేశాలపై దాడిచేయబోమని హిట్లర్ హామి ఇచ్చినప్పటికీ దానిని వెంటనే ఉల్లంఘించెను. 1939 లో హిట్లర్



మ్యూనిచ్ ఒడంబడిక

చెకోస్లోవికియాపై దండెత్తెను. తర్వాత పోలాండుపై దాడి చేసెను. ఇది జర్మనీకి వ్యతిరేకంగా బ్రిటన్ మరియు ఫ్రాన్స్ యుద్ధ ప్రకటన చేయుటకు దారితీసిన చివరి చర్య అయ్యెను. బ్రిటన్ ప్రధానమంత్రి చాంబర్లిన్ 1940 న పదవి నుండి వైదొలగెను. హిట్లర్ గురించి మరియు అతని సైనిక లక్ష్యాల గురించి ఎల్లప్పుడు హెచ్చరిస్తూ ఉండిన విన్‌స్టన్ చర్చిల్ ప్రధాన మంత్రి పదవిని చేపట్టెను.

ఆ) రెండవ ప్రపంచ యుద్ధ గమనం

యుద్ధ స్వభావం

రెండవ ప్రపంచయుద్ధం ఐరోపా, ఆసియా పసిఫిక్ సరిహద్దు ప్రాంతాల్లో జరిగెను. ఐరోపాలో మిత్రదేశాలు జర్మనీ మరియు ఇటలీకి వ్యతిరేకంగా పోరాడెను. ఆసియా పసిఫిక్ ప్రాంతాలలో మిత్రదేశాలు జపాన్‌కు వ్యతిరేకంగా యుద్ధము చేసెను.

రెండవ ప్రపంచ యుద్ధం ఒక అధునాతన యుద్ధం. ట్యాంకులు, జలాంతర్గములు, యుద్ధనౌకలు, విమానాలను కొనిపోవు నౌకలు (aircraft carriers), యుద్ధ విమానాలు, బాంబులు వేయు విమానాలు వంటి భారీ యుద్ధ యంత్రాలతో యుద్ధం జరిగెను. వీటన్నింటిని తయారుచేయుటకు అధిక వనరులు అవసరమయ్యెను. సైన్య వస్తువులను ఆధునీకరించుటకు అవసరమైన ముడిసరకులు ఉత్పత్తి సామర్థ్యము మరియు సాంకేతిక పరిజ్ఞానము అవసరమయ్యెను. ఇది ఒక అత్యంత ఖరీదైన మరియు సుదీర్ఘమైన యుద్ధము.

యుద్ధ ప్రారంభము

బ్రిటన్ మరియు ఫ్రాన్స్ 1939, సెప్టెంబరులో జర్మనీపై యుద్ధాన్ని ప్రకటించెను. ఇటలీ 1940, జూన్‌లో జర్మనీతో కలిసెను. 1940, సెప్టెంబరులో జపాన్ అక్షదేశాలతో కలిసెను.



మెరుపుదాడి (బ్లిట్జ్‌క్రిగ్)

యుద్ధ ప్రకటన చేసిన తర్వాత చిన్న చర్యలు మాత్రమే కనిపించినది. బ్రిటన్ అంతకు ముందుపే తన సైనిక బలాన్ని పెంచుకొనుటకు ప్రారంభించెను. యువకులందరికి నిర్భంద సైన్యసేవకు పిలుపునిచ్చారు. యుద్ధ ప్రారంభ సంవత్సరాలు జర్మనీ సైన్యాలకు అద్భుతమైన విజయవంత కాలముగా ఉండెను. డెన్మార్క్, నార్వే తరువాత ఫ్రాన్స్ వంటి దేశాలను జర్మనీ సైన్యము ఆక్రమించెను. 1941న రష్యా సరిహద్దుల వరకు గల ఐరోపాలో వున్న ముఖ్య

10th_History_Unit_3.indd 31 27-01-2023 11:31:19

ప్రాంతాలన్నింటిని అక్షదేశాల నియంత్రణలోకి తీసుకురాబడెను. జర్మనీ దళాల మెరుపుదాడి (బ్లిట్జ్‌క్రిగ్) యుద్ధతంత్రాన్ని చేపట్టి వివిధ దేశాలలో కల్లోలం సృష్టించి ఆక్రమించుకొనెను.



బ్రిటీష్ రాయల్ నేవీ

ఐరోపా దేశాల నౌకాదళాలలో "ది బ్రిటీష్ రాయల్ నేవీ (The British Royal Navy)" అత్యంత శక్తివంతమైన నౌకాదళంగా కొనసాగెను. సముద్రమార్గ దాడులు జరిపి బ్రిటన్‌ను జయించడం సాధ్యంకాని పని. అయితే బ్రిటన్ తన సామ్రాజ్యం యొక్క ఇతర ప్రాంతాల నుండి మరియు అమెరికా నుండి దిగుమతి చేసుకొనే ఆహార పదార్థాలు, ముడిపదార్థాలు మరియు పరిశ్రమల ఉత్పత్తి సరకులు మొదలైన వాటికై సముద్రమార్గంపై అధికంగా ఆధారపడి ఉండెను. దీనిపై దాడిచేయుటకు జర్మనీ జలంతర్గామిని పంపి అధిక నష్టాన్ని కలిగించెను. ముఖ్యంగా అట్లాంటిక్ మహాసముద్రంలో బ్రిటన్‌కు అవసరమైన వస్తువులను తీసుకొనివచ్చే ప్రయాణికుల నౌకలను (civilian ships) అది ముంచివేసెను.

ముఖ్యమైన సంఘటనలు

డన్ కిర్క్ (Dunkirk) – 1940 మేలో సుమారు 3 లక్షల బ్రిటన్ మరియు ఫ్రాన్స్ దేశాల కూటమి సైనికులను డన్‌కిర్క్‌లోని తీర ప్రాంతానికి వెనుదిరగమని ఒత్తిడిచేసిరి. పెద్ద సంఖ్యలో తన సైనికులను బ్రిటన్ డన్‌కిర్క్‌లో కోల్పోయి ఉండినచో తిరిగి ఇటువంటి ఒక దళాన్ని రూపొందించడానికి బ్రిటన్‌కు చాలా కష్టమైన పరిస్థితి ఏర్పడి ఉండేది.

బ్రిటన్ యుద్ధం (Battle of Britain) – 1940 జూలైలో జర్మనీ బ్రిటన్‌పై దాడి చేస్తుందనే భయం ఉండెను. దీర్ఘకాలం వైమానిక బాంబు దాడుల ద్వారా తన ప్రణాళికలను అంగీకరించునట్లు బ్రిటన్‌ను ఒత్తిడి చేయాలని హిట్లర్ భావించెను. జర్మనీ యొక్క వైమానిక దళాలు నిర్దిష్ట లక్ష్యాలతో ప్రత్యేకంగా రేవు పట్టణాలు, విమానాశ్రయాలు మరియు పరిశ్రమలపై దాడి చేయుటకు ప్రయత్నించెను. 1940 సెప్టెంబర్‌న లండన్ నగరంపై కనికరం లేకుండా బాంబు దాడులు చేపట్టిరి. ఈ చర్యను బ్లిట్జ్ (Blitz) అని పిలిచిరి. 1940 అక్టోబర్‌న లండన్ మరియు ఇతర పారిశ్రామిక నగరాలపై రాత్రి సమయంలో బాంబు దాడులు ప్రారంభమయ్యెను.

అయితే ఈ దాడులు విఫలమయ్యెను. జర్మనీ యుద్ధ విమానాలు కొంత దూరం నుండి వచ్చునప్పుడే నూతనంగా ఆవిష్కరించిన రహస్య పరికరం 'రాడర్' (RADAR) ద్వారా వాటిని పసిగట్టి బ్రిటన్ రాయల్ ఎయిర్ ఫోర్సు యుద్ధ విమానాలు (స్పిట్‌ఫైర్స్, హరికేనులు) ఎదురు దాడిచేసి తీవ్ర నష్టాన్ని కలిగించెను. విమానదాడులు 1940 అక్టోబర్‌లో ముగిసిపోయెను. వైమానిక యుద్ధంలో ఏర్పడిన ఈ వైఫల్యం వల్ల బ్రిటన్‌పై దండెత్తు ప్రణాళికను జర్మనీ విడిచిపెట్టెను.


హరికేన్స్
రాయల్ ఎయిర్ ఫోర్సు



స్పిట్‌ఫైర్స్
రాయల్ ఎయిర్ ఫోర్సు

ఋణ గుత్తాధిపత్యం (1941–1945)

అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ అమెరికా తన ఒంటరి తత్వ విధానాన్ని మార్చుకోవాలని గ్రహించెను. అయితే ఐరోపా యుద్ధాలలో ప్రత్యక్షంగా జోక్యం చేసుకొనుటకు సాధ్యం కాలేదు. కావున అతడు 1941 మార్చిలో ఋణ గుత్తాధిపత్యం కార్యక్రమాన్ని ప్రారంభించెను. దాని ప్రకారం ఋణం (loan) అనే పేరుతో ఆయుధాలు, తినుబండారాలు, సైనిక ఉపకరణాలు (military equipment) మరియు ఇతర వస్తువులు బ్రిటన్‌కు పంపబడును. ఋణ రూపంలో పొందిన దీనిని పిదప తిరిగి చెల్లించాలి. ఇది అధిక పరిమాణంలో బ్రిటన్ యొక్క వనరులను (resources) పెంపొందించెను. 1941–1945 మధ్య కాలంలో ఈ ఋణ గుత్తాధిపత్యం క్రింద చేయబడిన సహాయం విలువ 46.5 బిలియన్ల అమెరికన్ డాలర్లు.

రష్యాపై దాడి (1941-1942)

1941 సం॥ము జూన్‌లో జర్మనీ దళాలు రష్యాపై దండెత్తెను. జర్మనీ ప్రజలు నివసించుటకు అవసరమైన ముఖ్య భూ భాగాలను పొందుట, కమ్యూనిస్టు పరిపాలనను నాశనం చేయుట, రష్యా యొక్క సహజ వనరులను ప్రత్యేకంగా చమురు వనరులను కైవసం చేసుకొనుట మొదలైన దీర్ఘకాల లక్ష్యాలతో ఈ దాడిని చేపట్టిరి. జర్మనీ దళాల యొక్క యుద్ధ తంత్రమైన "మెరుపు దాడులు" (lightning strikes) ప్రారంభంలో విజయాలు సాధించెను. అతివేగంగా రష్యాలోనికి 1000 మైళ్ళు వరకు జర్మనీ దళాలు చొచ్చుకొని పోయెను. తర్వాత

10th_History_Unit_3.indd 32 27-01-2023 11:31:19

జర్మనీ దళాలు మాస్కోను లక్ష్యంగా చేసుకొని బయలుదేరెను. అయితే చివరన సోవియట్ దళాల బలమైన వ్యతిరేకత మరియు రష్యాలో తీవ్రమైన చలి వంటి కారణాల వల్ల జర్మనీ దళం విఫలమయ్యెను.

స్టాలిన్‌గ్రాడు యుద్ధం (1942 జూలై 17 నుండి 1943 ఫిబ్రవరి 2 వరకు)

1942 ఆగస్టులో జర్మన్లు స్టాలిన్‌గ్రాడ్‌పై దాడి చేసారు. ఓల్గా (Volga) నదీ తీరంలో 30 మైళ్ళు (50 కి.మీ) విస్తీర్ణంలో అమరియున్న స్టాలిన్‌గ్రాడ్ ఆయుధాలను మరియు ట్రాక్టర్‌లను ఉత్పత్తి చేయు ఒక పెద్ద పారిశ్రామిక నగరం. ఆ నగరాన్ని కైవసం చేసుకుంటే దక్షిణ రష్యాలో గల సోవియట్ యొక్క రవాణా సంబంధాలు నిలిచిపోవును. అంతేకాక కాకసస్ (Caucasus) ప్రాంతంలో గల చమురు క్షేత్రాలకు (oil fields) పోవుటకు జర్మనీ దళాలకు స్టాలిన్‌గ్రాడ్ సౌకర్యంగా ఉండెను. అంతేకాక సోవియట్ నాయకుడు స్టాలిన్ యొక్క పేరును కలిగివున్న ఈ నగరాన్ని చేపట్టుట హిట్లర్ వ్యక్తిగత విజయంగా మరియు అతని ప్రచారానికి లభించిన విజయంగా భావించబడెను. జర్మనీ యుద్ధ ప్రణాళిక నిపుణులు ఫాల్‌బ్లావ్ (*Operation Blue*) అనే ప్రణాళిక ప్రకారం ఈ నగరాన్ని కైవసం చేసుకోగలమని నమ్మిరి. 1942 జూన్ 28న జర్మనీ దళాలు నిర్దిష్టమైన విజయ లక్ష్యాలతో యుద్ధ చర్యలను ప్రారంభించెను.

జర్మనీ దళాలచే ఆక్రమించబడిన ప్రాంతాలలో రష్యా ప్రజల జీవన స్థితిగతులు దుర్భరంగా ఉండడమే కాకుండా జర్మన్‌లచే తీవ్ర కష్టాలను అనుభవించిరి. యుద్ధ సమయంలో 15 మిలియన్ల సామాన్య ప్రజలు మరణించిరి. 10 మిలియన్ల సాయుధ సైనికులు బలైయ్యిరి. మొత్తం రష్యా ప్రజలలో 10వ వంతు పైగా మరణానికి గురైరి. అయినప్పటికీ రష్యా ప్రజల నుండి స్టాలిన్‌కు వ్యతిరేకంగా విప్లవం ఏర్పడుతుందనే హిట్లర్ విశ్వాసానికి వ్యతిరేకంగా వారు సోవియట్ యూనియన్‌కు మద్దతుగా నిలిచిరి. ఇది సోవియట్ యూనియన్‌లో జర్మనీ దళాల పురోగతిని అడ్డగించినది. యుద్ధ జ్వాలలు మిత్ర రాజ్యాలకు అనుకూలంగా మారుటను ఇది ఎత్తిచూపినది. అత్యున్నత దేశభక్తి యుద్ధాలలో ఈ యుద్ధం ముఖ్యమైనదిగా రష్యా ప్రజలు పరిగణించిరి.

ఎల్ అలామెయిన్ యుద్ధం (1942)

యుద్ధం ప్రారంభమైన సంవత్సరములో జనరల్ రొమ్మెల్ (Rommel) ఆధ్వర్యములో జర్మనీ దళాలు ఉత్తర ఆఫ్రికాను వేగవంతంగా ఆక్రమించుకొని ఒక గుర్తించదగిన విజయాన్ని సాధించెను. ఈజిప్టు మాత్రమే ఇంగ్లాండు యొక్క ఆధీనంలో ఉండెను. జనరల్ మాంట్‌గోమెరి యొక్క ఆధ్వర్యంలో మిత్ర రాజ్యాల సైన్యం ఎదురు దాడి చేసి ఉత్తర ఆఫ్రికాలో ఎల్ అలామెయిన్ అను ప్రదేశంలో జర్మనీ మరియు ఇటలీ సైన్యాలను ఓడించెను. ఎడారిలో తరిమి కొట్టబడిన జర్మనీ దళాలు ఉత్తర ఆఫ్రికా నుండి వెళ్ళగొట్టబడిరి. దీని వలన ఇటలీపై దండెత్తుటకు మిత్రదేశాల దళాలకు అనుకూలత లభించెను.

ఇటలీ లొంగుబాటు (1943)

ఇటలీలో ముస్సోలిని వెలివేయబడెను. 1943లో ఇటలీ కొత్త ప్రభుత్వము మిత్రదేశాలకు లొంగిపోయెను. అయినప్పటికీ జర్మనీ ఉత్తరాన ఒక కీలుబొమ్మ ప్రభుత్వాన్ని (a puppet regime) ఏర్పరచి అందులో ముస్సోలినిని నియమించిరి. 1945 ఏప్రిల్‌లో ముస్సోలిని ఇటలీ తిరుగుబాటుదారులచే చంపబడెను.

హిట్లర్ చివరి దశ

జనరల్ ఐసన్ హూవర్ ఆధ్వర్యంలో మిత్రపక్షదేశాల దళాలు ఫ్రాన్స్ దేశంలోని నార్మండీపై దండెత్తిరి. జర్మనీ దళాలు క్రమంగా వెనుకకు నెట్టబడెను. అయితే జర్మనీ దళాలు ఎదుర్కొని యుద్ధం చేయుట వలన యుద్ధం ఒక సంవత్సరమునకు పైగా కొనసాగి చివరిలో 1945 మేలో యుద్ధం అంతమయ్యెను. హిట్లర్ 1945 ఏప్రిల్‌లో ఆత్మహత్య చేసుకొనెను.

1944 సం॥ నుండి రష్యా దళాలు తూర్పు నుండి జర్మనీపై దాడిచేసి తూర్పు ఐరోపా యొక్క ముఖ్యమైన ప్రాంతములను మరియు పోలాండును కైవశం చేసుకొనెను. 1945న బెర్లిన్ నగరంలోని కొన్ని ప్రాంతాలను రష్యా దళాలు ఆక్రమించుకొనెను. దీని వలన యుద్ధానంతరం జర్మనీ రెండుగా విడిపోయెను.

ఆసియా – పసిఫిక్ ప్రాంతంలో యుద్ధం

హిట్లర్ వలె జపాన్ కూడా ఘనకీర్తి గల సామ్రాజ్య విస్తరణకు కలలు కనెను. 1931లో జపాన్ సైన్యం మంచూరియాపై దండెత్తెను. చైనా దీని గురించి నానాజాతి సమితికి విన్నవించెను. ఈ ఆక్రమణ చర్య బ్రిటన్ లేక అమెరికా యొక్క దృష్టిని ఆకర్షించలేకపోయెను. 1937లో జపాన్ చైనాపై దండెత్తి దాని పారంపర్య ముఖ్య నగరమైన బీజింగ్ నగరాన్ని (ఆ కాలంలో ఇది పెకింగ్) ముట్టడించెను. షాంగై చుట్టూ గల ప్రదేశాలు మరియు వాటి ముఖ్య నగరమైన నాన్‌జింగ్ (నాన్ కింగ్)

10th_History_Unit_3.indd 33 27-01-2023 11:31:19

నగరాన్ని ఆ సంవత్సరం చివరిలో ఆక్రమించెను. దీని తర్వాత చరిత్రలో మునుపు ఎన్నడూ లేని మారణకాండను జపాన్ నాన్‌కింగ్‌లో సృష్టించెను. పౌరులు సామూహికంగా హత్య చేయబడిరి. స్త్రీలు, చిన్నపిల్లలు, మహిళలను వృద్ధ చిత్రహింసలు చేసి చంపిరి. గాంగ్‌చౌ (కాంటన్) మరియు అనేక ఇతర చైనా ప్రాంతాలను ఆక్రమించిరి. చియాంగ్ కై-షెక్ నాయకత్వంలో చైనా దళాలు దేశ పశ్చిమ పర్వత ప్రాంతాలకు వెనుదిరిగి అక్కడ నుండే జపాన్‌కు వ్యతిరేకంగా యుద్ధాన్ని కొనసాగించిరి.

పెరల్ హార్బర్ (1941)

1941 డిసెంబర్‌న హవాయ్‌లో గల అమెరికా నౌకాశ్రయం పెరల్ హార్బర్‌పై ఎటువంటి హెచ్చరికలు లేకుండా జపాన్ వైమానిక దళం దాడిచేసెను. అమెరికా పసిఫిక్ నౌకా బలాన్ని ముట్టడిస్తే తద్వారా ఆగ్నేయ ఆసియా దేశాలకు వ్యతిరేకంగా జపాన్ తాను చేపట్టే నేరపూరిత దాడులకు ఎదురుండదనే భావనతో ఈ దాడి చేపట్టెను. అనేక యుద్ధ నౌకలు, పెద్ద సంఖ్యలో యుద్ధ విమానాలు నాశనం చేయబడెను. అమెరికా సంయుక్త రాష్ట్రాలు జపాన్‌పై యుద్ధం ప్రకటించెను. బ్రిటన్ మరియు చైనాలు కూడా జత కలిసాయి. ఇవి ఆసియా – పసిఫిక్ యుద్ధం మరియు ఐరోపా యుద్ధం రెండింటిని కలిపి ఒక ఉమ్మడి కారణం కొరకు చేసిన యుద్ధంగా మార్చింది. మరీ ముఖ్యంగా ఈ యుద్ధం అధిక వనరులు కలిగిన అమెరికాను మిత్ర దేశాలతో భాగంగా చేసింది.



పెరల్ హార్బర్ దాడి

ఆగ్నేయ ఆసియాలో జపాన్ ఆక్రమణలు

ఆగ్నేయ ఆసియా దేశాలన్నింటిలో తన సామ్రాజ్యాన్ని విస్తరింపచేసుకోవాలనే తన పథకంలో జపాన్ అద్భుతమైన విజయాలను సాధించెను. గుయాం, ఫిలిప్పైన్స్, హాంకాంగ్, సింగపూర్, మలయా, డచ్ తూర్పు ఇండియా (ఇండోనేషియా) మరియు బర్మా మొదలగు అన్ని దేశాలు జపానీయులకు లొంగిపోయెను.

మిడ్వే యుద్ధం మరియు గ్వాడల్ కెనాల్ యుద్ధం (1942)



గ్వాడల్ కెనాల్ యుద్ధం

మిడ్వే యుద్ధంలో అమెరికా నౌకాదళం జపాన్ నౌకాదళమును ఓడించెను. ఈ ఘటన మిత్రదేశాలకు అనుకూలముగా మారెను. సాలమాన్ ద్వీపాలలో (Solomon Islands) గల గ్వాడల్ కెనాల్ యుద్ధంలో సైన్యము మరియు నౌకాదళము ఒకటిగా కలిసి దాడులను చేపెట్టెను. ఈ యుద్ధం అనేక మాసాలు కొనసాగెను. ఈ రెండు యుద్ధాలలో జపాన్ పరాజయం పొందెను.

దీని తరువాత అమెరికా దళాలు ఫిలిప్పైన్సును తిరిగి పొందగలిగెను. క్రమంగా జపానీయులు తాము వశం చేసుకొన్న ప్రాంతాల నుండి బయటకు వెళ్ళగొట్టబడిరి. 1944లో భారతదేశ ఈశాన్య ప్రాంతంపై దండెత్తుటకు ప్రయత్నించిన జపానీయులను భారతదేశ సైన్యం మరియు బ్రిటీష్ సైన్యం కలిసి ఎదుర్కొని వెనుకకు నెట్టిరి. తర్వాత చైనా దళాలతో కలిసి జపానీయులను బర్మా నుండి వెళ్ళగొట్టిరి. తర్వాత మలయా మరియు సింగపూర్‌ను విడిపించిరి.

హిరోషిమా మరియు నాగసాకి (ఆగస్ట్ 1945)

ఆధునిక వైజ్ఞానిక అభివృద్ధిని ఉపయోగించి అత్యంత రహస్య ప్రణాళిక ద్వారా అమెరికా అణుబాంబులను తయారుచేసెను. సాధారణ ప్రేలుడు పదార్థాలకంటే ఈ అణుబాంబులు అధికశక్తిని కలిగియుంటాయి. జపాన్



10th_History_Unit_3.indd 34 27-01-2023 11:31:20

సైనిక దళాలు లొంగిపోవుటకు తిరస్కరించినపుడు అమెరికా హిరోషిమా నగరంపై ఒక అణుబాంబును వేసెను. దీని తరువాత కూడా జపాన్ లొంగిపోవుటకు తిరస్కరించడంచే మరొక అణుబాంబును నాగసాకిపై వేసెను. చివరగా జపాన్ 1945, ఆగస్టు 15న తన లొంగుబాటును ప్రకటించెను. తర్వాత 1945 సెప్టెంబర్ 2న సంతకం జరిగిన తరువాత రెండవ ప్రపంచ యుద్ధం ఒక ముగింపునకు వచ్చెను.



(ఇ) యుద్ధ ప్రభావాలు

కొత్త భౌగోళిక - రాజకీయ అధికార కూటమి: రెండవ ప్రపంచ యుద్ధం ప్రపంచంలో ముఖ్యమైన మార్పులను తీసుకొనివచ్చెను. అగ్రరాజ్యాల ఆధ్వర్యంలో కూటములు రెండు ప్రధాన ధృవాలుగా ఏర్పడినవి. మొదటిది కమ్యూనిస్టులకు వ్యతిరేక భావజాలము కలిగిన కూటమికి అమెరికా నేతృత్వం వహించెను. మరొక కూటమికి సోవియట్ రష్యా నాయకత్వం వహించెను. ఐరోపా, కమ్యూనిస్ట్ దేశాలు మరియు కమ్యూనిస్టేతర దేశాలుగా విభజన చెందెను.

అణు ఆయుధాల విస్తరణ: అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు సోవియట్ యూనియన్ అణు ఆయుధాలను పెంపొందించే పోటీలో దిగెను. ఇటువంటి ఆయుధాలను పెద్దసంఖ్యలో ప్రోగుచేసెను. చేరెను.

అంతర్జాతీయ సంస్థలు : అనేక అంతర్జాతీయ సంస్థలు ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF - International Monetary Fund) వంటి సంస్థలు ఏర్పడి చిన్న మరియు పెద్ద దేశాలకు ఒక వేదికగా నిలిచి సహకారమందిస్తున్నవి.

వలస రాజ్యాల ఉపసంహరణ విధానంలో వలసాధిక్య రాజ్యాలు తమ వలస ప్రాంతాలకు స్వతంత్రము ఇచ్చే నిర్ణయానికి గురైరి. ఇందులో భారతదేశము మొట్టమొదట స్వతంత్రము పొందెను.

3.2 హోలోకాస్ట్ మరియు దాని పతనం

హిట్లర్ పరిపాలనకు వచ్చిన తరువాత యూదులు అనేక విధాలుగా హింసలకు గురైరి. వారిని పౌరహక్కుల నుండి దూరం చేసిరి. వారి ఆస్తులను జప్తు చేసిరి. వారిని గెట్టోలు (Ghettos) అనే మురికివాడలలో జీవించునట్లు నిర్భందించిరి. దీని తరువాత నాజీలు యూదులను పూర్తిగా నాశనం చేయుటకు చివరి పరిష్కారం (Final Solution) అను భావనను ముందుకు తెచ్చిరి.

రెండవ ప్రపంచయుద్ధ సమయంలో జర్మనీ వారిచే 6 చెరపట్టబడిన 6 మిలియన్ల మంది సామూహిక హత్యాకాండను వర్ణించుటకు 'హోలోకాస్ట్' అను పదము ఉపయోగించబడినది. హిట్లర్ మరియు నాజీల రాజకీయ ఎజెండా యొక్క ముఖ్య అంశాలలో ఒకటి యూదులను నాశనం చేయుట. జర్మనీలో సాధారణంగా చెప్పాలంటే ఐరోపా అంతటా అంతకు మునుపే గల యూదుల వ్యతిరేక భావాలపై హిట్లర్ ఆటలు కొనసాగించెను. యూదులు ఐరోపాలో చెల్లాచెదరయ్యిరి. వారిలో అనేక మంది వ్యాపారంలో, కళలలో మరియు కార్మిక రంగాలలో ప్రసిద్ధి పొందియుండిరి. యూదుల్లో వడ్డీ వ్యాపారం ప్రధాన వ్యాపార కార్యక్రమంగా ఉండెను. ఇది వారిపై గల వ్యతిరేక భావం ఇంకా అధికమగుటకు దారితీసెను. షేక్స్పియర్ యొక్క ద మర్చంట్ ఆఫ్ వెనీస్ (The Merchant of Venice) అనే నాటకం ప్రజల మధ్య యూదులపై గల అయిష్టత మరియు అపనమ్మకాన్ని స్పష్టంగా వర్ణించెను.

మానవ హక్కుల సార్వత్రిక ప్రకటన

హోలోకాస్ట్ తర్వాత ఐక్యరాజ్యసమితి తన మానవ హక్కుల శాసనంలో జాతి, లింగ, భాష మరియు మత భేదం లేకుండా ప్రాథమిక స్వేచ్ఛ మరియు మానవ హక్కులను సార్వజనికంగా పాటించాలని ప్రతిజ్ఞ చేసెను. సార్వజనికముగా మానవ హక్కులను కాపాడుటకు ఐక్యరాజ్యసమితి చేపట్టిన ప్రయత్నాల ఫలితంగా మానవ హక్కుల కొరకు మానవ హక్కుల కమిషన్‌ను స్థాపించిరి. ఈ సంస్థచే స్థాపించబడిన ఒక కమిటీకి అధ్యక్షుడు ఫ్రాంక్లిన్ రూజ్‌వెల్ట్ యొక్క వితంతు భార్య అయిన ఎలినార్ అధ్యక్షత వహించెను. చార్లెస్ మాలిక్ (లెబనాన్), పి.సి.చాంగ్ (జాతీయవాద చైనా), జాన్ హంప్రీ (కెనడా) మరియు రెనే కాస్సిన్ (ఫ్రాన్స్) కమీషన్ యొక్క సభ్యులుగా ఉండిరి. మానవ హక్కుల యొక్క సార్వత్రిక ప్రకటన 30 అధికరణలతో ప్రాథమిక మానవ హక్కులను నిర్దేశించడమైనది. 1948, డిసెంబర్ 10న ఐక్యరాజ్యసమితి ఈ చారిత్రక శాసనాన్ని ఆమోదించెను. ఈ రోజు (డిసెంబర్ 10) ప్రపంచవ్యాప్తంగా మానవ హక్కుల దినముగా కొనియాడబడుచున్నది. ఈ ప్రకటనను అనుసరించి 1948 నుండి దాదాపు 90 దేశాల యొక్క రాజ్యాంగాలలో మానవ హక్కులకు సంబంధించిన

10th_History_Unit_3.indd 35 27-01-2023 11:31:20

నిబంధనలు చేర్చబడినట్లుగా న్యూయార్క్‌లో గల ఫ్రాంక్లిన్ మరియు ఎలినార్ రూజ్‌వెల్ట్ సంస్థ పేర్కొంది.

ఇజ్రాయెల్ పుట్టుక

హోలోకాస్ట్ యొక్క ప్రధాన ఫలితం యూదులకు ఇజ్రాయెల్ అనే స్వదేశమేర్పుడుట. ఇది చారిత్రాత్మకంగా రోమన్ కాలంలో యూదుల యొక్క అసలైన నివాస స్థలముగా ఉండెను.

3.3 నూతన అంతర్జాతీయశాంతి భద్రత

1941లో అన్ని దేశాల మధ్య నిరంతర శాంతిని నెలకొల్పుటకు అవసరమైన అంతర్జాతీయ సహకారం గురించి అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు బ్రిటన్ తీవ్ర దృష్టిని సారించెను. అంతర్జాతీయ ఆర్థిక మరియు స్థిరత్వం కూడా ప్రధాన లక్ష్యంగా ఉండెను. ఈ సాధారణ లక్ష్యాల సాధన కొరకు ప్రపంచంలోని అనేక దేశాలకు చెందిన సభ్యులు కలిసి పనిచేయు అంతర్జాతీయ సంస్థలు అవసరమయ్యింది. ఈ ప్రయత్నాల ఫలితంగా ఐక్యరాజ్యసమితి, ప్రపంచ బ్యాంకు మరియు అంతర్జాతీయ ద్రవ్య నిధి మరియు ఇతర సహసంస్థలు ఏర్పడినవి. ఇవి అన్ని సమాజాలు మరియు దేశాల ముఖ్యమైన ప్రాథమిక సమస్యల గురించి చర్యలను చేపట్టుటకు స్థాపించబడెను.

ఐక్యరాజ్యసమితి

ఐక్యరాజ్యసమితిని స్థాపించుట కొరకు మొదటి ప్రయత్నాన్ని అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు బ్రిటన్ 1941లో అట్లాంటిక్ శాసనం ద్వారా చేపట్టెను. ఐక్యరాజ్యసమితి యొక్క ఈ ప్రకటన 1942 నూతన సంవత్సరం రోజున అక్షదేశాలకు (జర్మనీ, ఇటలీ మరియు జపాను) వ్యతిరేకంగా యుద్ధం చేసిన 26 దేశాలచే ఆమోదించబడెను. ఐక్యరాజ్యసమితి శాసనంపై 1945వ సంవత్సరం జూన్ 26న 51 దేశాలు సంతకం చేసెను. భారతదేశం అప్పటికి స్వతంత్రదేశం కాలేదు అయినను శాసనంలో సంతకం చేసెను. ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి 193 సభ్యదేశాలను కలిగి ఉన్నది. ప్రతి దేశం చిన్నదేశమైనా లేక పెద్దదేశమైనా ఐక్యరాజ్యసమితిలో సమాన ఓటును కలిగి ఉన్నవి.

ఐక్యరాజ్యసమితి చిహ్నం

> "ఐక్యరాజ్యసమితి యొక్క ప్రజలైన మేము, భవిష్యత్తుకాల సంతతిని యుద్ధ బాధల నుండి కాపాడుతామని ప్రతిజ్ఞ చేస్తున్నాము. ఈ యుద్ధాలు రెండు పర్యాయాలు మానవజాతిని చెప్పలేని దుఃఖసాగరంలో ముంచినవి. ఇంకనూ ప్రాథమిక మానవ హక్కులు, మానవ వ్యక్తిగత విలువలతో గల గౌరవం, మానవత్వం, స్త్రీ, పురుషులకు, చిన్న దేశాలకు, పెద్ద దేశాలకు సమాన హక్కు మొదలగు అంశాలపై గల నమ్మకాన్ని మరలా కలిగిస్తాము. – ఐక్యరాజ్యసమితి పీఠిక నుండి.

సాధారణ సభ మరియు భద్రతా మండలి



ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యాలయం – న్యూయార్క్

ఐక్యరాజ్యసమితి దాదాపు ఇతర ప్రభుత్వాల వలె శాసన నిర్మాణ కార్యనిర్వహక మరియు న్యాయశాఖల వంటి ప్రధాన అంగాల ద్వారా నిర్వహించబడుతున్నది. సాధారణ సభలో ప్రతి దేశం సభ్యత్వాన్ని కలిగి ఉండును. సంవత్సరానికి ఒకసారి సమావేశమై దేశాల సంక్షేమ అంశాలు మరియు ఘర్షణలకు గల కారణాలను చర్చిస్తారు. భద్రతా మండలి 15 మంది సభ్యులను కలిగి ఉంటుంది. అమెరికా సంయుక్త రాష్ట్రాలు, బ్రిటన్, ఫ్రాన్స్, రష్యా మరియు చైనా దేశాలు ఈ సభలో శాశ్వత సభ్యులు. మిగిలిన పది దేశాలు తాత్కాలిక సభ్యులుగా ఉంటారు. వీరిని వంతులవారిగా ఎన్నుకొంటారు. ఈ రెండు కలిసి ఒక శాసన సభ వలె పనిచేయును. ప్రతి శాశ్వత సభ్యునికి మిగిలిన ఇతర సభ్యులు తీసుకున్న నిర్ణయాలను వ్యతిరేకించు హక్కు (వీటా) కలదు. ఈ అధికారం అగ్రరాజ్యాలు ముఖ్యంగా అమెరికా మరియు రష్యాల ముఖ్యమైన నిర్ణయాలను అడ్డుకొనుటకు ఉపయోగించబడుచున్నది.

పరిపాలనా నిర్మాణం

ఐక్యరాజ్యసమితి యొక్క కార్యనిర్వహణ అంగముగా సచివాలయం నిర్వర్తించును. దీని సెక్రటరీ జనరల్‌ను సాధారణ సభ నుంచి భద్రతా మండలి యొక్కసిఫార్సు మేరకు ఎంపిక చేస్తారు. సెక్రటరీ జనరల్ తన క్యాబినెట్ సభ్యులు మరియు ఇతర అధికారుల సహకారంతో ఐక్యరాజ్యసమితిని నిర్వహించును. అంతర్జాతీయ న్యాయస్థానం యొక్క ప్రధాన కార్యాలయం హాలండులోని 'ది హేగ్'లో కలదు. ఇది ఐక్యరాజ్య సమితి యొక్క న్యాయశాఖగా పనిచేయును. ఆర్థిక మరియు సాంఘిక మండలి (Economic and Social Council - ECOSOC) ఐక్యరాజ్యసమితి యొక్క

10th_History_Unit_3.indd 36 27-01-2023 11:31:20

ఐదవ అంగము. ఇది ఐక్యరాజ్యసమితి చేపట్టు అన్ని ఆర్థిక మరియు సాంఘిక కార్యక్రమాలను సమన్వయపరచుటలో బాధ్యత వహించును. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల ప్రాంతీయ అభివృద్ధి కొరకు (ఆసియా పసిఫిక్, పశ్చిమ ఆసియా, ఐరోపా, ఆఫ్రికా మరియు లాటిన్ అమెరికా) అనేక ప్రాంతీయ ఆర్థిక కమిషన్‌లు నిర్వహించబడుచున్నది. ఈ ఆర్థిక మరియు సాంఘిక మండలి (ECOSOC) అంగాలు గున్నార్ మిర్దాల్ (Gunnar Myrdal) వంటి ప్రముఖ ఆర్థికవేత్తల ఆధ్వర్యములో విజయవంతముగా నిర్వహించబడుతున్నది.

ఐక్యరాజ్యసమితి యొక్క ఇతర ముఖ్య అంగాలు

ఐక్యరాజ్యసమితి యొక్క సహసంస్థలు ప్రపంచంలో విశేషముగా శ్రద్ధ వహించవలసిన ఆహారం, ఆరోగ్యం, విద్య మరియు సంస్కృతి వంటి రంగాలను నిర్వహిస్తున్నది. అవి: ఆహార మరియు వ్యవసాయ సంస్థ (Food and Agriculture Organisation - FAO), ప్రపంచ ఆరోగ్య సంస్థ (World Health Organisation - WHO), ఐక్యరాజ్య సమితి విద్య, వైజ్ఞానిక మరియు సాంస్కృతిక సంస్థ (UNESCO - UN Educational, Scientific and Cultural Organisation) ఇవియే కాకుండా సభ్యదేశాలచే స్వచ్ఛందంగా నిధులు సమకూర్చుతున్న మరికొన్ని ప్రత్యేక సంస్థలు కూడా నిర్వహించబడుతున్నవి. వాటిలో సుపరిచతమైన రెండు సంస్థలలో మొదటిది ఐక్యరాజ్య అంతర్జాతీయ శిశు అత్యవసర నిధి (UNICEF - United Nations Children's Fund). ఇది ప్రపంచ వ్యాప్తంగా శిశువుల శరీర ఆరోగ్యమును మరియు ఇతర సంక్షేమాలను ప్రోత్సహిస్తుంది. రెండవది ఐక్యరాజ్య అభివృద్ధి ప్రణాళిక (UNDP - United Nations Development Programme). ఇది అభివృద్ధిపై దృష్టిని కేంద్రీకరించుచున్నది.

ఐక్యరాజ్యసమితి యొక్క కార్యక్రమాలు

గత కొన్ని దశాబ్దాలుగా ప్రపంచం ఎదుర్కొంటున్న మారుతున్న సమస్యలకు తగినట్లు ఐక్యరాజ్యసమితి తన కార్యక్రమాలను విస్తరింపచేసెను. 1960లలో వలస రాజ్యాల ఆధిపత్యమును తొలగించడం ప్రధాన సమస్యగా ఉండెను. మానవ హక్కులు, శరణార్థుల సమస్య, వాతావరణ మార్పులు, లింగ సమానత్వం మొదలగు కార్యక్రమాలు ప్రస్తుతం ఐక్యరాజ్యసమితి యొక్క పరిధిలో గలదు. అతి ముఖ్యంగా గమనించవలసినదేమనగా ఐక్యరాజ్యసమితి యొక్క శాంతిదళం ప్రపంచ వ్యాప్తంగా ఘర్షణలు జరిగే ప్రాంతాలలో తన వంతు కృషిని చేసి శాంతిని నెలకొల్పెను. శాంతి దళము నందు భాగస్వామ్యమైన భారత సైన్యం ప్రపంచంలో అనేక ప్రాంతాలలో నియమించబడి సేవలందించుచున్నది.

ప్రపంచ బ్యాంకు

"బ్రెట్టన్ ఉడ్స్ కవలలు" (Bretton Woods Twins) గా పిలువబడే ప్రపంచ బ్యాంకు మరియు అంతర్జాతీయ ద్రవ్యనిధి (International Monetary Fund) 1944లో జరిగిన బ్రెట్టన్ ఉడ్స్ సమావేశము తర్వాత 1945లో స్థాపించబడెను. ఈ రెండు సంస్థలు అమెరికాలోని వాషింగ్టన్ D.Cలో గలవు. ఈ రెండు సమాన సంఖ్యలో సభ్యులను కలిగివుండును. ఎందుకంటే ఒక దేశం అతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) లో సభ్యత్వం లేకుండా ప్రపంచ బ్యాంకులో సభ్యత్వమును పొందుటకు సాధ్యపడదు.



బ్రెట్టన్ ఉడ్స్ సమావేశం

అంతర్జాతీయ పునర్నిర్మాణ మరియు అభివృద్ధి బ్యాంకు (International Bank for Reconstruction) మరియు అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (International Development Agency (IDA) ప్రపంచ బ్యాంకు యొక్క రెండు ముఖ్య అంగాలు. ఈ రెండింటిని కలిపి ప్రపంచ బ్యాంకు అని సూచిస్తారు. తొలి సంవత్సరాలలో IBRD యొక్క కార్యక్రమాలు ఏమనగా యుద్ధంలో నాశనమైన ఐరోపాదేశాల పునర్నిర్మాణ కార్యక్రమాలను చేపట్టు మార్షల్ ప్రణాళిక (Marshall Plan) కు నిధులను సమకూర్చుట. ఆ తర్వాత పేద దేశాల ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించుట మరియు అనేక దేశాల అభివృద్ధి పథకాలకు ఋణాలను సమకూర్చడం వరకు దీని కార్యక్రమాలు విస్తరించెను. తర్వాత అంతర్జాతీయ అభివృద్ధి సంస్థ (International Development Agency (IDA) అభివృద్ధి కార్యక్రమాలకు అవసరమైన నిధులను ప్రభుత్వాలకు ఋణాలుగా ఇచ్చెను. అతి తక్కువ వడ్డీకి 50 సంవత్సరముల వరకు కాల

10th_History_Unit_3.indd 37 27-01-2023 11:31:20

వ్యవధితో ఇవ్వబడిన ఈ ఋణాలు "సున్నిత ఋణాలు" (soft loans) అని పిలువబడెను. మరొక అంతర్జాతీయ నిధి సంస్థ (International Finance Corporation (IFC) అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రైవేటు సంస్థలతో కలిసి కృషి చేస్తున్నది.

ఇటీవల కాలంలో ఈ బ్యాంకు వేయి సంవత్సరాల అభివృద్ధి లక్ష్యాల సాధనకు ప్రోత్సహిస్తున్నది. ప్రజల జీవన ప్రమాణాలను మెరుగు పరచడం, నిరక్షరాస్యతను తొలగించడం, మహిళలను సాధికారికంగా చేయడం, మహిళా మరియు శిశు ఆరోగ్యాన్ని పెంపొందించడం, పర్యావరణాన్ని మెరుగుపరచడం మరియు ఎయిడ్స్‌ను నిర్మూలించడం వంటి కార్యక్రమాలు దీని యొక్క లక్ష్యాలుగా ఉన్నవి.

అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF)

అంతర్జాతీయ ద్రవ్య నిధి ప్రధానంగా హారి డెక్స్‌టర్ వైట్ (Harry Dexter White) మరియు జాన్ మెనార్డ్ కీన్స్ (John Maynard Keynes) యొక్క ఆలోచనల నుండి రూపొందినది. ఇది అధికారికంగా 1945లో 29 సభ్య దేశాలతో నిర్వహించబడింది. ప్రస్తుతం 189 దేశాలు ఈ సంస్థలో సభ్యదేశాలుగా ఉన్నవి. ప్రపంచ వ్యాప్తంగా ఆర్థిక స్థిరత్వం మరియు అభివృద్ధి చేయడం ఈ సంస్థ యొక్క ప్రధాన లక్ష్యం. అంతర్జాతీయ నిధి సహకారం (international monetary cooperation), అంతర్జాతీయ వాణిజ్యాన్ని విస్తరించడం మరియు మారక స్థిరత్వం (exchange stability) దీని యొక్క ప్రధాన ఎజెండా. ఈ సంస్థ డబ్బును చెల్లించుటలో సమతుల్య సమస్యలను (ఎందుకంటే ఈ దేశాల వల్ల తమ దిగుమతులకు డబ్బులను చెల్లించుటకు సాధ్యం కాలేదు) ఎదుర్కొనే దేశాలకు ఋణాలను అందిస్తాయి. కానీ ఋణలు పొందు దేశాలపై ఈ సంస్థ బడ్జెట్ కఠినతరం చేయుట మరియు ఖర్చులను తగ్గించుట వంటి కఠినమైన నిబంధనలను విధించినది. ఈ చర్యలను ప్రత్యేకంగా అభివృద్ధి చెందుతున్న దేశాలు ఇష్టపడలేదు. ఎందుకనగా అవి ప్రజలకు రాయితీలను కల్పించు అనేక కార్యక్రమాలను వదులుకోవలసిన పరిస్థితి ఏర్పడెను.

అంతర్జాతీయ ద్రవ్య నిధి (IMF) యొక్క ఉద్దేశ్యాలు: ప్రపంచ వ్యప్తంగా నిధులకు సంబంధించిన సహకారాలను పెంచుట, సురక్షితమైన ఆర్థిక స్థిరత్వం, అంతర్జాతీయ వాణిజ్యాన్ని సులభతరం చేయడం, అధిక మొత్తంలో ఉపాధిని కల్పించడం, స్థిరమైన ఆర్థిక వృద్ధి మరియు ప్రపంచ వ్యాప్తంగా పేదరికాన్ని నిర్మూలించడం.

3.4 యుద్ధం తర్వాత ఐరోపాలో సంక్షేమ ప్రభుత్వాలు

సంక్షేమ ప్రభుత్వం (Welfare State) అను పదం ప్రభుత్వమే ప్రజల సాంఘిక మరియు ఆర్థిక సంక్షేమాలకు బాధ్యత వహించాలి అను భావనను సూచించును. ఈ విధంగా ప్రజలకు రక్షణను కల్పించుట మరియు శాంతి భద్రతలను (law and order) నిర్వహించడమే కాక ప్రభుత్వం యొక్క బాధ్యతలను విస్తరింపచేయును. ప్రస్తుతము

సాధారణంగా బెవరిడ్జ్ నివేధిక (Beveridge Report) గా పిలవబడే ఒక నివేదికను 1942న బ్రిటన్ ప్రచురించినది. ఈ నివేదికలో సాధారణ సంక్షేమానికి ప్రధాన ఆటంకముగా ఉన్న దారిద్ర్యం (Poverty), వ్యాధులు మొదలగు వాటిని అధిగమించుటకు ప్రజలకు అధిక ఆదాయాన్ని కల్పించుట, ఆరోగ్య సంరక్షణ, విద్య, గృహ సౌకర్యం మరియు ఉద్యోగ అవకాశం మొదలగు వాటిని కల్పించు అనేక పథకాలు చోటు చేసుకొన్నాయి.

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత బ్రిటన్‌లో లేబర్ పార్టీ పరిపాలనను చేపట్టెను. "ఊయల నుండి సమాధి వరకు" (from the cradle to the grave) వంటి ప్రజా సంక్షేమ పథకాలను చేపట్టుబోతున్నామని ఆ ప్రభుత్వం వాగ్దానం చేసెను. ప్రజలకు విస్తారమైన స్థాయిలో జాతీయ ఆరోగ్య సేవ (National Health Service) ద్వారా ఉచిత వైద్య సౌకర్యం, వృద్ధాప్య పెన్షన్ (Old Age Pensions), నిరుద్యోగులకు నగదు సౌకర్యాలు (Unemployment Benefits) వంటి సేవలు, శిశు ఆరోగ్య సేవలు (childcare services) మరియు కుటుంబ సంక్షేమ సేవలు (family welfare services) మొదలగు సేవలను కల్పించుటకు అనేక చట్టాలను చేసారు. పైవన్నింటితో పాటు పిల్లలందరికి ఉచిత విద్యను అందించిరి.

ఈ పథకాల యొక్క లబ్ధి నగదు బదిలీ ద్వారా వృద్ధాప్య పెన్షన్, నిరుద్యోగ భృతి లేదా ఉచిత సేవల ద్వారా ప్రజలకు చేరెను. ఇదియే కాకా ఈ దేశాలో ఆర్థిక అసమానతలను తగ్గించుటకు ప్రగతిశీల పన్ను విధింపు ద్వారా (progressive taxation) అధిక ఆదాయం గల వర్గాలకు అధిక పన్ను విధించబడెను.

10th_History_Unit_3.indd 38 27-01-2023 11:31:20

సారాంశము

- రెండవ ప్రపంచ యుద్ధము 1939 నుండి 1945 వరకు జరిగినది. ఐరోపా, ఆఫ్రికా మరియు ఆసియా పసిఫిక్‌లలో దాదాపు ప్రపంచంలోని అన్ని ప్రాంతాలలో ఈ యుద్ధం జరిగినది. ప్రారంభంలో బ్రిటన్, ప్రాన్స్ తరువాత రష్యా (USSR) మరియు అమెరికా సంయుక్త రాష్ట్రాలు వంటి మిత్ర దేశాల కూటమి ఆక్ష దేశాలైన జర్మని, ఇటలీ మరియు జపాన్‌లకు వ్యతిరేకంగా యుద్ధం చేసెను.
- ప్రారంభంలో ఐరోపాలో జర్మనీ మరియు తూర్పు ప్రాంతాలలో జపాన్ అనేక విజయాలు సాధించెను. అయినప్పటికీ అమెరికా తన అధికమైన వనరులతో మిత్ర దేశాల కూటమిలో చేరిన తరువాత జర్మనీ మరియు జపాన్ దేశాలు అనేక సుదీర్ఘ యుద్ధాల తరువాత ఓటమి చెందెను.
- యుద్ధం తరువాత ప్రపంచం అమెరికా సంయుక్త రాష్ట్రాలు మరియు సోవియట్ రష్యా (USSR) అను రెండు అతి శక్తివంతమైన సామ్రాజ్యాల (Super powers) ఆవిర్భావాన్ని చూసినది. ఈ రెండు దేశాలు ఆయుధాలను పెంపొందించుకొనెను. ప్రత్యేకంగా అణు ఆయుధాల పోటీలో పాల్గొనెను.

A-Z పదకోశము

devastation/ havoc	వినాశనం
belligerent	యుద్ధ తపన
resurgent	పుంజుకున్న
reparations	నష్ట పరిహారం
armaments	యుద్ధ ఆయుధాలు
conscripted	నిర్భంధంగా సైన్యంలోకి దింపడం
slaughter	విచక్షణా రహితంగా భారీ ఎత్తున చంపుట
proliferation	తీవ్ర పెరుగుదల
ghettos	మురికి వాడలు
veto	వ్యతిరేక ఓటు
ambit	హద్దు
scourge	శాశ్వత దుఃఖము
stringent	కఠినమైన

మూల్యాంకనం

PVECW

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. జపాన్ లొంగిపోవునట్లుగా ఎప్పుడు అధికారికంగా సంతకం చేసెను?
   అ) సెప్టెంబర్ 2, 1945 ఆ) అక్టోబర్ 2, 1945
   ఇ) ఆగస్ట్ 15, 1945 ఈ) అక్టోబర్ 12, 1945
2. నానాజాతి సమితిని రూపొందించుటలో తొలి ప్రయత్నం చేసిన వారు ఎవరు?
   అ) రూజ్‌వెల్ట్ ఆ) చాంబర్లిన్
   ఇ) ఉడ్రోవిల్సన్ ఈ) బాల్డ్‌విన్
3. జపాన్ నౌకాదళం అమెరికా నౌకాదళంచే ఎక్కడ ఓడించబడెను?
   అ) గ్వాడల్ కెనాల్ యుద్ధం
   ఆ) మిడ్వే యుద్ధం
   ఇ) లెనిన్‌గ్రాడు యుద్ధం
   ఈ) ఎల్ అలామిన్ యుద్ధం
4. అమెరికా తన మొదటి అణు బాంబును ఎక్కడ ప్రయోగించెను?
   అ) కవాషాకీ ఆ) ఇన్నోషిమా
   ఇ) హిరోషిమా ఈ) నాగసాకి
5. హిట్లర్ ఎవరిని అధికంగా హింసించెను?
   అ) రష్యనులు ఆ) అరబ్బులు
   ఇ) తురుష్కులు ఈ) యూదులు
6. మ్యూనిచ్ ఒడంబడికలో జర్మనీతోబాటు సంతకం చేసిన బ్రిటన్ ప్రధాన మంత్రి ఎవరు?
   అ) చాంబర్లిన్ ఆ) విన్‌స్టన్ చర్చిల్
   ఇ) లాయిడ్ జార్జ్ ఈ) స్టాన్లీ బాల్డ్‌విన్
7. ఎప్పుడు ఐక్యరాజ్య సమితి యొక్క శాసనం సంతకమయ్యెను?
   అ) జూన్ 26, 1942 ఆ) జూన్ 26, 1945
   ఇ) జనవరి 1, 1942 ఈ) జనవరి 1, 1945

II ఖాళీలను పూరింపుము.

1. సైనికరహిత ప్రాంతమైన _____ పై హిట్లర్ దాడి చేసెను.
2. ఇటలీ, జర్మనీ మరియు జపాన్‌లకు మధ్య గల ఒప్పందాన్ని _____ అని పిలిచిరి.

10th_History_Unit_3.indd 39 27-01-2023 11:31:20

3. 1940లో రాజీనామా చేసిన బ్రిటన్ ప్రధాన మంత్రి _____.

4. _____ అనునది దూరంగా ఉన్న శత్రువుల యుద్ధ విమానాలను కనుగొనుటకు ఉపయోగపడు ఒక పరికరం.

III. సరియైన కథనాన్ని ఎన్నుకొనుము.

1. **కథనం:** అధ్యక్షుడు రూజ్‌వెల్ట్ అమెరికా తన ఒంటరి తత్వ విధానాన్ని మార్చుకోవాలని గ్రహించెను.
   కారణం: అతడు 1941 లో ఋణ గుత్తాధిపత్య కార్యక్రమాన్ని ప్రారంభించెను.
   అ) కథనం మరియు కారణం రెండూ సరైనవి.
   ఆ) కథనం సరైనది కాని కారణం సరికాదు.
   ఇ) కథనం మరియు కారణం రెండూ సరికాదు.
   ఈ) కారణం సరైనది కాని దీనికి కథనంతో సంబంధం లేదు.

IV. జతపరుచుము

1. బ్లిట్జ్‌క్రిగ్	-	స్టాలిన్‌గ్రాడ్
2. రాయల్ నౌకాదళం	-	సాలమాన్ ద్వీపం
3. ఓల్గా	-	బ్రిటన్
4. గ్వాడల్‌కెనాల్	-	మెరుపుదాడి

V. క్రింది ప్రశ్నలకు సంక్షిప్తంగా సమాధానాలు వ్రాయండి.

1. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ముఖ్యమైన ముగ్గురు నియంతలెవరు?
2. హిట్లర్ జర్మనీ ప్రజల యొక్క మద్దతును ఏ విధంగా పొందెను?
3. పెరల్ హార్బర్ ఘటనను వివరించుము.
4. బెవరిడ్జ్ నివేదిక గురించి మీకేమి తెలియును?
5. బ్రెటన్ ఉడ్స్ కవలల పేర్లను తెలుపుము.
6. అంతర్జాతీయ ద్రవ్యనిధి (IMF) యొక్క లక్ష్యాలు ఏవి?

VI. వివరంగా సమాధానాలు వ్రాయుము.

1. రెండవ ప్రపంచ యుద్ధం యొక్క ఫలితాలను విశ్లేషించుము.
2. ఐక్యరాజ్య సమితి యొక్క నిర్మాణము మరియు కార్యక్రమాలను అంచనా వేయుము.

VII. విద్యార్థుల కృత్యములు

1. ప్రపంచ పటములో అక్ష దేశాలు, మిత్ర దేశాలు మరియు రెండవ ప్రపంచ యుద్ధం యొక్క ముఖ్యమైన యుద్ధ ప్రాంతాలను గుర్తించుట.

VIII. క్రింది వాటిని ప్రపంచ పటములో గుర్తించుము.

1. అక్ష దేశాలు
2. మిత్ర రాజ్యాలు
3. హిరోషిమా, నాగసాకి, హవాయ్ ద్వీపం, మాస్కో, శాన్‌ఫ్రాన్సిస్కో

పరిశీలనా గ్రంథాలు

1. R.D. Cornwell, *World History in the Twentieth Century,* London: Longman, 1972.
2. C.V. Narasimhan, *The United Nations - An Inside View*, New Delhi: Vikas, 1988.
3. *Encyclopaedia Britannica*, vol. 23 (1962 edition).
4. Chris Harman, *A People's History of the World* (Delhi: Orient Longman, 2007)



అంతర్జాల కృత్యము రెండవ ప్రపంచ యుద్ధం

సోపానాలు

- క్రింద ఇవ్వబడిన URL లేక QR కోడ్‌ను ఉపయోగించి బ్రౌసర్‌ను ఓపెన్ చేయుము.
- తెరపై కనిపించే '**map**' లో Enter బటన్‌ను నొక్కుము.
- క్రింద గల కాలమానం నుండి ఏదైనా ఒక సంవత్సరాన్ని ఎన్నుకొనుము (ఉదాహరణకు **1939**) తరువాత రెండవ ప్రపంచ యుద్ధంలో జరిగిన ఘటనల గురించి వివరంగా తెలుసుకొనుటకు తెరపై కనిపించు Map పై ఏదైనా ఒక ప్రాంతాన్ని ఎన్నుకొనుము.

2ZRTX

Website URL:

https://www.abmc.gov/sites/default/files/interactive/interactive_files/WW2/index.html

10th_History_Unit_3.indd 40 27-01-2023 11:31:21

అధ్యాయం - 4

రెండవ ప్రపంచయుద్ధం తర్వాత ప్రపంచము



అభ్యసన లక్ష్యాలు

మనం తెలుసుకోవలసినది

- చైనాలో కమ్యూనిస్టుల తిరుగుబాటు
- ప్రచ్ఛన్న యుద్ధం మరియు అలీన ఉద్యమం
- కొరియా యుద్ధం మరియు క్యూబాలో క్షిపణి సంక్షోభం.
- వియత్నాం యుద్ధం మరియు అరబ్బు – ఇజ్రాయిల్ యుద్ధాలు.
- ఐరోపా యూనియన్ మరియు ఐరోపా ప్రజల ఆర్థిక సంఘము.
- బెర్లిన్ కుడ్య పతనం మరియు ప్రచ్ఛన్న యుద్ధ శకం ముగింపు.

పరిచయం

రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత ఒక నూతన శకం ప్రారంభమైనది. ఇది యూరోపియనుల వలస సామ్రాజ్యాల క్షీణతకు మరియు ఆసియా, ఆఫ్రికాలో వలస రాజ్యాల స్వాతంత్ర్యానికి నాంది పలికింది. ప్రపంచ యుద్ధం ప్రభావాలు రష్యా కమ్యూనిస్ట్ విప్లవానికి దారి తీసినది. అయితే రెండవ ప్రపంచ యుద్ధం చైనాలో కమ్యూనిస్టు విప్లవంలో పెద్దపాత్ర పోషించినది. అమెరికా సంయుక్త రాష్ట్రాలు (USA) మరియు సోవియట్ యూనియన్ (USSR)లు గొప్ప శక్తులుగా ఆవిర్భవించడంతో ప్రపంచాన్ని విరుద్ధమైన రెండు భాగాలుగా విభజించినది. దీని తర్వాత ఏర్పడిన ప్రచ్ఛన్న యుద్ధం ఫలితంగా కొరియా, క్యూబా, వియత్నాం మరియు పశ్చిమ ఆసియాలో తీవ్రమైన ఘర్షణలు తలెత్తాయి.

ఐరోపా పునర్నిర్మాణం కోసం మార్షల్ ప్రణాళిక ద్వారా అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఐరోపాలో గొప్ప రాజ్యాల నమ్మకాన్ని గెలుచుకొన్నది. సోవియట్ రష్యా, ఆసియా–ఆఫ్రికా దేశాల విముక్తి పోరాటాలతో సంఘీభావం ప్రదర్శించడం ద్వారా మంచి ప్రఖ్యాతిని సంపాదించింది.

రెండు అధికార కూటమిల మధ్య సంఘర్షణలు కొనసాగడంతో అలీన ఉద్యమం పరిమిత పాత్రను పోషించినది. అమెరికా (US) నియంత్రణ నుండి బయటపడే ప్రయత్నంలో యూరోపియన్ దేశాలు ఐరోపా కౌన్సిల్‌ను ప్రారంభించాయి. ఇది యూరోపియన్ సామాన్య మార్కెట్టుగా అభివృద్ధి చెంది చివరకు ప్రస్తుత ఐరోపా యూనియన్‌గా మారింది. బెర్లిన్ కుడ్య పతనంతో ప్రచ్ఛన్నయుద్ధం ముగిసినది.

4.1 చైనా విప్లవము

(అ) యుద్ధ పూర్వకాలంలో చైనా

సుదీర్ఘ చరిత్ర కలిగిన చైనా నాగరికత ఐరోపా కంటే మరింత ముందంజలోనున్నది. అయితే 19వ శతాబ్దం చివరి నాటికి దాని పురోగతి ఆగిపోయింది. చైనాను మంచు రాజవంశం సుమారు 1650 నాటి నుండి పాలించిరి. పరిపాలనా అధికార పరిజ్ఞానమున్న అధికారులుగా గుర్తించబడిన మాండరినుల భూస్వాముల ఆధీనంలో ఉండినది. సాధారణ రైతులపై అధిక పన్నులు విధించినందున, మితిమీరిన కౌలు వసూలు చేయడం వలన తక్కువ భూములు కలిగివున్నందున, అధిక సంఖ్యలో రైతులు పేదరికాన్ని అనుభవించుచుండిరి. రైల్వేలు మరియు ఇంజనీరింగ్ పనుల నిర్మాణం చేపట్టినప్పటికీ చాలా తక్కువ పరిశ్రమలు ఉండినవి.

10th_History_Unit_4.indd 41 27-01-2023 11:44:27

రాజకీయ-ఆర్థిక అసంతృప్తి కొన్ని ప్రాంతాలలో రైతులను తిరుగుబాటుకు ప్రేరేపించినది. ఇందులో తైపింగ్ విప్లవము (1850 – 64) ఒక గొప్ప విప్లవము. 1832 మరియు 1848 సంవత్సరములలో జరిగిన రెండు నల్లమందు యుద్ధము (opium wars)లలో చైనా ఓడినందువల్ల పాశ్చాత్య దేశములు ఓడరేవులను తెరవమని చైనాను బలవంత పెట్టినవి. ఇందువలన చైనాలో పాశ్చాత్యుల సామ్రాజ్యోద్యమ ఆరంభం మరియు చైనీయుల ఆర్థిక సంక్షోభానికి మరియు పేదరికమునకు దారితీసినది.

ఐరోపావారి రాక విదేశీయుల మీద ద్వేషం పెరుగుటకు కారణమయ్యెను. దీనితోపాటు యుద్ధంలో ఏర్పడిన ఓటమి పాశ్చాత్య విద్యావేత్తల నుండి సంస్కరణలు ప్రవేశపెట్టుటకు ఒత్తిడి అధికమయ్యెను. 1898వ సంవత్సరంలో చైనా యువరాజు 'వందరోజుల సంస్కరణల' పేరుతో వరుసగా కొన్ని సంస్కరణలను ప్రవేశపెట్టెను. చైనాలోని చాందసవాదులు మరియు త్సు.సి అనే డవేగర్ మహారాణి ఈ సంస్కరణలపై బలమైన వ్యతిరేకతను తెలియజేసిరి. ఆమె చక్రవర్తిని ఖైదుచేసి సంస్కరణలలో మార్పు చేసెను. సామర్థ్యము కోల్పోయి బలహీనపడిన మంచు ప్రభుత్వము మొదటి ప్రపంచ యుద్ధమునకు రెండు సంవత్సరముల ముందు వరకు పాలించినది.

(ఆ) చైనా విప్లవము (1911)

1908లో డవేగర్ మహారాణి మరణముతో మంచు వంశ పతనము ప్రారంభమయ్యెను. నూతన చక్రవర్తి వయసు రెండు సంవత్సరములే అయినందువల్ల ప్రాంతీయ గవర్నర్లు స్వతంత్రంగా వ్యవహరించిరి. 1911 అక్టోబర్ నెలలో స్థానిక సైన్యములో కలహము ఏర్పడి తిరుగుబాటు వ్యాప్తి చెందెను. ప్రాంతీయ గవర్నర్లు మంచు ప్రతినిధులను తొలగించి స్వతంత్రమును ప్రకటించుకొనిరి. అదే సమయములో కొద్దిమంది మధ్యతరగతి నాయకులు ఉండిరి. వారిలో డాక్టర్ సన్ యట్‌సేన్ ఒకరు. అమెరికా సంయుక్త రాష్ట్రాలకు చెందిన ఒక వార్తా పత్రికలో చైనా తిరుగుబాటు వార్తను విన్న డాక్టర్ సన్ యట్‌సేన్ షాంగాయ్‌ను చేరుకొనెను. వెంటనే చైనా గణతంత్రమునకు అధ్యక్షుడుగా ఎన్నుకొనబడెను.



డాక్టర్ : సన్ యాట్-సేన్
(1866 – 1925)

కాంటన్‌లోని ఒక పేద కుటుంబంలో జన్మించిన డాక్టర్ సన్ యాట్‌సేన్, ఆధునిక చైనా పితామహుడు. ఒక క్రైస్తవ పాఠశాలలో చదివి క్రైస్తవుడిగా మారెను. హాంగ్‌కాంగ్ నగరములో వైద్య శిక్షణ పొందెను. రాజకీయాలపై ఆసక్తి వలన ఇతడు 1895లో మంచు వంశమునకు వ్యతిరేకంగా జరిగిన తిరుగుబాటులో పాల్గొనెను. 1905లో టోక్యో నగరంలో ఒక రాజకీయ పార్టీని ప్రారంభించెను. ఇది 1912లో 'కామిన్‌టాంగ్' (Kuomintang) అని పిలవబడే జాతీయ ప్రజాపార్టీగా రూపం దాల్చినది. డాక్టర్ సన్ యాట్‌సేన్ యొక్క మూడు ముఖ్య సిద్ధాంతములైన జాతీయ వాదము, ప్రజాస్వామ్యము, ప్రజల జీవన విధానం మొదలైనవి సాంఘిక వాదపు ఉన్నతమైన భావనలుగా భావించబడినవి.

(ఇ) యువాన్-షి-కాయ్ మరియు అతని తర్వాత



యువాన్-షి- కై

యువాన్ – షి – కాయ్ నేతృత్వములో చైనా ఐక్యత నాలుగు సంవత్సరముల పాటు కొనసాగెను. 1916లో ఇతని మరణానంతరం తరువాతి 12 సంవత్సరములకు ఒక గణతంత్ర అధ్యక్షుడు నియమించబడినను ఆ ప్రభుత్వము పేరుకు మాత్రమే మధ్యవర్తిత్వంగా వ్యవహరించినది.

(ఈ) చైనా కమ్యూనిస్టు పార్టీ



చౌ-ఎన్-లై

తిరుగుబాటు మరియు దానికి సంబంధించిన చైనా ప్రాచీన సమాజము క్షీణించినందువలన కన్ఫ్యూషియస్ సిద్ధాంతము నిర్లక్ష్యం చేయబడినది. 1917 రష్యా విప్లవం తరువాత మార్క్స్ మరియు లెనిన్ భావనలు ప్రజల మధ్య



మావో - ట్సే - తుంగ్
(1893 – 1976)

ఆగ్నేయ చైనాలోని హునన్ ప్రాంతంలో మావో జన్మించెను. ఇతని తండ్రి ఒక ధనిక రైతు మరియు మంచు పాలకులకు మద్దతునిచ్చెను. ఇతనికి చదువు మీద ఆసక్తి ఉన్నందువలన చాంగ్‌షాలో జూనియర్ కళాశాలలో చేరెను. అదే సంవత్సరం (1911)లో చైనాలో తిరుగుబాటు ప్రారంభమయ్యెను. మావో తిరుగుబాటు సైన్యంలో చేరెను. కాని కొంతకాలం పిదప చాంగ్‌షాలోని ఉపాధ్యాయ శిక్షణ కళాశాలలో చేరెను. మరుసటి సంవత్సరం మావో హునన్ నగరంలో తన రాజకీయ కార్యకలాపములను ప్రారంభించి ఒక సంపూర్ణ కమ్యూనిస్టుగా మారెను.

10th_History_Unit_4.indd 42 27-01-2023 11:44:27

బాగా వ్యాప్తి చెందినవి. మార్క్సిజమ్‌ను గురించి అధ్యయనం చేయుటకు 1918లో పెకింగ్ విశ్వవిద్యాలయంలో ఒక సంస్థ ఏర్పడినది. ఈ సంస్థ నడిపిన సమావేశంలో పాల్గొన్న వారిలో మావో – ట్సే – తుంగ్ ఒకరు.

కొమిన్‌టాంగ్ మరియు చియాంగ్ కై షేక్

సన్ యాట్ సేన్ మరణానంతరము మావోట్సే–తంగ్ మరియు చౌ – ఎన్ – లై ఆధీనములో కమ్యూనిస్టు పార్టీ ఉన్న సమయంలో కొమిన్‌టాంగ్ యొక్క అధిపతిగా చియాంగ్–కై–షేక్ ఉండెను. కమ్యూనిస్టులను విమర్శించే స్వభావముగల చియాంగ్ పార్టీలోని ఉన్నత పదవు నుండి కమ్యూనిస్టులను తొలగించెను. కమ్యూనిస్టులు, కార్మికులు మరియు రైతుల మధ్య తమ ప్రభావమును పెంచుకుని సైన్యంలో చేర్పించిరి. కొమిన్‌టాంగ్ భూస్వాములు మరియు పెట్టుబడిదారుల ఆకాంక్షలకు ప్రతిబింబంగా వ్యవహరించెను. 1928వ సంవత్సరంలో పెకింగ్‌ను ఆక్రమించుటలో ఇతడు విజయము సాధించెను. మళ్ళీ చైనాలో కేంద్ర ప్రభుత్వం ఏర్పడెను.



చియాంగ్–కై–షేక్

రైతుల ప్రతినిధిగా మావో

నగరములపై కొమిన్‌టాంగ్ పార్టీకి బలమైన పట్టు ఉందన్న విషయమును మావో గ్రహించెను. కావున ఇతడు రైతులను ఐక్య పరచుటకు దృష్టి సారించెను. కొమిన్‌టాంగ్ పార్టీ మరియు కమ్యూనిస్టు పార్టీ మధ్య సంబంధము విడిపోయిన తర్వాత మావో నాయకత్వంలో కొన్ని వందలమంది కమ్యూనిస్టులు (రైతులు) అడవులతో కూడిన పర్వతములలో ఏడు సంవత్సరముల వరకు తలదాచుకొనిరి. మావో యొక్క సైన్యము క్రమక్రమంగా పెరుగుతున్నందువలన కొమిన్‌టాంగ్ సైన్యానికి పర్వతముల లోనికి చొచ్చుకొని పోవుటకు వీలు కాలేదు. జపాన్ మరియు ఇతర యుద్ధ సైన్యాధిపతుల నుండి భయము పొంచి ఉన్నందువలన కమ్యూనిస్టు వ్యతిరేక కార్యకలాపాలను చియాంగ్– కై–షేక్ తగ్గించెను.

సుదీర్ఘ యాత్ర (1934)

చియాంగ్–కై–షేక్ కమ్యూనిస్టు స్థావరముల చుట్టూ కొన్ని కోటలను నిర్మించినందువలన మావో హుణన్‌ను వదిలి సురక్షిత ప్రాంతానికి వెళ్ళిపోవాలని తీర్మానించుకొనెను. ఇతడు 1933వ సంవత్సరంలో చైనా కమ్యూనిస్టు పార్టీపై పూర్తి పట్టు సాధించెను. 1934 సంవత్సరంలో 1,00,000 మంది కమ్యూనిస్టు సైన్యం సుదీర్ఘ యాత్ర (Long March)లో పాల్గొనిరి. ఈ యాత్ర ఒక మైలు రాయిగా నిలిచినది. యాత్రలో పాల్గొన్న లక్ష మందిలో 20 వేల మంది మాత్రమే 1935 చివరి నాటికి సుమారు 6 వేల మైళ్ళు దాటి ఉత్తర షేణి ప్రాంతమును చేరి, ఇతర కమ్యూనిస్టు సైన్యంతో చేరిరి. 1937 సంవత్సరం నాటికి మావో 10 మిలియన్ ప్రజలకు నాయకుడుగా ఎదిగెను.



మావో సుదీర్ఘ యాత్ర

జపాన్ ఆక్రమణ

కొరియా మీద జపానుకు గల వ్యామోహము వెనకబడిన మరియు బలహీనమైన చైనాను ఆక్రమించుటకు ప్రేరేపించినది. ఉత్తర చైనా ప్రాంతములను ఆక్రమించుటను ప్రారంభించిన జపాన్ మంచూరియాను, మిలటరీ స్థావరముగా అభివృద్ధి చేసెను. జపాన్‌కు వ్యతిరేకంగా పోరాడుటకు చియాంగ్– కై–షేక్ సహకారము పొంది కొమిన్‌టాంగ్‌తో కలసి పనిచేయాలని మావో భావించెను. దీనివలన కమ్యూనిస్టుల మీద దాడులు క్రమ క్రమంగా తగ్గిపోయెను.

కమ్యూనిస్టు విజయము

1945లో జపాన్ లొంగిపోయిన తర్వాత కొమిన్‌టాంగ్ పార్టీ మరియు కమ్యూనిస్టులు పోటీపడి జపాన్‌ను ఆక్రమించుకొనిరి. దీనిలో కొమిన్‌టాంగ్ ఎక్కువ విజయము సాధించెను. నగరములు మరియు రైల్వేలు తమ అధీనంలోకి వచ్చినవి. అమెరికా సంయుక్త రాష్ట్రాల సైన్యం సహాయము చేసినందువలన చియాంగ్–కై–షేక్ దళములు పెకింగ్ చుట్టుప్రక్క ప్రాంతములను పూర్తిగా తమ అధీనములోనికి తీసుకొని వచ్చెను.

కొమిన్‌టాంగ్ ప్రభుత్వము అమెరికా సంయుక్త రాష్ట్రములు (USA) సహకారంతో పరిపాలన, ఓడరేవులు మరియు సమాచార వ్యవస్థను పూర్తిగా తన నియంత్రణలోనికి తీసుకుని వచ్చెను. కాని సైనికులుగా మారిన రైతులు భ్రమలను కోల్పోయి అసంతృప్తికి గురైరి.

10th_History_Unit_4.indd 43 27-01-2023 11:44:27

మావో మధ్యతరగతి ప్రజల సహకారము పొందుటలో ఆసక్తి చూపించెను. కమ్యూనిస్టులు కోరునది ప్రజా పరిపాలన కాని నిరంకుశ పాలన కాదు. దోపిడీ విధానము అంతము కావాలి అని ఇతడు ప్రకటించెను.

జాతీయ ప్రజా కాంగ్రెస్

1949 సెప్టెంబర్‌లో దక్షిణ చైనా ఘర్షణలు అంతమగుటకు మునుపే పెకింగ్ నగరంలో 'ప్రజా రాజకీయ సంప్రదింపుల సమావేశం' ఏర్పాటయ్యెను. కమ్యూనిస్టు పార్టీ నుండి 650 మంది ప్రతినిధులు మరియు వామపక్ష సంస్థల నుండి కొంత మంది ప్రతినిధులు కలిగిన ఈ సమావేశము కేంద్ర పరిపాలనా మండలిని మరియు దానికి చైర్మెన్‌గా మావోను ఎన్నుకొనెను.

మావో-ట్సే-తుంగ్ నాయకత్వమున ఏర్పడిన ప్రజా గణతంత్ర చైనా ప్రపంచ దృష్టిని ఆకర్షించింది. అప్పుడు ప్రపంచంలో రెండు గొప్ప కమ్యూనిస్టు శక్తులు ఉండెను. అవి: సోవియట్ యూనియన్ మరియు చైనా ప్రజా గణతంత్రము.

ఐక్యరాజ్యసమితి (UNO) సభ్యత్వ నిరాకరణ

రెండు దశాబ్దాల వరకు అమెరికా సంయుక్త రాష్ట్రములు చైనా యొక్క గణతంత్రమును గుర్తించుటకు నిరాకరించెను.

4.2 ప్రచ్ఛన్న యుద్ధం: అమెరికా మరియు సోవియట్ రష్యా మధ్య శత్రుత్వము

1. కమ్యూనిజమ్‌ను నియంత్రించడంలో ట్రుమేన్ సిద్ధాంతము


ట్రుమేన్

తూర్పు ఐరోపాలో సోవియట్ సైన్యం చేత నాజీల నుండి వేరుపడిన దేశములలో 1948లో సోవియట్‌లు సోషలిస్ట్ ప్రభుత్వమును ఏర్పాటు చేసిరి. అమెరికా అధ్యక్షుడైన ట్రుమేన్ కమ్యూనిజమ్‌ను నియంత్రించు సిద్ధాంతమును చేపట్టెను. సోవియట్‌లు తూర్పు ఐరోపాపై తమ నియంత్రణను కొనసాగించుటకు తీర్మానించుకొనుటయే కాక ప్రపంచవ్యాప్తంగా కమ్యూనిజాన్ని వ్యాప్తి చేయుటలో ఆసక్తి చూపిరి.

ప్రచ్ఛన్న యుద్ధము

రెండవ ప్రపంచ యుద్ధము తరువాత అమెరికా మరియు రష్యా వాటి అనుబంధ దేశాల మధ్య ఏర్పడిన శత్రుత్వం వలన ఏర్పడిన అలజడిని ప్రచ్ఛన్న యుద్ధము (Cold War) అందురు. వీరు ఆయుధములతో పోరాటం చేయలేదు. దానికి బదులుగా రాజకీయ, ఆర్థిక భావజాలము పై యుద్ధం ప్రకటించిరి.

2. మార్షల్ ప్రణాళిక

అమెరికా, పశ్చిమ ఐరోపాలోని దేశములను తన ఆధీనములోనికి తెచ్చుకొనుటకు మార్షల్ ప్రణాళికను రూపొందించినది. రెండో ప్రపంచ యుద్ధం నుండి ఏర్పడిన వినాశనం నుండి ఐరోపా దేశములు కోలుకొనుటకు అమెరికా డాలర్లతో సహాయం చేసెను.


మార్షల్

రెండవ ప్రపంచ యుద్ధము తరువాత ఏర్పడిన పేదరికం, నిరుద్యోగం మరియు వలసలు వంటి కారణముల వలననే పశ్చిమ ఐరోపాలో కమ్యూనిస్టు పార్టీలు ఏర్పడినవని అమెరికా తలచినది. అమెరికా దేశ సెక్రటరీ అయిన జార్జ్ C మార్షల్ ఐరోపా తన స్వయం అభివృద్ధి ప్రయత్నానికి అమెరికా ఆర్థిక సహాయాన్ని అందించునని. ఈ ప్రణాళికలో 16 దేశములు భాగస్వాములయ్యెను. అమెరికా యొక్క "ఆర్థిక సహకార నిర్వహణ (ECA)" ద్వారా పరిపాలన మరియు సాంకేతిక సహాయము ఇవ్వబడెను. ఐరోపా దేశాలు సుమారు 13 మిలియన్ల డాలర్ల సహాయమును, ఆహారపదార్థములు, ఇంధనములు మరియు యంత్రములను పొందెను. ఐరోపాలో పారిశ్రామిక పెట్టుబడి కూడా పెట్టిరి. మార్షల్ ప్రణాళిక సహాయం 1958లో ముగిసినది.

4.3 సైనిక కూటముల ఏర్పాటు

(అ) నాటో (NATO)

ఐరోపాలో సోవియట్ ఆక్రమణలు నియంత్రించుటకు అమెరికా సంయుక్త రాష్ట్రములు మరియు ఐరోపా మిత్ర దేశములు ఉత్తర అట్లాంటిక్ ఒప్పంద సంస్థ (NATO)ను ఏర్పాటు చేసిరి. ఇది ఉత్తర అమెరికా మరియు ఐరోపా దేశాల మధ్య ఏర్పడిన అంతరరాష్ట్ర సైనిక కూటమి అగును. దీని

10th_History_Unit_4.indd 44 27-01-2023 11:44:28

యొక్క ముఖ్య సభ్యదేశములు కెనడా, బెల్జియం, డెన్మార్క్, ఫ్రాన్స్, ఐస్లాండ్, ఇటలీ, లక్సెంబర్గ్, నెదర్లాండ్స్, నార్వే, పోర్చుగల్ మరియు UK తరువాత 1952లో గ్రీస్ మరియు టర్కీ ఈ సంస్థలో చేరినవి. 1955లో జర్మనీ NATOలో చేరెను. నాటో యొక్క ముఖ్య ఉద్దేశ్యము ఉత్తర అట్లాంటిక్ ప్రాంతంలో శాంతి భద్రతలను కాపాడుట.

(ఆ) SEATO లేక మనీలా ఒప్పందము (1954)

ఆగ్నేయ ఆసియా దేశముల భద్రత కొరకు ఆగ్నేయ ఆసియా ఒప్పంద సంస్థ (SEATO) ఏర్పాటు చేయబడినది. మనీలా ఒప్పందము (1954) పై USA, ఫ్రాన్స్, ఇంగ్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, ఫిలిప్పైన్స్, థాయిలాండ్ మరియు పాకిస్తాన్ దేశములు సంతకము చేసినవి. సీటో సభ్య దేశములు కమ్యూనిజమును అరికట్టుటకు ఏర్పడినవి. నాటో కూటమిలో ఉన్నట్లు సీటో కూటమిలో శాశ్వత సైన్యము లేదు.

(ఇ) వార్సా ఒప్పందము

NATOకు వ్యతిరేకముగా సోవియట్ యూనియన్ తన మిత్ర దేశముల సహకారంతో ఏర్పాటు చేసినదే వార్సా ఒప్పందం. 1954 డిసెంబరులో అల్బేనియా, బల్గేరియా, హంగేరి, జెకస్లోవేకియా, తూర్పు జర్మనీ, పోలాండ్, రుమేనియా మరియు రష్యా మొదలగు ఎనిమిది దేశముల సమావేశము మాస్కో నగరంలో జరిగినది. ఈ దేశములు మే 14, 1955వ తేదీ ఒప్పందమును చేసుకొనిరి. దీనినే వార్సా ఒప్పందం అందురు. సభ్య దేశముల 'సంయుక్త సైనిక బలగాలు' ప్రధాన కేంద్రమైన మాస్కోలో ఏర్పాటు చేయబడినవి. 1991వ సంవత్సరంలో ఈ ఒప్పందం నుండి రష్యా వైదొలగుట వలన వార్సా ఒప్పందం రద్దు చేయబడినది.

(ఈ) CENTO లేక బాగ్దాద్ ఒప్పందము

1955లో టర్కీ, ఇరాక్, గ్రేట్ బ్రిటన్, పాకిస్తాన్ మరియు ఇరాన్ దేశములు కలసి సంతకం చేసిన ఒప్పందమును బాగ్దాద్ ఒప్పందము అందురు. 1958లో అమెరికా సంయుక్త రాష్ట్రాలు ఈ సంస్థలో చేరెను. తరవాత ఇది కేంద్ర ఒప్పంద సంస్థగా పిలువబడినది. శాంతి మరియు భద్రతలను కాంక్షించు ఏ అరబ్ దేశమైనను ఈ ఒప్పందములో చేరుటకు అవకాశం కల్పించబడినది. 1979లో సెంటో రద్దు చేయబడినది.

4.4 కొరియా యుద్ధము

కొరియా యుద్ధము ప్రచ్ఛన్న యుద్ధమును ఇంకను వేడెక్కించెను. 1945లో కొరియా ఉత్తర కొరియా మరియు దక్షిణ కొరియాగా విభజింపబడినది. ఈ రెండు దేశములు మళ్లీ ఏకీకరణ జరిగినపుడు ఆదేశముపై తమ ఆధిపత్యమును చలాయించుటకు పోటీ పడినవి. ఉత్తరకొరియా అధ్యక్షుడైన రెండవ కిమ్ (కొరియా యొక్క ప్రజా గణతంత్రము) తన దక్షిణ ప్రాంత విరోధి అయిన సింగ్‌మెన్‌రో (కొరియా గణతంత్రము) కు అవకాశము రాక మునుపే కార్యాచరణను చేపట్టుటకు తీర్మానించుకొనెను. ఇతడు 1950 జూన్‌లో స్టాలిన్ సహాయముతో దాడిని ప్రారంభించెను. కిమ్ మరియు స్టాలిన్ ఇద్దరూ అమెరికా జోక్యమును ఊహించలేదు. ఈ యుద్ధము మూడు సంవత్సరముల వరకు కొనసాగినది. అపార ప్రాణ నష్టము సంభవించినది. కొరియా ప్రజలకు ఏమీ దక్కలేదు.

మూడవ ప్రపంచ దేశములు

అమెరికా నాయకత్వములో గల పెట్టుబడిదారీ దేశములను మొదటి ప్రపంచ దేశములు అనియు, సోవియట్ నాయకత్వములో గల సామ్యవాద దేశములను రెండవ ప్రపంచ దేశములు అనియు, ఈ రెండు కూటమిలకు చెందని ఇతర దేశములను మూడవ ప్రపంచ దేశములు అని పిలుతురు.

4.5 అలీన ఉద్యమము

రెండవ ప్రపంచ యుద్ధము తరువాత అలీన ఉద్యమము (NAM) ఉద్భవించినది. బాండుంగ్ (ఇండోనేషియాలో ఒక నగరము) సమావేశము (1955) లో ఆసియా మరియు ఆఫ్రికాలోని నూతన గణతంత్ర దేశములు అన్నియు కలిసి రెండు గొప్ప కూటమిలలో ఏ కూటమిలోను చేరక తటస్థముగా ఉండవలెనని తీర్మానించుకొనెను. వలసవాదము మరియు సామ్రాజ్యవాదమునకు వ్యతిరేకముగా పోరాడవలెనని ఈ దేశములు తీర్మానించుకొనెను.

NAM యొక్క మొదటి సమావేశము 1961లో బెల్‌గ్రేడ్ నందు టిటో (యుగోస్లేవియా), నాజర్ (ఈజిప్టు), నెహ్రూ (ఇండియా), నుక్రుమా (ఘానా) మరియు సుకర్నో (ఇండోనేషియా) నాయకత్వములో జరిగినది. బెల్‌గ్రేడ్ (సెర్బియా నగరము) సమావేశంలో జారీ చేయబడిన ప్రకటనలలో క్రింది ప్రధాన సిద్ధాంతములు పొందుపరచబడినవి. శాంతియుత సహజీవనం, శాంతిభద్రతల కొరకు పాటుపడుట, ఏ బలమైన కూటమితోనో సైనిక సహకారము పెట్టుకోరాదు, తమ

10th_History_Unit_4.indd 45 27-01-2023 11:44:28

ప్రాంతములలో సైనిక స్థావరాలను ఏర్పాటు చేయుటకు అనుమతి ఇవ్వరాదు. సోవియట్ యూనియన్ విచ్ఛిన్నమైన తరువాత అలీన ఉద్యమము తన ప్రాబల్యము కోల్పోయినది.



4.6 క్యూబా విప్లవము



ఫిడెల్ క్యాస్ట్రో

అమెరికా సంయుక్త రాష్ట్రములు మధ్య అమెరికాలో (హోండురస్, ఎల్ సాల్వేడర్, నికరగువా, పనామా మరియు గ్వాటీమాల) కరీబియన్ ప్రాంతములో (క్యూబా, డొమినియన్ రిపబ్లిక్ మరియు హైతి) తూర్పు ఆసియాలో (ఫిలిప్పైన్స్, దక్షిణకొరియా, దక్షిణ వియత్నాం మరియు థాయిలాండ్.), తన ఉపగ్రహ రాజ్యములను కలిగియుండెను. ఈ ప్రాంతములు మిలటరీ అధికారుల చేతను, భూస్వాముల చేతను మరియు స్థానిక పెట్టుబడిదారుల చేతను పాలించబడెను.

క్యాస్ట్రో అధికారమునకు వచ్చిన తర్వాత అమెరికాకు చెందిన ఆయిల్ రిఫైనరీలు రష్యా నుండి దిగుమతి చేసుకొన్న పెట్రోలియమును క్యూబాలో శుద్ధీకరణ చేయుటకు నిరాకరించెను. అప్పుడు క్యాస్ట్రో ఆయిల్ రిఫైనరీలను జాతీయము చేసెను. దానికి ప్రతీకారంగా అమెరికా క్యూబా నుండి చక్కెర దిగుమతిని నిలిపివేసెను. క్యూబా అమెరికాకు చెందిన చక్కెర కర్మాగారములను జాతీయము చేసెను. విద్యుచ్ఛక్తి, టెలిఫోన్ రంగములలో అమెరికా ఏకాధిపత్యమును అంతము చేసెను. దీని వలన అమెరికా ఆర్థిక వ్యవస్థ కుంటుపడినది.

క్యూబా క్షిపణి సంక్షోభం

1961 ఏప్రిల్‌లో క్యూబా నుండి వెలివేయబడిన ప్రజలతో కూడిన ఒక సైన్యం పిగ్స్ అఖాతములోని ఒక దీవిలో దిగినపుడు క్యాస్ట్రో యొక్క పాలనను అంతమొందించు ఉద్దేశ్యముతో అమెరికా క్యూబా యొక్క వైమానిక స్థావరములపై దాడి చేసెను. అమెరికా యుద్ధనౌకలు క్యూబాను చుట్టుముట్టినవి. క్యూబాలో సోవియట్ రష్యా అణు క్షిపణిను రహస్యంగా ఏర్పాటు చేసిన విషయం కెనడీ ప్రభుత్వమునకు ఇంటిలిజెన్స్ ద్వారా తెలిసినది. చివరికి సోవియట్ అధ్యక్షుడు కృశ్చేవ్ తన క్షిపణిని వెనుకకు తీసుకొనుటకు సమ్మతించినందువలన ఈ సమస్య ముగింపునకు వచ్చినది.

ఇదే సమయంలో ఇరు పక్షములు ఒక ఒప్పందమునకు వచ్చిరి. అమెరికా భవిష్యత్తులో క్యూబాపై ఎటువంటి దాడి చేయరాదనే షరత్తుతో సోవియట్ యూనియన్ క్యూబా నుండి తన క్షిపణులను వెనక్కి తీసుకొనెను.

4.7 అరబ్బు - ఇజ్రాయిల్ యుద్ధము

వర్సైల్స్ ఒప్పందము (1919) ద్వారా టర్కీ అరబ్బు సామ్రాజ్యములో ప్రజాస్వామ్య ఏర్పాటుకు నిర్బంధము చేయబడినది. సిరియా మరియు లెబనాన్ ఏకీకరణకు ఫ్రాన్స్ కృషి చేసెను. ఇరాక్, పాలస్తీనా మరియు జోర్డాన్ ఏకీకరణకు బ్రిటన్ కృషిచేసినది. మొదటి ప్రపంచ యుద్ధము తర్వాత స్వాతంత్రము లభించునని ఆశతో ఉన్న అరబ్బులను ఈ వేర్పాటు వాదము దిగ్భ్రాంతికి గురిచేసింది. యూరప్ నుండి వచ్చి స్థిరపడిన యూదులకు పాలస్తీనా భూ భాగములను ఒసగదుమనీ జియోనిస్ట్ (Zionist) నాయకులకు బ్రిటన్ హామీ ఇచ్చెను. జియోనిస్టు నాయకులపై అరబ్బులకు ద్వేష భావముండెను.జియోనిస్ట్ నాయకుల నుండి భూములను కొని స్థానిక రైతు కుటుంబములకు సాగు చేయుటకు ఇచ్చిరి.

1945 అక్టోబర్ నెల చివరిలో యూదుల రహస్య సంస్థలైన "ఇర్గన్ జ్వాయ్ ల్యూమి" (జియోనిస్ట్ పారా మిలటరీ సంస్థ) మరియు 'స్టెర్న్ గ్యాంగ్' (జియోనిస్టు తీవ్రవాద సంస్థ) పెద్ద మొత్తంలో తీవ్రవాద దాడులను ప్రారంభించెను. రైల్వేలు, బ్రిడ్జిలు, విమాన స్థావరములు మరియు ప్రభుత్వ కార్యాలయములు బాంబు దాడి వలన ధ్వంసమైనవి. బ్రిటన్

జియోనిస్టు ఉద్యమము

యూదులకు ప్రాచీన నివాస స్థలమైన పాలస్తీనాలో 1900 సంవత్సరంలో కొన్ని వేల మంది యూదులు మాత్రమే నివసించుచుండిరి. వీరిలో 15 మిలియన్ల మంది ఐరోపా మరియు ఉత్తర అమెరికాలో స్థిరపడిరి. (దీనినే డయాస్పోరా సమూహము అని పిలిచిరి). మిగతా చాలా మంది యూదులు అమెరికా మరియు బ్రిటన్‌కు వలస వెళ్ళిరి. వియన్నాలో జర్నలిస్ట్ అయిన 'థియోడర్ హెర్‌జెల్' యూదుల దేశము (ది జెవిష్ స్టేట్) పేరుతో 1896వ సంవత్సరంలో ఒక కర పత్రికను విడుదల చేసెను. మరుసటి సంవత్సరం (1897) ప్రపంచ జియోనిస్ట్ సంస్థ ఆవిర్భవించెను.

10th_History_Unit_4.indd 46 27-01-2023 11:44:28

ప్రభుత్వం ఈ సమస్యను ఐక్యరాజ్యసమితి దృష్టికి తీసుకెళ్ళి పరిష్కారమును కోరినది.

బ్రిటిష్ కోరికను అగ్రరాజ్యాలు ఒప్పుకొన్నందువలన ఐక్యరాజ్యసమితి పాలస్తీనాను యూదు రాజ్యముగాను, అరేబియా దేశముగాను (29 నవంబర్ 1947) విభజించెను. దీనివలన పాలస్తీనాలో యూదులకు మరియు అరబ్బులకు ఘర్షణలు ఏర్పడినవి.

ఇజ్రాయిల్ వారు జెరూసలేంకు వెళ్ళే ముఖ్య రహదారిని స్వాధీనం చేసుకుని, అరబ్బు దాడులను విజయవంతంగా త్రిప్పికొట్టిరి. ఇజ్రాయిల్ మరియు అరబ్బు రాష్ట్రాల మధ్య ఏర్పడిన ఒప్పందం (1947 – ఫిబ్రవరి – జూన్) ప్రకారంగా ఇజ్రాయిల్‌కు మరియు దాని ఇరుగు పొరుగు దేశాల మధ్య తాత్కాలిక సరిహద్దు ఏర్పాటు చేయబడినది. ఇజ్రాయిల్‌లో ఆ సమయంలో జరిగిన యుద్ధములన్నింటిని స్వాతంత్ర యుద్ధములుగా పరిగణించిరి. అరబ్బు ప్రపంచములో దానిని 'నక్‌బా' (Catastrophe) అని పిలిచిరి. ఏలయనగా అనేకమంది అరబ్బులు శరణార్థులైరి. అరబ్బుల ఆకాంక్షలకు విరుద్ధంగా ఇజ్రాయిల్ ఐక్యరాజ్యసమితిలో వెంటనే చేరెను.

సూయజ్ కాలువ సంక్షోభం (1956)

1952లో ఈజిప్టులో జరిగిన ఒక తిరుగుబాటు ద్వారా నాజర్ ఆ దేశ అధ్యక్షుడయ్యెను. ఇతడు 1956వ సంవత్సరమున సూయజ్ కాలువను జాతీయము చేసెను. ఇది బ్రిటీష్ వారి ఆకాంక్షలకు విరుద్ధంగా ఉండెను. రాజతంత్రములు విఫలమైనందువలన బ్రిటన్ మరియు ఫ్రాన్సు సైనిక బలమును ఉపయోగించుటకు తీర్మానించుకొనిరి. ఈ సందర్భంలో తనకు ఒక అవకాశం లభించినదని భావించిన ఇజ్రాయిల్ తన నౌకాదళమునకు అనుకూలముగా 'అకాబా' అఖాతమును తెరచి ఉంచి దాని ద్వారా ఈజిప్టు సరిహద్దులను దాటి చేయు దాడులకు ముగింపు పలికెను. అక్టోబర్ 29వ తేదీ ఇజ్రాయిల్ ఈజిప్టుపై దాడి చేసెను. ఈ అవకాశమును ఉపయోగించుకొనవలెనన్న ఉద్దేశ్యముతో బ్రిటన్ తన సైన్యం కాలువను కాపాడు విధముగా అనుమతిని కోరెను. దీనికి ఈజిప్టు నిరాకరించినందువలన అక్టోబర్ 31వ తేదీ బ్రిటన్ మరియు ఫ్రాన్స్ దేశాలు ఈజిప్టు యొక్క విమాన స్థావరములు మరియు సూయజ్ కాలువ సమీప ప్రాంతములపై బాంబులు వేసిరి. ప్రపంచ దేశముల ఒత్తిడి వలన బ్రిటన్ మరియు ఫ్రాన్స్ నవంబరు 6వ తేదీ తమ దాడులను విరమించుకొనిరి. నెహ్రూ యొక్క ప్రాతినిధ్యంలో భారతదేశము ఈ సమస్య పరిష్కారంలో ముఖ్యపాత్ర వహించెను.



సూయజ్ కాలువ సమస్య

అరబ్–ఇజ్రాయిల్ యుద్ధము (1967)

పాలస్తీనా విమోచన సంస్థ (PLO) ప్రారంభమైనప్పటి నుండి సిరియా, లెబనాన్ మరియు జోర్డాన్ దేశములలో దాగియున్న గెరిల్లా దళములు ఇజ్రాయిల్ మీద దాడి చేసెను. దీనికి బదులుగా ఇజ్రాయిల్ ఎదురు దాడి చేసెను. జోర్డాన్ యొక్క పశ్చిమ తీరములోనున్న 'అల్–సము' అను గ్రామము పై 1966 నవంబర్‌లో ఇజ్రాయిల్ చేసిన వైమానిక దాడిలో 18 మంది మరణించిరి మరియు 54 మంది గాయపడిరి. సిరియాతో 1967 ఏప్రిల్‌లో జరిగిన వైమానిక దాడిలో 6 సిరియా మిగ్ (MiG) విమానములు కూల్చి నాశనము చేయబడినవి. సిరియాకు సహాయముచేయ నిర్ధారించుకొన్న నాజర్ 'సినాయ్' కొండలలో ఈజిప్టు దళములను తెచ్చి నిలిపి, మే 18వ తేదిన ఐక్యరాజ్యసమితి అక్కడ నిలిపియుంచిన సైనిక దళములను వైదొలగమని కోరెను. మే 22వ తేది 'అకాబ' అఖాతమును మూసి వేసి అక్కడ ఇజ్రాయిల్ ఓడలు ప్రవేశించుటకు వీలుకానట్లు చేసెను. జోర్డాన్ యొక్క రాజు 'హుస్సేన్' ఈజిప్టుతో కలసి పరస్పర రక్షణ ఒప్పందముపై సంతకం చేసెను. దీని ద్వారా జోర్డాన్ దళములు ఈజిప్ట్ యొక్క ఆజ్ఞకు లోబడి పనిచేయుటకు సమ్మతించెను. వెంటనే ఇరాక్ కూడా ఈ కూటమిలో చేరెను.

పాలస్తీనా విమోచన సంస్థ (PLO)- ఇజ్రాయిల్ అను దేశము 1948లో ఏర్పడక మునుపు పాలస్తీనాలో నివసించిన అరబ్బులకు మరియు వారి వారసుల కొరకు ఏర్పాటు చేయబడిన ఒక సువిశాల సంస్థను పాలస్తీనా విమోచన సంస్థ అందురు. రహస్యంగా నడుపబడుచున్న శత్రు దళములను సమన్వయపరచుటకు 1964లో ఈ సంస్థ ఏర్పాటు చేయబడెను. ఈ సంస్థ యొక్క అధ్యక్షుడు యాసర్ అరాఫత్.

10th_History_Unit_4.indd 47 27-01-2023 11:44:28

ఇజ్రాయిల్ ఎదురుదాడి

అరబ్బు దేశములను సమైక్యపరచుటకు నాజర్ చేపట్టిన ప్రయత్నము తర్వాత జూన్ 5వ తేదిన ఇజ్రాయిల్ అనూహ్యమైన దాడిని చేసి ఈజిప్ట్ యొక్క 90% వైమానిక దళములను నేలమట్టం చేసెను. ఇదే విధముగా జరిగిన మరియొక దాడిలో సిరియా యొక్క వైమానిక దళము కూడా తీవ్ర ఇబ్బందులకు గురియైనది. కేవలం మూడు రోజులలో ఇజ్రాయిల్ వారు 'గాజా' ప్రాంతమును మరియు సూయజ్ కాలువకు తూర్పు వైపు అమరియున్న సినాయ్ ద్వీపకల్పం యొక్క అన్ని భాగములను ఆక్రమించుకొని విజయము సాధించిరి.



యాసర్ అరాఫత్ (1924–2004)

ఇతడు 1969లో PLO's యొక్క కార్యనిర్వాహక కమిటీ యొక్క చైర్మెన్ అయ్యెను. 2004లో అతడు మరణించేంత వరకు ఆ పదవిలో కొనసాగెను. ఇతడు అన్ని పాలస్తీనా అరబ్బు గెరిల్లా దళాలకు సర్వసైన్యాధ్యక్షుడిగా 1970 సెప్టెంబర్ లో నియమించబడెను. తలపాగాతోనూ అతను దాచి ఉంచుకొనిన తుపాకి, ఆలివ్ చెట్టు కొమ్మతో మిలటరీ యూనిఫారంలో ఉండెను. ఇది ప్రజల దృష్టిలో పాలస్తీనా సమస్యను జ్ఞప్తికి తెచ్చినట్లు ఉండెను. అతడు 1989 ఏప్రిల్ 2వ తేది పాలస్తీనా విమోచనా సంస్థ యొక్క కేంద్ర మండలి చేత పాలస్తీనా యొక్క మొట్టమొదటి అధ్యక్షుడిగా ఎన్నుకోబడెను.

అరబ్– ఇజ్రాయిల్ యుద్ధము (1973)

తమ యొక్క సైన్యములను ఒకే ఆధ్వర్యం క్రిందకు తీసుకురావలెనన్న ఉద్దేశ్యముతో ఈజిప్టు అధ్యక్షుడు అన్వర్ సాదత్ మరియు సిరియా అధ్యక్షుడు హఫీజ్–అల్–అసాద్



అన్వర్ సాదత్ మరియు హఫీజ్ – అల్ – అసద్

1973వ సంవత్సరం జనవరిలో ఒక రహస్య ఒప్పందమును ఏర్పాటు చేసుకొనిరి. సాదత్ సినాయి పర్వతముల నుండి ఇజ్రాయిల్ వైదొలగినచో తాము శాంతి ఒప్పందమునకు సిద్ధంగా ఉన్నామని తెలిపెను. దీనికి ఇజ్రాయిల్ సమ్మతించలేదు. కావున ఈజిప్టు మరియు సిరియా 'యామ్ కిప్పూర్' మత సెలవు రోజున (అక్టోబర్ 6, 1973) ఒక అనూహ్యమైన మెరుపుదాడిని ఇజ్రాయిల్ మీద చేసిరి. ఈ దాడిలో ఇజ్రాయిల్ తీవ్ర నష్టాన్ని చవిచూసినను తిరిగి అరబ్బు సైన్యమును తరిమి కొట్టకలిగెను. ఈ యుద్ధము వలన అరబ్బులకు ఎటువంటి లాభము లభించలేదు. ఈ సమస్యకు మధ్యవర్తిగా వ్యవహరించిన అమెరికా తన ఆధిక్యతను అరబ్ దేశముల మీద, అక్కడే అమరియున్న పెట్రోలియం బావులపై కొనసాగించెను.

4.8 వియత్నాం యుద్ధము

రెండవ ప్రపంచ యుద్ధం ముగిసిన తరువాత వియట్ మిన్ వియత్నాం యొక్క ఉత్తరార్ధ భాగమును తన నియంత్రణలో ఉంచుకొని ఉండెను. వియట్ మిన్, హో చి మిన్ నాయకత్వంలో హనోయ్ నగరంలో ఒక ప్రభుత్వమును ఏర్పాటు చేసినది. ఈ వియట్ మిన్ ప్రభుత్వము దక్షిణార్ధ వియత్నాంను వేగముగా ఆక్రమించెను. అయినను "పోట్స్‌డామ్" నగరంలో కలిసిన సహకార దేశాలు జపాన్ నుండి విడుదల చేయబడిన ఇండో – చైనా ప్రాంతం యొక్క దక్షిణ భాగమును బ్రిటిష్ వారు, ఉత్తర భాగమును చైనావారు పంచుకోవాలని తీర్మానించుకొనిరి. అయితే హో చి మిన్ పూర్తి నియంత్రణ కలిగియున్నందు వలన వియట్ మిన్ మరియు ఫ్రెంచ్ సైన్యము మధ్య గొడవలు సృష్టించి, చైనా సైన్యం మరియు బ్రిటిష్ సైన్యం 1946వ సంవత్సరం ప్రారంభంలో వెనుదిరుగునట్లు చేసెను. రెండు ప్రభుత్వములు (ఫ్రెంచ్ మరియు వియట్ మిన్) ఒప్పందము ఆధారముగా ఉత్తర వియత్నాం ఒక విముక్తి పొందిన దేశముగా ఇండోచైనా సమైక్య ప్రభుత్వంలో భాగస్వామి కావలెనని తీర్మానము చేసుకునిరి. కాని ఫ్రాన్స్ నూతన రాజ్యాంగము దాని విదేశీ వలస స్థావరములన్నింటినీ ఫ్రెంచి యూనియన్ క్రిందకు తీసుకురాబడినవి.

1949లో ప్రజామోదము పొందాలని భావించిన ఫ్రాన్స్ ప్రభుత్వం వియత్నాం, లావోస్ మరియు కాంబోడియా దేశములను ఒక ఫ్రెంచి సమాఖ్య ప్రభుత్వంలోనికి తీసుకొచ్చి వాటిని స్వతంత్ర దేశములుగా ప్రకటించి, ఆ దేశముల యొక్క విదేశీ వ్యవహారములను, సైన్యమును తమ ఆధీనంలో ఉంచుకొంటామని తెలిపెను.

అమెరికా నుండి ఫ్రాన్స్ ఆర్థిక సహాయం పొందెను. వియట్ మిన్‌కు నూతన చైనా కమ్యూనిస్టు ప్రభుత్వం ఆర్థిక సహాయము చేసెను. చివరికి ఫ్రెంచ్ సైన్యం యుద్ధంలో ఓడిపోయెను. కొరియాలో 1954లో సమావేశమైన 'జెనివా మహానాడు'లో వియత్నాం ఒక స్వతంత్ర దేశముగా తీర్మానించబడినను, తాత్కాలికముగా వియట్ మిన్ ఉత్తర

10th_History_Unit_4.indd 48 27-01-2023 11:44:28

వియత్నాంను, బావోడై నాయకత్వంలో గల ప్రభుత్వము దక్షిణ వియత్నాంను పరిపాలించ వలెనని తీర్మానింపబడినది. కాంబోడియా మరియు లావోస్ స్వాతంత్ర్యం పొందిన దేశములయ్యెను.

హో చి మిన్‌ను గణతంత్ర అధ్యక్షుడిగా, 16 మిలియన్ల జనాభా కలిగి ఉన్న ఉత్తర వియత్నాం ఒక కమ్యూనిస్టు దేశముగా మారినది. సుమారు అదే విస్తీర్ణము మరియు జనాభా కలిగిన దక్షిణ వియత్నాంకు రోమన్ కాథలిక్ అయిన ఎన్జివో – డిన్ – డియం అధ్యక్షుడయ్యెను.

దక్షిణ వియత్నాంలో ప్రభుత్వ మనుగడ అమెరికా యొక్క ఆర్థిక మరియు ఇతర సహాయములపై ఆధారపడి ఉండెను. డనాంగ్ నౌకాశ్రయ ప్రాంతములో 1965లో నౌకాదళ సిబ్బందిని దింపిరి. ఒక్కనెలలోనే దేశంలో 33,500 మంది అమెరికా దళాలు మోహరించబడినవి. ఆ సంవత్సరాంతంలో ఈ సంఖ్య మరింత పెరిగి 210,000కి చేరినది. విమోచనా దళములను అణచివేయు ఉద్దేశముతో రాత్రి పగలు తేడా లేకుండా అమెరికా రెండు వియత్నాంల మీద బాంబులు వేసెను. ఈ విధమైన దాడుల ఫలితంగా ఇష్టానుసారంగా ఉత్తర వియత్నాంలో గెరిల్లా యుద్ధ పద్ధతిలో శిక్షణ పొందిన వీరులు ఉద్భవించిరి. అమెరికా సైన్యం అంటువ్యాధులను వ్యాప్తి చేయు ఆయుధములను ఉపయోగించెను. నపామ్ (Napalm), ఏజెంట్ ఆరెంజ్ (అడవులను నాశనం చేయునది) వంటి అగ్నిని ప్రేరేపించు ఆయుధములు ఉపయోగించబడినవి. అధిక విస్తీర్ణంలో భూమి నాశనమగుటతో పాటు వేలకొలది ప్రజలు మరణించిరి. అమెరికా సైన్యం కూడా తీవ్ర నష్టమును చవిచూసినది.



ఉత్తర వియత్నాం మీద అమెరికా బాంబు దాడి

యుద్ధము 1975 ఆరంభం నాటికి ముఖ్యఘట్టమునకు చేరినది. ఉత్తర వియత్నాం సైన్యము మరియు దక్షిణ వియత్నాం యొక్క 'జాతీయ విమోచన ఫ్రంట్' తన ఎల్లలు దాటి అమెరికా మద్దతు పొందిన దక్షిణ వియత్నాం సైన్యమును నాశనం చేసిరి. అమెరికా సైనిక దళం మొత్తం 30 ఏప్రిల్ 1975లో వెనుదిరిగినందువలన దక్షిణ వియత్నాంలోని 'సైగోన్' నగరము విముక్తి పొందినది. ఉత్తర వియత్నాం మరియు దక్షిణ వియత్నాం 1976లో ఒకే దేశంగా మారిపోయినవి. గొప్ప నాయకుడిగా ప్రజలచేత కీర్తించబడిన హోచిమిన్ జ్ఞాపకార్థముగా సైగోన్ నగరము హో చి మిన్ నగరముగా మార్చబడినది.



హో చిన్ మిన్ నగరం (సైగోన్)

ఐక్య మరియు స్వతంత్ర దేశముగా వియత్నం ఆవిర్భవించుట వియత్నాం చరిత్రలో ఒక గొప్ప సంఘటనగా నిలిచినది. ఒక చిన్న దేశము తన స్వాతంత్రమును మరియు ఏకీకరణను ప్రపంచంలోనే గొప్ప సైనిక శక్తి కలిగిన అమెరికాను తట్టుకొని సాధించినది. సోషలిస్టు దేశముల సహాయము, రాజకీయపరంగా అనేక ఆసియా, ఆఫ్రికా దేశాలు ఇచ్చిన మద్దతు, ప్రపంచ వ్యాప్తంగా ప్రజల సంఘీభావం ఈ విజయమునకు కారణమయ్యెను.

4.9 ఐరోపా యూనియన్

(అ) ఐరోపా మండలి

రెండవ ప్రపంచ యుద్ధానంతరం తీసుకున్న నిర్ణయాలలో పశ్చిమ దేశములను ఐక్యం చేయడం ముఖ్యమైనది దీని ద్వారా (i) ఐరోపా దేశాల మధ్య ఇకమీదట యుద్ధములు జరగకుండా అరికట్టుట. అందులోను ఫ్రాన్స్ మరియు జర్మనీల మధ్య శత్రుత్వాన్ని రూపుమాపుట. (ii) సోవియట్ రష్యా బెదిరింపులను ఎదుర్కొనుటకు ఐరోపాను ఐక్యం చేయుట. (iii) అమెరికా సంయుక్త రాష్ట్రాల సైన్యానికి మరియు సోవియట్ రష్యా సైన్యానికి ధీటైన ఒక సైనికబలాన్ని ఏర్పాటు చేయుట. (iv) ఐరోపా ఖండములో ఉన్న ఆర్థిక మరియు సైనిక వనరులను సంపూర్ణముగా సద్వినియోగం చేసుకొనుట. 1949వ సంవత్సరం మే మాసంలో లండన్‌లో 10 దేశములు 'ఐరోపా ఐక్యమండలిని' రూపొందించడానికి సంతకము చేసినవి. 'స్ట్రాస్‌బర్గ్' నగరమును ప్రధాన కేంద్రంగా కలిగిన మండలిలో సభ్య దేశములు విదేశాంగ మంత్రుల కమిటీ మరియు ఇతర దేశాలకు చెందిన పార్లమెంటు సభ్యులను కలిగిన సలహా సంఘం ఏర్పాటు చేయబడినది.

(ఆ) ఐరోపా బొగ్గు మరియు ఉక్కు సంఘము (ECSC)

ఐరోపా మండలికి ఎలాంటి వాస్తవ అధికారము లేనందువలన రెండు ఐరోపా సంఘములు ఏర్పాటు

చేయవలెనని ప్రతిపాదించబడినది. దీని ప్రకారము ఐరోపా రక్షణ సంఘము (EDC) మరియు ఐరోపా బొగ్గు మరియు ఉక్కు సంఘములను స్థాపించబడినవి. ఐరోపా బొగ్గు మరియు ఉక్కు సంఘమునకు (ECSC) చెందిన ఆరుదేశములు (ఫ్రాన్స్, పశ్చిమ జర్మనీ, ఇటలీ, బెల్జియం, హాలెండ్ మరియు లక్సంబర్గ్) రోమ్ ఒడంబడికపై సంతకము చేసి దాని ద్వారా 'బ్రస్సెల్స్‌ను' ప్రధాన కేంద్రంగా చేసుకుని

(ఇ) ఐరోపా ఆర్థిక సంఘము (EEC)

ఈ సంఘము వస్తువులు, సేవలు, మూలధనము మరియు కార్మికులు మొదలగు వాటి అడ్డంకులను తొలగించినది. మార్కెట్లో పోటీలను అడ్డుకున్న ప్రభుత్వ సిద్ధాంతాలు లేక ప్రైవేటు ఒప్పందాలు తొలగించబడినవి. అంతేకాక ఉమ్మడి వ్యవసాయ పద్ధతి (common agricultural policy-CAP) మరియు బాహ్య వ్యాపార సిద్ధాంతము (common external trade) ఉద్భవించినది. ఐరోపా ఉమ్మడి మార్కెట్ ప్రత్యేక విజయాన్ని సాధించినది.

(ఈ) ఏక ఐరోపా చట్టము (SEA)

ఏక ఐరోపా చట్టము 1987 జూలై 1న అమలులోనికి వచ్చింది. ఇది ఐరోపా సామాజిక, ఆర్థిక సరిహద్దులను విస్తరించి దానికి చట్టపరమైన అమరికను ఇచ్చినది. ఇంకను ఇది సభ్య దేశాల విదేశీ విధానం కొరకు సహకారమం కోరెను. ఈ చట్టం ప్రకారం సభ్య దేశాల జనాభా ఆధారంగా ప్రతి సభ్యునికి ఓట్ల సంఖ్య పెంచబడినది. శాసనాలను ఆమోదించుటకు 2/3 వంతు సభ్య దేశములు ఓట్లు అవసరము.

(ఉ) ఐరోపా యూనియన్ (EU)

1992వ సంవత్సరం ఫిబ్రవరి 7వ తేదీన సంతకం చేయబడిన మాస్ట్రిక్ట్ (నెదర్లాండ్స్) ఒప్పందం వలన 'ఐరోపా యూనియన్' ఏర్పాటు అయినది. జాతీయ నగదుకు బదులుగా సాధారణ ద్రవ్య విధానం మరియు ఏక ద్రవ్య విధానం (యూరో) ప్రవేశపెట్టి సాధారణ ద్రవ్య సంస్థల చేత సక్రమంగా అమలు చేయబడినది. ప్రస్తుతము ఐరోపా యూనియన్‌లో 28 సభ్య దేశములు కలవు. దీని ప్రధాన కేంద్రము బెల్జియంలోని 'బ్రస్సెల్స్' నందు కలదు.

4.10 బెర్లిన్ కుడ్యము పడగొట్టుట మరియు ప్రచ్ఛన్న యుద్ధం ముగింపు

జర్మనీ దేశాన్ని (పశ్చిమ జర్మనీ) (జర్మనీ సమాఖ్య గణతంత్రము), తూర్పు జర్మనీ (జర్మనీ ప్రజాస్వామ్య గణతంత్ర) రాజ్యంగా విభజన చేయబడుట వలన ప్రజల జీవన ప్రమాణములలో వ్యత్యాసం కనబడినవి. మార్షల్ ప్రణాళిక ద్వారా పశ్చిమ దేశముల నుండి ధన సహాయము పొందిన పశ్చిమ జర్మనీ ఆర్థిక వ్యవస్థ వృద్ధి అయినది.



అదే సమయంలో USSR తూర్పు బెర్లిన్ ఆర్థికాభివృద్ధిపై చిన్న చూపు చూసెను. అంతేగాక తూర్పు బెర్లిన్ ప్రజలు ప్రజాస్వామ్యం, స్వేచ్ఛ లేకుండా ఇబ్బందులకు గురైరి. కాబట్టి తూర్పు బెర్లిన్ ప్రజలు పశ్చిమ బెర్లిన్‌కు వలస పోవడం ప్రారంభించిరి. సోవియట్ తన సైన్యమును ఉపయోగించి పశ్చిమ బెర్లిన్‌ను ఆక్రమించుకొంటుందన్న భయము ప్రజలలో ఏర్పడినది. ఇటువంటి సమయంలో తూర్పు బెర్లిన్‌తో అనుసంధానము తెంచుకొనుటకు 1961లో సరిహద్దు చుట్టూ ఒక గోడను నిర్మించెను. దీనికి కాపలాగా పహారా బురుజులు నిర్మించి, ప్రాణాంతకమైన ఆయుధముల సహాయంతో తూర్పు నుండి ప్రజల రాకను నిరోధించిరి. 1980 చివరిలో USSR తూర్పు బెర్లిన్‌పై తన పట్టును కోల్పోయెను. 1989 నవంబర్ 9వ తేదిన ప్రజలు గోడకు ఇరువైపులా చేరి గోడను పడగొట్టిరి. జర్మనీ అధికార పూర్వకముగా అక్టోబర్ 3, 1990లో మళ్ళీ ఒకటిగా చేరెను. బెర్లిన్ గోడ భౌతిక అవరోధం కంటే ఎక్కువగా ఉండేది. ఇది కమ్యూనిజం మరియు పెట్టుబడిదారులు మధ్య ఒక సంకేత సరిహద్దు, బెర్లిన్ గోడ పతనంతో సోవియట్ యూనియన్ పతనం తరువాత ప్రచ్ఛన్న యుద్ధ యుగము ముగిసినది.



బెర్లిన్ గోడ బద్దలు కొట్టుట

హెల్ముట్ కోల్ (1982 నుండి 1990 వరకు) పశ్చిమ జర్మనీ ఛాన్సలర్‌గా బాధ్యత వహించిన కాలంలో తూర్పు జర్మనీని పశ్చిమ జర్మనీతో ఐక్యం చేయుటకు 1990వ సంవత్సరంలో ప్రధానపాత్ర పోషించెను. ఇతడు 45 సంవత్సరాల తర్వాత ఏకీకరణ చెందిన జర్మనీ యొక్క మొదటి ఛాన్సలర్‌గా ఎన్నికయ్యారు. ఈయన ఫ్రెంచ్ అధ్యక్షుడు "మిట్టర్యాండ్" తో కలసి మాస్ట్రిక్ట్ ఒప్పందమును (Maastricht Treaty) కుదుర్చుకొని తద్వారా ఐరోపా యూనియన్‌ను, ఏక ద్రవ్య చలామణిని (యూరో) రూపొందించిరి.

10th_History_Unit_4.indd 50 27-01-2023 11:44:28

సోవియట్ యూనియన్ విచ్ఛిన్నము

1970లలో మరియు 1980ల ప్రారంభంలో సోవియట్ యూనియన్ అంతర్జాతీయ రాజకీయాలలో ఒక బలమైన మరియు ప్రబలమైన స్థానాన్ని కొనసాగించింది. అయినను దాని యొక్క ఆర్థిక పరిస్థితులు చాలా బాధాకరంగా ఉండెను. మరియు మొదటి ప్రపంచపు ఉత్పాదక సామర్థ్యాన్ని సరిపోల్చ లేకపోయింది. ఆ దేశ అధ్యక్షుడుగా 1985లో 'మైకేల్ గోర్బచేవ్' బాధ్యతలను స్వీకరించారు. సందర్భంలో పరిపాలనలో నిష్కపటత్వం (గ్లాస్నోస్ట్) మరియు సంస్కరణలను (పెరిస్ట్రోయికా) గురించి గోర్బచేవ్ మాట్లాడెను. అయితే అతని ప్రయత్నాలకు పరిపాలన కమ్యూనిస్టు పార్టీ నుంచి ఎదురైన అనేకమైన వ్యతిరేకతలు మరియు దానికి కావలసిన వనరులు సోవియట్ దేశంలో లేకుండెను. 1980 మధ్యన దేశము లోపల ఉత్పత్తి అయిన వస్తువుల ఆదాయములో మూడింట ఒక భాగము సైన్యమునకు కేటాయించబడినది. అమెరికా సంయుక్త రాష్ట్రముల అధ్యక్షుడైన రీగన్ గగనతల మార్గ యుద్ధం (star war) ప్రారంభించెను. వీటిని ఎదుర్కొనుటకు సోవియట్ దేశములకు ఎక్కువ మొత్తంలో నిధులు అవసరమైనవి. సైన్యమునకు ఎక్కువ ఖర్చుచేయుట వలన ఆ దేశ ఆర్థిక పరిస్థితులు దెబ్బతిన్నవి.

1988వ సంవత్సరమున మొదటిసారిగా ఆర్మేనియా తరువాత బాల్టిక్ రాష్ట్రములలో సామూహిక నిరసనలను ఎదుర్కొన్నది. ప్రారంభంలో సోవియట్ పాలన ఇటువంటి చర్యలను తీవ్రంగా అణచివేసినది అయితే సంస్కరణలు ముందంజవేయు సమయంలో ఆర్థిక పరిస్థితులు దిగజారిన సమయంలో కూడా అధ్యక్షుడైన గోర్బచేవ్ ఎటువంటి తీవ్రమైన చర్యలను చేపట్టలేదు. చెర్నోబైల్ అణువిస్ఫోటన ప్రమాదం మరొక పెద్ద విషాదము. ఇది యుక్రైన్‌లో 1986లో జరిగినది. దీనివలన పెద్ద నష్టము చవిచూసినది. సంప్రదాయవాద దళాలను ఉపయోగించి గోర్బచేవ్ తన పరిస్థితిని సుస్థిరపరచుటకు 1989 నుండి 1991 వరకు పాటుపడెను. అయితే ప్రతి సందర్భంలోనూ దేశములోని ఇంధన వనరులను అరికట్టడానికి చేసిన ప్రయత్నాలకు బొగ్గుగనుల కార్మికుల సమ్మెల కారణంగా అంతరాయం కలిగింది.

పెరిస్ట్రోయికా (పునర్నిర్మాణం) మైఖెల్ గోర్బచేవ్‌చే సోవియట్ ఆర్థిక మరియు రాజకీయ వ్యవస్థలను పునర్నిర్మించడానికి 1980వ సం॥ ఆఖరిలో పరిచయం చేయబడినది. సోవియట్ ఆర్థికాభివృద్ధిని సమాచార పారదర్శకత విధానం (గ్లాస్నోస్ట్)తో కలిపి పెరిస్ట్రాయికా సంస్కరణల వెనుక అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ దేశాల ప్రోద్బలం ఉన్నది.

గాస్నోస్ట్ (పారదర్శకత): పారదర్శక భావజాల విధానంతో గోర్బచేవ్ పెరిస్ట్రోయికాతోబాటు 1980లో పరిచయం చేసెను. గ్లోస్నోట్స్ ప్రకారం ఇంతకు ముందు పలు ఆంక్షలతో వేధింపబడిన పాత్రికేయులు (రచయితలు) స్వతంత్రంగా అనుమతింపబడిరి. రాజకీయాలు మరియు ప్రభుత్వముపై విమర్శలు ఆహ్వానింపబడెను.

సోవియట్ యూనియన్‌లో ఉండిన తూర్పు ఐరోపా కమ్యూనిస్టు దేశములు చాలా కఠినమైన ఆర్థిక, సామాజిక సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నాయి. గోర్బచేవ్ ఈ దేశములపై సోవియట్ అధికారాన్ని నియంత్రించాలని భావించినపుడు అక్కడ సమస్యలు ఏర్పడినవి. ప్రజలు స్వతంత్ర్యం కొరకు ప్రజాస్వామ్య ఉద్యమాన్ని చేపట్టిరి. కార్మికుల పోరాటం మొదట పోలాండ్ తరువాత హంగేరిలో కమ్యూనిస్టు పరిపాలనను కదిలించింది. అనేక ప్రదర్శనల అనంతరం 1989లో తూర్పు జర్మనీలో బెర్లిన్ గోడను కూల్చడం జరిగింది. దీని తర్వాత జెకొస్లోవియా మరియు బల్గేరియాలో ఉన్న ప్రభుత్వాలు పడిపోయాయి. రొమేనియా యొక్క నికోలె సౌసెస్ ప్రదర్శనకారులపై తుపాకీ కాల్పుల తరువాత తన సైన్యాధికారులే అతనిని చంపుటకు (డిశెంబరు, 1989) ఆదేశించిరి. తుపాకీ కాల్పుల చిత్రాలు, బెర్లిన్ కుడ్యము కూల్చివేత కమ్యూనిస్ట్ ప్రపంచపు పతనానికి ప్రేరేపించినవి. ఆరు మాసాల వ్యవధిలోనే ఐరోపా రాజకీయ పటములో సగభాగం పెను మార్పుకు గురైనది.

ఎల్ట్సిన్ మొట్టమొదట గోర్బచేవ్‌కు మిత్రుడు. అయినప్పటికీ మాస్కో మేయరుగా ఎల్ట్సిన్ రాజకీయ మరియు ఆర్థిక స్వేచ్ఛ విజేతగా గొప్ప ప్రజాదరణ పొందారు. గోర్బచెవ్ సోవియట్ పార్లమెంటుకు ప్రజాస్వామ్య ఎన్నికలను ప్రవేశపెట్టడంతో 1989లో మాస్కో నియోజకవర్గం నుండి విజయంసాధించిన ఎల్ట్సిన్ తిరిగి అధికారంలోకి వచ్చారు. తరువాతి సంవత్సరం అతను గోర్బచేవ్ అభ్యంతరాలను ఎదుర్కొని రష్యా అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. అధ్యక్షుడు ఎల్ట్సిన్ రష్యా రిపబ్లిక్ యొక్క స్వయంప్రతిపత్తికి అనుకూలంగా వ్యవహరించెను. ఎగ్జిక్యూటివ్ అధ్యక్ష వ్యవస్థతో అతను పార్లమెంట్ స్వతంత్రంగా వ్యవహరించడానికి అనుమతించాడు.


ఎల్ట్సిన్


గోర్బచేవ్

10th_History_Unit_4.indd 51 27-01-2023 11:44:28

1991లో ఒక పెను ప్రదర్శనను ఆపడానికి ప్రయత్నించినపుడు మాస్కో నగరంలో రెండవ కార్మికుల విప్లవం ఒక పెద్ద సవాలుగా నిలిచింది. గోర్బచేవ్ ప్రభుత్వంలోని సంప్రదాయవాద దళాలు అతనిపై తీవ్రమైన నిర్ణయాలు తీసుకోడానికి ప్రయత్నించినవి. గోర్బచేవ్‌ను సైనిక దళాలు గృహ నిర్బంధంలో ఉంచి ఒక తిరుగుబాటును చేసిరి. కాని ఇతర దళాల మద్దతును సాధించలేకపోయారు. చివరకు పాశ్చాత్య దేశాల నేపథ్యంతో బోరిస్ ఎల్ట్సిన్ యొక్క సంస్కరణవాద పాలనను చేపట్టెను.

ఈ సమయంలో మూడు బాల్టిక్ దేశాలు సోవియట్ యూనియన్‌ను విడిచిపెట్టినవి. ఎస్టోనియా, లాట్వియా మరియు లుథువేనియాలు ఐక్యరాజ్యసమితిలో స్వతంత్ర సభ్యదేశాలుగా చేరినవి. నవంబరు 1991లో 11 రిపబ్లిక్ దేశములు (ఉక్రెయిన్, ఉజ్బెకిస్తాన్, జార్జియా, బెలారస్, ఆర్మేనియా, అజెర్బైజాన్, కజకస్తాన్, కిర్గిస్థాన్, మెల్డోవా, తుర్క్‌మెనిస్తాన్, తజకిస్తాన్) సోవియట్ యూనియన్ నుంచి విడిపోవడానికి ప్రకటించి, ఈ దేశాలు కామన్వెల్త్ స్వతంత్ర రాష్ట్రాలుగా ఉండాలని కోరుకున్నవి. గోర్బచేవ్ తన రాజీనామాను 1991 డిసెంబర్ 25న ప్రకటించారు. సోవియట్ యూనియన్ ఆరు రోజుల పాటు కొనసాగినప్పటికీ డిసెంబర్ 31, 1991న అర్ధరాత్రి పూర్తిగా రద్దు చేయబడినది. చివరికి సోవియట్ యూనియన్ లేకుండా పోయెను.

సారాంశము

- చైనా యొక్క చరిత్ర 1911లో ఏర్పడిన విప్లవమునకు తర్వాత జరిగిన సంఘటనలతో ప్రారంభమై రెండవ ప్రపంచ యుద్ధమునకు తర్వాత అది ఒక కమ్యూనిస్టు ప్రభుత్వంగా ఏర్పడునంత వరకు తెలియ చేయబడినది.
- అమెరికా సంయుక్త రాష్ట్రాలకు మరియు సోవియట్ రష్యా మధ్య ఏర్పడిన శత్రుత్వం ప్రపంచమును రెండు సైనిక కూటములుగా విభజించిన విషయము, NATO మరియు వార్సా ఒప్పందము మొదలగు విషయములు వివరించబడినవి.
- కొరియా యుద్ధము, క్యూబా యొక్క మిస్సైల్ సమస్య, అరబ్ ఇజ్రాయిల్ యుద్ధము, వియత్నాం యుద్ధం మొదలగువాటిని ప్రచ్ఛన్న యుద్ధమునకు ఉదాహరణగా వివరించబడినది.
- మూడవ ప్రపంచ దేశముల అభిప్రాయములుగా తెలుపబడిన అలీన ఉద్యమము గురించి వివరించబడినది.
- అమెరికా సంయుక్త రాష్ట్రాల నుండి వైదొలగి ఐరోపా కౌన్సిల్ ఏర్పాటు చేసి దానికి అనుబంధంగా ఐరోపా ఉమ్మడి మార్కెట్ మరియు ఐరోపా యూనియన్ ఏర్పడుటను గురించి వివరంగా తెలుపబడియున్నది.

A-Z పదకోశం

antagonistic	**ద్వేష భావము కలిగిన**
wriggle out	**అసమ్మతి తెలియజేయుట**
ascension	**అభివృద్ధి, పెరుగుదల**
disillusioned	**అసంతృప్తి**
abstaining	**వైదొలగుట, తప్పుకొనుట**
embitter	**అసహ్యభావము, చేదు స్వభావము**
incapacitated	**నైపుణ్యములేని దాడి**
bacteriological weapons	**సూక్ష్మ జీవ ఆయుధములు**

మూల్యాంకనం

CXGI9

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. "కమ్యూనిజమ్‌ను నియంత్రించు సిద్ధాంతము"ను ఏ అమెరికా అధ్యక్షుడు అనుసరించెను?
   అ) ఉడ్రోవిల్సన్ ఆ) ట్రుమాన్
   ఇ) థియోడర్ రూజ్‌వెల్ట్ ఈ) ప్రాంక్లిన్ డి రూజ్‌వెల్ట్

2. చైనాలో ప్రజా రాజకీయ సంప్రదింపుల సమావేశము ఎప్పుడు జరిగెను?
   అ) సెప్టెంబరు 1959 ఆ) సెప్టెంబరు 1948
   ఇ) సెప్టెంబరు 1954 ఈ) సెప్టెంబరు 1949

10th_History_Unit_4.indd 52 27-01-2023 11:44:28

3. ఐరోపాలో సోవియట్ ఆక్రమణలు నియంత్రించుటకు అమెరికా సంయుక్త రాష్ట్రములు మరియు ఐరోపా మిత్రదేశములు _____ ఏర్పాటు చేసిరి.

అ) SEATO ఆ) NATO

ఇ) SENTO ఈ) వార్సా ఒప్పందం

4. 1969లో PLO's యొక్క కార్యనిర్వాహక కమిటీ యొక్క చేర్మెన్ ఎవరు?

అ) హఫీజ్ – అల్ – అజాజ్ ఆ) యాసర్ అరాఫత్

ఇ) నాసర్ ఈ) సద్దాం హుస్సేన్

5. ఉత్తర మరియు దక్షిణ వియత్నాములు ఎప్పుడు ఏకమయ్యెను?

అ) 1975 ఆ) 1976 ఇ) 1973 ఈ) 1974

6. వార్సా ఒప్పందము ఎప్పుడు రద్దుచేయబడెను?

అ) 1979 ఆ) 1989 ఇ) 1990 ఈ) 1991

II. ఖాళీలను పూరింపుము

1. _____ "ఆధునిక చైనా పితామహుడు" అని పిలువబడెను.

2. మార్క్సిజమ్‌ను గురించి అధ్యయనము చేయుటకు 1918లో _____ విశ్వవిద్యాలయంలో ఒక సంస్థ ఏర్పడినది.

3. డా॥ సన్‌యాట్ సేన్ మరణము తరువాత కొమిన్‌టాంగ్ పార్టీ యొక్క అధ్యక్షుడు _____.

4. శాంతి భద్రతలను కాంక్షించు ఏ అరబ్ దేశమైనను _____ ఒప్పందములో చేరుటకు అవకాశము కల్పించబడినది.

5. టర్కీ – అరబ్ సామ్రాజ్యమును ఏర్పరచు ఉద్దేశము గల ఒప్పందము _____

6. NATO లో జర్మనీ _____ సం॥లో చేరెను.

7. ఐరోపా మండలి యొక్క ప్రధాన కార్యాలయం _____ నగరంలో యున్నది.

8. ఐరోపా యూనియన్ ఏర్పడుటకు ఫిబ్రవరి 7, 1992లో సంతకము చేయబడిన ఒప్పందము _____

III. సరియైన కథనమును తెలుపుము.

1. i) తూర్పు ఐరోపాలో 1948లో సోవియట్ దేశము ఏర్పాటుచేసిన వామపక్ష ప్రభుత్వములను సోవియట్ సైన్యమును విడుదల చేసెను.

ii) ఉత్తర అట్లాంటిక్ ప్రాంతములో శాంతి భద్రతలను కాపాడుటయే నాటో ఉద్దేశము.

iii) SEATO యొక్క సభ్యదేశములు ఆ ప్రాంతములో ప్రజాస్వామ్య వ్యాప్తిని అడ్డుకొనుటయే లక్ష్యంగా పనిచేసినవి.

అ) (ii) మరియు (iii) సరి

ఆ) (i) మరియు (ii) సరి

ఇ) (i) మరియు (iii) సరి

ఈ) (i), (ii) మరియు (iii) సరి

2. **కథనం** : అమెరికా యొక్క మార్షల్ ప్రణాళిక యుద్ధంలో బాధింపబడిన ఐరోపా దేశ పునఃనిర్మాణమునకు నిర్దేశించబడినది.

కారణము : అమెరికా దేశము ఈ ప్రణాళిక ద్వారా పశ్చిమ ఐరోపా దేశములను తన గుప్పిట్లో పెట్టుకొనవలెనని ఆశించెను.

అ) కథనం మరియు కారణం రెండూ సరియైనవి; కాని కారణం కథనమునకు సరియైన వివరణ కాదు.

ఆ) కథనం మరియు కారణం రెండూ సరియైనవి కావు.

ఇ) కథనం మరియు కారణం రెండూ సరియైనవి; కారణం కథనమునకు సరియైన వివరణ.

ఈ) కథనం సరియైనది కాదు; కారణము సరి.

IV. జతపరుచుము

1. డా॥సన్ యాట్ – సేన్	-	దక్షిణ వియత్నాం
2. సింగ్‌మెన్ రీ	-	కొమిన్ టాంగ్
3. అన్వర్ సాదత్	-	దక్షిణ కొరియా
4. హో చి మిన్	-	ఈజిప్టు
5. ఎన్జివో – డిన్ – డియం	-	ఉత్తర వియత్నాం

10th_History_Unit_4.indd 53 27-01-2023 11:44:29

V. క్లుప్తంగా జవాబులిమ్ము

1. 1911 చైనా విప్లవమునకు ఏవేని మూడు కారణములను తెలుపుము.
2. మావో యొక్క సుదీర్ఘయాత్ర గురించి లఘు వాఖ్యను వ్రాయుము.
3. బాగ్దాద్ ఒప్పందమును గురించి నీకేమి తెలియును?
4. మార్షల్ ప్రణాళిక అనగానేమి?
5. మూడవ ప్రపంచ యుద్ధములపై ఒక జ్ఞాపిక వ్రాయుము.
6. ఏ విధముగా క్యూబా మిసైల్ సమస్య ముగింపుకు వచ్చింది?

VI. విశదముగా జవాబులిమ్ము

1. చైనాను కమ్యూనిస్టు దేశముగా మార్చుటలో మావో-ట్సే-తుంగ్ పాత్రను తెలుపుము.
2. ఐరోపా మండలి ఏ విధముగా ఐరోపా యూనియన్‌గా మారినది. వివరించుము.

VII. కృత్యము

1. తరగతిని రెండు గ్రూపులుగా విభజించుము. ఒక గ్రూపులోని వారు అమెరికా మిత్ర దేశములుగాను, మరొక గ్రూపులోని వారు సోవియట్ యూనియన్ దేశములుగాను నటించి సంవాదం జరిపించవలెను.
2. తరగతిలోని విద్యార్థులందరూ కలిసి కొరియన్ యుద్ధం, అరబ్- ఇజ్రాయిల్ యుద్ధము, వియత్నాం యుద్ధంలో ఏర్పడిన ప్రాణ నష్టము మరియు ప్రజలు పడిన కష్టములకు సంబంధించిన చిత్రాలను సేకరించి ఆల్బమ్ తయారు చేయుము.



పరిశీలన గ్రంథాలు

1. R.D. Cornvell, *World History in the Twentieth Century* (London: Longman, 1972)
2. Richard Overy, *Complete History of the World* (London: Harper Collins, 2006)
3. Chris Harman, *A People's History of the World* (London: Orient Longman, 2007)



అంతర్జాల వనరులు

1. https://www.brittanica.com

10th_History_Unit_4.indd 54 27-01-2023 11:44:29

అధ్యాయం - 5

19వ శతాబ్దంలో సాంఘిక మరియు మత సంస్కరణోద్యమములు



అభ్యసన లక్ష్యాలు

మనం తెలుసుకోవలసినది

- 19వ శతాబ్దంలో బ్రిటీష్ ఇండియాలో నూతన జాగృతిని ఏర్పరచుటలో పాశ్చాత్య భావనలు మరియు క్రైస్తవ మత ప్రభావము.
- సాంఘిక మరియు మతపరమైన రంగములలో ఏర్పడిన పోటీలు – సతీసహగమనము, బానిసత్వము, అంటరానితనము, బాల్య వివాహము వంటి సాంఘిక దురాచారాల పట్ల వ్యతిరేకత.
- విగ్రహారాధన, ఆచారములు మరియు మూడనమ్మకముల పట్ల వ్యతిరేకత.
- భారతదేశ పునరుద్ధీకరణలో బ్రహ్మసమాజము, ఆర్యసమాజము, రామకృష్ణ సమాజము, దివ్యజ్ఞాన సమాజము, అలీగర్ ఉద్యమము యొక్క పాత్ర.
- పారశీకులు మరియు సిక్కులను చైతన్య పరచటంలో ప్రముఖ వ్యక్తుల యొక్క పాత్ర.
- జ్యోతిభాపూలే యొక్క సాంఘిక ఉద్యమము, కేరళ మరియు తమిళనాడులో ఏర్పడిన సంస్కరణ ఉద్యమములు.

పరిచయం

గుమాస్తాల నియామకం ఉద్దేశంతో ఆంగ్ల విద్య పరిచయం చేయబడినది. ఈ పాశ్చాత్య విద్య ఆంగ్ల విద్యావంతులైన మధ్యతరగతి వర్గాన్ని కూడా ఏర్పరచినది. ఈ వర్గము పాశ్చాత్య భావనలచే ప్రభావితమైనది. క్రైస్తవ మతము నూతనంగా అభివృద్ధి చెందుతున్న మధ్యతరగతిపై కూడా ప్రభావం చూపింది. ఈ మధ్యతరగతి వర్గం అల్ప సంఖ్యాకులు అయినప్పటికీ రాజకీయ మరియు సంస్కరణ ఉద్యమాలలో నాయకత్వం వహించడం మొదలుపెట్టింది. భారతీయ సంస్కర్తలు వారి పాత ఆలోచనలను మరియు అలవాట్లను సూక్ష్మంగా పరిశీలించి దానికి బదులు భారతీయ మరియు పాశ్చాత్య సంస్కృతులు రెండింటిని సమన్వయ పరచడానికి ప్రయత్నించారు. వారి ఆలోచనలు మరియు చర్యలు సతీసహగమనము, ఆడశిశు హత్య, బాల్య వివాహము వంటి సాంఘిక దురాచారాలను మరియు మూఢనమ్మకాలను తొలగించుటకు తోడ్పడినది.

19వ శతాబ్దపు మత సంస్కరణ ఉద్యమాలు రెండు శాఖలుగా విభజింపబడినవి. బ్రహ్మ సమాజము, ప్రార్థనా సమాజము, అలీఘర్ ఉద్యమం వంటి సంస్కరణ ఉద్యమాలు ఒక వర్గముగాను మరియు ఆర్య సమాజము, రామకృష్ణ సమాజము ,దియోబంద్ ఉద్యమము వంటి మత పునరుద్ధరణ ఉద్యమములు మరొక వర్గంగాను విభజింపబడినది. పూణేలోని జ్యోతిభాపూలే, కేరళలోని నారాయణగురు మరియు అయ్యంకాళీ, తమిళనాడులోని రామలింగ అడిగళ్ మరియు వైకుంఠ స్వామిగళ్, అయోదిదాసర్ మొదలగువారు అణగారిన వర్గ ప్రజల పునరుద్ధరణకు పాటుపడిరి.

5.1 బెంగాల్‌లోని తొలినాటి సంస్కరణ ఉద్యమాలు

(అ) రాజా రామ్‌మోహన్ రాయ్ మరియు బ్రహ్మ సమాజము

రాజా రామ్‌మోహన్ రాయ్ (1772 – 1833) పాశ్చాత్య భావనలచే ఆకర్షించబడి సంస్కరణోద్యమములను ప్రారంభించిన తొలి సంఘసంస్కర్తలలో ఒకరు. గొప్ప పండితుడైన ఇతను తన మాతృభాష అయిన బెంగాలీ తో పాటు

10th_History_Unit_5.indd 55 27-01-2023 12:32:59

సంస్కృతం, అరబిక్, పర్షియా మరియు ఆంగ్ల భాషలయందు మంచి ప్రావీణ్యతను పొందియుండెను. ఇతడు అర్థరహితమైన మత కార్యకలాపములు మరియు సాంఘిక విధ్వంసకరమైన ఆచారములను వ్యతిరేకించినప్పటికీ గతకాలపు ప్రభావాన్ని కొనసాగింపదలచెను.బ్రహ్మసమాజము దేవుడు ఒక్కడే అనే సిద్ధాంతమును బలపరచు విశ్వమతముపై బలమైన నమ్మకమును కలిగియుండెను. విగ్రహారాధనను ఖండించెను. రాజా రామ్ మోహన్ రాయ్ ఉపనిషత్తులపై చేసిన వ్యాఖ్యానం ఆధారంగా హిందువుల పురాతన గ్రంథాలు మరియు ఉపనిషత్తులు ఏక దేవతారాధన లేక దేవుడు ఒక్కడే అనే సిద్ధాంతమును వ్యక్తపరచుచున్నవని వాదించెను.


రాజా రామ్‌మోహన్‌రాయ్

సాంఘిక దురాచారాలైన సతీసహగమనం బాల్య వివాహము మరియు బహుభార్యత్వం యొక్క ఆచార సంప్రదాయాలపై తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని నిర్మూలించుటకు అనేక చట్టాలను రూపొందించుటకు ప్రభుత్వాన్ని అభ్యర్థించెను. ఇతను వితంతు పునర్వివాహమును ప్రోత్సహించెను. ఇతడు బహుభార్యత్వం నిర్మూలనకు పాటుపడెను. ఇతని అభిప్రాయాలను సనాతన హిందువులు తీవ్రంగా వ్యతిరేకించారు. ఇతడు కరుణ, దయ, మానవత్వం మరియు విశాల దృక్పథమును కలిగియుండవలెనని ప్రజలకు విజ్ఞప్తి చేసెను. రాజారామ్ మోహన్‌రాయ్ యొక్క తీవ్ర కృషి వలన విలియం బెంటిక్ ప్రభువు సతీసహగమన నిషేధ చట్టమును 1829లో అమలుపరిచెను.

రాజా రామ్‌మోహన్ రాయ్ స్త్రీ బానిసత్వము, పురుషాధిక్యతను వ్యతిరేకించెను. స్త్రీ విద్యను ప్రోత్సహించెను. ఇతను ఆంగ్ల భాషను అభ్యసించుటకు మరియు పాశ్చాత్య విజ్ఞానం భారతీయులు నేర్చుకొనవలెనని ప్రోత్సహించెను.

రాజా రామ్‌మోహన్ రాయ్ బ్రహ్మ సమాజమును స్థాపించెను.ఇతను 1828 ఆగస్టు 20న కలకత్తా నందు విగ్రహం లేని దేవాలయమును నిర్మించి అక్కడ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో ఏ మతమునైనను హేళన చేయుట అవమానపరచుట చేయరాదని గోడలపై లిఖింపచేసెను. అర్థంలేని మతపరమైన యజ్ఞయాగాదులను ఖండించెను. బ్రహ్మ సమాజము యొక్క భావాలు మేధావులు మరియు విద్యావంతులైన బెంగాళీలకు మాత్రమే పరిమితమైనది. ఈ సమాజము అట్టడుగు వర్గాల ప్రజలను ఆకర్షించలేక పోయినప్పటికీ ఆధునిక బెంగాలీ మరియు మధ్యతరగతి సంస్కృతిపై దాని ప్రభావం చూపినది.

(ఆ) మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్

1833లో రాజా రామ్‌మోహన్ రాయ్ మరణానంతరం కవి రవీంద్రనాథ్ ఠాగూర్ తండ్రి అయిన మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్ (1817–1905) బ్రహ్మ సమాజం యొక్క కార్యకలాపాలను చేపట్టెను. ఇతను మతవిశ్వాసముపై నాలుగు సూత్రాలను ప్రతిపాదించెను.


దేవేంద్రనాథ్ ఠాగూర్

1. ఆదియందు ఏమియు లేదు విశ్వ సృష్టికర్త భగవంతుడొక్కడే.
2. అతనొక్కడే విశ్వవ్యాప్తకుడు. సత్యానికి అనంతమైన జ్ఞానానికి మంచి నడవడికకు మరియు శక్తికి మూలపురుషుడు.
3. మానవుని మోక్షము ఈ జన్మలోనే కాక మరు జన్మ యందు కూడా భగవంతునిపై నమ్మకం మరియు ఆరాధనపై ఆధారపడి యున్నది.
4. ఆయనపై నమ్మకం ఉంచడం ఆయన చిత్రాన్ని ప్రేమపూర్వకంగా ఆరాధించడంలో ఇమిడి ఉన్నది.

(ఇ) కేశబ్ చంద్ర సేన్ మరియు భారతదేశంలో బ్రహ్మ సమాజము

దేబేంద్రనాథ్ ఒక మితవాద సంఘసంస్కర్త. అయితే సభలో ఆయన సహచరులు త్వరిత మార్పులను ఆశించారు. అలాంటివారిలో కేశబ్ చంద్ర సేన్ (1838–84) ప్రసిద్ధుడు. ఇతను ఈ ఉద్యమంలో 1857లో చేరెను. 1866లో కొన్ని భేదాభిప్రాయాల వల్ల బ్రహ్మ సమాజం రెండు వర్గాలుగా విడిపోయింది. కేశబ్ చంద్ర సేన్ ఈ సంఘాన్ని వదిలిపెట్టి నూతన బ్రహ్మ సమాజమును ప్రారంభించెను. పిదప దేబేంద్రనాథ్ ఠాగూర్ యొక్క సమాజం ఆది బ్రహ్మసమాజంగా పిలువబడింది. కేశబ్ చంద్రసేన్‌చే


కేశబ్ చంద్ర సేన్

10th_History_Unit_5.indd 56 27-01-2023 12:32:59

స్థాపించబడిన భారతీయ బ్రహ్మ సమాజం యొక్క ముఖ్య ఉద్దేశం బాల్యవివాహాలను నిషేధించడం. కానీ దీనికి విరుద్ధంగా తన 14 ఏళ్ళ కుమార్తెను ఒక భారతీయ యువరాజుతో వివాహం జరిపించడంతో ఈ సమాజంలోని సభ్యుల మధ్య విభేదాలు చెలరేగి వారు సమాజమును వదిలిపెట్టి సాధారణ్ బ్రహ్మసమాజ్‌ను ప్రారంభించారు.

(ఈ) ఈశ్వర చంద్ర విద్యాసాగర్

బెంగాల్‌లో చెప్పుకోదగిన సంస్కర్తలలో ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్ ఒకరు (1820–1891). రాజా రామ్‌మోహన్ రాయ్ మరియు ఇతర సంస్కర్తలు సమాజ సంస్కరణకు పాశ్చాత్య హేతువాద భావాలపై మొగ్గు చూపగా ఈశ్వర్‌చంద్ర విద్యాసాగర్ మాత్రం హిందూ పురాతన గ్రంథాలకు ప్రాధాన్యత ఇచ్చారు. వితంతువుల సజీవదహనం మరియు వితంతు పునర్వివాహ నిషేధం ఏ హిందూ మత గ్రంథాలలోను ప్రస్తావించబడలేదని ఆధార పూర్వకంగా నిరూపించారు. ఇతను తన అభిప్రాయాలను చిన్న ద్వారా వెలిబుచ్చి ఆధునిక బెంగాలి గద్యానికి మార్గదర్శకుడయ్యెను. స్త్రీ విద్యను ప్రోత్సహించడానికి అనేక పాఠశాలలను నెలకొల్పడంలో ప్రధాన పాత్ర పోషించెను. హిందూ సమాజంలో బాలిక వితంతువుల జీవన స్థాయిని మెరుగు పరచడానికి తన జీవితాన్ని అంకితం చేసెను. ఈశ్వరచంద్ర విద్యాసాగర్ 1856లో వితంతు పునర్వివాహ చట్టం ప్రతిపాదించి దాని అమలుకు అన్ని విధాలుగా కృషి చేశాడు.



ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్

1860లో మొట్టమొదటిసారిగా కనీస వివాహ వయసు నిర్ణయ చట్టం రూపొందించబడింది. ఈ ఘనత ఇతనికే దక్కింది. ఈ చట్టం ప్రకారం పది సంవత్సరాలుగా నిర్ణయించబడిన వివాహ వయస్సు 1891లో 12 సంవత్సరాలుగాను, 1925లో 13 సంవత్సరాలగాను పెంచబడింది. కానీ దురదృష్టవశాత్తు ఇది కాగితాలకే పరిమితమైంది. ఈ చట్టం గురించిన అవగాహన కేవలం న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మరియు కొంత మంది విద్యావేత్తలకు మాత్రమే పరిమితమై ఉండినది.

(ఉ) ప్రార్థన సమాజము

మహారాష్ట్ర ప్రాంతం సంఘసంస్కరణ ఉద్యమాలకు ప్రసిద్ధి చెందినది. 1867 వ సంవత్సరములో బొంబాయిలో డాక్టర్ ఆత్మారామ్ పాండురంగ్‌చే (1825–1898) స్థాపించబడిన ప్రార్థనా సమాజం అనేక విషయాలలో బ్రహ్మ సమాజంతో పోలికలను కలిగి ఉన్నది. ఈ సమాజములో ప్రముఖమైన సభ్యులు ఆర్. సి. బండార్కర్ మరియు జస్టిస్ మహదేవ్ గోవింద్ రనడే. వీరిరువురు సహపంక్తి భోజనం, కులాంతర వివాహం, వితంతు పునర్వివాహం మరియు అణగారిన వర్గాల మహిళాభివృద్ధి కోసం తమ జీవితాలను అంకితమిచ్చిరి. రానడే (1842–1901) వితంతు వివాహ సంస్థ (1861) పూణే సార్వజనీక సభ (1870) మరియు దక్కన్ విద్యాసంఘం (1884)లను స్థాపించెను.



డా. ఆత్మారామ్ పాండురంగ్



M.G. రానడే

5.2 హిందూ పునరుద్ధరణ

(అ) స్వామి దయానంద సరస్వతి మరియు ఆర్య సమాజం 1875

పంజాబులో సంఘసంస్కరణోద్యమాలకు ఆర్య సమాజం నాయకత్వం వహించినది. ఈ సమాజం 1875 లో పశ్చిమ గంగా మైదానాలలో సంచార సన్యాసి జీవితాన్ని గడుపుతున్న స్వామి దయానంద సరస్వతిచే (1824–83) స్థాపించబడినది. తదనంతరము తన అభిప్రాయాలను వెలిబుచ్చేందుకు పంజాబులో స్థిరపడిరి. ఇతని గ్రంథమైన "సత్యార్థ ప్రకాశ్" బహుళ ప్రాబల్యం పొందినది. బాల్య వివాహం, వితంతు పునర్వివాహ



స్వామి దయానంద సరస్వతి

10th_History_Unit_5.indd 57 27-01-2023 12:33:00

నిషేధం మరియు సముద్రాంతర ప్రయాణం ఒక నేరముగా ఏ పురాతన గ్రంథములోను ప్రస్తావించబడలేదని పేర్కొన్నారు. దయానంద సరస్వతి యొక్క ఆశయాలు ఏక దేవతారాధన, విగ్రహారాధన నిషేధము. యజ్ఞయాగాదుల కార్యక్రమముల యందు బ్రాహ్మణుల ఆధిక్యత మరియు ఇతర సాంఘిక దురాచారములను తిరస్కరించెను. ఆర్యసమాజము హిందూమతంలోని పౌరాణిక సాహిత్యంలోని మూఢనమ్మకాలను ఖండించినది. అతని నినాదము ఏమనగా "వేద కాలమునకు తరలి వెళ్ళండి" (go back to Vedas).

ఆర్య సమాజం బ్రిటిష్ ఇండియాలోని మత మార్పిడి విధానాన్ని తగ్గించుటకు ప్రయత్నం చేసినది. ఆర్య సమాజం యొక్క ముఖ్య ఉద్దేశము మత మార్పిడిని అరికట్టుట. ఇతడు మతం మారిన హిందువులను తిరిగి హిందూ మతంలోకి చేర్చుటకు శుద్ధి కార్యక్రమం (suddhi Movement)ను ప్రారంభించెను.

ఆర్య సమాజం యొక్క ప్రాథమిక సాధనలలో సాంఘిక సంస్కరణలు, విద్యావ్యాప్తి ముఖ్యమైనవి. ఈ సమాజము అనేక దయానంద ఆంగ్ల వేద పాఠశాలలను మరియు కళాశాలలను ప్రారంభించింది.

(ఆ) రామకృష్ణ పరమహంస

కలకత్తా సమీపంలోని దక్షిణేశ్వరలోని సాధారణ పూజారి అయిన రామకృష్ణ (1836 – 86) 19వ శతాబ్దపు ద్వితీయార్ధంలో పొందిన ఈ జనాదరణ దీనికి ఒక ప్రతిస్పందన. ఇతను భజనలు మరియు సంకీర్తనల ద్వారా దేవునితో ఆధ్యాత్మిక ఐక్యత పొందవచ్చునని తెలిపెను. ఇతను పవిత్ర మాత అయిన కాళికాదేవికి తీక్షణ భక్తుడు. ఆమె యొక్క లీలలు అనంతమైనవని ఇతను పేర్కొనెను. ఇతను విభిన్న మతాలు భగవంతుడిని చేరడానికి విభిన్న మార్గాలు అని అనుభవపూర్వకంగా పేర్కొనెను. అతను జీవుడే శివుడు (అన్ని జీవులలోను దేవుడు కలడు) అని అన్నాడు. 'మానవసేవయే మాధవసేవ' అని తెలిపెను.



రామకృష్ణ



రామకృష్ణ మఠం, బేలూర్

రామకృష్ణ సమాజము

బ్రహ్మ సమాజం వంటి సంస్కరణ సంస్థలు ప్రతిపాదించిన హేతువాద భావనల పట్ల అసంతృప్తిని వ్యక్తం చేసిన విద్యావేత్తలైన యువతను తన పట్ల ఆకర్షించడమే రామకృష్ణ పరమహంస యొక్క మొదటి సాధన. 1886లో ఆయన మరణానంతరం ఆయన శిష్యులు మతసంబంధమైన సమూహమును ఏర్పరచుకొని రామకృష్ణ జీవితాన్ని మరియు అతని బోధనలను భారతదేశంలోనే కాక ప్రపంచమంతటా వ్యాప్తి చేయు గొప్ప పనిని చేపట్టిరి. వివేకానందుడే ఈ పని వెనుక ఉన్న ప్రధాన స్ఫూర్తి. క్రైస్తవ మత సంఘాల కార్యకలాపాల స్ఫూర్తితో స్వామి వివేకానంద రామకృష్ణ సమాజమును ఏర్పాటు చేసెను. ఇది మతపరమైన కార్యకలాపాలకే పరిమితం కాక సమాజసేవ కార్యకలాపాలైన విద్యాసంబంధమైన పనులు, ఆరోగ్య రక్షణ ప్రకృతి వైపరీత్య సహాయ కార్యక్రమాలలో పాల్గొనుచున్నది.

(ఇ) స్వామి వివేకానంద



స్వామి వివేకానంద

నరేంద్రనాథ్ దత్తగా పిలువబడు స్వామి వివేకానంద (1863–1902) రామకృష్ణ పరమహంస యొక్క ప్రధాన అనుచరుడు. విద్యావంతుడైన యువతగా ఇతడు రామకృష్ణుని సందేశాల పట్ల ఆకర్షితుడయ్యెను. సాంప్రదాయ తాత్విక సిద్ధాంతాల పట్ల అసంతృప్తి చెందిన ఇతడు ఆచరణాత్మక వేదాంత సేవను సమర్థించెను. మతానికి అనుసంధానించబడినందున ప్రతి సంస్థ రక్షించబడాలనే ధోరణిని ఖండించెను. అతడు ఒక సాంస్కృతిక జాతీయవాదాన్ని నొక్కి చెప్పాడు. హిందూ సమాజాన్ని పునరుజ్జీవింపచేయడానికి భారత యువతకు పిలుపునిచ్చారు. వస్తు ఉత్పత్తిలో అగ్రదేశం చేసిన సాధనలు చూసి న్యూనతా భావానికి లోనైన భారతీయ యువకులయందు ఆయన ఆలోచనలు ఆత్మవిశ్వాసాన్ని పెంచినవి. ఇతను 1893లో చికాగోలో జరిగిన ప్రపంచ సర్వమత సమ్మేళనంలో పాల్గొని హిందూ మతం యొక్క గొప్పతనం గురించి ప్రసంగించడం ద్వారా ప్రసిద్ధుడయ్యెను. ఇంతటి కీర్తిప్రతిష్టలు ఉన్నప్పటికీ సనాతన హిందువులు తక్కువ కులాల వారిని పూజా కార్యక్రమంలో పాల్గొనడానికి అనుమతించకపోవడాన్ని వ్యతిరేకించినందుకుగాను ఇతనిని విమర్శించిరి. ఇతను తన ఉత్తేజకరమైన భావజాలం ద్వారా పాశ్చాత్య విద్యను పొందిన బెంగాలీ యువకులలో రాజకీయ

10th_History_Unit_5.indd 58 27-01-2023 12:33:00

మార్పు పట్ల చైతన్యాన్ని రగిలించెను. బెంగాల్ విభజన తర్వాత జరిగిన స్వదేశీ ఉద్యమంలో పాల్గొన్న అనేక మంది యువకులు వివేకానందునిచే ప్రేరేపించబడిరి.

(ఈ) దివ్యజ్ఞాన సమాజము

దివ్యజ్ఞాన సమాజము మేడం హెచ్.పి. బ్లవట్స్కీ (1831–1891) మరియు కల్నల్ హెన్రీ ఎస్. ఆల్కాట్ (1832–1907) లచే అమెరికా సంయుక్త రాష్ట్రాలలో 1875 వ సంవత్సరములో స్థాపించబడినది. తర్వాత అది 1886లో భారతదేశంలోని చెన్నైనందు గల అడయారునకు మార్చబడింది.

దివ్యజ్ఞాన సమాజము హిందూ కావ్యాల అధ్యయనాన్ని ప్రోత్సహించింది. అందులోనూ ఉపనిషత్తులు మరియు భగవద్గీత అధ్యయనాన్ని ప్రేరేపించినది. భారతదేశంలో బౌద్ధ మతం యొక్క పునరుజ్జీవనంలో దివ్యజ్ఞాన సమాజము కూడా ఒక ముఖ్యమైన పాత్రను పోషించింది. పురాతన హిందూ గ్రంథాలపై పాశ్చాత్య దేశస్థులకు ఉన్న ఆసక్తి విద్యావంతులైన భారతీయులయందు హిందూ మత సంప్రదాయాలు మరియు సంస్కృతి పట్ల గొప్ప భావాన్ని పెంపొందించింది.

అనిబిసెంట్ యొక్క పాత్ర


అనిబిసెంట్

భారతదేశంలో ఈ ఉద్యమం హెన్రీ ఎస్.ఆల్కాట్ మరణం తర్వాత అనిబిసెంట్‌ను (1847–1933) సంఘ అధ్యక్షురాలిగా ఎన్నుకోవడంతో మరింత ప్రజాదరణ పొందింది. ఈమె రాజకీయాలలో ప్రవేశించి హోమ్‌రూల్ ఉద్యమం ద్వారా భారతీయులకు స్వాతంత్ర్యమును మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనిబిసెంట్ "న్యూ ఇండియా" మరియు "కామన్‌వీల్" అను వార్తాపత్రికలను ప్రారంభించెను.

5.3 జాతి వ్యతిరేక ఉద్యమాలు

(అ) జ్యోతిబా పూలే

జ్యోతిబా పూలే క్రీ.శ. 1827 వ సంవత్సరమున మహారాష్ట్రలో జన్మించెను. క్రీస్తుశకం 1852 వ సంవత్సరమున పూణెలో మొట్టమొదటిసారిగా అంటరాని వర్గముల వారికి పాఠశాలను ప్రారంభించెను. క్రీ.శ. 1870 సంవత్సరమున బ్రాహ్మణేతరుల వర్గముల వారిలో ఆత్మగౌరవం పెంచుటకు 'సత్యశోధక సమాజమును' ప్రారంభించెను. ఇతడు బాల్య వివాహములను ఖండించెను. వితంతు పునర్వివాహమును ప్రోత్సహించెను.జ్యోతిబా పూలే మరియు అతని భార్య సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాల వారికి మరియు మహిళాభివృద్ధికి తమ జీవితాలను అంకితం చేసిరి. ఇతను అనాథ శరణాలయంలను, వితంతువులకు వసతి గృహములను ఏర్పాటు చేసెను. ఇతను రచించిన గులాంగిరి (బానిసత్వము) అను పుస్తకములో తన యొక్క తీవ్రమైన ఆలోచనలను క్లుప్తంగా వివరించెను.


జ్యోతిభా పూలే మరియు సావిత్రిబాయ్ పూలే

(ఆ) నారాయణ గురు



నారాయణ గురు

నారాయణ గురు కేరళలోని ఒక పేద కుటుంబంలో జన్మించెను (1854–1928). ఇతను తమిళం మలయాళం మరియు సంస్కృత భాషలలో ప్రావీణ్యం పొందిన గొప్ప మేధావి మరియు కవి. అణగారిన వర్గాల స్త్రీ పురుషులకు ఎగువ వస్త్రములను ధరించుటకు అనుమతి లేకుండెను. ఈ భయంకర జాతి వివక్షత నారాయణ గురువును ఎంతగానో కలచివేసినది. ఇతని జీవితం అణగారిన వర్గ ప్రజల అభివృద్ధికి అంకితమయ్యెను. ఇతడు అణగారిన వర్గాలను అభివృద్ధి పరచుటకు 'శ్రీ నారాయణ ధర్మ పరిపాలన యోగము' అనే సంస్థను స్థాపించెను. ఇతను అరువిపురం వద్ద ఒక గొప్ప దేవాలయమును నిర్మించి దానిని అందరికి అంకితం చేసిరి. ఇతని చర్యలు కేరళలోని ప్రజలను ఉత్తేజ పరిచింది. కుమరన్ అసన్ మరియు డాక్టర్ పల్పు వంటి మేధావులు మరియు రచయితలు నారాయణ గురువు యొక్క ఆలోచనలచే ప్రేరేపించబడి ఈ ఉద్యమమును ముందుకు నడిపించిరి.

10th_History_Unit_5.indd 59 27-01-2023 12:33:00

(ఇ) అయ్యంకాళి

అయ్యంకాళి 1863 న తిరువనంతపురంలోని 'వెంగనూరు' నందు జన్మించారు. అప్పట్లో ఈ భాగము ట్రావెన్కోర్ స్వదేశీ సంస్థానములో విలీనమై ఉండెను. బాల్య దశలోనే జాతి వివక్షతను ఎదుర్కొన్న బాలుడిగా జాతి వ్యతిరేక ఉద్యమమునకు నాయకత్వం వహించి తర్వాత వారి కనీస హక్కులైన బహిరంగ ప్రదేశాలలో ప్రవేశం మరియు పాఠశాలలో ప్రవేశం కొరకు పోరాడెను.


అయ్యంకాళి

శ్రీ నారాయణ గురు స్ఫూర్తితో అయ్యంకాళి 1907లో 'సాధుజన పరిపాలన సంఘమును' స్థాపించెను.

5.4 ఇస్లాం మత సంస్కరణలు

మహమ్మదీయులు 1857 తిరుగుబాటు అణచివేత పిదప పాశ్చాత్య సంస్కృతిని అనుమానంతో చూడసాగిరి. పాశ్చాత్య విద్య, పాశ్చాత్య సంస్కృతి మరియు ఆలోచనలు తమ మతమునకు ఆపదను కలిగించునని భయపడిరి. కావున కొద్ది మంది ముస్లిములు మాత్రమే పాశ్చాత్య విద్యపై మొగ్గు చూపిరి.

సర్ సయ్యద్ అహ్మద్ ఖాన్

ఢిల్లీలోని ఒక ఉన్నత కుటుంబంలో జన్మించిన (1817–1898) ఇతను నిరక్షరాస్యత మరియు ఆధునిక విద్యను అభ్యసించకపోవడమే మహమ్మదీయులకు పెద్ద ముప్పును తెచ్చి వారిని సమాజంలో వెనుకబడినట్లు చేసినదని తలచెను. ఇతను పాశ్చాత్య విజ్ఞానాన్ని అంగీకరించమని మరియు ప్రభుత్వ ఉద్యోగులను చేపట్టమని మహమ్మదీయులను ఆదేశించెను.


సయ్యద్ అహ్మద్ ఖాన్

ఇతడు వైజ్ఞానిక సంఘమును స్థాపించి ఆంగ్ల పుస్తకములను ప్రత్యేక వైజ్ఞానిక గ్రంథాలను ఉర్దూ భాషలోనికి అనువదించెను. మహమ్మదీయులు జాతీయ ఉద్యమమును (బ్రిటీషు వారిపై) కొనసాగించడంకంటే, బ్రిటిష్ ప్రభుత్వంతో సత్సంబంధములను పెంచుకోవడంవలన సమాజములో ఉన్నత స్థితిని పొందవచ్చునని భావించెను. ఇతను మహమ్మదీయులను ఆంగ్ల విద్యను అభ్యసించమని ప్రోత్సహించెను.

అలీఘర్ ఉద్యమము

1875 న సర్ సయ్యద్ అహ్మద్‌ఖాన్‌చే స్థాపించబడిన మహమ్మదీయ ఆంగ్ల ప్రాచ్య కళాశాల అలీఘర్ ఉద్యమమునకు కేంద్రమైనందున అతని ఉద్యమము అలీఘర్ ఉద్యమము అను పేరున పిలవబడింది. ఈ కళాశాల భారతీయ మహమ్మదీయుల విద్యలో ఒక మైలురాయిగా నిలిచినది. ఈ కళాశాల క్రీ.శ. 1920 వ సంవత్సరమున విశ్వవిద్యాలయ స్థాయికి ఎదిగినది.

దియోబంద్ ఉద్యమము

దియోబంద్ ఉద్యమము సనాతన ముస్లిం ఉలేమాలచే ఏర్పాటు చేయబడిన పునరుద్ధరణ ఉద్యమం. ఈ ఉలేమాలు మహమ్మద్ ఖాసిమ్ వనోటవి (1832-80) మరియు రషీద్ అహ్మద్ గంగోత్రి (1828-1905) మొదలగు వారి నాయకత్వంలో 1866లో ఉత్తర ప్రదేశ్ సహరన్‌పూర్ జిల్లాలోని దియోబంద్‌నందు ఒక పాఠశాలను స్థాపించారు. ఆంగ్ల విద్య మరియు పాశ్చాత్య సంస్కృతి ఈ పాఠశాల పాఠ్యప్రణాళిక నుండి తొలగించబడెను. దీని యొక్క ముఖ్య ఉద్దేశమేమనగా ఇస్లాం మత నైతిక విలువలను మరియు మతాన్ని పునరుద్ధరించడం.

మౌలానా మహమ్మద్ ఉల్ హసన్, దియోబంద్ కొత్త నాయకుడయ్యెను. ఇతని నాయకత్వంలో ఏర్పడిన జమైల్ – ఉల్ – ఉలేమా (తాత్విక మండలి) భారతదేశ ఐక్యత సాధించే క్రమంలో ముస్లిముల యొక్క మత మరియు రాజకీయ హక్కుల పరిరక్షణకై హసన్ యొక్క అభిప్రాయములకు గొప్పగా రూపకల్పన చేసెను.

5.5 పార్శీ సంస్కరణ ఉద్యమం

19వ శతాబ్దపు మధ్యకాలంలో తమ సంస్కరణ కార్యకలాపములను ముంబైలో ప్రారంభించిరి. 1851 వ సంవత్సరమున ఫర్దూన్‌జి నౌరోజి రహనుమై మజ్‌దయాస్‌నన్ (Parsis' Reform Society) అను సభను ప్రారంభించెను. రస్తగోప్తర్ (Truth teller) అను దిన పత్రిక ఈ ఉద్యమము యొక్క సిద్ధాంతాలకు తారక మంత్రం అయినది. బెహరాంజి మలబారీ' బాల్య వివాహములకు వ్యతిరేకంగా చట్టమును ఏర్పరుచుటకు ప్రచారమును చేసెను. ఈ ఉద్యమము ఫిరోజ్ షా మెహతా, దిన్‌షా వాచా వంటి గొప్ప నాయకులను తయారు చేసెను. వీరు ప్రారంభకాల కాంగ్రెస్‌లో ముఖ్య పాత్ర వహించిరి.

10th_History_Unit_5.indd 60 27-01-2023 12:33:00

5.6 సిక్కు సంస్కరణ ఉద్యమము: (నిరంకారులు మరియు నామదారులు)

పంజాబులోని సిక్కు సమాజంలోనూ సంస్కరణలు చోటు చేసుకున్నవి. నిరంకారి అను ఉద్యమమును ప్రారంభించిన బాబా దయాళదాసు భగవంతుని ఆరాధన నిరాకారమైనదిగా ఉండవలెనని (భగవంతునికి ప్రత్యేక ఆకారము లేదు) నొక్కి వక్కాణించెను. విగ్రహారాధన, విగ్రహారాధనకు సంబంధించిన సాంప్రదాయములను వ్యతిరేకించటం గురునానక్ నాయకత్వమును, ఆదిగ్రంథ్‌ను గౌరవించుట మొదలగునవి బాబు దయాళదాసు యొక్క బోధనల సారాంశముగా ఉండినది. ఇతను మత్తు పానీయాలు మరియు మాంసాహార నిషేధమును పునరుద్ఘాటించెను.

'బాబా రామ్‌సింగ్'చే స్థాపించబడిన నామదారి ఉద్యమము సిక్కుల మధ్య నడిపించబడిన మరొక సాంఘిక మరియు మతపరమైన ఉద్యమము. ఈ ఉద్యమము సిక్కు మత చిహ్నములను (ఖడ్గము తప్ప) ధరించమని చూచించెను. ఖడ్గమునకు బదులుగా లాఠీని చేపట్టమని బాబా రాందేవ్ తన అనుచరులను కోరెను. నామదారి ఉద్యమము స్త్రీ, పురుష సమానతలను, వితంతు పునర్వివాహమును అంగీకరించినది. ఈ ఉద్యమము బాల్య వివాహములను మరియు వరకట్న పద్ధతిని నిషేధించెను.

ఆర్య సమాజము మరియు క్రైస్తవ మిషనరీల ప్రాబల్యం పెరుగుతున్న సమయము నందు అమృత్‌సర్‌లో సింగ్ సభ స్థాపించబడెను. సిక్కు మతము యొక్క పవిత్రతను పునరుద్ఘాటించడమే దీని ముఖ్య ఉద్దేశంగా ఉండెను. ఈ సభ బ్రిటిష్ ప్రభుత్వ సహాయంతో సిక్కులకు అమృత్‌సర్ నందు కల్సా కళాశాలను స్థాపించెను. సింగ్ సభ అకాలీ ఉద్యమమునకు మార్గదర్శకంగా నిలిచింది.

5.7 తమిళనాడు సంఘ సంస్కర్తలు

(అ) రామలింగ స్వామిగళ్

వళ్ళలార్ అని ప్రసిద్ధి గాంచిన రామలింగ అడిగళ్ లేక రామలింగ స్వామిగళ్ (1823–1874) చిదంబరం సమీపమున మరుదూర్ గ్రామమునందు జన్మించెను. ఇతని తండ్రి మరణానంతరం అతని కుటుంబం చెన్నైనందు గల తన సోదరుని గృహమునకు వెళ్ళిరి. ఎటువంటి నియత విద్య (formal education) లేనప్పటికీ అపారమైన పాండిత్యాన్ని కలిగియున్నారు. ఈయన జీవరాశులపట్ల నమ్మకము మరియు కరుణను కలిగి ఉండాలి అని నొక్కి చెప్పారు. బాధపడుతున్న జీవరాశులపై జాలి, దయ చూపించని వారు కఠిన హృదయులని వారి జ్ఞానము, అజ్ఞానము అనే మేఘములతో కప్పబడి ఉందునని ఇతను అభిప్రాయపడినాడు. వళ్ళలార్ మానవుల పైనే కాక చెట్లు, పక్షులు, జంతువులపై కూడా ప్రేమను, కరుణను చూపించెను. దీనినే ఇతను జీవకారుణ్యం (ప్రాణులపై కరుణ) అని పిలిచెను. 1865 సమరస వేద సన్మార్గ సంఘమును స్థాపించారు. తరువాత ఈ సంఘము సమరస శుద్ధ సన్మార్గ సత్య సంఘం అను పేరుతో పిలువబడెను. దీని యొక్క అర్థము "Society for Pure Truth in Universal self-hood". సంవత్సరమున వడలూరు వద్ద ఒక ఉచిత ధర్మశాలను (1867) స్థాపించెను. ఇతని గీతాలు తిరువరుట్పా అనే పేరుతో ప్రచురించబడినవి.



రామలింగ అడిగళ్



సత్యజ్ఞాన సభ – వడలూర్

దేశంలో నెలకొని ఉన్న పేదరికము, ఆకలికి రామలింగం సాక్ష్యంగా నిలిచారు. పేద ప్రజలు ఆకలితో శుష్కించి భయంకరమైన అలసటతో ప్రతి ఇంటికి వెళ్ళడాన్ని చూశారు. అయినప్పటికీ వాళ్ళ ఆకలి తీరలేదు. దాన్ని చూడడంతో నా హృదయం క్రుంగిపోయినది. తీవ్రమైన రోగంతో బాధపడుతున్న వారిని నా కళ్ళ ముందే చూశాను. నా హృదయం వణికిపోయినది. గౌరవం లేని పేద ప్రజలను అలిసి పోయిన వారి హృదయాలను చూసినపుడు నా హృదయం బలహీనపడింది.

(ఆ) అయోధి దాసర్

పండిత అయోధి దాసర్ (1845–1914) గొప్ప తమిళ పండితుడు, రచయిత, సిద్ధ వైద్యుడు, పత్రికా విలేకరి మరియు సామాజిక రాజకీయ కార్యకర్త. చెన్నైలో జన్మించిన ఇతను తమిళము ఆంగ్లము సంస్కృతం మరియు పాళిభాషలలో పాండిత్యం పొందియుండెను. అయోధి దాసర్ అంతవరకు ఉన్నత వర్గాలకే పరిమితమైన జర్నలిజం (పత్రికా రంగం)ను ఒక ఆయుధంగా చేసుకుని సామాన్య ప్రజల మధ్య వివేకమును పెంచుటకు ప్రయత్నించెను. ఇతడు సామాజిక న్యాయం కోసం మరియు అంటరానితనం నిర్మూలనకు కృషి చేశాడు. ఇతను కుల రహిత సమాజ

10th_History_Unit_5.indd 61 27-01-2023 12:33:00

నిర్మాణమునకు మరియు కుల ఆధిక్యత, అంటరానితన నిర్మూలనకు కృషి చేసెను. ఇతడు సాధికారిత (empowerment) సాధించుటకు విద్యను ఒక సాధనంగా చేసుకుని తమిళనాడులో అనేక పాఠశాలలు నెలకొల్పడం ద్వారా అంటరాని వారిని ముందుకు నడిపించే శక్తిగా మారెను.


అయోధి దాసర్

పండిత అయోధి దాసర్ 1882లో అంటరానివారి దేవాలయ ప్రవేశ కోసం అద్వైతానంద సభను స్థాపించారు. 1882లో జాన్ రతినం మరియు అయోధి దాసర్ 'ద్రావిడ కళగం' అను ఉద్యమమును నడిపించి ద్రావిడ పాండ్యన్ అను పత్రికను 1885లో ప్రారంభించారు. ఇతడు 1891లో ద్రావిడ మహాజనసభ అను అసోసియేషన్ ఏర్పాటు చేసెను. ఈ సభ యొక్క మొదటి సమావేశమును 1891లో నీలగిరినందు నిర్వహించెను.

అయోధిదాసర్ సమాజంలో కులాలను నిర్ధారించడంలో, ప్రచారం చేయడంలోనూ ఆధారంగా ఉండిన హైందవ ధర్మాన్ని తలుచుకుని చింతించెను. అతడు దివ్యజ్ఞాన సమాజ స్థాపకులలో ఒకరైన కల్నల్. హెచ్.ఎస్.ఆల్‌కాట్‌చే ప్రభావితుడై 1898లో శ్రీలంకకు వెళ్లి బౌద్ధమతాన్ని స్వీకరించాడు. అదే సంవత్సరం మదరాసులో "శాక్య బుదిస్ట్ సొసైటీ"ని స్థాపించడం ద్వారా, తార్కిక మతతత్వమును బౌద్ధమతం ద్వారా రూపొందింప ప్రయత్నించెను.

ఇతడు 1907లో ఒరు పైసా తమిళన్ అను వార పత్రికను ప్రారంభించెను. ఈ పత్రికను 1914 అతని మరణం వరకు కొనసాగెను.

సారాంశము

- రాజా రామ్‌మోహన్ రాయ్ బ్రహ్మ సమాజ స్థాపన మరియు అతని మరణానంతరం బ్రహ్మ సమాజం యొక్క కార్యకలాపాలను మందుకు తీసుకువెళ్లడానికి మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్ మరియు కేశబ్ చంద్ర సేన్ పోషించిన పాత్రలు చర్చించబడినవి.
- ఎం. జి.రానడే కృషి మరియు ప్రార్థనా సమాజముతో అతనికున్న సంబంధమును వివరింపబడినది.
- స్వామి దయానంద సరస్వతి ఆదరణతో హిందూ మతాన్ని సంస్కరించడంలో ఆర్య సమాజం చేపట్టిన చర్యలు, మత మార్పిడి చేసుకున్న హిందువులను తిరిగి హిందూ మతంలోకి రప్పించుటకు చేపట్టిన చర్యలు ప్రధానంగా వివరింపబడినవి.
- మహిళాభివృద్ధికై ఈశ్వర్ చంద్ర విద్యాసాగర్ చేసిన సేవలు వివరించబడినవి.
- హైందవ మత సంస్కరణలలో రామకృష్ణ పరమహంస మరియు అతమి శిష్యుడైన వివేకానందుని పాత్ర గురించి వివరించబడినది.
- మహారాష్ట్రలో జ్యోతిబాపూలే తమిళనాడులో అయోధి దాసర్ అణగారిన మరియు బడుగు వర్గాల అభివృద్ధి కోసం చేసిన సేవలు మదింపు చేయబడినవి.

A-Z పదకోశం

Alleged	నిరూపించబడలేదు
Ecstatic	ఆనంద పరవశమైన
Voluminous	విస్తారమైన/ భారీ
Reiterated	పునరుద్ఘాటించు/ మళ్లీ చెప్పుట

Idolatry	విగ్రహారాధన
Tract	చిన్న పుస్తకములు
Revelation	ప్రకటన చేయుట

10th_History_Unit_5.indd 62 27-01-2023 12:33:00

మూల్యాంకనం

M6BGQ

I. సరియైన జవాబును ఎన్నుకొనుము.

1. సతీసహగమనం రద్దు చేయబడిన సంవత్సరం ఏది?
   అ) 1827 ఆ) 1829 ఇ) 1826 ఈ) 1927
2. స్వామి దయానంద సరస్వతిచే ప్రారంభించబడిన సమాజం పేరేమి?
   అ) ఆర్య సమాజము ఆ) బ్రహ్మ సమాజము
   ఇ) ప్రార్థన సమాజము ఈ) ఆదిబ్రహ్మ సమాజము
3. 1856 సంవత్సరమున అమలు చేయబడిన వితంతు పునర్వివాహ చట్టం ఎవరు కృషివలన ప్రచారం చేయబడింది?
   అ) ఈశ్వర చంద్ర విద్యాసాగర్
   ఆ) రాజా రామ్‌మోహన్ రాయ్
   ఇ) అనిబిసెంట్
   ఈ) జ్యోతిబాపూలే
4. రస్ట్‌గోప్తర్ ఎవరి తారక మంత్రము అయ్యెను?
   అ) పారసి ఉద్యమము
   ఆ) అలీఘర్ ఉద్యమము
   ఇ) రామకృష్ణ సమాజము
   ఈ) ద్రావిడ మహాజన సభ
5. నామదారి ఉద్యమము యొక్క వ్యవస్థాపకుడు ఎవరు?
   అ) బాబా దయాళ్ దాస్ ఆ) బాబా రామ్ సింగ్
   ఇ) గురునానక్ ఈ) జ్యోతిబా పూలే
6. వితంతు పునర్వివాహ సంస్థను స్థాపించనదెవరు?
   అ) యమ్. జి. రానడే
   ఆ) దేవేంద్రనాథ్ ఠాగూర్
   ఇ) జ్యోతిబా పూలే
   ఈ) అయ్యంకాళి
7. సత్యార్థ ప్రకాశ్ అను పుస్తకం యొక్క రచయిత ఎవరు?
   అ) దయానంద సరస్వతి
   ఆ) అయోధి దాసర్
   ఇ) అనిబిసెంట్
   ఈ) స్వామి శ్రద్ధానంద

II. ఖాళీలను పూరింపుము

1. _____ సమరస వేద సన్మార్గ సంఘమును స్థాపించెను.
2. పూణే సార్వజనిక సభను స్థాపించిన వారు _____
3. గులాంగిరి అను పుస్తకము _____ చే వ్రాయబడినది.
4. రామకృష్ణ మిషన్ _____ చే స్థాపించబడినది.
5. _____ అకాలీ ఉద్యమమునకు మార్గదర్శకంగా నిలిచినది.
6. ఒరు పైసా తమిళన్ అను పత్రిక _____ చే ప్రారంభింపబడింది.

III. సరైన వాక్యమును ఎన్నుకొనుము

1. i) రాజా రామ్‌మోహన్ రాయ్ దేవుడు ఒక్కడే అను సిద్ధాంతాన్ని బోధించెను.
   ii) ఇతను విగ్రహారాధనను ప్రోత్సహించెను.
   iii) ఇతను సాంఘిక దురాచారాలను ఖండించుటకు సంపుటికలు ప్రచురించెను.
   అ) i) సరైనది
   ఆ) i) మరియు ii) సరైనవి
   ఇ) i), ii) మరియు iii) సరైనవి
   ఈ) i) మరియు iii) సరైనవి
2. i) ప్రార్థనా సమాజం ఆత్మారాం పాండురంగచే స్థాపింపబడినది.
   ii) ప్రార్థన సమాజము – సహపంక్తి భోజనాలను మరియు కులాంతర వివాహాలను ప్రోత్సహించెను.
   iii) జ్యోతిబాపూలే పురుష ఉన్నతికి పాటుపడెను.
   iv) ప్రార్థనా సమాజము యొక్క జన్మస్థలం పంజాబ్
   అ) i) సరి
   ఆ) ii) సరి
   ఇ) i) మరియు ii) సరియైనవి
   ఈ) iii) మరియు iv) సరియైనవి
3. i) రామకృష్ణ సమాజము విద్యాభివృద్ధి, ఆరోగ్య పరిరక్షణ, విపత్తుల సమయంలో ఉపశమనము మొదలగు సామాజిక సేవలు యందు చురుకుగా పాల్గొనినది.
   ii) రామకృష్ణ సమాజము భగవంతునితో ఆధ్యాత్మిక ఐక్యతను గురించి ఆనందపరవశమైన చర్యల ద్వారా చూపెను.
   iii) రామకృష్ణ సమాజము రామకృష్ణ పరమహంసచే స్థాపించబడెను.

10th_History_Unit_5.indd 63 27-01-2023 12:33:00

అ) i) సరియైనది ఆ) i) మరియు ii) సరైనది

ఇ) iii) సరైనది ఈ) i) మరియు iii) సరైనవి

4. **కథనం :** జ్యోతిబాపూలే అనాధ శరణాలయాలను మరియు వితంతువులకు వసతి గృహాలను ఏర్పాటు చేసెను.

కారణం : జ్యోతిబాపూలే బాల్య వివాహములను వ్యతిరేకించారు మరియు వితంతు పునర్వివాహమును ప్రోత్సహించెను.

అ) కథనం సరియైనది కాని కారణం కథనమునకు సరియైన వివరణ కాదు.

ఆ) కథనం సరియైనది మరియు కారణం కథనమునకు సరియైన వివరణ.

ఇ) కథనం మరియు కారణం రెండూ సరియైనవి కావు.

ఈ) కారణం సరియైనది అయితే కథనం కారణమునకు ఏమాత్రం సంబంధం లేనిది.

IV. జతపరుచుము

1. ఒరు పైసా తమిళన్	-	వితంతు పునర్వివాహ చట్టం
2. తిరువరుట్పా	-	నిరంకారి
3. బాబా దయాళ్ దాసు	-	ఆది బ్రహ్మ సమాజము
4. ఈశ్వరచంద్ర విద్యాసాగర్	-	వార పత్రిక
5. దేవేంద్రనాథ్	-	జీవకారుణ్య పాటలు

V. క్రింది వాటికి క్లుప్తంగా జవాబులిమ్ము.

1. మహర్షి దేవేంద్రనాథ్ ఠాగూర్ నమ్మకంపై ప్రతిపాదించిన నాలుగు సూత్రాలను పేర్కొనుము
2. సాంఘిక సంస్కరణలు చేపట్టడంలో మహదేవ గోవింద రానడే పాత్రను తెలుపుము.
3. రామలింగ అడిగళ్ యొక్క సంస్కరణల గురించి వ్యాఖ్యను వ్రాయుము
4. బ్రహ్మ సమాజముచే నిర్మూలించబడిన సాంఘిక దురాచారములు ఏవి?
5. జ్యోతిబాపూలే పేద ప్రజలకు మరియు అట్టడుగు వర్గాల సంక్షేమమునకు చేసిన సేవల ప్రాధాన్యతను తెలుపుము.

VI. విపులంగా జవాబులు వ్రాయుము

1. 19వ శతాబ్దంలో సంఘ సంస్కరణ ఉద్యమానికి దారి తీసిన పరిస్థితులను వ్రాయుము
2. భారతీయ సమాజ పునరుద్ధరణలో రామకృష్ణ పరమహంస మరియు స్వామి వివేకానందుని కృషిని మదింపు చేయుము.
3. 19వ శతాబ్దంలో మహిళాభివృద్ధి కొరకు సంస్కర్తలు చేసిన సేవలు ఏవి?

VII. కృత్యములు

1. విద్యార్థులచే 19వ శతాబ్దపు సంస్కర్తలు మరియు వారి యొక్క సంస్కరణలను నాటక రూపంలో ప్రదర్శించుము.
2. 19వ శతాబ్దపు సాంఘిక దురాచారములు మరియు ప్రస్తుత సాంఘిక దురాచారములు గురించి చర్చించుట.

పరిశీలన గ్రంథాలు

1. Kenneth W. Jones, *Socio-Religious Reform Movement in British India*, New Edition, Cambridge University Press, 2006.
2. Manickam, S., "Depressed Class Movement in South India," in Manikumar K.A. (ed.), *History and Society*, Tirunelveli, 1996.
3. V. Geetha and S.V. Rajathurai, *Towards a Non-Brahmin Millennium from Iyothee Thass to Periyar*, Calcutta, 1998.
4. Mohan, P. Sanal (2013), "Religion, Social Space, and Identity: The Prathyaksha Raksha Daiva Sabha and the Making of Cultural Boundaries in Twentieth Century Kerala", in Joan Mencher(ed.), *Life as a Dalit: Views from the Bottom on Caste in India*, SAGE Publications.

అంతర్జాల వనరులు

1. https://www.deccanherald.com.
2. http://en.wikipedia.org/wiki/timesofindia.com

10th_History_Unit_5.indd 64 27-01-2023 12:33:01



అంతర్జాల కృత్యము

19వ శతాబ్దంలో సాంఘిక మరియు మత సంస్కరణోద్యమాలు

ఈ కృత్యం ద్వారా మీరు కాలమానం సహాయంతో చారిత్రిక సంఘటనలను తెలుసుకొందురు.



సోపానాలు

- బ్రౌజర్‌ను ఓపెన్ చేసి క్రింది URL ను టైపు చేయుము. లేదా QR Code కోడ్‌ను స్కాన్ చేయుము.
- సెర్చ్ బాక్స్‌లో '**History of modern India**' ను టైపు చేయుము.
- కాలమాన సంఘటనలను చిత్రముల వివరణతో అన్వేషించుము.

Website URL:

https://www.timetoast.com/categories

10th_History_Unit_5.indd 65 27-01-2023 12:33:01

అధ్యాయము - 6

ఆంగ్లేయుల పాలనకు వ్యతిరేకముగా తమిళనాడులో జరిగిన తొలి తిరుగుబాట్లు



అభ్యసన లక్ష్యాలు

మనం తెలుసుకోవలసిన అంశాలు

- పాలేగారుల వ్యవస్థ మరియు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పాలేగారుల తిరుగుబాటు.
- వేలునాచ్చియార్, పులిదేవర్, కట్టబొమ్మన్ మరియు మరుదు సోదరులు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా చేపట్టిన తిరుగుబాట్లు.
- దక్షిణ భారతదేశంలో ఆంగ్లేయుల అణచివేత విధానమునకు ప్రతిఘటనగా సంభవించిన వేలూరు తిరుగుబాటు.

పరిచయము

మూడు కర్ణాటక యుద్ధాలలో ఫ్రెంచ్ సైన్యమును మరియు వారి భారతీయ మిత్రసైన్యమును ఓడించిన తరువాత తూర్పు ఇండియా వర్తక సంఘము తన ఆధిక్యతను మరింతగా విస్తరించడం ప్రారంభించినది. అయినప్పటికీ స్థానిక రాజులు మరియు భూస్వాములు దీనిని వ్యతిరేకించిరి. తూర్పు ఇండియా వర్తక సంఘము సామ్రాజ్య విస్తరణకు మొదటి ప్రతిఘటన తిరునల్వేలి ప్రాంతములోని నేర్‌కట్టుమ్‌సేవల్‌కు చెందిన పులిదేవర్ నుండి వచ్చినది. దీని తరువాత తమిళనాడులోని వేలునాచ్చియార్, వీరపాండ్య కట్టబొమ్మన్, మరుదు సోదరులు మరియు ధీరన్‌చిన్నమలై వంటి ఇతర సామంతరాజులు వ్యతిరేకించిరి. పాలేగారుల యుద్ధాలు అని పిలువబడు ఇవి 1806 సంవత్సరపు వేలూరు కలహమునకు దారితీసినవి. తమిళనాడులో ఆంగ్లేయులకు వ్యతిరేకముగా జరిగిన ఈ ప్రారంభకాల తిరుగుబాట్లను గురించి ఈ పాఠములో తెలుసుకొనెదము.

6.1 ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ప్రాంతీయ పాలకుల ప్రతిఘటనలు

అ) పాళయం మరియు పాలేగారులు

'పాళయం' అనే పదానికి ఒక సంస్థానము, సైనిక శిబిరం లేదా చిన్న రాజ్యం అని అర్థం. 'పాలేగారులు' (వీరిని ఆంగ్లేయులు పాలిగర్ (Polygar) అని పిలిచిరి) అను తమిళ పదం గొప్ప సార్వభౌమాధికారం కలిగిన చక్రవర్తులకు కప్పము చెల్లించు చిన్న సామంత రాజులను సూచించును. ఈ పాలెగారుల వ్యవస్థలో ఒక వ్యక్తి చేసిన సైనిక సేవను గుర్తించి వారి ఆధీనమునకు పాళయమును ఇవ్వబడినది. వరంగల్‌కు చెందిన కాకతీయ రాజైన ప్రతాపరుద్రుని పరిపాలనా కాలంలో ఈ పాలెగారుల వ్యవస్థ ఆచరణలో ఉండినది. మధురై నాయకులుగా 1529లో పదవి చేపట్టిన విశ్వనాథ నాయకుడు తన మంత్రి అయిన అరియనాథర్ సహాయముతో తమిళనాడునందు ఈ వ్యవస్థను పరిచయం చేసెను. వంశపారంపర్యంగా 72 పాలేగార్లు ఉండియుండవచ్చును.

పాలేగారులు పన్నులు వసూలు చేయుట, భూభాగములను నిర్వహించుట, వివాదాలను పరిష్కరించుట మరియు శాంతిభద్రతలను కాపాడటంలో స్వేచ్ఛగా విధులను నిర్వహించిరి. వారి పోలీసు విధులను "పడికావల్" లేదా "అరసు కావల్" అని పిలిచిరి. అనేక సందర్భాలలో నాయక్ పరిపాలకులకు తమ రాజ్యమును రక్షించుకోవడంలో పాలేగారులు తోడ్పడిరి. రాజు మరియు పాలేగారుల మధ్య ఉన్న మంచి వ్యక్తిగత సంబంధం మరియు అవగాహన ఈ వ్యవస్థను మధురై నాయకుల కాలము నుండి బ్రిటీష్‌వారు ఈ రాజ్యములను స్వాధీనం చేసుకునేంత వరకు సుమారు 200 సంవత్సరాలు కొనసాగినది.

10th_History_Unit_6.indd 66 27-01-2023 12:26:01

తూర్పు మరియు పశ్చిమ పాళయములు

నాయకరాజులచే రూపొందించబడిన 72 పాలేగారులలో తూర్పు మరియు పశ్చిమ అను రెండు ప్రముఖ విభాగములు కలవు. తూర్పు పాళయంలో సాత్తూరు, నాగలాపురం, ఎట్టయాపురం మరియు పాంచాలంకురిచ్చి మొదలగునవి, పశ్చిమ పాళయంలో ఊత్తుమలై, తలైవన్ కోట్టై, నడువకురిచ్చి, సింగంపట్టి మరియు సేత్తూరు మరియు ఉండెను.

6.2 పాలేగారుల తిరుగుబాట్లు (1755 - 1801)

(అ) పులిదేవర్ తిరుగుబాటు (1755 - 1767)

కర్నల్ హెరాన్ నాయకత్వంలోని కంపెనీ సైన్యముతో మార్చి 1755 లో మహపుజ్‌ఖాన్ (ఆర్కాట్ నవాబు సహోదరుడు) తిరునల్వేలికి వెళ్ళెను. వీరు మధురైను సులభంగా ఆక్రమించుకొనిరి. కంపెనీకి అవిధేయత చూపి ంచిన పులిదేవర్‌ను అణిచివేయుటకు కర్నల్ హెరాన్ నియమించబడెను. పశ్చిమ భాగంలో ఉన్న పాలేగారులలో పులిదేవర్ ఎక్కువ ప్రాబల్యం కలిగియుండెను. ఫిరంగుల కొరత, సహాయకులు మరియు సైనికులకు వేతనం చెల్లించవలసిన అవసరం ఉన్నందున కర్నల్ హెరాన్ తన ప్రణాళికను వదిలి మదురైకు తిరిగి వెళ్ళెను. ఈ కారణంగా కంపెనీ యాజమాన్యం అతనిని వెనుకకు పిలిపించి, విధుల నుండి తొలగించబడెను.



పులిదేవర్

ఆంగ్లేయుల శత్రువులతో సమాఖ్య మరియు మిత్రపక్షాల కూటమి

నవాబు చందాసాహెబ్ ఏజెంట్లుగా పనిచేయుచున్న మియాన, ముడిమయ్యా మరియు నబిఖాన్‌కట్టక్ అను ముగ్గురు పఠాన్ అధికారులు మధురై మరియు తిరునల్వేలి ప్రాంతములలో బాధ్యత వహించిరి. వారు ఆర్కాట్ నవాబైన మహమ్మద్ అలికి వ్యతిరేకముగా తమిళ పాలేగారులకు మద్దతు పలికిరి. పులిదేవర్ వారితో సన్నిహిత సంబంధాలు ఏర్పరచుకొనెను. అదేవిధముగా పులిదేవర్ ఆంగ్లేయులకు వ్యతిరేకంగా పోరాడుటకు పాలెగారుల సమాఖ్యను ఏర్పాటు చేసెను. శివగిరి పాలేగారులు తప్ప మిగిలిన అన్నీ మరవర్ పాళయములు ఆయనకు మద్దతు పలికినవి. ఎట్టయాపురం, పాంచాలంకురిచ్చి కూడా ఈ కూటమిలో చేరలేదు. పిదప ఆంగ్లేయులు రామనాథపురం మరియు పుదుక్కోట్టై రాజుల మద్ధతును పొందిరి. పులిదేవర్ మైసూరుకు చెందిన హైదర్‌అలీ మరియు ఫ్రెంచి వారి మద్ధతును పొందుటకు ప్రయత్నించెను. అప్పటికే మరాఠాలతో తీవ్రమైన ఘర్షణలో యుండినందున హైదర్ అలీ పులిదేవరకు సహాయము చేయలేకపోయెను.

కలకాడు యుద్ధం

నవాబు అదనపు సైన్యమును మహపుజ్‌ఖాన్‌కు పంపించుట ద్వారా తిరునెల్వేలికి పోవు సైన్యమును పటిష్టపరిచెను. కంపెనీ యొక్క 1000 మంది సిపాయిలతో పాటు నవాబు పంపిన 600 మందికి పైబడిన సిపాయిలను మహపుజ్‌ఖాన్ పొందెను. కర్ణాటక ప్రాంతం నుండి అశ్వదళము మరియు కాల్బలము కూడా ఆయనకు సహాయపడినవి. మహపుజ్‌ఖాన్ కలకాడు ప్రాంతంలో తన దళాలను మోహరించడానికి ముందే ట్రావంకోర్ (తిరువనంతపురము) యొక్క 2000 మంది సైనికులు పులిదేవర్ దళాలతో చేరినవి. కలకాడులో జరిగిన యుద్ధంలో మహపుజ్‌ఖాన్ దళాలు ఓడించబడినవి.

యూసఫ్ ఖాన్ మరియు పులిదేవర్

పులిదేవర్ నేతృత్వములోని పాలేగారుల వ్యవస్థీకృతమైన వ్యతిరేకులు తిరునెల్వేలి వ్యవహారములో బ్రిటీష్‌వారు నేరుగా జోక్యం చేసుకోవడానికి అవకాశాన్ని ఏర్పరచినవి. ట్రావంకూర్ రాజుల మద్దతుతో 1756 నుండి 1763 మధ్య కాలంలో పులిదేవర్ నేతృత్వంలోని తిరునల్వేలి పాలెగారులు నవాబు అధికారాన్ని ఎదిరించడమే వారి యొక్క ప్రధాన ఉద్దేశముగా కలిగియుండిరి. కంపెనీచే పంపబడిన యూసుఫ్ ఖాన్ (మరుదు నాయకం అను ఇతనిని ఇస్లాం మత మార్పిడి తర్వాత ఖాన్‌సాహెబ్ అని కూడా పిలిచిరి) తిరుచ్చిరాపల్లి నుండి తాను ఎదురుచూచిన పెద్ద ఫిరంగులు మరియు మందుగుండులు వచ్చు చేరునంతవరకు పులి దేవర్‌పై దాడి చేయుటకు సిద్ధము కాకుండెను. ఫ్రెంచి సైన్యముతో ఒక వైపు, హైదర్‌అలీ మరియు మరాఠాలతో మరోవైపు ఆంగ్లేయులు యుద్ధంలో తీరికలేకుండా ఉన్నందువలన ఫిరంగిదళం 1760 సెప్టెంబర్ లో వచ్చి చేరెను. యూసఫ్ ఖాన్ నెర్కట్టుంసేవల్ కోటను ముట్టడించుటకు జరిపిన ఈ పోరాటం రెండు నెలల వరకు కొనసాగెను. మే 16, 1761 న పులిదేవర్ యొక్క మూడు ప్రధాన కోటలు (నెర్కట్టుంసేవల్, వాసుదేవనల్లూరు మరియు పణ్ణెయూర్) యూసఫ్‌ఖాన్ ఆధీనములోనికి వచ్చెను.

10th_History_Unit_6.indd 67 27-01-2023 12:26:01

అదేసమయములో పాండిచ్చేరిని ఆక్రమించిన ఆంగ్లేయులు ఫ్రెంచి ఆధిపత్యాన్ని పూర్తిగా తొలగించారు. దీని ఫలితంగా ఫ్రెంచి వారి మద్దతు లభించదు అని తెలుసుకొన్న పాలేయగారుల కూటమి ఐక్యత విడిపోయినది. దీనితో ట్రావంకూర్, సేత్తూర్, ఊత్తుమలై మరియు సురండై అను ప్రాంతములు వ్యతిరేక కూటమికి తమ మద్దతును మార్చుకొనిరి. కంపెనీ పరిపాలనకు సమాచారం ఇవ్వకుండా పాలేగారులతో చర్చలు జరిపినందుకుగాను యూసఫ్‌ఖాన్‌పై నమ్మకద్రోహ నేరము మోపి 1764లో ఉరితీసిరి.

పులిదేవర్ పతనం

ఖాన్ సాహెబ్ మరణాంతరం రాజ్యాన్ని కోల్పోయిన పులిదేవర్, 1764వ సం॥లో నెర్కట్టుంసేవల్‌ను మరలా వశపరచుకొనెను. అయినప్పటికీ అతను 1767 లో కాంప్‌బెల్ చేతిలో ఓడిపోయెను. తప్పించుకొన్న అతడు రాజ్యహీనుడైన స్థితిలోనే మరణించెను.

ఒండివీరన్ : ఒండివీరన్, పులిదేవర్ యొక్క సైనిక విభాగాలలోని ఒక విభాగానికి నాయకత్వం వహించియుండిరి. ఇతను పులిదేవర్‌తో చేరి పోరాటాలలో కంపెనీ యొక్క సైన్యానికి ఎక్కువ నష్టాన్ని కలిగించారు. మౌఖిక ప్రచారం ప్రకారం ఒక యుద్ధంలో ఇతని చేయిని ఖండించబడినందున పులిదేవర్ ఎక్కువ బాదింపడినట్లుగా తెలియుచున్నది. కాని ఒండివీరన్ ఇది కోటలో ప్రవేశించి అనేక తలలను ఖండించినందులకు తనకు లభించిన బహుమతి అని పేర్కొనెను.

(ఆ) వేలునాచ్చియార్ (1730-1796)

రామనాథపురం రాజైన సెల్లముత్తు సేథుపతికి 1703లో జన్మించిన ఏకైక కుమార్తె వేలునాచ్చియార్. రాజుకు మగ సంతానం లేదు. రాజకుటుంబముచే ఆత్మరక్షణ కళలైన వళరి, కర్రసాము మరియు యుద్ధ ఆయుధాలను ఉపయోగించుటలో శిక్షణ పొందినది. ఆంగ్లము, ఫ్రెంచి మరియు ఉర్దూ వంటి భాషలు నేర్చుకొనెను. గుర్రపు స్వారీ మరియు విలువిద్యలో ప్రావీణ్యము కలిగియుండెను.

తన 16 వ వయస్సులో శివగంగై రాజైన ముత్తువడుగర్‌ను వివాహము చేసుకొనెను. వెల్లాచ్చినాచ్చియార్ అను కుమార్తెను కలిగియుండెను. 1772లో ఆర్కాట్ నవాబు మరియు లెఫ్టినెంట్ కర్నల్ బాన్‌జోర్ నాయకత్వంలో కంపెనీ సైన్యము కలిసి కాళైయర్ కోవిల్ అంతఃపురముపై దాడి చేసిరి. ఆ యుద్ధంలో ముత్తువడుగర్ చంపబడెను. తన కుమార్తెతో పాటు వేలునాచ్చియార్ తప్పించుకొని, గోపాలనాయకర్ రక్షణలో దిండుగల్‌కు సమీపంలో ఉన్న విరూపాచ్చిలో 8 సంవత్సరములు గడిపిరి.



వేలునాచ్చియార్

ఆమె అజ్ఞాతంలో ఉన్నప్పుడు ఒక సైనిక విభాగమును ఏర్పరుచుకొనుటయేకాక హైదర్‌అలీతోను కూటమిని ఏర్పాటు చేసుకొనెను. వేలునాచ్చియార్ తరపున హైదర్‌అలీకి, దళపతి తాండవరాయర్ వ్రాసిన లేఖలో, ఆంగ్లేయులను ఓడించుటకు 5000 మంది కాల్బలము, 5000 మంది అశ్వదళమును పంపమని కోరెను. వేలునాచ్చియార్ ఉర్దూ భాషలో తూర్పు ఇండియా వర్తక సంఘముతో గల సమస్యలను లేఖలో వివరించెను. ఇంకను ఆంగ్లేయులను ఓడించవలెనని తనకు గల దృఢ నిశ్చయాన్ని స్పష్టంగా తెలిపెను. ఆమె మనోధైర్యాన్ని మెచ్చుకొన్న హైదర్ అలీ తన దిండుక్కల్ కోట సైన్యాధిపతియైన సయ్యద్‌కు వేలునాచ్చియార్‌కు కావలసిన సైనిక సహాయము అందించమని ఆజ్ఞ జారీచేసెను.

విరూపాచ్చి పాలెగారు గోపాల నాయక్ : గోపాల నాయకర్ నాయకత్వములోని ప్రసిద్ధ దిండుక్కల్ కూటమిలో (Dindugal league) మణపారైకు చెందిన లక్ష్మీ నాయకర్ మరియు దేవదానపట్టికి చెందిన పూజైనాయకర్‌లు ఉండిరి. తన స్నేహాన్ని వ్యక్తీకరించడానికి ఒక మంచి సమూహాన్ని పంపిన టిప్పుసుల్తాన్ ద్వారా గోపాల నాయకర్ స్ఫూర్తి పొందెను. అతను కోయంబత్తూరులో బ్రిటీష్ వారిని వ్యతిరేకించాడు. తరువాత కట్టబొమ్మన్ సోదరుడైన ఊమదురైతో చేరెను. అతడు స్థానిక వ్యవసాయదారులు సహాయముతో ఆనైమల కొండలందు తీవ్ర పోరాటము చేసెను. అయినప్పటికీ 1801లో గోపాల నాయకుడు బ్రిటీషు సైన్యముచే ఓడింపబడెను.

వేలునాచ్చియార్ బ్రిటీషు వారి ఆయుధములు ఉన్న స్థలములను గురించి తెలుసుకొనుటకు గూఢాచారులను నియమించెను. గోపాల నాయకుడు మరియు హైదర్‌అలీ సైనిక సహాయముతో ఆమె శివగంగైనను తిరిగి స్వాధీన పరచుకొనెను. మరుదు సోదరుల సహాయంతో ఆమె రాణిగా పట్టాభిషేకం

10th_History_Unit_6.indd 68 27-01-2023 12:26:01

చేసుకొనెను. భారతదేశములో ఆంగ్లేయుల వలసవాద ఆధిక్యాన్ని వ్యతిరేకించిన మొదటి మహిళా పాలకురాలు లేదా రాణి అన్న గౌరవం వేలునాచ్చియార్‌కు మాత్రమే దక్కుతుంది.

వేలునాచ్చియార్ నమ్మకమైన స్నేహితురాలుగా ఖ్యాతి పొందిన కుయిలీ, ఉడైయాళ్ అను మహిళా సైనిక విభాగమునకు నాయకత్వం వహించినట్లు చెప్పబడుచున్నది. కుయిలీ గురించి సమాచారాన్ని చెప్పనందుకు చంపబడిన మహిళా గొర్రెల కాపరి పేరు. ఉడైయాళ్ కుయిలీ తనకుతానే నిప్పంటించుకొని బ్రిటీషు ఆయుధశాలలో ప్రవేశించి (1780 సం॥) ఆయుధాలను నాశనము చేసినట్లుగా తెలియుచున్నది.



కుయిలి

(ఇ) వీరపాండ్య కట్టబొమ్మన్ తిరుగుబాటు – 1790-1799

తన తండ్రియైన జగవీరపాండ్య కట్టబొమ్మన్ మరణానంతరము పాంచాలంకురిచ్చికి పాలేగారుగా కట్టబొమ్మన్ 30 సం॥ ఏట పదవికి వచ్చెను. కంపెనీ నిర్వాహకులైన జేమ్స్ లండన్ మరియు కోలిన్ జాక్సన్ అతనిని శాంత స్వభావము కలిగిన వ్యక్తిగా భావించిరి.



కట్టబొమ్మన్

తరువాత జరిగిన కొన్ని సంఘటనల వలన కట్టబొమ్మన్ మరియు తూర్పు ఇండియా వర్తక సంఘమునకు మధ్య విభేదాలు ఏర్పడినవి. 1781లో తూర్పు ఇండియా వర్తక సంఘముతో నవాబు ఏర్పరచుకొనిన ఒడంబడిక ప్రకారము మైసూరుకు చెందిన టిప్పుసుల్తాన్‌తో ఆర్కాట్ నవాబు యుద్ధము చేయునప్పుడు కర్ణాటక ప్రాంతములో పన్ను వసూలు మరియు నిర్వహణ కంపెనీ యొక్క పూర్తి ఆధీనమునకు పోవు స్థితి ఏర్పడినది.

వసూలు చేయబడిన పన్నులో 6 లో ఒక భాగం (1/6) నవాబు కుటుంబ నిర్వహణ కొరకు కేటాయించబడినది. ఈ విధముగా పాంచాలంకురిచ్చి నుండి పన్నులు వసూలు చేసే హక్కును కంపెనీ పొందియుండెను. అన్ని పాళయముల నుండి పన్నులు వసూలు చేయడానికి కంపెనీ కలెక్టర్లను నియమించెను. కలెక్టర్లు పాలేయగారులను అవమానించడంతోపాటు పన్నులను వసూలు చేయుటకు సైన్యమును ఉపయోగించిరి. ఇదియే కట్టబొమ్మన్‌కు మరియు కంపెనీకి మధ్య వివాదానికి కారణమైనది.

జాక్సన్‌తో కట్టబొమ్మన్ ఘర్షణ

కట్టబొమ్మన్ నుండి వసూలు రాబడి చేయవలసిన భూమి పన్ను బకాయిలు 1798లో 3310 పగోడాలుగా ఉండెను. వీటిని వసూలు చేయడానికి జాక్సన్ అను అహంకారం కలిగిన కలెక్టర్ సైన్యమును పంపడానికి ప్రయత్నించినప్పుడు మద్రాసు ప్రభుత్వం దానిని అనుమతించలేదు. ఆగస్టు 18, 1798లో రామనాథపురములో తనను వచ్చి కలవమని జాక్సన్ కట్టబొమ్మన్‌ను ఆదేశించెను. కాని కట్టబొమ్మన్ జాక్సన్‌ను కలవడానికి చేసిన ప్రయత్నము ఫలించలేదు. కుట్రాలం మరియు శ్రీవిల్లిపుత్తూరుల వద్ద జాక్సన్ కట్టబొమ్మన్‌ను కలవడానికి నిరాకరించెను. చివరిగా వీరిరువురి సమావేశానికి అనుమతి మంజూరు చేయబడి సెప్టెంబర్ 19, 1798న కట్టబొమ్మన్ జాక్సన్‌ను రామనాథపురంలో కలిసెను. అహంకారానికి ప్రతిరూపమైన జాక్సన్ ముందు కట్టబొమ్మన్ 3 గంటల పాటు నిలిచియుండెనని చెప్పబడుచున్నది. ఆపదను గ్రహించిన కట్టబొమ్మన్ తన మంత్రి శివసుబ్రమణ్యముతో కలిసి తప్పించుకొనుటకు ప్రయత్నించెను. అకస్మాత్తుగా ఊమదురై తన అనుచరులతో కోటలోనికి ప్రవేశించి కట్టబొమ్మన్‌ను తప్పించెను. రామనాథపురం కోట గేటు వద్ద జరిగిన ఘర్షణలో లెఫ్టినెంట్ క్లార్క్‌తో సహా మరికొంతమంది చంపబడిరి. శివసుబ్రమణ్యమును చెఱసాలలో ఉంచిరి.

మదరాసు కౌన్సిల్ ముందు హాజరు అగుట

పాంచాలంకురిచ్చికి తిరిగివచ్చిన కట్టబొమ్మన్ కలెక్టర్ జాక్సన్ తనను ఏ విధంగా అవమానపరచెనని, మదరాసు కౌన్సిల్‌కు తెలియజేసెను. విలియం బ్రౌన్, విలియం వోరం మరియు జాన్ కాసమేజర్‌లు సభ్యులుగా కలిగిన కమిటీ ముందు హాజరుకావాలని కట్టబొమ్మన్‌ను మదరాసు కౌన్సిల్ కోరినది. ఇంతలో గవర్నర్ ఎడ్వర్డ్ క్లైవ్ శివసుబ్రమణ్యమును చెఱసాల నుండి విడుదల చేయవలయునని మరియు కలెక్టర్ జాక్సన్‌ను పదవి నుండి తొలగించాలని ఆదేశించెను. కట్టబొమ్మన్ డిసెంబర్ 15, 1798న ఆ కమిటీ ముందు హాజరై రామనాథపురంలో జరిగిన విషయములను వివరించెను.

10th_History_Unit_6.indd 69 27-01-2023 12:26:01

కట్టబొమ్మన్ దోషి కాదని కౌన్సిల్ నిర్ణయించెను.జాక్సన్‌ను పదవి నుండి శాశ్వతంగా తొలగించి, అతనికి బదులుగా S.R. లూషింగ్‌టన్‌ను కొత్త కలెక్టర్‌గా నియమించిరి. కట్టబొమ్మన్ పన్ను నిలువలో 1080 పగోడాలు మినహా మిగిలిన బకాయిలను చెల్లించెను.

కట్టబొమ్మన్ మరియు పాలేగారుల కూటమి

ఇంతలో, శివగంగైకు చెందిన మరుదు పాండియర్ ఆంగ్లేయులకు వ్యతిరేకముగా దక్షిణ భారతదేశ సమాఖ్యను ఏర్పరచెను. ఇందులో దిండుక్కల్‌కు చెందిన గోపాల నాయకుడు, ఆనమలైకు చెందిన యదుల్ నాయకర్ వంటి ఇరుగు పొరుగు పాలెగారులతో మరుదుపాండియర్ ఈ కూటమికి నాయకత్వము వహించి, తిరుచ్చిరాపల్లి ప్రకటన రూపొందించిరి. ఈ కూటమికి కట్టబొమ్మన్ ఆసక్తిని కనబరచెను. కట్టబొమ్మన్‌ను మరుదు సోదరులతో కలవకుండా లూషింగ్‌టన్ అడ్డుకొనెను. కాని మరుదు సోదరులు మరియు కట్టబొమ్మన్ సంయుక్తంగా ఆంగ్లేయులను ఎదురించుటకు నిర్ణయించుకొనిరి. కట్టబొమ్మన్ తన ప్రాబల్యమును ఉపయోగించి శివగిరి పాలేగారును తమతో చేర్చుకోవడానికి ప్రయత్నించెను. కాని వారు దానికి నిరాకరించిరి. కాబట్టి కట్టబొమ్మన్ శివగిరి వైపు ముందుకు సాగెను. శివగిరి పాళయంవారు కంపెనీకి కప్పము కట్టుచుండిరి. కావున కట్టబొమ్మన్ శివగిరి వైపు సైన్యాన్ని మరలించడం తమకు విడిచిన సవాలుగా కంపెనీ వారు భావించిరి. కంపెనీ వారు తమ సైన్యాన్ని తిరునెల్వేలి వైపు వెళ్ళమని ఆదేశించిరి.

పాంచాలంకురిచ్చి ముట్టడి

మే 1799లో మదరాసులో ఉన్న వెల్లస్లీ ప్రభువు తిరుచ్చిరాపల్లి, తంజావూరు మరియు మధురై నుండి తిరునెల్వేలి వైపుగా తన సైన్యమును వెళ్ళాలని ఆదేశించెను.



పాంచాలంకురిచ్చి కోట

వహించెను. ట్రావంకూర్ సైన్యము కూడా బ్రిటీష్ వారితో చేరెను. కట్టబొమ్మన్‌ను లొంగిపొమ్మని సెప్టెంబర్ 1, 1799లో కడపటి హెచ్చరిక జారీ చేయబడెను. కట్టబొమ్మన్ నుండి సమాధానం రానందున బన్నెర్‌మాన్ అతని కోటపై దాడి చేసెను. బన్నెర్‌మాన్ సెప్టెంబర్ 5న తన పూర్తి సైన్యమును పాంచాలంకురిచ్చికి తరలించెను. వారు కోటకు గల అన్ని సమాచార వ్యవస్థలను తొలగించిరి. కట్టబొమ్మన్‌ను లొంగిపోవాలని కోరుతూ సందేశం ఇవ్వడానికి బన్నెర్‌మాన్ రామలింగనార్‌ను నియమించెను. కట్టబొమ్మన్ దానిని నిరాకరించెను. రామలింగనార్ కోట యొక్క అన్ని రహస్యములను సేకరించెను. వాటిని ఆధారంగా చేసుకొని బన్నెర్‌మాన్ కోటను ముట్టడించడానికి ఒక ప్రణాళికను రూపొందించెను. కల్లర్‌పట్టిలో జరిగిన ఘర్షణయందు శివసుబ్రమణియర్‌ను బంధించిరి.

కట్టబొమ్మన్‌ను ఉరితీయుట

కట్టబొమ్మన్ పుదుక్కోట్టైకు తప్పించుకొని పారిపోయెను. బ్రిటీషువారు అతనిని పట్టించువారికి బహుమతిని ప్రకటించిరి. ఎట్టయాపురం మరియు పుదుక్కోట్టై రాజుల నమ్మకద్రోహంతో చివరికి కట్టబొమ్మన్‌ను బంధించిరి. శివసుబ్రమణియర్‌ను. నాగలాపురంలో సెప్టెంబర్ 13న ఉరితీసిరి. బన్నెర్‌మాన్ విచారణ పేరిట ఒక పరిహాస నాటకమును పాలేగారుల ముందు అక్టోబర్ 16న నడిపించెను. ఆ విచారణలో కట్టబొమ్మన్ తనపై మోపిన అన్ని నేరములనుఒప్పుకొనెను. తిరునల్వేలికి సమీపంలో ఉన్న కయత్తార్‌లో గల పాత కోట ముందు ఉండిన చింతమానుకు సహపాలేగారుల ఎదుట కట్టబొమ్మన్ ఉరితీయబడెను. ఈ విధముగా ప్రసిద్ధిగాంచిన పాంచాలంకురిచ్చి పాలేగారైన కట్టబొమ్మన్ జీవితం అంతమైనది. నేటికీ అతనిపై వ్రాయబడిన జానపద గీతాలు ప్రజల మధ్య అతని జ్ఞాపకములు చిరస్థాయిగా నిలిచియున్నవి.

(ఈ) మరుదు సోదరులు

పెరియ మరుదు అనబడు వెళ్ళ మరుదు (1748–1801), అతని తమ్ముడైన చిన్న మరుదు (1753–1801) శివగంగైకి చెందిన ముత్తువడుగనాథర్ యొక్క సమర్థవంతమైన సైన్యాధిపతులు. కాళయర్ కోవిల్ యుద్ధములో ముత్తువడుగనాథర్ మరణించిన తరువాత, మరుదు సోదరులు వేలునాచ్చియార్ మరలా సింహాసనాన్ని అధిష్టించుటకు మిక్కిలి తోడ్పడిరి. 18వ శతాబ్దం చివరి సంవత్సరములలో మరుదు సోదరులు ఆంగ్లేయులను

10th_History_Unit_6.indd 70 27-01-2023 12:26:01

ఎదిరించుటకు ప్రణాళికను రూపొందించిరి. కట్టబొమ్మన్ మరణానంతరము అతని తమ్ముడు ఊమదురైతో కలిసి పనిచేసిరి. వారు నవాబుకు చెందిన ధాన్యాగారములను దోచుకోవడముతోపాటు కంపెనీ సైన్యమునకు అధిక నష్టాన్ని కలిగించిరి.



మరుదు సోదరులు

మరుదు సోదరుల తిరుగుబాటు (1800 – 1801)

1799లో కట్టబొమ్మన్ యొక్క తిరుగుబాటు అణచివేయబడినప్పటికీ, 1800లో మరలా తిరుగుబాటు ప్రారంభమైనది. ఆంగ్లేయులు తమ రికార్డులలో దీనిని రెండవ పాలేగారుల యుద్ధము అని పేర్కొనిరి. ఈ యుద్ధము శివగంగైకు చెందిన మరుదుపాండియన్, దిండుక్కల్‌కు చెందిన గోపాలనాయకర్, మలబార్‌కు చెందిన కేరళవర్మ మరియు మైసూరుకు చెందిన కృష్ణప్ప నాయక్, ధూండాజి కూటమి నాయకత్వంలో జరిగినది. ఏప్రిల్ 1800 సం॥ లో వారు విరుపాచ్చిలో కలుసుకొని ఆంగ్లేయులకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేయుటకు నిర్ణయించిరి. కోయంబత్తూరులో జూన్ 1800 సం॥ లో జరిగిన తిరుగుబాటు అతిత్వరలోనే రామనాథపురం మరియు మధురై వరకు వ్యాపించినది.పరిస్థితిని తెలుసుకొన్న కంపెనీ, మలబారుకు చెందిన కేరళ వర్మ, మైసూరుకు చెందిన కృష్ణప్ప నాయకుడు మరియు మరికొంత మందిపై యుద్ధమును ప్రకటించినది. కోయంబత్తూరు, సత్యమంగళం మరియు తారాపురం ప్రాంతముల పాలేగార్లు పట్టుబడి ఉరితీయబడిరి.

కట్టబొమ్మన్ సోదరులైన ఊమధురై, సెవత్తయ్య ఫిబ్రవరి 1801 సం॥ లో పాళయంకోటై జైలు నుండి తప్పించుకొని కముదిలో తలదాచుకొనియుండుటను తెలుసుకొన్న చిన్న మరుదు వారిని తన రాజధానియైన సిరువయల్‌కు తీసుకొని వెళ్ళెను. పాంచాలంకురిచ్చి కోటను అతి తక్కువ కాలములో పునర్నిర్మించబడినది. కాలిన్ మెకాలే నాయకత్వములో బ్రిటీషు సైన్యము ఏప్రిల్ నెలలో మళ్ళీ కోటను ముట్టడించుట వలన మరుదు సోదరులు శివగంగైలో ఆశ్రయము పొందిరి. తప్పించుకొన్నవారిని (ఊమదురై, సెవత్తయ్యా) అప్పగించమని మరుదు సోదరులకు ఆంగ్లేయులు ఆజ్ఞాపించిరి. కాని వారు నిరాకరించిరి. కర్నల్ అగ్న్యూ శివగంగైపై దండెత్తిరి. జూన్ 1801 సం॥ లో మరుదు సోదరులు రాజ్య స్వాతంత్ర్యముపై ఒక ప్రకటనను వెలువరించిరి. ఇదియే "తిరుచ్చిరాపల్లి ప్రకటన" గా పిలవబడుచున్నది

1801 ప్రకటన (తిరుచ్చిరాపల్లి ప్రకటన)

ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ప్రాంతీయ, జాతి, కుల, మత భేదాలను మరచి భారతీయ ప్రజలను ఐక్యపరచడానికి మొట్టమొదటిగా ఇవ్వబడిన పిలుపునే 1801 ప్రకటన అని అంటారు. ఈ ప్రకటన తిరుచ్చిలోని నవాబు కోట గోడలపై, శ్రీరంగం దేవాలయం యొక్కప్రహరీ గోడలపై అంటించబడినది. ఆంగ్లేయులకు వ్యతిరేకముగా పోరాడుటకు అనేక తమిళదేశపు పాలేగారులు ఒకటిగా చేరిరి. చిన్న మరుదు సుమారు 20,000 మందిని ఆంగ్లేయులకు వ్యతిరేకముగా ఒకటిగా చేర్చెను. బెంగాలు, సిలోన్, మలయా వంటి ప్రాంతములలో నిలిపియున్న ఆంగ్లేయ సైన్యములు శీఘ్రంగా వచ్చిచేరినవి. పుదుక్కోట్టై, ఎట్టయాపురం మరియు తంజావూరుకు చెందిన రాజులు ఆంగ్లేయులతో చేతులు కలిపిరి. ఆంగ్లేయుల విభజించు–పాలించు విధానం అను యుక్తి పాలేగారుల సైన్యములో త్వరగా విభేదాలను ఏర్పరచినది.

శివగంగై పతనము

మే 1801లో ఆంగ్లేయులు తంజావూరు మరియు తిరుచ్చిరాపల్లిలోని తిరుగుబాటుదారులపై దాడి చేసిరి. తిరుగుబాటుదారులు పిరన్‌మలై కాళయర్‌కోవిల్‌లలో తలదాచుకొన్నారు. వారు మరలా ఆంగ్లేయ సైన్యముచే ఓడించబడిరి. చివరికి, పటిష్టమైన సైనికబలం మరియు సమర్థవంతమైన నాయకత్వం కల్గిన ఆంగ్లేయ కంపెనీ విజయం సాధించినది. తిరుగుబాటు విఫలమైనందున 1801లో శివగంగైను స్వాధీనం చేసుకొనిరి. అక్టోబర్ 24, 1801న రామనాథపురం సమీపంలోని తిరుపత్తూర్ కోటలో మరుదు సోదరులను ఉరితీసిరి. నవంబర్ 16, 1801న పాంచాలంకురుచ్చి వద్ద ఊమదురై మరియు సెవత్తయ్యను బంధించి శిరచ్ఛేదము చేసిరి. తిరుగుబాటుదారులలో 73 మందిని బంధించి మలయాలోని పినాంగ్‌కు దేశ బహిష్కరణ చేయబడిరి. పాలేగారులు ఓడిపోయినప్పటికీ వారి ధైర్యము, త్యాగము భవిష్యత్ తరాలవారికి స్ఫూర్తిని కలిగించుచున్నది. అందువలన మరుదు సోదరుల తిరుగుబాటు దక్షిణ భారతదేశ

10th_History_Unit_6.indd 71 27-01-2023 12:26:01

తిరుగుబాటు అని పిలువడంతోపాటు తమిళనాడు చరిత్రలో ఒక ప్రత్యేక స్థానాన్ని కలిగియున్నది.

కర్ణాటక ఒప్పందము - 1801

1799 మరియు 1800 - 1801 పాలేగారుల తిరుగుబాటు అణచి వేయబడినందు వలన తమిళనాడులోని అందరి స్థానిక నాయకుల ఆంగ్లేయ వ్యతిరేక భావనలు నిరుత్సాహపరచబడినవి. జూలై 31, 1801 నాటి కర్ణాటక ఒప్పంద నిబంధనల ప్రకారము బ్రిటీషువారు తమిళనాడుపై ప్రత్యక్ష నియంత్రణను చేపట్టుటతోపాటు పాలేగారుల అన్ని కోటలను కూల్చివేసి, వారి సైన్యాన్ని రద్దుపరచడం ద్వారా పాలేగారుల వ్యవస్థను ముగింపుకు తెచ్చిరి.

(ఉ) ధీరన్ చిన్నమలై (1756-1805)

తీర్థగిరి అను పేరుతో 1756లో ధీరన్ చిన్నమలై జన్మించెను. ఇతడు సిలంబు, విలువిద్య, గుర్రపుస్వారీతోపాటు నవీన యుద్ధ తంత్రము లలోను శిక్షణ పొందియుండెను. కొంగు ప్రాంతములో కుటుంబ మరియు భూవివాదాలను పరిష్కరించడంలో పాల్గొనెను. ఆ ప్రాంతము మైసూరు సుల్తాను నియంత్రణలో ఉన్నందున, టిప్పు దివాన్ అయిన ముహమ్మద్ ఆలీచే పన్నులు వసూలు చేయబడుచుండెను. ఒకసారి దివాన్ పన్ను డబ్బుతో మైసూర్‌కు వస్తుండగా తీర్థగిరి అతనిని అడ్డగించి పన్ను మొత్తాన్ని దోచుకొనెను. అతడు మహమ్మద్ ఆలీతో శివగంగైకు మరియు చిన్నమలైకు మధ్యలో ఉన్న "చిన్నమలై"యే పన్ను మొత్తాన్ని దోచుకొనినట్లు తన సుల్తానుకు చెప్పమని సూచించెను. దానితో ఆయనకు "ధీరన్ చిన్నమలై" అని పేరు వచ్చెను. అవమానమునకు గురియైన దివాన్ చిన్నమలైపై దాడిచేయుటకు ఒక బృందమును పంపెను. రెండు సైన్యములు నొయ్యల్ నది ఒడ్డున పోరాటము చేసినవి. దీనిలో చిన్నమలై విజయము సాధించెను.



ధీరన్ చిన్నమలై

టిప్పు మరణము తరువాత చిన్నమలై ఒక కోటను నిర్మించి ఆ స్థలాన్ని వదలకుండా బ్రిటీషువారితో పోరాడెను. అందువల్ల ఆ స్థలాన్ని "ఓడానిలై" అని పిలిచెదరు. అతడు ఆంగ్లేయులకు దొరకకుండా ఉండుటకు గెరిల్లా యుద్ధతంత్రమును అవలంబించెను. చివరికి చిన్నమలైను మరియు అతని సహోదరులను ఆంగ్లేయులు బంధించి సంగగిరి చెరసాలలో ఉంచిరి. ఆంగ్లేయుల పాలనను అంగీకరించమని అడిగినప్పుడు వారు నిరాకరించడంతో, వారిని జూలై 31, 1805న సంగగిరి కోట పైభాగంలో ఉరితీసిరి.

6.3 వేలూరు కలహము - 1806

దక్షిణ తమిళనాడులో పాలేగారులందరిని అణచివేయుటకు ముందుగానే, తూర్పు ఇండియా వర్తక సంఘము 1792లో టిప్పుతో జరిగిన యుద్ధానంతరం సేలం మరియు దిండుక్కల్ రెవెన్యూ జిల్లాలను పొందినది. 1799లో జరిగిన ఆంగ్లేయ మైసూరు యుద్ధం చివరిలో కోయంబత్తూర్ కంపెనీ పాలనలో చేర్చబడినది. 1798లో తంజావూరు రాజు ఆ ప్రాంతము యొక్క సార్వభౌమ హక్కును ఆంగ్లేయులకు విడిచిపెట్టి అదే సంవత్సరము కప్పము కట్టు స్థితికి దిగజారెను. కట్టబొమ్మన్ వ్యతిరేకత (1799), మరుదు సోదరుల తిరుగుబాటు (1801) వంటి వాటిని అణచివేసిన తరువాత బ్రిటిష్ వారు ఆర్కాట్ నవాబును నమ్మకద్రోహిగా నిందమోపి బలవంతముగా అతనితో ఒక ఒప్పందము కుదుర్చుకొనిరి. 1801లో ఏర్పడిన ఈ ఒప్పందము ప్రకారం నవాబు ఉత్తర ఆర్కాట్, దక్షిణ ఆర్కాటు, తిరుచ్చిరాపల్లి, మధురై మరియు తిరునల్వేలి మొదలగు జిల్లాలను పరిపాలన అధికారంతో పాటు అప్పగించవలెను.

(అ) భారతీయ సైనికుల మనోవేదన

ఇంత జరిగినను ప్రతిఘటనలు తగ్గలేదు. తొలగించబడిన చిన్న చిన్న రాజులు, సామంతరాజులు కంపెనీ పరిపాలనకు వ్యతిరేకంగా జరుపబోవు ప్రణాళికలను తరచుగా యోచన చేయుచుండిరి. దీని ఫలితమే 1806లో జరిగిన వేలూరు కలహము. ఈ కలహము యొక్క ముఖ్య ఉద్దేశం విదేశీ పరిపాలనను తొలగించుటయే. ఆంగ్ల సైన్యములో పని చేయు భారతీయ సిపాయిలకు తక్కువ జీతము మరియు పదోన్నతులలో తక్కువ అవకాశము వంటి అంశాలపై ఆగ్రహం వ్యక్తం చేసిరి. భారతీయ సిపాయిల సామాజిక మరియు మతపరమైన భావాలను ఆంగ్ల అధికారులు గౌరవించకపోవడం వారికిఆగ్రహమును తెప్పించినది. వ్యవసాయ కుటుంబముల నుండి వచ్చిన సిపాయిలకు రైతుల పరిస్థితి కూడా బాధను కలిగించినది. భూమి గుత్తాధిపత్యంలో క్రొత్త విధానములను పరిచయం చేయుట వలన ఏర్పడిన అస్థిరత్వము నుండి 1805లో కరువు ఏర్పడటంతో అనేక సిపాయిల కుటుంబాలు క్లిష్టమైన పరిస్థితులను ఎదుర్కొనవలసి వచ్చినది. టిప్పుసుల్తాన్ యొక్క కుమారులు మరియు వారి కుటుంబ సభ్యులు వేలూరు కోటలో బంధించబడిన సందర్భములో సిపాయిలకు తమ అసంతృప్తిని తెలియపరచు అవకాశము కలిసి వచ్చెను. ఆ

10th_History_Unit_6.indd 72 27-01-2023 12:26:01

సమయంలో ఆంగ్ల సైన్యాధిపతి సర్ జాన్‌క్రాడక్ తీసుకొచ్చిన నూతన సైనిక నిబంధనలు ఈ కలహము ఏర్పడుటకు ఒక ముఖ్య కారణం అయినది.

నూతన సైనిక నిబంధనల ప్రకారం భారతీయ సైనికులు తమ యూనిఫారం దుస్తులు ధరించు సమయమునందు మత చిహ్నములు చెవి పోగులు ధరించరాదని ఆదేశింపబడిరి. వారు గడ్డములను పూర్తిగా క్షవరము చేసుకొనవలెను. సిపాయులందరు తమ మీసములను ఒకేరకముగా ఉంచుకొనవలయునని ఆదేశింపబడిరి. క్రొత్తగా పరిచయం చేయబడిన తలపాగా (టోపి) అగ్గిలో ఆజ్యము పోసినట్లు అయినది. ఇంకను తలపాగాలో జంతు చర్మముతో చేయబడిన కాకేడ్‌ను (Cockade) ఉంచవలెననుట సిపాయిల మధ్య తీవ్ర వ్యతిరేకతను రేకెత్తించినది. ఈ క్రొత్త తలపాగాను ధరించుటలో తమకు అసంతృప్తి ఉండుటను భారతీయ సిపాయిలు ముందుగానే తెలియజేసిరి. కాని కంపెనీ నిర్వాహకము దానిని నిర్లక్ష్యము చేసెను.

(ఆ) తిరుగుబాటు వ్యాప్తి

జూలై 10, 1806 తెల్లవారుజామున ఒకటవ మరియు 23వ సైనిక విభాగములలోని భారతీయ సైనికులు తుపాకుల కాల్పులతో తిరుగుబాటునకు దిగిరి. దీని ఫలితంగా కోట యొక్క రక్షక దళ ఉన్నతాధికారి అయిన కల్నల్ ఫాన్‌కోర్ట్ మొదట బలి అయ్యెను. తరువాత 23వ సైనిక విభాగ అధికారి అయిన కల్నల్ మిక్కారస్ చంపబడెను. కోటను దాటి వెళ్ళుచుండిన మేజర్ ఆర్మ్‌స్ట్రాంగ్ తుపాకీ కాల్పుల శబ్దాన్ని విని పరిస్థితిని తెలుసుకోవడానికి ప్రయత్నించగా అతని శరీరం తూటాలతో నింపబడెను. తరువాత దాదాపు 12 మంది అధికారులు ఒక గంట లోపల చంపబడిరి. వారిలో L.T ఎల్లీ, L.T ఫాప్‌హోమ్ అనువారు ఆంగ్లేయ సైన్య పటాళమునకు (Battalion) చెందినవారు.

గిల్లెస్పీ యొక్క క్రూరత్వం

కోటకు వెలుపలవున్న మేజర్ కూట్స్ ఆర్మాట్ యొక్క అశ్వదళాధిపతియైన కల్నల్ గిల్లెస్పీకు ఈ సమాచారమును చేరవేసెను. కెప్టెన్ యంగ్ నేతృత్వంలోని అశ్వదళముతో కల్నల్ గిల్లెస్పీ ఉదయం 9 గంటలకు కోటను చేరుకొనెను. ఇంతలో విప్లవకారులు టిప్పు సుల్తాన్ పెద్ద కుమారుడైన ఫతెహైదర్‌ను కొత్త రాజుగా ప్రకటించి మైసూరు సుల్తానుల పులిజెండాను కోటపై ఎగురవేసిరి. ఏ యుద్ధ నియమనిబంధనలు అవలంబించక గిల్లెస్పీ సైనికుల తిరుగుబాటును క్రూరంగా అణచివేసెను. ఒక ప్రత్యక్ష సాక్షి ప్రకారం, ఈ తిరుగుబాటును అణచివేయు సమయమునందు కోటలో మాత్రమే సుమారు 800 మంది సిపాయిలు చంపబడిరి. తిరుచ్చిరాపల్లి, వేలూరులోను 600 మంది సైనికులు విచారణ కోసం ఖైదు చేయబడిరి.

(ఇ) తిరుగుబాటు ఫలితములు

న్యాయస్థాన విచారణ తరువాత నేరస్థులుగా నిరూపించబడిన వారిలో 6 మంది పిరంగులకు కట్టివేయబడి చంపబడిరి. 5 మంది తుపాకులచే కాల్చబడిరి. 8 మంది ఉరితీయబడిరి. టిప్పు కుమారులు కలకత్తాకు తరలించుటకు ఆదేశింపబడిరి. విప్లవమును అణచివేసిన అధికారులకు బహుమతులు, పదోన్నతులు ఇవ్వబడినవి. కల్నల్ గిల్లెస్పీకు 7000 పగోడాలు బహుమానముగా ఇవ్వబడినది. కాని సైన్యాధిపతి జాన్‌క్రాడక్ మరియు ఉపసైన్యాధిపతి ఆగ్న్యూ, గవర్నరు విలియం బెంటిక్‌లను విప్లవము జరుగుటకు కారణమైన వారని భావించి వారిని పదవుల నుండి తొలగించి ఇంగ్లాండుకు రప్పించిరి, కొత్త సైనిక నిబంధనలు రద్దు చేయబడినవి.

(ఈ) తిరుగుబాటు యొక్క అంచనా

బయట నుండి ఎటువంటి తక్షణ సహాయం దొరకని కారణంగా వేలూరు తిరుగుబాటు విఫలమయ్యెను. సమీపకాల అధ్యయనాల ప్రకారం మనకు తెలియవచ్చునది ఏమనగా తిరుగుబాటు ఏర్పాట్లను 23వ సైన్య విభాగములోని రెండవ పటాళమునకు చెందిన సుబేదారులైన షేక్ ఆడమ్, షేక్ హమీద్ మరియు జమీందార్ షేక్ హుస్సేన్, ఒకటవ సైన్య విభాగములోని 1వ పటాళమునకు చెందిన ఇద్దరు సుభేదారులు, జమీందార్ షేక్ కాసిమ్ చక్కగా చేసినట్లు తెలియుచున్నది. 1857 గొప్ప తిరుగుబాటుకైన అన్ని ముందస్తు సూచనలను, హెచ్చరికలను వేలూరు తిరుగుబాటు ఏర్పరచెను. ఒకే వ్యత్యాసము ఏమనగా ఈ తిరుగుబాటు తరువాత ఎటువంటి స్వదేశీ పోరాటములు జరగలేదు. 1806 తిరుగుబాటు అనునది వేలూరు కోటకు మాత్రమే పరిమితము కాలేదు. బళ్ళారి, వాలాజాబాద్, హైదరాబాద్, బెంగళూరు, నందిదుర్గం, సంకరిదుర్గం వంటి ప్రాంతములలోను ఈ తిరుగుబాటు ప్రతిధ్వనించెను.

10th_History_Unit_6.indd 73 27-01-2023 12:26:01



10th_History_Unit_6.indd 74 27-01-2023 12:26:02

సారాంశము

- తమిళనాడులోని పాలేగారుల గురించి, వారు తూర్పు ఇండియా వర్తక సంఘము యొక్క అణచివేత విధానమునకు వ్యతిరేకముగా చూపించిన ధైర్యసాహసాలు గురించి చర్చించబడినది.
- పులిదేవర్, వేలునాచ్చియార్, వీరపాండ్య కట్టబొమ్మన్ వంటి వారి తరువాత శివగంగైకు చెందిన మరుదు సోదరులు మరియు ధీరన్ చిన్నమలై వంటివారు ఆంగ్లేయులకు వ్యతిరేకముగా జరిపిన యుద్ధములను గురించి వివరంగా చెప్పబడియున్నది.
- వేలూరు కలహమునకు కారణములు మరియు దానిని అణచివేయుటలో గిల్లెస్పీ యొక్క క్రూరత్వమును గురించి వివరించబడియున్నది.

A-Z పదకోశము

protege	dependent, a person who receives support from a patron	ఇతరులపై ఆధారపడినవారు
aggrandizement	the act of elevating or raising one's wealth, prestige and power	ప్రాబల్యము పెంచుకొనుట, ఆక్రమించుకొనుట
defiant	resisting, disobedient	ప్రతిరోధం, తిరగబడడము
tranquillity	harmony, peace, free from disturbances	శాంతి, ప్రశాంతత
treachery	disloyalty, betrayal, breach of trust	వంచన
audacious	daring, fearless	ధైర్యంగా, నిర్భయంగా
ultimatum	a final dominating demand	చివరి హెచ్చరిక
bounty	payment or reward – something given liberally	బహుమతి, విరాళము
cockade	an ornament, especially a knot of ribbon worn on the hat	టోపిపైన కట్టుబడి యుండు ఒక రిబ్బన్
cognizance	notice, having knowledge of	విచారణ
trounce	crush, defeat	ఓడించు
interned	imprisoned	ఖైదు చేయుట, బంధించుట

మూల్యాంకనము

L198Y

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. తూర్పు ఇండియా వర్తక సంఘపు అణచివేత విధానమునకు వ్యతిరేకంగా పోరాడిన మొదటి పాలేగారు ఎవరు?
   అ) మరుదు సోదరులు
   ఆ) పులిదేవర్
   ఇ) వేలునాచ్చియార్
   ఈ) వీరపాండ్య కట్టబొమ్మన్

2. చందాసాహెబ్ యొక్క ముగ్గురు అనుచరులతోనూ సన్నిహితంగా మెలిగినదెవరు?
   అ) వేలునాచ్చియార్ ఆ) కట్టబొమ్మన్
   ఇ) పులిదేవర్ ఈ) ఊమైదురై

3. శివ సుబ్రమణ్యమును ఎచ్చట ఉరితీసిరి?
   (అ) కయత్తారు (ఆ) నాగలాపురం
   (ఇ) విరుపాచ్చి (ఈ) పాంచాలం కురిచ్చి

10th_History_Unit_6.indd 75 27-01-2023 12:26:02

4. తిరుచిరాపల్లి స్వతంత్ర ప్రకటనను వెలుబుచ్చినవారు ఎవరు?
   అ) మరుదు సోదరులు
   ఆ) పులిదేవర్
   ఇ) వీరపాండ్య కట్టబొమ్మన్
   ఈ) గోపాల నాయకర్
5. వేలూరు కలహము ఎప్పుడు ప్రారంభమయ్యెను?
   అ) మే 24, 1805
   ఆ) జూలై 10, 1805
   ఇ) జూలై 10, 1806
   ఈ) సెప్టెంబర్ 10, 1806
6. వేలూరు కోటలో నూతన సైనిక నిబంధనలను ప్రవేశపెట్టుటకు కారణమైన ముఖ్య సైన్యాధిపతి ఎవరు?
   అ) కల్నల్ ఫాన్‌కోర్ట్
   ఆ) మేజర్ ఆర్మ్‌స్ట్రాంగ్
   ఇ) సర్ జాన్ క్రాడక్
   ఈ) కల్నల్ ఆగ్న్యూ
7. వేలూరు తిరుగుబాటు తర్వాత టిప్పుసుల్తాన్ కుమారులను ఎక్కడికి తరలించిరి?
   అ) కలకత్తా ఆ) ముంబై
   ఇ) ఢిల్లీ ఈ) మైసూర్

II. ఖాళీలను పూరించుము.

1. పాలెగారుల వ్యవస్థ తమిళనాడులో _____ చే పరిచయం చేయబడినది.
2. వేలునాచ్చియార్ మరియు ఆమె కుమార్తె 8 సంవత్సరములు _____ రక్షణలో ఉండిరి.
3. కట్టబొమ్మన్‌ను లొంగిపోవాలని కోరుతూ బన్నెర్‌మాన్ తన సందేశమును _____తో పంపెను.
4. కట్టబొమ్మన్ _____ అనుచోట ఉరితీయబడెను.
5. మరుదు సోదరుల తిరుగుబాటు ఆంగ్లేయులు రికార్డులో _____ అని పేర్కొనిరి.
6. విప్లవకారులు _____ను వేలూరు కోటలో క్రొత్త సుల్తానుగా ప్రకటించిరి.

III. సరియైన వాక్యమును ఎన్నుకొనుము.

1. i) పాలెగారుల వ్యవస్థ కాకతీయ సామ్రాజ్యంలో అమలులో ఉండెను.
   ii) ఖాన్‌సాహెబ్ మరణానంతరము పులిదేవర్ 1764 లో నెర్‌కట్టుమ్‌సెవల్‌ను మరలా స్వాధీనపరచుకొనెను.
   iii) కంపెనీ పరిపాలనకు సమాచారము అందించక పాలెగారులతో చర్చించినందుకు యూసఫ్‌ఖాన్‌పై నమ్మకద్రోహి నేరం మోపి అతనిని 1764 లో ఉరితీసిరి.
   iv) ఒండివీరన్ కట్టబొమ్మన్ సైనిక విభాగములోని ఒక విభాగమునకు నాయకత్వం వహించెను.
   అ) (i), (ii) మరియు (iv) సరి
   ఆ) (i), (ii) మరియు (iii) సరి
   ఇ) (iii) మరియు (iv) సరి
   ఈ) (i) మరియు (iv) సరి
2. (i) కల్నల్ కాంప్‌బెల్ నాయకత్వంలోని ఆంగ్లేయుల సైన్యము, మహపుజ్‌ఖాన్ సైన్యముతో కలిసి వెళ్ళెను.
   (ii) కాళయర్‌కోవిల్ యుద్ధములలో ముత్తువడుగనాథర్ చంపబడిన తరువాత వేలునాచ్చియార్ మళ్ళీ సింహాసనాన్ని అధిష్టించడానికి మరుదు సోదరులు సహాయపడిరి.
   (iii) ప్రసిద్ధ దిండుక్కల్ కూటమికి గోపాలనాయకర్ మార్గదర్శకత్వం వహించెను.
   (iv) కారన్ వాలిస్, మే 1799లో కంపెనీ సైన్యమును తిరునెల్వేలి వైపు వెళ్ళమని ఆజ్ఞాపించెను.
   అ) (i) మరియు (ii) సరి
   ఆ) (ii) మరియు (iii) సరి
   ఇ) (ii), (iii) మరియు (iv) సరి
   ఈ) (i) మరియు (iv) సరి
3. **కథనము** : పులిదేవర్, హైదర్ అలీ మరియు ఫ్రెంచి వారి సహాయమును పొందుటకు ప్రయత్నించెను.
   కారణము : మరాఠాలతో తీవ్ర యుద్ధంలో పాల్గొని యుండుటవలన హైదర్‌అలీ పులిదేవర్‌కు సహాయం చేయలేక పోయెను.
   అ) కథనము మరియు కారణము సరి, కాని కారణము కథనమునకు సరియైన వివరణ కాదు.
   ఆ) కథనము మరియు కారణము రెండూ తప్పు.
   ఇ) కథనము మరియు కారణము సరి, కారణము కథనమునకు సరియైన వివరణ.
   ఈ) కథనము తప్పు, కారణము సరి.

10th_History_Unit_6.indd 76 27-01-2023 12:26:02

IV. జతపరుచుము

1. తీర్థగిరి – వేలూరు కలహము
2. గోపాల నాయకర్ – రామలింగనార్
3. బన్నెర్‌మాన్ – దిండుగల్
4. సుభేదారు షేక్ ఆడమ్ – ఓడానిలై

V. క్లుప్తముగా జవాబులిమ్ము

1. పాలేగారుల విధులు ఏవి?
2. తూర్పు మరియు పశ్చిమ పాళయములను గుర్తించండి.
3. కలకాడు యుద్ధం యొక్క ముఖ్యత్వమును తెలుపుము.
4. కంపెనీకి మరియు కట్టబొమ్మన్‌కు మధ్య ఘర్షణ ఏర్పడుటకు కారణమేమి?
5. తిరుచ్చిరాపల్లి ప్రకటన (1801) యొక్క ముఖ్యాంశములు ఏవి?

VI. విపులముగా జవాబులిమ్ము.

1. తూర్పు ఇండియా కంపెనీకి వ్యతిరేకంగా వీరపాండ్య కట్టబొమ్మన్ ప్రదర్శించిన ధైర్యసాహసాలను గురించి ఒక వ్యాసము వ్రాయుము.
2. శివగంగై యొక్క దుఃఖకరమైన పతనమునకు కారణములు వివరించి, దాని ఫలితములను తెలుపుము.
3. 1806లో జరిగిన వేలూరు తిరుగుబాటు వ్యాప్తిని వివరంగా వ్రాయుము.

VII. కృత్యము

1. ఉపాధ్యాయులు విద్యార్థులను తమిళనాడునందు ఆంగ్లేయుల పరిపాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటులో పాల్గొనిన ప్రారంభకాల దేశభక్తి నాయకుల చిత్రాలను సేకరించమనుట. విద్యార్థుల ఊహాశక్తిని ఉపయోగించి ఆ నాయకులు ప్రాణత్యాగం చేసిన యుద్ధభూముల చిత్రములను గీయమనుట.
2. విద్యార్థులు జాక్సన్ మరియు కట్టబొమ్మన్‌ల మధ్య జరిగిన సంభాషణను నాటక రూపంలో ఉపాధ్యాయుల మార్గదర్శకముతో ప్రదర్శించుట.

పరిశీలనా గ్రంథాలు

1. Burton Stein, *Peasant State and Society in Medieval South India*, New Delhi:Oxford University Press, 1980.
2. P.M. Lalitha, *Palayakararss as Feudatories Under the Nayaks of Madurai*, Chennai: Creative Enterprises, 2015.
3. K. Rajayyan, *South Indian Rebellion, 1800–1801*, Madurai, Ratna Publication, 2000 (Reprint).
4. K.A. Manikumar, *Vellore Revolt 1806* (Chennai: Allied Publishers, 2007).

10th_History_Unit_6.indd 77 27-01-2023 12:26:02

అధ్యాయము - 7

వలసపాలన వ్యతిరేక ఉద్యమములు మరియు జాతీయవాదం పుట్టుక



అభ్యసన లక్ష్యాలు

క్రింది అంశాలను తెలుసుకోగలము.

- బ్రిటీషువారికి వ్యతిరేకంగా గిరిజనులు మరియు రైతుల తిరుగుబాటు విధానము.
- 1857 సం॥ గొప్ప తిరుగుబాటుకు కారణాలు మరియు భారతదేశ పాలనలో బ్రిటీష్ విధానంలోని తదుపరి మార్పులకు దోహదపడే అంశాలు.
- భారత జాతీయ కాంగ్రెస్ ఏర్పాటుకు దారితీసిన అంశాలు మరియు ప్రారంభకాల జాతీయ వాదుల దృక్పథాలు.
- బెంగాల్ విభజన (1905) మరియు బెంగాల్‌లో స్వదేశీ ఉద్యమం ప్రారంభించడం వెనుక ఉన్న ఆంగ్లేయులు అనుసరించిన విభజించి పాలించు విధానాలు.
- హోమ్ రూల్ (స్వదేశీ) ఉద్యమం ప్రారంభించడానికి గల నేపథ్యం.

పరిచయం

1757 జూన్ 23న జరిగిన ప్లాసీ యుద్ధములో బెంగాలు నవాబయిన సిరాజ్ – ఉద్ – దౌలా ఆంగ్లేయ తూర్పు ఇండియా వర్తక సంఘముచే ఓడింపబడెను. ఆంగ్లేయుల సైన్యమునకు అధిపతి అయిన రాబర్ట్ క్లైవ్, బెంగాలు సైన్యమునకు ఆధిపత్యం వహించిన సిరాజ్ ఉద్దౌలా పినతండ్రియైన మీర్ జాఫర్ యొక్క ఆదరణ పొంది, ప్లాసీ యుద్ధమునకు కారకుడయ్యెను. సిరాజ్ ఉద్దౌలా సిద్ధాంతములచే బాధింపబడిన జగత్ సేటులు (బెంగాలులో వడ్డీకు అప్పు ఇచ్చువారు) క్లైవుకు సహాయపడిరి. ప్లాసీ యుద్ధమునకు తర్వాత బెంగాలు దోపిడీకి గురి అయినది. 1757 మరియు 1760 మధ్య కాలములో ఆంగ్లేయ తూర్పు ఇండియా వర్తక సంఘము బెంగాల్ క్రొత్త నవాబు అయిన మీర్ జాఫర్ నుండి 22.5 మిలియన్ రూపాయలను అందుకొనినది. పిదప ఈ ధనము ఆంగ్లేయుల వస్త్ర పరిశ్రమ యాంత్రీకరణకు సహాయపడిన పారిశ్రామిక విప్లవమునకు తోడ్పడింది. భారతదేశమునందలి స్థానిక పరిశ్రమలు మూతపడునట్లు చేయడమే గాక, బ్రిటన్‌లో ఉత్పత్తి అయిన వస్తువులకు భారతదేశములో మార్కెట్ గిరాకీ ఏర్పడునట్లు చేసినది. భారతదేశముపై ఆంగ్ల తూర్పు ఇండియా కంపెనీ దోపిడీ 190 సంవత్సరాలు కొనసాగడానికి ఇది తోడ్పడింది.

18వ శతాబ్దపు చివరలో మరియు 19వ శతాబ్దం ప్రారంభములో ఆంగ్లేయ పాలనకు వ్యతిరేకంగా భారతజ ఉపఖండములో ప్రారంభమైన వివిధ ఉద్యమాలు మరియు ప్రజా స్పందన గురించి ఈ పాఠ్యాంశంలో తెలుసుకొనెదము.

7.1 రైతులు మరియు గిరిజనుల వ్యతిరేకత

భారతదేశ పట్టణాల్లోని ఉన్నత వర్గం వివిధ సామాజిక మత సంస్కరణో ద్యమాలలో పాల్గొనడం ద్వారా, పాశ్చాత్య ఆలోచనలకు మరియు హేతువాద ఆలోచనలకు ప్రతిస్పందించడంలో నిమగ్నమై యుండగా, గ్రామీణ ప్రాంతములలో దూకుడైన ప్రతిస్పందన లభించినది. సాంప్రదాయ కులీనులు మరియు రైతులు గిరిజనులతో కలిసి వలసపాలనకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిరి. వారు భారతదేశము నుండి బ్రిటీష్ వారిని పంపించు ఉద్దేశము లేకుండా, పూర్వ స్థితిని పునరుద్ధరించవలెనని కోరిరి.

ఆంగ్లేయుల పాలనలో దాదాపు వందల సంఖ్యలో రైతు పోరాటాలు జరిగినది. వాటిని క్రింది విధంగా వర్గీకరించవచ్చును.

10th_History_Unit_7.indd 78 22-03-2023 13:29:51

(అ) **పునరుద్ధరణ తిరుగుబాట్లు**: – ఈ రకమైన ఆందోళన పాత ఆచార క్రమమును మరియు పాతసామాజికసంబంధములనుపునరుద్ధరించే ప్రయత్నములకు సంబంధించినది.

(ఆ) **మత పరమైన ఉద్యమములు**: – మత పెద్దల న్యాయకత్వంలో మత సిద్ధాంతములను పునరుద్ధరించడం ద్వారా స్థానిక ప్రజల విముక్తి కొరకు పోరాడిరి.

(ఇ) **సామాజిక దోపిడీ**: – ఇటువంటి ఉద్యమములు నడిపించిన నాయకులను ఆంగ్లేయులు మరియు సాంప్రదాయ ఉన్నత వర్గ ప్రజలు నేరస్థులుగా పరిగణించిరి. అయితే, సామాన్య ప్రజలు వీరిని తమ శ్రేయస్సుకై పోరాడు నాయకులుగాను, వీరులుగాను పరిగణించిరి.

(ఈ) **సామూహిక తిరుగుబాట్లు:** – ఈ రకపు తిరుగుబాట్లు సాధారణముగా నాయక నాయకత్వం లేకుండా మరియు ఆకస్మికంగా జరుగునవిగాను ఉండెను.

రెవెన్యూ (భూమి శిస్తు) విధానంలో మార్పులు

భారతదేశమంతటా ఆచరణలో ఉండిన మొఘలుల భూమి శిస్తు పద్ధతిని, తూర్పు ఇండియా వర్తక సంఘము పునర్నిర్మితం చేయడం వల్ల రైతుల ఋణ భారములు అధికమయినది. ఆంగ్లేయ పరిపాలన పూర్వము భారతదేశమందు వ్యక్తిగత ఆస్తి హక్కులకు సంబంధించి ఎటువంటి విధాన వ్యవస్థా ఉండినది లేదు.

భూమిని (సబ్ లీజు) ఉప కౌలుకు ఇవ్వడం

భూమిని లీజుకు మరియు సబ్‌లీజుకు ఇవ్వడం వంటి ప్రక్రియలు వ్యవసాయ సంబంధములను సంక్లిష్టపరచినవి. జమీందార్లు తమ స్వాధీనంలో ఉన్న భూమిని భూస్వాములకు సబ్‌లీజుకు ఇచ్చిరి. దీనికి ప్రతిఫలంగా భూస్వాములు రైతులనుండి నిర్ణీత ధనమును వసూలు చేసి ఇచ్చిరి. ఇది రైతులపై పన్ను భారమును మరింత పెంచినది.

అ) రైతుల తిరుగుబాటు

19వ శతాబ్దపు ప్రారంభములో చెలరేగిన రైతుల తిరుగుబాట్లు, భారతదేశములో ఆంగ్లేయుల పాలన అంతమగు వరకు కొనసాగినవి.

ఫరాజీ ఉద్యమము

ఫరాజీ ఉద్యమము 1818వ సం॥న హాజి షరియతుల్లాచే ప్రారంభించబడినది. 1839లో షరియతుల్లా మరణించిన పిదప, అతని కుమారుడైన దూదూమియాన్ ఫరాజీ ఉద్యమానికి నాయకత్వం వహించెను. "రైతులు పన్నులు చెల్లించవద్దని" ఇతను వేడుకొనెను. భూమి మరియు సంపదలన్నింటిని సామాన్య ప్రజలు సమానముగా పొందవలననే సిద్ధాంతము వలన ఈ ప్రకటనకు ప్రాచుర్యం లభించినది. సమానత్వం కల్గిన మతమును ఆశించిన దూదూమియాన్, "భూమి దేవునికి చెందినది" అని ప్రకటించెను. భూమిపై అద్దె వసూలు చేయడం లేదా పన్నులు విధించడం మొదలగునవి దైవీక చట్టమునకు విరుద్ధమైనవని ప్రకటించెను. గ్రామ సంస్థల ద్వారా పెద్ద మొత్తములో రైతులు సమీకరింపబడిరి. 1862లో దూదూమియాన్ మరణించిన తరువాత 1870లో నోవా మియాన్‌చే ఈ ఉద్యమము పునఃప్రారంభించబడినది



హాజి షరియతుల్లా

బరాసత్‌లో వహాబీ తిరుగుబాటు

వహాబీ తిరుగుబాటు ఆంగ్ల సామ్రాజ్య పాలనకు మరియు భూస్వాములకు వ్యతిరేకంగా బెంగాల్ నందలి బరాసత్ నందు 1827 మధ్యకాలంలో ప్రారంభమైనది. వహాబి బోధనలచే ప్రభావితమైన టిటుమీర్ అనునతడు ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించెను. జమీందారీ వ్యవస్థచే అణచివేయబడిన ఇస్లాం రైతుల మధ్య ఇతను అధిక ప్రాచుర్యం పొందెను.



టిటుమీర్

(అ) గిరిజన తెగల (ఆదివాసుల) తిరుగుబాట్లు

వలసరాజ్యముల పాలనలో భారత చరిత్రలో మొదటిసారిగా ప్రభుత్వం అడవులపై ప్రత్యక్ష యాజమాన్య హక్కును కోరినది. అడవుల వాణిజ్య ప్రాముఖ్యతను ఆంగ్ల ప్రభుత్వం ప్రోత్సహించుట వలన, గిరిజన తెగల సాంప్రదాయ వ్యవస్థలో విచ్ఛిన్నతకు దారితీసింది. ఇది వడ్డీ వ్యాపారులు, వర్తకులు, భూకబ్జాదారులు మరియు ఒప్పందదారులు వంటివారు గిరిజన ప్రాంతాలను, అటవీ భూములను ఆక్రమించుకొనుటకు తోడ్పడింది. దీనివల్ల ఆదివాసులు తమ భూమిని కోల్పోయి, బ్రతుకుతెరువు కోసం, ఇతర ప్రాంతాలకు వలస వెళ్ళవలసి వచ్చింది.

10th_History_Unit_7.indd 79 22-03-2023 13:29:52

ప్రశాంతంగా జీవిస్తున్న గిరిజనుల జీవితాల్లో మార్పులను ప్రవేశపెట్టి గిరిజన ప్రజల అమాయకత్వమును తమకు అనుకూలంగా ఉపయోగించుకొని, వారి సాంప్రదాయ జీవన వ్యవస్థలో అల్లకల్లోలం సృష్టించిన వారికి వ్యతిరేకంగా రూపొందిన ప్రతీకార చర్యలే గిరిజన తెగల పోరాటాలకు బీజం వేసింది. అలాంటి కొన్ని గిరిజనుల తిరుగుబాట్లను గురించి తెలుసుకుందాం.

(i) కోల్ తిరుగుబాటు.

1831-32 సంవత్సర కాలంలో జార్ఖండ్ మరియు ఒరిస్సా ప్రాంతాలలోని చోటానాగపూర్ మరియు సింగ్‌బమ్ అను ప్రదేశాల్లో బింద్రామ్ మరియు సింగ్రామ్ అను వారి నాయకత్వమున జరిగిన అతిపెద్ద గిరిజన తిరుగుబాటును "కోల్ తిరుగుబాటు" అంటారు. చోటా నాగపూర్ ప్రాంతపు రాజు భూమిశిస్తు వసూలు చేయు అధికారమును వడ్డీ వ్యాపారులకు లీజుకు అప్పగించెను. వీరు అధిక వడ్డీకి ఋణాలివ్వడం మరియు గిరిజన తెగలను నిర్బంధించి తమ నివాస ప్రాంతముల నుండి వెళ్ళగొట్టడం మొదలగు చర్యలను చేపట్టడంతో "కోల్" తెగకు చెందిన గిరిజనుల మధ్య కోపమును రగిల్చాయి. కావున, కోల్ తెగ గిరిజనేతర బయటి వ్యక్తుల ఆస్తులను ధ్వంసం చేయడం, కొల్లగొట్టడం, తిరుగుబాట్లు చేయడం మొదలగు ప్రతీకార చర్యలు ప్రారంభకాలంలో రూపొందాయి. తరువాత క్రమంగా వడ్డీ వ్యాపారులు మరియు వర్తకులు గిరిజనులచే చంపబడిరి. డోలు మ్రోగించడం, బాణములు విసరడం మొదలగు పలు రకములైన హెచ్చరికలను చేయడం ద్వారా గిరిజన నాయకులు తమ ప్రాంతాల నుండి బయటి వ్యక్తులను వెళ్ళగొట్టుటకు ప్రయత్నించిరి. ఆంగ్లేయులు ఈ తిరుగుబాటును హింసాత్మక చర్యల ద్వారా అణచివేసిరి.

(ii) శాంతల్ తిరుగుబాటు

తూర్పు భారతదేశంలోని వివిధ ప్రాంతములలో చెల్లాచెదురుగా జీవిస్తున్న శాంతల్ సమూహ ప్రజలకు చెందిన భూములందు భూస్వాములు శాశ్వత నివాసాల ఏర్పాటుకు ప్రయత్నించిరి. దీనివలన శాంతల్ సమూహ ప్రజలు తాము జీవిస్తున్న రాజ్ మహల్ అటవీ ప్రాంతమును వదలి వెళ్లవలసినదిగా నిర్బంధించబడిరి. రైల్వే నిర్మాణంలో నిమగ్నమైన స్థానిక పోలీసులు మరియు ఐరోపా అధికారులచే హింసింపబడిరి. తమకు పరిచయమైన నివాస ప్రాంతాల నుండి బయటకు నెట్టి వేయబడిన శాంతల్‌లు వారి జీవనోపాధి కోసం వడ్డీ వ్యాపారులపై ఆధారపడవలసి వచ్చింది. అయితే త్వరితగతిన వీరందరూ ఋణ ఊబిలో చిక్కుకొని వ్యాపారుల దోపిడీకి గురైయ్యారు. అవినీతి పరులైన ఆంగ్లేయుల పరిపాలనలో తమ న్యాయబద్ధమైన కోరికలకు న్యాయం జరగదని శాంతల్‌లు గ్రహించిరి.

తిరుగుబాటు చెలరేగిన విధానము

1854 వ సంవత్సరం పలుచోట్ల బీర్‌సింగ్ నేతృత్వంలో సామాజిక లూటీ కార్యకలాపములు జరిగినవి. ఇది మహాజనులు మరియు వర్తకులకు వ్యతిరేకంగా జరిగినవి.



సిద్ధు



కను

1855 లో శాంతల్ తెగకు చెందిన ఇద్దరు సోదరులగు సిద్ధు మరియు కనూ అనువారు తిరుగుబాటుకు నాయకత్వం వహించమని దేవుని వద్ద నుండి తమకు సందేశం అందినట్లుగా ప్రకటించుకొనిరి.

1855 సంవత్సరం జూలై నెలలో శాంతల్ తిరుగుబాటు మహాజనులు, జమిందార్లు మరియు బ్రిటీష్ అధికారుల పై బహిరంగ తిరుగుబాటు రూపాన్ని సంతరించుకున్నది. తిరుగుబాటుదారులు విల్లంబులు, విషపూరిత బాణములు ధరించి, గొడ్డళ్ళు మరియు ఈటెలను చేతపట్టుకుని, ఆంగ్ల తూర్పు ఇండియా పాలనకు చరమగీతం పాడుతున్నామని నినాదాలు చేస్తూ, రాజ్‌మహల్ మరియు భాగల్‌పూర్‌ల వైపు భారీ కవాతును నిర్వహించారు. దీని ఫలితంగా ఆంగ్లేయులు గ్రామములపై దండెత్తి ప్రజల ఆస్తులను ధ్వంసం చేసిరి. 1855 లో శాంతల్‌లు ఆక్రమించిన భూభాగములను క్రమబద్ధీకరించడానికి ఒక చట్టం ఏర్పరచబడినది. ఈ చట్టము శాంతలులకు శాంతల్ పర్గణా మండలము అనెడి ఒక ప్రత్యేక ప్రదేశము రూపొందించుటకు దోహదపడింది.

ఇ) ముండా తిరుగుబాటు

రాంచీలో జరిగిన ఉలుగులన్ తిరుగుబాటు (గొప్ప తిరుగుబాటు) గిరిజన తిరుగుబాటులలో అత్యంత ముఖ్యమైనది. భూమిని ఉమ్మడిగా ఉంచుకొని, "కుంత్‌కట్టి" అనబడు సహకార వ్యవసాయమును చేయడంలో ముండా ప్రజలు ప్రసిద్ధులు. భూమిపై ఆస్తి హక్కుల పరిచయం, వర్తకులు మరియు వడ్డీ వ్యాపారుల రాక ద్వారా వీరి వ్యవసాయ విధానం పూర్తిగా నశించింది. వ్యవసాయ తోటలందు

10th_History_Unit_7.indd 80 22-03-2023 13:29:52

వెట్టిచాకిరి చేయుటకు ముండా ప్రజలు నిర్బంధింపబడిరి. అవినీతిపరులైన పోలీసులు, న్యాయం లభించకపోవడం మరియు క్రైస్తవ మిషనరీల మాయమాటలు వంటివి ముండా ప్రజల కష్టాలను మరింతగా పెంచినవి. 1890 సంవత్సరంలో గిరిజన ప్రజలను వారి నివాస ప్రాంతాల నుండి ఇతర ప్రాంతాలకు మార్పు గావించుట, నిర్బంధ కార్మికులుగా మార్చుటను పలు గిరిజన నాయకులు తీవ్రంగా వ్యతిరేకించారు.

బిర్సా ముండా తనను దేవుని దూతగా ప్రకటించుకున్న వెంటనే ఈ ఉద్యమానికి మరింత ప్రేరణ కలిగినది. తనకు దైవంతో ప్రత్యక్ష సంబంధం ఉన్నదని, తనకు ప్రాప్తించిన అతీత శక్తుల ద్వారా ముండా ప్రజల సమస్యలను పరిష్కరిస్తానని ప్రకటించిన బిర్సా ముండా, తాను బిర్సా రాజ్య స్థాపన చేయుదునని భరోసా ఇచ్చెను. బిర్సా ముండాకు ఉన్న పేరు ప్రఖ్యాతులను ఉపయోగించి భారీ సంఖ్యలో బిర్సా వర్గ ప్రజలను సమైక్య పరచుటకు ముండా నాయకులు ప్రయత్నించిరి. పలు రాత్రులు సమావేశాలు నిర్వహించి ఒక తిరుగుబాటుకు ప్రణాళిక సిద్ధం చేసిరి. 1889 వ సంవత్సరమున క్రిస్మస్ దినమందు వారు హింసాత్మక దాడులకు పూనుకొనిరి. పలు కట్టడములు అగ్నికి ఆహుతి చేయబడెను. క్రైస్తవ మిషనరీలు మరియు క్రైస్తవులుగా మతం మారిన ముండా ప్రజలపై బాణములను కురిపించిరి. పోలీసు నిలయాలు మరియు ప్రభుత్వ అధికారులపై దాడులు జరుపబడ్డాయి. ఈ దాడులు మరికొన్ని మాసముల వరకు కొనసాగాయి. చివరికి తిరుగుబాటు అణచివేయబడినది. 1900వ సంవత్సరం ఫిబ్రవరిలో బిర్సా ముండా ఖైదు చేయబడెను. తరువాత చెరశాలలోనే అతను మరణించెను. గిరిజన తెగల నాయకునిగా పేరొందిన బిర్సా ముండా నేటికీ జానపద గీతాల ద్వారా కీర్తింపబడుచున్నాడు. ముండా తిరుగుబాటు జరిగిన పిదప ఆంగ్లేయ ప్రభుత్వం గిరిజన భూములకైన విధాన ప్రణాళికను రూపొందించుటకు ప్రయత్నించెను. 1908లో ఛోటానాగ్‌పూర్ లీజు చట్టం రూపొందించబడి గిరిజనుల భూములలో, గిరిజనేతరులు ప్రవేశము నిషేధింపబడెను.

7.2 1857వ సంవత్సరపు గొప్ప తిరుగుబాటు (మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామము)

1857 వ సంవత్సరమున ఆంగ్లేయ ప్రభుత్వ ఉనికికి గొప్ప సవాలు ఏర్పడింది. మొదట బెంగాల్ మాగాణమునందు ప్రారంభమైన సిపాయిల కలహము, త్వరలోనే భారత దేశంలోని ఇతర ప్రాంతాలకు వ్యాప్తి చెందినది. ఇందులో అధిక సంఖ్యలో పౌరులు మరియు రైతులు పాల్గొన్నారు. 1857–58 కాలంలో జరిగిన తిరుగుబాటు సంఘటనలు ప్రాధాన్యతను సంతరించుకొనుటకు గల ముఖ్యమైన కారణాలు:

1. ఇది పౌరులతో పాటు సాయుధ దళాలు కలిసి నిర్వహించిన మొదటి తిరుగుబాటు.
2. ఈ తిరుగుబాటులో ఇరువైపులా కనీవినీ ఎరుగని హింసను చవి చూసెను.
3. ఈ తిరుగుబాటు భారత తూర్పు వర్తక సంఘము యొక్క పాలనను అంతమొందించెను మరియు భారత ఉపఖండమును పరిపాలించెడి బాధ్యతను ఆంగ్లేయ ప్రభుత్వమే ప్రత్యక్షంగా తమ చేతుల్లోకి స్వీకరించెను.

అ) తిరుగుబాటుకు కారణాలు

1. బ్రిటిష్ ఇండియా భూ ఆక్రమణ సిద్ధాంతము

1840 మరియు 1850 లో రెండు ప్రధాన సిద్ధాంతాల ద్వారా అనేక భారతీయ భూభాగములు ఆంగ్లేయ ప్రభుత్వ పరిధిలోకి తేబడినవి.

సార్వభౌమాధికార సిద్ధాంతము : సర్వోన్నత అధికారాన్ని వినియోగించుకుని బ్రిటిష్ వారు తమకు తామే సార్వభౌమాధికారములను ప్రకటించుకొనిరి. అవినీతిపరులు మరియు అసమర్థులైన స్వదేశీ పాలకుల రాజ్యాలు ఆంగ్లేయులచే స్వాధీనం చేసుకోబడెను.

రాజ్యసంక్రమణ సిద్ధాంతం : స్వదేశీ రాజుల మరణానంతరం సింహాసనం అధిష్ఠించడానికి వారికి వారసుడు లేనిపక్షంలో, ఆ రాజ్యము ఆంగ్లేయుల పాలనలోకి తేబడెను. దీని ప్రకారం సతారా, సంబల్పూర్, పంజాబ్ భూభాగం, ఝాన్సీ మరియు నాగపూర్ మొదలగు రాజ్యములు రాజ్యసంక్రమణ సిద్ధాంతం ద్వారా బ్రిటిష్ వారి ఆధీనంలోకి వచ్చింది.

2. భారతీయ సాంస్కృతిక ఆచారాల పట్ల సునిశితత్వం లేకపోవడం

ఆంగ్లేయుల మనోభావాల పట్ల భారతీయులకు ఎల్లప్పుడు సందేహం నెలకొని ఉండేది. ఎందుకనగా,1806లో వేలూరు కోటలోని సిపాయిలు క్రొత్త దుస్తుల నియమావళికి వ్యతిరేకంగా తిరుగుబాటు చేయాల్సి వచ్చింది. సిపాయిలు వారి మతసంబంధమైన గుర్తులు నుదిటిపై ధరించుటకు, గడ్డం ఉంచుకొనుటకు నిషేధం విధించబడెను. ఈ విధమైన దుస్తుల కట్టుబాట్లు సిపాయిలను క్రైస్తవ మతమునకు మార్చే ప్రయత్నం

10th_History_Unit_7.indd 81 22-03-2023 13:29:52

గొప్ప తిరుగుబాటు కేంద్రములు (మొదటి భారత స్వాతంత్ర్య సంగ్రామము - 1857)



10th_History_Unit_7.indd 82 22-03-2023 13:29:52

అని వారు భయపడిరి. కావుననే వేలూరు తిరుగుబాటు జరిగింది.

అదే విధంగా, 1824 వ సంవత్సరం కలకత్తా సమీపంలోని భరత్‌పూర్‌నందు సిపాయిలు సముద్రంపై బర్మా వెళ్ళుటకు నిరాకరించిరి. సముద్రము దాటి వెళ్లినచో వారి కులమును కోల్పోవుదురు అని వారు విశ్వసించి ఉండుటయే దీనికి ప్రధాన కారణం.

సిపాయిల జీతం మరియు పదోన్నతిలో ఆంగ్లేయులు వివక్ష చూపడం వలన సిపాయిలు కలతచెందిరి. ఐరోపా సిపాయిలతో పోల్చినచో భారత సిపాయిలకు అతి తక్కువ జీతం ఇవ్వబడినది. వారు ఉన్నత అధికారులచే అవమానము, జాతి వివక్ష మరియు పలు వేధింపులకు గురయ్యారు.

ఆ) తిరుగుబాటు క్రమము

కొత్త ఎన్ఫీల్డ్ తుపాకులకు సరఫరా చేయబడిన తుపాకీ గుండ్లు గురించిన పుకార్లు, వదంతులు తిరుగుబాటుకు ప్రధాన కారణమయ్యెను. ఆవు క్రొవ్వు మరియు పంది క్రొవ్వుతో తయారైన మందు గుళికలు తుపాకీ గుండ్లలో నింపియుండిరి అని సిపాయిలు సందేహించిరి. వాటిని నింపుటకు ముందు దానిని నోటితో కొరక వలెను (హిందువులకు ఆవు పవిత్రమైనది, ముస్లింలకు పందిమాంసం నిషేధించబడినది).

మార్చ్ 29 వ తేదీన మంగల్ పాండే అనే సిపాయి తన ఐరోపా అధికారిపై దాడి చేసెను. పాండేను ఖైదు చేయమని ఆదేశించినప్పుడు అతని తోటి సైనికులు మంగల్ పాండేను ఖైదు చేయుటకు నిరాకరించిరి. ఇందువలన మంగల్ పాండే మరియు ఇతర సిపాయిలు న్యాయస్థానంలో హాజరు పరచి ఉరితీయబడిరి. దీనితో సిపాయిలు మరింత కోపోద్రిక్తులైరి. దీనికి తర్వాతి రోజుల్లో అవిధేయతకు సంబంధించిన సంఘటనలు మరింత అధికమయ్యెను. అంబాలా,లక్నో, మీరట్, కంటోన్మెంట్‌లలో పలు ఘర్షణలు, వస్తువుల దహనం వంటివి జరిగినట్లు వార్తలు వెలువడ్డాయి.

బహుదూర్ షా హిందుస్థాన్ చక్రవర్తిగా ప్రకటింపబడుట

1857 వ సంవత్సరం మే నెల 11వ తేదీన సిపాయిల బృందం మీరట్ నుండి ఢిల్లీలోని ఎర్రకోటకు బయలు దేరెను. వారిని అనుసరించిన మరియొక ప్రజా సమూహం, మొఘలు చక్రవర్తి అయిన రెండవ బహదూర్ షాను తమ నాయకుడిగా ఉండమని కోరటానికి వచ్చిరి. చాలా తర్జనభర్జనల తర్వాత బహుదూర్ షా సిపాయిల ప్రతిపాదనను అంగీకరించెను. వెంటనే బహదూర్ షాను షాహెన్షా – ఇ – హిందుస్తాన్ (హిందుస్తాన్ చక్రవర్తి)గా ప్రకటించిరి. త్వరలోనే తిరుగుబాటుదారులు వాయువ్య ప్రావిన్స్ మరియు అవధ్ (అయోధ్య)ను ఆక్రమించిరి. ఢిల్లీ పతనం యొక్క వార్త గంగానది లోయకు వ్యాపించిన తర్వాత, జూన్ నెల ప్రారంభం వరకు ప్రతి ఒక సైనిక ప్రదేశం నుండి తిరుగుబాట్లు జరిగెను. ఉత్తర భారతదేశంలో ముఖ్యంగా పంజాబ్ మరియు బెంగాల్‌నందు తప్ప, ఇతర ప్రాంతాల్లో బ్రిటిష్ పాలన కనుమరుగయ్యెను.



బహుదూర్ షా II

పౌర తిరుగుబాటు

ఈ తిరుగుబాటుకు ఉత్తర భారత దేశంలోని బాధిత గ్రామీణ ప్రజా సమూహాలు మద్దతు ఇచ్చింది. బ్రిటీష్ సైన్యంలో పనిచేసే సిపాయిలు అందరూ నిజానికి యూనిఫాంలో ఉన్న రైతులే. రెవిన్యూ పాలనా సంస్కరణల వలన వారు అధికంగా బాధింపబడిరి. సిపాయిల తిరుగుబాటు మరియు వివిధ ప్రాంతాలలో జరిగిన పౌర తిరుగుబాటు గ్రామీణ ప్రజలతో లోతైన సంబంధమును కలిగి ఉండెను. మొదటి పౌర తిరుగుబాటు వాయువ్య ప్రావిన్స్ మాగాణంలో మరియు ఊర్ట్ ప్రాంతంలో బహిర్గతమయ్యెను. ముఖ్యంగా ఈ రెండు ప్రాంతాలకు చెందిన ప్రజలే అధిక సంఖ్యలో సిపాయిలుగా నియమింపబడి ఉండిరి. అనేకమంది జమీందార్లు, తాలూకాదార్లు (పరగణాదారులు) ఆంగ్లేయుల పాలన వలన వివిధ సదుపాయములను కోల్పోయినందువలన తిరుగుబాటు వైపు ఆకర్షితులైరి. తాలూకా దారులు, రైతు సమాజం కూటమి చేరుట, వారు పోగొట్టుకున్నది తిరిగి పొందుటకై చేసిన ఒక ప్రయత్నం. అదేవిధంగా అనేక భారత సంస్థాన పాలకులు రాజ్యాధికారమును పోగొట్టుకోవడం వలన వారితోపాటు హస్త కళా నిపుణులు కూడా బాధింపబడిరి. ఆంగ్లేయ ఉత్పత్తుల వలన భారతీయ హస్తకళలు, కుటీర పరిశ్రమలు తీవ్రంగా బాధింపబడి వేలాది మంది కార్మికులు తమ ఉపాధిని పోగొట్టుకొనిరి. తత్ఫలితంగా ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ప్రజల్లో చెలరేగిన కోపం తిరుగుబాటు రూపమును సంతరించుకొంది.

10th_History_Unit_7.indd 83 22-03-2023 13:29:52



తిరుగుబాటుదారులను బహిరంగ ప్రదేశంలో ఉరి తీయుట



తిరుగుబాటులో పాల్గొన్న సిపాయిలను తుపాకీలతో తరిమి కొట్టుట

బ్రిటీష్ వారిని ఎదిరించి పోరాడిన ప్రముఖ పోరాటయోధులు

బాధింపబడిన స్వదేశీ రాజులు, నవాబులు, రాణులు, జమీందారులు మొదలగువారు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా వారి కోపాన్ని వ్యక్తీకరించడానికి తిరుగుబాటు ఒక వేదిక అయినది. కడపటి పీష్వా రెండవ బాజీరావు యొక్క దత్తపుత్రుడైన నానా సాహెబ్ కాన్పూర్ ప్రాంతంలో ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించెను. అతనికి ఫించను ఇవ్వడానికి ఆంగ్లేయ ప్రభుత్వము నిరాకరించింది. అదేవిధంగా లక్నోలో బేగం హజరత్ మహల్, బరేలీలో ఖాన్ బహుదూర్ తమ ప్రాంతంలో తిరుగుబాటు బాధ్యతలను నిర్వహించారు. ఈ ప్రాంతాలను ఒకప్పుడు వారి పాలనలో లేదా వారి పూర్వీకుల పాలనలో ఉండినవనుట గమనార్హం.

మరొక ప్రముఖ నాయకురాలు ఝాన్సీరాణి లక్ష్మీబాయి ఝాన్సీలో తిరుగుబాటుకు నాయకత్వం వహించెను. బెంగాల్ గవర్నర్ జనరల్ అయిన డల్హౌసీ ప్రభువు, భర్త మరణానంతరం అతని వారసుడిగా ఒక మగ సంతానమును దత్తత పొందుటకు ఝాన్సీరాణి లక్ష్మీబాయికి అనుమతి నిరాకరించెను. దీనివలన రాజ్యసంక్రమణ సిద్ధాంతం ప్రకారం ఝాన్సీ రాజ్యం బ్రిటిష్ సామ్రాజ్యంలో కలపబడెను. శక్తివంతమైన ఆంగ్ల పాలనను ఎదిరించిన లక్ష్మీబాయి తాను మరణించే వరకు వారితో పోరాడెను.

బహదూర్ షా జాఫర్, కన్వర్ సింగ్, ఖాన్ బహదూర్, రాణీ లక్ష్మీబాయి మరియు సొంత కారణాల కొరకు అనేక ప్రజా సమూహాలు బ్రిటిష్ అధికారాన్ని ధిక్కరించిన సిపాయిలు మొదలగువారు ఆంగ్లేయులకు వ్యతిరేకంగా తిరుగుబాటు చేసిరి.

ఇ) తిరుగుబాటు అణచివేత

1857 జూన్ ప్రారంభంలో ఢిల్లీ, మీరట్, రోహిల్ ఖండ్, ఆగ్రా, అలహాబాద్ మరియు బెనారస్ మొదలగు సైనిక విభాగాలుబ్రిటిష్ పాలకుల ప్రత్యక్ష నియంత్రణలోకి తేబడెను. సైనిక చట్టాలు కఠినతరం చేయబడింది. బ్రిటీష్ అధికారులకు చట్ట ప్రక్రియకు లోబడకుండా భారతీయుల జీవితాలను బాధించెడి విధంగా చర్యలు చేపట్టే అధికార స్వేచ్ఛ ఇవ్వబడినది.

ఈ) తిరుగుబాటు వైఫల్యానికి గల కారణాలు

1857 వ సంవత్సరం గొప్ప తిరుగుబాటు ప్రణాళికాబద్ధంగా చేయబడినదని నిరూపించడానికి ఎటువంటి ఆధారాలు లేవు. ఇది యాదృచ్ఛికంగా జరిగింది. ఏది ఏమైనా ఢిల్లీ ముట్టడి తర్వాత పోరుగు రాష్ట్రాల మద్దతు కోరే ప్రయత్నం జరిగింది. కొన్ని రాష్ట్రాలతో పాటు భారత స్వదేశీ యువరాజులు తిరుగుబాటులో పాల్గొనుటకు ఉత్సాహము చూపలేదు. కొందరు భారతీయ యువరాజులు మరియు జమిందార్లు బ్రిటీషువారికి విశ్వాసపాత్రులుగా ఉండిరి లేదా భయపడిరి. విద్యావంతులైన మధ్యతరగతి ప్రజలు కూడా ఈ తిరుగుబాటుకు మద్దతు ఇవ్వలేదు.

తిరుగుబాటు వైఫల్యానికి ముఖ్య కారణము నిర్దిష్ట నాయకత్వం లేకపోవడం. పౌరులు, తిరుగుబాటుదారులు భారతీయ యువరాజుల ఆంక్షలు మరియు బ్రిటిష్ వారితో పోరాడుతున్న అనేక ఇతర భూస్వాముల ఆంక్షలను ఏకం చేసే ప్రధాన అజెండా లేదు. చివరికి తిరుగుబాటును బ్రిటిష్ సైన్యం దారుణంగా అణచివేసింది. చాలినంత ఆయుధాలు లేకపోవడం, సరైన వ్యవస్థ లేకుండుట, క్రమశిక్షణ రాహిత్యం, నమ్మకద్రోహం కారణంగా తిరుగుబాటు నాయకులు ఓడిపోయిరి. 1857 వ సంవత్సరం చివరిలో బ్రిటిష్ సైనికులు ఢిల్లీ నగరమును వశపరచుకొనిరి.

10th_History_Unit_7.indd 84 22-03-2023 13:29:52

రెండవ బహదూర్ షా బంధింపబడి బర్మాదేశమునకు తరలించబడెను.

ఉ) భారతదేశం బ్రిటిష్ వలస రాజ్యంగా మారుట

1857 నాటి సంఘటనలు బ్రిటీష్‌వారిని తీవ్రమైన దిగ్భ్రాంతికి గురి చేసింది. 1858 నవంబర్ మాసంలో బ్రిటిష్ పార్లమెంట్ భారత ప్రభుత్వ చట్టాన్ని రూపొందించినది. ఆంగ్లేయ ప్రభుత్వ కాలనీలను ఒకటిగా చేసి భారతదేశమును పార్లమెంటు ద్వారా స్వయంగా పరిపాలన చేయు అధికారము ప్రకటించినది. కేబినెట్ సభ్యునికి భారత కార్యదర్శిగా బాధ్యతలు ఇవ్వబడినది.

పరిపాలనలో చేయబడిన మార్పులు

1857 తర్వాత బ్రిటిష్ పరిపాలన మరియు విధానంలో సమగ్రమైన మార్పులు సంభవించెను. సామాజిక సంస్థల విషయంలో బ్రిటిష్ ప్రభుత్వము జాగ్రత్త విధానాన్ని అనుసరించింది. భారతీయ సాంప్రదాయ సంస్థలు మరియు మతపరమైన విషయాలలో బ్రిటిష్ వారు జోక్యం చేసుకోరని విక్టోరియా మహారాణి భారత ప్రజలకు ప్రకటించెను. భారతీయులు ప్రభుత్వ సేవలలో నియమించబడుదురని వాగ్దానం చేయబడింది. భారత సైన్య నిర్మాణంలో రెండు ప్రధానమైన మార్పులు చేయబడినవి. భారత సైన్యంలో భారతీయుల సంఖ్య గణనీయంగా తగ్గించిరి. ముఖ్యమైన పదవులు మరియు బాధ్యతల నుండి భారతీయులను తొలగించిరి. బ్రిటిష్ వారు ఫిరంగి దళాన్ని తమ అధీనంలోకి తీసుకొనిరి. 1857 తిరుగుబాటు సమయంలో ఆంగ్లేయులకు విశ్వసనీయంగా వ్యవహరించిన ప్రాంతాలు మరియు సమూహములకు సైనిక నియామక ప్రాధాన్యతను ఇచ్చారు. ఉదాహరణకు బ్రిటిష్ వారు రాజపుత్రులు, బ్రాహ్మణులు మరియు ఉత్తర భారత ముస్లింలకు సైనిక నియామకంలో ప్రాధాన్యత ఇవ్వకుండా హిందూయేతర సమూహాలు అయిన గూర్ఖాలు, సిక్కులు మరియు పటాన్‌లకు ప్రాముఖ్యతనిచ్చిరి. భారత సమాజంలోని కులం, మతం భాష మరియు ప్రాంతీయ భేదాలను బ్రిటిష్ వారు తమకు అనుకూలంగా ఉపయోగించుకొని విభజించు-పాలించు పద్ధతిని అమలుపరచి దోచుకొనిరి.

7.3 బ్రిటిష్ పాలనలో రైతుల తిరుగుబాటు

ఆ) నీలిమందు ఉద్యమము (1859-1860)

కృత్రిమ రంగులు తయారు చేయుటకు ముందుగా, ప్రపంచవ్యాప్తంగా వస్త్ర తయారీలో ప్రకృతి సిద్ధమైన నీలిరంగు ఎంతో విలువైనదిగా ఉండెను. అనేకమంది ఐరోపియన్‌లూ భారతదేశంలో ఇండిగో రైతులుగా మారినందు వలన వారి ఆర్థిక సంపద అధికమైనది. వారు ఇండిగో పండించుటకు భారతీయ రైతులను నియమించారు. తరువాత ఈ పంటలను కర్మాగారంలో అద్దకపు రంగుగా తయారుచేసి ఐరోపాకు ఎగుమతి చేసిరి. 19వ శతాబ్దం ప్రారంభంలో భారతదేశము నీలిరంగును అత్యధికంగా బ్రిటన్‌కు సరఫరా చేసెను. ఈ విధానము అణచివేత చర్యగా ఉండెను. ఈ పంటను పండించుటకు రైతులను నిర్బంధించారు. బ్రిటిష్ ప్రతినిధులు నీలి పంటలకై రైతులకు భూమి అద్దె మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ముందస్తు నగదును ఇచ్చిరి. కానీ, ఈ నగదును వడ్డీతో సహా చెల్లించవలసి ఉండెను. ఆహార పంటలకు బదులుగా నీలిమందును సాగుచేయమని రైతులను, బ్రిటీష్ ప్రతినిధులు నిర్బంధించిరి. అయితే, పంట కోత సమయంలో ప్రతినిధులు రైతులకు తక్కువ ధరను చెల్లించిరి. రైతులు పొందిన ఈ తక్కువ ధర వలన ముందు తీసుకొన్న నగదును వడ్డీతో సహా చెల్లించడానికి సరిపోనందున, రైతులు అప్పులలో కూరుకుపోయిరి. ఏదేమైనా, రైతులకు లాభం లేనప్పటికీ, మరలా ఇండిగో పంటను పండించుటకు మరొక ఒప్పందం కుదుర్చుకోవలసిన నిర్బంధ స్థితి ఏర్పడినది. రైతులు అప్పులు తీర్చలేకపోయిరి. ఋణభారం క్రమంగా తండ్రి నుండి కొడుకులకు సంక్రమించుచుండెను.

ఇండిగో తిరుగుబాటు 1859లో బెంగాల్ రాష్ట్రంలోని నోయిడా జిల్లాలో ఇండిగో పంటను పండించుటకు నిరాకరించిన సమ్మెగా ప్రారంభమయ్యెను. ఈ ఉద్యమం త్వరలోనే ఇండిగోను పండించుచున్న బెంగాల్‌లోని ఇతర జిల్లాలకు వ్యాపించింది. తరువాత ఈ తిరుగుబాటు హింసాత్మకంగా మారింది. హిందూ మరియు ముస్లిం రైతులు ఈ తిరుగుబాటునందు పాల్గొనిరి. మరియు పురుషులతో పాటు కుండలు మరియు తట్టలతో (పాన్‌లతో) స్త్రీలు ఈ పోరాటంలో పాల్గొనిరి. కలకత్తాలోని భారతీయ పత్రికా విలేకరులు బ్రిటిష్ ప్రతినిధుల క్రూరత్వం గురించి పలు వ్యాసాలు రాశారు. 1860 లో దీనబందు మిత్ర రచించిన నీల్ దర్పన్ అను నాటకం ఇండిగో పైరు చేయు వ్యవసాయదారుల దుస్థితిని గురించి భారతదేశం మరియు ఐరోపా ప్రజలు వాస్తవాన్ని గ్రహించడానికి ఉపయోగపడినది.

ఆ) దక్కను అల్లర్లు (1875)

బ్రిటన్ రాజకుటుంబం అధికారం చేపట్టిన పిదప పరిశ్రమల క్షీణత చెందిన కారణంగా కార్మికులు తమ భూములను కోల్పోయిరి. అధిక పన్నుల భారం వ్యవసాయాన్ని బాధించెను. కరువుకాటకాల వలన మరణాలు అధికమయ్యెను. 1875 వ సంవత్సరం మే నెలలో దక్కను ప్రాంతంలోని పూనా సమీపంలో 'సూపా'

10th_History_Unit_7.indd 85 22-03-2023 13:29:52

అను గ్రామంలో వడ్డీ వ్యాపారస్తులకు వ్యతిరేకంగా మొట్టమొదట అల్లర్లు చెలరేగెను. పూనా మరియు అహ్మద్‌నగర్ మొదలగు ప్రాంతాలలో సుమారు 30 గ్రామాలలో ఈ విధమైన అల్లర్లు చెలరేగినవి. గుజరాత్‌లో గల వడ్డీ వ్యాపారులను లక్ష్యంగా చేసుకొని ఈ అల్లర్లు చెలరేగెను. ఆంగ్లేయ పాలనలో వ్యవసాయదారులు ఆదాయపు పన్నును ప్రభుత్వానికి ప్రత్యక్షంగా చెల్లించునట్లు నిర్బంధించబడిరి. ఇంకను క్రొత్త చట్టం ప్రకారం అప్పు కొరకు తాకట్టు పెట్టిన భూములను వడ్డీ వ్యాపారులు వేలం వేయడానికి అనుమతిని పొంది ఉండిరి. దీని ఫలితంగా పేద రైతుల భూములు ధనికుల పాలయ్యెను. అప్పుల వలలో చిక్కుకొని బకాయిలు చెల్లించలేక రైతులు పంటసాగును, వ్యవసాయాన్ని వదులుకొనిరి.

7.4 భారత జాతీయ కాంగ్రెస్ స్థాపన (1870-1885)

అ) జాతీయవాదం పుట్టుక

19వ శతాబ్దపు ద్వితీయార్ధంలో ఆంగ్ల విద్యావంతులైన భారతీయ సామాజిక వర్గంలో జాతీయ రాజకీయ అవగాహన ఉద్భవించింది. జాతీయ ఆలోచన, జాతీయవాదం మరియు వివిధ ప్రజాస్వామ్య ఆకాంక్షల ఆలోచనలు గురించి ప్రజలలో అవగాహన కల్పించడం ద్వారా జాతీయ చైతన్యమును రూపొందించటంలో భారతీయ మేధావులు కీలక పాత్ర పోషించిరి. ఆధునిక పౌరసత్వం, రాజ్యభావన, పౌరసమాజం, మానవ హక్కులు, చట్టం దృష్టిలో పౌరసమానత్వం, స్వాతంత్రము, ప్రభుత్వ మరియు ప్రైవేటు రంగముల మధ్య గల వ్యత్యాసం, సార్వభౌమాధికారం, ప్రజాస్వామ్యం మొదలైన ఆధునిక భావనలను వారు వ్యక్తీకరించారు. ప్రాంతీయ భాష మరియు ఆంగ్ల భాషలోని ముద్రణ సాధనాలు జాతీయ భావాలను వ్యాప్తి చేయడంలో కీలక పాత్ర పోషించెను.

సంఖ్యాపరంగా విద్యావంతులు తక్కువగా ఉన్నప్పటికీ, అఖిలభారత స్థాయిలో పరిచయాలు పెంచుకొనెడి సామర్థ్యమును, జాతీయ స్వభావ లక్షణాలను కలిగి ఉండిరి. వీరు న్యాయవాదులు, విలేకరులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు మరియు వైద్యులుగా పని చేయుచుండిరి. మద్రాసు ప్రాంతీయ సంస్థ (1852), తూర్పు భారత సంస్థ (1866), మద్రాసు మహాజన సభ (1884), పూనా సార్వజనిక సభ (1870), బొంబాయి రెసిడెన్సి సంస్థ (1885), మరియు అనేకమైన రాజకీయ వేదికలను ఏర్పరచిరి.

ఆ) వలస పరిపాలనకు సంబంధించిన ఆర్థిక విమర్శలు

వలస పాలన యొక్క ఆర్థిక సమస్యలను సూత్రీకరించుటయే జాతీయవాదుల యొక్క ముఖ్యమైన పాత్రగా ఉండెను.

దాదాబాయ్ నౌరోజీ, జస్టిస్ రానడే, రమేష్ చంద్రదత్ మొదలగు వారు వలస పాలనలోని ఆర్థిక వ్యవస్థను విమర్శ చేయుటలో ప్రధాన పాత్ర పోషించిరి. భారత దేశమును రాజకీయంగా మరియు ఆర్థికంగా అణచివేసి పరిపాలన చేయుటయే ఆంగ్లేయుల అభివృద్ధికి తోడ్పడుతుందని వారు అర్థం చేసుకొనిరి. భారత దేశ ఆర్థికాభివృద్ధికి వలసవాద పాలనయే ముఖ్య అడ్డంకిగా ఉన్నదని వారు నిర్ణయించిరి.

ఇ) లక్ష్యాలు మరియు విధానాలు


ఎ.ఓ.హ్యూమ్

ఒక అఖిలభారత సంస్థను స్థాపించడానికి ప్రయత్నించిన ఫలితంగా 1885 సంవత్సరంలో భారత జాతీయ కాంగ్రెస్ ఉద్భవించింది. బొంబాయి, మద్రాసు, కలకత్తా మొదలగు మూడు మాగాణములలో రాజకీయపరంగా చురుకైన భారతీయ విద్యావంతుల సమూహాలు చేసిన ప్రయత్నాల ఫలితంగా భారత జాతీయ కాంగ్రెస్ సంస్థను ఏర్పరచుటకు ఎ.ఓ.హ్యూమ్ సహాయం అందించెను. భారత జాతీయ కాంగ్రెస్ యొక్క మొదటి అధ్యక్షుడిగా ఉమేష్ చంద్ర బెనర్జీ నియమితులయ్యారు.

1885 డిసెంబర్ 28వ తేదీన మొట్టమొదటి భారత జాతీయ కాంగ్రెస్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో జాతీయ సమైక్యత భావనను అభివృద్ధి చేయడం ఒక ప్రారంభ కాల ప్రాథమిక లక్ష్యంగా ఉన్నప్పటికీ, బ్రిటన్‌కు విశ్వసనీయంగా నడుచుకోవాలని తీర్మానం చేయబడెను. బ్రిటన్ ప్రభుత్వానికి సమస్యలను విజ్ఞప్తి చేయడం, ఫిర్యాదు చేయడం, అధికార విభజన మొదలగు కార్యకలాపాలను ఆంగ్ల ప్రభుత్వం రూపొందించిన విధానాలకు లోబడి కాంగ్రెస్ అనుసరించెను. కాంగ్రెస్ నివేదించిన కొన్ని ముఖ్యమైన కోరికలు క్రింద ఇవ్వబడినవి.

- మాగాణాలలో మరియు కేంద్ర స్థాయిలో శాసనమండలిని ఏర్పాటు చేయుట.
- శాసనమండలిలో ఎంపిక చేయబడు సభ్యుల సంఖ్యను పెంచుట.

10th_History_Unit_7.indd 86 22-03-2023 13:29:52

- న్యాయ మరియు కార్యనిర్వాహక విధులను వేరు చేయడం.
- సైనిక వ్యయాన్ని తగ్గించడం.
- స్వదేశీ పన్నులను తగ్గించడం.
- న్యాయమూర్తి ద్వారా విచారణ పరిధిని పొడిగించుట.
- ఏక కాలంలో భారతదేశం మరియు ఇంగ్లాండ్‌లో సివిల్ సర్వీసు పరీక్షలు నిర్వహించుట.
- రక్షణ శాఖలో సంస్కరణలు చేపట్టుట.
- అటవీ చట్టమును పునఃపరిశీలన చేయడం.
- భారతీయ పరిశ్రమలను అభివృద్ధి చేయుట, పన్నులు మరియు సుంకములను క్రమబద్ధీకరించడం.

ఈ) జాతీయ అతివాదం

ప్రారంభ కాల భారతీయ జాతీయ మితవాదుల కార్యాచరణ వలన ఆంగ్లేయుల వైఖరిలో ఎటువంటి గణనీయమైన మార్పులు లేకపోవుటచే మితవాద నాయకుల ప్రణాళిక చర్యలు విఫలమయ్యాయి. జాతీయ అతివాదులు అని పిలువబడే నాయక బృందం వారిని తీవ్రంగా విమర్శించింది. విజ్ఞాపనలు మరియు ఫిర్యాదులకు బదులుగా అతివాదులు ఉన్నత వర్గాలు మరియు సామాన్య ప్రజల మధ్య అంతరాలను తొలగించడానికి స్వయంగా ప్రయత్నించుటతోబాటు మత సంబంధిత అంశాలను ఉపయోగించిరి.

7.5 బెంగాల్ విభజన

1905 లో జరిగిన బెంగాల్ విభజన భారతీయుల యెడ అధిక అసంతృప్తిని నింపింది. ఈ విభజన భారతదేశమంతటా విస్తృత నిరసనలకు దారి తీసి, భారత జాతీయ ఉద్యమంలో నూతన అధ్యాయానికి నాంది పలికింది.



కర్జన్ ప్రభువు

హిందువులు మరియు ముస్లింల మధ్య విభజనను సృష్టించడం ద్వారా, బెంగాల్‌లో బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా జరిగిన రాజకీయ కార్యకలాపములను అణచివేయుటకు ఆంగ్ల ప్రభుత్వం బెంగాల్ విభజన చేపట్టింది.

అ) హిందూ- ముస్లిం విభజన

ఇది బెంగాల్ విభజన ప్రభావమును తగ్గించుట కొరకు మరియు జాతీయవాదమును బలహీనపరచడం కొరకు ఏర్పరచబడినది అని బహిరంగంగా పేర్కొనబడినది. కర్జన్ ప్రభువు బెంగాల్‌ను రెండు పరిపాలనా విభాగాలుగా మార్చడం ద్వారా, విభజింపబడిన బెంగాల్ నందు బెంగాలీ భాష మాట్లాడే ప్రజలను అల్ప సంఖ్యాకులుగామార్చెను. తూర్పు బెంగాల్ మాగాణంలోని ముస్లిం ప్రజలు మొఘలుల పాలన కాలం కంటే ఎక్కువ ఐక్యతను పొందెదరని కర్జన్ ప్రభువు హామీ ఇచ్చెను. ప్రకటింపబడిన మత ప్రాతిపదికగా జరిగిన బెంగాల్ విభజన హిందూ ముస్లీంలను విభజించుటకు బదులుగా వారిలో ఐక్యతను పెంపొందించెను. బెంగాల్ స్థానికతను చాటడంలో ప్రాంతీయ భాషా పత్రికలు గొప్ప పాత్ర పోషించాయి.

ఆ) విభజన వ్యతిరేక ఉద్యమము

బెంగాల్ విభజనను అడ్డుకొనుటలో విఫలం చెందిన మితవాదులు తమ వ్యూహాలను పునరాలోచించవలసిన నిర్బంధ పరిస్థితి ఏర్పడినది. దానితోపాటు క్రొత్త పోరాట మార్గాలను నిర్దేశించుకోవలసి వచ్చినది. విదేశీ వస్తువుల బహిష్కరణ ఇందులోని ఒక పోరాట మార్గం. ఏదేమైనా స్వదేశీ ఉద్యమం యొక్క ప్రధాన ఉద్దేశ్యం (అజెండా) బెంగాల్ విభజనను రద్దు పరచటం మాత్రముగానే ఉండెను. బెంగాల్ విభజన వ్యతిరేక ప్రచారాన్ని సమగ్రంగా ఉపయోగించుకోవడానికి మితవాదులు ఆసక్తి చూపలేదు. కానీ, అతివాదులు మాత్రం తమ పోరాటమును బెంగాల్ నుంచి పూర్తి స్థాయిలో విస్తరింప చేయుటకు మరియు అతిపెద్ద సామూహిక ప్రజా పోరాటంగా మార్చుటకు మద్దతు పలికిరి.

బెంగాల్ విభజన అధికారికంగా జరిగిన 1905 అక్టోబర్ 16 వ తారీఖు సంతాప దినంగా ప్రకటించబడెను. గంగానదిలో వేలాది మంది ప్రజలు పుణ్యస్నానం ఆచరించి, కలకత్తా నగర వీధులలో వందేమాతరం గేయమును పాడుతూ కవాతు నిర్వహించారు.

ఇ) బెంగాలులో బహిష్కరణ మరియు స్వదేశీ ఉద్యమము (1905-1911)

బహిష్కరణ మరియు స్వదేశీ ఉద్యమం అనునవి ఎల్లప్పుడు పరస్పర సంబంధం కలిగి భారత స్వదేశీ ఉద్యమమును స్వయం సమృద్ధిగా చేయు ప్రణాళికలో ఒక భాగమై ఉండెను. బెంగాల్‌లో జరిగిన స్వదేశీ ఉద్యమంలో నాలుగు ప్రధాన పోకడలను గుర్తించవచ్చును.

10th_History_Unit_7.indd 87 22-03-2023 13:29:52

1. మితవాద ధోరణి
2. సృజనాత్మక స్వదేశీ వాదం
3. జాతీయ అతివాదం
4. జాతీయ విప్లవ వాదం



స్వదేశీ ఉద్యమము

స్వదేశీ ఉద్యమము ఏర్పాటు

ఉద్యమ సృజనాత్మక కార్యక్రమములు స్వయం సహాయతను పెద్ద మొత్తంలో నొక్కివక్కాణించినవి. ఇది ఆంగ్లేయుల నియంత్రణ లేకుండా ప్రత్యామ్నాయంగా పనిచేయు స్వయం పాలనా సంస్థల నిర్మాణంలో దృష్టిని సారించినది. తద్వారా రాజకీయాల అల్లర్లు రూపొందక మునుపే ఒక గౌరవనీయమైన ఉత్తమ పౌరులను రూపొందింపనగును. వస్త్రములు, చేనేత వస్త్రములు, సబ్బులు, మట్టిపాత్రలు, అగ్గిపెట్టెలు, తోలు వస్తువులు వంటివి దేశమంతటా వ్యాపించిన స్వదేశీ అంగళ్ళలో అమ్మబడినవి.

సాత్విక నిరోధం (పరోక్ష ప్రతిఘటన)

బెంగాల్ విభజనను ఉపసంహరించడం స్వదేశీ ఉద్యమం యొక్క ప్రధాన లక్ష్యం కానందువల్ల,1906లో స్వదేశీ ఉద్యమము మరో క్రొత్త మలుపు తిరిగింది. ఈ క్రొత్త మలుపునందు నాలుగు అంశములు చోటుచేసుకొన్నవి. విదేశీ వస్తువుల బహిష్కరణ; ప్రభుత్వ పాఠశాలను మరియు కళాశాలలను బహిష్కరించడం; న్యాయస్థానములు, బిరుదులు మరియు ప్రభుత్వ సేవలను బహిష్కరించుట; స్వదేశీ పరిశ్రమల అభివృద్ధి మరియు ఆంగ్లేయుల అణచివేత ధోరణి పరిధికి మించినప్పుడు సాయుధ పోరాటమునకు సంసిద్ధముగా ఉండుట మొదలగునాలుగు అంశములు అనుసరించబడినవి.

ఈ) జాతీయ అతివాదం

పంజాబుకు చెందిన లాలాలజపతిరాయ్, మహారాష్ట్రకు చెందిన బాలగంగాధర్ తిలక్, బెంగాలుకు చెందిన బిపిన్ చంద్రపాల్ ముగ్గురు ప్రముఖ నాయకులు స్వదేశీ ఉద్యమ కాలమునందు "లాల్-బాల్-పాల్ త్రయం" అని పిలువబడిరి. స్వదేశీ ఉద్యమంలో పంజాబ్, బెంగాల్ మరియు మహారాష్ట్ర ప్రదేశములు జాతీయ అతివాదుల కేంద్రములుగా అవతరించినవి. దక్షిణ భారతదేశములో వి.ఒ.చిదంబరనార్ స్వదేశీ నీటి ఆవిరి నౌకా నిర్మాణ కర్మాగారమును స్థాపించినందువలన ,స్వదేశీ ఉద్యమానికి తూత్తుక్కుడి ప్రధాన కేంద్రముగా మారినది.



లాల్-బాల్-పాల్

స్వరాజ్యము లేదా రాజకీయ స్వాతంత్ర్యము

స్వరాజ్యము లేదా స్వయంప్రతిపత్తి సాధించుటయే జాతీయ అతివాద నాయకుల ముఖ్య లక్ష్యమైనప్పటికీ, "స్వరాజ్యము" అను అంశం పట్ల ఈ నాయకుల అభిప్రాయాలు విభేదించాయి. తిలక్‌గారి అభిప్రాయం ప్రకారం, స్వరాజ్యము అనునది సంపూర్ణ స్వయం పరిపాలన మరియు విదేశీ పరిపాలన నుండి విముక్తి పొందడం.

7.6 స్వదేశీ ఉద్యమము (హోమ్ రూల్ ఉద్యమం) (1916-1918)

లోకమాన్య బాలగంగాధర తిలక్ మరియు అనిబిసెంట్ నేతృత్వంలో స్వదేశీ ఉద్యమ కాలమందు భారత జాతీయ ఉద్యమం (1916-1918) పునరుద్ధరించబడినది. మొదటి ప్రపంచ యుద్ధం మరియు అందులో భారతదేశము పాల్గొనుటయే ఈ ఉద్యమమునకు నేపథ్యముగా ఉండెను. 1914 వ సం॥నందు బ్రిటన్ జర్మనీపై యుద్ధం ప్రకటించినప్పుడు, మితవాద మరియు ఉదారవాద స్వభావం కలిగిన నాయకత్వం బ్రిటీష్ ప్రభుత్వమునకు తమ మద్ధతును అందించినది. దీనికి ప్రతిగా బ్రిటీష్ ప్రభుత్వము యుద్ధం తరువాత భారతదేశానికి స్వయంప్రతిపత్తిని అందించునని వీరు భావించిరి. మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో భారతీయ సైనిక దళాలు పలు

10th_History_Unit_7.indd 88 22-03-2023 13:29:52

యుద్ధ వేదికలకు పంపబడిరి. అయినప్పటికీ, భారతీయ జాతీయవాదుల లక్ష్యం పట్ల ఆంగ్లేయ ప్రభుత్వము ఎటువంటి నిబద్ధత చూపకుండెను. దీని వలన భారతదేశ స్వరాజ్య నిర్మాణానికి తోడ్పడకుండా ఆంగ్ల ప్రభుత్వము తమకు ద్రోహము చేసినట్లు భావించిన జాతీయవాదులు, ఆంగ్ల ప్రభుత్వానికి సందిగ్ధ పరిస్థితిని కల్పించుటకై నూతన ప్రజా ఉద్యమమునకు పిలుపునిచ్చిన ఫలితంగా స్వదేశీ ఉద్యమము రూపొందియుండెను.

అ) హోమ్‌రూల్ ఉద్యమ లక్ష్యములు

- రాజ్యాంగ మార్గములను ఉపయోగించడం ద్వారా బ్రిటీషు పాలనలో స్వయం ప్రభుత్వమును సాధించడం.
- అధినివేశ రాజ్య హోదాను పొందుట. ఆస్ట్రేలియా, కెనడా, దక్షిణాఫ్రికా మరియు న్యూజిలాండ్ దేశాలకు అనంతరం ఈ రాజకీయ స్థానమును పొందుట.
- లక్ష్యములను సాధించుటకు అహింసా మార్గంలోని రాజ్యాంగ పద్ధతులను అనుసరించుట.

ఆ) లక్నో ఒప్పందం (1916)

హోమ్‌రూల్ ఉద్యమము పిదప ఏర్పడిన అతివాదులు మరియు మితవాదుల పునఃకలయిక ముస్లిములతో తాజా చర్చలకు అవకాశము కల్పించెను. లక్నో ఒప్పందం (1916) ప్రకారం, భారతదేశములో వీలైనంత త్వరగా స్వరాజ్య పాలన ఏర్పరచవలెనని కాంగ్రెస్ మరియు ముస్లింలీగ్‌లు అంగీకరించినవి. ప్రతిగా ముస్లింలకు ప్రత్యేక నియోజక వర్గాలను ఏర్పరచు సిద్ధాంతమును కాంగ్రెస్ నాయకత్వం ఆమోదించెను.



లక్నో ఒప్పందం సంతకందారులు

ఇ) ఆంగ్లేయుల ప్రతిస్పందన

స్వరాజ్య కోరికను అనిబిసెంట్ మరియు తిలక్‌లు లేవనెత్తడం ద్వారా అధిక ప్రాచుర్యం పొందడంతో బ్రిటిష్ వారు తమ పాత విధానాన్నే ఉపయోగించి జాతీయ నాయకుల మధ్య విభజన ఏర్పరచడానికి ప్రయత్నించిరి.

1919లో మాంటెగ్ - చెమ్స్‌ఫర్డ్ సంస్కరణలను ఆంగ్లేయ ప్రభుత్వం ప్రకటించినవి. ఈ సంస్కరణల ద్వారా భారతదేశము స్వీయ పరిపాలన (స్వరాజ్య సాధన) దిశగా అంచెలంచెలుగా ముందుకు సాగునని తెలిపిరి. ఈ సంస్కరణల వలన భారత జాతీయవాదులు తీవ్ర నిరాశకు గురియైరి. పరిస్థితిని ఇంకనూ దిగజార్చు విధంగా ఎటువంటి వారెంటులు లేకుండా స్వతంత్రంగా ఖైదు చేయుటకు మరియు శిక్షించడానికి అనుకూలమైన "రౌలత్ చట్టము"ను ఆంగ్ల ప్రభుత్వము రూపొందించెను.

సారాంశము

- 19వ శతాబ్దపు ద్వితీయార్ధంలో బ్రిటీష్ ఇండియాలో వలసరాజ్యాల రాజకీయ మరియు ఆర్థిక విషయాల ఆధిక్యతకు వ్యతిరేకముగా వ్యవసాయదారులు మరియు గిరిజన తెగలు తిరుగుబాటు చేసిరి.
- ఆంగ్లేయుల ప్రజా వ్యతిరేక చర్యలు 1857 సంవత్సరపు గొప్ప తిరుగుబాటుకు కారణమైనది. ఆంగ్లేయులు ఇండియాను పరిపాలించునపుడు, ప్రాచీన కాలం నుండియే అమలులో ఉండిన భూ విధాన చట్టములను పునర్నిర్మించుట కొరకు భూస్వాములు ఈ తిరుగుబాటుకు నాయకత్వం వహించారు.
- తిరుగుబాటు నాయకులు ఒక నిర్దిష్ట ప్రణాళిక లేకుండా, స్థానిక ప్రయోజనాల కొరకు ఉద్యమాలను నడిపించినప్పటికీ, వలస ప్రభుత్వమును ప్రతిఘటించడానికి మరియు సవాలు చేయడానికి ఈ తిరుగుబాటు ఒక ప్రగతిశీల కారణంగా ఉండెను.
- దోపిడీ మరియు అణచివేత విధానాలు అనుసరించిన వలస ప్రభుత్వ పాలనకు వ్యతిరేకంగా ప్రజా భావనలను రేకెత్తించిన భారతదేశ జాతీయ ఉద్యమము, వలసవాద ఆధిక్యతకు వ్యతిరేకమైన పోరాటములో కూడా పాల్గొనునట్లు ప్రేరేపించినది.
- ప్రజలు, జాతీయ రాజకీయాలలో పాల్గొనుటకు స్వదేశీ ఉద్యమము తోడ్పడినది.

10th_History_Unit_7.indd 89 22-03-2023 13:29:52

పదకోశము

orchestrated	organized to achieve a desired effect	**లక్ష్య ప్రణాళిక**
clandestine	secret	**రహస్యము**
restorative	re-establishing	**పునఃస్థాపన**
subletting	property leased by one lessee to another	**సబ్ లీజు (ఉప కౌలు)**
egalitarian	equal rights for all people	**ప్రజలందరికీ సమాన హక్కులు**
coercive	forcible	**బలవంతముగా**
extortion	the practice of taking something from an unwilling person by physical force	**దోపిడీ**
disgruntled	dissatisfied, frustrated	**అసంతృప్త / తృప్తి లేని**
abysmal	extremely bad, deep and bottomless	**హీనమైన, దిగజారిన**

మూల్యాంకనము

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. తూర్పు బెంగాలులో హాజి షరియతుల్లాచే 1818 వ సం॥ ప్రారంభించబడినది ఏది?
   అ) వహాబీ తిరుగుబాటు
   ఆ) ఫరాజీ ఉద్యమము
   ఇ) గిరిజన తెగల ఉద్యమము
   ఈ) కోల్ తిరుగుబాటు

2. భూమి భగవంతుని సొంతము" అని ప్రకటించి భూమికి బాడుగ లేదా పన్ను వసూలు చేయుట దైవ చట్టమునకు విరుద్ధమైనదని చెప్పినవారు _____.
   అ) టిటుమీర్ ఆ) సిద్ధూ
   ఇ) డూడూమియాన్ ఈ) షరియతుల్లా

3. జమీన్‌లను ఏర్పరచు ప్రణాళిక ప్రకారం, శాశ్వత నివాసాలను ఏర్పరచుటకై, సొంత భూముల నుండి వెళ్ళగొట్టబడిన వారెవరు?
   అ) శాంతల్‌లు ఆ) టిటుమీర్
   ఇ) ముండా ఈ) కోల్

4. క్రింది వారిలో జాతీయ అతివాది ఎవరు?
   అ) దాదాబాయ్ నౌరోజి
   ఆ) జస్టిస్ గోవిందరాణడే
   ఇ) బిపిన్ చంద్రపాల్
   ఈ) రమేష్‌చంద్ర

5. బెంగాల్ విభజన ఎప్పుడు అమలుపరచబడినది?
   అ) 19 జూన్ 1905 ఆ) 18 జూలై 1906
   ఇ) 19 ఆగస్ట్ 1907 ఈ) 16 అక్టోబర్ 1905

6. చోటానాగ్‌పూర్ కౌలు చట్టము ఏ సందర్భములో అమలుపరచబడినది?
   అ) కోల్ తిరుగుబాటు
   ఆ) ఇండిగో తిరుగుబాటు
   ఇ) ముండా తిరుగుబాటు
   ఈ) దక్కను అల్లర్లు

7. 1916 ఏప్రిల్‌లో హోమ్‌రూల్ ఉద్యమమును మొట్టమొదట ప్రారంభించిన వారెవరు?
   అ) అనిబిసెంట్ ఆ) బిపిన్ చంద్రపాల్
   ఇ) లాలాలజపతిరాయ్ ఈ) తిలక్

8. "నీల్‌దర్పణ్" నాటకము ద్వారా ఇండిగో రైతుల బాధలను గురించి ఆంగ్లేయులకు తెలియజేసినదెవరు?
   అ) దీనబంధుమిత్ర ఆ) రమేష్‌చంద్రదత్త
   ఇ) దాదాబాయ్‌నౌరోజి ఈ) బిర్సా ముండా

10th_History_Unit_7.indd 90 22-03-2023 13:29:52

II. ఖాళీలను పూరింపుము.

1. సామ్రాజ్యవాదం మరియు భూస్వాములకు వ్యతిరేకంగా _____ ఉద్యమము 1827 సం॥లో ప్రారంభింపబడినది.
2. చోటానాగపూర్ ప్రాంతములో గిరిజన తెగలచే జరుపబడిన అతిపెద్ద తిరుగుబాటు _____.
3. చోటానాగ్‌పూర్ చట్టము అమలుపరచబడిన సంవత్సరము _____
4. _____ సం॥న డబ్ల్యూ.సి.బెనర్జీ భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షులుగా నియమింపబడిరి.

III. సరియైన వాక్యమును ఎన్నుకొనుము.

1. (i) తూర్పు ఇండియా వర్తక సంఘం మీర్‌జాఫర్ నుండి 22.5 మిలియన్ల రూపాయలను తీసుకొని బ్రిటనులో పారిశ్రామిక అభివృద్ధికి మూలధనముగా వినియోగించినది.

   (ii) కోల్ ప్రజలు 1831-32 మధ్యకాలంలో ప్రభుత్వ అధికారులకు మరియు వడ్డీ వ్యాపారులకు వ్యతిరేకముగా తిరుగుబాటు చేసిరి.

   (iii) 1855లో జరిగిన శాంతల్ తిరుగుబాటుకు, "సిద్ధు మరియు కను" అను ఇరువురు నాయకత్వం వహించిరి.

   (iv) 1879వ సం॥లో శాంతలులకు చెందిన భూములను క్రమబద్ధీకరించు చట్టము ఆమోదించబడినది.

   అ) (i), (ii) మరియు (iii) సరియైనవి.

   ఆ) (ii) మరియు (iii) సరియైనవి.

   ఇ) (iii) మరియు (iv) సరియైనవి.

   ఈ) (i) మరియు (iv) సరియైనవి..

2. (i) ఆంగ్లేయ వలస పాలనలోని ఆర్థిక పరిస్థితులను విమర్శించడం ప్రారంభకాల జాతీయ నాయకుల పోరాటములో ఒక ప్రధాన అంశమగును.

   (ii) భారతదేశములో పేదరికము పెరగడానికి మత దోపిడీయే కారణమని ప్రారంభకాల కాంగ్రెస్ నాయకులు అభిప్రాయపడిరి.

   (iii) మితవాద కాంగ్రెస్ నాయకుల లక్ష్యాలలో ముఖ్యమైనది "స్వరాజ్యము లేదా స్వీయ పరిపాలన".

   (iv) బెంగాలు ఆధిక్యాన్ని అణచివేయుట మరియు జాతీయ ఉద్యమమును బలహీనపరచుటయే బెంగాలు విభజన యొక్క ముఖ్య ఉద్దేశ్యము.

   అ) (i) మరియు (iii) సరియైనవి.

   ఆ) (i), (iii) మరియు (iv) సరియైనవి.

   ఇ) (ii) మరియు (iii) సరియైనవి.

   ఈ) (iii) మరియు (iv) సరియైనవి.

3. **కథనము :** భారతదేశ చరిత్రలో మొట్టమొదటిసారిగా వలసరాజ్య పరిపాలనలో ప్రభుత్వం అడవులపై ప్రత్యక్షమైన ప్రత్యేక హక్కులను కోరింది.

   కారణము : ఇండిగో వ్యవసాయము చేయవలెనని భారతీయ వ్యవసాయదారులను నిర్బంధించుట కొరకు ఐరోపా వ్యాపారులు బెదిరింపులు మరియు హింసను అనుసరించిరి.

   అ) కథనము మరియు కారణము రెండూ సరియైనవి, అయితే కారణము కథనమునకు సరియైన వివరణ కాదు.

   ఆ) కథనము మరియు కారణము రెండూ తప్పు

   ఇ) కథనము మరియు కారణము రెండూ సరియైనవి మరియు కారణము కథనమునకు సరియైన వివరణ.

   ఈ) కథనము తప్పు మరియు కారణము సరియైనది.

4. **కథనము :** 1857 సం॥ గొప్ప తిరుగుబాటు, బ్రిటీష్ సైన్యముచే కఠినముగా అణచివేయబడినది.
   కారణము : కేంద్ర నాయకత్వము లేనందువలన ఈ తిరుగుబాటు విఫలమైనది.

   అ) కథనము మరియు కారణము రెండూ తప్పు

   ఆ) కథనము తప్పు మరియు కారణము సరియైనది.

   ఇ) కథనము మరియు కారణము రెండూ సరియైనవి మరియు కారణము కథనమునకు సరియైన వివరణ.

   ఈ) కథనము మరియు కారణము రెండూ సరియైనవి. అయితే కారణము కథనమునకు సరియైన వివరణ కాదు.

IV. జతపరుచుము.

1. వహాబి తిరుగుబాటు	– లక్నో
2. ముండా తిరుగుబాటు	– పీష్వా రెండవ బాజీరావు
3. బేగమ్ హజరత్ మహల్	– టిటుమీర్
4. కన్వర్‌సింగ్	– రాంచీ
5. నానాసాహెబ్	– బీహార్

10th_History_Unit_7.indd 91 22-03-2023 13:29:52

V. క్రింది ప్రశ్నలకు క్లుప్తంగా జవాబులిమ్ము.

1. బ్రిటీష్ ఇండియాలో వ్యవసాయదారుల ఉద్యమమును ఎట్లు వర్గీకరించెదవు?.
2. రాజ్యసంక్రమణ సిద్ధాంతము ప్రకారము బ్రిటీష్‌వారు స్వాధీనము చేసుకొన్న రాజ్యములేవి?
3. "సంపద దోపిడీ (వనరుల దోపిడీ)" అనగానేమి?
4. హోమ్‌రూల్ ఉద్యమము యొక్క ముఖ్య ఉద్దేశ్యములేవి?
5. లక్నో ఒప్పందము యొక్క ముఖ్యాంశములను తెల్పుము.

VI. విపులముగా జవాబులిమ్ము.

1. 1857వ సం॥ తిరుగుబాటు యొక్క కారణాలను చర్చించుము.
2. 1905లో జరిగిన బెంగాలు విభజనకు బెంగాలు ప్రజలు ఎట్లు స్పందించిరి?

VII. కృత్యము

1. 1858 నుండి 1919 వరకు బ్రిటీష్ ఇండియాలో రూపొందింపబడిన చట్టములను జాబితా చేసి వాటిని గురించి లఘు వ్యాఖ్యను వ్రాయుము.
2. భారతదేశ నైసర్గిక పటమునందు 1857వ సం॥ గొప్ప తిరుగుబాటు జరిగిన ముఖ్య ప్రాంతములను గుర్తింపుము.
3. ఆంగ్లేయుల వలస పాలనకు వ్యతిరేకముగా జరిగిన పోరాటములలో పాల్గొనిన ముఖ్యనాయకుల చిత్రములను సేకరించి ఒక ఆల్బమ్‌ను సిద్ధముచేయుము.

పరిశీలనా గ్రంథాలు

1. Bipan Chandra, *India's Struggle for Independence* (New Delhi: Penguin, 2000)
2. Sekhar Bandyopadhyay, *From Plassey to Partition and After* (New Delhi: Orient Longman, 2004)
3. Sumit Sarkar, *Modern India (1885-1947)* (New Delhi: Pearson, 2014).

అంతర్జాల వనరులు

https//www.brittanica.com

అంతర్జాల కృత్యము

వలస వ్యతిరేక ఉద్యమాలు మరియు జాతీయవాదం పుట్టుక

ఈ కృత్యము ద్వారా 1857వ సం॥ గొప్ప తిరుగుబాటు గురించి సజీవ చిత్ర రూపంలో తెలుసుకోవచ్చును.



సోపానము 1 ఇవ్వబడిన URL ను టైపుచేసి లేదా QR సంకేతాన్ని స్కాన్ చేసి అంతర్జాల పుటకు వెళ్ళుము.
సోపానము 2 సెర్చ్‌బాక్స్ నందు 'Rebellion of 1857' అని టైపు చేయుము.
సోపానము 3 పేజీలో క్రిందికి వెళ్ళి, చిత్ర సంపుటాలను చూడవచ్చును.

అంతర్జాల URL:
https://artsandculture.google.com/

* చిత్రాలు సూచన కొరకు మాత్రమే.

* అవసరమైన సందర్భములో ఫ్లాష్‌ప్లేయర్ లేదా జావాస్క్రిప్టులను డౌన్‌లోడ్ చేసుకొనుము.

10th_History_Unit_7.indd 92 22-03-2023 13:29:53

అధ్యాయము - 8

జాతీయవాదము – గాంధీ శకము



అభ్యసన లక్ష్యాలు

విద్యార్థులు క్రింది అంశాలను గురించి అవగాహన పొందుతారు.

- భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ శకము.
- గాంధీజీ అహింస మరియు సత్యాగ్రహ సిద్ధాంతముల ద్వారా భారతదేశంలో ప్రజలను ఐక్యపరచి పోరాటానికి సన్నద్ధం చేయుట.
- చంపారన్ మరియు రౌలత్ చట్టములకు వ్యతిరేకంగా హింసాత్మక పోరాటములు.
- సహాయ నిరాకరణ ఉద్యమం మరియు దాని పతనం.
- సమాజ సంస్కరణ వాదులు మరియు విప్లవ వాదుల ఆవిర్భావం, స్వాతంత్ర్య పోరాటంలో వారి పాత్ర.
- శాసనోల్లంఘన ఉద్యమం ప్రారంభం.
- ప్రత్యేక నియోజకవర్గం ఏర్పాటు అంశం పై చర్చ మరియు పూనా ఒప్పందం పై సంతకం చేయుట.
- మాగాణములందు ఏర్పడిన మొట్టమొదటి కాంగ్రెస్ మంత్రి మండలి మరియు క్విట్ ఇండియా ఉద్యమం ప్రారంభానికి దారితీసిన పరిస్థితులు.
- భారత ఉపఖండం భారతదేశం – పాకిస్తాన్ అను రెండు దేశములుగా విభజన చెందుటకుకు దారితీసిన మతవాదం.

పరిచయం

మహాత్మా గాంధీ దక్షిణాఫ్రికాలో నివసిస్తున్న భారతీయుల పౌర హక్కుల సాధన కొరకు సుమారు 20 సంవత్సరములు పోరాటం చేసిన తర్వాత, 1915వ సంవత్సరంలో భారతదేశం తిరిగి వచ్చెను. ఇతడు భారతదేశ రాజకీయాలకు ఒక నూతన ఉత్సాహమును తీసుకువచ్చెను. దక్షిణాఫ్రికాలో గాంధీజీ అనుసరించిన సత్యాగ్రహ విధానాన్ని స్త్రీ, పురుషులతో పాటు యువకులు, పెద్దలు అందరూ పాటించిరి. ఒక వ్యక్తిగా గాంధీజీ అట్టడుగు ప్రజల మేలు కొరకు జీవితాన్ని అంకితం చేసి ప్రజల మనస్సులలో సుస్థిర స్థానం పొందగలిగెను. గాంధీజీ భారత జాతీయ ఉద్యమ స్వరూపాన్ని ఏ విధముగా మార్చారు అనే అంశాన్ని ఈ పాఠంలో మనము చూద్దాం.

8.1 గాంధీజీ మరియు ప్రజా జాతీయ వాదము

అ) గాంధీ వికాసము

గుజరాత్ నందు పోర్‌బందర్‌లోని ఒక ఉన్నత సంపన్న కుటుంబంలో 1869 అక్టోబరు 2వ తేదీన మోహన్ దాస్ కరంచంద్ గాంధీ జన్మించెను. అతని యొక్క తండ్రి కాబా గాంధీ పోర్‌బందర్ యొక్క దివానుగాను తర్వాత రాజ్‌కోట్ యొక్క దివానుగాను విధులు వహించారు. గొప్ప వైష్ణవ భక్తురాలైన అతని తల్లి పుతిలీ బాయ్ యొక్క ప్రభావం యువకుడైన గాంధీపై ఎక్కువగా ఉండెను. మెట్రిక్యులేషన్ పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన తరువాత గాంధీజీ న్యాయ విద్యను అభ్యసించడానికి 1888లో ఇంగ్లాండ్‌కు వెళ్ళెను. 1891వ సంవత్సరం జూన్ నెల న్యాయవాది పట్టా పొందిన తరువాత, అతడు బ్రిటిష్ వారి న్యాయ మరియు ధర్మం విధానాలపై నమ్మకం కలిగిన వ్యక్తిగా భారతదేశమునకు తిరిగి వచ్చెను.

10th_History_Unit_8.indd 93 27-01-2023 13:41:00

భారతదేశం వచ్చిన తరువాత బొంబాయిలో న్యాయవాదిగా సాధన చేయుటకు గాంధీ చేసిన ప్రయత్నం విఫలమైంది. ఆ కాలంలో దక్షిణాఫ్రికాలో ఉన్న ఒక గుజరాత్ సంస్థ చట్టపరమైన వ్యాజ్యాలకు సంబంధించి గాంధీజీగారి సేవను కోరెను. ఈ అవకాశమును స్వీకరించిన గాంధీజీ, 1893 ఏప్రిల్ నెలలో దక్షిణాఫ్రికాకు బయలుదేరి వెళ్ళెను. దక్షిణాఫ్రికాలో మొట్టమొదటిగా అతను జాతి వివక్షతను ఎదుర్కొనెను. దర్బన్ నుండి ప్రిటోరియా వరకు రైలులో ప్రయాణం చేసినప్పుడు, పీటర్ మారిట్జ్ బర్గ్ రైల్వేస్టేషన్‌లో మొదటి తరగతి రైలు బోగి నుండి బలవంతంగా గెంటివేయబడ్డారు. ఆఫ్రికాలో భారతీయులు కూలీలుగా మాత్రమే చూడబడిరి. అయితే గాంధీజీ దీనిని ఎదిరించి పోరాడాలని నిర్ణయించుకొన్నారు.

గాంధీజీ ట్రాన్స్ వాలీలో ఉన్న భారతీయులను సమావేశపరచి వారి యొక్క సమస్యలను గురించి ప్రస్తావించి వాటి పరిష్కారమునకు ఒక సంస్థ ఏర్పరచవలెనని సలహా ఇచ్చెను. ఇలాంటి సమావేశములను నిర్విరామంగా జరిపించి అతను దేశ చట్టాలను వ్యతిరేకించు విధంగా జరిగిన అన్యాయములకు సంబంధించిన వివరాలను నిర్వాహకులకు విన్నపములుగా సమర్పించెను. ట్రాన్స్‌వాలీలో నివసించిన భారతీయులు వ్యక్తిగతంగా 3 పౌండ్లు చెల్లించవలసి వచ్చింది. వారికి ప్రత్యేకంగా కేటాయించిన స్థలం తప్ప ఇతర స్థలములలో వారు సొంత స్థలము కలిగియుండుటకు వీలు లేకుండా ఉండినది. రాత్రి 9 గంటల తర్వాత అనుమతి లేకుండా బయట ప్రాంతమునకు వెళ్ళుటకు వీలుకాని పరిస్థితి కలిగి ఉండిరి. ఇలాంటి అన్యాయపరమైన చట్టాలను ఎదిరించి ఆయన పోరాటం ప్రారంభించెను.

గాంధీజీకి టాల్‌స్టాయ్, జాన్ రస్కిన్‌ల యొక్క రచనలతో పరిచయం లభించెను. దేవుని రాజ్యము నీలో ఉన్నది (*The Kingdom of God is Within You*) అను టాల్‌స్టాయ్ పుస్తకము, *Unto this Last* అను జాన్‌రస్కిన్ పుస్తకం, థారోవిన్ రచించిన *Civil Disobedience* అను పుస్తకములచే గాంధీజీ అత్యంత ప్రభావితమయ్యెను. భారతీయ మరియు పాశ్చాత్య భావనల సమ్మేళనంగా గాంధీజీ భావనలు రూపొందినవి. పాశ్చాత్య మేధావులచే గాంధీజీ ఎక్కువగా ప్రభావితం అయిననూ పాశ్చాత్య నాగరికత, పారిశ్రామికీకరణ అంశాలను అత్యంత ఎక్కువగా విమర్శించెను. రస్కిన్‌చే ఆకర్షితుడైన గాంధీజీ ఫినిక్స్ నివాసము (1905), టాల్‌స్టాయ్ క్షేత్రమును (1910) ఏర్పాటు చేసెను. సమానత్వం, సామాజిక జీవనం, వృత్తిపై గౌరవము వంటి మంచి నడవడికలు ఈ స్థావరముల యందు ప్రేరేపించబడినది. సత్యాగ్రహమునకు ఇవి శిక్షణ మైదానములుగా వ్యవహరించాయి.

దక్షిణాఫ్రికాలో ఒక వ్యూహాత్మకమైన సత్యాగ్రహము

గాంధీగారు సత్యం యొక్క స్వరూపంగా సత్యాగ్రహమును (సత్యం–శక్తి) పెంపొందించారు. న్యాయవిరుద్ధ చట్టములకు వ్యతిరేకంగా శాంతి సమావేశాలు నిర్వహించెను. ప్రచారకులు తమ వ్యతిరేకతను తెలియజేయడానికి వారంతట వారే ముందుకు వచ్చి ఖైదు చేయబడిరి. వలసవాదం మరియు జాతి వివక్ష సమస్యల పోరాటమునకు అతను సత్యాగ్రహ పోరాటములను అనుసరించెను. వలస వచ్చిన వారి వివరాలు నమోదు చేయు కార్యాలయమునందు సమావేశాలు, పోరాటములు జరుపబడినవి. రక్షకభటులు పోరాటములను అదుపులో పెట్టినప్పటికీ, సత్యాగ్రహులు ఏ విధమైన వ్యతిరేకతను తెలుపలేదు. గాంధీజీ మరియు ఇతర నాయకులు ఖైదు చేయబడిరి. ఒప్పంద కార్మికులుగా ఉండి వీధి వ్యాపారులుగా మారిన అనేక మంది భారతీయులు రక్షకభటుల కఠినమైన చర్యలకు తలొగ్గకుండా పోరాటం కొనసాగించారు. చివరకు ఒప్పంద కార్మికులపై విధించబడిన వ్యక్తిగత పన్ను స్మట్స్ గాంధీ ఒప్పందం ప్రకారం రద్దు చేయబడినది.

8.2 భారతదేశంలో గాంధీజీ చేసిన తొలి కాల సత్యాగ్రహములు

గాంధీజీ తన మునుపటి భారతదేశ పర్యటనలో కలుసుకున్న వారిలో గోపాలకృష్ణ గోఖలేను తన యొక్క రాజకీయ గురువుగా స్వీకరించెను. అతని యొక్క సలహా మేరకు గాంధీజీ రాజకీయాల్లోకి ప్రవేశించక ముందు దేశంలోని నలుమూలలకు ప్రయాణించెను. ఇటువంటి ఒక ప్రయాణంలో తమిళనాడునందు తన రోజువారీ దుస్తులను విడనాడి, సాధారణమైన పంచెను ధరించెను.

అ) చంపారన్ సత్యాగ్రహం

బీహార్‌లోని చంపారన్ నందు తీన్‌కాత్తియ విధానము అనుసరించబడింది. ఈ దోపిడీ విధానంలో భారతదేశ వ్యవసాయదారులు వారి యొక్క భూభాగంలో 20లో మూడు భాగములందు నీలిమందు (ఇండిగో) పండించాలని ఐరోపా తోట యాజమానులు నిర్బంధించిరి. 19వ శతాబ్దం చివరిలో జర్మనీ దేశపు కృత్రిమ రంగుల వలన ఇండిగో అని పిలవబడు నీలిరంగు అమ్మకపు గిరాకి తగ్గినది. చంపారన్‌లో ఇండిగోను పండించు ఐరోపా రైతులు నీలి మందు సాగు బాధ్యతల నుండి వ్యవసాయదారులను విడిపించు అవసరమును గ్రహించి, ఆ పరిస్థితిని తమకు అనుకూలంగా మలుచుకొనుటకు భావించిరి. ఈ బాధ్యతల నుండి వ్యవసాయదారులను విడిపించడానికి చట్ట

10th_History_Unit_8.indd 94 27-01-2023 13:41:00



చంపారన్ సత్యాగ్రహం

వ్యతిరేకంగా బకాయిల మొత్తమును వసూలు చేయడంతో పాటు బాడుగ (అద్దెను) కూడా పెంచిరి. దీనివలన వ్యతిరేకత చెలరేగినది. ఈ విధమైన సమస్యలు ఎదుర్కొన్న చంపారన్‌కు చెందిన వ్యవసాయదారుడు రాజ్ కుమార్ శుక్లా చంపారన్‌కు రావాల్సిందిగా గాంధీజీని కోరెను. చంపారన్‌కు గాంధీజీ రావడంతో, అచట నుండి వెంటనే వెళ్ళి పోవలసిందిగా రక్షకభటులు అతనిని కోరారు. అందుకు అతను నిరాకరించడంతో కేసు విచారణను ఎదుర్కొనవలసిందని ఆదేశించిరి. ఈ వార్త ప్రజల్లోకి కార్చిచ్చులా వ్యాపించడంతో వేల సంఖ్యలో ప్రజలు గాంధీజీకి మద్దతుగా ఆ ప్రాంతంలో చేరుకున్నారు. ఆజ్ఞలను ధిక్కరించినందుకు మన్నించమని గాంధీజీ కోరడంతో ఈ కేసును ఉపసంహరించారు. దేశం మొట్టమొదటి సహాయ నిరాకరణ ఉద్యమంలోని ఆచరణ పాఠాలను నేర్చుకొన్నదని గాంధీజీ తెలిపారు. తర్వాతి కాలంలో భారతదేశం యొక్క మొట్టమొదటి రాష్ట్రపతిగా పదవీ బాధ్యతలు చేపట్టిన రాజేంద్రప్రసాద్, న్యాయవాద వృత్తిని చేపట్టిన బ్రజ్ కిషోర్ ప్రసాద్ వంటి వారు గాంధీజీకి సహకరించారు. ఆ తర్వాత లెఫ్టినెంట్ గవర్నర్ ఒక కమిటీని ఏర్పరిచారు. గాంధీజీ ఆ కమిటీలో ఒక సభ్యుడిగా చేరెను. వ్యవసాయదారులపై జరిగిన అణచివేతను ముగింపుకు తీసుకొచ్చే విధంగా తీన్‌కాతియా విధానమును రద్దు పరచుటకు ఆ కమిటీ సూచనలను ఇచ్చినది.

చంపారన్ సత్యాగ్రహం విజయం తర్వాత 1918లో అహ్మదాబాద్ మిల్లు సమ్మె, 1918 కేదా సత్యాగ్రహం మొదలగునవి గాంధీజీని ఒక ప్రజా నాయకుడిగా చేసినవి. మునుపటి నాయకులలాగా కాకుండా, దేశ ప్రజలను సంఘటితం గావించుటలో గాంధీజీ తన శైలిని చాటెను.

ఆ) రౌలత్ సత్యాగ్రహం మరియు జలియన్ వాలాబాగ్ హత్యాకాండ

మొదటి ప్రపంచ యుద్ధం తరువాత ఆంగ్లేయుల నుండి ప్రజలు ఉదారమైన రాజకీయ సంస్కరణలను ఎదురు చూశారు. భారతీయులకు నిజమైన అధికారాలను అందించక పోవడం వలన1919 సంవత్సరం భారతదేశ రాజ్యాంగ చట్టం నిరాశను కలిగించింది. అంతేకాకుండా ప్రభుత్వం యుద్ధ కాల నియమాలను శాశ్వతంగా విస్తరించి అమలు పరచుటకు ప్రారంభించెను. ఎటువంటి వారంటు లేకుండా ఖైదు చేయడం, విచారణ లేకుండా చెరసాలలో బంధించుట వంటి అతీతమైన అధికారాలను రక్షకభటులకు రౌలత్ చట్టము ఇచ్చినది. దీనిని చీకటి చట్టంగా వర్ణించిన, గాంధీజీ, ఈ చట్టానికి వ్యతిరేకముగా దేశమంతటా సత్యాగ్రహ పోరాటాలను జరుపుటకు 1919 ఏప్రిల్ 6వ తేదీన పిలుపునిచ్చెను. ఇది నిరాహార దీక్ష గాను మరియు ప్రార్థనతో కూడిన అహింసా పోరాటంగా రూపొందిన, దేశమంతా విస్తరించిన, ప్రారంభ కాల వలసవాద వ్యతిరేక పోరాటమగును. రౌలత్ చట్టమునకు వ్యతిరేక పోరాటం పంజాబ్‌లో ముఖ్యంగా అమృత్‌సర్ మరియు లాహోర్‌లో తీవ్ర స్థాయికి చేరుకొనెను. గాంధీజీ ఖైదు చేయబడుటతోబాటు పంజాబులో ప్రవేశించుటకు వీలు కాకుండా అడ్డుకోబడిరి. ఏప్రిల్ 9వ రోజు డాక్టర్ సైఫుద్దీన్ కిచ్లు, డాక్టర్ సత్యపాల్ అను ఇద్దరు ముఖ్యమైన స్థానిక నాయకులు పోరాటమునకు నాయకత్వం వహించినందువలన అమృత్‌సర్‌లో ఖైదు చేయబడిరి.

జనరల్ డయ్యర్ యొక్క క్రూరత్వము



అమృత్‌సర్‌లోని జలియన్ వాలాబాగ్‌లో 1919 ఏప్రిల్ 13వ తేదీన ఒక బహిరంగ సమావేశము ఏర్పాటు చేయబడినది. బైసాఖి పండుగ (సిక్కుల వసంత కాల పంటల పండుగ) రోజు ఈ సమావేశము ఏర్పాటు చేయబడినది. వేల సంఖ్యలో గ్రామ ప్రజలు అచ్చట సమావేశం అయ్యారు. ఈ సమావేశమును గురించి తెలుసుకున్న వెంటనే, ఆ ప్రాంతమును ఫిరంగి బండి మరియు సాయుధ సైనికులతో జనరల్ రెజినాల్డ్ డయ్యర్ చుట్టుముట్టెను. ఎత్తైన గోడలతో ఉండిన మైదానమునకు ఉన్న ఒకే ఒక ద్వారమును ఆక్రమించిన సాయుధ సైనికులు, ఎటువంటి హెచ్చరికలు చేయకుండా యథేచ్ఛగా కాల్చడం ప్రారంభించిరి. తుపాకులలోని గుండ్లు పూర్తి అయ్యేంతవరకూ పదినిమిషాల పాటు కాల్పులు జరిపారు. ప్రభుత్వ అధికారిక లెక్కల ప్రకారం 379 మంది ఈ కాల్పుల్లో మరణించిరి. ఒక వెయ్యికి పైగా గాయాలపాలయ్యారు. అయితే వాస్తవానికి ఈ కాల్పుల్లో మరణించిన వారి సంఖ్య వెయ్యి కంటే ఎక్కువగా ఉండెను. ఈ సంఘటన తర్వాత సైనిక చట్టం

10th_History_Unit_8.indd 95 27-01-2023 13:41:00

ప్రకటించబడి, పంజాబ్‌లో ముఖ్యంగా అమృత్‌సర్‌లో పోలీసులు ప్రజలను కొరడాలతో కొడుతూ, బలవంతంగా వీధులలో ఈడ్చుకు వెళ్ళారు. ఈ క్రూరమైన చర్యలు భారతీయులకు తీవ్రమైన ఆగ్రహం తెప్పించింది.

రవీంద్రనాథ్ ఠాగూర్ ప్రభుత్వం ఇచ్చిన 'నైట్ హుడ్' బిరుదును పరిత్యజించెను. కైసర్ – ఇ – హింద్ పతకమును గాంధీజీ పరిత్యజించెను.

ఇ) ఖిలాఫత్ ఉద్యమము

1918లో మొదటి ప్రపంచ యుద్ధం ముగిసినది. ప్రపంచ వ్యాప్తంగా ముస్లింలకు అధిపతిగా పరిగణించబడుతున్న టర్కీ యొక్క కాలిఫ్‌ను ఈ యుద్ధంలో కఠినంగా శిక్షించిరి. అతనికి మద్దతుగా ప్రారంభించబడిన ఉద్యమం ఖిలాఫత్ ఉద్యమం అని పిలువబడినది. కాలిఫ్ ప్రతిష్ఠకు మరియు అధికారమునకు గౌరవమును దక్కించుకొను విధముగా మౌలానా మహమ్మద్ అలీ మరియు మౌలానా షౌకత్ అలీ అను అలీ సోదరుల నాయకత్వంలో ఈ ఉద్యమం జరిగింది. దీనికి మద్ధతు తెలిపిన గాంధీజీ ఈ ఉద్యమమును హిందూ ముస్లింలను కలపడానికి అవకాశంగా భావించెను. 1919వ సంవత్సరం నవంబర్ నెలలో ఢిల్లీలో జరిగిన అఖిల భారత ఖిలాఫత్ ఉద్యమం యొక్క మహాసభకు గాంధీజీ నాయకత్వం వహించెను. అల్లాహో అక్బర్, వందేమాతరం, హిందువులు ముస్లీములు వర్ధిల్లాలి అనెడి అని మూడు జాతీయ నినాదాలను ముందుంచిన షౌకత్ అలీ యొక్క ఆలోచనకు గాంధీజీ మద్దతునిచ్చారు. 1920 జూన్ 9న అలహాబాద్‌లో జరిగిన ఖిలాఫత్ కమిటీ సమావేశము గాంధీ యొక్క అహింసావాదం మరియు సహాయ నిరాకరణ ఉద్యమమును స్వీకరించినది. సహాయ నిరాకరణ ఉద్యమం 1920వ సంవత్సరం ఆగస్టు ఒకటవ తారీఖున ప్రారంభించబడినది.

8.3 సహాయనిరాకరణ ఉద్యమం మరియు దాని పతనము

1920 సెప్టెంబర్ లో కలకత్తాలో జరిగిన ప్రత్యేక సమావేశంలో భారత జాతీయ కాంగ్రెస్ సహాయ నిరాకరణ ఉద్యమమునకు అనుమతినిచ్చింది. తరువాత 1920 డిసెంబర్‌లో సేలం విజయ రాఘవాచారి నాయకత్వంలో నాగపూర్‌లో జరిగిన సమావేశంలో ఈ తీర్మానం అమలు చేయబడినది. సహాయ నిరాకరణ ఉద్యమం యొక్క లక్ష్యాలు;

1. బిరుదులను మరియు గౌరవ ప్రదమైన పదవులన్నింటిని పరిత్యజించడం.
2. ప్రభుత్వ కార్యకలాపాలకు సహకరించకుండా ఉండడం.
3. న్యాయస్థానములందు విచారణలో న్యాయవాదులు హాజరు కాకుండా ఉండుట, న్యాయ స్థానంలో ఉన్న వివాదములను ప్రైవేటు మధ్యవర్తుల మూలంగా పరిష్కరించడం.
4. పిల్లలు మరియు తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలలను బహిష్కరించడం.
5. 1919 సంవత్సర చట్టం ప్రకారం ఏర్పాటు చేయబడిన శాసన మండళ్ళను బహిష్కరించటం.
6. ప్రభుత్వ విందు మరియు ఇతర ప్రభుత్వ కార్యకలాపాల్లో పాల్గొనకూడదని నిర్ణయించబడినది.
7. పౌర (ప్రభుత్వ) లేదా సైనిక పదవులను నిరాకరించడం.
8. విదేశీ వస్తువులను బహిష్కరించడం, స్వదేశీ వస్తువులను ప్రోత్సహించెడి స్వదేశీ ఉద్యమము యొక్క సిద్ధాంతాలను వ్యాప్తి చేయడం.

అ) పన్ను రహిత ఉద్యమము మరియు చౌరీ చౌరా సంఘటన

పన్ను రహిత ఉద్యమాలు వంటి ప్రచార విధానములు రైతులను ఆకర్షించాయి. 1922 ఫిబ్రవరిలో బర్డోలీలో పన్ను రహిత ఉద్యమ ప్రచారములను గాంధీ ప్రకటించెను. ఈ ఉద్యమాలు ఒక జాతీయ నాయకుడిగా గాంధీజీకి పేరు ప్రఖ్యాతులు తెచ్చినవి. ముఖ్యముగా రైతుల మధ్య ఒక గొప్ప నాయకునిగా అతనికి గౌరవం పెరిగినది. గాంధీజీ దేశవ్యాప్తంగా పర్యటన చేశారు. అతను పర్యటన చేసిన అన్ని ప్రాంతాల్లో విదేశీ వస్త్రాలను కుప్పగా చేసి నిప్పంటించడం జరిగింది. వేలాది మంది ప్రభుత్వ పనులను తిరస్కరించారు. విద్యార్థులు తమ చదువులను విడనాడిరి. అనేక మంది న్యాయవాదులు తమ విధులను విడనాడిరి. ఆంగ్లేయుల వస్తువులు మరియు కార్యాలయములను వ్యతిరేకించడం తీవ్ర స్థాయికి చేరుకున్నది. వేల్స్ ప్రభువు యొక్క భారతదేశ పర్యటనను అడ్డుకొనుట విజయవంతమైనది.

1922 ఫిబ్రవరి 5వ తేదీన ప్రస్తుతం ఉత్తర ప్రదేశ్‌లో ఉన్న గోరఖ్‌పూర్ వద్ద చౌరీ-చౌరా అను గ్రామంలో జాతీయ వాదులు జరిపిన ఊరేగింపు రక్షక భటులు రెచ్చగొట్టడంతో హింసాత్మకంగా మారినది. తక్కువ సంఖ్యలో ఉన్నామని భావించిన రక్షకభటులు వారిని వారు రక్షించుకొనుటకుగాను రక్షక నిలయంలో దాక్కున్నారు. అయితే, ఆవేశంలో ఉన్న ఉద్యమకారులు 22 రక్షకభటులతో సహా రక్షక నిలయమునకు నిప్పంటించారు. ఇందులో 22 రక్షకభటులు ప్రాణాలను కోల్పోయారు. గాంధీజీ వెనువెంటనే ఈ ఉద్యమమును ఉపసంహరించుకున్నారు.

10th_History_Unit_8.indd 96 27-01-2023 13:41:00

ఆ) స్వరాజ్య పార్టీ

ఈ సందర్భంలో కాంగ్రెస్ పార్టీ రెండుగా చీలినది. వాటిలో మార్పును కోరుకున్నవారు మరియు మార్పు ఇష్టపడనివారు అని రెండు వర్గములుగా ఏర్పడిరి. మోతిలాల్ నెహ్రూ, సి.ఆర్.దాస్ నాయకత్వంలో కాంగ్రెస్ వారు ఎన్నికలలో పోటీచేసి శాసనసభలోకి ప్రవేశించవలెనని అభిప్రాయపడిరి. శాసనసభలో కలుసుకుని పనులు చేస్తే మాత్రమే దేశమునకు మంచి జరుగునని, ద్వంద్వ పరిపాలనలో పాల్గొనుట ద్వారా వలసవాద ప్రభుత్వమునకు ఇబ్బందులు కలిగించవచ్చని వారు వాదించిరి. వారిని మార్పును కోరే వారు అని పిలిచారు. వల్లభాయ్ పటేల్, సి.రాజగోపాలచారి వంటి వారు గాంధీజీని అనుసరించిరి. వీరిలో అనేకమంది మార్పును వ్యతిరేకించే వారుగా ప్రభుత్వ సహాయ నిరాకరణ ఉద్యమం కొనసాగించుటకు ఇష్టపడిరి. ఇలాంటి వ్యతిరేకతలకు మధ్య మోతిలాల్ నెహ్రూ, సి.ఆర్.దాస్ 1923 జనవరి మొదటి రోజు స్వరాజ్య పార్టీని స్థాపించారు. ఈ పార్టీ తరువాత కాంగ్రెస్ పార్టీ యొక్క ప్రత్యేక సమావేశంలో అంగీకరించబడింది. ఆంగ్లేయ భారతదేశ సామ్రాజ్య శాసన సభ మరియు మరికొన్ని మాగాణ శాసన సభలకు పెక్కు మంది స్వరాజ్య పార్టీ సభ్యులు ఎన్నుకోబడ్డారు. జాతీయ వాదనలను ముందుకు తెచ్చుటకు వారు శాసనసభను ఒక వేదికగా ఉపయోగించుకున్నారు. బెంగాల్‌నందు ప్రభుత్వంతో సహకరించుటకు ఇష్టపడనందువలన, భారతీయులకు మార్చబడిన శాఖలలో బాధ్యత వహించుటకు వారు నిరాకరించిరి. వలసవాద ప్రభుత్వం యొక్క నిజమైన స్వరూపమును వారు వెలిబుచ్చారు. అయినను, 1925లో స్వరాజ్య పార్టీ నాయకులు సి.ఆర్.దాస్ మరణించిన తర్వాత స్వరాజ్య పార్టీ పతనావస్థకు చేరుకున్నది.



సి.ఆర్.దాస్



మోతీలాల్ నెహ్రూ

1919 వ సంవత్సరం రూపొందిన భారత ప్రభుత్వ చట్టం ద్వారా ద్వంద్వ ప్రభుత్వము పరిచయం చేయబడినది. దీని వలన మాగాణ ప్రభుత్వ అధికారములు రిజర్వు మరియు ట్రాన్స్‌ఫర్ అను శాఖలుగా విభజింపబడినది. న్యాయ, రక్షణ, రక్షకభటులు శాఖ, న్యాయశాఖ, భూ ఆదాయం మరియు నీటిపారుదల వంటి శాఖలు ఆంగ్లేయులకు కేటాయించబడింది. ట్రాన్స్‌ఫర్ శాఖల్లో స్థానికపరిపాలన, విద్య, ప్రజా ఆరోగ్యం, ప్రజా పనులు, వ్యవసాయము, అడవులు మరియు మత్స్యశాఖ వంటివి భారతీయ మంత్రుల అధీనంలోకి మార్చబడినది. 1935వ సంవత్సరం స్వతంత్ర మాగాణ స్థానిక ప్రభుత్వం ఏర్పరచిన తర్వాత ఈ విధానం ముగింపుకు వచ్చింది.

(ఇ) గాంధీజీ యొక్క నిర్మాణాత్మక విధానం

చౌరి – చౌరా సంఘటన తరువాత స్వచ్ఛంద సేవకులు, ప్రజలు అహింసా పోరాటములకు సంబంధించిన శిక్షణను కొనసాగించవలెనని గాంధీజీ గారు తలచిరి. అందులో ఒక భాగంగా ఖాదీ ఉద్యమ ఏర్పాటు, హిందూముస్లిం ఐక్యత, అంటరానితనము నిర్మూలన వంటి వాటిపై ఆయన దృష్టిని కేంద్రీకరించారు. "మీ జిల్లా ప్రాంతాలకు వెళ్ళండి. ఖద్దరు, హిందూముస్లిం ఐక్యత, అంటరానితనం నిర్మూలనకు సంబంధించిన సమాచారం ప్రచారం చేయండి. యువకులను సమీకరించి, వారిని నిజమైన స్వరాజ్య వీరులుగా మార్చండి" అని గాంధీజీ కాంగ్రెస్‌వాదులకు తెలియపరచెను. కాంగ్రెస్ సభ్యులు అందరిని ఖద్దరు వస్త్రాలను మాత్రమే ధరించమని కోరెను. దీనితో భారతదేశ చేనేత కార్మిక సంస్థ ఏర్పరచబడినది. ఈ లక్ష్యాలను సాధించకుండా స్వరాజ్యము సాధించుటకు వీలుకాదని గాంధీజీ కచ్చితంగా నమ్మెను.

ఈ) సైమన్ కమిషన్ బహిష్కరణ

1927 నవంబర్ 8వ తేదీన భారతీయ రాజ్యాంగ శాసన సవరణలను చేయుటకు, ఒక చట్ట పూర్వకమైన అధికార కమీషన్ ఏర్పాటు చేయబడునని ఆంగ్లేయ ప్రభుత్వం ప్రకటించింది. సర్ జాన్ సైమన్ నాయకత్వంలోని ఈ సంఘంలో ఏడుగురు సభ్యులు ఉండిరి. దీనినే సైమన్



'సైమన్, తిరిగి వెళ్ళు' ప్రదర్శన

10th_History_Unit_8.indd 97 27-01-2023 13:41:00

కమిషన్ అని పిలిచిరి. భారతీయులకు ఎవ్వరికీ ఈ సంఘంలో చోటు కల్పించకుండా, అంతా ఆంగ్లేయులే ఉండిరి. భారతీయులు ఒక్కరు కూడా లేని కారణంగా భారతీయులకు ఆవేశంతో మరియు అవమానంతో రగిలిపోయారు. తమ రాజకీయ శాసనాలను నిర్ణయించుటకు తమకు హక్కు లేని పరిస్థితి తెలుసుకొని ఆవేశపడ్డారు. కాంగ్రెస్ మరియు ముస్లిం లీగ్‌తో సహా అన్ని భారతీయ పార్టీలు ఈ సైమన్ కమీషన్‌ను బహిష్కరించాలని తీర్మానించిరి. ఈ సంఘము వెళ్లిన ప్రాంతమంతా పోరాటములు, నల్ల జెండాను చూపించడం, సైమన్ తిరిగి వెళ్ళు అని నినాదాలను చేసిరి. విప్లవకారులు రక్షకభటులచే కఠినంగా శిక్షించబడ్డారు. ఈ విధమైన క్రూరమైన దాడుల వలన లాలా లజపతిరాయ్ తీవ్రంగా గాయపడి, కొన్ని రోజుల తర్వాత మరణించారు.

నెహ్రూ నివేదిక

భారత దేశంలోని అన్ని రాజకీయ పార్టీలను సైమన్ కమీషన్ బహిష్కరణ ఏకతాటిపై నిలిపింది. సైమన్ కమిషన్ యొక్క తీర్మానములకు వ్యతిరేకంగా భారతదేశ రాజకీయ శాసనమును ఏర్పరచుటయే ముఖ్య ఉద్దేశంగా, 1928 లో అన్ని పార్టీల మహా సమావేశము జరుపబడినది. ఈ లక్ష్యాల ఆధారంగా భారతదేశ రాజకీయ శాసన ముసాయిదా ప్రణాళికను రూపొందించుటకు మోతీలాల్ నెహ్రూ నాయకత్వంలో ఒక సంఘము ఏర్పాటు చేయబడినది. ఆ సంఘము యొక్క నివేదికయే నెహ్రూ నివేదిక అని పిలువబడింది. ఇందులో సిఫార్సు చేయబడిన అంశాలు:

- భారతదేశానికి స్వయం ప్రతిపత్తి హోదాను అందించడం.
- ఉమ్మడి మరియు మిశ్రమ ఓటర్ల ఆధారంగా కేంద్ర శాసన సభ మరియు మాగాణ శాసనసభలకు ఎన్నికలు నిర్వర్తించడం.
- కేంద్ర శాసన సభ మరియు ముస్లీములు అల్ప సంఖ్యాకులుగా ఉన్న మాగాణ శాసన సభలందు ముస్లీం సభ్యులకు ప్రత్యేక స్థానాలను కల్పించడం, అదేవిధంగా హిందువులు అల్ప సంఖ్యాకులుగా ఉన్న వాయువ్య సరిహద్దు మాగాణము నందు హిందువులకు ప్రత్యేక స్థానం కల్పించడం.
- సార్వత్రిక ఎన్నికలలో ఓటు హక్కు మరియు ప్రాథమిక హక్కులను అందించుట.


జిన్నా

కేంద్ర శాసన సభలకు ప్రత్యేక కేటాయింపు స్థానాలకు జిన్నా చట్ట సవరణలు తీసుకు వచ్చారు. మూడింట ఒక వంతు స్థానాలను ముస్లింలకు కేటాయించవలెనని అతను కోరారు. అతనికి సహకరించిన తేజ్ బహదూర్ సప్రూ, ఇది భారీ మార్పును తీసుకురాదు అని వాదించెను. అయినప్పటికీ, ఇది అఖిలపక్ష పార్టీ సమావేశంలో వీగిపోయినది. తరువాత ఈ అంశములను జిన్నా యొక్క 14 తీర్మానాలుగా ప్రతిపాదించారు. అయితే ఇది కూడా తిరస్కరించబడినది. హిందూ ముస్లిం ఐక్యత యొక్క రాయబారిగా ప్రశంసించబడిన జిన్నా, తరువాత తన వైఖరిని మార్చుకుని ముస్లింలకు ప్రత్యేక దేశం కావాలని నొక్కి చెప్పడం ప్రారంభించారు.

8.4 పూర్ణ స్వరాజ్య పోరాటము మరియు శాసనోల్లంఘన ఉద్యమం ప్రారంభం

ఇలాంటి తరుణంలో, డొమినియన్ అని పిలవబడు స్వయం ప్రతిపత్తి హోదా గురించి తృప్తి చెందని కొంతమంది కాంగ్రెస్ వారు సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని కోరారు. 1929 డిసెంబర్ నెలలో లాహోర్‌లో జవహర్ లాల్ నెహ్రూ నాయకత్వంలో కాంగ్రెస్ సమావేశం జరిగినది. ఆ సమావేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యాన్ని పొందటమే లక్ష్యము అని ప్రకటించబడినది. గుండుబల్ల సమావేశాలను బహిష్కరించవలెనని తీర్మానించబడినది. 1930 జనవరి 26వ తారీఖును స్వతంత్ర దినోత్సవముగా ప్రకటించి పన్ను రహిత ఉద్యమము లాంటి శాసనోల్లంఘన ఉద్యమం ద్వారా అహింసాత్మకమార్గంలో పూర్తి స్వాతంత్రమును పొందాలని దేశవ్యాప్తంగా ప్రతిజ్ఞ చేశారు. ఈ ఉద్యమాన్ని ప్రారంభించడానికి భారత జాతీయ కాంగ్రెస్ గాంధీకి అనుమతి ఇచ్చింది.

అ) ఉప్పు సత్యాగ్రహ పోరాటము

1930 జనవరి 31 లోపు నెరవేర్చవలెనని కాలపరిమితితో ప్రభుత్వ ప్రతినిధి (వైస్రాయి) ఇర్విన్ ప్రభువు వద్ద కోరికలతో కూడిన జాబితా ఇవ్వబడినది. అవి ఈ క్రింద ఇవ్వబడినవి.

- సైన్యమునకు మరియు పరిపాలన సేవలకు అయ్యే ఖర్చులను 50 శాతం వరకు తగ్గించడం.
- పూర్తి బహిష్కరణను ప్రారంభించడం.
- రాజకీయ ఖైదీలందరినీ విడుదల చేయడం.
- భూమి శిస్తును 50 శాతం తగ్గించడం.
- ఉప్పుపై పన్ను నిషేధించడం.

10th_History_Unit_8.indd 98 27-01-2023 13:41:00



గాంధీజీ దండి యాత్ర

వినతి పత్రంలోని కోరికల జాబితాకు ప్రభుత్వ ప్రతినిధి సమాధానం ఇవ్వని సందర్భంలో, గాంధీజీ శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించారు. ఉప్పుపై పన్ను రద్దు చేయమని కోరడం ఒక తెలివైన నిర్ణయమగును. సమాజంలోని ఒక్కొక్క వర్గం వారిని బాధింపజేయు విషయంగా ఉప్పుపై పన్ను ఉండినది. స్త్రీలతో సహా అన్ని వర్గాల ప్రజలందరూ కలుసుకొన్న శాసనోల్లంఘన ఉద్యమం ఒక ప్రజా ఉద్యమంగా మారెను. గాంధీజీ 1930 మార్చి నెల 12వ తేదీన 78 మంది అనుచరులతో సబర్మతి ఆశ్రమం నుండి ప్రఖ్యాతిగాంచిన దండి యాత్రను ప్రారంభించెను. ఈ యాత్రలో వందల మంది ప్రజలు చేరే కొద్ది అది పెద్దదైనది. గాంధీజీ తన 61 సం॥ వయసులో 24 రోజుల్లో 241 మైళ్ల దూరం యాత్రగా నడుచుకుంటూ వెళ్లి, 1930 ఏప్రిల్ 5వ రోజు సాయంత్రం దండి సముద్రతీరం చేరుకొన్నారు. మరుసటి రోజు ఉదయం ఒక పిడికెడు ఉప్పును చేతిలోకి తీసుకొని ఉప్పు చట్టమును ఉల్లంఘించెను.

మాగాణ ప్రాంతములలో ఉప్పు సత్యాగ్రహం

తమిళనాడులోని తిరుచిరాపల్లి నుండి వేదారణ్యం వరకు ఉప్పుసత్యాగ్రహం యాత్రను సి.రాజాజీ నడిపించెను. కేరళ, ఆంధ్ర, మరియు బెంగాల్ నందు ఉప్పు సత్యాగ్రహ యాత్ర జరిగినది. వాయువ్య సరిహద్దు ప్రాంతంలో ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ ఈ ఉద్యమాలకు నాయకత్వం వహించెను. ఇతని నాయకత్వంలో నడుపబడే "ఎర్ర చొక్కాలు" అనబడు "కుడై కిట్మట్కర్" ఉద్యమాన్ని ఆంగ్లేయులు అణచి వేయుట వలన చాలా మంది బాధింపబడిరి. నిరాయుధముగా సత్యాగ్రహం చేస్తున్న వారిపై కాల్పులు జరపడానికి కట్వాలీ సైనికులు తిరస్కరించింది.



రాజాజీ యొక్క వేదారణ్యం ఉప్పు సత్యాగ్రహం

ఆంగ్లేయులు 1865 సంవత్సరం మొదటి అటవి చట్టమును ప్రతిపాదించారు. వంట చెఱకు సేకరణ, పశువులకు పశుగ్రాసం మరియు తేనె, విత్తనములు, ఔషధ మూలికలు లాంటి చిన్న పరిమాణంలోని అడవి ఉత్పత్తి వస్తువులను అడవి ప్రాంతం నుండి సేకరించుటకు ప్రజలకు అడవిలో ప్రవేశం నిరాకరించబడినది. 1878 వ సంవత్సరం భారతదేశ వన చట్టం ప్రకారం అడవులపై నిజమైన యాజమాన్యపు హక్కు రాష్ట్ర ప్రభుత్వం చేతిలో ఉండినది. వ్యర్థ భూములు మరియు బంజరు భూములను అడవి ప్రాంతంలో చేర్చబడినది. గిరిజన ప్రజలు అనుసరించిన మార్పిడి వ్యవసాయ విధానము నిషేధింపబడిను. స్థానిక ప్రజలు నియంత్రణలో ఉన్న అడవి ప్రాంతంలో వారిని బహిష్కరించడం వలన, బాధింపబడిన గిరిజనులు మరియు జాతీయ వాదులు తీవ్ర వ్యతిరేకతను తెలిపిరి.

గిరిజనులు జరిపిన నిరంతర పోరాటాలకు అత్యంత అద్భుతమైన సాక్ష్యంగా "రంపాలో అల్లూరి సీతారామరాజు" నిర్వహించిన పోరాటమును చెప్పుకోవచ్చును. రంపా ప్రాంత గిరిజనుల మేలు కొరకు లంచగొండి అధికారులతో అల్లూరి సీతారామరాజు పోరాడినందున, అతని ప్రాణంపై కన్ను వేసిన ఆంగ్లేయ ప్రభుత్వం ఆ పనులను ప్రారంభించినది. రంపా గిరిజనుల యొక్క తిరుగుబాట్లను అరికట్టడానికి (1922–24) మలబార్ ప్రత్యేక రక్షకభటుల బృందాన్ని పంపారు. గిరిజనుల సంక్షేమం కొరకు పోరాడిన అల్లూరి సీతారామరాజు అమర వీరుడయ్యాడు.

గాంధీజీ ఖైదు చేయబడి ఎర్రవాడ జైలులో బంధింపబడెను. జవహర్‌లాల్ నెహ్రూ, ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ మరియు ఇతర నాయకులు వెంటనే నిర్బంధించబడిరి. తర్వాత ఇతర ఉద్యమములైన విదేశీ వస్త్ర బహిష్కరణ, మద్యం దుకాణాలు మూసివేత, పన్ను చెల్లింపు నిరాకరణ, అటవీ చట్టం బహిష్కరణ మొదలగునవి అవలంబించారు. అనేక మంది మహిళలు, రైతులు, గిరిజనులు, విద్యార్థులు దేశ వ్యాప్తంగా ఈ ఉద్యమంలో పాల్గొన్నారు. అందువలన ఇది భారతదేశ అతిపెద్ద ఉద్యమంగా అభివర్ణించబడింది.

ఆ) గుండుబల్ల సమావేశాలు

ఈ ఉద్యమ సమయంలో, 1930న లండన్‌లో మొదటి గుండుబల్ల సమావేశం జరిగినది. బ్రిటీష్ ప్రధానమంత్రి రాంసే మెక్ డొనాల్డ్ ప్రాంతీయ స్వయం ప్రతిపత్తి కలిగిన సమైక్య ప్రభుత్వాన్ని ప్రతిపాదించారు. అల్పసంఖ్యాకులకు

10th_History_Unit_8.indd 99 27-01-2023 13:41:00

ప్రత్యేక నియోజక ప్రాంతములు అనే సమస్య కొనసాగుతూనే ఉండెను. దానికి సంబంధించి నాయకులు చెరసాలలో ఉన్నందువలన కాంగ్రెస్ ఈ సమావేశమునకు హాజరు కాలేదు. పై ప్రశ్నకు ఎటువంటి నిర్ణయం తీసుకోకుండా ఈ సమావేశం ముగిసింది. కాంగ్రెస్ పాల్గొనలేదు కనుక ఈ సమావేశ చర్చలు ఫలప్రదం కాలేదు. దీని కారణంగా గాంధీజీ ఎటువంటి నిబంధనలు లేకుండా చెరసాల నుండి విడుదల చేయబడ్డారు.

ఇ) గాంధీజీ-ఇర్విన్ ఒడంబడిక

గాంధీజీతో ఆంగ్లేయ ప్రతినిధి ఇర్విన్ ప్రభువు చర్చలు జరిపారు. దీని ఫలితంగా 1931 మార్చి 5న, గాంధీజీ-ఇర్విన్ ఒప్పందం కుదిరినది. హింసకు పాల్పడని రాజకీయ ఖైదీలను వెంటనే విడుదల చేయాలన్న షరతుకు బ్రిటిష్ వారు అంగీకరించారు. జప్తు చేసిన భూములను తిరిగి ఇవ్వడం మరియు రాజీనామా చేసిన ప్రభుత్వ ఉద్యోగుల పట్ల సానుభూతితో వ్యవహరించడం, తీరప్రాంత గ్రామ ప్రజలు ఉప్పును తయారుచేసి వినియోగించుట అనుమతించబడినది. దీనితో శాసనోల్లంఘన ఉద్యమాన్ని నిలిపివేసి సమావేశానికి హాజరు కావడాన్ని కాంగ్రెస్ అంగీకరించింది. దీని ఫలితంగా 1931 సెప్టెంబర్ 7న జరిగిన రెండవ గుండుబల్ల సమావేశంలో గాంధీజీ హాజరైనారు. అల్పసంఖ్యాకులకు ప్రత్యేక నియోజక వర్గాలను కేటాయించడానికి గాంధీజీ నిరాకరించారు. ఫలితంగా రెండవ గుండుబల్ల సమావేశం ఎలాంటి ఫలితం లేకుండా ముగిసినది.



రెండవ గుండుబల్ల సమావేశం - లండన్

ఈ) శాసనోల్లంఘన ఉద్యమం పునరుద్ధరణ

భారతదేశానికి తిరిగి వచ్చిన తరువాత, గాంధీ శాసనోల్లంఘన ఉద్యమాన్ని పునరుద్ధరించారు. ఈసారి ప్రతిఘటనను ఎదుర్కొనుటకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నది. సైనిక చట్టములను అమలుపరచి 1932 జనవరి 4న గాంధీజిని ఖైదు చేసినారు. తరువాత కాంగ్రెస్ నాయకులందరూ కూడా ఖైదు చేయబడ్డారు. నిరసనలు జరిపిన వారిని మరియు పోరాటములో పాల్గొన్న వారిని సైనికులచే బలవంతముగా అణచివేశారు.

ఇంతలో మూడవ గుండుబల్ల సమావేశం 1932 నవంబర్ 17 నుండి డిసెంబర్ 24 వరకు జరిగినది. శాసనోల్లంఘన ఉద్యమము పునరుద్ధరించుకోవడంతో కాంగ్రెస్ పార్టీ, ఈ సమావేశంలో పాల్గొనలేదు.



శాసనోల్లంఘన ఉద్యమమునకు పిలుపు

ఉ) కమ్యూనల్ అవార్డు మరియు పూనా ఒప్పందము

1932 ఆగష్టు 16వ తేదిన 'రాంసే మెక్‌డొనాల్డ్' కమ్యూనల్ అవార్డును ప్రకటించారు. ఇది అల్ప సంఖ్యాకులకు ప్రత్యేక నియోజక వర్గాలను అందించినది. ముస్లీములు, సిక్కులు, భారతీయ క్రైస్తవులు, ఆంగ్లో-భారతీయులు మరియు మహిళలు మరియు "అణగారిన ప్రజలు" వంటి అల్ప సంఖ్యాకులకు ప్రత్యేక నియోజక వర్గాలను కేటాయించుటను గాంధీజీ తీవ్రంగా వ్యతిరేకించారు. ఇది హిందువులను విభజించడమే కాక అంటరానితనానికి వ్యతిరేకంగా చేసిన ప్రచారాన్ని అర్థరహితం చేస్తుందని గాంధీ వాదించారు. అయినప్పటికీ అతను ప్రత్యేక స్థానముల కేటాయింపుకు మద్ధతు ఇచ్చాడు. అణగారిన వర్గాల నాయకుడైన బి.ఆర్.అంబేద్కర్ ప్రత్యేక స్థానముల కోసం గట్టిగా వాదించారు. ఎందుకంటే అతని ప్రకారం వారికి రాజకీయ ప్రాతినిధ్యం మరియు అధికారాన్ని ఇస్తుంది అని వాదించెను. 1932 సెప్టెంబర్ 20న అణగారిన వర్గ ప్రజలకు ప్రత్యేక నియోజక ప్రాంతములను కేటాయించుటకు వ్యతిరేకముగా గాంధీజి ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. మదన్‌మోహన్ మాలివియా, రాజేంద్రప్రసాద్ మరియు ఇతర నాయకులు బి.ఆర్.అంబేద్కర్, ఎం.సి.రాజా మరియు ఇతర అణగారిన వర్గ ప్రజల నాయకులతో చర్చలు జరిపారు. తీవ్రమైన చర్చల తరువాత గాంధీ మరియు అంబేద్కర్‌ల మధ్య ఒక ఒప్పందము కుదిరింది. ఇది పూనా ఒప్పందము అని పిలువబడినది.

10th_History_Unit_8.indd 100 27-01-2023 13:41:00

పూనా ఒప్పందం ఆమోదించిన అంశాలు:

- ప్రత్యేక నియోజక కేంద్రముల కేటాయింపుకు సంబంధించిన తీర్మాణములు నిరాకరింపబడెను. దానికి బదులుగా అణగారిన వర్గ ప్రజలకు ప్రత్యేక స్థానములను కేటాయించవలయునన్న ఆలోచనను అంగీకరించబడినది.
- అణగారిన వర్గాలకు సంబంధించిన నియోజన స్థానములు 71 నుండి 148గా పెంచబడినది. కేంద్ర శాసన సభలో 18 శాతం స్థానములు కేటాయించబడినది.

ఊ) అంటరానితనానికి వ్యతిరేక ప్రచారం


Dr. B.R. అంబేద్కర్

అంటరానితనాన్ని నిర్మూలించు దిశగా కొన్ని సంవత్సరములు గాంధీజీ అంకితమయ్యారు. అంబేద్కర్‌తో ఏర్పడిన పరిచయములు కుల వ్యవస్థకు సంబంధించిన, గాంధీజీ ఆలోచనల్లో పెను మార్పును, ప్రభావాన్ని ఏర్పరచినది. అతను తన నివాసమును 'వార్ధా'లో ఉన్న సత్యాగ్రహ ఆశ్రమమునకు మార్చెను. హరిజనుల కొరకు అఖిల భారత పర్యటనను గాంధీజీ చేపట్టెను. "హరిజన సేవా సంఘము"ను నిర్వహించి సమాజములో ఉన్న అంటరానితనాన్ని పూర్తిగా నిర్మూలించాలని కృషిచేసెను. విద్య, శుభ్రత మరియు ఆరోగ్యాలను ప్రోత్సహించడం, అణగారిన ప్రజలలో ఉన్న మద్యం త్రాగుడు అలవాటును నిర్మూలించు విధముగా పనిచేసెను. అందుకుగాను 1933లో రెండు పర్యాయాలు ఉపవాస పోరాటములు కూడా చేసెను. దేవాలయముల ప్రవేశ పోరాటము అనునది ఈ ప్రచారము యొక్క ముఖ్యవిభాగమగును. 1933 జనవరి 8వ తేదిన "దేవాలయములోకి ప్రవేశించు రోజు"గా అనుసరించబడినది.

8.5 సామ్యవాద ఉద్యమముల ప్రారంభము


M.N. రాయ్

1917వ, సంవత్సరము రష్యా విప్లవం నుండి భారతదేశము ప్రేరణను పొందియుండిన సమయాల్లో కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా (సిపిఐ), 1920 అక్టోబర్ నెలలో "ఉజ్జెకిస్తాన్" లోని తాష్కెంట్ నందు స్థాపించబడినది. M.N. రాయ్ అభాని ముఖర్జీ, M.P.T. అచార్య దీని వ్యవస్థాపక సభ్యులు. 1920లలో వరుస కేసులను నమోదు చేసి కమ్యూనిస్ట్ ఉద్యమాలను అణచుటకు భారతదేశములో ఉన్న ఆంగ్లేయ ప్రభుత్వము పలువిధములైన ప్రయత్నములను తీసుకొచ్చెను. పైగా కమ్యూనిజం మూలంగా వచ్చు ముప్పులను తొలగించుట మరొక ప్రయత్నంగా ఉండెను. దీని ఫలితంగా M.N. రాయ్, S.A. డాంగే, ముజాఫర్ అహ్మద్, M.సింగారవేలర్ లాంటి నాయకులను ఖైదుచేయడంతో పాటు, 1924వ సంవత్సరము కాన్పూర్ కుట్ర కేసులోను విచారించబడిరి.

అ) కమ్యూనిస్ట్ పార్టీ స్థాపన


S.A. డాంగే

కమ్యూనిస్టులు తమ అభిప్రాయాలను ప్రచారం చేయడానికి మరియు భారతదేశములో బ్రిటీషు పాలన యొక్క నిజమైన స్వరూపమును బహిర్గతము చేయడానికి దీనిని ఉపయోగించుకొన్నారు. ఒక పార్టీని ప్రారంభించు ప్రయత్నముగా 1925వ సంవత్సరము కాన్పూరులో అఖిల భారత కమ్యూనిస్ట్ మహాసమావేశము జరిగినది. అందులో సింగారవేలర్ అధ్యక్ష ప్రసంగం ఇచ్చారు. ఇది భారత గడ్డలో భారతదేశ కమ్యూనిస్ట్ పార్టీని ప్రారంభించుటకు దారితీసినది. వారి పలు విధములైన పోరాటముల ఫలితముగా అఖిల భారత కార్మికులు మరియు రైతుల పార్టీ 1928వ సంవత్సరము ఏర్పరచబడినది.

ఆ) విప్లవాత్మక కార్యకలాపాలు

గాంధీజీ సహాయ నిరాకరణ ఉద్యమాన్ని అకస్మాత్తుగా ఉపసంహరించుకోవడంతో గందరగోళం చెందిన యువకులు హింసకు దిగారు. సాయుధ విప్లవము ద్వారా వలస రాజ్యాల పాలనను పడగొట్టడానికి 1924లో హిందుస్తాన్ గణతంత్ర సైన్యము (HRA) కాన్పూర్‌లో ఏర్పరచబడినది. 1925వ సంవత్సరము 'రామ్‌ప్రసాద్ బిస్మల్, అష్ఫకుల్లా ఖాన్' మరియు కొంత మంది లక్నో సమీపంలో 'కాకోరి' అనే గ్రామంలో ప్రభుత్వ ధనమును తీసుకెలుతున్న ఒక రైలుబండిని ఆపి దోచుకొన్నారు. వారిని కాకోరి కుట్ర కేసులో ఖైదుచేసి విచారించారు. వారిలో నలుగురికి మరణశిక్ష, మిగతా వారికి చెరసాల శిక్ష విధించబడినది.

పంజాబ్‌లో భగత్‌సింగ్, సుఖ్‌దేవ్ మరియు వారి సహచరులు హిందుస్తాన్ గణతంత్ర సైన్యమును మరల ఏర్పరచిరి. సామ్యవాదుల ఆలోచనల ప్రభావంతో వారు దీనిని 1928లో 'హిందుస్తాన్ సామ్యవాద గణతంత్ర

10th_History_Unit_8.indd 101 27-01-2023 13:41:00



భగత్‌సింగ్ రాజ్‌గురు సుఖ్‌దేవ్

సంఘం' అని పేరు మార్చినారు. లాలాలజపతి రాయ్ మరణానికి కారణమైన ఆంగ్లేయ రక్షణ శాఖ అధికారి 'సాండర్స్' హత్యగావించబడెను. 1929లో కేంద్ర శాసనసభలోపలికి భగత్‌సింగ్ మరియు బి.కే.దత్ ఒక పొగబాంబును విసిరారు. ఎవరినీ గాయపరిచే ఉద్దేశంతో ఆ బాంబును విసరలేదు. ప్రచారపత్రములను విసిరి వారు "ఇంక్విలాబ్ జిందాబాద్," "శ్రామికుల వర్గం వర్ధిల్లాలి" అను నినాదాలు లేవనెత్తిరి. రాజ్‌గురు, భగత్‌సింగ్‌లను ఖైదుచేసి మరణశిక్ష విధించారు. భగత్‌సింగ్ తన ధైర్యసాహసాలతో భారతదేశములోని యువకులందరిలో ప్రాచుర్యం పొందాడు.



సూర్యసేన్

1930 ఏప్రిల్ మాసంలో చిట్టగాంగ్ ఆయుధ సామగ్రి గిడ్డంగిపై సూర్యసేన్ మరియు అతని స్నేహితులు కలసి దాడిచేశారు. చిట్టగాంగ్‌లోని ఆయుధముల గిడ్డంగులను కైవసపరచుకొన్న వారు అచ్చట విప్లవాత్మక ప్రభుత్వమును ఏర్పరిచిరి. ప్రభుత్వ సంస్థలపై దృష్టిపెట్టి మూడు సంవత్సరములు దాడులను జరిపారు. 1933న సూర్యసేన్‌ను ఖైదుచేసి ఒక సంవత్సరము తరువాత ఉరి తీసారు.

ఇ) 1930లో వామపక్ష ఉద్యమము

ప్రపంచమంతట చోటుచేసుకొన్న ఆర్థిక మాంద్యము ఏర్పరచిన ఆర్థిక సంక్షోభముల తరువాత 1930లో భారత కమ్యూనిస్ట్ పార్టీ బలం పుంజుకుంది. బ్రిటన్‌లోని ఆర్థిక మాంద్యము వలన దాని ఆధీనంలో ఉండిన వలసరాజ్యములు కూడా బాధింపబడినవి. ఆ ఆర్థిక మాంద్యము కారణముగా వాణిజ్య రాబడి మరియు వ్యవసాయ వస్తువుల ధరలు క్షీణతకు గురైనవి. ఇంతకు మునుపే 50% క్షీణించిన వ్యవసాయ వస్తువుల ధర కారణముగా నిర్బంధ ప్రభుత్వ భూ ఆదాయము చెల్లింపులు రెండింతలు పెరిగినది. చెలామణిలో ఉన్న డబ్బును ఉపసంహరించుకోవడం, అభివృద్ధి పనులలో సిబ్బంది సంఖ్యను, ఖర్చులను తగ్గించడము వంటివి ప్రభుత్వము యొక్క ఇతర కార్యక్రమాలుగా ఉండెను.



జయప్రకాష్ నారాయణ్ ఆచార్య నరేంద్రదేవ్ మినూమసాని

ఈ సందర్భములో ఆదాయం మరియు వేతన తగ్గింపులతో దెబ్బతిన్న రైతులు మరియు పారిశ్రామిక కార్మికుల ప్రయోజనం కోసం పోరాడుతున్న సామ్యవాద పార్టీకి (కమ్యూనిస్ట్ పార్టీ) ప్రాముఖ్యత పెరగడంతో 1934వ సంవత్సరము కమ్యూనిస్టుపార్టీ నిషేధించబడినది. కాంగ్రెస్‌లో తీవ్రమైన వామపక్షముల మద్ధతు మరియు ఇతరుల మద్ధతుల మధ్య విస్తృతమైన రాజకీయ ప్రమేయాలలో ఒక ఉద్యమముగా కాంగ్రెస్ పార్టీ "స్వరాజ్యం" అను లక్ష్యముతో బలమైన సంస్థగా అవతరించింది. 1934వ సం॥లో జయప్రకాష్ నారాయణ్, ఆచార్య నరేంద్రదేవ్ మరియు మినూమసాని మొదలగువారి తీవ్ర ప్రయత్నముతో కాంగ్రెస్ (సోషలిస్ట్ పార్టీ) ఏర్పరచబడెను.

> కొంతమంది అధికారంలోకి వచ్చినంత మాత్రాన నిజమైన స్వరాజ్యము పొందలేము. అయితే, తాము పొందిన అధికారాలను వారు దుర్వినియోగం చేసినప్పుడు, ఆ అధికారులను ప్రతిఘటించే సామర్థాన్ని పొందడమే నిజమైన స్వరాజ్యం. **- ఎం.కె.గాంధీ**

8.6 1935 భారత ప్రభుత్వ చట్టం ద్వారా ఏర్పడిన మొదటి కాంగ్రెస్ మంత్రి మండలి

శాసనోల్లంఘన ఉద్యమం యొక్క ముఖ్యమైన సానుకూల ఫలితాలలో 1935 సం॥ భారత ప్రభుత్వ చట్టం ఒకటి. మాగాణాల స్వయంప్రతిపత్తి అధికారం, కేంద్రములో ద్వంద్వ పరిపాలన అనునవి ఈ చట్టము యొక్క ముఖ్య అంశములగును. అఖిలభారత సమాఖ్య ఏర్పాటును ఈ చట్టం బలపరిచింది. దాని ప్రకారం 11 మాగాణములు (ప్రావిన్సులు), 6 ప్రధాన కమీషనరేట్ మాగాణములు మరియు భారతీయ సంఘములో చేరుటకు ఆసక్తి చూపిన సంస్థాన రాజ్యాలు సమాఖ్య భారతదేశములో చోటు చేసుకొన్నది. మాగాణముల యొక్క స్వపరిపాలనకు

10th_History_Unit_8.indd 102 27-01-2023 13:41:00

ఈ చట్టం దారి చూపింది. అన్ని పాలనాశాఖలు భారతీయ మంత్రులు యొక్క అధీనంలోకి తీసుకురాబడింది. మాగాణములలో అమలులో ఉన్న ద్వంద్వ పరిపాలన కేంద్ర ప్రభుత్వమునకు విస్తరింపబడినది. ఓటు హక్కు అన్నది ఆస్తిని ఆధారంగా చేసుకుని కొనసాగించినందున జనాభా మొత్తంలో 10 శాతం ప్రజలు మాత్రమే ఓటు వేయుటకు అర్హతను పొందారు. ఈ చట్టం ప్రకారం బర్మా భారత దేశం నుండి వేరు చేయబడింది.

అ) కాంగ్రెస్ మంత్రి మండలి మరియు దాని పనులు

1937వ సంవత్సరం ఎన్నికల ప్రకటనతోపాటు 1935 వ సం॥ భారత ప్రభుత్వ చట్టం అమలు చేయబడింది. శాసనోల్లంఘన ఉద్యమం వలన కాంగ్రెస్ ఎక్కువ ప్రయోజనం పొందింది. శాసన సభను బహిష్కరించే కార్యక్రమాన్ని కాంగ్రెస్ విరమించుకుని ఎన్నికల్లో పోటీ చేసినది. 11 మాగాణములలో పోటీ చేసి 7 మాగాణములలో కాంగ్రెస్ విజయం సాధించింది. మద్రాసు, బొంబాయి, కేంద్ర మాగాణములు, ఒరిస్సా, బీహార్, ఐక్య మాగాణములు, వాయువ్య సరిహద్దు మాగాణ ప్రాంతం మొదలగు 8 మాగాణములలో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. సర్ మహమ్మద్ సాదుల్లా నేతృత్వంలో అస్సాం లోయ ముస్లిం పార్టీతో కలిసి కూటమి ప్రభుత్వమును కాంగ్రెస్ ఏర్పాటు చేసింది. కాంగ్రెస్ మంత్రి మండలి ప్రఖ్యాతిగాంచిన ప్రభుత్వములుగా వ్యవహరించినవి. ప్రజల యొక్క అవసరములను అవి నెరవేర్చినవి. మంత్రుల యొక్క జీతములను నెలకు రూ. 2000నుండి రూ. 500కు తగ్గించబడింది. జాతీయవాదులకు వ్యతిరేకంగా గతంలో తీసుకున్న చర్యలను రద్దు చేయబడినది. ప్రభుత్వమునకు అత్యవసరకాల అధికారాలను ఇచ్చిన చట్టములను ఉపసంహరించిరి. కమ్యూనిస్ట్ పార్టీ తప్ప తక్కిన రాజకీయ పార్టీలపై విధింపబడిన నిషేధాన్ని రద్దుపరిచారు. దేశవ్యాప్తంగా ఉన్న పత్రికలపై విధించబడిన కట్టుబాట్లను వారు తొలగించారు. రక్షణశాఖ అధికారములు నియంత్రించబడినవి. రాజకీయ ప్రసంగాలపై నిఘా వర్గాలు మూలంగా నివేదిక ఇచ్చుటను నిలిపివేయబడింది. రైతుల ఋణాలను తగ్గించుటకు, పారిశ్రామిక కార్మికుల పని సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి కార్యాచరణను చేపట్టారు. ఆలయ ప్రవేశ చట్టం నెరవేర్చబడినది. విద్య మరియు ప్రజా ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టబడింది.

ఆ) కాంగ్రెస్ మంత్రిమండలి రాజీనామా

1939 సంవత్సరంలో రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభమైనది. కాంగ్రెస్ మంత్రిత్వ శాఖలను సంప్రదించకుండా, మిత్ర రాజ్యాల కూటమి సైన్యంతో కలిసి భారతదేశ వలస రాజ్యము యుద్ధంలో ప్రవేశించింది. దీనికి నిరసనగా కాంగ్రెస్ మంత్రి మండలి తమ పదవులను రాజీనామా చేశారు. స్వతంత్ర భారతదేశంలో ముస్లీములు తమ యొక్క అన్ని రాజకీయ అధికారములను హిందువుల వద్ద కోల్పోతారని వాదించిన జిన్నా, 1940వ సంవత్సరం ముస్లిములకు ప్రత్యేక దేశము కావాలని బలంగా వాదించెను.

ఇ) రెండవ ప్రపంచ యుద్ధ సమయంలో జాతీయ ఉద్యమం (1939-45)



పట్టాభి సీతారామయ్య

1939లో గాంధీజీ మద్దతుతో పోటీచేసిన పట్టాభి సీతారామయ్యను ఓడించి, సుభాష్ చంద్రబోస్ కాంగ్రెస్ అధ్యక్షుడయ్యారు. గాంధీ సహకరించకపోవడంతో సుభాష్ చంద్రబోస్ తన పదవికి రాజీనామా చేసి ఫార్వర్డ్ బ్లాక్ పార్టీని స్థాపించారు.

8.7 క్విట్ ఇండియా ఉద్యమానికి దారితీసిన పరిణామాలు

అ) వ్యక్తిగత సత్యాగ్రహం



వినోబాబావే

1940వ సంవత్సరం ఆగస్ట్ మాసమున రెండవ ప్రపంచ యుద్ధ సమయములో తమకు కాంగ్రెస్ మద్దతు ఇచ్చినందుకు ప్రతిఫలంగా వైస్రాయ్ లార్డ్ లిన్ లిత్గో ఒక ప్రతిపాదనను ఇచ్చుటకు ముందుకు వచ్చెను. పరిమితులతో కూడిన సత్యాగ్రహ పోరాటములను గాంధీజీ ప్రకటించారు. ఇందులో కొంత మంది మాత్రమే పాలుపంచుకొన్నారు. 1940 అక్టోబర్ 17వ తేదీన వినోబాబావే సత్యాగ్రహ పోరాటం మొట్టమొదట ప్రారంభించెను. ఆ సంవత్సరము చివరి వరకు సత్యాగ్రహం కొనసాగినది. ఈ కాలంలో 25 వేల మందికి పైగా ప్రజలు ఖైదు చేయబడిరి.

ఆ) క్రిప్స్ దౌత్యం

1942 మార్చి 22న మండలి మంత్రి సర్ స్ట్రా ఫోర్డ్ క్రిప్స్ ఆధ్వర్యంలో ఒక రాయబారి బృందాన్ని బ్రిటీష్ ప్రభుత్వం పంపినది. తగిన అధికారమును వెంటనే మార్చి ఇచ్చుటకు బ్రిటీష్ వారు ఇష్టపడని సందర్భంలో, కాంగ్రెస్ మరియు క్రిప్స్ రాయబారి బృందం మధ్య జరిగిన చర్చలు విఫలమైంది.

10th_History_Unit_8.indd 103 27-01-2023 13:41:01

క్రిప్స్ రాయబారి బృందం క్రింద ఇవ్వబడిన వాటిని ఇచ్చుటకు ముందుకు వచ్చింది.

1. యుద్ధము తరువాత స్వయం ప్రతిపత్తి కల్పించడం.
2. పాకిస్తాన్ ఏర్పాటు కోరికను ఒప్పుకొను విధంగా భారతీయ రాజులు బ్రిటిష్‌తో ప్రత్యేక ఒప్పందంలో సంతకం చేయవచ్చును.
3. యుద్ధ సమయంలో రక్షణ విభాగం బ్రిటీష్ వారి ఆధీనంలో ఉండుట.

కాంగ్రెస్, ముస్లీం లీగ్ రెండూ ఈ విధమైన ప్రతిపాదనలను తిరస్కరించారు. "దివాలా అయిన బ్యాంకులు భవిష్యత్ తేదీలలో ఇచ్చిన చెక్కు వలె ఉన్నది" అని గాంధీజీ ఈ ప్రతిపాదనను పిలిచారు.

ఇ) గాంధీజీ యొక్క "సాధించు లేదా మరణించు" నినాదం

క్రిప్స్ రాయబారి బృందం యొక్క నిర్ణయాలు తీవ్ర నిరాశను కలుగజేసింది. యుద్ధ నష్టాలు మరియు ధరల పెరుగుదల కారణంగా ప్రజా అసంతృప్తి తీవ్రమైనది. 1942 ఆగస్టు 8 న బొంబాయిలో సమావేశమైన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ భారతదేశంలో బ్రిటిష్ పాలనను వెంటనే అంతం చేయాలని కోరుతూ, తెల్లవాడా వెళ్ళిపో అను నినాదంతో ప్రసిద్ధ క్విట్ ఇండియా తీర్మానాన్ని ఆమోదించింది. సాధించు లేదా మరణించు అంటూ గాంధీ పిలుపునిచ్చారు. గాంధీ మాట్లాడుతూ మేము భారతదేశమును విడిపించుకొంటాం లేదా ప్రయత్నములో చనిపోతాం, మాశాశ్వత బానిసత్వాన్ని చూడటానికి మేము జీవించి ఉండము అని చెప్పారు. గాంధీ నాయకత్వంలో అహింసాత్మక సామూహిక పోరాటం ప్రారంభించవలసి వచ్చింది. అయితే, మరుసటి రోజు ఉదయమున ఆగస్టు 9, 1942న గాంధీజీ మరియు కాంగ్రెస్ నాయకులు అందరు ఖైదు చేయబడ్డారు.

ఈ) సామ్యవాద (సోషలిస్టు) నాయకుల పాత్ర

గాంధీ మరియు ఇతర ముఖ్య కాంగ్రెస్ నాయకులు చెరసాలలో ఉండడంతో, ఈ ఉద్యమమునకు సామ్యవాదులు నాయకత్వం వహించారు. చెరసాల నుంచి తప్పించుకున్న జయప్రకాష్ నారాయణ్, రామానంద్ మిశ్రా తెరవెనక ఉద్యమం నిర్వహించారు. అరుణ అసఫ్ అలీ వంటి మహిళా కార్యకర్తలు నాయిక పాత్రను పోషించారు. ఉషా మెహతా స్థాపించిన కాంగ్రెస్ దూరవాణి తెర వెనుక నుంచే 1942 నవంబర్ వరకు విజయవంతంగా పనిచేసినది.

ఉ) ప్రజల స్పందన



అరుణ అసఫ్ అలీ

భారతదేశంలోని వివిధ ప్రాంతాలకు ఈ వార్తలు వ్యాపించడంతో ప్రతిచోట ఒక ఆకస్మిక నిరసన వెలువడింది. సమ్మెలు, హర్తాళ్ళు, పోరాటాలతో ప్రజలు తమకు తెలిసిన వివిధ రూపాల్లో పోరాటం జరిపారు. ప్రభుత్వం దానిని ఉక్కుపాదంతో అణచివేసినది. ప్రభుత్వ భవనములు, రైల్వే నిలయములు, టెలిఫోన్ మరియు టెలిగ్రాఫ్ తీగలు మరియు బ్రిటీష్ అధికారం యొక్క ఆధారంగా నిలిచిన చిహ్నములన్నింటిపై ప్రజలు దాడి చేశారు. మద్రాసులో ఇది విస్తృతంగా వ్యాపించింది. సతారా, ఒరిస్సా, బీహార్, ఉమ్మడి మాగాణాలు, బెంగాల్‌లో సమాంతర ప్రభుత్వాలు స్థాపించబడ్డాయి.

ఊ) సుభాష్ చంద్రబోస్ మరియు భారత జాతీయ సైన్యం(ఇండియన్ నేషనల్ ఆర్మీ)



కాంగ్రెస్‌ను వదులుకున్న సుభాష్ చంద్రబోసును గృహ నిర్బంధంలో ఉంచారు. బ్రిటీష్ శత్రువులతో చేయి కలిపి బ్రిటీష్ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా దాడులు జరపాలని అతను నిర్ణయించెను. 1941 మార్చ్ మాసము అతను తనయొక్క ఇంటి నుండి నాటకీయంగా తప్పించుకొని మారువేషంలో ఆఫ్ఘనిస్తాన్ చేరుకున్నాడు. మొదట అతను సోవియట్ యూనియన్ యొక్క మద్దతు పొందాలనుకున్నాడు. అయితే, బ్రిటన్‌తో సహా మిత్రపక్ష రాజ్యముల సైన్యం సోవియట్ యూనియన్ చేరిన వెంటనే, అతను జర్మనీకి వెళ్ళాడు. 1943 ఫిబ్రవరి మాసము జలాంతర్గ ఓడ మూలంగా జపాన్‌ను చేరిన అతను భారత జాతీయ సైన్య బాధ్యతలను అధీనంలోకి తీసుకొన్నాడు. భారతీయ యుద్ధ ఖైదీలతో, మలయా మరియు బర్మాలో ఉండిన జపానీయుల యొక్క సహాయంతో భారత జాతీయ సైన్యమును (ఆజాద్ హింద్ ఫౌజ్) జనరల్ మోహన్ సింగ్ ఏర్పరిచెను. దాని తరువాత ఇది కెప్టెన్ లక్ష్మీ సెహగల్‌చే నడిపించబడినది. దీనిని గాంధీ బ్రిగేడ్, నెహ్రూ బ్రిగేడ్, మహిళా విభాగములుగా రాణి లక్ష్మీబాయి బ్రిగేడ్ అను మూడు సైనిక విభాగములుగా సుభాష్ చంద్రబోస్ పునర్ వ్యవస్థీకరించారు. సుభాష్ చంద్రబోస్ సింగపూర్‌లో స్వతంత్ర భారతదేశం యొక్క వర్తమాన వేదికను ఏర్పాటు చేశారు. "ఢిల్లీకి బయలుదేరు" (చలో ఢిల్లీ) అను నినాదములను సుభాష్ వెలువరించెను. జపాన్ సైన్యములో ఒక భాగంగా భారత

10th_History_Unit_8.indd 104 27-01-2023 13:41:01

జాతీయ సైన్యము పనులను కొనసాగించింది. అయిననూ జపాన్ ఓడిపోయిన తర్వాత భారత జాతీయ సైన్యం యొక్క పురోగతి ఆగిపోయింది. సుభాష్ చంద్రబోస్ ప్రయాణించిన విమానము ప్రమాదమునకు గురైనందున, స్వాతంత్ర్యమునకు పోరాడిన అతని తీవ్ర ప్రయత్నములు ముగింపుకు వచ్చింది.



సుభాష్ చంద్రబోస్ యొక్క భారత జాతీయ సైన్యం

బ్రిటిష్ ప్రభుత్వము భారత జాతీయ సైన్యం యొక్క అధికారులను ఖైదు చేసి, ఎర్రకోటలో వారిని విచారించుట కొరకు ఉంచినది. జాతీయవాద ప్రచారాలకు ఒక వేదికగా ఈ విచారణ మారింది. కాంగ్రెస్ ఏర్పాటు చేసిన రక్షణ శాఖ కమిటీలో జవహర్ లాల్ నెహ్రూ, తేజ్ బహదూర్ సప్రూ, భూలాబాయ్ దేశాయ్ మరియు అసఫ్ అలీ సభ్యులుగా ఉండిరి. భారత జాతీయ సైన్యం యొక్క అధికారులు దోషులుగా తేలినప్పటికీ, ప్రజల యొక్క ఒత్తిడి కారణంగా వారిని విడుదల చేశారు. భారత జాతీయ సైన్యం యొక్క దాడులు, దాని తర్వాత కేసు విచారణలు భారతీయులను ఉత్తేజపరచు విధంగా ఉండెను.

8.8 స్వాతంత్ర్యం వైపు

అ) రాయల్ ఇండియన్ నేవి తిరుగుబాటు

1946వ సంవత్సరం ఫిబ్రవరిలో బొంబాయి నందు రాయల్ ఇండియా సాగర సైన్య నావికులు తిరుగుబాటు చేశారు. అచ్చట నుంచి వేగంగా అనేక ప్రాంతాలకు విస్తరించిన ఈ తిరుగుబాటుతో సుమారు ఇరవై వేలకు పైగా నావికులు కలుసుకొన్నారు. ఇదేవిధంగా జబల్‌పూర్ నుంచి భారత వైమానిక దళం, భారతీయ సిగ్నల్ దళములు తమ విధులను బహిష్కరించి సమ్మెలకు పాల్పడింది. ఇదే విధంగా సాయుధ దళములలో బ్రిటీష్ ఆధిపత్య నియంత్రణ కూడా ఆగిపోయింది.



Hindusthan Standard

INDIAN SAILORS IN REVOLT

SIX HOURS BATTLE WITH BRITISH TROOPS

GRAVE TURN IN R. I. N. MEN'S STRIKE IN BOMBAY

TWENTY SHIPS CAPTURED

Govt. Rushing Strong Naval And Air Reinforcements

"CEASE FIRE" ON BOTH SIDES AFTER CONCLUSION OF TRUCE

POLICE OPEN FIRE ON CROWDS

Trouble In Kalbadevi And Girgaum Area

FIRING ON STRIKERS AT KARACHI

INDIANS RETALIATE WITH NAVAL GUNS

ONE KILLED AND 14 INJURED IN THE DUEL

ULTIMATUM FOR WITHDRAWAL OF MILITARY

THE BATTLE ENDS

Sit-Down Strike Continues

SARDAR SARDUL SINGH

India Govt. Orders Release

రాయల్ ఇండియా సాగర సైన్య తిరుగుబాటు

ఆ) స్వాతంత్ర్యాన్ని గురించి చర్చలు – సిమ్లా సమావేశం

1945 సంవత్సరం జూన్ 14వ తేదీన వేవెల్ ప్రణాళిక ప్రకటించబడింది. ఈ ప్రణాళిక మూలంగా ప్రభుత్వ ప్రతినిధుల సమావేశంలో హిందువులు మరియు ముస్లింలు సమాన సంఖ్యలో చోటుచేసుకుని ఒక మధ్యంతర ప్రభుత్వంను ఏర్పాటు చేయుటకు దారితీసింది. యుద్ధమునకు సంబంధించిన విభాగం తప్ప తక్కిన అన్ని ఇతర విభాగాలు భారతీయ మంత్రులకు అప్పజెప్పడమైనది. అయిననూ సిమ్లా సమావేశములో కాంగ్రెస్ మరియు ముస్లింల మధ్య ఎటువంటి ఒప్పందం కుదరలేదు. అన్ని ముస్లిం సభ్యులు ముస్లిం లీగ్ నుంచి మాత్రమే సభ్యత్వమును పొందవలెను మరియు వారు అన్ని ముఖ్య విషయాలపై వీటో అధికారములను పొందవలెను అని జిన్నా కోరారు. 1946వ సంవత్సరం ప్రారంభంలో జరిగిన మాగాణ ప్రాంత ఎన్నికలలో సాధారణ నియోజకవర్గములందు ఎక్కువ సంఖ్యలో కాంగ్రెస్ గెలుపొందినది. ముస్లీములకు కేటాయించిన నియోజకవర్గములందు ముస్లీంలీగ్ విజయమును పొంది తమ కోరికలకు బలమును చేకూర్చినది.

ఇ) మంత్రిమండలి రాయబారి బృందం

బ్రిటన్‌లో శ్రామికుల పార్టీ ఘన విజయం సాధించి క్లెమెంట్ అట్లీ ప్రధాన మంత్రి అయ్యారు. త్వరితగతిన భారతదేశానికి అధికారాన్ని బదిలీ చేయాలని అనుకుంటున్నట్లు ఆయన ప్రకటించారు. అతను పెథిక్ లారెన్స్, సర్ స్ట్రాఫోర్డ్ క్రిప్స్ మరియు ఎ.వి.అలెగ్జాండర్‌లతో కూడిన మంత్రుల రాయబారి బృందమును భారతదేశమునకు పంపారు. పాకిస్తాన్‌ను ప్రత్యేక దేశంగా ఏర్పరచాలన్న కోరికను నిరాకరించిన ఆ బృందం, భద్రత, సమాచార మార్పిడి మరియు విదేశీ

10th_History_Unit_8.indd 105 27-01-2023 13:41:01



10th_History_Unit_8.indd 106 27-01-2023 13:41:01

వ్యవహారాలపై నిబంధనలతో కూడిన కేంద్ర ప్రభుత్వమును ఏర్పాటు చేసింది.ముస్లిం ప్రాంతాలు అల్ప సంఖ్యాక మాగాణములు, వాయువ్య అధిక సంఖ్యాక ముస్లిం మాగాణాలు మరియు ఈశాన్య అధిక సంఖ్యాక ముస్లిం మాగాణాలు అని మూడు రకాలుగా విభజింపబడింది. భారత రాజ్యాంగ నిర్ణయ సభ రూపొందింపబడి, భారత రాజ్యాంగ శాసన తీర్మాన సంఘము ఎన్నుకోబడి అన్ని సమాజముల నుంచి ప్రాతినిధ్యం వహించు మధ్యంతర ప్రభుత్వమును ఏర్పరచవలెను. ఈ ప్రణాళికలను కాంగ్రెస్, ముస్లింలీగ్ అంగీకరించినది. అయినను రెండు పార్టీలు తమకు అనుకూలంగా ఈ ప్రణాళికలను గూర్చి వివరించారు.

ఈ) ప్రత్యక్ష చర్యల దినమునకు ముస్లిం లీగ్ పిలుపు

కాంగ్రెస్ ఒక ముస్లిం అభ్యర్థిని నియమించిన తర్వాత కాంగ్రెస్ మరియు ముస్లింలీగ్ పార్టీల మధ్య ఆలోచనలలో వ్యతిరేకతలు చోటు చేసుకున్నవి. తాను మాత్రమే ముస్లింల ప్రతినిధిగా ఉండాలని వాదించిన ముస్లిం లీగ్ కాంగ్రెస్ ఉద్యమాలకు తమ మద్దతును ఉపసంహరించుకుంది. 1946వ సంవత్సరం ఆగస్ట్ 16ను "ప్రత్యక్ష చర్యల దినం"గా జిన్నా ప్రకటించెను. హర్తాళ్ళు, దుకాణములు మూసివేత పోరాటములు జరిగినవి. వెంటనే అది హిందూ ముస్లిం పోరాటంగా మారింది. ఇది బెంగాల్ యొక్క ఇతర జిల్లాలకు వ్యాపించింది. నవకాలి జిల్లా చాలా ఎక్కువ ఇబ్బందులకు గురి అయ్యింది.

ఉ) మౌంట్ బాటన్ ప్రణాళిక

జవహర్‌లాల్ నెహ్రూ నాయకత్వంలో మధ్యంతర ప్రభుత్వం 1946వ సంవత్సరం సెప్టెంబర్ మాసంలో ఏర్పరచబడింది. కొంత సంకోచం తర్వాత ముస్లిం లీగ్ ఈ మధ్యంతర ప్రభుత్వంలో 1946వ సంవత్సరము అక్టోబర్ మాసంలో చేరినది. దాని ప్రతినిధి లియాఖత్ అలీఖాన్ ఆర్థిక సంఘ సభ్యునిగా నియమించబడ్డారు. 1948 సంవత్సరం జూన్ నెలలోగా అధికారంలో మార్పు ఏర్పడును అని 1947 ఫిబ్రవరి నెలలో క్లెమెంట్ అట్లీ ప్రకటించెను. అధికార మార్పిడిని నెరవేర్చే బాధ్యతతో మౌంట్ బాటన్ ప్రభువును భారతదేశమునకు ప్రభుత్వ ప్రతినిధిగా పంపించారు. 1947వ సంవత్సరం జూన్ 3వ తేదీ మౌంట్ బాటన్ ప్రణాళిక ప్రకటించబడింది. ఈ క్రింది అంశములు అందులో ప్రకటించబడింది;

- భారతదేశం మరియు పాకిస్తాన్‌లకు బ్రిటన్ యొక్క స్వయంప్రతిపత్తి అను హోదాతో అధికార మార్పులు జరుగును.
- స్వదేశీ సంస్థానాలు భారతదేశంలో లేక పాకిస్తాన్‌లో చేరవలెను.
- రాడ్ క్లిఫ్ బ్రౌన్ నాయకత్వంలో సరిహద్దులు నిర్ణయించు బృందము ఏర్పరచబడి, అధికార మార్పులకు తరువాత ఈ బృందం యొక్క నిర్ణయము ప్రకటించబడును.
- పంజాబ్ మరియు బెంగాల్ శాసన సభలను విభజన చేయవలెను అను అంశాన్ని నిర్ణయించడానికి ఎన్నికలు జరుపుబడును.

ఊ) స్వాతంత్ర్యం మరియు దేశ విభజన

1947వ సంవత్సరం జూలై 18వ తేదీ బ్రిటిష్ పార్లమెంట్ భారత స్వాతంత్ర్య చట్టాన్ని రూపొందించుట ద్వారా మౌంట్‌బాటన్ ప్రణాళిక అమలులోకి వచ్చింది. ఈ చట్టం భారతదేశంలో బ్రిటిష్ పార్లమెంటు యొక్క సార్వభౌమత్వాన్ని రద్దు చేసింది. భారతదేశం, పాకిస్తాన్ అనే రెండు రాజ్యాలుగా భారతదేశం విభజించబడింది. 1947 ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యం పొందింది.



విభజన తరువాత పాకిస్తాన్ నుండి శరణార్థుల రాక

10th_History_Unit_8.indd 107 27-01-2023 13:41:01

సారాంశము

- గాంధీజీ దక్షిణాఫ్రికాలో సత్యం, అహింస, సత్యాగ్రహములతో పొందిన అనుభవ పరీక్షలు, అతను ఒక ప్రజా నాయకుడిగా ఉద్భవించుటను వివరించబడింది.
- సహాయ నిరాకరణ, శాసనోల్లంఘన, తెల్లవాడా వెళ్ళిపో (క్విట్ ఇండియా) ఉద్యమములతో అతని పిలుపు, 1919 సంవత్సరం యొక్క భారత ప్రభుత్వ చట్టం, 1935 భారత ప్రభుత్వ చట్టం, 1947 సంవత్సరం యొక్క స్వాతంత్ర్య చట్టములకు దారితీయడం గురించి వివరించబడింది.
- సామ్యవాద నాయకులు, కమ్యూనిస్ట్ నాయకులు మరియు భగత్ సింగ్, సుభాష్ చంద్రబోస్ లాంటి విప్లవాత్మక నాయకుల పాత్ర, వారి యొక్క కార్యాచరణ వల్ల ఏర్పడ్డ ఫలితాలను గురించి వివరించబడింది.
- హిందూ మహాసభ మరియు ముస్లిం లీగ్ అనునవి రాజకీయ కారణములకుగాను మతములను ఉపయోగించడం, దేశ విభజనకు దారి తీసిందని వివరించబడినది.

A-Z పదకోశం

satyagraha	passive political resistance advocated by Mahatma Gandhi	సత్యాగ్రహం
constitutionalist	adherent of constitutional methods	ప్రభుత్వ చట్ట విధానములను అనుసరించువారు
discrimination	unjust or differential treatment of different categories of people, especially on grounds of caste, creed, etc	మత తత్వములతో వ్యత్యాసాన్ని తెలుపునది (వివక్ష)
exhort	strongly encourage or urge to do something	చిత్త శుద్ధి
communalism	allegiance to one's own ethnic, religious or caste group rather than to wider society	మతోన్మాదం
dominion	self-governing territory	స్వయంప్రతిపత్తి రాజ్యము
electorate	all the people in a country or area who are entitled to vote in an election	ఓటరు నియోజక వర్గం
ultimatum	a final demand or statement of terms	కడపటి షరతు, ఆఖరి ప్రకటన
alienation	Isolation	పరాయీకరణ
conspiracy	a secret plan by a group to do something unlawful or harmful	కుట్ర, దురాలోచన

మూల్యాంకనము

HE68A

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము

1. అమృత్‌సర్‌లో రౌలత్ చట్ట వ్యతిరేక నిరసనల సందర్భముగా ఎవరు ఖైదు చేయబడ్డారు?
   అ) మోతిలాల్ నెహ్రూ
   ఆ) డా॥ సైపుద్దీన్ కిచ్లు
   ఇ) ముహమద్ ఆలీ
   ఈ) రాజ్‌కుమార్ శుక్లా

2. భారత జాతీయ కాంగ్రెస్ యొక్క ఏ సమావేశంలో సహాయనిరాకరణ ఉద్యమాలకు అనుమతి ఇవ్వబడినది?
   అ) బొంబాయి ఆ) మద్రాసు
   ఇ) కలకత్తా ఈ) లక్నో

10th_History_Unit_8.indd 108 27-01-2023 13:41:01

3. స్వాతంత్ర్య దినముగా క్రిందివాటిలో ఏ రోజు ప్రకటించబడినది?
   అ) 26 జనవరి 1930
   ఆ) 26 డిసెంబర్ 1929
   ఇ) 16 జూన్ 1946
   ఈ) 15 జనవరి 1947
4. మొదటి వన చట్టము ఎప్పుడు అమలు చేయబడింది?
   అ) 1858 ఆ) 1911
   ఇ) 1865 ఈ) 1936
5. జనవరి 8, 1933 ఏ రోజుగా అనుసరించబడినది?
   అ) ఆలయప్రవేశ దినము
   ఆ) విమోచన దినము
   ఇ) ప్రత్యక్ష చర్యల దినము
   ఈ) స్వాతంత్ర్య దినము
6. మాగాణ స్వయం ప్రతిపత్తి ఏ చట్టము పరిచయము చేసినది?
   అ) 1858 వ సంవత్సర చట్టం
   ఆ) భారతీయ మండలి చట్టము, 1909
   ఇ) భారత ప్రభుత్వ చట్టం, 1919
   ఈ) భారత ప్రభుత్వ చట్టం, 1935

II. ఖాళీలను పూరింపుము

1. గాంధీ యొక్క రాజకీయ గురువు _____ అగును.
2. ఖిలాఫత్ ఉద్యమమునకు _____ నాయకత్వం వహించారు.
3. 1919 సంవత్సరము భారతప్రభుత్వ చట్టం మాగాణములలో _____ ను ప్రవేశపెట్టెను.
4. వాయువ్య సరిహద్దు మాగాణములలో శాసనోల్లంఘన ఉద్యమములను నడిపించినవారు _____
5. అల్పసంఖ్యాకులకు మరియు అణగారిన వర్గమునకు ప్రత్యేక నియోజక వర్గములను ఇచ్చు _____ ను రాంసే మెక్ డొనాల్డ్ ప్రకటించెను.
6. _____ "తెల్లవాడా వెళ్ళిపో" (క్విట్ ఇండియా) ఉద్యమ సమయంలో కాంగ్రెస్ దూరవాణిని తెరవెనుక నుంచి నడిపించారు.

III. సరియైన కథనమును ఎన్నుకొనుము.

1. (i) 1920లో తాష్కెంట్‌లో భారత్ కమ్యూనిస్ట్ పార్టీ స్థాపించబడింది.
   (ii) కాన్పూర్ కుట్ర కేసులో ఎం.సింగారవేలర్‌ను విచారించారు.
   (iii) జయప్రకాశ్ నారాయణ్, ఆచార్య నరేంద్రదేవ్, మిను-మసాని నాయకత్వంలో కాంగ్రెస్ సమధర్మ పార్టీని ఏర్పాటు చేశారు.
   (iv) క్విట్ ఇండియా ఉద్యమంలో సామ్యవాదులు పాల్గొనలేదు.
   అ) (i) మరియు (ii) సరియైనవి.
   ఆ) (ii) మరియు (iii) సరియైనవి.
   ఇ) (iv) సరియైనది.
   ఈ) (i), (ii) మరియు (iii) సరియైనవి.
2. కథనము : కాంగ్రెస్ మొదటి గుండు బల్ల సమావేశంలో కలుసుకొన్నది.
   కారణం : కాంగ్రెస్ రెండవ గుండుబల్ల సమావేశంలో కలుసుకొనుటకు గాంధీ-ఇర్విన్ ఒప్పందము దారిచూపినది.
   అ) కథనము మరియు కారణము రెండూ సరియైనవి. అయితే కారణము కథనానికి సరియైన వివరణ కాదు.
   ఆ) కథనము సరియైనది. కాని కారణము తప్పు
   ఇ) కథనము తప్పు. కాని కారణము సరియైనది.
   ఈ) కథనము మరియు కారణము రెండూ సరియైనవి. అయితే కారణము కథనానికి సరియైన వివరణ.
3. కథనము : కాంగ్రెస్ మంత్రిమండలి 1939లో రాజీనామా చేసెను.
   కారణం : కాంగ్రెస్ మంత్రిమండలితో ఆలోచనలు జరపకుండా భారతదేశము యొక్క వలస రాజ్యముల ఆధిక్య ప్రభుత్వము యుద్ధంలో పాల్గొనినది.
   అ) కథనము మరియు కారణము రెండూ సరియైనవి. అయితే కారణము కథనానికి సరియైన వివరణ కాదు.
   ఆ) కథనము సరియైనది. కాని కారణము తప్పు
   ఇ) కథనము తప్పు, కారణము రెండూ సరికావు.
   ఈ) కథనము మరియు కారణము రెండూ సరియైనవి. అయితే కారణము కథనానికి సరియైన వివరణ.

10th_History_Unit_8.indd 109 27-01-2023 13:41:01

IV. జతపరుచుము

1)	రౌలత్ చట్టము	– బిరుదులను పరిత్యజించుట
2)	సహాయనిరాకరణ ఉద్యమము	– ద్వంద్వ ప్రభుత్వం
3)	1919 సంవత్సరము భారత ప్రభుత్వ చట్టం	– ఎం.ఎన్.రాయ్
4)	భారత కమ్యూనిస్ట్ పార్టీ	– ప్రత్యక్ష చర్యల దినము
5)	ఆగస్టు16,1946	– చీకటి చట్టం

V. క్లుప్తముగా సమాధానములిమ్ము

1. జలియన్ వాలాబాగ్ దుర్ఘటన గూర్చి వివరింపుము.
2. ఖిలాఫత్ ఉద్యమముపై ఒక లఘు వ్యాఖ్యను వ్రాయుము.
3. సహాయ నిరాకరణ ఉద్యమమును గాంధీజీ ఎందుకు ఉపసంహరించుకొనెను?
4. సైమన్ బృందమును ఎందుకు బహిష్కరించారు?
5. సంపూర్ణమైన స్వరాజ్యం అనగానేమి?
6. భగత్‌సింగ్ గూర్చి క్లుప్తముగా వ్రాయుము.
7. పూనా ఒప్పందము యొక్క నిబంధనలు ఏవి?

VI. విపులముగా సమాధానములిమ్ము

1. గాంధీజీని ఒక ప్రజానాయకుడుగా మార్చడానికి సహాయపడిన అంశాలను పరిశీలించండి.
2. గాంధీ ఉద్యమములో ప్రసిద్ధిగాంచిన శాసనోల్లంఘన ఉద్యమము గూర్చి వివరముగా తెలుపుము.
3. భారతదేశము యొక్క విభజన వెనుక గల కారణాలను గూర్చి చర్చించండి.

VII. కృత్యము

1. గాంధీ ఉద్యమం సంబంధిత ముఖ్యమైన ప్రదేశాలను మ్యాప్‌లో గుర్తించమని మరియు అచ్చట ఏమి జరిగిందని ఒకటి లేదా రెండు వాక్యములను వ్రాయమని అడగవచ్చును.
2. విద్యార్థులను సమూహాలుగా విభజించి, గాంధీ, జిన్నా మరియు బి.ఆర్.అంబేద్కర్, విప్లవకారులు మరియు కమ్యూనిస్టుల గూర్చి చర్చించమని అడగవచ్చును.

పరిశీలనా గ్రంథాలు

1. Bipan Chandra, *History of Modern India*, Orient BlackSwan, 2016.
2. Bipan Chandra, Amales Tripathi and Barun De, *Freedom Struggle*, NBT,1993.
3. Bipan Chandra, *et al., India's Struggle for Independence*, Penguin Books, 1989.
4. Sumit Sarkar, *Modern India, 1885–1947*, Pearson, 2014.
5. Sekhar Bandyopadhyay, *From Plassey to Partition*, Orient BlackSwan, 2013.
6. B.R. Nanda, *Mahatma Gandhi: A Biography*, Oxford University Press, 1958.

అంతర్జాల కృత్యము

జాతీయవాదము – గాంధీ శకము

సోపానము 1 ఇవ్వబడిన URL లేదా QR సంకేతమును వినియోగించి అంతర్జాల పుటకు వెళ్ళుము.

సోపానము 2 **Chronology/Time line** " ను క్లిక్‌చేసి, **'Family tree of Mahatma Gandhi'** అను ఐచ్ఛికమును ఎంపిక చేయుము.

సోపానము 3 ఎడమవైపు మెనూలోని **'Glimpses of Gandhi'** పై క్లిక్ చేయుము.

అంతర్జాల URL:
https://www.mkgandhi.org/main.htm

XB405

* చిత్రాలు సూచనకు మాత్రమే.

* అవసరమైనచో Flash Player లేదా Java Script ను ఉపయోగించుము.

10th_History_Unit_8.indd 110 27-01-2023 13:41:01

అధ్యాయము - 9

తమిళనాడులో స్వాతంత్ర్య పోరాటం



అభ్యసన లక్ష్యాలు

మనం తెలుసుకోవలసిన అంశాలు

- తమిళనాడులో జరిగిన వలస రాజ్యాల వ్యతిరేక నిరసన, ఉద్యమాలు.
- విద్యాభివృద్ధి మరియు అణగారిన వర్గాల అభివృద్ధిలో క్రైస్తవ మత సంస్థల పాత్ర.
- తమిళనాడులో కాంగ్రెస్ రాజకీయాలకు జస్టిస్ పార్టీ సవాలు.
- తమిళనాడులో కాంగ్రెస్ చేపట్టిన విప్లవాత్మక ప్రజా ఉద్యమములు.

JX6FE

పరిచయము

విదేశీయుల వలస పాలనను ఎదిరించుటలో తమిళనాడు ముందంజలో నిలిచెను. 18వ శతాబ్దం చివరి నాటికి తమిళనాడులో తమ రాజకీయ ఆధిపత్యాన్ని నెలకొల్పడానికి బ్రిటిష్ వారు చేసిన ప్రయత్నాలను తొలుత పాలేగార్లు (పాళయక్కారులు) వ్యతిరేకించారు. పాలేగార్లు ఓడిపోయిన తర్వాత కూడా 1806లో వేలూరు కోటలో భారత సిపాయిలు మరియు అధికారులు ఒక తిరుగుబాటు చేసిరి. ఆ తిరుగుబాటు దక్షిణ భారతదేశం యొక్క అనేక సైనిక ప్రాంతములలో ప్రతిధ్వనించెను. పాశ్చాత్య విద్యను ప్రవేశపెట్టడం మరియు భారతీయ మధ్యతరగతి విద్యావంతుల ఆంగ్ల ఉద్యమభావములు వలస రాజ్యమునకు వ్యతిరేకంగా రాజ్యాంగ స్థాపన వైపు దారితీసింది. తమిళనాడులో జరిగిన స్వాతంత్ర పోరాటం ప్రత్యేకతను కలిగి ఉన్నది. ఎందుకనగా ప్రారంభం నుండి అది ఆంగ్లేయుల నుండి స్వాతంత్ర్యం పొందడానికి పోరాడడమే కాకుండా కులవ్యవస్థ రూపొందించిన సామాజిక అడ్డంకుల నుండి దేశానికి విముక్తి కల్పించడానికి కూడా తోడ్పడెను. ఈ పాఠ్యాంశంలో తమిళనాడులోని వివిధ జాతీయ నాయకుల రాజకీయ భావనలు, స్వాతంత్రోద్యమ విధానములను గురించి తెలుసుకొందాం.

9.1 తమిళనాడులో ప్రారంభ కాలపు జాతీయ ప్రకంపనలు

(అ) మద్రాసు ప్రాంతీయ సంఘం (Madras Native Association)



గాజులు లక్ష్మీనరసు

మద్రాసు ప్రాంతీయ సంఘం (MNA) దక్షిణ భారతదేశంలో ప్రారంభింపబడిన తొలి సామాజిక సంస్థ. వ్యక్తిగత సమూహాల ప్రయోజనాల కంటే, ప్రజల అవసరాలను బయటి ప్రపంచానికి తెలియచేయుటయే ప్రధాన లక్ష్యంగా ఈ సంస్థ ప్రారంభించబడెను. దీనిని 1852వ సంవత్సరంలో గాజులు లక్ష్మీనరసు, శ్రీనివాసనార్ మరియు వారి సహచరులు కలిసి ప్రారంభించారు. ఈ సంఘంలో వర్తకులే అధికంగా ఉండిరి. ఈ సంఘం సభ్యులు యొక్క సంక్షేమాన్ని కాంక్షించుట, పన్నులను తగ్గించుటకు, విన్నపం చేయుట వంటి లక్ష్యాలను కలిగి ఉన్నది. అదేవిధంగా క్రైస్తవ మత ప్రచారకుల యొక్క చర్యలకు ప్రభుత్వం మద్ధతు పలుకుటను తీవ్రంగా వ్యతిరేకించిరి. ప్రజల స్థాయి మరియు వారి అవసరాలను గురించి ప్రభుత్వం దృష్టి సారించునట్టి చర్యలను ఈ సంఘం చేపట్టినది. రెవెన్యూ శాఖ అధికారుల నుండి వ్యవసాయదారులు అనుభవించు చిత్ర హింసలకు వ్యతిరేకంగా నడిపించిన

10th_History_Unit_9.indd 111 22-03-2023 13:35:37

పోరాటంలో ఈ సంఘం ముఖ్యమైన పాత్రను పోషించినది. తత్ఫలితంగా చిత్రవధ విచారణ సంఘము ఏర్పాటు చేయబడినది. తద్వారా చిత్రహింసలు పెట్టి బలవంతంగా పన్ను వసూలు చేయుటకు ఉద్దేశించిన చిత్రవధ చట్టం (టార్చర్ చట్టం) రద్దు చేయబడెను. అయినప్పటికీ 1862 వ సంవత్సరం తర్వాత ఈ సంఘం తన కార్యకలాపాలను ఆపివేసి పూర్తిగా నిర్వీర్యమైనది.

(ఆ) జాతీయవాద వార్తా పత్రికల ప్రారంభం: ది హిందూ మరియు స్వదేశీ మిత్రన్

1877 వ సంవత్సరం మద్రాసు హైకోర్టు యొక్క మొదటి భారత న్యాయమూర్తిగా టి.ముత్తుస్వామిని నియమించడం మద్రాసు మాగాణంలో పెద్ద చర్చకు దారితీసింది. ఒక భారతీయుడు న్యాయమూర్తిగా నియమించబడటాన్ని మద్రాసు పత్రికలన్నీ తీవ్రంగా విమర్శించాయి. ఇట్టి వ్యతిరేకతను తెలిపిన అన్ని పత్రికలూ, ఐరోపీయుల సారధ్యంలో నడుస్తుండడాన్ని గ్రహించిన విద్యావంతులైన భారతీయ యువకులు, భారతీయుల మనోభావాలను తెలియజేయుటకు ఒక భారతీయ వార్తాపత్రిక అవసరం అనే విషయాన్ని గుర్తించిరి. జి. సుబ్రమణ్యం, ఎం. వీరరాఘువాచారి మరియు వీరి స్నేహితులు నలుగురు కలిసి, 1878లో 'ది హిందూ' అనే వార్తా పత్రికను ప్రారంభించారు. త్వరలోనే, ఈ పత్రిక జాతీయ ప్రచారమునకు ఒక సాధనంగా మారినది. జి. సుబ్రమణ్యం 1891లో స్వదేశీ మిత్రన్ పేరుతో తమిళంలో ఒక నియమిత కాల జాతీయ వార్తా పత్రికను ప్రారంభించెను. ఇది 1899లో దినపత్రికగా మారినది. ది హిందూ మరియు స్వదేశీ మిత్రన్ పత్రికల ప్రారంభం, ఇండియన్ పేట్రియాట్, సౌత్ ఇండియన్ మెయిల్, మద్రాస్ స్టాండర్డ్, దేశాభిమాని, సూర్యోదయం మరియు ఇండియా వంటి స్వదేశీ పత్రికల స్థాపనకు స్ఫూర్తిని కలిగించాయి.



టి. ముత్తుస్వామి



జి. సుబ్రమణ్యం

(ఇ) మద్రాసు మహాజన సభ

దక్షిణ భారతదేశంలో స్పష్టమైన జాతీయ లక్ష్యాలతో ప్రారంభించబడిన ప్రారంభకాల సంఘమే మద్రాసు మహాజన సభ. ఇది తొలితరం జాతీయవాదులకు శిక్షణా స్థలం అయ్యెను. 1884 మే 16 లో ఎం. వీరరాఘువాచారి, పి.ఆనందాచార్లు, పి. రంగయ్య తదితరులు స్థాపించిన ఈ సంస్థకు మొదటి అధ్యక్షుడిగా పి. రంగయ్య, కార్యదర్శిగా పి. ఆనందాచార్లు నియమించబడ్డారు. సంస్థ సభ్యులు క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించారు. ప్రజా సమస్యలపై చర్చించడం, సంస్థాన ప్రజలలో ఏకాభిప్రాయం సాధించడం మరియు వివిధ ప్రజా సమస్యలను గురించి ప్రభుత్వానికి తెలియజేయడం వంటివి మద్రాసు మహాజన సభ యొక్క లక్ష్యంగా ఉండెను. సివిల్ సర్వీసు పరీక్షలను ఇంగ్లాండ్ మరియు భారతదేశంలో ఒకే సమయంలో నిర్వహించడం, లండన్‌లో ఇండియన్ కౌన్సిల్‌ను మూసివేయడం, పన్నులు తగ్గించడం మరియు పౌరసైనిక ఖర్చులను తగ్గించడం ఈ సంస్థ యొక్క ఉద్దేశ్యములు. వీటిలో చాలా వరకు 1885 లో ఏర్పడిన భారత జాతీయ కాంగ్రెస్ యొక్క కోరికలుగా మారాయి.

(ఈ) మితవాదుల దశ

మద్రాసు మహాజన సభ వంటి ప్రాంతీయ సంస్థలు అఖిలభారత వ్యాప్తంగా ఇతర సంస్థల స్థాపనకు దారి తీశాయి. కాంగ్రెస్ ఏర్పడడానికి ముందు భారతదేశంలోని వివిధ ప్రాంతాల నుండి పలువురు నాయకులు భారత జాతీయ కాంగ్రెస్ సమావేశాలకు హాజరయ్యారు. అలాంటి ఒక సమావేశం 1884 డిసెంబర్‌లో అడయారులోని బ్రహ్మజ్ఞాన సభలో జరిగినది. దాదాబాయ్ నౌరోజీ, కె.టి.తెలాంగ్, సురేంద్రనాథ్ బెనర్జీ మరియు మద్రాసు నుండి జి.సుబ్రమణ్యం, రంగయ్య, ఆనందాచార్లు మరి కొంతమంది ముఖ్యులు ఈ సమావేశమునకు హాజరయ్యారు.



దాదాబాయ్ నౌరోజీ



గోఖలే

భారత జాతీయ కాంగ్రెస్ యొక్క మొదటి సమావేశము 1885 వ సంవత్సరం బొంబాయిలో జరిగినది. దీనికి హాజరైన 72 మంది ప్రతినిధులలో 22 మంది ప్రతినిధులు మద్రాసుకి చెందిన వారు. భారత జాతీయ కాంగ్రెస్ రెండవ

10th_History_Unit_9.indd 112 22-03-2023 13:35:37

తమిళనాడులోని ప్రారంభ కాలపు జాతీయ మితవాదులు


వి.యస్. శ్రీనివాస శాస్త్రి


పి.యస్.శివస్వామి


జి.ఎ.నటేసన్

ప్రారంభకాలపు జాతీయవాదులు రాజ్యాంగ నిర్మాణమును విశ్వసించారు. వారి కార్యకలాపాలలో సమావేశాలు నిర్వహించడం మరియు సమస్యలను ఆంగ్లంలో చర్చించడం వంటివి ఉన్నాయి. ఈ అభిప్రాయాలను విన్నపములు, ప్రార్థనలు, నివేదికలను ఉదారవాద ప్రసంగశైలి రూపంలో ప్రభుత్వానికి అందించేవారు. వివిధ ప్రభుత్వ కమిషన్‌లు విచారణ సాక్ష్యాలుగా ఇవి నిలిచి ఉండెను. బెంగాల్ విభజన సమయంలో తిలక్ మరియు ఇతర నాయకులు, సామూహిక బహిరంగ సమావేశములు నిర్వహించుట, సామూహిక బహిరంగ సభలను తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి, ప్రాంతీయ భాషలలో ప్రసంగించుట వంటి ప్రసిద్ధి చెందిన పద్ధతులను అవలంభించి ప్రజలను ఆకర్షించిరి. ప్రారంభ జాతీయవాదులను మితవాదులు అని పిలిచేవారు. మద్రాసుకి చెందిన వి.ఎస్. శ్రీనివాస శాస్త్రి, పి.ఎస్. శివస్వామి, వి. కృష్ణస్వామి, టి.ఆర్. వెంకటరామణన్, జి.ఎ.నటేసన్, టి.ఎమ్. మాధవరావు మరియు ఎస్. సుబ్రమణియర్ మొదలగువారు తమిళనాడుకు చెందిన ప్రముఖ మితవాద నాయకులు.

సమావేశం 1886 వ సంవత్సరం కలకత్తాలో దాదాబాయ్ నౌరోజీ యొక్క అధ్యక్షతన జరిగినది. మూడవ సమావేశము 1887లో ప్రస్తుత మద్రాసు నందలి వేయి దీపాల ప్రాంతంలోగల బద్రుద్దీన్ త్యాబ్జీ గార్డెన్‌గా పిలవబడుతున్న మాక్కీస్ తోటలో జరిగినది. దీనిలో పాల్గొన్న 607 అఖిల భారత ప్రతినిధులలో 362 మంది ప్రతినిధులు


బద్రుద్దీన్ త్యాబ్జీ

తమిళనాడు అప్పటి మద్రాసు మాగాణంలో ఒక భాగంగా ఉండెను. ఇందులో ప్రస్తుత ఆంధ్రప్రదేశ్ (తీరప్రాంత జిల్లాలు మరియు రాయలసీమ), కర్ణాటక (బెంగళూరు, బళ్ళారి, దక్షిణ కెనరా), కేరళ (మలబార్) మరియు ఒడిశా (గంజాం) మొదలగు ప్రాంతములు ఉండెను.

9.2 స్వదేశీ ఉద్యమము

బెంగాల్ విభజన (1905) స్వదేశీ ఉద్యమానికి దారితీస్తూ స్వతంత్ర పోరాట మార్గాన్ని మార్చినది. భారతదేశపు అనేక ప్రాంతాలలో ముఖ్యంగా బెంగాల్, పంజాబ్ మరియు మహారాష్ట్ర వంటి ప్రాంతాలలో ప్రఖ్యాతి గాంచిన నాయకులు ఉద్భవించినారు. కలకత్తా కాంగ్రెస్ సమావేశంలో చేపట్టిన తీర్మానాల ప్రకారం స్వదేశీ సంస్థలను ప్రోత్సహించడం, విదేశీ వస్తువుల బహిష్కరణ, జాతీయ విద్యను ప్రోత్సహించుట వంటి చర్యలు చేపట్టబడెను.

అ) తమిళనాడులో ఉద్యమ స్పందన

వి.ఓ.చిదంబరనార్, వి.చక్కరయ్యర్, సుబ్రహ్మణ్య భారతి, సురేంద్రనాథ్ ఆర్య వంటివారు తమిళనాడుకు చెందిన ప్రముఖ నాయకులు. తమిళనాడులోని అనేక ప్రాంతాలలో వేల సంఖ్య ప్రజలతో సభలు, సమావేశాలు జరిగెను. ఈ సభలకు ప్రజలను సమీకరించడానికి తమిళభాష మొదటగా ఉపయోగించబడినది. ప్రజలలో దేశభక్తి మనోభావాలను రేకెత్తించడంలో సుబ్రహ్మణ్య భారతి రచించిన దేశభక్తి గీతాలు ప్రధాన భూమికను పోషించాయి. స్వదేశీ ఉద్యమ భావాలను ప్రచారం చేయడానికి అనేక పత్రికలు ఉద్భవించాయి. స్వదేశీ మిత్రన్, ఇండియా అనునవి వీటిలో ముఖ్యమైనవి. అతివాద నాయకుడైన బిపిన్ చంద్రపాల్ మద్రాసు పర్యటనలో చేసిన ప్రసంగాలు యువకులను అమితంగా ఆకర్షించాయి. స్వదేశీ ఉద్యమంలో విద్యార్థులు మరియు యువకులు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.


వి.ఓ.చిదంబరనార్

స్వదేశీ నీటి ఆవిరి నౌకాయాన సంస్థ

స్వదేశీ ఉద్యమమును అమలు పరచుటలో చేపట్టబడిన ముఖ్యమైన చర్యలలో ప్రధానమైనది వి.ఓ.చిదంబరనార్‌చే తూత్తుకుడిలో ప్రారంభించబడిన స్వదేశీ నీటి ఆవిరి నౌకాయాన కంపెనీ స్థాపన. అతను

10th_History_Unit_9.indd 113 22-03-2023 13:35:38

'గాలియా' మరియు 'లావో' అన్న రెండు నౌకలను కొని, వాటిని తూత్తుకుడి మరియు కొలంబోల మధ్య నడిపెను.

తిరునల్వేలిలో ఉద్యమము

తూత్తుకుడి మరియు తిరునల్వేలిలో నూలు మిల్లు కార్మికులను సమీకరించడానికి చిదంబరనార్ సుబ్రహ్మణ్య శివాతో చేయి కలిపెను. వీరు 1908లో ఐరోపా వారికి చెందిన కోరల్ నూలు మిల్లులో జరిగిన పని నిరాకరణ ఉద్యమానికి అధ్యక్షత వహించారు. అదే సమయంలో చెరసాల నుండి బిపిన్ చంద్రపాల్ విడుదల చేయబడెను. బిపిన్ చంద్రపాల్ విడుదల సందర్భాన్ని పురస్కరించుకొని ప్రజా సమావేశము ఏర్పాటు చేసినందువలన చిదంబరనార్ మరియు సుబ్రహ్మణ్యం శివ ఖైదు చేయబడిరి. వీరిరువురు రాజ ద్రోహులుగా నేరారోపణ చేయబడి కఠిన శిక్ష విధించబడెను. ప్రారంభంలో చిదంబరనార్‌కు రెండు జీవిత ఖైదు శిక్షలు విధించబడెను. ప్రజల ఆదరణ పొందిన ఈ ఇద్దరు నాయకులు ఖైదు చేయబడిన వార్త వ్యాపించడం వలన తిరునెల్వేలిలో ఉద్యమ పోరాటాలు రగిలాయి. కోపోద్రిక్తులైన ప్రజలు రక్షణ నిలయము, న్యాయస్థానము, నగరపాలక కార్యాలయ భవనాలకు నిప్పంటించిరి. పోలీసులు జరిపిన తుపాకీ కాల్పుల్లో నలుగురు మరణించారు. దీనివలన చెరసాలలో చిదంబరనార్‌ను పోలీసులు తీవ్రంగా హింసించారు మరియు అత్యంత బరువుగా ఉండే నూనె గానుగను ఆయనతో లాగించిరి. ఖైదు చేయబడిన వారిలో జి. సుబ్రమణియర్, సురేంద్రనాథ్ ఆర్య అను వారు ఉండిరి. ఖైదు నుండి తప్పించుకోవడానికి సుబ్రహ్మణ్య భారతి ఫ్రెంచి పాలనలో ఉండిన పాండిచ్చేరికి మకాం మార్చెను. భారతియారును ఆదర్శంగా తీసుకున్న అరవింద ఘోష్, వి.వి.సుబ్రమణియర్ వంటి జాతీయవాదులు అతడిని అనుసరించిరి.



బిపిన్ చంద్రపాల్



భారతియార్

ఆ) తమిళనాడులో జాతీయవాదుల విప్లవాత్మక కార్యకలాపాలు

పాండిచ్చేరి జాతీయవాద విప్లవకారులకు సురక్షితమైన ప్రదేశంగా మారినది. తమిళనాడుకు చెందిన జాతీయవాద విప్లవకారులు చాలామందికి ఉద్యమ విప్లవాత్మక చర్యల గురించిన పరిచయం మరియు శిక్షణలను లండన్‌లోని ఇండియా హౌస్‌లో మరియు పారిస్‌లో ఇవ్వబడెను. శిక్షణ పొందిన వారిలో ముఖ్యులు ఎం.పి.టి. ఆచార్య, వి.వి.సుబ్రమణియనార్ మరియు టి.ఎస్.ఎస్.రాజన్. వీరు ఉద్యమ/విప్లవ గ్రంథాలను పాండిచ్చేరి నుండి మద్రాసుకి పంపిణీ చేశారు. ఇండియా, విజయ, సూర్యోదయం వంటి విప్లవ పత్రికలు పాండిచ్చేరి నుండి వెలువడ్డాయి.



వి.వి.సుబ్రమణియర్



అరబింద్ ఘోష్

ఆష్ హత్యోదంతము

1904వ సంవత్సరం నీలకంఠ బ్రహ్మచారి మరియు మరి కొంతమంది చేరి భారతమాత సంఘము అనే రహస్య సంస్థను స్థాపించారు. ఆంగ్ల అధికారులను చంపడం ద్వారా దేశ ప్రజల మధ్య దేశభక్తిని రేకెత్తించడమే సంస్థ యొక్క ప్రధాన ఉద్దేశ్యము. సెంగోట్టైకి చెందిన వాంజినాథన్ భరతమాత సంఘం వలన స్వీయ ప్రేరణ చెందెను. ఇతను 1911 జూన్ 17 లో తిరునెల్వేలి జిల్లా కలెక్టర్ అయిన రాబర్ట్ డబ్ల్యు.డి.ఇ.ఆష్‌ను మణియాచ్చి రైల్వే నిలయంనందు తుపాకీతో కాల్చి చంపెను. తర్వాత తనను తానే కాల్చుకొనెను.

ఇ) అనిబిసెంట్ మరియు హోమ్‌రూల్ ఉద్యమం

జాతీయవాద విప్లవకారులు మరియు అతివాదులు ఉక్కుపాదంతో అణిచివేయబడుట వలన, జాతీయవాద మితవాదులు కొన్ని రాజ్యాంగ సంస్కరణలు జరగబోతున్నది అని విశ్వసించారు. కానీ మింటోమార్లే సంస్కరణలు బాధ్యతాయుత ప్రభుత్వానికి భరోసా ఇవ్వనందున మితవాదులు తీవ్ర నిరుత్సాహం పొందిరి.

జాతీయ ఉద్యమం నిద్రాణంగా ఉన్న ఈ స్థితిలో బ్రహ్మజ్ఞాన సభ నాయకురాలు, ఐర్లాండ్‌కు చెందిన అనిబిసెంట్ ఐరిష్ హోమ్‌రూల్ లీగ్‌ను ఆదర్శంగా తీసుకుని 1916లో హోమ్‌రూల్ ఉద్యమమును ప్రారంభించెను. అఖిల భారత దేశ వ్యాప్తంగా స్వయంప్రతిపత్తి పాలన కావాలనెడి ప్రధాన కోరికను తీవ్రతరం గావించెను. ఈ కార్య ప్రణాళికలో జి.ఎస్.అరుండేల్, బి.పి. వాడియా

10th_History_Unit_9.indd 114 22-03-2023 13:35:38

మరియు సి.పి. రామస్వామి వంటి వారు అనిబిసెంట్‌కు సహకరించారు. వీరు కోరిన స్వయం ప్రతిపత్తి పాలన ఆంగ్ల ప్రభుత్వమునకు కొంత మేరకు మాత్రమే విశ్వసించెడి విధముగా అమరియుండెను. అనిబిసెంట్ తనకార్యాచరణ పథకమును ప్రజల మధ్యకు తీసుకురావడానికి న్యూఇండియా మరియు కామన్‌వీల్ అను రెండు వార్తా పత్రికలను ప్రారంభించారు. 'ఆధునిక వసతులు కలిగిన రైలులో బానిసలుగా ఉండుట కంటే, స్వతంత్రంగా ఉండే ఎద్దుల బండే ఉత్తమం' అని అనిబిసెంట్ చాటెను. 1910 వార్తా పత్రికల చట్టం ప్రకారం అనిబిసెంట్ ప్రభుత్వానికి పెద్ద మొత్తంలో పూచీకత్తు ధరావతు చెల్లించాలని నిర్బంధింపబడెను. ఇండియా ఒక దేశము (India a Nation), హౌ ఇండియా రాట్ ఫర్ ఫ్రీడమ్ (How india wrought for freedom) అను రెండు గ్రంథాలను, స్వయం ప్రతిపత్తి పాలన గురించి పాంప్లెట్ అను కరపత్రమును అనిబిసెంట్ రచించెను.

9.3 బ్రాహ్మణేతర ఉద్యమాలు మరియు కాంగ్రెస్ ఎదుర్కొన్న సవాళ్లు

(అ) దక్షిణ భారత స్వేచ్ఛా సంస్థ

బ్రాహ్మణేతరులు తమ ప్రయోజనాలను కాపాడుకోవడానికి, తమను తాము రాజకీయ సంస్థగా రూపొందించుకొనిరి. తత్ఫలితంగా 1912 వ సంవత్సరం మద్రాసు ద్రావిడర్ సమాఖ్య ఏర్పడింది. దీని కార్యదర్శిగా సి.నటేశన్ చురుకైన పాత్ర పోషించారు. 1916 వ సంవత్సరం జూన్‌లో ఇతడు బ్రాహ్మణేతర విద్యార్థుల కోసం ద్రావిడర్ సంఘ వసతి గృహాలను స్థాపించారు. 1916 నవంబర్ 20 లో పి.త్యాగరాయర్, టి.ఎమ్.నాయర్, సి. నటేషన్ నేతృత్వంలోని 30 మంది బ్రాహ్మణేతరులు మద్రాసులోని విక్టోరియా పబ్లిక్ హాల్‌లో సమావేశమయ్యారు. బ్రాహ్మణేతరుల ప్రయోజనాలను ప్రోత్సహించడానికి దక్షిణ భారత లిబరల్ ఫెడరేషన్ (SILF) ఏర్పడినది.

జస్టిస్ పార్టీ మంత్రిమండలి

1920 లో జరిగిన ఎన్నికలను కాంగ్రెస్ పార్టీ బహిష్కరించినది. మద్రాసు చట్టసభలో 98 స్థానాలకు 63 స్థానాల్లో పార్టీ గెలిచింది. జస్టిస్ పార్టీకి చెందిన ఎ. సుబ్బరాయలు తొలి ముఖ్యమంత్రి అయ్యారు. 1923 లో జరిగిన ఎన్నికల తర్వాత జస్టిస్ పార్టీకి చెందిన పనగల్ రాజు మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేశారు.



ఎ.సుబ్బరాయలు



పనగల్ రాజు

(ఆ) ప్రభుత్వ అణచివేత చర్యలు–రౌలత్ చట్టం

1919వ సంవత్సరం ఆంగ్ల ప్రభుత్వం క్రూరమైన విప్లవ అణచివేత చట్టాన్ని అమలు పరిచినది. ఈ చట్టాన్ని సిఫారసు చేసిన కమిటీ చైర్మన్ సర్ సిడ్నీ రౌలత్. అందువలన ఈ చట్టం రౌలత్ చట్టం అని పిలువబడినది. ఈ చట్టం ప్రకారం, సరైన న్యాయ విచారణ లేకుండా ప్రభుత్వం ఎవరినైనా నేరస్తునిగా ప్రకటించి ఖైదు చేయవచ్చును. దీనివలన భారతీయులు భయభ్రాంతులకు గురియైరి. ప్రజాగ్రహానికి ఆదరణగా స్వరం పెంచిన గాంధీజీ, దక్షిణ ఆఫ్రికాలో తాను ఉపయోగించిన సత్యాగ్రహ అనెడి అహింస పోరాటాన్ని చేపట్టెను.

రౌలత్ సత్యాగ్రహము



ఎస్. సత్యమూర్తి

1919 మార్చి 18 లో మెరీనా బీచ్‌లో జరిగిన సమావేశంలో గాంధీజీ ప్రసంగించారు. 1919 ఏప్రిల్ 6న 'చీకటి చట్టాన్ని' వ్యతిరేకించే ఉద్దేశంతో దుకాణములు మూయబడి సమ్మె జరపబడెను. తమిళనాడులో పలుచోట్ల ఆంగ్ల వ్యతిరేక పోరాటములు, ప్రదర్శనలు జరిగాయి. మద్రాసు నగరంలో పలుచోట్ల నుండి ప్రారంభమైన ఊరేగింపులు మెరీనా బీచ్‌లో ఒకటిగా చేరిన ఒక పెద్ద జన సమూహం అయ్యెను. ఆ రోజు పూర్తిగా నిరాహారదీక్ష మరియు ప్రార్థనలు జరిగెను. మద్రాసు సత్యాగ్రహ సభ అను సంఘము ఏర్పరచబడెను. రాజాజీ, కస్తూరి రంగన్, ఎస్.సత్యమూర్తి మరియు జార్జ్ జోసప్ వంటివారు ఆ సమావేశంలో ప్రసంగించారు. కార్మికుల కొరకు ఏర్పాటు చేయబడిన ప్రత్యేక సమావేశంలో వి.కల్యాణ సుందరం (తిరు.వి.క), బి.పి.వాడియా, వి.ఓ.చిదంబరనార్ మొదలగు వారు ప్రసంగించారు. కార్మికులు, విద్యార్థులు,

10th_History_Unit_9.indd 115 22-03-2023 13:35:38

మహిళలు ఎక్కువ సంఖ్యలో పాల్గొనడమే, ఈ ఉద్యమం యొక్క గొప్పదనమును చాటినది.

జార్జ్ జోసఫ్: జార్జ్ జోసఫ్ ఒక న్యాయవాది మరియు గొప్ప వాక్పటిమ కలవాడు. ఇతను మధురైలో హోమ్‌రూల్ ఉద్యమాన్ని ప్రజల దృష్టికి తీసుకొని వెళ్ళుటలో ప్రధాన పాత్రను పోషించారు. చెంగనూరులో జన్మించినప్పటికీ (ప్రస్తుతము కేరళలోని ఆళప్పుళ జిల్లా), మధురైలో నివసించుటకు ఇష్టపడి ప్రజల న్యాయవాదిగా పనిచేశారు. తన దీర్ఘకాల ప్రజాజీవితంలో కేరళలోని వైక్కం సత్యాగ్రహమును ముందుండి నడిపించారు. కారణం భారతీయ పౌరుల సామాజిక హక్కులకు సంబంధించిన సమస్యగా వారు భావించారు. తమిళనాడులో నేర ప్రవృత్తి కలిగిన సమూహాల సంరక్షకుడిగా పనిచేసెను. బాధింపబడిన సమూహాలకు వీరు చేసిన సేవలు కారణంగా మధురై ప్రజలు వీరిని "రోజాపూ దొర" అని ప్రేమతో పిలిచిరి.



ఇ) ఖిలాఫత్ ఉద్యమము

జలియన్ వాలాబాగ్ మారణకాండ అనంతరం, దానికి కారణమైన జనరల్ డయ్యర్ అన్ని ఆరోపణల నుండి నిర్దోషిగా ప్రకటించబడుటయే కాక బహుమతులు కూడ పొందెను. మొదటి ప్రపంచ యుద్ధం తరువాత, టర్కీ ఖలిఫా అవమానింపబడుటతో పాటు అతని అధికారములు హరింపబడెను. ఖలీఫా అధికారాలను పునరుద్ధరణ చేయుట కొరకు ఖిలాఫత్ ఉద్యమము ప్రారంభించబడినది. జాతీయ ఉద్యమానికి దూరంగా ఉన్న ముస్లీములు ఈ ఉద్యమంలో పెద్ద సంఖ్యలో పాల్గొనడం ప్రారంభించారు. తమిళనాడులో 1920 ఏప్రిల్ 17న మౌలానా షౌకత్ అధ్యక్షతన జరిగిన ఒక బహిరంగ సభతో ఖిలాఫత్ రోజును ఆచరించారు. ఇలాంటి ఒక సమావేశము ఈరోడునందు జరిగింది. ఖిలాఫత్ ఉద్యమ కార్యకలాపాలకు వాణియంబాడి ప్రధాన కేంద్రంగా ఉండెను.

9.4 సహాయ నిరాకరణ ఉద్యమం

సహాయ నిరాకరణ ఉద్యమం ప్రారంభించినప్పుడు తమిళనాడు క్రియాశీలకంగా వ్యవహరించింది. సి.రాజాజీ, ఇ.వి.రామస్వామి (తర్వాతికాలంలో పెరియార్ అని పిలవబడెను) ఈ ఉద్యమాలకు అధ్యక్షత వహించారు. రాజాజీ ముస్లిం లీగ్ యొక్క మద్రాసు శాఖ వ్యవస్థాపకుడైన యాకుబ్ హాసన్‌తో కలిసి పనిచేసెను. దీని ఫలితంగా తమిళనాడులో హిందువులు మరియు ముస్లీములు సహాయ నిరాకరణ ఉద్యమంలో కలిసి పాల్గొన్నారు.



యాకుబ్ హసన్

(అ) పన్ను నిరాకరణ ఉద్యమం మరియు కల్లు దుకాణాలకు వ్యతిరేక ఉద్యమము

సహాయ నిరాకరణ ఉద్యమంలో భాగంగా అనేక ప్రాంతాల్లోని రైతులు పన్ను చెల్లించడానికి నిరాకరించారు. తంజావూరులో పన్ను నిరాకరణ ఉద్యమం జరిగినది. చట్ట సభలు, పాఠశాలలు మరియు న్యాయస్థానములు మొదలగునవి విస్మరించబడ్డాయి. విదేశీ వస్తువులు బహిష్కరించబడ్డాయి. పలుచోట్ల కార్మికులు అధిక సంఖ్యలో సమ్మెలు జరిపిరి. వీటికి అనేక మంది జాతీయ నాయకులు నేతృత్వం వహించారు. తమిళనాడులో జరిగిన సహాయనిరాకరణ ఉద్యమం యొక్క ప్రధాన అంశము, కల్లు దుకాణాలకు వ్యతిరేకముగా జరిగిన పోరాటములే. మాగాణములో అన్ని చోట్ల పోరాటాలు మరియు దుకాణాల మూత వంటివి జరిగినవి. నేర గిరిజన చట్టము క్రింద నమోదు చేయబడిన సంఘాలు ఆందోళనలో పాల్గొన్నాయి. 1921, నవంబరులో శాసన ఉల్లంఘన ఉద్యమము ప్రారంభించాలని నిర్ణయించారు. రాజాజీ, సుబ్రమణ్యశాస్త్రి మరియు ఇ.వి.రామస్వామి ఖైదు చేయబడ్డారు. 1922 జనవరి 13 లో వేల్స్ యువరాజు రాక బహిష్కరింపబడినది. పోలీసుల అణచివేత వలన ఇద్దరు చంపబడిరి మరియు కొందరు గాయపడిరి. 1922 సంవత్సరంలో జరిగిన చౌరి- చౌర సంఘటనలో 22 మంది పోలీసులు చంపబడుట వలన సహాయ నిరాకరణ ఉద్యమం నిలిపివేయబడినది.

(ఆ) స్వరాజ్య పార్టీ మరియు జస్టిస్ పార్టీల మధ్య పోటీ

సహాయ నిరాకరణ ఉద్యమం విఫలమైన తరువాత కాంగ్రెస్ పార్టీ, మార్పులు ఇష్టపడేవారు మరియు మార్పులను ఇష్టపడనివారు అని రెండు వర్గాలుగా విడిపోయినది. మార్పును ఇష్టపడని వారు చట్టసభ బహిష్కరణను కొనసాగించడానికి ఇష్టపడిరి. మార్పును ఇష్టపడే వారు ఎన్నికల్లో పోటీ చేసి చట్టసభకు వెళ్లాలని

10th_History_Unit_9.indd 116 22-03-2023 13:35:38

నిశ్చయించిరి. రాజాజీతో పాటు గాంధేయవాదాన్ని అనుసరిస్తున్న మరికొందరితో కలసి చట్టసభలకు వెళ్లడానికి వారు వ్యతిరేకించారు. కస్తూరి రంగం, ఎం.ఏ.అన్సారీ వంటి వారితో చేరిన రాజాజీ, చట్టసభను బహిష్కరించాలని అభిప్రాయమును ముందుంచారు. ఈ అభిప్రాయమునకు ఏర్పడిన వ్యతిరేకత, కాంగ్రెస్‌లోని చిత్తరంజన్‌దాస్ మరియు మోతీలాల్ నెహ్రూ వంటి వారిచే స్వరాజ్య పార్టీ ఏర్పాటుకు దారితీసింది. తమిళనాడులో ఎస్. శ్రీనివాసనార్, ఎస్.సత్యమూర్తి వంటి వారు స్వరాజ్య పార్టీకి నాయకత్వం వహించారు.

ఇ) సుబ్బరాయన్ మంత్రి వర్గం



పి.సుబ్బరాయన్

1926వ సంవత్సరం జరిగిన ఎన్నికలలో స్వరాజ్య పార్టీ సభ్యులు అధిక సంఖ్యలో గెలుపొందిరి. అయితే, కాంగ్రెస్ ఒత్తిడికి తలొగ్గలేక ప్రభుత్వ ఏర్పాటుకు విముఖత చూపిరి. ప్రత్యామ్నాయంగా స్వతంత్ర అభ్యర్థి అయిన పి. సుబ్బరాయన్ మంత్రివర్గం ఏర్పాటు చేయడానికి తోడ్పడిరి. 1930లో జరిగిన ఎన్నికలలో స్వరాజ్య పార్టీ పోటీ చేయక పోవుట వలన, జస్టిస్ పార్టీ సులభంగా విజయం సాధించినది. ఈ పార్టీ 1937 వరకు తన పాలనను కొనసాగించినది.

ఈ) సైమన్ కమిషను బహిష్కరణ

1919 వ సంవత్సర భారత ప్రభుత్వ చట్టం అమలు తీరును పరిశీలించి, సంస్కరణలను సిఫారసు చేయడానికి 1927 వ సంవత్సరం సర్ జాన్ సైమన్ నాయకత్వంలో భారతీయ శాసన సంఘం ఏర్పరచబడెను. అయితే, సైమన్ కమిషన్ బృందంలో ఆంగ్లేయులే సభ్యులుగా ఉండడం, ఒక్క భారతీయుడు కూడా సభ్యుడుగా లేకపోవడం వలన ఇది భారతీయులందు తీవ్ర నిరుత్సాహాన్ని కల్గించింది. ఫలితంగా సైమన్ కమీషన్‌ను కాంగ్రెస్ బహిష్కరించినది. మద్రాసులో ఎస్.సత్యమూర్తి నాయకత్వంలో సైమన్ కమీషన్‌కు వ్యతిరేకంగా ప్రచారం చేయడానికి ఒక బృందం ఏర్పాటు చేయబడినది. 1929 ఫిబ్రవరి 18న సైమన్ కమీషన్ బృందం మద్రాసుకి వచ్చినప్పుడు ఈ కమిషనుకు వ్యతిరేకంగా నల్ల జెండాలు ప్రదర్శించిరి.

నీల్ విగ్రహం తొలగింపు పోరాటము (1927)

జేమ్స్ నీల్ అనునతడు మద్రాసు ఫిరంగి దళానికి చెందినవాడు. 1857 తిరుగుబాటు సమయంలో జరిగిన కాన్పూర్ మారణకాండ యందు ఆంగ్లేయ స్త్రీలు మరియు పిల్లలు చంపబడ్డారు. దీనికి నీల్ ప్రతీకార చర్యలు చేపట్టెను. తదనంతరం ఇతడు ఒక భారతీయ సైనికునిచే చంపబడ్డాడు. మద్రాసు మౌంట్‌రోడ్‌లో 'నీల్' స్మారకార్థం ఆంగ్లేయులచే అతని విగ్రహం ఆవిష్కరించబడింది. ఇది భారతీయుల మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉందని అవమానంగా భావించిన జాతీయవాదులు మద్రాసులో నిరంతర పోరాటం చేపట్టిరి. 1937 లో రాజాజీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారం చేపట్టిన తర్వాత నీల్ విగ్రహం తొలగించబడి మద్రాసు మ్యూజియంనందు ఉంచబడెను.

9.5 శాసనోల్లంఘన ఉద్యమం

అ) సంపూర్ణ స్వరాజ్యం వైపు

1927 వ సంవత్సరం మద్రాసులో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో సంపూర్ణ స్వరాజ్యమే తమ అంతిమ లక్ష్యంగా ప్రకటించినది. 1929 వ సంవత్సరం లాహోర్‌లో జరిగిన జాతీయ కాంగ్రెస్ సమావేశంలో సంపూర్ణ స్వరాజ్యమే తమ అంతిమ లక్ష్యం అను తీర్మానం చేయబడెను. అంతేగాక 1930, జనవరి 26 లో రావీనది ఒడ్డున స్వాతంత్ర్యమును ప్రకటించు విధముగా జవహర్ లాల్ నెహ్రూ జాతీయ జెండాను ఎగరవేసెను.

ఆ) వేదారణ్యం ఉప్పు సత్యాగ్రహం

గాంధీజీ ప్రతిపాదనలను వైశ్రాయి నిరాకరించడంతో శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించెను. రాజాజీ వేదారణ్యం వైపు ఉప్పు సత్యాగ్రహం చేపట్టెను. 1930 ఏప్రిల్ 13న తిరుచ్చిరాపల్లి నుండి ఉద్యమం ప్రారంభమై, ఏప్రిల్ 28న తంజావూరు జిల్లాలోని వేదారణ్యంకు చేరుకొనెను. ఈ యాత్ర కోసం 'కత్తి లేని, రక్తము లేని యుద్ధం వస్తున్నది. సత్యాన్ని విశ్వసించెడి వారు ఎవరైనా ఇందులో పాల్గొనవచ్చు' అనే పాటను నామక్కల్ రామలింగనార్ వ్రాసెను. పోలీసుల దారుణమైన చర్యలను లక్ష్యపెట్టకుండా యాత్ర చేపట్టిన ఉద్యమకారులను ప్రజలు గొప్పగా స్వాగతించారు. వేదారణ్యం చేరుకున్న తర్వాత రాజాజీ నాయకత్వంలో పన్నెండు మంది సభ్యులు ఈ చట్టాన్ని ఉల్లంఘించి ఉప్పును చేతిదోసిళ్ళలో ఎత్తుకొనిరి. ఉప్పు చట్టాలను ఉల్లంఘించినందుకు ఆంగ్లేయులు రాజాజీని ఖైదు చేశారు. టి.ఎస్.ఎస్. రాజన్,

10th_History_Unit_9.indd 117 22-03-2023 13:35:38

శ్రీమతి రుక్మిణి లక్ష్మీపతి, సర్దార్ వేదరత్నం, సి.స్వామినాథన్, కె.సంతానం వంటి ప్రముఖ నాయకులు వేదారణ్యం ఉప్పు సత్యాగ్రహంలో పాల్గొనిరి.



వేదారణ్యంలోని ఉప్పు సత్యాగ్రహ స్మారక చిహ్నం

తమిళ జిల్లాలలో ఉద్యమ వ్యాప్తి

టి.ప్రకాశం, కె.నాగేశ్వరరావు నాయకత్వంలో సత్యాగ్రహ వాదులు మద్రాసు సమీపంలోని ఉదయవనం వద్ద ఒక సత్యాగ్రహ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. అయితే వారిని పోలీసులు ఖైదు చేశారు. ఈ సంఘటన మద్రాసులో దుకాణములు మూసివేతకు దారి తీసింది. 1930 ఏప్రిల్ 27న తిరువల్లిక్కేని వద్ద పోలీసులతో ఘర్షణ జరిగింది. మూడు గంటల పాటు జరిగిన గొడవలలో ముగ్గురు మరణించారు. రామేశ్వరంలో ఉప్పు సత్యాగ్రహం చేయడానికి ప్రయత్నించిన కార్యకర్తలు ఖైదు చేయబడిరి. మాగాణమంతట వస్త్ర కార్మికులు సమ్మెలు చేశారు. వీటిలో మహిళలు అత్యంత ఉత్సాహంగా పాల్గొన్నారు. ఉప్పు చట్టాలను ఉల్లంఘించినందుకు జరిమానా విధించబడిన మొదటి మహిళ రుక్మిణి లక్ష్మీపతి. ఉద్యమాన్ని అణచివేసేందుకు పోలీసులు క్రూరమైన సైన్య బలమును ఉపయోగించిరి. 1932 జనవరి 26న 'ఆర్య' గా ప్రసిద్ధుడైన భాష్యం, సెయింట్ జార్జ్ కోటపై జాతీయ జెండాను ఎగురవేసెను.



రుక్మిణి లక్ష్మీపతి

తిరుప్పూర్ కుమరన్ ప్రాణత్యాగము



1932 జనవరి 11న తిరుప్పూర్‌లో జాతీయ జెండాను మోసుకొని, దేశభక్తి గీతాలు పాడుతూ ఊరేగింపుగా వెళుతున్న ఉద్యమకారులపై పోలీసులు నిర్లక్ష్యంగా లాఠీఛార్జి చేశారు. **తిరుప్పూర్ కుమరన్** ఈ సంఘటనలో తిరుప్పూర్ కుమరన్ అని పిలువబడు ఓ.కే.ఎస్.ఆర్.కుమారసామి తాను క్రింద పడిననూ జాతీయ జెండా క్రిందపడకుండాపట్టుకొని మరణించెను. అందువల్ల అతడిని కొడికాత్త కుమరన్ (జెండాను కాపాడిన కుమరన్) అని కొనియాడిరి.

ఇ) మొదటి కాంగ్రెస్ మంత్రి వర్గం

1937వ సంవత్సరం ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించినది. జస్టిస్ పార్టీ ఓడిపోయింది. ఎన్నికల్లో కాంగ्रెస్ సాధించిన విజయం దానికి గల ప్రజాదరణను మరియు పలుకుబడిని చాటి చెప్పినది.



సి.రాజాజి

రాజాజీ మొదటి కాంగ్రెస్ మంత్రి వర్గాన్ని ఏర్పాటు చేశారు. మద్యపాన నిషేధమును మొట్టమొదట సేలంలో ప్రయోగాత్మకంగా అమలు చేశారు. దీని వలన ఏర్పడిన ప్రభుత్వ ఆదాయ నష్టాన్ని భర్తీ చేయడానికి అమ్మకపు పన్ను విధించబడెను. ఎన్నికల ద్వారా ఎంపికైన కాంగ్రెస్ మంత్రి వర్గములను సంప్రదించకుండా ఆంగ్ల ప్రభుత్వం, భారతదేశమును రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొనజేయుట వలన, కాంగ్రెస్ మంత్రి వర్గం మూకుమ్మడిగా రాజీనామా చేసింది.

ఈ) హిందీ వ్యతిరేక ఉద్యమం

పాఠశాలల్లో హిందీ భాషను తప్పనిసరి భాషగా ప్రవేశపెట్టడం, రాజాజీచే చేపట్టబడిన ఒక వివాదాస్పదమైన చర్య. తమిళ భాష మరియు సంస్కృతికి హాని కలిగించడం కొరకు ఉత్తర భారతీయులు చేపట్టిన చర్యగా భావించడం వలన ప్రజల మధ్య మనోవేదనను కలిగించినది. దీనిని ఎదిరించి ఇ.వి.రామస్వామి గొప్ప ఉద్యమాన్ని చేపట్టారు.

10th_History_Unit_9.indd 118 22-03-2023 13:35:38

అతడు సేలంలో హిందీ వ్యతిరేక సమావేశమును నిర్వహించెను. గట్టి చర్యలను ఉద్ఘాటించి ఈ సమావేశంలో ఒక ప్రణాళిక రూపొందించబడినది. హిందీ వ్యతిరేక పోరాటానికి అణగారిన వర్గాలు మరియు ముస్లింలీగ్ మద్దతు పలికాయి. తాళముత్తు మరియు నటరాజన్ అను ఇరువురు క్రియాశీల ఉద్యమకారులు చెరసాలలో మరణించిరి. తిరుచ్చి నుండి మద్రాసు వరకు ఒక ఊరేగింపు చేపట్టుటకు ప్రణాళిక చేయబడినది. దీనివలన పెరియార్‌తో సహా 1200 మంది ఉద్యమకారులు ఖైదు చేయబడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాజీనామా చేసిన తర్వాత, ప్రభుత్వ బాధ్యతలు చేపట్టిన మద్రాసు గవర్నర్ 'హిందీ తప్పనిసరి పాఠం' అను ప్రభుత్వ ప్రకటనను రద్దు చేసెను.

9.6 క్విట్ ఇండియా ఉద్యమం

1942 ఆగస్టు 8 లో క్విట్ ఇండియా తీర్మానం తీసుకురాబడెను. 'సాధించు లేదా మరణించు' (డూ ఆర్ డై) అను నినాదమును గాంధీజీ లేవనెత్తెను. కాంగ్రెస్ నాయకులందరూ ఒకే రోజున ఖైదు చేయబడ్డారు. ప్రతి రైలు నిలయము వద్ద పోలీసులు స్థానిక నాయకుల జాబితాను ఉంచుకొని, రైలు నుండి దిగిన వెంటనే ఖైదు చేయబడుటను బొంబాయి నుండి తిరిగి వస్తున్న కామరాజర్ గ్రహించెను. అతను పోలీసుల దృష్టిలో పడకుండా అరక్కోణంలోనే రైలు దిగెను. పోలీసులు కంటపడకుండా క్విట్ ఇండియా ఉద్యమానికి ప్రజలను సమీకరించు పనిని చేపట్టెను.



కె.కామరాజ్

అంతరించని ప్రజా ఉద్యమం

క్విట్ ఇండియా ఉద్యమంలో సమాజంలోని అన్ని వర్గాల వారు పాల్గొన్నారు. బకింగ్‌హామ్, కర్ణాటక మిల్, మద్రాసు హార్బర్, మద్రాసు మహానగర పాలక భవనం మరియు విద్యుత్ ట్రాం రవాణా వంటి ప్రధాన ప్రాంతాల్లో ఎక్కువ సంఖ్యలో కార్మికుల పోరాటములు జరిగినవి. వివిధ కళాశాలలకు చెందిన విద్యార్థులు ఈ పోరాటంలో చురుకుగా పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో పురుషులు మరియు స్త్రీలు భారత జాతీయ సైన్యంలో చేరారు. క్విట్ ఇండియా (తెల్లవాడా వెళ్ళిపో) ఉద్యమము ఆంగ్ల ప్రభుత్వ హింసాత్మక చర్యల వల్ల అణచివేతకు గురైనది.

రాయల్ ఇండియా నౌక విప్లవం, ఇంగ్లాండ్‌లో కొత్తగా అధికారంలోకి వచ్చిన లేబర్‌పార్టీ చేపట్టిన చర్చలు భారత స్వాతంత్ర్యానికి దారితీసింది. విషాదం ఏమిటంటే సమైక్య భారతదేశం ఇండియా మరియు పాకిస్తాన్‌గా విభజింపబడినది.

సారాంశము

- తమిళనాడులో జాతీయవాదమును ప్రోత్సహించడానికి, మద్రాసు ప్రాంతీయ సంఘం, మద్రాసు మహాజన సభ మరియు జాతీయ వాద పత్రికలు సహకారం అందించాయి.
- తమిళనాడులో జరిగిన జాతీయ ఉద్యమంలో స్వదేశీ ఉద్యమం గురించి ముఖ్యంగా వి.ఓ. చిదంబరనార్, సుబ్రమణ్య శివ మరియు సుబ్రహ్మణ్య భారతి మొదలగువారు పోషించిన పాత్రల గురించి వివరించబడినది.
- సహాయ నిరాకరణోద్యమం, కాంగ్రెస్‌తో ఇ.వి.ఆర్ భేదాభిప్రాయాలు, స్వరాజ్య పార్టీ ఆవిర్భావం, తమిళనాడులో ఆత్మగౌరవ ఉద్యమం ఆవిర్భావం మొదలగునవి నిశితంగా పరిశీలించబడినవి.
- సైమన్ కమిషన్ మరియు గుండ్రుబల్ల సమావేశం మీద ఏర్పడిన అసంతృప్తి కారణంగా శాసనోల్లంఘన ఉద్యమంలో తమిళనాడు చురుగ్గా పాల్గొనుట వివరించడమైనది.
- 1935వ సంవత్సరం భారత ప్రభుత్వ చట్టం ప్రకారం జరిగిన ఎన్నికలు, రాజాజీ ఆధ్వర్యంలో మద్రాసు మాగాణపు మొదటి కాంగ్రెస్ మంత్రివర్గం ఏర్పాటును గురించి వివరించబడినది.

10th_History_Unit_9.indd 119 22-03-2023 13:35:38

A-Z పదకోశం

hegemony	leadership or dominance, especially by one state or social group over others	ఆధిపత్యం
obnoxious	extremely unpleasant	నిందార్హమైన, అయిష్టమైన
consensus	a general agreement	ఏకాభిప్రాయం
seditious	inciting or causing people to rebel against the authority of a state or monarch	పాలనకు వ్యతిరేకంగా
demonstration	a protest meeting or march against something	బహిరంగ ప్రదర్శన
picket	a blockade of a workplace or other venue	లూటీ
boycott	refuse to cooperate with or participate in	బహిష్కరణ
brutal	savagely violent	క్రూరమైన, నిర్దాక్షిణ్యం
patriotic	having devotion to and vigorous support for one's own country	దేశభక్తి
repression	action of subduing someone or something with force	అణచివేత

మూల్యాంకనము

IXFQW

I. సరియైన సమాధానములు ఎన్నుకొనుము.

1. మద్రాసు మహాజన సభ యొక్క మొదటి అధ్యక్షుడు
   అ) టి.ఎమ్.నాయర్
   ఆ) పి. రంగయ్య
   ఇ) జి.సుబ్రమణ్యం
   ఈ) జి.ఎ.నటేసన్
2. భారత జాతీయ కాంగ్రెస్ యొక్క మూడవ సమావేశం ఎక్కడ జరిగింది?
   అ) మెరీనా తీరం
   ఆ) మైలాపూర్
   ఇ) సెయింట్ జార్జి కోట
   ఈ) థౌజండ్ లైట్స్ ప్రాంతం
3. "ఆధునిక వసతులు కలిగిన రైలులో బానిసలుగా ఉండటం కంటే స్వతంత్రంగా ఉండే ఎద్దులబండి ఉత్తమం" అని చెప్పిన వారు
   అ) అనిబిసెంట్
   ఆ) ఎమ్. వీరరాఘవాచారి
   ఇ) బి.పి. వాడియా
   ఈ) జి.ఎస్. అరుండేల్
4. క్రింది వారిలో స్వరాజ్య వాదులు ఎవరు?
   అ) ఎస్. సత్యమూర్తి
   ఆ) కస్తూరి రంగర్
   ఇ) పి. సుబ్బరాయన్
   ఈ) ఇ.వి.ఆర్. పెరియార్
5. మద్రాస్ సమీపంలో ఉన్న ఉదయ వనములో సత్యాగ్రహ శిబిరాన్ని ఏర్పాటు చేసిన వారెవరు?
   అ) కె. కామరాజ్ ఆ) సి. రాజాజీ
   ఇ) కె. సంతానం ఈ) టి. ప్రకాశం
6. హిందీ వ్యతిరేక సమావేశం ఎక్కడ జరిగింది?
   అ) ఈరోడు ఆ) మద్రాసు
   ఇ) సేలం ఈ) మధురై

II. ఖాళీలను పూరింపుము.

1. మద్రాసు ఉన్నత న్యాయస్థానంలో న్యాయమూర్తిగా నియమించబడిన మొదటి దక్షిణ భారతీయుడు _____.
2. నీలకంఠ బ్రహ్మచారి _____ అనే రహస్య సంస్థను స్థాపించెను.
3. మద్రాసు మాగాణంలో కాంగ్రెస్ మంత్రి వర్గమును ఏర్పరిచిన వారు _____ .

10th_History_Unit_9.indd 120 22-03-2023 13:35:39

4. ముస్లింలీగ్ మద్రాస్ శాఖను ఏర్పరచిన వారు _____ .
5. 1932 జనవరి 26 న _____ సెయింట్ జార్జి కోటపై జాతీయ పతాకమును ఎగరవేసెను.

III. సరియైన వాక్యమును ఎన్నుకొనుము.

1. (i) మద్రాసు ప్రాంతీయ సంఘం 1852లో ఏర్పాటు చేయబడినది.
   (ii) తమిళంలో ప్రచురించబడిన జాతీయ పత్రికైన స్వదేశీ మిత్రన్ 1891 వ సంవత్సరం ప్రారంభించబడినది.
   (iii) సివిల్ సర్వీసు పరీక్షలను భారతదేశంలో మాత్రమే జరుపవలెనని మద్రాసు మహాజన సభ కోరెను.
   (iv) వి. ఎస్. శ్రీనివాసనార్ ఒక అతివాది.
   అ) (i) మరియు (ii) సరి ఆ) (iii) సరి
   ఇ) (iv) సరి ఈ) అన్నియూ సరైనవి
2. (i) సహాయ నిరాకరణ ఉద్యమంలో పెరియార్ పాల్గొనలేదు.
   (ii) ముస్లిం లీగ్‌కు చెందిన యాకుబ్ హాసన్‌తో రాజాజీ సన్నిహితంగా పనిచేశారు.
   (iii) సహాయ నిరాకరణ ఉద్యమములో కార్మికులు పాల్గొనలేదు.
   (iv) తమిళనాడులో కల్లు దుకాణము ముందు నిరసనలు చేయబడలేదు.
   అ) (i) మరియు (ii) సరి
   ఆ) (i) మరియు (iii) సరి
   ఇ) (ii) సరి
   ఈ) (i), (iii) మరియు (iv) సరి

IV. జతపరుచుము.

1. మద్రాసు ప్రాంతీయ సంఘం	–	హిందీ వ్యతిరేక పోరాటం
2. ఇ.వి. రామస్వామి	–	నీల్ విగ్రహాన్ని తొలగించుట
3. ఎస్.ఎన్. సోమయాజులు	–	ఉప్పు సత్యాగ్రహము
4. వేదారణ్యం	–	చిత్ర హింస చట్టం
5. తాళముత్తు	–	వైక్కం వీరుడు

V. క్లుప్తముగా జవాబులను వ్రాయుము.

1. జాతీయ మితవాద నాయకుల ఉద్యమ సేవలను జాబితా చేయుము.
2. తిరునెల్వేలి తిరుగుబాటు గురించి ఒక వ్యాఖ్యను వ్రాయుము.
3. భారతీయ స్వాతంత్ర్య పోరాటంలో అనిబిసెంట్ యొక్క పాత్ర ఏమిటి?

VI. వివరముగా జవాబులు వ్రాయుము.

1. తమిళనాడులో స్వదేశీ ఉద్యమ స్పందన గురించి వ్రాయుము.
2. తమిళనాడులో బ్రాహ్మణేతర ఉద్యమం ఆవిర్భావం మరియు అభివృద్ధిని గురించి విశ్లేషించుము.
3. శాసనోల్లంఘన ఉద్యమంలో తమిళనాడు పోషించిన ప్రధాన పాత్ర గురించి వివరించుము.

VII. కృత్యము

1. తమిళనాడులో స్వాతంత్ర ఉద్యమాలు జరిగిన ప్రాంతములను గురించి కొన్ని వాక్యాలు వ్రాయమని విద్యార్థులకు చెప్పుట.
2. చర్చావేదిక: విద్యార్థులను సమూహములుగా విభజించి జాతీయ మితవాదులు, జాతీయ అతివాదులు, విప్లవాత్మక జాతీయవాదులు, అనిబిసెంట్ మద్దతుదారులు, జస్టిస్ పార్టీ మరియు ఆంగ్ల ప్రభుత్వం యొక్క వ్యూహాలను గురించి చర్చింపచేయవచ్చును.



పరిశీలనా గ్రంథాలు

1. K. Rajayyan, *Tamil Nadu: A Real History*, Ratna Publications, Trivandrum, 2005.
2. Saroja Sundararajan, *March to Freedom in Madras Presidency, 1916–1947*, Lalitha Publications, Madras, 1989.
3. N. Rajendran, *National Movement in Tamil Nadu, 1905–1914: Agitational Politics and State Coercion,* Oxford University Press, Madras, 1994.
4. A.R. Venkatachalapathy, *Tamil Characters: Personalities, Politics, Culture,* Pan Macmillan, 2018.

10th_History_Unit_9.indd 121 22-03-2023 13:35:39

అధ్యాయము - 10

తమిళనాడులో సాంఘిక మార్పులు



అభ్యసన లక్ష్యాలు

క్రింది అభ్యసన లక్ష్యాలను పరిచయం చేయుట

- ఆధునిక తమిళనాడులో సాంఘిక పరివర్తనల గురించి అవగాహన చేసుకొనుట.
- తమిళనాడులో విభిన్న సాంఘిక సంస్కరణోద్యమాలను గురించి తెలుసుకొనుట.
- సాంఘిక సంస్కర్తల ఆలోచనలను అర్థం చేసుకొనుట.

2ZWCV

పరిచయము

18వ శతాబ్దం ద్వితీయార్ధంలో యూరోపియన్లు భారత ఉపఖండముపై తమ రాజకీయ అధికారాన్ని స్థాపించారు. వారు భారతదేశాన్ని స్వాధీనం చేసుకోవడంలో దృష్టిని కేంద్రీకరించియుండి, 19వ శతాబ్ద ప్రారంభంలో భారతదేశాన్ని ఐక్యపరచుటకు మరియు భారతీయ సమాజాన్ని పునర్వ్యవస్థీకరించడానికి ఆసక్తి చూపారు. క్రొత్త ఆదాయ ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ఆంగ్లేయులు పాటించిన సిద్ధాంతములు మరియు క్రైస్తవ మత నిబంధనల ప్రభావంతో వారి సాంస్కృతిక ఆధిపత్యాన్ని భారతీయ ప్రజలపై విధించాలని ప్రయత్నించారు.

ఇది భారతీయులలో వ్యతిరేక చర్యలకు కారణమైంది. 19వ శతాబ్దంలో ఈ రకమైన అవమానానికి గురియైన వివిధ ప్రాంతాలకు చెందిన విద్యావంతులైన భారతీయులు దీనికి ప్రతిస్పందనగా తమ చారిత్రక మూలాల సామాజిక మరియు సాంస్కృతిక గుర్తింపుల కోసం శోధించారు. ఏదేమైనా వలసవాదుల వాదనలో కొంత ఔచిత్యము ఉందని గ్రహించి సామాజిక మార్పు కోసం సిద్ధమయ్యారు. దీని ఫలితంగా ఆధునిక భారతదేశం యొక్క మత మరియు సాంఘిక సంస్కరణ ఉద్యమాలు ఊపందుకున్నాయి. ఈ ప్రత్యేక చారిత్రక అభివృద్ధి భారతీయ పునర్జీవనంగా పిలువబడినది.

పునర్జీవనం ఒక సిద్ధాంతపరంగా, సాంస్కృతికపరంగా సంభవించిన అద్భుత ఘటన. ఇది ఆధునికత, హేతువాదం మరియు సమాజ ప్రగతిశీల ఉద్యమంతో ముడిపడి ఉంది. విమర్శనాత్మక చింతన దీనికి మూలం. మానవతావాదం యొక్క భావజాలం సాంఘిక అంశాలైన భాషా సాహిత్యం, తత్వశాస్త్రం, సంగీతం, చిత్రకళ, వాస్తుశిల్పం, కట్టడకళ వంటి రంగాలలో సృజనాత్మకతను రేకెత్తించింది.

10.1 తమిళనాడు పునర్జీవనం

వలసవాదం యొక్క సాంస్కృతిక ఆధిపత్యం మరియు మానవతావాదం యొక్క పెరుగుదల భారత ఉపఖండంలోని సాంఘిక, సాంస్కృతిక జీవితంలో అనేక మార్పులు తీసుకొచ్చాయి. ఆధునిక తమిళనాటకూడా ఇటువంటి చారిత్రక పరివర్తన అనుభవమైనది. తమిళ భాష మరియు సంస్కృతి తమ ఉనికిని చాటుకునే అస్తిత్వ నిర్మాణంలో ముఖ్యమైన పాత్ర పోషించాయి. ముద్రణాయంత్ర పరిచయం, ద్రావిడ భాషలపై భాషాధ్యయనాలు మొదలైనవి తమిళ పునర్జీవనానికి ఆధారం. అచ్చు యంత్రం పరిచయమైన ప్రారంభ కాలంలో ఎక్కువ భాగం మతగ్రంథాలు ప్రచురించబడినా, కాలక్రమేణా పరిస్థితులలో మార్పులు వచ్చాయి.లౌకికపరమైన గ్రంథాలు ప్రచురింపబడ్డాయి.

10th_History_Unit_10.indd 122 23-03-2023 10:11:29

సాంకేతిక ముద్రణా (అచ్చు) యంత్రాల రాక



జీగెన్‌బాగ్

యురోపియన్ భాషలతో పాటు ముద్రణలోకి వెళ్ళిన భాష తమిళం. అంతకుముందు 1578లో "తంబిరాన్ వణక్కం" అనే తమిళ పుస్తకం గోవాలో ప్రచురించబడింది. 1709లో సంపూర్ణ ముద్రణా యంత్రమును తరంగంబాడిలో జీగెన్‌బాగ్ స్థాపించారు. తొలి తమిళ సాహిత్య రచనలలో ఒకటైన "తిరుక్కురల్" 1812 లో ప్రచురించబడింది. తత్ఫలితంగా అతి ప్రాచీన శాస్త్రీయ తమిళ సాహిత్యాన్ని ప్రచురించడానికి తమిళ పండితులలో ఆసక్తిరేపుటకు దోహదపడింది.

19వ శతాబ్దంలో తమిళ పండితులైన C.W. దామోదరనార్ (1832-1901) మరియు U.V. స్వామినాథర్ (1855-1942) తమిళ సాహిత్య పునఃఆవిష్కరణ కోసం తమ జీవితాన్ని అంకితం చేశారు. C.W. దామోదరనార్ తమిళ వ్యాకరణం, సాహిత్యాలకు చెందిన తాళపత్రాలను సేకరించి సవరించారు. ఆయన కూర్చిన గ్రంథాలలో తొల్‌కాప్పియం, వీరచోళియం, ఇరయనార్ అగప్పొరుళ్, ఇలక్కన విలక్కం, కలిత్తొగై మరియు చూళామణి వంటి గ్రంథాలు ఉన్నాయి. తమిళ రచయిత మీనాక్షిసుందరనార్ యొక్క శిష్యుడైన U.V. స్వామినాథర్ తమిళ సాహిత్య పుస్తకాలైన సీవక చింతామణి (1887), పత్తుపాట్టు (1889), శిలప్పధికారం (1892), పురణానూర్ (1894), పురప్పొరుళ్-వెన్బా-మాలై (1895), మణిమేఖలై (1898), ఐంగురునూరు (1903), పడిట్రుపత్తు (1904) వంటి వాటిని ప్రచురించుటకు ప్రయత్నాలు చేపట్టారు.



C.W. దామోదరనార్



U.V. స్వామినాథన్

ఇటువంటి ప్రాచీన సాహిత్య ప్రచురణలు తమిళ ప్రజలకు వారి చారిత్రక సంప్రదాయం, భాషా సాహిత్యం మరియు మతం గురించి అవగాహన కలిగించింది. ఆధునిక తమిళులు తమ సామాజిక సాంస్కృతిక గుర్తింపులను తమ వాఙ్మయం ద్వారా తెలుసుకొన్నారు. తమిళ సాహిత్యం సమష్టిగా సంఘ వాఙ్మయం అని వ్యవహరింపబడుతుంది.



రాబర్ట్ కాడ్వెల్

1816లో సెయింట్ జార్జ్ కళాశాలను స్థాపించిన F.W ఎల్లిస్ (1777-1819), దక్షిణ భారత భాషలు ఇండో-ఆర్యన్ భాషలతో సంబంధం లేని ప్రత్యేక కుటుంబానికి చెందినవనే సిద్ధాంతాన్ని రూపొందించారు. 1856లో రాబర్ట్ కాడ్వెల్ (1814-1891) ఈ వాదనను "ఏ కంపారిటీవ్ గ్రామర్ ఆఫ్ ది ద్రవిడియన్ ఆర్ సౌత్ ఇండియన్ ఫ్యామిలి ఆఫ్ లాంగ్వేజెస్" అనే పుస్తకంలో విశదీకరించారు. ద్రావిడ భాషల మధ్య ఉన్న సన్నిహిత సంబంధాన్ని, ఆ రకమైన సన్నిహిత సంబంధం సంస్కృత భాషలో లేకపోవడాన్ని మరియు తమిళ ప్రాచీనత్వాన్ని ప్రతిపాదించాడు.



P. సుందరనార్

ఈ కాలంలోని తమిళ మేధావులు తమిళ / ద్రావిడ సామ్యవాద మరియు సంస్కృత/ఆర్య బ్రాహ్మణత్వానికి మధ్య ప్రాథమిక వ్యత్యాసాలను గుర్తించారు. తమిళ భాష ద్రావిడ భాష అని, తమిళులు బ్రాహ్మణులు కారని మరియు సామాజిక జీవితం కుల రహిత, లింగ సునిశిత అంశాలు సమతుల్యమైనదని వాదించారు. తమిళ పునర్జీవనం తమిళదేశంలో ద్రావిడ చైతన్య ఆవిర్భావానికి, పురోగతికి దోహదపడింది. P. సుందరనార్ (1855-1897) వ్రాసిన మనోన్మణియం అనే నాటకంలోని తమిళ భాషా నివాళి గేయంలో ఈ ఆలోచనలు ఉదహరించబడినవి.



తిరు.వి.క



భారతిదాసన్

10th_History_Unit_10.indd 123 23-03-2023 10:11:29

వల్లలార్‌గా ప్రసిద్ధి చెందిన రామలింగ అడిగళ్ (1823–1874) ప్రస్తుతమున్న హిందూ మత సనాతన ధర్మాన్ని ప్రశ్నించారు. అబ్రహం పండితులు (1859–1919) తమిళ సంగీతంలో ప్రావీణ్యం పొంది తమిళ సంగీత చరిత్రపై పుస్తకాలను ప్రచురించారు. C.W. దామోదరనార్, U.V. స్వామినాథర్, తిరు.వి.కల్యాణసుందరం (1883–1953), పరితిమార్ కలైజ్ఞర్ (1870–1903), మరైమలై అడిగళ్ (1876–1950), సుబ్రమణ్యభారతి (1882–1921), S. వైయ్యాపురి (1891–1956) మరియు కవి భారతిదాసన్ (1891–1964) తమదైన ప్రత్యేక శైలిలో తమ రచనల ద్వారా తమిళ సాహిత్య పునరుజ్జీవనానికి దోహదం చేశారు. అదే సమయంలో బౌద్ధ మత పునరుద్ధరణకు తొలి మార్గ దర్శకుడైన M. సింగారవేలర్ (1860–1946) ఔపనివేశక (వలస రాజ్యాల) శక్తిని ఎదుర్కొవడానికి సర్వ సమాన మతతత్వ వాదాన్ని, సామ్యవాదాన్ని, సమతుల్యతను ప్రతిపాదించాడు. పండితర్ అయోతిదాసర్ (1845–1914), పెరియార్ E.V. రామస్వామి (1879–1973) సామాజికంగా నిరాకరించబడిన మరియు మినహాయించబడిన వర్గాల హక్కుల కోసం హేతువాద సిద్ధాంతాన్ని బలపరిచారు.

V.G. సూర్యనారాయణ శాస్త్రి (పరిదిమార్ కలైజ్ఞర్)

V.G. సూర్యనారాయణ శాస్త్రి (1870–1903) మధురై సమీపంలో జన్మించారు. మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో తమిళ అధ్యాపకులుగా పనిచేశారు. తమిళంపై సంస్కృత ప్రభావాన్ని గుర్తించిన తొలి పండితులలో ఆయన ఒకరు. కాబట్టి అతను తనకు తానుగా "పరిదిమార్ కలైజ్ఞర్" గా పేరు మార్చుకొన్నారు. తమిళ భాష శాస్త్రీయ భాష అని మొదట వాదించిన ఆయన మద్రాసు విశ్వవిద్యాలయం తమిళ భాషను స్థానిక భాషగా పిలువకూడదని నొక్కి వక్కాణించారు. పాశ్చాత్య సాహిత్య నమూనాల ప్రభావంతో తమిళంలో సొనెట్ (14 పాదములు) రూపాన్ని పరిచయం చేశారు. అతడు నవలలు, నాటకాలు మరియు విజ్ఞాన శాస్త్రంపై అనేక వ్యాసాలు కూడా వ్రాశారు. విషాదకరంగా అతను కేవలం 33 సంవత్సరాల వయసులోనే మరణించారు.



పరిదిమార్ కలైజ్ఞర్

మరైమలై అడిగళ్

మరైమలై అడిగళ్ (1876–1950)ను "స్వచ్ఛ తమిళ భాషాపిత" గాను మరియు స్వచ్ఛమైన తమిళ ఉద్యమ వ్యవస్థాపకుడిగా భావిస్తారు. ఈయన సంఘకాల సాహిత్య గ్రంథాలైన పట్టినపాలై మరియు ముల్లైపాట్టు అనే గ్రంథాలపై వ్యాఖ్యానాలను వ్రాశారు. యువకుడిగా ఉన్నప్పుడు "సిద్ధాంత దీపిక" అనే పత్రికలో పని చేశారు. తరువాత మద్రాసు క్రిస్టియన్ కళాశాలలో తమిళ్ అధ్యాపకుడిగా చాలా సంవత్సరాలు పనిచేశారు. బ్రాహ్మణేతర ఉద్యమం వైపు మొగ్గు చూపారు. అతని గురువులైన P. సుందరనార్, సోమసుందరనాయకర్‌లు ఆయన జీవితంలో కీలక ప్రభావం చూపారు.


మరైమలై అడిగళ్

తనీ తమిళ్ ఇయక్కం (స్వచ్ఛ తమిళ ఉద్యమం)

స్వచ్ఛమైన తమిళ పదాల వాడకాన్ని, తమిళ భాష నుండి సంస్కృత ప్రభావం తొలగించబడుటను ఆయన ప్రోత్సహించారు. ఈ చర్య తమిళ సంస్కృతిపై ముఖ్యంగా తమిళ భాష మరియు సాహిత్యంపై ఎక్కువ ప్రభావాన్ని చూపింది. తమిళ భాషపై విదేశీ భాషల ప్రభావాలను గుర్తించే మరియు తొలగించే ప్రక్రియ 19వ శతాబ్దం చివరినాటికి ప్రారంభమైనప్పటికీ, 1916లో ప్రత్యేక తమిళ ఉద్యమం ప్రారంభమైనట్లు చెబుతారు. మరైమలై అడిగళ్ కుమార్తె అయిన నీలాంబికై ఈ ఉద్యమ స్థాపనలో ముఖ్యపాత్ర పోషించారు. వేదాచలం అను ఇతని పేరును స్వచ్ఛమైన తమిళంలో "మరైమలై అడిగళ్" అని మార్చుకున్నారు. అతని "జ్ఞానసాగరం" అను పత్రికకు 'అరివు కడల్' అని పేరు మార్చబడెను. అతని యొక్క 'సమరస సన్మార్గ సంఘం' – 'పొదునిలై కళగం'గా మార్చబడింది. ఈ ఉద్యమం తమిళ సమాజంలో హిందీ, సంస్కృత మరియు బ్రాహ్మణత్వ ఆధిపత్యాన్ని విమర్శించింది. తమిళ పదాలలోకి ప్రవేశించిన సంస్కృత పదాలకు సమమైన అర్థమునిచ్చు తమిళ పదాలతో కూడిన నిఘంటువును నీలాంబికై రూపొందించారు.

10.2 ద్రావిడ ఉద్యమం యొక్క అభివృద్ధి

బ్రాహ్మణ ఆధిపత్యానికి వ్యతిరేకంగా ద్రవిడ ఉద్యమం ఉద్భవించింది. బ్రాహ్మణేతర విద్యార్థులకు సహాయం చేయడానికి 1909లో 'మద్రాసు బ్రాహ్మణేతర సంస్థ' (The Madras Non-Brahmin Association) స్థాపించబడింది.


Dr. C. నటేశనర్

10th_History_Unit_10.indd 124 23-03-2023 10:11:30

1912లో డా॥సి. నటేశనర్ అను వైద్యుడు 'మద్రాసు యునైటెడ్ అసోసియేషన్'ను స్థాపించారు. తరువాత మద్రాసు ద్రవిడ సొసైటీగా పేరుమార్చబడి ద్రావిడ అభివృద్ధికి సహాయపడింది. బ్రాహ్మణేతర పట్టభద్రులకు విద్యా అవకాశాలతోపాటు వారి మనోవేదనను పంచుకోవడానికి క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించేవారు. బ్రాహ్మణేతరుల విద్యార్థులకు గృహవసతి లేనందున, 1916 జూలైలో నటేశనర్ విద్యార్థుల విద్యకు ఆటంకం రాకుండా తిరువల్లికేని(చెన్నై)లో 'ద్రావిడ ఇల్లమ్' అను వసతి గృహమును ఏర్పాటు చేశారు. అదనంగా బ్రాహ్మణేతర విద్యార్థుల ప్రయోజనార్థం ఈ గృహాన్ని 'సాహిత్య సమాజం'గా విస్తరించారు.

10.3 దక్షిణభారత సంక్షేమ సంఘం (Justice Party)

1916 నవంబర్ 20న డా॥సి.నటేశనర్, సర్. పిట్టి త్యాగరాయర్, టి.ఎమ్.నాయర్ మరియు అలివేలు మంగతాయార్ అమ్మాళ్ సహా ప్రముఖ బ్రాహ్మణేతర నాయకులు దక్షిణ భారత లిబరల్ ఫెడరేషన్ (SILF) ను స్థాపించుటకు డిసెంబర్ 1916లో విక్టోరియా పబ్లిక్ హాల్‌లో జరిగిన సమావేశంలో బ్రాహ్మణేతర నివేదికను ప్రచురించారు. ఈ ప్రకటన బ్రాహ్మణేతర వర్గాల అభిప్రాయాలను స్పష్టం చేసింది. ఇందులో మద్రాసు ప్రెసిడెన్సీకి చెందిన బ్రాహ్మణేతరుల స్థితి కూడా పరిగణించబడినది.

ఈ సంస్థ తమిళంలో ద్రావిడన్, ఆంగ్లంలో జస్టిస్, తెలుగులో ఆంధ్ర ప్రకాశిక వంటి వార్తాపత్రికలను ప్రచురించింది. పార్టీ విధానాలను ప్రచారం చేయడానికి వీటిని ఉపయోగించుకొన్నారు.

మాగాణములలో కేంద్ర ప్రభుత్వమును పరిచయం చేసిన తర్వాత మాంటెగ్ చెమ్స్‌ఫోర్డ్ సంస్కరణల ఫలితంగా 1920లో మొదటి ఎన్నికలు నడపబడ్డాయి. జస్టిస్ పార్టీ ఈ ఎన్నికల్లో విజయం సాధించి, భారతదేశంలో



సర్. పిట్టి త్యాగరాయర్



టి.ఎమ్.నాయర్

మొట్టమొదటి మంత్రివర్గాన్ని మద్రాసులో ఏర్పాటు చేసింది. ఎ.సుబ్బరాయలు మద్రాసు ప్రెసిడెన్సీకి ముఖ్యమంత్రిగా 1920–1923 మరియు 1923–1926 మధ్య కాలంలో జస్టిస్ పార్టీ ప్రభుత్వమును ఏర్పాటు చేసెను. కాంగ్రెస్ పార్టీ శాసనసభను బహిష్కరించిన సమయంలో 1937లో ఎన్నికలు జరిగే వరకు జస్టిస్ పార్టీ పదవిలో కొనసాగింది. 1937 ఎన్నికలలో భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మొదటిసారిగా జస్టిస్ పార్టీని ఓడించి ఇబ్బందులకు గురిచేసింది.

కార్యక్రమములు మరియు కార్యకలాపములు

దేశంలో బ్రాహ్మణేతర ఉద్యమానికి శ్రీకారం చుట్టినది జస్టిస్ పార్టీ. జనాభాలో అధిక శాతం ప్రజలకు విద్య మరియు ఉద్యోగ అవకాశములు విస్తరించింది మరియు రాజకీయ రంగంలో వారికి చోటు కల్పించింది.



ముత్తులక్ష్మి అమ్మయార్

తమిళనాడు సామాజిక న్యాయ వారసత్వం తొలినాళ్ళలో అధికారంలో ఉన్న జస్టిస్ పార్టీకి రుణపడి ఉంది. కులాంతర వివాహాలకు చట్టపరమైన అడ్డంకులను తొలగించారు. బావులు మరియు చెరువుల నుండినీటిని సేకరించుకొనుటకు గల సాంఘిక కట్టుబాట్లను చేధించారు. వెనుకబడిన తరగతుల పిల్లలను బడిలో చేర్పించుటకు చట్టమును రూపొందించారు. ఈ సాంఘిక వర్గానికి చెందిన విద్యార్థులకు 1923లో వసతి గృహము ఏర్పాటు చేయబడినది. 1921లో జస్టిస్ పార్టీ ఆధ్వర్యంలో మద్రాసు శాసనసభ రాజకీయ ఎన్నికలలో మొట్టమొదటిసారిగా మహిళల భాగస్వామ్యాన్ని గుర్తించినది. ఈ తీర్మానం స్త్రీల కోసం ప్రత్యేక స్థానం కల్పించినందువలన, 1926లో ముత్తులక్ష్మి అమ్మయార్ భారత దేశపు తొలి మహిళా సభ్యురాలిగా ఎన్నుకోబడ్డారు.

జస్టిస్ పార్టీ వివిధ వర్గాలకు రిజర్వేషన్ల కోసం నిబంధనలను రూపొందించడానికి కృషి చేసింది. సామాజిక న్యాయం సాధించడంలో వివిధ కులాలు మరియు వర్గాల ప్రజలు ప్రభుత్వ ఉద్యోగములలో చేరుటకు సమానమైన అవకాశాలు కల్పించడానికి రెండు మతపరమైన ప్రభుత్వ చట్టములు (16 సెప్టెంబర్ 1921 మరియు 15 ఆగస్టు 1922) రూపొందించబడినవి. పరిపాలన అధికారములను అన్ని వర్గములవారు పంచుకొనుటను ప్రోత్సహించు విధంగా 1924లో స్టాఫ్ సెలక్షన్ బోర్డును స్థాపించారు. ఈ పద్ధతిని అనుసరిస్తూ 1929లో బ్రిటిష్ ఇండియా ప్రభుత్వం పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

10th_History_Unit_10.indd 125 23-03-2023 10:11:30

ఇవే కాకుండా జస్టిస్ పార్టీ మత సంస్థలను సంస్కరించడంపై దృష్టి పెట్టింది. జస్టిస్ పార్టీ 1926లో హిందూమత మాన్య చట్టమును ఆమోదించింది. దీని ప్రకారం ఏ వ్యక్తియైన కుల,మతాలతో సంబంధం లేకుండా ఆలయ కార్యనిర్వాహక కమిటీలలో సభ్యునిగా చేరి ఆలయ ఆస్తిని నిర్వహణ చేయవచ్చును.

10.4 ఆత్మగౌరవ ఉద్యమం

ఆత్మగౌరవ ఉద్యమం ఆనాటి ప్రబలమైన సామాజిక, రాజకీయ మరియు ఆర్థిక సంబంధాలను విమర్శిస్తూ తమిళనాడులో బ్రాహ్మణేతరుల అభివృద్ధికి ఒక కార్యక్రమాన్ని ప్రవేశపెట్టింది. హేతుబద్ధత మరియు ఆత్మగౌరవాన్ని మానవులందరికీ జన్మహక్కుగా ప్రకటిస్తూ స్వయంప్రతిపత్తి యొక్క ప్రాముఖ్యతను ముఖ్యమైనవిగా గుర్తించింది. నిరక్షరాస్యత మహిళల క్షీణతకు కారణమని తలచి అందరికీ తప్పనిసరిగా ప్రాథమిక విద్యను అందించు పనులను చేపట్టెను. మహిళల సాధికారత కొరకు ప్రచారంచేస్తూ ఆత్మగౌరవ ఉద్యమం సమాజములో గల మూఢ నమ్మకాలను ప్రశ్నించింది.

ఈ ఉద్యమం మహిళల విముక్తి, మూఢనమ్మకముల నిర్మూలనకై పోరాడింది. హేతువాదాన్ని ఉద్ఘాటించింది. అంతేకాక సంస్కరణ వివాహములు లేక ఆత్మగౌరవ వివాహములను కూడా ఆదరించింది.

ఆత్మగౌరవ ఉద్యమం బ్రాహ్మణేతర హిందువులకు మాత్రమే కాకుండా, ఇస్లాం మత ప్రజల అభివృద్ధికి కూడా పోరాడినది. ఆత్మగౌరవ ఉద్యమం ఇస్లాం మతము యొక్క ఉన్నతమైన సోదరభావమును, సమానత్వమును కొనియాడింది.

పెరియార్ ఈ.వి.ఆర్

పెరియార్ ఇ.వి.రామస్వామి (1879–1973) ఆత్మగౌరవ ఉద్యమ స్థాపకుడు. ఇతను ఈరోడులోని సంపన్న వ్యాపారవేత్త అయిన వెంకటప్ప మరియు చిన్నతాయమ్మాళ్ అను దంపతులకు జన్మించారు. ప్రాథమిక విద్య మాత్రమే పొందినప్పటికీ, తన తండ్రి ప్రాపకంలోనున్న పండితులతో విమర్శనాత్మక చర్చలలో పాల్గొనేవారు. ఇతను యువకుడిగా ఉన్నప్పుడు ఒకసారి ఇంటి నుండి పారిపోయి వారణాశి మరియు ఇతర మత కేంద్రములయందు చాలా కాలం గడిపారు. సనాతన ఛాందస హిందూమతము వలన కలిగిన ప్రత్యక్ష అనుభవాలు హిందూమతంపై ఆయనకున్న భ్రమలను పోగొట్టాయి. ఇంటికి తిరిగివచ్చి కుటుంబ వృత్తి అయిన వ్యాపారాన్ని కొంతకాలం కొనసాగించారు. అతని నిస్వార్థ ప్రజా సేవలు మరియు దూరదృష్టి ఆలోచనలు అతనికి ప్రసిద్ధ వ్యక్తిత్వం కల్పించింది. ఈరోడు మునిసిపల్ అధ్యక్ష పదవి (1918–1919)తో సహా పలు పదవులు వహించారు.


పెరియార్ ఈ.వి.ఆర్

పెరియార్ తమిళనాడు కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా ఉన్నప్పుడు, అంటరాని వర్గాల ప్రజలు ఆలయ ప్రవేశ హక్కు పై ఒక తీర్మానాన్ని ప్రతిపాదించాడు. కులధర్మం పేరిట అణగారిన వర్గ ప్రజలకు ఆలయంలోనికి, దాని చుట్టుప్రక్కల వీధుల్లోకి ప్రవేశించడం నిరాకరించబడినది. ఇటువంటి పద్ధతిని వైక్కం (ట్రావంకూర్ యొక్క రాచరిక రాష్ట్రం, ప్రస్తుత కేరళలోని ఒక నగరం) ప్రజలు వ్యతిరేకించారు. నిరసన ప్రారంభదశలో మధురైకి చెందిన జార్జ్ జోసెఫ్ ప్రధాన పాత్ర పోషించారు. స్థానిక నాయకులను ఖైదు చేసిన తర్వాత ఈ ఉద్యమానికి పెరియార్ నాయకత్వం వహించినందుకు జైలుపాలయ్యారు. అందుచే ప్రజలు ఇతనిని 'వైక్కం వీరుడు" అని పొగిడారు. చేరన్‌మాదేవి గురుకుల పాఠశాలలో భోజనగదిలో పాటిస్తున్న వివక్షత కారణంగా ఆయన మనోవేదనకు గురయ్యారు. ఈ గురుకులం తమిళనాడు కాంగ్రెస్ కమిటీ నిధిని సమకూర్చబడి వి.వి.సుబ్రమణ్యం నాయకునిచే నడుపబడినది. దీనిని పెరియార్ ఖండించినప్పటికీ గురుకులంలో కుల వివక్షత కొనసాగుటకు కాంగ్రెస్ మద్దతు ఇవ్వడంతో ఆయన ఆశాభంగం చెందారు. ఈ నిరాశతో 1925 లో ఆత్మగౌరవ ఉద్యమాన్ని ప్రారంభించారు.


తందై పెరియార్ మెమోరియల్ (వైక్కం – కేరళ)

10th_History_Unit_10.indd 126 23-03-2023 10:11:30

హేతువాద ఆలోచనలను వ్యాప్తి చేయడంలో సామూహిక సమాచార ముఖ్యత్వాన్ని పెరియార్ అర్థం చేసుకొన్నారు. "కుడియరసు" (1925), "తిరుగుబాటు(1928)" పురట్చి (విప్లవం) (1933), పగుత్తరివు (హేతువాదం) (1934), "విడుదలై (విముక్తి) (1935) వంటి వార్తా పత్రికలను ప్రారంభించారు. కుడియరసు ఆత్మగౌరవ ఉద్యమం యొక్క అధికారిక వార్తాపత్రిక. ఇది బ్రాహ్మణేతరులు, మహిళలు మరియు మైనారిటీ వర్గాల అల్పసంఖ్యాకుల ఆలోచనలను బహిర్గతం చేసింది. సాధారణంగా ప్రతి సంచికలో పెరియార్ సమాజ సమస్యలపై తన అభిప్రాయాలను వ్యాసాలుగా వ్రాసేవారు. ఇతను తరచుగా "చిత్రపుత్తిరన్" అనే కలం పేరుతో వ్యాసములను వ్రాసేవారు.

పెరియార్ బౌద్ధమత సిద్ధాంత మార్గదర్శకుడు మరియు దక్షిణ భారతదేశపు మొదటి కమ్యూనిస్ట్ సింగారవేలర్‌తో సన్నిహిత సంబంధము కలిగి ఉండెను. డా॥బి.ఆర్.అంబేద్కర్ రచించిన కుల నిర్మూలన (*Annihilation of Caste*) అను పుస్తకము ప్రచురించబడిన వెంటనే 1936న తమిళ భాషలోకి అనువదించి ప్రచురించారు. షెడ్యూల్డ్ కులాల వారికి ప్రత్యేక నియోజకవర్గం కావలెను అనే బి.ఆర్.అంబేద్కర్ కోరికకు పెరియార్ మద్ధతు పలికెను.

1937 లో పాఠశాలలో తప్పనిసరి హిందీని ప్రవేశపెట్టడానికి రాజాజీ తీసుకొచ్చిన చర్యకు వ్యతిరేకంగా పెరియార్ పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాన్ని చేపట్టారు. హిందీ వ్యతిరేక పోరాటం (1937–1939) తమిళనాడు రాజకీయాలను ప్రభావితం చేసింది. ఈ పోరాటంలో పెరియార్‌ను ఖైదు చేసి చెరసాలలో ఉంచారు. పెరియార్ జైలులో ఉన్నప్పుడే జస్టిస్ పార్టీకి అధ్యక్షునిగా ఎన్నుకోబడ్డారు. దీనితో జస్టిస్ పార్టీ ఆత్మగౌరవ ఉద్యమంలో ఏకమైంది. దీనికి 1944లో ద్రావిడ కళగం (DK) అని పేరు మార్చబడింది.

మద్రాసు రాష్ట్ర ముఖ్యమంత్రిగా రాజాజీ (1952–54) పాఠశాలలో పిల్లలకు వృత్తి విద్యా కార్యక్రమాన్ని అనగా విద్యార్థులు తమ తల్లిదండ్రులు చేస్తున్న వృత్తిని శిక్షణ పొందు విధంగా ఏర్పాటు చేసిరి. ఈ విద్యా పథకాన్ని కుల ఆధారిత (కుల కల్వి సిస్టం) విద్యా వ్యవస్థగా పరిగణించి పెరియార్ పూర్తిగా ఈ వ్యవస్థను వ్యతిరేకించెను. ఈ వ్యతిరేక పోరాటాలు రాజాజీ ముఖ్యమంత్రి పదవి రాజీనామాకు దారితీశాయి. కె.కామరాజర్ చెన్నై మాగాణమునకు ముఖ్యమంత్రి అయ్యారు. పెరియార్ తన 94వ ఏట (1973) స్వర్గస్తులయ్యారు. అతని మృతదేహమును మద్రాసులోని పెరియార్ తిడల్ వద్ద ఖననం చేశారు.

పెరియార్ ఒక స్త్రీ వాది

పెరియార్ పితృస్వామ్య సమాజాన్ని విమర్శించారు. బాల్యవివాహాలను, దేవదాసి వ్యవస్థను ఖండించారు. 1929 నుండి ఆత్మగౌరవ సమావేశాలలో మహిళల దుస్థితిపై ఆందోళన వ్యక్తం చేయడం ప్రారంభించినప్పటి నుండి మహిళలు విడాకుల కోసం మరియు ఆస్తి హక్కుల కోసం పోరాడుతూనే ఉండేవారు. వివాహాలలో "వధువును ఇచ్చుట" అను పదాలకు అభ్యంతరం చెప్పారు. అలా చెప్పడం వలన మహిళలను సరకులుగా భావిస్తున్నట్లు ఆయన అన్నారు. దానికి బదులుగా తిరుక్కురళ్‌లో చెప్పబడిన "జీవితభాగస్వామి"" అనే పదాన్ని ఉపయోగించారు. స్త్రీవివాదంపై పెరియార్ రచించిన అతి ముఖ్యమైన రచన "స్త్రీ ఎందుకు బానిస" అనే పుస్తకం.

మహిళలకు ఆస్తి హక్కు ఇవ్వడం వల్ల వారికి సామాజిక భద్రత కలుగుతుందని పెరియార్ అభిప్రాయపడ్డారు.

మార్పును కోరుకొనే సంస్కరణవాదుల కలలను నెరవేర్చడానికి 1989లో తమిళనాడు ప్రభుత్వం తమిళనాడు హిందూ వారసత్వ చట్టమును ప్రవేశపెట్టింది. ఈ చట్టం ఆధారంగా మహిళలకు తమ పూర్వీకుల ఆస్తులను వారసత్వంగా పొందు సమాన హక్కులను కల్పించింది. దేశవ్యాప్తంగా ఈ రకమైన చట్టాలు రూపొందడానికి ఈ చట్టం మార్గదర్శకమైంది.

రెట్టమలై శ్రీనివాసన్



రెట్టమలై శ్రీనివాసన్

రెట్టమలై శ్రీనివాసన్ (1859–1945) 1859 లో కాంచీపురంలో జన్మించారు. కుల వ్యవస్థలో అట్టడుగున ఉన్న ప్రజలకు సామాజిక న్యాయం, సమానత్వం పౌర హక్కుల కోసం పోరాడారు. అతని నిస్వార్థ సేవలకు గుర్తింపుగా "రావ్‌సాహెబ్ (1926), రావ్‌బహదూర్ (1930) మరియు దివాన్ బహదూర్ (1936) అను బిరుదులతో గౌరవింపబడ్డారు. అతని స్వీయ చరిత్రయైన "జీవియ సరిద సురుక్కం" (జీవిత చరిత్ర సారాంశము) 1939లో ప్రచురింపబడింది. ఈ పుస్తకం తమిళంలో వ్రాయబడిన మొట్టమొదటి ఆత్మకథ.

అంటరానితనం వలన హింసను అనుభవించిన రెట్టమలై శ్రీనివాసన్ బడుగు వర్గ ప్రజల పురోగతికి పాటుపడ్డారు. 1893లో ఆదిద్రావిడ మహాజన సభను ఏర్పరిచారు. ఆయన షెడ్యూల్ కుల సమాఖ్య మరియు

10th_History_Unit_10.indd 127 23-03-2023 10:11:30

మద్రాసు మాగాణపు బడుగు వర్గాల సంస్థలకు అధ్యక్షుడిగా పని చేశారు.

డా॥ బి.ఆర్.అంబేద్కర్‌కు అత్యంత సన్నిహితుడగు ఇతను లండన్ (1930 మరియు 31)లో జరిగిన మొదటి మరియు రెండవ గుండుబల్ల సమావేశంలో పాల్గొని సమాజంలోని అట్టడుగు వర్గ ప్రజల అభిప్రాయాలను వినిపించారు. 1932లో పూనా ఒప్పందముపై సంతకం చేశారు.

ఎం.సీ.రాజా (1883-1943)



M.C. రాజా

ఎం.సి.రాజా అని పిలవబడు మైలై చిన్నతంబి రాజా (1883-1943) వెనుకబడిన వర్గాల నాయకులలో ముఖ్యమైనవారు. ఉపాధ్యాయునిగా తన వృత్తిని ప్రారంభించి పాఠశాల మరియు కళాశాలలకు వివిధ పాఠ్య పుస్తకాలను వ్రాసారు. దక్షిణ భారతదేశ సంక్షేమ సంఘం (జస్టిస్ పార్టీ) వ్యవస్థాపకులలో ఒకరు. మద్రాసు మాగాణంలో అణగారిన వర్గాల నుండి ఎన్నికైన మొదటి శాసన మండలి సభ్యుడు (1920-26). మద్రాసు శాసనసభలో జస్టిస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా పనిచేసారు.

1928లో అఖిలభారత అణగారిన వర్గాల సంస్థను ఏర్పాటుచేసి దానికి అధ్యక్షుడిగా ఎక్కువ కాలం పని చేశారు.

10.5 తమిళనాడులో కార్మిక ఉద్యమాలు

భారతదేశ పారిశ్రామికాభివృద్ధికి మొదటి ప్రపంచ యుద్ధం (1914-1918) ప్రేరణను కలిగించింది. యుద్ధకాల సేవలను పూర్తిచేసిన ఈ కర్మాగారములు భారీ సంఖ్యలో కార్మికులకు ఉపాధి కల్పించాయి. యుద్ధపరికరాల అవసరాలు తగ్గినందున పరిశ్రమలు కార్మికుల సంఖ్యను కూడా తగ్గించినవి. దీనితో ధరల పెరుగుదల కారణంగా కార్మికుల ఉద్యమాల ఆవిర్భావానికి దోహదం చేసింది. వ్యవస్థీకృత కార్మిక బలమును గ్రహించిన జాతీయవాదులు కార్మిక డిమాండ్లకు మద్దతు ఇవ్వడం ప్రారంభించారు. మద్రాసు మాగాణంలో బి.పి.వాడియా, ఎం.సింగారవేలర్, తిరు.వి.కల్యాణ సుందరం వంటి వారు కార్మిక సంఘాల ఏర్పాటుకు ప్రయత్నాలు చేశారు. 1918లో భారతదేశపు మొట్టమొదటి పారిశ్రామిక సంస్థగా మద్రాసు కార్మికుల సంఘం (Madras Labour Union) స్థాపించబడినది.



మెరీనా బీచ్‌లోని శ్రామికుల విగ్రహం

అఖిల భారత కార్మికుల సంఘం (AITUC) యొక్క మొదటి మహాసభ 1920 అక్టోబర్ 31న బాంబేలో జరిగింది. ఈ సదస్సులో పలు కార్మికుల సమస్యల గురించి చర్చించారు. కార్మిక వివాదాలలో పోలీసుల జోక్యం నుండి రక్షణ కల్పించుట, నిరుద్యోగుల రిజిస్టర్ నిర్వహణ, ఆహార పదార్థాలను ఎగుమతి చేయడంపై విధించిన పరిమితి, గాయపడిన కార్మికులకు నష్టపరిహారం, ఆరోగ్య బీమా పథకం వంటి సౌకర్యాలు కల్పించుట మొదలైన తీర్మానాలను ప్రతిపాదించారు.



ఎం.సింగారవేలర్

మద్రాసు మాగాణ ఉద్యమాలకు (1860 - 1946) ఎం.సింగారవేలర్ ఆద్యుడు. చెన్నైలో జన్మించిన ఇతను మద్రాసు విశ్వవిద్యాలయానికి చెందిన రాజధాని కళాశాలయందు పట్టభద్రులయ్యారు. అతడు చిన్నతనంలో బౌద్ధమతాన్ని అవలంబించాడు. ఇతడు తమిళం, ఆంగ్లము, ఉర్దూ, హిందీ, జర్మని, ఫ్రెంచి మరియు రష్యన్ లాంటి పలు భాషల పరిజ్ఞానం కలిగియుండుటయేగాక కారల్‌మాక్స్, చార్లెస్ డార్విన్, హెర్బర్ట్ స్పెన్సర్, ఆల్బర్ట్ ఐన్‌స్టీన్ వంటి వారి సిద్ధాంతములను తమిళంలో రచించారు. ఇతడు 1923లో మొట్టమొదటి మే దిన వేడుకలను నిర్వహించారు. భారత కమ్యూనిస్టు పార్టీ ప్రారంభ నాయకులలో ఇతడొకడు. కార్మికవర్గ సమస్యలను పరిష్కరించడానికి తొళిలాలన్ (*Worker*) అనే తమిళ పత్రికను ప్రచురించారు. ఆత్మగౌరవ ఉద్యమంలో పెరియార్‌కు సహచరునిగా ఉండేవారు.

10th_History_Unit_10.indd 128 23-03-2023 10:11:30

10.6 భారత స్వాతంత్ర్యానికి ముందు భాషా ఆందోళన

సాధారణంగా భాష అనునది గుర్తింపుకు సాధికారిక చిహ్నమగును. ఒక సమాజంలోని సంస్కృతి మరియు మనోభావాలతో ఇది ముడిపడి ఉంటుంది. 19వ శతాబ్దపు ఉత్తరార్ధం మరియు 20వ శతాబ్దపు పూర్వార్ధంలో తమిళ భాష దాని ప్రాముఖ్యతను మరలా చేజిక్కించుకొంది. మరైమలై అడిగళ్ యొక్క స్వచ్ఛమైన తమిళ ఉద్యమం, పెరియార్ యొక్క భాషా సంస్కరణలు మరియు తమిళ్ఇసై ఉద్యమం లాంటివి తమిళ భాషను మెరుగుపరచడానికి సహాయ పడ్డాయి. ద్రావిడ చైతన్యానికి దారి తీసిన తమిళ పునర్జీవనం ఆధునిక తమిళ భాష మరియు దాని కళారూపాల అభివృద్ధిపై ప్రభావం చూపింది. ఆగమ దేవాలయములలో తమిళ సంప్రదాయములను అనుమతించలేదు. తమిళ కచ్చేరిలలో తమిళ పాటకు స్వల్ప స్థానము మాత్రమే కలిగియుండెను. అబ్రహం పండితులు తమిళ సంగీత చరిత్రను క్రమపద్ధతిలో అధ్యయనం చేసి ప్రాచీన తమిళ సంగీత వ్యవస్థను పునర్నిర్మించడానికి ప్రయత్నించారు. 1912 లో ఇతడు "తంజావూరు సంగీత విద్యా మహాజన సంఘము"ను స్థాపించాడు. ఇది తమిళ సంగీత ఉద్యమానికి మూలాధారమైనది. సంగీత కచేరిలలో తమిళంలో పాటలు పాడటానికి ఈ ఉద్యమం ప్రాముఖ్యతను కల్పించింది. తమిళ సంగీతం యొక్క స్థితిగతులను చర్చించడానికి మొదటి తమిళ సంగీత సమావేశం 1943 లో జరిగింది.

తమిళనాడులో హిందీని తప్పనిసరి భాషగా అమలు పరచినందువలన వివిధ సమయాల్లో తమిళ భాష మరియు సంస్కృతికి ముప్పుగానే భావించబడెను. మద్రాసు మాగాణ ముఖ్యమంత్రి అయిన రాజాజీ పాఠశాలలో హిందీని తప్పనిసరి పాఠముగా పరిచయం చేశారు. ఇది మద్రాసు మాగాణములో తీవ్ర వ్యతిరేకతను సృష్టించింది. తమిళనాడులో హిందీని ప్రవేశపెట్టడం ద్వారా ద్రావిడులకు ఉద్యోగావకాశాలను నిరాకరింస్తుందని పెరియార్ ప్రకటించారు. హిందీ భాషా ప్రవేశంతో తమిళ భాష నష్టపోతుందని మరైమలై అడిగళ్ ప్రచారం చేశారు. హిందీ వ్యతిరేక సభ్యులు తమ పోరాటాన్ని బ్రాహ్మణత్వానికి వ్యతిరేకంగా సైద్ధాంతిక యుద్ధముగా మరియు తమిళంపై సంస్కృతి ఆధిపత్యంగా పరిగణించారు.

10.7 మహిళా ఉద్యమాలు (Women's Movements)

మద్రాసు మాగాణంలో స్త్రీల సాధికారతను బలపరచుటకు 20వ శతాబ్ద ప్రారంభంలో పలు మహిళా సంఘాలు స్థాపించబడ్డాయి. వీటిలో భారత మహిళా సంఘం (WIA) మరియు అఖిల భారత మహిళా సమాఖ్య (AIWC) తమిళనాడులో ముఖ్యమైనవి. భారత మహిళా సంఘం 1917లో అనిబిసెంట్, డోరతి జినరాజాదాస మరియు మార్గరెట్ సోదరీమణులచే చెన్నైలోని అడయారు నందు ప్రారంభించారు. వ్యక్తిగత పరిశుభ్రత, వివాహ చట్టాలు, ఓటింగ్ హక్కులు, పిల్లల సంరక్షణ మరియు మహిళల ప్రాముఖ్యత గురించి వివరించడానికి ఈ సంస్థలు వివిధ భాషలలో కరపత్రములు, పుస్తకములను ప్రచురించాయి. ఇంతలో మహిళల విద్యా సమస్యలను పరిష్కరించడానికి అఖిల భారత మహిళా సమాఖ్యను (AIWC) భారత మహిళా సంఘం 1927లో ఏర్పాటు చేసింది. మరియు మహిళల అభ్యున్నతి కోసం ప్రభుత్వం వివిధ సిద్ధాంతములను అమలు చేయాలని సిఫార్సు చేసింది.


మూవలూర్ రామామృతం

ఆత్మగౌరవ ఉద్యమం యొక్క ముఖ్యమైన లక్ష్యం మహిళల విముక్తి. పెరియార్ నాయకత్వంలో సమాజంలో లింగ సమానత్వము, లింగ సున్నితత్వం కోసం కార్యకర్తలు పనిచేశారు. ఈ ఉద్యమం ద్వారా స్త్రీలు తమ ఆలోచనలను పంచుకోవడానికి అవకాశం కల్పించబడినది. ఈ ఉద్యమ మహిళా కార్యకర్తల్లో ముత్తులక్ష్మి అమ్మయార్, నాగమ్మై, కణ్ణమ్మ, నీలావతి, మూవలూర్ రామామృతం, రుక్మిణి అమ్మాళ్, అలమేలు మంగై, తాయార్ అమ్మాళ్, నీలాంబికై మరియు శివగామి చిదంబరనార్ వంటి వారు ముఖ్యులు.

హిందూ దేవాలయంలో దేవదాసి అనగా దేవునికి సేవకురాలిగా యువతులను అంకితం చేయు ఆచారము ఉండినది. దీనినే దేవదాసి విధానం అంటారు. భగవంతునికి సేవగా భావించినప్పటికీ అది త్వరలోనే అనైతికతకు, మహిళల వేధింపులకు దారితీసింది. ఈ దేవదాసి విధానమును రద్దుచేయు ఉద్యమాలలో డా॥ముత్తులక్ష్మి అమ్మయార్ ముందంజ వేశారు. 1947 లో మద్రాసు దేవదాసీ చట్టమును (దేవదాసీ నివారణ) ప్రభుత్వము అమలు చేసింది.

10th_History_Unit_10.indd 129 23-03-2023 10:11:30

1930 లో ముత్తులక్ష్మి అమ్మయార్ మద్రాసు మాగాణంలో "హిందూ దేవాలయములకు మహిళలు అంకితమవుటను నివారించడం" అను బిల్లును మద్రాసు శాసనమండలిలో ప్రవేశపెట్టారు. తర్వాత దేవదాసి నిర్మూలన చట్టముగా మారిన ఈ బిల్లు, హిందూ దేవాలయములలో లేదా ఇతర ప్రార్థనా మందిరములలో "తాళికట్టు వేడుక"ను చట్టమునకు విరుద్ధమని ప్రకటించింది. దేవదాసి స్త్రీలు వివాహం చేసుకోవడానికి చట్టపరమైన అనుమతి ఇచ్చారు. అంతే కాకుండా దేవాదాసి వ్యవస్థను ప్రోత్సహించు, రెచ్చగొట్టు నేరానికి పాల్పడు వారికి కనీసం 5 సం॥ జైలు శిక్షను అంగీకరించింది. ఈ బిల్లు చట్టంగా మారుటకు 15 సం॥లు పట్టెను.

సారాంశము

- 19వ శతాబ్దంలో భారతదేశం అనేక పరిణామాలను ఎదుర్కొంది. వలస రాజ్యముల జోక్యం మరియు హేతువాద భావజాల ప్రభావంతో భారతీయ మేధావులలో ఆత్మపరిశీలన పెరిగింది. ఇది భారత పునర్జీవనానికి దారితీసింది.
- తమిళనాడులో ముద్రణా యంత్ర విస్తరణ ప్రాచీన తమిళ సాహిత్యం యొక్క ప్రచురణకు దోహదపడింది.
- 19 శతాబ్దంలో తమిళ సాహిత్యమును ప్రచురించడానికి తమిళ పండితులు అలుపెరగని కృషి చేశారు.
- ఈ ప్రవర్తన తమిళ భాష మరియు సాహిత్యాన్ని పునరుద్ధరించడం మాత్రమే కాక ప్రబలంగా ఉన్న కులతత్వానికి సవాలుగా మారింది.
- మద్రాసు మాగాణంలో 1916లో స్థాపించబడిన జస్టిస్ పార్టీ బ్రాహ్మణేతరుల సమస్యలకు గళం విప్పింది.
- ఆత్మగౌరవ ఉద్యమానికి మార్గదర్శకులైన పెరియార్ ఇ.వి.రామస్వామి ఆస్తిక వాదాన్ని విమర్శించారు. మరియు మానవ సమాజం యొక్క నిర్మాణం కోసం హేతువాదాన్ని ప్రోత్సహించారు.
- చివరగా తమిళనాడు యొక్క హేతుబద్ధమైన ఆలోచనలు ఆధునిక భారత దేశ నిర్మాణాత్మక పరిణామాలకు ఒరవడి దిద్దింది.

A-Z పదకోశము

evangelical	Christian groups that believe that the teaching of the Bible and persuading others to join them is extremely important	సువార్తికులు, సువార్తికుడు
hegemony	leadership or dominance, especially by one country or social group over others	ఆధిక్యత
resurgence	renewal, revival	పునరుద్ధరణ
linguists	a person skilled in languages	భాషా శాస్త్రవేత్తలు
marginalised	a person, group concept treated as insignificant or sidelined	అట్టడుగు
irked	irritated, annoyed	విసుగుపరచు
debunking	expose the falseness or hollowness of (a myth, idea or belief)	తొలగించబడు
trounced	defeat heavily in a contest	అపజయము పొందుట
critiquing	evaluate in a detailed and analytical way	విమర్శించుట
iniquitous	grossly unfair and morally wrong	అన్యాయపూరిత
pseudonym	a fictitious name, especially one used by an author	మారు పేరు
rechristened	give a new name to	పేరు మార్చబడిన

10th_History_Unit_10.indd 130 23-03-2023 10:11:30

మూల్యాంకనము

TPYNX

I. సరైన సమాధానమును ఎన్నుకొనుము

1. 1709లో తరంగంబాడి నందు _____ ఒక సంపూర్ణ ముద్రణా కేంద్రమును స్థాపించారు.
   అ) కాడ్వెల్ ఆ) F.W ఎల్లిస్
   ఇ) జీగెన్‌బాల్గ్ ఈ) మీనాక్షిసుందరం
2. 1893 లో ఆదిద్రావిడ మహాజన సభను _____ స్థాపించారు.
   అ) రెట్టమలై శ్రీనివాసన్
   ఆ) డా॥ బి.ఆర్.అంబేద్కర్
   ఇ) రాజాజీ
   ఈ) ఎం.సి.రాజా
3. భారతదేశపు మొట్టమొదటి వ్యవస్థీకృత వాణిజ్య సంఘమైన మద్రాసు కార్మికుల సంఘము _____ సంవత్సరంలో స్థాపించబడినది.
   అ) 1918 ఆ) 1917
   ఇ) 1916 ఈ) 1914
4. ప్రభుత్వ అధికారులను ఎన్నుకొనుటకు జస్టిస్ పార్టీ _____ ను ఏర్పాటు చేసింది.
   అ) స్టాఫ్ సెలక్షన్ బోర్డు
   ఆ) పబ్లిక్ సర్వీస్ కమిషన్
   ఇ) ప్రాంతీయ సిబ్బంది నియామక బోర్డు
   ఈ) స్టాఫ్ సెలక్షన్ కమిషన్
5. మద్రాసు మాగాణంలో అణగారిన వర్గాల నుండి ఎన్నికైన మొదటి శాసన మండలి సభ్యుడు _____
   అ) ఎం.సి.రాజా ఆ) రెట్టమలై శ్రీనివాసన్
   ఇ) టి.ఎం.నాయర్ ఈ) పి.వరదరాజులు

II. ఖాళీలను పూరించండి

1. మొట్టమొదట ముద్రించబడుటకు ఉపయోగించిన ఐరోపాయేతర భాష _____ అగును.
2. సెయింట్ జార్జ్ కళాశాలను స్థాపించినవారు _____ .
3. తమిళ భాషా స్వచ్ఛత పితామహునిగా పిలువబడువారు _____ .
4. _____ ఎన్నికల రాజకీయాలలో మహిళా భాగస్వామ్యమును ఆమోదించెను.
5. సూర్యనారాయణ శాస్త్రి నామము తమిళంలో _____ గా మార్చబడినది.
6. తమిళ సంగీతానికి ప్రాముఖ్యత ఇచ్చినవారు _____ .
7. భారతదేశపు మొట్టమొదటి మహిళా శాసన సభ్యురాలు _____ .

III. సరియైన కథనమును ఎన్నుకొనుము.

1. (i) తిరుక్కురల్ 1812లో ప్రచురించబడిన తొలి తమిళ సాహిత్య గ్రంథాలలో ఒకటి.
   (ii) మరైమలై అడిగళ్ తమిళ వ్యాకరణం మరియు సాహిత్యం యొక్క వివిధ తాళపత్రాలను సేకరించి సవరించారు.
   (iii) రాబర్ట్ కాల్డ్వెల్ సంస్కృతానికి భిన్నంగా ద్రావిడ భాషల మధ్య సన్నిహిత సంబంధాన్ని ఏర్పరిచారు. మరియు తమిళ ప్రాచీనతను నిరూపించారు.
   (iv) తిరు.వి.కల్యాణ సుందరం వర్తక సంఘ ఉద్యమాలకు ప్రారంభ మార్గదర్శకుడు.
   అ) (i) మరియు (ii) సరియైనవి.
   ఆ) (i) మరియు (iii) సరియైనవి.
   ఇ) (iv) సరి.
   ఈ) (ii) మరియు (iii) సరియైనవి.
2. **కథనము (A)**: జస్టిస్ పార్టీ మద్రాసు మాగాణంలో 1920–1937 వరకు ప్రభుత్వమును కొనసాగించెను.
   కారణము (R): ఇటువంటి పరిస్థితులలో ద్వంద్వ ప్రభుత్వమునకు వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ శాసనసభను బహిష్కరించింది.
   అ) A మరియు R రెండు సరైనవి.
   ఆ) A సరైనది కాని R సరియైన వివరణ కాదు.
   ఇ) A మరియు R రెండూ తప్పు.
   ఈ) R సరైనది, కాని R తో A కు ఎటువంటి సంబంధం లేదు.

IV. జతపరచండి.

1.	ద్రావిడ ఇల్లమ్	– మరైమలై అడిగళ్
2.	తొళిలాలన్	– రెట్టమలై శ్రీనివాసన్
3.	తనీ తమిళ ఇయక్కం	– సింగారవేలర్
4.	జీవియ సరిద సురుక్కం	– నటేశనార్

V. క్లుప్తముగా జవాబులిమ్ము.

1. తమిళ పునర్జీవనముపై ఒక లఘు వ్యాఖ్య వ్రాయండి.
2. దక్షిణ భారతదేశ భాషల కోసం కాల్డ్వెల్ చేసిన సేవలను తెలపండి.

10th_History_Unit_10.indd 131 23-03-2023 10:11:30

3. తమిళ సాహిత్యం యొక్క పునర్జీవనానికి దోహదపడిన వ్యక్తులను, వారి రచనలను జాబితా చేయండి.
4. జస్టిస్ పార్టీచే ఆమోదించబడిన హిందూమత మాన్య చట్టమును గూర్చి వివరించుము.
5. దక్షిణ భారతదేశ సంక్షేమ సంస్థ (SILF) చే ప్రచురించబడిన కొన్ని వార్తా పత్రికలను పేర్కొనుము.
6. 'పెరియార్ ఒక స్త్రీ వాది'. అంచనా వేయండి.

VI. విపులముగా జవాబులిమ్ము

1. 19వ శతాబ్దంలో తమిళ పునర్జీవనము యొక్క పునాది మరియు అభివృద్ధిపై వ్యాసం వ్రాయండి.
2. జస్టిస్ పార్టీ ఉద్భవించుటకు గల నేపథ్యమును వివరించి మరియు సామాజిక న్యాయం కోసం చేసిన సహకారాన్ని వివరించండి.
3. తమిళనాడు సామాజిక మార్పులకు ఇ.వి. రామస్వామి యొక్క నిర్ణయాత్మక సహకారాన్ని అంచనా వేయండి.

VII. విద్యార్థుల కృత్యాలు

1. కార్మికుల ఉద్యమం మరియు వాణిజ్య సంఘముల మధ్య తేడాలను గుర్తించడాన్ని బోధించవచ్చును. స్థానిక వాణిజ్య సంస్థల కార్యకలాపాలపై ప్రాజెక్టును విద్యార్థులు చేయవచ్చు.
2. విద్యార్థులు స్థానిక రచనా సంస్థల లేదా మహిళా సంస్థల కార్యక్రమాలను సంకలనం చేయవచ్చు.

పరిశీలనా గ్రంథాలు

1. K. Nambi Arooran, *Tamil Renaissance and Dravidian Nationalism 1905–1944*. Madurai: Koodal Publishers, 1980.
2. V. Geetha and S.V. Rajadurai, *Towards a Non-Brahmin Millennium: From Iyothee Thass to Periyar*. Calcutta: Samya, 1998.
3. Robert Hardgrave *The Dravidian Movement*. Bombay: Popular Prakashan, 1965.
4. Eugene F. Irschick, *Politics and Social Conflict in South India*. Berkeley: University of California Press, 1969.
5. Periyar. E.V. Ramasami, *Women Enslaved*. New Delhi: Critical Quest, 2009.
6. *Thoughts of Periyar E.V.R.: Speeches and Writings of Periyar E.V. Ramasamy*. V. Anaimuthu. Comp. Chennai: Periyar E.V. Ramasamy–Nagammai Education and Research Trust, 1974.

10th_History_Unit_10.indd 132 23-03-2023 10:11:31

కాలమాన పట్టిక

1 యూనిట్ = 10 సంవత్సరాలు

భారత జాతీయోద్యమము – ముఖ్య సంఘటనలు (1900 - 1950)

1900

1905 - బెంగాలు విభజన / స్వదేశీ ఉద్యమం.
1906 - స్వదేశీ ఆవిరి నౌకా సంస్థ ప్రారంభం.

1910

1916 - హోంరూల్ ఉద్యమం / లక్నో ఒప్పందం.
1917 - చంపారన్ సత్యాగ్రహం.
1918 - ఖేదా సత్యాగ్రహం.
1919 - రౌలత్ చట్టం / జలియన్‌వాలాబాగ్ హత్యోదంతం.

1920

1920 - ఖిలాఫత్ ఉద్యమం / సహాయ నిరాకరణ ఉద్యమం.
1922 - చౌరి–చౌరా సంఘటన.
1923 - స్వరాజ్యపార్టీ స్థాపన.

1927 - సైమన్ కమిషన్ ఏర్పాటు.
1928 - మోతిలాల్ నెహ్రూ నివేదిక.
1929 - లాహోర్ కాంగ్రెస్ సమావేశం.

1930

1930 - ఉప్పు సత్యాగ్రహం / మొదటి గుండుబల్ల సమావేశం.
1931 - గాంధీ–ఇర్విన్ ఒడంబడిక /రెండవ గుండుబల్ల సమావేశం.
1932 - కమ్యూనల్ అవార్డు / పూనా ఒప్పందం / మూడవ గుండుబల్ల సమావేశం.

1935 - భారత ప్రభుత్వ చట్టం.
1937 - మాగాణాలలో మొదటి కాంగ్రెస్ మంత్రిమండలి.

1940

1940 - ఆగష్టు ఆఫర్ / వ్యక్తిగత సత్యాగ్రహం.
1942 - క్రిప్స్ దౌత్యం / క్విట్ ఇండియా ఉద్యమం.

1945 - వేవెల్ ప్రణాళిక / సిమ్లా సమావేశం.
1946 - రాయల్ ఇండియన్ నేవీ తిరుగుబాటు/కేబినెట్ మిషన్/ తాత్కాలిక ప్రభుత్వం.
1946 - మౌంట్ బ్యాటన్ ప్రణాళిక / భారతదేశానికి స్వాతంత్ర్యం ప్రకటన.

1950

10th_History_Unit_10.indd 133 23-03-2023 10:11:31

కాలమాన పట్టిక

1 యూనిట్ = 10 సంవత్సరాలు

ప్రపంచ చరిత్ర యొక్క ముఖ్య సంఘటనలు (1900 - 1950)

1900

1910

1910 - దక్షిణాఫ్రికా యూనియన్ ఏర్పాటు

1912 - మొదటి బాల్కన్ యుద్ధము

1914 - మొదటి ప్రపంచ యుద్ధం ప్రారంభం

1917 - రష్యా విప్లవం

1918 - మొదటి ప్రపంచ యుద్ధం ముగింపు

1919 - పారిస్ శాంతి సమావేశం / వర్సైల్స్ ఒడంబడిక

1920

1920 - నానాజాతి సమితి ఏర్పాటు

1922 - రోముపై ముస్సోలిని దండయాత్ర

1927 - వియత్నాం నేషనల్ పార్టీ ఏర్పాటు

1929 - గొప్ప ఆర్థిక మాంద్యము / లేటరన్ ఒప్పందము

1930

1933 - హిట్లర్ జర్మనీ చాన్సలర్ అగుట

1934 - సుదీర్ఘ యాత్ర

1935 - ముస్సోలిని ఇథియోపియాపై దాడి చేయుట

1939 - రెండవ ప్రపంచ యుద్ధం ప్రారంభం

1940

1940 - బ్రిటన్ యుద్ధము

1941 - పెరల్ హార్బర్ సంఘటన

1942 - స్టాలిన్ గ్రాడ్ యుద్ధము

1945 - రెండవ ప్రపంచ యుద్ధం ముగింపు / ఐక్యరాజ్య సమితి స్థాపన

1950

10th_History_Unit_10.indd 134 23-03-2023 10:11:31

భూగోళశాస్త్రం

అధ్యాయం - 1

భారతదేశం – ఉనికి, నైసర్గిక స్వరూపం మరియు నదీ పరివాహక వ్యవస్థ



అభ్యసన లక్ష్యాలు

- ప్రపంచమునందు భారతదేశపు నిరపేక్ష మరియు సాపేక్ష ఉనికి యొక్క వ్యూహాత్మక ముఖ్యత్వమును అవగాహన చేసుకొనుట.
- భారతదేశపు నైసర్గిక విభాగాల విశిష్ట లక్షణాలను తెలుసుకొనుట.
- భారతదేశంలోని గొప్ప మైదానాలను పోల్చి చూచుట.
- భారతదేశపు నదీ పరివాహ వ్యవస్థను గూర్చి అర్థం చేసుకొనుట.
- హిమాలయాల నదులు మరియు ద్వీపకల్ప నదుల మధ్య గల తారతమ్యాలను గ్రహించుట.

LGAM5

పరిచయం

భారతదేశము ప్రపంచంలోని అతిపెద్ద దేశాలలో ఏడవ స్థానమును, ఆసియాలోని పెద్ద దేశాలలో రెండవ స్థానమును పొందియున్నది. భారత దేశము దక్షిణ ఆసియా భూభాగాన్ని ఏర్పరచుచున్నది. ఆసియా ఖండము నుండి భారతదేశాన్ని హిమాలయ పర్వతాలు వేరుచేయుచున్నవి. భారత దేశము 32,87,263 కి.మీ వైశాల్యమును కలిగి, ప్రపంచ వైశాల్యము నందు 2.4 % భూభాగాన్ని పొందియున్నది. భారతదేశంలోని చాలా రాష్ట్రాలు కొన్ని విదేశాల కంటే ఎక్కువ వైశాల్యాన్ని కలిగియున్నాయి.

భారతదేశపు భూభాగ మరియు నీటి సరిహద్దులు

పడమరలో పాకిస్తాను; వాయువ్యంలో ఆఫ్ఘనిస్తాను; ఉత్తరమున చైనా, నేపాలు మరియు భూటాను; తూర్పున బంగ్లాదేశ్ మరియు మయన్మార్ వంటి దేశాలతో 15,200 కి.మీ పొడవు కలిగిన భూ సరిహద్దులను భారతదేశం కలిగియున్నది. భారతదేశము అత్యంత పొడవైన సరిహద్దును బంగ్లాదేశ్‌తో (4156 కి.మీ) మరియు అత్యంత చిన్న సరిహద్దును ఆఫ్ఘనిస్తాన్‌తో (106 కి.మీ) కలిగియున్నది.

భారతదేశానికి మూడువైపులా ఉన్న హిందూమహాసముద్రం, అరేబియా సముద్రం మరియు బంగాళాఖాతముల వలన 6,100 కి.మీ పొడవైన తీరరేఖ కలదు. దీవులతో పాటు లెక్కించినపుడు భారతదేశం యొక్క తీరరేఖ పొడవు మొత్తం 7,516.6 కి.మీ. భారతదేశము మరియు శ్రీలంక దేశాలను “పాక్ జలసంధి” వేరు చేయుచున్నది.

భారతదేశం మరియు ప్రపంచం

భారతదేశము తూర్పు ఆసియా మరియు పశ్చిమ ఆసియాలకు మధ్య, ఆసియా ఖండానికి దక్షిణాగ్రంలో అమరియున్నది. హిందూ మహాసముద్రాంతర జలమార్గాలు పశ్చిమాన ఐరోపా దేశాలతో, తూర్పున ప్రాచ్య దేశాలతో భారతదేశమును అనుసంధానం చేయుట వలన, ప్రపంచదేశాలలో భారతదేశానికి ఒక వ్యూహాత్మక ప్రాతినిధ్యమును కల్పించుచున్నది. భారతదేశపు పశ్చిమ తీరరేఖ పశ్చిమాసియా, ఆఫ్రికా మరియు ఐరోపా దేశాలను కలిపే వంతెనగా; తూర్పు తీరరేఖ ఆగ్నేయ మరియు తూర్పు ఆసియా దేశాలతో సత్సబంధాలను ఏర్పరచెడి వంతెనగా తోడ్పడుచున్నది.

భారతదేశం: ఒక ఉప ఖండం

మయాన్మార్, బంగ్లాదేశ్, పాకిస్తాన్, నేపాల్, భూటాన్ మరియు శ్రీలంక దేశాలతో పాటు భారతదేశం కూడా ఒక ‘ఉపఖండము’గా పిలువబడుతున్నది. భారతభూభాగము

10th_Geography_Unit 01.indd 136 24-03-2023 10:43:56



ఉత్తరం, వాయువ్యం మరియు ఈశాన్యమునందు పలు పర్వతశ్రేణులచే; దక్షిణమునందు సముద్రాలచే ఆసియా నుండి వేరుచేయబడుచున్నది. నైసర్గిక స్వరూపం, శీతోష్ణస్థితి, సహజ అడవులు, ఖనిజాలు, మానవ వనరులు వంటి విభిన్నమైన ఖండాంతర లక్షణాలను కల్గియుండుట వలన, భారతదేశము ఒక "ఉపఖండము"గా చెప్పబడుచున్నది.

1.1 ఉనికి మరియు వ్యాప్తి

భారతదేశము **8°4'** ఉత్తర అక్షాంశం నుండి **37°6'** ఉత్తర అక్షాంశమునకు మరియు **68°7'** తూర్పు దీర్ఘాంశము నుండి **97°25'** తూర్పు దీర్ఘాంశములకు మధ్య ఈశాన్య అర్ధగోళమునందు అమరియున్నది.

భారతదేశపు దక్షిణాగ్ర బిందువుగా (6°45' ఉత్తర అక్షాంశం) చెప్పబడు "పిగ్మాలియన్ పాయింట్" లేదా "ఇందిరా పాయింట్" అండమాన్ మరియు నికోబార్ దీవులందు కలదు. భారతదేశ దక్షిణాగ్రము "కేప్ కామరిన్ (కన్యాకుమారి). ఉత్తరాగ్రము ఇందిరా కోల్. భారతదేశపు వ్యాప్తి ఉత్తరాన జమ్ముకశ్మీరు నందలి "ఇందిరా కోల్" నుండి దక్షిణమున కన్యాకుమారి వరకు **3,214** కి.మీ; అదేవిధంగా, పడమరన గుజరాతులోని "రాణ్ ఆఫ్ కచ్" నుండి, తూర్పున అరుణాచలప్రదేశ్ వరకు **2933** కి.మీ అగును. భారతదేశమునకు మధ్యభాగంలో పయనించు కర్కాటక రేఖ (23°30'N) భారతదేశాన్ని ఉత్తర ఉష్ణమండలము మరియు దక్షిణ అయనరేఖా మండలం అనెడి రెండు అర్ధభాగాలుగా విభజించుచున్నది.

భారతదేశ ప్రామాణిక కాలం (IST)

గుజరాత్ (పడమర) మరియు అరుణాచలప్రదేశ్ (తూర్పు) మధ్యగల దీర్ఘాంశముల వ్యత్యాసం 30°.

అరుణాచలప్రదేశ్ తూర్పు దిశలో ఉండుటచేత, పడమరలోని గుజరాత్ రాష్ట్రం కంటే 2 గంటలు ముందుగానే అక్కడ సూర్యోదయం జరుగుచున్నది. ఇలాంటి కాలమాన వ్యత్యాసాలను నివారించుట కొరకు భారతదేశమంతటా "భారతీయ ప్రామాణిక కాలం

- తూర్పు-పడమర మరియు ఉత్తరం-దక్షిణం దిక్కులవైపు భారత భూభాగ వ్యాప్తి
- ఎక్కువ విస్తీర్ణం మరియు తక్కువ విస్తీర్ణం కలిగియున్న రాష్ట్రాలు.
- అంతర్జాతీయ సరిహద్దులు లేని రాష్ట్రాలు.

10th_Geography_Unit 01.indd 137 24-03-2023 10:43:57

(Indian standard time) లెక్కింపబడుచున్నది. **ప్రధాన దీర్ఘాంశ రేఖ** అయిన **82°30' తూర్పు దీర్ఘాంశరేఖ** భారతదేశం కేంద్రభాగంలోని మీర్జాపూర్ (అలహాబాదు) మీదుగా పయనించుట వలన అదియే భారతదేశ స్థానిక ప్రామాణిక కాలముగా లెక్కింపబడుచున్నది. భారత ప్రామాణిక కాలం గ్రీన్‌విచ్ సరాసరి కాలం (GMT) కంటే 5.30 గం॥ ఎక్కువగా లెక్కింపబడును. పరిపాలనా సౌలభ్యము కొరకు భారతదేశము 28 రాష్ట్రాలు మరియు 8 కేంద్రపాలిత ప్రాంతాలుగా విభజింపబడియున్నది.

మీకు తెలుసా?

ఆంధ్రప్రదేశ్ యొక్క ప్రస్తుత రాజధాని 'అమరావతి'. ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణ చట్టం ప్రకారం, 2024 వరకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల ఉమ్మడి రాజధాని హైదరాబాద్. (చట్టం రూపొందిన నాటి నుండి పది సంవత్సరాల వరకు)

1.2 భారతదేశపు నైసర్గిక విభాగాలు



భారతదేశము ఉత్తరాన గంభీరంగా నిలిచియున్న హిమాలయ పర్వతాలు; దక్షిణాన అందమైన సముద్రతీరాలు; పడమరలో విశాలమైన ఎడారులు; తూర్పున ప్రఖ్యాతిగాంచిన ప్రకృతి రమణీయతలు వంటి విశిష్ట భౌగోళిక స్వరూపాలతో నిండి అగ్రగణ్య దేశముగా విరాజిల్లుతున్నది.

భారతదేశం పలు విభిన్న భౌగోళిక అంశాలతో కూడిన నైసర్గిక స్వరూపాలను కలిగి ఉన్నది. భారతదేశ నైసర్గిక స్వరూపాలను ఐదు ప్రధాన విభాగాలుగా వర్గీకరించవచ్చును. అవి:

1. **ఉత్తర పర్వతాలు**
2. **ఉత్తర మైదానాలు**
3. **ద్వీపకల్ప పీఠభూమి**
4. **తీర మైదానాలు**
5. **దీవులు (ద్వీపములు)**

ఉత్తర పర్వతాలు

హిమాలయ పర్వతాలు (ఉత్తర పర్వతాలు) అనునవి ప్రపంచపు అతి ఎత్తైన మరియు నిత్య నూతన పర్వతశ్రేణుల సముదాయము. భూపటలమునందలి భూ పలకాల కదలిక వలన, ముడతలు ఏర్పడిన ఫలితంగా పలు మిలియన్ల సంవత్సరాలకు ముందు హిమాలయపర్వతాలు ఏర్పడెను. హిమాలయాలు పడమరన సింధూ లోయ నుండి తూర్పున బ్రహ్మపుత్ర నదీలోయ వరకు దాదాపు 2,500 కి.మీ దూరం పొడవుతో వ్యాపించియున్నవి. ఇవి కాశ్మీర్ నుండి 500 కి.మీ వెడల్పుతో ప్రారంభమై, అరుణాచల్ ప్రదేశ్ వరకు 200 కి.మీ వెడల్పు వ్యాపించి యున్నవి. **"ప్రపంచపు పై కప్పు"** అని పిలవబడు పామీర్ పీఠభూమి, హిమాలయాలు మరియు మధ్య ఆసియాలోని ఎత్తైన పర్వతశ్రేణులను కలుపుచున్నది. పామీరు పీఠభూమి నుండి హిమాలయ పర్వతాలు విల్లువంటి ఆకారంతో తూర్పునకు వ్యాపించియున్నది. "హిమాలయ" అను సంస్కృత పదమునకు **"మంచు నివాసము** (The Abode of Snow) అని అర్థము. భారతదేశానికి సహజ రక్షణ గోడగా ఉంటున్న ఉత్తర పర్వతాలను మూడు విభాగాలుగా వర్గీకరించవచ్చును. అవి:

1) **ట్రాన్స్ హిమాలయ పర్వతాలు**
2) **హిమాలయ పర్వతాలు**
3) **పూర్వాంచల్ పర్వతాలు**.

మీకు తెలుసా?

ప్రపంచములోనే అత్యంత ప్రాచీన ముడుత పర్వతాలు "ఆరావళి పర్వత శ్రేణులు".



1. ట్రాన్స్ హిమాలయ పర్వతాలు

ట్రాన్స్ హిమాలయ పర్వతాలను "పశ్చిమ హిమాలయాలు" అని కూడా పిలుస్తారు. ఇవి జమ్మూ-కాశ్మీరులోనూ, టిబెట్ పీఠభూమిలోను వ్యాపించియున్నవి. టిబెట్ పీఠభూమిలో ఎక్కువగా వ్యాపించి ఉండుట వలన వీటికి "టిబెట్ హిమాలయాలు" అను పేరు కూడా కలదు. ఇది తూర్పు, పశ్చిమ సరిహద్దులందు 40 కి.మీ వెడల్పును; కేంద్ర భాగంలో 225 కి.మీ వెడల్పును కలిగి ఉంటాయి. ఈ ప్రాంతాల్లోని శిలలు తృతీయ శిలలు (Tertiary granite) అనబడు సముద్రతరంగాల అవక్షేప శిలలతో నిర్మితమై ఉండును. ఇవి పాక్షికంగా రూపాంతర శిలలను కలిగి, హిమాలయ పర్వతాల ప్రధాన అక్షముగా రూపొందియున్నవి. జస్కర్, లడక్, కైలాస్ మరియు

10th_Geography_Unit 01.indd 138 24-03-2023 10:43:57



కారకోరం అనునవి హిమాలయాల్లో గల ముఖ్యమైన పర్వత పంక్తులు.

2. హిమాలయాలు

ఇవి ఉత్తర పర్వతాలందు విశాల భూభాగమంతటా వ్యాపించియున్న లేత ముడత పర్వతాలగును. ఉత్తర దిశలోని అంగారా, దక్షిణదిశలోని గోండ్వానా భూఫలకాలు ఒకదానితో ఒకటి ఢీకొన్న సమయంలో అధిక పీడనం ఏర్పడి, టెతీస్ సముద్రము, ముడతలుగా రూపాంతరం చెందుట వలన హిమాలయాలు రూపొందినవి. హిమాలయాలలో ఉన్న పర్వతశ్రేణులు మూడు రకాలు: ***(i)* మహా హిమాలయాలు**

10th_Geography_Unit 01.indd 139 24-03-2023 10:43:58


భారతదేశం - నైసర్గిక స్వరూపాలు
N
W
E
S
హిమాలయ పర్వతాలు
సింధూ నది
గంగా నది
బ్రహ్మపుత్ర నది
గోదావరి నది
కృష్ణా నది
నర్మదా నది
తపతి నది
మహానది
కావేరి నది
పెన్నా నది
తుంగభద్ర
సట్లెజ్ నది
బియాస్ నది
రావి నది
చీనాబ్ నది
జీలం నది
సింధూ నది
సాబర్మతి నది
మాహీ నది
దామోదర్ నది
సోన్ నది
చంబల్ నది
బెట్వా నది
కోసి నది
సాంగ్పో నది
కర్ణాలి నది
శారదా నది
యమునా నది
ఘగ్గర్ నది
సట్లెజ్ నది
సింధూ నది
కిషన్ గంగా
సింధూ నది
సింధూ నది
సింధూ నది

(హిమాద్రి), *(ii)* లఘు హిమాలయాలు (హిమాచల్) *(iii)* సివాలిక్ పర్వతాలు (బాహ్య హిమాలయాలు)

మీకు తెలుసా?

- హిమాలయాలు ఎత్తైన పలు పర్వత శిఖరాలకు పుట్టినిల్లు.
- ప్రపంచంలోనే ఎత్తయిన చాలా శిఖరాలన్నియూ హిమాలయాలలోనే ఉన్నాయి.
- ప్రపంచంలోని ఎత్తైన 14 శిఖరాలలో 9 శిఖరాలు హిమాలయాలలో ఉన్నాయి.

(i) మహా హిమాలయాలు లేదా హిమాద్రి

లఘు హిమాలయాలకు ఉత్తరంగా మహా హిమాలయాలు ఉన్నత కుడ్యంలా అమరియున్నవి. వీటి సరాసరి వెడల్పు 25 కి.మీ మరియు సరాసరి ఎత్తు 6,000 మీ. లఘు హిమాలయాలు మరియు సివాలిక్ పర్వతాల కంటే ఇవి తక్కువ వర్షపాతాన్ని పొందుచున్నవి. ఇతర పర్వత శ్రేణులతో పోల్చినపుడు మహా హిమాలయాలపై భౌతిక శైథిల్యం యొక్క ప్రభావం ఎక్కువగా ఉన్నది. హిమాలయాల్లోని ఎత్తైన శిఖరాలన్నియూ ఈ పర్వతాల్లోనే అమరియున్నవి. వీటిలో ముఖ్యమైనవి మౌంట్ ఎవరెస్ట్ (8,848 మీ) మరియు కాంచన జంగ (8,586 మీ). మౌంట్ ఎవరెస్ట్ నేపాల్‌లోను; కాంచనజంగ నేపాల్ మరియు సిక్కింలకు మధ్య అమరియున్నది. మహా హిమాలయాలు అవిచ్ఛిన్న పర్వత శ్రేణులుగా రూపొందియున్నవి. మహా హిమాలయాలు శాశ్వతంగా మంచుతో కప్పబడి ఉంటాయి. కావున ఈ ప్రాంతంలో హిమనీనదాలు (glaciers) ఎక్కువగా ఉంటాయి. ఉదాహరణ: **గంగోత్రి, యమునోత్రి మరియు సియాచిన్.**

(ii) లఘు హిమాలయాలు లేదా హిమాచల్

ఇవి హిమాలయ పర్వతాలకు మధ్య భాగంలో అమరియున్న పర్వత శ్రేణులు. వీటి ఎత్తు 3, 700 మీ నుండి 4,500 మీ. మరియు వెడల్పు 80 కి.మీ. లఘు హిమాలయ పర్వతశ్రేణులందు పలకరాయి, సున్నపురాయి మరియు శిలాస్ఫటికం (క్వార్ట్‌జైట్) వంటి శిలలు లభించును. అధిక వర్షపాతం, అటవీ నిర్మూలన, పట్టణీకరణం వంటి కారణాల వల్ల ఈ శ్రేణులయందు అధిక క్రమక్షయము (మట్టి కోత) ఏర్పడుచున్నది.లఘు హిమాలయ శ్రేణియందు పీర్‌పంజల్, దౌలాదార్ మరియు మహాభారత్ అనెడి పర్వత శిఖరాలు కలవు. **సిమ్లా, ముస్సోరి, నైనిటాల్, అల్మోరా, రాణీఖట్ మరియు దార్జిలింగ్** వంటి ముఖ్య వేసవి విడిది కేంద్రాలు హిమాలయ పర్వతశ్రేణులందు కలవు.

- హిమాలయాలలోని ప్రధాన కనుమలు కారకోరం కనుమ (జమ్మూ-కాశ్మీర్); జోజిలా కనుమ, షిప్కిలాకనుమ (హిమాచల్ ప్రదేశ్); బోంబ్డిలా కనుమ (అరుణాచలప్రదేశ్); నాదలా కనుమ మరియు జలిప్లా కనుమ (సిక్కిం).
- పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్‌ను అనుసంధానం చేయునట్టి కైబెర్ కనుమ; పాకిస్తాన్‌లోని బోలన్ కనుమ అనునవి భారత ఉపఖండంలోని ముఖ్యమైన కనుమలు.

(iii) సివాలిక్ పర్వతాలు (లేదా) బాహ్య హిమాలయాలు

జమ్మూ కాశ్మీరు నుండి అస్సాం వరకు వ్యాపించి ఉన్న పర్వతశ్రేణులకు "సివాలిక్ పర్వతాలు" అని పేరు. వీటిలోని కొంతభాగం హిమాలయ నదులు ఏర్పరిచిన నదీ అవక్షేపముల వలన రూపొందియున్నవి. 900-1100 మీ ఎత్తు గల సివాలిక్ కొండల సరాసరి ఔన్నత్యము (ఎత్తు) 1000 మీ. ఈ పర్వతాలు తూర్పున 10 కి.మీ వెడల్పుతో ప్రారంభమై పడమరలో 50 కి.మీ వెడల్పు వరకు వ్యాపించియున్న విచ్ఛిన్న పర్వతశ్రేణులు. ఇరుకైన పొడవాటి లోయలు, లఘు హిమాలయాలకు మరియు బాహ్య హిమాలయాలకు మధ్యభాగంలో అమరియున్నవి. వీటిని తూర్పు ప్రాంతంలో "డ్యూన్లు" (DUNES) అనియూ, పశ్చిమ ప్రాంతంలో "డ్యూయర్‌లు" (DUERS) అనియూ పిలుస్తారు. ఇవి మానవ నివాసాలకు అనుకూలమైన ప్రదేశాలు.

3. పూర్వాంచల్ పర్వతాలు

ఈశాన్య రాష్ట్రాలందు వ్యాపించియున్న, హిమాలయాలకు తూర్పు వైపు గల పర్వత శాఖలకు "పూర్వాంచల్ పర్వతాలు" అని పేరు. వీటి గరిష్ట భాగం భారతదేశం మరియు మయన్మార్ సరిహద్దుల్లో, మిగిలిన భాగం భారతదేశం లోపల అమరియున్నది. డాఫ్లా పర్వతాలు, అబార్ పర్వతాలు, మిష్మి పర్వతాలు, పటకైబం పర్వతాలు, నాగా పర్వతాలు, మణిపూర్ పర్వతాలు, మిజోపర్వతాలు, త్రిపుర పర్వతాలు, మిఖిర్ పర్వతాలు, గారో పర్వతాలు, కాశీ పర్వతాలు మరియు జయంతియా పర్వతాలు మొదలగు అన్నింటినీ చేర్చి "పూర్వాంచల్ పర్వతాలు" అని పిలుస్తారు.

హిమాలయాల ముఖ్యత్వం

- హిమాలయాలు నైరుతి రుతుపవనాలను అడ్డగించుట ద్వారా ఉత్తర భారతదేశమునకు అధిక వర్షపాతాన్ని అందించుచున్నది.
- భారత ఉపఖండానికి హిమాలయాలు "సహజ రక్షణ గోడ"గా నిలిచి ఉన్నాయి.

10th_Geography_Unit 01.indd 141 24-03-2023 10:43:58

- సింధు, గంగ, బ్రహ్మపుత్ర వంటి జీవనదులకు హిమాలయాలే జన్మస్థానము.
- ఉత్తర పర్వతములు ప్రకృతీ రమణీయత కల్గిన హిమాలయ పర్వతాలు "యాత్రికుల భూతల స్వర్గం"గా విరాజిల్లుతున్నది.
- అమరనాథ్, కేదార్‌నాథ్, బద్రీనాథ్ మరియు వైష్ణోదేవి ఆలయం వంటి పుణ్యక్షేత్రాలు; పలు వేసవి విడిది కేంద్రాలు హిమాలయాలందు కలవు.
- అటవీ ఆధారిత పరిశ్రమలకు హిమాలయాలు ప్రధాన వనరులు.
- హిమాలయాలు మధ్య ఆసియా నుండి వీచెడి శీతల పవనాలను అడ్డగించుట ద్వారా భారతదేశమును తీవ్రమైన చలి బారినుండి కాపాడుతున్నాయి.
- హిమాలయాలు జీవవైవిధ్యతకు (rich biodiversity) పుట్టినిల్లుగా వర్ధిల్లుచున్నది.

ఉత్తర మైదానాలు

ఉత్తర పర్వతాల దక్షిణభాగం నుండి ప్రారంభమగు "ఉత్తర మైదానాలు", ఉత్తర భారతదేశంనందలి ఏడు రాష్ట్రాలందు వ్యాపించియున్నవి. సింధు, గంగ, బ్రహ్మపుత్ర నదీ ప్రవాహాల అవక్షేపాలను కలిగిన ఉత్తర మైదానాలు ప్రపంచంలోనే అత్యంత సారవంతమైన భూములు. ఇవి 2,400 కి.మీ పొడవును; తూర్పు నుండి పడమర వైపు 240 మీ నుండి 320 కి.మీ వెడల్పును కలిగి, 7 లక్షల చదరపు కి.మీ విస్తీర్ణంలో వ్యాపించియున్నది.

భారతదేశ ఉత్తర మైదానాలు ఎత్తుపల్లాలులేని సమతల మైదానభూములు. ఇవి హిమాలయాల నదులు మరియు వింధ్య పర్వత నదీ ప్రవాహ ప్రక్రియల ఫలితంగా ఏర్పడిన మైదానాలగును. ఈ నదులు హిమాలయ పర్వత పాదాలు మరియు వరద మైదానాల వెంబడి భారీ అవక్షేపాలను నిక్షేపించియున్నవి. ఈ నదీ నిక్షేప మైదానాల యొక్క గుణాత్మక ధర్మములను బాబర్ మైదానాలు, తరాయ్ భూఖండం, భాంగర్ మైదానాలు, ఖాదర్ మైదానాలు మరియు నదీముఖ మైదానాలుగా విభజించవచ్చును.

అ) బాబర్ మైదానం

హిమాలయాల నదులు నిక్షేపించిన వివిధ అవక్షేపాలు మరియు కంకర శిలలచే 'బాబర్ మైదానం' రూపొందెను. ఈ భూములు అధిక శిలారంధ్రాలను కలిగియుండుట వలన, ఇచ్చట ప్రవహించుచుండిన సెలయేర్లు కాలక్రమేణా కనుమరుగయ్యెను. ఇది సివాలిక్ పర్వతాలకు దక్షిణ భాగంలో, పడమర నుండి తూర్పునకు (జమ్ము నుండి అస్సాం వరకు) 8 కి.మీ నుండి 15 కి.మీ వెడల్పుతో వ్యాపించియున్నది. లోతుగా వ్యాపించెడి వేర్లు కలిగిన మహావృక్షాలతో నిండియున్న ఈ ప్రాంతం వ్యవసాయమునకు అనుకూలమైనది కాదు.

ఆ) తరాయ్ భూఖండం (The Tarai Tract)

తరాయ్ భూఖండము అధిక తేమ కలిగి అడవుల పెరుగుదలకు, వన్యమృగాల నివాసానికి అనుగుణంగా ఉన్న ప్రాంతమగును. ఇది బాబర్ మైదాన ప్రాంతానికి దక్షిణం వైపున దాదాపు 15 కి.మీ నుండి 30 కి.మీ వెడల్పుతో వ్యాపించియున్నది. తూర్పున గల బ్రహ్మపుత్ర లోయలోని అధిక వర్షపాతం వలన ఈ ప్రాంతం విస్తారంగా కనబడుచున్నది. పలు రాష్ట్రాల్లోని తరాయ్ భూఖండ ప్రదేశాలు వ్యవసాయం కొరకు నాశనం చేయబడుతున్నాయి.

ఇ) భాంగర్ మైదానాలు

భారతదేశ గొప్ప మైదానాల్లోని భాంగర్ ఒండ్రు నిక్షేపాలను పుష్కలంగా కలిగి ఉన్న ప్రాంతమగును. ఈ ఒండ్రు నిక్షేపాలు పాతకాలపు ఒండలి మట్టిచే రూపొందినదగును. వరద ప్రవాహాలు ఏర్పడని ఉన్నత ప్రాంతాలలో గల ఈ మైదానాలు పచ్చి ఆకుపెంట, నల్లరేగడి మట్టి, పరివాహక వసతులను, వ్యవసాయానికి అనువైన భూమిని కలిగియున్నది.

ఈ) ఖాదర్ మైదానాలు

నదీముఖ ద్వారములందు ఏర్పడు పొడవాటి నదీ అవక్షేపప్రాంతానికి 'ఖాదర్ మైదానం' లేదా 'బెట్‌ల్యాండ్' అని పేరు. ఈ ప్రాంతంలో ప్రతి సంవత్సరం వర్షాకాలంలో కొత్తగా ఒండ్రు నిక్షేపాలు చేరుచుండును. ఖాదర్ మైదాన భూములు ఇసుక, బంకమన్ను, బురద మరియు ఒండలి మన్నుతో నిండియున్న సారవంతమైన భూములు.

ఉ) నదీముఖ మైదానాలు (డెల్టా మైదానాలు)

ఖాదర్ మైదానాలకు అవతల కాననగు "డెల్టా మైదానములు" గంగానదీ పరివాహక ప్రాంతంలో 1.9 లక్షల చ.కి.మీ విస్తీర్ణంలో వ్యాపించియున్నది. నదుల వేగం తక్కువగా ఉండడం వలన ఈ ప్రాంతంలో నదీ నిక్షేప నిల్వలు అధికంగా ఉండును. పురాతన ఒండ్రు బురద, క్రొత్త ఒండ్రు బురద మరియు చిత్తడి నేలతో డెల్టా మైదానాలు నిండి ఉంటాయి. డెల్టా మైదానాలందలి ఉన్నత భూములను "చార్స్ (Chars)" అనియూ, చిత్తడి నేల ప్రాంతమును 'బిల్స్ (Bils')' అనియూ పిలుస్తారు.

నదీ అవక్షేపాలు మరియు భూగోళిక స్వరూపాలను ఆధారం చేసుకొని భారతదేశ ఉత్తర మైదానాలను నాలుగు ముఖ్యమైన ప్రాంతాలుగా విభజించవచ్చును. అవి:

1) రాజస్థాన్ మైదానాలు: ఆరావళి పర్వత శ్రేణులకు పడమరగా దాదాపు 1,75,000 చ.కి.మీ విస్తీర్ణంలో వ్యాపించియున్న భూభాగానికి "రాజస్థాన్ మైదానము" అని పేరు. ఇవి అంతరించిపోయిన లూనీ మరియు సరస్వతీ నదుల

10th_Geography_Unit 01.indd 142 24-03-2023 10:43:58

నిక్షేపాలతో రూపొందెను. ఈ మైదానమునందు పలు ఉప్పునీటి సరస్సులు కలవు. వీటిలో ముఖ్యమైనది జైపూర్ దగ్గరలోని సంబర్ ఉప్పునీటి సరస్సు (పుష్కర్ సరస్సు).

భారతదేశంలోని థార్ ఎడారిని భారతదేశపు గొప్ప ఎడారి అని పిలుస్తారు. థార్ ఎడారి భారత ఉపఖండానికి వాయువ్య దిశలో అత్యంత బ్రహ్మాండమైన భూభాగమునందు 2,00,000 చ.కి.మీ విస్తీర్ణంలో వ్యాపించి, భారతదేశానికి, పాకిస్తానుకు మధ్య సహజ సరిహద్దుగా అమరియున్నది. ఇది ప్రపంచపు 7వ అతిపెద్ద ఎడారిగానూ, 9 వ అతిపెద్ద ఉప-అయన రేఖామండల ఎడారిగాను ఖ్యాతిని పొందియున్నది.

థార్ ఎడారి ఆరావళి పర్వతశ్రేణులకు పశ్చిమ దిశలో రాజస్థాన్ రాష్ట్రంలో 2/3 భూభాగంలో విస్తరించియున్నది. థార్ ఎడారిని వాస్తవిక ఎడారి ప్రాంతం (మరు స్థలి) మరియు అర్ధఎడారి ప్రాంతం(భాంగర్) అని రెండుగా వర్గీకరించవచ్చును. థార్ ఎడారియందు అసంఖ్యాకమైన ఇసుక దిబ్బలు మరియు ఉప్పు నీటి సరస్సులు ఉన్నాయి.

2) **పంజాబ్ -హర్యానా మైదానాలు:** భారతదేశ గొప్ప ఎడారికి ఈశాన్య భాగంలో 1.75 లక్షల చ.కి.మీ విస్తీర్ణంలో పంజాబ్-హర్యానా మైదానం వ్యాపించియున్నది. ఇది సట్లెజ్, బియాస్ మరియు రావీ నదీ అవక్షేప ప్రక్రియల వలన ఏర్పడినది. ఇది ఒక నదీ-సంగమ స్థలం (జల విభజన మేట doab) అగుటవలన గంగ-యమున; యమున-సట్లెజ్ నదీ జలాలను వేరుచేయుచున్నది.

3) **గంగా మైదానం:** గంగా మైదానం అనునది 3.75 లక్షల చ.కి.మీ విస్తీర్ణంతో పడమర యమున నది నుండి తూర్పున బంగ్లాదేశ్ వరకు వ్యాపించియున్న విశాలమైన మైదానమగును. గంగా నది మరియు దాని ఉపనదులైన గాగ్రా, గండక్, కోసి, యమున, చంబల్, బెట్వా మొదలగు నదీ అవక్షేపాలను, భారీ ఒండ్రు నిక్షేపాలను కల్గిన గంగా మైదానం భారతదేశపు అత్యంత పొడవైన, అతిపెద్ద మైదానముగా ప్రసిద్ధి గాంచినది. గంగా మైదానమంతయూ (ఉన్నత, మధ్య మరియు దిగువ మైదానం) తూర్పు మరియు ఆగ్నేయాలవైపు వాలుగా అమరియున్నది.

4) **బ్రహ్మపుత్ర మైదానం:** బ్రహ్మపుత్ర మైదాన ప్రధాన భాగం అస్సాంనందు వ్యాపించియున్నది. ఉత్తర మైదానాలకు తూర్పు వైపున బ్రహ్మపుత్ర నదీ నిక్షేపాల వలన ఏర్పడిన మైదాన ప్రాంతమే బ్రహ్మపుత్ర మైదానం. దీని వైశాల్యం 56,275 చ.కి.మీ. ఈ మైదానము విశాలమైన ఒండ్రు వీవనలను (alluvial fans), చిత్తడినేల అరణ్యాలను కలిగియున్నది.

ద్వీపకల్ప పీఠభూములు

ద్వీపకల్ప పీఠభూమి ప్రాంతం గొప్ప ఉత్తర మైదానాలకు దక్షిణమున కలదు. భారతదేశం యొక్క అత్యంత పెద్ద భౌగోళిక స్వరూపముగా చెప్పబడుచున్న ద్వీపకల్ప పీఠభూమి యొక్క వైశాల్యం 16 లక్షల చ.కి.మీ. (భారతదేశ వైశాల్యంలో సగభాగం) అత్యంత పురాతన శిలలతో నిండియున్న ద్వీపకల్ప పీఠభూమి, చిన్న చిన్న పర్వతాలు, పీఠభూములు మరియు పర్వత శ్రేణులు వంటి పలు భూస్వరూపాలను కలిగియున్నది.

ద్వీపకల్ప పీఠభూమికి వాయువ్య భాగంలో ఆరావళి పర్వతాలు; ఉత్తరం మరియు ఈశాన్యంలో బుందేల్‌ఖండ్ ఉన్నత భూములు, కైమూర్ పర్వతాలు మరియు రాజమహల్ పర్వతాలు సరిహద్దులుగా కలవు. అదేవిధంగా తూర్పున తూర్పుకనుములు, పడమర దిశలో పశ్చిమ కనుమలు సరిహద్దులుగా ఉన్నవి. ద్వీపకల్ప పీఠభూమి యొక్క ప్రధాన శిఖరభాగపు ఎత్తు సముద్రమట్టం నుండి 600 మీ. **ద్వీపకల్ప పీఠభూమిలో ఉన్న ఎత్తైన శిఖరము ఆనైములై పర్వతాల్లోని ఆనైముడి శిఖరం.** దీని ఎత్తు 2,695 మీ. ద్వీపకల్ప పీఠభూమి తూర్పు వైపు ఏటవాలుగా అమరియున్నది.ఇది అత్యంత ప్రాచీన కాలంనాటి గోండ్వానా భూభాగంలోని ఒక భాగము. ప్రాచీన నదుల ప్రవాహం వలన లోతులేని విశాలమైన లోయలు ద్వీపకల్ప పీఠభూమి ప్రాంతంలో ఎక్కువగా ఏర్పడి ఉన్నాయి.

ద్వీపకల్ప పీఠభూమిని నర్మదానది రెండుగా విభజించుచున్నది. నర్మద నదికి ఉత్తర భాగమును 'మధ్య ఉన్నత భూములు' అనియూ, దక్షిణభాగమును 'దక్కను పీఠభూమి' అని పిలుస్తారు. వింధ్య పర్వతాలకు దక్షిణమున ప్రవహించెడి మహానది, గోదావరి, క్రిష్ణా నది మరియు కావేరి వంటి ప్రధాన నదులన్నియు తూర్పుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలియుచున్నవి. వింధ్య పర్వతాలకు దక్షిణాన గల నర్మద మరియు తపతి నదులు మాత్రం పడమర దిశగా ప్రవహించి అరేబియా సముద్రంలో కలుస్తాయి. దీనికి ప్రధాన కారణం ఆ ప్రాంతంలో విదీర్ణలోయ (rift valley) ఉండుటయే.

అ) మధ్య ఉన్నత భూములు

నర్మద నదికి, ఉత్తర మైదానాలకు మధ్య అమరియున్న ఉన్నత భూములను మధ్య ఉన్నత భూములుగా పిలుస్తారు. ఈ భూములకు పడమర నుండి వాయువ్యం చివరి భాగం వరకు ఆరావళి పర్వతాలు వ్యాపించి ఉన్నవి. గుజరాత్ నుండి ప్రారంభమై, రాజస్థాన్ ద్వారా ఢిల్లీ వరకు 700 కి.మీ దూరం వాయువ్యదిశలో వ్యాపించియున్న ఆరావళి పర్వతాలు

10th_Geography_Unit 01.indd 143 24-03-2023 10:43:58

నైరుతిలో 1,500 మీ ఎత్తును, ఢిల్లీ వద్ద 400 మీ ఎత్తును కలిగి ఉన్నాయి. **ఆరావళి పర్వత శ్రేణిలోని అత్యంత ఎత్తైన శిఖరము "గురుశిఖర్".** దీని ఎత్తు 1,722 మీ.

మధ్య ఉన్నత భూములకు పడమరగా వున్న భూభాగానికి "మాళ్వా పీఠభూమి" అని పేరు. ఇది ఆరావళి పర్వతాలకు నైరుతి దిక్కు నుండి ప్రారంభమై వింధ్య పర్వత శ్రేణుల ఉత్తరదిక్కు వరకు వ్యాపించి ఉన్నది. ఈ ప్రాంతంలో ప్రవహించెడి చంబుల్, బెట్వా మరియు కెన్ నదులు 'యమున' నదిలో కలియుచున్నాయి. తూర్పున మాళ్వా పీఠభూమి వరకు వ్యాపించిన మధ్య ఉన్నత భూములకు **"బుందేల్‌ఖండ్"** అని పేరు. బుందేల్ ఖండ్‌కు తర్వాత గల ప్రాంతానికి "బాగల్ ఖండ్" అని పేరు. మధ్య ఉన్నత భూములకు ఈశాన్య భాగంలో చోటా–నాగపూర్ పీఠభూమి ఉన్నది. ఇది జార్ఖండులోని ఎక్కువ ప్రాంతాలందు మరియు ఒడిస్సా, పశ్చిమ బెంగాల్, బీహార్, చత్తీస్‌ఘఢ్ రాష్ట్రాల్లో కొంత భూభాగములందు వ్యాపించియున్నది. ఈ పీఠభూమి ప్రాంతం ముడి ఇనుము మరియు నేలబొగ్గు వంటి అపార ఖనిజ వనరులను కలిగి ఉన్నది.

ఆ) దక్కను పీఠభూమి

విశాలమైన భారతదేశ పీఠభూములందు ఎంతో పెద్దది మరియు విశిష్ట భౌగోళిక లక్షణాలను కలిగిన భూభాగము "దక్కను పీఠభూమి". ఇది త్రిభుజాకారంగా అమరియున్నది. దీని ఒక భుజము తూర్పు కనుమల ద్వారా ప్రయాణించి కన్యాకుమారి నుండి రాజమహల్ పర్వతాల వరకు వ్యాపించి ఉన్నది. రెండవ భుజము సాత్పురా పర్వత శ్రేణి, మహాదేవ పర్వతాలు, మైకాల్ పర్వతశ్రేణి మరియు రాజమహల్ పర్వతాలందు విస్తరించియున్నది. మూడవ భుజము పశ్చిమ కనుమల వరకు వ్యాపించియున్నది. దక్కను పీఠభూమి యొక్క వైశాల్యం 7 లక్షల చ.కి.మీ. సముద్రమట్టం నుండి దీని ఎత్తు 500 మీ నుండి 1000 మీ వరకు కలదు.

1. పశ్చిమ కనుమలు (Western Ghats): ద్వీపకల్ప పీఠభూమికి పశ్చిమ అగ్రములో నుండు కనుమలకు "పశ్చిమ కనుమలు" అని పేరు. ఇవి అరేబియా సముద్ర తీరానికి సమాంతరంగా వ్యాపించియున్నవి. పశ్చిమ కనుమలకు ఉత్తరముగా నున్న భూభాగానికి 'సహ్యాద్రి' అని పేరు. సహ్యాద్రి పర్వతాల ఎత్తు ఉత్తరం నుండి దక్షిణం వైపు వెళ్ళేకొలది అధికరించుచుండును. ఆనైమలై, యాలగిరి కొండలు మరియు పళని కొండలు సంగమ స్థలం వద్ద ఆనైముడి శిఖరం ఉన్నది. పళని కొండలలో "కొడైకెనాల్" అనెడి ప్రకృతీ రమణీయమైన 'పర్వత విడిది కేంద్రం' కలదు.

2. తూర్పు కనుమలు (Eastern Ghats): దక్కను పీఠభూమికి తూర్పు అగ్రమునందు నైరుతి నుండి ఈశాన్యం వరకు వ్యాపించియున్న పర్వతాలకు 'తూర్పు కనుమలు' అని పేరు. వీటిని "పూర్వాద్రి" అని కూడా పిలుస్తారు. కర్ణాటక మరియు తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న నీలగిరి కొండల వద్ద తూర్పు కనుమలు మరియు పశ్చిమ కనుమలు కలియును. తూర్పు కనుమలు పశ్చిమ కనుమల వలె అవిచ్ఛిన్న పర్వతశ్రేణులు కావు. ఇవి మహానది, గోదావరి, క్రిష్ణా, పెన్నారు మరియు కావేరీ నదీ ప్రవాహాల వల్ల క్రమక్షయం గావింపబడి, విచ్ఛిన్న పర్వతాలుగా కనపడుతున్నాయి.

తీర మైదానాలు

భారతదేశ ద్వీపకల్ప పీఠభూమి ఉత్తరం నుండి దక్షిణంగా ఇరుకైన, వివిధ వెడల్పులను కలిగియున్న పశ్చిమతీర మైదానాలు మరియు తూర్పు తీర మైదానాలతో ఆవరించబడి ఉన్నది. ఈ తీర మైదానాలు నదీ అవక్షేపములు మరియు సముద్రతరంగాల క్రమక్షయం మరియు నిక్షేప ప్రక్రియల ఫలితంగా ఏర్పడెను. భారతదేశ తీరమైదానాలను రెండుగా వర్గీకరించవచ్చును అవి: 1) పశ్చిమ తీర మైదానాలు 2) తూర్పు తీర మైదానాలు.

1. పశ్చిమ తీర మైదానాలు

పశ్చిమ కనుమలు మరియు అరేబియా సముద్రానికి మధ్య గల మైదానాలకు "పశ్చిమ తీర మైదానాలు" అని పేరు. ఇవి ఉత్తరాన "రాన్ ఆఫ్ కచ్" నుండి దక్షిణాన "కన్యాకుమారి" వరకు 10 నుండి 80 కి.మీ వెడల్పుతో వ్యాపించియున్నది. పశ్చిమ తీర మైదాన ప్రాంతము ఇసుక తీరములు, ఇసుక దిన్నెలు, లగూన్లు, ఒండ్రు దిబ్బలు, నదీముఖ నీటికయ్యలు మరియు అవశిష్ట పర్వతాలు వంటి స్వరూపాలతో నిండియున్నది. పశ్చిమ తీర మైదానం యొక్క ఉత్తర భాగమును "కొంకణ తీరం", మధ్య భాగమును "కెనరా తీరం" అని పిలుస్తారు. 550 కి.మీ పొడవు, 20-100 కి.మీ వెడల్పు కలిగియున్న దక్షిణతీర మైదాన ప్రాంతానికి 'మలబార్ తీరం' అని పేరు. ఈ తీరం పూర్తిగా ఇసుక దిబ్బలతో ఏర్పడియున్నది. ఈ తీరం వెంబడి లోతులేని లగూన్లు మరియు ఉప్పునీటి కయ్యలు అసంఖ్యాకంగా ఉన్నాయి. పశ్చిమ తీర మైదానాలలో ఉన్న ప్రఖ్యాత ఉప్పునీటి సరస్సు 'వేంబనాడ్ సరస్సు'.

2. తూర్పు తీరమైదానాలు

తూర్పు కనుమలు మరియు బంగాళాఖాతముల మధ్య పశ్చిమ బెంగాలు, ఒడిస్సా, ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాల తీరం వెంబడి వ్యాపించియున్న మైదానాలను

10th_Geography_Unit 01.indd 144 24-03-2023 10:43:58

తూర్పు తీర మైదానాలు అని పిలుస్తారు. ఇవి తూర్పు దిశగా ప్రవహించెడి నదుల నిక్షేప ప్రక్రియల ఫలితంగా రూపొందెను. క్రొత్త ఒండ్రు నిక్షేపాలతో ఈ తీరం నిండియున్నది. మహానది మరియు క్రిష్ణా నదుల మధ్యగల ఉత్తర తీర ప్రాంతమును'ఉత్తర సర్కారులు' అనియూ; క్రిష్ణా మరియు కావేరీ నదుల మధ్య గల దక్షిణ తీరప్రాంతాన్ని "కోరమాండల్ తీరం" అని పిలుస్తారు. తూర్పు తీర ప్రాంతమగు చెన్నైలో గల 'మెరీనా తీరం' ప్రపంచంలోని రెండవ అతిపెద్ద తీరమగును. మహానది డెల్టాకు వాయువ్యంలోని 'చిల్కా సరస్సు(ఒడిస్సా) భారతదేశంలో ఉన్న అతిపెద్ద ఉప్పునీటి సరస్సు. గోదావరి, క్రిష్ణా నది డెల్టాల మధ్య గల "కొల్లేరు సరస్సు", ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాల సరిహద్దుల్లో ఉన్న "పులికాట్ సరస్సు" తూర్పు తీర మైదానాలలో అమరియున్నవి.

ద్వీపములు

భారతదేశమునందు అండమాన్ నికోబార్ దీవులు; లక్షదీవులు అనబడు రెండు ప్రసిద్ధ ద్వీప సముదాయాలు ఉన్నాయి. 572 దీవులను కలిగిన అండమాన్ నికోబార్ ద్వీపములు బంగాళాఖాతంలోను; 27 దీవులను కలిగిన లక్షదీవులు అరేబియా సముద్రంలోను అమరియున్నవి. అండమాన్ నికోబార్ దీవులు భూఫలకాల చలనము మరియు అగ్నిపర్వత విస్ఫోటనాల వల్ల ఏర్పడినవి. భారతదేశపు ఒకే ఒక క్రియాశీల అగ్నిపర్వతం ఉన్న "బారన్‌దీవి" అండమాన్ నికోబార్ దీవులందు కలదు. అరేబియా సముద్రంలోని లక్షదీవులన్నియు ప్రవాళభిత్తికల (పగడములు) ప్రక్రియల వలన రూపొందించినవగును.

అ) అండమాన్ నికోబార్ దీవులు

అండమాన్ దీవులు సముద్రాంతర్గత పర్వతాల ఉపరితల భాగములగును. భూమధ్యరేఖకు దగ్గరగా అమరియుండుట; సంవత్సరమంతయూ అత్యధిక శీతోష్ణ పరిస్థితులను కలిగియుండుట వలన అండమాన్ దీవులందు దట్టమైన అడవులు కాననగును. అండమాన్ దీవుల వైశాల్యము 8,249 చ.కి.మీ. అండమాన్ దీవుల సమూహమును రెండుగా విభజింపవచ్చును. అవి: 1) ఉత్తర దీవుల ప్రాంతము – అండమాన్ దీవులు 2) దక్షిణ దీవుల ప్రాంతము–నికోబార్ దీవులు. భారతదేశ భౌగోళిక విశిష్టతలో అండమాన్–నికోబార్ దీవులు ప్రముఖ పాత్రను పోషిస్తున్నాయి.ఈ దీవుల పరిపాలనా రాజధాని "పోర్ట్ బ్లెయిర్". అండమాన్ దీవుల సమూహమును, నికోబార్ దీవుల సమూహం నుండి **'పది డిగ్రీల కాలువ'** (Ten Degree Channel) వేరుచేయుచున్నది. నికోబార్ యొక్క దక్షిణ అగ్రమునకు "ఇందిర అగ్రము" (Indira Point) అని పేరు.

ఆ) లక్షదీవులు

భారతదేశానికి పశ్చిమ తీరములో అమరియున్న చిన్న దీవుల సమూహమే **"లక్షదీవులు".** వీటి విస్తీర్ణం 32 చ.కి.మీ. లక్షదీవుల రాజధాని "కావరత్తి". "8 డిగ్రీల కాలువ" (Eight Degree Channel) లక్షదీవులను మాల్దీవుల నుండి వేరుచేయుచున్నది. ఈ దీవులందు మానవులు నివసించని "పిట్" ద్వీపము ఒక పక్షుల శరణాలయంగా ఉన్నది. పూర్వం లక్షదీవి, మినికాయ్ మరియు అమీందీవి అనెడి మూడు విభాగాలుగా ఉండిన ఈ దీవుల సమూహం, 1973 నుండి లక్షదీవులు (లక్షద్వీప్) అనే పేరుతో పిలవబడుతున్నది.

ఇ) తీర ద్వీపాలు (Offshore Islands)

పైన ఉదహరించిన రెండు ద్వీపసమూహాలు మాత్రమే కాకుండా, భారతదేశమునందు పశ్చిమ తీరం, తూర్పు తీరం,గంగా మైదానం మరియు మన్నార్ సింధుశాఖలందు అనేక దీవులున్నాయి. అయితే ఈ దీవులందు మానవ నివాసములు ఏవియు లేవు. ఇలాంటి దీవుల నిర్వహణను సమీప రాష్ట్రాలు చేపడుతున్నాయి.

1.3 భారతదేశ నదీ పరివాహక వ్యవస్థ

నదులు, ఉపనదులను సంధానించుట ద్వారా ప్రవాహ జలాలను సముద్రం, సరస్సులు, చెరువులు లేదా జలాశయాలకు మళ్ళింపజేయు ప్రక్రియను "నదీ పరివాహక వ్యవస్థ (నీటిపారుదల వ్యవస్థ) అని అంటారు. ఒక నది లేదా ఉపనదుల జలాలు ప్రవహించెడి ప్రదేశమంతటినీ "పరివాహక హరివాణం (Drainage Basin– జల ప్రవాహప్రాంతం) అని అంటారు. ఒక ప్రదేశం యొక్క భౌగోళిక నిర్మాణంపై ఆధారపడియే నీటిపారుదల వ్యవస్థ రూపొందుచున్నది. నదీ ప్రవాహవ్యవస్థ వ్యవసాయం, త్రాగునీరు, రవాణా, విద్యుదుత్పత్తి మరియు జీవన వనరులకు ఆధారముగా ఉన్నది. భారతదేశ ఉనికిని ఆధారంగా చేసుకుని నదీ పారుదల వ్యవస్థను రెండు ప్రధాన విభాగాలుగా చేయవచ్చును. అవి: హిమాలయాల నదులు, ద్వీపకల్ప నదులు.



10th_Geography_Unit 01.indd 145 24-03-2023 10:43:58



10th_Geography_Unit 01.indd 146 24-03-2023 10:43:59

హిమాలయాల నదులు

హిమాలయ పర్వతాలలో జన్మించి, ఉత్తర భారతదేశంలో ప్రవహించే నదులను 'హిమాలయాల నదులు' అని పిలుస్తారు. ఇవి జీవనదులు.

అ) సింధునది పరివాహక వ్యవస్థ

ప్రపంచంలోని అత్యంత పొడవైన నదులలో సింధు నది' ఒకటి. ఇది టిబెట్‌నందలి మానసరోవర్ సమీపంలోని కైలాస పర్వతశ్రేణులలో 5,150 మీ ఎత్తులో జన్మించుచున్నది. దీని పొడవు 2,880 కి.మీ. (భారతదేశంలో 709 కి.మీ మాత్రమే). సింధు నది యొక్క పరివాహక ప్రాంత విస్తీర్ణం 11,65,500 చ.కి.మీ. భారతదేశంలోని పరివాహక ప్రాంతం విస్తీర్ణం 321,289 చ.కి.మీ. సింధు నది లడఖ్ మరియు జస్కర్ పర్వతశ్రేణుల గుండా ప్రవహించునపుడు అత్యంత లోతైన నదీకంఠ లోయలను(Largest tributary of Indus) ఏర్పరచుచున్నది. సింధునది జమ్ము–కాశ్మీర్ ద్వారా ప్రయాణించి చిల్లార్ వద్ద దక్షిణం వైపు తిరిగి, పాకిస్తాన్‌లోకి ప్రవేశించి చివరికి అరేబియా సముద్రంలో కలియుచున్నది. సింధు నది యొక్క ఉపనదులు జీలం ,చీనాబ్ (సింధునది యొక్క అత్యంత పొడవాటి ఉపనది), రావి, బియాస్ మరియు సట్లెజ్.

ఆ) గంగానది పరివాహక వ్యవస్థ

గంగానది 8,61,404 చ.కి.మీ విస్తీర్ణపు పరివాహక ప్రాంతాన్ని కలిగిన భారతదేశంలోని అతి పెద్ద నీటిపారుదల వ్యవస్థ. భారతదేశమునందలి అత్యంత జనసాంద్రత కలిగిన ప్రఖ్యాత నగరాలు గంగానదీ తీరంలో అమరియున్నవి. ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని ఉత్తర కాశీ జిల్లాలో గల 'గంగోత్రి' హిమానీనదముపై 7,010 మీ ఎత్తులో భాగీరథి అనే పేరుతో గంగానది జన్మించుచున్నది. దీని పొడవు దాదాపు 2,525 కి.మీ. ఉత్తరాన గోమతి, గాగ్రా, గండక్, కోసి అనెడి ఉపనదులు, దక్షిణమున యమున (గంగా నది యొక్క ఉపనది), సోన్ మరియు చంబల్ అనెడి ఉపనదులు గంగానదిలో కలిగియున్నవి. గంగానదిని బంగ్లాదేశ్ ప్రజలు "పద్మ నది" అని పిలుస్తారు. ప్రపంచంలోనే అత్యంత పెద్ద డెల్టా మైదానాలను సంయుక్తంగా రూపొందించెడి సింధు మరియు గంగా నదులు బంగాళాఖాతమునందు కలియుచున్నవి.



గంగానది – హరిద్వార్

ఇ) బ్రహ్మపుత్ర నది పరివాహక వ్యవస్థ

టిబెట్‌నందలి "మానసరోవర్" సరస్సుకు తూర్పున కైలాస్ పర్వతశ్రేణులయందలి, "చెమాయంగ్‌డంగ్" అను హిమనీ నదము వద్ద 5,150 మీ ఎత్తులో బ్రహ్మపుత్ర నది జన్మించుచున్నది. 5,80,000 చ.కి.మీ. వైశాల్యం కలిగిన బ్రహ్మపుత్ర నది భారతదేశంలో 1,94,413 చ.కి.మీ. పరీవాహక ప్రాంతాన్ని కలిగియున్నది. టిబెట్టునందు బ్రహ్మపుత్ర నదిని "సాంగ్‌పో" (శుద్ధీకరణి) అని పిలుస్తారు. బ్రహ్మపుత్ర నది యొక్క పొడవు 2,900 కి.మీ. (భారతదేశంలో 900 కి.మీ). అరుణాచలప్రదేశ్‌లోని "దిహాంగ్" నదీకంఠపు లోయ ద్వారా బ్రహ్మపుత్ర నది భారతదేశంలోకి ప్రవేశించుచున్నది. ఈ నదికి తిస్తా, మానస్, బరాక్, శుభాంసిరి వంటి పలు ఉపనదులు కలవు. బ్రహ్మపుత్ర నదికి బంగ్లాదేశ్‌నందు 'జమున' అని పేరు. బంగ్లాదేశ్‌నందలి గంగానదితో బ్రహ్మపుత్ర నది కలిసిన తర్వాత, "మేఘన" నది అని పిలువబడుచున్నది.

హిమాలయాల నదులు – స్వాభావిక లక్షణాలు

1. ఎక్కువ పొడవు, వెడల్పులను కలిగిఉంటాయి.
2. ఇవి జీవనదులు.
3. జల విద్యుత్తు ఉత్పాదనకు అనుకూలించవు.
4. ఈ నదుల మధ్య మరియు దిగువ ప్రవాహాలు జలరవాణాకు అనుకూలంగా ఉంటుంది.

ద్వీపకల్ప నదులు

దక్షిణ భారతదేశంలో ప్రవహించునట్టి నదులకు "ద్వీపకల్ప నదులు" అనిపేరు. వీటి జన్మస్థానం పశ్చిమ కనుమలు. ఇవి ఋతుకాలపు నదులు (నిర్జీవనదులు).ఈ నదుల ప్రవాహం వర్షపాతముపై ఆధారపడియుండును, ఇవి నిట్టనిలువు వాలు కలిగిన లోయలందు ప్రవహిస్తాయి. ద్వీపకల్ప నదులు ప్రవహించెడి దిక్కును అనుసరించి రెండు రకాలుగా వర్గీకరింపబడెను.అవి: 1. తూర్పు గమన నదులు (West flowing) 2. పశ్చిమ గమన నదులు (East flowing)

తూర్పు గమన నదులు

అ) మహానది

మహానది చత్తీస్‌ఘర్ రాష్ట్రం, రాయపూర్ జిల్లాలోని సిహావానందు జన్మించి, ఒడిస్సా రాష్ట్రం గుండా ప్రవహించుచున్నది. దీని పొడవు 851 కి.మీ. దీని ముఖ్య ఉపనదులు సియోనాత్, తెలెన్, సందూర్ మరియు ఇబ్ అనునవి. మహానది ప్రవాహం పైకా, బిరుపా, చితర్తల,గెంగుట్టి మరియు నన్ వంటి నదిపాయలుగా

10th_Geography_Unit 01.indd 147 24-03-2023 10:43:59

(నదీశాఖలు) విడిపోవును. ఈ నదీపాయలన్నియూ చేరి భారతదేశపు అతిపెద్ద "మహానది డెల్టాను" ఏర్పరచుచున్నది. మహానది తూర్పువైపు ప్రవహించి, బంగాళాఖాతంలో కలియుచున్నది.

ఆ) గోదావరి

ద్వీపకల్ప నదులన్నింటిలోను అత్యంత పొడవైన నది గోదావరి. 1,465 కి.మీ. పొడవు కలిగిన ఈ నది యొక్క వైశాల్యము 3.13 లక్షల చ.కి.మీ. గోదావరి నదికి "వృద్ధ గంగ" అను పేరు కూడా కలదు.ఇది మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో గల పశ్చిమ కనుమలందు జన్మించి, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల గుండా ప్రవహించి బంగాళాఖాతంలో కలియుచున్నది. గోదావరికి పూర్ణ పెనుగంగ, ప్రణీత, ఇంద్రావతి, తాల్, మరియు సలామి అను ఉపనదులు ఉన్నాయి .గోదావరి నది రాజమండ్రి వద్ద 'వశిష్ఠ' మరియు 'గౌతమి' అనెడి రెండు నదీశాఖలుగా విడివడుట ద్వారా, భారతదేశంలో పెద్ద డెల్టాలను ఏర్పచుచున్నది. గోదావరి డెల్టా ప్రాంతంలో 'కొల్లేరు' అనెడి మంచినీటి సరస్సు కలదు.

ఇ) క్రిష్ణ

మహారాష్ట్రలోని పశ్చిమ కనుమలందు 'మహాబలేశ్వర్' అనుచోట ఒక నీటిబుగ్గగా జన్మించుచున్న క్రిష్ణానది, 1,400 కి.మీ. పొడవును, 2.58 లక్షల చ.కి.మీ, విస్తీర్ణంలో పరివాహక ప్రాంతాన్ని కలిగియున్నది. ద్వీపకల్ప నదులందు క్రిష్ణానది రెండవ పెద్ద నది. దీని ఉపనదులు భీమ, పెద్దవాగు, మూసీ, కోయినా మరియు తుంగభద్ర.క్రిష్ణా నది మహారాష్ట్ర నుండి ఆంధ్రప్రదేశ్ మీదుగా ప్రవహించి, హంసలదీవి వద్ద బంగాళాఖాతంలో కలియుచున్నది.

ఈ) కావేరి

కావేరీ నది కర్ణాటక రాష్ట్రంలోని కుడగు పర్వతాలలో 'తలకావేరి' అనుచోట జన్మించుచున్నది. ఈ నది పొడవు 800 కి.మీ. కావేరి నదికి "దక్షిణగంగ" అని కూడా పేరు.హారంగి, హేమావతి, కబిని, భవాని, ఆర్కావతి, నొయ్యల్, అమరావతి మొదలగునవి కావేరి నది యొక్క ఉపనదులు. ఇది కర్ణాటకలో రెండు శాఖలుగా విడివడి, శ్రీరంగపట్నం మరియు శివసముద్రం అనెడి పుణ్యతీర్థాలను ఏర్పరచియున్నది. తమిళనాడులోకి ప్రవేశించిన అనంతరం, ఇరుకైన గుట్టలు, కోనల గుండా ప్రవహించి హొగెనక్కల్ జలపాతంగా మారుచున్నది. అక్కడ నుండి తూర్పుగా ప్రయాణించి తిరుచ్చిరాపల్లికి ముందుగా గల శ్రీరంగం వద్ద కొల్లడం మరియు కావేరి అను రెండు శాఖలుగా విడిపోవును. చివరికి పూంపుహార్ వద్ద బంగాళాఖాతంలో కలియును.

పశ్చిమ గమన నదులు

అ) నర్మద

నర్మద నది మధ్యప్రదేశ్‌నందలి అమరకంటక్ పీఠభూమియందు 1057 మీ ఎత్తులో జన్మించి, 1,312 కి.మీ పొడవును, 98,796 చ.కి.మీ విస్తీర్ణంలో పరివాహక ప్రాంతాన్ని పొందియున్నది. ద్వీపకల్ప నదులందు పడమర వైపుగా ప్రయాణించు అత్యంత పొడవైన నది నర్మద. ఈ నది 27 కి.మీ పొడవుతో ఒక నదీముఖ నీటి కయ్యలను (Estuary) ఏర్పరచి, కాంబే సింధుశాఖ గుండా అరేబియా సముద్రంలో కలియుచున్నది. దీని ప్రధాన ఉపనదులు బర్ఛార్, హోలన్, హిరాన్, బంజర్, దూది, సక్కర్, తవా, బర్నా మరియు కోలార్ మొదలగునవి.

ఆ) తపతి

ద్వీపకల్ప భారతదేశపు ప్రధాన నదుల్లో 'తపతి' నది కూడా ఒకటి. దీని పొడవు 724 కి.మీ మరియు పరివాహక ప్రాంత విస్తీర్ణం 65,145 చ.కి.మీ. తపతి నది మధ్యప్రదేశ్‌లోని బెతూల్ జిల్లాయందలి 'ముల్తాయ్'కు దగ్గరలో సముద్రమట్టము నుండి 752 మీ ఎత్తునందు జన్మించుచున్నది. ద్వీపకల్ప భారతదేశంలో పడమరగా ప్రవహించెడి మూడు నదులలో (నర్మద, తపతి, మాహి) ఒక నదియైన తపతి కాంబే సింధు శాఖ గుండా అరేబియా సముద్రంలో కలియుచున్నది. దీని ముఖ్య ఉపనదులు వాహి, గోమై, అరుణావతి, అనిర్, నీసు, బురే, పంజ్రా మరియు బోరి.

జెరోసప్పా జలపాతం (జోగ్ జలపాతం) ఏ నది యందు ఏర్పడిఉన్నది?

ద్వీపకల్ప నదుల స్వాభావిక లక్షణాలు

- పశ్చిమ కనుమలలో జన్మిస్తాయి.
- ఇరుకైన మరియు తక్కువ పొడవు గల నదులు.
- నిర్జీవ నదులు. (జీవనదులు కావు)
- జల విద్యుదుత్పాదనకు అనుగుణమైనవి.
- జల రవాణాకు ఉపయోగపడవు.

10th_Geography_Unit 01.indd 148 24-03-2023 10:43:59

సారాంశము

- భారతదేశమును ఐదు నైసర్గిక విభాగాలుగా వర్గీకరణ చేయవచ్చును. అవి: ఉత్తర పర్వతాలు, ఉత్తర మైదానాలు, ద్వీపకల్ప పీఠభూమి, తీర మైదానాలు మరియు ద్వీపములు.
- ఉత్తర పర్వతాలను ట్రాన్స్ – హిమాలయాలు, హిమాలయాలు మరియు తూర్పు హిమాలయాలు అనెడి మూడు విభాగాలుగా విభజింపవచ్చును.
- ఉత్తర మైదానాలను రాజస్థాన్ మైదానాలు, పంజాబ్ – హర్యానా మైదానాలు, గంగామైదానములు మరియు బ్రహ్మపుత్ర మైదానాలుగా వర్గీకరించవచ్చును.
- భారతదేశ పీఠభూమి ప్రాంతమును మధ్య ఉన్నతభూములు మరియు దక్కను పీఠభూమి అను రెండు విభాగాలుగా చేయవచ్చును.
- భారతదేశంలో గల రెండు ప్రధాన ద్వీప సముదాయాలు అండమాన్ – నికోబార్ దీవులు మరియు లక్షద్వీపులు.
- భారతదేశ నదీపారుదల వ్యవస్థను ఉత్తర భారతదేశ నదులు (హిమాలయాల నదులు) మరియు ద్వీపకల్ప నదులుగా వర్గీకరించెదరు.
- నర్మద, తపతి, మాహి మరియు సబర్మతి నదులు అరేబియా సముద్రంలో కలియుచున్నవి.
- మహానది, గోదావరి, క్రిష్ణా మరియు కావేరి నదులు తూర్పుగా ప్రవహించి బంగాళాఖాతంలో కలియుచున్నవి.

మూల్యాంకనం

YIL93

I. సరైన జవాబును గుర్తించుము

1. భారతదేశపు ఉత్తర – దక్షిణ భౌగోళిక వ్యాప్తి.
   అ. 2,500 కి.మీ ఆ. 2,933 కి.మీ
   ఇ. 3,214 కి.మీ ఈ. 2814 కి.మీ
2. _____ నదిని "బీహారు దుఃఖదాయిని" అని పిలుస్తారు.
   అ. నర్మద ఆ. గోదావరి
   ఇ. కోసి ఈ. దామోదర్
3. మూడువైపులా నీటితో ఆవరింపబడిన విశాల భూభాగం.
   అ. తీరం ఆ. ద్వీపము
   ఇ. ద్వీపకల్పము ఈ. జలసంధి
4. పాక్ జలసంధి మరియు మన్నార్ సింధుశాఖలు భారత దేశమును _____ నుండి వేరుచేయుచున్నవి.
   అ. గోవా ఆ. పశ్చిమ బెంగాలు
   ఇ. శ్రీలంక ఈ. మాల్దీవులు
5. దక్షిణ భారతదేశంలోని ఎత్తైన శిఖరము _____.
   అ. ఊటీ ఆ. కొడైకెనాల్
   ఇ. ఆనైముడి ఈ. జిందాగడ
6. ప్రాచీన ఒండ్రు నిక్షేపాలతో ఏర్పడిన మైదానం _____.
   అ. బాబర్ ఆ. తరాయి ఇ. భాంగర్ ఈ. ఖాదర్
7. పులికాట్ సరస్సు ఏ రెండు రాష్ట్రాల సరిహద్దులందు కలదు?
   అ. పశ్చిమ బెంగాల్ మరియు ఒడిస్సా
   ఆ. కర్ణాటక మరియు కేరళ
   ఇ. ఒడిస్సా మరియు ఆంధ్రప్రదేశ్
   ఈ. తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్

II. జతపరుచుము

1. సాంగ్పో	—	గంగానదికి ఉపనది.
2. యమున	—	భారతదేశంలో ఎత్తైన శిఖరం.
3. క్రొత్త ఒండ్రు నిక్షేపాలు	—	టిబెట్‌నందు బ్రహ్మపుత్ర నది పేరు.
4. మౌంట్ గాడ్విన్ ఆస్టిన్ (K2)	—	తూర్పు తీరపు దక్షిణాగ్రము
5. కోరమాండల్	—	ఖాదర్ తీరం

10th_Geography_Unit 01.indd 149 24-03-2023 10:43:59

III. కారణమును తెల్పుము

1. హిమాలయాలను లేత ముడుత పర్వతాలుగా పిలుస్తారు.
2. ఉత్తర భారతదేశ నదులన్నియూ జీవనదులు.
3. దక్షిణ భారతదేశ నదులన్నియూ తూర్పు ప్రవాహ నదులు.
4. పశ్చిమ ప్రవాహ నదులు డెల్టాలను ఏర్పరచుట లేదు.

IV. వ్యత్యాసాలను జాబితాచేయుము

1. హిమాలయాల నదులు మరియు ద్వీపకల్ప నదులు.
2. పశ్చిమ కనుమలు మరియు తూర్పు కనుమలు.
3. పశ్చిమ తీరమైదానాలు మరియు తూర్పు తీరమైదానాలు.

V. క్లుప్తంగా జవాబులనిమ్ము

1. భారతదేశ ఇరుగుపొరుగు దేశాలను పేర్కొనుము.
2. భారతదేశ ప్రామాణిక కాలం (IST) యొక్క ముఖ్యత్వమును తెల్పుము.
3. దక్కను పీఠభూమిపై ఒక లఘువ్యాఖ్యను వ్రాయుము.
4. పడమరగా ప్రవహించెడి నదులను పేర్కొనుము.
5. లక్షదీవుల సముదాయమును గూర్చి ఒక పార్శ్వటిప్పణి వ్రాయుము.

VI. పరిచ్ఛేద రూపంలో జవాబులనిమ్ము

1. భారతదేశ ఉత్తర పర్వతాలయందలి విభాగాలను, వాటి ప్రాముఖ్యతలను వివరించుము.
2. ద్వీపకల్ప భారతదేశ నదులను గూర్చి విశ్లేషించుము.
3. గంగా పరీవాహక వ్యవస్థను గురించి వివరించుము.

VII. భూపటముల అభ్యాసము

భారతదేశ నైసర్గిక పటమునందు క్రింది అంశాలను గుర్తించుము.

1. పర్వత పంక్తులు – కారకోరం, లడక్, జస్కర్, ఆరావళి, పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు.
2. నదులు – సింధు, గంగ, బ్రహ్మపుత్ర, నర్మద, తపతి, మహానది, గోదావరి, క్రిష్ణా, కావేరి.
3. పీఠభూములు – మాల్వా పీఠభూమి, చోటానాగపూర్ పీఠభూమి, దక్కను పీఠభూమి.

VIII. విద్యార్థుల కృత్యాలు

1. భారతదేశపు ద్వీపకల్ప పీఠభూమి పటమును పరిశీలించి, ముఖ్యమైన పీఠభూములను గుర్తించుము.
2. తూర్పు ప్రవాహ నదులు మరియు పశ్చిమ ప్రవాహ నదుల జాబితాను రూపొందించుము.
3. నీవు అందమైన భారతదేశ తీరాల వెంబడి పశ్చిమ బెంగాలు నుండి గుజరాత్‌కు ప్రయాణిస్తున్నావు అని అనుకొనుము. అయినచో నీవు ఏయే రాష్ట్రాల మీదుగా ప్రయాణించెదవో తెల్పుము.
4. భారతదేశ పటమునందు గంగానది ప్రవహించెడి రాష్ట్రాలను గుర్తించుము.
5. భారతదేశంలో ప్రవహించెడి ముఖ్యమైన నదులు, వాటి ఉపనదులు, జన్మస్థానం, పొడవు మరియు వైశాల్యం వంటి వివరాలతో ఒక పట్టికను రూపొందించుము.

పరిశీలన గ్రంథాలు

1. Husain, M. (2015). Geography of India (6th Edition). McGraw Hill Education, New Delhi.
2. Siddhartha, K. and Mukherjee, S. (2013). Geography through Maps (11th Edition). Kisalaya Publications Pvt. Ltd., New Delhi.
3. Singh, G. (1976). A Geography of India. Atma Ram & Sons Publications, New Delhi.
4. Singh, S. and Saroha, J. (2014). Geography of India (1st Edition). Access Publishing India Pvt. Ltd., New Delhi.

అంతర్జాల వనరులు

1. http://www.nplindia.in/
2. http://india-wris.nrsc.gov.in/
3. http://ncert.nic.in/ncerts/l/iess102.pdf
4. http://www.scert.kerala.gov.in/images/text_books/chapter%204.pdf

10th_Geography_Unit 01.indd 150 24-03-2023 10:43:59

అధ్యాయం - 2

భారతదేశము – శీతోష్ణస్థితి మరియు సహజ వృక్షజాలము



అభ్యసన లక్ష్యాలు

- భారతదేశ శీతోష్ణస్థితిని నిర్ణయించెడి కారకాలను గ్రహించుట.
- భారతదేశ ఋతుపవనాల లక్షణాలను అవగాహన చేసుకొనుట.
- భారతదేశంలో వర్షపాత వ్యాపనము గురించి తెలుసుకొనుట.
- భారతదేశంలోని వివిధ రకాల సహజ వృక్షజాలము మరియు వన్యప్రాణుల గురించి అధ్యయనం చేయుట.

SPNOJ

పరిచయం

మనం వేసవికాలంలో ఎక్కువగా నీరు త్రాగుతాము. కానీ చలికాలంలో అంత పరిమాణంలోనే నీటిని త్రాగలేము. ఉత్తర భారతదేశమునందలి ప్రజలు వేసవికాలంలో పలుచని నూలు దుస్తులను, చలికాలంలో ఉన్నితో చేసిన మందమైన దుస్తులను ధరించడానికి కారణం ఏమిటో తెలుసా? దక్షిణ భారతదేశ ప్రజలు ఇలాంటి దుస్తులను ధరించకపోవడానికి కారణం ఏమిటి? దీనికి ప్రధాన కారణం, ఉత్తర భారతదేశం మరియు దక్షిణ భారతదేశంలో వేరువేరు శీతోష్ణ పరిస్థితులు ఉండటమే.

మీకు తెలుసా?

అధిక ఉష్ణోగ్రత మరియు అధిక చల్లదనం లేకుండా తటస్థంగా ఉండే శీతోష్ణ పరిస్థితులకు "సమశీతోష్ణస్థితి" అని పేరు. సమశీతోష్ణస్థితిని "బ్రిటిష్ శీతోష్ణస్థితి" అని కూడా అంటారు.

2.1 శీతోష్ణస్థితిని నిర్ణయించు కారకాలు (ప్రభావ కారకాలు)

భారతదేశ శీతోష్ణస్థితిని అక్షాంశాలు (ఉనికి), ఎత్తు, సముద్రం నుండి గల దూరం, ఋతుపవనాలు, భౌగోళిక స్వరూపము, జెట్ ప్రవాహాలు వంటి కారకాలు ప్రభావితం చేయుచున్నాయి.

అక్షాంశ ఉనికి (Latitude)

8°4' నుండి 37°6' ఉత్తర అక్షాంశాల మధ్య అమరియున్న భారతదేశమును కర్కటకరేఖ రెండు సమాన భాగాలుగా విభజించుచున్నది. కర్కటకరేఖకు దక్షిణభాగమున సంవత్సరమంతయూ అధిక ఉష్ణోగ్రత, సాధారణ శీతల (చల్లదనం) వాతావరణంతో నిండియుండును. అదే సమయంలో కర్కటకరేఖకు ఉత్తరభాగము మిత శీతోష్ణపరిస్థితులను కలిగియున్నది.

ఎత్తు (Altitude)

వాతావరణంలో ఒక్కో 1000 మీటర్ల ఎత్తుకు వెళ్ళేకొలది 6.5°C ఉష్ణోగ్రత తగ్గును. ఈ ప్రక్రియకు **"సాధారణ ఉష్ణపతనం"** (normal lapse rate) అని పేరు.

మైదాన ప్రాంతాలకంటే పర్వతప్రాంతాలు ఎక్కువ చల్లదనాన్ని కలిగి ఉంటాయి. కాబట్టి, భారతదేశంలోని ఎత్తైన ప్రాంతాలు చల్లటి వాతావరణాన్ని పొంది ఉంటాయి. తమిళనాడులోని ఊటీ, హిమాలయాల్లోని ముస్సోరీ, సిమ్లా వంటి పర్వత (వేసవి) విడిది ప్రదేశాలు ఉత్తర మైదానాల కంటే ఎక్కువ చల్లదనాన్ని కలిగి ఉంటాయి.

సముద్ర మట్టానికి 6.7 మీ ఎత్తులో గల చెన్నై నగరంలో ఉష్ణోగ్రత 35°C అయితే, 2240 మీ ఎత్తులో ఉన్న ఊటీ ఉష్ణోగ్రతను లెక్కించుము.

10th_Geography_Unit 02.indd 151 24-01-2023 13:26:26

సముద్రం నుండి గల దూరము

సముద్రం నుండి ఒక ప్రదేశం అమరియున్న దూరం, ఆ ప్రదేశంలో ఉష్ణోగ్రత మరియు అధిక పీడనంతో బాటు వర్షపాతమును కూడా ప్రభావితం చేయుచున్నది. భారతదేశంలో ఎక్కువ భూభాగం, ముఖ్యంగా ద్వీపకల్ప భారతదేశ శీతోష్ణస్థితులపై సముద్ర పవనాలు ఎక్కువ ప్రభావాన్ని చూపుతాయి. తత్ఫలితంగా ఈ ప్రాంతంలో శీతాకాలంలో చలి తక్కువగా ఉండటంతో పాటు, సంవత్సరమంతయూ సమ ఉష్ణోగ్రత నెలకొని ఉండును. సముద్ర పవనాల ప్రభావం లేకపోవుటచే మధ్య మరియు ఉత్తర భారతదేశ ప్రాంతాలు విభిన్న ఋతువులందు, విభిన్న ఉష్ణోగ్రతలను కలిగి ఉంటాయి. సముద్రతీరానికి దగ్గర్లో ఉన్న కొచ్చి నగరం యొక్క సంవత్సర సరాసరి ఉష్ణోగ్రత 30°C. అదే సమయంలో, సముద్ర తీరానికి దూరంలో ఉన్న ఢిల్లీలో 40°C ఉష్ణోగ్రత ఉండును. గాలిలో తేమ ఎక్కువగా ఉండడం వలన తీరప్రాంతాలందు అధిక వర్షపాతం లభించుచున్నది. సముద్రతీరానికి దగ్గర్లోని కలకత్తాలో 119 సెం.మీ వర్షపాతం ఉండగా, దేశానికి లోపలి వైపు గల బికనేర్ (రాజస్థాన్) నందు 24 సెం.మీ కంటే తక్కువ వర్షపాతం నమోదగుచున్నది.

ఋతుపవనాలు (Monsoon Wind)

భారతదేశపు శీతోష్ణస్థితిని ఎక్కువగా ప్రభావితం చేయు ప్రధాన కారకం "ఋతుపవనాలు". ఇవి ఋతువులకు తగినట్లుగా దిశను మార్చి వీచుచుండును. భారతదేశం ప్రతి సంవత్సరం ఋతుపవనాలచే అధికంగా బాధింపబడుచున్నది. భారతదేశమునందు సూర్యకిరణాలు జూన్ నెల మధ్యలో నిట్టనిలువుగా (లంబంగా) పడిననూ, నిజానికి మే నెల చివరికంతా వేసవి కాలం ముగిసిపోతుంది. నైరుతి ఋతుపవనాలు ప్రారంభమై భారతదేశంలోని ఎక్కువ ప్రాంతాలు వర్షపాతమును పొందుటయే దీనికి ప్రధాన కారణం. అదేవిధంగా ఆగ్నేయ భారతదేశ శీతోష్ణస్థితి ఈశాన్య ఋతుపవనాలపై ఆధారపడి రూపొందును.

మీకు తెలుసా?

- ఒక నిర్ణీత ప్రదేశమునందు ఒక నిర్ణీత కాలంలో నమోదగు వాయుమండల స్థితిమార్పులను వాతావరణం అంటారు.
- ఒక నిర్ణీత ప్రదేశము యొక్క 30-35 సంవత్సరాల వాతావరణ పరిస్థితుల సరాసరిని "శీతోష్ణస్థితి" అంటారు.

నైసర్గిక స్వరూపం

భారతదేశ నైసర్గిక స్వరూపాలు ఉష్ణోగ్రత, వాయుపీడనం, పవన దిశ మరియు వర్షపాతం వంటి శీతోష్ణస్థితి కారకాలను బాధించుచున్నది. మధ్య ఆసియా నుండి వీచెడి చలిగాలులను హిమాలయాలు అడ్డగించుట వలన భారతదేశ వాతావరణం శీతాకాలంలో కూడా వెచ్చగా ఉండును. ఇందువలన శీతాకాలంలో కూడా ఉత్తర భారతదేశం ఉష్ణమండల వాతావరణమును కలిగియుండును. నైరుతిఋతుపవనాల వలన పశ్చిమ కనుమలకు పడమరలో నున్న పవనాభిముఖ ప్రాంతాలు అధికవర్షపాతాన్ని పొందుచున్నవి. కానీ, పశ్చిమ కనుమలకు గాలి వీచని దిశలో (పవన పరాఙ్ముఖ దిశ) ఉన్న మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడులోని అధిక ప్రాంతాలు తక్కువ వర్షపాతమును పొంది, వర్షచ్ఛాయ ప్రదేశాలుగా (Rain Shadow) మారుతున్నాయి. నైరుతి ఋతుపవనాల కాలంలో సముద్ర తీరంలో ఉన్న మంగళూరు 280 సెం.మీ వర్షపాతమును పొందగా, తీరానికి దూరంలో ఉన్న బెంగళూరు 50 సెం.మీ వర్షపాతాన్ని మాత్రమే పొందుతున్నది.

జెట్ పవనాలు (Jet Streams)

వాయుమండలపు పై పొరలయందు ఇరుకైన ప్రదేశాలలో అత్యంత వేగంగా వీచే గాలులను "జెట్ ప్రవాహ గాలులు" లేదా "జెట్ పవనాలు" అని అంటారు. జెట్ పవన సిద్ధాంతం ప్రకారం, ఉప-అయన రేఖా మండల పడమటి గాలులు, భారతదేశ ఉత్తర మైదానాల నుండి టిబెట్ పీఠభూమి వైపు పయనించుట వలన, నైరుతి ఋతుపవనాలు రూపొందుచున్నవి. తూర్పు జెట్ పవనాలు నైరుతి మరియు ఉపశమన ఋతుపవనాల కాలంలో ఉష్ణమండల వాయుగుండాలను ఏర్పరచును.

2.2 ఋతుపవనము (Monsoon)



మాన్‌సూన్ (ఋతుపవనము) అను పదము 'mausim' అను అరబిక్ పదము నుండి వచ్చెను. **"మాసిం"** అనగా ఋతువు అని అర్థము. కొన్ని శతాబ్దాలకు ముందు అరబ్ నావికులు హిందూమహాసముద్రతీరాన, ముఖ్యంగా అరేబియా సముద్రముపై వీచెడి ఋతుగాలులను గుర్తించడానికి "మాన్సూన్" అను పదమును వాడిరి. ఋతుపవనాలు వేసవికాలంలో వాయువ్యం నుండి ఈశాన్యదిశకు; చలికాలంలో ఈశాన్యం నుండి వాయువ్యదిశకు వీస్తాయి.

ఋతుపవనాలు అనునవి ఒక సంక్లిష్ట వాతావరణ దృగ్విషయము. ఋతుపవనాల పుట్టుకను గురించి వాతావరణ శాస్త్రజ్ఞులు పలు సిద్ధాంతాలను

10th_Geography_Unit 02.indd 152 24-01-2023 13:26:26

ప్రతిపాదించియున్నారు. గతిశీల సిద్ధాంతం ప్రకారం, సూర్యగమనమును అనుసరించి గ్రహాంతర గాలులు మరియు పీడన మేఖలలు కాలానుగుణంగా స్థానాంతరం చెందుట వలన 'ఋతుపవనాలు' రూపొందును. ఉత్తరాయన కాలంలో సూర్యుని కిరణాలు కర్కటక రేఖపై లంబముగా పడుచున్నవి. కావున భూగోళముపై గల పీడన మేఖలలు మరియు వాయుమేఖలలు అన్నియూ ఉత్తరార్ధగోళం వైపు చలించును. ఈ సమయంలో, అంతర అయన రేఖా అభిసరణ మండలం (ITCZ) ఉత్తరం వైపు చలించుట వలన, భారతదేశంలోని ఎక్కువ ప్రాంతాలందు ఆగ్నేయ వ్యాపారగాలులు వీచుచున్నవి. ఇవి భూమధ్య రేఖను దాటునపుడు, భూభ్రమణ బలము వలన గతి తప్పి, నైరుతి దిశ నుండి వీచుచున్నవి. వీటినే "నైరుతి ఋతుపవనాలు" అని అంటారు. శీతాకాలంలో పీడన మేఖలలు మరియు పవన మేఖలలు (వ్యాపార గాలులు) దక్షిణముగా పయనించుటవలన, ఈశాన్య ఋతుపవనాలు రూపొందుచున్నవి. కావున, కాలానుగుణంగా వేర్వేరు దిశల నుండి వీచెడి గ్రహాంతర గాలులను "ఋతుపవనాలు" అని చెప్పవచ్చును.

ఋతువులు (Seasons)

వాతావరణ శాస్త్రజ్ఞులు భారతదేశమునందు నాలుగు ప్రధాన ఋతుకాలములను గుర్తించారు. అవి:

1. **శీతాకాలం (జనవరి – ఫిబ్రవరి)**
2. **వేసవి కాలం (మార్చి – మే)**
3. **నైరుతి ఋతుపవన కాలం (జూన్ – సెప్టెంబర్)**
4. **ఈశాన్య ఋతుపవన కాలం (అక్టోబర్ –డిసెంబర్)**

1. శీతాకాలం

జనవరి నుండి ఫిబ్రవరి నెలల మధ్యకాలమందు సూర్యకిరణాలు భారతదేశానికి దూరంగా ఉన్న మకర రేఖపై లంబముగాను, భారతదేశమునందు ఏటవాలుగాను పడుటవలన, భారతదేశమునందు ఉష్ణోగ్రతలు తగ్గి, శీతల వాతావరణం ఏర్పడుచున్నది. నిర్మల వినీలాకాశం, ఆహ్లాదకరమైన వాతావరణం, చల్లటి ఉత్తరగాలులు, తక్కువ ఆర్ద్రత, ఎక్కువ పగటి సమయం, విభిన్న ఉష్ణోగ్రతలు వంటివి ఈ శీతాకాల ఋతు లక్షణాలు. ఈ కాలంలో ఉత్తర భారతదేశమంతటా అధిక వాయుపీడనం ఏర్పడి వాయువ్య గాలులు, సింధు మరియు గంగా మైదాన లోయల వైపు వీచును. దక్షిణ భారతదేశంలో గాలులు తూర్పు నుండి పడమర దిశగా వీచును.

సాధారణంగా శీతాకాలంలో పశ్చిమ హిమాలయాలు, తమిళనాడు మరియు కేరళ ప్రాంతాలు వర్షపాతమును పొందుతాయి. శీతాకాలంలో మధ్యదరా సముద్ర ప్రాంతాల వద్ద ఏర్పడే వర్షపాత అవరోధముల వలన పశ్చిమ పవనాలు ఉత్తర భారతదేశం వైపుగా పయనించి వర్షపాతమును అందించుచున్నది. ఈ వర్షపాతమునకు ప్రధాన కారణం జెట్ పవన ప్రవాహాలే. దీనివలన పంజాబు, హర్యానా మరియు హిమాచలప్రదేశ్‌లు వర్షపాతమును పొందుచున్నాయి. జమ్ము–కాశ్మీరునందు హిమపాతం (మంచు వర్షము) కురియును. ఈ వర్షపాతము శీతాకాల గోధుమ పంటసాగుకు తోడ్పడుచున్నది.

2. వేసవి కాలం

వేసవి కాలంలో సూర్యుని కిరణాలు ద్వీపకల్ప భారతదేశంపై లంబంగా పడుతాయి. దక్షిణం నుండి ఉత్తరం వైపుగా ఉష్ణోగ్రతలు స్థిరంగా పెరుగుతాయి. వేసవి ప్రారంభ కాలంలో దేశమంతటా అధిక ఉష్ణోగ్రతలు, పొడి వాతావరణం ఉంటుంది. వేసవికాలం మధ్యలో మరియు చివరిలో భారత భూభాగంలో వడగండ్ల వర్షం కురియును.

వేసవికాలంలో దేశమంతటా అత్యధిక ఉష్ణోగ్రతలు ఉంటాయి. ఏప్రిల్ నెలయందు భారతదేశం లోపలి ప్రాంతాలలో 30°C–35°C ఉష్ణోగ్రతలు నమోదగును. మధ్య భారతదేశంలో వేసవి కాలపు సరాసరి ఉష్ణోగ్రత 40°C గా ఉంటుంది.

వాతావరణ పీడనంలో ఏర్పడు మార్పుల వలన, అరేబియా సముద్రం మరియు బంగాళాఖాతం మీదుగా నైరుతి నుండి ఈశాన్యం వైపు వడగాడ్పులు వీచును. ఇవి మే నెలలో పశ్చిమ తీరాలకు వర్షపు జల్లులను అందించును. ఉరుములు, మెరుపులతో కూడిన ఈ జల్లులకు **"మామిడి జల్లులు"** (Mango Showers) అని పేరు. ఇవి కేరళ మరియు కర్ణాటక తీరంలోని మామిడి పంట పక్వం చెందడానికి తోడ్పడునని ప్రతీతి.

ఏప్రిల్ మరియు మే నెలలందు వాయువ్య దిశ నుండి "నార్వెస్టర్లు' లేదా కాల్‌బైసాఖి (వాయువ్య ఋతుపవనాలు) అనబడు ఉరుములు పిడుగులతో కూడిన తేలికపాటి వడగండ్ల వానలు కురియును. బీహార్, పశ్చిమ బెంగాలు మరియు అస్సాం రాష్ట్రాల తూర్పు, ఈశాన్య ప్రాంతాలందు ఎక్కువగా ఇటువంటి వర్షాలను చూడవచ్చును.

10th_Geography_Unit 02.indd 153 24-01-2023 13:26:26

3. నైరుతి ఋతుపవన కాలం (వర్షాకాలం)

నైరుతి ఋతుపవనాలు భారతదేశపు శీతోష్ణస్థితి యొక్క విశిష్ట అంశంగా పరిగణించబడుతున్నవి. సాధారణంగా నైరుతి ఋతుపవనాలు జూన్ మొదటివారంలో భారతదేశ దక్షిణప్రాంతంలో ప్రారంభమై, జూన్ చివరి వారానికి కొంకణ తీరానికి వ్యాపించి, జూలై 15 వ తేదీకి భారతదేశమంతటా వ్యాపించుచున్నది. నైరుతి ఋతుపవనాలు **'ఎల్‌నినో (ElNino)** అనెడి ప్రపంచ దృగ్విషయం చేత బాధింపబడుచున్నది.

నైరుతి ఋతుపవనాల ప్రారంభానికి ముందు ఉత్తర భారతదేశమునందు 46°C ఉష్ణోగ్రత ఉండును. దక్షిణ భారతదేశంలో ఉరుములు, పిడుగులతో అకస్మాత్తుగా కురిసెడి నైరుతి ఋతుపవన వర్షానికి **ఋతుపవనాల విస్ఫోటనం** లేదా **ఋతుపవనాల భంగము** (burst of monsoon) అని పేరు. ఈ ఋతుపవనాల వలన భారతదేశ ఉష్ణోగ్రతలు గరిష్టస్థాయిలో తగ్గుచున్నవి. నైరుతి ఋతుపవనాలు భారతదేశపు దక్షిణాగ్రమును చేరు సమయంలో రెండు శాఖలుగా విడిపోవును. ఒక ఋతుపవన శాఖ అరేబియా సముద్రం నుండి మరొక శాఖ బంగాళాఖాతం నుండి ప్రారంభమగును.

అరేబియా సముద్రం నుండి పయనించెడి నైరుతి ఋతుపవనాలు పవనాభిముఖంగా ఉన్న పశ్చిమ కనుమల్లోని పశ్చిమ తీర ప్రాంతాల వెంబడి అధిక వర్షపాతమును అందించును. మరొకవైపు ఉత్తర దిశగా పయనించెడి ఋతుపవనాలు హిమాలయాలచే అడ్డగించబడి, పవనాభిముఖ దిశలో ఉన్న ఆరావళి పర్వతాలతో పాటు, ఉత్తర భారతదేశ ప్రాంతాలు అధిక వర్షపాతమును పొందుచున్నాయి. పవన పరాన్ముఖ దిశలో ఉన్న రాజస్థాన్ మరియు పశ్చిమ తీర ప్రాంతాలు తక్కువ వర్షపాతమును పొందును.

బంగాళాఖాతపు నైరుతి ఋతుపవన శాఖ ఈశాన్య భారతదేశం మరియు మయన్మార్‌ల వైపు పయనించును. ఇవి కాశి, గారో, జయంతియా పర్వతశ్రేణులచే అడ్డగించబడుట వలన, మేఘాలయాలోని **'మౌసిన్రాం (Mawsynram)'** అను ప్రాంతము అత్యధిక వర్షపాతాన్ని పొందును. అనంతరం తూర్పు నుండి పడమర వైపు పయనించినపుడు పవన వేగం మందగించి అల్ప వర్షపాతమును అందించును. **నైరుతి ఋతుపవనాల వలన భారతదేశం 75% వర్షపాతాన్ని పొందుచున్నది.**

4. ఈశాన్య ఋతుపవన కాలం (ఋతుపవన ఉపశమన కాలం)

వాయుమండల పీడన మేఖలలు దక్షిణం వైపుగా కదులుట వలన, సెప్టెంబరు చివరి నాటికి, నైరుతి ఋతుపవనాలు ఉత్తర భారతదేశంలో ఉపశమనం చెందుట





10th_Geography_Unit 02.indd 154 24-01-2023 13:26:26

ప్రారంభమగును. ఇందువలన నైరుతి ఋతుపవన గాలులు తిరోగమనం చెంది, బంగాళాఖాతం వైపు వీచుటకు ప్రారంభమగును. ఈ పవనాలు భూభ్రమణ బలం (Coriolis force) వలన అపవర్తనం చెంది, ఈశాన్య దిశ నుండి భారత భూభాగం పైకి వీచుచున్నవి. ఈ పవనాలకు "ఈశాన్య ఋతుపవనాలు" (ఋతుపవనాంతర కాలం) అని పేరు. ఈ పవనాలు భారత ఉపఖండమునందు ఈశాన్య వాయు మండలం (పీడన ద్రోణి) ఏర్పడుటకు ప్రధాన కారణంగా ఉన్నది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ మరియు దక్షిణ కర్ణాటక ప్రాంతాలు తమ వార్షిక వర్షపాతం నందు 35% వర్షమును ఈశాన్య ఋతుపవనాల ద్వారా పొందుతున్నాయి. బంగాళాఖాతమునందు వాయుగుండాలు (తుఫానులు) ఏర్పడుట వలన, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ మరియు కర్ణాటక రాష్ట్రంలోని ఎక్కువ ప్రాంతాలు ఈశాన్య ఋతుపవనాల వలన వర్షము పొందుతాయి. ఈ తుఫానులు తీర ప్రాంతాలందు భారీ స్థాయిలో ఆస్తి నష్టాన్ని, ప్రాణ నష్టాన్ని కలిగిస్తాయి. ఈ కాలంలో దేశమంతటా ఉష్ణోగ్రతలు అకస్మాత్తుగా పతనం చెందును.

మీకు తెలుసా?

ప్రపంచంలోనే అత్యధిక వర్షపాతమును పొందుతున్న ప్రాంతము మేఘాలయాలోని 'మౌసిన్రాం" (1141 సెం.మీ)

2.3 వర్షపాత విస్తరణ

భారతదేశపు వార్షిక సరాసరి వర్షపాతం 118 సెం.మీ. అయినను, ప్రాంతాలవారీగా వర్షపాత విస్తరణలో అసమానతలు ఎక్కువగా ఉన్నాయి.

పశ్చిమ తీరప్రాంతాలు, అస్సాం, దక్షిణ మేఘాలయ, త్రిపుర, నాగాలాండ్ మరియు అరుణాచలప్రదేశ్ 200 సెం.మీ కంటే ఎక్కువ వర్షపాతమును పొందుతున్నాయి. అదే సమయంలో, రాజస్థాను, పంజాబు, హర్యానా, ఉత్తరప్రదేశ్‌లోని పశ్చిమ, వాయువ్య ప్రాంతాలు, పశ్చిమ మధ్యప్రదేశ్, దక్కను పీఠభూమి ప్రాంతం; తమిళనాడులో పాక్షిక ప్రదేశం, పశ్చిమ కనుమల తూర్పు ఎడారి ప్రాంతములు 100సెం.మీ కంటే తక్కువ వర్షపాతాన్ని పొందుతున్నాయి. మిగిలిన ప్రాంతాలు 100 సెం.మీ నుండి 200 సెం.మీ వర్షపాతమును పొందుతున్నాయి.

2.4 సహజ వృక్షజాలము

మానవుల ప్రత్యక్ష మరియు పరోక్ష ప్రమేయం లేకుండా సహజ పరిసరాలలో ప్రకృతిసిద్ధంగా పెరిగే మొక్కలకు 'సహజ వృక్షజాలము' (సహజ అడవులు) అని పేరు. ఒక నిర్ణీత ప్రాంతంలో దీర్ఘకాలంగా మానవుల ప్రమేయం లేకుండా పెరిగెడి చెట్లు, చేమలు, పొదలు, గుల్మములు, తీగలు వంటి సమస్త మొక్కలన్నియూ సహజ వృక్షజాలమునకు చెందినవే.

శీతోష్ణస్థితి, మన్ను, భూ స్వరూపములు అనునవి సహజ వృక్షజాలమును నిర్ణయించెడి/ నియంత్రించెడి ప్రధాన పర్యావరణ కారకాలు. ఈ కారకాలను ఆధారంగా చేసుకొని, భారతదేశ సహజ వృక్షజాలమును క్రింది విధంగా వర్గీకరించవచ్చును.

ఉష్ణమండల సతతహరిత అరణ్యాలు (Tropical Evergreen Forest)

ఒక సంవత్సరానికి సరాసరిగా 200 సెం.మీ కంటే ఎక్కువ వర్షపాతము లభించెడి ప్రాంతాల్లోని వృక్షజాలమును "ఉష్ణమండల సతత హరితారణ్యాలు" అని అంటారు. ఈ ప్రాంతాల సంవత్సర సరాసరి ఉష్ణోగ్రత 22°C కంటే ఎక్కువగా; సంవత్సర సరాసరి ఆర్ద్రత 70% కంటే ఎక్కువగా ఉండును. మహారాష్ట్రలోని పశ్చిమ కనుమలు, కర్ణాటక, కేరళ, అండమాన్ & నికోబార్ దీవులు, అస్సాం, పశ్చిమ బెంగాలు, నాగాలాండ్, త్రిపుర, మిజోరాం, మణిపూర్ మరియు మేఘాలయ రాష్ట్రాలలో సతత హరితారణ్యాలు కాననగును. ఈ అరణ్యాలలో రబ్బరు, ఎబొని, మహోగని, రోజ్‌ఉడ్, కొబ్బరి, వెదురు, సింకోనా, కాండిస్, ఫామ్, ఐరన్ ఉడ్ మరియు సిడార్ రకపు వృక్షాలు ఉంటాయి. రవాణా వసతులకు అనువుగా లేనందువలన, వాణిజ్యపరంగా ఈ అరణ్యాలను ఎక్కువగా వినియోగించుట లేదు.

ఉష్ణమండల ఆకురాల్చు అడవులు (Tropical Deciduous Forest)

100 సెం.మీ నుండి 200 సెం.మీ సంవత్సర సరాసరి వర్షపాతం, 27°C సరాసరి ఉష్ణోగ్రత మరియు 60 నుండి 70 శాతం సాపేక్ష ఆర్ద్రత కలిగిన ప్రాంతాలందు "ఉష్ణమండల ఆకురాల్చు అడవులు" (ఋతుపవన అరణ్యాలు) పెరుగును. ఈ అడవులకు చెందిన వృక్షాలు వసంత ఋతువు మరియు వేసవికి ముందు కాలంలో ఆకులనురాల్చుట వలన, ఈ అడవులకు "ఆకురాల్చు అడవులు" అని పేరు వచ్చెను. పంజాబు నుండి అస్సాం వరకు వ్యాపించిన హిమాలయ ప్రాంతాలు; పంజాబు, హర్యానా, ఉత్తరప్రదేశ్, బీహారు, పశ్చిమ బెంగాలు (గొప్ప మైదాన ప్రాంతాలు); జార్ఖండ్, మధ్యప్రదేశ్, చత్తీస్‌ఘర్ (మధ్య భారతదేశం); మహారాష్ట్ర, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు మరియు కేరళ (దక్షిణ

10th_Geography_Unit 02.indd 155 24-01-2023 13:26:27



భారతదేశం) వంటి రాష్ట్రాలందు ఆకురాల్చు అడవులను చూడవచ్చును. ఈ అడవుల్లో ఎక్కువగా లభించే ముఖ్యమైన వృక్షాలు టేకు, సాలవృక్షం. వీటితోపాటు గంధపు చెట్లు, రోజ్‌ఉడ్, కుశం, మాహువా, పలాస్, హోల్డు, అమ్లా, పడాక్, వెదురు మరియు తెండు వంటి వాణిజ్య ప్రాముఖ్యత కల్గిన వృక్షాలు కూడా ఈ అడవులలో లభించును. ఈ అడవుల నుండి సుగంధ ద్రవ్యాలు, చందన తైలం మరియు సుగంధ లేపనాలు వంటివి లభిస్తాయి.

ఉష్ణమండల ఎడారి అడవులు (Tropical Dry Forest)

50 సెం.మీ నుండి 100 సెం.మీ వర్షపాతం లభించే పొడి ప్రాంతాల్లో ఉష్ణమండల ఎడారి అడవులు రూపొందుతాయి. ఇవి ఒక మధ్యంతర రకపు అడవులు. తూర్పు రాజస్థాను, హర్యానా, పంజాబు, పడమటి ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, తూర్పు మహారాష్ట్ర, తెలంగాణ,

10th_Geography_Unit 02.indd 156 24-01-2023 13:26:27

పశ్చిమ కర్ణాటక మరియు తూర్పు తమిళనాడు ప్రాంతాల్లో ఎడారి అడవులు కనబడతాయి. మహువా, మర్రిచెట్లు, అమల్డాస్, పనస, హోల్డు, నల్లతుమ్మ, వెదురు వంటి వృక్షాలు ఈ అడవులందు లభిస్తాయి.

శుష్క మరియు అర్ధ శుష్క అడవులు: ఈ అడవులను "ముళ్ళపొదల అడవులు" అని కూడా పిలుస్తారు. అధిక ఉష్ణోగ్రత, తక్కువ ఆర్ద్రత మరియు 50 సెం.మీ కంటే తక్కువ వర్షపాతం లభించెడి ఎడారి ప్రాంతాల్లో ఈ అడవులు పెరుగుతాయి. రాజస్థాన్ మరియు వాయువ్య భారతదేశ ప్రాంతాలు; నైరుతి హర్యానా, ఉత్తర గుజరాత్ మరియు నైరుతి పంజాబునందు ఇలాంటి అడవులను చూడవచ్చును. దక్కను పీఠభూమి వ్యాపించియున్న కర్ణాటక, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోని కొన్ని శుష్క ప్రాంతాలందు కూడా వీటిని చూడవచ్చును. బాబుల్, కికర్ మరియు ఈత చెట్టు వంటి వృక్షాలు ఎడారి అడవులందు ఉంటాయి.

పర్వతారణ్యాలు (Montane Forest)

పర్వతాల ఎత్తు మరియు వర్షపాత పరిమాణమును ఆధారంగా చేసుకొని, పర్వతారణ్యాలను తూర్పు హిమాలయ అరణ్యాలు మరియు పశ్చిమ హిమాలయ అరణ్యాలు అని రెండు రకాలుగా చెప్పవచ్చును.

i. **తూర్పు హిమాలయ అడవులు:** ఈశాన్య రాష్ట్రాల పర్వత సానువులందు గల అడవులను తూర్పు హిమాలయ అడవులు అంటారు. 200 సెం.మీ కంటే ఎక్కువ వర్షపాతమును పొందెడి ఈ అడవులు సతత హరితారణ్యాల రకానికి చెందినవి. 1200-2400 మీ ఎత్తులో ఉన్న అడవుల్లో సింధూరం, సాలవృక్షం, లారల్, అమురా, చెస్టునట్, లవంగం వంటి వృక్షాలు; 2400-3600 మీ ఎత్తు కలిగిన పర్వతాలందు సింధూరం, బిర్చ్, సిల్వర్, దేవదారు, పైన్ స్ప్రూస్, జునిపర్ వంటి వృక్షాలు లభిస్తాయి.

(ii) **పశ్చిమ హిమాలయ అడవులు:** మిత వర్షపాత ప్రాంతాలలో పెరిగెడి ఈ అడవులను జమ్ము-కాశ్మీరు, హిమాచలప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి రాష్ట్రాలలో చూడవచ్చును. ఈ అడవులందు 900 మీ ఎత్తు కల్గిన ప్రాంతంలో చిన్న చిన్న చెట్లు (చిట్టడవులు) పెరుగుతాయి. 900 మీ నుండి 1800 మీ ఎత్తు గల ప్రాంతంలో 'చిర్' వృక్షాలు ఎక్కువగా ఉంటాయి. 1800 మీ నుండి 3000 మీ ఎత్తు గల ప్రాంతాల్లో అత్యుష్ణ మండల సూది ఆకు రకపు అడవులు కనబడును.

అల్పైన్ అడవులు

హిమాలయ పర్వతాలందలి 2400 మీ ఎత్తులో ఉండే ప్రాంతాలందు అల్పైన్ అడవులు ఉంటాయి. ఇవి పూర్తిగా శృంగారపు (సూది వంటి ఆకులు గల) వృక్షాలతో నిండి ఉంటాయి. ఈ అడవులందు ఓక్, సిల్వర్, ఫిర్, పైన్, జునీపర్ వంటి వృక్షాలు ఉంటాయి. తూర్పు హిమాలయ ప్రాంతాలందు 'అల్పైన్' అడవులు విశాలంగా వ్యాపించియున్నవి.

మాంగ్రోవ్ అరణ్యములు

నదీముఖ మైదానాలు, నదీముఖ నీటి కయ్యలు, సముద్రోన్ముఖ నీటి శాఖలలోను, వాటి పరిసరాలలోను ఉండే వృక్షజాలమునకు "వేలా అరణ్యాలు" అని పేరు. వీటిని "డెల్టా అడవులు లేదా చిత్తడినేల అడవులు" అని కూడా పిలుస్తారు. గంగ-బ్రహ్మపుత్ర డెల్టా మైదానాలు విస్తారమైన వేలా అరణ్యాలను కలిగి ఉన్నవి. దీనిని సుందరవనములు అని కూడా పిలుస్తారు. మహానది, గోదావరి, క్రిష్ణా నదుల డెల్టా ప్రాంతాలు వేలా అరణ్యాలకు ప్రసిద్ధి. ఈ అడవులకు **"వేల అరణ్యములు"** అని మరొక పేరు కూడా ఉన్నది.

2.5 వన్యప్రాణులు

ప్రకృతీ పరిసరాలు, అడవులందు జీవించెడి ప్రాణులను 'వన్యప్రాణులు (వన్యజీవులు)' అంటారు. వన్యప్రాణులు రెండు రకాలు. అవి: i) వెన్నెముక కలిగిన జీవులు (చేపలు, ఉభయచరాలు, సరీసృపాలు, పక్షులు, క్షీరదాలు), ii) వెన్నెముక లేని జీవులు (ఈగలు, సీతాకోకచిలుకలు, చిమ్మట పురుగు వంటి కీటకాలు). భారతదేశము నందు జీవ వైవిధ్యం కలిగిన గొప్ప జంతుజాలము కలదు. ప్రపంచమునందు గల 1.5 మిలియన్ రకాల జీవజాతులలో భారతదేశంలోనే 81,251 రకాలకు పైబడిన విభిన్న జీవజాతులు కలవు.

భారతదేశము పులి, సింహం, చిరుత, కొండచిలువ, నక్క, తోడేలు, ఎలుగుబంటి, ఖడ్గమృగం, నీటి ఏనుగు, ఒంటె, చారల గుర్రం, మొసలి, అడవి కుక్క, కోతి, పాము, లేడి జాతి జంతువులు, అడవి దున్న మరియు బలమైన ఆసియా ఏనుగు వంటి జీవ వైవిధ్య జంతు జాతులకు కేంద్రంగా వెలుగొందుచున్నది. జంతువుల అక్రమ వేట, అటవీ నిర్మూలన, అక్రమ రవాణా మరియు ఇతర మానవ తప్పిదాల వలన వన్యప్రాణుల ఉనికి ప్రశ్నార్థకమై ప్రమాదం అంచున నిలబడి ఉన్నవి.

10th_Geography_Unit 02.indd 157 24-01-2023 13:26:27



10th_Geography_Unit 02.indd 158 24-01-2023 13:26:28

భారతదేశ వన్యప్రాణుల సంరక్షణ సంస్థ - 1952 (IBWL): వన్యప్రాణుల భద్రత, సంరక్షణ మరియు నిర్వహణకు సంబంధించిన ప్రతిపాదనలను ప్రభుత్వానికి నివేదించుట కొరకు 1952 వ సం॥లో భారత వన్యప్రాణుల సంస్థ (**IBWL**) ప్రారంభించబడినది. వన్యప్రాణుల అక్రమ వేట, అక్రమ రవాణా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలను నిరోధించుట కొరకు భారత ప్రభుత్వం 1972లో వన్యప్రాణుల సంరక్షణ చట్టాన్ని రూపొందించెను.

భారతదేశ వన్యప్రాణుల ఔన్నత్యం మరియు జీవ వైవిధ్య పరిరక్షణ కొరకు దేశవ్యాప్తంగా **102 జాతీయ ఉద్యానవనాలు, 515 వన్యమృగ శరణాలయాలు ఏర్పాటు చేయబడియున్నవి.**

జీవావరణ అభయ క్షేత్రాలు

ప్రజల భాగస్వామ్యంతో భూమి మరియు తీర పరిసరాలను, జీవావరణమును సంరక్షించు వ్యవస్థను "జీవావరణ అభయక్షేత్రాలు" లేదా "జీవ అభయారణ్యాలు" అని చెప్పవచ్చును.

భారత ప్రభుత్వం దేశవ్యాప్తంగా **18 జీవావరణ అభయక్షేత్రాలను** నెలకొల్పి ఉన్నది. ప్రకృతి వనాలను, జీవావరణ ప్రాంతాలను సంరక్షించుట, జాతీయ ఉద్యానవనాలను నిర్వహించుట, వీటి ఆర్థిక ప్రయోజనాలను పరిరక్షించుట వంటి చర్యలను జీవావరణ అభయ సంస్థలు చేపడుతున్నాయి.

మీకు తెలుసా?

భారతదేశంలోని పులుల సంఖ్యను పెంపొందించి, వాటిని సంరక్షించాలనెడి ఉద్దేశ్యంతో 1973 ఏప్రిల్ నెలలో పులుల సంరక్షణ ఫథకం చేపట్టబడి, దేశవ్యాప్తంగా "పులుల శరణాలయాలు" నెలకొల్పబడెను.

భారతదేశంలోని జీవావరణ అభయ క్షేత్రాలు

భారతదేశంలోని 18 జీవావరణ అభయ క్షేత్రాలలో 11 అభయారణ్యాలు యునెస్కో (UNESCO) సంస్థ యొక్క మానవ మరియు జీవావరణ అభయ క్షేత్రాల పథకం ద్వారా నిర్వహించబడుచున్నవి. అవి: మన్నారు సింధుశాఖ, నందాదేవి, నీలగిరి, నాక్రేక్, పచ్‌మారి, సిమ్లిపాల్, సుందరవనాలు, అగస్త్యమలై, గ్రేట్ నికోబార్, కాంచనజంగ మరియు అమర్ కంటక్.

సారాంశము

- భారతదేశ శీతోష్ణస్థితి "ఉష్ణమండల ఋతుపవన" రకానికి చెందినదగును.
- భారతదేశంలో శీతాకాలం, వేసవికాలం, నైరుతి ఋతుపవనకాలం, ఈశాన్య ఋతుపవనకాలం అనెడి నాలుగు రకాల ఋతువులు కలవు.
- మానవుల ప్రమేయం లేకుండా, ప్రకృతీ పరిసరాలలో స్వేచ్ఛగా పెరిగెడి మొక్కల సమూహమును "సహజ వృక్షజాలము" అంటారు.
- సహజ వృక్షజాలమును సతత హరితారణ్యాలు, ఆకురాల్చు అడవులు, ఎడారి అడవులు పర్వతారణ్యాలు, ఆల్పైన్ అడవులు మరియు వేలా అరణ్యాలుగా వర్గీకరణ చేయవచ్చును.
- నేల మరియు తీర ప్రాంతాలందలి పర్యావరణ వ్యవస్థను సంరక్షించెడి క్షేత్రాలను "జీవావరణ అభయ క్షేత్రాలు' అంటారు.

మూల్యాంకనం

TOJB7

I. సరైన జవాబును ఎన్నుకొనుము.

1. పశ్చిమగాలుల అలజడుల వలన అధిక వర్షపాతం పొందు ప్రాంతం _____.
   అ) తమిళనాడు ఆ) కేరళ
   ఇ) పంజాబు ఈ) మధ్యప్రదేశ్

2. కేరళ మరియు కర్ణాటక తీరప్రాంతాలందు మామిడికాయలు పక్వం చెందడానికి తోడ్పడునది _____ .
   అ) లూ ఆ) పశ్చిమగాలులు
   ఇ) మామిడిజల్లులు ఈ) జెట్‌ప్రవాహాలు

3. సమవర్షప్రాంతాలను అనుసంధానించెడి రేఖలు _____.
   అ) సమవర్షపాతరేఖలు ఆ) సమభార రేఖలు
   ఇ) సమోష్ణరేఖలు ఈ) అక్షాంశ రేఖలు

10th_Geography_Unit 02.indd 159 24-01-2023 13:26:29

4. భారతదేశపు శీతోష్ణస్థితి రకము _____.
   అ) ఉష్ణమండల శీతోష్ణస్థితి
   ఆ) భూమధ్యరేఖా శీతోష్ణస్థితి
   ఇ) ఉష్ణమండల ఋతుపవన శీతోష్ణస్థితి
   ఈ) మితోష్ణ శీతోష్ణస్థితి
5. ఋతుపవన అడవులకు మరోపేరు _____.
   అ) ఉష్ణమండల సతత హరితారణ్యాలు
   ఆ) ఆకురాల్చు అడవులు
   ఇ) మాంగ్రోవ్ అడవులు
   ఈ) పర్వతారణ్యాలు
6. శేషాచలం కొండలు అనబడు జీవ అభయక్షేత్రము ఉన్న రాష్ట్రం _____.
   అ) తమిళనాడు ఆ) ఆంధ్రప్రదేశ్
   ఇ) మధ్యప్రదేశ్ ఈ) కర్ణాటక
7. యునెస్కో యొక్క జీవావరణ అభయక్షేత్ర పథకం ద్వారా నిర్వహించబడని అభయక్షేత్రము _____.
   అ) నీలగిరి ఆ) అగస్త్యమలై
   ఇ) గ్రేట్ నికోబార్ ఈ) కచ్

II. జతపరుచుము.

1. సుందరవనాలు	—	శుష్క, అర్ధ – శుష్క అడవులు
2. జీవవైవిధ్య ప్రాంతము	—	అక్టోబరు – డిసెంబరు
3. ఈశాన్య ఋతుపవనాలు	—	సముద్రతీరంలోని అడవులు
4. ఉష్ణమండల ముళ్ళపొదల అడవులు	—	పశ్చిమ బెంగాలు
5. తీరస్థ అడవులు	—	హిమాలయాలు

III. క్రింది కథనాలను చదివి, సరియైన జవాబును గుర్తించుము.

1. **కథనం :** హిమాలయాలు శీతోష్ణస్థితుల అవరోధముగా నిలిచియున్నవి.
   కారణం : హిమాలయాలు మధ్య ఆసియా నుండి వీచెడి శీతల పవనాలను అడ్డగించి, భారతదేశమును వెచ్చగా ఉంచుచున్నది.
   అ) కథనం మరియు కారణం సరి; కథనానికి కారణం సరియే.
   ఆ) కథనం మరియు కారణం సరి: కథనానికి కారణం సరికాదు.
   ఇ) కథనం సరి; కారణం సరికాదు.
   ఈ) కథనం సరికాదు; కారణం సరి.

IV. సరికాని జవాబును గుర్తించుము.

1. వేలా అరణ్యాలు _____ చుట్టూ కాననగును.
   (అ) ఎడారి ప్రాంతం
   (ఆ) గంగ–బ్రహ్మపుత్ర డెల్టా ప్రాంతం
   (ఇ) గోదావరి డెల్టాప్రాంతం
   (ఈ)మహానది డెల్టా ప్రాంతం
2. భారతదేశ శీతోష్ణస్థితిని బాధించెడి కారకము
   (అ) అక్షాంశ వ్యాప్తి
   (ఆ) ఎత్తు
   (ఇ) సముద్రం నుండి గల దూరం
   (ఈ)మన్ను

V. క్లుప్తంగా సమాధానములిమ్ము

1. భారతదేశ శీతోష్ణస్థితిని నిర్ణయించు కారకాలేవి?
2. 'సహజ ఉష్ణపతనం' (normal lapse rate) అనగానేమి?
3. జెట్ ప్రవాహాలు అంటే ఏమిటి?
4. "ఋతుపవనము" –ఒక లఘు వ్యాఖ్యను వ్రాయుము.
5. భారతదేశపు నాలుగు ఋతువులను పేర్కొనుము.
6. ఋతుపవన విస్ఫోటనం అనగానేమి?
7. భారతదేశంలో అధిక వర్షపాతమును పొందు ప్రాంతాలేవి?
8. భారతదేశంలో మాంగ్రోవ్ అడవులు గల ప్రదేశాలను తెల్పుము.
9. భారతదేశంలోని ఏదేని నాలుగు జీవావరణ అభయక్షేత్రాలను తెల్పుము.

VI. తారతమ్యాలను జాబితాచేయుము.

1. వాతావరణం మరియు శీతోష్ణస్థితి.
2. సతత హరితారణ్యాలు మరియు ఆకురాల్చు అడవులు
3. ఈశాన్య ఋతుపవనాలు మరియు నైరుతి ఋతుపవనాలు

10th_Geography_Unit 02.indd 160 24-01-2023 13:26:29

VII. కారణమును విశ్లేషించుము.

1. భారతదేశం ఉష్ణమండల ఋతుపవన శీతోష్ణస్థితిని కల్గియున్నది.
2. పర్వతాలు మైదానాల కంటే ఎక్కువ చల్లగా ఉండును.

VIII. విపులంగా జవాబులిమ్ము.

1. నైరుతి ఋతుపవనాలను గూర్చి వివరింపుము.
2. భారతదేశపు అడవుల రకాలను వర్ణించుము.

IX. దేశపటముల నైపుణ్యము.

భారతదేశ నైసర్గికపటమునందు క్రింది అంశాలను గుర్తించుము.

1. నైరుతి ఋతుపవనాల ప్రయాణమార్గం
2. ఈశాన్య ఋతుపవనాల ప్రయాణ మార్గం
3. అధిక వర్షపాత ప్రాంతాలు.
4. పర్వతారణ్యాలు
5. పన్నా జీవావరణ అభయక్షేత్రం
6. అగస్త్యమలై జీవావరణ అభయక్షేత్రం

పరిశీలనా గ్రంథాలు

1. Attri, S.D. and A.Tyagi, 2010. "Climate Profile of India", India Meteorological Department, Ministry of Earth Sciences, Govt. of India, New Delhi.
2. Singh, S. and J.Saroha, 2014. "Geography of India", Access Publishing India Pvt. Ltd. New Delhi.
3. Hussain, M. 2008. "Geography of India" Tata McGraw-Hill Publishing House Company Ltd. New Delhi.
4. Govt. of India, 2014. "India's fifth National report to the Convention on Biological Diversity" Ministry of Environment and Forests.

అంతర్జాల కృత్యం

భారతదేశం – శీతోష్ణస్థితి మరియు సహజవృక్షజాలము

"స్కూల్ భవన్"ను సందర్శించుము.

"స్కూల్ భవన్" ద్వారా భారతదేశపు సహజ వనరులు, పర్యావరణము మరియు పర్యావరణ అభివృద్ధిని గూర్చి తెలుసుకోవచ్చును.



సోపానాలు

- QR లేదా URL ద్వారా అంతర్జాల పేజీని సందర్శించుము.
- పేజీలో క్రిందివైపున గల 'Explore' క్లిక్ చేయుము.
- ఎడమ వైపు గల 'Climate' ను క్లిక్ చేసి, Annual Rainfall ను ఎంపిక చేసి విషయాలను తెలుసుకొనుము.

Website URL:
https://bhuvan-app1.nrsc.gov.in/mhrd_ncert/

1TULW

10th_Geography_Unit 02.indd 161 24-01-2023 13:26:29

అధ్యాయం - 3

భారతదేశం – వ్యవసాయం



అభ్యసన లక్ష్యాలు

- భారతదేశంలోని మట్టి రకాలను, వ్యాపనమును అర్థం చేసుకొనుట.
- భారతదేశం యొక్క నీటి పారుదల మరియు బహుళార్థ సాధక పథకాల ముఖ్యత్వమును గూర్చి తెలుసుకొనుట.
- భారతదేశపు వ్యవసాయము అందులోని వివిధ రకాలను, వాటి ప్రాముఖ్యతను గూర్చి అధ్యయనం చేయుట.
- భారతదేశ పశు సంపద మరియు మత్స్య వనరులను గురించి అర్థం చేసుకొనుట.
- భారతదేశపు వ్యవసాయరంగం ఎదుర్కొంటున్న సమస్యలను అవగాహన చేసుకొనుట.

58D2Z

పరిచయం

ప్రకృతీ వనరులలో మృత్తిక (మట్టి) వనరులు అత్యంత ముఖ్యమైనవి. భారతదేశంతో సమానమైన విస్తీర్ణం కలిగిన ప్రపంచ దేశాలకంటే, భారతదేశంలో నెలకొనియున్న ప్రకృతి పరిసరాలు, భౌగోళిక పరిస్థితులు పలు రకాల మృత్తికలు ఏర్పడుటకు కారణముగా ఉన్నది. (సారవంతమైన మృత్తికలు, వ్యవసాయ అభివృద్ధికి దన్నుగా నిలుచుటతోపాటు, పెరుగుతున్న జనాభాకు చేయూతను అందించుచున్నది.)

3.1 మృత్తికలు (నేలలు - Soils)

ఖనిజధాతువులు, సేంద్రీయ లవణాలు, సూక్ష్మజీవులు, గాలి మరియు నీరు మిశ్రమముచే భూ ఉపరితలపు పై పొరయందు రూపొందియున్న పదార్థమును 'మృత్తిక' అని అందురు. మృత్తికా రేణువులను బంక, ఒండ్రు మరియు ఇసుక అని మూడు రకాలుగా చెప్పవచ్చును. వేర్వేరు శీతోష్ణ పరిస్థితుల వలన, శిలలు విచ్ఛిన్నం చెందుట వలన మృత్తికలు ఏర్పడుచున్నవి. కొన్ని మృత్తికలు వికోషీకరణ కారకాలు అవక్షేపించుట వలన రూపొందుతాయి. సాధారణంగా ఒక్కో ప్రాంతంలోను ఒక్కో రకమైన మృత్తికలు ఉంటాయి.

మృత్తిక- రకాలు (మట్టి రకములు)

1953 న ప్రారంభించబడిన భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ (ICAR), భారతదేశంలోని మృత్తికలను ఎనిమిది రకాలుగా వర్గీకరించెను. అవి:

1. ఒండ్రు మట్టి
2. నల్లరేగడి మట్టి
3. ఎర్రరేగడి మట్టి
4. కంకర మట్టి
5. అడవి మరియు పర్వత మృత్తికలు
6. శుష్క మరియు ఎడారి మృత్తికలు
7. లవణ మరియు క్షార మృత్తికలు
8. బంక మరియు చిత్తడినేల మృత్తికలు



10th_Geography_Unit 03.indd 162 24-03-2023 10:48:16

మట్టి రకము	భౌతిక ధర్మములు	వ్యాపనం	సాగుచేయు పంటలు
ఒండ్రు మట్టి	**ఖాదర్:** లేతవర్ణం, అధిక ఇసుకతో కూడిన మట్టి రకము. **భాంగర్:** సున్నం మరియు బంక కలిసిన ప్రాచీన ఒండ్రు నిక్షేపాలు, ముదురు వర్ణంలో ఉంటుంది. **రూపొందు విధం:** వాగు వంకలు, నదులు ప్రవాహ వేగం తక్కువగా ఉన్నప్పుడు ఒండ్రును నిల్వచేయును. **రసాయన ధర్మాలు:** పొటాషియం, పాస్పోరిక్ ఆమ్లం, సున్నం మరియు కార్బన్ మిశ్రమాలు ఎక్కువగా, నైట్రోజన్ శాతం తక్కువగా ఉండును. **స్వభావము:** బంక, ఇసుక, బురదతో నిండి ఉండును.	గంగ- బ్రహ్మపుత్ర నదీలోయలు; ఉత్తర ప్రదేశ్, ఉత్తరాంచల్, పంజాబు, హర్యానా, పశ్చిమ బెంగాలు, బీహారు రాష్ట్రాల్లోని మైదాన ప్రాంతాలు మరియు తూర్పు తీర నదీముఖ ద్వారాలు.	వరి, గోధుమ, చెఱకు, నూనె విత్తులు.
నల్లరేగడి మట్టి	**రూపొందుట:** దక్కను ప్రాంతంలో గల బాసాల్టు శిలల నుండి రూపొందెను. **రంగు:** టైటానియం మరియు ఇనుము ఉండుట వలన, నల్లరంగును కల్గియుండును. **రసాయన ధర్మాలు:** కాల్షియం మరియు మెగ్నీషియం కార్బనేట్లు; అధిక ప్రమాణంలో ఇనుము, అల్యూమినియం, సున్నం మరియు మెగ్నీషియాలు కలవు. పొటాష్ లైమ్, అల్యూమినియం, కాల్షియం, మెగ్నీషియాలుఎక్కువగా; నైట్రొజన్, పాస్ఫరిక్ ఆమ్లం మరియు క్రుళ్ళిన ఆకుపెంట తక్కువగా ఉండును. **స్వభావం:** తడిగా ఉన్నపుడు బురదగా; ఎక్కువ తేమ స్వభావాన్ని కలిగి ఉంటుంది.	మహారాష్ట్ర మరియు మాళ్వా పీఠభూములు; కతియవార్ ద్వీపకల్పం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ ప్రాంతం; ఉత్తర కర్ణాటక ప్రాంతాలు.	ప్రత్తి, చిరుధాన్యాలు, పొగాకు, చెఱకు.
ఎర్రరేగడి మట్టి	**రూపొందుట:** గ్రానైటు, నైస్ వంటి పురాతన స్ఫటిక శిలలు శిథిలం చెందుట వలన ఏర్పడును. **రసాయన ధర్మాలు:** ఇనుము, మెగ్నీషియం ఎక్కువగాను; నైట్రొజన్, పచ్చి ఆకుపెంట, పాస్ఫరిక్ ఆమ్లం మరియు సున్నపు ఖనిజాలు తక్కువగా ఉండును. **స్వభావము:** మృదు శిలా రేణువులు, ద్రవశోషిత లవణత్వం; బీటలు వారిన మట్టి పర్రలు కలిగి చూడడానికి చైనా బంకమన్నులా కనబడును.	దక్కను పీఠభూమి తూర్పు ప్రాంతాలు, చోటానాగపూర్ పీఠభూమి (జార్ఖండు), కేరళ, తమిళనాడు మరియు కర్ణాటక.	గోధుమ, వరి, ప్రత్తి, చెఱకు, ధాన్యాలు
కంకర మట్టి	**రూపొందుట:** సమ శీతోష్ణ ప్రాంతాలందు, నిక్షాళన (leaching) ప్రక్రియ వలన, కంకర మట్టి ఏర్పడును. **రసాయన ధర్మాలు:** ఇనుము మరియు అల్యూమినియం ఖనిజాల ద్రవ ఆక్సైడులను కల్గియుండును. **స్వభావము:** అత్యంత ఎత్తైన ప్రాంతాల్లో ఎక్కువ ఆమ్లత్వమును, ఎత్తైన ప్రదేశాలలో తక్కువ ఆమ్లత్వమును కల్గియుండును. ఈ మట్టి సాధారణంగా తేమను నిల్వయుంచుట లేదు. అయితే బంకమట్టి ఒండ్రు నిక్షేపాలు కలగలిసిన మైదాన ప్రాంతాలందు కంకర మట్టి ఎక్కువ తేమను నిల్వ ఉంచగలదు.	అస్సాం కొండలు, కర్ణాటక మరియు కేరళ రాష్ట్రాల్లోని పర్వత పాదాలు; ఒడిస్సా; తూర్పు కనుమలు.	కాఫీ, రబ్బరు, జీడిమామిడి, కర్ర పెండెలం (కొమ్మగణుసు)

10th_Geography_Unit 03.indd 163 24-03-2023 10:48:16

మట్టి రకము	భౌతిక ధర్మములు	వ్యాపనం	సాగుచేయు పంటలు
అడవి మృత్తిక మరియు పర్వాతాల మట్టి	**రూపొందుట:** శీతోష్ణస్థితుల ఆధారంగా వేర్వేరు ప్రాంతాలలో వేర్వేరు విధాలుగా రూపొందును. ప్రధానంగా మంచు, వర్షపాతం, ఉష్ణోగ్రతల వలన, శిలలు భౌతిక శైథిల్యం చెందుట ద్వారా ఏర్పడును. **రసాయన ధర్మాలు:** పొటాష్, పాస్పరస్, సున్నం వంటివి తక్కువగా ఉండును. **స్వభావము:** మృదుత్వం, గట్టిదనం కల్గిన ఇసుక మరియు శిలా రేణువులుగా ఉండును. మాతృ శిలల కంటే విభిన్నంగా ఉండును. పచ్చి ఆకు పెంట మెల్లగా క్రుళ్ళుట వలన ఆమ్లదనము కల్గియుండును.	జమ్ము- కాశ్మీరు, హిమాచల ప్రదేశ్, ఉత్తరాఖండ్, సిక్కింనందలి సూది ఆకు అడవులు; పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు.	కాఫీ, తేయాకు, వరి, మొక్కజొన్న, బంగాళదుంప, బార్లీ, ఉష్ణమండల పండ్లు రకాలు; సుగంధ ద్రవ్యాలు
శుష్క మృత్తికలు మరియు ఎడారి మృత్తికలు	**రూపొందుట:** పొడివాతావరణం, అధిక ఉష్ణోగ్రత వలన బాష్పీభవనం ఎక్కువగా జరుగుట చేత శిలలు విచ్ఛిన్నమై పొడి రేణువులుగా మారును. **రసాయన ధర్మాలు:** ద్రవ లవణాలు, కాల్షియం కార్బొనేట్లు కలగలిసిన అధిక క్షారగుణమును; తక్కువ సేంద్రియ గుణమును; అధిక పాస్ఫేటులను, తక్కువ నైట్రొజన్‌ను కల్గియుండును. **స్వభావము:** లేత రంగు, తక్కువ ఆకు పెంట; తక్కువ తేమను కలిగి, చూర్ణములాగ ఉండును.	రాజస్థాను, ఉత్తర గుజరాత్, దక్షిణ పంజాబు.	చిరు ధాన్యాలు, బార్లీ, ప్రత్తి, మొక్కజొన్న; ధాన్యాలు (నీటి పారుదల వసతుల వలన)
లవణ మృత్తికలు మరియు క్షార మృత్తికలు	**రూపొందుట:** నీటిపారుదల సక్రమంగా లేకపోవుట చేత కేశనాళకీయత ప్రభావం వలన, లవణాలు అడుగు భాగం నుండి నేల ఉపరితల భాగానికి తరలించబడుట వలన, లవణ నిక్షేపము చెంది లవణ, క్షారమృత్తికలు ఏర్పడును. **రసాయన ధర్మాలు:** సోడియం, మెగ్నీషియం, కాల్షియం లవణాలు మరియు సల్ఫ్యూరిక్ ఆమ్లము. **స్వభావము:**అపారమైన సోడియం లవణాలు మరియు శైథిల్యం చెందిన ఖనిజ రేణువులు	ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మరియు బీహారు, ఉత్తర ప్రదేశ్, హర్యానా, పంజాబు, రాజస్థాన్ మహారాష్ట్రలోని ఎడారి భూములు.	అధికక్షారలవణాల వలన పంటలు పైరగుట లేదు.
బంకమన్ను మరియు చిత్తడి నేల మన్ను	**రూపొందుట:** అధిక వర్షపాతం, తేమ గల్గిన చిత్తడి భూములందు సేంద్రియ పదార్థాలు క్రుళ్ళుట వలన ఏర్పడును. నల్లగాను, బరువుగాను, అధిక ఆమ్లత్వమును కల్గియుండును. **రసాయన ధర్మాలు:** పొటాష్ మరియు ఫాస్ఫేటులు తక్కువగా ఉండును. **స్వభావము:** ద్రవలవణాలు ఎక్కువగాను; 10-40 శాతం సేంద్రియ పదార్థాలను; అత్యధిక మొత్తంలో శాఖీయ వ్యర్థాలను కల్గియుండును.	కేరళలోని కొట్టాయం, ఆలప్పుళా జిల్లాలు; తమిళనాడు మరియు ఒరిస్సా రాష్ట్రాలతీర ప్రాంతాలు; బీహార్, పశ్చిమ బెంగాలు నందలి సుందరవనాలు; ఉత్తరాఖండ్‌నందలి అల్మోరా జిల్లా.	వరి, జనుము

10th_Geography_Unit 03.indd 164 24-03-2023 10:48:16

మృత్తికల నిమ్నీకరణం (Soil degradation)

మృత్తికా నిమ్నీకరణం (మట్టి హరించబడుట) అనునది భారతదేశం ఎదుర్కొంటున్న ఒక ప్రధాన సమస్య. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (IIRS) నివేదిక-2015 ప్రకారం, భారతదేశంలో 147 మిలియన్ హెక్టారుల భూమి మట్టి కోతకు గురియగుచున్నది.

భారతదేశం ఎదుర్కొనుచున్న ముఖ్యమైన మృత్తికా **సమస్యలు:** i) మట్టి క్రమక్షయం (పటల క్రమక్షయం; వంక క్రమక్షయం, కాలువ క్రమక్షయం, నిట్రవాలు లోయ, ఉద్ధాత భూమి) ii) మృత్తికా నిమ్నీకరణం iii) జలసంతృప్తత iv) లవణాలు మరియు క్షారములు v) లవణ తలము

మృత్తికా సంరక్షణ మరియు మృత్తికా నిర్వహణ పద్ధతులు

1. అడవుల పెంపకం (వనీకరణం)
2. ఆనకట్టలు, జలాశయాలు నిర్మించుట
3. పశువుల అధిక మేతను నివారించుట
4. నవీన సాగు పద్ధతులను అనుసరించుట

సమాంతర సేద్యం (కుదురు పద్ధతి), పంట మార్పిడి పద్ధతి, ఖండ సేద్యం (చిన్న చిన్న కమతాలు), పట్టీ సేద్యం. సోపాన పంటల సాగు మొదలగు వ్యవసాయ పద్ధతులను, మట్టి సంరక్షణ విధానాలను అనుసరించవలెను.



10th_Geography_Unit 03.indd 165 24-03-2023 10:48:16

3.2 నీటిపారుదల (Irrigation)

వ్యవసాయ పంటభూములకు కృత్రిమ పద్ధతిలో నీటిని పారించెడి విధానానికి "నీటిపారుదల" అని పేరు. భారతదేశము అధిక ఉష్ణోగ్రతను, క్రమబద్ధంలేని ఋతుపవనాలు మరియు వర్షపాతమును పొందుట వలన; ఎండాకాలంలో (నీరులేని కాలంలో) వ్యవసాయ పంటలకు సాగునీటిని కృత్రిమ పద్ధతుల్లో అందింపవలసి ఉన్నది.

నీటిపారుదల ఆధార వనరులు

భౌగోళిక స్వరూపం, మట్టి రకాలు, వర్షపాతం, ఉపరితల మరియు భూగర్భజలాల లభ్యత, నదీప్రవాహ స్వభావం (జీవనది లేదా నిర్జీవ నది),పెట్టుబడి వంటి అంశాల ఆధారంగా, భారతదేశ నీటి పారుదల పద్ధతులు ఆధారపడి యున్నవి. భాతరదేశంలోని నీటిపారుదల వనరులను మూడు రకాలుగా వర్గీకరింపవచ్చును. అవి:

- కాలువ నీటిపారుదల
- బావినీటి పారుదల
- చెఱువునీటి పారుదల



నీటి పారుదల విస్తీర్ణము

అ) కాలువ నీటిపారుదల

భారతదేశ నీటిపారుదల పద్ధతులందు రెండవది, అత్యంత ముఖ్యమైనది కాలువ నీటి పారుదల.

కాలువలు సమతల భూమి, పల్లపు భూమి, సారవంతమైన మృత్తికలు, జీవనదీజలము మరియు విశాలమైన సాగభూముల సేద్యానికి అనుగుణమైన ప్రభావశీలక నీటి వనరులగును. కాలువ నీటి పారుదల ప్రధానంగా రెండు రకాలు.

1. **వరదనీటి కాలువలు:** నదులకు అడ్డముగా కట్టబడిన ఆనకట్టలు, జలాశయముల నుండి కాకుండా, ప్రత్యక్షంగా నదుల నుండి నీటిని పంట భూములకు కాలువల ద్వారా పారించుటయే "వరదనీటి కాలువ" అనబడును. తద్వారా వానాకాలంలో వరదజలాలను, మిగులుజలాలను సాగుభూములకు మళ్ళించుటకు వీలగుచున్నది.
2. **జీవనదీ కాలువలు:**జీవనదుల ప్రవాహాలకు అడ్డుగా ఆనకట్టలు, జలాశయాలను నిర్మించి, నదీజలాలను వాటిలో నిల్వయుంచి, వ్యవసాయానికి అందింపబడుటయే "జీవనదీ కాలువలు" అగును. ఉత్తర భారతదేశం మైదాన ప్రాంతాల్లో 60 శాతం కాలువ నీటి పారుదలను వినిమోగిస్తున్నారు.

ఆ) బావి నీటిపారుదల

భూగర్భజలాలను భూ ఉపరితలానికి తేవడం కోసం, భూమిలోపల లంబంగా చాలా లోతు వరకు బావులు త్రవ్వబడును. బావి నీటిపారుదల అనునది అత్యంత ముఖ్యమైన నీటిపారుదల వనరు. భారతదేశపు అత్యంత చవకైన, నమ్మదగిన గొప్ప నీటిపారుదల వనరు 'బావి నీటిపారుదల' అగును. తక్కువ వర్షపాత ప్రాంతాల్లో కాలువ నీరు, చెఱువు నీరు అందుబాటులేని ప్రాంతాల్లో మరియు 'బావి నీటిపారుదల' అత్యంత ఆవశ్యకరము. బావులు రెండు రకాలు.అవి: i) బావులు ii). గొట్టపు బావులు

1. **బావులు:** భూగర్భజలం పుష్కలంగా లభించెడి ప్రాంతాలందు బావులను త్రవ్వి, సాగునీటి పారుదలకు వినియోగిస్తారు. ఉదా॥ గంగా మైదాన ప్రాంతాలు; మహానది, గోదావరి, కృష్ణ, కావేరి నదీముఖ మైదానాలు, నర్మద మరియు తపతి నదీలోయల ప్రాంతాలు.
2. **గొట్టపు బావులు:** భూగర్భజల మట్టం తక్కువగా ఉన్న ప్రాంతాలు, మిగులు విద్యుత్తు గల ప్రాంతాలు, మృదు శిలా నిర్మిత ప్రదేశాలందు గొట్టపు బావినీటి పారుదల చేపట్టబడుచున్నది. గుజరాతు, మహారాష్ట్ర, పంజాబు, మధ్యప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రాల్లో గొట్టపు బావి నీటి పారుదల ఎక్కువగా కలదు.

ఇ) చెఱువు నీటిపారుదల

భూ ఉపరితలముపై సహజంగా లేదా మానవుల చేత ఏర్పరచబడి, నీరు నిలిచి ఉండే పల్లపు ప్రాంతము చెఱువు అనబడును. సాధారణంగా చెఱువులు నదీ ప్రవాహ ప్రాంతాల వెంట, చుట్టూ ఏత్తైన గట్లు వేసి రూపొందించబడును. ఈ చెఱువులందు సేకరించెడి నీటిని వ్యవసాయానికి, ఇతర అవసరాలకు వినియోగిస్తారు. చెఱువు నీటి పారుదల భారత దేశపు ప్రాచీన నీటి పారుదల పద్ధతి యగును. సరస్సు మరియు తటాకాలు చెఱువు నీటి పారుదలకు చెందినవగును.

10th_Geography_Unit 03.indd 166 24-03-2023 10:48:17

ద్వీపకల్ప భారతదేశంలో చెఱువు నీటి పారుదల ప్రసిద్ధి చెందడానికి గల కారణాలు:

1. సమతలంగాలేని కఠిన శిలలతో నిండిన ప్రదేశాలందు కాలువలు, బావులు త్రవ్వుట చాలా కష్టము.
2. సహజంగా ఏర్పడిన పల్లపు ప్రాంతాలు నీటి నిలయాలుగా ఉపయోగపడుచున్నది.
3. జీవనదులు లేక పోవడం.
4. చొరనివ్వని శిలల వలన, భూమిలోకి నీటి చొరబాటు తక్కువగా ఉండడం.
5. తక్కువ జనాభా మరియు సాగుభూములు అధికంగా కలవు.

ఆధునిక నీటి పారుదల పద్ధతులు

ఆధునిక కాలంలో అనేక రకాలైన నీటిపారుదల వసతులు అమలులో కలవు. భారతదేశంలో బిందు నీటి సేద్యం, నీటి పిచికారీ; కేంద్ర భ్రమణ నీటిపారుదల వంటి ఆధునిక విధానాలు ఎక్కువగా వినియోగింపబడుచున్నది.

బిందు నీటి సేద్యం

పైరు మొక్కలు, పంటచేలల్లో మొక్కల వేర్లు భాగం వద్ద నీటిని బిందు రూపంలో అందించుటయే "బిందు నీటి సేద్యం". ఈ పద్ధతి తొలుత అభివృద్ధి చేయబడింది. ఈ విధానంలో 70% నీరు ఆదా చేయబడును.

నీటితుంపర పద్ధతి

ఇది అత్యంత సామాన్యమైన తేలికైన నీటి పారుదల పద్ధతి అగును. సన్నటి రంధ్రాలు కల్గిన గొట్టాల ద్వారా నీరు పంటభూములపై తుంపర్లుగా విరజిమ్మబడును. సమతలంగా లేని పంట భూముల్లో నీటిపారుదలకు ఈ పద్ధతి అత్యంత ప్రయోజనకారి.

రెయిన్ గన్

నీటిపిచికారీ గొట్టాలను పంటల ఎత్తుకు తగిన విధంగా (4 అడుగులు, అంత కంటే ఎక్కువ) అమర్చి, నీటిని పంటలపైన వానజల్లులాగ పడునట్లు చేయుదురు. పంటల ఎత్తుకు తగినట్లుగా మార్చుట వలన, చెఱకు, మొక్కజొన్న వంటి పంటల సాగుకు ఈ పద్ధతి దోహదపడును.

కేంద్ర భ్రమణ నీటిపారుదల

దీనికి **"నీటి చక్రము"** లేదా **"భ్రమణ నీటి పిచికారీ"** అని కూడా పేరు. ఈ విధానంలో పిచికారీ గొట్టాలు పంట భూముల్లో స్థిరంగా అమర్చబడి, ఒక చోటనే తిరుగుతూ అన్ని వైపులా నీటి తుంపర్లను వెదజల్లుతాయి.

బహుళార్థ సాధక నదీ పథకాలు

ఇది ఒక శాస్త్రీయ నీటి యాజమాన్య పద్ధతి. నదులకు అడ్డుగా బహుళ ప్రయోజనాల కొరకు ఆనకట్టలు నిర్మింపబడుటను **"బహుళార్థ సాధక నదీ పథకాలు"** అని అంటారు. ఆనకట్టలను నిర్మించుట ద్వారా సాగునీటి పారుదల; జల విద్యుదుత్పాదన; త్రాగు నీరు; పరిశ్రమలకు నీరు లభ్యత; వరదలను నివారించుట, మత్స్య సంపదను పెంపొందించుట, జలమార్గ రవాణా వంటి పలు ప్రయోజనాలను పొందుటయే దీని ప్రధాన లక్ష్యాలు. జల విద్యుచ్ఛక్తి మరియు నీటి పారుదల అనునవి బహుళార్థ సాధక పథకం యొక్క ఉత్కృష్ట ఉద్దేశ్యములు.

ప్రధానమంత్రి కృషి సంచాయి యోజన (PMKSY)

ఇది నీటి పొదుపు మరియు నీటి సంరక్షణ సాంకేతికతను ఉపయోగించి ఎక్కువ వ్యవసాయ దిగుబడిని పొందుటకు ఉద్దేశించిన కేంద్ర ప్రభుత్వ పథకమగును.

3.3 వ్యవసాయం

మానవులు మరియు పశుసంపద కొరకు ఆహారం, పశుగ్రాసం, నారలు మొదలగు పాడిపంటలు, ధాన్యపు గింజలు, పండించుటకు "వ్యవసాయం" (సాగు) అని చెప్పవచ్చును.

వ్యవసాయ నిర్ణయ కారకాలు

భారతదేశ వ్యవసాయమును నిర్ణయించు ముఖ్య కారకాలు:

1. భౌతిక కారకాలు: భూస్వరూపము, శీతోష్ణస్థితి, మృత్తికలు.
2. సంస్థాగత కారకాలు: సాగు భూమి విస్తీర్ణం (భూకమతం), సాగు చేయు కాల పరిమితి; మరియు భూ సంస్కరణలు.
3. వ్యవస్థాపక కారకాలు: నీటి పారుదల, విద్యుత్తు, రవాణా, ఋణం, విక్రయ సంత, బీమా మరియు పంట నిల్వ సదుపాయం.
4. సాంకేతిక కారకాలు: మన్నిక గల విత్తనాలు, రసాయన ఎరువులు, కీటక నాశినిలు, యంత్రాలు.

10th_Geography_Unit 03.indd 167 24-03-2023 10:48:17

వ్యవసాయం- రకాలు

అ) జీవనాధార వ్యవసాయం (Subsistence Farming)

భారతదేశంలో రైతులు అధికంగా జీవనాధార వ్యవసాయ పద్ధతిలో సాగు చేస్తున్నారు. ఈ పద్ధతిలో పంట భూమి కమతాలు తక్కువ. రైతులు పేదరికం వలన, అధిక వ్యయంతో కూడిన ఆధునిక వ్యూహాలను, యంత్రాలను వినియోగించుట లేదు. కుటుంబ సభ్యుల సాయంతో సాగు చేయబడి, పండిన పంటలో అధిక శాతం కుటుంబ వినియోగానికి సరిపోగా, మిగిలిన పంటను సంతలందు విక్రయిస్తారు. ఆహార పంటలకు ప్రాముఖ్యత ఇవ్వబడును. చెఱకు,నూనెగింజలు, ప్రత్తి, జనుము వంటి వ్యాపార పంటలను కూడా పండిస్తారు. సాంప్రదాయ (ప్రాచీన) పద్ధతుల వలన పంట దిగుబడి తక్కువగా లభించును.

ఆ) బదలీ వ్యవసాయం (Shifting Agriculture)

గిరిజన తెగకు చెందిన ప్రజలు అడవులందు కొంత భూభాగాలలో చెట్లను నరికి, కాల్చి శుభ్రపరచి, పంటలు సాగుచేస్తారు. రెండు/మూడు పంటల తర్వాత, భూమిలో సారం తగ్గుట వలన, ఆ భూమిని విడిచి, మరోచోట పై విధంగానే సాగు చేయుదురు. ఈ విధంగా మానవ శ్రమపైనే ఆధారపడి కొన్ని రకాల సాంప్రదాయ పంటలను సాగుచేస్తారు. ఈ పద్ధతిని **"నరుకుట- కాల్చుట వ్యవసాయం"** (Slash and burn) అని కూడా పిలుస్తారు.

బదలీ వ్యవసాయ పద్ధతికి వేర్వేరు ప్రాంతాల్లో, వేర్వేరు పేర్లు వాడుకలో కలవు	
బదలీ సేద్యం పేరు	**ప్రాంతం**
జుం	అస్సాం
పూనం	కేరళ
పోడు	ఆంధ్రప్రదేశ్, ఒడిస్సా
బీవర్, మసాన్, పెండ, బీర	మధ్యప్రదేశ్

ఇ) సాంద్ర వ్యవసాయం (Intensive Farming)

యంత్రాలు మరియు ఆధునిక ఉక్తులను ఉపయోగించి పంటల ఉత్పత్తిని పెంపొందించెడి వ్యవసాయ పద్ధతికి "సాంద్ర వ్యవసాయం" అని పేరు. రసాయన ఎరువులు మరియు పురుగు మందులను ఉపయోగించి, తక్కువ భూమిలో ఎక్కువ దిగుబడులను సాధించుటయే దీని ఉద్దేశ్యము.

ఈ) అనార్ధ/ మెట్ట వ్యవసాయం (Dry Farming)

నీటిపారుదల వసతులు లేని మెట్ట ప్రాంతాలందు 'మెట్ట సేద్యం' పద్ధతిలో సాగు చేయుదురు. మెట్ట పంటలు నీటి ఎద్దడిని తట్టుకుంటాయి. నీటి పారుదల వసతులు కల్గిన ప్రాంతాల్లో కూడా మెట్ట వ్యవసాయాన్ని చేయవచ్చును. తక్కువ భూకమతాలు కలిగిన ఈ పద్ధతిలో సంవత్సరానికి ఒక పంట మాత్రమే సాగు చేయుటకు వీలగును.

బహుళార్థ సాధక పథకం పేరు	నది	ప్రయోజనం పొందుతున్న రాష్ట్రాలు
దామోదర లోయ ప్రాజెక్టు	దామోదర్	జార్ఖండ్, పశ్చిమ బెంగాల్
భాక్రానంగల్ ప్రాజెక్టు (ప్రపంచ ఎత్తైన గురుత్వాకర్షణ ఆనకట్ట)	సట్లెజ్	పంజాబు, హర్యానా, రాజస్థాన్
హీరాకుడ్ ప్రాజెక్టు (ప్రపంచ అతి పొడవైన ఆనకట్ట)	మహానది	ఒడిస్సా
కోసి ప్రాజెక్టు	కోసి	బీహారు, నేపాల్
తుంగభద్ర ప్రాజెక్టు	తుంగభద్ర	ఆంధ్రప్రదేశ్, కర్ణాటక
తెహ్రీ ఆనకట్ట	భాగీరథి	ఉత్తరాఖాండ్
చంబల్ లోయ ప్రాజెక్టు	చంబల్	రాజస్థాన్, మధ్యప్రదేశ్
నాగార్జున సాగర్ ఆనకట్ట	కృష్ణానది	ఆంధ్రప్రదేశ్
సర్దార్ సరోవర్ ప్రాజెక్టు	నర్మద	మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, రాజస్థాన్
ఇందిరాగాంధీ కాలువ ప్రాజెక్టు	సట్లెజ్	రాజస్థాన్, పంజాబు, హర్యానా
మేట్టూరు ఆనకట్ట	కావేరి	తమిళనాడు

10th_Geography_Unit 03.indd 168 24-03-2023 10:48:17



10th_Geography_Unit 03.indd 169 24-03-2023 10:48:17

ఉ) మిశ్రమ వ్యవసాయం (Mixed Farming)

వ్యవసాయ క్షేత్రాలందు పంటలతోబాటు, పశుపోషణ, కోళ్ళ పెంపకం, తేనెటీగల పెంపకం వంటి వ్యవసాయానుబంధ ఉత్పత్తులను సాగుచేయుటకు "మిశ్రమ వ్యవసాయం" అని పేరు. రైతుల ఆదాయాన్ని పెంచుటతోబాటు రైతుల అవసరాలను తీర్చుటకు మిశ్రమ వ్యవసాయ పద్ధతి తోడ్పడుచున్నది.



మిశ్రమ వ్యవసాయ పద్ధతి

ఊ) వేదికా వ్యవసాయం (Terrace Cultivation)

నేలవాలు కలిగిన పర్వత ప్రాంతాల్లో "వేదికా వ్యవసాయం" చేయబడును. కొండలు, గుట్టలను చిన్న చిన్న కమతాలుగా మెట్లు వలె ఖండించి, చదును చేసి పంటలను సాగు చేస్తారు. పర్వత ప్రాంతంలో సమతల భూములు చాలా తక్కువగా ఉంటుంది. వేదికా వ్యవసాయం వలన పంట భూములు హరింపబడుట (మట్టికోత) పూర్తిగా నిరోధింపబడుచున్నది.

3.4 భారతదేశంలో పైరు చేయబడు పంటలు

భారతదేశమునందు వివిధ ప్రయోజనాల కొరకు పైరు చేయుచున్న పంటలను ప్రధానంగా నాలుగు రకాలుగా వర్గీకరింపవచ్చును. అవి:

1. ఆహార పంటలు (గోధుమ, మొక్కజొన్న, వరి, చిరుధాన్యాలు, పప్పుదినుసులు)
2. నగదు పంటలు (చెఱకు, పొగాకు, ప్రత్తి, జనుము, నూనె గింజలు)
3. తోట పంటలు (తేయాకు, కాఫీ, రబ్బరు)
4. ఉద్యాన పంటలు (పువ్వులు, పండ్లు, కూరగాయలు)

1. ఆహార పంటలు (Food Crops)

జనాభా సంఖ్య ఎక్కువగుట వలన, భారతదేశంలో ఆహార పంటలకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వబడుచున్నది.

వరి

భారతదేశపు ప్రాచీన పంట వరి. ప్రపంచ వరి ఉత్పత్తిలో చైనా తరువాత భారతదేశము రెండవ స్థానమును పొందియున్నది. సరాసరిగా, 24°C ఉష్ణోగ్రత, 150 సెం.మీ వర్షపాతం కలిగిన ప్రాంతాలందు ఈ ఉష్ణకాల పంట పెరుగును. ఒండలి మట్టి లేదా బంకమట్టి కలిగిన సారవంత భూములు వరిపంటకు అనుకూలం. వరిని పండించుటకు ఎక్కువ కార్మికులు అవసరం. భారతదేశంలో వరిపంట మూడు పద్ధతులలో పైరు చేయబడుచున్నది. i) విత్తనాలు చల్లుట ii) దున్నుట లేదా విత్తుట iii) వరినాట్లు వేయుట.



వరి సాగు చేయుట

అధిక దిగుబడులను అందించెడి వరి వంగడాలను [CR దాన్ 205, AR దాన్ 306, CRR 451) ఉపయోగించి వరిని పండించుట వలన, ప్రాచీన / సాంప్రదాయ వరి వంగడాలు పూర్తిగా అంతరించిపోయాయి. 2016 గణాంకాల ప్రకారం భారతదేశంలో వరిపంట పండిస్తున్న



10th_Geography_Unit 03.indd 170 24-03-2023 10:48:18

భారతదేశంలో వ్యవసాయ పంటలు సాగు చేయు కాలములు		
వ్యవసాయ పంటల ఋతుకాలము	సాగు చేయు ప్రధాన పంటలు	
	ఉత్తరాది రాష్ట్రాలు	దక్షిణాది రాష్ట్రాలు
ఖరీఫ్ పంటలు (జూన్ – సెప్టెంబర్)	వరి, ప్రత్తి, మొక్కజొన్న; జొన్నలు, సజ్జలు, ఉద్దులు;	వరి, రాగులు, మొక్కజొన్న, సజ్జలు, వేరుశెనగ.
రబీ పంటలు (అక్టోబర్ – మార్చి)	గోధుమ, పప్పుదినుసులు, ఆవాలు, బార్లీ.	వరి, రాగులు, మొక్కజొన్న, సజ్జలు, వేరుశెనగ.
జయ్యద్ పంటలు (ఏప్రిల్ – జూన్)	కాయగూరలు, పండ్లు, పశుగ్రాస పంటలు	వరి, కాయగూరలు, పశుగ్రాస పంటలు

తొలి పది స్థానాల్లో నిలిచియున్న రాష్ట్రాలు; పశ్చిమ బెంగాల్ (వరి ఉత్పత్తిలో మొదటి స్థానం), ఉత్తరప్రదేశ్, పంజాబ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, బీహార్, చత్తీశ్‌ఘర్, ఒడిస్సా, అస్సాం మరియు హర్యానా.

గోధుమ

వరి తరువాత రెండవ స్థానంలో ఉన్న ఆహార పంట గోధుమ. గోధుమ పంట భారతదేశపు పంట సాగులో 22 శాతం; మొత్తం ఆహార పంటల ఉత్పత్తిలో 34 శాతము పండింపబడుచున్నది. గోధుమ పంటకు నాట్లు వేయునపుడు 10-15°C ఉష్ణోగ్రత; పంట పక్వానికి వచ్చే దశలో 20-25°C ఉష్ణోగ్రత అవసరం.



భారతదేశంలో 85% శాతం గోధుమ పంట ఉత్తర ప్రదేశ్, పంజాబ్, హర్యానా, రాజస్థాన్ మరియు మధ్యప్రదేశ్ అనెడి ఐదు రాష్ట్రాల్లో ఉత్పత్తి అగుచున్నది. వీటితోబాటు మహారాష్ట్ర మరియు గుజరాత్ రాష్ట్రాల్లోని నల్లరేగడి ప్రాంతాలు గోధుమ ఉత్పత్తిలో ప్రముఖ స్థానమును వహిస్తున్నాయి.

జొన్నలు

భారతదేశంలోని ముఖ్యమైన మూడవ ఆహార పంట జొన్నలు. వీటి మాతృభూమి ఆఫ్రికా. ఈ పంట వర్షాభావ పరిస్థితులలోనూ పెరుగుతుంది. జొన్నల యందు కార్బోహైడ్రేట్లు, ప్రోటీనులు, ఖనిజ లవణాలు మరియు విటమిన్లు పుష్కలంగా ఉన్నాయి. పేద ప్రజలకు ఇది ఒక వరప్రసాదిత ఆహారం. భారతదేశంలోని పలు ప్రాంతాల్లో జొన్నలను పాడిపశువులకు ఆహారంగా అందిస్తున్నారు. జొన్నలు ద్వీపకల్ప భారతదేశపు ప్రధాన ఆహార పంటగా విశిష్టతను పొందియున్నది. మహారాష్ట్ర, కర్ణాటక మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రాలు జొన్న పంటను అధికంగా పండిస్తున్నాయి.

సజ్జలు

సజ్జలు కూడా ఆఫ్రికాకు చెందిన ధాన్యపు రకములగును. పేద ప్రజలకు ప్రధానమైన ఆహార పంట సజ్జలు. సజ్జల కాండములు పశుగ్రాసముగానూ, గుడిసెలకు పై కప్పుగానూ వినియోగింపబడుచున్నది. నీటి లభ్యత కరువైన ప్రాంతాల్లో ఈ పంట బాగా పెరుగును. సజ్జల ఉత్పత్తిలో రాజస్థాన్ ప్రథమ స్థానంలో కలదు. ఉత్తరప్రదేశ్, హర్యానా, గుజరాత్ మరియు మహారాష్ట్ర వంటి రాష్ట్రాలు కూడా సజ్జలను పండిస్తున్నాయి.

బార్లీ

భారతదేశపు ప్రధాన పంటలలో 'బార్లీ ఒకటి. బార్లీ ధాన్యము పేదలకు ఆహారంగా మాత్రమే కాకుండా బార్లీ

10th_Geography_Unit 03.indd 171 24-03-2023 10:48:18

నీరు, బీరు, విస్కీ వంటి మద్యపానముల తయారీలో కూడా ఉపయోగపడుతున్నది. రాజస్థాన్ మరియు ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలు బార్లీ ధాన్యాన్ని ఎక్కువగా పండిస్తున్నాయి.

పప్పు దినుసులు

పప్పు దినుసులలో మాంసకృత్తులు పుష్కలంగా లభిస్తాయి. ఇది ప్రజలకు ఆహారంగా, పశువులకు గ్రాసముగా ఉపయోగపడుచున్నది. ఈ పంటలు వాతావరణంలోని నత్రజనిని గ్రహించి మట్టి సారమును అధికరించును. కావున, ఇతర పంటలతోబాటు పప్పు దినుసులు కూడా చక్రీయ పద్ధతిలో సాగు చేయబడుచున్నవి. పప్పు దినుసుల ఉత్పత్తిలో భారతదేశం ముందంజలో ఉన్నది.

2. నగదు పంటలు (Cash Crops)

వాణిజ్యం / వ్యాపార నిమిత్తం పైరు చేసెడి పంటలకు "వ్యాపార పంటలు" లేదా "నగదు పంటలు" అని పేరు. చెఱకు, పొగాకు, నార పంటలు (జనుము, ప్రత్తి) మరియు నూనె విత్తులు మొదలైనవి వ్యాపార పంటలు.

చెఱకు

ప్రపంచ చెఱకు ఉత్పత్తిలో భారతదేశం రెండవ స్థానమును పొందియున్నది. భారతదేశపు రెండవ పెద్ద పారిశ్రామిక రంగమైన చక్కెర పరిశ్రమలందు చెఱకు నుండి చక్కెరతోబాటు బెల్లం, నాటు చక్కెర, మద్యం తయారీకి ఉపయోగపడు చెఱకు మడ్డి (మొలాసిస్), కాగితం తయారీకి ఉపయోగపడు చెఱకు పిప్పి (bagasse) వంటివి కూడా లభిస్తాయి. క్యూబా మరియు బ్రెజిల్ దేశాల తరువాత, ప్రపంచ చక్కెర ఉత్పత్తిలో భారతదేశం మూడవ స్థానాన్ని పొందియున్నది. భారతదేశంలో చెఱకు పంట ఉత్పత్తిలో ఉత్తరప్రదేశ్ మరియు బీహార్ ముందంజలో ఉన్నవి. దీని తరువాత మహారాష్ట్ర, కర్ణాటక, తమిళనాడు మరియు గుజరాత్ రాష్ట్రాలందు చెఱకు ఎక్కువగా పైరు చేయబడుచున్నది.

ప్రత్తి

భారతదేశ వ్యాపార పంటలందు ప్రత్తి కూడా ఒకటి. భారతదేశపు అతి పెద్ద వస్త్ర పరిశ్రమకు మూల వనరు ప్రత్తి. భారతదేశము ప్రపంచ ప్రత్తి ఉత్పత్తిలో చైనాకు తర్వాత రెండవ స్థానములో ఉన్నది. గుజరాతు, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ మరియు పంజాబ్ వంటి నాలుగు రాష్ట్రాలందు 79% ప్రత్తి పండుతున్నది.

జనుము

జనుము ఒక ఉష్ణమండల నారపంట. ఒండ్రునేలలో 'జనుము' బాగా పెరుగుతుంది. 'జనుము' జనుపనార పరిశ్రమకు ప్రధానమైన ముడి పదార్థము. గోనె సంచులు, తివాచీలు, దారాలు, నూలుపోగులు, దుప్పట్లు, దుస్తులు, టార్పాలిన్లు, తెరలు వంటివి జనుము నుండి తయారగుచున్నవి. జనుము ఉత్పత్తిలో పశ్చిమ బెంగాలు రాష్ట్రం ప్రథమస్థానంలో ఉన్నది. బీహార్, అస్సాం మరియు మేఘాలయ రాష్ట్రాలు కూడా జనుము పంటను పండిస్తున్నాయి.



నూనె విత్తులు

భారతీయుల ఆహారంలో మాంసకృత్తులను పుష్కలంగా అందించునవి నూనెవిత్తులు. వేరుశెనగ, ఆవాలు, నువ్వులు, ఆముదం గింజలు, సూర్యకాంతి, అవిసె గింజలు, ప్రత్తి గింజలు, గడ్డి నువ్వులు(నైజర్ సీడ్) వంటి నూనెగింజల నుండి వంట నూనెలు, గానుగ పిండి లభిస్తుంది. వీటిని తైలములు, రంగులు, ఔషధాలు, కందెనలు, సౌందర్య లేపనాలు, ఎరువులు, క్రొవ్వొత్తులు, సబ్బులు, పశుగ్రాసం వంటి వాటిని తయారుచేయుటలో ఉపయోగిస్తారు. భారతదేశంలో నూనెగింజెల ఉత్పత్తిలో 'గుజరాత్' రాష్ట్రం ప్రథమస్థానంలో ఉంది. రాజస్థాన్, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలు కూడా నూనెగింజలను పండించుచున్నాయి. ప్రపంచ 'వేరుశెనగ' ఉత్పత్తిలో భారతదేశం రెండవ స్థానమును పొందియున్నది. (మొదటి స్థానము–చైనా)

10th_Geography_Unit 03.indd 172 24-03-2023 10:48:18

3. తోట పంటలు (Plantation Crops)

విదేశాలకు ఎగుమతి చేయుట కొరకు కొండప్రాంతాలు, పర్వత వ్యవసాయ క్షేత్రాలందు "తోటపంటలు' (తోటపైర్లు) పైరు చేయబడును. సముద్ర తీరాలకు దగ్గరి ప్రాంతాల్లో పండించుట వలన, ఎగుమతి చేయుటకు అనుకూలంగా ఉండును. భారతదేశంలో పండింపబడు ముఖ్యమైన తోటపైర్లు: తేయాకు, కాఫీ, రబ్బరు మరియు సుగంధద్రవ్యాలు.

తేయాకు

ఉష్ణమండల మరియు ఉప-ఉష్ణమండల ప్రాంతాలలో పెరుగునట్టి పచ్చటి స్థావరము తేయాకు. అధిక వర్షపాతం; మితమైన నీడ కల్గిన ప్రాంతాల్లో తేయాకు బాగుగా పైరగును. ఈ పంటకు కార్మికులు ఎక్కువ సంఖ్యలో అవసరం. భారతదేశంలో రెండు రకాల తేయాకు పండింపబడుచున్నది. అవి:

i) **బోహి** [జన్మస్థానం – చైనా]

ii) **అస్సామికా** [జన్మస్థానం – భారతదేశం]

ఈ రెండు రకాలను సంకరం చేయుట ద్వారా క్రొత్త తేయాకు వంగడం రూపొందింపబడెను. భారతదేశంలో తేయాకు ఉత్పత్తిలో 'అస్సాం' రాష్ట్రం ప్రథమస్థానంలో కలదు. తమిళనాడు, కేరళ మరియు పశ్చిమ బెంగాలు రాష్ట్రాల్లో కూడా తేయాకు ఉత్పత్తి చేయబడుతున్నది.

కాఫీ

సముద్ర మట్టం నుండి 1,000 మీ – 1,500 మీ ఎత్తు కలిగిన పర్వత వాలు ప్రాంతాల్లో కాఫీ పంట పైరగును. ఈ పంటకు నీడ (సూర్యరశ్మి లేకపోవుట) అవసరం. 'కాఫీ'లో రెండు ముఖ్యమైన రకములు కలవు. అవి: i) **అరబికా** (ఎక్కువ నాణ్యత కల్గినది; భారతదేశంలో అధికంగా పైరగునది) ii) **రొబస్టా** (తక్కువ నాణ్యత కల్గినది)

ప్రపంచ కాఫీ ఉత్పత్తిలో భారతదేశం ఏడవ స్థానమును పొందియున్నది. భారతదేశమునందు కాఫీ గింజలను ఎక్కువగా పండించు రాష్ట్రం 'కర్ణాటక'. కర్ణాటక భారతదేశ కాఫీ ఉత్పత్తిలో 71%, ప్రపంచ కాఫీ ఉత్పత్తిలో 2.5% పొందియున్నది. (ఆధారం: భారతదేశ కాఫీ సంస్థ- 2018)

రబ్బరు

1902లో కేరళ రాష్ట్రంలో రబ్బరు తోటలను మొట్టమొదటగా రూపొందించారు. 20°C కంటే ఎక్కువ ఉష్ణోగ్రత, 300 సెం.మీ కంటే ఎక్కువ వర్షపాతం లభించెడి సమశీతోష్ణ ఉష్ణ మండల ప్రాంతాలు రబ్బరు పంటలకు అనువైనవి. సాధారణంగా రబ్బరు తోటలన్నియూ భూస్వామ్యుల అధీనంలో ఉంటున్నాయి. రబ్బరును పండించు ప్రధాన రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, కర్ణాటక మరియు అండమాన్ నికోబార్ దీవులు.

సుగంధ ద్రవ్యాలు

ప్రాచీన కాలం నుండియే భారతదేశం సుగంధద్రవ్యాలకు అత్యంత ప్రసిద్ధిని పొందియున్నది. ఈ సుగంధ ద్రవ్యాలు ఎక్కువగా ఆహారంలో రుచి కొరకు, మరియు ఔషధాలు, రంగులు మొదలగు వాటిని తయారు చేయడానికి ఉపయోగపడుతాయి. మిరియాలు, మిరపకాయలు (మిర్చి), పసుపు,అల్లం, ఏలకులు, లవంగ పట్ట, జాజికాయ మరియు వక్కలు వంటి సుగంధ ద్రవ్యాలు భారతదేశంలో పండించబడుచున్నాయి. భారతదేశంలో సుగంధ ద్రవ్యాల ఉత్పత్తిలో ప్రథమ స్థానము పొందియున్న రాష్ట్రం 'కేరళ'.

4. ఉద్యాన పంటలు (Horticulture Crops)

పండ్లు, పువ్వులు మరియు కూరగాయలు పండించుటను 'ఉద్యాన పంటలు' అంటారు. పండ్లు, కూరగాయలందు ఖనిజధాతువులు, విటమిన్లు, పీచు పదార్థాలు ఎక్కువగా లభ్యమగుట వలన, ఇవి మానవుల నిత్య జీవిత ఆహారంలో ప్రముఖ స్థానాన్ని పొందుతున్నాయి. భారతదేశం పండ్లు మరియు కూరగాయల ఉత్పత్తిలో రెండవ స్థానమును పొందియున్నది.

3.5 పశు సంపద (Livestock)

పశుసంపద (జీవధనం) భారతదేశపు వ్యవసాయరంగంతో ముడివడిన ఒక విశిష్టాంశము. బహుళ ప్రయోజనాలను అందించుటచే, పశు సంపద సాంఘిక మరియు ఆర్థికాభివృద్ధిలో ప్రధాన పాత్ర వహించుచున్నది. ప్రజలకు పోషకాహారమును, జీవనోపాధిని, ఆర్థికాదాయమును అందించుటతోబాటు, పశువులు భూమిని దున్నుటకు, పంట ఎరువును అందించుటకు ప్రాథమిక వనరుగా ఉంటున్నది.

పశువులు

భారతదేశ పశుసంపదలో పశువుల శాతం 37.3%. బ్రెజిల్ తరువాత ప్రపంచంలో అధిక పశువులు

10th_Geography_Unit 03.indd 173 24-03-2023 10:48:18

కలిగిన దేశాల జాబితాలో భారతదేశం రెండవ స్థానాన్ని పొందియున్నది. భారతదేశంలో ఉన్న పశువులను పలు జాతులుగా వర్గీకరింపవచ్చును. అవి;

i) పాడి పశువులు

ii) లాగుడు జాతి

iii) సాధారణ రకం

మేకలు

'పేదల గోవు'గా పిలువబడు మేకల నుండి పాలు, మాంసము, చర్మము మరియు రోమాలు (ఉన్ని) లభించును. భారతదేశపు మాంసావసరాలకు మేకలే ప్రధాన వనరులు.

గేదెలు

భారతదేశపు పాల ఉత్పత్తిలో గేదెలు ప్రధాన వనరుగా ఉన్నవి. గేదెల పెంపకంలో ఉత్తరప్రదేశ్ (28.2%) మొదటి స్థానమును, రాజస్థాన్ (9.6%) రెండవ స్థానమును, ఆంధ్రప్రదేశ్ (7.9%)మూడవ స్థానమును పొందియున్నాయి.

పశు సంపద గణాంకాలు: 1919 వ సంవత్సరం పాడి పశువుల గణాంకాలు అను పేరుతో భారతదేశంలో మొట్టమొదట పశుసంపదను గురించిన వివరాలు సేకరించబడెను.

మీకు తెలుసా?

తమిళనాడులో పశు గణాంకాలు ఎట్లు సేకరింపబడుచున్నవి?

తమిళనాడు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్త పశు సంపద గణాంకాలను పశు సంవర్ధక శాఖ సహాయంతో సేకరించును. జిల్లా స్థాయిలో ప్రాంతీయ అదనపు సంచాలకులు (Regional Joint Director) ద్వారా సేకరింపబడును. కేంద్ర ప్రభుత్వ వ్యవసాయం మరియు రైతు సంక్షేమ శాఖ, పశు సంవర్ధక శాఖ, పాడి మరియు మత్స్య సంవర్ధక శాఖల నేతృత్వ నిర్దేశాలకు అనుగుణంగా ఈ గణాంకాలు సేకరింపబడుచున్నవి.

పాల ఉత్పత్తులు, మాంసము మరియు ఉన్ని ఉత్పత్తి

2016-17 వ సంవత్సరం రాష్ట్రాలు మరియు కేంద్ర పాలిత ప్రాంతాల పశు సంవర్ధక శాఖ గణాంకాల ప్రకారం, భారతదేశంలో పాడి ఉత్పత్తులందు ఉత్తరప్రదేశ్, రాజస్థాన్ మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రాలు ముందంజలో ఉన్నాయి.

మాంసం ఉత్పత్తిలో ఉత్తరప్రదేశ్ తొలిస్థానంలో, మహారాష్ట్ర మరియు పశ్చిమబెంగాలు రాష్ట్రాలు తర్వాత స్థానంలో ఉన్నాయి.

ఉన్ని ఉత్పత్తిలో రాజస్థాను మొదటి స్థానంలో కర్ణాటక తర్వాతి స్థానంలో ఉన్నాయి.

3.6 చేపల పెంపకం (చేపల వేట)

భారతదేశంలో చేపల పెంపకం, అనేక వనరులతో అభివృద్ధి చెందుతున్న ఒక ఆర్థిక కార్యకలాపమగును. భారతదేశ తీరప్రాంత ప్రజల ముఖ్య వృత్తి చేపల వేట. మత్స్య పరిశ్రమ 14 మిలియన్ల ప్రజలకు ఉపాధిని కల్పించుచున్నది. ప్రపంచ చేపల ఉత్పత్తిలో చైనాకు తర్వాత, భారతదేశం (3%) రెండవ స్థానాన్ని పొందియున్నది. చేపల పెంపకము ఆహార వనరుల అభివృద్ధి, ఉపాధి కల్పన, పోషకాహారము; విదేశీ మారక ద్రవ్యార్జన వంటి చర్యలకు తోడ్పడుచున్నది. భారతదేశంలో చేపలవేట రెండు రకాలుగా జరుగుతున్నది.

i) సముద్రపు చేపల వేట

ii) మంటి నీటి చేపల వేట



చేపల వేట

1. **సముద్రపు చేపల వేట:** సముద్రతీర ప్రాంతాలు, తీరరేఖకు దగ్గరున్న ప్రాంతాలు మరియు సముద్రాంతర జలాలయందు, 200 మీ లోతు వరకు గల ఖండాంతరవాలు ప్రాంతాలందు సముద్రపు చేపల వేట కొనసాగును. సముద్రపు చేపల వేటలో 'కేరళ' ప్రథమస్థానమును పొందియున్నది.

2. **స్వదేశీ / మంటి నీటి చేపల వేట:** చెఱువులు, నీటి కుంటలు, కాలువలు, సరస్సులు మరియు తటాకాలు వంటి నీటి నిలయాలందు చేపలను పెంచుట ఈ కోవకు చెందినదగును. జాతీయ స్థూల చేపల ఉత్పత్తిలో

10th_Geography_Unit 03.indd 174 24-03-2023 10:48:19

50 శాతం స్వదేశీ చేపల వేటకు చెందినదగును. భారతదేశంలో మంచినీటి చేపల పెంపకములో మొదటి స్థానము వహించుచున్న రాష్ట్రం 'ఆంధ్రప్రదేశ్'.

భారతదేశంలో లభించెడి చేపల రకాలు: వాలుగ చేప, హెర్రింగ్స్; మాకెరెల్స్, పర్చీస్, కొమ్ము చేప, మేవ చేప మొ॥.

3.7 భారతీయ రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలు

చిన్న మరియు సన్నకారు భూకమతాలు

భారతదేశంలో జనాభా ఎక్కువ కల్గిన తీవ్ర వ్యవసాయ ప్రాంతాల్లో చిన్న మరియు సన్నకారు రైతుల సంఖ్య ఎక్కువ.

నిస్సారమైన పంట భూములు

భారతదేశ వ్యవసాయ భూములు పలువేల సంవత్సరాలుగా వనరుల నవీకరణ చేయకపోవడం, ప్రాచీన సాగు పద్ధతులను అనుసరించడం వల్ల, భూమిసారము తగ్గి, పంట దిగుబడులు గణనీయంగా తగ్గిపోయెను.

నీటి పారుదల వసతులలేమి

భారతదేశమునందు మూడింట ఒకవంతు వ్యవసాయ భూములు మాత్రమే నీటిపారుదల వసతులను కల్గియున్నది. వ్యవసాయ రంగం అభివృద్ధి చెందాలంటే నీటి పారుదల వసతులను కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఎక్కువ వ్యయంతో కూడుకున్న పెట్టుబడులు

ఎక్కువ పంట దిగుబడులు సాధించాలంటే నాణ్యత కల్గిన విత్తనాలు చాలా అవసరం. నాణ్యత కల్గిన విత్తనాల ధర చిన్న మరియు సన్నకారు రైతులకు అందని ద్రాక్షగా పరిణమిస్తున్నది.

యంత్ర వినియోగలేమి

భారతదేశంలోని వివిధ ప్రాంతాల్లో వ్యవసాయ రంగమునందు యంత్రాల వినియోగం అధికరించిననూ, ఇంకనూ చాలా ప్రాంతాల్లో ప్రాచీన సాగు పద్ధతులు, పనిముట్లు వినియోగింపబడుతున్నది.

మట్టికోత

గాలి మరియు నీరు వలన వ్యవసాయ భూములు అధిక మొత్తంలో మట్టికోతకు (క్రమక్షయం) గురియగుచున్నది.

వ్యవసాయ విక్రయ సంతలు

భారతదేశపు గ్రామీణ ప్రాంతాల రైతులు తమ పంటను విక్రయించుటలో దయనీయమైన పరిస్థితులను ఎదుర్కొంటున్నారు. మధ్యవర్తులు మరియు దళారులు రైతుల నుండి అతి తక్కువ ధరకు పంటను కొని, అధిక లాభాలకు అమ్ముకొంటున్నారు. దీని వలన రైతులకు నష్టం వాటిల్లి ఆర్థికంగా చితికిపోతున్నారు. దీనితోపాటు వ్యవసాయ ఉత్పత్తుల ధరలందు అధిక తారతమ్యాలు ఏర్పడుతున్నాయి.

పంట నిల్వ గిడ్డంగుల వసతులలేమి

గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ పంట నిల్వ గిడ్డంగులు ఉండవు. ఒకవేళ ఉన్నా, అవి పాక్షికంగా మాత్రమే వినియోగార్హత కలిగి ఉంటాయి. ఇటువంటి పరుస్థితులలో, రైతులు తమ పంట దిగుబడులను నిల్వ ఉంచుకోలేక, విక్రయ సంతల్లో తక్కువ ధరకు విక్రయించెడి పరిస్థితికి గురియగుచున్నారు.

రవాణా సదుపాయాల లేమి

భారతీయ వ్యవసాయ రంగంలోని మరొక ప్రధాన సమస్య తక్కువ వ్యయం కలిగిన మరియు చాలినంత రవాణా సదుపాయాలు లేకపోవడం.

చాలినంత పెట్టుబడి లేకపోవడం

వ్యవసాయం అనునది అధిక పెట్టుబడి అవసరమైన రంగం. ఆధునిక వ్యవసాయ పనిముట్లు, యంత్రాలను కొనుగోలు చేయుటకు తగిన ఆర్థిక స్తోమత రైతులకు లేకపోవడం పంట దిగుబడులపై ప్రభావం చూపును.



10th_Geography_Unit 03.indd 175 24-03-2023 10:48:19

భారతదేశంలోని వ్యవసాయ విప్లవాల జాబితా	
విప్లవము	వ్యవసాయ ఉత్పత్తి రకము
పసుపు విప్లవము	నూనె గింజల ఉత్పత్తి (ప్రత్యేకించి ఆవాలు మరియు సూర్యకాంతి గింజలు)
నీలి విప్లవము	చేపల ఉత్పత్తి
గోధుమ (కపిల వర్ణ) విప్లవము	చర్మం, కోకో, సాంప్రదాయేతర ఉత్పత్తులు
బంగారునార విప్లవము	జనుము ఉత్పత్తి
స్వర్ణ విప్లవము	పండ్లు, తేనె ఉత్పత్తి మరియు ఉద్యాన పంటలు
ధూసర / బూడిద విప్లవము	ఎరువులు ఉత్పత్తి
లేత సింధూర/ గులాబీ విప్లవము	ఉల్లిపాయలు, ఔషధాలు, రొయ్యలు ఉత్పత్తి
సస్య విప్లవము	వ్యవసాయ ఉత్పత్తులు
వెండి విప్లవము	కోడిగ్రుడ్లు మరియు కోళ్ళు
వెండి నార విప్లవము	ప్రత్తి
ఎరుపు / సింధూర విప్లవము	మాంసం మరియు టొమాటో ఉత్పత్తి
గోళాకార / వర్తుల విప్లవము	బంగాళదుంప ఉత్పత్తి
హరిత విప్లవము	ఆహార ధాన్యాలు ఉత్పత్తి
శ్వేత విప్లవము	పాలు ఉత్పత్తి

సారాంశము

- భూమి ఉపరితలముపై కాననగు సూక్ష్మ రేణువులకు **'మృత్తిక'** అని పేరు.
- నీటి పారుదలలోని ప్రధాన రకాలు: కాలువ నీటి పారుదల, బావి నీటి పారుదల, చెఱువు నీటి పారుదల
- ఖరీఫ్, రబీ మరియు జయ్యద్ అను మూడు రకాల ఋతుకాల పంటలు భారతదేశంలో కలవు.
- భారతదేశ చేపల వేటలోని రకాలు: సముద్రపు చేపలవేట మరియు మంచినీటి చేపలవేట
- భారతదేశపు వ్యవసాయ పంటల రకాలు: ఆహార పంటలు, నగదు పంటలు, తోట పంటలు, ఉద్యాన పంటలు.

మూల్యాంకనం

BDLZ1

I. సరియైన జవాబును ఎంపిక చేయుము

1. ఇనుప ఆక్సైడులను అధికంగా కల్గియున్న మట్టి రకము _____.
   అ) ఒండ్రుమట్టి ఆ) నల్లరేగడి మట్టి
   ఇ) ఎర్రరేగడి మట్టి ఈ) క్షార మట్టి (ఆల్కాలిన్)
2. భారతదేశంలోని మట్టిని 8 రకాలుగా వర్గీకరించిన సంస్థ _____.
   అ) భారత వ్యవసాయ పరిశోధనా సంస్థ
   ఆ) భారత వాతావరణ శాఖ
   ఇ) భారత మృత్తికా పరిశోధనా సంస్థ
   ఈ) భారతీయ మృత్తికా శాస్త్ర బోధనా సంస్థ
3. నదులచే రూపొందెడి మృత్తిక
   అ) ఎర్రరేగడి మట్టి ఆ) నల్లరేగడి మట్టి
   ఇ) ఎడారి మట్టి ఈ) ఒండ్రుమట్టి
4. భారతదేశంలో అతి ఎత్తైన ఆనకట్ట _____.
   అ) హీరాకుడ్ ఆనకట్ట
   ఆ) భాక్రానంగల్ ఆనకట్ట
   ఇ) మేట్టూర్ ఆనకట్ట
   ఈ) నాగార్జున సాగర్ ప్రాజెక్టు
5. వ్యాపారపంటలకు ఒక ఉదాహరణ _____.
   అ) ప్రత్తి ఆ) గోధుమ
   ఇ) వరి ఈ) మొక్కజొన్న
6. నల్లరేగడి మట్టికి మరోపేరు _____.
   అ) ఎడారి మట్టి ఆ) చౌడు మట్టి
   ఇ) కొండమట్టి ఈ) అడవి మృత్తిక

10th_Geography_Unit 03.indd 176 24-03-2023 10:48:19

7. ప్రపంచంలోనే అత్యంత పొడవైన ఆనకట్ట _____.
   అ) మేట్టూర్ ఆనకట్ట ఆ) కోసి ఆనకట్ట
   ఇ) హీరాకుడ్ ఆనకట్ట ఈ)భాక్రానంగల్ ఆనకట్ట
8. "బంగారు నార" గా పిలువబడు వ్యాపార పంట ____.
   అ) ప్రత్తి ఆ) గోధుమ
   ఇ) జనుము ఈ) పొగాకు

II. సరియైన కథనమును గుర్తించుము.

1. **కథనం:** పండ్లు, కాయగూరలు మరియు పువ్వులను ఉద్యానపంటలు అంటారు.

   కారణం: మామిడి, పనస మరియు నిమ్మజాతి పండ్లు పండించుటలో భారతదేశం ప్రపంచంలోనే మొదటి స్థానంలో ఉన్నది.

   (అ) కథనం, కారణం రెండూ సరియే. కథనానికి కారణం సరియైన వివరణ.

   (ఆ) కథనం, కారణం రెండునూ సరియే. కథనానికి కారణం సరియైన వివరణ కాదు.

   (ఇ) కథనం సరి; కారణం సరికాదు.

   (ఈ) కథనం సరికాదు; కారణం సరి.

2. **కథనం:** నదీ ప్రవాహాలు తరలించిన అవక్షేప పదార్థాలతో, ఒండలి మట్టి రూపొందును.

   కారణం: ఒండలి మట్టిలో వరి మరియు గోధుమ పంటలు బాగుగా పైరగును.

   (అ) కథనం, కారణం రెండూ సరియే. కథనానికి కారణం సరియైన వివరణ.

   (ఆ) కథనం, కారణం రెండునూ సరియే. కథనానికి కారణం సరియైన వివరణ కాదు.

   (ఇ) కథనం సరి; కారణం సరికాదు.

   (ఈ) కథనం సరికాదు; కారణం సరి.

III. విభిన్నమైన పదాన్ని గుర్తించుము.

1. అ) గోధుమ ఆ) వరి
   ఇ) చిరుధాన్యాలు ఈ) కాఫీ
2. అ) ఖాదర్ ఆ) భాంగర్
   ఇ) ఒండ్రుమట్టి ఈ) నల్లరేగడిమట్టి
3. అ) వరదకాలువ ఆ) నదీప్రవాహ కాలువ
   ఇ) చెఱువు ఈ) కాలువ

IV. జతపరుచుము

1. భారతదేశపు చక్కెరపాత్ర	అ) మహానది
2. కాఫీ	ఆ) స్వర్ణ విప్లవము
3. తెహ్రీ ఆనకట్ట	ఇ) కర్ణాటక
4. హీరాకుడ్ ఆనకట్ట	ఈ) ఉత్తరప్రదేశ్; బీహార్
5. ఉద్యాన పంటలు	ఉ) భారతదేశంలోని ఎత్తైన ఆనకట్ట

V. సంగ్రహంగా జవాబులిమ్ము

1. మృత్తిక–నిర్వచింపుము.
2. భారతదేశంలోని మట్టిరకాలను పేర్కొనుము.
3. నల్లరేగడి మట్టి యొక్క ఏదేని రెండు భౌతిక ధర్మములను తెల్పుము.
4. వ్యవసాయము – నిర్వచింపుము.
5. భారతదేశంలో అనుసరింపబడు వ్యవసాయ పద్ధతులను పేర్కొనుము.
6. భారతదేశపు వ్యవసాయ పంటల ఋతువులను తెల్పుము.
7. భారతదేశంలో పైరగు తోటపైర్లు ఏవేవి?
8. భారతదేశంలోని 'చేపల వేట' రకములను గురించి ఒక టిప్పణి వ్రాయుము.

VI. కారణములను తెల్పుము

1. వ్యయసాయము భారతదేశానికి వెన్నెముకలాంటిది.
2. వర్షపు నీటి సేకరణ అత్యంత ఆవశ్యకరము.

VII వ్యత్యాసాలను జాబితా చేయుము

1. రబీ మరియు ఖరీఫ్ పంటల కాలము.
2. వరదనీటి కాలువలు మరియు జీవనదీ కాలువలు.
3. సముద్రపు చేపలవేట మరియు స్వదేశీ చేపల వేట
4. ఒండలిమట్టి మరియు నల్లరేగడి మట్టి

VIII. విపులంగా జవాబులిమ్ము.

1. భారతదేశంలో ఉన్న ఏదేని ఐదు మట్టి రకాలు, లభ్యమగు ప్రదేశాలు, వాటి ధర్మములను వివరింపుము.
2. భారతదేశపు ఏదేని రెండు బహుళార్థ సాధక ప్రాజెక్టులను గూర్చి వివరింపుము.

10th_Geography_Unit 03.indd 177 24-03-2023 10:48:19

3. సాంద్ర వ్యవసాయం మరియు తోటపంటల వ్యవసాయం యొక్క లక్షణములను తెలుపుము.
4. వరి మరియు గోధుమ పంటలను సాగుచేయుటకు అవసరమైన భౌగోళిక (శీతోష్ణ) పరిస్థితులను వర్ణించుము.

IX. అత్యున్నత ఆలోచన ప్రశ్నలు

1. వ్యవసాయంలేని ప్రపంచాన్ని నీవు ఊహింపగలవా?
2. భారతదేశం ఎదుర్కొంటున్న నీటి పారుదల సమస్యలను పరిష్కరించుటకు నీవేమి పరిష్కార మార్గాలను చూపగలవు?

X. భూపట నైపుణ్యాలు:

భారతదేశ భౌగోళిక పటమునందు క్రింద పేర్కొనిన ప్రదేశాలను గుర్తించుము.

1. ఒండ్రుమట్టి కాననగు ప్రదేశాలు
2. నల్లరేగడి మట్టి కాననగు ప్రదేశాలు
3. హీరాకుడ్ ఆనకట్ట; మేట్టూరు ఆనకట్ట; దామోదర్ ఆనకట్ట
4. జనుము పైరగు ప్రదేశాలు
5. తేయాకు మరియు కాఫీ పైరగు ఏదేని మూడు ప్రదేశాలు
6. ఎడారి మట్టి కాననగు ప్రదేశాలు
7. తూత్తుక్కుడి; చెన్నై, కొచ్చిన్, ముంబై, మచిలీపట్నం, (చేపలను పట్టు ప్రదేశాలు)
8. కావేరి డెల్టా మరియు గోదావరి డెల్టా.

పరిశీలన గ్రంథాలు

1. Singh, G. (1976). A Geography of India. Atma Ram & Sons Publications, New Delhi.
2. Siddhartha, K. and Mukherjee, S. (2013). Geography through Maps (11th Edition). Kisalaya Publications Pvt. Ltd., New Delhi.
3. Husain, M. (2015). Geography of India (6th Edition). McGraw Hill Education, New Delhi.
4. Sharma, T.C. and Coutinho, O. (1978). Economic and Commercial Geography India (2nd Edition). Vikas Publishing House Pvt. Ltd., New Delhi.
5. Mamoria, C.B. (1980). Economic and Commercial Geography of India. Shiva Lal Agarwala & Company, Agra.

అంతర్జాల వనరులు

1. https://extension.psu.edu/introduction-to-soils-managing-soils
2. http://mospi.nic.in/statistical-year-book-india/2017/181
3. http://www.india-wris.nrsc.gov.in/wrpinfo/index.php?title=Multi_Purpose_Projects
4. http://dahd.nic.in/sites/default/filess/Volume%20I.pdf

10th_Geography_Unit 03.indd 178 24-03-2023 10:48:19

అధ్యాయం - 4

భారతదేశం - వనరులు మరియు పరిశ్రమలు





అభ్యసన లక్ష్యాలు

- వనరులు మరియు వాటి రకాలను గురించి తెలుసుకొనుట.
- పునరుత్పాదక మరియు పునరుత్పత్తి రహిత వనరులను గురించి అవగాహన పొందుట.
- భారతదేశంలోని పరిశ్రమలు, రకములు మరియు వాటి వ్యాప్తిని గుర్తించుట.
- భారతదేశ పరిశ్రమల సమస్యలను గురించి విశ్లేషించుట.

TCD5Z

పరిచయం

ప్రకృతి నుండి పొందగలిగి జీవరాశులచే ఉపయోగించబడే అన్ని వనరులను ప్రకృతి వనరులు అని అంటారు. గాలి, నీరు, మన్ను, ధాతువులు, భూగర్భ ఇంధనములు, స్థావరములు, అడవి జంతువులు అనునవి ప్రకృతి వనరులు. పలు విధములైన ప్రకృతి వనరులు ముడి పదార్థములుగా ఉపయోగించబడుతున్నవి. ప్రకృతి వనరులు ఆయా ప్రదేశముల ఆర్థికాభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి. ఈ ప్రకృతి వనరులు ప్రధానంగా వనరుల లభ్యత ఆధారంగా రెండు రకాలుగా విభజించబడియున్నది.

పునరుత్పాదక వనరులను ఉపయోగించిన తరువాత కూడా అవి తిరిగి ప్రకృతిలో ఉత్పత్తి అగుచున్నవి. సౌరశక్తి, పవన శక్తి, శక్తి వనరులు, తరంగాల శక్తి, శబ్ద శక్తి అనునవి పునరుత్పాదక వనరులు. ఉపయోగించిన తర్వాత తిరిగి పొందలేని వనరులను పునరుత్పత్తి రహిత వనరులు అందురు. నేల బొగ్గు, పెట్రోలు, సహజ వాయువు ఈ విధమైన వనరులకు సంబంధించినవి.

4.1 ఖనిజ వనరులు

ఒక నిర్దిష్ట భౌతిక మరియు రసాయనిక లక్షణాలను కలిగిన జీవ మరియు నిర్జీవ సహజ వనరులను ఖనిజములు అందురు. భూమి నుండి ఖనిజాలను వెలికితీయుటను గనుల త్రవ్వక పరిశ్రమలందురు. భూగర్భమునకు సమీపమున తక్కువ లోతుగల గనులను బహిరంగ గనులని, అధిక లోతులో ఉండు గనులను లోతైన గనులని అందురు.

మీకు తెలుసా?

భారతదేశంలోని ఖనిజ సంస్థలు:

i) భారతదేశ భూగర్భ సర్వే సంస్థ. ప్రధాన కార్యాలయం కలకత్తా.

ii) భారతదేశ గనుల సంస్థ. ప్రధాన కార్యాలయం నాగపూర్.

iii) ఇనుము సంబంధేతర సాంకేతిక అభివృద్ధి కేంద్రం– హైదరాబాదు (NFTDC)

iv) భారతదేశంలో నుండు గనులు మరియు ఖనిజముల నిర్వహణాధికారం గనుల మంత్రిత్వ శాఖ వద్ద ఉండును. (అభివృద్ధి మరియు క్రమబద్ధీకరణ చట్టం 1957).

ఖనిజముల రకములు

రసాయన మరియు భౌతిక లక్షణాల ఆధారంగా ఖనిజములు రెండు పెద్ద విభాగములుగా విభజింపబడివున్నవి. అవి i) లోహ ఖనిజములు, ii) అలోహ ఖనిజములు

అ) లోహ ఖనిజములు

లోహ ఖనిజములు సాధారణంగా ఒకటి లేదా అంతకంటే ఎక్కువ లోహములను కలిగి ఉండును.

10th_Geography_Unit 04.indd 179 24-01-2023 14:25:57

లోహఖనిజములు అరుదుగా కనిపిస్తూ దట్టమైన ధాతు నిక్షేపములుగా ఏర్పడి ఉండును. ఈ లోహ నిక్షేపమునందు ఇనుము, మాంగనీసు, తామ్రము, బాక్సైట్, నికెల్, తుత్తునాగము, క్రోమియం, బంగారం వంటి విలువైన లోహాలను చూడవచ్చును.

1) ఇనుప ధాతువు

ఇనుప ధాతువు భూమి యొక్క పై భాగంలో అధికంగా విస్తరించి ఉండును. ఇది అరుదుగా స్వతంత్ర స్థితిలో కనబడును. దీనిని అగ్ని శిలలు మరియు రూపాంతర



10th_Geography_Unit 04.indd 180 24-01-2023 14:25:57

ఇనుము క్రింది అనేక రూపములలో దొరుకుతున్నది.

ఇనుపధాతువు రూపములు	ఇనుము పరిమాణం (%)
మాగ్నటైట్	72.4%
హెమటైట్	69.9%
గోథైట్	62.9%
లైమనైట్	55%
సిడరైట్	48.2%

శిలల కలయికతో చూడవచ్చును. భారతదేశంలో లభించెడి ఇనుపధాతువులు హెమటైట్ మరియు మాగ్నటైట్.

దేశం యొక్క మొత్తం ఇనుప ధాతు ఉత్పత్తిలో జార్ఖండ్ రాష్ట్రము 25% ఉత్పత్తి చేసి ప్రథమ స్థానంలో నిలిచియున్నది. సింగ్‌బమ్, రాణి గంజ్, హజరీబాగ్ మరియు రాంచీ జిల్లాలు ఈ రాష్ట్రము యొక్క ప్రధాన ఉత్పత్తిదారులుగా ఉన్నవి. ఒరిస్సా రాష్ట్రము 21% ఉత్పత్తితో రెండవ స్థానం ఆక్రమించియున్నది. సుందర్ గర్, మయూర్ బంజ్, సంబల్పూర్ మరియు కియోంజర్ జిల్లాలు ఈ రాష్ట్రంలోని ప్రధాన ఉత్పత్తి ప్రాంతములు. చత్తీస్‌ఘర్ రాష్ట్రంలో మాగ్నటైట్ ఉత్పత్తి 18 శాతముగా ఉన్నది. రాజ్‌ఘర్ మరియు బిలాస్‌పూర్ జిల్లాలు ఈ రాష్ట్రంలో ప్రధాన ఉత్పత్తి ప్రాంతములు. కర్ణాటక రాష్ట్రంలో 20% మాగ్నటైట్ ఇనుము చిత్రదుర్గ , చిక్‌మగళూర్, షిమోగా మరియు దార్వాడ్ జిల్లాలలో ఉత్పత్తి అగుచున్నవి. ఆంధ్రప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రములు తలా ఐదు శాతం ఉత్పత్తిని చేయుచున్నవి. ఆంధ్రప్రదేశ్‌లో కర్నూలు, గుంటూరు, కడప, మరియు అనంతపూర్ జిల్లాలు, తమిళనాడునందు సేలం, నామక్కల్, తిరువణ్ణామలై, తిరుచ్చిరాపల్లి, కోయంబత్తూర్, మధురై మరియు తిరునల్వేలి జిల్లాలు ఇనుప ధాతు ఉత్పత్తిలో గుర్తింపదగినవి.

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ SAIL (Steel Authority of India Limited): భారతదేశంలోని ఇనుము ఉక్కు పరిశ్రమల గురించిన ప్రణాళికలు మరియు అభివృద్ధిలో ఉక్కు మంత్రిత్వ శాఖ ముఖ్య పాత్ర పోషించుచున్నది.

2) మాంగనీసు

మాంగనీసు తెల్లటి బూడిద రంగు కలిగిన మూలకం. సహజసిద్ధంగా ఇది చాలా కఠినమైనది కాని సులభంగా విరుగు తత్వం కలిగినది. ఎల్లప్పుడూ మాంగనీసు, లాటరైట్ మరియు ఇతర ధాతువులతో కలిసి ఉండును. ఇది ఇనుము – ఉక్కు ఉత్పత్తికి ఆధారమైన మూల పదార్థముగా ఉన్నది. ఒక టన్ను ఉక్కు ఉత్పత్తి చేయుటకు 10 కిలోల మాంగనీసు అవసరమగుచున్నది. ఇది చలువ సున్నం, క్రిమి సంహారిణి మందులు, వర్ణములు మరియు బ్యాటరీల తయారీలో ఉపయోగపడుచున్నది.

MOIL - మాంగనీసు ఓర్ ఇండియా లిమిటెడ్

నాగపూర్ ప్రధాన కేంద్రంగా నడుస్తున్న మాంగనీసు ఓర్ ఇండియా లిమిటెడ్ 50% మాంగనీసును ఉత్పత్తి చేసి ప్రపంచ విపణి వాటాలో ప్రథమ స్థానమును ఆక్రమించియున్నది.

మాంగనీసు నిక్షేపాలు చాలావరకు రూపాంతర శిలలలో చూడవచ్చును. భారతదేశ మాంగనీసు ఉత్పత్తియందు ముందంజలో ఉన్న రాష్ట్రము ఒడిస్సా. కర్ణాటక, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, గోవా, ఆంధ్రప్రదేశ్, జార్ఖండ్, రాజస్థాన్, గుజరాత్, తెలంగాణ, పశ్చిమ బెంగాల్ వంటి రాష్ట్రములు కలిసి భారతదేశ మాంగనీసు ఉత్పత్తిలో 2% ఉత్పత్తిని ఇస్తున్నది. ప్రపంచంలో భారతదేశం మాంగనీసు ఉత్పత్తిలో 5వ స్థానమును పొందియున్నది.

3) రాగి

చరిత్ర పూర్వ యుగమున మానవునిచే కనిపెట్టబడిన మొదటి లోహము రాగి. ఈ లోహమును మానవులు వివిధ రకములుగా ఉపయోగించుకొనుచున్నారు. ఇది మృదుత్వమును కలిగియుండుట వలన, దీనిని పలు విధమైన ఆకారములలో వస్తువులుగా తయారుచేయవచ్చు. రాగిని తుత్తునాగముతో కలిపి ఇత్తడిగాను, తగరంతో కలిపి కంచుగాను తయారుచేయుచున్నారు. రాగి వంట సామానులు మరియు ఇతర అత్యవసర వస్తువుల ఉత్పత్తిలో ఉపయోగపడుచున్నది. ఆధునిక కాలంలో ఈ రాగిని పలు విధములైన విద్యుత్ సాధనములు, కమ్మీలు మరియు తీగలుగా ఉపయోగించుచున్నారు.

రాగి నిక్షేపాలు అధికముగా ఉన్న రాష్ట్రము రాజస్థాన్ . దీని తర్వాతి స్థానంలో జార్ఖండ్ మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రాలు కలవు. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, హర్యానా, మహారాష్ట్ర, మేఘాలయ, నాగాలాండ్, ఒడిస్సా, సిక్కిం, తమిళనాడు, తెలంగాణ, ఉత్తరాఖండ్ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రములు కలిపి 7.9% రాగి నిక్షేపాలు కలిగియున్నవి.

10th_Geography_Unit 04.indd 181 24-01-2023 14:25:57

హిందుస్థాన్ కాపర్ లిమిటెడ్: భారతదేశ ప్రభుత్వముచే నిర్వహించబడుచున్న భారతదేశ గనుల మంత్రిత్వ శాఖ క్రింద పనిచేయబడుచున్న ప్రభుత్వ సంస్థ.

4) బాక్సైట్

బాక్సైట్ ధాతువు నుండి అల్యూమినియం లభించుచున్నది. ఈ ధాతువును హైడ్రేటెడ్ అల్యూమినియం ఆక్సైడ్ కలిగిన శిలలలో చూడవచ్చును. బాక్సైటు కంకర మన్ను కనబడు ప్రాంతాల ఉపరితల భాగములో విస్తారంగా నిక్షేపించబడియుండును. తక్కువ బరువు మరియు కఠినత్వము కలిగియున్నందున విమాన నిర్మాణములలో మరియు ఆటోమొబైల్ ఇంజన్స్ తయారీలో అల్యూమినియం ఎక్కువగా వాడబడుచున్నది. సిమెంటు మరియు రసాయన పరిశ్రమలలో కూడా దీనిని ఉపయోగించుచున్నారు.



బాక్సైట్ అనునది అల్యూమినియం యొక్క ఒక ఆక్సైడు. ఇది ఫ్రెంచి పదమైన "లీ బాక్స్" అను పదము నుండి ఏర్పడింది.

బాక్సైటు నిక్షేపాలు అధికంగా లభించెడి ప్రధాన రాష్ట్రాలు గుజరాత్ (జునాఘడ్, అమ్రేలి, భావనగర్ జిల్లాలు), జార్ఖండు (రాంచి, గుమిలా జిల్లాలు), మహారాష్ట్ర (సింధు దుర్గ్, రత్నగిరి), చత్తీస్‌ఘర్ (బళ్ళార్‌పూర్, దుర్గ్ జిల్లాలు) మరియు తమిళనాడు.

నేషనల్ అల్యూమినియం కంపెనీ లిమిటెడ్: NALCO అని పిలవబడు జాతీయ అల్యూమినియం సంస్థ 1981లో ప్రారంభించబడినది. దీని విభాగాలు ఒరిస్సా రాష్ట్రములో అంగుత, డామన్‌జోడి అను ప్రాంతములలో కలవు. ఇది భారతదేశ గనుల మంత్రిత్వ శాఖ కింద 1981లో ప్రభుత్వ రంగ సంస్థగా ప్రారంభించబడినది.

नालको NALCO

ఆ) అలోహ ఖనిజములు

అలోహ ఖనిజములు లోహ స్వభావమును కలిగి ఉండదు. మైకా, సున్నము, జిప్సం, నైట్రేట్, పొటాష్, డోలమైట్, నేలబొగ్గు, పెట్రోలియం మొదలైనవి అలోహ ఖనిజములు.

మైకా

పురాతన కాలములో మైకాను ఆయుర్వేద మందులలో ఉపయోగించేవారు. విద్యుత్తు పరిశ్రమలు పురోగతితో మైకా అత్యంత ప్రాధాన్యతను పొందినది. అభ్రకం మైకా మేలురకమైనది. ఇది కాంతిని ప్రసరింపజేయు తత్వము కలది. సన్నని తీగలుగా చేయుటకు వీలైనవి, రంగు లేనిది, వంచ కలిగినది, తక్కువ విద్యుత్తు గ్రహించునదిగాను మరియు ఎక్కువ ఒత్తిడిని ఎదుర్కొనే దృఢమైన సామర్థ్యం కలిగినందువలన అవాహకాల తయారీలో ఉపయోగిస్తున్నారు. ఇది విద్యుత్ వాహక రహిత స్వభావం కలిగియున్నందు వలన విద్యుత్ పరికరాల తయారీలో ఉపయోగించబడుతున్నది. ఇది కాకుండా కందెన, మందులు, రంగులు మరియు మెరుగు నూనె తయారీలో దీనిని ఉపయోగించుచున్నారు.

మైకా నిక్షేపాలు అధికంగా లభించు రాష్ట్రాలు ఆంధ్రప్రదేశ్, రాజస్థాను, ఒడిస్సా మరియు జార్ఖండు.

సున్నపు రాయి

కాల్షియం కార్బొనేట్ కలిగిన శిలలలో లేదా కాల్షియం మరియు మెగ్నీషియం లేదా రెండును కలిగిన శిలలందు సున్నపురాయి కనబడుచున్నది. సున్నపురాయి కొంత సిలికా, అల్యూమినా, ఇనుప ఆక్సైడ్, ఫాస్పరస్ మరియు గంధకమును కలిగియుండును.

సున్నపురాయిని సోడా బూడిద రసాయనములలో, కాస్టిక్ సోడా, చలువ సున్నం, కాగితము, సిమెంటు, ఇనుము మరియు ఉక్కు, గాజు, ఎరువుల తయారీ పరిశ్రమలలో ఉపయోగించుచున్నారు. సున్నపురాయి ఉత్పత్తిలో ముందంజలో ఉన్న ప్రధాన రాష్ట్రాలు: కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, రాజస్థాను, మధ్యప్రదేశ్, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, మేఘాలయ, గుజరాతు మరియు చత్తీస్‌ఘర్.

జిప్సం

జిప్సం అనునది క్యాల్షియం యొక్క హైడ్రేట్ సల్ఫేట్. ఇది తెలుపైన పారదర్శక ఖనిజముగా, అవక్షేప శిలలైన సున్నపురాయి, ఇసుక రాయి మరియు పొట్టు రూపములలో ఉండును. దీనిని సిమెంటు, ఎరువులు, గోడ బోర్డులు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ ఉత్పత్తులలో మూల పదార్థములుగా మరియు మట్టి నియంత్రణకు ఉపయోగించుచున్నారు. జిప్సం ఉత్పత్తియందు ముందంజలో ఉన్న రాష్ట్రాలు రాజస్థాను, తమిళనాడు, గుజరాత్, హిమాచలప్రదేశ్, కర్ణాటక, ఉత్తరాఖండ్, ఆంధ్ర ప్రదేశ్ మరియు మధ్యప్రదేశ్.

10th_Geography_Unit 04.indd 182 24-01-2023 14:25:57

4.2 శక్తి వనరులు

విద్యుత్తును ఉత్పత్తి చేయుటకు ఉపయోగపడు వనరులను శక్తి వనరులు అని అందురు. మన నిత్య జీవితమందు విద్యుత్తు చాలా అవసరమైనది. ఇది లేని యెడల మనము జీవించుట చాలా కష్టతరము. ఇది అన్ని విధముల ఆర్థిక కార్యకలాపాలు మరియు పారిశ్రామిక రంగ అభివృద్ధికి మూలాధారముగా ఉన్నది. శక్తివనరులు పునరుత్పాదక వనరులు మరియు పునరుత్పత్తి రహిత వనరులు అని విభజింపబడినవి. నేలబొగ్గు, పెట్రోలియం, సహజవాయువు మరియు అణుధార్మిక ఖనిజాలు వంటివి పునరుత్పత్తి రహితశక్తి వనరులు. నీరు, సౌరకాంతి, గాలి, జీవవాయువు, తరంగాలు మొదలగునవి పునరుత్పత్తి వనరులు.

పునరుత్పత్తి రహిత శక్తివనరులు

అ. నేలబొగ్గు

నేలబొగ్గు హైడ్రోకార్బన్స్ కలిగిన ఒక మండే స్వభావం గల సేంద్రియ పదార్థం. ఈ నేలబొగ్గు, అవక్షేప శిలలలో ఎక్కువగా కనబడును. వీటిని ధర్మల్ విద్యుత్ ఉత్పత్తిలో ఉపయోగిస్తారు. ఒక దేశం యొక్క పారిశ్రామిక రంగ అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించును. కర్బన పరిమాణం ఆధారంగా నేలబొగ్గు ఈ క్రింది విధముగా వర్గీకరించబడింది.

ఆంత్రసైట్: 80 నుండి 90%

బిటుమినస్: 60 నుండి 80%

లిగ్నైట్: 40 నుండి 60%

పీట్: 40 శాతానికి తక్కువ

పలు రకములైన ప్రయోజనాలు కారణంగా నేలబొగ్గు భారతదేశం యొక్క ప్రధాన శక్తి వనరుగా చెప్పబడుతున్నది. దీనిని వాయువులుగా, నూనె వస్తువులుగా మరియు ధర్మల్ విద్యుత్ ఉత్పత్తిగా మార్చుటకు వీలగుచున్నది. ఇదికాకుండా రసాయనిక వస్తువులు, అద్దకం రంగులు, ఎరువులు మరియు ప్రేలుడు మందులు వంటి వస్తువుల తయారీలో మూల పదార్థములుగా ఉపయోగపడుచున్నది.

భారతదేశములో కనబడు నేలబొగ్గు సాధారణంగా గోండ్వానా శిలల శ్రేణులలో సంబంధము కలిగి ఉన్నది.దీనిని ద్వీపకల్ప భారతదేశ ప్రాంతములలో అధికంగా చూడవచ్చును. దేశం యొక్క మొత్తం నిక్షేపాలలో 90% జార్ఖండ్, ఒరిస్సా, పశ్చిమబెంగాల్ మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రములు కలిగి ఉన్నవి. 2% నేలబొగ్గు మూడవ రకానికి చెందినది. దీనికి అస్సాం మరియు జమ్మూకాశ్మీర్ రాష్ట్రంలో ఎక్కువగా చూడవచ్చును.

భారత ప్రభుత్వముచే నిర్వహించబడు ఇండియా నేలబొగ్గు సంస్థ పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తాను ప్రధాన కేంద్రంగా చేసుకొని పని చేయుచున్నది.

జార్ఖండ్ రాష్ట్రము భారతదేశంలోనే అధిక నేలబొగ్గును ఉత్పత్తిని చేయుచున్నది. చత్తీస్‌ఘర్, పశ్చిమ బెంగాలు, మధ్యప్రదేశ్, ఆంధ్రప్రదేశ్ మరియు మహారాష్ట్ర రాష్ట్రములు నేలబొగ్గు ఉత్పత్తిలో ముఖ్యపాత్ర పోషిస్తున్నవి.

దక్షిణ మరియు పశ్చిమ ద్వీపకల్ప ఇండియా ప్రాంతములలో ముఖ్యంగా తమిళనాడు, పుదుచ్చేరి మరియు కేరళ రాష్ట్రాలలో లిగ్నైట్ (గోధుమ రంగు బొగ్గు) నేలబొగ్గు నిక్షేపాలను చూడవచ్చును.

భారతదేశ నేలబొగ్గు మంత్రిత్వశాఖ నేలబొగ్గు వనరుల అన్వేషణలు మరియు ఉత్పత్తికి సంబంధించిన విధి విధానాలను, ప్రణాళికలను రూపొందించు బాధ్యతలను కలిగి దిశానిర్దేశం చేయుచున్నది. భారతదేశ నేలబొగ్గు సంస్థ (CIL), భారతదేశ జాతీయ లిగ్నైట్ నేలబొగ్గు సంస్థ (NLCIL) మరియు సింగరేణి కాలరిస్ నేలబొగ్గు సంస్థ (SCCL) వంటివి ప్రభుత్వ రంగ సంస్థలు.

ఆ. పెట్రోలియం / ముడి చమురు

పెట్రోలియం అను పదము 'పెట్రో' (శిలలు) మరియు ఒలియం (చమురు) అను రెండు లాటిన్ పదముల నుండి ఉద్భవించినది. కావున, పెట్రోలియం భూమియందలి శిలల నుండి తీయబడు చమురు. దీనిని ఖనిజ నూనె అని కూడా పిలిచెదరు. ఇది 90-95% శాతం హైడ్రోకార్బన్‌లతో, మిగిలిన 5-10% ఆక్సిజన్, హైడ్రోజన్, గంధకం మరియు కార్బన్ సమ్మేళనాలు కలిగిన సేంద్రీయ లోహములతో కూడి సులభముగా మండే స్వభావం కలిగిన ద్రవ రూపం.



భారతదేశము-నూనె శుద్ధీకరణ కర్మాగారము

10th_Geography_Unit 04.indd 183 24-01-2023 14:25:57

పశ్చిమ సముద్ర తీరమునకు దగ్గరగా ఉండు చమురు క్షేత్రాలు	తూర్పు సముద్ర తీరమునకు దగ్గరగా ఉండు చమురు క్షేత్రములు
1. ముంబై హై చమురు క్షేత్రం (65%) మిక్కిలి పెద్దది	బ్రహ్మపుత్ర లోయ (డిబ్రూగర్ మరియు సిబ్‌సాగర్ జిల్లాలు, అస్సాం)
2. గుజరాత్ సముద్ర తీరం (రెండవ పెద్దది)	దిగ్బాయ్ చమురు క్షేత్రం (దేశం యొక్క మిక్కిలి పురాతన చమురు క్షేత్రం)
3. బాసియం చమురు క్షేత్రం ముంబై హైకు దక్షిణముగా ఉన్నది	నాహరాటియా చమురు క్షేత్రం (దిగ్బాయ్‌కు నైరుతి ప్రాంతం)
4. అలియాబెట్ – చమురు క్షేత్రం భావనగర్ దక్షిణ ప్రాంతం	మోరాన్ – హగ్రిజన్ చమురు క్షేత్రం (నాహరాటియా ఆగ్నేయ ప్రాంతం)
5. అంక్లేశ్వర్	రుద్ర సాగర్–లావా చమురు క్షేత్రం (అస్సాంలోని సిబ్‌సాగర్ జిల్లాలు)
6. కాంబే–లూనీ ప్రాంతములు	సర్మాలోయ (బదర్‌పూర్, మాసమ్‌పూర్, పతారియా)
7. అహ్మదాబాద్ – కాలోల్ ప్రాంతం	అండమాన్ నికోబార్ యొక్క లోతట్టు ప్రాంతములు, మన్నార్ సింధుశాఖ, బలేశ్వర్ సముద్రతీరము, పంజాబ్, హర్యానా మరియు ఉత్తర ప్రదేశ్

పెట్రోలియం మరియు సహజవాయువు మంత్రిత్వ శాఖ (MOP&NG): ఈ శాఖ భారతదేశ ప్రభుత్వ ఆధ్వర్యంలో ఉన్నది. ఈ సంస్థ అన్వేషణ, ఉత్పత్తి, శుద్దీకరణ, వినియోగము, ఎగుమతులు, దిగుమతులు, సహజవాయువు, పెట్రోలియం ఉత్పత్తులు మరియు ద్రవీకృత సహజ వాయువు నిర్వహణ కార్యకలాపాలు చేయుచున్నవి.

సత్యమేవ జయతే

పెట్రోలియం శక్తి వనరులు ఉత్పత్తిలోనూ, వాహనములు, విమానములు, ఓడలు మరియు రైలు బండ్లకు ఇంధనములుగా ఉపయోగపడుచున్నది. కందెనలు, కిరోసిన్, తారు, వ్యాసలిన్, సోపు, టెర్లిన్ మరియు మైనము మొదలగునవి వీటి అనుబంధ ఉత్పత్తి వస్తువులు. భారతదేశంలో ముడిచమురు సముద్ర తీర ప్రాంతంలోను మరియు సముద్రతీరేతర ప్రాంతంలోనూ లభ్యమవుతున్నది.

ii. సహజ వాయువు

సహజవాయువును సాధారణముగా పెట్రోలియం లభ్యమగు ప్రాంతాల్లో చూడవచ్చును. ఇది సహజంగా ఏర్పడు ఒక హైడ్రోకార్బన్ వాయువు. దీనిలోని చాలా భాగము మీథేన్ వాయువు, వివిధ పరిమాణంలో క్షారము, కొంత శాతంతో కూడిన కార్బన్ డయాక్సైడ్, నైట్రోజన్ మరియు నైట్రోజన్ సల్ఫైడ్ వంటి వాటి కలయికతో కూడి ఉన్నది. ఇది వేలాది సంవత్సరాలకు పూర్వం నశించిన వృక్షములు మరియు జంతువులు పూడికకు గురియై భూమిలోని అధిక ఉష్ణము మరియు ఒత్తిడిచే మగ్గుట వలన ఏర్పడిన వాయువు.ఇది వేడి చేయుటకు, వంట చేయుటకు మరియు విద్యుత్ ఉత్పత్తికి ఆధారముగా ఉన్నది. ఇది కాక వాహనములకు ఇంధనముగాను, రసాయన ముడిపదార్థంగాను, ప్లాస్టిక్ తయారీలో మరియుసేంద్రీయ రసాయనాల తయారీలో ఉపయోగపడుతుంది.

భారతదేశ సహజ వాయువు సంస్థ (GAIL): మొదట దీనిని గ్యాస్ అథారిటీ ఆఫ్ ఇండియా అని పిలిచేవారు. భారత ప్రభుత్వ ఆధ్వర్యంలో సహజవాయువు ఉత్పత్తి మరియు వినియోగం చేయబడు సంస్థలలో ఇది ఒక పెద్ద సంస్థ. దీని ప్రధాన కేంద్రం న్యూఢిల్లీలో కలదు.

దక్షిణ భారత ప్రాంతములు అధికమైన తృతీయ శిలలను మరియు ఒండలి నిక్షేపాలను కలిగి ఉన్నది. ఒక కాలంలో లోతు తక్కువగా ఉన్న సముద్రపు అడుగు భాగంలో ఉండిన అవక్షేప శిలలు నూనె మరియు సహజ వాయువు నిక్షేపాలుగా తయారైనవి. అధిక పరిమాణంలో సహజ వాయువు ముంబై హై మరియు బేస్సియం నూనె క్షేత్ర ప్రాంతములలో కనబడుచున్నవి. గుజరాత్ రాష్ట్రంలో గల జగతియ మరియు గోఘ, అస్సాంలోని నహోర్‌కాటియా మరియు మోరాన్, తమిళనాడులోని నెయ్‌పల్లత్తూర్ మరియు

10th_Geography_Unit 04.indd 184 24-01-2023 14:25:58

10th_Geography_Unit 04.indd 185 24-01-2023 14:26:04

మంగమడం (తంజావూరు), త్రిపుర రాష్ట్రంలోని బరనూర్ మరియు అతర్‌నూర్ పర్వత శ్రేణి, రాజస్థాన్‌లోని బర్మర్ మరియు చరస్వాలా, అరుణాచల్ ప్రదేశ్‌లోని మియోపంగ్ మరియు లాప్‌టాంగ్, పంజాబులోని ఫిరోజ్‌పూర్, జమ్ముకాశ్మీర్‌లోని మౌసర్ మరియు మరథ్‌పూర్ పశ్చిమ బెంగాల్‌లో గల మెదినిపూర్ ప్రాంతములలో సహజ వాయువు నిక్షేపాలు కనుగొనబడినవి.

సంపీడన సహజ వాయువు (CNG) (అధిక ఒత్తిడిచే నిల్వయుంచబడిన మీథేన్) అనునది పెట్రోల్, డీజిల్ మరియు ద్రవ పెట్రోలియం వాయువు వంటి వాటికి బదులుగా ఉపయోగించే ఒక ఇంధన వాయువు. ఇది గాలి కన్నా తేలికైనది. అధిక వేగంతో వ్యాప్తి చెందు స్వభావము కలిగినందువలన శీఘ్రముగా అదృశ్యమవుతుంది. దీని వలన ఇతర ఇంధన వస్తువుల కన్నా దీనియందు ఆపద తక్కువ. వ్యవసాయ వ్యర్థముల నుండి తీయబడు జీవ ఇంధనవాయువు న్యూ ఢిల్లీ, అహ్మదాబాద్, ముంబై, పూనా,కోల్‌కత్తా, లక్నో, కాన్పూర్, వారణాసి నగరాలలో వాహనములకు ఎక్కువగా వినియోగించుచున్నారు.

సాంప్రదాయక శక్తి వనరులు

అ) థర్మల్ పవర్ (ఉష్ణశక్తి)

శిలాజ ఇంధనాలైన నేలబొగ్గు, పెట్రోలియం, డీజిల్ మరియు సహజ ఇంధన వాయువుల నుండి ఉష్ణ విద్యుత్ శక్తి తయారుచేయబడుతుంది. జాతీయ థర్మల్ పవర్ సంస్థ [NTPC] 1975 వ సంవత్సరము ప్రారంభించబడింది. ప్రస్తుతం ఈ సంస్థ క్రింద నేలబొగ్గుకు సంబంధించిన 13 థర్మల్ పవర్ ప్రాజెక్టులు, 7 సహజ ఇంధన వాయువు, ద్రవ ఇంధన పదార్థములకు సంబంధించిన ప్రాజెక్టులు అస్సాం, బీహార్, జార్ఖండ్, చత్తీస్‌ఘర్, మిజోరాం మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలో నిర్వహించబడుచున్నవి. నైవేలి, మెట్టూరు, తూత్తుకుడి మరియు ఎన్నూరు తమిళనాడులోని ముఖ్య థర్మల్ విద్యుచ్ఛక్తి నిలయములు.

ఆ) అణు విద్యుచ్ఛక్తి

అణువుల విచ్ఛిన్నము లేదా ఏకీకరణము చెందినప్పుడు వెలువడు శక్తిని ఉపయోగించి అణు విద్యుత్ శక్తి తయారు చేయబడుచున్నది. యురేనియం మరియు థోరియం ధాతు పదార్థముల నుండి అణు శక్తి పొందబడుచున్నది. భారతదేశంలోని ప్రథమ అణు శక్తి కేంద్రము 1969వ సంవత్సరం ముంబైకి దగ్గరగా ఉండు తారాపూర్‌లో స్థాపించబడినది. తరువాత రాజస్థాన్ రాష్ట్రంలోని కోటా (100 మెగావాట్), రవత్‌బట్టా (335 మెగావాట్) ప్రాంతాలలో అణు విద్యుత్ శక్తి సంస్థలు ఏర్పరచబడినది. తమిళనాడులో కల్పాక్కం (440 మెగావాట్) మరియు కూడంగుళం (2,000 మెగావాట్), ఉత్తరప్రదేశ్‌లో నరోరా (235 మెగావాట్), కర్ణాటకలో కైగా (235 మెగావాట్), గుజరాత్‌లో కాక్రపారా (235 మెగావాట్) ప్రదేశాలలో అణు విద్యుత్ శక్తి నిలయములు స్థాపించబడినవి.

భారతదేశ అణు విద్యుత్ శక్తి సంస్థ (NPCIL) భారతదేశపు ఒక ప్రభుత్వ రంగ సంస్థ. ఇది మహారాష్ట్రలోని ముంబైను ప్రధాన కేంద్రంగా చేసుకొని పని చేయు సంస్థ. ఈ సంస్థ అణు విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో అణు విద్యుత్ శక్తి ఉత్పత్తికి కావలసిన బాధ్యతలు చేపట్టుటయే కాక, అణుశక్తి నిలయములను స్థాపించుట మరియు వాటి నిర్వహణ వంటి పనులను చేయుచున్నది.

పునరుత్పాదక లేదా సాంప్రదాయేతర శక్తివనరులు

అ) జలవిద్యుచ్ఛక్తి

జల విద్యుత్ శక్తిని పారే నీటి నుండి పొందగలుగుచున్నాము. ఈ విద్యుత్ శక్తి కాలుష్యం లేని మరియు ఆర్థిక ముఖ్యత్వం కలిగిన విద్యుత్ శక్తిగా భావింపబడుతున్నది. జల విద్యుత్ శక్తి ప్రపంచ విద్యుత్ అవసరంలో 7 శాతమును అందించుచున్నది. పునరుత్పాదక వనరు నుండి పొందిన జల విద్యుచ్ఛక్తి ఇతర విద్యుదుత్పాదన శక్తులతో పోల్చినపుడు, తక్కువ ఖర్చుతో కూడినది. ఇది అవసరమునకు తగినట్లు ఉత్పత్తిని త్వరితగతిన పొందుటకు లేదా ఉత్పత్తి తగ్గించుటకు అవకాశం ఉన్నది.

మీకు తెలుసా?

భారతదేశపు మొదటి జలవిద్యుచ్ఛక్తి కేంద్రము 1897 వ సంవత్సరం డార్జిలింగ్‌లో స్థాపించబడినది.

NHPC భారతదేశ జాతీయ జల విద్యుత్ శక్తి సంస్థ ఫరీదాబాద్‌లో స్థాపించబడినది.

ఆ) సౌర విద్యుచ్ఛక్తి

సౌర విద్యుచ్ఛక్తి అనునది సూర్యరశ్మిని విద్యుత్ శక్తిగా మార్పిడి చేయునది. ఈ మార్పిడి ప్రత్యక్షంగా కాంతి విపీడణము ద్వారా లేదా పరోక్షంగా కేంద్రీకృత సౌరశక్తి సహాయంతో విద్యుత్ శక్తిగా మార్చబడుతుంది. కేంద్రీకృత సౌరశక్తి పద్ధతిలో పెద్ద మొత్తంలో

10th_Geography_Unit 04.indd 186 24-01-2023 14:26:05

విద్యుచ్ఛక్తి తయారగుచున్నది. సూర్య కాంతి కిరణాలను కటకములు లేదా దర్పణాల సహాయంతో చిన్న కాంతికిరణములుగా ఒక క్షేత్రం మీద అమర్చబడుచున్నది. కాంతి విపీడనం సూర్య శక్తిని విద్యుద్ఘటం ప్రభావంతో విద్యుత్ శక్తిగా మార్చుచున్నది.

భారతదేశ సౌరశక్తి సంస్థ

ఇది ఒక భారత ప్రభుత్వ సంస్థ దీని ప్రధాన కేంద్రము కొత్త ఢిల్లీలో కలదు.

సేకీ SECI सूर्य सदैव SUN FOR EVER

వ్యాపార అవసరాలు, గృహ అవసరాలు మరియు పరిశ్రమల రంగాలకు అవసరమైన విద్యుత్ శక్తిని అందించడమే సౌర శక్తి పథకం యొక్క ముఖ్య ఉద్దేశము. దీనిని సాంప్రదాయేతర శక్తి వనరుల మంత్రిత్వశాఖ నిర్వహించుచున్నది. సౌరశక్తిని నీటిని వేడి చేయు విద్యుత్ ఉపకరణమునకు (విద్యుత్ వాటర్ హీటర్), శీతలీకరణ సాధనమునకు (రిఫ్రిజిరేటర్), అద్దకం, వీధిదీపములు, వంట చేయటం, జల యంత్రం, విద్యుత్ జనరేటర్, కాంతి విద్యుత్ ఘటము, దుకాణ విద్యుత్ అలంకరణలు మొదలగు పనులకు ఉపయోగించుకొనవచ్చును. ఆంధ్రప్రదేశ్, గుజరాత్, రాజస్థాన్, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో అధిక మొత్తంలో విద్యుత్ శక్తి, సౌరశక్తి నుండి ఉత్పత్తి చేయబడుచున్నది.

ఇ) పవన విద్యుచ్ఛక్తి

గాలి టర్బైన్ల సహాయముతో గాలి ప్రవాహముల నుండి పొందబడు శక్తియే పవన శక్తి. ఇది తక్కువ ఖర్చుతో కూడిన కాలుష్యం లేని పునరుత్పాదక వనరు. గాలి మరల నుండి ఉత్పత్తి అయ్యే విద్యుత్ శక్తి నీటిని తోడుటకు మరియు ఓడలను నడుపుటకు ఉపయోగించబడుతున్నది. ఈ పవన శక్తి విస్తారముగా లభించుటయే కాక పునరుత్పత్తి అగుచూ అన్ని ప్రాంతాలలో విస్తరించియున్నది. ఇది కార్యరూపంలో ఉన్నప్పుడు పరిశుభ్రంగా ఉంటూ ఎటువంటి గ్రీన్ వాయు ఉద్గారాలను వెలువరించదు. గాలిమరలను అమర్చుటకు మితమైన స్థలమే అవసరం అగుచున్నది.

మీకు తెలుసా?

భారతదేశంలోనే అధిక మొత్తంలో గాలి టర్బైన్లు కలిగిన రాష్ట్రముగా తమిళనాడు ముందు వరుసలో ఉన్నది. కన్యాకుమారి జిల్లాలోని అరల్‌వాయ్‌మొళి ప్రపంచంలోనే అత్యధిక గాలిమరలు కలిగిన క్షేత్రముగా పేరుగాంచినది.

భారతదేశంలో పవన విద్యుత్ శక్తి ఉత్పత్తి 1986 వ సంవత్సరము మొట్టమొదటిగా గుజరాత్‌లోని సముద్రతీర ప్రాంతములైన ఓఖా, మహారాష్ట్ర సముద్ర తీర ప్రాంతమైన రత్నగిరి, తమిళనాడులోని సముద్ర తీర ప్రాంతమైన తూత్తుకుడి యందు 55 కిలోవాట్ ఉత్పత్తి సామర్థ్యంతో స్థాపించబడినవి. గత కొన్ని సంవత్సరాలుగా దీని యొక్క ఉత్పత్తి సామర్థ్యం పురోగతి చెందినది. భారతదేశం ప్రపంచంలో అధిక పవన శక్తి సామర్థ్యం కలిగిన దేశాలలో 4వ దేశంగా పేరు గాంచింది.

జాతీయ పవన శక్తి సంస్థ (NIWE) చెన్నైనందు గల జాతీయ పవన శక్తి సంస్థ 1998 సంవత్సరంలో స్వయం ప్రతిపత్తి సంస్థగా స్థాపించబడినది. ఇది నూతన పునరుత్పాదక శక్తి మంత్రిత్వ శాఖ క్రింద చేర్చబడింది. ఈ సంస్థ ముఖ్య పనులు వనరుల అంచనా, పరీక్షించుట మరియు ధ్రువీకరణ.

NATIONAL INSTITUTE OF WIND ENERGY
नीवे NIWE
(ISO 9001:2008)

ఈ) జీవద్రవ్య శక్తి

జంతువుల వ్యర్థములు, వంట వ్యర్థములు, వ్యవసాయ వ్యర్థములు మరియు నగరముల వ్యర్థములు వంటి జీవ వ్యర్థముల నుండి జీవపదార్థ శక్తి లభించుచున్నది. ఇది కాలుష్యం లేని మరియు చౌకగా లభించే ఇంధన శక్తి. ఈ జీవద్రవ్య శక్తి ఎక్కువగా ఇంటి ఉపయోగం కొరకు వాడబడుచున్నది.

ఉ) వేలా తరంగ మరియు అలల శక్తి

సముద్రాల నుండి రెండు రకాలుగా విద్యుత్ శక్తిని పొందవచ్చును. అవి: సముద్ర వేలా తరంగాలు మరియు సముద్రపు అలలు. 7,000 మెగావాట్ల ఉత్పత్తి సామర్థ్యంతో కాంబే సింధుశాఖ మొదటి స్థానంలో ఉన్నది. దీని తరువాత స్థానంలో కచ్ సింధుశాఖ (1,000MW), సుందర వనముల ప్రాంతము (100MW), గుర్తించబడినది.

150 కిలోవాట్ ఉత్పత్తి సామర్థ్యం కలిగిన తరంగ విద్యుత్తు క్షేత్రం తిరువనంతపురం సమీపంలో గల విళింజమ్ అను ప్రదేశమునందు నిర్మించబడింది. ఇదేవిధంగా మరొక క్షేత్రం అండమాన్ నికోబార్ దీవులకు సమీపంలో ఏర్పరచబడింది.

4.3 పరిశ్రమలు

ముడి పదార్థములను యంత్రాల సహాయంతో వినియోగ వస్తువులుగా మార్చబడు కార్యకలాపములు

10th_Geography_Unit 04.indd 187 24-01-2023 14:26:05

పరిశ్రమల ద్వారా జరుగును. పారిశ్రామిక రంగాన్ని విలువ వృద్ధి రంగం అని అందురు. ముడి పదార్థముల పరిశ్రమలు i) వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు ii) అటవి ఆధారిత పరిశ్రమలు iii) ఖనిజ ఆధారిత పరిశ్రమలు అని వర్గీకరించబడింది.

వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు

ఈ పరిశ్రమలు వ్యవసాయ రంగం నుండి ముడి పదార్థాలను పొందుతున్నది. ముందుగా భారతదేశంలోని వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను గురించి చర్చించుకుందాం.

అ) ప్రత్తి వస్త్ర పరిశ్రమలు

ప్రత్తి, జనప నార, ఉన్ని, పట్టు మరియు కృత్రిమ నారలు వస్త్ర పరిశ్రమకు సంబంధించినవి. భారతదేశము ప్రత్తివస్త్ర పరిశ్రమ రంగంలో ప్రపంచంలోనే రెండవ స్థానంలో ఉన్నది.

మీకు తెలుసా?

భారతదేశంలోని మొదటి ప్రత్తి వస్త్ర మిల్లు 1818 సంవత్సరం కోల్‌కత్తా సమీపంలోని 'పోర్ట్ గ్లాస్టర్' అను స్థలమందు ప్రారంభించబడినది.



10th_Geography_Unit 04.indd 188 24-01-2023 14:26:05

సాంప్రదాయ పరిశ్రమలైన చేనేత పరిశ్రమ, చేతి వస్తువుల తయారీ, మరమగ్గం పనులు లక్షల కొలది గ్రామీణ మరియు చిన్న పట్టణ ప్రాంత ప్రజలకు ఉద్యోగ అవకాశాలను కల్పించుచున్నవి.



భారతదేశము ప్రత్తి ఉత్పత్తిలో ప్రపంచంలోనే మూడవ స్థానంలో, మగ్గపు వంపు మరియు వలయాకార కుదురు సాధనముల వినియోగంలో అగ్రదేశంగా ఉన్నది. ప్రస్తుతం ప్రత్తి వస్త్ర మిల్లులు ఇండియాలోనే అతిపెద్ద అధునాతన పరిశ్రమగా ఉన్నది.

ప్రత్తి నుండి విత్తనములను వేరు చేయు ప్రక్రియను జిన్నింగ్ అందురు.

ముంబై మరియు దాని పరిసర ప్రాంతంలో ప్రత్తి మిల్లులు అధికముగా స్థాపించి ఉండుట వలన ముంబైను 'భారతదేశ మాంచెస్టర్' అని పిలుచుచున్నాము. మహారాష్ట్రలోని నల్లరేగడి మన్ను, తేమతో కూడిన వాతావరణం, ముంబై ఓడరేవు, సులభముగా లభించు జల విద్యుత్ శక్తి, విపణి సౌకర్యం, అత్యున్నత రవాణా వసతులు ముంబైలో పెద్ద సంఖ్యలో ప్రత్తి మిల్లులు ఉండుటకు ముఖ్య కారణముగా ఉన్నవి.

మహారాష్ట్ర, గుజరాత్ , పశ్చిమ బెంగాల్, ఉత్తరప్రదేశ్ మరియు తమిళనాడు రాష్ట్రములలో ప్రత్తి మిల్లులు అధికంగా ఉన్నవి. తమిళనాడులోని కోయంబత్తూరులో పెద్ద సంఖ్యలో ప్రత్తి మిల్లులు కలవు. దీనివలన కోయంబత్తూరును **'దక్షిణ భారతదేశ మాంచెస్టర్'** అని పిలిచెదరు. తమిళనాడులోని 435 ప్రత్తి మిల్లులలో 200 కోయంబత్తూరులో ఉన్నవి. ఈరోడ్డు, తిరుపూర్, కరూర్, చెన్నై, తిరునల్వేలి, మధురై, తూత్తుకుడి, సేలం మరియు విరుదునగర్ ప్రత్తి మిల్లులు కలిగిన ఇతర నగరములు.

అ) జనుము పరిశ్రమ

జనుము అతి చౌకగా లభ్యమగు పీచు నార. స్థానంలో, వస్తువులను ప్యాకింగ్ చేయడానికి మరియు గోనె సంచుల తయారీలో ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతము జనుప నారను ప్రత్తి మరియు ఉన్నితో చేర్చి వస్త్రములను తయారు చేయుచున్నారు. భారతదేశంలో ప్రత్తి పరిశ్రమకు తరువాతి స్థానంలో జనపనార మిల్లులు రెండవ పెద్ద పరిశ్రమ రంగంగా ఉన్నది. బంగారు నారగా పిలువబడే జనుపనార వస్తువులను చేయడానికి అవసరమయ్యే సహజ స్వభావం, పునరుత్పత్తి, జీవావరణంలో సులభంగా కలిసిపోవడం, వంటి పర్యావరణ అనుకూల ప్రామాణిక లక్షణాలు కలిగి ఉన్నది.

జాతీయ జనపనార బోర్డు ప్రధాన కేంద్రము కోల్‌కత్తాలో కలదు.



భారతదేశంలోని మొదటి జనపనార మిల్లు ఆంగ్లేయుడైన జార్జ్ అక్లాండ్ 1854 వ సంవత్సరము కోల్‌కత్తాకు సమీపంలో గల రిష్రా అను ప్రాంతమందు ప్రారంభించెను. ఇండియా జనపనార ఉత్పత్తిలో ప్రథమస్థానంలో ఉన్నది. మరియు జనపనార వస్తువుల ఎగుమతిలో బంగ్లాదేశ్‌కు తరువాత రెండవ స్థానంలో ఉన్నది. గోనె సంచులు, గుడార దుస్తులు, ప్యాకేజీ షీట్లు, తివాచీలు, త్రాళ్ళు, గోనె పట్టలు, జమిలిదారం మొదలగు వస్తువులు తయారు చేసి ఉపయోగించబడుతున్నది. ప్రస్తుతం దీనిని ప్రత్తితో చేర్చి తివాచీలు మరియు దుప్పట్లను తయారు చేయుచున్నారు.

భారతదేశంలోని కేంద్ర పట్టు పరిశోధనా సాంకేతిక సంస్థ (CSTRI) అనునది పట్టు అభివృద్ధి మరియు సాంకేతిక పరిశోధనల కొరకు స్థాపించబడిన సంస్థ. ఈ సంస్థ ప్రధాన కేంద్రము బెంగుళూరు. ఈ సంస్థ భారత ప్రభుత్వ జౌళి మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర పట్టు అభివృద్ధి బోర్డుచే 1983వ సంవత్సరం ప్రారంభించబడింది.



ఇది కాక దీనిని ఉన్నితో కలిపి ప్లాస్టిక్ కుర్చీలను మరియు విద్యుత్ నిరోధకత చలువ పీచులను తయారు చేయుచున్నారు. జనపనార ఉత్పత్తి ప్రాంతములు పశ్చిమబెంగాల్‌లోని హుగ్లీ నదీ తీర ప్రాంతంలో ఉన్నది.టిటగర్, జగత్‌దత్, బడ్జ్ బడ్జ్, హౌరా మరియు బద్రీశ్వర్ ప్రధాన జనపనార వస్తువుల ఉత్పత్తి కేంద్రములు. ఆంధ్రప్రదేశ్, బీహార్, అస్సాం, ఉత్తరప్రదేశ్, చత్తీస్‌ఘర్ మరియు ఒరిస్సా జనపనార వస్తువుల ఉత్పత్తిలో ఇతర ముఖ్య రాష్ట్రములు.

ఇ) పట్టు పరిశ్రమ

ప్రాచీన కాలం నుండి భారతదేశం పట్టు ఉత్పత్తికి పేరుగాంచినది. ముడి పట్టు ఉత్పత్తిలో భారతదేశం చైనా తరువాత రెండవ స్థానంలో ఉన్నది.

భారతదేశ పట్టు ఉత్పత్తిలో కర్ణాటకా ప్రథమ స్థానంలో ఉంది. పశ్చిమ బెంగాలు, జమ్మూకాశ్మీర్, బీహార్, జార్ఖండ్, చత్తీస్‌ఘర్, ఉత్తరప్రదేశ్, పంజాబ్, అస్సాం మరియు తమిళనాడు ముఖ్యమైన పట్టు ఉత్పత్తి రాష్ట్రములు.

10th_Geography_Unit 04.indd 189 24-01-2023 14:26:05

మీకు తెలుసా?

భారత వాణిజ్య మంత్రిత్వ శాఖ క్రింద 1975వ సంవత్సరం నవంబర్ 20 లో ప్రారంభించబడిన చేనేత అభివృద్ధి కమిషనర్ ఆఫీస్ ప్రస్తుతం క్రొత్త ఢిల్లీలోని ఉద్యోగ్ భవన్ ప్రధాన కేంద్రంగా పని చేయుచున్నది.

ఈ) చక్కెర పరిశ్రమ

చెరకు, చిలగడదుంపలు లేదా చక్కెరను కలిగియున్న ఇతర పంటల నుండి చక్కెర తయారుచేయబడుతున్నది. భారతదేశంలో చక్కెర చాలావరకు చెరకు నుండి తీయబడుతున్నది. ప్రత్తి పరిశ్రమ తరువాత చక్కెర పరిశ్రమ రెండవ పెద్ద వ్యవసాయ ఆధార పరిశ్రమ. ప్రపంచ చెరకు ఉత్పత్తిలో బ్రెజిల్ తర్వాత భారతదేశం రెండవ స్థానమును ఆక్రమించి ఉన్నది. చెరకు సులభంగా బరువు కోల్పోవు స్వభావమును కలిగి ఉండడమే కాకుండా, పెద్ద మొత్తంలో రవాణా చేయవలసి ఉన్నందువలన, ఈ పరిశ్రమలు చెరకు పైరగు ప్రాంతముల సమీపంలో ఏర్పరచబడి ఉండును.

దేశం యొక్క మొత్తం చక్కెర ఉత్పత్తిలో ఉత్తరప్రదేశ్ 50 శాతంతో ప్రథమ స్థానంలో ఉన్నది. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, బీహార్, పంజాబ్, గుజరాత్, హర్యానా మరియు మధ్యప్రదేశ్ రాష్ట్రములు 90 శాతం చక్కెర కర్మాగారములు కలిగి పంచదారను ఉత్పత్తి చేస్తున్నవి.

అటవీ ఆధారిత పరిశ్రమలు

అడవులు కాగితపు పరిశ్రమలకు కావలసిన ముడి పదార్థాలను, లక్క, ఆట వస్తువులు, చక్కెర పలకలు వంటి వస్తువులను ఇచ్చుచున్నది.

అ) కాగితపు పరిశ్రమ

భారతదేశంలో కాగితపు పరిశ్రమలు ప్రత్యేకతను సంతరించుకున్న పరిశ్రమలుగా పేరుగాంచినవి. షీట్ కాగితము, కాగితపు అట్ట పెట్టెలు, పలుచటి కాగితములు, కాగితపు సంచులు, పుస్తకములు, వ్రాత కాగితము,కవర్లు మరియు పుస్తకములు నియమిత కాల పత్రికలు, వార్తాపత్రికలు వంటివి కాగితపు పరిశ్రమల ద్వారా ఉత్పత్తి చేయబడుతున్నవి. ఉన్నతమైన ముద్రితా కాగితములు మరియు వార్తా పత్రికల కాగిత ఉత్పత్తికి మెత్తని కలప ముడిపదార్థంగా ఉపయోగపడుచున్నది. కాగితము ఎక్కువగా విద్య మరియు అక్షరాస్యత ప్రక్రియలకు అవసరమగుచున్నది. దీని వినియోగం మొత్తం సమాజ శ్రేయస్సు పురోగతికి కొలమానంగా ఉన్నది.



భారతదేశపు కాగితపు పరిశ్రమ

మీకు తెలుసా?

భారతదేశంలో మొదటి కాగితపు పరిశ్రమ 1812 వ సంవత్సరం పశ్చిమబెంగాల్‌లోని సెరంపోర్ అను ప్రాంతమందు ప్రారంభించబడినది.

మొట్టమొదటిగా భారతదేశంలోని రాయల్ బెంగాల్ కాగితపు పరిశ్రమ కోల్‌కత్తాకు సమీపంలోని బాలిగంజ్ ప్రాంతంలో 1867 వ సంవత్సరం స్థాపించబడింది. కలప గుజ్జు, వెదురు, సాబై మరియు సబైగడ్డి, వినియోగించిన కాగితములు, చెరకు గుజ్జు కాగిత పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థములు. పశ్చిమ బెంగాల్ భారతదేశంలో పెద్ద మొత్తంలో కాగితమును ఉత్పత్తి చేసే రాష్ట్రం. మధ్యప్రదేశ్, ఒరిస్సా, తమిళనాడు కాగితపు ఉత్పత్తిలో ముఖ్యమైన రాష్ట్రములు.

మీకు తెలుసా?

జాతీయ వార్తా ముద్రణ మరియు కాగితపు మిల్లు (NEPA) మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని బర్‌హాన్‌పూర్ జిల్లాలోని నేపానగర్‌నందు స్థాపించబడినది.

ఖనిజ ఆధారిత పరిశ్రమలు

ఈ పరిశ్రమలు లోహ మరియు అలోహ ముడి పదార్థాలను ఉపయోగించుకొనుచున్నవి. ఇనుము-ఉక్కు కర్మాగారం ఒక ముఖ్యమైన ఖనిజ ఆధారిత పరిశ్రమగా ఉన్నది.

అ) ఇనుము-ఉక్కు పరిశ్రమలు

ఇనుము-ఉక్కు పరిశ్రమలు తయారు చేసే ఉత్పత్తి వస్తువులు అనేక ఇతర పరిశ్రమలకు అవసరమైన ముడి పదార్థములుగా తోడ్పడుట వలన, దీనిని మౌలిక లోహ కర్మాగారము అని పిలిచెదరు. యంత్ర నిర్మాణము, భారీ యంత్రములు, యంత్ర సాధనములు, ఆటోమొబైల్ వాహనములు, రైలు ఇంజన్లు మరియు రైల్వే

10th_Geography_Unit 04.indd 190 24-01-2023 14:26:05

ఉపకరణములు తయారుచేయు పరిశ్రమలు ఇనుమును ముడిపదార్థంగా ఉపయోగించుచున్నవి. ఒక దేశం యొక్క పారిశ్రామిక అభివృద్ధి ఇనుము–ఉక్కు ఉత్పత్తి సామర్థ్యంతో నిర్ణయించబడుచున్నది.



ఇనుము మరియు ఉక్కు కర్మాగారం మొట్టమొదట 1830లో తమిళనాడులోని పోర్టోనోవాలో స్థాపించబడింది.

టాటా ఇనుము ఉక్కు కర్మాగారం 1907వ సంవత్సరంలో ప్రస్తుతం జంషెడ్‌పూర్‌గా పిలువబడే సాక్షి నందు ప్రారంభించబడిన మొదటి అధునాతన కర్మాగారము. ఇనుము ఉక్కు పరిశ్రమలు జార్ఖండ్, పశ్చిమ బెంగాలు, ఒడిస్సా రాష్ట్రములలో విస్తారంగా నిర్మించబడినవి. జారియా, రాణిగంజ్ బొకారో, కరన్‌పుర నేలబొగ్గు క్షేత్రములు మరియు మయూర్‌పంజ్, కియోజార్ మరియు బ్రోనా ఇనుప ధాతు గనులు ఒకదానికొకటి సమీపంలో ఉండుట దీనికి ప్రధాన కారణం. ఈ కర్మాగారములకు అవసరమగు డోలమైట్, మాంగనీస్ మరియు సిలికాన్ ధాతు నిక్షేపాలు కావలసిన పరిమాణంలో దొరుకుచున్నవి.

ఆటోమొబైల్ పరిశ్రమలు

భారతదేశం ఆటోమొబైల్ తయారీ విపణిగా ఆవిర్భవించడమే కాకుండా విశ్వవ్యాప్త ఆటోమొబైల్ రంగంలో ఒక ముఖ్య పాత్ర పోషించుచున్నది. భారతదేశంలో వేగంగా అభివృద్ధి చెందు పరిశ్రమలలో ఇది ఒక ముఖ్య పరిశ్రమ.

భారతదేశంలోని మొదటి ఆటోమొబైల్ పరిశ్రమ ముంబై సమీపంలోని రూర్కెలాయందు 1947లో ప్రీమియర్ ఆటోమొబైల్ సంస్థ పేరుతో ప్రారంభించబడినది. దీనితో పాటు 1948 వ సం॥ కోల్‌కత్తాకు సమీపంలో ఉత్తర పారా అను ప్రాంతంలో హిందుస్థాన్ మోటార్స్ సంస్థ ప్రారంభించబడినది. ప్రస్తుతము ఇండియా ఆటోమొబైల్ ఉత్పత్తిలో 7వ పెద్ద దేశంగా ప్రసిద్ధి చెందినది. ద్విచక్ర వాహనములు, వాణిజ్య వాహనములు, ప్రయాణికుల కార్లు, స్కూటర్లు, స్కూటీలు, మోటారు వాహనములు, జీపులు, మూడు చక్రముల వాహనములు ఉత్పత్తి చేయబడుతున్నాయి. ముంబై, చెన్నై, జంషెడ్‌పూర్, జబల్‌పూర్, కోల్‌కత్తా, పూనా, క్రొత్త ఢిల్లీ, కాన్పూర్, బెంగుళూరు, సతారా, లక్నో మరియు మైసూరు నగరములు ముఖ్య ఆటోమొబైల్ ఉత్పత్తి కేంద్రాలుగా ఉన్నవి.

ప్రధాన ఆటోమొబైల్ పరిశ్రమలు మరియు దానికి సంబంధించిన పరిశ్రమలు చెన్నైకు చుట్టుప్రక్కల ప్రాంతాలలో ఉండుట వలన చెన్నై "ఆసియా యొక్క డెట్రాయిట్" అని పిలువబడుతున్నది.

టాటా మోటార్స్, మారుతి సుజుకి, మహేంద్ర మరియు మహేంద్ర, హిందుస్థాన్ మోటార్స్ సంస్థ, ప్రజలు ప్రయాణించు పెద్ద కార్లను తయారు చేయు పెద్ద సంస్థలు. భారతదేశంలో స్థాపించబడిన విదేశీ సంస్థలు మెర్సిడస్ బెంజ్, ఫియట్, జనరల్ మోటార్స్, టయోటో మరియు ఈ మధ్య కాలంలో భారతదేశంలో ప్రవేశించిన BMW ఆడి, ఓక్స్‌వ్యాగన్, వోల్వో భారతదేశ వాహనాల ఉత్పత్తిని పెంచుటకు కృషి చేయుచున్నవి. టాటా మోటార్స్, అశోక్ లైలాండ్, ఐచర్ మోటార్స్, మహేంద్ర మరియు మహేంద్ర, ఫోర్డ్ మోటార్స్ వంటి భారతీయ సంస్థలు వర్తక రంగ వాహనములను ఉత్పత్తి చేయుచున్నవి. MAN, ITEC, హైటెక్ మరియు మెర్సిడెస్ బెంజ్, స్కానియా మరియు హుండాయ్ వంటి విదేశీ సంస్థలు వాణిజ్య వాహనాలను ఉత్పత్తి చేయుచున్నవి. ద్విచక్ర వాహనముల ఉత్పత్తిలో భారతదేశ సంస్థలైన హీరో, బజాజ్, ఆటో మరియు టివిఎస్ సంస్థలు అగ్రస్థానంలో ఉన్నవి.

విద్యుత్ మరియు విద్యుత్కణ పరిశ్రమలు

భారీ విద్యుత్ పరిశ్రమలు విద్యుత్ ఉత్పత్తికి అవసరమైన ఉపకరణములు, ఆవిరి టర్బైనులు, బాయిలర్లు, జల విద్యుత్ శక్తి పరిశ్రమలకు అవసరమగు విద్యుచ్ఛాలక బలం మార్చు యంత్రములు, ఉష్ణ విద్యుచ్ఛక్తి ఉత్పత్తి పరిశ్రమలకు అవసరమగు ఉత్పాదక యంత్రాలు, స్విచ్ గేర్లు, జనరేటర్లు మొదలగు వాటిని ఉత్పత్తి చేయుచున్నవి. ఈ పరిశ్రమలలో అత్యంత ముఖ్యమైనది భారత భారీ విద్యుత్ సాధన సంస్థ. ఈ సంస్థ హరిద్వార్, భోపాల్, హైదరాబాద్, జమ్ము, బెంగుళూరు, ఝాన్సీ మరియు తిరుచ్చిరాపల్లి ప్రాంతములలో శాఖలను కలిగి ఉన్నది. ఈ సంస్థ దూరదర్శిని,దూరవాణి, ట్రాన్సిస్టర్లు, సెల్యులార్ తంతి, కంప్యూటర్లు, తపాల, రైల్వే భద్రత, వాతావరణ శాఖ, రక్షణ శాఖలకు అవసరమైన పలు విధములైన సాధనములను ఉత్పత్తి చేయుచున్నది.

భారతదేశంలో అత్యధిక ఎలక్ట్రానిక్ సాధనములను ఉత్పత్తిచేయు నగరం బెంగుళూరు. కావున, బెంగుళూరును భారత ఎలక్ట్రానిక్ రాజధాని అని పిలుచుచున్నారు. హైదరాబాద్, న్యూ ఢిల్లీ, ముంబై, చెన్నై, కలకత్తా, కాన్పూర్, పూనా, లక్నో, జైపూర్ మరియు కోయంబత్తూర్ ఇతర ముఖ్య ఎలక్ట్రానిక్ ఉత్పత్తి కేంద్రములు.

10th_Geography_Unit 04.indd 191 24-01-2023 14:26:05

వ. సం.	పరిశ్రమల పేర్లు	స్థలము	స్థాపించబడిన సంవత్సరం	ఉత్పత్తి వస్తువులు
1	టాటా ఇనుము ఉక్కు సంస్థ(TISCO)	జంషెడ్‌పూర్–జార్ఖండ్	1907	దుక్క ఇనుము
2	ఇండియా ఇనుము ఉక్కు సంస్థ (IISCO)	బరంపూర్, హీరాపూర్,కుల్టీ – పశ్చిమ బెంగాల్	1972	దుక్క ఇనుము మరియు ముడి ఉక్కు
3	విశ్వేశ్వరయ్య ఇనుము ఉక్కు సంస్థ(VISL)	భద్రావతి – కర్ణాటక	1923	మిశ్రమ లోహం మరియు స్పాంజి ఉక్కు
4	హిందూస్తాన్ ఉక్కు సంస్థ (HSL) (రష్యా సహకారంతో పని చేయుచున్నది)	భిలాయ్ – చత్తీస్‌ఘర్	1957	రైల్వే మరియు ఓడల నిర్మాణ సాధనములు
5	హిందుస్థాన్ ఉక్కు సంస్థ(HSL) (జర్మనీ సహాయంతో)	రూర్కెలా – ఒడిస్సా	1965	వేడి మరియు చలువ షీట్లు, విద్యుత్ పూత పూయబడిన షీట్లు, విద్యుత్ రేకులు
6	హిందుస్థాన్ ఉక్కు సంస్థ(HSL) (ఇంగ్లాండ్ సహకారంతో పనిచేసినది)	దుర్గాపూర్–పశ్చిమ బెంగాలు	1959	మిశ్రమ ఉక్కు, నిర్మాణ వస్తువులు మరియు రైల్వే ఉపకరణములు
7	హిందుస్థాన్ ఉక్కు సంస్థ(HSL) (రష్యా సహకారంతో పని చేయునది)	బొకారో–జార్ఖండ్	1972	ఇనుము వ్యర్థములు మరియు ఇనుము లోహము
8	సేలం ఉక్కు కర్మాగారం	సేలం–తమిళనాడు	1982	త్రుప్పు పట్టని ఉక్కు
9	విజయనగర్ ఉక్కు కర్మాగారం	డోర్నకల్–కర్ణాటక	1994	పొడవైన మరియు చదునైన ఉక్కు
10	విశాఖపట్టణం ఉక్కు కర్మాగారం(VSP)	విశాఖపట్టణం – ఆంధ్రప్రదేశ్	1981	ఉష్ణ లోహం

భారతదేశంలోని ముఖ్యమైన విద్యుత్, ఎలక్ట్రానిక్, సాఫ్ట్‌వేర్ మరియు ఆటోమొబైల్ పరిశ్రమలు.



10th_Geography_Unit 04.indd 192 24-01-2023 14:26:12

మీకు తెలుసా?

భారతదేశంలో ఉత్పత్తి కార్యకలాపం (Make in India) 2014వ సంవత్సరం ప్రారంభించబడినది. ప్రపంచ పటంలో భారత దేశాన్ని ఒక ముఖ్య పారిశ్రామిక ఉత్పత్తి కేంద్రంగా చూపించుటయే దీని ముఖ్య ఉద్దేశం.

సాఫ్ట్‌వేర్ పరిశ్రమ

భారతదేశము ప్రపంచంలో గొప్ప సాఫ్ట్‌వేర్ సంస్థలకు పుట్టినిల్లుగా ఉన్నది. భారతదేశ సాఫ్ట్‌వేర్ పరిశ్రమలు సమాచార సాంకేతిక మరియు వర్తకమునకు సంబంధించిన పరిష్కారములను ఇచ్చుటలో ప్రపంచ ప్రసిద్ధి చెందినది. భారతదేశ ఆర్థికాభివృద్ధిలో ఒక గొప్ప విజయమును సాఫ్ట్‌వేర్ పరిశ్రమలు సాధించినవి.

టాటా కన్సల్టెన్సీ సర్వీస్ భారతదేశంలోని మొదటి సాఫ్ట్‌వేర్ పరిశ్రమ. ఇది 1970 వ సంవత్సరము ప్రారంభించబడినది. దీనితోబాటు L&T, ఇన్ఫోటెక్, ఐ ఫ్లెక్స్, అక్సెంజర్, కాగ్నిజెంట్, గెలాక్సీ సొల్యూషన్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, ఐటీసీ భారతదేశంలోని ముఖ్యమైన సాఫ్ట్‌వేర్ పరిశ్రమలు. ప్రస్తుతము భారతదేశమునందు మొత్తము 500 పైగా సాఫ్ట్‌వేర్ పరిశ్రమలు కలవు. ఈ సంస్థలు ప్రపంచంలోని సుమారు 95 దేశములకు సాఫ్ట్‌వేర్ సామాగ్రిని ఎగుమతి చేయుచున్నవి.

చెన్నై, కోయంబత్తూర్, తిరువనంతపురం, బెంగుళూరు, మైసూరు, హైదరాబాద్, విశాఖపట్టణం, ముంబై, పూనా, ఇండోర్, నోయిడా, మోహాలి మరియు శ్రీనగర్ ఇండియాలోని ముఖ్య సాఫ్ట్‌వేర్ కేంద్రములు.

భారతదేశ పరిశ్రమలు ఎదుర్కొనే సమస్యలు

భారతదేశంలోని పరిశ్రమలు పలువిధములైన సవాళ్లను ఎదుర్కొంటున్నవి. అందులో కొన్ని ముఖ్య సమస్యలు క్రింద ఇవ్వబడినవి.

- విద్యుత్ కొరత మరియు విద్యుత్ వినియోగంలో హెచ్చుతగ్గులు
- పరిశ్రమలను స్థాపించుటకు తగిన విశాలమైన స్థలం లేకుండుట
- రుణము తీసుకొనుటలో ఉండు సమస్యలు
- అప్పు తీసుకున్న ఋణముపై అధిక వడ్డీ రేటు విధించుట
- తక్కువ వేతనాలకు తగిన కూలీలు దొరకకపోవడం
- ఉద్యోగులకు సాంకేతిక మరియు వృత్తి శిక్షణ లేకుండుట
- పరిశ్రమల సమీపంలో నివసించుటకు తగిన పరిస్థితులు లేకుండుట



భారతదేశ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలు

సారాంశము

- సహజ వనరులు – భూమి నుండి సహజంగా లభించు ముడి పదార్థములు.
- పునరుత్పాదక వనరులు – మరల మరల ఉపయోగించే వనరులు
- పునరుత్పత్తి రహిత వనరులు – ఒకసారి ఉపయోగించిన తరువాత మరల ఉత్పత్తి చెందదు.
- వ్యవసాయ ఆధారిత పరిశ్రమలు – వ్యవసాయ ముడి పదార్థముపై ఆధారపడి పని చేయు పరిశ్రమలు
- ఖనిజ ఆధారిత పరిశ్రమలు – ఖనిజములు ఆధారముగా పనిచేయు పరిశ్రమలు
- అడవి ఆధారిత పరిశ్రమలు – అడవి ఉత్పత్తుల ఆధారంగా పనిచేయు పరిశ్రమలు

10th_Geography_Unit 04.indd 193 24-01-2023 14:26:13

మూల్యాంకనం

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. మాంగనీసును _____ నందు ఉపయోగించుచున్నారు.
   అ) నిల్వ బ్యాటరీలు ఆ) ఉక్కు తయారీ
   ఇ) రాగి కరిగించుట ఈ) పెట్రోలియం శుద్ధీకరణ
2. ఆంత్రసైట్ నేలబొగ్గు _____ కార్బన్ శాతమును కలిగియున్నది.
   అ) 80 - 95% ఆ) 70% పైగా
   ఇ) 60 - 70% ఈ) 50% కు తక్కువ
3. పెట్రోలియంలోని ముఖ్య ఖనిజములు హైడ్రోజన్ మరియు _____.
   అ) ఆక్సిజన్ ఆ) నీరు
   ఇ) కార్బన్ ఈ) నైట్రోజన్
4. దక్షిణ భారతదేశము యొక్క మాంచెస్టర్ అని పిలవబడు నగరము
   అ) సేలం ఆ) చెన్నై
   ఇ) మధురై ఈ) కోయంబత్తూరు
5. భారతదేశములో మొదటి అణుశక్తి కేంద్రము స్థాపించబడిన రాష్ట్రము
   అ) గుజరాత్ ఆ) రాజస్థాన్
   ఇ) మహారాష్ట్ర ఈ) తమిళనాడు
6. అధికముగా లభ్యమగు శక్తి వనరు
   అ) జీవ ఇంధన శక్తి ఆ) సూర్యరశ్మి
   ఇ) నేలబొగ్గు ఈ) నూనె
7. ప్రసిద్ధి చెందిన సింద్రి ఎరువుల కర్మాగారము నిర్మించబడిన స్థలము
   అ) జార్ఖండ్ ఆ) బీహార్
   ఇ) రాజస్థాన్ ఈ) అస్సాం
8. చోటానాగపూర్ పీఠభూమి ప్రాంతములో ఆర్థికాభివృద్ధికి కేంద్రంగా ఉండునది
   అ) రవాణా ఆ) ఖనిజ నిక్షేపాలు
   ఇ) అధిక డిమాండ్ ఈ) విద్యుచ్ఛక్తి లభించుట

II. జతపరుచుము

అ. బాక్సైట్	1) సిమెంట్
ఆ. జిప్సం	2) విమానం
ఇ. నల్లబంగారం	3) విద్యుత్ వస్తువులు
ఈ. ఇనుము ధాతువు	4) నేలబొగ్గు
ఉ. మైకా	5) మాగ్నటైట్

III. క్లుప్తంగా జవాబులిమ్ము.

1. వనరులను నిర్వచించి అందులోని రకములను తెలుపుము.
2. ఖనిజములు మరియు వాటి రకములను తెలుపుము.
3. మెగ్నీషియం యొక్క ఉపయోగములేవి?
4. సహజ ఇంధన వాయువు అనగానేమి?
5. నేలబొగ్గులోని రకములను దాని కర్బన శాతములతో తెలుపుము.
6. భారతదేశములో జనపనార ఉత్పత్తి చేయు ముఖ్య ప్రాంతములను తెలుపుము.
7. భారతదేశములోని ముఖ్య చమురు ఉత్పత్తి ప్రాంతములను తెలుపుము.

IV. భేదములను తెలుపుము.

1. పునరుత్పత్తి రహిత మరియు పునరుత్పాదక వనరులు
2. లోహ మరియు అలోహ ఖనిజములు
3. వ్యవసాయ ఆధారిత మరియు ఖనిజ ఆధారిత పరిశ్రమలు
4. జనపనార కర్మాగారము మరియు చక్కెర కర్మాగారము
5. సాంప్రదాయక మరియు సాంప్రదాయేతర శక్తి వనరులు

V. ఒక పేరాలో జవాబు వ్రాయుము.

1. భారతదేశములో ప్రత్తి వస్త్ర పరిశ్రమల విస్తరణను గురించి వ్రాయుము.
2. భారతదేశ పరిశ్రమలు ఎదుర్కొంటున్న సమస్యలను వర్ణించుము.

10th_Geography_Unit 04.indd 194 24-01-2023 14:26:13

VI. భారతదేశ పటమునందు క్రింది స్థలములను గుర్తించుము.

1. ఇనుప ధాతు ఉత్పత్తి కేంద్రములు
2. పెట్రోలియం మరియు సహజ వాయు కేంద్రములు.
3. నేలబొగ్గు గనులు.
4. ప్రత్తి పైరగు ప్రాంతాలు.
5. ఇనుము – ఉక్కు కర్మాగారములు.

పరిశీలన గ్రంథాలు

1. Singh,S. and J.Saroha – Geography of India, New Delhi, Access Publishing Inida Pvt Ltd.
2. Tiwar R.C. – Geography of India, Allahabad, Prayag Pustak Bhawan.
3. Government of India, Ministry of mines, Coal, Textiles, Steel, Petroleum and Natural gas – Annual report 2017 -18
4. Annual Reports of the Indian Bureau of Mines - 2017.
5. Human geography, Kings page number 323
6. Economic and Commercial Geography, Professor S.A.Ghazi
7. Development of industries in India, from Independence till today

అంతర్జాల కృత్యము

భారతదేశం – వనరులు మరియు పరిశ్రమలు.

పాఠశాలభవన్ సందర్శన

దీనిద్వారా భారతదేశములోని సహజ వనరులు, పర్యావరణము మరియు వనరుల అభివృద్ధిని గురించి తెలుసుకొనవచ్చును.



సోపానములు

- బ్రౌజర్‌ను తెరచి క్రింది URL ను టైపు చేయుము లేదా QR కోడ్‌ను స్కాన్ చేయుము.
- క్రిందకు జరుపు బటన్ సహాయముతో సంగణక యంత్ర తెర అడుగు భాగాన గల 'Explore' ను నొక్కుము.
- తరువాత పైన ఇవ్వబడిన **'Thematic Serious 2'** కు వెళ్ళి **'Mineral'** ను ఎంపిక చేయుము.

Website URL:

https://bhuvan-app1.nrsc.gov.in/mhrd_ncert/

10th_Geography_Unit 04.indd 195 24-01-2023 14:26:14

అధ్యాయం - 5

భారతదేశం – జనాభా, రవాణా, సమాచార వ్యవస్థ మరియు వాణిజ్యం



అభ్యసన లక్ష్యాలు

- జనాభా పెరుగుదల మరియు జనాభా వ్యాప్తిని అర్థం చేసుకొనుట.
- భారతదేశపు మానవ వనరుల అభివృద్ధిని గురించి తెలుసుకోవడం.
- భారతదేశపు రవాణా వ్యవస్థను గురించి అభ్యసించడం.
- భారతదేశ సమాచార వ్యవస్థను అర్థం చేసుకొనుట.
- భారతదేశపు వాణిజ్యం యొక్క స్వరూపమును అంచనావేయుట.

RHY4V

పరిచయం

జనాభాను గురించి అభ్యసించడం అనేది ఒక ప్రదేశపు భౌగోళిక అధ్యయనంలో గల ముఖ్యాంశాలలో ఒకటి. జనాభా అధ్యయనం అనేది పలు అంశాలతో కూడి ఉంటుంది. ఇందులో ప్రాథమికంగా జనాభా లెక్కింపు, సమ్మిళితం, వ్యాప్తి మరియు సాంద్రత అనేవి ముఖ్యమైనవి. ఈ అంశాలను శోధించడం మూలంగా దేశపు మానవ వనరులను గురించి తెలుసుకోవడానికి వీలౌతుంది.

5.1 జనాభా

ఒక నిర్ణీత కాల వ్యవధిలో ఒక దేశంలో నివసిస్తున్న జనుల సంఖ్యను ఆ దేశం యొక్క **జనాభా** అని పిలుస్తారు. ప్రపంచంలో చైనా తర్వాత అత్యధిక జనాభా గల రెండో దేశం భారతదేశం. ప్రపంచ భౌగోళిక విస్తీర్ణంలో భారతదేశం కేవలం 2.4 శాతాన్ని కలిగి ఉంది. కానీ ప్రపంచ జనాభాలో సుమారు 17.5 శాతం కలిగి ఉంది. దీనిని బట్టి భారతదేశం భౌగోళిక విస్తీర్ణం కంటే అత్యధిక జనాభాను కలిగి ఉన్నదని మనకు తెలుస్తున్నది. ప్రపంచ జనాభాలో ప్రతి ఆరుగురిలో ఒకరు మన దేశంలో ఉన్నారు.

జనాభా లెక్కల సేకరణ

జనాభా లెక్కల సేకరణ అనునది ఒక దేశపు నిర్దిష్ట ప్రాంతం లేక మొత్తం భౌగోళిక ప్రాంతంలో నిర్దేశిత కాలవ్యవధిలో జీవించు ప్రజల ఆర్థిక మరియు సామాజిక సూచిక వివరాలను సేకరించి, ఏకీకరణ చేసి, విశ్లేషించి జనాభా వివరాలను వెల్లడించేది అవుతుంది. ఈ సేకరణ 10 సంవత్సరాలకు ఒకసారి జరుగును. జనాభా వివరాల సేకరణ ఆధారంగా పరిపాలన, ప్రణాళిక, విధానాల రూపకల్పన, ప్రభుత్వ ప్రణాళికల నిర్వహణ మరియు విలువ కట్టడానికి వీలవుతుంది.

మీకు తెలుసా?

భారతదేశంలో మొట్టమొదటిసారి 1872 లో జనాభా లెక్కలు సేకరించారు. సంపూర్ణ జనాభా లెక్కల సేకరణ 1881లో జరిగింది. 15 వ జనాభా లెక్కల సేకరణ 2011లో జరిగింది.

జనసాంద్రత మరియు జనాభా వ్యాప్తి

'జనాభా వ్యాప్తి' అనునది భూ ఉపరితలం మీద జనం నివసించే ప్రదేశాలను లేదా విస్తరణను సూచిస్తుంది. భారత జనాభా వ్యాప్తి వనరులను అనుసరించి అసమానంగా ఉన్నది. పారిశ్రామిక ప్రాంతాలు, సారవంతమైన వ్యవసాయ భూములు ఉన్న చోట్ల జనాభా అధికంగా ఉంది. అదేవిధంగా పర్వత ప్రాంతాలు, సారవంతంలేని భూములు, దట్టమైన అడవులు, అభివృద్ధి లేని మారుమూల ప్రాంతాలు మొదలైన చోట్ల జనాభా చాలా స్వల్పంగా ఉంది.

10th_Geography_Unit 05.indd 196 24-01-2023 14:43:36



భూ విస్తీర్ణం, శీతోష్ణస్థితి, భూసారం, నీటి ఆధారాలు, ఖనిజ వనరులు, పరిశ్రమలు, రవాణా మరియు నగరీకరణ మొదలైనవి దేశ జనాభా వ్యాప్తిని ప్రభావితం చేసే ముఖ్య కారకాలు.

199.5 మిలియన్ల జనాభాతో ఉత్తరప్రదేశ్ దేశంలో మొదటి స్థానంలో ఉంది. దీని తరువాత మహారాష్ట్ర (112.3 మిలియన్లు), బీహార్ (103.8 మిలియన్లు), పశ్చిమబెంగాల్ (91.3 మిలియన్లు) మరియు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాలు (84.6 మిలియన్లు), దేశంలో సగం జనాభాను కలిగి ఉన్నాయి. భారతదేశంలో అతి తక్కువ జనాభా గల రాష్ట్రం సిక్కిం (0.61 మిలియన్లు). క్రొత్త ఢిల్లీ 16.75 మిలియన్ల జనాభాతో కేంద్రపాలిత ప్రాంతాలలో మొదటి స్థానంలో ఉంది.

దేశ జనాభా వ్యాప్తి అసమానంగా ఉండటానికి భౌతిక, సామాజిక, ఆర్థిక మరియు చారిత్రక కారణాలు ముఖ్యపాత్ర వహిస్తాయి. భౌతిక కారణాలు అనేవి భూమి, శీతోష్ణస్థితి, నీరు, వృక్ష సంపద, ఖనిజ సంపద మరియు శక్తి వనరులతో కూడినవి. మతం, సంస్కృ,తి రాజకీయ సమస్యలు, ఆర్థిక విధానం, జన నివాసాలు, రవాణా జాలకం (నెట్‌వర్క్), పారిశ్రామికీకరణ, నగరీకరణ మరియు ఉపాధి అవకాశాలు మొదలైనవి ముఖ్య సామాజిక, ఆర్థిక కారణాలవుతాయి.

జనసాంద్రత

ఒక చదరపు కిలోమీటరు విస్తీర్ణంలో నివసించు సరాసరి జనాభా సంఖ్యను 'జనసాంద్రత' అంటారు. 2011వ సంవత్సరం జనాభా లెక్కల ప్రకారం భారతదేశపు జనసాంద్రత ఒక చదరపు కిలోమీటరుకు 382 మంది. ప్రపంచంలో అత్యధిక జనసాంద్రత గల పది దేశాల్లో భారతదేశం ఒకటి. మనదేశంలో అత్యధిక జనసాంద్రత గల రాష్ట్రం బీహార్, అత్యల్ప జనసాంద్రత గల రాష్ట్రం అరుణాచలప్రదేశ్ . కేంద్ర పాలిత ప్రాంతాల్లో కొత్త ఢిల్లీ (11297 మంది/ చ.కి.మీ) అత్యధిక జనసాంద్రత, అండమాన్ నికోబార్‌దీవులు అతి తక్కువ జన సాంద్రత కలిగి ఉన్నాయి.

జనాభా పెరుదల మరియు జనాభా మార్పు

జనాభా మార్పు అన్నది ఒక నిర్ధిష్ట కాలవ్యవధి నుండి మరొక కాలవ్యవధికి మధ్యగల కాలంలో జనాభా పెరుగుటనో లేక తగ్గుటనో సూచిస్తుంది. జననాల నిష్పత్తి, మరణాలు నిష్పత్తి మరియు వలస పోవడం అనేది జనాభా పెరుగుదలను తీర్మానిస్తాయి. మరియు ఇవి జనాభా మార్పు కూడా ఏర్పరుస్తాయి.

జనన నిష్పత్తి అనునది ఒక సంవత్సర కాలంలో జన్మించిన 1000 మందిలో ప్రాణంతో ఉన్న పిల్లల సంఖ్య అవుతుంది. మరణ నిష్పత్తి అనగా ఒక సంవత్సర కాలంలో 1000 మంది జనాభాలో మరణించినవారి సంఖ్య అవుతుంది. భారతదేశంలో మరణాల నిష్పత్తిలో తరుగుదల జనాభా పెరుగుదలకు ముఖ్యకారణం.

5.2 వలసపోవడం

వలస పోవడం అంటే ప్రజలు ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తరలి వెళ్ళడం. ఇది స్వదేశీ వలసలు (ఒక దేశ సరిహద్దుకు లోపల), విదేశీ వలసలు (వివిధ దేశాల నడుమ) అని రెండు రకాలు. స్వదేశీ వలసల వల్ల దేశ జనాభాలో మార్పు ఉండదు. అయితే జనాభా వ్యాప్తిలో మార్పుకు కారణంగా ఉంటుంది. స్వదేశీ వలస

10th_Geography_Unit 05.indd 197 24-01-2023 14:43:36

అనేది జనాభా వ్యాప్తి మరియు జనాభా కూర్పు కారకంగా ఉంటుంది. భారతదేశంలో ప్రజలు గ్రామ ప్రాంతాల నుండి నగర ప్రాంతాలకు అత్యధిక సంఖ్యలో వలసవెళ్ళడం చూడవచ్చు. గ్రామ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు లేకపోవడం మరియు అర్హతకు తగిన పని లభించకపోవడం వలసలకు ముఖ్య కారణం. ఇదే విధంగా నగర ప్రాంతాల్లో పారిశ్రామికాభివృద్ధి, ఉపాధి అవకాశాలను మరియు తగిన వేతనాన్ని అందించడం కూడా వలసలను ఆకర్షించడానికి కారణంగా పేర్కొనవచ్చు.

జనాభా సమ్మిళితం

జనాభా సమ్మిళితం అనునది వయస్సు, లింగము, వివాహ స్థితి, కుల, మత, భాష, విద్య, వృత్తి మొదలగు వాటితో కూడి ఉంటుంది. జనాభా సమ్మిళతాన్ని గురించి నేర్చుకోవడం ద్వారా సామాజిక, ఆర్థిక మరియు జనాభా నిర్మాణాన్ని గురించి అర్థం చేసుకోవడానికి వీలుపడుతుంది.

వయస్సు సమ్మిళితం

వయో సమ్మిళితం అనునది ఒక దేశపు జనాభాలో గల వివిధ వయస్సుల వారి సంఖ్యను సూచిస్తుంది. ఇది జనాభా లక్షణాలలో ప్రాథమిక లక్షణం. వయో సమ్మిళతం, శ్రమించే జనాభాకు, వారిపై ఆధారపడి జీవించే జనాభాకు గల నిష్పత్తిని తెలుపుతుంది. దేశ జనాభాను వయస్సు ఆధారంగా తీసుకొని మూడు రకాలుగా విభజించవచ్చును. భారతదేశంలో 15 సంవత్సరాల కంటే తక్కువ వయసున్న వారు 29.5 శాతం, 60 సం॥ల కంటే ఎక్కువ వయసున్న వారు 8% ఉన్నారు. కాబట్టి ఆశ్రితులు లేక ఆధారితుల సంఖ్య మొత్తం జనాభాలో 37.5 శాతంగా ఉంది. మిగిలిన 62.5% స్వతంత్ర జనాభా ఉన్నారు.

లింగ నిష్పత్తి

లింగ నిష్పత్తి అనునది జనాభాలో ప్రతి వెయ్యి మంది పురుషులకు ఉన్న స్త్రీల సంఖ్యను సూచిస్తుంది.

అత్యున్నత ఆలోచన ప్రశ్న

మన దేశంలో లింగ నిష్పత్తి ఎల్లప్పుడూ ఆడవారికి అనుకూలంగా ఉండదు. ఎందుకు?

2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశపు లింగనిష్పత్తి 1000 మంది పురుషులకు 940 మంది స్త్రీలుగా ఉంది. ఇది జనాభాలో ఆడవారి సంఖ్య తక్కువగా ఉన్నట్లు చెబుతున్నది. కేరళ మరియు పుదుచ్చేరిలో మాత్రం స్త్రీల నిష్పత్తి 1000 కంటే ఎక్కువగా ఉన్నది. కేరళలో 1084 మంది స్త్రీలు, పుదుచ్చేరిలో 1038 స్త్రీలు కలరు. కానీ, కేంద్రపాలిత ప్రాంతమైన డయ్యూడామన్‌లో అత్యల్పంగా లింగనిష్పత్తి (618 స్త్రీలు) నమోదు కాబడి ఉంది.

అక్షరాస్యత

ఒకదేశ జనాభాలో చదవడానికి, రాయడానికి వచ్చిన వారిని అక్షరాస్యులుగా చెబుతారు. ఈ అక్షరాస్యత మనిషిలోని నాణ్యతను తెలుసుకునే కొలమానం అవుతుంది. మొత్తం జనాభాలో అక్షరాస్యత పొందిన జనసంఖ్య నిష్పత్తిని అక్షరాస్యత నిష్పత్తి అంటారు. భారతదేశం అక్షరాస్యత అభివృద్ధిలో ముందుకు సాగుతున్నది. 2011 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ అక్షరాస్యత శాతం 74.04%. ఇందులో పురుషుల అక్షరాస్యత 82.14%, స్త్రీల అక్షరాస్యత 65.46%. ఇది స్త్రీ పురుషుల అక్షరాస్యతలో 16.68 శాతం వ్యత్యాసాన్ని సూచిస్తుంది. కేరళ రాష్ట్రం దేశంలోనే అత్యధిక అక్షరాస్యత గల రాష్ట్రంగానూ (93.91%), లక్షదీవులు (92.28%) రెండో స్థానంలోను ఉండగా, బీహార్ (63.82%) చివరి స్థానంలో ఉన్నది.

వృత్తి నిర్మాణం

జనాభా గణాంకాల మూలంగా లభించిన సమాచారాన్ని ఆధారంగా చేసుకొని ఆర్థిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని కార్మికులు అంటాము. కార్మికులు మూడు రకాలుగా వర్గీకరించబడుతారు. ముఖ్య భారతదేశంలో పెద్ద రాష్ట్రాల్లో, పరిమిత కాల (పార్ట్ టైం) కార్మికులు మరియు కార్మికేతరులు. జనాభా గణాంకాల ప్రకారం ఒక సంవత్సరంలో ఎక్కువ రోజులు పనిచేసేవారు (కనీసం 6 నెలలు లేదా 183 రోజులు) ముఖ్యకార్మికులు, 6 నెలల కంటే తక్కువ రోజుల పని చేసేవారు పరిమిత కాల కార్మికులు, పనిచేయని వారు కార్మికేతరులు.

జనాభా గతిశాస్త్రం

జనాభా గతిశాస్త్రం అనునది జనాభా పరిమాణాన్ని మరియు దాని గుణాత్మక మార్పులకు సంబంధించిన కారకాలను గురించి నేర్చుకొనే ఒక విభాగం. భవిష్యత్ కాలంలో సంభవించు జనాభా మార్పులను గురించి శోధించే ఒక ముఖ్య అంశం అవుతుంది.

అధిక జనాభా వల్ల ఏర్పడు సమస్యలు

భారతదేశంలో అధికమవుతున్న జనాభా సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక, రాజకీయ మరియు వాతావరణ

10th_Geography_Unit 05.indd 198 24-01-2023 14:43:37

అంశాలయందు పెద్ద సవాలుగా మారుతున్నది. జనాభా సమస్య స్థలం మరియు కాలానుగుణంగా మార్పులకు లోనవుతుంది. అధిక జనాభా జనరద్ధీ, నిరుద్యోగ సమస్య, అర్హతకు తగిన ఉపాధి లభించకపోవడం, తక్కువ జీవన ప్రమాణాలు, పోషకాహార లోపం, ప్రకృతి మరియు వ్యవసాయ పనుల దుర్వినియోగం, అనారోగ్యకర వాతావరణ పరిస్థితులు మొదలైన పెను సమస్యలకు మూలకారణమవుతుంది.

5.3 నగరీకరణ

గ్రామీణ సమాజం నగర సమాజంగా మార్పు చెందడమే నగరీకరణ అని చెప్పవచ్చు.

భారతదేశంలో నగరీకరణ

నగర ప్రాంత జనాభా శాతం ఆధారంగానే నగరీకరణను గణిస్తారు.

భారతదేశంలో గోవా రాష్ట్రం ఎక్కువ నగరీకరణ జరిగిన ప్రాంతంగా ఉంది. కేంద్రపాలిత ప్రాంతాల్లో కొత్తఢిల్లీ మరియు చండీఘర్ ఎక్కువ నగరీకరణ జరిగిన ప్రాంతాలుగా ఉన్నాయి. ఎక్కువ నగరీకరణ జరిగిన పెద్ద రాష్ట్రాల్లో తమిళనాడు (48.4% రెండవ స్థానం) తర్వాత కేరళ మరియు మహారాష్ట్ర ఉన్నాయి.

నగరీకరణ ప్రభావం

నగరీకరణ, జనసాంద్రత ఒకదానికొకటి విడదీయరానివి. గ్రామ ప్రాంతాల నుండి నగరాలకు వలస వెళ్ళడం వలన నగర జనాభా శీఘ్ర వృద్ధి అవుతుంది. ముంబై, కలకత్తా, కొత్త ఢిల్లీ మొదలైన మహానగరాలు వసతి కల్పనా పరిమితుల కంటే అధిక జనాభాను కలిగి ఉన్నాయి.

భారతదేశంలో నగరీకరణ వల్ల ఏర్పడే సమస్యలు:

- నగర విస్తరణ పెరిగిపోతుంది.
- నగరాల్లో జన సమూహాలు పెరిగిపోయి అధిక రద్దీ ఏర్పడుతోంది.
- నగరాల్లో నివాస స్థలాల కొరత ఏర్పడుతోంది.
- మురికివాడలు పెరిగిపోయాయి.
- వాహనాల రద్దీ అధికమైంది.
- తాగునీటి కొరత అధికమైంది.
- మురుగు నీటి తొలగింపు సమస్య పెరిగిపోతుంది.
- వ్యర్థాలు, చెత్త నిర్వహణ జటిలమవుతోంది.
- నేరాలు, దోపిడీలు పెరుగుటకు కారణమవుతుంది.

5.4 రవాణా

రవాణా అంటే ప్రయాణీకులను మరియు వస్తు సామాగ్రిని ఒక చోట నుండి మరొక చోటుకు చేరవేయడం అవుతుంది. రవాణా వ్యవస్థ ఒక **దేశపు జీవనాడిగా** చెప్పబడుతుంది. ఆదిమానవుడు నడవడం లేదా జంతువులను ఉపయోగించి ప్రయాణాలు, రవాణా చేశాడు. చక్రం కనుగొన్న తరువాత రవాణా సులభమైపోయింది. ఇంకా చాలా రకాల రవాణా విధానాలు కాలానుగుణంగా రూపొందించబడినవి. ప్రపంచంలో ప్రధానంగా మూడు రకాల రవాణా మార్గాలు కలవు.



రహదారులు

రహదారి మార్గాలు సమీప ప్రాంతాలు లేక సుదూర ప్రాంతాలకు ప్రయాణికులను మరియు వస్తు సామగ్రిని చేరవేయడానికి ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. రహదారులు దగ్గరి, మధ్య మరియు సుదూర సేవలకు అనుకూలంగా ఉంటాయి. అందులో సమీప ప్రాంతాల రవాణాకు రహదారులు అత్యంత అనుకూలంగా ఉంటాయి. రహదారుల నిర్మాణం, నిర్వహణ మిగతావాటితో పోలిస్తే సులభంగా ఉంటుంది. రహదారుల రవాణా వల్ల వ్యవసాయక్షేత్రాలు, కర్మాగారాలు మరియు వాణిజ్య ప్రదేశాలు మొదలైన వాటిని సులభంగా చేరుకోవడానికి వీలుపడుతుంది. రహదారులు సమాజంలో అందరికీ ఉపయోగపడే ప్రధాన రవాణా వ్యవస్థ.

ఉత్తర మైదానాల ప్రాంతంలోని రహదారులు భారతదేశంలోనే అత్యంత రద్దీమైన రహదారిగా ప్రఖ్యాతి చెంది ఉంది. కొండప్రాంతాల్లో రహదారుల నిర్మాణ అత్యంత క్లిష్టతరము. కేరళ అత్యంత ఎక్కువ రద్దీని, జమ్ము కశ్మీరు అత్యంత తక్కువ రద్దీని కల్గిన రహదారులను కలిగి ఉంది.

నిర్మాణం మరియు నిర్వహణ దృష్ట్యా భారత రహదారులను జాతీయ రహదారులు (NH), రాష్ట్ర రహదారులు (SH), జిల్లా రహదారులు,

10th_Geography_Unit 05.indd 199 24-01-2023 14:43:37

మీకు తెలుసా?

షేర్‌షాసూరి తన రాజ్య విస్తరణ మరియు ఏకీకరణకు సాహి (రాయల్) రోడ్డుమార్గాన్ని సింధూ లోయ నుండి పశ్చిమ బెంగాల్‌లోని సోనార్ లోయ వరకు నిర్మించాడు. కోల్‌కతా నుండి పెషావర్ వరకు ఈమార్గాన్ని ఆంగ్లేయుల పాలనలో గ్రాండ్ ట్రంక్ రోడ్డుగా పేరు మార్చారు. ప్రస్తుతం ఈ మార్గం అమృత్సర్ నుండి కోల్‌కతా వరకు పొడిగించబడింది.

గ్రామాంతరదారులు, సరిహద్దు దారులు మరియు అంతర్జాతీయ రహదారులుగా వర్గీకరించబడ్డాయి.

1. భారతదేశంలో రహదారుల వర్గీకరణ

అ. జాతీయ రహదారులు (NH)

జాతీయ రహదారులు భారత రవాణా వ్యవస్థలో అతి ముఖ్యమైన నిర్మాణం. ఇవి దేశపు ఉత్తర-దక్షిణ, తూర్పు-పడమర సరిహద్దులకు, రాష్ట్రాల రాజధానులకు, ముఖ్యమైన ఓడరేవులకు, రైలు నిలయాలకు, విహార స్థలాలకు, పారిశ్రామిక నగరాలకు అనుసంధానంగా నిర్మించబడ్డాయి. దేశంలో జాతీయ రహదారుల అభివృద్ధికి, నిర్వహణకు భారత ప్రభుత్వ భూమార్గ మరియు జాతీయ రహదారుల మంత్రిత్వ శాఖ బాధ్యత వహిస్తుంది. భారతదేశంలో అత్యంత పొడవైన జాతీయ రహదారి NH-44. ఇది జమ్ము మరియు కాశ్మీర్‌లోని శ్రీనగర్ నుండి తమిళనాడులోని కన్యాకుమారి వరకు 4076 కి.మీ దూరాన్ని కలిగి ఉన్నది. తక్కువ దూరం ఉన్న జాతీయ రహదారి NH-47A. ఇది ఎర్నాకులం నుండి 6 కి.మీ దూరంలో ఉన్న కొచ్చిన్ ఓడరేవు (విల్లింగ్టన్ దీవు) వరకు వేయబడింది.

మీకు తెలుసా?

భారతదేశంలో జాతీయ రహదారుల సాధికార సంస్థ (NHAI) 1995లో స్థాపించబడినది. ఇది భూమార్గ రవాణా మంత్రిత్వ శాఖ క్రింద పని చేయు స్వయంప్రతిపత్తి సంస్థ.



ఆ) రాష్ట్ర రహదారులు

రాష్ట్ర రహదారులు ముఖ్యంగా రాష్ట్ర ముఖ్య మహానగరాలు, నగరాలు మరియు జిల్లా ముఖ్య పట్టణాలను రాష్ట్ర రాజధానితోను, జాతీయ రహదారులతోను, పొరుగు రాష్ట్రాల రహదారులతోను కలుపబడి ఉంటాయి. ఇవి రాష్ట్ర ప్రభుత్వ రహదారుల శాఖ నిర్వహణలో ఉంటాయి.

ఇ) జిల్లా రహదారులు

ఇది రాష్ట్ర రహదారులు, జాతీయ రహదారులు, జిల్లా మరియు తాలూకా కేంద్రాలను కలుపుతూ నిర్మించబడి ఉంటాయి. జిల్లా రహదారులు రాష్ట్ర ప్రభుత్వ ప్రజా పనుల శాఖ నిర్వహణ, పర్యవేక్షణలో ఉంటాయి.

ఈ) గ్రామీణ రోడ్లు

గ్రామీణరహదారులు గ్రామ ప్రాంతాలను కలపడానికి ముఖ్యపాత్ర వహిస్తున్నాయి. గ్రామీణ రోడ్లు సమీప పట్టణాలు లేక నగరాలతో అనుసంధానమై ఉంటాయి. వీటిని గ్రామ పంచాయతీలు పర్యవేక్షిస్తాయి.

ఉ) సరిహద్దు రహదారులు

సరిహద్దు రహదారులు అనేవి దేశ సరిహద్దు ప్రాంతాల్లో వేయబడిన ముఖ్యమైన రహదారులు. ఇవి సరిహద్దు రోడ్డు సంస్థచే నిర్వహించబడుతున్నాయి. ఈ సంస్థ 1960లో స్థాపించబడినది. సరిహద్దు రహదారులు దేశ ఉత్తరదిశలో మరియు వాయువ్య దిశలో సరిహద్దు ప్రాంతాల్లో వేయబడిన అతి ముఖ్యమైన మార్గాలు. ప్రపంచంలోని అతి ఎత్తైన సరిహద్దు రహదారి లడక్‌లోని 'లే' నుండి చండీఘర్ వరకు నిర్మించబడియున్నది. ఈ మార్గం సముద్ర మట్టానికి సుమారు 4,270 మీటర్ల ఎత్తులో ఉంది.

ఊ) స్వర్ణ చతుర్భుజి రహదారులు:

ఈ మార్గం 5,846 కి.మీ పొడవును కలిగి 4 లేదా 6 వరుసలను కలిగి ఉంది. ఉత్తర, దక్షిణాలుగా భారతదేశ నాలుగు ప్రధాన నగరాలను కలుపుతూ నిర్మించబడింది. కొత్త ఢిల్లీ-కలకత్తా-చెన్నై-ముంబై మొదలైన నగరాలను ఈ మార్గం కలుపుతుంది. ఈ పథకం 1999లో ప్రారంభించబడింది.

ఎ) ఉత్తర-దక్షిణ మరియు తూర్పు-పడమర ప్రాంతాల అనుసంధాన రహదారులు

ఉత్తర-దక్షిణ ప్రాంతాలు అనగా జమ్ము-కాశ్మీర్‌లోని శ్రీనగర్‌ను, తమిళనాడులోని కన్యాకుమారిని కలిపే 4,076 కి.మీ కలిగిన ఈ రహదారి సేలం, కొచ్చిన్‌లను కూడా కలుపుతుంది. తూర్పు-పడమర ప్రాంతాలు అనగా

10th_Geography_Unit 05.indd 200 24-01-2023 14:43:37

భారతదేశం – రహదారులు



10th_Geography_Unit 05.indd 201 24-01-2023 14:43:38

అస్సాంలోని సిల్సార్‌ను, గుజరాత్‌లోని ఓడరేవు నగరం పోర్‌బందర్‌ను కలుపుతూ 3,640 కి.మీలకు ఈ మార్గం నిర్మించబడింది. ఈ రెండు రహదారులు ఝాన్సీ నగరంలో అనుసంధానం అవుతాయి.

అత్యున్నత ఆలోచన ప్రశ్న

స్వర్ణచతుర్భుజి మార్గం యొక్క ప్రత్యేకత మరియు ఉపయోగాలు తెలుపండి.

ఏ) అతివేగ రహదారులు

ఇవి పలు వరుసలు కలిగి, ఉత్తమ నాణ్యతతో, రద్దీ లేకుండా వేగంగా ప్రయాణించేందుకు నిర్మించబడిన మార్గాలు. ముఖ్యమైన అతివేగ మార్గాలు ఏవంటే i) ముంబై–పూణె అతివేగ మార్గం ii) కోల్‌కతా–డమ్‌డమ్ విమాన కేంద్ర అతివేగ మార్గం iii) దుర్గాపూర్–కోల్‌కతా అతివేగ మార్గం iv) కొత్త ఢిల్లీ–ఆగ్రా (యమున) అతివేగ మార్గం.



ముంబై-పూణె అతివేగ మార్గం

ఐ) అంతర్జాతీయ రహదారులు

పొరుగుదేశాలతో భారతదేశం సామరస్యాన్ని పెంపొందించే విధంగా నిర్మించబడిన రహదారులనే అంతర్జాతీయ రహదారులు అంటారు. ఈ మార్గాలు ఆసియా మరియు పసిఫిక్ ప్రాంతాల ఆర్థిక మరియు సామాజిక సంఘం (ESCAP) ఒడంబడిక ప్రకారం ప్రపంచ బ్యాంక్ నిధుల సహాయంతో నిర్మించబడినవి. ఈ రహదారులు పాకిస్థాన్, నేపాల్, భూటాన్, బంగ్లాదేశ్ మరియు మయన్మార్ మొదలైన పొరుగు దేశాలను కలుపుతాయి.

రైల్వే రవాణా

భారత రైల్వే వ్యవస్థ దేశం లోపలి రవాణాకు జీవనాడిగా ఉంది. అత్యధికంగా ప్రయాణికులను, సరుకులను చేరవేస్తూ ఆర్థికాభివృద్ధికి ఇతోధికంగా తోడ్పడుతున్నది. అంతేకాకుండా "భారత భూభాగాల వెన్నెముక"గా రైల్వేలను పేర్కొనవచ్చు. రైల్వేలు దేశ ప్రజలను కలుపుతూ, జాతీయ సమైక్యతను, వాణిజ్యం, విహారం, విద్య మొదలైన వాటిని కూడా ప్రోత్సహిస్తున్నాయి. వ్యవసాయ రంగంలో త్వరగా పాడైపోయే ఉత్పత్తులను అతివేగంగా గమ్యస్థానాలకు చేర్చి పాడవకుండా కాపాడి, ఆర్థిక తోడ్పాటు అందిస్తున్నాయి. ముడి పదార్థాలు లేక సామగ్రిని పరిశ్రమలకు చేరవేస్తూ, పరిశ్రమల్లో తయారైన యంత్ర సామాగ్రి మొదలైన వాటిని మార్కెట్లకు తరలించే రైల్వేల కర్తవ్యాన్ని వెలకట్టలేము. భారత రైల్వే వ్యవస్థ ఆసియా ఖండంలో అతిపెద్దదిగాను, ప్రపంచంలో రెండో స్థానంలోను ఉన్నది.

రైల్వేల నిర్వహణ మరియు పర్యవేక్షణ కొరకు 17 రైల్వే మండలాలు నిర్మించబడినవి.

వ. సం	మండలం	ప్రధాన కార్యాలయం
1.	ఉత్తర రైల్వే	కొత్త ఢిల్లీ
2.	వాయువ్య రైల్వే	జైపూర్
3.	ఉత్తర మధ్య రైల్వే	అలహాబాద్
4.	ఈశాన్య రైల్వే	గోరఖ్‌పూర్
5.	ఈశాన్య సరిహద్దు రైల్వే	గౌహతి
6.	తూర్పు రైల్వే	కోల్‌కతా
7.	తూర్పు తీర రైల్వే	భువనేశ్వర్
8.	తూర్పు మధ్య రైల్వే	హాసిపూర్
9.	పశ్చిమ మధ్య రైల్వే	జబల్‌పూర్
10.	మధ్య రైల్వే	ముంబై (VT)
11.	పశ్చిమ రైల్వే	ముంబై (చర్చిగేట్)
12.	దక్షిణ రైల్వే	చెన్నై
13.	దక్షిణ మధ్య రైల్వే	సికింద్రాబాద్
14.	ఆగ్నేయ రైల్వే	కోల్‌కతా
15.	నైరుతి రైల్వే	హుబ్బళ
16.	ఆగ్నేయ మధ్య రైల్వే	బిలాస్‌పూర్
17.	కొంకణ్ రైల్వే	నవీ ముంబై

భారత రైల్వే శాఖ ఇనుప మార్గాలను వెడల్పు ఆధారంగా చేసుకొని నాలుగు రకాలుగా విభజించెను. అవి

1. బ్రాడ్‌గేజ్ (1.676 మీ)
2. మీటర్ గేజ్ (1 మీ)
3. నేరో గేజ్ (0.762 మీ)
4. లైట్ గేజ్ (0.610 మీ)

10th_Geography_Unit 05.indd 202 24-01-2023 14:43:38

మీకు తెలుసా?

- ఇండియాలో మొదటి పుర నగర రైలు 1925 లో ప్రారంభమైనది.
- గతిమన్ అతివేగ రైలుబండి ఇండియాలోనే అత్యంత వేగవంతమైనది. ఇది గంటకు 160 కి.మీ వేగంతో ఢిల్లీ–ఆగ్రా నగరాల మధ్య ప్రమాణిస్తుంది.

అ) భారతీయ మెట్రో రైలు

భారతదేశంలో 8 మహానగరాల్లో మెట్రో రైలు సేవలు కొనసాగుతున్నాయి. అవి: కోల్‌కతా (పశ్చిమబెంగాల్), చెన్నై (తమిళనాడు), క్రొత్త ఢిల్లీ, బెంగళూరు (కర్ణాటక), గుర్‌గాన్ (హర్యానా), ముంబై (మహారాష్ట్ర), జైపూర్ (రాజస్థాన్) మరియు కొచ్చి (కేరళ). ఈ రైలు సేవలు మొట్టమొదట కోల్‌కతాలో ప్రారంభించబడినది. ఈ మెట్రో రైల్వే ఎక్కువ మందిని త్వరితగతిన గమ్యస్థానాలకు చేర్చే వ్యవస్థ (MRTS) గా చెప్పబడుతుంది. 18 నవంబర్ 2022 ప్రకారం, ఇండియాలో 810 కి.మీ పొడవైన మెట్రో రైలు మార్గాలు 381 రైలు నిలయాలతో నిర్మించబడ్డాయి.

మీకు తెలుసా? మేఘాలయ రాష్ట్రంలో రైలు రవాణా లేదు.

గొట్టపు మార్గ (పైప్ లైన్) రవాణా

చమురు మరియు సహజవాయు క్షేత్రాలను, చమురు శుద్ధి కర్మాగారాలను, వాటి మార్కెట్‌లతో సంధానపరచే



10th_Geography_Unit 05.indd 203 24-01-2023 14:43:39

సులభమైన మరియు ప్రత్యేకమైన రవాణాగా పైప్‌లైన్ రవాణాను పేర్కొనవచ్చును. పూర్వం వీటిని నీటి సరఫరాకు వినియోగించే వారు. ప్రస్తుతం ఘన పదార్థాలను కూడా ద్రవ రూపంలో మార్చి పెప్‌లైన్ మార్గంలో చేరవేస్తున్నారు. ఈ పైప్‌లైన్ నిర్మించడానికి మొదట పెట్టుబడి చాలా అవసరమవుతుంది. తదుపరి నిర్వహణ ఖర్చులు చాలా తక్కువగా ఉంటాయి. ఈ పైప్‌లైన్‌ను గట్టి భూభాగంలోను, నీటి అడుగు భాగంలోను నిర్మించ వీలవుతుంది. ఇది నిరాటంకమైన, తక్కువ ఖర్చుతో కూడిన, తక్కువ కాలం లోనూ మరియు ఆవిరైపోవడం లాంటి సమస్యలు లేని విధానం. ఎగువ అస్సాంలోని చమురు క్షేత్రాల నుండి కాన్పూర్ వరకు, గుజరాత్‌లోని సలాయా ప్రాంతం నుండి పంజాబ్‌లోని జలంధర్ వరకు, గుజరాత్‌లోని హజీరా నుండి ఉత్తరప్రదేశ్‌లోని జగదీశ్‌పూర్ వరకు నిర్మించబడిన పైప్‌లైన్ మార్గాలు భారతదేశంలో ముఖ్యమైనవి.

జల మార్గాలు

జల మార్గ రవాణా ప్రయాణీకులకు, సరుకుల చేరవేతకు ముఖ్యమైనది. ఇది ప్రాచీనమైన మరియు తక్కువ వ్యయంతో కూడిన రవాణా. అధిక మొత్తంలో భారీ సామాగ్రిని జల మార్గ రవాణా ద్వారా ఒక దేశం నుండి మరొక దేశానికి చేరవేయడానికి చాలా అనుకూలంగా ఉంటుంది. ఈ రవాణా వల్ల పర్యావరణ భద్రత మరియు తక్కువ ఇంధన వినియోగం ఉంటుంది. జల మార్గ రవాణా రెండు రకాలు. 1. స్వదేశీ జలమార్గాలు 2. సముద్రమార్గాలు

1) స్వదేశీ జలమార్గాలు

స్వదేశీ జల మార్గాలు నదులు, కాలువలు, చెరువులు మరియు నీటి కయ్యలు కలిగిన అతిపెద్ద జాలక (నెట్‌వర్క్) నిర్మాణంలా కొనసాగుతోంది. ఈ రవాణా అనేది నీటి లోతు, వెడల్పు, నీటి లభ్యత మరియు నీటి ప్రవాహ వేగం మొదలైనవాటిపై ఆధారపడి ఉంటుంది. జాతీయ జలమార్గ రవాణా, అభివృద్ధి మరియు నిర్వహణ కొరకు 1986 వ సం॥ స్వదేశీయ జలరవాణా ప్రాధికార సంస్థను ప్రభుత్వం ఏర్పరచింది.

ముఖ్యమైన దేశీయ జలమార్గాలు:

దేశీయ నీటి మార్గ రవాణా 1.

ఇది హాల్దియా మరియు అలహాబాద్ మధ్య 1620 కి.మీ దూరాన్ని కలిగి, గంగా–భాగీరథీ–హుగ్లీ నదులతో అనుసంధానించబడి ఉంది.

దేశీయ నీటి మార్గ రవాణా 2.

ఇది బ్రహ్మపుత్ర నదిలో దుబ్రి – సాడియాల నడుమ 891 కి.మీ దూరాన్ని కలిగి ఉంది.

దేశీయ నీటి మార్గ రవాణా 3.

ఈ రవాణా మార్గం కేరళలోని కొల్లం మరియు కోట్టపురం నడుమ 205 కి.మీ దూరాన్ని కలిగి ఉంది. 24 గంటలూ పనిచేసే దేశంలోని మొదటి జల రవాణా మార్గం ఇది మాత్రమే.

2) సముద్ర మార్గ రవాణా

సముద్రమార్గ రవాణా భారత ఆర్థిక రంగంలో ముఖ్య పాత్ర వహిస్తున్నది. భారత విదేశీ వాణిజ్యంలో 95% పరిమాణం 70 శాతం విలువైన సముద్ర రవాణా మూలంగానే జరుగుచున్నది.

ఇండియాలో భారీ సామాగ్రి మరియు వస్తు రవాణాలో సముద్ర మార్గ రవాణా ముఖ్యపాత్ర వహిస్తుంది. ఇది అత్యంత అరుదైన రవాణా మాత్రమే కాకుండా పర్యావరణానికి అనుకూలమైనది. సముద్రాలు మరియు మహాసముద్రాల మూలంగానే అంతర్జాతీయ వ్యాపారం కొనసాగుతోంది. ఈ సముద్రమార్గాలు ఓడరేవులలో అనుసంధానమై ఉంటాయి మన దేశంలో 13 పెద్ద ఓడరేవులు 200 మధ్యరకపు మరియు చిన్న ఓడరేవులు కలవు. పెద్ద ఓడరేవులు కేంద్ర ప్రభుత్వ నిర్వహణలోను, మధ్యరక మరియు చిన్న ఓడరేవులు రాష్ట్ర ప్రభుత్వాల నిర్వహణలోను కలవు. తూర్పు తీరంలో ఉన్న ఓడరేవులు కోల్‌కతా (హల్దియా డక్‌తో చేర్చి), పారాదీప్, విశాఖపట్టణం, చెన్నై, ఎన్నూర్ మరియు తూత్తుకుడి. పశ్చిమతీరంలో అమరి ఉన్న ముఖ్య ఓడరేవులు కాండ్లా, ముంబై, నవ సేవా (జవహర్‌లాల్ నెహ్రూ ఓడరేవు), మార్మగోవా, న్యూ మంగుళూరు మరియు కొచ్చిన్.

భారతదేశంలో 4 ముఖ్య నౌకా నిర్మాణ కేంద్రాలు కలవు.

1. హిందుస్థాన్ షిప్‌యార్డ్ – విశాఖపట్టణం
2. గార్డన్‌రీచ్ వర్క్‌షాప్ – కలకత్తా
3. మాజగాన్ డాక్ – ముంబై
4. కొచ్చి షిప్‌యార్డ్ – కొచ్చి.

నౌకా నిర్మాణ పరిశ్రమలో మనదేశం ఆసియా ఖండంలో రెండో స్థానంలోను, ప్రపంచంలో 16వ స్థానంలోను ఉంది.

వాయు మార్గ రవాణా

వాయు మార్గ రవాణా అనేది శీఘ్రమైన, ఖరీదైన, నవీన మరియు సౌకర్యవంతమైన రవాణా. విమాన వసతి జాతీయ, అంతర్జాతీయ మరియు ప్రాంతీయ స్థాయిలో కల్పించబడుతుంది. పర్వతాలు, ఎడారులు, దట్టమైన అడవులు మరియు కఠిన భూస్వరూపాలను సులభంగా కలుపబడి ఉపయోగంలోకి తీసుకురాబడుచున్నది.

10th_Geography_Unit 05.indd 204 24-01-2023 14:43:39

ఈ రవాణా మూలంగా ప్రయాణికులను, సామగ్రిని, తపాల మొదలగు వాటిని గమ్యస్థానాలకు చేర్చబడుతుంది, అత్యవసర సేవలు, ప్రకృతి వైపరీత్యాలు, కరువు, అంటు వ్యాధులు, యుద్ధాలు మొదలైన సందర్భాలలో వాయుమార్గాలు ముఖ్య పాత్ర వహిస్తున్నాయి.

ఇండియాలో మొదటి విమాన సేవ ఫిబ్రవరి 18, 1918లో హెన్రిపిక్యూట్ అనే వ్యక్తిచే అలహాబాద్ నుండి నైని అనే ప్రదేశానికి ఉత్తరాలు తీసుకుపోవడం మూలంగా ప్రారంభమైనది. 1953వ సంవత్సరం దేశంలో పని చేస్తున్న 8 విమాన సంస్థలను ఒకటిగా చేసి జాతీయం చేయబడ్డాయి.

దేశీయ వాయుమార్గాలు ఒక దేశ సరిహద్దు లోపల, **అంతర్జాతీయ వాయుమార్గాలు** ప్రపంచంలోని ముఖ్య నగరాలను కలుపుతూ సేవలు అందిస్తున్నాయి. భారత ప్రభుత్వం ఇండియన్ ఏర్‌లైన్స్ మరియు ఏర్ ఇండియా అనే రెండు రకాల విమాన సేవలను అందిస్తున్నది. ఇండియన్ ఏర్‌లైన్స్ దేశీయ విమాన సేవలను, ఏర్ ఇండియా అంతర్జాతీయ విమాన సేవలను అందిస్తున్నది. ప్రస్తుతం మనదేశంలో 19 నిర్ణీత అంతర్జాతీయ విమానాశ్రయాలు సేవలు అందిస్తున్నాయి.

అత్యున్నత ఆలోచన ప్రశ్న

భారత ఈశాన్య రాష్ట్రాలకు విమాన ప్రయాణాన్నే ఎక్కువ మంది ఎంపిక చేసుకొంటారు. ఎందుకు?

అ) పవన్ -హాన్స్ హెలికాప్టర్ లిమిటెడ్

పవన్ హాన్స్ హెలికాప్టర్ సంస్థ పెట్రోలియం సంస్థలైన ONGC సంస్థ మరియు సహజ ఇంధన వాయువు సంస్థ మరియు సాగర సంబంధిత పనులకు తన సేవలను అందిస్తుంది. ఇది కొత్త ఢిల్లీ కేంద్రంగా కలిగిన ప్రజా సంస్థ. ఇది పశ్చిమ ముంబై విల్‌బార్లేలో ఉన్న జుహూ విమానాశ్రయం నుండి పనిచేస్తుంది. పవన్-హాన్స్ సంస్థ ఒక మినీ-రత్నా-1 విభాగం క్రింద నడపబడే ఒక ప్రజా సంస్థ. ఈ సంస్థ అనేక రాష్ట్రాలకు ప్రత్యేకించి ఈశాన్య రాష్ట్రాలకు, దీవులకు తన సేవలను అందిస్తోంది. అండమాన్ నికోబార్ దీవులకును, లక్ష దీవులకును నౌకాయాన సేవలను అందిస్తున్నది.

అ) భారత విమానాశ్రయ ప్రాధికార సంస్థ (AAI)

భారత విమానాశ్రయ ప్రాధికార సంస్థ 1995లో ప్రారంభించబడింది. ఇది భారత విమానాశ్రయాలకు భద్రత కల్పిస్తుంది. భారత పౌర విమాన మంత్రిత్వ శాఖ కింద నడపబడే భారత విమానాశ్రయ ప్రాధికార సంస్థ విమానాశ్రయ అభివృద్ధి, నిర్వహణ సేవలను అందిసుంది.

5.5 సమాచార వ్యవస్థ

సమాచారం, ఉద్దేశాలు మరియు ఆలోచనల మార్పిడినే సమాచార మారకం అంటాం. ఇది సమాచార రంగంలో సాంకేతిక అద్భుతాలను సృష్టిస్తుంది. సమాచారం రెండు విధాలుగా చెప్పవచ్చు. i) వ్యక్తిగత సమాచార మారకం ii) సామూహిక సమాచార మారకం.

వ్యక్తిగత సమాచార మారకం

వేర్వేరు వ్యక్తులకు మధ్య జరిగే పరస్పర సమాచార మారకాన్నే వ్యక్తిగత సమాచార మారకం అంటాం. ఇవి తపాలా సేవ, తంతి (టెలిగ్రామ్), టెలిఫోన్, మొబైల్, ఎస్.ఎం.ఎస్, అంతర్జాలం మరియు ఈమెయిల్ మొదలైనవి. వ్యక్తిగత సమాచారం మారకం వినియోగదారులతో ప్రత్యక్ష సంబంధమును కలిగి ఉంటుంది.

ప్రపంచం మొత్తంలో అత్యంత పెద్ద నెట్‌వర్క్ వ్యవస్థ కలిగిన ఇండియా తపాల శాఖ 1,55,000 తపాలా కార్యాలయాలను కలిగి ఉంది. వీటిలో 1,39,000 లకు పైగా గ్రామ ప్రాంతాల్లో ఉన్నాయి. భారత తపాలా శాఖ ప్రజాఉపయోగార్థం 1837వ సంవత్సరంలో ప్రారంభించబడింది. ఇండియాలో మొదటి తపాల బిళ్ళ 1852 వ సంవత్సరం కరాచీలో విడుదల చేశారు. తపాల సేకరణ మరియు వినియోగదారులకు చేరవేయుట ఈ శాఖ యొక్క ముఖ్య విధి. ఈ శాఖలో వేగవంతమైన తపాలా సేవ (QMS) 1975లో పరిచయం చేశారు. ఈనాడు దేశమంతా ఈ సేవ విస్తరించబడినది. 1972లో పరిచయంకాబడిన తపాలా సూచిక సంఖ్య (పిన్‌కోడ్) ఆధారంగా స్పష్టమైన వేగవంతమైన సేవలు సాధ్యమవుతున్నాయి. డబ్బు బట్వాడా , ఈ-డబ్బు బట్వాడా, స్పీడ్ పోస్ట్, ఎక్స్‌ప్రెస్ పార్శల్ పోస్ట్, బిజినెస్ పోస్ట్, మీడియా పోస్ట్, సాటిలైట్ పోస్ట్, రిటైల్ పోస్ట్, గ్రీటింగ్స్, డేటా పోస్ట్, స్పీడ్ నెట్ మరియు స్పీడ్ పాస్ పోర్ట్ సర్వీస్ మొదలైనవి.

ఆసియా ఖండంలోనే అతిపెద్ద సమాచార నెట్‌వర్క్ వ్యవస్థ కలిగిన దేశాల్లో ఇండియా కూడా ఒకటి. నగరాల్లోనే కాకుండా గ్రామాల్లో కూడా ఎస్.టి.డి (Subscriber Trunk Dialing) సౌకర్యం కల్పించబడింది. విదేశాలతో సమాచారం కోసం ISD (International Subscriber Dialing) సదుపాయం ఉంది. స్వదేశీ చందాదారుల కోసం తీరైన చెల్లింపు ఉపయోగంలో ఉంది. దూరవాణి అనునది సంభాషణ మారక పద్ధతి. వ్యాపార వృద్ధికి ఇది చాలా ఉపయోగకరంగా ఉంది. ప్రత్యక్ష సంభాషణల వల్ల దీనికి ప్రాముఖ్యం ఏర్పడి ఇదొక ప్రత్యేకశాఖగా మార్పు చెందింది. మొబైల్ (చరవాణి), ఫ్యాక్స్ మరియు ఇంటర్నెట్ (అంతర్జాలం) మొదలైనవి దేశంలో ఉపయోగంలో ఉన్న ఇతర వ్యక్తిగత సమాచార సాధనాలు.

10th_Geography_Unit 05.indd 205 24-01-2023 14:43:39



10th_Geography_Unit 05.indd 206 24-01-2023 14:43:39

ప్రజా సమాచార వ్యవస్థ

సామూహిక సమాచార మారకం అనగా ఒకే సమయంలో లక్షలాది మంది సమాచారాన్ని పొందడం. ఇది విద్య మరియు వినోదం పంచడానికొక ప్రత్యేక మార్గం అవుతుంది. అనేక జాతీయ విధానాలు మరియు ప్రణాళికలను గురించి ప్రజలలో జాగృతిని ఏర్పరచడానికి సామూహిక సమాచార వ్యవస్థ తోడ్పడుతుంది. ప్రజా సమాచార వ్యవస్థ ముద్రణా మాధ్యమం మరియు ఎలక్ట్రానిక్ మాధ్యమం అని రెండు రకాలు.

ఎలక్ట్రానిక్ మాధ్యమం: భారత రేడియో ప్రసార సేవ ముంబై సంఘం మూలంగా 1923వ సంవత్సరం ప్రారంభమైంది. అప్పటినుండి ప్రజల సాంఘిక, సాంస్కృతిక జీవన విధానాలు మార్పులకు కారణమై ప్రజాదరణను పొందుతున్నది. ఇది 1936లో ఆల్ ఇండియా రేడియోగాను, 1957 సంవత్సరం నుండి "ఆకాశవాణి" గాను పేర్లు మార్చబడినది. ఇందులో విద్య వార్తలు మరియు వినోద కార్యక్రమాలు మొదలైనవి ప్రసారం కాబడుతున్నాయి. శాసనసభ మరియు పార్లమెంటు సమావేశ కార్యక్రమాలు, ప్రత్యేక పండుగలు మొదలైన వాటిని ప్రత్యేక వార్తా విశేషాలుగా ప్రసారం చేస్తున్నారు.

దూరదర్శిని: దూరదర్శిని ప్రజలకు అత్యంత ఉపయోగకరమైన అనేక విషయాలను దృశ్య-శ్రవణ సాధనాల ద్వారా అందించే ఉత్తమ మాధ్యమం. భారతదేశంలో ఈ నెట్‌వర్క్‌కు 'దూరదర్శిని' (DD) అని పేరు. ఇది సాధారణ జాతీయ కార్యక్రమాలను (CNP) ప్రసారం చేసేది. తర్వాత ఈ కార్యక్రమాలు విస్తరించబడి గ్రామ ప్రాంతాల్లో కూడా ప్రసారాలు వీక్షించే వీలవుతున్నది.

అంతర్జాలం: అంతర్జాలం అనేది నిర్వహణా నియమాలను ఉపయోగించే సంగణక యంత్రం మూలంగా అనుసంధానించబడిన విశ్వ సమాచార మారక జాలకం. సమాచారం రూపొందించడం, ఉద్దేశాలు, ఉపాధి అవకాశాలు మొదలైన విషయాలను పంచుకోవడానికి ఉపయోగపడే ఒక సామాజిక మాధ్యమంగా అంతర్జాలం ఉపయోగపడుచున్నది.

ముద్రణా మాధ్యమం: వార్తాపత్రికలు అందరూ ఉపయోగించే శక్తివంతమైన ముద్రణా మాధ్యమం. భారతదేశంలో స్థానిక, దేశీయ, అంతర్జాతీయ వార్తలను అందించే చాలా పత్రికలు వినియోగంలో ఉన్నాయి.

ఉపగ్రహ సమాచారం

కృత్రిమ ఉపగ్రహం అన్నది నిరంతరమైన గొప్ప విస్తృతి కలిగిన విషయ సంగ్రహణ మరియు సమాచారాన్ని అందించడం వలన అత్యంత ముఖ్యత్వం కలిగిన సమాచార సాంకేతిక సాధనంగా వెలుగొందుచున్నది. కృత్రిమ ఉపగ్రహ ఛాయాచిత్రాలను ఉపయోగించి వాతావరణ శోధనలు, వాతావరణ ప్రకటనలు, ప్రకృతి వైపరీత్యాలు పర్యవేక్షణ, దేశ సరిహద్దుల పర్యవేక్షణ మొదలైన ముఖ్యమైన అంశాలను తెలుసుకొనగలము. 1969వ సంవత్సరంలో **భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO)** స్థాపించబడిన తరువాత సమాచార రంగంలో కృత్రిమ ఉపగ్రహాలు ఒక కొత్త శకానికి నాంది పలికాయి.



భారతదేశంలో కృత్రిమ ఉపగ్రహ సమాచార రంగాన్ని రెండుగా విభజించవచ్చు. అవి:

1. భారత జాతీయ కృత్రిమ ఉపగ్రహ వ్యవస్థ (INSAT)
2. భారత రిమోట్ సెన్సింగ్ కృత్రిమ ఉపగ్రహాల వ్యవస్థ (IRS).

1983లో స్థాపించబడిన భారత జాతీయ కృత్రిమ ఉపగ్రహ వ్యవస్థ టెలికమ్యూనికేషన్, వాతావరణం మరియు చాలా కార్యకలాపాలు కలసిన బహుముఖోద్దేశ సంస్థగా ఉంది. ఇన్‌శాట్ కృతిమ ఉపగ్రహాలు, చరవాణి, దూరవాణి, ఆకాశవాణి మరియు దూరదర్శినులకు సిగ్నల్స్‌లను పంపడానికి ఉపయోగపడుతున్నాయి. ఇంకా వాతావరణ గుర్తింపు, దేశ సైన్య కార్యకలాపాలకు ఉపయోగపడుతున్నాయి.

ఇన్‌శాట్ సిరీస్, జి-శాట్ సిరీస్, కల్పనా1, హేమ్‌శాట్, ఎడ్యుశాట్ మొదలైనవి సమాచారంకోసం ఉపయోగిస్తున్న ముఖ్యమైన కృత్రిమ ఉపగ్రహాలు. డిసెంబర్ 19, 2018వ సంవత్సరం సమాచార మారకానికై సమీప కాలంలో పంపిన ఒక ఉపగ్రహం. జీశాట్ 7A ఆగస్ట్ 30, 1983వ సంవత్సరంలో పంపిన ఇన్‌శాట్ 1B అనునది ఇన్‌శాట్ ఉపగ్రహాల వరుసలో మొదటిది.

5.6 వాణిజ్యం

వాణిజ్యం అనునది ఒక దేశపు ఆర్థికాభివృద్ధిని నిర్ణయించే ముఖ్యమైన అంశం. వాణిజ్యం అనునది

10th_Geography_Unit 05.indd 207 24-01-2023 14:43:40

వస్తువులు మరియు సేవలను కొనడం, అమ్మడం లేదా మారకం చేసే విధానమౌతుంది. ప్రాచీనకాలంలో వ్యాపారం అనునది వస్తుమార్పిడి పద్ధతిలో సాగేది. అంటే ఒక వస్తువుకు బదులు మరో వస్తువును ఇచ్చి పుచ్చుకోవడం జరిగేది. తర్వాత కాలంలో కొనడానికి, అమ్మడానికి కొలతగా డబ్బు వినియోగించడం జరిగింది. ఎగుమతి మరియు దిగుమతి విలువకు మధ్యనున్న తేడాను వాణిజ్య సమతాస్థితి (trade) అంటారు. ఎగుమతి కాబడు వస్తువుల విలువ, దిగుమతి కాబడు వస్తువుల విలువ కంటే అధికంగా ఉంటే దానిని అనుకూల సమతాస్థితి అని దానికి వ్యతిరేకంగా ఉంటే అననుకూల సమతాస్థితి అని అంటాం.

వాణిజ్యం రకాలు

సాధారణంగా వాణిజ్యం రెండు రకాలు. అవి:

1. దేశీయ లేక స్థానిక వాణిజ్యం
2. విదేశీ వాణిజ్యం

ఒక దేశ సరిహద్దు లోపలజరిగే వాణిజ్యమును **దేశీయ వాణిజ్యం (Internal trade)** లేదా **స్థానిక వాణిజ్యం (Local trade)** అని పిలుస్తారు. దేశీయ వాణిజ్యంలో భూమార్గ రవాణా ముఖ్యపాత్ర పోషిస్తుంది. ముఖ్యంగా రహదారులు మరియు రైలు మార్గాలు. ఈ వాణిజ్యానికి దేశీయ నగదు ఉపయోగిస్తారు. ఈ వ్యాపార విధానం దేశంలోని ప్రాంతీయ సమ అభివృద్ధిని పెంపొందిస్తుంది.

రెండు లేదా అంతకంటే ఎక్కువ దేశాల నడుమ జరుపబడే వాణిజ్యం **విదేశీ వాణిజ్యం లేదా అంతర్జాతీయ వాణిజ్యం** అని పిలుస్తారు. ఎగుమతి మరియు దిగుమతి అనునవి ఈ వాణిజ్యంలో ముఖ్య విభాగాలు. వస్తువులు మరియు సేవలను విదేశాలకు అమ్మడం ఎగుమతి అంటారు. విదేశాల నుండి వస్తువులు లేదా సేవలను కొనడం లేక పొందడాన్ని దిగుమతి అంటారు.విదేశీ వ్యాపారానికి జలమార్గాలు లేదా సముద్ర మార్గాలు మరియు వాయు మార్గాలు ముఖ్యపాత్ర వహించును. ఇందుకు విదేశీ నగదు ఉపయోగించబడుతుంది. ఏవేని రెండు దేశాల నడుమ వ్యాపారం జరిగితే దానిని **ద్వైపాక్షిక (Bilateral trade)** వ్యాపారం అనియూ, రెండు అంతకంటే ఎక్కువ దేశాల నడుమ వ్యాపారం జరిగితే **బహుపాక్షిక (Mutilateral Trade)** వ్యాపారం అంటారు.

ఎగుమతులు

కాఫీ, తేయాకు, సముద్ర వస్తువులు, ధాతువులు, ఖనిజాలు, తోలు వస్తువులు, నవరత్నాల రాళ్ళు మరియు ఆభరణాలు, ఆట వస్తువులు, రసాయన వస్తువులు, ప్లాస్టిక్ మరియు రబ్బరు వస్తువులు, రాతి వస్తువులు, అతికించు వస్తువులు, సిమెంట్, ఆజ్‌బెస్టాస్, మైకా, గాజు వస్తువులు, కాగితం మరియు కాగిత ఉత్పత్తులు, ముడి ఖనిజాలు, శస్త్ర చికిత్స పరికరాలు, విద్యుత్ ఉపకరణాలు, యంత్రాలు, కార్యాలయ సామగ్రి, దుస్తులు మరియు మిశ్రమ వస్తువులు భారతదేశపు ముఖ్య ఎగుమతి వస్తువులు.

దిగుమతులు

పెట్రోలియం ఉత్పత్తులు, ముత్యాలు, విలువైన రాళ్ళు, బంగారం, టెలిఫోన్ ఉపకరణాలు మొదలైనవి ముఖ్యమైన దిగుమతి వస్తువులు.

కృత్యము

భారతదేశంతో వాణిజ్య సంబంధాలను కలిగియున్న విదేశాలను జాబితా చేయుము.

సారాంశము

- ఒక నిర్ణీత కాలవ్యవధిలో ఒక దేశంలో నివసిస్తున్న జనుల సంఖ్యను ఆదేశపు జనాభా అంటారు.
- జనాభా పెరుగుదల అనేది జనన నిష్పత్తి, మరణ నిష్పత్తి మరియు ప్రజలు వలసపోవడం వంటి వాటి వల్ల నిర్ణయించబడుతుంది.
- గ్రామ సమాజం, నగర సమాజంగా మారే స్థితిని నగరీకరణ అనబడుతుంది.
- సమాచారమారకం అనేది వ్యక్తిగత మరియు సామూహిక సమాచార మారకమనే రెండు విధాలుగా వర్గీకరించబడుతుంది.
- వ్యాపారం లేదా వాణిజ్యం అనునది వస్తువులు మరియు సేవల యొక్క మారకం. ఇది దేశీయ వాణిజ్యం మరియు విదేశీ వాణిజ్యం అనే రెండు రకాలు. ఎగుమతి మరియు దిగుమతి అనేవి అంతర్జాతీయ వాణిజ్య ముఖ్య విభాగాలు.

10th_Geography_Unit 05.indd 208 24-01-2023 14:43:40

మూల్యాంకనం

P1XQ7

I. సరియైన జవాబును గుర్తించండి

1. జనాభా అంశాలను గురించి విజ్ఞానపూర్వకంగా చదివేశాస్త్రం _____.
   అ) కార్టోగ్రఫీ
   ఆ) డెమోగ్రఫీ
   ఇ) ఆంత్రపాలజీ
   ఈ) ఎపిగ్రఫీ

2. _____ రవాణా ప్రత్యక్షంగా ఉత్పత్తిదారులను వినియోగదారులను కలుపుతుంది.
   అ) రైల్వే రవాణా ఆ) రహదారి రవాణా
   ఇ) వాయుమార్గ రవాణా ఈ) జలమార్గ రవాణా.

3. భారతదేశంలోని స్వర్ణచతుర్భుజి మార్గం పొడవు _____.
   అ) 5846 కి.మీ ఆ) 5942 కి.మీ
   ఇ) 5630 కి.మీ ఈ) 5800 కి.మీ

4. భారత రిమోట్ సెన్సింగ్ కృత్రిమ ఉపగ్రహ కేంద్రం ఉన్న స్థలం
   అ) బెంగళూరు ఆ) చెన్నై
   ఇ) కొత్త ఢిల్లీ ఈ) హైదరాబాదు

5. సులభంగా వెళ్ళలేని ప్రాంతాలకు ఉపయోగించే రవాణా
   అ) రహదారి రవాణా
   ఆ) రైలు రవాణా
   ఇ) వాయుమార్గ రవాణా
   ఈ) జలమార్గ రవాణా

6. కింది వాటిలో ఏది హెలికాప్టర్‌తో సంబంధం కలిగి ఉంది?
   అ) ఏర్ ఇండియా ఆ) ఇండియన్ ఏర్‌లైన్స్
   ఇ) వాయుదూత్ ఈ) పవన్‌హాన్స్

7. భారతదేశపు ముఖ్య దిగుమతి వస్తువు
   అ) సిమెంట్ ఆ) ఆభరణాలు
   ఇ) తేయాకు ఈ) పెట్రోలియం

II. జతపరచండి

1	సరిహద్దు రహదారి	-	ఉపగ్రహ సమాచార వ్యవస్థ
2	INSAT	-	నగరీకరణ ప్రభావం
3	మేసగాన్‌డాక్	-	1995
4	నగర విస్తరణ	-	ముంబై
5	కొంకణ్ రైల్వే	-	1960
6	NHAI	-	హైదరాబాదు

III. క్లుప్తంగా జవాబులు ఇవ్వండి.

1. వలసపోవడం అంటే ఏమి? అది ఎన్నిరకాలు?
2. రైల్వే రవాణా వల్ల లాభాలు ఏవేని నాలుగింటిని రాయండి.
3. మన దేశంలో గల పైప్‌లైన్ రవాణా గురించి క్లుప్తంగా రాయండి.
4. ఇండియా యొక్క ముఖ్య దేశీయ జలమార్గపు రవాణాను వివరించండి.
5. సమాచార వ్యవస్థ అంటే ఏమి? అది ఎన్ని రకాలు?
6. 'అంతర్జాతీయ వాణిజ్యం' నిర్వచించండి.
7. రహదారి రవాణా వలన కలిగే లాభాలను వివరించండి.

IV. వ్యత్యాసాలను వ్రాయుము.

1. వ్యక్తిగత సమాచార మారకం మరియు సామూహిక సమాచార మారకం
2. ముద్రణా మాధ్యమం మరియు ఎలక్ట్రానిక్ మాధ్యమం
3. జలమార్గ రవాణా మరియు వాయుమార్గ రవాణా
4. భూమార్గ రవాణా మరియు రైలు మార్గ రవాణా
5. దేశీయ వాణిజ్యం మరియు అంతర్జాతీయ వాణిజ్యం

V. ఒక పుటలో జవాబులివ్వండి.

1. నగరీకరణ అంటే ఏమి? దాని ప్రభావాలను వివరించండి.
2. భారతదేశపు కృత్రిమ ఉపగ్రహ సమాచార వ్యవస్థ ముఖ్యత్వాన్ని వివరించండి.
3. భారతదేశం యొక్క రహదారులను వర్గీకరించి రాయండి.

VI. భారతదేశ పటంలో కింది వాటిని గుర్తించండి

1. జాతీయ రహదారి సంఖ్య NH-44
2. భారతదేశ ప్రధాన ఓడరేవులు
3. భారతదేశ ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయములు
4. జనసాంద్రత అధికంగా ఉన్న రాష్ట్రాలు
5. భారతదేశంలో అధిక అక్షరాస్యత గల రాష్ట్రం
6. భారత రైల్వే మండలాలు

10th_Geography_Unit 05.indd 209 24-01-2023 14:43:40

పరిశీలన గ్రంథాలు

1. D.R.Khullar (2014) India, A comprehensive Geography.
2. Surender Singh and Jitender Saroha (2014) Geography of India, New Delhi: Access publishing
3. Census of India (2011) Provisional Population Totals, "Urban Agglomerations and Cities".

అంతర్జాల వనరులు

1. www.Commerce,gov.in
2. www.konkan Railway.com
3. www.Community.data.gov.in

10th_Geography_Unit 05.indd 210 24-01-2023 14:43:40

అధ్యాయం - 6

తమిళనాడు - భౌతిక భూగోళశాస్త్రం



అభ్యసన లక్ష్యాలు

- రాష్ట్ర ఆవిర్భావ చరిత్ర గురించి తెలుసుకొనుట.
- రాష్ట్రంలోని ప్రధాన నైసర్గిక విభాగాలను అధ్యయనం చేయుట.
- రాష్ట్రములోని శీతోష్ణస్థితి, నేల రకములు మరియు సహజ వృక్ష సంపదను గురించి తెలుసుకొనుట.
- విద్యార్థులకు వారి నివాస స్థలముల భౌగోళిక పరిస్థితులను పరిచయం చేయుట.
- తమిళనాడులో రూపొందిన ముఖ్యమైన ప్రకృతి వైపరీత్యాలు మరియు వాటి ప్రభావాలను గురించి తెలుసుకొనుట.

పరిచయము

ప్రపంచ పౌరునిగా మారడానికి వారి స్వస్థలమును గూర్చి అధ్యయనం చేయడమే మొదటి సోపానం. మన స్థానిక భూభాగాన్ని అధ్యయనం చేసే ఉద్దేశం ఏమనగా, వారి నివాస పరిసరములను అర్థం చేసుకొనుట. గత ఐదు పాఠములలో మీరు మన దేశంలోని వివిధ భౌగోళిక లక్షణాలను గూర్చి తెలుసుకొన్నారు. ప్రస్తుత పాఠములో మరియు రాబోవు పాఠములో తమిళనాడు యొక్క భౌగోళిక పరిస్థితులను గూర్చి తెలుసుకొనెదరు. ఈ పాఠమునందు శబ్ద వ్యుత్పత్తి శాస్త్రం, రాష్ట్ర ఆవిర్భావ చరిత్ర, అమరిక, పరిమాణము, నైసర్గిక స్వరూపము, శీతోష్ణస్థితి, నేల రకములు మరియు సహజ వృక్ష సంపదను గురించి తెలుసుకొనెదరు. మన తమిళనాడు రాష్ట్రము విభిన్న సాంస్కృతిక పద్ధతులు మరియు సాంప్రదాయాలతో కూడిన పురాతన చరిత్ర కలిగి ఉన్నది.

నైసర్గిక స్వరూపము మరియు శీతోష్ణస్థితులు తమిళనాడు రాష్ట్రానికి భారతదేశంలో ఒక విశిష్టతను కల్పించాయి. తమిళనాడు పొడవాటి సముద్రతీరాలు, జలపాతాలు, పర్వతాలు, అడవులు, మొక్కలు మరియు జంతువుల జీవవైవిధ్యతను ప్రతిబింబించుచున్నది.

మీకు తెలుసా?

1956, రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ చట్టం ప్రకారం, రాష్ట్ర సరిహద్దులు భాషా ప్రాతిపదికన పునర్వ్యవస్థీకరించబడినది.

భారతదేశంలో తమిళనాడు ఉనికి



10th_Geography_Unit 06.indd 211 08-02-2023 13:04:37

- భాషా ప్రాతిపదికన ఏర్పాటు చేయబడిన భారతదేశపు మొట్టమొదటి రాష్ట్రం ఏది?
- తమిళనాడు రాజధాని పేరు ఎందుకు మార్చబడినది?

6.1 ఉనికి మరియు విస్తీర్ణము

భారతదేశంలోని 28 రాష్ట్రాల్లో ఒకటైన తమిళనాడు, భారతదేశ దక్షిణాగ్రమునందు అమరియున్నది. దీని భూ విస్తీర్ణం 8°4' ఉత్తర అక్షాంశం నుండి 13°35' ఉత్తర అక్షాంశం వరకు మరియు 76°18' తూర్పు రేఖాంశం నుండి 80°20' తూర్పు రేఖాంశం వరకు వ్యాపించి ఉన్నది.

- తూర్పు అగ్రము – కోడియక్కరై
- పశ్చిమ అగ్రము – ఆనైమలై
- ఉత్తరాగ్రము – పులికాట్
- దక్షిణాగ్రము – కుమరి అగ్రం (కన్యాకుమారి)

తమిళనాడు 1,30,058 చదరపు కిలోమీటర్ల వైశాల్యమును కలిగి, భారతదేశంలో 11 వ పెద్ద రాష్ట్రంగా ఉన్నది. దేశ వైశాల్యంలో 4% వైశాల్యమును ఆక్రమించి ఉన్నది.

సరిహద్దులు మరియు ఇరుగుపొరుగు రాష్ట్రములు

తమిళనాడుకు తూర్పున బంగాళాఖాతము, పశ్చిమాన కేరళ, ఉత్తరమున ఆంధ్రప్రదేశ్, వాయువ్యమున కర్ణాటక మరియు దక్షిణాన హిందూ మహాసముద్రం సరిహద్దులుగా ఉన్నవి. మన్నార్ సింధుశాఖ మరియు పాక్ జలసంధి తమిళనాడును, భారతదేశమునకు ఆగ్నేయమున ఉన్న శ్రీలంక నుండి వేరు చేస్తున్నది. గుజరాత్, ఆంధ్రప్రదేశ్ తరువాత తమిళనాడు 906.9 కి.మీ పొడవుగల తీరరేఖను కలిగి, భారతదేశంలోని మూడవ అతి పొడవైన తీరరేఖ కలిగిన రాష్ట్రముగా పరిగణించబడినది.

కృత్యము

- మ్యాప్ సహాయముతో తమిళనాడు యొక్క తీరప్రాంత జిల్లాలను కనుగొనుము.
- ఆంధ్రప్రదేశ్, కర్ణాటక మరియు కేరళ రాష్ట్రాలతో సరిహద్దును పంచుకునే తమిళనాడు జిల్లాల జాబితా పొందుపరుచుము.
- ప్రస్తుతం తమిళనాడులో ఉన్న జిల్లాలను జాబితా చేయుము.

పరిపాలనా (రాజకీయ) విభాగములు

తమిళనాడు రాష్ట్ర ఆవిర్భావ సమయమున 13 జిల్లాలు మాత్రమే ఉండేవని నేర్చుకోన్నాము. ఆ తరువాత పరిపాలనా సౌలభ్యం కొరకు అనేక సార్లు పునర్వ్యవస్థీకరించబడినది.

కనుగొనుము: వ్రాయుము

విభాగములు	సంఖ్య
జిల్లాలు	
రెవెన్యూ విభాగములు	
తాలూకాలు	
ఫిర్కాలు	
రెవెన్యూ గ్రామములు	
మహా నగర పాలక సంస్థలు	
పురపాలక సంస్థలు	
పంచాయతీ సమితి సంస్థలు	
పట్టణ పంచాయతీలు	
గ్రామపంచాయతీలు	
లోక్‌సభ నియోజకవర్గములు	
శాసనసభ నియోజకవర్గములు	

నైసర్గిక విభాగములు

తమిళనాడు యొక్క ప్రధాన భౌగోళిక లక్షణాలు వాటి ప్రత్యేకతలను గురించి తెలుసుకుందాం.

ద్వీపకల్ప పీఠభూమి అనబడు దక్కను పీఠభూమియందు తమిళనాడు అమరియున్నది. ఇది 135 మిలియన్ల సంవత్సరాల క్రితం విడిపోయిన పురాతన గోండ్వానా భూభాగంనందలి ఒక భాగము. తమిళనాడులజో అనేక ప్రత్యేక భూస్వరూపములైన ఎత్తైన పర్వతములు, లోతైన లోయలు మరియు మైదానములు వంటివి కలవు. తమిళనాడు యొక్క స్థలాకృతి తూర్పు దిక్కుకు వాలి ఉన్నది. తమిళనాడు భూస్వరూపం ఆధారంగా పశ్చిమ కనుమలు, తూర్పు కనుమలు, పీఠభూములు, తీర ప్రాంతం మరియు సమతల మైదానాలుగా విభజించబడి ఉన్నది.

6.2 పశ్చిమ కనుమలు

పశ్చిమ కనుమలు ఉత్తరాన నీలగిరి నుండి కన్యాకుమారి జిల్లాలోని స్వామితోపు వద్ద గల మరుదమలై వరకు విస్తరించి ఉన్నది. పశ్చిమ కనుమల శ్రేణి ఎత్తు

10th_Geography_Unit 06.indd 212 08-02-2023 13:04:37

తమిళనాడు - రాజకీయ పటం



మీకు తెలుసా?

తమిళనాడులోని చెన్నై, నీలగిరి మరియు కన్యాకుమారి జిల్లాలు తప్ప, తక్కిన జిల్లాలన్నియూ వివిధ సంధర్భాలలో పునర్విభజన చేయబడినవి.

మీ పాఠశాల ఏ అక్షాంశ మరియు దీర్ఘాంశ రేఖల మధ్య అమరియున్నది?

10th_Geography_Unit 06.indd 213 08-02-2023 13:04:38

2,000 నుండి 3,000 మీటర్ల వరకు కలదు. ఇవి సుమారు 2,500 చ.కి.మీ వైశాల్యమును కలిగి ఉన్నాయి. పశ్చిమ కనుమలు అవిచ్ఛిన్న పర్వత శ్రేణులు అయినప్పటికీ ఇందులో ఫాల్ఘాట్, సెంగోట్టై, అరల్‌వాయ్‌మొళి మరియు అచ్చన్‌కోవిల్ మొదలగు ప్రధాన కనుమలు కలవు. నీలగిరి, ఆనైమళై, పళని, ఏలగిరి, వరుసనాడు, ఆండిపట్టి మరియు అగస్తియర్ కొండలు మొదలగు ముఖ్యమైన పర్వతాలు పశ్చిమ కనుమలలో కలవు.

నీలగిరి కొండలు

నీలగిరి కొండలు తమిళనాడుకు వాయువ్య భాగమున అమరియున్నవి. ఈ కొండలలో 2,000 మీటర్ల కన్నా ఎత్తు గల 24 శిఖరములు కలవు. ఇందులో మిక్కిలి ఎత్తైన శిఖరం దొడ్డబెట్ట (2,637 మీటర్లు). ముక్కురుత్తి (2,554 మీటర్లు) నీలగిరిలోని మరొక ఎత్తైన శిఖరము అగును. ఊటీ మరియు కున్నూరు మొదలగునవి ఈ కొండల్లో గల ప్రసిద్ధ పర్వత విడిది కేంద్రాలు. ఈ కొండల్లో 2,700కు పైగా పుష్పించే మొక్కల జాతులు మరియు రాష్ట్ర జంతువైన నీలగిరి మేక కలదు (నీలగిరి థార్).



దొడ్డబెట్ట

ఆనైమలై

ఆనైమలై కొండలు తమిళనాడు మరియు కేరళ సరిహద్దుల్లో గల పాల్ఘాట్ కనుమకు దక్షిణ భాగమున కలవు. ఆనైమలై పులుల శరణాలయం, అలియార్ అభయారణ్యం, వాల్‌పారై వేసవి విడిది కేంద్రము, కడంపరై జల విద్యుత్ కేంద్రము, ఆలియార్ మరియు తిరుమూర్తి ఆనకట్టలు ఆనైమలై పర్వత పాదాల వద్ద కలవు.

పళని కొండలు

పళని కొండలు పశ్చిమ కనుమలకు తూర్పు వైపున విస్తరించి ఉన్నవి. ఇందులోని పశ్చిమ భాగము మినహా మిగిలిన కొండలు దిండుక్కల్ జిల్లాలో ఉన్నాయి. పళని కొండలలోని మిక్కిలి ఎత్తైన శిఖరము వందరావు (2,533 మీ). రెండవ ఎత్తైన శిఖరము వేంబడిసోలై (2505 మీ). వేసవి విడిది ప్రాంతమైన కొడైక్కానల్ (2,150 మీటర్లు) ఈ శ్రేణి యొక్క దక్షిణ మధ్య భాగంలో కలదు.



పళని కొండలు

పశ్చిమ కనుమలలో గల శిఖరములు	ఎత్తు (మీటర్లలో)
దొడ్డబెట్ట	2,637
ముక్కురుత్తి	2,554
వందరావు	2,533
పెరుమాల్ మలై	2,234
కొట్టాయిమ్‌తలై	2,019
ఫగాసుర	1,918

ఏలగిరి కొండలు

తమిళనాడుకు నైరుతి దిక్కున అమరియున్న ఏలగిరి కొండలు 'ఏలమలై కొండలు' అని కూడా పిలువబడును. ఇక్కడ ఏలకులు విరివిగా పండుట వలన ఈ కొండలకు ఏలగిరి అను పేరు వచ్చెను. మిరియాలు మరియు కాఫీ మొదలగునవి ఈ కొండలలో సాగు చేసే పంటలు. ఈ కొండలు వాయువ్యంలో ఆనైమలై కొండలతో, ఈశాన్యమున పళని కొండలతో, ఆగ్నేయమున వరుసనాడు మరియు ఆండిపట్టి కొండలతో కలియును.

వరుసనాడు మరియు ఆండిపట్టి కొండలు

వరుసనాడు మరియు ఆండిపట్టి కొండలు పశ్చిమ కనుమల యొక్క తూర్పు దిశగా విస్తరించి ఉన్నవి. మేఘమలై, కళుగుమలై, కురంగని వేసవి విడిది కేంద్రం,సురుళి మరియు కుంభకరై జలపాతము ఈ కొండలలో ఉన్నాయి. విరుదునగర్ జిల్లాలోని శ్రీవిల్లిపుత్తూరు బూడిదరంగు ఉడుతల శరణాలయము ఈ కొండల యొక్క దక్షిణ వాలు నందు కలదు. వైగై నది మరియు దాని ఉపనదులు ఈ ప్రాంతంలో ఉద్భవించుచున్నవి.

పొదిగై కొండలు

ఈ కొండల యొక్క ప్రధాన భాగము తెన్‌కాశి జిల్లాలోనూ, దక్షిణ వాలు ప్రాంతము కన్యాకుమారి జిల్లాలో విస్తరించి ఉన్నది. పొదిగై కొండలను శివజ్యోతి పర్వత్,

10th_Geography_Unit 06.indd 214 08-02-2023 13:04:38

అగస్తియర్ కొండలు మరియు దక్షిణ కైలాసం వంటి వివిధ పేర్లతో పిలుస్తారు. ఈ కొండలు పశ్చిమ కనుమలలో అత్యంత సంపన్నమైన జీవవైవిధ్యమును కలిగియున్నది. ఈ ప్రాంతము సతత హరితారణ్యములకు, జలపాతములు మరియు పురాతన దేవాలయాలకు ప్రసిద్ధి చెందినది. కలక్కాడ్ ముండన్‌దురై పులుల సంరక్షణ కేంద్రం ఈ ప్రాంతంలో కలదు.

మహేంద్రగిరి కొండలు

ఈ అవిచ్ఛిన్న శ్రేణి కన్యాకుమారి మరియు తిరునల్వేలి జిల్లాల సరిహద్దులలో ఉన్నది. ఇది పశ్చిమ కనుమల యొక్క దక్షిణ శ్రేణిలో ఒక భాగము. దీని సగటు ఎత్తు 1,645 మీటర్లు.

6.3 తూర్పు కనుమలు

పశ్చిమ కనుమల వలెకాక తూర్పు కనుమలు క్రమరహితమైన అమరిక కలిగిన విచ్ఛిన్న పర్వతశ్రేణులు. బంగాళాఖాతమునందు కలియు నదులచే పలుచోట్ల ఈ కనుమలు విచ్ఛిన్నమగుచున్నవి. దీని ఎత్తు 1,100 నుండి 1,600 మీటర్లు. ఈ కొండలు మైదానములను పీఠభూముల నుండి వేరుపరుచును. జవ్వాదు, సేర్వరాయన్, కల్వరాయన్, కొల్లిమలై మరియు పచ్చమలై మొదలగునవి తమిళనాడు రాష్ట్రంలోని ఉత్తర జిల్లాలో అమరియున్న తూర్పు కనుమల్లోని ముఖ్యమైన కొండలు.

జవ్వాది కొండలు

తూర్పు కనుమల వ్యాప్తిచే రూపొందిన జవ్వాది కొండలు తిరువణ్ణామలై మరియు వేలూరు జిల్లాలో వ్యాపించి, ఈ రెండు జిల్లాలను వేరుపరచుచున్నది. 1,100 నుండి 1,150 మీటర్ల ఎత్తుగల అనేక శిఖరములు ఈ శ్రేణులలో కలవు. ఇందులో ఎత్తైన శిఖరము మేల్‌పట్టు. ఈ పర్వత శ్రేణులలో అధిక భాగం నీలం బూడిద రంగు గ్రానైట్‌లతో కప్పబడి ఉన్నది. ఈ కొండలు పలు రకములైన పండ్ల వృక్షాలు, ఔషధ మూలికలు మరియు గంధపు చెట్లకు ప్రసిద్ధి చెందినవి. చట్ట విరుద్ధంగా గంధపు చెట్లు నరకడం వలన ప్రస్తుతం గంధపు చెట్లు పూర్తిగా అంతరించిపోయాయి.

కల్వరాయన్ కొండలు

కల్వరాయన్ అను పదము ప్రస్తుత గిరిజన తెగల ప్రాచీన పేరైన 'కరలార్' అను పదం నుండి పుట్టినది. తమిళనాడులోని తూర్పు కనుమలలో ఇది మరొక ప్రధాన పర్వతశ్రేణిగా ఉన్నది. ఈ శ్రేణి పచ్చైమలై, అరల్‌వాయ్‌మలై, జవ్వాదు మరియు షేర్వరాయన్ కొండలతో కలిసి కావేరి మరియు పాలారు నదుల పరివాహక ప్రాంతమును వేరుచేయుచున్నది. ఈ పర్వత శ్రేణుల ఎత్తు 600 మీటర్ల నుండి 1,220 మీటర్లు.

షేర్వరాయన్ కొండలు

1,200 నుండి 1,620 మీటర్ల ఎత్తుగల షేర్వరాయన్ కొండలు సేలం నగరమునకు సమీపమున అమరి ఉన్నవి. ఈ శ్రేణికి ఆ పేరు షేర్వరాయన్ అను స్థానిక దేవత నుండి వచ్చినది. తూర్పు కనుమలలోని దక్షిణ భాగములో ఎత్తైన శిఖరమైన సోలైకరడు (1,620 మీటర్లు) ఈ శ్రేణిలో కలదు. 'పేదల ఊటీ'గా పిలువబడు ఏర్కాడు వేసవి విడిది కేంద్రము ఈ శ్రేణిలో కలదు. షేర్వరాయన్ ఆలయము ఈ ప్రాంతములోని ఎత్తైన ప్రదేశము (1,623 మీటర్లు).

తూర్పు కనుమలలోని శిఖరములు	ఎత్తు (మీటర్లలో)
సోలైకరడు	1,623
పళమలై	1,500
ఉర్గామలై	1,486
కుట్టిరాయన్	1,395
మగనూర్	1,279
వల్సామలై	1,034

పర్వతముల ఎత్తును భూ మట్టం నుండి కాకుండా సముద్ర మట్టం నుండి లెక్కించెదరు. ఎందులకు?

కొల్లిమలై కొండలు

నామక్కల్ జిల్లాలో ఉన్న ఈ చిన్న పర్వతశ్రేణి, 2,700 చదరపు కిలోమీటర్ల వైశాల్యము, 1,300 మీటర్ల ఎత్తు కలిగి దక్షిణ భారతదేశం యొక్క తూర్పు తీరమునకు సమాంతరంగా వ్యాపించి ఉన్నది. ఈ పర్వత శ్రేణిలో గల అర్పలీశ్వర ఆలయము ఒక ముఖ్యమైన పర్యాటక స్థలముగా ఉన్నది. తూర్పు కనుమల యొక్క ఇతర శ్రేణులతో పోల్చినచో ఈ శ్రేణియందు సతత హరితారణ్యములు లేదా సోలై అడవులు అధికంగా వ్యాపించి ఉన్నవి. ఈ ప్రాంతంలో కాఫీ తోటలు, పండ్ల తోటలు, పూలతోటలు మరియు సింధూర వృక్షాల క్షేత్రాలు అధికంగా ఉన్నాయి.

10th_Geography_Unit 06.indd 215 08-02-2023 13:04:38

తమిళనాడు - నైసర్గిక పటము



10th_Geography_Unit 06.indd 216 08-02-2023 13:04:39

జిల్లాలు	కొండలు
కోయంబత్తూరు	మరుదమలై, వెళ్ళియన్‌గిరి మరియు ఆనైమలై
ధర్మపురి	తీర్థమలై, చిట్టేరి మరియు వత్తల్‌మలై
దిండుక్కల్	పళనిమలై
ఈరోడు	చెన్నిమలై మరియు శివన్‌మలై
వేలూరు	జవ్వాదు, మరియు రత్నమలై
నామక్కల్	కొల్లిమలై
సేలం	షేర్వరాయన్, కాంజమలై మరియు సున్నపురాతి కొండలు
కల్లకురిచ్చి	కల్వరాయన్
విల్లుపురం	కల్వరాయన్ మరియు సెంజి కొండలు
పెరంబలూరు	పచ్చైమలై
కన్యాకుమారి	మరుందువాయ్ మలై
తిరునల్వేలి	మహేంద్రగిరి
నీలగిరి	నీలగిరి కొండలు

పచ్చైమలై

పెరంబలూర్, తిరుచ్చిరాపల్లి మరియు సేలం జిల్లాలలో విస్తరించి యున్న తక్కువ ఎత్తు గల పర్వత శ్రేణి పచ్చైమలై కొండలు. పచ్చై అను తమిళ పదానికి ఆకుపచ్చ రంగు అని అర్థం. ఈ కొండలలోని వృక్ష సంపద ఇతర కొండల కంటే ఎక్కువగా ఉండి నిత్యం పచ్చని రంగుతో ఉంటుంది. కావున, దీనికి పచ్చైమలై (ఆకు పచ్చని కొండలు) అనే పేరు వచ్చెను. ఈ కొండ ప్రాంతాల్లో పండించబడు ఋతుకాలపు పంట 'పనస'.

6.4 పీఠభూములు

తమిళనాడునందలి పశ్చిమ కనుమలు మరియు తూర్పు కనుమల మధ్య పీఠభూములు అమరి ఉన్నవి. ఇవి దాదాపుగా 60,000చ.కి.మీ విస్తీర్ణం కలిగి ఉన్నది.

తమిళనాడు వాయువ్య భాగములో అమరియున్న మైసూరు పీఠభూమిలోని ఒక భాగము భారామహల్ పీఠభూమి. దీని ఎత్తు సుమారు 350 నుండి 710 మీటర్ల వరకు కలదు. ధర్మపురి మరియు క్రిష్ణగిరి జిల్లాలు ఈ ప్రాంతంలో కలవు.

కోయంబత్తూరు పీఠభూమి నీలగిరి మరియు ధర్మపురి జిల్లాల మధ్య వ్యాపించి ఉన్నది. దీని ఎత్తు 150 నుండి 400 మీటర్ల వరకు కలదు. ఈ ప్రాంతంలో సేలం, కోయంబత్తూరు మరియు ఈరోడు జిల్లాలు కలవు. మోయర్ నది కోయంబత్తూర్ పీఠభూమిని మైసూర్ భూమి నుండి వేరు చేస్తున్నది.

భవాని, నొయ్యల్ మరియు అమరావతి మొదలగు నదులు పశ్చిమ కనుమల్లో ఉద్భవించి ఈ ప్రాంతము నందు లోయలను ఏర్పరచాయి. నీలగిరి పర్వత శ్రేణులందు అనేక పర్వతాంతర పీఠభూములు కలవు. సిగూర్ పీఠభూమి ఈ రకమునకు చెందినది.

మధురై జిల్లాలోని మధురై పీఠభూమి పశ్చిమ కనుమల పర్వత అంచుల వరకు విస్తరించి ఉన్నది. వైగై మరియు తామరభరణి నదీ పరివాహక ప్రాంతములు ఈ మండలంలో ప్రవహిస్తున్నాయి.

6.5 మైదానములు

తమిళనాడులోని మైదానాలను రెండు విధాలుగా విభజించవచ్చును.

1. లోతట్టు మైదానాలు
2. తీర మైదానాలు

లోతట్టు మైదానములు పాలారు, పొన్నియారు, కావేరి మరియు తామిరభరణి మొదలగు నదుల ప్రవాహం వలన ఏర్పడినవి. మన రాష్ట్రమునందు కావేరీ మైదానము అతిముఖ్యమైన సారవంతమైన మైదానంలో ఒకటి. కావేరి మైదానము సేలం, ఈరోడ్, కరూర్, తిరుచ్చిరాపల్లి, పుదుక్కోట్టై, తిరువారూరు మరియు నాగపట్నం జిల్లాల్లో విస్తరించి ఉన్నది.

తమిళనాడు తీర మైదానములను కోరమండల్ మైదానం లేదా చోళ మండల మైదానము అని కూడా పిలుస్తారు. ఇది చెన్నై నుండి కన్యాకుమారి వరకు విస్తరించి ఉన్నది. ఈ మైదానము తూర్పు దిశగా ప్రవహించి బంగాళాఖాతంలో కలియు నదుల వలన ఏర్పడినది. కొన్ని ప్రాంతములలో ఇది 80 కిలోమీటర్ల కంటే ఎక్కువ వెడల్పులో ఉంది. ఇది పొడవైన తీర ప్రాంతం అయినప్పటికీ కొన్ని ప్రాంతములలో సముద్రంలోనికి మునిగి ఉన్నది. రామనాథపురం మరియు తూత్తుకుడి జిల్లాల తీరంలో ఏర్పడిన ఇసుక దిబ్బలను 'తేరి' అని అందురు. తూర్పు తీర మైదానంలో మన్నారు సింధుశాఖయందు పగడపు దిబ్బలు కనిపించును.

సముద్ర తీరములు

బంగాళాఖాతమును ఆనుకొని ఉన్న కోరమాండల్ తీరం చాలా అందమైన మరియు ఆకర్షణీయమైన సముద్ర

10th_Geography_Unit 06.indd 217 08-02-2023 13:04:39

జలాలను కలిగి ఉంది. తమిళనాడు బంగారు రంగు ఇసుక నిండిన తీరములయందు తాటి చెట్లు మరియు సరుగుడు చెట్లు అధికంగా కనబడుతున్నది. చెన్నైలోని మెరీనా తీరము మరియు ఎలియంట్ తీరము కన్యాకుమారిలోని కోవలమ్ మరియు సిల్వర్ బీచ్ తీరములు మొదలైనవి తమిళనాడులో ప్రసిద్ధి చెందిన తీర ప్రాంతములు.

6.6 నదీ నీటి పారుదల

నదులు తమిళనాడుకు జీవనాడి వంటివి. తమిళనాడులో అనేక నదులు ఉన్నప్పటికీ కావేరి, పాలారు, పొన్నియారు, వైగై మరియు తామిరభరణి మొదలగు నదులు గుర్తించదగినవి. తమిళనాడులోని చాలా నదులు పశ్చిమ కనుమల్లో ఉద్భవించి, తూర్పువైపు ప్రవహించి, బంగాళాఖాతంలో కలియును. తామరభరణి తప్ప రాష్ట్రంలోని మిగిలిన నదులన్నియూ జీవనదులు కావు. తామిరభరణి నైఋతి మరియు ఈశాన్య ఋతుపవనాల ద్వారా వర్షం పొందుట వల్ల జీవనదిగా ఉన్నది.

కావేరి నది

కావేరి నది కర్ణాటక రాష్ట్రంలోని కూర్గు జిల్లాలోని పశ్చిమ కనుమల్లో గల బ్రహ్మగిరి కొండలలో తలకావేరి అను ప్రదేశమున ఉద్భవించుచున్నది. 805 కి.మీ పొడవు కల్గిన ఈ నది తమిళనాడు నందు 416 కిలోమీటర్ల దూరం ప్రవహించుచున్నది. ఇది కర్ణాటక మరియు తమిళనాడు మధ్య సుమారు అరవై నాలుగు కిలోమీటర్ల దూరమున సరిహద్దును ఏర్పరచి వున్నది. ధర్మపురి జిల్లాలోని హోగెనక్కల్ అను ప్రాంతమున జలపాతం ఏర్పరచుచున్నది. స్టాన్లీ రిజర్వాయర్ అని పిలవబడు సేలం జిల్లాలోని మెట్టూరు ఆనకట్ట ఈ నదికి అడ్డంగా కట్టబడినది. మేట్టూరు ఆనకట్ట నుండి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో కుడివైపు నుండి భవాని అనే ఉపనది కావేరి నదితో కలియుచున్నది. తర్వాత తూర్పు దిశగా ప్రవహించి తమిళనాడులోని సమతల మైదానంలో ప్రవేశించుచున్నది. కరూర్ నుండి 10 కిలోమీటర్ల దూరంలో గల తిరుమూక్కూడల్ అనే ప్రదేశంలో కుడి ఒడ్డున అమరావతి మరియు నొయ్యల్ అనే రెండు ఉపనదులు కలియుచున్నవి. ఈ భూభాగములో నది వెడల్పు అధికంగా ఉండుట వలన అగండ్ర కావేరి అని పిలువబడుచున్నది.

తిరుచ్చిరాపల్లి జిల్లాలో ఈ నది రెండు శాఖలుగా విడిపోవుచున్నది. ఉత్తర శాఖకు కొల్లేరన్ లేక కొల్లిడమ్ మరియు దక్షిణ శాఖకు కావేరి అని పేరు. ఈ ప్రాంతము నుండి కావేరి డెల్టా ప్రారంభం అవుతున్నది. సుమారు 16 కిలోమీటర్ల దూరమునకు ప్రవహించిన పిదప ఈ రెండు శాఖలు ఒకటిగా చేరి **'శ్రీరంగం దీవి'**ని ఏర్పరచును. గొప్ప ఆనకట్ట అని పిలువబడు కల్లనై ఆనకట్ట కావేరి నదికి అడ్డంగా కట్టబడి ఉన్నది. ఈ నది కల్లనై తర్వాత పలు పాయలుగా విడువడి డెల్టా భాగమంతయూ ఒక పాయల అనుసంధానముగా ఏర్పడుతున్నది. ఈ వల అల్లిక అమరిక వలన ఈ ప్రాంతము **'దక్షిణ భారతదేశపు ఉద్యానవనము'** అని పిలువబడుచున్నది. చివరకు కడలూరుకు దక్షిణ భాగమున బంగాళాఖాతంలో కలియుచున్నది.

మీకు తెలుసా?

పాంబన్, ముయల్ దీవు, కురుసాడి, నల్లతన్ని దీవు, పుల్లివాసల్, శ్రీరంగం, ఐలాండ్ గ్రౌండ్స్, కాట్టుపల్లి దీవు, క్విబ్బిల్ దీవి మరియు వివేకానంద స్మారక శిల మొదలగు ప్రధాన దీవులు తమిళనాడు నందు కలదు.

పాలారు

పాలారు కర్ణాటక రాష్ట్రంలోని కోలార్ జిల్లాలో తలగవరా గ్రామమునకు అవతల వైపు ఉద్భవించి, 17,871 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం ప్రవహించుచున్నది. దీని పరివాహక ప్రాంతము 57% తమిళనాడులోను, మిగిలిన భాగము కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్ నందు కలదు. పొన్ని, కౌండిన్య, మలత్తారు, చెయ్యారు మరియు కిలియారు మొదలగునవి పాలారు యొక్క ప్రధాన ఉపనదులగును. ఈ నది పొడవు 348 కిలోమీటర్లు. ఇందులో 222 కిలోమీటర్ల దూరం తమిళనాడులో ప్రవహించుచున్నది. ఇది వేలూరు మరియు కాంచీపురం జిల్లాల గుండా ప్రవహించి, కూవత్తూరుకు సమీపమున బంగాళాఖాతంలో కలుస్తున్నది.

దక్షిణ పెన్నా నది (తెన్ పొన్నయార్)

ఇది తూర్పు కర్ణాటకలోని నందిదుర్గ కొండల తూర్పు వాలు నుండి ఉద్భవించుచున్నది. దీని విస్తీర్ణం 16,019 చదరపు కిలో మీటర్లు. దీనిలో 77% తమిళనాడులో కలదు. ఇది క్రిష్ణగిరి, ధర్మపురి, వేలూరు, తిరువణ్ణామలై, కడలూరు మరియు విల్లుపురం జిల్లాల గుండా ఆగ్నేయ దిశలో 247 కిలోమీటర్ల దూరం ప్రవహించుచున్నది. తిరుక్కోవిలూర్ ఆనైకట్ సమీపంలో గడిలాం మరియు పొన్నయారు అని రెండు శాఖలుగా విడిపోవును. గడిలాం నదీశాఖ కడలూరుకు సమీపంలోను మరియు పొన్నయారు పుదుచ్చేరి కేంద్రపాలిత ప్రాంతమునకు సమీపమున బంగాళాఖాతంలో కలియుచున్నది. చిన్నారు, మార్కండ నది, వానియార్ మరియు పాంబర్ నది దీని ఉపనదులు.

10th_Geography_Unit 06.indd 218 08-02-2023 13:04:39

ఈ నది ఉద్భవించు ప్రదేశంలో భారీ వర్షపాతం వలన స్వల్పకాలిక వరదలకు కారణమగును. ఇది తమిళనాడుకు ప్రధాన నీటిపారుదల వనరు. ఈ నదికి అడ్డంగా క్రిష్ణగిరి మరియు సాత్తనూర్ వద్ద ఆనకట్టలు కట్టబడినవి.

వైగై

వైగై నది తమిళనాడులోని పశ్చిమ కనుమలలో వరుసనాడు కొండల తూర్పు వాలునందు ఉద్భవించుచున్నది. 7,741 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణం కలిగి ఉన్న వైగై నది పూర్తిగా తమిళనాడు రాష్ట్రంలోనే ప్రవహించుచున్నది. మధురై, శివగంగై మరియు రామనాథపురం మొదలగు జిల్లాల గుండా ప్రవహించును. దీని పొడవు 258 కి.మీ. ఈ నది యొక్క నీటి సరఫరా రామనాథపురం పెద్ద సరస్సు మరియు అనేక చిన్న సరస్సులందు నిల్వ చేయబడినది. పిదప సరస్సుల నుండి వచ్చే మిగులు జలాలు రామనాథపురం సమీపంలోని పాక్ జలసంధిలో కలియును.



తామిరభరణి

తామ్రము (రాగి) మరియు వరుణి (నదీ ప్రవాహము) అను పదముల కలయికయే తామిరభరణి. ఈ నదిలో కరిగి ఉన్న ఎర్రమన్ను వలన ఈ నది నీరు రాగిలాంటి రూపంలో కనబడును. తామిరభరణి, అంబాసముద్రం తాలూకాలోని పాపనాశం వద్ద గల పశ్చిమ కనుమలలోని పొదిగై పర్వత శిఖరం నుండి ఉద్భవించుచున్నది. తిరునల్వేలి మరియు తూత్తుకుడి జిల్లాల గుండా ప్రవహిస్తూ చివరికి తూత్తుకుడి జిల్లాలోని పున్నైకాయల్ వద్ద బంగాళాఖాతంలో కలియుచున్నది. కరైయారు, సేర్వలారు, మనిముత్తారు, గదన నది, పచ్చైయారు, చిట్టారు మరియు రామనది అనునవి దీని ప్రధాన ఉపనదులు.

తమిళనాడులోని ప్రధాన జలపాతాలు

జిల్లా	జలపాతములు
ధర్మపురి	హోగేనక్కల్
తిరునల్వేలి	కళ్యాణ తీర్థము
తెన్‌కాశి	కుట్రాలం
తేని	కుంభకరై మరియు సురుళి
నామక్కల్	ఆకాశ గంగ (ఆగాయ గంగై)
నీలగిరి	కేథరిన్ మరియు పైకారా
సేలం	కిల్లియూర్
విరుదునగర్	అయ్యనార్
కోయంబత్తూరు	వైదేగి, సెంగుపతి, సిరువాణి మరియు కోవై కుట్రాలం
తిరుప్పూర్	తిరుమూర్తి
మధురై	కుట్లడమ్ పట్టి
కన్యాకుమారి	తిర్పరాప్పు, కాళికేశమ్, ఉలక్కై మరియు వట్టపారై

6.7 శీతోష్ణస్థితి

కర్కాటక రేఖ భారతదేశమును రెండు సమాన భాగాలుగా విభజిస్తుంది అని మీరు ఇప్పటికే తెలుసుకున్నారు. తమిళనాడు కర్కటక రేఖకు దక్షిణ భాగమున భూమధ్యరేఖకు దగ్గరగా అమరియున్నది. అందువలన నిట్టనిలువు సూర్య కిరణములను రాష్ట్రమంతటా పొందినప్పుడు ఏడాది పొడవునా ఉష్ణోగ్రత అధికంగా కనబడును. తమిళనాడు అత్యుష్ణ మండల శీతోష్ణస్థితి పరిధిలోకి వచ్చినప్పటికీ, తూర్పు తీరం ఉష్ణమండల సముద్ర శీతోష్ణస్థితిని కలిగి ఉంది. బంగాళాఖాతం మరియు హిందూ మహాసముద్రములు తీరప్రాంతాల శీతోష్ణస్థితిని ప్రభావితం చేయుచున్నవి.

తూర్పు తీరం ఉష్ణమండల శీతోష్ణస్థితిని కలిగి ఉండగా, రాష్ట్రంలోని పశ్చిమ ప్రాంతము పర్వతీయ శీతోష్ణస్థితిని కలిగి ఉండును. తక్కువ ఎత్తు మరియు సముద్రం నుండి దూరం వంటి కారణాల వలన తమిళనాడు కేంద్ర భాగము అధిక ఉష్ణోగ్రతను మరియు పొడి వాతావరణమును కలిగి

10th_Geography_Unit 06.indd 219 08-02-2023 13:04:39

ఉన్నది. లంబంగా పడు సూర్య కిరణములు గమనం మార్పు చెందటం వలన, తమిళనాడులో పలు రకములైన ఋతువులు ఏర్పడుచున్నవి.

తమిళనాడు ఋతువులు	
ఋతువు	**కాలము**
శీతాకాలము	జనవరి – ఫిబ్రవరి
వేసవి కాలము	మార్చి – మే
నైరుతి ఋతుపవనాల కాలము	జూన్ – సెప్టెంబర్
ఈశాన్య ఋతుపవనాల కాలము	అక్టోబర్ – డిశంబర్

శీతాకాలము

జనవరి మరియు ఫిబ్రవరిలో సూర్యుని కిరణాలు నిటారుగా మకర రేఖకు మరియు భూమధ్య రేఖకు మధ్య ప్రాంతంలో ప్రసరించును. కావున, తమిళనాడు మరియు భారతదేశం అంతటా సూర్య కిరణాలు ఏటవాలుగా పడుతాయి. కావున ఈ మాసాల్లో వాతావరణం కొంత చల్లగా ఉండును. వేసవి మరియు శీతాకాలం ఉష్ణోగ్రతల మధ్య వ్యత్యాసం చాలా ఎక్కువగా ఉండదు. తమిళనాడులో శీతాకాలపు ఉష్ణోగ్రత 15 డిగ్రీల సెల్సియస్ నుండి 25 డిగ్రీల సెల్సియస్ వరకు ఉండును. కానీ, కొన్ని పర్వత ప్రాంతములయందు శీతాకాలపు ఉష్ణోగ్రత 5 డిగ్రీల సెల్సియస్ కంటే తక్కువగా ఉండును. నీలగిరిలోని కొన్ని లోయలలో 0 డిగ్రీ సెల్సియస్ ఉష్ణోగ్రత నమోదవుతుంది. ఉష్ణోగ్రత తక్కువ అవడం వలన దట్టమైన పొగమంచు మరియు మంచు ఏర్పడును. వాస్తవంగా ఈ ఋతువు పొడి వాతావరణాన్ని కలిగి ఉండును.

వేసవి కాలము

మార్చి, ఏప్రిల్ మరియు మే నెలలలో సూర్యుడు ఉత్తరం వైపు ప్రయాణించడం వలన దక్షిణ భారతదేశం లంబమైన సూర్య కిరణములను పొందును. దీనివలన భూమధ్యరేఖ వద్ద ఉష్ణోగ్రత స్థిరంగా పెరుగును. కావున, కర్కాటక రేఖకు దక్షిణ భాగమున ఉన్న తమిళనాడు అధిక ఉష్ణోగ్రతను పొందును. సాధారణంగా ఉష్ణోగ్రత 37 డిగ్రీల సెల్సియస్ నుండి 40 డిగ్రీల సెల్సియస్ కంటే అధికంగా ఉండును. ఈ ఋతువులలో ప్రత్యేకించి మే మాసమునందు రాష్ట్రంలోని దక్షిణ భాగము ఋతుకాలపు తొలకరి జల్లులను (మామిడి చినుకులు), మరియు కొన్ని ప్రాంతాలు సంవహన వర్షపాతమును పొందును.

1. అగ్ని నక్షత్రం (కర్తరి ఎండలు) అంటే ఏమిటి?
2. తమిళనాడు జిల్లాలను అల్ప, మిత మరియు భారీ వర్షపాత ప్రాంతాలుగా వర్గీకరించండి.

నైఋతి ఋతుపవనములు

మార్చి నుండి మే మాసం వరకు సూర్యుని లంబ కిరణములు ఉత్తర భారత భూభాగముపై తీవ్రమైన వేడిని కలుగజేయును. దీనివలన ఉత్తర భారతదేశమున అల్పపీడనం ఏర్పడుచున్నది. ఈ సమయమున గాలి (పవనము) హిందూ మహాసముద్రం నుండి వీచుట వలన నైఋతి ఋతుపవనాలు రూపొందుచున్నవి. తమిళనాడు వర్షాచ్ఛాయ ప్రాంతంలో ఉండుటవలన, అరేబియా సముద్రము నుండి వీచు నైఋతి ఋతుపవనాలు తమిళనాడుకు అతి తక్కువ వర్షపాతమును ఇచ్చుచున్నది. ఈ ఋతువునందు వర్షపాతము పడమర నుండి తూర్పు వైపు వెళ్ళే కొలది తగ్గిపోవును. ఈ ఋతుపవనాల వలన కోయంబత్తూర్ పీఠభూమి సరాసరిగా 50 సెంటీమీటర్ల వర్షపాతమును పొందును. అయితే, కన్యాకుమారి, తిరునల్వేలి మరియు నీలగిరి మొదలగు దక్షిణ జిల్లాలు 50 నుండి 100 సెంటీమీటర్ల వర్షపాతమును పొందుచున్నవి. రాష్ట్రంలోని తూర్పు భాగము అతి తక్కువ వర్షపాతం పొందును.

ఈశాన్య ఋతుపవనాలు

ఈశాన్య ఋతుపవనాలు అక్టోబర్ నుండి 15 డిసెంబర్ వరకు వీస్తుంది. మధ్య ఆసియా మరియు భారతదేశంలోని ఉత్తర భాగంలో ఏర్పడిన అధిక పీడనము ఈశాన్య ఋతుపవనాలు ఏర్పడుటకు కారణము అగుచున్నది. ఈ ఋతువునందు సూర్యుడు కర్కాటకరేఖ నుండి మకరరేఖకు ప్రయాణించుట వలన ఉష్ణోగ్రత మరియు వాయు పీడనములయందు మార్పులు సంభవించుచున్నది. దీనివలన ఉత్తర భారతదేశము నుండి బంగాళాఖాతము చేరునపుడు ఈ గాలి కొరియాలిస్ బలము ద్వారా విక్షేపనము చెంది, దిశ మారి ఈశాన్య దిశలో వీచును. కావున, ఈ గాలులను ఈశాన్య ఋతుపవనములు అంటారు. నైఋతి ఋతుపవనాలు పునరావృతం కావడానికి ఒక కారకంగా ఉండుట వలన, ఈశాన్య ఋతుపవనాలను తిరోగమన ఋతుపవనములు అని కూడా పిలుస్తారు. తమిళనాడుకు అధిక వర్షపాతాన్ని అందించెడి ఈశాన్య ఋతుపవనాల వలన తమిళనాడు రాష్ట్రము 48% వార్షిక వర్షపాతం పొందుతున్నది. సముద్రతీర జిల్లాలు 60 శాతం వార్షిక వర్షపాతమును మరియు రాష్ట్రం లోపలి జిల్లాలు 40–50% వార్షిక వర్షపాతమును పొందుతాయి.

10th_Geography_Unit 06.indd 220 08-02-2023 13:04:40

సాధారణముగా ఈ ఋతువునందు ఉష్ణమండల తుఫానులు ఏర్పడుచున్నవి. బంగాళాఖాతంలో ఏర్పడు తుఫానులు తమిళనాడు తూర్పు తీర ప్రాంతాలకు భారీ వర్షపాతం కలిగించును. తమిళనాడు రాష్ట్రం 50% కంటే ఎక్కువ వర్షపాతాన్ని ఉష్ణమండల తుఫానుల నుండి పొందుచున్నది. ఈ ఋతువులో తూర్పు తీర ప్రాంతములలో 100 నుండి 200 సెంటీమీటర్ల వర్షపాతము, మధ్య మరియు వాయువ్య ప్రాంతములు 50–100 సెంటీమీటర్ల వర్షపాతమును పొందుచున్నవి. తుఫానులు కొన్నిసార్లు పంట సాగుకు భంగం కలిగించును. మరియు ప్రాణ నష్టమును, ఆస్తి నష్టమును కలిగించును.



వాల్‌పారైకు సమీపంలో ఉన్న చిన్న కల్లార్ తమిళనాడులో అత్యధిక వర్షపాత ప్రాంతంగా, భారతదేశంలో మూడవ అత్యధిక వర్షపాత ప్రాంతంగా ఉన్నది.

6.8 తమిళనాడు నేల రకములు

తమిళనాడులోని నేల రకములను ఐదు విధాలుగా వర్గీకరించారు. అవి: 1. ఒండ్రు మట్టి, 2. నల్లరేగడి మట్టి, 3. ఎర్ర రేగడి మట్టి, 4. కంకర మట్టి, 5. క్షార నేలమట్టి.

ఒండ్రు మట్టి (ఒండలి మట్టి)

ఒండ్రు మట్టి నదుల నిక్షేపములచే ఏర్పడుచున్నది. ఈ మట్టి తమిళనాడు నదీలోయలు మరియు తీర మైదాన ప్రాంతాల్లో కనిపించును. ఈ రకమైన నేల తంజావూరు, తిరువారూర్, మైలాడుదురై, కళ్ళకురిచ్చి, తెన్‌కాశి, నాగపట్నం, విల్లుపురం, తిరునల్వేలి మరియు కన్యాకుమారి జిల్లాలలో సర్వసాధారణంగా కనిపించును. రాష్ట్ర అంతర్ జిల్లాలు నదీలోయల వెంట ఈ నేల రకము కొద్ది మోతాదులో కనబడును.

నల్లరేగడి నేల

నల్లరేగడి నేల అగ్ని శిలల శైథిల్యం వలన ఏర్పడును. దీనిని రేగడి నేల అని కూడా అంటారు. ఈ నేలలో ప్రత్తి బాగా పైరగును. కావున, దీనిని నల్ల ప్రత్తి నేల అని కూడా పిలుస్తారు. కోయంబత్తూరు, మధురై, విరుధునగర్, తిరునల్వేలి, తూత్తుకుడి జిల్లాల్లో నల్ల రేగడి నేలలు విస్తారంగా కనిపించును.

ఎర్రరేగడి నేల

తమిళనాడులోని మొత్తం విస్తీర్ణంలో సుమారు మూడింట రెండు భాగములు ఎర్రనేల విస్తరించియున్నది. ముఖ్యంగా రాష్ట్రంలోని మధ్య జిలాల్లో కనిపించుచున్నది. ఈ నేల శివగంగై మరియు రామనాథపురం జిల్లాలో అధికంగా కనబడుతున్నది.

తువ్వ నేల

ఈ నేల తీవ్రమైన వడపోత ప్రక్రియ వలన ఏర్పడుతున్నది. నిస్సారమైన ఈ నేల రకము కాంచీపురం, తిరువళ్ళూరు, తంజావూరు జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో మరియు నీలగిరి కొండలలోని కొన్ని భాగములలో కనబడుతున్నది.

క్షార నేల

తమిళనాడులోని కోరమండల్ తీర ప్రాంతములయందు ఈ నేల కనబడుచున్నది. వేదారణ్యంనందు క్షార నేలలు కలవు. డిసెంబర్ 26, 2004 లో ఏర్పడిన సునామీ తమిళనాడులోని తీరముల వెంబడి ఇసుక దిబ్బలను ఏర్పరచినది. ఈ సనామీ అలలు తీరప్రాంతాలను పంటసాగుకు అనుకూలంగాలేని నిస్సార భూములుగా మార్చివేసినది.

6.9 మట్టి క్రమక్షయం

మన్ను ఒక పునరుత్పత్తి రహిత వనరు. మన్నులో ఒకమారు సారం క్షీణించిన దానిని భర్తీ చేయడం చాలా కష్టం. అటవీ నిర్మూలన, అతిగా పశువులు మేయడం, పట్టణీకరణ మరియు భారీ వర్షము మొదలగునవి తమిళనాడులో మట్టి క్రమక్షయమునకు ఒక ప్రధాన కారణం. నేల కోత వలన భూసారం క్షీణించును. దీని ఫలితంగా వ్యవసాయ ఉత్పత్తులు తగ్గును. కాబట్టి మట్టి వనరులను పరిరక్షించడానికి మిక్కిలి జాగ్రత్త తీసుకోవడం అత్యంత అవసరం.

6.10 సహజ వృక్షజాలం

సహజ వృక్షజాలం అనునది అటవీ సంపద వ్యాప్తిని సూచించును. భూస్వరూపములు, మన్ను స్వభావము, ఉష్ణోగ్రత మరియు వర్షపాతము మొదలగునవి సహజ వృక్షజాలమును నియంత్రించెడి ప్రధాన కారకాలుగా ఉన్నవి. జాతీయ అటవీ విధానం 1988 ప్రకారము, మొత్తం భౌగోళిక విస్తీర్ణంలో కనీసం మూడింట ఒక భాగము అటవీ సంపదను కలిగి ఉండాలి. తమిళనాడు మొత్తం అటవీ విస్తీర్ణం ఈ పరిమాణం కంటే చాలా తక్కువ. తమిళనాడు రాష్ట్ర అటవీ నివేదిక 2017 అంచనా ప్రకారం, రాష్ట్రంలో అటవీ విస్తీర్ణం 26,281 చదరపు కిలోమీటర్లు. ఇది మొత్తం

10th_Geography_Unit 06.indd 221 08-02-2023 13:04:40

భూ విస్తీర్ణంలో 20.21%, భారతదేశ అటవీ విస్తీర్ణంలో 2.99% అటవీ సంపదను తమిళనాడు కలిగి ఉంది. తమిళనాడు రాష్ట్రంలో సతత హరితారణ్యాలు మరియు ముండ్ల పొదల వంటి వివిధ రకాల అడవులు ఉన్నాయి.

అడవుల రకములు

రాష్ట్రంలోని అడవులను ఐదు ప్రధాన రకాలుగా వర్గీకరించారు.

ఉష్ణమండల సతత హరితారణ్యాలు

ఈ రకపు అడవులు భారీ వర్షపాతం పొందు ప్రాంతములలో కనిపించను. ఇది దట్టమైన బహుళ స్తరిత అడవులు. తిరునల్వేలి, కన్యాకుమారి, తెన్‌కాశి, నీలగిరి మరియు కోయంబత్తూరు జిల్లాలలో గల పశ్చిమ కనుమల ఎగువ వాలునందు కనబడుతున్నది. దాల్చినచెక్క, మలబార్ ఐరన్ వుడ్, పనస, జావా/జామున్, పనస, కిండాల్, అయాని మరియు క్రేప్ మిర్టల్ మొదలగునవి ప్రధాన వృక్ష జాతులు. తూర్పు కనుమలపై ఉప ఉష్ణమండల వాతావరణం ఉన్న ప్రాంతాల్లో ఆర్ద్ర సతత హరితారణ్యాలు కనబడును. సేర్వరాయన్ కొండలు, కొల్లిమలై కొండలు, పచ్చమలై కొండలయందు ఈ రకపు అడవులు కనబడును. భారతీయ మహాగని,కోతి టేకు, ఉల్లికాషియా, పనస మరియు మామిడి వంటి వృక్షములు ఈ అడవులయందు లభించును.

సమశీతోష్ణ పర్వతారణ్యములు

ఈ రకపు అడవులు ఆనైమలై, నీలగిరి మరియు పళని కొండల్లో సుమారు వెయ్యి మీటర్ల కంటే ఎత్తైన ప్రాంతంలోని లోయలలో కనబడుచున్నది. ఈ అడవులను **షోలాస్ అడవులు** అని కూడా పిలిచెదరు. ఈ అడవులలోని వృక్షములు సాధారణంగా పచ్చదనంతో నిండి పొట్టిగా ఉంటాయి. ఈ అడవులలో నీలగిరి చంపా, బిట్స్ లిట్సీ మరియు రోజ్ ఆపిల్ మొదలగు వృక్షములు కనిపించును.

ఉష్ణమండల ఆకురాల్చు అరణ్యాలు

ఈ అడవులు సతత హరితారణ్యాలు మరియు అర్ధ సతత హరితారణ్యాల సరిహద్దు ప్రదేశాల్లో కనబడుచున్నది. ఈ అడవుల వృక్షములు వేసవికాలంలో ఆకులను రాల్చును. ఈ వృక్షములు 30 మీటర్ల కంటే ఎత్తుగా పెరుగును. ప్రత్తి, కాపోక్, కడంబ, కుక్కటేకు, ఉమన్స్ టంగ్, ఏక్సల్ వుడ్ మరియు సిరిస్ మొదలగు వృక్షములు ఈ అడవులలో పెరుగుచున్నవి. సాధారణంగా వెదురు ఈ అడవులయందు కనిపించును. ఈ అడవులలో కొన్ని వృక్షములు వాణిజ్యపరంగా ప్రాముఖ్యతను సంతరించుకొన్నాయి.

మడ అడవులు (మాంగ్రోవ్ అరణ్యములు)

ఈ రకపు అడవులు తీర ప్రాంతంలో, నదీ డెల్టా ప్రాంతములు, దీవుల తీర ప్రాంతములలో మరియు నదీ ముఖద్వారములయందు కనబడుతున్నవి. సాధారణంగా ఈ వృక్ష సంపద పచ్చదనంతో, మితమైన ఎత్తును మరియు తోలు వంటి ఆకులను కలిగి ఉండును. ఇచ్చటి వృక్షాలు బురద మరియు ఉప్పునీటిలో పెరగడానికి అనువుగా ఉండును.ఆసియాటిక్ మాంగ్రోవ్, వైల్డ్ జాస్మిన్, ఇండియన్ పివట్ మొదలగునవి ఈ అడవులయందు గుర్తించదగిన వృక్షములు. తమిళనాడులోని పిచ్చావరం, వేదారణ్యం, ముత్తుపేట మరియు తూత్తుకుడి మొదలగు ప్రాంతాలయందు మాంగ్రోవ్ అడవులు గణనీయమైన స్థాయిలో ఉన్నాయి.

పిచ్చావరం మడ అడవులు కడలూరు జిల్లాలోని చిదంబరం దగ్గర వ్యాపించియున్నాయి. ప్రపంచంలోని రెండవ పెద్దదైన ఈ మడ అడవులు సుమారు 11 చదరపు కిలోమీటర్ల (1100 హెక్టార్లు) విస్తీర్ణం కలిగి ఉన్నది. ఇది ఇసుక దిన్నె వలన బంగాళాఖాతం నుండి వేరు చేయబడుచున్నది. ఇందులో అవిసీనియా మరియు రిజోఫోరా అను జీవజాతులు నివసిస్తున్నాయి.



తీరప్రాంత యాజమాన్యంలో మడ అడవులు పాత్ర

మడ అడవులు అలలు మరియు తుఫాన్ల వల్ల ఏర్పడు తీరప్రాంతాల మట్టి కోతను నివారించు చున్నది. అవక్షేపముల నుండి రూపొందెడి పగడపు దిబ్బలు మరియు సముద్రపు నాచును కూడా కాపాడుతున్నది.

ఉష్ణమండల ముండ్ల పొదలు

తమిళనాడులోని తక్కువ వర్షపాతం పొందే ప్రాంతములలో ఈ అడవులు కనబడుచున్నవి. ఈ అడవులు మైదానముల నుండి 400 మీటర్ల ఎత్తు గల ప్రదేశముల వరకు కనబడుతున్నది. ఇనుప తుమ్మ, వీల్, వేప మరియు

10th_Geography_Unit 06.indd 222 08-02-2023 13:04:40

తాటి చెట్లు, పొదలు అధికంగా కనబడును. ధర్మపురి, రామనాథపురం, విరుదునగర్ మరియు లోతట్టు జిల్లాలోని కొన్ని భాగములలో ఈ రకపు అడవులు కనబడుచున్నవి.

అధిక విస్తీర్ణంలో అడవులను కలిగిన తమిళనాడు జిల్లాలు	
జిల్లా	విస్తీర్ణం (చ.కి.మీ)
ఈరోడ్డు	2295
కోయంబత్తూర్	1985
దిండుకల్	1877
వేలూర్	1824
నీలగిరి	1731
ధర్మపురి	1702

6.11 వన్యప్రాణులు

అడవులలో నివసించే జంతువులు మరియు పక్షుల సముదాయమును వన్యప్రాణులు అందురు. తమిళనాడులో వివిధ రకములైన వన్య మృగాలు, పక్షులు మరియు సరీసృపాలు కలవు. ఏనుగులు, అడవి దున్నలు, పులులు, జింకలు మరియు కోతులు మొదలగు జంతువులకు కొండలు ఉత్తమ ఆశ్రయ స్థలాలుగా ఉన్నాయి.

మన రాష్ట్రమునందు వన్యప్రాణులను రక్షించుటకు అనేక వన్యమృగ క్షేత్రాలు మరియు జాతీయ ఉద్యానవనములు ఏర్పాటు చేయబడినవి.

వ. సంఖ్య	తమిళనాడులోని జీవావరణ అభయ క్షేత్రాలు
1	నీలగిరి జీవావరణ అభయ క్షేత్రము
2	మన్నారు సింధుశాఖ జీవావరణ అభయ క్షేత్రము
3	అగస్తియర్‌మలై జీవావరణ అభయ క్షేత్రము

విభిన్న శీతోష్ణస్థితి, భూ స్వరూపములు మరియు వనరులు తమిళనాడుకు భారతదేశంలో ఒక ప్రత్యేకతను కల్పించినది. ఇచ్చట లభించు వనరులను పొదుపుగా వినియోగిస్తే దేశంలోనే తమిళనాడు రాష్ట్రం అగ్రస్థానమును పొందగలదు. కావున, ప్రతి పౌరుడు ఈ లక్ష్యసాధన కొరకు తమ వంతు కృషి చేయాలి.

6.12 తమిళనాడులోని ప్రకృతి విపత్తులు

ప్రకృతి సహజంగా ఆకస్మికంగా రూపొంది ప్రాణ నష్టం మరియు ఆస్తి నష్టం కలిగించెడి ప్రమాదానికి విపత్తు అని పేరు.

ఐక్యరాజ్య సమితి యొక్క విపత్తు శ్రమ తగ్గింపు కార్యాలయము నిర్వచనం ప్రకారం, విపత్తు ప్రమాద తగ్గింపు అనునది విపత్తు కారణములను అవగాహన చేసుకొని, విపత్తు ఏర్పడు సమయంలో దాని వలన కలుగు అపాయమును, ప్రమాద తీవ్రతను తగ్గించుట అగును. ప్రమాదాలను నివారించుట, ప్రజల ప్రాణ మరియు ఆస్తి నష్టం తగ్గించడం, భూ మరియు పర్యావరణము యొక్క నిర్వహణ, ప్రతికూల సమయములయందు సంసిద్ధత మరియు ముందస్తు హెచ్చరికలను జారీ చేయుట వంటి అంశములు ఇందులో ఇమిడి ఉన్నవి.

తమిళనాడులో ఏర్పడు ప్రకృతి విపత్తులను మరియు విపత్తులకు అనంతరం తీసుకోవలసిన చర్యలను గురించి తెలుసుకొందాం.

కొండచరియలు విరిగి పడటం

కొండలు లేదా గుట్టలపై నుండి శిలలు లేదా కొండ శిథిలాలు జారి పడుటను కొండచరియలు జారుట అని అంటారు. ఈ చర్యకు నీరు ముఖ్య కారణంగా నున్నది. తమిళనాడులోని నీలగిరి ఎక్కువగా బాధింపబడు, భీభత్సానికి లోనగు ప్రదేశముగా ఉన్నది. కోయంబత్తూర్ కొండ ప్రాంతం, దిండుక్కల్‌లోని పళని కొండలు మొదలగునవి కొండచరియలు జారునట్టు అవకాశము ఉన్న ప్రాంతంలో ఉన్నది.

ప్రమాద తీవ్రత తగ్గింపు చర్యలు:

ప్రమాదానికి ముందు: అవగాహన ఏర్పరచడం, అప్రమత్తంగా మరియు సంసిద్ధంగా ఉండటం, వార్తలను వినడం, ముందస్తు పథక రచన, అసాధారణమైన శబ్దములు, చెట్లు మరియు రాళ్లు విరిగిపడటం మొదలగు ప్రమాద సూచనలు కనిపించినప్పుడు ఆ ప్రదేశమును విడిచి సురక్షితమైన ప్రదేశంలోకి వెళ్ళవలెను. ప్రమాద సమయంలో కొండ చరియలు విరిగిపడు ప్రదేశమునకు దూరంగా ఉన్న ప్రాంతమును గుర్తించాలి. ఒక బలమైన బల్ల లేదా మేజా క్రింద ఆశ్రయం పొందాలి. కొండ చరియల కదలిక పూర్తిగా నిలిచేంత వరకు మేజాను గట్టిగా పట్టుకొనవలెను.



కొండ చరియలు జారుట

10th_Geography_Unit 06.indd 223 08-02-2023 13:04:40

తమిళనాడు - జంతువులు మరియు పక్షుల శరణాలయాలు



10th_Geography_Unit 06.indd 224 08-02-2023 13:04:52

ప్రమాదానికి తర్వాత : కొండ చరియలు జారిన ప్రదేశమునకు దూరంగా ఉండవలెను. ప్రాంతీయ రేడియో మరియు టీవీ ద్వారా సంబంధిత విషయాలను గురించి తెలుసుకోవాలి. వరదలు ఏర్పడే అపాయం ఉన్నందువలన బురద నీరు మరియు కొండ శిథిలాల ప్రవాహమును జాగ్రత్తగా గమనించవలెను. ప్రమాద ప్రాంతానికి దగ్గరగా వెళ్ళరాదు. అచ్చట గాయపడిన మరియు శిథిలాల్లో చిక్కుకున్న బాధితులను రక్షించాలి.

వరదలు

ఈశాన్య ఋతుపవన సమయంలో తమిళనాడు తీరప్రాంత జిల్లాల్లో వరదలు సర్వసాధారణంగా ఏర్పడును. 2015లో ఋతుపవనాల భారీ వర్షపాతం వలన వరదలు సంభవించినవి.

ప్రమాద తీవ్రత తగ్గింపు చర్యలు

వరదలు ఏర్పడుటకు ముందు: ఆశ్రయ శిబిరములు మరియు బాధితుల తరలింపు మార్గములను తెలుసుకొనుట, అత్యవసర ఫోన్ నెంబర్లు మరియు దినసరి వార్తలు తెలుసుకొనుట, ముఖ్యమైన వస్తువులను మడతపెట్టి ఎత్తైన ప్రదేశంలో ఉంచుట.

వరదల సమయమునందు: చిన్న పిల్లలను మరియు వృద్ధులను వేగముగాను, సురక్షితముగాను ఇళ్ల నుండి ఎత్తైన ప్రదేశములోకి పంపించి వేయాలి. అన్ని విద్యుత్ ఉపకరణములను మరియు వంటగ్యాస్ సాధనములను ఆపి వేయవలెను. ఆలస్యం చేయక ఇళ్ల నుంచి బయటకు రావలెను. నీటిలో వాహనములను, విద్యుత్ తీగలు విరిగిన విద్యుత్ ప్రసార సాధనాలు మరియు నీటికి దూరంగా ఉంచవలెను.

వరదలకు పిదప: ఇంటిలోనికి తిరిగి వచ్చుటను నిర్ధారించుకొనుము. అన్ని విద్యుత్ ఉపకరణాలను సరి చేయుటకు ముందుగా వాటిని జాగ్రత్తగా ఉంచవలెను. వరద వల్ల ఏర్పడిన బురదను ఇంటి నుండి తొలగించుటకు అనుకూలమైన దుస్తులను ధరించాలి.



వరదలు

తుఫాను

తమిళనాడు యొక్క తీర ప్రాంతములు ఈశాన్య ఋతుపవనాలు సమయమందు బంగాళాఖాతంలో ఏర్పడు తుఫాన్ల వల్ల తరచుగా బాధింపబడుతున్నాయి. దీని వలన వరదలు ఏర్పడి ఆస్తినష్టం మరియు ప్రాణనష్టం వంటివి పునరావృతం అవుతున్నది. తుఫాను తాకిడి ఆధారంగా తమిళనాడును అత్యధిక, అధిక, మిత, అల్ప మరియు అత్యల్ప మండలము అను ఐదు తుఫాను మండలములుగా విభజించారు.



తుఫాను

తుఫాను తీవ్రత తగ్గింపు చర్యలు

తుఫానుకు ముందు: తుఫాను సంబంధిత పుకార్లను నమ్మరాదు. ప్రశాంతంగా, ధైర్యంగా ఉండాలి. మొబైల్ ఫోన్లను జాగ్రత్తగా చార్జింగ్ చేయాలి. వాతావరణ సూచనలు సంక్షిప్త సందేశం కొరకు రేడియో మరియు దూరదర్శన్ ఉపయోగించవలెను. ముఖ్యమైన పత్రములను మరియు విలువైన వస్తువులను నీరు చేరని డబ్బాలలో పదిలపరచవలెను. అత్యావశ్యక వస్తువులను మూటలతో కట్టి భద్రపరచాలి. గృహాలను మరమత్తు చేసి ఉంచవలెను. పదునైన వస్తువులను అజాగ్రత్తగా ఉంచరాదు. పశువులను వాటి భద్రత కోసం కట్టి ఉంచరాదు. మత్స్యకారులు అదనపు విద్యుత్ ఘటాలు కలిగిన రేడియోలను ఉపయోగించవలెను. తుఫాను సమయం నందు పడవ మరియు తెప్పలను తీరంలో భద్రంగా కట్టి ఉంచాలి. సముద్రంలోకి చేపల వేటకు వెళ్ళరాదు.

తుఫాను సమయమునందు: వృద్ధులు, చిన్న పిల్లలు మరియు కుటుంబ సభ్యులందరూ గృహమునందు సురక్షితంగా ఉండటానికి కావలసిన ఏర్పాట్లను చేసుకోవాలి. అన్ని రకములైన విద్యుత్ ఉపకరణములను నిలిపివేయుట, ఖాళీగా ఉన్న గదులందు బస చేయుట, కదిలే వస్తువులను సురక్షితంగా ఉంచుట, ఇరుగుపొరుగు నివసించే వారికి సహాయము చేయుట మొదలగునవి తుఫాను సమయమునందు చేయవలసిన చర్యలు.

10th_Geography_Unit 06.indd 225 08-02-2023 13:04:57

తుఫాను తర్వాత: తుఫాన్ బాధితులు శిబిరాల్లో తర్వాత సూచనలు వచ్చే వరకు ఉండవలెను. తుఫాను తర్వాత విద్యుత్ తీగలను తాకుటను మరియు వాడుటను నివారించవలెను. తుఫాను తర్వాత పాములు మరియు పురుగుల నుండి అప్రమత్తంగా ఉండాలి. ఇండ్లు, భవనాల సమీపంలోని జంతువుల కళేబరాలను తొలగించవలెను. వాస్తవిక నష్ట విలువలను లెక్కించి సంబంధిత అధికారులకు తెలియజేయవలెను.

కరువు (క్షామము)

తమిళనాడు నీటి కొరత అధికంగా ఉన్న రాష్ట్రము. ఇది వర్షముల కొరకు ఈశాన్య ఋతుపవనాలపై ఆధారపడి ఉన్నది. ఈ ఋతుపవనముల వైఫల్యం కరువుకు దారితీయును.

నీటి కొరతను సరి చేయుటకు వర్షపు నీటి సేకరణ, జలవనరుల సంరక్షణ మొదలగు పథకాలను తీవ్రముగా అమలు చేయాలి.



కరువు

కొన్ని నీటి సంరక్షణ పద్ధతులు

నీటి కాలుష్యమును అరికట్టుట, నీటి పునర్వినియోగం, నీటిని పొదుపుగా వాడటం, జనాభా నియంత్రణ, సాంప్రదాయ నీటి వనరుల పునరుద్ధరణ, ఆధునిక నీటి పారుదల పద్ధతులను ఉపయోగించుట, అడవుల విస్తీర్ణమును పెంచుట, పంట సరళిని మార్చుట, వరదల నిర్వహణ, భూ ఉష్ణజలాల వినియోగం మొదలగునవి నీటి వనరుల సంరక్షణ పద్ధతులు.

అగ్ని ప్రమాదం

తమిళనాడు ఒక ఉష్ణ మండల రాష్ట్రం. వేసవిలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఆకురాల్చే అడవులు మరియు ముళ్ళ పొదల అడవుల యందు కొన్నిసార్లు అగ్నిప్రమాదాలు సంభవిస్తూ ఉంటాయి.





అడవి కార్చిచ్చు

ప్రమాద తీవ్రత తగ్గింపు చర్యలు

కార్చిచ్చుకు ముందు: త్వరితగతిన మంటలు రాజుకోగల వస్తువులు మరియు వృక్ష సంపద నుండి 30 అడుగుల దూరంలో ఇంటిని నిర్మించాలి. స్థానిక భవన మరియు అగ్నిమాపక సంబంధిత నిబంధనలను పాటించాలి. ఎత్తైన చెట్లు మరియు పొదలను కుదించి కత్తిరించాలి. అగ్ని ప్రమాద సమయములో అగ్ని నిరోధక వస్తువులను ఉపయోగించడం, కుటుంబ సభ్యులకు తగిన ప్రణాళికను సిద్ధం చేయుట మొదలగునవి.

అగ్నిప్రమాద సమయమునందు: రేడియో, దూరదర్శిని మరియు వార్తా పత్రికల ద్వారా వచ్చే సూచనలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం, బకెట్లయందు కావలసిన నీటిని నింపి ఉంచుట, ఇల్లు లేదా గది పొగతో ఆవరించబడినపుడు వెలుతురును ప్రసరింపజేయుట, వంటగ్యాస్‌ను ఆపి వేయుట మరియు అన్ని రకముల విద్యుత్ పరికరాలను ఆపివేయడం, కుటుంబ సభ్యులను ప్రమాద ప్రాంతముల నుండి బయటపడేలా చేయుట.

అగ్నిప్రమాదం ఏర్పడిన తర్వాత: ప్రమాదము తర్వాత తిరిగి వచ్చుటకు ముందు నివాసాలను అగ్నిమాపక అధికారులు సహాయంతో సరిచూసుకోవాలి. అగ్నిప్రమాదం జరిగిన స్థలము నుండి మరల అగ్నిజ్వాలలు, మంటలు వ్యాపించే అపాయం ఉన్నందువలన గదులలో, ఇంటిపైకప్పు, మూలల్లో పరిశీలించవలెను.

సునామీ

భారతదేశంలో సునామీ సంభవించడం సాధారణం కానప్పటికీ, 2004 సంవత్సరంలో సంభవించిన సునామి సంఘటన భారతదేశాన్ని మరియు తమిళనాడు ప్రభుత్వాన్ని అప్రమత్తం చేసెను.

10th_Geography_Unit 06.indd 226 08-02-2023 13:04:58



సునామీ

ప్రమాద తీవ్రత తగ్గింపు చర్యలు

సునామీకి ముందు: మీరు తీర ప్రాంతంలో నివసించినట్లు అయితే సునామీ ప్రమాదం మరియు స్థానిక హెచ్చరిక ఏర్పాట్లను గురించి తెలుసుకొనవలెను. సునామీ ఏర్పడు సమయములలో గృహ అత్యవసర ప్రణాళికను సిద్ధం చేయవలెను. మీకు సమీపమున ఉన్న ఎత్తైన ప్రదేశమును కనుగొని దానిని చేరుకునే మార్గమును తెలుసుకొనవలెను.

సునామి ఏర్పడినప్పుడు: ముందస్తుగానే సిద్ధం చేసుకున్న వస్తువులతో సునామీ ఏర్పడిన ప్రదేశం నుండి వెంటనే వెలుపలికి రావాలి. అపాయకరమైన ప్రదేశంలో ప్రయాణించకండి. సునామీ అలల తాకిడి నుండి తప్పించుకొన లేకపోయినట్లయితే ఆ భవనంలోని ఎత్తైన భాగమును చేరుకొనుము లేదా ఎత్తైన వృక్షముపై చేరుకొనుము. అంతేకాక నీటిలో తేలియాడే వస్తువులు పట్టుకొనుము. సునామీ అలలు చూచుటకు తీరప్రాంతానికి వెళ్ళరాదు. స్థానిక రేడియో సూచనలను జాగ్రత్తగా పాటించాలి.

సునామి ఏర్పడిన తర్వాత: స్థానిక రేడియో సూచనను వినుము. సంబంధిత అధికారి నుండి సూచనలు వచ్చేవరకు సునామీ సంభవించిన ప్రాంతమునకు వెళ్ళరాదు. గాయములు ఏర్పడినపుడు ప్రథమ చికిత్స తీసుకొనవలెను.

6.12.7 భూకంపములు

భారతదేశము ఒక సువిశాలమైన దేశము. ఇచ్చట అనేక ప్రాంతాల్లో భూకంపములు వేరువేరు కాలంలో సంభవించినాయి. సాధారణంగా ఉత్తర భారతదేశం మరియు మధ్య భారతదేశంలోని ప్రాంతంలో అధిక అపాయకర మండలములు ఉన్నాయి. తమిళనాడు మిత అపాయకర మండలంనందు కలదు.

ప్రమాద తీవ్రత తగ్గింపు చర్యలు:

భూకంప సమయంలో: భూప్రకంపనలు పూర్తిగా తగ్గేవరకు ఘనమైన మేజా లేదా కొయ్య పలకలతో తయారైన వస్తువుల క్రింద ఉండవలెను.

భూకంపము ఏర్పడిన తర్వాత : భూప్రకంపనలు ఆగిన తర్వాత బయటకు జాగ్రత్తగా రావలయును. రహదారులు, వంతెనలు, భూకంపం వలన దెబ్బతినే అవకాశములు ఉన్నందువలన వీలైనంతవరకు వాటిని ఉపయోగించరాదు.

విపత్తు యాజమాన్య సేవలో పాల్గొను రాష్ట్ర బలగాలు మరియు సంస్థలు

రాష్ట్ర / కేంద్రపాలిత ప్రాంతాల సంస్థ	జిల్లా సంస్థలు
1. రాష్ట్ర విపత్తు యాజమాన్య సంస్థ (అధిపతి – ముఖ్యమంత్రి)	1. జిల్లా న్యాయాధిపతి (అధ్యక్షుడు – జిల్లా కలెక్టరు)
2. పునరావాసం / విపత్తు యాజమాన్య శాఖ	2. రెవెన్యూ శాఖ
3. పోలీసు శాఖ	3. ప్రజాపాలనా శాఖ
4. అటవీ శాఖ	4. స్థానిక పోలీసు శాఖ
5. అగ్నిమాపక మరియు ప్రజా రక్షణ శాఖ	5. ప్రజా రక్షణ శాఖ
6. ఆరోగ్య శాఖ	6. అగ్నిమాపక మరియు అత్యవసర సేవలు
7. రవాణా శాఖ	7. సామాజిక సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు, స్వచ్ఛంధ సంస్థలు (హోంగార్డ్స్)
8. ప్రజాపనుల శాఖ	
9. పశువైద్య శాఖ	
10. ఆహారం మరియు ప్రజా సరఫరా శాఖ	

10th_Geography_Unit 06.indd 227 08-02-2023 13:04:59

సారాంశము

- భౌగోళిక స్వరూపము అనునది భూస్వరూపములు, నీటి పారుదల, శీతోష్ణస్థితి, నేల, సహజ వృక్షసంపద వంటి విభిన్న భౌతిక అంశములతో వ్యవహరించే ఒక భౌగోళిక శాఖ అగును.
- తమిళనాడు యొక్క నైసర్గిక స్వరూపము మూడు విభాగములుగా విభజింపబడినవి. అవి: పర్వతములు (తూర్పు మరియు పశ్చిమ కనుమలు), పీఠభూములు (భారామహాల్,కోయంబత్తూరు మరియు మధురై) మరియు మైదానములు (సమతల మరియు తీర మైదానాలు).
- కావేరి, పాలారు, పొన్నయారు, వైగై మరియు తామిరభరణి మొదలగునవి తమిళనాడునందలి ముఖ్యమైన నదులు.
- తమిళనాడులోని నేలలు వాటి స్వభావముల ఆధారంగా ఐదు రకములుగా వర్గీకరించబడినవి. అవి: ఒండ్రు మట్టి, నల్లరేగడి మట్టి, ఎర్రరేగడి, కంకర మట్టి మరియు క్షార నేలలు.
- తమిళనాడు భౌగోళిక వైశాల్యములో 20.21% ను అడవులు ఆక్రమించి యున్నవి. సతతహరిత, ఆకురాల్చు, మడ అడవులు, ముండ్ల పొదల అడవులు మరియు ఉష్ణమండల పర్వతారణ్యములు మొదలగునవి తమిళనాడులోని ప్రధాన అడవుల రకాలు.
- విపత్తు తీవ్రత తగ్గింపు అనునది విపత్తుల వలన ఏర్పడు నష్టములను తగ్గించుటకు అవలంబించు ఒక క్రమబద్ధమైన ప్రక్రియ.
- భూకంపములు, అగ్నిపర్వత విస్ఫోటనం, కొండచరియలు జారుట, తుఫానులు, కరువులు మరియు అడవి కార్చిచ్చు మొదలగునవి ప్రకృతి విపత్తులు.

మూల్యాంకనము

RHUS5

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము

1. తమిళనాడు యొక్క అక్షాంశ వ్యాప్తి _____
   - అ) 8°5′ ఉ నుండి 13°35′ ఉ వరకు
   - ఆ) 8°5′ ద నుండి 13°35′ ద వరకు
   - ఇ) 8°0′ ఉ నుండి 13°35′ ఉ వరకు
   - ఉ) 8°0′ ద నుండి 13°05′ ద వరకు
2. తమిళనాడు యొక్క రేఖాంశ వ్యాప్తి _____
   - అ) 76°18′ తూర్పు నుండి 80°20′ తూర్పు వరకు
   - ఆ) 76°18′ పశ్చిమము నుండి 80°20′ పశ్చిమము వరకు
   - ఇ) 86°18′ తూర్పు నుండి 10°20′ తూర్పు వరకు
   - ఉ) 86°18′ పశ్చిమము నుండి 10°20′ పశ్చిమము వరకు
3. తమిళనాడులోని ఎత్తైన శిఖరము _____
   - అ) ఆనైముడి
   - ఆ) దొడ్డబెట్ట
   - ఇ) మహేంద్రగిరి
   - ఈ) షేర్వారాయన్
4. క్రింది వానిలో తమిళనాడు యొక్క పశ్చిమ కనుమలలో లేనిది ఏది?
   - అ) పాల్ఘాట్
   - ఆ) షెన్ కోట
   - ఇ) బోర్గాట్
   - ఈ) అచ్చన్ కోవిల్
5. అరేబియా సముద్రమునందు కలియు నది ఏది?
   - అ) పెరియార్
   - ఆ) కావేరి
   - ఇ) చిత్తార్
   - ఈ) భవాని
6. తమిళనాడులో అధిక విస్తీర్ణంలో మడ అడవులు కనబడు జిల్లా ఏది?
   - అ) రామనాథపురం
   - ఆ) నాగపట్నం
   - ఇ) కడలూరు
   - ఈ) తేని
7. తిరోగమన ఋతుపవనాలు _____ నుండి తేమను గ్రహించుకొనును.
   - అ) అరేబియా సముద్రము
   - ఆ) బంగాళాఖాతం

10th_Geography_Unit 06.indd 228 08-02-2023 13:05:00

ఇ) హిందూ మహా సముద్రము

ఈ) తైమర్ సముద్రము

8. ఇసుక తిన్నెలచే అధికంగా నష్టపోయిన తమిళనాడులోని జిల్లా ఏది?

అ) తేని ఆ) మధురై

ఇ) తంజావూరు ఈ) రామనాథపురం

9. తమిళనాడులో అధిక విస్తీర్ణంలో అడవులను కలిగి ఉన్న జిల్లా _____

అ) ధర్మపురి ఆ) వేలూరు

ఇ) దిండుక్కల్ ఈ) ఈరోడు

II. ఖాళీలను పూరింపుము

1. నీలగిరి మరియు ధర్మపురి జిల్లాల మధ్య అమరియున్న పీఠభూమి _____

2. తూర్పు కనుమలలోని దక్షిణాగ్ర భాగమున ఉన్న ఎత్తైన శిఖరము _____

3. కావేరి నదీ శాఖలైన _____ మరియు _____ నదుల మధ్య శ్రీరంగం నదీదీవి ఉన్నది.

4. తమిళనాడు యొక్క రాష్ట్రీయ జంతువు _____

III. జతపరుచుము

1. శీతాకాలము	- ఋతుపవన ముందస్తు వర్షము
2. వేసవి కాలము	- జూన్ నుండి సెప్టెంబర్ వరకు
3. నైరుతి ఋతుపవనము	- మార్చి నుండి మే వరకు
4. ఈశాన్య ఋతుపవనము	- జనవరి నుండి ఫిబ్రవరి వరకు
5. మామిడి చినుకులు	- అక్టోబర్ నుండి డిసెంబరు వరకు

IV. కథన - కారణ ప్రశ్నలు

1. **కథనము** : తమిళనాడు నైరుతి ఋతుపవన కాలంలో అధిక వర్షపాతం పొందుట లేదు.
కారణము: ఇది పశ్చిమ కనుమలలోని వర్షాచ్ఛాయ ప్రాంతము నందు అమరియున్నది.
అ) కథనము మరియు కారణము రెండూ సరియే, కారణము కథనమును వివరించుచున్నది.
ఆ) కథనము మరియు కారణము రెండూ సరియే, కాని కారణము కథనమును వివరించుట లేదు.
ఇ) కథనము సరి, కాని కారణం సరికాదు
ఈ) కారణము సరి, కాని కథనము సరికాదు.

V. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా సమాధానములిమ్ము

1. తమిళనాడు యొక్క సరిహద్దులను తెలుపుము?
2. 'తెరి' అనగానేమి?
3. తీర మైదానాలు ఎట్లు ఏర్పడుతాయి?
4. తమిళనాడులోని ముఖ్య దీవులను తెలుపుము?
5. తామరభరణి నది యొక్క ఉపనదులను తెలుపుము?
6. విపత్తు తీవ్రత తగ్గింపును నిర్వచింపుము?
7. తుఫాను సమయమునందు వాతావరణ శాఖ మత్స్యకారులకు ఏ విధంగా తుఫాన్ హెచ్చరికలను తెలియజేయును?

VI. భేదములను తెలుపుము

1. తామిరభరణి మరియు కావేరి

VII. క్రింది వాటికి కారణములను తెలుపుము

1. తూర్పు కనుమలు అవిచ్ఛిన్న శ్రేణి కాదు.
2. నైరుతి ఋతుపవనకాలమందు తమిళనాడు తక్కువ వర్షపాతమును పొందుచున్నది.

VIII. క్రింది ప్రశ్నలకు వివరంగా సమాధానములిమ్ము

1. తమిళనాడు పీఠభూమి ప్రాంతము యొక్క స్వభావమును వివరించుము.
2. కావేరి నదిని గురించి ఒక టిప్పణము వ్రాయుము.
3. తమిళనాడులో వేసవి కాలం మరియు శీతాకాలపు ఋతువు లక్షణాలను వివరింపుము.
4. తమిళనాడులోని నేల రకములు మరియు వాటి వ్యాప్తిని వివరింపుము.
5. తుఫానుకు ముందు, తుఫాను తర్వాత తీసుకోవాల్సిన ప్రమాద తీవ్రత తగ్గింపు చర్యలను వివరించుము.

10th_Geography_Unit 06.indd 229 08-02-2023 13:05:00

IX. భూపట నైపుణ్యము

తమిళనాడులోని ముఖ్య నదులను, నేల మరియు అడవుల రకములను తమిళనాడు పటమునందు గుర్తించుము.

పరిశీలనా గ్రంథాలు

1. *Geography of Tamil Nadu* by Kumarasamy (2018), Varthamana Publication, T. Nagar, Chennai
2. Kumaraswamy, S.V. (2014). Geography of Tamil Nadu (Tamil Version), Sakthi Abirami Pathipagam, Coimbatore.
3. Statistical Hand Book of Tamil Nadu (2016). Department of Economics and Statistics, Government of Tamil Nadu, Chennai.
4. Mathew, M. (2018). Manorama Yearbook – 2018 (English Version), Manorama Company Ltd., Kottayam.

అంతర్జాల వనరులు

1. http://www.tn.gov.in/ta/Tamil Nadustate
2. https://www.forests.tn.gov.in
3. http://www.india-wris.nrsc.gov.in/wrpinfo/index.php?title=Major_Rivers_Flowing_in_Tamil_Nadu
4. http://www.environment.tn.nic.in/
5. http://agritech.tnau.ac.in/

అంతర్జాల కృత్యము

తమిళనాడు - విపత్తు అవగాహన

ఈ కృత్యం ద్వారా తమిళనాడులోని విపత్తు యాజమాన్య కార్యకలాపాలను గురించి తెలుసుకోవచ్చును.



సోపానం 1– URL లేదా QR సంకేతం సాయంతో అంతర్జాల పేజీకి వెళ్ళుము,

సోపానం 2– పైనగల మెనూలో 'లాంగ్వేజ్'ను మార్చి 'మీడియా అండ్ పబ్లిక్ అవేర్‌నెస్'కు వెళ్ళి, 'ఇన్ఫోగ్రాఫిక్స్'ను సెలెక్ట్ చేయుము.

సోపానం 3– 'డౌన్‌లోడ్'ను క్లిక్ చేయడం ద్వారా, తమిళనాడు రాష్ట్ర విపత్తు యాజమాన్య సంస్థ చేపడుతున్న కార్యకలాపాలను గురించి తెలుసుకోవచ్చును.

Website URL:
https://tnsdma.tn.gov.in/

* చిత్రాలు సూచన కొరకు మాత్రమే

* అవసరమైన సందర్భములో ప్లాష్‌ప్లేయర్ లేదా జావా స్క్రిప్టును అనుమతించుము.

10th_Geography_Unit 06.indd 230 08-02-2023 13:05:01

అధ్యాయము - 7

తమిళనాడు - మానవ భూగోళశాస్త్రం



అభ్యసన లక్ష్యాలు

KWGS4

- తమిళనాడులోని వ్యవసాయ కారకాలు, ప్రధాన పంటలు మరియు వాటి వ్యాప్తిని గురించి అర్థము చేసుకొనుట.
- తమిళనాడులోని నీటి వనరులను గురించి తెలుసుకొనుట.
- తమిళనాడులోని ఖనిజ వనరులు మరియు పారిశ్రామిక వనరులను గూర్చి అధ్యయనం చేయుట.
- తమిళనాడులోని జనాభా మరియు జనాభా అంశాల కూర్పును విశ్లేషించడం.
- తమిళనాడులోని మానవ నిర్మిత విపత్తులను అధ్యయనం చేయుట.

పరిచయము

మానవ భూగోళశాస్త్రం అనగా మానవ సమాజము అభివృద్ధి చెందిన విధానము మరియు ప్రకృతితో కూడిన కార్యకలాపములను గురించి తెలుసుకొనుట. తమిళనాడులోని వివిధ వనరుల వ్యాపనము, లక్షణాలు మరియు వినియోగముపై ఈ అధ్యాయము దృష్టి కేంద్రీకరించుచున్నది. మనము ఇంతకు ముందు అధ్యాయములో భూస్వరూపాలు, నదులు, మన్ను, సహజ వృక్ష సంపద, నీరు మరియు వనరులను భూమి కలిగియున్నదని చదువుకొన్నాము. ఈ వనరులను సద్వినియోగం చేసుకొన్నప్పుడు మాత్రమే అవి ప్రయోజనకరంగా ఉంటాయి. మానవులు తమ తెలివితేటలు మరియు నైపుణ్యముతో ఈ వనరులను వినియోగించుకొందురు. ఈ విధంగా భూ ఉపరితలముపై మానవులు అత్యంత ముఖ్యమైన వనరులుగా యున్నారు. మానవులు వారి నైపుణ్యము మరియు సామర్థ్యముతో సహజ వనరులను ఉపయోగపడే ఉత్పత్తులుగా మార్చుచున్నారు.

7.1 వ్యవసాయము

'అగ్రికల్చర్' (వ్యవసాయం) అను ఆంగ్ల పదము **'అగర్'** మరియు **'కల్చరా'** అను లాటిన్ పదముల నుండి వచ్చినది. దీనికి "క్షేత్రం" మరియు 'పైరు చేయుట' అని అర్థం. వ్యవసాయం అనేది వ్యవసాయ సాధన. ఇందులో పంటలను సాగుచేయడం, జంతువుల పెంపకం, పక్షులు, అటవీ సంపద, మత్స్య సంపద మరియు వన్యప్రాణులు సంబంధిత కార్యకలాపములు కలవు. తమిళనాడు యొక్క ప్రధాన వృత్తి వ్యవసాయము. భారతదేశము స్వాతంత్ర్యము పొందినప్పటి నుండి రాష్ట్రములోని 65% కంటే అధిక జనాభా ఆర్థిక జీవనము కొరకు వ్యవసాయము మీద ఆధారపడియున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయము ప్రధానముగా యున్నది. వ్యవసాయము గ్రామీణ ప్రజలకు అధిక సంఖ్యలో జీవనోపాధిని కల్పించుచున్నది. వ్యవసాయమునకు మరియు ఆర్థికాభివృద్ధికి మధ్య ఒక బలమైన సంబంధము ఉన్నది. వరి, చిరు ధాన్యాలు మరియు పప్పుదినుసులు మొదలగునవి రాష్ట్రంలోని ప్రధాన ఆహార పంటలు. చెరకు, ప్రత్తి, పొద్దుతిరుగుడు, కొబ్బరి, జీడిపప్పు, మిరపకాయలు, నువ్వులు, వేరుశెనగ, తేయాకు, కాఫీ, ఏలకులు మరియు రబ్బరు మొదలగునవి ప్రధాన వాణిజ్య పంటలగును.

7.2 వ్యవసాయమును నిర్ణయించెడి భౌగోళిక కారకాలు

భూస్వరూపములు, శీతోష్ణస్థితి, మన్ను రకములు మరియు నీటి పారుదల మొదలగునవి వ్యవసాయ అభివృద్ధిని నిర్ధారించు ప్రధాన కారకములు.

10th_Geography_Unit 07.indd 231 08-02-2023 13:10:56

భూ స్వరూపములు

తమిళనాడులో కొండలు, పీఠభూములు మరియు మైదానములు వంటి విభిన్న భూస్వరూపాలు కలవు. వీటిలో మైదానములు వ్యవసాయమునకు అత్యంత అనుకూలముగా ఉన్నవి. ఒండలి మన్నుతో నిండియున్న మైదాన భూములు వ్యవసాయ ఉత్పత్తులకు అనుకూలముగా యున్నవి. ఉదాహరణము: కావేరి మైదానము. పీఠభూములు వ్యవసాయానికి ఓ మోస్తారు స్థాయిలోను, కొండప్రాంతాలు అత్యల్ప స్థాయిలోను అనుకూలించును.

శీతోష్ణస్థితి

తమిళనాడు భూమధ్యరేఖకు దగ్గరగా ఉష్ణమండల ప్రాంతంలో అమరి ఉన్నందువలన ఉష్ణమండల శీతోష్ణస్థితిని కలిగి ఉన్నది. అందువలన తమిళనాడులోని ఉష్ణోగ్రత దాదాపు ఏడాది పొడవునా అధికముగా ఉండును. కాబట్టి, ఉష్ణమండల పంటలు మాత్రమే సాగుచేయబడుచున్నవి. వ్యవసాయమును ప్రభావితము చేయు మరో కారకము నీరు. ఈశాన్య ఋతుపవనములు తమిళనాడు వర్షపాతమునకు ప్రధాన వనరు. కావున, ఈ ఋతుపవన కాలంలోనే ప్రధానంగా పంటల సాగుబడి ప్రారంభమగును. ఈ ఋతువు నందలి వర్షపాతము మరియు నీటి పారుదల సౌకర్యములు తమిళనాడు వ్యవసాయమును అధికముగా ప్రభావితము చేయుచున్నది.

మృత్తిక (మన్ను)

వ్యవసాయము యొక్క అత్యంత ముఖ్యమైన అంశాలలో మృత్తిక ఒకటి. ఇది పంటలు మరియు వృక్షసంపద అభివృద్ధికి అవసరమైన ఖనిజాలను, పోషకాలను అందించును. రాష్ట్రంలో వ్యవసాయ ఉత్పాదక ప్రాంతాలైన నదీలోయలు మరియు తీరమైదానాలు సారవంతమైన ఒండ్రు నేలను కలిగియున్నాయి.

నీటి పారుదల

మన రాష్ట్రానికి ఋతుపవనముల వర్షపాతము చాలావరకు సక్రమంగా లభించుట లేదు. ఇది ఋతువులపై ఆధారపడియున్నది. కావున, రాష్ట్రంలో పంటలను సాగుచేయడానికి నీటిపారుదల చాలా అవసరము. శుష్క (మెట్ట) ప్రాంతాల్లో వర్షాధార పంటలను పండిస్తారు.

తమిళనాడులోని వివిధ రకాల వ్యవసాయ పద్ధతులు మరియు సాగుబడి ప్రాంతాలు

వ్యవసాయ పద్ధతి	సాగుచేయు ప్రాంతములు
జీవనాధార వ్యవసాయము	కొన్ని ప్రాంతాలు మినహా, తమిళనాడు రాష్ట్రం మొత్తం
తోట పంటల సాగుబడి	తూర్పు మరియు పశ్చిమ కనుమల పర్వత వాలు ప్రదేశాలు
మిశ్రమ వ్యవసాయము	కావేరి మరియు దక్షిణ పెన్నా నదీతీర ప్రాంతాలు

7.3 తమిళనాడులోని పంట సాగుబడి కాలములు

రైతులు వివిధ ఋతువుల్లో వివిధ పంటలను పండిస్తారు. ఇవి ఉష్ణోగ్రత మరియు మట్టిలోని తేమపై ఆధారపడి ఉండును. దీని ప్రకారం, రాష్ట్రంలో ఈ క్రింది పంటల సాగుబడి కాలాలు కలవు.

పేరు	విత్తు కాలము	పంటకోత కాలం	ప్రధాన పంటలు
సొర్ణవరి (చిత్తిరై పట్టం)	ఏప్రిల్–మే	ఆగష్టు–సెప్టంబర్	చిరుధాన్యాలు మరియు ప్రత్తి
సంబా (ఆడి పట్టం)	జూలై–ఆగష్టు	జనవరి – ఫిబ్రవరి	వరి మరియు చెఱకు
నవరై (మానావరై)	నవంబరు – డిసెంబరు	ఫిబ్రవరి – మార్చి	పండ్లు, కూరగాయలు, దోసకాయ మరియు పుచ్చకాయ

7.4 తమిళనాడులోని ప్రధాన పంటల వ్యాప్తి

వరి

వరి తమిళనాడులోని అతి ముఖ్యమైన ఆహార పంట. తమిళనాడులో పండించే ముఖ్యమైన వరి రకములు పొన్ని మరియు కిచ్చిడి సంబా. రాష్ట్రంలో సుమారు 3 మిలియన్ హెక్టార్లలో వరి సాగుచేయబడుచున్నది. వరి పంటను తమిళనాడు అంతటా సాగు చేస్తున్నప్పటికీ తిరువారూర్, తిరువళ్ళూరు, కాంచీపురం, విళ్ళుపురం, తంజావూరు మరియు తిరునెల్వేలి జిల్లాలలో అధికంగా పండించబడుతున్నది. భారతదేశ రాష్ట్రాల్లో

10th_Geography_Unit 07.indd 232 08-02-2023 13:10:56

వరి ఉత్పత్తిలో తమిళనాడు మూడవ స్థానంలో ఉంది. కావేరి నది డెల్టా ప్రాంతము (అవిభక్త తంజావూరు జిల్లా) తమిళనాడులో వరి ఉత్పత్తి చేసే ప్రధాన ప్రాంతం. కాబట్టి, తంజావూరును **"తమిళనాడు యొక్క ధాన్యాగారం"** అని పిలిచెదరు.



వరి నారు

మీకు తెలుసా?

తమిళనాడు వరి పరిశోధనా సంస్థ (TRRI) అనేది తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం (TNAU) నేతృత్వంలో వరి పరిశోధన కొరకు పనిచేస్తున్న ఒక భారతదేశ పరిశోధనా సంస్థ అగును. ఇది తంజావూరు జిల్లాలోని ఆడుదురైలో నందు తమిళనాడు వ్యవసాయ విశ్వవిద్యాలయం నందు ఏప్రిల్, 1985న స్థాపించబడెను. ఇది స్థానిక వ్యవసాయ కళాశాలలు మరియు పరిశోధనా కేంద్రముల సహాయంతో వరి మరియు వరి ఆధారిత పంటల పరిశోధనలను నిర్వహించుటకు స్థాపించబడినది.

చిరుధాన్యాలు

తమిళనాడులోని జనాభాలో మూడింట ఒక వంతు ప్రజల ఆహారం "చిరుధాన్యాలు". జొన్నలు, రాగులు, సజ్జలు మొదలగునవి ప్రధానమైన చిరుధాన్యాలు. ఇవి మెట్ట ప్రాంతాల్లోనే కాకుండా తీరమైదానాల్లో కూడా పెరుగును. జొన్న పంటను కొయంబత్తూరు పీఠభూమి మరియు కంబం లోయలలో పండించెదరు. రాగులును కొయంబత్తూరు, ధర్మపురి, వేలూరు మరియు కడలూరు జిల్లాల్లో పండించుదురు. సజ్జలు ఎక్కువగా రామనాథపురం, తిరునెల్వేలి, కరూర్, పెరంబలూర్ మరియు సేలం జిల్లాల్లో సాగుచేయబడుచున్నవి.

భారతదేశం 2018వ సంవత్సరాన్ని జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా ఆచరించింది. 2023 సంవత్సరమును అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరముగా అనుసరించాలని ప్రపంచ ఆహార మరియు వ్యవసాయ సంస్థ (FAO) నిర్ణయించింది.

పప్పుదినుసులు

పప్పుదినుసులు ప్రోటీనులకు ప్రధాన వనరు. శెనగలు, మినుములు, పెసలు, కందులు, అలసందలు మొదలగునవి తమిళనాడులో పండించే ముఖ్యమైన పప్పుదినుసులు. మెట్ట ప్రాంతాలలో సాగునీటి పంటగాను లేదా వర్షాధార పంటగాను ఇవి పండించబడుచున్నాయి. చల్లని వాతావరణము మరియు మితమైన వర్షపాతం ఈ సాగుబడికి అనుకూలంగా ఉంటుంది. పప్పుదినుసులు అద్భుతమైన పశుగ్రాసంగా ఉన్నవి. చెన్నై, నీలగిరి, కన్యాకుమారి మినహా రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లోను పప్పుదినుసులను పండిస్తారు. కోయంబత్తూరు రాష్ట్రంలోనే శెనగల ఉత్పత్తిలో ముందంజలో ఉంది. వేలూరు మరియు కన్యాకుమారి జిల్లాల్లో కందులు పైరగుచున్నవి.

తమిళనాడులోని నాగపట్నం మరియు తూత్తుకుడి జిల్లాలు పెసలు మరియు మినుముల ప్రధాన ఉత్పత్తిదారులు. ధర్మపురి మరియు కృష్ణగిరి జిల్లాల్లో ఉలవలు విస్తారముగా సాగుచేయబడుచున్నవి.

నూనె గింజలు

వేరుశెనగలు, నువ్వులు, కొబ్బరి, ప్రొద్దుతిరుగుడు మరియు ఆవాలు మొదలైన నూనె గింజలు తమిళనాడులో పైరగుచున్నవి. వీటిని ఆహార వంటకాలలో ఉపయోగించడమే కాకుండా, పరిశ్రమలందు కందెనలు, వార్నిష్, సబ్బులు, కొవ్వొత్తులు, సౌందర్య సాధనాలు మరియు ఔషధాల తయారీలో ఉపయోగిస్తారు. వేరుశెనగ రాష్ట్రంలోని ప్రధాన నూనెగింజల పంట. వేరుశెనగలు సాగు ఎక్కువగా వేలూరు, తిరువణ్ణామలై, విళ్ళుపురం, కల్లకురిచ్చి, సేలం మరియు పుదుకోట్టై జిల్లాల్లో జరుగుతుంది. ఇవి ధర్మపురి, కడలూరు, పెరంబలూరు

రెండవ హరిత విప్లవము (ప్రకృతి వ్యవసాయము లేదా సేంద్రియ వ్యవసాయము)

సేంద్రియ వ్యవసాయములో కృత్రిమ ఎరువులు, పురుగు మందులు, వృద్ధి నియంత్రణలు మరియు పశువుల ఆహార సంకలనాలు ఉపయోగించబడవు. ఈ రకమైన వ్యవసాయం పంట మార్పిడి, పంట అవశేషాలు, జంతువుల ఎరువులు, జీవ శైవల్యము, జీవ క్రిమినాశకాలు వంటి భూసారమును పెంచే జీవ అంశాలపై ఆధారపడియుండును. ఈ వ్యవసాయ పద్ధతిని రాష్ట్రంలో చాలా కొద్ది మంది రైతులు మాత్రమే అనుసరిస్తున్నారు. ఈ సంఖ్య మరింతగా పెరగాలి.

10th_Geography_Unit 07.indd 233 08-02-2023 13:10:59



సూచిక

వరి	చెఱకు	రాగి	ప్రత్తి	నూనె విత్తనములు
పప్పుదినుసులు	తృణధాన్యాలు	తేయాకు	కాఫీ	రబ్బరు

10th_Geography_Unit 07.indd 234 08-02-2023 13:10:59

టాన్ టీ (TANTEA – తమిళనాడు తేయాకు తోటల కార్పొరేషన్ లిమిటెడ్) భారతదేశములో అధిక నాణ్యత గల సంకర జాతి తేయాకు మరియు బ్లాక్ టీ ఉత్పత్తిదారులలో ఒకటి. దీని తేయాకు తోటల విస్తీర్ణం సుమారు 4500 హెక్టారుల్లో కలదు.

మరియు మధురై జిల్లాలో కొంతవరకు పైరగుచున్నవి. ఈరోడు, రామనాథపురం, శివగంగై మరియు విరుదునగర్ జిల్లాలు స్వల్ప ఉత్పత్తిదారులు. కొబ్బరిని కొయంబత్తూరు, తంజావూరు మరియు కన్యాకుమారి జిల్లాల్లో పండించెదరు.

చెఱకు

చెఱకు తమిళనాడు రాష్ట్రం యొక్క ప్రధాన వాణిజ్య పంట. ఇది ఒక వార్షిక పంట. దీనికి అధిక ఉష్ణోగ్రత మరియు అధిక వర్షపాతము అవసరము. ఇది ఉష్ణమండల ప్రాంతములో బాగా పైరగును. చెఱకును ఉత్పత్తిచేసే ప్రధాన జిల్లాలు తిరువళ్ళూరు, కాంచీపురం, వేలూరు, కడలూరు, తిరుచ్చిరాపల్లి, కొయంబత్తూరు, ఈరోడు మరియు తిరునెల్వేలి.

ప్రత్తి

ప్రత్తి ఒక నార పంట మరియు వాణిజ్య పంట. దీని సాగుకు నల్లరేగడి మన్ను, దీర్ఘకాల పొడివాతావరణం, మితోష్ణం మరియు తేమతో కూడిన వాతావరణము అవసరం. ప్రారంభ దశలో తేమతో కూడిన వాతావరణం, పంటకాలంలో వేడి, పొడి వాతావరణం ఈ పంటకు అనుకూలంగా ఉండును. ఇది ప్రధానంగా కొయంబత్తూరు పీఠభూమి మరియు వైగై వెప్పారు నదీ పరివాహక ప్రాంతములలో సాగుచేయబడుచున్నది. దీనిని మధురై, రామనాథపురం, విరుదునగర్, తిరునెల్వేలి, తూత్తుకుడి, సేలం మరియు ధర్మపురి జిల్లాల్లో కూడా సాగుచేయుదురు.

తోట పంటలు

తేయాకు, కాఫీ, జీడిపప్పు, రబ్బరు మరియు దాల్చిన చెక్క మొదలగునవి రాష్ట్రంలోని ప్రధాన తోట పంటలు. భారతదేశములో అస్సాం తరువాత తేయాకు తోటల విస్తీర్ణములో మరియు తేయాకు ఉత్పత్తిలో తమిళనాడు రాష్ట్రం రెండవ స్థానంలో కలదు. నీలగిరి మరియు కొయంబత్తూరు జిల్లాల్లోని కొండప్రాంతాల్లో తేయాకు తోటలు కనిపిస్తాయి. దిండుగల్, మధురై, తేని జిల్లాల్లోని పర్వతవాలు ప్రాంతాలందు కాఫీ పైరగుచున్నది. ఏర్కాడు, కొల్లిమలై మరియు కొడైక్కెనాల్ పర్వతాలు కాఫీ తోటలకు ప్రసిద్ధి చెందినవి. కర్ణాటక తరువాత తమిళనాడు కాఫీ ఉత్పత్తిలో రెండవ స్థానంలో ఉంది. కన్యాకుమారిలో రబ్బరు తోటలు ప్రధానమైన తోట పంటలు. మిరియాలు తమిళనాడులోని తూర్పుకనుమలు మరియు పశ్చిమ కనుమల యొక్క వెచ్చని మరియు తడి వాతావరణం గల పర్వతవాలు ప్రాంతములందు లభిస్తాయి. జీడిపప్పు కడలూరు జిల్లాలో విస్తృతంగా పైరగుచున్నవి.

సేంద్రియ వ్యవసాయమును అభివృద్ధిపరచుటకు, కేంద్ర ప్రభుత్వము "జాతీయ సేంద్రియ వ్యవసాయ పథకము"ను ప్రారంభించినది. దీని ప్రధాన కార్యకలాపాలు సేంద్రియ వ్యవసాయం పట్ల అవగాహన కల్పించడం, సేంద్రియ ఎరువుల వినియోగాన్ని ప్రోత్సహించడం, శిక్షణనివ్వడం మరియు సాగుబడి సమర్థతను పెంపొందించడం మొదలైనవి. ఈ పథకం వ్యవసాయ – వ్యర్థాల సేంద్రియ ఎరువుల ఉత్పత్తి, జీవ సంబంధిత ఎరువులు/జీవ సంబంధిత పురుగుమందులు ఉత్పత్తి చేయు పరిశ్రమలకు; నాణ్యతా నియంత్రణ అభివృద్ధి మరియు మానవ వనరుల అభివృద్ధి మొదలగు కార్యకలాపాల నిర్వహణ కొరకు మూలధన పెట్టుబడుల రాయితీ పథకం ద్వారా ఆర్థిక సహాయం అందిస్తుంది.

7.5 పశు సంపద / పశు పోషణ

పశు పోషణ గ్రామీణ ప్రజల సామాజిక – ఆర్థిక వ్యవస్థలో అంతర్భాగముగా ఉన్నది.

మేకలు

మేకను **'పేదవాడి గోవు'** అని భారతదేశములో పిలుస్తారు. మెట్టప్రాంతాల వ్యవసాయంలో మేకలు చాలా ముఖ్యమైన స్థానాన్ని పొందియున్నవి. ఆవు లేదా గేదె వంటి ఇతర రకాల పశువుల పెంపకానికి అనువుగాలేని ఉపాంత భూములలో మేక ఒక ఉత్తమ ప్రత్యామ్నాయము. తక్కువ పెట్టుబడితో, అధిక ఆదాయం పొందుట వలన మేకల పెంపకం చిన్న మరియు సన్నకారు రైతులకు లాభదాయకంగా ఉంది.

తమిళనాడు డెయిరీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ సంస్థ, తాజాగా తమిళనాడు సహకార పాల ఉత్పత్తిదారుల ఫెడరేషన్ లిమిటెడ్'గా (ఆవిన్) పేరు మార్చుకొనియున్నది.

10th_Geography_Unit 07.indd 235 08-02-2023 13:10:59

గొర్రెలు

గొర్రెలను ఉన్ని, మాంసం, పాలు, చర్మము మరియు ఎరువు వంటి బహుళప్రయోజనాల కోసం పెంచుతారు. తమిళనాడులోని శుష్క, పాక్షిక శుష్క ప్రాంతాలు మరియు కొండ ప్రాంతాల్లోని గ్రామీణుల ఆర్థిక వ్యవస్థలో గొర్రెలు ముఖ్యభూమికను పోషిస్తున్నాయి. గొర్రెల ఉన్ని మరియు విక్రయము ద్వారా ఆదాయము లభించుట వలన, ఇది గొర్రెల కాపరులకు ఒక నమ్మదగిన ఆదాయ వనరుగా ఉంది.

చేపల వేట

తమిళనాడు ఒక తీరప్రాంత రాష్ట్రము. కావున చేపల వేట రాష్ట్రంలోని ప్రధాన వృత్తులలో ఒకటి. విశాలమైన జలాశయాలు మరియు నదులు, చెరువులందు చేపలు పట్టడం గణనీయమైన స్థాయిలో కనిపించును.

సముద్రపు చేపల వేట

తమిళనాడు తీరరేఖ పొడవు 906.9 కి.మీ. మన రాష్ట్ర విస్తీర్ణంలో 41,412 కి.మీ ఖండాంతర అంచునందు అమరియున్నందున, ఇది తీర ప్రాంతములో చేపలు పట్టుటకు అనుకూలముగా ఉన్నది. సముద్ర చేపల ఉత్పత్తిలో తమిళనాడు ప్రముఖ స్థానంలో గలదు. మహాసముద్రపు మరియు సముద్రపు చేపల వేటను సముద్రతీర చేపల వేట (ఇన్‌షోర్ ఫిషింగ్) లేదా సముద్రాంతర చేపల వేట (నెరిటిక్ ఫిషింగ్) అని కూడా పిలుస్తారు. సముద్ర జలాలలో తీర రేఖ నుండి కొన్ని కిలోమీటర్ల లోపు జరిగే చేపలవేటకు 'సముద్రతీర చేపలవేట' అని పేరు. తీరరేఖ నుండి 20–30 మైళ్ళ దూరంలో, 100 నుండి 1000 అడుగుల లోతులో చేపలను పట్టడానికి 'సముద్రాంతర చేపల వేట' అని పేరు. సముద్రములందు లభించెడి చేపల రకములు సొరచేప, పక్షి చేప, శంఖాకార చేప (కౌంచ్), వాలుగ చేప, వెండి బొజ్జ చేప (సిల్వర్ జెల్లీ) మరియు పీతలు. మన రాష్ట్రంలో 40% సముద్ర చేపల ఉత్పత్తి చెన్నై, కన్యాకుమారి, తిరునెల్వేలి, నాగపట్నం, తంజావూరు మరియు రామనాథపురం జిల్లాల్లో జరుగుతున్నది. ఈ జిల్లాల తీరప్రాంతములు చేపలు పట్టుటకు అత్యంత అనుకూలంగా కలదు.

స్వదేశీ చేపల వేట

సరస్సులు, నదులు, చెరువులు, నీటికయ్యలు, కాలువ నిలువనీరు, చిత్తడి నేలలు వంటి ప్రాంతాలలో స్వదేశీ చేపలవేట జరుగుతుంది. నత్తగుల్లలు మరియు రొయ్యలు మొదలైనవి చేపల నర్సరీలయందు పెంచబడును. చేపలు పట్టుటకు తెప్పలు, మరపడవలు మరియు చేప వలను ఉపయోగిస్తారు. చేపల పెంపకాన్ని పెంపొందించుటకు తమిళనాడు మత్స్యశాఖ అనేక పథకాలను ప్రవేశపెట్టింది. (వ్యవసాయ చెరువులు మరియు నీటిపారుదల కుంటలలో చేపల పెంపకం, చేపల గుడ్ల బ్యాంకు, చేపల పిల్లల పెంపకం) అలంకరణ చేపల ఉత్పత్తి మరియు చేపల రైతు అభివృద్ధి సంస్థ స్థాపన మొదలగునవి ఈ సంస్థ ప్రధాన పథకాలు. వేలూరు జిల్లా (10%) స్వదేశీ చేపల ఉత్పత్తిలో ప్రథమ స్థానంలో ఉంది. కడలూరు, శివగంగై మరియు విరుదునగర్ జిల్లాలు (9%) రెండవ స్థానంలో ఉన్నాయి.

7.6 నీటి వనరులు

నీరు మానవజాతికి మరియు భూమిపై నివసిస్తున్న మిలియన్ల సంఖ్యలోని జీవ జాతులకు ప్రకృతి ఇచ్చిన విలువైన బహుమతి.

తమిళనాడు భారతదేశ విస్తీర్ణంలో 4 శాతాన్ని, జనాభాలో 6 శాతాన్ని కలిగియుంది. కాని భారతదేశపు నీటి వనరులలో కేవలం 2.5% మాత్రమే కలిగియున్నది. 95% కంటే అధికంగా ఉపరితల నీరు మరియు 80% భూగర్భజలాలు ఇప్పటికే ఉపయోగములో కలదు.

ఉపరితల నీటి వనరులు	సంఖ్యలు
నదీ పరివాహకము	17
జలాశయములు	81
చెఱువులు	41,127
గొట్టపు బావులు మరియు ఇతర బావులు	4,98,644
వ్యవసాయ బావులు	15,06,919
మొత్తము (మిలియన్ ఘనపు మీటర్లు)	2046788 MCM

బహుళార్థ సాధక నదీలోయ ప్రాజెక్టులు

బహుళార్థ సాధక నదీలోయ ప్రాజెక్టు ప్రాథమికంగా సాగునీటి పారుదల, జల విద్యుత్ ఉత్పత్తి కొరకు రూపొందించబడ్డాయి. అయితే అవి ఇతర ప్రయోజనాలను కూడా అందజేస్తున్నాయి.

మేట్టూరు ఆనకట్ట

కావేరి నది మైదానమునకు ప్రవేశించు ప్రాంతంలోని, ఒక ఇరుకైన పర్వతలోయ ప్రాంతములో మేట్టూరు ఆనకట్ట నిర్మించబడెను. ఇది భారతదేశములోని పురాతన ఆనకట్టలలో

10th_Geography_Unit 07.indd 236 08-02-2023 13:10:59

ఒకటి. ఇది సేలం, ఈరోడు, కరూర్, తిరుచ్చిరాపల్లి, తంజావూరు, తిరువారూర్ మరియు నాగపట్నం జిల్లాల్లో వ్యవసాయ భూములకు సాగునీటిని అందించుచున్నది.



మేట్టూరు ఆనకట్ట

భవాని సాగర్ ఆనకట్ట

భవానిసాగర్ ఆనకట్ట ఈరోడు జిల్లాలోని కొయంబత్తూరు నగరానికి 80కి.మీ దూరములో కలదు. ఇది భవాని నదికి అడ్డంగా నిర్మించబడినది. ఈ ఆనకట్ట దేశంలోని అతిపెద్ద మట్టి ఆనకట్టల్లో ఒకటి.

అమరావతి ఆనకట్ట

అమరావతి ఆనకట్ట తిరుప్పూరు జిల్లాలోని ఉడుమలైపేటకు 25కి.మీ దూరములో నిర్మించబడినది. ఇది కావేరి నదికి ఉపనది అయిన అమరావతిపై నీటిపారుదల మరియు వరద నియంత్రణ కొరకు నిర్మించబడినది. ఇచ్చట ఇటీవల ఒక చిన్న జల విద్యుత్ కేంద్రం కూడా ఏర్పాటు చేయబడింది.

కృష్ణగిరి ఆనకట్ట

కృష్ణగిరి ఆనకట్ట, కృష్ణగిరి నుండి ధర్మపురి వెళ్ళే మార్గంలో 7కి.మీ దూరములో నిర్మించబడియున్నది.

సాత్తనూరు ఆనకట్ట

సాత్తనూరు ఆనకట్ట చెంగం తాలుకాలోని దక్షిణ పెన్నా నదికి అడ్డంగా నిర్మించబడి ఉన్నది. ఇది చెన్నకేశవ కొండల మధ్య కలదు. ఇది తండ్రంపేట మరియు తిరువణ్ణామలై మండల ప్రాంతాలకు సాగునీరును ఇచ్చుచున్నది. ఇచ్చట ఒక పెద్ద మొసళ్ళ క్షేత్రం మరియు రంగు చేపల పెంపక కేంద్రము కలదు. పర్యాటకుల కొరకు ఆనకట్ట లోపల ఉద్యానవనములు పరామర్శించబడుచున్నవి. వీటియందు చలనచిత్రాల చిత్రీకరణ కూడా నిర్వహిస్తుంటారు.

ముల్లై పెరియార్ ఆనకట్ట

ముల్లై పెరియార్ ఆనకట్ట, 1895న బ్రిటిష్ పరిపాలన కాలంలో కేరళలోని తేక్కడి కొండల నుండి ఉద్భవించు పెరియార్ నదిపైన నిర్మించబడినది. ఈ ఆనకట్ట ప్రధానంగా తమిళనాడులో శాశ్వత కరువు తాండవించెడి వ్యవసాయ భూములకు సాగునీరు అందించడానికి నిర్మించబడినది.

వైగై ఆనకట్ట

ఈ ఆనకట్ట ఆండిపట్టికి సమీపంలో వైగై నదికి అడ్డంగా నిర్మించబడియున్నది. దీని ఎత్తు 111 అడుగులు. దీనిలో 71 అడుగుల వరకు నీటిని భద్రపరచవచ్చును. ఇది ఆండిపట్టి నుండి 7కి.మీ మరియు మధురై నుండి 70కి.మీ దూరంలో కలదు. ఈ ఆనకట్టను 1959 జనవరి 21న ప్రారంభించారు.

మణిముత్తారు ఆనకట్ట

మణిముత్తారు ఆనకట్ట తిరునెల్వేలి నుండి 47కి.మీ దూరములో కలదు.

పాపనాశం ఆనకట్ట

దీనిని కరైయార్ ఆనకట్ట అని కూడా పిలుస్తారు. తిరునెల్వేలి నుండి 49 కి.మీ దూరములో కల ఈ ఆనకట్ట తిరునెల్వేలి మరియు తూత్తుకుడి జిల్లాలకు సాగునీటిని అందించుచున్నది.

పరంపికులం ఆళియారు ప్రాజెక్టు

ఇది తమిళనాడు మరియు కేరళ రాష్ట్రాల ఉమ్మడి కృషితో నిర్మించబడిన ఆనకట్ట. పరంపికులం మరియు ఆళియారు పరివాహక ప్రాంతాల్లోని ఏడు నదీ జలాలతో ఏడు స్థానిక జలాశయాలను పరస్పరం అనుసంధానం గావించాలనెడి భవిష్యత్తు కలను సాకారం చేసుకోవడానికి ఈ ప్రాజెక్టు నిర్మితమైంది.

ఒట్టాన్‌చత్రం సమీపంలోని పరప్పలారు ప్రాజెక్టు యొక్క నీటి నిల్వ సామర్థ్యం 167 మిలియన్ ఘనపుటడుగులు. ఇది మధురై నుండి 75 కి.మీ దూరంలో పళని తాలుకాలో ఉన్నది.

జల వనరుల నిర్వహణ

నీటివనరులనిర్వహణఅనేదినీటివనరులసక్రమమైన వినియోగాన్ని ప్రణాళిక చేయడం, అభివృద్ధి చేయడం, పంపిణీ చేయడం మరియు సమర్థంగా నిర్వహించడం. జనాభా పెరుగుదల మరియు ఆర్థిక అభివృద్ధి ఫలితంగా ప్రజల తలసరి అవసరములు పెంపొందుట వంటి కారణాలు వలన తమిళనాడులో నీటి కొరత క్రమంగా పెరిగిపోతున్నది. ప్రజావినియోగం మరియు పరిశ్రమలు వంటి ఇతర రంగాల నుండి డిమాండ్లు గణనీయంగా

10th_Geography_Unit 07.indd 237 08-02-2023 13:10:59

పెరుగుతున్నాయి. రాష్ట్రం నీటి అవసరాలకు అధికముగా ఋతుపవనములపై ఆధారపడియున్నది. ఋతుపవన వైఫల్యాలు తీవ్రమైన నీటి కొరతకు మరియు తీవ్రమైన కరువులకు దారితీయుచున్నది. కావున, మనకు మరియు మన భవిష్యత్ సంతతి కొరకు నీటిని ఆదా చేయడం ప్రస్తుత తరుణంలో అత్యంత అవసరము.



7.7 ఖనిజ వనరులు

భారతదేశములో లభ్యమగు వర్మికులేట్, మాగ్నీటైట్, డునైట్, రూటిల్, గార్నెట్, మాలిబ్డినం మరియు ఇల్మినైట్ మొదలగు ఖనిజ వనరుల ఉత్పత్తిలో తమిళనాడు ముందంజలో ఉన్నది. నైవేలిలో ఎక్కువ లిగ్నైటు వనరులు కలవు. కావేరి నదీ పరివాహక ప్రాంతమందు చమురు మరియు సహజ వాయువు నిక్షేపాలు అధికంగా ఉన్నాయి.

సేలం జిల్లాలోని కంజమలై ప్రాంతములో మరియు తిరువణ్ణామలై జిల్లాలోని కల్రాయన్ కొండల ప్రాంతములో ఇనుప ఖనిజ నిక్షేపములు కలవు. సేలం సమీపంలో మాగ్నసైట్ ఖనిజములు దొరుకుచున్నవి. షేర్వరాయన్ కొండలు, కోత్తగిరి, ఉదకమండలము, పళని మరియు కొల్లిమలై ప్రాంతములలో బాక్సైటు దొరుకుచున్నది. తిరుచ్చిరాపల్లి, తిరునెల్వేలి, తూత్తుకుడి, విరుదునగర్ జిల్లాల్లో జిప్సమ్ లభించుచున్నది. కన్యాకుమారి తీరప్రాంతములలోని ఇసుకలో ఇల్మినైట్ మరియు రుటైల్ దొరుకుచున్నది. కొయంబత్తూరు, కడలూరు, దిండుక్కల్, కాంచీపురం, కరూర్, మధురై, నాగపట్నం, నామక్కల్, పెరంబలూరు, రామనాథపురం, సేలం మరియు తిరువళ్ళూరు జిల్లాలలో సున్నపు రాయి లభించుచున్నది. కొయంబత్తూరు, ధర్మపురి, కరూర్, నామక్కల్, నీలగిరి, సేలం, తిరుచ్చిరాపల్లి, తిరునెల్వేలి, తిరుపత్తూర్ మరియు వేలూరు జిల్లాలలో మాగ్నసైట్ లభించుచున్నది. ఫెల్డ్స్పార్క్, క్వార్ట్జ్, రాగి మరియు సీసము మొదలగునవి రాష్ట్రంలోని కొన్ని ప్రాంతములలో లభించుచున్నవి.

7.8 పరిశ్రమలు

ముడిపదార్థములను యంత్రముల సహాయంతో ప్రయోజనకరమైన ఉత్పత్తులుగా లేదా వస్తువులుగా మార్చుటను "పరిశ్రమ" అంటారు. వస్త్రాలు, చక్కెర, కాగితము, తోలు పరిశ్రమ, సిమెంటు పరిశ్రమ, విద్యుత్ పరికరాలు, ఆటోమొబైల్స్, సాంకేతిక పరికరాలు మరియు పర్యాటకం మొదలగునవి తమిళనాడులోని ప్రధాన పరిశ్రమలగును.

వస్త్ర పరిశ్రమ

తమిళనాడులో సాంప్రదాయకంగా అభివృద్ధి చెందిన పరిశ్రమలలో వస్త్ర పరిశ్రమ ఒకటి. వస్త్ర పరిశ్రమలు కొయంబత్తూరు, తిరుప్పూరు, సేలం, పల్లడం, కరూర్, దిండుక్కల్, విరుదునగర్, తిరునెల్వేలి, తూత్తుకుడి, మధురై మరియు ఈరోడు మొదలగు జిల్లాల్లో అధికంగా ఉన్నాయి. తమిళనాడులోని ఈరోడు నగరం చేనేత వస్త్రాలు, మరమగ్గపు వస్త్రాలు మరియు రెడిమేడ్ వస్త్రాల అమ్మకానికి ప్రసిద్ధి చెందినది. కొయంబత్తూరును "తమిళనాడు యొక్క మాంచెష్టర్" అని పిలుస్తారు. కోయంబత్తూరు, తిరుపూర్, ఈరోడు జిల్లాల్లోని వస్త్ర పరిశ్రమలు రాష్ట్ర ఆర్థిక వ్యవస్థలో ప్రధాన భూమికను పోషిస్తున్నాయి. కావున, ఈ ప్రాంతమును **"తమిళనాడు వస్త్ర పరిశ్రమల లోయ"**గా వర్ణిస్తారు. కరూర్‌ను **'తమిళనాడు వస్త్ర పరిశ్రమ రాజధాని'**గా పిలుస్తారు.

10th_Geography_Unit 07.indd 238 08-02-2023 13:11:00



వస్త్ర పరిశ్రమ

పట్టు వస్త్రపరిశ్రమ

దేశంలోని పట్టు ఉత్పత్తిలో తమిళనాడు నాల్గవ స్థానం ఆక్రమించి యున్నది. ప్రపంచ వ్యాప్తంగా కాంచీపురం పట్టు నాణ్యతలో మరియు సాంప్రదాయ విలువలలో ప్రసిద్ధి చెందినది. కాంచీపురం, ఆరణి, కుంభకోణం, సేలం, కోయంబత్తూరు, మధురై మరియు తిరునెల్వేలి మొదలగునవి తమిళనాడులో ప్రధానమైన పట్టు నేత జిల్లాలు. రామనాథపురం జిల్లాలోని కొన్ని ప్రాంతములలో కృత్రిమ పట్టు వస్త్రాలను తయారుచేయుచున్నారు.

తోలు పరిశ్రమ

భారతదేశములోని చర్మ శుద్ధి కర్మాగార ప్రక్రియలలో 60% తమిళనాడులో జరుగుతున్నాయి. తోలుతో చేసిన పాదరక్షలు, వస్త్రాలు ఇతర వస్తువుల ఉత్పత్తియందు తమిళనాడు 38% వాటాను పొందియున్నది. వేలూరు సమీప పట్టణాలైన రాణీపేట, ఆంబూరు మరియు వానియంబాడిలందు వందల కొలది చర్మశుద్ధి కర్మాగారములు అమరియున్నవి. భారతదేశములో వేలూరు జిల్లా తోలు వస్తువుల ఎగుమతులలో ప్రధాన స్థానములో కలదు. కేంద్ర తోళ్ళ పరిశోధనా సంస్థ (CLRI) చెన్నైలో కలదు.

భౌగోళిక సంకేత సూచిక (GI Tag)

భౌగోళిక సంకేత సూచిక అనునది ఒక నిర్ధిష్ట భౌగోళిక ప్రదేశములో ఉత్పత్తియగు వస్తువులపై ముద్రింపబడు ఒక పేరు లేదా సంకేతం అగును. ఇది హక్కుదారులకు ఆ వస్తువుపై గల హక్కులను పరిరక్షించడానికి తోడ్పడుచున్నది.

తమిళనాడుకు చెందిన కొన్ని ముఖ్యమైన భౌగోళిక సంకేతాలు

స్థలము	వస్తువులు
ఆరణి	పట్టు
కాంచీపురం	పట్టు
కోయంబత్తూరు	పిండి రుబ్బు యంత్రములు, కోరా పట్టు
తంజావూరు	చిత్రలేఖనాలు, నగిషీ తట్టలు, తలాడించే బొమ్మలు మరియు వీణ
నాగర్‌కోయిల్	దేవాలయ ఆభరణాలు
ఈరోడు	పసుపు
సేలం	వెన్‌పట్టు (సేలం పట్టు)
భవాని	దుప్పట్లు
మధురై	సుంగుడి చీరలు
స్వామిమలై	ఇత్తడి విగ్రహాలు
నాచ్చియార్ కోవిల్	దీప స్థంభాలు
పత్తమడై	చాపలు
నీలగిరి	సాంప్రదాయ అల్లికలు
మహాబలిపురం	రాతి శిల్పాలు
సిరుమలై	కొండ అరటి
ఏత్తోమొళి	కొబ్బరి

కాగితపు పరిశ్రమ

కరూర్ జిల్లాలోని కాగితపురం నందు తమిళనాడు ప్రభుత్వ సంస్థయైన తమిళనాడు న్యూస్‌ప్రింట్ అండ్ పేపర్స్ లిమిటెడ్ (టి.ఎన్.పి.ఎల్) కర్మాగారం కలదు. ఇందులో వార్తాపత్రిక ముద్రణా కాగితము మరియు వ్రాయుటకు ఉపయోగపడు కాగితములు మొదలగునవి ఉత్పత్తి చేయబడుచున్నది. తమిళనాడు న్యూస్ ప్రింట్ ఆండ్ పేపర్స్ లిమిటెడ్ (TNPL) ప్రపంచములోనే అధిక ఉత్పత్తి సామర్థ్యము గల కర్మాగారాలలో ఒకటి. ఈ కర్మాగారమునందు చెఱకు పిప్పి మరియు కాగితపు

10th_Geography_Unit 07.indd 239 08-02-2023 13:11:03

గుజ్జును ఉపయోగించి నాణ్యత కలిగిన వివిధ రకాల కాగితాలను ఉత్పత్తి చేయుచున్నారు. కాంచీపురం జిల్లాలోని పుక్కాదురై, భవానిసాగర్, పల్లిపాలయం, పరమత్తి వేలూరు, కోయంబత్తూరు, ఉడుమలైపేట, తొప్పంపట్టి, నిలకోట్టై మరియు చేరన్‌మాదేవిలందు కాగితపు కర్మాగారములు కలవు.

సిమెంటు పరిశ్రమ

ఆర్థిక మాంద్యము ఉండిననూ సిమెంటు పరిశ్రమ ఉత్పత్తి మరియు వినియోగములలో క్రమముగా అభివృద్ధి చెందుతూనే ఉంది. భారతదేశం అతిపెద్ద సిమెంటు ఉత్పత్తిదారులలో ఒకటిగాను, 181 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో ప్రపంచములోనే రెండవ స్థానములో ఉంది. తమిళనాడు సిమెంటు ఉత్పత్తి యూనిట్లలో ప్రధానమైనది తమిళనాడు సిమెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ (TANCEM) అగును. సిమెంటు ఉత్పత్తి పరిశ్రమలు అరియలూరు, ఆలంగుళంనందు కలవు. ఇతర TANCEM యూనిట్లలో ఆలంగుళం నందు సిమెంటు రేకుల కర్మాగారం మరియు విరుదాచలం నందు స్టోన్‌వేర్ పైప్ యూనిట్ పనిచేయుచున్నాయి. తమిళనాడులో శంకర్ సిమెంట్, జువారి సిమెంట్, అల్ట్రాటెక్ సిమెంట్, మద్రాసు సిమెంట్ మరియు దాల్మియా సిమెంటు మొదలగు ప్రధాన వ్యక్తిగత (ప్రైవేటు) సిమెంటు ఉత్పత్తి సంస్థలు కలవు.

7.9 సమాచార సాంకేతిక పరిజ్ఞానం

జాతీయ సాఫ్ట్‌వేర్ మరియు సేవా సంస్థల సమాఖ్య (NASSCOM) నివేదిక ప్రకారం, భారతదేశం నుండి ఎగుమతి చేయబడు సాఫ్ట్‌వేర్ ఎగుమతులందు దక్షిణాదిరాష్ట్రాలు సగం కంటే ఎక్కువ భాగస్వామ్యాన్ని కలిగి ఉన్నాయి. భారతదేశపు సాఫ్ట్‌వేర్ ఎగుమతులందు తమిళనాడు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఉమ్మడి వాటా 59.6%. భారతదేశ సాఫ్ట్‌వేర్ ఎగుమతులందు, కర్ణాటకకు తర్వాత తమిళనాడు రెండవ స్థానాన్ని పొందియున్నది.

తమిళనాడులో ఉన్న ముఖ్యమైన ఐ.టి. పార్కులు

టైడల్ పార్కు, అసెండాస్, మహింద్రా వరల్డ్ సిటీ 4, ఐ.టి. & ఐ.టి.ఇ.ఎస్. సెజ్ టైడల్ 2, ఐ.టి. & ఐ.టి.ఇ.ఎస్. సెజ్. టైడల్ 3, కోయంబత్తూరు సెజ్ – టైడల్ పార్కు.

ప్రత్యేక ఆర్థిక మండలాలు

ప్రత్యేక ఆర్థిక మండలాలు (SEZ – స్పెషల్ ఎకనామిక్ జోన్) అనునవి అంతర్జాతీయంగా ప్రాముఖ్యత కల్గిన మరియు ఎగుమతులను ప్రోత్సహించు వాతావరణము కల్గిన పారిశ్రామిక అభివృద్ధి ప్రదేశాలు అగును. సెజ్‌లు పలు రకాల పారిశ్రామిక ఉత్పత్తులను మరియు వాణిజ్య సేవలను అందిస్తాయి. తమిళనాడులోని నాంగునేరి, ఎన్నూరు, హోసూరు మరియు పెరంబలూరు ప్రాంతాలందు సెజ్‌లు ఎర్పాటు చేయబడెను. చెన్నైలో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరియు ఐ.టి.ఇ.ఎస్. సెజ్‌లు, టైడల్ పార్కు – 2, టైడల్ పార్కు – 3 మరియు జీవ ఔషధాల తయారీ సెజ్‌లు ఏర్పాటు చేయబడియున్నాయి. కోయంబత్తూరునందు టైడల్ పార్కు – 4 సెజ్ ఏర్పాటు చేయబడెను.

ఇంజనీరింగ్ ఉత్పాదక పరిశ్రమ

ఇంజనీరింగ్ పరిశ్రమ అనునది రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ యొక్క ప్రభావశీలక రంగాల్లో ఒకటి. ఇది పారిశ్రామిక ఉత్పత్తికి గణనీయంగా దోహదం చేస్తుంది. ఉత్పాదక పరిశ్రమ విస్తృతంగా యంత్రాలు మరియు పరికరాల తయారీ, మోటారు వాహనాలు, ప్రాథమిక ముడి లోహాలు, మిశ్రమ లోహాలు, లోహ ఉత్పత్తులు మరియు మరమ్మత్తు చేయు పరికరములు వంటి వాటిని ఉత్పత్తి చేస్తుంది.

మోటారు పరిశ్రమ (ఆటోమొబైల్ పరిశ్రమ)

భారతదేశ పరిశ్రమలందు ఉత్పత్తి చేయబడు వాహనాల్లో 21% పాసింజరు కార్లు, 33% వాణిజ్య వాహనములు మరియు 35% మోటారు విడి భాగాలు తమిళనాడులో తయారగుచున్నవి. ప్రధాన ఆటోమొబైల్ తయారీదారులు ఫోర్డ్, హుండాయ్, మిట్‌సుభిషి, అశోక్‌లేలాండ్ మరియు TAFE మొదలగునవి తమిళనాడుయందు తయారీ (ఉత్పత్తి) స్థావరములను కలిగి ఉన్నాయి.

చేనేత పరిశ్రమ మరియు మరమగ్గాల నేత పరిశ్రమ

రాష్ట్రంలో, చేనేత రంగం ప్రజలకు జీవనోపాధిని మరియు ఎగుమతి ఆదాయాన్ని ప్రోత్సహించే అతిపెద్ద, ఏకైక కుటీర పరిశ్రమ. చేనేత కార్మిక సంఘాలు పాఠశాల పిల్లలకు ఉచిత సమరూప దుస్తులు మరియు పేదలకు

10th_Geography_Unit 07.indd 240 08-02-2023 13:11:03

ఉచిత చీర, ధోవతుల పంపిణీ పథకానికి అవసరమైన వస్త్రాలను ఉత్పత్తి చేస్తున్నాయి.

చక్కెర పరిశ్రమ

తమిళనాడులో చక్కెర పరిశ్రమ ఒక ముఖ్యమైన వ్యవసాయ ఆధారిత పరిశ్రమ. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధిలో, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధిలో కీలకపాత్రను పోషించుచున్నది. చక్కెర పరిశ్రమ అనేక వేల మందికి ప్రత్యక్ష ఉపాధిని కల్పిస్తున్నది. గ్రామీణ ప్రాంతాల్లోని లక్షలాది మంది రైతులు మరియు వ్యవసాయ కార్మికులకు పంటలు పండించడం, రవాణా చేయడం మరియు ఇతర సేవలను అందించడం వంటి పరోక్ష ఉపాధిని కల్పించుచున్నది.



పర్యాటక పరిశ్రమ

పర్యాటక రంగం ఒక పరిశ్రమగా గుర్తించబడుచున్నది. కారణం, ఇది ప్రజలకు పెద్దసంఖ్యలో ఉపాధిని కల్పించుచున్నది. సమీప కాలములో స్వదేశీ మరియు విదేశీ పర్యాటకులకు అనువైన పర్యాటక కేంద్రాలలో ఒకటిగా తమిళనాడు రాష్ట్రం అవతరించింది. తమిళనాడు టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ (TTDC) తమిళనాడులో పర్యాటకాన్ని ప్రోత్సహించుచున్నది.. పురాతన కాలపు స్మారక చిహ్నాలు, పుణ్యక్షేత్రాలు, పర్వత విడిది నివాసములు, వివిధ రకాల ప్రకృతి భూస్వరూపాలు, పొడవైన తీరరేఖ, గొప్ప సంస్కృతి మరియు వారసత్వం మొదలగునవి తమిళనాడును పర్యాటకులకు ఉత్తమ గమ్యస్థానంగా మార్చింది.

7.10 జనాభా

ఒక దేశములో నిర్ణీత ప్రాంతంలో నివసిస్తున్న ప్రజల సంఖ్యను "జనాభా" అని అంటారు. జనాభా లక్షణాలను గూర్చిన గణాంకాల అధ్యయనాన్ని "జనాభా శాస్త్రము (డెమోగ్రఫీ)" అని అంటారు.

SPU05

అధిక జనాభా కలిగిన ప్రాంతాలు

మన రాష్ట్రమునందు కోయంబత్తూరు, చెన్నై, తిరువళ్ళూరు, కాంచీపురం, విళ్ళుపురం, ధర్మపురి, సేలం, మధురై మరియు తిరునల్వేలి జిల్లాలు అధిక జనాభా కలిగిన జిల్లాలగును. ఈ జిల్లాల జనాభా అధికంగా ఉండటానికి వ్యవసాయం మరియు పారిశ్రామిక అభివృద్ధి ప్రధాన కారకాలు.

మిత జనాభా కల్గిన ప్రాంతాలు:

తిరువణ్ణామలై, కడలూరు, తిరుచ్చిరాపల్లి మరియు తంజావూరు జిల్లాలు 30-35 లక్షల జనాభాను కలిగివున్నాయి. వేలూరు, దిండుక్కల్, విరుదునగర్ మరియు తూత్తుక్కుడి జిల్లాల్లో 15-20 లక్షల జనాభా ఉంది. ఈ జిల్లాల్లో తీర ప్రాంతాలందు నివసించు ప్రజలు వ్యవసాయం మాత్రమే కాకుండా, కుటీర పరిశ్రమలు మరియు చేపలవేట మొదలగు ఇతర ప్రధాన వృత్తులను చేయుచున్నారు.

తక్కువ జనాభా ఉన్న ప్రాంతాలు

తీరప్రాంత జిల్లాలైన నాగపట్టిణం, తిరువారూరు, పుదుక్కోట్టై, రామనాథపురం, శివగంగై జిల్లాల్లో 15 లక్షల కంటే తక్కువ జనాభా కలదు. నీలగిరి జిల్లాలో 10 లక్షల కంటే తక్కువ జనాభా కలదు.

జనసాంద్రత

భారతదేశ జనసాంద్రతలో మన రాష్ట్రము 12వ స్థానములో కలదు. 2011, జనాభా లెక్కల ప్రకారము దేశ సరాసరి జనసాంద్రత 382 అగును. చెన్నై ఒక చదరపు కిలోమీటరుకు 26,903 జనసాంద్రత కలిగిన జిల్లాగా ఉంది. దీని తరువాత కన్యాకుమారి తిరువళ్ళూరు, కాంచీపురం, మధురై, కోయంబత్తూరు, కడలూరు, తంజావూరు, నాగపట్టిణం, సేలం, వేలూరు మరియు తిరుచ్చిరాపల్లి

10th_Geography_Unit 07.indd 241 08-02-2023 13:11:03

మొదలగునవి అధిక జనసాంద్రత కలిగిన జిల్లాలగును. నీలగిరి జిల్లాలో మిక్కిలి తక్కువ జనసాంద్రత నమోదైనది. ఇతర జిల్లాలు మితమైన జనసాంద్రతను కలిగియున్నవి.

మతము

మన రాష్ట్రమునందు హిందు మతము, క్రైస్తవ మతము మరియు ఇస్లాం మతము ప్రధానమైన మతములగును. మన రాష్ట్ర మొత్త జనాభాలో హిందువులు అధికముగాను, తర్వాతి స్థానములో క్రైస్తవులు, ఇస్లాం మతస్థులు, జైనులు, సిక్కులు బౌద్దులు మరియు ఇతర మతములకు చెందినవారు కలరు.

లింగ నిష్పత్తి

లింగ నిష్పత్తి అనునది 1000 మంది మగవారికి గల ఆడవారి సంఖ్యను సూచించును.

అత్యధిక లింగ నిష్పత్తి కలిగిన జిల్లాగా నీలగిరి, దాని తరువాత స్థానంలో తంజావూరు కలవు. ధర్మపురి జిల్లా అతి తక్కువ లింగ నిష్పత్తి కలిగియుండగా, దాని తర్వాతి స్థానంలో సేలం జిల్లా ఉంది.

అక్షరాస్యత రేటు

తమిళనాడులో కన్యాకుమారి జిల్లా అత్యధిక అక్షరాస్యత రేటును కలిగియున్నది. అయితే, ధర్మపురి జిల్లాలో తక్కువ అక్షరాస్యత రేటు నమోదైనది. చెన్నై, తూత్తుకుడి, నీలగిరి మరియు కాంచీపురం జిల్లాలు అధిక అక్షరాస్యతను పొందియున్నాయి.

7.11 రవాణా

రహదారులు

రాష్ట్రం మొత్తం రహదారుల పొడవు 1,67,000 కిలోమీటర్లు. ఇందులో 60,628 కిలోమీటర్లు రాష్ట్ర రహదారి శాఖచే నిర్వహించబడుచున్నది. **ప్రభుత్వ మరియు (PPP) వ్యక్తిగత రంగాల ఉమ్మడి భాగస్వామ్యంతో** నడుస్తున్న ఈ శాఖ, 20% వాటాతో దేశంలోనే రెండవ స్థానాన్ని పొందియున్నది.

మీకు తెలుసా?

తమిళనాడులో మిక్కిలి పొడవైన జాతీయ రహదారి NH - 44. ఇది హోసూరు నుండి ధర్మపురి, సేలం, కరూర్, దిండుక్కల్లు, మధురై, తిరునల్వేలి మార్గము ద్వారా కన్యాకుమారి వరకు 627.2 కిలోమీటర్ల దూరమును కలిగి ఉంది.

తమిళనాడులో అతి చిన్న జాతీయ రహదారి NH - 785. ఇది మధురై నుండి తిరువరంకురిచ్చి వరకు వేయబడెను.

రైలు మార్గములు

తమిళనాడు బాగా అభివృద్ధి చెందిన రైలు నెట్‌వర్క్ (సదరన్ రైల్వే) కలిగియున్నది. దీని ప్రధాన కార్యాలయము చెన్నైలో కలదు. తమిళనాడు, కేరళ, పాండిచ్చేరి, కర్ణాటక మరియు ఆంధ్రప్రదేశ్ మొదలగు ద్వీపకల్ప భారతదేశ దక్షిణ రాష్ట్రాలందు దక్షిణ రైల్వే విస్తరించి ఉంది. చెన్నై నగరంలో **ఎం.ఆర్.టి.ఎస్ (Multi Rapid Transport System)** అనబడు సబర్బన్ రైల్వే నెట్‌వర్క్ గణనీయమైన రైల్వే సేవలను అందిస్తున్నది. ప్రస్తుతం భూగర్భ రైలు మార్గాల ద్వారా మెట్రోరైళ్ళు వ్యవస్థ అభివృద్ధి చేయబడి, మే 2017 నుండి వినియోగంలోకి తేబడినది.

వాయు మార్గములు

తమిళనాడులో నాలుగు ప్రధాన అంతర్జాతీయ విమానాశ్రయములు కలవు. ముంబై మరియు ఢిల్లీ తరువాత చెన్నైలోని అంతర్జాతీయ విమానాశ్రయం భారతదేశములోని మూడవ అతిపెద్ద విమానాశ్రయంగా ఉన్నది. తమిళనాడులోని ఇతర అంతర్జాతీయ విమానాశ్రయాలు కోయంబత్తూరు, మధురై మరియు తిరుచ్చిరాపల్లిలో కలవు. దేశములోని ఇతర ప్రాంతములను కలుపుటకుగాను తూత్తుకుడి మరియు సేలంలో దేశీయ విమానాశ్రయాలు కలవు.

నీటి మార్గములు (సముద్ర మార్గాలు)

తమిళనాడులో మూడు ప్రధాన ఓడరేవులు చెన్నై, ఎన్నూరు మరియు తూత్తుకుడిలో కలవు. రాష్ట్రములో నాగపట్టిణంనందు మధ్యంతర రకపు ఓడరేవు, ఇతర భూభాగములలో 15 చిన్న ఓడరేవులు కలవు. చిన్న ఓడరేవులను తమిళనాడు మారిటైమ్ బోర్డు చెన్నై ఓడరేవు నిర్వహిస్తుంది. ఇది ఒక కృత్రిమ నౌకాశ్రయం. ఇది దేశంలోనే రెండవ ప్రధాన ఓడరేవు అగును.

7.12 సమాచార వ్యవస్థ (కమ్యూనికేషన్)

'కమ్యూనికేషన్' అను పదము లాటిన్ పదమైన 'కమ్యూనికేర్' అను పదము నుండి ఉద్భవించినది. దీనికి 'ఇతరులతో పంచుకోవడం' అని అర్థం. సమాచారాన్ని అందించే లేదా మార్పిడి చేసే ప్రక్రియను ప్రసార మాధ్యమము' లేదా 'సమాచార వ్యవస్థ అంటారు. ప్రసార మాధ్యమాలు వ్యక్తిగత ప్రసార మాధ్యమాలు, భారీ ప్రసార మాధ్యమాలు అని రెండు విధములుగా వర్గీకరించబడినవి.

10th_Geography_Unit 07.indd 242 08-02-2023 13:11:03

10th_Geography_Unit 07.indd 243 08-02-2023 13:11:03

తమిళనాడు రవాణా మార్గాలు



10th_Geography_Unit 07.indd 244 08-02-2023 13:11:04

తమిళనాడులోని తపాలా జిల్లాలు మరియు ప్రధాన కార్యాలయాలు

జిల్లా / మండలము	ప్రధాన కార్యాలయాలు
చెన్నై	చెన్నై
పశ్చిమ మండలం	కోయంబత్తూరు
కేంద్ర మండలము	తిరుచ్చిరాపల్లి
దక్షిణ మండలము	మధురై

7.13 వాణిజ్యము / వర్తకము

ఎగుమతులు మరియు దిగుమతులు వాణిజ్యములోని రెండు అంశములు. విదేశీ మారక ద్రవ్యము కొరకు వస్తువులు మరియు సేవలను విక్రయించుటను ఎగుమతి అంటారు. దేశ ఎగుమతులలో తమిళనాడు 12.2% భాగస్వామ్యం కలిగి ఉంది. విదేశీ ఉత్పత్తిదారుల నుండి వస్తు సేవలను కొనుగోలు చేయుటను దిగుమతి అంటారు. తమిళనాడు చాలా వస్తువులను బయటి ప్రాంతాల నుండి దిగుమతి చేసుకొంటున్నది. ఎగుమతి మరియు దిగుమతి విలువల మధ్య గల వ్యత్యాసమును 'వాణిజ్య సమతుల్యత' అంటారు.

7.14 తమిళనాడు దిగుమతులు

రవాణా సాధనములు, యంత్ర పరికరములు, విద్యుదేతర యంత్రములు, విద్యుత్ పరికరములు, ఔషధములు, పెట్రోలియం, ఎరువులు మరియు వార్తాపత్రికలకు ఉపయోగించు కాగితము మొదలగునవి తమిళనాడు యొక్క ముఖ్య దిగుమతులు. దేశం యొక్క వాణిజ్యములో, తమిళనాడు ఓడరేవుల దిగుమతులు 10.94% భాగస్వామ్యమును కలిగియున్నాయి.

పైన చర్చించిన అంశముల ద్వారా తమిళనాడు విస్తీర్ణము, జనాభా, వనరులు మరియు ఆర్థిక అభివృద్ధి ఆధారముగా ఒక ముఖ్య రాష్ట్రముగా ఉన్నదని తెలుసుకొనవచ్చును. ఈ రాష్ట్రమునందు ప్రజలు సురక్షితముగా ఉన్నారు. తమిళనాడు ప్రభుత్వము క్రమానుగత అభివృద్ధి పథకముల ద్వారా అన్ని రంగములలోను గుర్తించదగిన అభివృద్ధిని పొందుచున్నది.

తమిళనాడులోని ప్రధాన ఎగుమతులు	
(i) వ్యవసాయ ఉత్పత్తులు	పొగాకు, తృణధాన్యాలు, ప్రత్తి, చెరకు, వరి, వేరుశెనగ, సుగంధ ద్రవ్యాలు మరియు కూరగాయలు
(ii) తోలు ఉత్పత్తులు	తోలు సంచులు (వేలట్స్), పర్సులు, డబ్బుదాచుకొనే సంచులు, చేతి సంచులు, తోలు బెల్టులు, పాదరక్షలు మరియు చేతి తొడుగులు
(iii) రత్నాలు మరియు ఆభరణాలు	ముత్యాలు, విలువైన రాళ్ళు, బంగారు ఆభరణాలు, అలంకరణ వస్తువులు మరియు పురాతన వస్తువులు
(iv) రసాయనాలు మరియు రసాయన ఉత్పత్తులు	కాగితము, రసాయనాలు, రబ్బరు మరియు గాజు

సారాంశము

- మానవ భూగోళశాస్త్రం అనునది మానవ కార్యకలాపములు ప్రకృతిని ఏవిధముగా ప్రభావితం మరియు నియంత్రణ చేయుచున్నదని తెలియజేయు భూగోళశాస్త్రంలోని ఒక శాఖ.
- ఉష్ణమండల పంటలైన వరి, చిరుధాన్యాలు, పప్పు దినుసులు, నూనెగింజలు మరియు తోట పంటలైన తేయాకు, కాఫీ, జీడిపప్పు మరియు రబ్బరు మొదలగునవి తమిళనాడులోని ప్రధాన పంటలు.

10th_Geography_Unit 07.indd 245 08-02-2023 13:11:04

మూల్యాంకనము

S2U8X

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. దక్షిణ భారతదేశము యొక్క ధాన్యాగారం అని పిలువబడు డెల్టా
   అ) కావేరి డెల్టా ఆ) మహానది డెల్టా
   ఇ) గోదావరి డెల్టా ఈ) కృష్ణా డెల్టా
2. తమిళనాడు ప్రజల రెండవ ప్రధాన ఆహార పంట
   అ) పప్పుదినుసులు ఆ) చిరుధాన్యములు
   ఇ) నూనెగింజలు ఈ) వరి
3. తమిళనాడు యొక్క ప్రధాన జల విద్యుత్ ప్రాజెక్టు
   అ) మేట్టూరు ఆ) పాపనాశం
   ఇ) సాత్తనూర్ ఈ) తుంగభద్ర
4. తమిళనాడులోని ప్రధాన మరియు చిన్న ఓడరేవుల సంఖ్య
   అ) 3 మరియు 15 ఆ) 4 మరియు 15
   ఇ) 3 మరియు 16 ఈ) 4 మరియు 16

II. ఖాళీలను పూరింపుము.

1. వ్యవసాయం తమిళనాడు ఆర్థిక వ్యవస్థలో _____ శాతమును కలిగియున్నది.
2. సాత్తనూర్ ఆనకట్ట _____ నదికి అడ్డముగా కట్టబడినది.
3. ముంబై మరియు ఢిల్లీ విమానాశ్రయముల తరువాత _____ విమానాశ్రయం భారతదేశంలోని మూడవ అతిపెద్ద విమానాశ్రయముగా నున్నది.
4. ఎగుమతులు మరియు దిగుమతుల విలువల మధ్య గల వ్యత్యాసమును _____ అంటారు.

III. జతపరుచుము.

1. బాక్సైటు – సేలం
2. జిప్సం – షేర్వరాయన్ కొండలు
3. ఇనుము – కోయంబత్తూరు
4. సున్నపురాయి – తిరుచ్చిరాపల్లి

IV. కథనము మరియు కారణము సంబంధిత ప్రశ్నలు.

1. **కథనము:** కోయంబత్తూరు, తిరుప్పూరు మరియు ఈరోడు ప్రాంతములు తమిళనాడు యొక్క వస్త్ర పరిశ్రమ లోయగా పిలువబడుచున్నది.
   కారణము: ఈ ప్రాంతములోని వస్త్ర పరిశ్రమ తమిళనాడు ఆర్థిక వ్యవస్థలో ముఖ్య వాటాను కలిగియున్నది.
   అ) కథనము మరియు కారణము రెండూ సరి. మరియు కారణము కథనమునకు సరియైన వివరణ
   ఆ) కథనము మరియు కారణము రెండూ సరి, కాని కారణము కథనమునకు సరియైన వివరణ కాదు.
   ఇ) కథనము సరి, కాని కారణము సరికాదు.
   ఈ) కథనము సరికాదు కాని కారణము సరి
2. **కథనము:** తమిళనాడులో అత్యల్ప జనాభా గల జిల్లా నీలగిరి.
   కారణము: ఇది తమిళనాడు పశ్చిమ భాగమున అమరియున్నది.
   అ) కథనము మరియు కారణము రెండూ సరి. మరియు కారణము కథనమునకు సరియైన వివరణ
   ఆ) కథనము మరియు కారణము రెండూ సరి, కాని కారణము కథనమునకు సరియైన వివరణ కాదు.
   ఇ) కథనము సరి, కాని కారణము సరికాదు.
   ఈ) కథనము సరికాదు కాని కారణము సరి

V. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా సమాధానములిమ్ము.

1. తమిళనాడులోని పంట ఋతువులను తెలుపుము.
2. కోయంబత్తూరు తమిళనాడు యొక్క మాంచెష్టర్ అని ఏల పిలువబడుచున్నది?
3. తమిళనాడు యొక్క ప్రధాన బహుళార్థక ప్రాజెక్టుల పేర్లను తెలుపుము.
4. MRTS అనగానేమి?
5. తమిళనాడులోని విమానాశ్రయములు మరియు నౌకాశ్రయాల పేర్లను జాబితా చేయుము.

10th_Geography_Unit 07.indd 246 08-02-2023 13:11:04

VI. క్రింది వాటికి భేదములను తెలుపుము.

1. ఆహారపంటలు మరియు వాణిజ్య పంటలు
2. ఉపరితల జలము మరియు భూగర్భ జలము

VII. కారణములను తెలుపుము.

1. రైతులు అసేంద్రియ వ్యవసాయమును విడిచి సేంద్రియ వ్యవసాయమునకు మారుతున్నారు.
2. గ్రామములకంటే నగరములు ఎక్కువ జనసాంద్రతను కలిగియున్నవి.
3. కరూర్, తమిళనాడు యొక్క "వస్త్రపరిశ్రమ రాజధాని" అని పిలువబడుచున్నది.

VIII. క్రింది ప్రశ్నలకు విపులంగా జవాబులిమ్ము.

1. తమిళనాడు యొక్క తోటపంటల వ్యవసాయమును గురించి వ్రాయుము.
2. తమిళనాడునందలి నీటి వనరులపై ఒక టిప్పణము వ్రాయుము.
3. తమిళనాడులోని ఖనిజ వనరుల విస్తరణను వివరింపుము.
4. తమిళనాడు యొక్క అధిక జనసాంద్రత కలిగిన ప్రాంతములను, దానికి తగిన కారణములను పరిశీలింపుము.
5. తమిళనాడుయందు అందుబాటులో ఉన్న వివిధ రవాణా పద్ధతులను తెలుపుము.

IX. భూపట నైపుణ్యము.

1. తమిళనాడు యొక్క ప్రధాన పంటలు, ఖనిజములు, ఆనకట్టలు, విమానాశ్రయాలు మరియు నౌకాశ్రయాలను తమిళనాడు పటమునందు గుర్తించుము.

పరిశీలనా గ్రంథములు

1. *Geography of Tamil Nadu* by Kumarasamy (2018), Varthamana Publication, T. Nagar, Chennai
2. *Manoramma Year book 2018*
3. *Statistical Hand Book of Tamil Nadu (2016). Department of Economics and Statistics, Government of Tamil Nadu, Chennai.*
4. *Mathew, M. (2018). Manorama Yearbook – 2018 (English Version), Manorama Company Ltd., Kottayam.*

అంతర్జాల వనరులు

1. http://www.tn.gov.in/ta/Tamil Nadustate
2. http://www.environment.tn.nic.in/
3. http://agritech.tnau.ac.in/
4. http://www.fisheries.tn.gov.in/
5. https://www.census2011.co.in/census/state/tamil+nadu.html

10th_Geography_Unit 07.indd 247 08-02-2023 13:11:04

A-Z పదకోశము

వెనుక జలాలు – ప్రవాహములచే నెట్టబడుచున్నప్పటికిని, సముద్రమును చేరక ఒకే ప్రదేశమున స్థిరపడిన నదీ ప్రవాహ భాగము.

అఖాతము – విశాలమైన సముద్రము యొక్క నేల భాగము సన్నటి ఇరుకైన నేలను మూడువైపులా నీటితో ఆవరించిన భాగము.

తీరం – సముద్రమును ఆనుకొని ఇసుక మరియు గులకరాళ్ళతో నిండిన ఒడ్డు ప్రాంతం.

భాంగర్ – ప్రవాహస్థాయికంటే 30 మీటర్ల ఎత్తులో కాననగు పురాతన ఒండ్రు నిక్షేపాలు.

జీవ వాయువు – మొక్కలు మరియు జంతు శిథిలాల నుండి వెలువడు మీథేన్ మరియు కార్బన్‌డైయాక్సైడ్.

జనసాంద్రత – ఒక చదరపు కి,మీ ప్రాంతమందు నివసించు ప్రజలసగటు రేటు.

వాణిజ్య పంటలు – లాభ దృష్టితో సాగుబడిచేయు పంటలు.

నదీశాఖ – ఒక ప్రధాన నది నుండి వేరుపడి, ఆ ప్రవాహమును సముద్రము లేదా సరస్సుకు చేర్చు ఒక నదీశాఖ.

తుఫాను – అల్ప పీడనం రూపొందిన ప్రాంతాన్ని ఆవరించియున్న వాయుమండలం ద్వారా రూపొందు గాలివాన / తుఫాను

అంతర్వేది – రెండు నదుల మధ్య గల భూభాగము

జలాశయం – నీటి పారుదల, విద్యుదుత్పత్తి కొరకు ప్రవాహ జలాలను సేకరించి ఉంచు నిర్మాణం.

కరువు – ఒక ప్రాంతములో సగటు కంటే తక్కువ వర్షపాతము నమోదుకావడం ద్వారా నీటి కొరతను ఏర్పరచు ప్రకృతి సిద్ధమైన విపత్తు.

ఆర్థిక కార్యకలాపములు – ఒక సమాజములోని అన్ని స్థాయిలలో వస్తువులు మరియు సేవల ఉత్పత్తి, పంపిణీ మరియు వినియోగమునకు సంబంధమున్న కార్యకలాపములు.

జీవ విశిష్టత – ఒక దేశం లేదా ఒక ద్వీపం వంటి నిర్దిష్ట ప్రదేశానికి చెందిన భౌగోళిక లక్షణాలను కలిగియున్న జీవజాతుల సమూహం.

నదీ ముఖద్వారం– నది ప్రవాహమును సముద్రములోనికి చేర్చునట్టి ప్రాంతం.

ఎగుమతులు – ఒక దేశము నుండి మరియొక దేశమునకు రవాణా చేయబడు వస్తువులు మరియు సరుకులు.

వరద – నదీ తీరాన్ని దాటి పెద్ద మొత్తములో నీరు బయలు ప్రాంతానికి ప్రవహించుట.

విదేశీ ద్రవ్యమారకం – రెండు దేశముల మధ్య జరుగు ద్రవ్యమారకం. ఆ దేశముల యొక్క బంగారం లేదా ద్రవ్య చలామణి అవసరము లేకుండా మధ్యేమార్గముగా ఉపయోగించు వర్తక వస్తువు.

శిలాజ ఇంధనము – పురాతన వృక్ష మరియు జంతు శిథిలాలు శక్తి వనరులుగా మార్పు చెందుట. ఉదా॥ నేల బొగ్గు, సహజ వాయువు, సహజ నూనెలు.

నౌకాశ్రయం – సముద్రతీరమున నౌకలను నిలిపి ఉంచు ప్రాంతం. ఇది ఇతర దేశములతో ఎగుమతి మరియు దిగుమతి సౌకర్యములకు ఉపయోగపడును.

కనుమ – పర్వత సరళి లేక ఏటవాలు ప్రాంతము. ఇది నదీ మార్గమును కొనసాగించును.

దిగుమతులు – వస్తువులను ఇతర దేశముల నుండి మన దేశమునకు కొనుగోలు చేసి తెప్పించుట.

నీటి పారుదల – కృత్రిమ పద్ధతుల ద్వారా పంట పొలాలకు నీటిని సరఫరా చేయుట.

ఖదర్ – ప్రతి సంవత్సరము వరదల ద్వారా లోయ ప్రాంతములలో చేరునట్టి క్రొత్త ఒండ్రుమన్ను నిక్షేపాలు.

కొండచరియలు జారుట – అధిక సంఖ్యలో శిలలు హఠాత్తుగా కొండ నుండి క్రిందికి జారుట.

అక్షరాస్యులు – వ్రాయగల మరియు చదువగల సామర్థ్యము కలిగియుండు ప్రజలు.

నిక్షాళన – వర్షాకాలములో నీరు నేల పొర నుండి ప్రవహించునపుడు, ఖనిజాలు వడపోయబడుట వలన మన్ను నిస్సారవంతముగా యుండుట.

అక్షాంశ రేఖ – భూగోళ నమూనాపై, భూ మధ్యరేఖకు సమాంతరముగా తూర్పు నుండి పశ్చిమమునకు గీయబడిన ఊహారేఖ.

దీర్ఘాంశ రేఖ – భూగోళ నమూనాపై ఉత్తర, దక్షిణ ధ్రువములను కలుపుతూ నిలువుగా గీయబడిన ఊహారేఖ.

మడ అడవులు – ఎల్లప్పుడూ పచ్చదనముతో ఉండు అడవులు. ఇవి ఉష్ణమండల మరియు ఉప ఉష్ణమండల, సముద్రతీర ప్రాంతములలో కనిపించును.

మాంచెష్టర్ (వస్త్ర రాజధాని) – ఇంగ్లాండుకు వాయువ్య దిశలో యున్న పరిశ్రమల నగరము మరియు మెట్రో పాలిటన్ జిల్లా అగును. ఇక్కడ ప్రత్తి, లెనిన్, బల్లపై పరచు వస్త్రములు గృహములలోనే తయారుచేయుదురు.

వాతావరణశాస్త్రము – వాతావరణము నందలి పలు అంశములను, వాతావరణ హెచ్చరికలను గురించి అధ్యయనంచేయు శాస్త్రం.

10th_Geography_Unit 07.indd 248 08-02-2023 13:11:04

ఖనిజము – సహజముగా ఏర్పడిన అసేంద్రియ ఘనపదార్థం.

మిశ్రమ వ్యవసాయము – ఒక నిర్దిష్ట ప్రదేశములో పంటల సాగుబడితో పాటు పశుపోషణను కొనసాగించు వ్యవసాయ పద్ధతి.

ఋతుపవనము – నిర్దిష్ట కాలమునందు వీచు వర్షాధార గాలులు.

బహుళార్థక ప్రాజెక్టు – అనేక ప్రయోజనములను ఉద్దేశించి నదులకు అడ్డముగా కట్టబడిన ఆనకట్టలు.

సహజవనరులు – ప్రకృతి నుండి సహజముగా లభించు పదార్థములు. ఇవి ఆర్థిక లబ్ధికి తోడ్పడును.

స్వేచ్ఛా అడవులు – పందిరి వలె దట్టమైన అడవులు 10% నుండి 40% వరకు భూభాగమును ఆవరించియుండుట.

జీవనదులు – శాశ్వతమైన నీటి ఆధారమును కలిగియుండి, ఎల్లప్పుడూ నీటితో ప్రవహించు నదులు.

మైదానాలు – సమతలమైన మరియు విశాలమైన చదునుగా నుండు భూభాగము.

అభయారణ్యము – ఒక నిర్దిష్ట అడవి ప్రాంతమును అధికార పూర్వకమైన భారతీయ అటవీ శాఖ చట్టము లేదా రాష్ట్ర అటవీ చట్టములు రక్షించును. ఇందులో అనుమతించబడిన చర్యలు తప్ప ఇతరత్రా అన్ని చర్యలు నిషేధింపబడినవి.

జలాశయాలు – నీటి సరఫరాకు మూలాధారమైన అతిపెద్ద సహజ లేక కృత్రిమ సరస్సు.

అవక్షేప శిలలు – శిథిల పదార్థములు భూమి మీద నిక్షేపించినపుడు ఏర్పడు శిలలు.

లింగ నిష్పత్తి – ప్రతి వెయ్యి మంది పురుషుల నిష్పత్తిలో స్త్రీల సంఖ్య లెక్కింపు.

మన్ను – ఇది భూమి పైభాగమును కప్పబడిన పొర. ఇది ఖనిజములతోను, వృక్ష జంతు సంబంధ పదార్థములతోను, సజీవులతోను మరియు నీటితోను నిండియుండును.

నేల పరిరక్షణ – నీరు మరియు గాలి వలన సంభవించు మట్టికోతను నివారించుట, భూసారమును కాపాడుట.

సౌరశక్తి – సూర్యుని నుండి వెలువడిన కిరణములు విద్యుత్ శక్తిగా మార్చుట.

తోట పంటల వ్యవసాయము – ఎక్కువ విస్తీర్ణములో ఒకే పంట మాత్రమే సక్రమైన పద్ధతిలో సాగుబడి చేయుట. ఉదా॥ కాఫీ, తేయాకు, రబ్బరు మొదలగునవి.

పీఠభూమి – అధిక విస్తీర్ణము కలిగిన ఎత్తైన మరియు చదునైన భూభాగము

జనాభా – ఒక దేశములోగాని, ప్రాంతములోగాని లేక స్థలములోగాని నివసించు మొత్తము ప్రజల సంఖ్య.

జనాభా గణనము – ఒక నిర్దిష్ట వ్యవధిలో ప్రజల యొక్క ఆర్థిక మరియు సాంఘిక అంశములను గురించి అధికార పూర్వకంగా గణనము చేయుట.

జనసాంద్రత – ఒక చదరపు కి.మీ ప్రాంతములో నివసించు ప్రజల సరాసరి లెక్కింపు.

ఓడరేవు – వాణిజ్యము కొరకు నౌకాశ్రయములో ఉన్న ఓడలలోని వస్తువులను నింపుట, దింపుట మరియు నిలువచేయు సముద్రతీర ప్రాంతం.

మతము – ప్రత్యేక నమ్మకము మరియు ఆరాధన పద్ధతులు కలిగిన వ్యవస్థ.

ప్రదేశం – ప్రపంచం లేదా దేశంలోని ఒక నిర్ణీత భూభాగము. శాశ్వత సరిహద్దులు లేనిది.

ఉపఖండము – ఒక ఖండము కలిగియుండవలసిన అన్ని లక్షణాలను కలిగియుండి, ఖండానికి దూరంగా అమరియున్న విశాలమైన భూభాగమునకు "ఉప ఖండం" అని పేరు.

ప్రామాణిక కాలం– ఒక దేశము యొక్క కేంద్ర రేఖాంశకాలము ఆధారంగా చేసుకొని ఆ దేశము యొక్క ప్రామాణిక కాలమును లెక్కింతురు.

ఉష్ణమండల చక్రవాకము – ఉష్ణమండలంలో ఏర్పడు చక్రవాకములు. ఇవి భూభ్రమణము వలన సుడిగాలులుగా మారును.

ఉష్ణవిద్యుచ్ఛక్తి కేంద్రము – నేలబొగ్గు మరియు ఇంధనముల ద్వారా విద్యుత్‌శక్తిని ఉత్పత్తి చేయుట.

ఉపనది – ప్రధాన నదిలో కలిసే ఒక చిన్న నీటి శాఖ.

జీవనాధార సాంద్ర వ్యవసాయము – ఈ రకపు వ్యవసాయములో ఉత్పత్తి చేయబడిన వాటిలో కొంతభాగము కుటుంబమునకు వినియోగించి, తక్కిన భాగము విక్రయ కేంద్రములలో విక్రయింపబడును.

అవిభాజక అడవులు – రిజర్వు అడవులు లేక రక్షిత అడవుల జాబితాలో చేర్చబడని అడవి ప్రాంతము.

వరల్డ్ హెరిటేజ్ సైట్ – [ప్రపంచ వారసత్వ ప్రదేశం]: జన్యు పునరుత్పత్తి వనరులు రక్షింపబడు ప్రధాన పర్యావరణ వ్యవస్థను యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశమందురు. ఇందు పర్యవేక్షణ, పర్యావరణ వ్యవస్థపై పరిశోధన మరియు శిక్షణా చర్యలను చూడవచ్చును.

జలసంధి – రెండు సముద్రాలు లేదా జల ప్రవాహాలను ఒకటిగా చేర్చునట్టి సన్నని నీటి ప్రవాహ శాఖ.

10th_Geography_Unit 07.indd 249 08-02-2023 13:11:04

పౌరశాస్త్రం

అధ్యాయం - 1

భారత రాజ్యాంగము



అభ్యసన లక్ష్యాలు

- భారత రాజ్యాంగ నిర్మాణమును గూర్చి తెలుసుకొనుట.
- భారత రాజ్యాంగం యొక్క విశిష్ట లక్షణాలను గూర్చి తెలుసుకొనుట.
- ప్రాథమిక హక్కులు మరియు ప్రాథమిక విధులను గూర్చి అర్థం చేసుకొనుట.
- ఆదేశ సూత్రములను గూర్చి తెలుసుకొనుట.
- కేంద్ర – రాష్ట్ర సంబంధాలు మరియు అత్యవసర పరిస్థితులను గురించి అవగాహన పొందుట.

6PQZ5

పరిచయం

ఒక దేశము యొక్క పరిపాలన ఏ ప్రాథమిక సూత్రాల ఆధారంగా పనిచేస్తున్నదో దానిని ప్రతిబింబించే ప్రాథమిక చట్టమే రాజ్యాంగము. ఇది ఒక దేశము యొక్క అభివృద్ధికి వెన్నెముక వంటిది. రాజ్యాంగం అను భావన మొట్టమొదటగా అమెరికా సంయుక్త రాష్ట్రాలలో ఉద్భవించినది.

1.1 రాజ్యాంగము - అవశ్యకత

అన్ని ప్రజాస్వామ్య దేశాలు తమ పరిపాలన కొరకు ఒక రాజ్యాంగమును కలిగియున్నాయి. ఒక దేశము యొక్క పౌరులు జీవించడానికి అనుకూలమైన విధంగా, పలు ప్రాథమిక లక్ష్యాలతో రాజ్యాంగం సంబంధం కలిగి ఉంది. మన సమాజము యొక్క ప్రాథమిక స్వభావమును రాజ్యాంగం తెలియజేస్తుంది.

1.2 భారత రాజ్యాంగం - నిర్మాణము

క్రీ.శ. 1946 సం॥లో క్యాబినెట్ మిషన్ ప్రణాళిక ద్వారా భారతీయ రాజ్యాంగ నిర్మాణ సభచే రాజ్యాంగం తయారుచేయబడినది. ఈ సభలో 292 ప్రాదేశిక ప్రతినిధులు, 93 మంది రాష్ట్ర ప్రతినిధులు; బెలూచిస్తాన్ తరపున ఒకరు, మరియు ప్రధాన రాష్ట్రాల కమిషనర్‌లు ముగ్గురు కలిపి మొత్తం 389 ప్రతినిధులు ఉండిరి. రాజ్యాంగ పరిషత్తు మొదటి సమావేశం 1946 సం॥ డిసెంబరు 9వ తేదీన జరిగింది. ఈ సభ యొక్క తాత్కాలిక అధ్యక్షుడుగా వయస్సులో పెద్దవాడైన డా॥ సచ్చిదానంద సిన్హా ఎన్నిక చేయబడ్డారు. భారత రాజ్యాంగం నిర్మాణం కోసం సమావేశములు జరుగుతున్నప్పుడే అతడు మరణించిన కారణంగా డా॥ రాజేంద్ర ప్రసాద్ భారత రాజ్యాంగ కమిటీ అధ్యక్షుడిగాను, H.C ముఖర్జీ మరియు V.T కృష్ణమాచారి ఉపాధ్యాక్షులుగాను ఎన్నిక చేయబడ్డారు. రాజ్యాంగ నిర్మాణ సభ సమావేశాలు 11 విడతలలో 166 దినములు జరిగింది. ఈ సమావేశాలలో 2,473 సవరణలు చేయాలని నిర్ణయించిరి. అందులో కొన్ని ఆమోదించబడినవి. పలు నిర్మాణ సంఘాల ద్వారా భారత రాజ్యాంగ ముసాయిదా నిర్మాణం జరిగింది. డా॥ బి.ఆర్. అంబేద్కర్ అధ్యక్షతలో భారత రాజ్యాంగ ముసాయిదా నిర్మాణం చేయబడింది. అందువలన, అతడు **భారత "రాజ్యాంగ పిత"** అని పిలువబడుతున్నారు.



డా॥ బి.ఆర్. అంబేద్కర్

10th_Civics_Unit 01.indd 251 24-01-2023 15:28:03

భారత రాజ్యాంగ రచన చేయబడిన తర్వాత ఇది ప్రజలు, పత్రికలు, ప్రాదేశిక శాసనసభలు మొదలగు వారి ద్వారా చర్చించబడింది. రాజ్యాంగ ప్రవేశిక, 22 భాగాలు, 395 అధికరణాలు, మరియు 8 షెడ్యూళ్ళు కలిగిన భారత రాజ్యాంగం 1949 సం॥న నవంబరు 26వ తేదీన ఆమోదించబడింది. 1950 సం॥ జనవరి 26వ తేదీ నుండి భారత రాజ్యాంగం అమలులోకి వచ్చింది. ఈ దినమునే మనం ప్రతీ సంవత్సరం **"గణతంత్ర దినంగా"** జరుపుకొంటున్నాము.

OFT49

మీకు తెలుసా?

ప్రేమ్‌బెహారీ నరేన్ రైజాడా అనునతని స్వహస్తాల ద్వారా భారత రాజ్యాంగం ఇటాలిక్ శైలిలో లిఖించబడినది.

1.3 భారత రాజ్యాంగం – విశిష్ట లక్షణాలు

- ప్రపంచంలో గల అన్ని లిఖిత రాజ్యాంగాల కంటే మిక్కిలి పెద్దది.
- ఇందులోని చాలా భావనలు పలు విదేశీ రాజ్యాంగాల నుండి గ్రహింపబడినవి.
- ఇది పాక్షిక దృఢత్వము, పాక్షిక సరళత్వము కల్గిన రాజ్యాంగము.
- ఇది సమాఖ్య ప్రభుత్వ వ్యవస్థను (కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు) రూపొందించుచున్నది.
- భారతదేశాన్ని ఒక లౌకిక దేశంగా రూపొందించియున్నది.
- స్వయం ప్రతిపత్తి కలిగిన న్యాయశాఖను ప్రసాదించినది.
- 18 సం॥ నిండిన పౌరులందరికీ సమానంగా సార్వజనీక వయోజన ఓటు హక్కును ప్రసాదించింది. ఎలాంటి వివక్షతలకు, పక్షపాతాలకు అవకాశం లేకుండా ఓటు హక్కు కల్పించబడింది.

1.4 ప్రవేశిక (Preamble)

ప్రవేశిక అను పదము రాజ్యాంగమునకు పరిచయము లేదా ముందుమాట అను అర్థమును తెల్పుచున్నది. ఇది రాజ్యాంగం యొక్క ఆదర్శాలు, ప్రాథమిక లక్ష్యాలు, ఉద్దేశాలు, మరియు లక్ష్యాలను, సంక్షిప్తం లేదా సమగ్ర సారాంశాన్ని తెలియజేయును. అత్యంత ప్రాముఖ్యత కలిగినందున రాజ్యాంగ ప్రవేశికను రాజ్యాంగం యొక్క ఆత్మ (key to the Constitution) అని అంటారు.

క్రీ.శ. 1947 సం॥ జనవరి 22వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాణ సభ ద్వారా ఆమోదించబడిన జవహర్‌లాల్ నెహ్రూ ఆశయాలకు అనుగుణంగా రాజ్యాంగ ప్రవేశిక పొందుపరచబడింది. ప్రవేశిక 1976 సంవత్సరం 42వ రాజ్యాంగ సవరణ ద్వారా సవరించబడినది. తద్వారా సామ్యవాదం, లౌకికత్వము, సమగ్రత అను మూడు కొత్త పదాలు పొందుపరచబడినాయి. **"సార్వభౌమాధికార, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర రాజ్యం"** అను పదాలతో భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రారంభమగును. భారత పౌరులందరికీ సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయాన్ని కల్పించుటయే దీని లక్ష్యము.

మీకు తెలుసా?

1789వ సంవత్సరంలో జరిగిన ఫ్రెంచి విప్లవం యొక్క ప్రధాన నినాదాలు స్వేచ్ఛ, సమానత్వం మరియు సౌభ్రాతృత్వం. భారత రాజ్యాంగ ప్రవేశికలో ఈ మూడింటికీ ప్రాముఖ్యత ఇవ్వబడింది.

1.5 పౌరసత్వం

సిటిజన్ (Citizen) అను ఆంగ్ల పదం సివిస్ అను లాటిన్ పదం నుండి ఉద్భవించింది. దీనికి "ఒక నగర పరిపాలనలో జీవించేవారు" అని అర్థం. భారత రాజ్యాంగం, దేశ పౌరులందరికీ ఒకే విధమైన ఏక పౌరసత్వాన్ని ప్రసాదించినది. భారత రాజ్యాంగ విభాగం II లోని 5 నుండి 11 వరకు గల అధికరణలు పౌరసత్వాన్ని గురించి వివరించుచున్నవి.

పౌరసత్వ చట్టం (1955)

భారత రాజ్యాంగ చట్టం అమలుకు వచ్చిన తర్వాత1955లో రూపొందింపబడిన పౌరసత్వ చట్టం, పౌరసత్వం పొందడం మరియు పౌరసత్వం కోల్పోవడం వంటి విషయముల గురించి తెలియజేస్తుంది. ఈ చట్టము రాజ్యాంగ సవరణ ద్వారా 9 సార్లు సవరణ చేయబడింది.

పౌరసత్వం పొందుట

పౌరసత్వ చట్టం – 1955 ప్రకారం, పౌరసత్వాన్ని క్రింది ఏదేని ఒక మార్గం ద్వారా పొందవచ్చు.

1. **పుట్టుక ద్వారా:** 1950వ సంవత్సరం జనవరి 26వ తేదీ గానీ లేదా అటు తర్వాత గానీ భారతదేశంలో పుట్టిన ప్రజలందరిని భారతీయ పౌరులుగా భావిస్తారు.

10th_Civics_Unit 01.indd 252 24-01-2023 15:28:03

2. **వంశపారంపర్యంగా:** 1950 వ సంవత్సరం జనవరి 26న గానీ లేదా ఆ తర్వాత గానీ ఇతర దేశాలలో జన్మించిన ఒక వ్యక్తి యొక్క తండ్రి (అతడు జన్మించునపుడు) భారత పౌరుడు అయినచో ఆ వ్యక్తి వంశ పారంపర్యం ప్రాతిపదికన భారతీయ పౌరసత్వాన్ని పొందవచ్చును.

3. **నమోదు చేయడం వలన:** ఒక వ్యక్తి సరియైన ఆధారాలను నమోదు చేయడం ద్వారా భారతీయ పౌరసత్వాన్ని పొందవచ్చును.

4. **ప్రాకృతిక సిద్ధి ద్వారా:** ఒక విదేశీయుడు, భారత ప్రభుత్వానికి ప్రాకృతిక సిద్ధి (సహజ హక్కు) ద్వారా పౌరసత్వానికి విన్నవించి అతడు భారతీయ పౌరసత్వాన్ని పొందవచ్చును.

5. **ప్రాదేశిక విలీనం ద్వారా:** ఇతర దేశాల భూభాగం / ప్రదేశాలను భారతదేశంలో విలీనం చేయునట్టి పరిస్థితిలో, ఆ దేశం యొక్క పౌరులను భారత పౌరులుగా భావించి, వారికి భారతీయ పౌరసత్వం ఇవ్వబడును.

పౌరసత్వం కోల్పోవడం

పౌరసత్వ చట్టం 1955 – ప్రకారం ఒకరు తన పౌరసత్వాన్ని, చట్ట ప్రకారం లేదా రాజ్యాంగం ప్రాధాన్యత ప్రకారం పొంది ఉంటే ఆ పౌరసత్వాన్ని మూడు కారణాల వలన కోల్పోవును. అవి: i) వదులుకోవడం ii) రద్దుకావడం iii) కోల్పోవుట.

1. ఒక పౌరుడు స్వయంగా తన పౌరసత్వాన్ని వదులుకున్నపుడు పౌరసత్వం కోల్పోవును.
2. వేరొక దేశంలో పౌరసత్వాన్ని పొందునపుడు, యధాలాపంగా పౌరసత్వం రద్దయిపోవును.
3. ప్రాకృతిక సిద్ధిత్వ పౌరసత్వం, మోసం చేసి పౌరసత్వాన్ని పొందడం, తప్పుగా ప్రతినిధిత్వాన్ని ఇచ్చినవారు, నిజాలను దాచినవారు, శత్రు దేశంతో వ్యాపారం చేసేవారు లేదా రెండు సంవత్సరముల కాలం జైలు శిక్ష అనుభవించిన వారు కేంద్ర ప్రభుత్వం దోషిగా నిర్ధారించిన సందర్భంలో, పౌరసత్వాన్ని కోల్పోవుదురు.

1.6 ప్రాథమిక హక్కులు

భారత రాజ్యాంగంలో మూడవ విభాగంలో 12 నుండి 35 వరకు గల అధికరణలు ప్రాథమిక హక్కులను గురించి తెలియజేస్తాయి. రాజ్యాంగ నిర్మాతలు అమెరికా సంయుక్త రాష్ట్రముల రాజ్యాంగంలో గల ప్రాథమిక హక్కులను ఆదర్శంగా తీసుకొని మొదటగా భారతీయ రాజ్యాంగం నందు ఏడు ప్రాథమిక హక్కులను కల్పించారు. అయితే ప్రస్తుతం ఆరు ప్రాథమిక హక్కులు మాత్రమే ఉన్నవి. భారత రాజ్యాంగం విభాగం III భారతదేశం యొక్క 'మాగ్నాకార్టా' అని పిలువబడుచున్నది. భారతదేశంలో నివసించు ప్రజలు అందరికి ప్రాథమిక హక్కులు సార్వజనీనమైనవి. కొన్ని ప్రాథమిక హక్కులు భారతీయ పౌరులకు మాత్రమే వర్తించును.

రాజ్యాంగ పరిహార హక్కు (అధికరణం 32)

న్యాయస్థాన ఆమోద ముద్ర ద్వారా వ్రాతపూర్వకంగా వెలువరించు శాసనము లేదా చట్టమును "రిట్" అంటారు. ఇది కొన్ని చట్టాలను అమలు కాకుండా నిలుపుదల చేయడానికి, న్యాయస్థానం ద్వారా విడుదల చేయు ఆదేశం లేదా ఆజ్ఞ. సర్వోన్నత న్యాయస్థానము మరియు ఉన్నత న్యాయ స్థానములు రెండూ కూడా 'ఐదు' రకాల 'రిట్లను' విడుదల చేయు అధికారము కలిగి ఉన్నవి. ఈ విధంగా ప్రజల హక్కులకు రక్షణ కల్పించడం వలన సర్వోన్నత న్యాయస్థానమును "రాజ్యాంగ సంరక్షణకర్త" గా పిలుస్తారు. డా॥ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలోని అధికరణం 32 ను భారతీయ 'రాజ్యాంగం యొక్క హృదయము మరియు ఆత్మగా' వర్ణించెను.

(అ) హెబియస్ కార్పస్ : చట్టానికి విరుద్ధంగా ఒక వ్యక్తిని ఖైదు చేయడం నుండి ఇది రక్షించును.

(ఆ) మాండమస్ : విన్నపం చేసిన వ్యక్తి, చట్ట సహకారంతో తమ విన్నపానికి సంబంధించిన పనిని సంబంధిత శాఖ నుండి సాధించుకొనుటకు వీలవుతుంది.

(ఇ) ప్రొహిబిషన్: దిగువ న్యాయస్థానం తన యొక్క పరిధికి మించి అధికారాన్ని చెలాయించడాన్ని నిరోధించును.

(ఈ) సెర్షియోరరి : ఉన్నత న్యాయస్థానం, ఆధారాలను న్యాయమైన పరిశీలనకు, తనకో లేదా సంబంధిత అధికారులకో వివరాలను పంపించమని దిగువ న్యాయస్థానములకు ఇచ్చే ఆదేశం అగును.

(ఉ) కోవారెంటో: ఈ రిట్టు చట్టమునకు వ్యతిరేకముగా ప్రభుత్వ కార్యాలయంలో అధికారమును చలాయించడాన్ని నిరోధించును.

ప్రాథమిక హక్కులను నిలుపుదల చేయడం

భారత రాజ్యాంగ అధికరణం 352 ప్రకారం రాష్ట్రపతి అత్యవసర పరిస్థితిని ప్రకటించినపుడు భారత రాజ్యాంగ అధికరణం 19 ప్రకారం ప్రసాదించిన స్వాతంత్ర్యం నిలుపుదల చేయబడుతుంది. ఇతర ప్రాథమిక హక్కులను రాష్ట్రపతి కొన్ని ప్రత్యేక చట్టముల ద్వారా నిలుపుదల చేయవచ్చు. రాష్ట్రపతిచే అమలు చేయబడిన ఈ చట్టములు పార్లమెంటు చేత ఖచ్చితంగా ఆమోదింపబడాలి.

10th_Civics_Unit 01.indd 253 24-01-2023 15:28:03

I. సమానత్వపు హక్కు



అధికరణం 14 - చట్టం ముందు అందరూ సమానం.

అధికరణం 15 - మతం, వర్గం, లింగ, జాతి మరియు జన్మస్థలం ప్రాతిపదికగా గల పక్షపాతాన్ని నిషేధించుట.

అధికరణం 16 - ప్రభుత్వ ఉపాధి కల్పనలో అందరికీ సమాన అవకాశాలు కల్పించుట.

అధికరణం 17 - అంటరానితనం నిషేధం.

అధికరణం 18 - సైనిక మరియు విద్య సంబంధ విషయాల్లో తప్ప ఇతర బిరుదులను తొలగించుట.

II. స్వాతంత్ర్యపు హక్కు



అధికరణం 19 - వాక్ స్వాతంత్ర్యం, భావ వ్యక్తీకరణ, సంఘాల ఏర్పాటు, సమావేశాల నిర్వహణ, వలస, నివాస స్థలం మరియు ఇష్టమైన వృత్తిని చేపట్టు హక్కు.

అధికరణం20 - అభియోగం మోపబడిన వ్యక్తి శిక్ష నుండి భద్రత పొందు హక్కు.

అధికరణం 21 - జీవించడానికి మరియు స్వతంత్రంగా జీవనం గడుపుటకు రక్షణ కల్పించు హక్కు.

అధికరణం 21A - ప్రాథమిక విద్యను పొందు హక్కు.

అధికరణం 22 - పలు కేసులలో ఖైదు చేయబడి జైలులో ఉంచినపుడు, వారికి రక్షణ కల్పించే హక్కు.

III. దోపిడీని నిరోధించే హక్కు



అధికరణం 23 - నిర్బంధంగా పని చేయించడం, బానిసత్వం మరియు మానవ అక్రమ రవాణాను అరికట్టుట.

అధికరణం 24 - పరిశ్రమలు మరియు ఆపదను కలిగించే స్థలాలలో బాలకార్మికులను ఉపయోగించడాన్ని నిషేధించడం.

IV. మత స్వాతంత్ర్యపు హక్కు



అధికరణం 25 - తనకు ఇష్టం ఉన్న మతంలో చేరడానికి, అనుసరించడానికి, మత ప్రచారానికి హక్కు కల్పించడం.

అధికరణం 26 - మతానికి సంబంధించిన వివాదాలను పరిష్కరించుకొను హక్కు.

అధికరణం 27 - ఏ మతమునైనా వ్యాప్తి చేసుకోవడానికి పన్ను వసూలు చేయడాన్ని నిరోధించే హక్కు.

అధికరణం 28 –మతానికి సంబంధించిన విద్యాసంస్థలలో జరిగే ప్రార్థన మరియు సూచనలు, సలహాలు ఇచ్చు సందర్భాలలో పాల్గొనకుండా ఉండే హక్కు.

V. విద్య - సాంస్కృతిక హక్కు



అధికరణం 29 - అల్పసంఖ్యాక వర్గాల భాష మరియు ఆచార వ్యవహారాలను సంస్కృతిని కాపాడే హక్కు.

అధికరణం 30 - అల్ప సంఖ్యాక వర్గాల విద్యా సంస్థలను స్థాపించి, నిర్వహించు హక్కు.

VI. రాజ్యాంగ పరిహార హక్కు



అధికరణం 32 - ఒక వ్యక్తి యొక్క ప్రాథమిక హక్కులకు భంగం కలిగినపుడు, న్యాయస్థానానికి వెళ్ళి వాటిని కాపాడుకొను హక్కును కల్పిస్తున్నది.

మీకు తెలుసా?

1978వ సంవత్సరం 44వ రాజ్యాంగ సవరణ ప్రకారం ప్రాథమిక హక్కుల నుండి ఆస్తి హక్కు **(అధికరణం 31)** ను తొలగించారు. ఇది భారత రాజ్యాంగం భాగం XII అధికరణం 300-A క్రింద వారసత్వ హక్కు మాత్రమే అని గుర్తించబడింది.



ఈ చిత్రాలు ఎలాంటి ప్రాథమిక హక్కుల ఉల్లంఘనను తెలియజేయుచున్నవి?

10th_Civics_Unit 01.indd 254 24-01-2023 15:28:03

ప్రాథమిక హక్కులకు, ఆదేశ సూత్రాలకు మధ్యగల భేదాలు

ప్రాథమిక హక్కులు	ఆదేశ సూత్రాలు
ఇవి అమెరికా సంయుక్త రాష్ట్రాల రాజ్యాంగము నుండి తీసుకొనబడినవి.	ఇవి ఐర్లాండు దేశ రాజ్యాంగము నుండి తీసుకొనబడినవి.
ప్రభుత్వానికి కూడా ఈ హక్కులను కుదించుటకు లేదా తొలగించుటకు వీలుకాదు.	ఇవి ప్రభుత్వానికి కేవలం సూచనలుగా మాత్రమే ఉంటాయి.
వీటిని న్యాయస్థాన చట్టముల ద్వారా అమలు పరచ వచ్చును.	వీటిని ఏ న్యాయస్థానము ద్వారా నిర్బంధముగా అమలు చేయలేము.
వీటికి చట్టపరమైన ఆంక్షలు కలవు.	వీటికి నైతిక మరియు రాజకీయ ఆంక్షలు కలవు.
ఈ హక్కులు దేశంలో రాజకీయ ప్రజాస్వామ్యాన్ని బలపరుస్తాయి.	ఈ సూత్రాలను అమలు చేయునపుడు సామాజిక మరియు ఆర్థిక ప్రజాస్వామ్యానికి హామీ లభిస్తుంది.

1.7 ఆదేశ సూత్రములు

ఆదేశ సూత్రములు భారత రాజ్యాంగం విభాగం IV లో అధికరణం 36 నుండి 51 వరకు పొందుపరచబడినవి. రాజ్యాంగం ఆదేశ సూత్రములను ప్రత్యేకంగా వర్గీకరించ లేదు. అయినప్పటికీ వాటిలోని విషయములు మరియు మార్గదర్శకత్వం ఆధారంగా అవి మూడు విస్తృత భాగములుగా వర్గీకరించబడినవి. అవి సామ్యవాద, గాంధీజీ మరియు ఉదారవాద భావనలు. ఈ సూత్రాలు న్యాయస్థానాలచే అమలు చేయబడవు.

కాని ఇవి ఒక దేశ పరిపాలనకు అత్యంత ఆవశ్యకమైనవి. ప్రజల సాంఘిక సంక్షేమాన్ని ప్రోత్సహించడమే దీని ముఖ్య ఉద్దేశ్యము. డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఈ సూత్రములను భారత రాజ్యాంగము యొక్క ప్రత్యేకమైన నూతన లక్షణాలుగా వర్ణించారు.

మీకు తెలుసా?

2002 వ సంవత్సరములో చేయబడిన 86వ రాజ్యాంగ సవరణ ప్రకారము భారత రాజ్యాంగ 45వ అధికరణను సవరించి, అధికరణం 21 A నందు ప్రాథమిక విద్యను, ప్రాథమిక హక్కుగా చేర్చిరి. ఈ సవరణ ప్రకారం రాష్ట్ర ప్రభుత్వాలు పూర్వ బాల్య విద్యను 6 సంవత్సరాల వయస్సు పూర్తయ్యేవరకు పిల్లలందరికి అందజేయాలి.

1.8 ప్రాథమిక విధులు

భారత రాజ్యాంగములోని ప్రాథమిక విధులు పూర్వ సోవియట్ యూనియన్ (USSR) రాజ్యాంగము నుండి స్ఫూర్తిని పొందాయి. 1976వ సంవత్సరములో కాంగ్రెస్ పార్టీ సర్దార్ స్వరణ్ సింగ్ కమిటీని ఏర్పరచి ప్రాథమిక విధులను పరిశీలించుటకు సిఫారసు చేసింది. దీని ప్రకారం 1976వ సంవత్సరములో చేయబడిన 42వ సవరణ ద్వారా మన రాజ్యాంగములో కొన్ని ప్రాథమిక విధులు చేర్చబడినవి. ఈ సవరణ రాజ్యాంగ విభాగము IVA అనే ఒక కొత్త భాగమును చేర్చినది. ఈ క్రొత్త భాగము 51A అను ఒకే ఒక విభాగమును మాత్రమే కలిగియున్నది. ఇది మొట్టమొదటసారిగా పౌరుల పదకొండు ప్రాథమిక విధులను నిర్ధిష్ట చట్ట సారాంశముగా వివరించుచున్నది.

ప్రాథమిక విధుల జాబితా

(అ) భారతదేశములోని ప్రతి పౌరుడు రాజ్యాంగము, దాని ఆలోచనలు, సంస్థలు, జాతీయ గీతం, జాతీయ పతాకం, జాతీయ చిహ్నము మొదలగువాటిని గౌరవించుట.

(ఆ) స్వాతంత్ర్య పోరాటమునకు స్ఫూర్తిని ఇచ్చిన ఆలోచనలను స్మృతిలో ఉంచుకొని అనుసరించుట.

(ఇ) భారతదేశం యొక్క సార్వభౌమత్వమును, సమైక్యత మరియు సమగ్రతను రక్షించుట.



(ఈ)దేశాన్ని రక్షించడానికి మరియు జాతీయ సేవను అందించడానికి సిద్ధంగా ఉండాలి.

(ఉ) మత, భాష మరియు ప్రాంతీయ లేదా వర్గ వైవిధ్యాలను అధిగమించుట, మహిళలను గౌరవించుట మరియు రక్షణ కల్పించుట, భారత దేశ ప్రజలలో సహోదర భావమును పెంపొందించుట.

(ఊ) మన మిశ్రమ సంస్కృతి సాంప్రదాయాలకు విలువనిచ్చుట మరియు దానిని పరిరక్షించుట.

(ఋ) అడవులు, సరస్సులు, నదులు మరియు వన్యప్రాణులు వంటి సహజ పర్యావరణాన్ని రక్షించుట, మెరుగు పరచుట మరియు ఆ జీవులపై కరుణ కలిగియుండుట.

(ౠ) శాస్త్రీయ దృక్పథం, మానవతావాదం, పరిశోధనా భావన మరియు సంస్కరణలను అభివృద్ధి పరచుట.

(ఎ) హింసను విడనాడుట మరియు ప్రజల ఆస్తులను పరిరక్షించుట.

(ఏ) వ్యక్తిగత మరియు సామూహిక కార్యకలాపాలలో సమర్థవంతంగా పాల్గొనుట తద్వారా దేశము యొక్క

10th_Civics_Unit 01.indd 255 24-01-2023 15:28:04

అత్యున్నత ప్రయత్నాలు మరియు సాధనలు నిలకడగా వృద్ధి సాధించుట.

(ఐ) 6 నుండి 14 సంవత్సరముల వయస్సు వరకు గల పిల్లలందరికీ విద్యను అందించే అవకాశము కల్పించుట. (2002 లో 86 వ రాజ్యాంగ సవరణ అధికరణం 51A(k) ప్రకారము 11వ ప్రాథమిక విధి పరిచయము చేయబడినది. ఈ విభాగము ప్రకారము భారతదేశ పౌరులందరూ లేదా తల్లిదండ్రులు 6 నుండి 14 సంవత్సరముల వయస్సు గల తమ పిల్లలు అందరికీ విద్యను పొందే అవకాశాన్ని కల్పించవలయును).

1.9 కేంద్ర - రాష్ట్ర సంబంధాలు

శాసన సంబంధాలు

కేంద్ర పార్లమెంటు, భారతదేశం అంతటా లేదా భారతదేశంలోని ఏదేని ప్రదేశమునకును చట్టం చేసే అధికారము కలిగి ఉన్నది. ఇది భారతదేశంలోని రాష్ట్రాలకు మాత్రమే కాక కేంద్రపాలిత ప్రాంతాలకు కూడా వర్తించును. భారత రాజ్యాంగం యొక్క 7వ షెడ్యూల్డ్‌లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు అధికార విభజనను గురించి తెలుపుతుంది. అవి కేంద్ర జాబితా, రాష్ట్ర జాబితా, ఉమ్మడి జాబితాగా వరుసగా 97, 66, 47 గా పొందుపరచబడి ఉన్నవి. కేంద్ర ప్రభుత్వానికి సంబంధించిన శాసనాధికారాన్ని పార్లమెంటు కలిగి ఉన్నది. రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన జాబితాలో చట్టం చేయు ప్రత్యేక అధికారము రాష్ట్ర శాసనసభకు కలదు. పార్లమెంటు మరియు రాష్ట్రాలు శాసన సభలకు ఉమ్మడి జాబితాలో గల శాఖల మీద చట్టం చేయు అధికారము కలదు. అయితే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉమ్మడి జాబితాలో గల శాఖల గురించి చట్టాలను చేయునపుడు సమస్యలు కలిగినచో కేంద్ర ప్రభుత్వం చేయు చట్టమే తుది చట్టమగును.

మీకు తెలుసా?

కేంద్ర ప్రభుత్వ జాబితాలో 100 అంశాలు, రాష్ట్ర ప్రభుత్వ జాబితాలో 61 అంశాలు మరియు ఉమ్మడి జాబితాలో 52 అంశాలు పొందుపరచబడినవి. 1976 వ సంవత్సరం చేయబడిన 42వ రాజ్యాంగ సవరణ రాష్ట్ర జాబితా నుండి 5 అంశాలు ఉమ్మడి జాబితాకు మార్చబడినవి. అవి: విద్య, అడవులు, కొలతలు మరియు తూనికలు, పక్షులు మరియు వన్యమృగాల సంరక్షణ, మరియు న్యాయ పరిపాలన సుప్రీం కోర్టు, హైకోర్టులు తప్ప ఇతర న్యాయస్థానాల్లో న్యాయ నిర్వహణ మొదలగునవి.

కార్యనిర్వహణ సంబంధాలు

ఒక రాష్ట్ర ప్రభుత్వం యొక్క కార్య నిర్వహణ అధికారం ఆ రాష్ట్రములో మాత్రమే చెల్లుబాటు అగును మరియు ఆ రాష్ట్రంలో మాత్రమే తనకు సంబంధించిన చట్టం చేయు అర్హత కలిగి ఉన్నది. అదే సందర్భంలో, కేంద్ర ప్రభుత్వం, ప్రత్యేక కార్యనిర్వాహక అధికారాన్ని కలిగి ఉన్నది. అవి (అ) పార్లమెంటుకి సంబంధించిన కార్యనిర్వాహక విషయాలలో చట్టాలను చేయు ప్రత్యేక అధికారం. (ఆ) రాష్ట్ర ప్రభుత్వాలు చేసుకొను ఒప్పందాలు లేదా ఒడంబడికలను నిర్ధారించు అధికారము.

ఆర్థిక సంబంధాలు

భారత రాజ్యాంగం విభాగం XII, 268 నుండి 293 వరకు గల అధికరణలు కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సంబంధాలను గురించి తెలుపుతుంది. కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగం ద్వారా పలు రకాల పన్నులను విధించు అధికారాలను కలిగియున్నవి. భారత రాజ్యాంగ నిబంధన 280 ప్రకారం రాష్ట్రపతి ద్వారా నియామకం చేయబడిన ఆర్థిక సంఘ నివేదిక ఆధారముగా, కేంద్ర ప్రభుత్వం పలు పన్నులు విధించి, వసూలు చేస్తుంది.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలను విచారించడానికి, స్వర్గీయ మాజీ ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గారు 1983 సం॥ సర్కారియా కమిషన్‌ను నియమించారు. ఆ కమీషను అందించిన 247 ప్రతిపాదనలలో 180 ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది. వాటిలో 1990 లో స్థాపించబడిన అంతరరాష్ట్ర కౌన్సిల్ అత్యంత ముఖ్యమైనది.

మీకు తెలుసా?

1969 సం॥లో కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వాల సంబంధాలను గురించి సంపూర్ణంగా సమీక్ష చేయడానికి తమిళనాడు ప్రభుత్వం డా॥ పి.వి. రాజమన్నార్ అధ్యక్షతలో త్రిసభ్య కమిటీని నియమించింది.

1.10 అధికార భాషలు

భారత రాజ్యాంగ విభాగం XVII లో 343 నుండి 351 వరకు గల అధికరణలు అధికార భాషలు గురించి వివరించుచున్నవి. ప్రారంభంలో 14 ప్రాంతీయ భాషలు రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చబడినవి. ప్రస్తుతం 22 భాషలు గుర్తించబడ్డాయి.

మీకు తెలుసా?

2004 వ సంవత్సరం భారత ప్రభుత్వం **"ప్రాచీన భాషలు"** అను పేరుతో కొత్త జాబితాను రూపొందించుటకు తీర్మానించింది. దాని ప్రకారం 6 భాషలు ప్రాచీన భాషల హోదాను పొందినవి. అవి: తమిళం (2004), సంస్కృతం (2005), తెలుగు (2008), కన్నడ (2008), మలయాళం (2013) మరియు ఒడియా (2014).

10th_Civics_Unit 01.indd 256 24-01-2023 15:28:04

కృత్యము

రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో ఆమోదించబడిన భాషలను పట్టికలో పొందుపరచండి.

1.11 అత్యవసర పరిస్థితులు

జాతీయ అత్యవసర పరిస్థితి (అధికరణం 352)

యుద్ధము, ఇతర దేశాల దురాక్రమణ, లేదా సాయుధ తిరుగుబాటు లేదా ప్రమాద ఆసన్నం లేక, భీతి కారణంగా భారతదేశంలో అశాంతి ఏర్పడినపుడు రాష్ట్రపతి రాజ్యాంగంలోని అధికరణం 352 ప్రకారం ఈ విధమైన అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చును. యుద్ధం లేదా విదేశీ దురాక్రమణ కారణంగా అత్యవసర పరిస్థితి ప్రకటించబడునపుడు దానిని "బాహ్య అత్యవసర పరిస్థితి" అని అంటారు. సైనిక తిరుగుబాటు కారణంగా అత్యవసర పరిస్థితి ప్రకటించునపుడు దానిని "అంతర్గత అత్యవసర పరిస్థితి" అని అంటారు. ఈ విధమైన అత్యవసర పరిస్థితులు మూడుసార్లు 1962, 1971, 1975 సంవత్సరాలలో ప్రకటించబడినవి.

రాష్ట్ర అత్యవసర పరిస్థితి (అధికరణం 356)

ఒక రాష్ట్రంలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా శాంతిభద్రతలను అదుపులో ఉంచలేని పరిస్థితి ఏర్పడినపుడు రాజ్యాంగంలోని అధికరణను అనుసరించి, గవర్నర్ తన నివేదికను సమర్పించునపుడు రాష్ట్రపతి రాజ్యాంగంలోని అధికరణం 356 ప్రకారం రాష్ట్ర అత్యవసర పరిస్థితి ప్రకటించవచ్చును. ఈ అత్యవసర పరిస్థితి నిబంధన 352 ప్రకారం అమలులో ఉన్నప్పటికీ లేదా ఎన్నికల కమిషన్ శాసనసభ ఎన్నికలను జరిపించడానికి వీలులేని పరిస్థితి ఉన్నదని నివేదిక ఇచ్చినప్పుడు మాత్రమే ఒక సంవత్సర కాలం తర్వాత కూడా కొనసాగించవచ్చును. గరిష్టంగా రాష్ట్ర అత్యవసర పరిస్థితిని 3 సం॥ వరకు పొడిగించవచ్చును. ఆ రాష్ట్రాన్ని రాష్ట్రపతి ద్వారా ఆ రాష్ట్ర గవర్నర్ పరిపాలించును. భారతదేశంలో మొట్టమొదటిసారిగా 1951వ సంవత్సరంలో పంజాబ్ రాష్ట్రంలో రాష్ట్రపతి పరిపాలన విధించడం జరిగింది.

ఆర్థిక అత్యవసర పరిస్థితి (అధికరణం 360)

భారతదేశ ఆర్థిక పరిస్థితి లేదా భారతదేశం లోని ఇతర ప్రాంతాల భారం పెరిగి; భారతదేశ ప్రాంతాలు, ఆర్థిక లోటు వంటి ఆపదను ఎదుర్కొనుచున్నదని భావించిన సందర్భంలో, రాజ్యాంగ అధికరణం 360 ప్రకారం రాష్ట్రపతి ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించవచ్చును. ఈ విధమైన అత్యవసర పరిస్థితిలో కేంద్ర – రాష్ట్ర ప్రభుత్వ అన్ని వర్గాల ఉద్యోగుల జీతభత్యాలు మరియు హైకోర్టు, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల జీతభత్యాలు, రాష్ట్రపతి ఆదేశం ద్వారా తగ్గించవచ్చును. ఇటువంటి అత్యవసర పరిస్థితి భారతదేశంలో ఇప్పటివరకు ప్రకటించబడలేదు.

1.12 రాజ్యాంగ సవరణ

సవరణ (amendment) అను పదానికి మార్పుచేయుట, వృద్ధి పరచుట మరియు దిద్దుబాటు అని అర్థము. భారత రాజ్యాంగం విభాగం XX లో 368 అధికరణం, పార్లమెంటు రాజ్యాంగాన్ని సవరణ చేయు విధివిధానాలను మరియు అధికారాన్ని గురించి తెలియజేస్తుంది.

రాజ్యాంగ సవరణ మార్గదర్శకాలు

పార్లమెంట్ రెండు సభలలోను, రాజ్యాంగ సవరణ బిల్లును ప్రవేశపెట్టాలి. పార్లమెంటు ఉభయ సభల్లోనూ మొత్తం సభ్యుల్లో 2/3 వంతు మెజారిటీ సభ్యులు బిల్లుకు ఆమోదం తెల్పాలి. అది తర్వాత రాష్ట్రపతి యొక్క ఆమోదానికి పంపబడుతుంది. రాష్ట్రపతి ఆమోదము తర్వాత సవరణ చేయబడిన బిల్లు రాజ్యాంగంలో పొందుపరచబడుతుంది. పార్లమెంటు ద్వారా మాత్రమే రాజ్యాంగ సవరణ చేయబడుతుంది. రాష్ట్ర శాసన సభ ద్వారా రాజ్యాంగంలో ఎటువంటి సవరణ చేయడానికి వీలుపడదు.

రాజ్యాంగ సవరణ విధానాలు

రాజ్యాంగంలోని 368వ అధికరణం నందు మూడు విధాలైన రాజ్యాంగ సవరణలు చేయు పద్ధతులు కలవు.

1. పార్లమెంట్ యొక్క సాధారణ మెజారిటీ ద్వారా సవరణ చేయబడుతుంది.
2. పార్లమెంట్ యొక్క ప్రత్యేక మెజారిటీ ద్వారా సవరణ చేయబడుతుంది.
3. పార్లమెంటు ప్రత్యేక మెజారిటీతో పాటు సగం రాష్ట్రాల శాసన సభల ఆమోదం పొందడం ద్వారా సవరణ చేయబడుతుంది.



42వ రాజ్యాంగ సవరణను "ఉప రాజ్యాంగం" అని పిలుస్తారు.

1.13 రాజ్యాంగ సంస్కరణల కమిషన్

రాజ్యాంగ సవరణ విధానం గురించి పరిశీలించడానికి 2000 సంవత్సరంలో భారత ప్రభుత్వం శ్రీ. M.N. వెంకటాచలయ్య అధ్యక్షతన జాతీయ రాజ్యాంగ సంస్కరణ కమిటీని ఏర్పాటు చేసెను. పలు ప్రభుత్వ స్థాయీ సంఘాలు వాటి సంబంధాలు మరియు విధులను గూర్చి నూతన దృక్పథంతో పరిశీలించుటకై 2007వ సంవత్సరం M.M పూంచి నేతృత్వంలో ముగ్గురు సభ్యుల కమిటీని ప్రభుత్వం నియమించెను.

10th_Civics_Unit 01.indd 257 24-01-2023 15:28:04

పునశ్చరణ

- క్యాబినెట్ మిషన్ 1946 ప్రకారం ఏర్పరచబడిన రాజ్యాంగ నిర్మాణ సభ ద్వారా భారత రాజ్యాంగం రూపొందించబడింది.
- భారతదేశం ఒక **సార్వభౌమాధికార, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర దేశం** అని భారత రాజ్యాంగ ప్రవేశిక తెల్పుతున్నది.
- సిటిజన్ అను పదము సివిస్ అను లాటిన్ పదం నుండి ఉద్భవించినది. దీనికి ఒక నగరములో నివసించువాడని అర్థము.
- డా॥ బి.ఆర్. అంబేద్కర్ యొక్క అభిప్రాయం ప్రకారం 32వ అధికరణం "రాజ్యాంగం యొక్క హృదయం మరియు ఆత్మ".
- 2004 లో భారత ప్రభుత్వం భాషలను వర్గీకరించాలని నిర్ణయించి, "ప్రాచీన భాషలను" ప్రకటించింది.

A-Z పదకోశము

Preamble	the introduction to the constitution of India	ప్రవేశిక
Secular state	A state which protects all religions equally	లౌకిక రాజ్యము
Discrimination	unfair treatesment of a person or group	వివక్ష
Writ	written command of court	రిట్
Sovereignty	supreme power or authority	సార్వభౌమాధికారం
Heritage	something handed down from one's ancestors	వారసత్వం
Autonomy	independence in one's thoughts or actions	స్వయం ప్రతిపత్తి
Proclamation	an announcement	ప్రకటన

మూల్యాంకనం

QUZT3

I సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. ఈ క్రింద ఇవ్వబడిన వరుసలో "ప్రవేశిక"కు సంబంధించి వరుస క్రమమేది?
   (అ) గణతంత్ర, ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద, సార్వభౌమాధికార
   (ఆ) సార్వభౌమాధికార, సామ్యవాద, లౌకిక, గణతంత్ర, ప్రజాస్వామ్య
   (ఇ) సార్వభౌమాధికార, గణతంత్ర, లౌకిక, సామ్యవాద, ప్రజాస్వామ్య.
   (ఈ) సార్వభౌమాధికార, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య, గణతంత్ర.
2. భారత రాజ్యాంగ ప్రవేశికను ఎన్నిసార్లు సవరించారు?
   (అ) ఒకసారి (ఆ) రెండు సార్లు
   (ఇ) మూడు సార్లు (ఈ) ఎప్పుడూ సవరించలేదు.
3. ఒక విదేశీయుడు, క్రింద ఇవ్వబడిన దేని ద్వారా భారతీయ పౌరసత్వాన్ని పొందవచ్చును.
   (అ) వారసత్వం (ఆ) నమోదు
   (ఇ) ప్రాకృతిక సిద్ధి (ఈ) ఇవన్నియూ
4. విభిన్నంగా ఉన్నదానిని కనిపెట్టండి..
   (అ) సమానత్వపు హక్కు
   (ఆ) దోపిడీని నిరోధించే హక్కు
   (ఇ) ఆస్తి హక్కు
   (ఈ)విద్య మరియు సాంస్కృతిక హక్కు
5. క్రింద ఇవ్వబడిన వాటిలో ఒకటి ప్రాథమిక హక్కులను పొందడానికి ఉదాహరణ కాదు.
   (అ) కర్ణాటక నుండి కేరళ వెళ్లి కూలీలుగా పనిచేయడం.
   (ఆ) క్రైస్తవ మత సంఘము పాఠశాలలను స్థాపించడం.
   (ఇ) పురుషులు, స్త్రీలు ఇరువురు ప్రభుత్వ పనులు చేయడానికి సమానమైన జీతాన్ని పొందవచ్చును.
   (ఈ) తల్లిదండ్రుల వారసత్వ ఆస్తులను వారి పిల్లలకు చెందడము.
6. క్రింద ఇవ్వబడిన ఏ హక్కును డా॥ బి.ఆర్. అంబేద్కర్ "భారత రాజ్యాంగం యొక్క హృదయం మరియు ఆత్మ" అని అభిప్రాయపడెను?
   (అ) మత స్వాతంత్ర్యపు హక్కు
   (ఆ) సమానత్వపు హక్కు
   (ఇ) రాజ్యాంగ పరిహార హక్కు
   (ఈ) ఆస్తి హక్కు

10th_Civics_Unit 01.indd 258 24-01-2023 15:28:04

7. ప్రాథమిక హక్కులను ఏ విధంగా నిలుపుదల చేయవచ్చును?
   (అ) సుప్రీంకోర్టు ధర్మాసనం కోరినపుడు
   (ఆ) ప్రధానమంత్రి ఆజ్ఞ ద్వారా.
   (ఇ) జాతీయ అత్యవసర పరిస్థితి సంభవించినపుడు రాష్ట్రపతి ఆదేశం ద్వారా
   (ఈ) పైనున్న అన్నియూ
8. మన ప్రాథమిక విధులు _____ నుండి గ్రహించబడింది.
   (అ) అమెరికా రాజ్యాంగం (ఆ) కెనడా రాజ్యాంగం
   (ఇ) రష్యా రాజ్యాంగం (ఈ) ఐర్లాండు రాజ్యాంగం
9. ఏ అధికరణం క్రింద ఆర్థికపరమైన అత్యవసర పరిస్థితి ప్రకటించబడును?
   (అ) అధికరణం 352 (ఆ) అధికరణం 356
   (ఇ) అధికరణం 360 (ఈ) అధికరణం 368
10. ఏ కమిషన్ కేంద్ర – రాష్ట్ర సంబంధాలను గురించి నివేదిక సమర్పించినది?
    1. సర్కారియా కమిషన్
    2. రాజమన్నార్ కమిషన్
    3. M.N. వెంకటాచలయ్య కమిషన్
    ఈ క్రింద ఇవ్వబడిన వాటిలో సరియైన సమాధానాన్ని ఎన్నుకొనుము.
    (అ) 1, 2 మరియు 3 (ఆ) 1 మరియు 2
    (ఇ) 1 మరియు 3 (ఈ) 2 మరియు 3

II ఖాళీలను పూరింపుము.

1. రాజ్యాంగం అను భావన మొట్టమొదట _____ లో ఉద్భవించింది.
2. రాజ్యాంగ నిర్మాణ సభ యొక్క తాత్కాలిక అధ్యక్షుడుగా _____ ఎన్నిక కాబడ్డారు.
3. భారత రాజ్యాంగం ఆమోదించబడిన రోజు మరియు సంవత్సరం _____.
4. _____ రిట్లు అధికరణ 32 లో పొందుపరచబడినవి.
5. భారత రాజ్యాంగంలో ప్రాథమిక విధులు _____ విభాగం ద్వారా ప్రసాదించబడింది.

III జతపరుచుము.

1. పౌరసత్వ చట్టం	-	జవహర్ లాల్ నెహ్రూ
2. ప్రవేశిక	-	42వ రాజ్యాంగ సవరణ.
3. ఉప రాజ్యాంగము	-	1955
4. ప్రాచీన భాష	-	1962
5. జాతీయ అత్యవసర పరిస్థితి	-	తమిళం.

IV క్లుప్తంగా సమాధానం వ్రాయండి

1. రాజ్యాంగం అనగానేమి?
2. పౌరసత్వం అను పదానికి అర్థమును తెల్పండి.
3. భారత రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులను ఎన్ని రకాలుగా వర్గీకరించారు?
4. "రిట్" అనగానేమి?
5. భారతదేశం యొక్క ప్రాచీన భాషలు ఏవి?
6. జాతీయ అత్యవసర పరిస్థితి అనగానేమి?
7. కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలకు మధ్య గల సంబంధాలను మూడు శీర్షికలలో జాబితా చేయుము.

V విపులంగా సమాధానాలు వ్రాయండి.

1. భారత రాజ్యాంగం యొక్క ప్రత్యేక లక్షణాలను తెల్పండి.
2. ప్రాథమిక హక్కులను తెల్పండి.
3. రాజ్యాంగంలోని రాజ్యాంగ పరిహార హక్కును గురించి తెల్పండి.
4. ప్రాథమిక హక్కులకు, ప్రభుత్వం అమలు చేయు ఆదేశ సూత్రాలకు మధ్య గల తేడాను గురించి తెల్పండి.

VI విద్యార్థుల కార్యకలాపాలు

1. భారత రాజ్యాంగ నిర్మాణ సభ సభ్యులు మరియు వారి సామాజిక నేపథ్యమును గురించిన వివరాలను సేకరించండి.
2. రాజ్యాంగ రచనా కమిటీ సభ్యుల చిత్రపటాలు మరియు వారి సామాజిక నేపథ్యాన్ని గూర్చిన వివరాలను చార్టు ద్వారా మీ తరగతిలో ప్రదర్శించండి.

పరిశీలనా గ్రంథాలు

1. D.D. Basu - Introduction of the Constitution of India, S.C. Sarkar & Sons (Private) Ltd, 1982.
2. PM Bakshi - The Constitution of India, Universal Law Publishing - an imprint of LexisNexis, 2018.

అంతర్జాల వనరులు

- https://www.india.org/
- https://www.constitution.org/cons/india/p03.html

10th_Civics_Unit 01.indd 259 24-01-2023 15:28:04

అధ్యాయం - 2

కేంద్ర ప్రభుత్వము



అభ్యసన లక్ష్యాలు

- రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతి అధికారాలను తెలుసుకొనుట.
- ప్రధానమంత్రి మరియు మంత్రిమండలిని గురించి తెలుసుకొనుట.
- రాజ్యసభ, లోక్‌సభలను గురించి అవగాహన చేసుకొనుట.
- అత్యున్నత న్యాయస్థానం (సుప్రీంకోర్టు) గురించి తెలుసుకొనుట.

పరిచయం

కేంద్ర ప్రభుత్వము మనదేశంలో గల అత్యున్నత ప్రభుత్వము. దీని ప్రధాన కేంద్రము క్రొత్త ఢిల్లీలో కలదు. భారత రాజ్యాంగం విభాగం V లో అధికరణంలు 52 నుండి 78 వరకు కేంద్ర కార్యనిర్వాహకశాఖ గురించి వివరాలు పొందుపరచబడ్డాయి. ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని భారత రాజ్యాంగం కల్పించినది. భారత రాజ్యాంగ నిర్మాతలు సమాఖ్య ప్రభుత్వ లక్షణాలతోబాటు ఇతర పలు విషయాలకు ప్రాధాన్యతను ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం మూడు ప్రధాన అంగాలను కలిగి ఉన్నది. అవి: కేంద్ర కార్యనిర్వాహకశాఖ, శాసన నిర్మాణశాఖ మరియు న్యాయశాఖ. కేంద్ర కార్యనిర్వాహకశాఖలో రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, కేంద్ర



10th_Civics_Unit 02.indd 260 08-02-2023 13:19:36

మంత్రిమండలికి నాయకుడైన ప్రధానమంత్రి మరియు భారత అటార్నీజనరల్ ముఖ్యపాత్ర వహిస్తారు. పార్లమెంటును కేంద్రశాసన నిర్మాణశాఖ అంటారు. ఇది రెండు సభలను కలిగియున్నది. అవి: లోక్‌సభ, రాజ్యసభ. కేంద్ర న్యాయశాఖ ఆధ్వర్యంలో సుప్రీంకోర్టు ఉన్నది.

2.1 భారత రాష్ట్రపతి

రాష్ట్రపతి నామమాత్రపు కార్యనిర్వహణ అధికారిగా వ్యవహరించును. దేశంలోనే అత్యున్నత కార్యనిర్వహణ అధికారాన్ని రాష్ట్రపతి కలిగియుండును. అందువలననే ఇతనిని భారతదేశ ప్రథమపౌరుడు అని అంటారు. ఇతడు సైనిక దళాలకు అధిపతిగా వ్యవహరించును. అంతేగాక, ఇతడు రాజ్యాంగం ప్రకారం అత్యున్నత కార్యనిర్వహణ అధికారి. అంతేగాక ఇతడు న్యాయశాఖకు కూడా అధిపతిగా వ్యవహరించును. భారతరాజ్యాంగ అధికరణం 53 ప్రకారం అత్యున్నత కార్యనిర్వహణ అధికారాలు రాష్ట్రపతి కలిగి ఉంటాడు. ప్రత్యక్షంగాగాని తన క్రింది అధికారుల ద్వారాగాని అధికారాలను, విధులను నిర్వహించును.



డా॥ రాజేంద్రప్రసాద్
(భారతదేశ మొదటి రాష్ట్రపతి)

రాష్ట్రపతిగా ఎన్నిక కావడానికి అర్హతలు

- భారతీయ పౌరుడై ఉండాలి
- 35 సంవత్సరముల వయస్సు నిండి ఉండాలి.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో లాభం ఇచ్చే పదవిలో ఉండరాదు.
- లోక్‌సభ సభ్యునికి ఉండవలసిన అర్హతలను కలిగి ఉండాలి.
- కనీసం 50 సభ్యులు అతని/ఆమె అభ్యర్థిత్వాన్ని ప్రతిపాదించవలెను. ఎన్నికల గణం నుండి కనీసం 50 సభ్యులు అతని/ఆమె అభ్యర్థిత్వాన్ని సమర్థించాలి.

ఇతడు రాష్ట్ర శాసనసభలలోను, పార్లమెంటులోనూ సభ్యుడు కాదు. ఒకవేళ సభ్యుడిగా ఉంటే అతడు/ఆమె ఎన్నికకాబడిన తేదీ నుండి ఖాళీగా భావిస్తారు.

మీకు తెలుసా?

భారత రాష్ట్రపతి ఉండే నివాస భవనాన్ని 'రాష్ట్రపతి భవన్' అంటారు. ఇది న్యూఢిల్లీలో కలదు. రాష్ట్రపతి నివాసమే కాకుండా, కార్యాలయం కూడా అక్కడే ఉన్నది. ఇవి కాక మరి రెండు చోట్ల అధికారిక నివాస కార్యాలయాలు కలవు. అవి: సిమ్లాలో 'విశ్రాంతి భవంతి', హైదరాబాద్‌నందు 'రాష్ట్రపతి నిలయం'. ఇవి ఒకటి ఉత్తర భారతదేశంలోను, మరొకటి దక్షిణ భారతదేశంలోను కలవు. ఇది భవిష్యత్తులో ఏకత్వ సాధనకు మరియు ప్రజల భిన్న సంస్కృతులను గౌరవిస్తున్నారనడానికి సూచికగా ఉన్నది.

రాష్ట్రపతి ఎన్నిక

రాష్ట్రపతి ఎన్నికల గణం ద్వారా నైష్పత్తిక ప్రాతినిధ్యం పద్ధతిలో అంటే ఒకే ప్రాధాన్యత ఓటు బదిలీ పద్ధతి ద్వారా ఎన్నుకుంటారు. పార్లమెంటులోని రెండు సభలకు ఎన్నికాబడిన సభ్యులు, రాష్ట్ర శాసనసభలకు ఎన్నికైన శాసన సభ్యులు, ఢిల్లీ మరియు పాండిచ్చేరిల నుండి ఎన్నికైన శాసన సభ్యులు ఎన్నికల గణంలో సభ్యులుగా ఉంటారు. రాష్ట్రపతిగా ఎన్నిక అయిన తర్వాత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ద్వారా పదవీ ప్రమాణం చేయబడును. ఇతని పదవీకాలం 5 సంవత్సరములు. తరువాత కూడా ఎన్నికలలో పాల్గొనవచ్చు.

రాష్ట్రపతి అధికారాలు

కార్యనిర్వాహక అధికారాలు

అధికరణం 77 ప్రకారం కార్యనిర్వహణ శాఖ చేయు ప్రతి పని రాష్ట్రపతి పేరు మీదుగా జరుగును.

ఇతడు ప్రధానమంత్రిని మరియు ఇతర మంత్రులను నియమించును. ప్రధానమంత్రి సలహా ప్రకారం మంత్రులకు శాఖలు కేటాయించును. ఇతడు అన్ని శాఖలలోని ఉన్నత అధికారులను నియమించును. రాష్ట్రాలకు గవర్నర్‌లను నియమించును. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, ఇతర న్యాయమూర్తులను, హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిని, ఇతర న్యాయమూర్తులను, అటార్నీ జనరల్, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్‌ను, ప్రధాన ఎన్నికల కమిషనర్‌ను, ఇతర కమిషనర్‌లను, అఖిల భారత సర్వీసు కమిషన్ చైర్మన్‌ను, సభ్యులను, రాయబారులను, విదేశాలలో మన దేశం తరపున ఉన్నతాధికారులను నియమించును.

10th_Civics_Unit 02.indd 261 08-02-2023 13:19:37

శాసన నిర్మాణ అధికారాలు

కేంద్ర పార్లమెంట్‌లో రాష్ట్రపతి ఒక అంతర్భాగం. ఇతడు సాధారణ ఎన్నికలు జరిగిన తర్వాత పార్లమెంటును ఉద్దేశించి ప్రారంభ ఉపన్యాసం చేయును మరియు ప్రతి సంవత్సరం సభ మొదటి సమావేశంలో ప్రారంభోపన్యాసం చేయును. ఇతని ఉపన్యాసం ప్రత్యేకతను, రాష్ట్రపతి హోదాను, హుందాతనాన్ని కలిగి ఉంటుంది. రాష్ట్రపతి పార్లమెంటును సంవత్సరానికి కనీసం రెండుసార్లు సమావేశపరచును.

పార్లమెంటులో బిల్లుల విషయంలో జాప్యం జరిగితే దానికి సంబంధించి రెండు సభలకు తగిన సందేశాలు పంపించును. పార్లమెంటులో జరిగే అన్ని బిల్లులు రాష్ట్రపతి అనుమతితోనే "శాసన చట్టాలుగా" రూపొందును. ఆర్థిక బిల్లులు రాష్ట్రపతి ఆమోదం పొందిన తరువాతనే పార్లమెంటులో ప్రవేశపెట్టబడును. పార్లమెంటులోని ఉభయసభల సమావేశాలను నిరవధికంగా వాయిదా వేయడానికి అధికారము కలదు. లోక్‌సభకు నిర్ణయించబడిన కాలపరిధి ముగియక మునుపే సభను రద్దు చేయు అధికారము కలదు.

రాష్ట్రపతికి రాజ్యసభకు 12 మంది సభ్యులను నియామకం చేయు అధికారం కలదు. సాహిత్యం, క్రీడలు, కళలు, సంఘసేవ వంటి వివిధ రంగాలలో ప్రావీణ్యతను పొందిన వారిని నియమించును. ఆంగ్లో ఇండియన్‌ల ప్రాతినిధ్యాన్ని దృష్టిలో ఉంచుకొని వారిలో ఇద్దరిని లోక్‌సభకు సభ్యులుగా నియమించే అధికారం ఇతనికి కలదు.

ఆర్థిక అధికారములు

ద్రవ్య బిల్లులను రాష్ట్రపతి ఆమోదంతోనే పార్లమెంటులో ప్రవేశపెట్టుదురు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి ప్రతి సంవత్సరం ప్రవేశపెట్టు బడ్జెట్టును రాష్ట్రపతి అనుమతితోనే లోక్‌సభలో ప్రవేశపెట్టును. కేంద్ర ప్రభుత్వం తయారు చేసిన 'సంవత్సర ఆర్థిక నివేదికను' (కేంద్ర బడ్జెటును) పార్లమెంటులో ఇతని ఆమోదంతోనే సమర్పించును. రాష్ట్రపతి సంరక్షణలో కేంద్ర సంఘటిత నిధి ఉంటుంది. ఈ నిధి నుండి సహాయం పొందడానికి రాష్ట్రపతి అనుమతి తప్పనిసరి. ఊహించని వ్యయాలు కోసము రాష్ట్రపతి అనుమతితోనే సంఘటిత నిధి నుండి అడ్వాన్స్‌ను పొందుటకు వీలవుతుంది. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒక ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు లేదా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదాయాన్ని పంచుకొనే రాష్ట్రాలు విన్నవించిన పక్షంలో ఆర్థిక సంఘాన్ని ఏర్పాటు చేస్తారు.

న్యాయ అధికారాలు

భారత రాజ్యాంగం 72వ అధికరణం, న్యాయస్థానం ద్వారా శిక్షను పొందిన ఒక వ్యక్తి శిక్షను తగ్గించడానికి, వాయిదా వేయడానికి, శిక్ష నుండి విముక్తి కలిగించడానికి, క్షమాపణ ప్రసాదించడానికి రాష్ట్రపతికి అధికారం ఇవ్వబడింది.

సైనిక అధికారాలు

కేంద్ర భద్రతా దళాధిపతుల సర్వోన్నత అధికారి హోదాను అధికరణం 53(2) ప్రకారం రాష్ట్రపతికి ఇవ్వబడింది. అతడు చట్టం ప్రకారం సైన్యాన్ని మార్గదర్శకం చేయును.

దౌత్య అధికారాలు

విదేశాలకు భారతీయ రాయబారులను రాష్ట్రపతి నియమించడమే కాకుండా అతడు భారతదేశం కోసం విదేశీ రాయబారులను ఆహ్వానించును. విదేశాలకు సంబంధించిన అన్ని ఒడంబడికలు, ఒప్పందాలు రాష్ట్రపతి పేరు మీదనే జరుగును.

అత్యవసర అధికారాలు

- అత్యవసర పరిస్థితి ప్రకటించే అధికారమును భారత రాజ్యాంగం రాష్ట్రపతికి కల్పించియున్నది. రాజ్యాంగ అధికరణం 352 ప్రకారం జాతీయ అత్యవసర పరిస్థితిని, అధికరణం 356 ప్రకారం రాష్ట్రంలో అత్యవసర స్థితి, అధికరణం 360 ప్రకారం ఆర్థిక అత్యవసర పరిస్థితులను రాష్ట్రపతి ప్రకటించవచ్చును.

మీకు తెలుసా?

కేరళ మరియు పంజాబ్ రాష్ట్రాలలో అత్యధికంగా 9 సార్లు రాష్ట్రపతి పాలన విధించబడింది.

రాష్ట్రపతిని పదవి నుండి తొలగించుట

ఇతడు పదవీ విరమణ చేయాలనుకుంటే విన్నపాన్ని ఉపరాష్ట్రపతి వద్ద ఇవ్వాలి. ఇతడు 61వ అధికరణం ప్రకారం రాజ్యాంగానికి వ్యతిరేకంగా ప్రవర్తించినట్లు నిరూపణ చేయడం ద్వారా పదవి నుండి తొలగించవచ్చును. ఇతనికి వ్యతిరేకంగా పార్లమెంటులోని రెండు సభలలోను అభిశంసన తీర్మానం చేసి, తర్వాత తొలగించడానికి వీలవుతుంది. ఇందులో సభకు హాజరైన సభ్యులలో 1/4వ వంతు మద్దతు తెలియజేయాలి. రాష్ట్రపతి పదవీకాలం ముగిసినప్పటికి, అతని తర్వాత మరొకరు పదవి చేపట్టే వరకు కొనసాగవచ్చును.

10th_Civics_Unit 02.indd 262 08-02-2023 13:19:37

2.2 ఉపరాష్ట్రపతి


డా॥ రాధాకృష్ణన్
భారతదేశ మొదటి ఉపరాష్ట్రపతి

63వ అధికరణం ప్రకారం దేశం యొక్క రెండవ అత్యున్నత అధిపతి ఉపరాష్ట్రపతి. కార్యాలయ ప్రాధాన్యతను బట్టి రాష్ట్రపతి తరువాత ఉన్నత స్థానం ఉపరాష్ట్రపతిదే. ఈ పదవి అమెరికా ఉపాధ్యక్షుడు పదవి వంటిది. దేశం యొక్క ప్రభుత్వ కార్యక్రమాలు ఆటంకం లేకుండా జరగడానికి ఈ పదవిని ఏర్పాటు చేశారు.

ఉపాధ్యక్ష ఎన్నికలలో పాల్గొనుటకు అర్హతలు

- భారతీయ పౌరుడై ఉండాలి
- 35 సం॥లు పూర్తిగా నిండి ఉండాలి.
- కేంద్ర ప్రభుత్వంలోను, రాష్ట్ర ప్రభుత్వంలోను లేదా స్థానిక పరిపాలన సంస్థలలోను ఆదాయం పొందే పదవిలో ఉండరాదు.
- రాజ్యసభ సభ్యుడు కావడానికి గల ఇతర అర్హతలు కలిగి ఉండాలి.

ఉప రాష్ట్రపతి ఎన్నిక మరియు పదవీకాలం

అధికరణం 66(1) ప్రకారం ఉపరాష్ట్రపతిని ప్రజల ద్వారా ప్రత్యక్షంగా కాకుండా రాష్ట్రపతి ఎన్నికల లాగానే పరోక్షంగా ఎన్నుకుంటారు. పార్లమెంటులోని ఉభయసభలలోని ఓటు హక్కు గల సభ్యులు ఎలక్టోరల్ కాలేజి ద్వారా ఎన్నుకుంటారు. ఉపరాష్ట్రపతి పదవీకాలం 5 సంవత్సరాలు. పదవీకాలం పూర్తగాక ముందుగానే, రాజీనామా, మరణం, మహాభియోగ తీర్మానం వంటి కారణాల ద్వారా అతని పదవి ముగింపు రావచ్చు. ఉపరాష్ట్రపతి తిరిగి ఎన్నికగు అర్హతను కలిగి ఉండును. కొత్త ఉప రాష్ట్రపతి ఎన్నుకొనే వరకు రాజ్యసభ ఉపాధ్యక్షుడు ఉపరాష్ట్రపతి విధులను నిర్వహించును.

ఉపరాష్ట్రపతి పదవి తొలగింపు

లోక్‌సభ యొక్క ఆమోదంతోను, రాజ్యసభలో మెజారిటీ సభ్యులు ఆమోదింపబడిన తీర్మానం ద్వారా ఉప రాష్ట్రపతిని పదవి నుండి తొలగించవచ్చును. ఇటువంటి తీర్మానం చేయడానికి కనీసం 14 రోజులు ముందుగానే ఉపరాష్ట్రపతికి వర్తమానాన్ని తెలియజేయవలెను.

మీకు తెలుసా?

రాష్ట్రపతి మరియు ఉపరాష్ట్రపతి పదవులు ఒకే సమయంలో ఖాళీయగు పరిస్థితుల్లో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి రాష్ట్రపతి విధులను నిర్వహించును. 1969 వ సంవత్సరం ఇటువంటి ఒక సందర్భంలో సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం.హిదయతుల్లా రాష్ట్రపతిగా విధి నిర్వహించెను.

ఉపరాష్ట్రపతి యొక్క విధులు

ఉపరాష్ట్రపతి రాజ్యసభ అధ్యక్షునిగా వ్యవహరించును.

- రాజ్యసభ కార్యక్రమాలను నిర్వహించును.
- రాజ్యసభలో క్రమశిక్షణా వ్యవహారాలను నిర్ణయించును.
- రాజ్య సభ యొక్క తీర్మానం లేదా ప్రశ్నలకు అనుమతిని నిర్ణయం చేయును.
- రాజ్యసభయందు తీవ్ర గందరగోళం తలెత్తిన సందర్భంలో సభను వాయిదా వేయవచ్చు లేదా రద్దు చేయవచ్చును.
- ఒకవేళ రాష్ట్రపతి తన విధులను నిర్వర్తించలేని లేదా దేశంలోపల లేనట్టి సందర్భాల్లో, ఆరు నెలల కాలం వరకు రాష్ట్రపతి విధులను ఉపరాష్ట్రపతి నిర్వహించును.

నిర్ణయాత్మక ఓటు (Casting Vote)

రాజ్యసభలో శాసన బిల్లుల మీద సభ్యుల ఆమోదం కోసం ఓట్లు లెక్కించునపుడు సమంగా వచ్చినచో రాజ్యాంగంలోని అధికరణం (100) ప్రకారం ఉపరాష్ట్రపతి తన ఓటును వేయవచ్చును. ఇది శాసన బిల్లు ఆమోదించడానికి ఒక ఓటు మాత్రమే అవసరంగా ఉందనే పరిస్థితిని తెలుపుతుంది. అతని నిర్ణయానికి వ్యతిరేకంగా నిరసన తెలపడానికి ఎవరికీ హక్కు లేదు.

2.3 ప్రధానమంత్రి

రాజ్యాంగంలోని అధికరణం 74 (1) ప్రకారం రాష్ట్రపతికి సహకరించడానికి, సలహాలు అందించడానికి ప్రధానమంత్రి అధ్యక్షతన ఒక కేంద్ర మంత్రిమండలి ఉంటుంది.


జవహర్‌లాల్ నెహ్రూ
(మొదటి ప్రధానమంత్రి)

భారతదేశం యొక్క ప్రధానమంత్రి పదవి అనేది వెస్ట్ మినిస్టర్ రాజ్యాంగం (ఇంగ్లాండు) ప్రజాస్వామ్య

10th_Civics_Unit 02.indd 263 08-02-2023 13:19:37

పద్ధతిలో ఆమోదించబడింది. ఇంగ్లాండు దేశపు పార్లమెంటు వెస్ట్‌మినిష్టర్ అను ప్రాంతమున కలదు. అందువలన ఇది వెస్ట్‌మినిష్టర్ పార్లమెంటు అని పిలువబడుచున్నది.

లోక్‌సభలో మెజారిటీ పార్టీ అధ్యక్షుని ప్రధానమంత్రిగా రాష్ట్రపతి నియమించును. ఇతర మంత్రులను ప్రధానమంత్రి సలహాతో రాష్ట్రపతి నియమించును. రాజ్యసభలో ఏ పార్టీకి పూర్తి మెజారిటీ రానపుడు రాష్ట్రపతి ఏ పార్టీ ద్వారా మంత్రిమండలిని ఏర్పాటు చేయ వీలగునో ఆ పార్టీ నాయకుడిని ఆహ్వానించి ప్రభుత్వం ఏర్పాటు చేయమని చెప్పవచ్చును. రాష్ట్రపతి మంత్రిమండలికి పదవీ ప్రమాణం, రహస్యాలను కాపాడు ప్రమాణం చేయించును. పార్లమెంటు సభ్యులుగా ఎన్నిక కానివారు కూడా మంత్రులుగా నియమింపబడుదురు, అయితే వారు 6 మాసాల లోపల పార్లమెంటుకు ఎన్నిక కాబడాలి. మంత్రులు స్వతంత్రంగాను, ఉమ్మడిగాను ప్రజలకు బాధ్యత వహించుదురు.

ప్రధానమంత్రి అధికారాలు - విధులు

రాజ్యాంగంలోని 78వ అధికరణం ప్రధానమంత్రి విధులను గురించి తెలియజేస్తుంది.

- ప్రధానమంత్రి మంత్రుల స్థాయిని నిర్ణయించి, వారికి ప్రభుత్వం యొక్క పలు శాఖలను కేటాయించును.
- తన అధ్యక్షతన నుండే మంత్రిమండలి సమావేశ తేదీని, కార్యక్రమాలు (అజెండా) రూపొందించును.
- మంత్రి మండలి సమావేశం జరగలేని పరిస్థితులలో ప్రధానమంత్రి సహజ అనుభవజ్ఞులైన ఇద్దరు లేక ముగ్గురిని సమావేశపరచి చర్చించి నిర్ణయం చేయును.
- ప్రధానమంత్రి వివిధ శాఖలను వాటి విధులను పర్యవేక్షించును.
- కేంద్ర ప్రభుత్వం వ్యవహారాలు మరియు శాసన నిర్మాణ సంబంధిత యోచనలను, సమాచారాన్ని గూర్చి రాష్ట్రపతితో చర్చించును.
- ప్రధానమంత్రి రాష్ట్రపతికి మంత్రిమండలికి మధ్య వారధిగా వ్యవహరించును.
- ప్రధానమంత్రి దేశం యొక్క నాయకుడు. దేశానికి ప్రతినిధిగా వ్యవహరించును.
- అంతర్జాతీయ సమావేశాలు, కామన్‌వెల్త్, అలీన దేశాల శిఖరాగ్ర సమావేశాలకు, సార్క్ (SAARC) దేశాల సమావేశాలకు భారతదేశ ప్రతినిధిగా ప్రధాని పాల్గొనును.

మంత్రి మండలి

ఎన్నికలు జరిగిన తరువాత ప్రధానమంత్రి యొక్క సలహా మేరకు రాష్ట్రపతి మంత్రిమండలిని నియమించును. మొత్తం లోక్‌సభ సభ్యులలో 15% మాత్రమే మంత్రిమండలి సభ్యులుగా (ప్రధానితో కలిసి) ఉండాలి అని భారత రాజ్యాంగంలో చట్టం చేయబడి ఉన్నది.

కేంద్ర మంత్రి వర్గము-రకములు

కేంద్ర మంత్రిమండలిని మూడు స్థాయిలలో వర్గీకరించవచ్చును.

(i) క్యాబినెట్ మంత్రులు

(ii) స్టేట్ మంత్రులు

(iii) సహాయ మంత్రులు

క్యాబినెట్ మంత్రులు

కేంద్ర ప్రభుత్వ పరిపాలనా నిర్వహణను చేపట్టే సీనియర్ మంత్రిమండలి నిర్మాణమే క్యాబినెట్. మంత్రి మండలి రక్షణ, న్యాయ, విదేశీ సంబంధాలు, దేశ భద్రత వంటి ముఖ్యమైన ప్రభుత్వ నిర్ణయాలను చేయును.

స్టేట్ మంత్రులు

మంత్రిమండలిలోని రెండవ రకము స్టేట్ మంత్రులు. వీరు తమకు కేటాయించిన శాఖల యొక్క బాధ్యతలను నిర్వహించుదురు. అయితే పిలిచినప్పుడు మాత్రమే వీరు క్యాబినెట్ సమావేశాలకు హాజరు కావాలి.

సహాయ మంత్రులు

మంత్రులలో క్రింది స్థాయివారు సహాయ మంత్రులు. కేబినెట్ మంత్రులు మరియు స్టేట్ మంత్రులకు కేటాయించిన విధులను నిర్వహించడంలో సహాయం చేస్తారు.

2.4 భారతదేశ పార్లమెంటు

కేంద్ర ప్రభుత్వం శాసననిర్మాణ అంగంగా పార్లమెంటు పనిచేస్తుంది. భారతీయ పార్లమెంటు మూడు విభాగములుగా ఉన్నది. i) రాష్ట్రపతి ii) రాజ్యసభ (రాష్ట్రాల సభ) iii) లోక్‌సభ (ప్రజల సభ). రాజ్యసభను ఎగువ సభ అని లోక్‌సభను దిగువ సభ అని అందురు. రెండు సభలున్నందువలన దీనిని ద్వంద్వ శాసన సభ అని పిలిచెదరు.



పార్లమెంటు

10th_Civics_Unit 02.indd 264 08-02-2023 13:19:37

రాజ్యసభ

రాజ్యసభలో సభ్యుల సంఖ్య 250 మంది. వీరిలో 238 మంది సభ్యులు, రాష్ట్ర శాసనసభలు మరియు కేంద్రపాలిత శాసనసభ సభ్యుల ద్వారా పరోక్ష ఎన్నిక ద్వారా ఎన్నికకాబడుదురు.

సాహిత్యం, విజ్ఞానం, క్రీడలు, కళలు మరియు సామాజిక సేవ వంటి రంగాలలో నిష్ణాతులైన లేదా కార్యనిర్వహణ అనుభవం ఉన్న 12 మంది సభ్యులను రాష్ట్రపతి నియామకం చేస్తారు.

రాజ్యసభ సభ్యుల అర్హతలు

- భారతీయ పౌరుడిగా ఉండాలి.
- 30 సంవత్సరముల వయస్సు నిండి ఉండాలి.
- ప్రభుత్వంలో వేతనం పొందు పదవిలో ఉండరాదు.
- మంచి మానసిక ఆరోగ్యాన్ని కలిగియుండాలి. దివాలాకోరుగా ఉండరాదు.
- లోక్‌సభలో లేదా ఏదైనా ఒక శాసన సభలోనో సభ్యుడిగా ఉండరాదు.

రాజ్యసభ పదవీకాలం

రాజ్యసభ ఒక శాశ్వత సభ. ఈ సభను రద్దు చేయడానికి వీలు కాదు. రాజ్యసభ సభ్యుల పదవీ కాలం 6 సంవత్సరాలు. అందులో గల సభ్యులలోని 1/3 భాగం ప్రతి రెండు సంవత్సరాల తర్వాత పదవీ విరమణ చెందుదురు. అందువలన ఏర్పడే ఖాళీలను కొత్త సభ్యుల ద్వారా భర్తీ చేస్తారు. ఉపరాష్ట్రపతి రాజ్యసభ యొక్క అధ్యక్షునిగా విధులు నిర్వహించును. రాజ్యసభ యొక్క ఉపాధ్యక్షుడు ఆ సభ యొక్క సభ్యుల ద్వారా ఎన్నికకాబడుదురు.



ఆర్థిక బిల్లు: ఆర్థిక బిల్లు సవరణ చేయడానికి లేదా తిరస్కరించడానికి రాజ్యసభకు అధికారం లేదు. లోక్‌సభలో మాత్రమే ఆర్థిక బిల్లును ప్రవేశపెట్టడం జరుగుతుంది. ఆ బిల్లు రాజ్యసభ యొక్క ఆమోదం ద్వారా చట్టంగా మారును. రాజ్యసభలో 14 రోజులు లోపల ఆమోదం పొందకపోయిననూ, ఆ బిల్లు చట్టమగును. రాజ్యసభలోని శాసన సవరణ ప్రతిపాదనలను లోక్‌సభ దృష్టిలో ఉంచుకొనవలసిన అవసరం లేదు. ఎటువంటి ప్రతిపాదనలనైనా లోక్‌సభ తిరస్కరించవచ్చును.

ఎన్నిక విధానం

ఎన్నిక కాబడిన రాష్ట్ర శాసనసభ సభ్యుల ద్వారా ఏక ఓటు విధానంలో నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతి ద్వారా రాజ్యసభ సభ్యులను ఎన్నుకొందురు. వీరు ప్రజల ద్వారా ప్రత్యక్షంగా ఎన్నుకోబడరు కావున ఈ ఎన్నికను పరోక్ష ఎన్నిక పద్ధతి అంటారు.

లోక్‌సభ

లోక్‌సభ ప్రజల ద్వారా ప్రత్యక్షంగా ఎన్నికకాబడిన ప్రతినిధులను కలిగిన భారతదేశ పార్లమెంటు నందు ప్రముఖ సభ. లోక్‌సభకు గరిష్టంగా ఎన్నిక కాబడు సభ్యులు 552 మంది. ప్రస్తుతం లోక్‌సభలో 543 మంది ఎన్నిక కాబడిన సభ్యులు కలరు. అందులో 530 మంది సభ్యులు వివిధ రాష్ట్రాల నుండి, 13 మంది సభ్యులు కేంద్ర పాలిత ప్రాంతాల నుండి ఎన్నికవుతారు. ఆంగ్లో ఇండియన్ వర్గానికి సంబంధించిన ఇద్దరు సభ్యులను రాష్ట్రపతి నియమించును. ప్రస్తుతం లోక్‌సభలో 545 మంది సభ్యులు గలరు.

లోక్‌సభ సభ్యుని అర్హతలు

- భారత పౌరుడై ఉండాలి.
- 25 సంవత్సరాల వయసు నిండి ఉండాలి.
- అతని పేరు దేశంలోని ఏదైనా ఒక ప్రాంతంలో ఓటర్ల జాబితాలో నమోదై ఉండాలి.
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలలో ఆదాయాన్ని పొందు పదవిలో ఉండరాదు.
- మంచి మానసిక ఆరోగ్యాన్ని కలిగియుండాలి. దివాలాకోరుగా ఉండరాదు.

లోక్‌సభ పదవీ కాలం

సాధారణంగా లోక్‌సభ తన మొదటి సమావేశం నుండి 5 సంవత్సరాల వరకు విధులు నిర్వహిస్తుంది. దీనికాలం ముగియడానికి ముందు ప్రధానమంత్రి సలహా మేరకు రాష్ట్రపతి లోక్‌సభను రద్దు చేయవచ్చును. భారత రాజ్యాంగంలోని అత్యవసర పరిస్థితి చట్టం ప్రకారం లోక్‌సభ విశ్వాసమునకు ఏదైనా ఒక పార్టీకో లేదా ఒక కూటమికి తగిన మెజారిటీ లేని పక్షంలో రాష్ట్రపతి లోక్‌సభను రద్దు చేయవచ్చును.

ఎన్నికలు

జనాభా ప్రాతిపదికన రూపొందించిన పార్లమెంటు నియోజకవర్గాలలో గల ప్రజలు ప్రత్యక్షంగా లోక్‌సభ సభ్యులను ఎన్నుకుంటారు. లోక్‌సభ ఎన్నికల ఏర్పాట్లు, పర్యవేక్షణ, నిర్వహణ భారత ఎన్నికల సంఘం చేపట్టును. లోక్‌సభ ఎన్నికల కోసం దేశం మొత్తం జనాభా ప్రాతిపదికన పలు నియోజకవర్గాలుగా విభజింపబడింది.

10th_Civics_Unit 02.indd 265 08-02-2023 13:19:38

లోక్‌సభ సభ్యులు సార్వజనీన వయోజన ఓటు హక్కు ద్వారా ఎన్నుకోబడుదురు. ఓటర్లుగా నమోదు చేసుకొన్న 18 సం॥ నిండిన భారతీయ పౌరులు అందరు తమ ప్రతినిధులను ఎన్నిక చేయడానికి అర్హులు.



సార్వజనీన వయోజన ఓటు హక్కు

లోక్ సభ విధులు

- అన్ని బిల్లులు లోక్‌సభలో ప్రవేశపెట్టబడి (ఆర్థిక బిల్లు సహా) ఆమోదించడం జరుగుతుంది.
- రాష్ట్రపతి, సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అభిశంసన తీర్మానం సమావేశాల్లో పాల్గొనడానికి రాజ్యసభ వలె లోక్‌సభకు కూడా అధికారం కలదు.
- రాజ్యాంగ సవరణకు సంబంధించిన తీర్మానాన్ని ఆమోదించడంలో రాజ్యసభ వలె లోక్‌సభకు కూడా సమాన అధికారం కలదు.
- రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతినిఎన్నుకొనుటలో లోక్‌సభ సభ్యులకు అధికారము కలదు
- అవిశ్వాస తీర్మాణమును లోకసభలో మాత్రమే ప్రవేశపెడతారు. ఇది ఆమోదం పొందితే ప్రధానమంత్రి మరియు మంత్రిమండలి తమ పదవులకు రాజీనామా చేయాల్సి ఉంటుంది.

తమిళనాడు నుండి పార్లమెంటుకు ఎన్నికయ్యే సభ్యుల సంఖ్య.

- రాజ్యసభ సభ్యులు – 18 మంది.
- లోక్‌సభ సభ్యులు – 39 మంది.

సభాపతి (స్పీకర్)

సభాపతి (స్పీకర్) లోక్‌సభకు అధ్యక్షత వహించి సభను నిర్వహించును. ఇతనిని లోక్‌సభ సభ్యులు ఎన్నుకొందురు. పార్లమెంటు ప్రజాస్వామ్యంలో సభాపతి పదవి ఒక ప్రముఖ స్థానాన్ని పొంది ఉన్నది. లోక్‌సభ రద్దుచేసినను కొత్త సభాధ్యక్షుని ఎన్నుకొను వరకు ఇతడు పదవిలో కొనసాగును. పార్లమెంటులోని రెండు సభల సంయుక్త సమావేశములకు అధ్యక్షత వహించును. ఇతనికి ఒక బిల్లు ఆర్థిక బిల్లా లేదా సాధారణ బిల్లా అని నిర్ణయించు అధికారం కలదు. సభాపతి పదవి ఖాళీగా ఉన్నపుడు లేదా హాజరుకానపుడు పార్లమెంటు సమావేశాలకు ఉపసభాపతి అధ్యక్షత వహించును, సభనుద్దేశించి ప్రసంగించును.

పార్లమెంటు సమావేశాలు	
బడ్జెట్ సమావేశాలు	ఫిబ్రవరి నుండి మే వరకు
వర్షాకాల సమావేశాలు	జూలై నుండి సెప్టెంబరు వరకు
శీతాకాల సమావేశాలు	నవంబరు నుండి డిసెంబరు వరకు.

పార్లమెంటు అధికారాలు మరియు విధులు

- భారతదేశ పార్లమెంటు శాసన నిర్మాణం, పరిపాలనా పర్యవేక్షణ, ఆదాయ వ్యయాలు, ప్రణాళికలనిర్వహణ, ప్రజల సమస్యలు తీర్చడం మరియు అభివృద్ధి పథకాలు, అంతర్జాతీయ సంబంధాలు వంటి పలు విధులను నిర్వహించును.
- పార్లమెంటుకు రాజ్యాంగంలో పొందుపరచబడిన అధికరణంల ప్రకారం, మహాభియోగ తీర్మానం ద్వారా రాష్ట్రపతి, సుప్రీంకోర్టు మరియు హైకోర్టు న్యాయమూర్తులు, ప్రధాన ఎన్నికల కమీషనర్, కంట్రోలర్ ఆడిటర్ జనరల్ వంటి వారిని పదవీచ్యుతుని చేయు అధికారం కలదు.
- రాష్ట్రాల సరిహద్దులు మార్చడానికి పార్లమెంటుకు అధికారము కలదు.

2.5 భారత ప్రభుత్వ అటార్నీజనరల్

భారత రాజ్యాంగం 76వ అధికరణం భారత అటార్నీజనరల్ నియామక విధివిధానాలను తెలుపుతుంది. ఇతడు రాష్ట్రపతి ద్వారా నియమించబడుదురు. సుప్రీంకోర్టు న్యాయమూర్తుల నియామకానికి అవసరమైన అర్హతలను ఇతడు కలిగి ఉండాలి. ఎప్పుడైనా రాష్ట్రపతి ఇతడిని పదవిలో నుండి తొలగించవచ్చును. లేదా ఇతడు రాష్ట్రపతికి రాజీనామా పత్రాన్ని సమర్పించి పదవి నుండి వైదొలగవచ్చును.

10th_Civics_Unit 02.indd 266 08-02-2023 13:19:38

భారత ప్రభుత్వ అటార్నీ జనరల్ అధికారాలు మరియు విధులు

ఇతడు రాష్ట్రపతి ద్వారా నిర్ధిష్ట చట్ట వ్యవహారాల పైన భారతప్రభుత్వానికి సలహాను ఇచ్చును. రాష్ట్రపతిచే కేటాయించబడిన రాజ్యాంగ లేక ఇతర చట్ట పరిధిలోని విధులును ఇతడు నిర్వహించును. ఇతనికి భారతదేశంలో గల అన్ని న్యాయస్థానాలకు మార్గదర్శకంచేసే అధికారం కలదు. పార్లమెంటులోని రెండు సభలలోను లేక ఉభయ సభల సంయుక్త సమావేశంలో పాల్గొనడానికి, మాట్లాడడానికి ఇతనికి అధికారం కలదు. కాని ఈ సభలలో ఓటు హక్కు మాత్రం ఉండదు. పార్లమెంటు సభ్యునికి లభించే అన్ని రకాల వసతులు, చట్ట మినహాయింపులు ఇతడు కలిగి ఉన్నాడు.

2.6 న్యాయశాఖ

కేంద్ర ప్రభుత్వం యొక్క మూడవ అంగము న్యాయశాఖ పౌరుల హక్కులు మరియు స్వేచ్ఛను రక్షించడంలో న్యాయశాఖ ముఖ్యమైన పాత్రను పోషించుచున్నది.

సుప్రీంకోర్టు

సుప్రీంకోర్టు భారతరాజ్యాంగ సంరక్షణా కర్తగా వ్యవహరించును. మన న్యాయవ్యవస్థ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల శాసన నిర్మాణ మరియు కార్యనిర్వాహక, శాఖల ప్రభావం లేకుండా స్వతంత్రంగా వ్యవహరించును. ఏకీకృత న్యాయవ్యవస్థ అనగా దేశం మొత్తానికి ఒకే న్యాయ వ్యవస్థను కలిగి ఉండుట అని అర్థం. ఈ న్యాయ వ్యవస్థ పౌరుల స్వేచ్ఛ మరియు హక్కుల సంరక్షణలో ప్రధానపాత్ర పోషించును. ఇది రాజ్యాంగ చట్టాలలో చేర్చవలసిన అంశాలను విశ్లేషించుటలో ప్రధానపాత్రను పోషించుచున్నది.



అత్యున్నత న్యాయస్థానం - న్యూఢిల్లీ

మీకు తెలుసా?

కొత్త ఢిల్లీలో స్థాపించబడిన భారత సుప్రీం కోర్టు 1950 జనవరి 28వ తేది నుండి విధులను నిర్వహిస్తున్నది. ఇది 1935 వ సంవత్సరం భారత ప్రభుత్వ చట్టం ద్వారా స్థాపించబడిన సమాఖ్య న్యాయస్థానం నుండి రూపుదిద్దుకొన్నది.

మీకు తెలుసా?

ప్రస్తుతం సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో సహా మొత్తం న్యాయమూర్తుల సంఖ్య ఎంత?

సుప్రీంకోర్టు నిర్మాణం

1950వ సంవత్సరం రాజ్యాంగ ప్రారంభ కాలంలో ఒక ప్రధాన న్యాయమూర్తితో పాటు 8 మంది న్యాయమూర్తులను సుప్రీంకోర్టు కలిగి ఉండెను. ప్రస్తుతం సుప్రీంకోర్టు ఒక ప్రధాన న్యాయమూర్తితో పాటు 28 మంది న్యాయమూర్తులను కలిగి ఉన్నది.

న్యాయమూర్తుల నియామకం

సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని రాష్ట్రపతి నియమించును. ఇతర న్యాయమూర్తులను ప్రధాన న్యాయమూర్తి అధ్యక్షుడిగా ఉండి, అందులోని సీనియర్ న్యాయమూర్తుల కమిటీ (కొలీజియం) సలహా మేరకు రాష్ట్రపతి నియమించును.

సుప్రీంకోర్టు న్యాయమూర్తుల అర్హతలు

- అతడు భారత పౌరుడై ఉండాలి.
- 5 సంవత్సరములు హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేసి ఉండాలి.
- అతనికి 10 సంవత్సరాలు హైకోర్టులో న్యాయవాదిగా పనిచేసిన అనుభవం ఉండాలి.
- రాష్ట్రపతి దృష్టిలో గొప్ప న్యాయనిపుణుడుగా ఉండాలి.

తాత్కాలిక ప్రాతిపదికన సుప్రీంకోర్టు న్యాయమూర్తులను నియమించడానికి రాజ్యాంగ చట్టంలో వివిధవిధానాలు రూపొందించబడ్డాయి. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తితో పాటు ఇతర న్యాయమూర్తులు 65 సం॥ వయస్సు వరకు పదవిలో కొనసాగుదురు. సుప్రీంకోర్టు న్యాయమూర్తులు తమ పదవీకాలం పూర్తికావడానికి ముందుగానే రాష్ట్రపతికి రాజీనామా పత్రాన్ని ఇచ్చి పదవి నుండి వైదొలగవచ్చు. లేదా మహాభియోగ తీర్మానం మూలంగా సుప్రీంకోర్టు న్యాయమూర్తులను పదవి నుండి తొలగించు అధికారాన్ని పార్లమెంటు కలిగి ఉన్నది. సుప్రీంకోర్టు యొక్క శాశ్వత ప్రధాన శాఖ కొత్తఢిల్లీలో కలదు. భారత రాష్ట్రపతి అనుమతితో భారత ప్రధాన న్యాయమూర్తి భారతదేశంలోని ఏదైనా ప్రాంతంలో న్యాయస్థాన ధర్మాసనం ఏర్పరచడానికి అధికారం కలదు.

సుప్రీంకోర్టు అధికారాలు మరియు విధులు

(అ) ఒరిజనల్ అధికార పరిధి

సుప్రీంకోర్టుకు ప్రత్యక్షంగా అప్పీలు చేసే కేసులు

10th_Civics_Unit 02.indd 267 08-02-2023 13:19:38

ఒరిజినల్ అధికార పరిధిలోకి వచ్చును. ఇవి 1. భారత కేంద్ర ప్రభుత్వం మరియు రాష్ట్రాల మధ్య ఏర్పడే వివాదాలు. 2. రెండు లేదా అంతకంటే ఎక్కువ రాష్ట్రాల మధ్య వివాదాలు 3. ప్రాథమిక హక్కులు అమలుకు ఆటంకం కలిగినపుడు సుప్రీంకోర్టు జారీ చేసే రిట్లు.

(ఆ) అప్పీలు అధికార పరిధి

భారతదేశంలో సుప్రీంకోర్టు తుది అప్పీలు కోర్టు. అప్పీళ్ళ అధికారానికి సంబంధించి సుప్రీంకోర్టు తీర్పులు వ్యతిరేకంగా వచ్చిన సివిల్, క్రిమినల్, రాజ్యాంగ బద్ద కేసులకు సంబంధించి విచారించును. అయితే, హైకోర్టు నుండి సుప్రీంకోర్టుకు అప్పీలు చేసే అర్హత కలిగినదని హైకోర్టు ద్వారా ధృవీకరణ పొందిన తర్వాతనే విచారణకు స్వీకరించును.

(ఇ) సలహా అధికార పరిధి

ప్రజా ప్రాధాన్యత సంబంధించిన ఏదేని చట్టం లేదా నిజనిర్ధారణకు రాష్ట్రపతి సుప్రీంకోర్టు సలహాను స్వీకరించుటకు రాజ్యాంగం అవకాశం కల్పించింది.

(ఈ) ఇతర అధికార పరిధి

- సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పులకు భారతదేశములోని ఇతర అన్ని కోర్టులు కట్టుబడి ఉండాలి.
- రాష్ట్రపతి అనుమతి పొంది, న్యాయస్థానం యొక్క సాధారణ విధివిధానాలు, క్రమశిక్షణ అధికరణంలు రూపొందించడానికి సుప్రీంకోర్టుకి అధికారం కలదు.

(ఉ) న్యాయ సమీక్షాధికారం

ఒక చట్టమును రాజ్యాంగ వ్యతిరేకమని ప్రకటించు అధికారం సుప్రీంకోర్టుకి కలదు. దీనినే "న్యాయసమీక్షాధికారం" అంటారు. భారత సుప్రీంకోర్టుకు వ్యక్తిగత సమీక్షచేయు అధికారం ఈ క్రింది వాటిపై కలదు.

1) కేంద్రం మరియు రాష్ట్రాల మధ్య వివాదాలు
2) రాజ్యాంగబద్ధమైన సందేహాలు, అభిప్రాయ భేదాలుపై నివృత్తి చేసి వివరణ ఇస్తుంది.
3) ప్రాథమిక హక్కులను సంరక్షించును.
4) రాష్ట్రాల శాసనసభలు ఆమోదించిన చట్టాలు రాజ్యాంగబద్ధంగా ఉన్నవా లేవా అని సమీక్షించును.

సారాంశము

- కేంద్ర ప్రభుత్వం మూడు అంగాలను కలిగి ఉన్నది. అవి: కేంద్ర కార్యనిర్వాహక శాఖ, శాసన శాఖ, న్యాయశాఖ.
- ప్రధానమంత్రి మరియు ఇతర మంత్రులను రాష్ట్రపతి నియమించును.
- భారత పార్లమెంటు మూడు విభాగములు కలిగినది. అవి: రాష్ట్రపతి, రాజ్యసభ (ఎగువ సభ), లోక్‌సభ (దిగువ సభ).
- భారతదేశ ప్రభుత్వ అటార్నీజనరల్ దేశం యొక్క ప్రధాన న్యాయశాఖ అధికారి అగును. అతడు రాష్ట్రపతి ద్వారా నియామకం చేయబడుతాడు.
- భారత రాజ్యాంగం యొక్క సంరక్షకుడిగా సుప్రీం కోర్టు వ్యవహరిస్తుంది.
- సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిని రాష్ట్రపతి నియమించును.

A-Z పదకోశం

Terminate	bring to an untimely end.	ముగింపుకు తీసుకొనివచ్చుట
Contingency fund	an amount of money that can be used to pay for problems that might happen.	అగంతుక నిధి
Pardon	Absolving the convict of all guilt and punishment.	క్షమాపణ
Remission	Quantitative reduction of punishment without affecting Nature of punishment.	శిక్షను తగ్గించుట
Precedence	priority of importance.	తొలి ప్రాధాన్యత
Ex-officio	because of an office.	అధికారికంగా

10th_Civics_Unit 02.indd 268 08-02-2023 13:19:38

మూల్యాంకనం

XI8E9

I. సరియైన జవాబును ఎన్నుకొనుము

1. _____ కేంద్ర ప్రభుత్వ రాజ్యాంగ అధ్యక్షుడు అగును.
   అ) రాష్ట్రపతి
   ఆ) ప్రధాన న్యాయమూర్తి
   ఇ) ప్రధానమంత్రి
   ఈ) మంత్రిమండలి
2. ఒక బిల్లును ఆర్థికబిల్లా లేదా ఇతర బిల్లులా అని తీర్మానించే అధికారము కలిగినవారు
   అ) రాష్ట్రపతి
   ఆ) భారత ప్రభుత్వ అటార్నీ జనరల్
   ఇ) పార్లమెంటు వ్యవహారాల మంత్రి
   ఈ) లోక్‌సభ అధ్యక్షుడు
3. మంత్రిమండలి సమిష్టిగా దీనికి బాధ్యత వహించును.
   అ) రాష్ట్రపతి ఆ) లోక్‌సభ
   ఇ) ప్రధానమంత్రి ఈ) రాజ్యసభ
4. లోక్‌సభ ఎన్నికలలో పోటీచేయడానికి అవసరమైన కనీస వయస్సు
   అ) 18 సం॥ ఆ) 21 సం॥
   ఇ) 25 సం॥ ఈ) 30 సం॥
5. భారతదేశ రాష్ట్రాల సరిహద్దులు మార్పులు చేర్పులు చేయడానికి అధికారము పొందినవారు/వ్యవస్థ
   అ) రాష్ట్రపతి ఆ) ప్రధానమంత్రి
   ఇ) రాష్ట్రప్రభుత్వం ఈ) పార్లమెంటు
6. క్రింద తెలుపబడిన ఏ అధికరణం ప్రకారం రాష్ట్రపతి ఆర్థిక అత్యవసర పరిస్థితిని ప్రకటించును?
   అ) 352 వ అధికరణం ఆ) 360 వ అధికరణం
   ఇ) 356 వ అధికరణం ఈ) 365 వ అధికరణం
7. సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు ఇతర న్యాయమూర్తులను నియమించేవారు
   అ) రాష్ట్రపతి
   ఆ) భారతప్రభుత్వ అటార్నీజనరల్
   ఇ) గవర్నర్
   ఈ) ప్రధానమంత్రి

II. క్రింది ఖాళీలను పూర్తి చేయండి

1. _____ బిల్లు రాష్ట్రపతి యొక్క ఆమోదం లేకుండా పార్లమెంటులో ప్రవేశపెట్టడానికి వీలుకాదు.
2. _____ దేశం యొక్క నిజమైన అధ్యక్షుడుగాను, దేశం యొక్క ముఖ్యమైన సమాచార సంబంధాల ప్రతినిధిగాను వ్యవహరించును.
3. _____ అధికారిగా ఉండునది రాజ్యసభ అధ్యక్షుడు అగును.
4. పార్లమెంటులోని రెండు సభలలోను ప్రసంగించడానికి, సమావేశాలలో పాల్గొను హక్కు కలిగినది _____
5. సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి మరియు ఇతర న్యాయమూర్తులు పదవీ విరమణ చేయు వయస్సు _____.
6. _____ భారత రాజ్యాంగానికి రక్షకుడుగా వ్యవహరించును.

III. సరియైన జతను ఎన్నుకోండి

1. i) రాజ్యసభ యొక్క మొత్తం సభ్యుల సంఖ్య 250.
   ii) వ్యాకరణం, సామాన్యశాస్త్రం, కళలు, సమాజసేవ వంటి రంగాలలో ప్రత్యేక జ్ఞానం మరియు అనుభవం పొందిన 12 మందిని రాజ్యసభకు రాష్ట్రపతి నియమించును.
   iii) రాజ్యసభ సభ్యుల వయస్సు 30 సంవత్సరాలకు తక్కువగా ఉండరాదు.
   iv) రాజ్యసభ సభ్యులు ప్రత్యక్షంగా ప్రజల ద్వారా ఎన్నిక కాబడుచున్నారు.
   అ) ii మరియు iv సరియైనవి.
   ఆ) iii మరియు iv సరియైనవి.
   ఇ) i మరియు iv సరియైనవి.
   ఈ) i, ii మరియు iii సరియైనవి.
2. i) సుప్రీంకోర్టు న్యాయమూర్తులు మరియు ఇతర న్యాయమూర్తుల పదవీ విరమణ వయస్సు-62
   ii) కేంద్ర ప్రభుత్వ మూడవ అంగము న్యాయశాఖ.
   iii) ప్రాథమిక హక్కులకు సంబంధించిన కేసులు, సుప్రీంకోర్టు యొక్క అప్పీళ్ళ విచారణా పరిధికి సంబంధించినవి.
   iv) సుప్రీంకోర్టు వెలువరించు చట్టము భారతదేశము యొక్క అన్ని న్యాయస్థానాలలోను కట్టుబాటు చేయును.
   అ) ii మరియు iv సరియైనవి.
   ఆ) iii మరియు iv సరియైనవి.
   ఇ) i మరియు iv సరియైనవి.
   ఈ) i మరియు ii సరియైనవి.

10th_Civics_Unit 02.indd 269 08-02-2023 13:19:38

IV. జతపరుచుము

1. అధికరణం 53 - జాతీయ అత్యవసర పరిస్థితి
2. అధికరణం 63 - అంతర్గత అత్యవసర పరిస్థితి
3. అధికరణం 356 - రాష్ట్రపతి కార్యనిర్వహణ అధికారం
4. అధికరణం 76 - ఉపరాష్ట్రపతి పదవి
5. అధికరణం 352 - అటార్నీజనరల్ పదవి

V. క్లుప్తంగా జవాబులు వ్రాయండి

1. భారత రాష్ట్రపతి ఎన్నిక ఏవిధంగా జరుగుతుంది?
2. కేంద్ర ప్రభుత్వం యొక్క మంత్రులు ఎన్ని విధాలు?
3. సుప్రీంకోర్టు న్యాయమూర్తి కావడానికి అర్హతలేవి?
4. ఆర్థిక బిల్లు అనగానేమి?
5. భారత ప్రభుత్వ అటార్నీ జనరల్ యొక్క ప్రత్యేక అధికారములు రెండింటిని తెలపండి.

VI. విపులంగా సమాధానాలు వ్రాయండి.

1. భారత రాష్ట్రపతి అధికారాలు మరియు విధులను తెల్పండి.
2. భారత సుప్రీంకోర్టు యొక్క అధికారాలను వివరించండి.
3. భారత ప్రధానమంత్రి యొక్క అధికారాలు మరియు విధులేవి?
4. పార్లమెంటు యొక్క అధికారాలు మరియు విధులను వివరించండి.

VII. ప్రాజెక్టు మరియు కృత్యములు

1. నమూనా పార్లమెంటును నీ తరగతిగదిలో ఏర్పాటు చేసి, రాష్ట్రపతి, ప్రధానమంత్రి, మంత్రుల పాత్రను గురించి వివరించండి.
2. భారత రాష్ట్రపతికి, అమెరికా సంయుక్త రాష్ట్రాల అధ్యక్షునికి మధ్య గల సారూప్యత, వ్యత్యాసాలను వ్యక్తీకరించండి.
3. భారతదేశ రాష్ట్రపతులు మరియు ప్రధానమంత్రుల జాబితాను రూపొందించుము.

పరిశీలన గ్రంథాలు

1. D.D. Basu - Introduction of the Constitution of India, S.C. Sarkar & Sons (Private) Ltd, 1982.
2. PM Bakshi - The Constitution of India, Universal Law Publishing - an imprint of LexisNexis, 2018.
3. Subhash Kashyap - Our Constitution, National Book Trust, India, 2011.

అంతర్జాల వనరులు

1. https://www.india.org/
2. https://presidentofindia.nic.in/
3. http://vicepresidentofindia.nic.in/
4. http://www.pmindia.gov.in/en/
5. https://www.sci.gov.in/



అంతర్జాల కృత్యం

కేంద్ర ప్రభుత్వము

సోపానాలు

- అంతర్జాల బ్రౌజర్‌ను తెరచి URL ను టైపు చేయుము.
- Who's మెనూలోని Items క్లిక్‌చేసి ప్రస్తుత ప్రభుత్వ అంగాలను మరియు లోక్‌సభ, రాజ్యసభ గురించి తెలుసుకొనుము.
- ఉదాహరణకు ఎడమవైపు మెనూలోని President ని క్లిక్ చేసి రాష్ట్రపతి గురించిన విషయాలను చూడుము.
- అదేవిధంగా ప్రస్తుత ప్రభుత్వ అంగాలలోని అన్ని విషయాలు చూడవచ్చును.

Website URL:

https://www.india.gov.in/my-government/whos-who

10th_Civics_Unit 02.indd 270 08-02-2023 13:19:38

అధ్యాయం - 3

రాష్ట్ర ప్రభుత్వము



అభ్యసన లక్ష్యాలు

- రాష్ట్రప్రభుత్వ అమరిక గురించి పరిజ్ఞానము పొందుట.
- గవర్నరు, ముఖ్యమంత్రి, మంత్రులు మరియు సభాపతి యొక్క అధికారములు మరియు విధులను తెలుసుకొనుట.
- రాష్ట్ర శాసనసభను గురించి తెలుసుకొనుట.
- రాష్ట్ర న్యాయ వ్యవస్థను మరియు పనితీరును తెలుసుకొనుట.

G0N7L

పరిచయం

భారత రాజ్యాంగం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల కోసం ప్రత్యేక పరిపాలనతో కూడిన సమాఖ్య ప్రభుత్వాన్ని అందిస్తుంది. ఈ సమాఖ్య ప్రభుత్వంలో దేశ రాజధాని అయిన ఢిల్లీ, 8 కేంద్రపాలిత ప్రాంతములు మరియు 28 రాష్ట్రములు కలవు. రాజ్యాంగం కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల పరిపాలనా వ్యవస్థను రూపొందిస్తుంది. రాజ్యాంగములో భాగము VI లోని 152 నుండి 237 వరకు గల ప్రకరణలు అన్ని రాష్ట్రాల సమానత్వమును తెల్పును. కేంద్ర ప్రభుత్వము వలె రాష్ట్ర ప్రభుత్వములు శాసననిర్మాణ, కార్యనిర్వాహక మరియు న్యాయశాఖ అను మూడు విభాగములుగా రూపొందించబడియున్నవి.

3.1 కార్యనిర్వాహక శాఖ

గవర్నరు

గవర్నరు రాష్ట్ర ప్రభుత్వ రాజ్యాంగ అధ్యక్షుడు. సాధారణంగా ప్రతి రాష్ట్రమునకు ఒక గవర్నరు ఉండును. కాని కొన్ని పరిమితులతో రెండు లేక అంతకంటే ఎక్కువ రాష్ట్రములకు ఒకరినే గవర్నరుగా నియమించవచ్చు.



10th_Civics_Unit 03.indd 271 24-01-2023 15:46:01

154 వ రాజ్యాంగ ప్రకరణ రాష్ట్ర గవర్నర్ యొక్క అధికారములను గురించి తెల్పును.

నియామకము

రాష్ట్ర గవర్నరు భారత రాష్ట్రపతిచే నియమించబడును. అతని పదవి కాలము 5 సం॥. కాని రాష్ట్రపతి కోరిక మేరకు పదవి కాలము పొడగించవచ్చు. సాధారణంగా, తన స్వంత రాష్ట్రంలో గవర్నరుగా నియమించుటకు వీలుకాదు. అంతేకాక రాష్ట్రపతి ఉత్తర్వులు మేరకు గవర్నరును ఒక రాష్ట్రము నుండి మరొక రాష్ట్రమునకు బదిలీ చేయవచ్చు. రాష్ట్రపతికి గవర్నర్ తన రాజీనామా లేఖను ఇవ్వడం ద్వారా ఎప్పుడైనా రాజీనామా చేయవచ్చు.

రాష్ట్ర శాసనసభ లేక రాష్ట్ర ఉన్నత న్యాయస్థానముచే గవర్నరును పదవి నుండి తొలగించుటకు వీలుకాదు. ఒకరిని ఎన్నిసార్లు అయినా గవర్నరుగా నియమించవచ్చు. ఒక వ్యక్తిని ఒక రాష్ట్ర గవర్నరుగా నియమించుటకు రెండు నియమాలను పాటిస్తారు. అవి: ఒక వ్యక్తి ఏ రాష్ట్రమునకు గవర్నరుగా నియమింపబడునో ఆ రాష్ట్ర పౌరసత్వమును పొంది ఉండరాదు మరియు గవర్నరుగా నియమింపబడు వ్యక్తిని గూర్చి కేంద్ర ప్రభుత్వము రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదించి అతని పేరును సిఫార్సు చేయవలెను.

రాజ్యాంగ ప్రకరణ 158 (3A) ప్రకారము ఒక వ్యక్తి రెండు లేక అంతకు మించి రాష్ట్రములకు గవర్నరుగా నియమింపబడినపుడు రాష్ట్రపతి ఉత్తర్వు మేరకు వారి జీతభత్యములకు సంబంధించి, రాష్ట్రములు పంచుకొనే విధంగా తీర్మానించవచ్చు.

అర్హతలు



భారత రాజ్యాంగ ప్రకరణ 157 మరియు ప్రకరణ 158 ప్రకారము గవర్నరు అభ్యర్థి క్రింది అర్హతలు కలిగి ఉండవలెను.

- భారతీయ పౌరుడుగా ఉండవలెను.
- అతడు/ఆమె 35 సం॥ నిండియుండవలెను.
- అతడు/ఆమె పార్లమెంటు సభ్యుడుగానో లేక శాసన సభ సభ్యుడిగానో ఉండకూడదు. అలా ఉన్నయెడల ఆ సభ్యత్వము ఖాళీ అగును.
- లాభదాయకమైన పదవులలో ఉండరాదు.

గవర్నరు యొక్క అధికారములు మరియు విధులు

గవర్నరు రాష్ట్ర ప్రభుత్వ కార్యనిర్వాహక అధ్యక్షుడుగానే కాక పలు అధికారములను కలిగివుండును. ప్రకరణ 163 ప్రకారము ముఖ్యమంత్రి న్యాయకత్వములోని మంత్రిమండలిని గవర్నర్ కొన్ని ప్రత్యేక కార్యక్రమములను తప్ప ఇతర విషయాలలో మార్గదర్శకం చేయును మరియు సలహాలనిచ్చును. గవర్నరు రాష్ట్ర నిర్వహణ అధికారిగా క్రింది అధికారములను, విధులను నిర్వర్తించును.

కార్యనిర్వహణ అధికారములు

- రాష్ట్ర శాసనసభ ఎన్నికలయందు మెజారిటీ సాధించిన పార్టీ నాయకుని ముఖ్యమంత్రిగా గవర్నరు నియమించును.
- ముఖ్యమంత్రి యొక్క సలహా మేరకు మంత్రిమండలిని నియమించును.
- రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ మరియు సభ్యులను నియమించును.
- రాష్ట్ర ఎన్నికల కమిషనర్‌ను నియమించి అతని పదవీకాలం మరియు ఉద్యోగ నిబంధనలను నిర్ణయించును.
- రాష్ట్ర విశ్వవిద్యాలయములకు కులపతిగా వ్యవహరిస్తూ, ఉప కులపతులను నియమించును.
- రాష్ట్రపతి అత్యవసర పరిస్థితిని ప్రకటించినపుడు, రాష్ట్రపతి ప్రతినిధిగా, గవర్నరే రాష్ట్ర పరిపాలనను ప్రత్యక్షముగా నిర్వర్తించును.

శాసన అధికారములు

రాష్ట్ర శాసనసభలో గవర్నరు ఒక అంతర్భాగంగా వ్యవహరించును. అయితే ఇతను శాసనసభ సభ్యుడు కాదు. గవర్నరు ఈ క్రింది శాసన అధికారములు మరియు విధులను నిర్వహించును.

- గవర్నరుకు శాసనసభను సమావేశపరచుటకు, వాయిదా వేయుటకు మరియు శాసన సభను రద్దుచేయుటకు అధికారము కలదు.
- సాధారణ ఎన్నికలు ముగిసిన తరువాత ముఖ్యమంత్రి మరియు ఇతర మంత్రులను నియమించిన తరువాత ఏర్పాటు చేసిన మొదటి శాసనసభ సమావేశములో గవర్నర్ ప్రసంగించును.
- పెండింగ్‌లో ఉన్న శాసన ముసాయిదా సంబంధిత సందేశాలను శాసన సభకు గవర్నరు ఉత్తర్వులు పంపవచ్చును.
- సభాధ్యక్షుడు మరియు ఉప సభాధ్యక్షుని పదవులు ఖాళీగా ఉన్నప్పుడు శాసనసభ నిర్వహణ కొరకు ఏ శాసన సభ్యుడినైనను సభాధ్యక్షునిగా గవర్నరు నియమించవచ్చును.

10th_Civics_Unit 03.indd 272 24-01-2023 15:46:01

- ఆంగ్లో-ఇండియన్‌కు చెందిన ఒక సభ్యుని రాష్ట్ర శాసనసభకు నియమించవచ్చును.
- కళారంగం, సాహిత్యం, విజ్ఞానము, సహకార ఉద్యమం మరియు సమాజ సేవలయందు ప్రత్యేకత గల వారిని శాసన మండలిలో 1/6 వంతు సభ్యులుగా ప్రతిపాదించును.
- రాష్ట్ర శాసనసభ ఆమోదించిన ప్రతి బిల్లు ఇతని సంతకం తరువాత మాత్రమే చట్టం అవుతుంది. అయితే శాసనసభ ఆమోదం పొందిన బిల్లును గవర్నరుకు పంపినపుడు ఆ బిల్లుకు తన అంగీకారము తెలుపవచ్చును లేదా నిరాకరించవచ్చును లేదా పునఃపరిశీలన కోసం బిల్లును తిరిగి శాసన సభకు పంపవచ్చును.
- రాజ్యాంగ ప్రకరణ 213 ప్రకారము రాష్ట్ర శాసనసభ సమావేశాలు జరగలేనప్పుడు, గవర్నరు ఆర్డినెన్సులను జారీ చేయును. కానీ ఈ ఆర్డినెన్సు ఆరు నెలల్లో రాష్ట్ర శాసనసభచే ఆమోదం పొందాలి. గవర్నరు ఎప్పుడైనా ఆర్డినెన్సును ఉపసంహరించుకోవచ్చును.
- రాష్ట్ర వార్షిక ఆర్థిక సంఘం నివేదిక, రాష్ట్ర పబ్లిక్ సర్వీసు కమిషన్ నివేదిక, కంట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ నివేదికలను శాసన సభకు సమర్పించును.

ఆర్థిక అధికారములు

- రాష్ట్ర వార్షిక బడ్జెట్ (annual budget) ను తయారుచేసి శాసనసభలో ప్రవేశ పెట్టు అధికారము గవర్నరుకు రాజ్యాంగం కల్పించినది. అవసరమైనచో ఉప బడ్జెట్టును ప్రవేశపెట్టవచ్చు.
- గవర్నర్ యొక్క ఆమోదంతోనే ఆర్థిక బిల్లు శాసనసభలో ప్రవేశపెట్టబడును.
- రాష్ట్రంలో ఊహించని వ్యయములకుగాను గవర్నర్ అత్యవసర నిధుల నుండి నిధులను కేటాయించబడును.
- పంచాయితీలు మరియు మునిసిపాలిటీల ఆర్థిక స్థితిని సమీక్షించడానికి ప్రతి ఐదు సం॥రాలకు ఒకసారి ఆర్థిక కమీషన్‌ను ఏర్పాటు చేయును.

న్యాయ అధికారములు

- రాష్ట్ర ప్రభుత్వ తరపు న్యాయవాదిని (Attorney-General) నియమించును.
- రాష్ట్రంలో క్రింది స్థాయి న్యాయ స్థానములకు న్యాయమూర్తులను నియమించబడును. ఉన్నత న్యాయస్థాన ఆలోచన మేరకు జిల్లా న్యాయమూర్తుల నియామకం మరియు పదోన్నతులను చేపట్టును.
- గవర్నరును సంప్రదించి, రాష్ట్ర ఉన్నత న్యాయస్థాన ప్రధాన న్యాయమూర్తి ని రాష్ట్రపతి నియమించును.
- నేరస్థులు క్షమాభిక్ష కోరినప్పుడు, మన్నించవచ్చు లేక శిక్షను తగ్గించవచ్చు లేక మరణ శిక్షను నిలుపవచ్చును.

విచక్షణ అధికారములు

- రాష్ట్రపతి యొక్క ఆమోదం కొరకు గవర్నరు బిల్లును నిలిపియుంచవచ్చును.
- రాష్ట్ర శాసనసభకు జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ఏ పార్టీకి మెజారిటీ రానియెడల గవర్నరు ఏ పార్టీ నాయకుని అయినా ఆహ్వానించి ప్రభుత్వమును ఏర్పాటు చేయమని కోరవవచ్చును.
- మంత్రి మండలి తన మెజారిటీని కోల్పోయినట్లయితే శాసనసభను రద్దు చేయవచ్చు.

అత్యవసర అధికారములు

రాజ్యాంగ నిబంధనలకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం పాలనచేయడం లేదని గవర్నరు అసంతృప్తి చెందినట్లయితే ప్రకరణ 356 ప్రకారం రాష్ట్ర ప్రభుత్వమును రద్దుపరచుటకు రాష్ట్రపతికి సిఫార్సు చేయవచ్చు. రాష్ట్ర ప్రభుత్వము రద్దయిన వెంటనే రాష్ట్రపతి పాలన అమలులోనికివచ్చును. గవర్నరు రాష్ట్రపతి ప్రతినిధిగా వ్యవహరించును.

గవర్నరు యొక్క ప్రత్యేక అధికారములు

రాజ్యాంగ ప్రకరణం 361(1) ప్రకారం క్రింది ప్రత్యేక అధికారములను గవర్నరు కలిగివుండును.

- గవర్నరు తన యొక్క విధులను మరియు అధికారములను నిర్వర్తించుటలో అతను ఏ న్యాయ స్థానమునకు సమాధానం ఇవ్వవలసిన అవసరం లేదు.
- గవర్నర్ పదవీకాల సందర్భంలో అతనిని ఖైదు చేయడానికి, నేరారోపణ చేయుటకుగాని ఏ కోర్టు ఉత్తర్వులు జారీ చేయుటకు వీలుగాదు.

3.2 ముఖ్యమంత్రి

రాజ్యాంగం అందించిన పార్లమెంటరీ వ్యవస్థలో గవర్నర్ నామమాత్రపు కార్యనిర్వాహక అధికారాన్ని మరియు ముఖ్యమంత్రి నిజమైన కార్యనిర్వాహక అధికారాన్ని కలిగియుండును. మరో మాటలో చెప్పాలంటే,ముఖ్యమంత్రి ప్రభుత్వ అధిపతిగా ఉండగా గవర్నర్ రాష్ట్ర అధినేతగా ఉండును.

10th_Civics_Unit 03.indd 273 24-01-2023 15:46:01

ముఖ్యమంత్రి నియామకం

రాష్ట్ర ముఖ్యమంత్రిని గవర్నర్ నియమించును. రాష్ట్ర ముఖ్యమంత్రి పదవి కాలం నిర్దిష్టమైనది కాదు. శాసనసభ సభ్యుల మెజారిటీ మద్దతు పొందినంత కాలం అతడు ముఖ్యమంత్రిగా కొనసాగవచ్చును. ఎప్పుడైనా శాసనసభలో మెజారిటీని కోల్పోయిన యెడల తన పదవికి రాజీనామా చేయును. శాసనసభలో ఇతర సభ్యుల పదవి కాలం వలె ముఖ్యమంత్రి కూడా తన పదవిలో 5 సం॥ కొనసాగును.

ముఖ్యమంత్రి అధికారములు మరియు విధులు

మంత్రి మండలికి సంబంధించిన అంశాలు

- ముఖ్యమంత్రి యొక్క సలహా మేరకు మంత్రులను గవర్నరు నియమించును.
- మంత్రులకు శాఖలను కేటాయించును.
- తన మంత్రిమండలిలో మార్పులను చేయవచ్చును.
- మంత్రిమండలి సమావేశమునకు నాయకత్వము వహించి నిర్ణయములను తీసుకొనును.
- మంత్రి మండలికి వారి విధులలో మార్గదర్శకంగా ఉండి దిశానిర్దేశం చేస్తూ, వారిని నియంత్రించి సమన్వయం చేయును.

గవర్నర్‌కు సంబంధించిన అంశములు

క్రింది అధికారులను నియమించుటకు గవర్నరుకు ముఖ్యమంత్రి సలహాలిచ్చును.

- రాష్ట్ర అడ్వకేట్ జనరల్.
- రాష్ట్ర ఎన్నికల అధికారి.
- రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ యొక్క చైర్మన్ మరియు సభ్యులు.
- రాష్ట్ర ప్రణాళిక సంఘం యొక్క అధ్యక్షుడు మరియు సభ్యులు.
- రాష్ట్ర ఆర్థిక సంఘాధ్యక్షుడు మరియు సభ్యులు.

శాసనసభకు సంబంధించిన అంశాలు

- శాసనసభ సమావేశమును ప్రారంభించుటకు, వాయిదావేయుటకు గవర్నరుకు ముఖ్యమంత్రి సలహాలందించును.
- శాసనసభలో ప్రభుత్వ విధానములను తెలియపరచును.
- శాసనసభలో ముసాయిదాలను (బిల్లులు) ప్రవేశపెట్టును.
- ఎప్పుడైనను శాసనసభను రద్దు పరచుటకు గవర్నరుకు సిపార్సు చేయును.

మంత్రి మండలి

మంత్రిమండలి రాష్ట్ర శాసనసభకు సమిష్టి బాధ్యత వహించును. మంత్రిమండలిలోని సభ్యులందరూ రాష్ట్ర శాసనసభ సభ్యులుగా ఉండవలయును. శాసనసభ సభ్యునిగా లేని వ్యక్తిని మంత్రిగా నియమించినచో 6 మాసములలోపు అతను శాసనసభ సభ్యుడిగా ఎన్నిక కావాలి. ముఖ్యమంత్రి నాయకత్వంతో మంత్రులందరూ సమిష్టిగా పని చేయవలయును. శాసనసభలో అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి నెగ్గినచో రాష్ట్ర మంత్రిమండలి రాజీనామా చేయవలయును.

రాజ్యాంగ ప్రకరణ l63 ప్రకారం మంత్రి మండలి గవర్నరుకు సలహాలు ఇచ్చును. ప్రకరణ 163(1) ప్రకారము ముఖ్యమంత్రి నాయకత్వంతో మంత్రిమండలి గవర్నర్‌కు అవసరమైనప్పుడు సహాయం అందించుచూ సలహాలివ్వవలయును.

మంత్రులకు సంబంధించిన ఇతర విధులు

ప్రకరణ 164(1) గవర్నరు ముఖ్యమంత్రిని నియమించుటను మరియు ముఖ్యమంత్రి సిఫార్సు చేసిన ఇతర మంత్రులను నియమించుటను తెలియజేస్తున్నది.

గవర్నరు యొక్క ఆమోదమున్నంత వరకు మంత్రిమండలి కొనసాగును. ముఖ్యమంత్రితో సహా మంత్రుల సంఖ్య మొత్తం శాసనసభ సభ్యుల సంఖ్యలో 15 శాతమునకు మించకూడదు అని ప్రకరణ 164(1A) తెలుపుచున్నది.

మంత్రిమండలి అధికారములు మరియు విధులు:

- రాష్ట్ర ప్రభుత్వమునకు సంబంధించిన విధి విధానములను రూపొందించి వాటిని సమర్థంగా అమలుపరచును.
- శాసనసభ కార్యక్రమములపై నిర్ణయం చేసి అన్ని ముఖ్యమైన ముసాయిదాలను తీర్మానించును.
- ఆర్థిక విధానమును నియంత్రించుటతో పాటు రాష్ట్ర ప్రజా సంక్షేమమునకు అనుగుణంగా పన్నులను రూపొందించును.
- ముఖ్య శాఖలకు శాఖాధిపతులను నియమించును.
- ఇతర రాష్ట్రములతో ఏర్పడిన సమస్యలను చర్చించి పరిష్కరించుటకు ప్రయత్నించును.
- రాష్ట్ర ఖజానా నుండి ఖర్చులను భరించుటకు ప్రణాళిక నివేదికను రూపొందించును.
- శాసనసభలో ఒక బిల్లును ప్రవేశ పెట్టినపుడు అది సాధారణ బిల్లా లేక ఆర్థిక బిల్లా అని తీర్మానించును.

10th_Civics_Unit 03.indd 274 24-01-2023 15:46:01

- మంత్రి మండలిలోని ప్రతి మంత్రి తమ శాఖల విధులను పర్యవేక్షించి, నియంత్రించి సమన్వయపరచును.
- సంవత్సరిక ఆదాయ వ్యయాల ప్రణాళిక (Budget) కు తుది రూపానిస్తుంది.

3.3 రాష్ట్ర శాసనసభ

భారత రాజ్యాంగము అన్ని రాష్ట్రములకు శాసనసభల ఏర్పాటుకు అవకాశం కల్పించినది. దాదాపుగా అనేక రాష్ట్రములు ఏకసభా విధానమును మాత్రమే కలిగియున్నవి. కొన్ని రాష్ట్రములు ద్విసభా విధానమును కలిగియున్నవి. ఉదాహరణ: బీహార్, కర్ణాటక, మహారాష్ట్ర, ఉత్తరప్రదేశ్, ఆంధ్రప్రదేశ్, మరియు తెలంగాణ మరియు జమ్ము –కాశ్మీర్. దిగువ సభ (శాసన సభ) రాష్ట్ర ప్రజలకు ప్రాతినిధ్యం వహించును. ఎగువ సభ (శాసన మండలి) నందు ఉపాధ్యాయులు, పట్టభద్రులు మరియు స్థానిక ప్రభుత్వ ప్రతినిధులు ప్రాతినిధ్యం కలిగియుండును.



తమిళనాడు శాసన సభ

తమిళనాడు యొక్క మొత్తం శాసన సభ్యుల సంఖ్య 234. మంత్రుల సంఖ్య 36 వరకు ఉండవచ్చును. ఇది 234 లో 15 శాతము.

శాసన సభ (దిగువ సభ)

రాష్ట్ర శాసనసభ ఒక ముఖ్యమైన సభ. ఇది రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిజమైన అధికార కేంద్రం ఇందులో వయోజన ఓటింగు పద్ధతి ద్వారా ప్రజలచే ఎన్నుకోబడిన శాసన సభ్యులు ఉందురు. శాసనసభ సభ్యుల సంఖ్య జనాభా ప్రాతిపదికన రాష్ట్రముల మధ్య వ్యత్యాసములుండును. అయినను శాసనసభ సభ్యుల సంఖ్య గరిష్టంగా 500కు మించకుండా కనీసం 60 కు తక్కువ కాకుండా ఉండవలెను. శాసనసభ పదవీకాలం 5 సంవత్సరాలు. అయినను 5సంవత్సరాలు ముగియకముందే శాసనసభను రద్దుపరచవచ్చును.

ఎగువ సభ సభ్యుల సంఖ్య ఆ రాష్ట్ర మొత్తం శాసనసభ్యుల సంఖ్యలో 1/3 వంతు తగ్గకుండా ఉండవలెను. అయినను ఎగువ సభ సభ్యుల సంఖ్య 40కి తగ్గకుండా ఉండవలెను.

శాసనసభ అమరిక

తమిళనాడు శాసనసభ సభ్యుల సంఖ్య 235 వీరిలో 234 సభ్యులను వయోజన ఓటింగ్ పద్ధతి ద్వారా ప్రజలు నేరుగా ఎన్నుకొందురు. ఆంగ్లో ఇండియన్‌లకు సంబంధించిన ఒకరిని గవర్నరు నియమించును.

మంత్రిమండలి మరియు మంత్రిమండలి కమిటీలు

మంత్రివర్గ కాబినెట్ అని పిలువబడు సభ, మంత్రి మండలి యొక్క కేంద్రకముగా ఉండును. ఇందులో కాబినెట్ మంత్రులు మాత్రమే ఉంటారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం యొక్క వాస్తవ అధికార కేంద్రంగా పని చేయుచున్నది.

మంత్రిమండలి వివిధ కాబినెట్ కమిటీల ద్వారా పనులను నిర్వహించును. అవి రెండు రకములు i) శాశ్వతమైనది ii) తాత్కాలికమైనది

సభాధ్యక్షుడు (The Speaker)

శాసనసభ్యులు సభాధ్యక్షుడుని మరియు ఉప సభాధ్యక్షున్ని ఎన్నుకుంటారు. సభాధ్యక్షుడు శాసనసభ సభ్యుడిగా కొనసాగుటకు వీలుకానప్పుడు, తన పదవికి రాజీనామా చేయాలి ఇతడు తన పదవిని ఎప్పుడైనను రాజీనామా చేయవచ్చును. శాసనసభ తీర్మానము మేరకు నోటీసు ఇచ్చి 14 రోజుల తరువాత సభాధ్యక్షున్ని పదవి నుండి తొలగించవచ్చును. ఈ తీర్మానము సభకు హాజరైన మెజారిటీ సభ్యుల ఆమోదం పొందాలి. శాసనసభ రద్దు అయినప్పుడు సభా సభాధ్యక్షుడు తన పదవిలో కొనసాగును. ఇతను కొత్త శాసనసభ మొదటి సమావేశం వరకు తన పదవిలో కొనసాగును. సభాధ్యక్షుడు లేని సమయములో అతని యొక్క పనులను ఉప సభాధ్యక్షుడు నిర్వహించును.

శాసన మండలి (ఎగువ సభ)

శాసన మండలి అనునది రాష్ట్ర శాసనసభ యొక్క ఎగువ సభ.

శాసన మండలి (విధాన పరిషత్) భారతదేశ రాష్ట్రముల శాసనసభలయందు ఒక ముఖ్య భాగంగా నున్నది. భారత దేశములోని 28 రాష్ట్రములలో 6 రాష్ట్రాల్లో మాత్రమే ఎగువ సభ కలదు. ద్విసభా విధానము నందు పరోక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోబడిన సభ్యులు ఉందురు. ఎగువ సభ అనునది శాశ్వత సభ. ఎందుకనగా దీనిని

10th_Civics_Unit 03.indd 275 24-01-2023 15:46:02

రద్దు చేయుటకు వీలు కాదు. వీరి యొక్క పదవీ కాలం 6 సంవత్సరాలు. ఇందులో ప్రతి రెండు సంవత్సరములకు 1/3 భాగం సభ్యులు పదవీ విరమణ పొందుదురు. ఒక వ్యక్తి ఎగువసభ నందు (శాసన మండలి) సభ్యత్వం పొందుటకు అతడు భారతీయ పౌరుడుగా ఉండవలెను. అతని వయస్సు 30 సంవత్సరములు నిండియుండవలెను. మంచి మానసిక స్థితిని కలిగియుండవలెను. అతడు పొందిన ఋణమును తిరిగి చెల్లించలేని స్థితిలో ఉండకూడదు. అతను/ఆమె ఏ రాష్ట్రములో పోటీచేయునో, ఆ రాష్ట్ర ఎన్నికల జాబితాలో అతను/ఆమె పేరు నమోదైయుండవలెను.

మీకు తెలుసా?

1986 నాటి తమిళనాడు శాసనమండలి, తమిళనాడు శాసనమండలి (రద్దు) బిల్లుచే తొలగించబడినది. ఈ చట్టము 1986 నవంబర్ ఒకటవ తారీఖున అమలుకు వచ్చినది.

ఎగువ సభ ఎన్నికలు

- 1/3 వంతు సభ్యులు స్థానిక సంస్థల ద్వారా ఎన్నుకోబడుదురు.
- 1/12 వంతు సభ్యులు రాష్ట్రములనందలి విశ్వవిద్యాలయముల పట్టభద్రుల ద్వారా ఎన్నుకోబడుదురు.
- 1 /12 వంతు సభ్యులు ఉపాధ్యాయులచే ఎన్నుకోబడుదురు.
- 1/3 వంతు సభ్యులు శాసనసభ్యుల ద్వారా ఎన్నుకోబడుదురు.
- 1/6 వంతు కళారంగము, సాహిత్యము, విజ్ఞానము, సాంఘిక సేవ మరియు సహకార సేవలయందు ప్రఖ్యాతిగాంచిన వారిని గవర్నరు ప్రత్యక్షముగా నియమించును.

అధ్యక్షుడు

అధ్యక్షుడు, (chair person అతడు / ఆమె) ఎగువసభ సమావేశమునకు అధ్యక్షత వహించును. అధ్యక్షుడు మరియు ఉపాధ్యక్షుడు ఎగువ సభ సభ్యులచే ఎన్నుకోబడుదురు. సభాధ్యక్షుడు లేని సమయములో ఉప సభాధ్యక్షుడు ఎగువ సభ సమావేశమునకు అధ్యక్షత వహించును.

ఎగువ సభ ఏర్పాటు మరియు రద్దుపరచుట

ఎగువ సభ ఏర్పాటు మరియు రద్దు గూర్చి ప్రకరణ 169 లో వివరించబడియున్నది. ఆ ప్రకరణ ప్రకారం శాసన సభకు హాజరైన మొత్తం సభ్యులలో 2/3 వంతు సభ్యులు ఓటు తీర్మానముచే ఎగువ సభను ఏర్పరచుటకు లేదా రద్దు పరచుటకు అవకాశం కలదు. ఈ తీర్మానం ద్వారా పార్లమెంటును సంప్రదించినచో, పార్లమెంట్ ఒక చట్టం ద్వారా ఎగువ సభను ఏర్పరచును లేదా రద్దుపరచును.

3.4 శాసన సభ విధులు

శాసన అధికారములు

రాజ్యాంగం ప్రకారం రాష్ట్ర జాబితాలో ఉన్న అన్ని అంశాలపై శాసనసభ చట్టములను అమలు చేయవచ్చును. ఉమ్మడి జాబితాలోని అంశాలపై కూడా శాసనసభ చట్టములను అమలు చేయవచ్చును. అయితే అదే చట్టమును కేంద్ర ప్రభుత్వం అమలు చేయునపుడు రాష్ట్ర ప్రభుత్వ చట్టము అమలుకు వీలు ఉండదు. కేంద్ర పార్లమెంటు అనుసరించే విధానము వలే రాష్ట్ర శాసనసభ యొక్క ముసాయిదా కనీస చట్టముగా రూపొందును. ప్రతి ముసాయిదా శాసనసభ యొక్క మూడు దశల పరిశీలన తర్వాతే ఆమోదం పొందును. గవర్నర్ యొక్క ఆమోదం పొందిన తర్వాతనే ముసాయిదా చట్టముగా రూపొందును.

ఆర్థిక అధికారములు

శాసనసభ రాష్ట్రము యొక్క ఆర్థిక పరిస్థితులను నియంత్రించును. శాసన సభ (దిగువ సభ) ఎగువ సభ కంటే ద్రవ్య సంబంధిత విషయములో అధిక అధికారములను కలిగి ఉండును. ద్రవ్య బిల్లును దిగువ సభలో మాత్రమే ప్రవేశపెట్టుటకు వీలగును. దిగువ సభ యొక్క అనుమతి లేనిదే నూతన పన్నులను ప్రవేశ పెట్టుటకు వీలుకాదు.

కార్యనిర్వాహణ శాఖపై నియంత్రణలు

శాసనసభ కార్యనిర్వాహణ శాఖను నియంత్రించును. మంత్రిమండలి శాసనసభకు బాధ్యత వహించును. శాసనసభ్యుల ప్రశ్నలకు మంత్రులు జవాబులివ్వవలెను. మంత్రిమండలికి వ్యతిరేకముగా శాసన సభ ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానమునందు విశ్వాసమును కోల్పోయినచో, మంత్రులు పదవిని కోల్పోవుదురు.

3.5 రాష్ట్ర న్యాయశాఖ

ఉన్నత న్యాయస్థానములు (హైకోర్టులు)

1862 సంవత్సరంలో కలకత్తా, బొంబాయి మరియు మద్రాసునందు ఉన్నత న్యాయస్థానములు ఏర్పరచబడినవి. కాలక్రమేణా ఆంగ్లేయుల పరిపాలనలో ఒక్కో మాగాణానికి ఒక ఉన్నత న్యాయస్థానము ఏర్పాటు.

10th_Civics_Unit 03.indd 276 24-01-2023 15:46:02

చేయబడినది. 1950 సం॥ తర్వాత ప్రారంభించబడిన ఉన్నత న్యాయస్థానములు సంబంధిత రాష్ట్రములకు ఉన్నత న్యాయస్థానములుగా వ్యవహరించినవి. రాష్ట్ర స్థాయిలో ఉన్న న్యాయస్థానములన్నింటికీ, ఉన్నత న్యాయస్థానం (High Courts) పెద్దది.



మద్రాసు ఉన్నత న్యాయస్థానము

భారత రాజ్యాంగము ఒక్కొక్క రాష్ట్రమునకు ఒక ఉన్నత న్యాయస్థానమును ఏర్పరచుటకు అవకాశం కల్పించినది. అయితే, 1956 వ సంవత్సరపు ఏడవ సవరణ చట్టము రెండు లేక అంతకంటే ఎక్కువ రాష్ట్రములు లేక కేంద్ర పాలితములతో కలిపి ఒక ఉమ్మడి ఉన్నత న్యాయస్థానము ఏర్పరచుటకు పార్లమెంటుకు అంగీకారము తెలిపినది.

ఉదా॥ పంజాబ్, హర్యానా మరియు కేంద్రపాలిత ప్రాంతమైన చండీఘర్ ప్రాంతములకు చండీఘర్‌లోని ఉమ్మడి ఉన్నత న్యాయస్థానము కొనసాగుచున్నది. అదేవిధంగా, గౌహతి హైకోర్టు నాలుగు ఈశాన్య రాష్ట్రాలైన అస్సాం, అరుణాచలప్రదేశ్, నాగాలాండ్ మరియు మిజోరంలకు ఒకే ఉన్నత న్యాయస్థానంగా ఉన్నది. ఈ హైకోర్టు క్రింద మూడు అదనపు ధర్మాసనాలు కలవు. అవి: ఇటానగర్ ధర్మాసనం, కోహిమా ధర్మాసనం మరియు ఐజ్వాల్ ధర్మాసనం. ఢిల్లీ ఒక రాష్ట్రంగా లేనప్పటికి స్వంతంగా ఒక ఉన్నత న్యాయస్థానాన్ని కలిగి ఉన్నది. ప్రతి న్యాయస్థానమునందు ప్రధాన న్యాయాధిపతి మరియు పలు న్యాయాధిపతులు ఉందురు. ఉన్నత న్యాయస్థానం యొక్క న్యాయమూర్తుల సంఖ్యలో ఒక రాష్ట్రమునకు మరొక రాష్ట్రమునకు వ్యత్యాసముండును. ఉన్నత న్యాయస్థానముల న్యాయమూర్తుల సంఖ్య రాష్ట్రపతిచే నిర్ణయించబడును. ప్రస్తుతము భారతదేశమునందు 28 రాష్ట్రములు మరియు 8 కేంద్రపాలిత ప్రాంతములతో కలిపి 25 ఉన్నత న్యాయస్థానములు కలవు.

మీకు తెలుసా?

1862 సం॥ జూన్ 26న విక్టోరియా మహారాణి ఇచ్చిన అనుమతి పత్రము ద్వారా మద్రాసు, బొంబాయి, కలకత్తా మాగాణములలో ఉన్నత న్యాయస్థానములు ఏర్పాటు చేయబడినది. ఇందులో మద్రాసు ఉన్నత న్యాయస్థాన ప్రాంగణము ప్రపంచములోనే 'లండన్' తరువాత రెండవ పెద్ద న్యాయస్థాన ప్రాంగణంగా ఉన్నది.

ఉన్నత న్యాయస్థానం యొక్క న్యాయ పరిధి మరియు అధికారములు

ఒరిజినల్ అధికార పరిధి

మద్రాసు, బొంబాయి, కలకత్తా ఉన్నత న్యాయస్థానము తనకు సంబంధించిన ఒరిజినల్ న్యాయ పరిధి అధికారములతో పాటు, అప్పీళ్ళ వ్యవహారములను విచారించు అధికారములను కూడా కలిగి ఉన్నవి. అయితే ఇతర న్యాయస్థానములు అప్పీళ్ళ వ్యవహారములను విచారించు అధికారములను మాత్రమే కలిగియున్నవి.

ప్రాధాన్యం కలిగిన కేసులు, వీలునామా, వివాహ సంబంధితకేసులు మరియు న్యాయస్థానము ధిక్కరింపుకేసుల లాంటి వాటిని మాత్రమే నేరుగా విచారించు అధికారాలను ఇవి కలిగియున్నవి. మాగాణ న్యాయస్థానములో తన పరిధిలోకి వచ్చు ప్రాంతములందు 2000 మరియు అంతకుమించిన విలువ గల క్రిమినల్ కేసులను, దానికి సంబంధించిన న్యాయ పరిధులను ఉపయోగించి మాగాణ న్యాయమూర్తులు విచారించవచ్చును.

అప్పీళ్ళ న్యాయ అధికార పరిధి

ఉన్నత న్యాయస్థానములు దిగువ న్యాయస్థానములనుండి మరియు వద్దకు వచ్చే అప్పీళ్ళ కేసులను (సివిల్, క్రిమినల్) విచారించును. దేశ సైనిక వ్యవస్థలోని ఆయుధ సామగ్రి సంబంధిత కేసులను విచారించుటకు దీనికి అధికారము లేదు.

రిట్ అధికార పరిధి

భారత రాజ్యాంగ ప్రకరణ 226 ప్రాథమిక హక్కులకు మాత్రమే కాకుండా, ఇతర విధులపై కూడా రిట్లను జారి చేయు అధికారము ఉన్నత న్యాయస్థానమునకు ఇవ్వబడినది. ప్రకరణ 32 ప్రకారం సుప్రీంకోర్టు ఇచ్చు న్యాయ రిట్లు, ఉత్తర్వులు మరియు మార్గదర్శకత్వములు వలె, ఉన్నత న్యాయస్థానమునకు వాటిని ఇచ్చు అధికారాలు కలవు.

ఈ ప్రకరణల ప్రకారము న్యాయ రిట్లను ప్రవేశపెట్టుటకు ఉన్నత న్యాయస్థానములకు ఇచ్చిన అధికారం గొప్పది.

10th_Civics_Unit 03.indd 277 24-01-2023 15:46:02

ప్రాథమిక హక్కులను నిరాకరించినప్పుడు మాత్రమే సుప్రీం కోర్టు వీటిని ప్రవేశపెట్టును. ఉన్నత న్యాయస్థానము కూడా ఈ విధమైన కేసులనే కాకుండా, సాధారణ చట్ట విరుద్ధముల న్యాయ రిట్లయిన హెబియస్ కార్బస్, మాండమస్, ప్రొహిబిషన్, కోవారెంట్, సెర్షియోరరిలను ఇచ్చు అధికారములను కలిగి ఉన్నది.

పర్యవేక్షణ న్యాయపరిధి

సైనిక న్యాయస్థానములు తప్ప మిగిలిన అన్ని న్యాయస్థానముల న్యాయ నివేదికలు, విధుల పర్యవేక్షణ అధికారమును ఉన్నత న్యాయస్థానము కలిగియున్నది.

- క్రింది న్యాయస్థానములో ఇచ్చిన అధికారములను తిరిగి పొందు అధికారము.
- సహజ చట్టములు మరియు ఆదేశ పత్రముల శిక్షణ నడవడికలను క్రమబద్ధీకరించి ఒక ఆదేశమును జారీ చేయుట.
- ఆదేశాల మేరకు క్రింది న్యాయస్థానముల పుస్తకములను, పదవులను, లావాదేవీలను భద్రపరచుట.
- షెరిఫ్, గుమస్తాలు, అధికారులు మరియు చట్టనిపుణులకు సంబంధించిన రుసుముల చెల్లింపులు మొదలగువాటిని పరిష్కరించును.

న్యాయస్థానపు రికార్డులు (కోర్టు ఆఫ్ రికార్డు)

ఉన్నత న్యాయస్థానములో ఇవ్వబడిన అన్ని నిర్ణయాలు మరియు తీర్పులు ముద్రించబడి ఆధార పత్రముగా భద్రపరచబడుచున్నవి. భవిష్యత్‌కాలంలో లేవనెత్తు ప్రశ్నలకు సమాధానముగా గతంలోని తీర్పులు తోడ్పడుచున్నవి. ఇందువలన ఉన్నత న్యాయస్థానం రికార్డుల కేంద్రముగా వ్యవహరించుచున్నది.



మద్రాసు ఉన్నత న్యాయస్థానములోని సమ న్యాయమునొసగిన చోళుని శిల్పం

I సరైన సమాధానమును ఎన్నుకొనుము.

సారాంశము

- రాష్ట్ర ప్రభుత్వం యొక్క రాజ్యాంగపు అధ్యక్షుడు గవర్నరు.
- రాష్ట్ర గవర్నరుచే ముఖ్యమంత్రి నియమించబడును.
- రాష్ట్ర శాసనసభకు మంత్రి మండలి బాధ్యత వహించును.
- శాసనసభ రాష్ట్రమునకు నిజమైన అధికార కేంద్రమగును.
- ప్రస్తుతము 28 రాష్ట్రములు మరియు 8 కేంద్రపాలిత ప్రాంతములకు 25 ఉన్నత న్యాయస్థానములు కలవు.

A-Z పదకోశము

Constitution	It has been defined as the fundamental law of a State.	రాజ్యాంగం
Cabinet	It is an inner body within the Council of Ministers which is responsible for formulating the policy of the Government.	మంత్రిమండలి
Legislature	the group of people in a country or part of a country who have the power to make and change laws	శాసనసభ
Tribunal	a special court chosen, especially by the government, to examine particular problem	ధర్మాసనము
Resolution	an official decision that is made after a group or organisation has voted	తీర్మానము

10th_Civics_Unit 03.indd 278 24-01-2023 15:46:03

మూల్యాంకనము

IQ6JL

1. రాష్ట్ర గవర్నరును నియమించువారు
(అ) ప్రధాన మంత్రి (ఆ) ముఖ్యమంత్రి
(ఇ) రాష్ట్రపతి (ఈ) ప్రధాన న్యాయమూర్తి

2. శాసన సభ సభాధ్యక్షుడు ఒక _____
(అ) రాష్ట్ర నాయకుడు
(ఆ) ప్రభుత్వ నాయకుడు
(ఇ) రాష్ట్రపతి యొక్క అభ్యర్థి
(ఈ) ఏదియునూ కాదు

3. క్రింది వాటిలో ఏది గవర్నరు యొక్క అధికారము కాదు?
(అ) శాసనసభ (ఆ) కార్యనిర్వాహకము
(ఇ) న్యాయశాఖ (ఈ) దౌత్యపరమైన అధికారం.

4. ఆంగ్లో-ఇండియన్‌లకు సంబంధించిన ఒక సభ్యుడు శాసన సభకు ఎవరిచే నియమించబడును?
(అ) రాష్ట్రపతి (ఆ) గవర్నరు
(ఇ) ముఖ్యమంత్రి (ఈ) శాసనసభ అధ్యక్షుడు.

5. గవర్నరుచే నియమింపబడని వారు ఎవరు?
(అ) ముఖ్యమంత్రి
(ఆ) రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్
(ఇ) రాష్ట్ర అడ్వకేట్ జనరల్
(ఈ) ఉన్నత న్యాయస్థాన న్యాయమూర్తులు

6. మంత్రిమండలి నాయకుడు ఎవరు?
(అ) ముఖ్యమంత్రి (ఆ) గవర్నరు
(ఇ) సభాధ్యక్షుడు (ఈ) ప్రధానమంత్రి

7. శాసనమండలి (ఎగువ సభ) యొక్క సభ్యత్వమునకు కావలసిన వయోపరిమితి.
(అ) 25 సంవత్సరాలు (ఆ) 21 సంవత్సరాలు
(ఇ) 30 సంవత్సరాలు (ఈ) 35 సంవత్సరాలు

8. ద్వంద్వ శాసన సభ లేని రాష్ట్రము ఏది?
(అ) ఆంధ్రప్రదేశ్ (ఆ) తెలంగాణ
(ఇ) తమిళనాడు (ఈ) ఉత్తర్ ప్రదేశ్

9. భారతదేశంలో మొట్టమొదట ఉన్నత న్యాయస్థానములు ప్రారంభించబడిన ప్రాంతాలు
(అ) కలకత్తా, బొంబాయి, మద్రాసు
(ఆ) ఢిల్లీ మరియు కలకత్తా
(ఇ) ఢిల్లీ, కలకత్తా, మద్రాసు
(ఈ) కలకత్తా, మద్రాసు, ఢిల్లీ.

10. క్రింది రాష్ట్రములలో ఏది ఉమ్మడి ఉన్నత న్యాయస్థానమును కలిగి ఉన్నది?
(అ) తమిళనాడు మరియు ఆంధ్ర ప్రదేశ్
(ఆ) కేరళ మరియు తెలంగాణ
(ఇ) పంజాబ్ మరియు హర్యానా
(ఈ) మహారాష్ట్ర మరియు గుజరాత్

II. ఖాళీలను పూరింపుము

1. గవర్నరు తన రాజీనామా లేఖను _____ వద్ద ఇస్తారు.
2. శాసనసభ సభ్యులు (MLAలు)_____ చే ఎన్నుకోబడుదురు.
3. _____ రాష్ట్ర విశ్వవిద్యాలయాలకు కులపతిగా (చాన్స్‌లర్) వ్యవహరించును.
4. రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ యొక్క చైర్మన్ మరియు సభ్యులను _____ మాత్రమే పదవుల నుండి తొలగించుటకు వీలగును.

III. జతపరచుము.

1. గవర్నరు	- ప్రభుత్వానికి అధిపతి
2. ముఖ్యమంత్రి	- రాష్ట్ర ప్రభుత్వ నాయకుడు
3. మంత్రిమండలి	- ధర్మాసనములు
4. ఎగువ సభ సభ్యులు	- శాసనసభకు బాధ్యత వహించును.
5. సాయుధ దళాలు	- నిధుల కోసం ఓటు వేయలేరు.

IV. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా సమాధానములిమ్ము.

1. రాష్ట్ర గవర్నరు యొక్క ప్రాముఖ్యత ఏమి?
2. గవర్నరుగా నియమింపబడుటకు కావలసిన అర్హతలు ఏవి?
3. ఉన్నత న్యాయస్థానము యొక్క ఒరిజనల్ అధికార పరిధి ఏమి?
4. ఉన్నత న్యాయస్థానం యొక్క అప్పీళ్ళ అధికారములను గూర్చి నీవు ఏమి తెలుసుకొంటివి?

V. విపులముగా సమాధానములిమ్ము.

1. ముఖ్యమంత్రి యొక్క అధికారాలను మరియు విధులను వివరించుము.
2. గవర్నరు యొక్క శాసన అధికారములను వివరింపుము.

10th_Civics_Unit 03.indd 279 24-01-2023 15:46:03

3. మంత్రి మండలి యొక్క అధికారములు మరియు విధులను గూర్చి వివరించుము.

VI. ప్రణాళిక కృత్యము.

1. రాష్ట్ర ప్రభుత్వ పరిపాలన విధానమును గూర్చి తెలుపు పటమును తయారు చేయుము.

2. తమిళనాడు ఇరుగు పొరుగు రాష్ట్రముల ముఖ్యమంత్రులు, గవర్నర్ల పేర్ల జాబితాను మరియు ముఖ్యమంత్రి, గవర్నరు మరియు మంత్రుల జాబితాను తయారు చేయుము.

పరిశీలన గ్రంథాలు

1. D.D. Basu - Introduction of the Constitution of India, S.C. Sarkar & Sons (Private) Ltd, 1982.
2. Subhash Kashyap - Our Constitution, National Book Trust, India, 2011.

అంతర్జాల వనరులు

1. www.tnrajbhavan.gov.in
2. www.tn.gov.in
3. www.hcmadras.tn.nic.in

అంతర్జాల కృత్యం

రాష్ట్ర ప్రభుత్వము

ఈ కృత్యం ద్వారా మన దేశంలోని రాష్ట్రాల అధికార వివరాలు మరియు విధులను గూర్చి తెలుసుకోవచ్చును



సోపానాలు

1. URL లేదా QR సంకేతం ద్వారా అంతర్జాల పేజిని తెరువుము.
2. భారతదేశ పటంలోని ఏదేని రాష్ట్రాన్ని క్లిక్ చేసి, రాష్ట్ర అధికార, విధులను తెలుసుకొనుము.
3. ఉదాహరణకు "తమిళనాడు"పై క్లిక్ చేసి, అధికారిక పేజిని చూడవచ్చును.
4. ఈ విధంగా, ఇతర రాష్ట్రాల వివరాలను కూడా తెలుసుకోవచ్చును.

Website URL:

https://www.mea.gov.in/india-at-glance.htm

BL16N

10th_Civics_Unit 03.indd 280 24-01-2023 15:46:04

అధ్యాయము - 4

భారతదేశపు విదేశాంగ విధానము



అభ్యసన లక్ష్యాలు

- భారతదేశ విదేశీ విధానాల ప్రాథమిక సిద్ధాంతాలను తెలుసుకొంటారు.
- అలీన విధానం అర్థం మరియు ప్రాముఖ్యతను వివరిస్తారు.
- మన విదేశీ విధాన సోపానాలను పరిశీలించి తెలుసుకొంటారు.
- విదేశాంగ విధానం ప్రాముఖ్యతను వివరిస్తారు.
- స్వదేశీ విధానం మరియు విదేశాంగ విధానము మధ్య గల తేడాలను తెలుసుకొంటారు.

పరిచయము

విదేశాంగ విధానం అంటే ఒక దేశం విదేశీ వ్యవహారాలలో తమ దేశ శ్రేయస్సును రక్షించడం, వృద్ధిపరచడం, ద్వైపాక్షిక, బహుళ దేశాల మధ్య సంబంధాలను పెంపొందించడానికి రూపొందించబడిన విధానము. ఇది దేశ ప్రజల ప్రత్యేక సంక్షేమాలు, దేశం యొక్క భూభాగము మరియు ఆర్థిక వ్యవహారాలను సంరక్షించుటకు ప్రయత్నించును. విదేశీ విధానం అనునది దేశ సాంప్రదాయ విలువలు, సంపూర్ణ జాతీయ విధానం, ఆకాంక్ష మరియు సొంత అభిప్రాయం వంటి వాటిని ప్రత్యక్షంగా ప్రతిబింబింపచేయును. దేశాలు ఒకదానిపై ఒకటి ఆధారపడియున్నవి. అంతర్జాతీయ సంబంధాలలో ఒకదానికొకటి ఆధారపడి ఉండటం తప్పనిసరి. లక్ష్యం మరియు గమ్యం ఆధారిత విదేశీ విధానం దేశాల మధ్య మెరుగైన సంబంధాలను పొందు సామర్థ్యము, వేగవంతమైన అభివృద్ధి కోసం బలాన్ని కలిగి ఉంటుంది. విదేశీ వ్యవహారాల ముఖ్య అంశాలు ఒడంబడికలు, నిర్వహణ ఒప్పందాలు, రాయబారులను నియమించడం, విదేశీ సహాయం, అంతర్జాతీయ వ్యాపారం మరియు సాయుధ బలగాలు.

Ministry of External Affairs అని పిలిచే భారతదేశ విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ భారతప్రభుత్వపు ఒక అంగముగా ఉండి, విదేశీ వ్యవహారాలకు బాధ్యత నిర్వహించును. 1986వ సం॥ న్యూఢిల్లీలో స్థాపించిన భారత విదేశీ వ్యవహారాల శిక్షణ సంస్థ భారత విదేశీ వ్యవహారాల అధికారులకు (IFS) శిక్షణను ఇస్తున్నది.

భారత రాజ్యాంగ చట్టం 1950 అధికరణ 51

భారతదేశ విదేశాంగ విధానం యొక్క ఆదేశ సూత్రములను సూచించుచున్నది.

ప్రభుత్వం చేయవలసినవి

- అంతర్జాతీయ శాంతి భద్రతలను పెంపొందించుట.
- దేశాల మధ్య న్యాయమైన మరియు గౌరవమైన సంబంధాలను పెంపొందించుట.
- అంతర్జాతీయ చట్టం మరియు అంతర్జాతీయ సంస్థలను గౌరవించుట.
- అంతర్జాతీయ సమస్యలను మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించుటకు తోడ్పడుట.

4.1 మన విదేశాంగ విధానం యొక్క ముఖ్య ఉద్దేశాలు

- దేశ రక్షణ
- జాతీయ శ్రేయస్సు
- మిత్రదేశాల సంఖ్యను పెంచుట.
- ప్రపంచ శాంతిని సాధించడం మరియు ప్రతి దేశంతోను స్నేహమును కలిగి ఉండడం.
- ఆర్థికాభివృద్ధి.

10th_Civics_Unit 04.indd 281 24-01-2023 17:07:39

4.2 పంచశీల సిద్ధాంతము

(సంస్కృత పదాలైన పాంచ్ – ఐదు, శీల్ – మంచి లక్షణాల నుండి పంచశీల అనే పదం ఉద్భవించింది.

భారతదేశ (ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ) మరియు చైనా (ప్రధానమంత్రి చౌ-ఎన్-లై) దేశాలకు మధ్య శాంతిని నెలకొల్పడానికి 5 విధానములు (పంచశీల సిద్ధాంతాలు), 1954 ఏప్రిల్ 28వ తేదీన సంతకాలు చేసిరి. ఇరు దేశాల ప్రభుత్వాలు ఈ క్రింది విధానముల ఉద్దేశంగా ఒక ఒడంబడికను చేసుకొన్నారు:



ఈ విధానాలు ఇండోనేషియాలో 1955వ సం॥న జరిగిన ఆఫ్రికా-ఆసియా సమావేశంలో సంతకం చేయబడిన బాండూంగ్ ప్రకటనలో చేర్చబడినవి.

4.3 విదేశాంగ విధానమును నిర్ణయించే ప్రాథమిక కారణాలు

- దేశ భౌగోళిక అమరిక మరియు విస్తరణ.
- దేశ చరిత్ర, సంస్కృతి మరియు తాత్విక ప్రాతిపదిక.
- ప్రకృతి వనరులు
- ఆర్థిక అభివృద్ధి ఆవశ్యకత
- రాజకీయ స్థిరత్వం మరియు ప్రభుత్వ నిర్మాణము.
- శాంతి యొక్క ఆవశ్యకత, ఆయుధాల తగ్గింపు, అణు ఆయుధముల వృద్ధిని నిరోధించడం.
- సైనిక బలం
- అంతర్జాతీయ వ్యవహారాలు

1950 మరియు 1960లో విదేశాంగ విధానం

స్వాతంత్ర్యమును పొందినప్పటి నుండి 1950 మరియు 1960లలో భారతదేశం యొక్క విదేశీ విధానములు దేశ మొదటి ప్రధానమంత్రి అయిన జవహర్‌లాల్‌నెహ్రూ మార్గదర్శకత్వంలో ముఖ్య ఉద్దేశాలను కలిగినదిగా రూపొందినది. చాలాకాలం నుండి వలస ఆధిపత్యంలో ఉండి స్వాతంత్ర్యం పొందిన దేశాలు ఆర్థికాభివృద్ధికి సంబంధించిన కఠినమైన పరిస్థితులను ఎదుర్కొనినవి. కాబట్టి, సోవియట్ యూనియన్ (USSR) లేదా అమెరికా సంయుక్త రాష్ట్రాలు (USA) వంటి ఏదైనా ఒక పక్షంలో చేరడము తప్పనిసరియైనది. దేశ మొదటి ప్రధానమంత్రియైన నెహ్రూ అమెరికా మరియు సోవియట్ రష్యా వంటి అగ్ర దేశాలు, ఆఫ్రికా ఆసియాలో క్రొత్తగా ఏర్పడిన దేశాలలో తమ ఆధిపత్యాన్ని చలాయించడాన్ని ఎదురించారు. అందువలన ప్రచ్ఛన్న యుద్ధం కలిగి వున్న రెండు ధృవాల ప్రపంచమైన అమెరికా మరియు సోవియట్ రష్యా వంటి అగ్ర దేశాల ప్రచ్ఛన్న యుద్ధంలో చేరకుండా అలీన విధానం అను మార్గమును ఎన్నుకొనడముతో బాటు అంతర్జాతీయ వ్యవహారాలలో మూడవ కూటమి ఏర్పరచడానికి ప్రయత్నించారు.

"విపులంగా చెప్పాలంటే అలీన విధానం అనునది ఏ సైనిక కూటమిలోనూ చేరనిది. అనగా సమస్యలను వీలైనంత వరకు సైనిక దృష్టితో చూడకుండా, అవి కొన్ని పరిస్థితులలో ఏర్పడినప్పుడు స్వతంత్రంగా మరియు అన్ని దేశాలతోనూ స్నేహ సంబంధాన్ని కొనసాగించాలి".

– జవహర్‌లాల్ నెహ్రూ.

4.4 అలీన విధానం – 1961 (Non- Alignment Movement)

"అలీన విధానము" అను పదము 1953లో ఐక్యకరాజ్యసమితిలో ప్రసంగించిన వి.కృష్ణమీనన్ ద్వారా రూపొందించబడినది. అలీన విధానం అనునది భారతదేశం విదేశీ విధానము యొక్క ముఖ్యాంశముగా ఉన్నది. దీని ఉద్దేశము సైనిక కూటమిలో చేరకుండా విదేశీ వ్యవహారాలలో జాతీయ స్వాతంత్ర్యమును కొనసాగించడం అలీన విధానం (NAM) 120 సభ్యదేశాలు, 17 దేశాల పర్యవేక్షణ మరియు 10 అంతర్జాతీయ సంస్థలను కలిగియున్నది. ఇది ఒక రాజకీయ ఉద్యమం నుండి ఆర్థిక ఉద్యమంగా రూపుదిద్దుకొన్నది.

అలీన విధానం యొక్క వ్యవస్థాపక పితామహులు: భారతదేశం నుండి జవహర్‌లాల్ నెహ్రూ, యుగోస్లేవియా నుండి 'టిటో', ఈజిప్టు నుండి నాజర్, ఇండోనేషియా నుండి సుకర్నో మరియు ఘనా నుండి క్వామేనిక్రుమాహ్.

10th_Civics_Unit 04.indd 282 24-01-2023 17:07:39

ప్రచ్ఛన్న యుద్ధ కాలంలో భారతదేశ విదేశాంగ విధానము

భారతదేశం అలీన ఉద్యమంలో ఉన్నప్పటికీ సోవియట్ యూనియన్‌తో 1971వ సం॥లో ఇండో– సోవియట్ ఒప్పందం (20 సం॥కాల ఒప్పందంగా శాంతి, స్నేహ సంబంధాలు మరియు సహకారం) ద్వారా చేరువయ్యేను. తరువాత భారతదేశం సైన్యాన్ని ఆధునీకరించుటకు పూనుకొన్నది. చైనా 1964వ సం॥ లాప్‌నార్ (LAPNAR) అను ప్రదేశంలో జరిపిన అణు పరిశోధనకు ప్రతిచర్యగా ఇండియా తన మొదటి భూగర్భ అణు పరిశోధన పరీక్షను పొక్రాన్‌లో 1974వ సం॥ జరిపినది.

మార్పుచెందుచున్న ప్రపంచ పరిస్థితులు, విదేశీ విధానమును, తీర్మానించుచున్నాయి. అయితే ఇండియా విదేశీ విధానం స్పష్టంగా నిర్వచింపబడిన విధానాల ప్రాతిపదికగా ఉన్నది. ఈ విధానాలు కేవలం లక్ష్యాలు మాత్రమే కాకుండా ఆచరణలో సాధ్యమైయ్యే విధంగాను ఉన్నవి. వినాశనం కలిగించిన రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత భారత దేశం రాజకీయ స్వతంత్ర్యం పొందినది. ఇంకనూ తీవ్ర పేదరికము, నిరక్షరాస్యత, అస్తవ్యస్తమైన సమాజ ఆర్థిక వ్యవస్థ నుండి భారతదేశం తనను కాపాడుకొనే స్థితిలో ఉన్నది. తద్వారా మన నూతనదేశం సైనికకూటమి మరియు సైనిక ఒప్పందంలో పాల్గొనడానికి వీలుకాకపోయింది. సైనిక కూటమిని లేకుండా చేయడం అనునది అప్పుడు ఒక ఐచ్ఛికం మాత్రమే కాకుండా అవసరమైనదిగా ఉండినది. ప్రస్తుతం అలీనం అనునది తటస్థమైనదిగా ఉన్నది అనడం సమంజసం కాదు. కానీ సమస్యలను దేశాలు స్వతంత్రంగా తిర్మానించాలి. అలీనం అంటే సైనిక బలంలేకుండా ఉన్నది అని అర్థంకాదు. ఘర్షణలు మరియు ఆందోళనలు తగ్గించే ధ్యేయమే దీని అర్థం. అలీన విధానం నుండి విరమించిననూ, భారతదేశం అధిక మొత్తంలో తన రక్షణ వ్యవస్థను అభివృద్ధి పరచి ఒక అణుశక్తిదేశంగా మార్పు చెందినది. విదేశీ వ్యవహారాల విధానాలను నిర్వహించడంలో కలుగు లోపాలు, తప్పులు అప్పటికప్పుడు సరిచేసిననూ, భారతదేశ ప్రాథమిక విధానమైన అలీన విధానం ఇంకనూ ఆచరణలో ఉన్నది.



మొదటి అణు పరిశోధన – ఫోక్రాన్(రాజస్థాన్)

నూతన మార్పులు – 1990 మరియు 20వ శతాబ్దం

1990లో సోవియట్ యూనియన్ పతనంతో పాశ్చాత్య దేశాల ఆదరణతో ఒక నూతన ప్రపంచం ఆర్థిక విధానం (సరళీకరణ, ప్రైవేటీకరణ మరియు ప్రపంచీకరణ) ఉద్భవించినది. నూతన భారతదేశం ప్రపంచ ఆర్థిక మండలి (GATT) ఒప్పందంలో చేరడంతో బాటు ద్వైపాక్షిక, త్రైపాక్షిక, బహుపాక్షిక ఒడంబడికలు చేసుకొన్నాయి. భారతదేశ అణుఆయుధ పరిశోధనల ఫలితంగా పాశ్చాత్య దేశాల నుండి భయాందోళనలు వ్యక్తమైనవి.

భారత విదేశాంగ విధానము క్రింది విధంగా పలురకాలుగా మార్పు కలిగినది.

- చైనాతో స్నేహసంబంధం – తూర్పు దృష్టి విధానం (1992)
- పొక్రాన్ (రాజస్థాన్)లో జరిగిన రెండవ అణు పరీక్ష (1998)
- ఇజ్రాయిల్‌తో రక్షణ పరికరాల కొనుగోలు ఒప్పందం
- అరబ్బు దేశాలు మరియు ఇరాన్‌తో ఇంధన దౌత్య సంబంధం.
- అమెరికా అణ్వాస్త్ర భద్రతా క్షిపణి పథకమును అంగీకరించడం.
- అంతర్జాతీయ అణుశక్తి సంస్థలో ఇరాన్‌కు వ్యతిరేఖంగా భారతదేశం ఓటు వేయడం.

21వ శతాబ్దంలో పునరుత్తేజమైన భారతదేశం

భారతదేశ విదేశీ వ్యవహార విధానాల మొదటి కర్తవ్యం భారతదేశ అంతర్గత మార్పులను చేపట్టుట.

భారత విదేశీ వ్యవహారాల విధానం ప్రపంచంలో ఆర్థికంగా బలమైన దేశముగా ఎదగడానికి అతి ముఖ్య సాధనముగా ఉన్నది. ప్రస్తుతం మన విదేశీ విధానం స్వదేశీ వృద్ధి మరియు అభివృద్ధికి అవసరమైన అంతర్గత పెట్టుబడిని పెంపొందించడం, వర్తక, సాంకేతిక పరిజ్ఞానం వంటివాటిని రూపొందించడానికి మార్గదర్శకంగా ఉన్నది. భారతదేశం ప్రస్తుతం ప్రపంచవ్యాప్త వ్యవహారాలలో పాల్గొని తన అంతర్జాతీయ విధానాల ద్వారా ప్రముఖ స్థానాన్ని పొందుటకు ప్రయత్నించడంతో పాటు ప్రపంచ స్థాయిలో తమ ప్రాధాన్య ఉనికిని చాటుతున్నది.

భారతదేశం (G-20) గ్రూప్ ఆఫ్ 20, (ఇండియా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా), (IBSA) మరియు బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా (BRICS) వంటి నూతన ప్రపంచ కూటమిలలో చేరి, ప్రపంచవ్యాప్త వ్యవహారాలలో పాత్రను పోషించుచున్నది.

10th_Civics_Unit 04.indd 283 24-01-2023 17:07:40

ప్రపంచంలో భారతదేశ భద్రత మన సైనిక ఆధునీకరణ, సముద్ర సంబంధ రక్షణ మరియు అణుశక్తి విధానాలలో ప్రతిబింబించింది.

అంతర్జాతీయ నిర్ణయాలు మరియు వ్యవహారాలలో ఒక ముఖ్యమైన పాత్రను పోషిస్తూ ప్రపంచ వ్యాప్త నిర్మాణాత్మక వ్యవహారాలలో ఒక వారధిగా మరియు అతిపెద్ద శక్తిగా ఆవిర్భవించినది. భారతదేశం అతిపెద్ద ఆర్థికపరమైన సవాళ్ళను ఎదుర్కొన్ననూ ఆర్థిక రాజకీయ మరియు యుద్ధ సామర్థ్యాలకు సంబంధించిన రంగాలలో వ్యూహాత్మక రూపకల్పన నిర్ణయాలు భారతదేశాన్ని బలమైనశక్తిగా మార్చినది. ఇటువంటి సవాళ్ళు ఆర్థిక వృద్ధిని ముఖ్యంగా వనరులు మరియు రక్షణ రంగంలో వృద్ధిని సాధించినది. సైనికబలంతో సంబంధంలేని సమస్యలైన శీతోష్ణస్థితి మార్పు మరియు ఇంధనశక్తి రక్షణ, అరుదైన వనరులకు పోటీ, ఆహారం, నీటి సంరక్షణ, మరియు అంటువ్యాదులు నివారణ వంటి వ్యవహారాలలోను అత్యంత వృద్ధిని సాధించినది. ఇటువంటి ఎన్నో సవాళ్ళు కఠినమైనవిగాను ఉన్నప్పటికీ అవి భారతదేశ విధాన నిర్మాణాలకు దరిచేరనీయలేదు.

4.5 భారతదేశ విదేశీ విధానం – ప్రాథమిక అంశములు

- జాతీయ ఆకాంక్షలను కాపాడుకోవడం.
- ప్రపంచ శాంతిని సాధించడం.
- నిరాయుధీకరణ
- ఇతర దేశాలతో స్నేహపూర్వక సంబంధాలను పెంపొందించడం.
- శాంతియుత మార్గముల ద్వారా సమస్యలను పరిష్కరించుట.
- అలీన విధానం ప్రకారం స్వతంత్రమైన ఆలోచన మరియు కార్యాచరణ.
- అంతర్జాతీయ వ్యవహారాలలో సమానత్వం.
- వలస ఆధిక్యత, సామ్రాజ్యవాదం, జాతి వివక్షతను వ్యతిరేకించడం.

నిరాయుధీకరణ విధానం

స్వతంత్ర్యం పొందినప్పటి నుండి ప్రపంచ వ్యాప్తంగా ఆణ్వాయుధ వృద్ధిని నిరోధించడం భారతదేశ అణువిధానంలో ముఖ్య ఇతివృత్తంగా ఉన్నది. దీనివలన ఐక్యరాజ్యసమితి యొక్క నిరాయుధీకరణ ప్రణాళికలకు భారతదేశం మద్దతు తెలిపినది. 1974 మరియు 1998 అణుపరిశోధనలు, కేవలం వ్యూహాత్మక సామర్థ్యాలకు సంబంధించిన కార్యక్రమాల కొరకే రూపొందించినవి.

భారతదేశ అణు విధానము యొక్క రెండు ముఖ్య సిద్ధాంతములు

- మొదటగా ఉపయోగించడం లేదు.
- కనీస విశ్వసనీయ స్వీయరక్షణ సామర్థ్యం.

అణు ఆయుధములను యుద్ధము చేయడానికి ఉపయోగించడం లేదు అనడంతోపాటు అణు ఆయుధాలు లేని దేశానికి వ్యతిరేకంగా ఉపయోగించడం లేదు అని భారతదేశము తీర్మానించినది. ఇండియా – అమెరికా అణు ఒప్పందం, భారత విదేశీ విధానములో ఒక గుర్తించదగిన పురోగతిని సూచించుచున్నది.

4.6 సార్క్ – దక్షిణాసియా దేశాల ప్రాంతీయ కూటమి (SAARC – South Asian Association for Regional Co operation)

సార్క్ దేశాల కూటమి దక్షిణాసియాలో గల 8 దేశాల ఆర్థిక మరియు భౌగోళిక రాజకీయ సంస్థ. సార్క్ దేశాల విధాన లక్ష్యం సంక్షేమంతో కూడిన ఆర్థిక వ్యవస్థను ప్రోత్సహించుట, దక్షిణాసియా దేశాల మధ్య సామూహిక స్వాలంబనను మరియు ఈ ప్రాంతములో సాంఘిక, సాంస్కృతిక అభివృద్ధిని వేగవంతం చేయడం మొదలగునవి. సార్క్ యొక్క విపత్తు నిర్వహణ కేంద్రం కొత్త ఢిల్లీలో ఏర్పాటు చేయబడింది. ఈ కేంద్రం దక్షిణ ఆసియాలో విపత్తుల తగ్గింపు మరియు నిర్వహణ కోసం నిపుణులతో కూడిన బృందంతో పనిచేయుచున్నది. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO) సార్క్ ప్రాంతాలకు వాతావరణ పరిశోధనల కొరకు ఉపగ్రహాలను పంపించనున్నది.

సార్క్ సభ్య దేశాలు : ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, భారతదేశం, నేపాల్, మాల్దీవులు, పాకిస్తాన్ మరియు శ్రీలంక.

విదేశాంగ విధానము అనునది ఇతర దేశాలతో సంబంధాన్ని పెంపొందించుటకు ఒక దేశముచే జాగురూకతతో రూపొందించబడిన వ్యూహాల సమ్మేళనం.

రాజకీయ దౌత్యం అనునది ఒక ప్రభుత్వం తమ విదేశీ విధానమును అమలుపరుచుటకైన ఉపకరణము.

10th_Civics_Unit 04.indd 284 24-01-2023 17:07:40



4.7 భారతదేశ విదేశీ విధానములో సమకాలీన మార్పు మరియు కొనసాగింపు

అ. సమాఖ్యగా గల పొరుగు దేశాలకు ప్రాధాన్యత: మొదట పొరుగు దేశాల విధానం

చరిత్ర మరియు సంప్రదాయ సమైక్యత భావాలను కేంద్రంగా గల పొరుగు దేశాలు అను అభిప్రాయం భారతదేశపు విదేశాంగ విధానం ఎల్లప్పుడూ ఉండి ఉన్నది. హిందూమహాసముద్రములో ఉన్న మాల్దీవులు మొదలగు దేశాలకు కూడా రాజకీయ మరియు దౌత్య ప్రాధాన్యతను భారతదేశం ఇస్తున్నది. భారతదేశం విదేశీవిధానం ఈ పొరుగు దేశాల కేంద్రీకృతంగా పలురకాల వృద్ధి లక్ష్యాలను సాధించాలంటే శాంతియుత పరిసరాలు అవసరం అని సరియైన అర్థమును ఏర్పరచినది. భారతదేశం తమ పొరుగు దేశాలకు అవసరమైన మద్ధతును, వనరులను ఆధారములు, ఉపకరణాలు మరియు శిక్షణను ఇస్తున్నది. వస్తు రవాణా, ప్రజలు, సామర్థ్యం, మూలధనం మరియు సమాచారం సులభంగా చేరుట వంటి పరిస్థితులు మెరుగుపరుచుటకు సహకారమందిస్తున్నది.

ఆ. రాజకీయ దౌత్యం మరియు అభివృద్ధి అనుసంధానం

దేశీయ అభివృద్ధికి అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని పెంచడం భారతదేశ విదేశాంగ విధానం యొక్క ప్రధాన లక్ష్యాలలో ఒకటిగా ఉన్నది. సాంకేతిక సహాయాన్ని మెరుగుపరచడం, మూలధనాన్ని పొందడం, మార్కెట్ లభ్యతను పొందడం మరియు సహజ వనరులను సంరక్షించుట మొదలగునవి ఇందులో కలవు.

ఇ. 'Look East' నుండి 'Act East' విధానమునకు క్రమముగా మార్పు చెందడం

ఈశాన్య భారతదేశము నుండి ఆగ్నేయ ఆసియా ప్రారంభమగుచున్నది. మియాన్మార్ ఆగ్నేయ ఆసియా దేశాల సంఘం (ASEAN) సభ్య దేశాలకు ఒక భూవంతెనగా ఉన్నది. ఇండోపసిఫిక్‌లో స్థిరమైన మరియు బహుళ ధృవశక్తి సమతుల్యతను నిర్ధారించడంతోపాటు ఆసియాలో అంతర్భాగముగా ఉండటం దీని ముఖ్య ఉద్దేశం. ఈ విధానం ఆసియా మరియు తూర్పు ఆసియా దేశాలకు మధ్య సృజనాత్మక పాత్రను నొక్కి చెప్పుతున్నది. భౌతిక అనుసంధానం వాణిజ్య మరియు భద్రతకు సంబంధించిన అంశములు తూర్పు విధానములో ముఖ్యాంశములుగా ఇమిడి ఉన్నవి.

ఈ. ఆర్థికాభివృద్ధి

ప్రస్తుతం భారతదేశ రాజకీయ ఎత్తుగడలు ఆర్థిక అవసరాల ద్వారా ప్రభావితం అవుతున్నది. భారతదేశముతో సత్సంబంధములు ఏర్పరచుకొనుటకు అనేక దేశములు ప్రయత్నించుచున్నవి. వేగవంతమైన, సమతుల్య, సమగ్ర ఆర్థిక అభివృద్ధి భారతదేశము యొక్క ప్రాథమిక లక్ష్యముగా నున్నది. భారతదేశము అంతర్జాతీయ భాగస్వామ్యాన్ని పెంచడం ద్వారా శాంతి మరియు భద్రతల భరోసా కల్పించుచున్నది. దీనిని పొందుటకు ఆర్థికాభివృద్ధి మార్కెట్లు, పెట్టుబడి, సాంకేతికత అనుసంధానం, సిబ్బంది, ఉత్తమ ప్రపంచ పాలన, బుద్ధి అనుకూలమైన, సిబ్బంది స్థిరమైన మరియు మంచి పర్యావరణము అవసరమగుచున్నది.

ఉ. మార్గనిర్దేశిక శక్తిగా భారతదేశం

భారతదేశం G20, తూర్పు ఆసియా సమ్మిట్ మరియు BRICS కూటములలో సభ్యదేశముగా ఉన్నది. వేగముగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ గల పెద్ద దేశముగా ఉండుట దాని స్థితికి నిదర్శనంగా ఉన్నది. ఐక్యరాజ్యసమితి భద్రతామండలిలో శాశ్వత సభ్యత్వము పొందుటకు భారతదేశము ప్రయత్నించుచున్నది. ప్రస్తుతం భారతదేశం తన కృషిని ప్రపంచమందలి పలు ప్రాంతములలో కేంద్రీకరించుచున్నది. దానితోపాటు శక్తివనరులు మరియు సహజవనరుల సంరక్షణ బహిరంగ నౌకా మార్గముల నిర్వహణ పెట్టుబడులను కోరడం మరియు విదేశీ వాణిజ్య అవకాశములను పొందడం వంటి పలు మార్గాల ద్వారా అభివృద్ధి చెందుచున్నది.

10th_Civics_Unit 04.indd 285 24-01-2023 17:07:40

స్వదేశీ మరియు విదేశీ విధానముల మధ్య గల భేదములు

స్వదేశీ విధానము	విదేశీ విధానము
◆ స్వదేశీ విధానము అనునది ఒక దేశము తన దేశములోని సమస్యలను పరిష్కరించుకొనుటకు రూపొందించుకొనిన ప్రణాళిక. ◆ దేశీయ వ్యవహారములు, సాంఘిక సంక్షేమం, ఆరోగ్య సంరక్షణ, విద్య, పౌర హక్కులు, ఆర్థిక సమస్యలు మరియు సామాజిక సమస్యలపై దృష్టి సారించు చట్టములు ఇందులో ఉంటాయి.	◆ విదేశీ విధానము అనునది ఒక దేశం ఇతర దేశములతో వ్యవహరించుటకు రూపొందించుకొనిన ప్రణాళిక. ◆ వర్తకము, దౌత్యం, పరస్పర సహకారం, రక్షణ, నిఘా వ్యవస్థ మరియు ప్రపంచ పర్యావరణము మొదలగునవి ఈ విధానంలో ఉంటాయి.

ముగింపు

ప్రస్తుతం భారతదేశం అనేక దేశములతో అధికారిక దౌత్య సంబంధములను కలిగియున్నది. అంతేకాక, ప్రపంచమందలి రెండవ అత్యధిక జనాభా కలిగిన దేశంగా, అతి పెద్ద ప్రజాస్వామ్య వ్యవస్థ కలిగిన దేశంగా మరియు వేగముగా అభివృద్ధి చెందుచున్న దేశములలో ఒకటిగా ఉన్నది. భారతదేశము ఏ పెద్ద సైనిక కూటమిలోను లేనప్పటికీ మన దేశం అగ్రరాజ్యములతో ఒక గొప్ప వ్యూహాత్మక సంబంధమును కలిగియున్నది. ఉగ్రవాదమునకు వ్యతిరేకముగా భారతదేశపు పోరాటము ఒక నిర్ధిష్ట బలముగా నున్నది. భారతదేశం తన భద్రత మరియు సాంఘిక, ఆర్థిక పురోగతిని సాధించుటకు ప్రయత్నించుచున్నది. అదే సమయములో అన్ని దేశాల ప్రజలకు శాంతి, స్వేచ్ఛ, పురోగతి మరియు న్యాయం కోసం కృషి చేస్తున్నది. భారతదేశము క్రింది విదేశాంగ విధాన సూత్రానికి కట్టుబడియున్నది. **"అంతర్జాతీయ సంబంధాలలో శాశ్వత స్నేహితుడు లేడు మరియు శాశ్వత శత్రువు లేడు. ప్రయోజనాలు మాత్రమే శాశ్వతంగా ఉండును"**. క్రొత్త సవాళ్ళు భారతదేశాన్ని క్రొత్త వాస్తవాలకు సర్దుబాటు చేసినవి. అయినప్పటికీ భారతదేశ విదేశాంగ విధాన ప్రాథమిక లక్ష్యము ఇంచుమించు మార్పులు లేకుండా కొనసాగుచున్నది.

సారాంశము

- ఒక దేశ విదేశీ విధానము ఇతర దేశముల పట్ల రూపొందించబడిన ప్రణాళిక యొక్క కార్యక్రమములను తెలుపును.
- భారతదేశ విదేశాంగ విధానాన్ని అమలుచేయుటకు విదేశాంగ మంత్రిత్వ శాఖ బాధ్యత వహించును.
- ఒక లక్ష్యం ఆధారిత విదేశాంగ విధానము ఇతర దేశములతో మెరుగైన సంబంధాలను సాధించగల సామర్థ్యాన్ని కలిగి ఉన్నది.
- భారతదేశము స్వాతంత్ర్యము పిదప కామన్‌వెల్త్‌లో సభ్యదేశముగా చేరి ఇతర దేశముల స్వాతంత్ర్య ఉద్యమాలకు అధిక మద్దతును ఇచ్చినది.
- భారతదేశము ప్రచ్ఛన్న యుద్ధ సమయములో ఏ కూటమితోను (రష్యా, అమెరికా) చేరక అలీన విధానమును అనుసరించినది.
- అగ్ర రాజ్యములతోను, ఇరుగు పొరుగు దేశములతోను మంచి సంబంధములను మెరుగుపరుచుటలో భారతదేశం ప్రత్యేక శ్రద్ధను చూపించుచున్నది.

A-Z పదకోశము

External affairs	matters having with international relations	విదేశాంగ వ్యవహారాలు
multilateral	involving more than two countries	బహుపాక్షిక
procurement	process of buying	కొనుగోలు
pluralism	the practice of holding more than one benefice at a time	బాహుళ్యవాదం
pandamics	an epidemic disease	అంటువ్యాధి

10th_Civics_Unit 04.indd 286 24-01-2023 17:07:40

మూల్యాంకనము

OKV76

I సరియైన జవాబును ఎన్నుకొనుము.

1. పంచశీల ఒప్పందంపై సంతకం చేసిన రెండు దేశాలు ఏవి?
   అ) భారతదేశం మరియు నేపాల్
   ఆ) భారతదేశం మరియు పాకిస్తాన్
   ఇ) భారతదేశం మరియు చైనా
   ఈ) భారతదేశం మరియు శ్రీలంక
2. విదేశాంగవిధానాన్నిఅంగీకరించిమార్గదర్శకత్వంచేయు భారత రాజ్యాంగ అధికరణ ఏది?
   అ) అధికరణ 50 ఆ) అధికరణ 51
   ఇ) అధికరణ 52 ఈ) అధికరణ 53
3. 1954 వ సం॥లో భారతదేశము మరియు చైనా సంతకం చేసిన ఒడంబడిక దీనికి సంబంధించినది.
   అ) వ్యాపారం మరియు వర్తకం
   ఆ) సాధారణ సంబంధాల పునరుద్ధరణ
   ఇ) సాంస్కృతిక కార్యక్రమాల మార్పిడి
   ఈ) పంచశీల సిద్ధాంతముల సహసంబంధం
4. మన విదేశీ విధానమునకు సంబంధంలేనిది ఏది?
   అ) ప్రపంచ సహకారము ఆ) ప్రపంచ శాంతి
   ఇ) జాతి సమానత్వం ఈ) వలసవాదం
5. క్రింది వానిలో అలీన విధానములో వ్యవస్థాపన సభ్య దేశముకానిది ఏది?
   అ) యుగోస్లేవియా ఆ) ఇండోనేషియా
   ఇ) ఈజిప్టు ఈ) పాకిస్తాన్
6. అలీన విధానం అనగా అర్థము.
   అ) మధ్యవర్తిత్వం వహించడం
   ఆ) స్వతంత్రంగా సమస్యలకు పరిష్కారం చేసుకొను స్వేచ్ఛ
   ఇ) సైనిక తొలగింపు
   ఈ) పైవేవియూ కావు.
7. సైనిక రహిత సమస్యలు అనునది
   అ) శక్తి భద్రత ఆ) నీటి సంరక్షణ
   ఇ) అంటువ్యాధులు ఈ) పైవనవ్నీ

II ఖాళీలను పూరింపుము

1. భారతదేశము తన మొదటి అణుపరిశోధనను జరిపిన స్థలము _____
2. _____ ఒక దేశ విదేశాంగ విధానమును అమలుచేయుటకైన ఒక సాధనంగా నున్నవి.
3. రెండు అగ్రరాజ్యముల ప్రచ్ఛన్న యుద్ధమును ఎదుర్కొనుటకు భారతదేశము ఆచరించు విధానము _____

III. క్రింది వాక్యములను పరిశీలించి సరియైన జవాబును ఎన్నుకొనుము.

1. క్రింది వాటిని సరియైన కాలక్రమములో అమర్చుము మరియు దిగువ ఇవ్వబడిన కోడ్ నుండి సరియైన సమాధానమును ఎన్నుకొనుము.
   (i) పంచశీల
   (ii) పొక్రాన్ వద్ద అణుపరీక్ష
   (iii) ఇండో – సోవియట్ ఒప్పందము
   (iv) మొదటి అణుపరీక్ష
   అ) (i), (iii), (iv), (ii)
   ఆ) (i), (ii), (iii), (iv)
   ఇ) (i), (ii), (iv), (iii)
   ఈ) (i), (iii), (ii), (iv)
2. క్రింది వానిలో అలీన విధానమునకు సంబంధించినది ఏది?
   (i) అలీన విధానము అను పదము వి.కృష్ణమేనన్‌చే రూపొందించబడినది.
   (ii) ఏదైన ఒక సైనిక కూటమిలో చేరి విదేశీ వ్యవహారములలో జాతీయ స్వాతంత్ర్యమును కొనసాగించుటను ముఖ్య ఉద్ధేశముగా ఉంచుకొనినది
   (iii) ప్రస్తుతం ఇందులో 120 సభ్యదేశములు కలవు. .
   (iv) ఇది ఆర్థిక ఉద్యమముగా మార్పుచెందినది.
   అ) (i) మరియు (ii) ఆ) (iii) మరియు (iv)
   ఇ) (ii) మాత్రమే ఈ) (iv) మాత్రమే
   అణుపరిశోధనా పథకము యొక్క ఆధ్వర్యమున జరుపబడినది
3. **కథనము –** భారతదేశము దాదాపు ప్రపంచములోని అన్ని దేశములతో దౌత్య సంబంధములను కలిగియున్నది.
   కారణము – ప్రపంచములో రెండవ అత్యధిక జనాభా కలిగిన దేశం భారతదేశమగును.
   అ) కథనము సరి మరియు కారణము కథనమునకు సరియైన వివరణ

10th_Civics_Unit 04.indd 287 24-01-2023 17:07:40

ఆ) కథనము సరి, కాని కారణము కథనమునకు సరియైన వివరణ కాదు.

ఇ) కథనము సరికాదు, కాని కారణము సరి.

ఈ) కథనము మరియు కారణము రెండూ సరికానివే.

6. భారతదేశము స్వాతంత్ర్యము పొందిన పిదప సైనిక శిబిరములలో చేరుటను నివారించుట ఆవశ్యకముగా ఉన్నది. ఏలయనగా భారతదేశము దీని/వీటి నుండి బయటపడవలసి వచ్చినది.

అ) తీవ్ర పేదరికము

ఆ) నిరక్షరాస్యత

ఇ) అస్తవ్యస్తమైన సాంఘిక, ఆర్థిక పరిస్థితులు

ఈ) పైవన్నియూ

IV జతపరుచుము

1. హిందూమహాసముద్ర దీవి	– 1955
2. ASEAN వారధి	– 1954
3. పంచశీల	– మాల్దీవులు
4. ఆఫ్రికా ఆసియా సమావేశం	– విదేశాంగ విధానం
5. ప్రపంచ శాంతి	– మాయన్మార్

V. క్రింది ప్రశ్నలకు క్లుప్తంగా సమాధానములిమ్ము

1. విదేశాంగ విధానము అనగానేమి?
2. భారతదేశపు అణుశక్తి విధానమును వివరించుము.
3. భేదములను తెలుపుము – స్వదేశీ విధానము మరియు విదేశీ విధానము
4. పంచశీల సిద్ధాంతములలో ఏవైనా నాల్గింటిని జాబితాపరుచుము.
5. సార్క్ సభ్యదేశములను జాబితా పరుచుము.
6. అలీన విధానపు వ్యవస్థాపకుల పేర్లను తెల్పుము.

VI. విపులముగా సమాధానములిమ్ము

1. అలీన విధానము గురించి వివరణాత్మక వ్యాసము వ్రాయుము.
2. విదేశాంగ విధానమును నిర్ణయించు ప్రాథమిక కారణాలను గురించి చర్చించుము.
3. పొరుగు దేశములతో స్నేహ సంబంధములను ఏర్పరచుటకుగాను భారతదేశము అనుసరించు విదేశాంగ విధానములో ఏవేని రెండు ప్రాథమిక అంశములను వివరించుము.

VII. కృత్యము

1. నీవు నిర్ణయాధికారియైనచో భారతదేశపు విదేశాంగ విధానమునందు, నీవు కొనసాగింపదలిచిన లేదా మార్పుచేయదలచిన ఏవైనా రెండు అంశములను గుర్తించుము.

పరిశీలన గ్రంథాలు

1. Mahendra Kumar, *Theoretical Aspects of International Policies*, Agra, Shivalal Agarwala & company 1984
2. Prakash Chandra, *Theories of International Relations*: Aman publishing
3. S. Ganguly, *India's Foreign Policy*, Oxford University Press
4. Dutt V.P., *India's Foreign Policy in a changing world,* Vikas Publishing House Pvt. Ltd., Noida (2009)
5. Dixit J.N., *India's Foreign Policy and its Neighbours*, Gyan Publishing House, Delhi (2001)
6. Khanna V.N., and Leslie K Kumar., *Foreign Policy of India*, Vikas Publishing House Pvt. Ltd., (2018), Noida
7. Muhkund Dubey., *India's Foreign Policy*, Orient Black Swan Pvt. Ltd., New Delhi (2015)
8. Shah, S.k., *India's Foreign Policy (Past, Present and Ties with the world)*, Vij Books India Pvt. Ltd., New Delhi (2017)

అంతర్జాల వనరులు

1. https://www.mea.gov.in/
2. https://mnoal.org/
3. http://www.saarc-sec.org/

10th_Civics_Unit 04.indd 288 24-01-2023 17:07:41



అంతర్జాల కృత్యము

భారతదేశపు విదేశాంగ విధానము



సోపనము: – 1 బ్రౌజరును ఓపెన్ చేయుము మరియు క్రిందివ్వబడిన URL ను టైపు చేయుము (లేదా) QR కోడ్‌ను స్కాన్ చేయుము.

సోపనము: – 2 మెనూలోని 'Useful Links' పై క్లిక్ చేయుము మరియు 'India Missions Abroad' ను సెలెక్ట్ చేయుము

సోపనము: –3 Indian Missions Abroad నందు వివరాలు కావలసిన దేశము పై క్లిక్ చేయుము

వెబ్‌సైట్ URL:

https://mea.gov.in/index.htm

* పటములు అనేవి సూచనకు మాత్రమే.

* పేజిను లోడ్ చేయడానికి బ్రౌజర్‌కు అవసరమగు ఫ్లాష్‌ప్లేయర్ (Flash Player) లేదా జావాస్క్రిప్ట్ (Java Script) ను అనుమతించుము.

10th_Civics_Unit 04.indd 289 24-01-2023 17:07:41

అధ్యాయము - 5

భారతదేశ అంతర్జాతీయ సంబంధాలు



అభ్యసన లక్ష్యాలు

క్రింది అంశాలను తెలుసుకోగలము.

- మన ఇరుగు పొరుగు దేశములతో మన దేశ విధానమును గురించి అవగాహన చేసుకొనుట.
- అభివృద్ధి చెందిన దేశములతో భారతదేశపు విధానము యొక్క ప్రాముఖ్యతను తెలుసుకొనుట.
- అంతర్జాతీయ సంస్థలతో భారతదేశం యొక్క సంబంధములను గురించి అవగాహన పొందుట.
- బ్రిక్స్ (BRICS) మరియు ఒపెక్ (OPEC) యొక్క సాధనలను తెలుసుకొనుట.
- ప్రపంచ దేశాల మధ్య భారతదేశము యొక్క స్థాయిని గ్రహించుట.

"ఒక చెడ్డ పొరుగు దేశము ఒక దురదృష్టము. అదియే ఒక మంచి పొరుగు దేశము ఉన్నట్లయితే దానికంటే వరము వేరొకటి లేదు".

– హెసాయిడ్

పరిచయము

స్వతంత్ర భారత దేశము నిరంతరముగా ప్రపంచ శాంతి మరియు అంతర్జాతీయ సహకారమును ప్రోత్సహించుచున్నది. భారతదేశము సైనిక కూటములను తిరస్కరించి, శాంతి మరియు ఆర్థిక అభివృద్ధి కొరకు ఇతర దేశాలతో సహకరించడం మరియు సమన్వయం చేయడంలో చురుకైన పాత్రను పోషించుచున్నది. భారతదేశపు మొదటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ "మనం ఒకరిపై ఒకరు పూర్తిగా ఆధారపడకుండా ఉండవచ్చు లేదా స్వతంత్రంగా వ్యవహరించవచ్చు కానీ ఈ ప్రపంచంలో మనం పరస్పరం ఆధారపడి జీవిస్తున్నాం" అని ఉద్ఘాటించెను.

భారతదేశం తన సౌలభ్యం మరియు ఆకాంక్షలకు అనుగుణంగా పొరుగుదేశములతో శాంతియుత సహసంబంధమును కోరుచున్నది. భారతదేశం ఎల్లప్పుడు శాంతి కాముక దేశంగా ప్రపంచ శాంతి కోసం నిరంతరం తీవ్రంగా కృషి చేయుచున్నది. ఒక దేశ అభివృద్ధిలో తగిన పురోగతి సాధించడానికి అంతర్జాతీయ సంబంధాలు కొనసాగించడం ఒక ముఖ్యమైన భాగంగా



పరిగణిస్తారు. భారతదేశం అధిక జనాభా కలిగిన దేశం అయినప్పటికీ, చుట్టూ పెద్ద సంఖ్యలో పొరుగు దేశాలు ఉన్నప్పటికీ, సాంప్రదాయబద్ధంగా ఆ దేశాలతో స్నేహపూర్వక వాతావరణంలో మంచి సంబంధాలను కొనసాగించుచున్నది.

10th_Civics_Unit 05.indd 290 24-01-2023 16:50:39

5.1 భారతదేశం - ఇరుగు పొరుగు దేశములు

ఇరుగు పొరుగు దేశముల సంబంధములతో భారతదేశం ఒక విశిష్ట స్థానంలో ఉన్నది. భారతదేశంలో గత 5000 సంవత్సరాలుగా ఇరుగుపొరుగు దేశములు ఏకసారూప్య సంస్కృతిలో ఒక భాగంగా ఉన్నవి.

- సువిశాలమైన భారతదేశం యొక్క వాయువ్య దిశలో పాకిస్తాన్ మరియు ఆఫ్ఘనిస్తాన్ కలవు.
- ఉత్తరములో చైనా, నేపాల్, భూటాన్,
- తూర్పులో బంగ్లాదేశ్
- తూర్పు దూర ప్రాచ్యంలో మయన్మార్
- ఆగ్నేయమున శ్రీలంక, నైరుతిలో మాల్దీవులు, భారతదేశమునకు మిక్కిలి దగ్గరగా అమరియున్నవి. ఈ రెండు దేశములను హిందూ మహాసముద్రము వేరు చేయుచున్నది. భారతదేశం తమ పొరుగు దేశాలతో చారిత్రక, మత, ఆర్థిక, జాతి, భాషా ప్రాతిపదికన మంచి సంబంధాలను కొనసాగిస్తున్నది. పొరుగు దేశాలతో భారతదేశ సంబంధాల గురించి తెలుసుకుందాం.

చైనా మరియు రష్యా తన సరిహద్దులను ఎక్కువ సంఖ్యలో పొరుగుదేశాలతో పంచుకొనుచున్నాయి.

భారతదేశం మరియు ఆఫ్ఘనిస్తాన్

భారతదేశం, ఆఫ్ఘనిస్తాన్ సంబంధములు వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం (SPA) ద్వారా బలపడి యున్నది. ఈ ఒప్పందము ఆఫ్ఘనిస్తాన్ యొక్క మౌలిక సదుపాయాలు, సంస్థలు, వ్యవసాయము, నీరు, విద్య, ఆరోగ్యము పునర్నిర్మాణానికి మరియు భారత మార్కెట్‌కు పన్నురహిత లావాదేవీలను కొనసాగించుటకు సహకరించుచున్నది. ఆఫ్గన్‌లోని హెరాట్ ప్రావిన్సునందు సల్మా ఆనకట్ట నిర్మాణమునకు భారతదేశము సహాయం అందించినది. ఆఫ్ఘన్ సైన్యంలో పని చేసి మరణించిన సైనికుల పిల్లలకు 500 మందికి భారతదేశము మరియు ఆఫ్ఘనిస్తాన్‌లోని పాఠశాల మరియు కళాశాలలో అభ్యసించుట కొరకు సహాయనిధిని భారత దేశము ప్రకటించినది. అదేవిధంగా ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రజా ఆరోగ్యం మరియు చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధికి భారతదేశము సహకరించుచున్నది. ఆఫ్ఘనిస్తాన్‌లో పెట్టుబడులు పెట్టడంలో భారతదేశం ముందంజలో ఉన్నది. ప్రభుత్వ, ప్రైవేటు రంగంలోని భారతీయ కంపెనీలు ఆఫ్ఘనిస్తాన్ నందు గనుల త్రవ్వకములో

సింధూలోయ నాగరికత నుండి, చంద్రగుప్త మౌర్యుని పరిపాలన కాలము వరకు భారత దేశము మరియు ఆఫ్ఘనిస్తాన్ మిక్కిలి లోతైన స్నేహసంబంధాలను కలిగియుండెను. కనిష్కుని పరిపాలనా కాలంలో భారతీయ మత సంఘాలు పెద్ద సంఖ్యలో తమ మతాన్ని చైనా, మధ్య ఆసియా మరియు ఆఫ్ఘనిస్తాన్ వంటి దేశాలలో వ్యాప్తి చేసినవి.

బలుచిస్తాన్ (సమకాలీన పాకిస్తాన్ ప్రావిన్సు)కు చెందిన ఖాన్ అబ్దుల్ గఫర్‌ఖాన్ భారత స్వాతంత్ర ఉద్యమంలో ప్రముఖ నాయకుడు. ఇతడు భారత జాతీయ కాంగ్రెస్‌లో చురుకుగా వ్యవహరించి మద్దతునిచ్చెను.

భారీగా పెట్టుబడులను పెట్టడానికి ముందుకు వచ్చినవి. భారతదేశం తన క్రీడా ప్రతిభ సామర్థ్యానికి నిదర్శనంగా కాందహార్‌లో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంను నిర్మించినది. భారతదేశపు స్వయం ఉపాధి మహిళా సంఘం ఆఫ్ఘనిస్తాన్‌లో స్థిరమైన జీవనోపాధి మరియు ఆత్మవిశ్వాసం కొరకు శిక్షణ ఇస్తున్నది. ఈ విధంగా ఆఫ్ఘనిస్తాన్ అభివృద్ధికి భారతదేశము ఆర్థిక సహాయము మరియు ఋణ సహాయం అందించి కృషి చేయుచున్నది.

భారతదేశం మరియు బంగ్లాదేశ్

బంగ్లాదేశ్ (మునుపటి తూర్పు పాకిస్తాన్) స్వాతంత్ర్యము అంగీకరించిన మొదటి దేశం భారతదేశం. భారతదేశము మరియు బంగ్లాదేశ్ 4096.7 కి.మీ పొడవైన భూ సరిహద్దును కలిగియున్నది. అగర్తలా (ఇండియా) మరియు అఖౌర (బంగ్లాదేశ్)ల మధ్య రైలు మార్గం ప్రతిపాదనలు అమలు చేయాలని యోచించు చున్నది. BBIN-MVA (బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, నేపాల్, మోటార్ వాహన ఒప్పందము) ఒప్పందము ప్రకారం కోల్‌కత్తా నుండి అగర్తలా వరకు ఢాకా మీదుగా భారతదేశంలోని కొన్ని ప్రాంతాలను కలిపే రహదారిని ఏర్పాటు చేయడానికి బంగ్లాదేశ్ భారతదేశమునకు అనుమతినిచ్చింది. గంగా జలాలు పంచుకునేందుకు 1977లో సంతకం చేసిన ఫరాక్కా ఒప్పందం చారిత్రకమైనది.

భారతదేశం మరియు బంగ్లాదేశ్‌కు చెందిన 54 ఉమ్మడి నదుల నుండి ఇరు దేశాలు ఎక్కువ ప్రయోజనం పొందడానికి ద్వైపాక్షిక ఉమ్మడి నదీ సంఘము పని చేయుచున్నది. "బంగ్లాదేశ్ కొరకు సహాయము" అను ప్రణాళిక క్రింద భవనాలు, ప్రయోగశాలలు, వైద్య కేంద్రాలు మరియు గొట్టపు బావుల నిర్మాణానికి భారత ప్రభుత్వం

10th_Civics_Unit 05.indd 291 24-01-2023 16:50:39

నిధులను మంజూరు చేయుచున్నది. ఇంకనూ భారతీయ సాంస్కృతిక సంబంధాల కమిటీ (ICCR) బంగ్లాదేశ్ విద్యార్థులకు వార్షిక సహాయ నిధి అందించుచున్నది. ఇవి ఢాకా విశ్వవిద్యాలయములో "టాగూర్ విభాగము"ను ఏర్పాటు చేయుటకు ప్రయత్నాలు చేపట్టినవి. సిలిగురి మరియు పర్బాటిపూర్‌ల మధ్య 130 కి.మీ పొడవైన స్నేహపూర్వక గొట్టపు మార్గ నిర్మాణమును ఇరు దేశములు కలిసి ప్రారంభించాయి.

భారతదేశమునకు చెందిన "టీన్ బిఘా కారిడార్" ప్రాంతం పశ్చిమ బెంగాల్ మరియు బంగ్లాదేశ్ సరిహద్దులో కలదు. ఇరుకైన ఈ రహదారిని 2011లో బంగ్లాదేశ్‌కు లీజుకు ఇచ్చారు.



భారతదేశము మరియు భూటాన్

భూటాన్ హిమాలయంలో గల ఒక చిన్న రాజ్యం. "ఉరుములతో కూడిన ప్రాంతం" అని పిలవబడే ఈ ప్రాంతం ప్రపంచంలోనే అత్యంత పేద దేశాలలో ఒకటి. భారతదేశం మరియు భూటాన్‌ల మధ్య దౌత్య సంబంధాలు 1968 వ సంవత్సరమున థింపులో భారత ప్రతినిధి నియామకంతో ప్రారంభమైనది. భూటాన్ పూర్తి భూభాగాన్ని సరిహద్దుగా కలిగిన దేశం. కాబట్టి భూటాన్ సముద్ర రవాణా కొరకు భారతదేశంపై ఎక్కువగా ఆధారపడి ఉంది. భూటాన్ ఆర్థిక అభివృద్ధికి భారతదేశం పూర్తి సహకారం అందించుచున్నది. భారతదేశం "భారత్ నుండి భూటాన్ వరకు" (B2B) అని పిలవబడు ద్వైపాక్షిక వాణిజ్య సంబంధాన్ని ప్రకటించినది. భూటాన్ విద్యార్థులు ప్రఖ్యాత సంస్థలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి సహాయ నిధిని మరియు భూటాన్‌లో డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయుటకు భారతదేశం సహాయపడింది.

ప్రతిష్టాత్మకమైన "నెహ్రూ – వాంగ్‌చుక్" సహాయ నిధి ద్వారా ఎంపిక చేయబడిన ప్రతిభ కలిగిన జాతీయులను భారతీయ అగ్ర విద్యా సంస్థలలో అధ్యయనం చేయడానికి అవకాశం కల్పించుచున్నది. భారతదేశం మరియు భూటాన్ మధ్య ద్వైపాక్షిక సహకారానికి జల విద్యుత్ శక్తి రంగం ఒక ప్రధాన ఉదాహరణగా నిలిచియున్నది. ఇప్పటివరకు భారత ప్రభుత్వం భూటాన్‌లో 3 జల విద్యుత్ ప్రాజెక్టులను (చుక్కా, కరిచ్చు, టలా) ఏర్పాటు చేసింది. భూటాన్‌లో సమాచార వ్యవస్థను ఏర్పాటు చేయడానికి మరియు వైద్యశాలలు, రోడ్లు మరియు వంతెనల నిర్మాణానికి అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచడానికి భారతదేశం సహాయపడింది.

గురు పద్మసంభవ అనే బౌద్ధ సన్యాసి భారతదేశం నుండి భూటాన్‌కు వెళ్ళినారు. అచ్చట అతడు బౌద్ధ మతమును వ్యాప్తి చేయడంలో ముఖ్య భూమికను పోషించడమే కాకుండా రెండు దేశాల మధ్య సాంప్రదాయక బంధాన్ని పటిష్టం చేశారు.

భారతదేశము మరియు చైనా

భౌగోళిక అమరిక, జనాభా మరియు సామర్థ్యం కలిగిన మానవ శక్తి మరియు నాగరికత పరంగా భారతదేశంలో పోల్చడానికి ఆమోదయోగ్యమైన ఏకైక దేశం చైనా మాత్రమే. చైనా ప్రపంచములో అత్యంత ఉత్పాదక రంగ ప్రాంతాలలో ఒకటిగా మరియు భారతదేశానికి అతి ముఖ్యమైన దేశంగా ఉన్నది.

ప్రపంచ వర్తక సంస్థ (WTO), అంతర్జాతీయ వాతావరణ మార్పుల చర్చలు మరియు ప్రపంచ బ్యాంకు సంస్కరణలపై భారతదేశం మరియు చైనా ఒకే విధమైన అభిప్రాయములు కలిగియున్నవి. చైనా ప్రారంభించిన షాంఘై సహకార సంస్థ భారతదేశానికి పరిశీలక హోదా కల్పించినది. అదేవిధంగా సార్క్ (SAARC), చైనాకు పరిశీలక హోదాను కల్పించినది. రెండు దేశాలు వివిధ రంగాలలో చర్చలు జరపడానికి వ్యవస్థలు ఏర్పాటు చేసుకొన్నాయి. ద్వైపాక్షిక వాణిజ్యం విపరీతమైన వృద్ధిని సాధించింది. భారత్, చైనా విద్యా రంగంలో ఇచ్చి పుచ్చుకొనే కార్యక్రమంపై సంతకం చేశాయి. దీని ప్రకారం ఇరు దేశాలలోని గుర్తింపు పొందిన సంస్థలలో ఉన్నత విద్యను అభ్యసించుటకు 25 మంది విద్యార్థులకు సహాయనిధి అందజేస్తున్నారు.

10th_Civics_Unit 05.indd 292 24-01-2023 16:50:39

మెక్ మోహన్ సరిహద్దు రేఖ – ఇది భారతదేశం చైనా మరియు తూర్పు భూటాన్ యొక్క సరిహద్దు రేఖ. దీనిపై 1914 లో బ్రిటీష్ ఇండియా, టిబెట్, చైనా ప్రతినిధుల సమావేశంలో నిర్ణయం తీసుకొనబడినది. ఈ సమావేశానికి బ్రిటిష్ ఇండియా తరపున భారత కార్యదర్శి (బ్రిటన్ మంత్రిమండలి నుండి) ఆర్థర్ హెన్రీ మెక్ మోహన్ హాజరయ్యారు.

భారతదేశము మరియు మాల్దీవులు

మాల్దీవులు హిందూ మహాసముద్రములోని లక్షదీవులకు దక్షిణమున అమరియున్నది. మాల్దీవుల అమరిక భౌగోళిక సామీప్యత కారణంగా, భారతదేశానికి ఆ దేశంతో సంబంధాలు అత్యంత ఆవశ్యకం. భారతదేశం మరియు మాల్దీవులు పురాతన కాలము నుండి జాతి, భాష, సంస్కృతి, మతం మరియు వాణిజ్య పరమైన బహుముఖ సంబంధాలను ప్రతిష్టాత్మకంగా కొనసాగిస్తున్నవి. ఇరు దేశాల మధ్య వాణిజ్యం, పర్యాటక రంగాలు మెరుగుపడ్డాయి. హిందూ మహా సముద్రంలో సమిష్టి పర్యవేక్షణ, వైమానిక నిఘా, సమాచార మార్పిడి, భద్రతను మెరుగుపరచడానికి ఇరు దేశములు సహకరించడానికి అంగీకరించాయి.

భారతదేశం మరియు మయన్మార్

భారతదేశం రెండవ పొడవైన సరిహద్దును మయన్మార్‌తో (1989 వరకు బర్మా అని పిలువబడెను) పంచుకొనుచున్నది. భారతదేశంలోని నాలుగు ఈశాన్య రాష్ట్రములు అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్, మణిపూర్ మరియు మిజోరాం రాష్ట్రాలు కూడా మయన్మార్‌తో తమ సరిహద్దును పంచుకొంటున్నాయి. భారతదేశము ఆగ్నేయ ఆసియా దేశాలకు మయన్మార్ ప్రవేశ ద్వారంగా ఉన్నది. కోల్‌కత్తాను మయన్మార్‌లోని సిట్‌వేతో అనుసంధించడానికి "కలడన్ మల్టీ మోడల్ ట్రాన్సిట్ ట్రాన్స్‌పోర్ట్", రోడ్డు – నది – నౌకాశ్రయ – వస్తు రవాణాకు ప్రణాళికలను భారతదేశం ఏర్పాటు చేసినది. కోల్‌కత్తా నగరాన్ని హోచిమిన్‌తో అనుసంధానించే లక్ష్యంతో ఒక ప్రాజెక్టును అభివృద్ధి చేశారు. మయన్మార్, కాంబోడియా మరియు వియత్నాం గుండా రహదారి రవాణాను కలిగి ఉన్న ఈ ప్రాజెక్టులో ఒక భాగంగా మాండలేన్‌ను గౌహతితో అనుసంధానించే మొదటి పనులు ప్రస్తుతం జరుగుచున్నది. మన ఇంధన అవసరములైన పెట్రోలియం మరియు సహజ వాయువుల్లో మయన్మార్ ఒక ప్రధాన వాటాదారుగా ఉన్నది. Essar, GAIL ,ONGC, Videsh Ltd వంటి కొన్ని భారతీయ సంస్థలు మయన్మార్ ఇంధన రంగంలో పెట్టుబడులు పెట్టుచున్నవి.

భారతదేశము మరియు నేపాల్

భారతదేశం మరియు చైనాల మధ్య సహజంగా అనుసంధానమైయున్న దేశం నేపాల్. పూర్తిగా భూభాగమును మాత్రమే కలిగిన ఈ దేశం ఆర్థిక సహాయం కొరకు భారతదేశంపై ఆధారపడి ఉన్నది. భారతదేశంలోని ఐదు రాష్ట్రాలైన సిక్కిం, పశ్చిమ బెంగాల్, బీహార్, ఉత్తర ప్రదేశ్, ఉత్తరఖాండ్ నేపాల్‌కు సరిహద్దు రాష్ట్రాలుగా ఉన్నవి. రెండు దేశాల సరిహద్దు జిల్లాలలో నివసిస్తున్న ప్రజలు దృఢమైన బంధాన్ని కలిగి ఉన్నారు. నేపాల్‌లో భారతదేశం అతిపెద్ద పెట్టుబడిదారి దేశంగా ఉన్నది.

మౌలిక సదుపాయాల అభివృద్ధి, నీటిపారుదల, ఆరోగ్యం, ఇంధన ప్రాజెక్టులు సమాజ అభివృద్ధి ప్రణాళికలతో సహా ఆర్థిక మరియు సాంకేతిక సహాయాన్ని భారతదేశం అందిస్తున్నది. భారత్, ఖాట్మండులను అనుసంధానించడానికి 204 కిలోమీటర్ల పొడవైన "మహేంద్ర రాజ్ మార్గ్" ను (Mahendra Raj Marg) ను భారత్ నిర్మించింది. నేపాల్‌లో వేగంగా ప్రవహించే నదులు ఉండుట వలన దాని భూభాగం జల విద్యుత్ శక్తి కేంద్రాలను నిర్మించుటకు అనువైనదిగా ఉన్నది. 18 సంవత్సరాలుగా అమలుకు నోచుకోని 5600 మెగావాట్ల పంచేశ్వర్ ప్రణాళికను భారతదేశం చేపట్టినది. భారతదేశం మరియు నేపాల్ ప్రజలు మతపరమైన యాత్రల కొరకు రెండు దేశాల్లో పర్యటిస్తారు. నేపాల్‌లో పశుపతి, జనక్‌పూర్ వంటి సనాతన హిందూ క్షేత్రాలు ఉన్నాయి. అదేవిధంగా, భారతదేశంలో వారణాసి మరియు నాలుగు దామ్‌లు (బద్రీనాథ్, పూరి, ద్వారక మరియు రామేశ్వరం) వంటి ముఖ్యమైన పుణ్యక్షేత్రాలు ఉన్నాయి. భారత రాజ్యాంగములోని ఎనిమిదవ షెడ్యూల్‌లో నేపాలీ భాషను చేర్చడం వలన ఇరు దేశాల మధ్య స్నేహపూర్వక సంబంధాలు మరింత పెరిగాయి. శారదా నదిపై ఒక ఉమ్మడి జల విద్యుత్ శక్తి ప్రాజెక్టును నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్టు వరుసగా విద్యుత్ ఉత్పత్తి మరియు నీటిపారుదల వసతులు భారతదేశం మరియు నేపాల్‌కు కల్పించే విధంగా నిర్మిస్తున్నారు. పర్యావరణం ఆధారంగా భారతదేశం మరియు నేపాల్ సరిహద్దుల్లో అనేక సంఖ్యలో పులుల సంరక్షణ కేంద్రాలు స్థాపించబడినాయి. భారత ప్రభుత్వం మరియు నేపాల్ మూడు సోదరి నగర ఒప్పందాలపై సంతకం చేశాయి. జంట నగరాలు– ఖాట్మండు– వారణాసి, లుంబిని– బుద్ధగయ మరియు జనక్ పూర్– అయోధ్య.

10th_Civics_Unit 05.indd 293 24-01-2023 16:50:39



భారతదేశం మరియు పాకిస్తాన్

1947లో భారతదేశం పాకిస్తాన్ – ఇండియాలుగా విడిపోయిన తర్వాత ఇరు దేశాల మధ్య ఏర్పడిన విభేదాల కారణంగా సన్నిహిత సంబంధాలు దెబ్బ తిన్నాయి. పాకిస్తాన్‌తో గల సంబంధాలలో తీవ్రవాదం ప్రధానమైన ఆందోళనగా ఉన్నది. భారత్‌తో సంబంధాలు కొనసాగించడంలో పాకిస్తాన్ శతృత్వ వైఖరిని కలిగి ఉన్నది. కాని భారతదేశం సంబంధాలను మెరుగు పరచడానికి మరియు నిలబెట్టుకోవడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. సరిహద్దు కాల్పులు మరియు ఉగ్రవాద దాడులు కాశ్మీరీల ప్రాణాలను బలిగొంటున్నాయి. ఆ ప్రాంత ప్రజలు పేదరికం మరియు మానవ హక్కుల ఉల్లంఘనకు గురియై బాధపడుతున్నారు. భారతదేశం మరియు పాకిస్థాన్‌ల మధ్య కాశ్మీరు ప్రధాన సమస్యగా ఉన్నది. రెండు దేశాలు బహిరంగంగా ఘర్షణ వాతావరణం వివిధ సందర్భాలలో ఏర్పడింది. సరిహద్దు దాటిన ఉగ్రవాదం అతిపెద్ద ముప్పుగా ఏర్పడినది. సిమ్లా ఒప్పందం మరియు లాహోర్ ప్రకటనలద్వారా రెండు దేశాల సంబంధాలు మెరుగుపరచడానికి సానుకూల మార్పులు తీసుకురావాలని భారత్ ప్రయత్నిస్తున్నది.

నియంత్రణ రేఖ (LoC): 1949 వ సంవత్సరమున నిర్ణయించబడిన కాల్పుల విరమణ రేఖను 1972 తర్వాత సరిహద్దు నియంత్రణ రేఖగా పిలవబడుచున్నది. ఇది 1972 సిమ్లా ఒప్పందం ప్రకారం భారతదేశం మరియు పాకిస్తాన్ దేశాలు అంగీకరించిన సరిహద్దు. ఈ సరిహద్దు రేఖ విభజించినపుడు దీనిని రాడ్‌క్లిఫ్ లైన్ (LoC) అని పిలిచేవారు. (రాడ్‌క్లిఫ్ అనునతను సరిహద్దు కమిషనుకు చైర్మన్‌గా వ్యవహరించెను). ఈ రేఖను ఇప్పుడు నియంత్రణ రేఖగా పిలుస్తారు.

భారతదేశం మరియు శ్రీలంక

భారతదేశము శ్రీలంకతో సాంస్కృతిక చారిత్రక మరియు మత పరమైన బంధాన్ని సంబంధాలు కలిగియున్నది. పాక్ జలసంధి ద్వారా విభజింపబడిన భారతదేశం మరియు శ్రీలంక ప్రత్యేకమైన వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తున్నాయి. ద్వైపాక్షిక ఒప్పందాలతో పాటు సార్క్ ద్వారా అభివృద్ధిని సమన్వయం చేసుకొన్నాయి.



10th_Civics_Unit 05.indd 294 24-01-2023 16:50:41

భారతదేశం మరియు శ్రీలంక మధ్య స్నేహపూర్వక సంబంధం ఉన్నది, కానీ తమిళ జాతి సమస్యకు సంబంధించి కొంతకాలంగా ఈ సంబంధం దెబ్బతిన్నది. రెండు దేశాలు సాంప్రదాయకంగా ఒకదానితో ఒకటి దగ్గరగా ఉన్నాయి. శ్రీలంకలో పెట్టుబడులు పెట్టిన దేశాలలో భారతదేశం ముందంజలో ఉండడమే కాక పెట్రోలియం, చిల్లర వ్యాపారము, సాంకేతిక సమాచారము, రియల్ ఎస్టేట్, టెలి కమ్యూనికేషన్ మరియు పర్యాటకం వంటి వివిధ రంగాలలో పెట్టుబడులు పెట్టియున్నది. మరోవైపు భారత దేశంలో శ్రీలంక బ్రాండిక్స్ (విశాఖపట్టణం వస్త్ర నగరం), మాస్ హోల్డింగ్స్, జాన్ కీల్స్, హెలీస్, సరుకు రవాణా మరియు లాజిస్టిక్ రంగములో పెట్టుబడులు పెట్టియున్నది. అర్హులైన శ్రీలంక విద్యార్థులకు భారతదేశం సహాయ నిధిని అందిస్తున్నది. శ్రీలంక నలందా విశ్వవిద్యాలయ ప్రణాళికలో ఒక భాగస్వామిగా ఉన్నది.

బౌద్ధ మత ప్రచారం కోసం అశోకుడు తన కుమారుడు మహేంద్ర, కుమార్తె సంఘమిత్రను సిలోన్ (శ్రీలంక) కు పంపించెను. చోళ రాజులైన మొదటి రాజరాజ మరియు మొదటి రాజేంద్రుడు శ్రీలంక యొక్క ఉత్తర భాగాన్ని జయించారు.

5.2 అభివృద్ధి చెందిన దేశాలతో భారతదేశ సంబంధాలు

అభివృద్ధి చెందిన దేశం అనగా తక్కువ పారిశ్రామిక దేశాలతో పోల్చినప్పుడు అత్యంత అభివృద్ధి చెందిన ఆర్థిక వ్యవస్థను మరియు అధునాతన సాంకేతిక మౌలిక సదుపాయాలు కలిగిన సార్వభౌమ దేశం. భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో జాగ్రత్తగా సమతుల్యం చేసుకొంటూ దేశీయ అభివృద్ధికి, ఎక్కువ ప్రయోజనాలను పొందుటకు ప్రయత్నిస్తున్నది.



అ. అమెరికా సంయుక్త రాష్ట్రములు (USA)

అమెరికా మరియు భారతదేశం కొత్త తరం సైనిక భాగస్వామ్యానికి దారిచూపు సమాచార అనుకూలత మరియు భద్రత ఒప్పందం (COMCASA) పై సంతకం చేశాయి. ఈ ఒప్పందం 10 సంవత్సరాల వరకు కొనసాగుతుంది. దీని ప్రకారం అమెరికా సంయుక్త రాష్ట్రాల రక్షణ సామాగ్రిలో ఉపయోగించే సమాచార సాంకేతికను పొందుటకు మార్గం ఏర్పరచుటయే గాక, రెండు దేశాల సైన్యముల మధ్య నిర్దిష్ట సమయ సమాచారం ఇచ్చిపుచ్చుకోవడానికి అనుమతించుచున్నది.

ఆ. ఐరోపా దేశములు

అన్ని అంశాలలో ముఖ్యముగా రక్షణ, ఉగ్రవాద నిరోధం అణుశక్తి మరియు అంతరిక్ష రంగాలలో పరస్పర సహకారము అందించుకోవడంలో గొప్ప పురోగతిని సాధించినవి. ఫ్రాన్స్ యొక్క అంతరిక్ష ప్రయోగ కేంద్రాలను భారతదేశ అంతరిక్ష పరిశోధనా సంస్థ (ISRO) ఉపయోగిస్తున్నది. భారతదేశంలోని చండీఘర్ ,నాగపూర్ మరియు పాండిచ్చేరి నగరాలను సమర్థవంతమైన నగరాలుగా అభివృద్ధి చేయడానికి ఫ్రాన్స్ భారతదేశానికి సహకరిస్తున్నది. భారతదేశం మరియు ఫ్రాన్స్ అంతర్జాతీయ సౌర కూటమిని (International Solar Alliance) ప్రారంభించి కర్కట రేఖ మరియు మకర రేఖల మధ్య గల దేశాలతో సౌర శక్తి సహకారంతో ఏకమగుచున్నవి.

ఇ. ఆస్ట్రేలియా

భారతదేశం మరియు ఆస్ట్రేలియా అనేక సంవత్సరాలుగా వ్యూహాత్మక ప్రణాళికలను నెమ్మదిగా, క్రమంగా అమలు చేస్తున్నాయి. భారతదేశం మరియు ఆస్ట్రేలియా ద్వైపాక్షిక నావికా శిక్షణ AUSINDEX సహకారముతో సముద్ర వ్యాపార అభివృద్ధికి కలిసి పని చేయడానికి నిర్ణయించాయి.

ఈ. జపాన్

భారతదేశంలో షింకన్ సెన్ వ్యవస్థను ప్రవేశ పెట్టాలని జపాన్ నిర్ణయించింది. ఇది భద్రతా ప్రమాణాలు మరియు ఖచ్చితత్వం గల ఉన్నత శ్రేణికి చెందిన అత్యంత వేగవంతమైన రైలు వ్యవస్థ. జపాన్ సహకారంతో విజయవంతంగా నిర్మించిన ఢిల్లీ మెట్రో రైలు దీనికి ఒక మంచి ఉదాహరణ. ముంబై – అహ్మదాబాద్‌ల మధ్య అతి వేగవంతమైన రైలు (MAHSR) ఇరు దేశాల సహకారానికి మరొక ఉదాహరణ.

జపాన్ ప్రభుత్వం భారతీయ పౌరులు భారతీయ రైల్వే రంగంలో పని చేయు పరిజ్ఞానమును అందించు

10th_Civics_Unit 05.indd 295 24-01-2023 16:50:41

ఉద్దేశముతో జపాన్ విశ్వవిద్యాలయమునందు పోస్ట్ గ్రాడ్యుయేట్ విద్యను అభ్యసించుటకు ప్రతి ఏటా 20 స్థానములను కేటాయించుచున్నది.

జపాన్– ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాన్యుఫ్యాక్చరింగ్ (JIM) లో 30000 మంది భారతీయ ప్రజలకు మేక్ ఇన్ ఇండియా, స్కిల్ ఇండియా ప్రాజెక్టుల ఉత్పత్తి రంగంలో శిక్షణ ఇచ్చుటకు జపాన్ ప్రకటించినది. 2017 సంవత్సరంలో గుజరాత్, కర్ణాటక, రాజస్థాన్ మరియు తమిళనాడు వంటి నాలుగు రాష్ట్రములలో జపాన్– ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మాన్యుఫ్యాక్చరింగ్ (JIM) ఏర్పాటు చేయబడినది. ఆంధ్రప్రదేశ్ ఇంజనీరింగు కాలేజీలలో రెండు జపనీస్ సహాయ విద్యా కోర్సులు (Japanese Endowed Courses) ప్రారంభించబడ్డాయి.

సమాచార సాంకేతిక పరిజ్ఞానముపై (అంతర్జాల పరికరాలు, కృత్రిమ మేధస్సు, గొప్ప సమాచార విశ్లేషణ) మూడు ఇండో జపాన్ ఉమ్మడి ప్రయోగశాలల స్థాపన కొరకు ఇటీవల కాలంలో ప్రయత్నాలు ప్రారంభమైనవి.

5.3 భారతదేశము మరియు పశ్చిమ ఆసియా

ఈజిప్టు, అరేబియా ద్వీపకల్పం, టర్కీ మరియు ఇరాన్‌లను పశ్చిమ ఆసియా అందురు. చరిత్ర పూర్వ కాలము నుండి భారతదేశం పశ్చిమ ఆసియా మధ్య సంబంధాలు కొనసాగుచున్నాయి. సింధూలోయ మరియు మెసపటోమియా నగరాల మధ్య వాణిజ్య సంబంధాలు ఏర్పడి ఉండెను.

పశ్చిమ ఆసియా భారత దేశానికి ఆర్థిక ప్రాముఖ్యత కలిగిన ముఖ్యమైన ప్రాంతం. భూ పరివేష్టిత మరియు చమురు సంపన్నమైన పశ్చిమ ఆసియా మధ్య ఆసియాకు ప్రవేశద్వారంగా ఉన్నది. నూతన శతాబ్దం ప్రారంభమైనప్పటి నుండి భారతదేశం మరియు గల్ఫ్ సహకార మండలి (GCC) మధ్య సంబంధములలో అసాధారణమైన మలుపు ఏర్పడినది.

భారతదేశం, ఆఫ్ఘనిస్తాన్ మరియు ఇరాన్‌ల మధ్య చబహార్ త్రైపాక్షిక ఒప్పందం జరిగినది దీని ప్రకారం మూడు దేశాలలో రవాణా మార్గాలను సులభతరం చేయడానికి చబహార్ నౌకాశ్రయమును ఉపయోగించుకొనిరి. ఈ ఓడ రేవు పాకిస్తాన్‌ను మినహాయించి ఆఫ్ఘనిస్తాన్ మరియు మధ్య ఆసియా దేశాలు మార్కెట్‌లలో ప్రవేశించడానికి భారతదేశం ప్రవేశద్వారంగా ఉన్నది.

మెలుహా అని పిలవబడే ప్రపంచంలో అతి పురాతన సముద్ర వాణిజ్య మార్గాలలో ఒకటి సుమేరియా నుండి బహ్రెయిన్ మార్గంలో సింధులోయ నాగరికత వరకు విస్తరించబడినది.



10th_Civics_Unit 05.indd 296 24-01-2023 16:50:42

ప్రఖ్యాత పండితుడు ఎమ్.ఎస్. అగ్వాని "మధ్య యుగాలలో భారతీయుల వైద్య, గణిత మరియు ఖగోళ నైపుణ్యాలు అరబ్ మరియు ఇరాన్ పండితులచే మధించబడి, చివరికి వారి మేథో వారసత్వంలో భాగమయ్యాయి" అని పేర్కొన్నారు.

5.4 భారతదేశం మరియు అంతర్జాతీయ సంస్థలు

భారతదేశం ఒక శక్తివంతమైన సామర్థమున్న కలిగిన దేశం. పెరుగుచున్న అంతర్జాతీయ ప్రభావం వలన అన్ని దేశాలలో పలుకుబడిని ఏర్పరచుకొన్నది. ఒక కొత్త పారిశ్రామిక దేశంగా భారతదేశం వివిధ దేశాలతో భాగస్వామ్యం ఏర్పరచుకొన్న గొప్ప చరిత్ర ఉంది. వివిధ అంతర్జాతీయ సంస్థలలో ప్రముఖ సభ్యదేశంగా ఉండుటయే కాక వాటిలో కొన్ని సంస్థలలో సభ్యత్వాన్ని పొంది ఉంది. భారతదేశం ఐక్యరాజ్యసమితి (UNO), NAM, SAARC, G20 మరియు కామన్వెల్త్ వంటి వాటిలో సభ్యదేశంగా ఉన్నది.

సైనిక సంఘర్షణలను అంతం చేయడానికి మరియు దేశాల మధ్య శాంతిని నెలకొల్పి అభివృద్ధి కొరకు ఐక్యరాజ్యసమితి తీసుకొను అన్ని ప్రయత్నాలలో భారతదేశం సహాయపడుచున్నది.

బ్రిక్స్ (BRICS)

బ్రెజిల్, రష్యా, భారతదేశం, చైనా మరియు దక్షిణ ఆఫ్రికా దేశాలు ప్రాంతీయంగా మరియు అంతర్జాతీయంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక మరియు రాజకీయ శక్తులగానున్నవి. బ్రిక్స్ ప్రధాన కార్యాలయం చైనాలోని షాంగై నగరంలో కలదు. ఇది ప్రపంచంలోని ఉత్తర దేశముల సవాళ్ళను ఎదుర్కొనే శక్తిని దక్షిణ దేశములకు కల్పించుచున్నది. భారతదేశం ఈ కూటమిలో చురుకైన పాత్రను పోషిస్తూ ప్రపంచ స్థాయిలో తన స్థాయిని పెంపొందించుకొనుటకు మార్గాన్ని సుగమం చేసుకొన్నది.

బ్రిక్స్ సహకారం ఏర్పడుటకు కారణము

ప్రపంచ బ్యాంకు మరియు అంతర్జాతీయ ద్రవ్య నిధికి ప్రత్యామ్నాయంగా అమెరికా ఆధిపత్యానికి ప్రత్యర్థిగా బ్రిక్స్ సహకార దేశములు ప్రారంభించబడినాయి.

సభ్య దేశాల మధ్య ఆర్థిక అభివృద్ధి ప్రణాళికల సాధనకు స్వంత సంస్థలు మరియు స్వయం నిర్వాహక సంస్థలు ఏర్పాటు చేయబడినవి.

బ్రిక్స్ యొక్క లక్ష్యాలు

- ప్రాంతీయ అభివృద్ధిని సాధించడం.
- అభివృద్ధి చెందిన మరియు అభివృద్ధి చెందుతున్న దేశాల మధ్య వారధిగా వ్యవహరించడం.
- మానవాభివృద్ధికి విస్తృతంగా సహకరించడం.
- అధిక సమానత్వం మరియు న్యాయపరమైన ప్రపంచాన్ని ఏర్పరచుట.
- వాణిజ్య సహకారాన్ని పెంచడానికి మరియు ప్రస్తుత అంతర్జాతీయ సమస్యలను పరిష్కరించడానికి బ్రిక్స్ తో సరిహద్దు వాణిజ్యానికి సహకరించడం.
- సభ్య దేశాలలో సమాచార సాంకేతిక బదిలీల ప్రోత్సాహం, సభ్య దేశాలలో పేదరిక నిర్మూలనతో సహా ఆర్థిక వృద్ధిని ప్రోత్సహించడం.
- సమగ్ర ఆర్థిక వృద్ధిని పెంపొందించడం, ఇది ఉద్యోగాల కల్పనకు దారితీస్తుంది. పేదరికానికి వ్యతిరేకంగా పోరాడటం మరియు సభ్యదేశాల ఆర్థిక పరివర్తనమును వేగవంతం చేస్తుంది.

బ్రిక్స్ (BRICS) అను పదమును ప్రముఖ బ్రిటీష్ ఆర్థికవేత్త అయిన జిమ్. ఓ. నీల్ రూపొందించెను. 2050 నాటికి బ్రెజిల్, రష్యా, ఇండియా మరియు చైనా వంటి దేశాలు 6 పారిశ్రామిక దేశాల కంటే డాలర్ పరంగా పెద్ద దేశాలుగా ఉంటాయని గత 300 సంవత్సరాల ఆర్థిక శక్తి ధోరణి మారుతుందని ఆయన ఊహించారు.

బ్రిక్స్ ఆర్థిక నిర్మాణం

నూతన అభివృద్ధి బ్యాంకు (NDB) ఒక బహుళ పక్ష అభివృద్ధి బ్యాంకు. మౌలిక సదుపాయాల ప్రాజెక్టులకు ఋణములు ఇవ్వడం దీని ప్రాథమిక పని. జాతీయ అభివృద్ధి కార్యక్రమాలకు తోడ్పడుట, సామాజిక, పర్యావరణ మరియు స్థిరమైన అభివృద్ధి దీని ప్రధాన లక్ష్యం. ఇది పునరుత్పాదక ఇంధన వనరులను ప్రోత్సహించే ప్రాజెక్టులకు ప్రాధాన్యతను ఇస్తుంది.

అత్యవసర కాల నిధి కేటాయింపు (CRA) ద్రవ్య వ్యవహారాలతో సహా ప్రపంచ ఆర్థిక సంక్షోభం నుండి రక్షించడానికి ప్రాథమిక ప్రణాళికను అందిస్తున్నది.

బ్రిక్స్ చెల్లింపుల విధానం

2015 బ్రిక్స్ సమావేశములో బ్రిక్స్ దేశాల మంత్రులు యొక్క చెల్లింపులపై చర్చలు ప్రారంభించారు. ఇది SWIFT (Society for Worldwide Interbank Financial Telecommunication system) కు ప్రత్యామ్నాయంగా ఉన్నది.

10th_Civics_Unit 05.indd 297 24-01-2023 16:50:42

భారతదేశం సాధారణ ఆర్థిక దౌత్యంలో చురుకుగా నిమగ్నమై ఉన్నది. ఇది అనేక ఆర్థిక సంకీర్ణ భాగస్వామ్యాన్ని కలిగి ఉండుటను స్పష్టంగా ఈ క్రింది పట్టిక ద్వారా తెలియుచున్నది.

ప్రపంచ సమూహాల పేర్లు	సభ్య దేశాలు	లక్ష్యాలు
IBSA	ఇండియా, బ్రెజిల్, దక్షిణాఫ్రికా	వ్యవసాయం, విద్య, ఇంధన వ్యాపారం, సంస్కృతి మరియు భద్రతపై దృష్టి పెట్టడం.
BCIM	బంగ్లాదేశ్, చైనా, ఇండియా, మయన్మార్	ప్రకృతి వైపరీత్యాలు మరియు సమాచార ఉల్లంఘనలు వంటి బెదిరింపులను ఎదుర్కోవటానికి మరియు వ్యాపార సంక్షేమమునకు
MGC (మెకాంగ్– గంగా సహకారము)	ఇండియా, కాంబోడియా, లావోస్ పీపుల్స్ డెమొక్రటిక్ రిపబ్లిక్, మయన్మార్, థాయ్‌లాండ్, వియత్నాం	గంగా మెకాంగ్ లోతట్టు ప్రాంతాలలో అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించుట.
BIMSTEC (బంగాళాఖాతంలోని బహుపాక్షిక సాంకేతిక మరియు ఆర్థిక భాగస్వామ్యం)	బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, శ్రీలంక, థాయ్‌లాండ్, భూటాన్ మరియు నేపాల్	సాంకేతిక ఆర్థిక సహకారం,అంతర్జాతీయ వాణిజ్యం మరియు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను బలపరచి పెంచడం.
RCEP (ప్రాంతీయ సమగ్ర ఆర్థిక భాగస్వామ్యం)	ఆస్ట్రేలియా, బ్రూనే, కాంబోడియా, చైనా, ఇండియా, ఇండోనేషియా, జపాన్, కొరియా, లావోస్, మలేషియా, మయన్మార్, న్యూజిలాండ్, సింగపూర్, ఫిలిప్పైన్స్, థాయ్‌లాండ్, వియత్నాం	వస్తువుల వ్యాపారం, సేవా వ్యాపారం, పెట్టుబడులు, సాంకేతిక సహకారం, పరిష్కారాలు మరియు అనేక ఇతర సమస్యల కోసం అధిక నాణ్యత మరియు పరస్పర ప్రయోజనకరమైన ఒప్పందాన్ని ఏర్పాటు చేయడం.
EAS (తూర్పు ఆసియా సమ్మిట్)	10 ఆసియా దేశాలు + 8 ప్రధాన దేశములతో సహా అమెరికా, చైనా, భారతదేశం మరియు జపాన్	శాంతి మరియు స్థిరత్వాన్ని ప్రోత్సహించడం.
GCC గల్ఫ్ సహకార మండలి	బహ్రెయిన్, కువైట్, ఒమన్, కతార్, సౌదీ అరేబియా, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (UAE), ఇండియా.	ఉమ్మడి లక్ష్యాలు, రాజకీయ మరియు సాంస్కృతిక గుర్తింపుల ఆధారంగా ఐక్యతను సాధించుట
BBIN	బంగ్లాదేశ్, భూటాన్, ఇండియా, నేపాల్	శక్తి అభివృద్ధి కోసం
SCO (షాంగై సహకార సంస్థ)	ఇండియా, కజికిస్తాన్, కిర్గిస్తాన్, పాకిస్తాన్, రష్యా, తజకిస్తాన్ మరియు ఉజ్బెకిస్తాన్.	భద్రతకు సంబంధించిన సమస్యలను పరిష్కరించడం, సరిహద్దు సమస్యలను పరిష్కరించడం, మేధస్సును పంచుకోవడం మరియు ఉగ్రవాదాన్ని పరిష్కరించడం.

10th_Civics_Unit 05.indd 298 24-01-2023 16:50:42



సభ్య దేశాల మధ్య సహకారాన్ని పెంచే అంశాలు

మొదట, అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రస్తుత పరిస్థితిని ప్రతిబింబించే ఆర్థిక క్రమాన్ని సృష్టించే ప్రయత్నాలను బ్రిక్స్ వ్యవస్థ ప్రేరేపించుచున్నది. ఈ విషయంలో నూతన అభివృద్ధి బ్యాంకు (NDB) మరియు అత్యవసర కాలనిధి (CRA) ద్వారా నిర్ణయాత్మక మార్పులను చేపట్టి, ఆర్థిక మరియు రాజకీయ రంగాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుచున్నది.

రెండవది, ప్రపంచ పరిపాలనలో బ్రిక్స్ దేశాల యొక్క ప్రత్యామ్నాయ ఆలోచనలు ఇతర దేశాల మద్దతును ఆకర్షిస్తున్నది.

మూడవది, ఇతర రంగాలలో బ్రిక్స్ సంబంధాల విస్తరణ బలమైన భాగస్వామ్యాన్ని ఏర్పరచుచున్నది.

పెట్రోలియం ఎగుమతి చేయు దేశాల సంస్థ (OPEC)

పెట్రోలియం ఎగుమతి చేయు దేశాల సంస్థ (OPEC) (చమురు ఉత్పత్తి చేయు దేశముల కూటమి) ఇరాక్ లోని బాగ్దాద్ నందు స్థాపించబడిన ఒక అంతర్గత ప్రభుత్వ సంస్థ. దీని ప్రధాన కార్యాలయం ఆస్ట్రియాలోని వియన్నాలో కలదు. దీని సభ్య దేశాలు ఇరాన్, ఇరాక్, కువైట్, సౌదీ అరేబియా మరియు వెనిజులా.

దీనిలోని సభ్యులు మూడు రకాలుగా వర్గీకరించబడిరి. వ్యవస్థాపక సభ్యులు, పూర్తి స్థాయి సభ్యులు మరియు అసోసియేట్ సభ్యులు. ముడి చమురు ఎగుమతి చేయడం మరియు సంస్థ యొక్క ఉద్దేశాలను పంచుకొను ఏ ఒక్క దేశమయిననూ ఈ సంస్థలో (OPEC) సభ్యదేశంగా చేరవచ్చును.

పెట్రోలియం ఎగుమతి చేయు దేశాల సంస్థ ప్రణాళిక

- చమురు విధానాలను దాని సభ్య దేశాలలో ఏకీకృతం చేయడం.
- చమురు మార్కెట్‌ని స్థిరీకరించుటకు సహాయపడుట.
- పెట్రోలియం ఉత్పత్తిదారులకు న్యాయమైన, స్థిరమైన ఆదాయాన్ని లభించునట్లు చేయుట.
- చమురు వినియోగించే దేశాలకు సమర్థవంతమైన, ఆర్థిక మరియు క్రమమైన పంపిణీని అందించుట.
- పెట్రోలియం పరిశ్రమల్లో పెట్టుబడులు చేయువారికి మూలధనముపై న్యాయపరమైన రాబడిని కల్పించడం.

10th_Civics_Unit 05.indd 299 24-01-2023 16:50:42

OPEC చిహ్నము:



ఈ చిహ్నము 1969 లో నిర్వహించిన ఒక అంతర్జాతీయ రూపకల్పన పోటి ద్వారా ఎంపిక చేశారు. ఆస్ట్రియా రూపశిల్పి స్పోబోడా దీనిని రూపకల్పన చేసి పోటీలో గెలిచారు. ఈ సంస్థ యొక్క పేరును వివిధ అక్షరాలతో వృత్తాకార ఆకృతిలో చూడవచ్చును.

OPEC (ఒపెక్) ఇతర దేశాలకు ఎలా సహాయపడుతుంది?

పెట్రోలియం ఎగుమతి చేసే దేశాల అంతర్జాతీయ అభివృద్ధి నిధి (OPID)తక్కువ వడ్డీకి ఋణాలు ఇచ్చే సంస్థ. ఇది సామాజిక మరియు మానవత్వ ప్రణాళికలకు నిధులను అందించును.

ఓపెక్‌లో OPEC పుస్తకాలు, నివేదికలు, పటాలు, పెట్రోలియం శక్తి మరియు చమురు మార్కెట్‌కు సంబంధించిన సమావేశాలతో సహా 20 వేలకు పైగా భాగములు కలిగిన సమాచార కేంద్రం కలదు. ఈ సమాచార కేంద్రమును తరచుగా ప్రజలు, పరిశోధకులు మరియు విద్యార్థులు ఉపయోగించుకొనుచున్నారు.

ఒపెక్ దేశాలతో భారతదేశ సంబంధము

ముడి చమురును ఎక్కువగా వినియోగించు దేశములలో భారత దేశము ఒకటి. భారతదేశం యొక్క ఆర్థిక అభివృద్ధిలో పెట్రోలియం ఎగుమతి చేయు దేశాలు తమ యొక్క ఆసక్తిని తెలియపరచుచున్నవి. 86 శాతం ముడిచమురు, 70 శాతం సహజవాయువు, 95 శాతం వంట గ్యాస్ వంటి వాటిని భారతదేశము ఒపెక్ దేశముల నుండి దిగుమతి చేసుకొంటున్నది. అన్నింటికంటే ముఖ్యంగా అధిక చమురు అవసరము వలన భారత దేశము ప్రత్యేక భాగస్వామిగా ఒపెక్ దేశములచే గుర్తించబడినది.

భారతదేశంలో తగినంత చమురు నిల్వలు లేవు. దీనివలన భారత దేశము చమురును ఉత్పత్తి చేయుటకు వీలు కాదు. అందువలన భారతదేశం వ్యవసాయము మరియు పారిశ్రామిక ఉత్పత్తులయందు దృష్టి సారించుచున్నది.

ముగింపు

ఆర్థిక, వాణిజ్య సహకారంతో పాటు పొరుగు దేశాలతో స్నేహపూర్వక, శాశ్వత సంబంధమును ఏర్పరుచుకోవాలని భారతదేశం కోరుకొంటున్నది. విద్య, ఆరోగ్య సంరక్షణ, తీవ్రవాద నిరోధకత, విపత్తు నిర్వహణ, పౌర ఉపాధి, నేరాల నియంత్రణ మరియు సాంకేతిక అభివృద్ధి వంటి రంగాలలో సహకరించడానికి భారతదేశం ప్రయత్నించుచున్నది.

సారాంశం

- భారతదేశం ఎల్లప్పుడు శాంతిని కోరుకొనే దేశముగా ఉండుటయే కాక శాంతికి నిరంతరము కఠినమైన పోరాటము చేయుచున్నది.
- భారతదేశం దాని పొరుగు దేశంతో చారిత్రక, సామాజిక, ఆర్థిక, మత మరియు భాషాపరమైన సంబంధములను కలిగియున్నది.
- ప్రజా ఆరోగ్యము, చిన్న తరహా పరిశ్రమలు, సమాచార వ్యవస్థ, విద్య మొదలగు వాటిని అభివృద్ధి చేయుట మరియు రోడ్లు, వంతెనలు ఏర్పరుచుటకు పొరుగు దేశములకు సహాయపడుచున్నది.
- ప్రయోగశాల, భవనాలు, వైద్యశాలలు, గొట్టపు బావులు నిర్మించుటకు పొరుగు దేశములకు ఎక్కువ నిధులను సహాయం చేయుచున్నది.
- భారతదేశం తన పొరుగు దేశాల అభివృద్ధికి ఆర్థిక సహాయం మరియు నిధి సహాయం వంటి వాటిని తన వంతు ముందుగానే చేయుచున్నది.
- భారతదేశం అభివృద్ధి చెందిన దేశాలతో మంచి సంబంధాలను కలిగి ఉన్నది మరియు తన దేశ అభివృద్ధికి అధిక ప్రయోజనం కల్పించుటకు ప్రయత్నించుచున్నది.
- ఐక్యరాజ్యసమితి యొక్క అన్ని ప్రయత్నములు యందు భారతదేశం తన సహకారమును అందించుచున్నవి.
- బ్రిక్స్ కూటమిలో భారతదేశం చురుకైన సభ్య దేశంగా ఉండుట ద్వారా అంతర్జాతీయంగా తన స్థాయిని పెంపొందించుటకు మార్గాన్ని ఏర్పరచుకొన్నది.

10th_Civics_Unit 05.indd 300 24-01-2023 16:50:43

పదకోశం:

homogenous	of the same kind/alike	సజాతీయ
bilateral trade	trading between two countries	ద్వైపాక్షిక వాణిజ్యము
hydroelectric project	producing electricity by using the power of fast moving water	జల విద్యుత్ ప్రాజెక్టు
infrastructure	the basis organisational facilities	మౌలిక వసతులు
antiquity	the ancient past	ప్రాచీన కాలంలో
bifurcation	to divide into two parts	రెండు భాగాలుగా విభజించుట
surveillance	Close observation	నిఘా

మూల్యాంకనం:

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. మెక్ మోహన్ సరిహద్దు రేఖ ఏ రెండు దేశాల మధ్య కలదు?

అ) బర్మా– భారతదేశం
ఆ) ఇండియా – నేపాల్
ఇ) ఇండియా –చైనా
ఈ) ఇండియా– భూటాన్

2. క్రింది ఏ కూటమిలో భారతదేశం సభ్యదేశంగా లేదు?

1) G20 2) ASEAN
3) SAARC 4) BRICS

అ) 4 మాత్రం ఆ) 2 మరియు 4
ఇ) 2, 4 మరియు 1 ఈ) 1, 2 మరియు 3

3. ఒపెక్ (OPEC) అనునది.

అ) అంతర్జాతీయ బీమా సంస్థ
ఆ) ఒక అంతర్జాతీయ క్రీడా సంఘం
ఇ) చమురు ఎగుమతి చేయు దేశముల సంస్థ
ఈ) ఒక అంతర్జాతీయ సంస్థ

4. భారతదేశము తన మిక్కిలి పొడవైన సరిహద్దు రేఖను ఏ దేశంతో పంచుకొనుచున్నది?

అ) బంగ్లాదేశ్ ఆ) మయన్మార్
ఇ) ఆఫ్ఘనిస్తాన్ ఈ) చైనా

5. క్రింది వాటిని జతపరచి సరైన వరుస క్రమమును ఎన్నుకొనుము.

i) సల్మా ఆనకట్ట - 1. బంగ్లాదేశ్
ii) ఫరక్కా ఒప్పందం - 2. నేపాల్
iii) చుక్కా జల విద్యుత్ ప్రాజెక్టు - 3. ఆఫ్ఘనిస్తాన్
iv) శారదా జల విద్యుత్ ప్రాజెక్టు - 4. భూటాన్

అ) 3 1 4 2 ఆ) 3 1 2 4
ఇ) 3 4 1 2 ఈ) 4 3 2 1

6. భారతదేశంతో ఎన్ని దేశములు తన సరిహద్దును పంచుకొనుచున్నాయి?

అ) 5 ఆ) 6 ఇ) 7 ఈ) 8

7. భారతదేశానికి పొరుగున ఉన్న రెండు ద్వీప దేశాలు ఏవి?

అ) శ్రీలంక మరియు అండమాన్ దీవులు
ఆ) మాల్దీవులు మరియు లక్షదీవులు
ఇ) మాల్దీవులు మరియు నికోబార్ దీవులు
ఈ) శ్రీలంక మరియు మాల్దీవులు

8. భారతదేశంలో ఏ రాష్ట్రము మూడు దేశములచే ఆవరించబడినది?.

అ) అరుణాచల్ ప్రదేశ్ ఆ)మేఘాలయ
ఇ) మిజోరామ్ ఈ) సిక్కిం

9. భారతదేశంలో ఎన్ని రాష్ట్రాలు నేపాల్‌తో తమ యొక్క సరిహద్దులు పంచుకొంటున్నాయి?

అ) 5 ఆ) 4 ఇ) 3 ఈ) 2

10. క్రొత్త స్వాతంత్ర పాకిస్తానుకు ఎవరు సరిహద్దులు రూపొందించారు?

అ) మౌంట్ బాటన్ ప్రభువు
ఆ) సర్ సిరిల్ రాడ్ క్లిఫ్
ఇ) క్లెమెంట్ అట్లీ
ఈ) పై వారెవ్వరూ కారు

10th_Civics_Unit 05.indd 301 24-01-2023 16:50:43

II. ఖాళీలను పూరింపుము.

1. _____ ఒక చిన్న హిమాలయ రాజ్యము.
2. ఆగ్నేయ ఆసియా దేశాలకు భారతదేశ ప్రవేశ ద్వారముగా _____ ఉన్నది.
3. భారత దేశమునకు చెందిన _____ ప్రాంతము పశ్చిమ బెంగాల్ మరియు బంగ్లాదేశ్ సరిహద్దులో కలదు.
4. పిడుగుపాటుల భూభాగం అని పిలవబడు దేశం _____

III. సరైన వాక్యమును ఎన్నుకొనుము.

1. భారతదేశము మరియు మయన్మార్ యొక్క కలడన్ రవాణా ప్రణాళిక క్రింది వాటిలో ఏ రవాణా వ్యవస్థపై రూపొందించబడినది.

   1. రహదారులు 2. రైలు మార్గము
   3. నౌక 4. స్వదేశీ జల రవాణా

   క్రింద ఇవ్వబడిన వాటిని ఉపయోగించి సరైన సమాధానమును ఎన్నుకొనుము.

   అ) 1, 2 మరియు 3

   ఆ) 1, 3 మరియు 4

   ఇ) 2, 3 మరియు 4

   ఈ)1, 2, 3 మరియు 4

2. **నిర్ధారణ:** భారతదేశము మరియు ఫ్రాన్స్ అంతర్జాతీయ సౌర కూటమిని (International Solar Alliance) ప్రారంభించాయి.

   కారణము: ఇది కర్కట రేఖ మరియు మకర రేఖలకు మధ్యగల దేశములలో సౌరశక్తి సహాయంతో ఏకము చేయుచున్నది.

   అ) నిర్ధారణ సరి. కారణము నిర్ధారణకు సరైన వివరణ.

   ఆ) నిర్ధారణ సరి. కారణం నిర్ధారణకు సరైన వివరణ కాదు.

   ఇ) నిర్ధారణ సరికాదు, కారణము సరి.

   ఈ) నిర్ధారణ, కారణము రెండు సరికాదు.

IV. జతపరుచుము

1.	బ్రాండిక్స్	-	వియన్నా
2.	COMCASA	-	జపాన్
3.	షింకన్ సేన్ వ్యవస్థ	-	షాంగై
4.	బ్రిక్స్ (BRICS)	-	అమెరికా సంయుక్త రాష్ట్రములు (USA)
5.	ఒపెక్ (OPEC)	-	విశాఖపట్టణంలో వస్త్ర నగరం

V. క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా జవాబులిమ్ము.

1. భారతదేశం యొక్క ఇరుగుపొరుగు దేశాల పేర్లు వ్రాయుము.
2. వ్యూహాత్మక భాగస్వామ్య ఒప్పందం (SPA) గురించి ఒక వ్యాఖ్యను వ్రాయుము.
3. బ్రిక్స్ సభ్య దేశముల పేర్లను వ్రాయుము.
4. కలడన్ మల్టీ మాడల్ ట్రాన్సిట్ ట్రాన్స్‌పోర్ట్ గురించి నీకేమి తెలియును?
5. సబహర్ ఒప్పందం యొక్క ప్రాముఖ్యతను అంచనా వేయండి.
6. భారతదేశము సభ్యత్వం కలిగిన ఏదైనా ఐదు ప్రపంచ కూటముల జాబితాను వ్రాయుము.
7. జపాన్ ఇండియన్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ మ్యాన్యు ఫ్యాక్చరింగ్ యొక్క పాత్ర ఏమిటి?

VI. విపులంగా జవాబులిమ్ము.

1. భారతదేశము మరియు అంతర్జాతీయ సంస్థల గురించి మరియు భారతదేశం సభ్యత్వం కలిగి ఉన్న ఏదైనా మూడు అంతర్జాతీయ కూటముల ముఖ్యాంశాలను గుర్తించి వ్రాయుము.
2. బ్రిక్స్ కూటమి ఏర్పడుటకు కారణములు మరియు దాని యొక్క ఉద్దేశములను వ్రాయుము.
3. పెట్రోలియం ఎగుమతి దేశముల సంస్థ (OPEC) యొక్క ప్రణాళిక గురించి మరియు ఆ సంస్థ ఇతర దేశములకు సహాయపడుచున్న విధానమును గురించి వివరించుము.

10th_Civics_Unit 05.indd 302 24-01-2023 16:50:43

VII. కృత్యము

1. ప్రపంచ దేశాలలో భారతదేశం యొక్క సంబంధములను గురించి వార్తా పత్రికల నుండి సమాచారం సేకరించమని విద్యార్థులకు తెలియజెప్పుట.
2. భారతదేశము దాని పొరుగు దేశాలతో సమీప కాలంలో తీసుకువచ్చిన ప్రణాళికల గురించి చిత్రములతో ఒక ఆల్బమ్ తయారు చేయమని సమూహ చర్యగా విద్యార్థులకు భాగస్వామ్యం చేయుట.



పరిశీలనా గ్రంథాలు

1. V.K. Malhotra, *International Relations*, Calcutta: Anmol publication
2. Prakash Chandra, *International Relations* New Delhi: Vikas Publishing
3. Prakash Chandra, *Theories of International Relations*: Aman publishing
4. Baldev Raj Nayar and Thazha Varkey Paul, *India in the world order: Searching for major-power status*, Cambridge University Press (2003)
5. Deep Datta Ray, *The making of modern Indian Diplomacy; A critique of Eurocentrism*, Oxford University Press, India (2015)
6. Jon C.W. Pevehouse, Joshna S. Goldstein, *International Relations*, Pearson Education, Noida (2017)
7. Rajendra M. Abhyankar., *Indian Diplomacy*, Oxford University Press, India (2018)



అంతర్జాల వనరులు

1. https://en.wikipedia.org/wiki/Foreign_relations_of_India#Europe
2. https://www.un.org/en/
3. https://mnoal.org/
4. https://brics.ibge.gov.br/

10th_Civics_Unit 05.indd 303 24-01-2023 16:50:43

అర్థశాస్త్రము

అధ్యాయం - 1

స్థూల దేశీయోత్పత్తి మరియు దాని పెరుగుదల : ఒక పరిచయం



అభ్యసన లక్ష్యాలు

- స్థూల దేశీయోత్పత్తి యొక్క అర్థము తెలుసుకొనుట.
- జాతీయ ఆదాయము యొక్క వివిధ ప్రాథమిక భావనలను అర్థము చేసుకొనుట.
- స్థూల దేశీయోత్పత్తి యొక్క అమరికను గూర్చి తెలుసుకొనుట.
- స్థూల దేశీయోత్పత్తికి వివిధ రంగాల సహకారములను గూర్చి తెలుసుకొనుట.
- ఆర్థికాభివృద్ధి మరియు పెరుగుదల మధ్యగల వ్యత్యాసములను గూర్చి తెలుసుకొనుట.
- స్థూల దేశీయోత్పత్తి మరియు ఉపాధి ఆధారంగా అభివృద్ధి మార్గం గురించి తెలుసుకొనుట
- స్థూల దేశీయోత్పత్తి మరియు ఆర్థిక విధానాల అభివృద్ధిని గూర్చి తెలుసుకొనుట.

పరిచయం

భారతదేశము పనితీరు ఎలా ఉన్నది అను విషయాన్ని తెలిపేదే GDP. GDP అంటే ఏమిటి అని అర్థం చేసుకోవాలి.

ఒక హోటల్‌లో ఏమి జరుగుతుందో ఊహించండి. రెండు ఇడ్లీలు, ఒక కాఫీకి మీరు ఉత్తరువు జారిచేశారు. ఇడ్లీ మరియు కాఫీని ఎవరో ఒకరు తయారుచేస్తారు. దానిని మరొకరు అందిస్తారు.

సహజంగానే, ఇడ్లీలు మరియు కాఫీ తయారు చేయబడుతాయి. ఇటువంటి కనిపించు వస్తువులను తాకవచ్చును, ఆస్వాధించవచ్చును. ఇటువంటి వాటిని ఆర్థికవేత్తలు "వస్తువులు" అని పిలుస్తారు. ఈ వస్తువులు ఉచితం కావు. వీటికి రుసుము చెల్లించాల్సి ఉంటుంది.

కనిపించెడి ఈ పదార్థాలను తయారుచేయు విధమును గ్రహించుటకు వీలుకాదు. సరఫరా చేయువారి కార్యకలాపాలను అనుభూతి పొందుటకు మరియు స్పర్శించుటకు వీలుకాదు. అలాంటి కార్యకలాపాలు ప్రత్యక్షమైనవి కావు. అయితే, మీరు ఆహారాన్ని ఆస్వాదించడానికి కీలకమైనవి. ఆర్థికవేత్తలు ఇటువంటికార్యకలాపాలను 'సేవలు'గా పిలుస్తారు.

ప్రతిరోజు ఒక హోటల్‌లో ఏమి జరుగుతున్నదో అదే విధంగానే దేశవ్యాప్తముగా వస్తువులు మరియు సేవలు ఉత్పత్తి చేయబడి, వాటికి మనము రుసుము చెల్లించి పొందుతున్నాము. దీనినే స్థూల దేశీయోత్పత్తిగా లెక్కిస్తారు.



10th_Economics_Unit 01.indd 305 23-03-2023 10:17:54

స్థూల దేశీయోత్పత్తి – నిర్వచనం

ఒక దేశములో ఒక నిర్ణీత కాలములో ఉత్పత్తి అయిన వస్తువులు మరియు సేవల మొత్తం మార్కెట్టు విలువనే స్థూల దేశీయోత్పత్తి అంటారు.

GDP = C+I+G+(X-M)

C = వినియోగం

I = పెట్టుబడి

G = ప్రభుత్వ వ్యయం

X-M = X = ఎగుమతులు – M = దిగుమతులు (నిర్వచనంలోని అన్ని అంశాలూ ముఖ్యమైనవే)

వస్తువులు మరియు సేవలు: వస్తువులు అనునవి కంటికి కనిపించే పదార్థాలు. సేవలు అనునవి కంటికి కనిపించనటువంటి కార్యకలాపాలు.

మార్కెట్టు విలువ: మార్కెట్లో విక్రయించెడి వస్తువులు మరియు సేవల యొక్క విలువ.

అంతిమ వస్తువులు మరియు సేవలు: ఆర్థికవేత్తలైన టైలర్‌కావెన్ మరియు అలెక్స్ టాబర్రోక్ ప్రకారము, అంతిమ వస్తువులు మరియు సేవలు అనునది వినియోగానికి సిద్ధంగా ఉన్న వస్తువులు మరియు సేవలు. ఇవి ఇతర వస్తువులు మరియు సేవలలో భాగంగా ఉండవు. ఏయే వస్తువులు మరియు సేవలు ఇతర వస్తువులను మరియు సేవలను ఉత్పత్తి చేయునో లేదా ఉత్పత్తిలో భాగంగా తోడ్పడునో అట్టి వాటిని "మధ్యతరహా వస్తువులు" అందురు.

GDP లో అంతిమ వస్తువులు మాత్రమే చేర్చబడును. GDP లెక్కించడంలో మధ్యంతర వస్తువులు చేర్చబడదు. ఎందుకనగా వాటి విలువలు అంతిమ వస్తువులలో చేర్చబడినది. మధ్యంతర వస్తువుల విలువలను GDP లో చేర్చబడితే దానిని రెండు సార్లు లెక్కింపు పద్ధతి అందురు.

ఉదా॥ హోటల్‌లో కొనుగోలు చేసే ఒక కప్పు టీ అంతిమ వస్తువు. ఎందుకంటే ఇది వినియోగించబడే వస్తువు. అందువలన ఒక టీ విలువ ఆఖరి విలువగా ఉండుట చేత దీనిని GDP లో చేర్చబడినది. 'టీ'లో కలుపబడిన పంచదార ఒక అంతిమ వస్తువు. ఇది టీ తయారుచేయుటకు ఉపయోగపడు ఒక మధ్యంతర వస్తువు. ఒక కప్పు టీ యొక్క ధర రూ॥ 10, దానిలో చేర్చబడిన పంచదార యొక్క విలువ రూ॥2, అందువలన ఒక కప్పు టీ యొక్క ధరలో ఒక చెంచా పంచదార యొక్క విలువ రూ॥ 2 చేర్చబడినది. పంచదార యొక్క విలువను GDP లో చేర్చినట్లయితే, ఒక చెంచా పంచదార మళ్ళీ ఒక కప్పు టీతో పాటు రెండుసార్లు లెక్కించబడును. కావుననే మధ్యంతర వస్తువైన పంచదారను GDP లో చేర్చకూడదు.

1.1 జాతీయ ఆదాయము

ఒక దేశములో ఒక సంవత్సర కాలములో ఉత్పత్తి అయిన వస్తువులు మరియు సేవల విలువల మొత్తాన్ని 'జాతీయ ఆదాయము' అంటారు. సాధారణముగా జాతీయ ఆదాయాన్ని స్థూలజాతీయోత్పత్తి (GNP) లేక స్థూలజాతీయ లాభాంశము అని అంటారు.

జాతీయ ఆదాయాన్ని లెక్కించెడి వివిధ భావనలు

1. స్థూల జాతీయోత్పత్తి (GNP)

ఒక దేశములో ఒక సంవత్సర కాలంలో ఆ దేశ ప్రజలచే ఉత్పత్తి చేయబడిన వస్తువులు మరియు సేవల మొత్తం విలువ మరియు విదేశీ పెట్టుబడుల వలన లభించే లాభములను 'స్థూల జాతీయోత్పత్తి' అందురు.

GNP = C + I + G + (X–M) + NFIA)

C = వినియోగము

I = పెట్టుబడి

G = ప్రభుత్వ వ్యయం

X-M = ఎగుమతి – దిగుమతి

NFIA = విదేశీ పెట్టుబడుల ద్వారా పొందిన నికర లాభం

2. స్థూల దేశీయోత్పత్తి (GDP)

ఒక దేశ భౌగోళిక సరిహద్దులోపల ఉత్పత్తిచేయబడిన మొత్తము ఉత్పాదనా విలువలనే (వస్తువులు మరియు సేవలు) స్థూల దేశీయోత్పత్తి అందురు.

3. నికర జాతీయోత్పత్తి (NNP)

స్థూల జాతీయోత్పత్తి నుండి మూలధన తరుగుదలను మినహాయించగా (తీసివేస్తే) నికర జాతీయోత్పత్తి లభించును. (NNP = GNP – తరుగుదల)

4. నికర దేశీయోత్పత్తి (NDP)

స్థూల దేశీయోత్పత్తిలో ఒక భాగమే నికర దేశీయోత్పత్తి. స్థూల దేశీయోత్పత్తి నుండి మూలధన తరుగుదలను తీసివేసినచో నికర దేశీయోత్పత్తి లభించును.

NDP = GDP – మూలధన తరుగుదల

5. తలసరి ఆదాయము (PCI)

తలసరి ఆదాయమనునది దేశ ప్రజల జీవన ప్రమాణమును సూచించు సూచిక. జాతీయ ఆదాయాన్ని మొత్తము జనాభాతో భాగిస్తే తలసరి ఆదాయము లభించును.

తలసరి ఆదాయము = జాతీయ ఆదాయము / దేశ జనాభా

10th_Economics_Unit 01.indd 306 23-03-2023 10:17:54

1867-68లో దాదాబాయ్ నౌరోజీ రచించిన పుస్తకము Poverty and Un-British Rule of India లో తలసరి ఆదాయాన్ని గూర్చి మొట్టమొదటిసారిగా ప్రస్తావించెను.



6. వ్యక్తిగత ఆదాయము (PI)

ప్రత్యక్ష పన్నుల విధింపునకు ముందు ఒక దేశములోని వ్యక్తులు మరియు కుటుంబాలకు అన్ని రకాల వనరుల ద్వారా లభించు ద్రవ్య ఆదాయమునే వ్యక్తిగత ఆదాయము అంటారు.

7. వాస్తవిక వ్యయాల ఆదాయం (DI)

"వైయక్తిక వ్యక్తులు మరియు కుటుంబాలు తమ వాస్తవిక ఆదాయంలో, నిజమైన అవసరాలకు ఖర్చు చేయుటకు వినియోగించెడి మొత్తమును వాస్తవిక వ్యయాల ఆదాయం అంటారు. DPI = PI – ప్రత్యక్ష పన్నులు ("వినియోగ విధానము నుండి DI = వినియోగ వ్యయం + పొదుపు)

1.2 స్థూల దేశీయోత్పత్తి

దేశములో ఉత్పత్తి చేయబడినవి: భారతదేశములో ఉత్పత్తిచేయబడిన వస్తువులు మరియు సేవల మార్కెట్ విలువ భారతదేశ GDP అనబడును. ఉదా॥ కాశ్మీరులో ఉత్పత్తి అయిన ఆపిల్ మార్కెట్ విలువ భారతదేశ GDP లో చేర్చబడుతుంది. కాలిఫోర్నియాలో ఉత్పత్తి అయిన ఆపిల్ భారతదేశ మార్కెట్‌లో విక్రయించబడిననూ, మనదేశ GDP లో చేర్చబడదు. కారణము కాలిఫోర్నియా అమెరికాలో ఉన్నది.

నిర్ణీత కాల వ్యవధిలో చేయబడునది

ఒక నిర్ణీత కాలములో ఒక దేశం ఉత్పత్తి చేసిన వస్తువుల మార్కెట్ విలువే ఆ దేశ GDP అగును. ముందు కాలములో ఉత్పత్తి చేయబడిన వస్తువులు లెక్కించబడదు.

భారతదేశములో GDP రెండు విధాలుగా లెక్కించబడును. 1. మూడు మాసములు (త్రైమాసికము) 2. వార్షికము (సంవత్సరము). వార్షిక GDP అనునది ఏప్రిల్ 1 నుండి మార్చ్ 31 వరకు లెక్కింపబడును.



GDP యొక్క ఆధునిక భావనను మొట్టమొదటిసారిగా 'సైమన్ కుజ్నెట్' అనునతడు 1934వ సం॥న అమెరికా కాంగ్రెస్ నివేదిక కొరకు అభివృద్ధి చేశారు.

స్థూల దేశీయోత్పత్తిని మదింపు చేయు పద్ధతులు

1. **వ్యయాల విధానము:** ఈ విధానములో ఒక దేశములో ఒక నిర్ధిష్ట కాలమున అంతిమ వస్తువులు మరియు సేవలను ఉత్పత్తి చేయుటకు అగు మొత్తము ఖర్చును GDP గా లెక్కిస్తారు. వివిధ రకాలైన వ్యయాలు క్రింది సమీకరణములో చూపబడినవి
$Y = C + I + G + (X - M)$
2. **ఆదాయ విధానము:** వస్తువులు మరియు సేవల ఉత్పత్తిలో పాల్గొను మహిళలు మరియు పురుషుల ఆదాయాన్ని లెక్కించడం ద్వారా GDP గణించబడుతుంది. GDP ని అంచనావేయడానికి ఆదాయాలు = వేతనం + అద్దె +వడ్డి + లాభము
3. **విలువ సంకలన విధానము:** ఒక హోటల్‌లో మీకు సరఫరా చేయబడు ఒక కప్పు టీ అంతిమ వస్తువు అవుతుంది. దానిని తయారుచేయుటకు ఉపయోగించు తేయాకు పొడి, పాలు మరియు పంచదారలను మధ్యంతర వస్తువులు అని అంటారు. ఒక కప్పు తేనీరుని అంతిమ వస్తువుగా మార్చుటకు ఇవన్నియు ఒక భాగముగా పనిచేయుచున్నవి. కావున, ఈ మాధ్యమిక వస్తువుల విలువలను కూడి టీ మార్కెట్టు విలువను లెక్కించవచ్చును. ఆర్థికశాస్త్రంలో అన్ని మధ్యంతర వస్తువుల విలువను ఒకటిగా చేర్చినప్పుడు, అంతిమ వస్తువుల మొత్తము విలువ లభించును.



విలువ సంకలన విధానము
తేయాకు + పాలు + పంచదార = టీ
మధ్యంతర వస్తువుల విలువ = అంతిమ వస్తువుల విలువ

స్థూల దేశీయోత్పత్తి (GDP) యొక్క ప్రాముఖ్యత

1. ఆర్థికాభివృద్ధిని అధ్యయనము చేయుట.

10th_Economics_Unit 01.indd 307 23-03-2023 10:17:55

2. సంపద యొక్క అసమాన పంపిణి గురించి తెలుసుకొనుట.
3. ప్రపంచములోని అభివృద్ధి చెందిన దేశములతో పోల్చిచూచుట.
4. కొనుగోలు సామర్థ్యమును అంచనావేయుట.
5. ప్రభుత్వ రంగ సేవలను గ్రహించుట.
6. ఆర్థిక ప్రణాళికలను రూపొందించుటకు మార్గము కల్పించుట.

స్థూల దేశీయోత్పత్తి యొక్క పరిమితులు

1 **GDP లో కొన్ని ముఖ్యమైన వస్తుసేవల మినహాయింపు :** మార్కెట్టులో విక్రయించు వస్తువులు మరియు సేవల యొక్క విలువలను మాత్రమే GDP లో చేర్చారు. తల్లిదండ్రులు వారి పిల్లలకు అందించెడి వస్తువులు లేదా సేవలు చాలా ముఖ్యమైనవి అయినప్పటికీ, దానిని స్థూలదేశీయ ఉత్పత్తిలో కలుపలేదు. దీనిని స్థూలదేశీయ ఉత్పత్తి నుంచి మినహాయించారు. ఎందుకనగా అవి సంతలో విక్రయించే సరుకులు కావు. అదే విధంగా స్వచ్ఛమైన గాలి ఆరోగ్యానికి అవసరం. ఇది సంతలందు విక్రయించబడుట లేదు కదా!




2 **GDP పరిమాణమును మాత్రమే లెక్కించును కానీ నాణ్యతను లెక్కించదు** : 1970 సం॥లో పాఠశాలలు మరియు బ్యాంకులు బాల్‌పాయింట్ పెన్‌లను ఉపయోగించుటకు అనుమతించలేదు. ఎందుకనగా అది భారతదేశంలో లభించునటువంటి అతి తక్కువ నాణ్యత కలిగిన వస్తువుగా ఉండెను. ఆ తరువాత భారతదేశములో ఉత్పత్తి చేయబడిన బాల్‌పాయింట్ పెన్నుల యొక్క నాణ్యత మరియు ఉత్పత్తి పరిమాణము పెరిగినవి. కాబట్టి, వస్తువు యొక్క నాణ్యత చాలా ముఖ్యము అయినప్పటికీ, దానికి స్థూల జాతీయ ఉత్పత్తిలో స్థానము కల్పించలేదు..

3 **GDP దేశములో ఆదాయ పంపిణి మార్గాన్ని తెలుపుటలేదు.** ఒక దేశములో GDP వేగముగా వృద్ధి చెందవచ్చును. అయితే ఆదాయము పంపిణీ అసమానముగా ఉండకూడదు. దీనివలన అతి తక్కువ ప్రజలు మాత్రమే లాభాన్ని పొందుచున్నారు.

4 **GDP ప్రజల జీవన ప్రమాణ స్థితిగతులను తెలుపుటలేదు.** అతి తక్కువ ఆరోగ్య పరిస్థితులు, స్వార్థ రాజకీయ విధానములు, అధిక కాలుష్యము మరియు ఆత్మహత్యలు వంటి వాటిని పరిగణించకుండా, తలసరి ఆదాయమును మాత్రమే GDP ప్రోత్సహించుచున్నది.



GDP యొక్క అంచనా

కేంద్ర గణాంకాల మంత్రిత్వ శాఖ ఆధీనంలోనున్న కేంద్ర గణాంక సంస్థ (CSO) GDP కి సంబంధించిన దస్తావేజులను కాపాడుచున్నది. పరిశ్రమల ఉత్పత్తిని సంవత్సరాంతర సర్వే జరిపి పరిశ్రమల ఉత్పత్తి సూచీ (IIP), వినియోగదారుల ధరల సూచీ (CPI) మున్నగు సూచీలను విడుదల చేయుచున్నది.

1.3 స్థూల దేశీయోత్పత్తి సమ్మిలితము

భారతదేశ ఆర్థిక వ్యవస్థ మూడు రంగాలుగా వర్గీకరించబడినది.

1) ప్రాథమిక రంగము (వ్యవసాయ రంగము)


అడవుల పెంపకం

వ్యవసాయ రంగమును ప్రాథమిక రంగము అని అంటారు. ఇందులో పశుపోషణ, చేపల పెంపకము, గనుల త్రవ్వకము, అడవుల పెంపకము, ధాన్యాలు, నేలబొగ్గు మొదలగు వ్యవసాయ అనుబంధ కార్యకలాపాలు మరియు ముడి పదార్థములు ఉత్పత్తిచేయబడును.

2) ద్వితీయ రంగము (పారిశ్రామిక రంగము)

పారిశ్రామిక రంగమును ద్వితీయ రంగము అని అంటారు. ఇందులో ముడిపదార్థములు ఉత్పత్తి మరియు వినియోగ వస్తువులుగా మార్చబడును. ఇనుము ఉక్కు పరిశ్రమ, ప్రత్తి వస్త్ర పరిశ్రమ, జనుము పరిశ్రమ, చక్కెర, సిమెంటు, కాగితము, పెట్రో రసాయనములు, ఆటోమొబైల్ మరియు ఇతర చిన్న తరహా పరిశ్రమలు ముఖ్యమైనవి.


పరిశ్రమలు

10th_Economics_Unit 01.indd 308 23-03-2023 10:17:55

3) తృతీయ రంగము (సేవా రంగము)


తంతితపాలా

తృతీయ రంగమును సేవా రంగము అంటారు. దీనిలో ప్రభుత్వ పాలన, వైజ్ఞానిక పరిశోధన, రవాణా, సమాచారం, వర్తకము, తంతితపాలా, బ్యాంకింగ్, విద్య, వినోదము, ఆరోగ్యము మరియు సమాచార సాంకేతికరంగం ఇమిడియున్నవి. 20వ శతాబ్దములో ఆర్థికశాస్త్రవేత్తలు తృతీయ రంగమును 'నాల్గవ రంగము' మరియు 'ఐదవ రంగము' అని కూడా విభజించియున్నారు.

1.4 భారతదేశము యొక్క స్థూల దేశీయోత్పత్తిలో వివిధ రంగముల పాత్ర

సేవా రంగము భారతదేశములో అతిపెద్ద రంగము. ప్రస్తుత ధరలలో సేవారంగము యొక్క స్థూల మదింపు విలువ (GVA) 2018 -19 వ సంవత్సరంలో 92.26 లక్షల కోట్లు అగును.

వ్యవసాయ ఉత్పత్తిలో భారతదేశము రెండవ అతిపెద్ద దేశము. ప్రపంచ వ్యవసాయ ఉత్పత్తిలో భారతదేశము 7.39% వాటాను కలిగియున్నది.

భారతదేశ GDP లో వివిధ రంగముల భాగస్వామ్యము :

సంవత్సరము	వ్యవసాయము(%)	పరిశ్రమలు(%)	సేవలు(%)
1950-51	51.81	14.16	33.25
1960-61	42.56	19.30	38.25
1970-71	41.95	20.48	37.22
1980-81	35.39	24.29	39.92
1990-91	29.02	26.49	44.18
2000-01	23.02	26.00	50.98
2010-11	18.21	27.16	54.64
2011-12	17.86	27.22	54.91
2012-13	17.52	26.21	56.27
2013-14	18.20	24.77	57.03
2015-16	17.07	29.08	52.05
2016-17	17.09	29.03	52.08
2017-18	17.01	29.01	53.09

ఆధారం : కేంద్ర గణాంకాల శాఖ

GDP యొక్క వివిధ రంగముల భాగస్వామ్యము (2018-19)

(భాగస్వామ్య శాతము)



ఆధారం: స్టాటిస్టిక్స్. డాట్. కామ్

సూచన : 2018-19 వ సంవత్సరము భారతదేశము యొక్క GDP లో వివిధ రంగముల భాగస్వామ్యమును ఈ పట్టిక తెలియజేయుచున్నది.

10th_Economics_Unit 01.indd 309 23-03-2023 10:17:55

వివిధ రంగముల వారీగా భారతదేశ GDP పెరుగుదల (1950-2018)



సూచన; రేఖాపటము 1950 – 2018 కాల వ్యవధిలో భారతదేశము యొక్క GDP లో వివిధ రంగముల భాగస్వామ్యమును తెలుపుచున్నది.



భారతదేశ జి.డి.పి. లో వివిధ రంగాల భాగ్యస్వామ్యం

భారతదేశము ప్రపంచ పారిశ్రామిక రంగమునందు 6వ స్థానము మరియు సేవారంగములో 8వ స్థానమును పొందియున్నది. భారతదేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగము యొక్క భాగస్వామ్యము ప్రపంచ సరాసరి (6.4%) కంటే అధికముగానున్నది. పారిశ్రామిక రంగముల భాగస్వామ్యము ప్రపంచ సరాసరి (30%) కంటే తక్కువగాను, మరియు సేవారంగముల భాగస్వామ్యము ప్రపంచ సరాసరి (63%) కంటే తక్కువగాను నున్నది.

స్థూల మదింపు విలువ (GVA) అనగా ఒక ప్రాంతము, పరిశ్రమ లేక ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి అయిన వస్తువులు మరియు సేవల విలువ అని అర్థము.
GVA = GDP + సబ్సిడీలు – పన్నులు (ప్రత్యక్ష పన్నులు, అమ్మకపు పన్నులు)

1.5 ఆర్థిక పెరుగుదల మరియు అభివృద్ధి



ఆర్థికవేత్త అమర్త్యసేన్ అభిప్రాయము ప్రకారము ఆర్థిక పెరుగుదల అనునది ఆర్థికాభివృద్ధి యొక్క ఒక అంశమగును. ఐక్యరాజ్యసమితి దృష్టిలో, ఆర్థికాభివృద్ధి అనునది మానవ జీవన ప్రమాణమును పెంచునది లేక సర్వతోముఖాభివృద్ధి మీద దృష్టి పెట్టునది అగును.

ఆర్థిక పెరుగుదల

నిర్ధిష్ట కాలములో ఒక ఆర్థిక వ్యవస్థ లేదా దేశ ఉత్పత్తిలోని ఉత్పాదక పెరుగుదలను పరిగణిస్తున్న పరిమాణాత్మక కొలమానం ఆర్థిక పెరుగుదల అగును. ఆర్థిక పెరుగుదల యొక్క ముఖ్యమైన కొలమానములు స్థూలదేశీయోత్పత్తి (GDP) మరియు స్థూలజాతీయోత్పత్తి (GNP) అగును.

ఆర్థిక అభివృద్ధి

ఆర్థిక అభివృద్ధి అనునది ఒక దేశ ఆర్థిక వ్యవస్థ యొక్క విస్తృత చిత్రాన్ని తెలియజేస్తున్నది. ఉత్పాదక స్థాయి లేదా ఆర్థిక ఉత్పత్తిని పెంచుట, ప్రజల జీవన

10th_Economics_Unit 01.indd 310 23-03-2023 10:17:56

ప్రమాణమును పెంచుట వంటివి ఆర్థిక అభివృద్ధికిచెందిన అంశాలు. ఇది ఉత్పత్తి పరిమాణమును పెంచుటయేగాక సాంఘిక, ఆర్థిక కారకములకు అధిక ప్రాముఖ్యతను ఇచ్చుచున్నది. సాంకేతికాభివృద్ధి, కార్మిక సంస్కరణలు, జీవన ప్రమాణమును పెంచుట, ఆర్థిక నిర్మాణములో మార్పులు చేయుట మొదలగు ప్రమాణములను కొలుచునదే ఆర్థికాభివృద్ధియగును.

నిజమైన ఆర్థికాభివృద్ధిని కొలుచు సరియైన సాధనము "మానవ అభివృద్ధి సూచిక (HDI)" అగును.

1.6 అభివృద్ధి పథములో GDP మరియు ఉద్యోగ అవకాశములు

భారతదేశము తన అభివృద్ధి పథములో మొట్టమొదటిగా సన్నిహిత వ్యాపార సిద్ధాంతమును చేపట్టినది. దీని వలన విదేశీ వస్తువులు మరియు పరిశ్రమలపై ఆధారపడుట తగ్గి, స్థానిక పరిశ్రమలపై ఒత్తిడి పెరిగినది. ఆ విధంగా 1991 వరకు కొనసాగినది. భారతదేశము స్వేచ్ఛా వాణిజ్యము కొరకు తన సరిహద్దులను తెరచి విదేశీ పరిశ్రమలకు అనుమతి ఇచ్చి సరళీకృత ఆర్థిక విధానమునకు అవకాశము ఇచ్చుటకు నిర్ణయించుకొనెను.



పంచవర్ష ప్రణాళికలతో ఉపాది కల్పనకు ముఖ్యత్వము ఇవ్వబడినది. పెరుగుతున్న జనాభాకు తగినట్లు ఉద్యోగాల కొరతను భర్తీ చేయడానికి దోహదపడెను. భారతదేశములోని ముఖ్యమైన భూస్వరూపమైన గ్రామీణ ప్రాంత అభివృద్ధికి కూడ ముఖ్యత్వము ఇవ్వబడినది.

పేదరిక నిర్మూలన అనునది గ్రామీణాభివృద్ధికి మరియు భారతదేశ అభివృద్ధిలో ఒక భాగమగును. బ్రిటీషు పరిపాలన కాలము నుండి భారతదేశము పేదరికములో వుండుటకు కారణము సహజ వనరులు దోపిడీకి గురి అగుటయే.

ప్రభుత్వ రంగమునకు అధిక ప్రాముఖ్యత ఇవ్వబడి, ప్రైవేటు సంస్థలు మరియు పరిశ్రమలకు కఠిన ఆంక్షలు

ఆర్థిక పెరుగుదల మరియు ఆర్థికాభివృద్ధి మధ్యగల బేధములు

ఆర్థిక పెరుగుదల ఆర్థికాభివృద్ధిని పోల్చుట	ఆర్థిక పెరుగుదల	ఆర్థికాభివృద్ధి
నిర్వచనము / భావము	ఒక నిర్దిష్ట కాలములో ఒక ఆర్థిక వ్యవస్థ యొక్క ఉత్పత్తిలో అనుకూల పరిమాణాత్మక మార్పు.	ఆర్థిక వ్యవస్థలో ఉత్పత్తి పెరుగుదలతో పాటు జీవన ప్రమాణాల పెరుగుదల, సాంకేతిక పరిజ్ఞానం మరియు దేశ స్థూల సంతోషము వంటి అంశాల ద్వారా HDI పురోగతిని సూచించును.
భావన	ఆర్థిక పెరుగుదల అనునది సంకుచితమైన భావన.	ఆర్థికాభివృద్ధి అనునది విశాలమైన భావన
విధానము యొక్క స్వభావము	పరిమాణమునకు సంబంధించినది.	నాణ్యతకు సంబంధించినది
పరిమితి	GDP, GNP, FDI, FII మొదలగు కొలత ప్రమాణములు అభివృద్ధి.	జీవన కాల ఆయుర్దాయం, శిశు అక్షరాస్యత రేటు, పేదరిక నిష్పత్తి మరియు శిశు మరణాల రేటులో అభివృద్ధి.
కాలవ్యవధి	స్వల్పకాలికమైనది.	దీర్ఘకాలికమైనది.
అన్వయము	అభివృద్ధి చెందిన దేశములు	అభివృద్ధి చెందుతున్న దేశములు.
లెక్కించు పద్ధతులు	జాతీయ ఆదాయములో పెరుగుదల	నిజమైన జాతీయ ఆదాయము పెరుగుదల అనగా తలసరి ఆదాయము పెంపొందుట.
సంభవించు విధానము	ఒక ప్రత్యేక కాలములో మాత్రమే	నిరంతర ప్రక్రియ
ప్రభుత్వ సహాయం	ఇది ఒక స్వయంచాలక ప్రక్రియ కాబట్టి ప్రభుత్వ సహాయము అవసరంలేదు.	ప్రభుత్వ జోక్యము మీద ఆధారపడి వుండును. విస్తృతమైన విధాన మార్పులు ఉండుట వలన ప్రభుత్వ జోక్యములేనిచో ఇది సాధ్యముకాదు.

10th_Economics_Unit 01.indd 311 23-03-2023 10:17:56

విధించబడినది. ప్రజల సంరక్షణ మరియు ప్రజా సంక్షేమము కొరకు పనిచేయునది ప్రభుత్వము మాత్రమే అని నమ్మబడినది.

గడిచిన రెండు దశాబ్దములలో భారతదేశము యొక్క GDP వేగముగా పెరిగినందువల్ల తలసరి ఆదాయము పెరిగి పేదరికము తగ్గినది. 12 సంవత్సరములలో తలసరి ఆదాయము రెండింతలు పెరిగింది. తలసరి ఆదాయములో భారతదేశము "మధ్య తరహా ఆదాయ దేశముల" జాబితాలో ఉన్నది.

భారతదేశ ప్రజల జనన కాల ఆయుర్దాయం 65 సంవత్సరాలుగా ఉన్నది. 5 సంవత్సరములు లోపల వయస్సు గల పిల్లలలో 44% పిల్లలు పోషకాహార లోపముతో ఉన్నారు. 15 సంవత్సరములు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గల జనాభాలో అక్షరాస్యత రేటు 63% మాత్రమే. కానీ, మధ్య తరహా ఆదాయ దేశముల అక్షరాస్యత రేటు 71% అగును.

భారతదేశము ఇతర దేశములకు భిన్నమైన అభివృద్ధి మార్గమును అనుసరించుచున్నది.

భారతదేశ అభివృద్ధికి తోడ్పడు అంశములు

భారతదేశాభివృద్ధికి వేగవంతమైన శ్రామిక జనాభివృద్ధి ప్రధాన కారకము. భారతదేశములో 35 సంవత్సరముల వయస్సు గల శ్రామికులు 700 మిలియన్ల మంది వున్నారు. రాబోవు 20 సంవత్సరములలో భారతదేశ అభివృద్ధికి శ్రామికుల తోడ్పాటు చాలా అవసరం. భారతదేశములో గత రెండు దశాబ్దాలుగా శ్రామికుల సంఖ్య 58% నుండి 64% నకు పెరిగినది.

భారతదేశము బలమైన న్యాయవ్యవస్థను మరియు అధికముగా ఆంగ్ల భాష మాట్లాడే ప్రజలను కలిగివున్నది. దీని వలన సమాచార సాంకేతిక పరిశ్రమలు, అధిక విదేశీ పెట్టుబడిని ఆకర్షించుచున్నది. భారతదేశములో వేతనము తక్కువగా వుండుట వలన, ఉత్పత్తి ఎక్కువై సమీప కాలములో భారతదేశము మరియు ఇతర దేశాల మధ్య ఉత్పత్తి అంతరము తగ్గియున్నది.

భారతదేశ ఆర్థిక వ్యవస్థ సాంకేతికాభివృద్ధిలో ముందంజను మరియు ఆకర్షణీయమైన అభివృద్ధిని సాధించినది. ఉదాహరణకు ప్రపంచములోనే సాఫ్ట్‌వేర్ వాణిజ్యములో వేగవంతమైన అభివృద్ధికి బెంగళూరు, సాక్ష్యముగా నున్నది. పలు విదేశీ ఆర్థిక రంగాలు సాంకేతిక పరిశ్రమలో పోటీపడి, పెట్టుబడులను అందిస్తాయి.

మానవ అభివృద్ధి సూచిక (HDI)



1990 వ సంవత్సరములో పాకిస్థానీ ఆర్థికవేత్త అయిన మహబుబ్ ఉల్ హక్ ఐక్యరాజ్య సమితిలో మానవ అభివృద్ధి సూచికను (HDI) పరిచయము చేసెను. HDI అనునది జీవిత కాల ఆయుర్దాయం, వయోజన విద్య మరియు జీవన ప్రమాణము GDP సంవర్గమాన ప్రమేయంగా లెక్కింపబడి, కొనుగోలు సామర్థ్య సమతుల్యతకు (PPP) సరిచేయబడును.

ఐక్యరాజ్యసమితి అభివృద్ధి ప్రణాళిక (UNDP) చే విడుదల చేయబడిన మానవ అభివృద్ధి ర్యాంకులో 189 దేశములలో భారతదేశము 130వ స్థానము పొందివున్నది. 1990 –2017 మధ్య భారతదేశము యొక్క HDI విలువ 0.427 నుండి 0.640 కు సుమారుగా 50% పెరిగింది. ఇది దేశములోని మిలియన్ల కొలది ప్రజల పేదరికమును పోగొట్టి దేశము యొక్క పురోభివృద్ధికి సూచికగా ఉన్నది.

1.7 GDP పెరుగుదల మరియు ఆర్థిక విధానాలు

ఆర్థిక పెరుగుదల మరియు అభివృద్ధిని పెంచుటకు భారత ప్రభుత్వము స్వాతంత్ర్యము తరువాత అనేకమైన ఆర్థిక విధానములను రూపొందించెను. ముఖ్యమైన ఆర్థిక విధానములు క్రింద ఇవ్వబడినది.

1. వ్యవసాయ విధానము

దేశీయ వ్యవసాయము మరియు విదేశీయ వ్యవసాయ ఉత్పత్తుల దిగుమతి గురించి ప్రభుత్వం తీసుకొనే నిర్ణయములు మరియు చర్యలు గురించి తెలియజేయునది వ్యవసాయ విధానమగును. దేశీయ వ్యవసాయ మార్కెట్టులలో ఒక నిర్ధిష్ట ఉత్పత్తి లక్ష్యము సాధించుటకు, వ్యవసాయ విధానములను సహజముగా ప్రభుత్వాలు అమలు చేయుచున్నది. కొన్ని భావనలు, సమస్యల నిర్వహణ మరియు సర్దుబాటు, ఆర్థిక స్థిరత్వం, సహజ వనరులు, పర్యావరణ స్థిరత్వ పరిశోధన మరియు అభివృద్ధి, దేశీయ వస్తువులకు మార్కెట్టు ప్రవేశము మున్నగునవి వ్యవసాయ విధానములోనున్నవి.

కొన్ని వ్యవసాయ విధానములు: ధర నిర్ణయ విధానము, భూసంస్కరణల విధానము, హరిత విప్లవము, నీటిపారుదల విధానము, ఆహార విధానము, వ్యవసాయ కార్మిక విధానము మరియు సహకార విధానము మున్నగునవి.

10th_Economics_Unit 01.indd 312 23-03-2023 10:17:56

స్థూల జాతీయ సంతోషము (GNH)

GNH అను పదమును మొట్టమొదట 1972లో 'జిగ్మే సింఘీ వాన్‌హక్' అనే భూటాన్ రాజు ఉపయోగించెను. బొంబాయి విమాన నిలయమునందు "Financial Times' అనే బ్రిటీషు పత్రికా విలేఖరికి ఇచ్చిన ఇంటర్వ్యూలో GNP కంటె GNH చాలా ముఖ్యమైనదని చెప్పెను.

2011 సంవత్సరములో ఐక్యరాజ్యసమితి (UNO) సాధారణ సభ " సంతోషము – అభివృద్ధికి సంపూర్ణ సూచిక" తీర్మానము చేసినది. సభ్యదేశములు భూటాన్‌ను ఒక ఉదాహరణగా తీసుకొని సంతోషమును, మంచి జీవనము గడుపవలెనని పిలుపునిచ్చిరి. సంతోషమే మానవుని ప్రాథమిక లక్ష్యము.

GNH **యొక్క నాలుగు స్థంభములు:**

1. స్థిరమైన మరియు సమానమైన సామాజిక ఆర్థిక అభివృద్ధి, 2. పర్యావరణ పరిరక్షణ, 3. సంస్కృతి సంరక్షణ మరియు అభివృద్ధి, 4. మంచి పరిపాలన.

GNH **యొక్క 9 క్షేత్రాలు:**

1. మానసిక సంక్షేమము, 2. ఆరోగ్యము, 3. సమయ పాలన. 4. విద్య 5. సాంస్కృతిక వైవిధ్యము మరియు పునరుద్ధరణ 6. మంచి పరిపాలన, 7. సామాజిక ప్రగతి, 8. పర్యావరణ వైవిధ్యము మరియు పునరుద్ధరణ, 9. జీవన ప్రమాణము.

2. పారిశ్రామిక విధానము

ఏ ఆర్థిక విధానముకైనను పరిశ్రమల అభివృద్ధి చాలా ముఖ్యమైన అంశమగును. ఇది ఉద్యోగ అవకాశములను కల్పించును. పరిశోధన మరియు అభివృద్ధిని ప్రోత్సహించును. ఆధునీకరణమునకు మార్గము చూపి చివరగా ఆర్థిక వ్యవస్థను స్వయం సంవృద్ధిగా చేస్తుంది. నిజానికి పారిశ్రామిక అభివృద్ధి వ్యవసాయ రంగం (వ్యవసాయ సాంకేతికత) మరియు సేవల రంగం మున్నగు రంగాలను ప్రోత్సహించుచున్నవి. ఇది వ్యాపారాభివృద్ధిలో ప్రముఖ పాత్ర పోషించుచున్నది.

1948 వ సం॥ నుండి అనేక పారిశ్రామిక విధానములు పెద్ద తరహా పరిశ్రమలుకోసం అనుసరింపబడెను. ఉదాహరణ: వస్త్ర పరిశ్రమ విధానము, చక్కెర పరిశ్రమ విధానము, పారిశ్రామిక ధరల విధానము, చిన్న తరహా పరిశ్రమల విధానము మరియు పరిశ్రమల కార్మిక విధానము మున్నగునవి.

3. నూతన ఆర్థిక విధానము

1990 వ సం॥ ప్రారంభంలో భారతదేశ ఆర్థికస్థితి ఒక నిర్దిష్ట విధాన మార్పుల వైపు మరలెను. ఈ నూతన ఆర్థిక సంస్కరణలు 'LPG నమూనా' లేదా 'సరళీకరణ, ప్రయివేటీకరణ మరియు ప్రపంచీకరణ నమూనా' అని పిలువబడుచున్నవి. ఈ ఆర్థిక సంస్కరణలు, స్థూల దేశీయ ఆర్థిక వ్యవస్థను ఒక నిర్దిష్ట పద్ధతిలో అభివృద్ధి చేసినది.

సారాంశము

- ఒక ఆర్థిక సంవత్సరములో ఒక దేశములో ఉత్పత్తి చేయబడిన వస్తువులు మరియు సేవల మొత్తము విలువే స్థూలదేశీయోత్పత్తి
- భారతీయ ఆర్థిక రంగమును మూడు శాఖలుగా విభజింపవచ్చును. అవి: వ్యవసాయ రంగం, పారిశ్రామిక రంగం మరియు సేవా రంగం.
- తగ్గుదల (తరుగుదల): ఎక్కువగాఉపయోగించుట వలన వస్తువులు నాణ్యత తగ్గుట లేదా పాతబడిపోవుట వలన వాటి ద్రవ్య విలువ తగ్గును.
- ఆదాయము: ఒక నిర్దిష్ట కాలములో సంపాదించిన లేక సంపాదించలేని ద్రవ్యము లేదా ఇతర రాబడి.
- స్థూల మదింపు విలువ (GVA) : ఒక ఆర్థిక సంవత్సరములో పరిశ్రమ లేక సేవల రంగంలో ఉత్పత్తి చేసిన వస్తువులు మరియు సేవల విలువగును.

10th_Economics_Unit 01.indd 313 23-03-2023 10:17:56

A-Z పదకోశము

Depreciation	విలువను తగ్గించు ప్రకియ	తరుగుదల
Intermediate	రెండు ఇతర విషయాల మధ్య ఉండటం	మధ్యంతర/మాధ్యమిక
Market Price	ఒక వస్తువును కొనుగోలు చేయుటకు ఇవ్వబడు ధర	మార్కెట్టు ధర
Final Goods	ఏ వస్తువు ఉత్పత్తి చేయబడి వినియోగదారుని కోర్కెలను లేక అవసరములను తృప్తి పరచుచున్నదో, దానిని వినియోగ వస్తువు లేక చివరి వస్తువు అందురు.	చివరి వస్తువులు
Composition	ఏదైనా పదార్థము లేదా వ్యవస్థ యొక్క స్వభావము వలన రూపొందు మిశ్రమము.	మిశ్రమము
Contribution	ప్రభుత్వ సహాయనిధికై బహుమానం లేదా జీతాన్ని అందించుట లేదా నిధులను సేకరించుట.	విరాళం
Staggering	ఆపద అయిననూ ఉనికిలో కొనసాగించుట లేక నిశ్చయం లేకుండుట లేదా నిలకడ లేకుండుట.	అస్థిరమైన

మూల్యాంకనం

9U0SB

I సరియైన సమాధానమును ఎన్నుకొనుము

1. GNP కి సమానమైనది
   అ) ద్రవ్యోల్బణమునకు సర్దుబాటు చేయబడిన NNP
   ఆ) ద్రవ్యోల్బణమునకు సర్దుబాటు చేయబడిన GDP
   ఇ) GDP మరియు విదేశాల నుండి పొందిన నికర ఆస్తుల ఆదాయము
   ఈ) NNP మరియు విదేశాల నుండి పొందిన నికర ఆస్తుల ఆదాయము
2. జాతీయ ఆదాయానికి కొలమానము
   అ) మొత్త ద్రవ్య కొలత
   ఆ) ఉత్పత్తి వస్తువుల మొత్తం విలువ
   ఇ) వినియోగ వస్తువుల మొత్తం విలువ
   ఈ) వస్తువులు మరియు సేవల మొత్తం విలువ
3. ప్రాథమిక రంగము దీనిని కలిగి ఉంటుంది
   అ) వ్యవసాయము ఆ) ఆటోమొబైల్
   ఇ) వర్తకము ఈ)బ్యాంకింగ్ రంగ వ్యాపారము
4. _____ పద్ధతిలో ఒక్కొక్క మధ్యంతర వస్తువుల విలువను కూడినప్పుడు చివరి వస్తువు విలువను లెక్కించవచ్చును.
   అ) ఖర్చు పద్ధతి ఆ) విలువను కూడు పద్ధతి
   ఇ) ఆదాయ పద్ధతి ఈ) జాతీయ ఆదాయం
5. సేవల రంగంలో ప్రస్తుత ధరల వద్ద కూడినప్పుడు 2018-19 వ సం॥ స్థూల విలువ _____ లక్షల కోట్లుగా అంచనా వేయబడింది.
   అ) 91.06 ఆ) 92.26 ఇ) 80.07 ఈ) 98.29
6. వ్యవసాయ వస్తువుల ఉత్పత్తిలో భారతదేశము _____ అతి పెద్ద ఉత్పత్తిదారుడు
   అ) 1 వ ఆ) 3 వ ఇ) 4 వ ఈ) 2వ
7. భారతదేశములో ప్రజల ఆయుర్ధాయం _____ సంవత్సరాలు.
   అ) 65 ఆ) 60 ఇ) 70 ఈ) 55
8. ఈ క్రింది వాటిలో వర్తక విధానము ఏది?
   అ) సాగు విధానము
   ఆ) దిగుమతులు మరియు ఎగుమతులు విధానము
   ఇ) భూ సంస్కరణల విధానము
   ఈ) వేతన విధానము

II ఖాళీలను పూరింపుము

1. భారతదేశములో ప్రాథమిక రంగం _____ అగును.
2. GDP _____ ఆర్థిక వ్యవస్థలో ఒక సూచిక.
3. ద్వితీయ రంగాన్ని _____ అని కూడా పిలుస్తారు.

III జతపరుచుము

1. విద్యుచ్ఛక్తి / వంట గ్యాస్ మరియు నీరు – జాతీయ ఆదాయము / జనాభా

10th_Economics_Unit 01.indd 314 23-03-2023 10:17:57

2. ధర విధానము – స్థూల దేశీయోత్పత్తి
3. GST – పరిశ్రమల రంగం
4. తలసరి ఆదాయము – వ్యవసాయము
5. C + I + G + (X-M) – వస్తువులు మరియు సేవలపై పన్ను

IV క్రింది ప్రశ్నలకు క్లుప్తముగా సమాధానమిమ్ము

1. జాతీయ ఆదాయమును నిర్వచింపుము.
2. స్థూల దేశీయోత్పత్తికి అర్థము ఏమి?
3. GDP యొక్క ప్రాముఖ్యతను వ్రాయుము.
4. తలసరి ఆదాయము అనగా నేమి?
5. మదింపు విలువ విధానమును ఉదాహరణముతో నిర్వచింపుము.
6. భారతదేశము యొక్క ఆర్థిక విధానాల పేర్లను వ్రాయండి.
7. లఘు వ్యాఖ్యను వ్రాయుము. 1) GNH 2) HDI

V క్రింది ప్రశ్నలకు విపులంగా సమాధానమిమ్ము

1. జాతీయ ఆదాయాన్ని లెక్కించుటలో తోడ్పడు కొలపరిమాణాలను వివరించుము.
2. GDP ని లెక్కించు పద్ధతులేవి? వాటిని వివరింపుము.
3. ఆర్థిక పెరుగుదల మరియు ఆర్థిక అభివృద్ధికి మధ్య గల వ్యత్యాసములను వ్రాయుము.
4 ఈ క్రింది ఆర్థిక విధానాలను వివరించుము
   1. వ్యవసాయ విధానము
   2. పరిశ్రమల విధానము
   3. నవీన ఆర్థిక విధానము

VI ప్రణాళికా కృత్యాలు

1. విద్యార్థులు తమిళనాడు యొక్క GDP దత్తాంశమును సేకరించి కర్ణాటక మరియు కేరళ రాష్ట్రములతో పోల్చుట.
2. తమిళనాడు ఉద్యోగ అవకాశముల వృద్ధి గురించి దత్తాంశమును సేకరించమని విద్యార్థులను కోరుట.

పరిశీలన గ్రంథాలు

1. Sankaran Indian Economy(problems, policies,and development).
2 Ramesh singh Indian economy (10th Edition).
3 Ministry of statistics and implementation planning commission. Government of india.

అంతర్జాల వనరులు

https://en.wikipedia.org
http://www.statisticstimes.com



అంతర్జాల కృత్యము

స్థూల జాతీయోత్పత్తి మరియు దాని పెరుగుదల – పరిచయం

సోపానాలు

- బ్రౌజర్‌ను తెరచి క్రింద ఇవ్వబడిన URL ను టైపు చేయుము లేదా QR కోడ్‌ను స్కేన్ చేయుము.
- 'Real GDP Growth' ను క్లిక్ చేసి కుడివైపు మెనులో గల 'India' ను ఎంపిక చేయండి.
- ఇప్పుడు భారతదేశ స్థూలజాతీయోత్పత్తి వివరాలను చూడగలరు.

Website URL:
https://www.imf.org/external/datamapper/datasets/WEO/1

UBZOL

10th_Economics_Unit 01.indd 315 23-03-2023 10:17:57

అధ్యాయం - 2

ప్రపంచీకరణ మరియు వర్తకము



అభ్యసన లక్ష్యాలు

AG304

- ప్రపంచీకరణ యొక్క అర్థము మరియు చరిత్రను గురించి తెలుసుకొనుట.
- దక్షిణ భారతదేశ చారిత్రక కోణములో వర్తకము మరియు వ్యాపారుల గురించి తెలుసుకొనుట.
- బహుళజాతి సంస్థల పరిణామ వృద్ధిని గురించి తెలుసుకొనుట.
- సరళ వాణిజ్య విధానాలు మరియు WTO (ప్రపంచ వర్తక సంస్థ) ను గురించి తెలుసుకొనుట.
- ప్రపంచీకరణ యొక్క ప్రభావం మరియు సవాళ్ళను అర్థం చేసుకొనుట.

పరిచయం

ఆధునిక రోజులలో రాజకీయ నాయకులు, ఆర్థిక నిపుణులు మరియు వ్యాపారవేత్తలు అధికముగా మాట్లాడుచున్న అంశము సరళీకరణ, ప్రైవేటీకరణ మరియు ప్రపంచీకరణ (LPG) అగును.

2.1 ప్రపంచీకరణ

ప్రపంచీకరణ అనునది ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో దేశములను అనుసంధానము చేయుట అగును. ప్రాథమికముగా ప్రపంచీకరణ అనునది అంతర్జాతీయీకరణ మరియు సరళీకరణ ప్రక్రియను సూచిస్తుంది.



ప్రపంచీకరణ

2.2 ప్రపంచీకరణ చరిత్ర

ప్రపంచీకరణ అనుపదము ప్రొఫెషర్ "తీయోడోర్ లెవిట్" ద్వారా పరిచయము చేయబడినది. ప్రపంచీకరణ యొక్క చారిత్రక నేపథ్యమును మూడు దశలలో చర్చింపవచ్చును.



ప్రాచీన ప్రపంచీకరణ

సుమెరు మరియు సింధులోయ నాగరికతల మధ్య వర్తక సంబంధము ప్రపంచీకరణ అను ఒక రూపమును క్రీ.పూ. (సా.శ.పూ) మూడవ శతాబ్దములో ఏర్పరచినది అని 'ఆండ్రే గుండర్ ప్రాంక్" వాదించాడు. ప్రారంభకాలపు ఆర్థిక మరియు సాంస్కృతిక ప్రపంచీకరణ రూపమును ప్రాచీన ప్రపంచీకరణ అని గ్రీకు (Hellenistic) కాలములో పిలువబడినది. రోము సామ్రాజ్యం, పార్తియన్ సామ్రాజ్యం మరియు హన్ సామ్రాజ్యాలకు మధ్య ఉండిన ప్రాచీన ప్రపంచీకరణ వర్తక సంబంధాలు పట్టుమార్గమును ప్రేరేపించినది.

ఇస్లామీయ స్వర్ణయుగం కూడా ప్రాచీన ప్రపంచీకరణలో ఒక ముఖ్యమైన దశగానున్నది. మంగోలుల సామ్రాజ్యం రావడం, మధ్య ప్రాచ్య దేశాలు మరియు చైనా వ్యాపార కేంద్రాలకు ఆటంకముగా ఉండినను, పట్టు

10th_Economics_Unit 02.indd 316 23-03-2023 10:21:54



పట్టు మరియు సుగంధ ద్రవ్యముల మార్గము

మార్గము ద్వారా పయనించుటకు అనుకూలముగాఉండెను. ఈ ఆధునిక కాలానికి ముందు కాలములో జరిగిన ప్రపంచ వస్తువినిమయం కూడా ప్రాచీన ప్రపంచీకరణ అని పిలువబడుచున్నది.

మధ్యంతర ప్రపంచీకరణ

ప్రాచీన ప్రపంచీకరణ యొక్క తదుపరి దశ మధ్యంతర ప్రపంచీకరణ అగును. 16 మరియు 17వ శతాబ్దములలో, ఐరోపా సామ్రాజ్య పునరుజ్జీవము వలన, పోర్చుగీసు, స్పెయిను డచ్చి మరియు ఆంగ్ల సామ్రాజ్యాలు సముద్ర మార్గమున వర్తకము చేసిరి. 17వ శతాబ్దములో ఆంగ్లేయుల తూర్పు ఇండియా సంస్థ (1600) ప్రైవేటు వర్తక సంస్థగా ఏర్పాటు చేసిన మొదటి బహుళ జాతి సంస్థగా పేరు గాంచినది. ఇంకను డచ్చి తూర్పు ఇండియా సంస్థ (1602) ప్రారంభింపబడి వర్తకము జరిపినది.

ఆధునిక ప్రపంచీకరణ

19 వ శతాబ్దములో ప్రపంచీకరణ యొక్క ఆధునిక రూపము ఏర్పడినది. 19 మరియు 20 వ శతాబ్దములకు మధ్య జరిగిన ప్రపంచీకరణ నిర్దిష్టమైన వ్యత్యాసములను కలిగియున్నది. అవి: ఒకటి. ప్రపంచ వర్తక ఆర్థిక వ్యవస్థలో మూలధనము మరియు పెట్టుబడులు. రెండవది. 20వ శతాబ్దములో ప్రపంచ వ్యాపార ఉత్పత్తిలో ఎక్కువ వాటా సేవలు, వర్తక అభివృద్ధి మరియు బహుళ జాతీయ సంస్థలు ఉత్పత్తి వ్యాపారములో అభివృద్ధి చెందుట.

2.3 దక్షిణ భారతదేశ చారిత్రక దృక్పథంలో వర్తకము మరియు వ్యాపారులు

వర్తక కార్యకలాపాలను నిర్వహించడానికి మరియు విస్తరించడానికి వ్యాపారులచే దక్షిణ భారతదేశ వర్తక సంఘాలు ఏర్పాటు చేయబడ్డాయి. భారతీయ సంస్కృతిని ఇతర దేశములకు ఎగుమతి చేయు మార్గములుగా వర్తక సంఘాలు రూపొందాయి.

ప్రారంభకాల వ్యాపారులు

క్రీ.శ. (సా.శ.) 1053 లో కళింగ దేశ వ్యాపారులు (ఒడిస్సా) ఎర్ర రంగు రాళ్ళను, అలంకార వస్తువులను పత్తి వస్త్రములను ఆగ్నేయ ఆసియాకు తీసుకొచ్చి వ్యాపారము చేసినారు.

10th_Economics_Unit 02.indd 317 23-03-2023 10:21:54

ఐరోపా వ్యాపారులు

ఈ కాలములో భారతదేశమునకు అనేక ఐరోపా సంస్థలు వచ్చుటకు వర్తక కార్యకలాపాలు ఒక కారణముగానున్నది. వాస్కోడాగామా ఐరోపా నుండి భారతదేశమునకు గుడ్‌హోప్ అగ్రము గుండా కొత్త సముద్ర మార్గమును కనిపెట్టాడు. ఇది నాగరిక ప్రపంచానికి అనేక పరిణామాలను కలిగించినది.

పోర్చుగీసువారు

వాస్కోడాగామ నాయకత్వములో పోర్చుగీసువారు మే 17, 1498లో కాలికట్‌కు వ్యాపారము కొరకు వచ్చినారు. వాస్కోడాగామా ద్వారా పోర్చుగీసుకు తీసుకువచ్చిన వ్యాపార లాభం, భారతదేశ ప్రయాణ వ్యయము కన్నా 60 రెట్లు ఎక్కువగా ఉండెను. ఇంకను 1502 లో వాస్కోడాగామా రెండవ పర్యటన వలన భారతదేశములో కాలికట్, కొచ్చిన్ మరియు కన్ననూరు మున్నగు ప్రాంతములలో వ్యాపార కేంద్రాలు నిర్మించుటకు అవకాశమేర్పడినది. భారతదేశములో పొర్చుగీసు వారికి కొచ్చిన్ తొలి వ్యాపార కేంద్రముగా ఉండెను.

డచ్చివారు

1596 వ సం॥ నుండి డచ్చివారు అనేక ప్రయాణాలు భారతదేశానికి వచ్చి, 1602లో మొదటి డచ్చి తూర్పు ఇండియా కంపెని (VOC) స్థాపించారు. అడ్మిరల్ వాన్‌డర్ హాగెన్‌చే డచ్చి కర్మాగారము మచిలీపట్టణము, పెద్దపోలి (నిజాం పట్టణము), దేవనాం పట్టణము మున్నగు ప్రదేశములలో నిర్మించబడినది. 1610 వ సం॥ చంద్రగిరి రాజుతో చర్చలు జరిపి, పులికాట్‌లో మరియొక కర్మాగారమును నిర్మించిరి. ఇండిగో, మరియు బెంగాల్ ముడిపట్టు మున్నగు వస్తువులు డచ్చివారిచే ఎగుమతి చేయబడినవి. భారతదేశములో డచ్చివారికి పులికాట్ కేంద్ర కార్యాలయముగా ఉండెను.

ఆంగ్లేయులు (UK)

డిశంబరు 31, 1600 వ సం॥ తూర్పు ఇండియా కంపెని స్థాపించుటకు ఎలిజబెత్తురాణిచే అధికార పత్రము మంజూరు చేయబడినది. భారతదేశ ఆగ్నేయ సముద్రతీర ప్రాంతమున ఆంగ్లేయులు 1611లో మచిలీపట్టణములోను, 1626 లో పులికాట్ సమీపములో వర్తకకేంద్రాలను స్థాపించిరి. గోల్కొండ సుల్తాను ఆంగ్లేయులకు "గోల్డన్ ఫైర్ మ్యాన్" బిరుదును ఒసంగి, 1632లో వారిని తమ రాజ్య నౌకాశ్రయాలలో స్వేచ్ఛగా వర్తకము చేయుటకు అనుమతించారు. 1639 వ సం॥లో ఆంగ్లేయులు చెన్నైలో ఒక కర్మాగారమును నిర్మించిరి. అది సెయింట్ జార్జ్ కోట (దుర్గము) అని పిలువబడినది. కొరమాండల్ సముద్రతీర ప్రాంతమున ఉన్న మచిలీపట్టణము ఆంగ్లేయుల స్థావరాలకు కేంద్ర కార్యాలయముగా మారినది.

డేనిష్‌వారు

డేనిష్‌వారు 1616 వ సం॥ భారతదేశమునకు వచ్చి, డేనిష్ తూర్పు ఇండియా కంపెని స్థాపించిరి. 1620వ సం॥లో డేనిష్ స్థావరాలకు ట్రాంకుబార్‌ను (తమిళనాడు) కేంద్ర కార్యాలయముగా చేసుకొనిరి. అయితే, వారు భారతదేశములో బలోపేతము కానందున, 1845లో ఆంగ్లేయుల బలవంతము వలన అన్ని స్థావరములను వారికే విక్రయించివేశారు.

ఫ్రెంచివారు

గోల్కొండ సుల్తాను దగ్గర అనుమతి పొంది, 1668వ సం॥ భారతదేశములో మొదటి ఫ్రెంచి కర్మాగారమును నిర్మించారు. 1693వ సం॥ డచ్చివారు పాండిచ్చేరిని ఆక్రమించిన తరువాత, దానిని తిరిగి ఫ్రెంచివారికే అప్పగించారు. 1701వ సం॥లో పాండిచ్చేరి ఫ్రెంచి వారి కేంద్ర కార్యాలయముగా మారినది.

2.4 భారతదేశములో ప్రపంచీకరణ

భారతదేశంలో 1980-81కు తరువాత 1980-81వ సం॥ జరిగిన గల్ఫ్ యుద్ధ ఫలితంగా చమురు ధర పెంపు మరియు పశ్చిమ ఆసియాలో యుద్ధ మేఘాల వంటి కారణాల వలన అంతర్జాతీయ చెల్లింపులందు సమతుల్యత లోపించెను.

కొత్త కేంద్ర ప్రభుత్వము జూన్ 1991వ సం॥ రూపొందెను. ఈ తరుణంలో భారతదేశము అంతర్జాతీయ చెల్లింపు సమతుల్యంలో అసాధారణమైన సంక్షోభాన్ని ఎదుర్కొన్నది.

కొన్ని అంతర్జాతీయ సంస్థలు భారతదేశము యొక్క రుణాల విలువను తగ్గించినందున, ఇక్కడ ఉండిన అధిక మూలధనము విదేశాలకు వెళ్ళినది.

భారతదేశము అంతర్జాతీయ మార్కెట్టులో రుణాలు పొందుస్థాయిని కోల్పోయినందున, ఇంగ్లాండు బ్యాంకులో (Bank of England) 40 టన్నుల బంగారాన్ని తాకట్టు పెట్టినది. ఈ పరిస్థితులలో భారత ప్రభుత్వము 1991-92 వ సంవత్సర ఆదాయ వ్యయ పట్టికను జూలై 1991లో ప్రవేశపెట్టినది. ఇందులో సరళీకరణ, ప్రైవేటీకరణ మరియు ప్రపంచీకరణ (LPG) మున్నగు భారతదేశము యొక్క నవీన ఆర్థిక విధానములు రూపొందింపబడెను. ఈ విధానాలు

10th_Economics_Unit 02.indd 318 23-03-2023 10:21:54

1994వ సం॥ భారతదేశము డంకల్ ముసాయిదాపై సంతకము చేసినపుడు మరింతగా బలపడ్డాయి.

ప్రపంచీకరణను స్వీకరించడానికి చేసిన సంస్కరణలు:-
(భారతదేశములో ఆధునిక ఆర్థిక విధానము)

1. కొన్ని పరిశ్రమలకు తప్ప, మిగిలిన వాటికి పారిశ్రామిక హక్కు పొందుటను తొలగించినది.
2. ప్రభుత్వ సంస్థలకు కేటాయింపబడిన పరిశ్రమల సంఖ్య తగ్గించబడినది.
3. భారతీయ ఎగుమతులకు తగినట్లు రూపాయి వాస్తవిక మార్పిడి రేటు స్థిరీకరణ చేయబడినది.
4. విదేశీ ప్రైవేటు సంస్థల ప్రస్తుత ఖాతాలో దిగుమతి సుంకాన్ని తగ్గించుట ద్వారా వర్తకములో రూపాయి మార్పు రేటును సరి చేసినది.
5. విదేశీ మారక నిబంధనలు అనుగుణముగా సవరించబడ్డాయి.
6. RBI ద్వారా చట్టబద్ధ ద్రవ్యత్వ నిష్పత్తి (SLR) తగ్గించబడి, దేశ ఋణస్వీకరణ పరిమితి పెంచబడెను.

2.5 బహుళ జాతీయ సంస్థ (MNC)

బహుళ జాతీయ సంస్థ అనునది ఒక కార్పొరేట్ సంస్థ. ఇది ఒకటి కంటే ఎక్కువ దేశాల సేవలు లేదా వస్తువుల ఉత్పత్తిని అదుపులో ఉంచుతుంది.

GARKM

MNC పరిణామాభివృద్ధి

తొలుత భారతదేశమునందు ఒక వర్తక సంస్థగా ప్రారంభింపబడి తరువాత రాజకీయ కారణముల వలన దేశమంతయు విస్తృతముగా ఆధిపత్యము చెలాయించిన ఆంగ్లేయ తూర్పు ఇండియా కంపెనీ లాగా, 1920లలో బహుళ జాతీయ సంస్థలు ప్రాథమికముగా వెలికితీత పరిశ్రమ లేదా వ్యాపారాన్ని నిర్వహించు ఉద్దేశముతో ముడిపదార్థముల నియంత్రణలోకి ప్రవేశించినవి. 1950వ సం॥ తరువాత ఉత్పత్తి మరియు సేవల శాఖలలో ప్రవేశించెను. నాలుగు ప్రధాన ఎగుమతి దేశములైన అమెరికా, ఇంగ్లాండు, ఫ్రాన్సు మరియు జర్మనీ దేశములకు చెందిన బహుళ జాతీయ సంస్థలు భారతదేశంలో అధికంగా ఉన్నాయి. వీటిలో చాలా పెద్దది అమెరికా. భారతదేశములో ఉన్న 15 బహుళ జాతీయ సంస్థలలో 11 సంస్థలు అమెరికాకు చెందినవి.

భారతదేశములో బహుళ జాతీయ సంస్థల పెరుగుదల

భారతదేశములో బహుళ జాతీయ సంస్థల పెరుగుదల భారతదేశ పారిశ్రామికవేత్తల సహకారముతో జరిగెను. 1980వ సం॥లలో సరళీకరణ దోరణులు (పోకడలు) విదేశీ పెట్టుబడులకు గణనీయమైన అవకాశాలను చూపాయి. 1948-1988 మధ్య కాలములో (40 సంవత్సరములలో) కుదిరిన 12,760 విదేశీ సహకార ఒప్పందాల ద్వారా ఇది స్పష్టంగా తెలియుచున్నది. 1991వ సం॥ జూలై– ఆగస్టు మాసములలో ప్రకటించిన సరళీకృత విదేశీ పెట్టుబడి విధానాల (FIP) వలన విదేశీ సహకారము, విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (FDI) అధికమైనది.



బహుళ జాతి కంపెనీ

MNC పెరుగుదలకు కారణాలు

1. మార్కెట్టు పరిధి విస్తరణ

అధిక సంఖ్యలో మార్కెట్టు విస్తరణ జరుగుట వలన, ఆ సంస్థ ఆ దేశ భౌగోళిక సరిహద్దును దాటి కార్యకలాపాలను విస్తరణ చేయుచున్నది.

2. మార్కెటింగ్ ఆధిపత్యం

ఒక బహుళ జాతీయ సంస్థ, జాతీయ సంస్థల మీద మార్కెటింగ్ ఆధిపత్యం కలిగియున్నది. తద్వారా దాని ఉత్పత్తులను అమ్ముటలో తక్కువ శ్రమను మాత్రమే ఎదుర్కొంటుంది. ప్రకటనలు మరియు సాంకేతికత ద్వారా అమ్మకాలను ప్రోత్సహిస్తుంది.

3. ఆర్థిక ఆధిపత్యం

ఇందులో ఆర్థిక వనరులు, ఉన్నత స్థాయి నిధుల వినియోగం ఇమిడి ఉన్నవి. అందువలన బాహ్య మూలధన

2018వ సం॥లో భారతదేశములోని అతిపెద్ద బహుళ జాతీయ సంస్థలు	
సోని కార్పొరేషన్	నెట్టిల్
హవులక్ పెక్కార్డు (HP)	ప్రాక్టర్ & గ్యాంబిల్
టాటా గ్రూపు	సిటీ గ్రూపు
మైక్రోసాఫ్ట్ కార్పొరేషన్	పెప్సి కంపెనీ
ఐ.బి.ఎమ్	కోకో–కోలా కంపెనీ

10th_Economics_Unit 02.indd 319 23-03-2023 10:21:55

భారతీయ బహుళ జాతీయ సంస్థలు			
సంస్థ	ప్రధాన కార్యాలయము	పరిశ్రమ రకం	సంస్థ పనిచేయు దేశములు
హీరోమోటోకార్ప్	న్యూఢిల్లీ	ఆటోమోబైల్ (వాహన రంగం)	కొలంబియా, బంగ్లాదేశ్, ఆఫ్రికా
బజాజ్	పూణా	ఆటోమోబైల్ (వాహన రంగం)	ఐక్య అరబ్బుదేశాలు (UAE), బంగ్లాదేశ్
టి.వి.ఎస్	చెన్నై	ఆటోమోబైల్ (వాహన రంగం)	బ్రెజిల్, చిలీ, కొలంబియా,మెక్సికో, పెరు
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా	ముంబై	బ్యాంకింగ్	ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, బెల్జియం
భారతి ఎయిర్‌టెల్	న్యూఢిల్లీ	సమాచారము	దక్షిణ ఆసియా, ఆఫ్రికా

మార్కెట్లులను సులభముగా పొందవచ్చును. అంతర్జాతీయ కీర్తి కారణముగా, వనరులను అధికము చేయవచ్చును.

4. సాంకేతిక ఆధిపత్యం

వెనుకబడిన దేశాలు బహుళ జాతీయ సంస్థలను ప్రోత్సహించుటకు ముఖ్య కారణము జాతీయ పరిశ్రమలతో పోల్చినపుడు, ఈ సంస్థలు అధిక సాంకేతిక అభివృద్ధి పొందియుండుటయే.

5. నూతన ఉత్పత్తుల ఆవిష్కరణ

బహుళ జాతీయ సంస్థలు, కొత్త ఉత్పత్తులు మరియు పాత ఉత్పత్తుల నవీకరణ, నమూనాల రూపకల్పన, పరిశోధన మరియు అభివృద్ధిలో నిరంతరం శ్రద్ధ చూపుతాయి.

MNC వలన లాభాలు

1. తక్కువ వ్యయముతో మరిము మార్పిడి వ్యయము లేకుండా నాణ్యమైన ఉత్పత్తులను అందించును.
2. ధరలను తగ్గించుట వలన ప్రపంచ వ్యాప్తంగా వినియోగదారుల కొనుగోలు సామర్థ్యము అధికరించును.
3. బహుళ జాతీయ సంస్థలు వివిధ పన్ను రాయితీల ద్వారా ప్రయోజనం పొందగలదు.
4. బహుళ జాతీయ సంస్థ స్థానిక ఆర్థిక వ్యవస్థలో ఉపాధిని ప్రోత్సహిస్తుంది.

MNC వలన నష్టాలు

1. బహుళ జాతీయ సంస్థలు గుత్తాధిపత్యాన్ని (కొన్ని ఉత్పత్తులకు) పెంచుటకు ఒక మార్గము..
2. బహుళ జాతీయ సంస్థల వలన పర్యావరణమునకు హానికరమైన ప్రభావము పొంచియున్నది.
3. ఒక ఆతిధ్య దేశ ఆర్థిక వ్యవస్థలో బహుళ జాతీయ సంస్థ ప్రవేశించుట వలన, చిన్న మరియు స్థానిక వ్యాపారము పతనమగును.
4. బహుళ జాతీయ సంస్థలు నైతిక ప్రమాణాలను చట్ట నియమాలను, నిబంధనలను ఉల్లంఘించి చట్టములోని లొసుగుల సహాయముతో తమ మూలధనముతో పాటు, వ్యాపారం నుండి నిష్క్రమించు అవకాశాలు కలవు.

2.6 సరళ వ్యాపార పద్ధతి మరియు ప్రపంచ వాణిజ్య సంస్థ

సరళ వ్యాపారం అనేది వ్యవసాయ వస్తువులు మరియు ఉత్పత్తిదారులు, మరియు కొనుగోలుదారులచే అంగీకరింపబడిన ఆర్థిక, సామాజిక మరియు పర్యావరణ లక్ష్యాల అభివృద్ధికి చేయూతను అందించెడి వ్యాపార పద్ధతులు అగును. అవి:

- సన్నకారు రైతులు, క్షేత్ర కార్మికులు మరియు హస్తకళాకారుల ఆదాయాన్ని పెంపొందించుట.
- వస్తువుల ఉత్పత్తి మరియు విక్రయాలకు సంబంధించిన ఆర్థిక లాభాలు, అవకాశాలు మరియు నష్టాలను సమానంగా పంపిణీ చేయుట.
- ఉత్పత్తి సమూహాల యొక్క సంస్థాగత మరియు వ్యాపార సామార్థ్యాలను పెంచడం.
- కార్మిక హక్కులను మెరుగుపరచుట మరియు ఉత్తమ కార్మిక వ్యవస్థను ఏర్పరుచుట.

10th_Economics_Unit 02.indd 320 23-03-2023 10:21:55

FERA (విదేశీ ద్రవ్యమారక నియంత్రణ చట్టము 1974)

ఈ చట్టము భారతదేశములో గల బహుళ జాతీయ సంస్థల యొక్క కార్యకలాపములను ప్రత్యక్షంగా పర్యవేక్షించును.

FEMA (విదేశీ ద్రవ్యమారక నిర్వహణ చట్టము 1999)

"నియంత్రణ"కు బదులుగా "నిర్వహణ"కు ప్రాధాన్యమివ్వబడినది.

- సురక్షితమైన మరియు స్థిరమైన వ్యవసాయ పద్ధతులను మరియు పని పరిస్థితులను ప్రోత్సహించడం.

సరళ వ్యాపారమనేది మంచి ధరలు, మంచి పని పరిస్థితులు, సరళమైన వర్తక నిబంధనలు, కలిగి, రైతులు మరియు కార్మికుల సమూహాల అభివృద్ధికి తోడ్పడుతుంది.

సరళ వ్యాపార సంస్థల సూత్రాలు

- ఆర్థికముగా వెనుకబడిన ఉత్పత్తిదారులకు అవకాశములను కల్పించుట.
- నాణ్యమైన వ్యాపారం మరియు చౌక ధరలు
- పారదర్శకత మరియు జవాబుదారీతనం
- బాలకార్మికులు మరియు వెట్టిచాకిరీలేని కార్మిక వ్యవస్థ.
- లింగ అసమానతలు మరియు వ్యత్యాసములు చూపక స్వేచ్ఛకు కట్టుబడుట.
- న్యాయమైన వ్యవస్థను అభివృద్ధిచేసి, వ్యాపార సమర్థతను మెరుగుపరుచుట.
- పర్యావరణమును గౌరవించడం.

GATT: (General Agreement of Trade and Tariffs) వాణిజ్య మరియు సుంకముల ఒప్పందం

వాణిజ్యం మరియు సుంకాలను గురించి 1947వ సంవత్సరములో 23 దేశములు సాధారణ ఒప్పందములో సంతకము చేసినవి. GATT డైరెక్టర్ జనరల్ "ఆర్థర్ డంకల్" చే తీసుకొని రాబడిన "డంకల్ డ్రాఫ్ట్" ఏప్రిల్ 15, 1994న ఆమోదించబడినది. GATT యొక్క ప్రాథమిక ఉద్దేశం అర్థవంతమైన నిబంధనలను పాటిస్తూ, వివిధ సుంకాలు, కేటాయింపులు మరియు రాయితీలను తగ్గించడం ద్వారా అంతర్జాతీయ వాణిజ్యాన్ని పెంచడం.

GATT సమావేశాలు

- మొదటిది : జెనివా (స్విట్జర్లాండు) (1947)
- రెండవది : అన్నసీ (ఫ్రాన్స్)1949
- మూడవది : టార్క్వే (యు.కె.) 1950 – 51
- నాలుగు, ఐదు మరియు ఆరు: జెనివా (స్విట్జర్లాండు) 1956, 1960-61, 1964-67.
- ఏడవది: టోక్యో (జపాన్) 1973 – 79
- ఎనిమిదవ మరియు చివరి సమావేశం: పంటాడెల్ ఎస్టీ (ఉరుగ్వే) 1986 – 1994 (ఉరుగ్వే సమావేశం)

ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO)

1994వ సంవత్సరము ఏప్రిల్ మాసమున ప్రపంచ వాణిజ్య సంస్థను స్థాపించుటకు 104 GATT సభ్యదేశములు ఉరుగ్వే సమావేశ ఒప్పందములో సంతకాలు చేసినవి. ప్రపంచ వాణిజ్య సంస్థ యొక్క కార్యకలాపాలు 1995 జనవరి 1 నుండి అమలులోకి వచ్చినది. ప్రస్తుతము 164 దేశములు ప్రపంచ వాణిజ్య సంస్థలో సభ్యత్వమును కలిగి ఉన్నాయి.

ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO):

ప్రధాన కేంద్రము– జెనివా, స్విట్జర్లాండు

ఉద్దేశ్యాలు– అంతర్జాతీయ వాణిజ్యనిర్వహణ మరియు నియంత్రణ

WTO యొక్క సభ్యులు: ఒక డైరెక్టర్ జనరల్, నలుగురు సహాయ డైరెక్టర్ జనరల్ మరియు 80 సభ్యదేశాల నుండి పనిచేయు 600 అధికారిక సిబ్బంది.



ప్రపంచ వాణిజ్య సంస్థ (WTO)

ప్రపంచ వాణిజ్య సంస్థ యొక్క లక్ష్యాలు

- అంతర్జాతీయ వాణిజ్యమునకు కావలసిన నిబంధనలు ఏర్పరచి, అమలుచేయుట.
- వాణిజ్య సరళీకరణ చర్చలు మరియు పర్యవేక్షణ కోసం ఒక వ్యవస్థను ఏర్పరచుట.

10th_Economics_Unit 02.indd 321 23-03-2023 10:21:55

- వాణిజ్య సంబంధిత వ్యాజ్యాలను పరిష్కరించుట.
- నిరంతర అభివృద్ధి మరియు వ్యాపార పరిసరాల కల్పన.
- అభివృద్ధి చెందుచున్న దేశాలకు ప్రపంచ వాణిజ్యం నందు భద్రతను కల్పించుట.
- నిర్ణయాత్మక కార్యకలాపాలలో పారదర్శకత పెంపొందించుట.
- సంపూర్ణ ఉపాధి అవకాశాలను కల్పించడం మరియు ఉపయోగకరమైన అవసరాలను పెంచడం
- వర్తకులకు మధ్యగల సమస్యలను పరిష్కరించుట.

మేధో సంపత్తి హక్కుల వాణిజ్య సంబంధిత అంశాలు: (TRIPs)

మేధో సంపత్తి హక్కును " వాణిజ్య విలువ కలిగిన సమాచారం"గా నిర్వచించవచ్చును. TRIPs ఒప్పందం ప్రకారం, పారిశ్రామిక పరిజ్ఞానాల యొక్క అన్ని రంగాల్లో ఉత్పత్తి (లేదా) నూతన ఆవిష్కరణలకు పేటెంట్ హక్కు, అందుబాటులో ఉంటుంది. ట్రిప్స్, మేధో సంపత్తి హక్కులు ఏడు రకాలు.

2.7 ప్రపంచీకరణము యొక్క ప్రభావము మరియు సవాళ్ళు

అనుకూల ప్రభావములు

- ఒక మెరుగైన ఆర్థిక వ్యవస్థ పెట్టుబడి మార్కెట్టును వేగవంతంగా అభివృద్ధిపరచినది.
- జీవన ప్రమాణాలు పెరిగాయి.
- ప్రపంచీకరణము మెరుగైన వర్తకాన్ని పెంచుతుంది. దీని వలన ఎక్కువ ఉద్యోగ అవకాశాలు లభించును.
- ఆధునిక పారిశ్రామిక సాంకేతికత, నవీన వైజ్ఞానిక పరిశోధన పద్ధతులను పరిచయం చేసినది.
- ప్రపంచీకరణము ఒక దేశము యొక్క GDP ని పెంచుతుంది.
- స్వేచ్ఛా వస్తు రవాణాను మరియు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను కూడా ప్రోత్సహిస్తుంది.

ప్రతికూల ప్రభావాలు

- దేశాల మధ్య అధిక పెట్టుబడి, ఆదాయము నందు అన్యాయమైన మరియు అనైతిక పంపిణీదారులను పరిచయం చేసింది.
- జాతీయ సమగ్రత కోల్పోవటంతో బాటు అత్యధిక వాణిజ్య మార్పిడి కారణముగా, స్వతంత్రదేశీయ విధానాలు నశించడం ఆందోళనను కలిగిస్తున్నవి.
- ఆర్థిక వ్యవస్థ యొక్క వేగవంతమైన పెరుగుదల వలన ప్రధానమైన మౌలిక సధుపాయములు మరియు వనరులను విస్తరించడంతో, పర్యావరణ మరియు సాంఘీక వ్యయాల ప్రతికూలతను పెంచుతుంది.
- విదేశీ మారకద్రవ్యము సంపాదించడానికి, సహజ వనరులను దోపిడి చేయడానికి తోడ్పడుతుంది.
- పర్యావరణ ప్రమాణాలు మరియు నిబంధనలు సడలించబడ్డాయి.

ప్రపంచీకరణ సవాళ్ళు

- ప్రపంచీకరణము యొక్క ప్రయోజనాలు అన్ని దేశాలకు విస్తరించాలి. కానీ, ఇది స్వయంచాలకం కాదు.
- అభివృద్ధి చెందుతున్న ప్రపంచములో ప్రపంచీకరణ అస్థిరతకు దారితీస్తుందనే భయం.
- ప్రపంచీకరణ జరిగినచో ప్రపంచ వ్యాప్త పారిశ్రామిక ప్రపంచములో పోటీ పెరిగి వేతనాలు, కార్మికుల హక్కులు మరియు ఉద్యోగ అవకాశములు వంటివి అణచివేతకు దారి తీయును.
- ఇది ప్రపంచ అసమతుల్యతకు దారితీస్తుంది.
- ప్రపంచీకరణ బాలకార్మికత్వం మరియు బానిసత్వం వంటి అంశాల పెరుగుదలకు దారితీస్తుంది.
- ఫాస్ట్‌ఫుడ్ (junk food) వలన ప్రజలకు ఆరోగ్యం క్షీణించడం మరియు వ్యాధులు వ్యాప్తి చెందుతుంది.
- ప్రపంచీకరణ పర్యావరణ క్షీణతకు దారితీస్తుంది.

10th_Economics_Unit 02.indd 322 23-03-2023 10:21:55

సారాంశము

- ప్రపంచీకరణ అనేది ఒక దేశము ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో అనుసంధానం చెందుట.
- ప్రపంచీకరణ మూడు దశలు : • ప్రాచీన ప్రపంచీకరణ • మధ్యంతర ప్రపంచీకరణ • ఆధునిక ప్రపంచీకరణ.
- LPG – L. సరళీకరణ P. ప్రైవేటీకరణ G. ప్రపంచీకరణ
- బహుళ జాతి సంస్థ అనేది ఒక కార్పోరేట్ సంస్థ. ఇది మాతృదేశంతో పాటు మరో దేశానికి చెందిన వస్తువులు మరియు సేవలను ఉత్పత్తి చేస్తుంది లేదా నియంత్రిస్తుంది.
- MNC లను బహుళ జాతీయ సంస్థ మరియు అంతర్జాతీయ సంస్థగా పిలుస్తారు.
- 1947లో 23 దేశాలతో GATT సంతకం జరిగింది. GATT యొక్క వ్యవస్థాపక సభ్యుల్లో ఒకటి భారతదేశం.

A-Z పదకోశం

globalization	**ప్రపంచీకరణ**
prospective	**భవిష్యత్**
archaic	**ప్రాచీన**
evolution	**పరిణామం**
mortgaged	**తాకట్టు**

abolition	**నిర్మూలనం**
spurt	**హఠాత్తుగా**
detrimental	**హానికరము**
thriving	**అభివృద్ధి చెందుతున్న**
discrimination	**పక్షపాతము**

మూల్యాంకనం

BWODS

I. సరియైన జవాబును ఎంచుకొనుము

1. ప్రపంచ వాణిజ్య సంస్థ అధిపతి ఎవరు?

   అ) మంత్రివర్గ సమావేశము ఆ) డైరెక్టర్ జనరల్

   ఇ) ఉప డైరెక్టర్ జనరల్ ఈ) ఇవి ఏవి కావు

2. భారతదేశములో వలసల ఆగమన క్రమము

   అ) పోర్చుగీస్, డచ్చ్, ఇంగ్లీష్, డానిష్, ఫ్రెంచ్

   ఆ) డచ్చ్, ఇంగ్లీష్, డానిష్, ఫ్రెంచ్

   ఇ) పోర్చుగీస్, డానిష్, డచ్చ్, ఫ్రాన్స్, ఇంగ్లీష్

   ఈ) డానిష్, పోర్చుగీసు, ఫ్రాన్స్, ఇంగ్లీష్, డచ్చ్

3. GATT'sయొక్క మొదటి సమావేశం ఎక్కడ జరిగినది?

   అ) టోక్యో ఆ) ఉరుగ్వే

   ఇ) టార్క్వే ఈ) జెనీవా

4. డంకెల్ ప్రతిపాదనలో భారతదేశము సంతకము చేసిన సంవత్సరము?

   అ) 1984 ఆ) 1976 ఇ) 1950 ఈ) 1994

5. 1632వ సంవత్సరమున ఆంగ్లేయులకు గోల్డన్ ఫైయర్‌మ్యాన్ బిరుదు ఇచ్చినవారు ఎవరు?

   అ) జహంగీర్ ఆ) గోల్‌కొండ సుల్తాన్

   ఇ) అక్బర్ ఈ) ఔరంగజేబు

6. విదేశీ పెట్టుబడి విధానం (FIP) ప్రకటించిన సంవత్సరం?

   అ) జూన్ 1991 ఆ) జూలై 1991

   ఇ) జూలై– ఆగస్ట్-1991 ఈ) ఆగస్ట్ 1991

II. ఖాళీలను పూరింపుము

1. ఒక మెరుగైన ఆర్థిక వ్యవస్థ _____ ను వేగవంతంగా అభివృద్ధి చేయుటకు పరిచయం చేయబడినది.

10th_Economics_Unit 02.indd 323 23-03-2023 10:21:55

2. WTO ఒప్పందం అమలులోకి వచ్చిన సంవత్సరం _____.
3. ప్రపంచీకరణము అను పదము కనుగొన్నవారు _____.

III. జతపరచుము

1.	భారతీయ బహుళ జాతీయ సంస్థ	– 1947
2.	MNC	– అంతర్జాతీయ వాణిజ్యం అమలు
3.	GATT	– తక్కువ ఉత్పత్తి ఖర్చు
4.	8వ ఉరుగ్వే సమావేశం	– ఇన్ఫోసిస్
5.	WTO	– 1986

IV. క్లుప్తముగా సమాధానములిమ్ము

1. ప్రపంచీకరణము అనగానేమి?
2. ప్రపంచీకరణ రకములు వ్రాయుము
3. బహుళ జాతీయ సంస్థలను గూర్చి లఘు వ్యాఖ్యను వ్రాయుము
4. ప్రపంచీకరణను స్వీకరించడానికి చేయబడిన సంస్కరణలు ఏవి?
5. సరళ వాణిజ్యం అంటే ఏమిటి?
6. సరళ వాణిజ్య విధానమునకు ఏవైనా రెండు సూత్రాలను వ్రాయుము
7. TRIPs మరియు TRIMs ను గూర్చి లఘు వ్యాఖ్యను వ్రాయుము
8. ప్రపంచీకరణము యొక్క అనుకూల ప్రభావాలు రెండింటిని వ్రాయుము.

V. వివరముగా సమాధానములిమ్ము

1. MNC యొక్క లాభ నష్టములను వివరింపుము
2. ప్రపంచ వాణిజ్య సంస్థ గూర్చి వివరింపుము
3. ప్రపంచీకరణము యొక్క సవాళ్ళను వ్రాయుము

VI. కార్యాచరణ మరియు ప్రాజెక్టు

1. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు ప్రపంచీకరణమును గూర్చి చర్చించుట.
2. విద్యార్థులు ప్రపంచీకరణమునకు సంబంధించిన చిత్రములు సేకరించి ఒక ఆల్బమ్ తయారుచేయుట. (దక్షిణ భారతదేశ వ్యాపారము మరియు వ్యాపారస్తుల చిత్రాలు పట్టు మార్గ పటము, సుగంధ ద్రవ్యమార్గ పటము, మొ॥)
3. భారతదేశములోని బహుళ జాతీయ సంస్థలు, వాటి ఉత్పత్తికి సంబంధించిన చిత్రపటములు విద్యార్థులు సేకరించుట.

పరిశీలన గ్రంథాలు

1. Dr. S. Shankaran [2007], “Indian Economy” [Problem, Policies and Development]
2. Dutt “Indian Economy”
3. History of Tamilnadu [Social and Cultuer]
4. S.K. Misra and V.K. Puri “Indian Economy”

అంతర్జాల వనరులు

1. www.gateway for india.com
2. http://en.wikipedia.org
3. http://www.investopedia.com

10th_Economics_Unit 02.indd 324 23-03-2023 10:21:55

అధ్యాయం - 3

ఆహార భద్రత మరియు పౌష్టికాహారం



అభ్యసన లక్ష్యాలు

- ఆహార భద్రత యొక్క అర్థము, నిర్వచనము గురించి అధ్యయనం చేయడం.
- ఆహార ధాన్యాల లభ్యత మరియు ప్రాప్యత గురించి తెలుసుకోవడం.
- కొనుగోలు శక్తి మరియు వ్యవసాయ విధానం గురించి అర్థం చేసుకోవడం.
- పేదరికం యొక్క బహుముఖ స్వభావం గురించి తెలుసుకోవడం.
- తమిళనాడులోని పోషకాహారం మరియు ఆరోగ్య స్థితి మరియు విధానాలను గురించి అధ్యయనం చేయడం.

పరిచయము

ప్రజలు జీవించడానికి మరియు పెరుగుదల చెందుట కొరకు, తినుటకు మరియు త్రాగుటకు ఉపయోగించెడి ఏ పదార్థమునైననూ "ఆహారము" అంటారు. ఒక వ్యక్తి చురుకుగా యుండుటకు మరియు ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపడానికి కావలసినంత ఆహారమును తీసుకొనుటను "ఆహార భద్రత" అంటారు.

3.1 ఆహార భద్రత

ఆహార భద్రతను ఐక్యరాజ్యముల ఆహార మరియు వ్యవసాయ సంస్థ క్రింది విధంగా నిర్వచించింది.

"ఆరోగ్యకరమైన మరియు చురుకైన జీవితాన్ని కొనసాగించడానికి ప్రజలందరూ అన్ని సమయాల్లో తగినంత సురక్షితమైన, పోషకమైన ఆహారాన్ని పొందగలుగుటయే "ఆహార భద్రత" (FAO-2009).

పోషకాహార భద్రతను పొందడానికి పోషకాహారంతో పాటు కొన్ని ఇతర అంశాలు కూడా అవసరం అని ఈ సమగ్ర నిర్వచనం నొక్కి వక్కాణించుచున్నది.

"సమతుల్య ఆహారం, పరిశుభ్రమైన త్రాగునీరు, పారిశుద్ధ్య పరిసరాలు, ప్రాథమిక మరియు ఆరోగ్య సంరక్షణకు తోడ్పడు శారీరక, ఆర్థిక మరియు సామాజిక ప్రాప్యతయే ఆహార భద్రత" అని ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎం.ఎస్.స్వామినాథన్ నిర్వచించెను.

ఆహారం మరియు పోషకాహార భద్రత యొక్క ప్రాథమిక అంశములు

ఆహారం మరియు పోషకాహార భద్రత యందు మూడు ప్రాథమిక అంశములు కలవు. అవి: ఆహార లభ్యత, ఆహార ప్రాప్యత మరియు ఆహార శోషణ.

1. **ఆహార లభ్యత** అనునది కావలసిన పరిమాణంలో ఆహార నిల్వల భౌతిక లభ్యతను సూచించును. ఇది స్వదేశీ ఉత్పత్తి నిల్వలు మరియు దిగుమతుల యందు మార్పులను గురించిన ఒక కార్యకలాపమగును.
2. **ఆహార ప్రాప్యత** అనునది ప్రధానంగా కొనుగోలు శక్తికి (స్థోమతకు) సంబంధించినది. అందువల్ల ఇది వృత్తి సామర్థ్యాలు మరియు ఉపాధి అవకాశాలతో దగ్గరి సంబంధం కలిగి ఉన్నది. వృత్తి సామర్థ్యాలు మరియు ఉపాధి అవకాశాలు, వ్యక్తుల ఆస్తులు మరియు విద్యా ప్రాప్తికి సంబంధించినవిగాయున్నవి.
3. **ఆహార శోషణ** అనగా మనం తీసుకొన్న ఆహారాన్ని జీవ ప్రక్రియల ద్వారా ఉపయోగించుకొనే సామర్థ్యమగును.

10th_Economics_Unit 03.indd 325 27-01-2023 13:32:31

3.2 ఆహారధాన్యాల లభ్యత మరియు ప్రాప్యత

ఒక దేశంలోని ప్రజల ఆహార భద్రత అనునది అందుబాటులో లభించు ఆహార పరిమాణము మాత్రమే కాక, ఆహార కొనుగోలు / ఆహార ప్రాప్యతా సామర్థ్యం మరియు ఆరోగ్యకరమైన వాతావరణం వంటివాటిపై కూడా ఆధారపడి ఉండును. అభివృద్ధి చెందుతున్న ఇతర సమస్యల మాదిరిగానే, ఆహార భద్రత కూడా దేశం యొక్క మొత్తం అభివృద్ధి ప్రక్రియకు సంబంధించినది. స్వాతంత్ర్యం తరువాత, భారతదేశము ఒక ప్రణాళికా బద్ధమైన అభివృద్ధి నమూనాను ఎంచుకొనెను.



ఆహార ధాన్యాలు

ప్రారంభంలో వ్యవసాయమునందు దృష్టి కేంద్రీకరించబడి, తరువాత, పారిశ్రామికీకరణకు ప్రాధాన్యత ఇవ్వబడినది. భారతదేశములో ఏర్పడిన పునరావృత్త కరువుల వలన, ఆహార ధాన్యాల కొరకు దిగుమతులపై ఆధారపడు పరిస్థితి ఏర్పడినది. అయినప్పటికీ, అందుబాటులో ఉన్న విదేశీ మారక నిల్వ, బహిరంగ మార్కెట్ కొనుగోళ్ళకు మరియు ధాన్యాల దిగుమతికి అనుమతించలేదు. ధనిక దేశాల నుండి రాయితీ ధరలకు భారతదేశం ఆహారధాన్యాల కోసం విజ్ఞప్తి చేయాల్సి వచ్చింది. 1960 ప్రారంభంలో, అమెరికా సంయుక్త రాష్ట్రములు తన పబ్లిక్ లా (సాధారణ చట్టం) (PL 480) పథకము ద్వారా భారతదేశానికి సహాయం అందించింది.

అధిక జనాభా గల, ఆకలితో అలమటించు ఒక దేశం విప్లవానికి సంభావ్య అభ్యర్థిగా గుర్తించబడినది. అమెరికన్ పరిపాలన మరియు దాతృత్వ ఫౌండేషన్ సంస్థలు గోధుమ మరియు బియ్యం యొక్క అధిక దిగుబడి రకాలను (HYV) ప్రవేశ పెట్టడం ద్వారా దేశంలో ఆహార ఉత్పత్తిని పెంచే ప్రణాళికను రూపొందించాయి. ఈ పథకమును నీటి పారుదల వసతులు ఉన్న ఎంపిక చేసిన జిల్లాల్లో అమలు చేయబడింది. ఫలితాలు ఆశాజనకంగా ఉండుట వలన ఈ కార్యక్రమం పెద్దసంఖ్యలో ఇతర జిల్లాలకు విస్తరించింది.

ఈ విధముగా హరితవిప్లవము దేశములో ఉద్భవించి, ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి మార్గమును సుగమం చేసింది. అధిక దిగుబడి విత్తనములతో (HYV) వరి మరియు గోధుమ ధాన్యాలు దిగుబడి అధికమగుటకు వీలైనది. 1950 ప్రారంభకాలంలో ఆహారధాన్యాల సాగు విస్తీర్ణం 98 మిలియన్ హెక్టార్ల కంటే కొంచెం ఎక్కువగాయుండినది. దేశంలో 54 మిలియన్ టన్నుల ఆహార ధాన్యాలు మాత్రమే ఉత్పత్తి అగుచుండెను. అప్పుడు హెక్టారుకు సరాసరిగా 547 కిలోల ఆహార ధాన్యాలు మాత్రమే లభించెను. ఆహారధాన్యాల ఉత్పత్తి స్థితిని మెరుగుపరచుటకు సుమారు 65 సంవత్సరములు పట్టెను. అయితే ప్రస్తుతం ఆహార ధాన్యాల సాగు 122 మిలియన్ హెక్టార్లకు పెరిగినది. ఉత్పత్తి ఐదు రెట్లు అధికమైనది. స్వాతంత్ర్యము పొందిన కాలము నుండి ప్రస్తుత కాలమునకు మధ్య ఆహార ధాన్యాల దిగుబడి నాలుగు రెట్లు అధికమైనది.

ఆహార ధాన్యాల ఉత్పత్తిలోని అభివృద్ధి HYV పథకము అమలు చేయడం వలన సాధ్యమైనది. ఎరువులకు స్పందించి అధిక దిగుబడినిచ్చు వరి మరియు గోధుమ వంగడాలను పరిచయము చేయుటతోపాటు, రైతులకు రసాయన ఎరువుల రాయితీ లభ్యత నిర్ధారింపబడెను. సహకార బ్యాంకులు మరియు సహకార సంఘాల ద్వారా వ్యవసాయదారులకు తక్కువ వడ్డీకి పంట ఋణాలు ఇవ్వబడినవి.

ఋతుపవన ఆరంభకాలంలో ప్రభుత్వం పంటలకు కనీస మద్దతు ధరను ప్రకటించి, కోతకోయబడిన ధాన్యాలను భారత ఆహార సంస్థ ద్వారా కొనుగోలు చేయును. భారత ఆహార సంస్థ భారీ గిడ్డంగులను

Food Corporation of India (FCI)

కనీస మద్దతు ధర (Minimum Support Price)

కనీస మద్దతు ధర అనునది పలు రకములైన ఖర్చులను పరిగణనలోకి తీసుకొని పంటలకు ఒక నిర్ణీత ధర (MSP) నిపుణుల బృందం ద్వారా నిర్ణయించబడును. కనీస మద్దతు ధర నిర్ణయించిన పిదప, ఈ పంట విస్తృతంగా పండించు ప్రదేశములందు ప్రభుత్వం ధాన్య సేకరణ కేంద్రాలను తెరుచును. ఏదేమైనా వ్యవసాయదారులు వారి పంటల ఉత్పత్తులకు మంచి ధర లభిస్తే, బహిరంగ మార్కెట్లో స్వేచ్ఛగా విక్రయించడానికి వీలగును. మరోవైపు బహిరంగ మార్కెట్ ధర కనీస మద్దతు ధర కంటే తక్కువగా ఉన్నచో, రైతులు తమ ఉత్పత్తులను కనీస మద్దతు ధరకి భారత ఆహార సంస్థకు అమ్మడం ద్వారా "గిట్టుబాటు ధర" పొందుతారు.

10th_Economics_Unit 03.indd 326 27-01-2023 13:32:31

నిర్మించి, పంట దిగుబడి కాలంలో రైతుల నుండి సేకరించిన ధాన్యాలను వాటియందు నిల్వచేయబడి, సంవత్సరమంతయూ పంపిణీ చేయబడును.

ఆహార ధాన్యాల ఉత్పత్తిలో వేగవంతమైన అభివృద్ధి పాడి, కోళ్ళు మరియు మత్స్య రంగాలలో కూడా తగినంత సాంకేతిక జోక్యమును కలిగియున్నది. దీని ఫలితముగా స్వాతంత్ర్య కాలమునకు మరియు 2000 సంవత్సరమునకు మధ్య కాలంలో పాల ఉత్పత్తి 8 రెట్లు, గ్రుడ్లు ఉత్పత్తి 40 రెట్లు మరియు చేపల ఉత్పత్తి 13 రెట్లు పెరిగినది. అయినను భారతదేశం పప్పు దినుసులు మరియు నూనె గింజల ఉత్పత్తియందు స్వయంసమృద్ధిని సాధించుటలో విజయం సాధించలేదు. కావున భారతదేశం ప్రజల ఆహార అవసరాలను పూర్తి చేయుటకు దిగుమతులపై ఆధారపడుచున్నది.

ప్రజాపంపిణీ వ్యవస్థ

ఆహార ధాన్యాల ఉత్పత్తి పెరుగుదల వలన అందరికీ ఆహార లభ్యతను పెంచాల్సిన అవసరం లేదు. ఆదాయల అసమాన పంపిణీ మరియు భారత ఆర్థిక వ్యవస్థలో కొనసాగుతున్న పేదరికం దృష్ట్యా ప్రభుత్వ పంపిణీ వ్యవస్థ (పిడిఎస్) ద్వారా ఆహార ధాన్యాలను సబ్సిడీ రేటుకు పంపిణీ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకొంది. పి.డి.ఎస్ యొక్క స్వభావం, పరిధి మరియు పనితీరు ఒక్కొక్క రాష్ట్రానికి మారుతూ ఉంటుంది.



ప్రజా పంపిణీ వ్యవస్థ

తదనంతరం, 2013న జాతీయ ఆహార భద్రతా చట్టము (NFSA) భారత పార్లమెంటుచే ఆమోదించబడినది. ఈ NFSA ప్రకారము 50% పట్టణ కుటుంబీకులు మరియు 75% గ్రామ కుటుంబీకులు లబ్ధి పొందుదురు. ఈ కుటుంబములు కొన్ని ప్రమాణాల ఆధారంగా గుర్తించబడి, ప్రాధాన్యత కుటుంబాలుగా (PDS) పిలవబడుచున్నవి. దేశంలోని ప్రాధాన్యత కుటుంబీకులకు ప్రస్తుతము ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా సరుకుల సరఫరా హక్కు కల్పించబడినది. కేంద్రప్రభుత్వము ₹ 3 చొప్పున కిలో బియ్యం, ₹ 2 చొప్పున కిలో గోధుమలు, ₹ 1 చొప్పున కిలో చిరుధాన్యాలు NFSA క్రింద పంపిణీ చేయుచున్నది. తమిళనాడు ప్రభుత్వం సార్వత్రిక ప్రజాపంపిణీ వ్యవస్థ ద్వారా అన్ని కార్డుదారులకు ఉచితముగా బియ్యమును సరఫరా చేయుచున్నది.

తమిళనాడులో జాతీయ ఆహార భద్రతా చట్టం

భారతదేశములో జాతీయ ఆహార భద్రతా చట్టాన్ని ప్రారంభించిన మూడు సంవత్సరముల తరువాత, నవంబర్ 1, 2016న ఈ చట్టము తమిళనాడులో ప్రారంభించబడినది. అక్టోబర్ 27న జారీ చేసిన ప్రభుత్వ ఉత్తర్వులలో, రాష్ట్రంలో జాతీయ ఆహార భద్రతా చట్టం ఉన్నప్పటికీ అది తన నిబంధనలను సవరించుకొంటుందని పేర్కొన్నది.

ఆపద్ధర్మ నిల్వ (బఫర్ స్టాక్)



ఆపద్ధర్మ నిల్వ

భారత ఆహార సంస్థ (FCI) ద్వారా భారత ప్రభుత్వం కొనుగోలు చేసి, నిల్వ ఉంచెడి ఆహారధాన్యాలను "ఆపద్ధర్మ నిల్వలు" అంటారు. అదనపు ఉత్పత్తి ఉన్న రాష్ట్రాలలో రైతుల నుంచి వరి, గోధుమలను భారత ఆహార సంస్థ కొనుగోలు చేస్తుంది. ముందుగా ప్రకటించిన ధరల ప్రకారం రైతులకు గిట్టుబాటు ధరను చెల్లిస్తారు. ఈ ధరను కనీస మద్దతు ధర అని అంటారు. ప్రభుత్వ సంస్థ ప్రతి సంవత్సరానికి కనీస మద్దతు ధరను ప్రకటిస్తుంది. కొనుగోలు చేయబడు ఆహార ధాన్యాలు ధాన్యాగారములలో నిల్వ చేయబడతాయి.

బఫర్ నిల్వలను ఆహార ఉత్పత్తి తక్కువగా గల ప్రాంతములలో నిల్వ ఉంచుతారు. మరియు సమాజములోని పేద వర్గాలకు ఈ ఆహార ధాన్యాలను బహిరంగ మార్కెట్టు ధర కంటే తక్కువ ధరకు పంపిణీ చేయబడును. ఈ ధరను చెల్లింపు ధర (MSP) అని పిలుస్తారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులలో లేదా విపత్తు కాలములలో ఆహార కొరత సమస్యను పరిష్కరించడానికి ఈ నిల్వలు సహాయపడుతుంది.

ఆహార భద్రతలో వినియోగదారుల సహకార సంస్థల పాత్ర

ప్రజలకు బాధ్యతాయుతమైన ధరలకు నాణ్యమైన వస్తువులను సరఫరా చేయడంలో వినియోగదారుల సహకార

10th_Economics_Unit 03.indd 327 27-01-2023 13:32:31

సంస్థలు ముఖ్యమైన పాత్రను పోషిస్తాయి. భారతదేశంలోని వినియోగదారుల సహకార సంస్థలు మూడు స్థాయిల్లో అమర్చబడి ఉన్నది. అవి: ప్రాథమిక వినియోగదారుల సహకార సంఘాలు, కేంద్ర వినియోగదారుల సహకార దుకాణాలు మరియు రాష్ట్ర స్థాయి వినియోగదారుల సమాఖ్యలు. గ్రామీణ ప్రాంతాల్లో 50 వేలకు పైగా గ్రామ స్థాయి సంఘాలు వినియోగ వస్తువుల పంపిణీలో నిమగ్నమై ఉన్నాయి. భారతదేశ ఆహారభద్రతలో ఈ పథకం ముఖ్యమైన పాత్రను పోషించుచున్నది. ఉదాహరణకు తమిళనాడులో ఉన్న అన్ని చౌక దుకాణాలందు సుమారు 94% దుకాణాలు సహకార సంస్థలచే నడపబడుచున్నవి.

3.3 కొనుగోలు శక్తి

కొనుగోలు శక్తి అనేది ఒక ప్రామాణిక నగదు ద్వారా కొనుగోలు చేయగల వస్తువులు లేదా సేవల ఆధారంగా నిర్ణయించి వ్యక్తీకరించబడిన ద్రవ్య విలువ. ధర అధికమైనచో కొనుగోలు శక్తి తగ్గును. ధర తగ్గినచో కొనుగోలు శక్తి అధికమగును.

కొనుగోలు శక్తిని ప్రభావితం చేసే కారకాలు

1. అధిక జనాభా

భారతదేశములో జనాభా వృద్ధిరేటు 1000 కి 1.7 గా ఉంది. అధిక జనాభా, డిమాండ్ పెరగడానికి దారితీయును. కానీ సరఫరా డిమాండ్‌కు సమానంగా లేదు. కావున, సాధారణ ధర స్థాయి అధికముగా ఉండును. ఇది గ్రామీణ జనాభా యొక్క కొనుగోలు శక్తిపై ప్రభావం చూపును.

2. నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుదల

స్థూల దేశీయోత్పత్తియందు స్థిరమైన అభివృద్ధి మరియు భారత ఆర్థిక వ్యవస్థలో వృద్ధి అవకాశాలు ఉన్నప్పటికీ నిత్యావసర వస్తువుల ధరలలో స్థిరమైన పెరుగుదల ఉంది. ధరల నిరంతర పెరుగుదల కొనుగోలు శక్తిని తగ్గించును. మరియు పేద ప్రజలను అధికంగా బాధించును.

3. వస్తువులకు గిరాకి

వస్తువులకు గిరాకి పెరిగినప్పుడు వస్తువుల ధర పెరుగును. అందువలన కొనుగోలు శక్తి బాధింపబడును.

4. ధర మరియు ద్రవ్య విలువ

వస్తువుల ధర ద్రవ్య విలువను బాధించును. ధర పెరిగినప్పుడు కొనుగోలు శక్తి తగ్గును. చివరికి ద్రవ్య విలువ తగ్గును. ధర తగ్గినప్పుడు కొనుగోలు శక్తి పెరుగును. కావున, ద్రవ్య విలువ పెరుగును.

5. వస్తువుల ఉత్పత్తి మరియు సరఫరా

వస్తువుల ఉత్పత్తి మరియు సరఫరా తగ్గినప్పుడు వస్తువుల ధర అధికమగును. ఇది కొనుగోలు శక్తిపై ప్రభావము చూపును.

6. పేదరికము మరియు అసమానత

భారత ఆర్థిక వ్యవస్థలో భారీ అసమానతలు ఉన్నాయి. 10% భారతీయులకు యాజమాన్య ఆదాయము మరియు ఆస్తుల నిష్పత్తి అధికమవుతున్నది. ఇది సమాజంలో పేదరికం స్థాయి అధికమవుటకు దారితీయుచున్నది. సాధారణంగా పేదరికం మరియు సంపద అసమాన పంపిణీ ద్వారా కొనుగోలు శక్తి బాధించబడును.

కొనుగోలు శక్తి సమానత్వం (PPP)

కొనుగోలు శక్తి సమానత్వం అనునది కొనుగోలు శక్తికి సంబంధించిన ఒక భావన. ఇది ఒక ఆర్థిక సిద్ధాంతము. ఇది ఒక వస్తువు యొక్క ధరతో సర్దుబాటు చేయవలసిన మొత్తాన్ని అంచనా వేస్తుంది. రెండు దేశముల మారకపు రేట్లు ఇవ్వబడినచో వాటిని ద్రవ్య కొనుగోలు శక్తితో మార్పిడి సరిచూడవలెను.

దేశముల ద్రవ్యోల్బణం మరియు ప్రతిద్రవ్యోల్బణం వంటి జీవన వ్యయమునకు సంబంధించిన ఇతర ఆర్థిక దత్తాంశములను పోల్చడానికి కొనుగోలు శక్తి సమానత్వమును ఉపయోగించవచ్చును. ఇటీవల కొనుగోలు శక్తి సమానత్వం ప్రాతిపదికగా భారతదేశం మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించినది. చైనా అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా మారి అమెరికాను రెండవ స్థానానికి నెట్టివేసింది.



10th_Economics_Unit 03.indd 328 27-01-2023 13:32:31

3.4 భారతదేశంలో వ్యవసాయ విధానం

వ్యవసాయ వస్తువుల ఎగుమతికి తగిన విధంగా క్రొత్త వ్యవసాయ విధానాన్ని 2018లో కేంద్ర ప్రభుత్వము ప్రకటించినది. ఈ విధానము ద్వారా ప్రభుత్వము అనేక సేంద్రియ మరియు ప్రాసెస్ చేయబడిన వ్యవసాయ ఉత్పత్తుల ఎగుమతి పరిమితులను తొలగించడానికి నిర్ణయించింది.

ఒక దేశము యొక్క వ్యవసాయ ఉత్పత్తి మరియు ఉత్పాదకతను పెంచడానికి ఒక నిర్దిష్ట కాలవ్యవధిలో వ్యవసాయదారులు ఆదాయస్థాయి మరియు జీవన స్థాయిని పెంచుటకు ప్రభుత్వం వ్యవసాయ విధానాన్ని రూపొందించింది. ఈ విధానం వ్యవసాయ రంగముల సమగ్ర అభివృద్ధి కొరకు రూపొందించబడినది.

భారతదేశ వ్యవసాయ విధానం యొక్క ప్రధాన లక్ష్యాలు క్రింద ఇవ్వబడియున్నవి.

1. ఉత్పత్తికారకాలను మెరుగుపరుచుట

భారతదేశ వ్యవసాయ విధానం యొక్క ముఖ్యమైన లక్ష్యాలలో ఉత్పాదకతను పెంచడం ఒకటి. కావున ఉత్పాదకతను మెరుగుపరుచుటకు హెచ్‌వైవి విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు, నీటిపారుదల ప్రాజెక్టు ఉపయోగించడం జరిగినది.

2. ఒక హెక్టారు విలువను అధికం చేయడం

సాధారణంగా వ్యవసాయం యొక్క ఉత్పాదకతను పెంచడం, ముఖ్యంగా చిన్న మరియు ఉపాంత కమతాల ఉత్పాదకత ద్వారా భౌతిక ఉత్పత్తిని పెంచడం కంటే హెక్టారు విలువను అధికరింపజేయుట.

3. పేద రైతుల ఆసక్తిని కాపాడడం

వ్యవసాయదారులకు భూసంస్కరణలు, సంస్థాగత ఋణ సహాయాన్ని విస్తరించడం ద్వారా మధ్యవర్తులను నివారించి పేద మరియు ఉపాంత రైతుల సంక్షేమమును కాపాడుట.

4. వ్యవసాయ రంగాన్ని ఆధునీకరణ చేయడం

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ప్రవేశపెట్టడం మరియు హెచ్‌వైవి విత్తనాలు, ఎరువులు మొదలైన మెరుగైన వ్యవసాయ కారకాలను ఉపయోగించడం ద్వారా వ్యవసాయ రంగాన్ని ఆధునీకరించుట.

5. పర్యావరణ క్షీణత

భారత వ్యవసాయ విధానం యొక్క మరొక లక్ష్యం వ్యవసాయానికి సహజ ఆధారమైన పర్యావరణము క్షీణించుటకు గల కారణాలను తనిఖీ చేయడమును నిర్దేశించును.



పేదరికము : బహుముఖ పేదరిక సూచిక – పది సూచికలు.

10th_Economics_Unit 03.indd 329 27-01-2023 13:32:32

6. బ్యూరోక్రాటిక్ అడ్డంకులను తొలగించడం

రైతు సహకార సంఘాలు మరియు స్వయం సహాయక సంస్థలపై అధికారిక అడ్డంకులను తొలగించడం ఈ విధానం యొక్క మరొక లక్ష్యం. తద్వారా వారు స్వతంత్రంగా పనిచేయగలరు.

3.5 పేదరికము : బహుముఖ స్వభావము

బహుముఖ పేదరిక సూచిక (MPI) అనునది ఐక్యరాజ్యసమితి అభివృద్ధి కార్యక్రమము (UNDP) మరియు ఆక్స్‌ఫర్డ్ పేదరికం మరియు మానవ అభివృద్ధి పథకం (OPHI) మొదలగు వాటిచే 2010వ సంవత్సరమున ప్రారంభించబడినది. బహుముఖ పేదరిక సూచిక పేదరికమనునది ఒకే పరిమాణమునకు చెందినది కాదు, ఇది బహుముఖ పరిమాణములను కలిగి ఉన్నది అనే తత్వమును మూలాధారముగా కలది.

ఆరోగ్యము, విద్య, జీవన ప్రమాణము, ఆదాయము, సాధికారత, పని నాణ్యత మరియు హింసాత్మక ముప్పు మొదలగు పలు కారకములచే బహుముఖ పేదరికం ఏర్పడుచున్నది.

తమిళనాడు బహుముఖ పేదరిక సూచిక నివేదిక - 2018

గత దశాబ్దములలో పేదరిక తగ్గింపునందు తమిళనాడు గుర్తించదగిన అభివృద్ధిని సాధించినది. తమిళనాడు రాష్ట్ర జిల్లాలు, అధిక పేదరికపు జిల్లాలు (40% కన్నా ఎక్కువ జనాభా దారిద్ర రేఖ దిగువ ఉండడం), మిత పేదరికపు జిల్లాలు (30 నుండి 40 శాతం) మరియు స్వల్ప పేదరికపు జిల్లాలు (30 శాతం కన్నా తక్కువ) అను మూడు వర్గాలుగా వర్గీకరించబడినవి.

1994 వ సంవత్సరం తరువాత గ్రామ మరియు నగర ప్రాంతాల్లో పేదరికము అంచెలంచెలుగా తగ్గినది. భారతదేశ జనాభాతో పోల్చిన యెడల తమిళనాడు రాష్ట్రము పేదరికములో అతి తక్కువ శాతమును కలిగి ఉన్నది. 2005వ సంవత్సరం తరువాత పేదరికపు తగ్గింపులో తమిళనాడు ఇతర రాష్ట్రముల కన్నా ముందంజలో ఉండెను. 2014-2017 సం॥లలో పేదరికపు తగ్గింపు పథకములలో తమిళనాడు ముందంజలో ఉన్నది. ప్రస్తుతం భారతదేశము పేదరిక నిర్మూలనకు పలువిధములైన విధాన ప్రణాళికలను రూపొందించుచున్నది.

ఈ విధాన ప్రణాళికలు క్రమరీతిలో కొనసాగిన యెడల రాష్ట్రమునందలి పేదరికమును పూర్తిగా నిర్మూలించవచ్చును. తద్వారా, భవిష్యత్తులో తమిళనాడు భారతదేశమునందు ఒక ఆదర్శ రాష్ట్రంగా అవతరించగలదు.

తమిళనాడు యొక్క అధిక మరియు అల్ప పేదరిక స్థాయి (MPI) జిల్లాలు

అధిక పేదరిక జిల్లాలు	అల్ప పేదరిక జిల్లాలు
కాంచీపురం	ధర్మపురి
చెన్నై	పెరంబలూరు
కడలూరు	రామనాథపురం
కోయంబత్తూరు	విరుదునగర్
నాగపట్టణం	అరియలూరు

3.6 పౌష్టికాహారం మరియు ఆరోగ్య స్థాయి

పౌష్టికాహార స్థాయి

ఆహార భద్రతలో పోషకాహార భద్రత కూడా ఇమిడియున్నదని మనము ఇదివరకే చర్చించితిమి. ఆహార ఉత్పత్తిలో మన దేశం స్వయంసంవృద్ధిని సాధించినప్పటికీ, ప్రజల పౌష్టికాహారములో మాత్రము చెప్పుకోదగిన అభివృద్ధి చెందలేదు. 2015-2016 సంవత్సరంలో 27 శాతము గ్రామీణ ప్రాంత స్త్రీలు మరియు 16 శాతం నగర ప్రాంత స్త్రీలు (15 నుంచి 49 సం॥ మధ్య వయస్సు గల) పోషకాహార లోపం వలన లేదా శక్తి లోపం వలన బాధపడుతున్నట్లు జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే వెల్లడించింది.



తక్కువ బరువు గల పిల్లలు

2015-16 సం॥లో పునరుత్పత్తి వయస్సులో గల (15 నుంచి 49 వయస్సులోపల) గ్రామీణ మరియు నగరప్రాంత స్త్రీలలో సగ భాగం కన్నా ఎక్కువ మంది రక్తహీనతచే బాధింపబడిరి. అంతేగాక 60 శాతం గ్రామీణ బాలలు మరియు 56 శాతం నగర బాలలు (6 నుంచి 59 మాసముల వయస్సు గల) రక్తహీనతచే బాధింపడియుండిరి. 41 శాతం గ్రామీణ బాలలు మరియు 31 శాతం నగర బాలలు వారి వారి వయస్సుకు తగ్గట్లు ఎదుగుదలలో అభివృద్ధి చెందలేదు. "తక్కువ బరువు" అనునది పోషకాహార లోపం వలన ఏర్పడుచున్నది. భారతదేశమునందు 2015-16 వ సం॥లో సుమారు 20 శాతం (6 నుంచి 59 మాసముల వయస్సు గల) గ్రామీణ మరియు నగర బాలలు తక్కువ బరువుతో ఉన్నట్లు అంచనా వేయబడినది.

10th_Economics_Unit 03.indd 330 27-01-2023 13:32:33

తమిళనాడు-పౌష్టికాహారం మరియు ఆరోగ్య స్థితి

మానవ ఆరోగ్యం మరియు శ్రేయస్సులో పోషకాహారం ప్రధాన పాత్ర పోషించుచున్నది. జాతీయ స్థాయిలో అధిక ఆర్థిక వృద్ధి చెందినప్పటికీ, పోషకాహార స్థాయిల వంటి మానవ అభివృద్ధి సూచికలో పెరుగుదల ఆమోదయోగ్యముకానంత నెమ్మదిగా ఉన్నవి. అధిక సంఖ్యలో భారతీయ బాలలు శారీరక ఎదుగుదల లేకుండా కుంగిపోయివున్నారు. గణనీయమైన సంఖ్యలో భారతీయ బాలలు మరియు స్త్రీలు తక్కువ బరువు, రక్తహీనత మరియు సూక్ష్మపోషకముల లోపము వలన బాధింపబడుచున్నారు. ఈ సమస్యలను పరిష్కరించుటకు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వములు పలు విధములైన పౌష్టికాహార పథకములైన ఏకీకృత బాలల అభివృద్ధి సేవలు (ICDS), మధ్యాహ్న భోజన పథకము, పునరుత్పత్తి మరియు బాలల ఆరోగ్య పథకము మరియు జాతీయ గ్రామీణ ప్రాంత ఆరోగ్య సేవలు (RCH) వంటి పథకములలో గణనీయమైన వనరులను వెచ్చించుచున్నది. అయినప్పటికీ దేశములోని పోషకాహార సంబంధిత సమస్యలను తగ్గించుటకు ఈ ప్రయత్నములను సమర్థవంతం చేయడము ఎంతో అవసరం.

6 సం॥ లోపు గల బాలలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు మరియు కౌమార దశలోని స్త్రీలు మొదలగు వారి ఆరోగ్యము మరియు పోషకాహార స్థాయినందలి గుర్తించదగిన మార్పులు ఏర్పరుచుటలో తమిళనాడు ప్రభుత్వము తమ వార్షిక ఆర్థిక ప్రణాళికలలో కేటాయించిన వ్యయం దేశములోనే అత్యధికము. ICDS పథకము మరియు తమిళనాడులోని "పురచ్చితలైవర్ మధ్యాహ్న భోజనం" పథకము వంటివి దేశంలోని ఉన్నత పౌష్టికాహార పథకములలో ఒకటిగా పరిగణించబడుచున్నది.

తమిళనాడు ప్రభుత్వ పథకమైన "పోషకాహార లోపంలేని తమిళనాడు"అమలు కొరకు బహుళరంగ సంస్థలు సహాయపడుచున్నది. "అన్ని రకములైన పోషకాహార లోపములను ఉన్నత కార్యాచరణ కలిగిన దేశముల స్థితికి తగ్గించుట" వీటి ముఖ్య ఉద్దేశము. తమిళనాడులో ICDS పథకము 54,439 బాలల కేంద్రముల ద్వారా (49,499 అంగన్వాడి కేంద్రములు, 4940 చిన్న అంగన్వాడి కేంద్రముల 434 శిశు అభివృద్ధి వ ండలాల ద్వారా (గ్రామీణం 385, నగరం 47, గిరిజన 2) తమ కార్యాచరణను కొనసాగిస్తున్నది.

సుదూర ప్రాంతములకు స్థిరమైన విస్తరణ, అణగారిన సమూహముల భద్రత, అభివృద్ధి చేయబడిన కేటాయింపులు మరియు సేవల విస్తరణ మొదలగు వాటితో ఐసిడిఎస్ ప్రస్తుతము ప్రపంచంలో అతిపెద్ద పథకములలో ఒకటిగా పరిగణింపబడుచున్నది.

"పురచ్చితలైవర్ డాక్టర్ ఎం.జి.రామచంద్రన్" మధ్యాహ్న భోజన పథకము బాలల పోషకాహార లోపం తగ్గించుటకు, ప్రాథమిక పాఠశాలయందు విద్యార్థుల సంఖ్య పెంచుటకు, మధ్యంతరముగా వదిలి వెళ్ళు (PTMGRNMP) విద్యార్థుల సంఖ్య తగ్గించుటకు ఉద్దేశించబడినది. దేశములోని ఇతర రాష్ట్రములు తమిళనాడు యొక్క మార్గదర్శక ప్రయత్నముల ప్రకారము మధ్యాహ్న భోజన పథకములను రూపొందించినది.



ICDS పథకం

తమిళనాడులోని పౌష్టికాహార పథకాలు

1. పురట్చితలైవర్ ఎం.జి.ఆర్ పౌష్టికాహార పథకము
2. ప్రాథమిక విద్యకైన జాతీయ పౌష్టికాహార ఆదరణ పథకము
3. ఐసిడిఎస్ పథకాలు మరియు ప్రపంచ బ్యాంకు సహకారంతో రూపొందిన ఏకీకృత శిశు అభివృద్ధి సేవా పథకాలు (ICDS).
4. ప్రధానమంత్రి గ్రామోదయ యోజన పథకము (PMGYS).
5. తమిళనాడు ఏకీకృత పౌష్టికాహార పథకము
6. మధ్యాహ్న – భోజన పథకము (Mid-Day Meal Programme).



మధ్యాహ్న భోజన పథకము

10th_Economics_Unit 03.indd 331 27-01-2023 13:32:33

తమిళనాడులో కొనసాగుతున్న ముఖ్య పథకములు

1. Dr. ముత్తులక్ష్మిరెడ్డి ప్రసూతి ప్రయోజన పథకం క్రింద పేద గర్భిణీ స్త్రీలకు ప్రసవ సమయంలో ఆర్థిక సహాయంగా రూపాయలు 12000 /-లను ప్రభుత్వము అందించుచున్నది.
2. ముఖ్యమంత్రి సమగ్ర ఆరోగ్య బీమా పథకం 2011-12 ద్వారా అందరికీ ఉచిత ఆరోగ్య మరియు శస్త్రచికిత్స సేవలు పొంద గల అవకాశాలు కల్పించబడెను.
3. తమిళనాడు హెల్త్ సిస్టమ్ పథకము (TNHSP) ఉచిత ఆంబులెన్స్ సేవలను ప్రారంభించినది. (108 అత్యవసర ఆంబులెన్స్ సేవ)
4. పాఠశాల ఆరోగ్య కార్యక్రమము ప్రభుత్వ మరియు ప్రభుత్వ ఆర్థిక సహాయముతో నడుచు పాఠశాలల్లో అభ్యసించు విద్యార్థులందరికీ సమగ్ర ఆరోగ్య సంరక్షణను అందించుటకు తోడ్పడుచున్నది.
5. జాతీయ కుష్ఠురోగ నివారణ (National Leprosy Eradication) నిర్మూలన కార్యక్రమము ద్వారా కుష్ఠురోగులు గుర్తించబడి వారికి క్రమబద్ధమైన ఉచిత చికిత్స అందింపబడుచున్నది.



పాఠశాల ఆరోగ్య కార్యక్రమము

సారాంశము

- ఆహార లభ్యత, ఆహార ప్రాప్యత మరియు ఆహార శోషణం మొదలగు మూడు ప్రాథమిక అంశములతో ఆహారము మరియు పోషకాహార భద్రత అనుపదము విస్తృతం చేయబడినది.
- హరిత విప్లవం ఆహారధాన్యాల ఉత్పత్తిలో స్వయం సమృద్ధికి మార్గమును సుగమం చేసినది.
- జాతీయ ఆహార భద్రతా చట్టం (**NFSA**), 2013 సంవత్సరంలో పార్లమెంటుచే ఆమోదించబడినది.
- వ్యవసాయ వస్తువుల ఎగుమతుల ఆధారంగా క్రొత్త వ్యవసాయ విధానమును 2018 సం॥లో కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.
- మానవ వనరుల అభివృద్ధిలో ఆరోగ్యము ముఖ్య పాత్ర పోషించును.

A-Z పదకోశము

Availability	That which can be used, attainable	లభ్యత
Accessibility	Right to enter	ప్రాప్యత / అందుబాటు
Affordability	Ability to be afforded	భరించగలుగు
Sufficient	Enough	చాలినంత
Purchasing power	The financial ability to buy produce	కొనుగోలు సామర్థ్యం
Productivity	Power of producing	ఉత్పత్తి సామర్థ్యం
Degradation	To reduce to a lower rank	విలువ క్షీణించడం
Unidimensional	Having one direction	ఏకదిశను కలిగి ఉండడం
Malnourished	Lack of proper nutrition	పోషకాహారలోపం

10th_Economics_Unit 03.indd 332 27-01-2023 13:32:33

మూల్యాంకనము

1F3MQ

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము

1. బఫర్ స్టాక్ అనునది ఆహార ధాన్యాలైన వరి, గోధుమలను _____ ద్వారా ప్రభుత్వమే సేకరించుట అగును.
   అ) భారతీయ ఆహార సంస్థ (FCI)
   ఆ) వినియోగదారుల సహకార సంఘము
   ఇ) ICICI
   ఈ) IFCI

2. క్రింది వాటిలో ఏది సరైనది?
   i) HYV – అధిక దిగుబడినిచ్చు వంగడాలు
   ii) MSP – కనీస మద్దతు ధర
   iii) PDS – ప్రజాపంపిణీ వ్యవస్థ
   iv) FCI – భారతీయ ఆహార సంస్థ
   అ) i మరియు ii సరియైనది
   ఆ) iii మరియు iv సరియైనది
   ఇ) ii మరియు iii సరియైనది
   ఈ) పైవన్నియూ సరియైనవి.

3. _____ ప్రజా చట్టమైన 480 ద్వారా సహాయ చర్యలను విస్తృతపరచెను.
   అ) అమెరికా సంయుక్త రాష్ట్రములు
   ఆ) భారతదేశం
   ఇ) సింగపూర్ ఈ) ఇంగ్లాండు

4. భారతదేశములో ఆవిర్భవించిన _____ విప్లవం ఆహార ధాన్యాల ఉత్పత్తిలో స్వయంసంవృద్ధిని సాధించుటకు దారితీసింది.
   అ) నీలి విప్లవము ఆ) శ్వేత విప్లవము
   ఇ) హరిత విప్లవము ఈ) బూడిద వర్ణ విప్లవము

5. అంతర్జాతీయ ప్రజా పంపిణీ వ్యవస్థను ఆమోదించిన ఒకే రాష్ట్రము _____
   అ) కేరళ ఆ) ఆంధ్రప్రదేశ్
   ఇ) తమిళనాడు ఈ) కర్ణాటక

6. _____ అనునది శారీరక ఆరోగ్యము మరియు అభివృద్ధికి అవసరమైన ఆహారమును ఇచ్చు లేదా పొందు కృత్యమగును.
   అ) ఆరోగ్యం ఆ) పోషకాహారం
   ఇ) పారిశుధ్యము ఈ) భద్రత

II. ఖాళీలను పూరింపుము

1. _____ అనునది పౌష్టికాహార లోపమును సూచించు ఒక ముఖ్యమైన సూచిక.
2. _____ సంవత్సరంలో జాతీయ ఆహార భద్రతా చట్టము భారత పార్లమెంటుచే ఆమోదించబడెను
3. సామాన్య ప్రజలకు కనీసమైన ధరలలో నాణ్యత గల వస్తువులను వినియోగించుటలో _____ ముఖ్యపాత్ర వహిస్తున్నది.

III. జతపరుచుము

1. వినియోగదారుల సహకార సంఘము	–	రాయితీ ధరలు
2. ప్రజా పంపిణీ వ్యవస్థ	–	2013
3. UNDP	–	నాణ్యమైన వస్తువులు వినియోగం
4. జాతీయ ఆహార భద్రతా చట్టము	–	ఐక్యరాజ్యసమితి అభివృద్ధి పథకము

IV. సరైన కథనమును ఎన్నుకొనుము.

1. **కథనము:** కొనుగోలు శక్తి పెరిగినచో, ధరలు తగ్గుచున్నవి మరియు దీనికి విపర్యయము (Vice Versa).
   కారణము: వస్తువుల ఉత్పత్తి తగ్గి ధరలు అధికమగుట వలన కొనుగోలు సామర్థ్యం బాధించబడుతున్నది.
   అ) కథనము సరి, కారణము సరికాదు.
   ఆ) కథనము మరియు కారణము సరి కాదు.
   ఇ) కథనము సరైనది, కాని కారణము దానికి సరైన వివరణ కాదు.
   ఈ) కథనము సరియైనది కారణము కథనమునకు సరియైన వివరణముగా ఉన్నది.

V. క్లుప్తముగా సమాధానము వ్రాయుము.

1. FAO ప్రకారము ఆహార భద్రతను నిర్వచించుము.
2. ఆహారము మరియు పోషకాహార భద్రత యొక్క మూడు ప్రాతిపదిక అంశాలు ఏవి?
3. హరిత విప్లవములో FCI (Food Corporation of India) యొక్క పాత్ర ఏమిటి?
4. హరిత విప్లవ ప్రభావములు ఏవి?
5. తమిళనాడులోని పౌష్టికాహార పథకాలను తెల్పుము.

10th_Economics_Unit 03.indd 333 27-01-2023 13:32:33

VI. విపులముగా సమాధానం వ్రాయుము.

1. హరిత విప్లవం ఎందుకు ఏర్పడినది? వివరింపుము.
2. కనీస మద్దతు ధరను వివరింపుము.
3. ప్రజా పంపిణీ వ్యవస్థను గురించి వివరింపుము.
4. కొనుగోలు శక్తిని ప్రభావితం చేయు కారకములను వివరింపుము.
5. భారతదేశ నూతన వ్యవసాయ విధానం యొక్క ముఖ్య ఉద్దేశములను క్లుప్తముగా వ్రాయుము.

VII. కృత్యము మరియు పథకము

1. సమీపంలోని ఉళవర్ సందై (రైతుబజార్)ను సందర్శించి మార్కెట్ కార్యకలాపములను గూర్చి విషయాలను సేకరింపుము.
2. మీకు దగ్గరలోని ఆరోగ్య కేంద్రం సేవలను గురించిన విషయాలను సేకరింపుము.



పరిశీలనా గ్రంథాలు

1. Dr. S. Sankaran, *Indian Economy*, India.
2. Ministry of Agriculture & Farmers Welfare. Annual report 2016–17.
3. Nutrition & Food Security. UN India.
4. *Pratiyogita Darpan*–Indian Economy.
5. Economic Survey 2017–18.
6. *The Gazette of India*–"The National Food Security Act 2013".



అంతర్జాల వనరులు

1. www.agricoop.nic.in
2. www.fci.gov.in
3. www.statistics.com



అంతర్జాల కృత్యము

ఆహార భద్రత మరియు పౌష్టికాహారం

సోపానాలు

- URL లేదా OR Code సంకేతం ఉపయోగించి అంతర్జాల పుటకు వెళ్ళుము.
- ఎడమ వైపు గల 'మెనూ'పై క్లిక్ చేసి ఆహార భద్రత, ప్రస్తుత మార్కెటింగ్ వ్యవస్థ, ఆహార ధాన్యాల కనీస మద్ధతు ధర వంటి విషయాలను అధ్యయనం చేయుటకు వీలగును.
- ఉదాహరకణకు, వరి యొక్క కనీస మద్ధతు ధరపై క్లిక్ చేయుము. సంవత్సరాల వారీగా వరి, గోధుమ మరియు తృణ ధాన్యాల కనీస మద్ధతు ధరలను చూడవచ్చును.
- ఇదేవిధంగా, ప్రాంతాలవారీగా ధాన్యసేకరణ వివరాలను కూడా తెలుసుకోవచ్చును.

అంతర్జాల URL:
http://fci.gov.in/procurements.php?view=51

10th_Economics_Unit 03.indd 334 27-01-2023 13:32:33

అధ్యాయము - 4

ప్రభుత్వము మరియు పన్నులు



అభ్యసన లక్ష్యాలు

- అభివృద్ధి పథకములు మరియ ప్రభుత్వము యొక్క పాత్రను గురించి అర్థము చేసుకొనుట
- పన్ను మరియు పన్ను రకాలను గురించి తెలుసుకొనుట
- పన్ను ఎలా విధించబడునని అధ్యయనం చేయుట
- పన్ను మరియు పన్ను ఎగవేత మధ్య గల వ్యత్యాసాలను తెలుసుకొనుట.
- నల్లధనం మరియు ఇతర రుసుము చెల్లింపుల మధ్య వ్యత్యాసమును తెలుసుకొనుట
- పన్నులు మరియు దాని అభివృద్ధిని గురించి అర్థము చేసుకొనుట

IBW10

పరిచయము

ఒక దేశమును ఆర్థికముగా అభివృద్ధి పరుచుటకు ప్రభుత్వము పన్నులను విధించును. ప్రభుత్వము యొక్క ఆదాయము ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నులపై ఆధారపడియుండును. ప్రత్యక్ష పన్నులు ఒకరి వ్యక్తిగత ఆదాయముపై మరియు పరోక్ష పన్ను వస్తువులు మరియు సేవలపై విధించబడును. దీని ద్వారా ప్రభుత్వము నిధి ఆధారములను సేకరించును.

4.1 అభివృద్ధి పథకములయందు ప్రభుత్వము యొక్క పాత్ర

1. రక్షణ

శత్రువులు బారి నుండి ప్రజలను కాపాడుటయే సైన్యము యొక్క ముఖ్యమైన విధిగా పరిగణింపబడుచున్నది. రక్షణశాఖయందు సైనిక దళము, నౌకా దళము మరియు వైమానిక దళము అను మూడు విభాగములు ఉండుట మనకు తెలిసినదే. రక్షణ దళమును ఏర్పరుచుట మరియు నిర్వహించుట కేంద్రప్రభుత్వము యొక్క కర్తవ్యమగును.

2. విదేశాంగ విధానము:

ఆధునిక ప్రపంచములో మనము అన్ని ప్రపంచదేశములతో స్నేహ సంబంధములు కలిగియుండుట చాలా ఆవశ్యకమైనది. ప్రపంచశాంతిని కాపాడుటకు భారతదేశము ప్రతిజ్ఞ చేపట్టియున్నది. ఎగుమతులు, దిగుమతులు, పెట్టుబడి మరియు శ్రమను పంచుకొనుట ద్వారా మనము మంచి ఆర్థిక సంబంధములను కొనసాగించవచ్చును. ఈ సేవను కేంద్రప్రభుత్వము నిర్వహించును.

3. కాలక్రమానుగత ఎన్నికల నిర్వహణ

కేంద్ర ప్రభుత్వము చట్టములను, నిర్వాహక వ్యవస్థను (సంఘములు) ఏర్పరచి, కేంద్ర మరియు రాష్ట్ర శాసన సభలకు ఎన్నికలను జరుపుచున్నది. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వములు స్థానిక సంస్థలకు ఎన్నికలను జరుపుచున్నవి. భారతదేశము ఒక ప్రజాస్వామ్య దేశము మనము పార్లమెంటుకు మరియు రాష్ట్ర శాసన సభలకు ప్రతినిధులను ఎన్నుకొనుచున్నాము.

4. శాంతి భద్రతల పరిరక్షణ

కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వములు మన హక్కులు, ఆస్తులను కాపాడుటకు, మన ఆర్థిక మరియు సాంఘిక వ్యవస్థను క్రమపరుచుటకు అనేక విదములైన చట్టములను రూపొందించుచున్నవి. కేంద్ర ప్రభుత్వము కేంద్ర మరియు రాష్ట్ర మరియు ప్రాంతీయ స్థాయిలోని సమస్యలను పరిష్కరించుట కొరకు ఒక విశిష్ట న్యాయవ్యవస్థను

10th_Economics_Unit 04.indd 335 27-01-2023 13:35:18

ఏర్పరచియున్నది. అదేవిధంగా ఆయా రాష్ట్రములలో రక్షణశాఖను నిర్వహించు బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వములు చేపట్టుచున్నవి.

5. ప్రజా పరిపాలన మరియు ప్రజావస్తువుల సదుపాయం

ప్రభుత్వము సాధారణంగా వివిధ విభాగాల ద్వారా ఆర్థిక మరియు సాంఘిక వ్యవస్థలను నిర్వహించుచున్నది. ఉదాహరణము: రెవెన్యూ విభాగం, పాఠశాలలు, వైద్యశాలలు, గ్రామీణ అభివృద్ధి మరియు పట్టణ అభివృద్ధి మొదలగునవి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములకు చెందిన విభాగాల జాబితా ప్రజాక్షేత్రములో అందుబాటులో ఉన్నది. స్థానిక ప్రభుత్వములు స్థానిక రహదారులను నిర్మించుట, మురికినీటి కాలువలు, త్రాగునీరు, చెత్తను సేకరించుట మరియు తొలగించుట వంటి సౌకర్యములను అందించుచున్నవి.

6. ఆదాయ పునర్విభజన మరియు పేదరిక నిర్మూలన

వివిధ అభివృద్ధి కార్యకలాపములకు నిధులను అందించడానికి ప్రభుత్వములు అనేక రకములైన పన్నులను వసూలుచేయును. అధిక ఆదాయము ఉన్నవారు పేదలకంటే ఎక్కువగా పన్నులను ప్రభుత్వమునకు చెల్లించువిధముగా పన్నులు వసూలు చేయబడును. కొన్నిప్రాథమిక అవసరములైన ఆహారము, నివాసము, వస్త్రములు, విద్య, ఆరోగ్య సంరక్షణ మరియు నెలసరి ఆదాయము వంటివి పేదలకు ఆందించడానికి ప్రభుత్వము నిధులను ఖర్చుచేయుచున్నది. ఈవిధంగా ప్రభుత్వము పన్నులను వసూలు చేసి పేదలకు పునర్విభజన చేయుట ద్వారా పేదరికమును నిర్మూలించుటకు పలు చర్యలను చేపట్టుచున్నది.

7. ఆర్థిక వ్యవస్థను నియంత్రించుట

కేంద్ర ప్రభుత్వము డబ్బు సరఫరా, వడ్డి రేట్లు, ద్రవ్యోల్బణం మరియు విదేశి మారక ద్రవ్యాన్ని రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ద్వారా నియంత్రించుచున్నది. ఈ రేట్లలో జరుగు తీవ్ర హెచ్చుతగ్గులను తొలగించడమే ఈ బ్యాంకు యొక్క ప్రధానలక్ష్యం. సెక్యూరిటీస్ ఎక్సేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా (SEBI) మరియు కాంపిటీషన్ కమీషన్ ఆఫ్ ఇండియా వంటి ఇతర సంస్థల ద్వారా కేంద్ర ప్రభుత్వము ఆర్థిక వ్యవస్థను నియంత్రించుచున్నది. భారతదేశములో ఉన్న అన్ని ప్రభుత్వములు ప్రభుత్వ రంగ పరిశ్రమలను ఏర్పరచి, తద్వారా అత్యవసరమైన వస్తువులు మరియు సేవలను ప్రజలకు అందుబాటు ధరలలో అందించుచున్నవి.

పన్ను వ్యవస్థ

అన్ని రకములైన పన్నులలోను కొన్ని అనుకూలతలు మరియు ప్రతికూలతలు ఉండును. కాబట్టి మనము కలిగియున్న పన్ను వ్యవస్థ అనేక రకములైన పన్నుల సమీకరణమగును. ఆడమ్‌స్మిత్ మొదలుకొని చాలామంది ఆర్థికవేత్తలు పన్ను నియమావళిని జాబితా పరచియున్నారు. వాటిలో కొన్ని సాధారణమైన నియమాలను గుర్తుచేసుకోవడం ముఖ్యమగును.

1. సమాన నియమావళి (Canon of equity) : పన్ను ఒక తప్పనిసరి చెల్లింపు, అందువలన పన్ను విధానముల రూపకల్పనలో సమానత్వమే ప్రధాన సూత్రము. సమాన పన్ను నియమావళి ప్రకారం ధనికులు పేదలకంటే అధిక పన్నులు ప్రభుత్వమునకు చెల్లించవలయును. ఎందుకనగా ధనవంతులకు పేదవారికంటే ఎక్కువ పన్నులను చెల్లించు స్థోమత ఉండును.

2. వాస్తవిక నియమావళి (Canon of Certainty) : ప్రతి పన్ను చెల్లింపుదారుడు ఒక సంవత్సరంలో ప్రభుత్వానికి ఎంత పన్ను చెల్లించవలయునని లెక్కించుటకు, ప్రభుత్వము పన్ను విధానమును ముందుగానే ప్రకటించవలయును.

3. ఆర్థిక మరియు సౌలభ్య నియమావళి (Canons of Economy and Convenience) : పన్ను సరళంగా ఉంటే పన్ను వసూలు చేయుటకు అగు ఖర్చు చాలా తక్కువగా నుండును. (పన్ను చెల్లింపుదారుల ఖర్చు + పన్ను వసూలు చేయువారి ఖర్చు) అంతేకాక పన్ను చెల్లించుటకు తగినంత డబ్బు వచ్చినప్పుడు ఒక వ్యక్తి నుండి పన్నులు వసూలు చేయవలెను. దీనిని సౌలభ్య నియమావళి అని అంటారు. పన్ను వసూలు ఖర్చును సౌలభ్య పన్ను తగ్గించును.

4. ఉత్పాదకత మరియు స్థితిస్థాపకత నియమావళి (Canons of Productivity and Elasticity) : ప్రభుత్వం తగినంత పన్ను ఆదాయాన్ని పొందగల పన్నులను ఎన్నుకొనవలెను. మరోవిధంగా చెప్పాలంటే ప్రభుత్వం ఎక్కువ పన్నులకు బదులుగా అధిక ఆదాయాన్ని పొందగల కొన్ని పన్నులను ఎన్నుకోవాలి. ఇదియే ఉత్పాదకత నియమమగును. ప్రజలు తమ ఆదాయానికి తగిన విధంగా పన్నులను చెల్లించెదరు. అందువలన ప్రజల ఆదాయం పెరిగినచో ప్రజలు తమకు తాముగా ఎక్కువ ఆదాయ పన్నును చెల్లించు విధముగా పన్ను వ్యవస్థను రూపొందించవలయును. దీనిని స్థితిస్థాపకత నియమావళి అంటారు.

10th_Economics_Unit 04.indd 336 27-01-2023 13:35:18

4.2 పన్ను (Tax)



"పన్ను" అను పదము "పన్ను విధింపు" (taxation) అను పదము నుండి ఉద్భవించినది. పన్ను అనగా ఒక అంచనా.

పన్ను విధింపు అనునది ప్రభుత్వము తన ఖర్చుల కొరకు ప్రజలపై, పెద్ద పెద్ద సంస్థలపై పన్నులను విధించి ఆదాయమును సమకూర్చుకొనెడి ఒక విధానమగును. ప్రభుత్వ యంత్రాంగం సహాయంతో పన్నుల మూలంగా ఆదాయమును సేకరించుట, పన్ను విధింపు యొక్క ముఖ్య ఉద్దేశము. పన్ను విధింపు అనునది "సంక్షేమ ప్రభుత్వం" అను భావన ఆధారంగా పనిచేయును.

పన్నులు అనునది ఎటువంటి ప్రతిఫలాన్ని ఆశించకుండా తప్పనిసరిగా ప్రభుత్వమునకు ప్రత్యక్షముగా చెల్లించు నగదు చెల్లింపులు అగును. ప్రొఫెసర్ సెలిగ్‌మెన్ (Seligman) ప్రకారంగా "పన్ను" అనునది ఒక పౌరుడు ప్రభుత్వమునకు తప్పనిసరి అందించెడి సహకారం అగును. ప్రభుత్వము నుండి ఎటువంటి ప్రత్యేక ప్రతిఫలాన్ని ఆశించకుండా తప్పనిసరిగా చెల్లించునదే 'పన్ను'.

పన్నులు ఎందుకు విధించబడును?

పూర్వకాలము నుండి రాష్ట్రము మరియు వాటి క్రియాత్మక సమానమైన పలువిధమైన విధులను నిర్వహించడానికి పన్నులు ద్వారా సేకరించిన డబ్బును ఉపయోగించిరి. వీటిలో కొన్ని ఆర్థిక మౌళిక సదుపాయాల ఖర్చులు, (రవాణా, పారిశుధ్యం, ప్రజాభద్రత, విద్య, ఆరోగ్య సంరక్షణ) సైనిక, వైజ్ఞానిక పరిశోధనలు, సాంస్కృతిక కళలు, ప్రజాసేవలు, ప్రజా భీమా పథకములు మరియు ప్రభుత్వ కార్యకలాపములు మొదలగునవి అగును. పన్నులను పెంచడానికైన ప్రభుత్వము యొక్క సామర్థ్యము ఆర్థిక సామర్థ్యము అని పిలువబడుచున్నది.

పన్నుల ఆదాయము కన్నా ఖర్చులు అధికమైనప్పుడు, ఒక ప్రభుత్వము అప్పుల పాలగును. పన్నులలో కొంత భాగాన్ని గత అప్పులను తీర్చుటకు ఉపయోగించవచ్చును.

మీకు తెలుసా?

భారతదేశములో పన్ను విధింపు అనునది మనుస్మృతి మరియు అర్థశాస్త్రము కాలము నుండి పాటించబడుచున్నది. ప్రస్తుత భారత పన్ను వ్యవస్థ ప్రాచీన కాలపు పన్ను వ్యవస్థపై ఆధారపడియున్నది.

ప్రభుత్వములు సంక్షేమ నిధి మరియు ప్రజాసేవలకు నిధులను సమకూర్చుటకు కూడా పన్నులను ఉపయోగించును. ఈ సేవలలో విద్య, వృద్ధాప్య పింఛనులు, నిరుద్యోగభృతి మరియు ప్రజారవాణాలు ఉన్నాయి. శక్తి వనరులు, నీరు మరియు వ్యర్థ పదార్థాల నిర్వహణ కూడా సాధారణ ప్రజావినియోగములు అగును.

4.3 పన్నుల రకములు

ప్రత్యక్ష పన్నులు

ప్రత్యక్ష పన్ను అనునది ఒక వ్యక్తి లేదా సంస్థపై ప్రత్యక్షముగా విధించబడునది అగును. ఈ పన్ను భారమును ఇతరులకు మార్చలేము. ప్రొ॥ జె. యస్.మిల్ ప్రకారం ప్రత్యక్ష పన్ను అనునది ఎవరిపై పన్ను విధించబడునో వారే ఆ పన్నును చెల్లించునది అగును. పన్ను చెల్లించువారే పన్ను భారాన్ని భరించవలయును. కొన్ని ప్రత్యక్ష పన్నులు: ఆదాయపు పన్ను, ఆస్తి పన్ను మరియు కార్పొరేట్ పన్ను.

మీకు తెలుసా?

భారతదేశములో మొట్టమొదటగా ఆదాయపు పన్ను 1860వ సం॥లో సర్.జేమ్స్ విల్సన్‌చే పరిచయం చేయబడినది. 1857 వ సం॥ గొప్ప తిరుగుబాటు వలన ప్రభుత్వానికి ఏర్పడిన నష్టాన్ని భర్తీచేయుటకు ప్రభుత్వముచే రూపొందించబడిన విధానమే పన్ను విధానము.

ఆదాయపు పన్ను

ఆదాయపు పన్ను భారతదేశములో విధించబడుచున్న ప్రత్యక్ష పన్నులలో అతి ముఖ్యమైన పన్ను అగును. ఇది వ్యక్తిగత ఆదాయం ఆధారంగా ప్రత్యక్షముగా విధించబడును. ఈ పన్ను రేటు ఆదాయ స్థాయిని బట్టి మారుచుండును.

> విద్యార్థులను ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఆదాయ పన్ను శాఖ యొక్క పన్నుల నివేదికను అంతర్జాలంలో పరిశీలించి తెలుసుకోమని ప్రోత్సహించాలి.

కార్పొరేట్ పన్ను

తమ సంస్థలో భాగస్వామ్యాన్ని కలిగియుండి ప్రత్యేక సంస్థలుగా పనిచేస్తున్న సంస్థల నుండి కార్పొరేట్ సంస్థలు కార్పొరేట్ పన్నును వసూలుచేస్తాయి. భారతదేశములో ఉన్న మూలధన ఆస్తుల అమ్మకము ద్వారా పొందు వడ్డీ మరియు సాంకేతిక సేవల రుసుములు మరియు డివిడెంట్లుపై ఈ పన్నులు విధించబడును.

10th_Economics_Unit 04.indd 337 27-01-2023 13:35:18

భారతదేశంలో కార్పొరేట్ సంస్థలపై విధించబడు పన్నులు:

ఆదాయము	భారతీయ సంస్థలకు	విదేశీ సంస్థలకు
₹ 50 కోట్ల కంటే తక్కువ	25%	40%
₹ 50 కోట్ల కంటే ఎక్కువ	30%	40%

ఆస్తి పన్ను (సంపద పన్ను)

సంపద పన్ను అనునది తన ఆస్తుల నుండి పొందిన ఆదాయ ప్రయోజనాలపై యజమానికి విధించబడు పన్ను అగును. ప్రతి సంవత్సరము మార్కెట్టు విలువను ఆధారంగా చేసుకొని పన్ను విధించబడును. ఈ పన్ను వ్యక్తులు మరియు సంస్థలపై విధించబడును.

భారతదేశమునందు మూడంచెల విధానములో ప్రభుత్వం పన్నులను వసూలు చేయును. భారతదేశములో దాదాపు అన్ని ప్రత్యక్ష పన్నులను కేంద్రప్రభుత్వము వసూలు చేయును. వస్తువులు మరియు సేవలపై విధించబడు పన్నులు కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వములు వసూలు చేయును. ఆస్తులపై విధించబడు పన్నులను స్థానిక ప్రభుత్వం వసూలు చేయును.

భారతదేశములో ప్రత్యక్ష పన్నుల కంటే పరోక్ష పన్నుల ద్వారా అధిక ఆదాయం లభించుచున్నది. ఎక్సైజు పన్ను మరియు వస్తు సేవల పన్ను (GST) అనునవి భారతదేశములో విధించబడు ప్రధానమైన పరోక్ష పన్నులు.

పరోక్ష పన్నులు

ఒకరి మీద విధించబడిన పన్ను భారాన్ని ఇతరులకు మార్చగలిగితే, అది పరోక్ష పన్ను అగును. పన్ను విధించబడినవారు ఒకరైతే పన్ను భారాన్ని భరించేవారు వేరొకరు. కాబట్టి పరోక్ష పన్నుల విషయంలో పన్ను చెల్లింపుదారుడు పన్ను విధించబడ్డవారు కాదు.

స్టాంప్ డ్యూటీ, వినోదపు పన్ను, ఎక్సైజు పన్ను మరియు వస్తు సేవల పన్ను అనునవి పరోక్ష పన్నులకు ఉదాహరణలు.

ముద్రా శుల్కం (స్టాంపు డ్యూటీ)

స్టాంపు డ్యూటీ అనునది వివాహముల నమోదు, ఆస్తి విక్రయానికి సంబంధించిన విక్రయ పత్రాలు మరియు నమోదు పత్రాలు, ఒప్పంద పత్రాలు మొదలగు ప్రభుత్వ ముద్రిత పత్రాలపై విధింపబడు పన్ను అగును.

వినోదపు పన్ను (Entertainment tax)

వినోదమును అందించెడి అన్ని రకాల వనరులు లేదా కార్యకలాపములపై ప్రభుత్వముచే విధించబడు పన్నును వినోదపు పన్ను అంటారు. ఉదాహరణము: సినిమా టికెట్లపై విధించబడు పన్ను, ఉద్యానవనాలు, వస్తు ప్రదర్శనలు, క్రీడా మైదానాలు మరియు క్రీడా కార్యకలాపాలపై విధింపబడు పన్ను మొదలగునవి.

ఎక్సైజు పన్ను

సుంకపు పన్ను అనునది విక్రయ వస్తువులపై కాకుండా, ఉత్పత్తి ప్రక్రియలో ఉన్న అన్ని వస్తువులపై విధించబడు పన్ను అగును. ఈ పన్ను సాధారణముగా అమ్మకపు పన్ను వంటి పరోక్ష పన్నులతోపాటు అదనంగా విధించబడును.

వస్తు సేవల పన్ను (GST)

వస్తు సేవల పన్ను అనునది పరోక్ష పన్నులలో ఒకటి. ఈ పన్ను విధింపు చట్టము భారత పార్లమెంటులో 2017 మార్చి 29వ తేదిన ఆమోదించబడినది. 2017 జూలై 1

వస్తు సేవల పన్ను అమరిక (GST)

రాష్ట్ర వస్తు సేవల పన్ను (SGST): (రాష్ట్రము లోపల)
విలువ ఆధారిత పన్ను (VAT): అమ్మక పన్ను, కొనుగోలు పన్ను, వినోద పన్ను, విలాస పన్ను, లాటరీ పన్ను మరియు రాష్ట్ర అదనపు సుంకము మరియు రుసుములు.
కేంద్ర వస్తు సేవల పన్ను (CGST): కేంద్ర సుంకపు పన్ను, సేవా పన్ను, వ్యతిరేక పన్ను, అదనపు సుంకములు మరియు విద్యా రుసుములు (ఉన్నత మరియు మహోన్నత విద్యా రుసుములు
సంఘటిత వస్తు సేవల పన్ను (IGST) (రాష్ట్రాల మధ్య): ఇందులో నాలుగు రకాల ముఖ్యమైన జి.ఎస్.టి పన్ను రేట్లు ఉంటాయి. అవి: 5%, 12%, 18% మరియు 28% కూరగాయలు మరియు ఆహార ధాన్యాలు వంటి నిత్యావసర వస్తువులకు IGST పన్ను నుండి మినహాయింపు ఇవ్వబడినది.

10th_Economics_Unit 04.indd 338 27-01-2023 13:35:19

నుండి అమలులోకి వచ్చినది. ఒకే దేశం, ఒకే మార్కెట్టు, ఒకే పన్ను అనునది దీని యొక్క ప్రధాన లక్ష్యము.



1954వ సం॥ మొట్టమొదటగా ఫ్రాన్స్ దేశము వస్తు సేవల పన్నును అమలు పరచినది.

4.4 పన్నులు ఏ విధంగా విధించబడును?

క్రమానుగత ప్రగతిశీల పన్ను, నిష్పత్తి పన్ను మరియు తిరోగమన పన్ను అను విధానములలో ప్రభుత్వము పన్నులను విధించుచున్నాయి.

ప్రగతిశీల పన్ను విధానము

ప్రగతిశీల పన్ను విధానములో పన్ను మూలాధారము పెరిగినచో (గుణకము), పన్ను విధింపు రేటు (గుణ్యము) పెరుగును. పన్ను మూలాధారమును పన్ను రేటుతో గుణించడం ద్వారా చెల్లించవలసిన పన్ను మొత్తమును లెక్కింపవచ్చును. ప్రగతిశీల పన్ను విధానములో గుణ్యము (ఆదాయం) అధికరించును. ఆదాయము పెరిగినప్పుడు పన్ను రేటు కూడా పెరుగుటను "ప్రగతిశీల పన్ను" అని అంటారు.

ఉదాహరణము:

పన్ను మూలాధారము	పన్ను రేటు	మొత్తము పన్ను
₹10,000	10%	₹1000
₹20,000	15%	₹3000
₹30,000	25%	₹7500

నిష్పత్తి పన్ను విధానము (Proportionate taxes)

ఒక నిర్ణీత నిష్పత్తిలో వస్తువులు మరియు సేవలకు విధించు పన్నును 'నిష్పత్తి పన్ను' అంటారు. పన్ను చెల్లింపుదారుడు తన ఆదాయమునకు అదే నిష్పత్తిలో పన్ను చెల్లింపు భాగస్వామ్యమును అందించును.

ఉదాహరణము:

పన్ను మూలాధారము	పన్ను రేటు	మొత్తము పన్ను
₹10,000	10%	₹1000
₹20,000	10%	₹2000
₹30,000	10%	₹3000

తిరోగామి పన్ను (Regressive Taxes)

తిరోగామి పన్ను అనునది అధిక ఆదాయమును పొందు ప్రజలకంటే, తక్కువ ఆదాయము పొందు ప్రజలపై ఎక్కువ పన్ను రేటును విధించుట అగును. ఇది ప్రగతిశీల పన్ను విధానానికి పూర్తిగా విరుద్ధమైన విధానము.

ప్రగతిశీల పన్ను	నిష్పత్తి పన్ను	తిరోగామి పన్ను
ఆదాయము అధికరించును	పన్ను కూడా అధికరించును	ఉదా॥ ఆదాయపు పన్ను
ఆదాయము అధికరించును	పన్ను తగ్గును	ఉదా॥ కార్పొరేట్ పన్ను
ఆదాయము మారును	ఎల్లప్పుడు ఒకేరకమైన పన్ను	ఉదా॥ అమ్మకాల పన్ను

4.5 నల్ల ధనము (Black Money)

నల్ల ధనము

నల్ల ధనము అనగా అక్రమంగా సంపాదించిన ఆదాయం మరియు పన్ను ఎగవేత చేయబడిన ఆదాయమగును. పన్ను నిర్వాహకుల వద్ద దాచబడిన, ఆదాయ లెక్కలలో చూపబడని డబ్బును నల్లధనం అంటారు.



నల్లధనము ఏర్పడుటకు కారణములు

1. వస్తువుల కొరత
2. వ్యాపార అనుమతి పొందు విధానము
3. పారిశ్రామిక రంగము యొక్క సహకారము
4. అక్రమ రవాణా (స్మగ్లింగ్)
5. పన్ను అమరిక (Tax structure)

4.6 పన్ను ఎగవేత (Tax Evasion)

వ్యక్తులు, సంస్థలు మరియు ట్రస్టులు మొదలగునవి చట్టబద్ధంగా పన్ను చెల్లించకుండుటనే (ఎగవేతను) పన్ను ఎగవేత అంటారు. పన్ను ఎగవేత కార్యకలాపాలు:

- ఆదాయాన్ని తక్కువగా సూచించడం
- తగ్గింపులు లేదా ఖర్చులను అధికంగా చూపించడం
- డబ్బులను దాచడం (ఆదాయ వివరాలను దాచడం)
- విదేశీ ఖాతాల వివరాలను దాచడం.

పన్ను ఎగవేత జరీమానాలు

1. ఒక వ్యక్తి ఉద్దేశ పూర్వకంగా పన్ను ఎగవేత చర్యకు పాల్పడితే అతడు నేరారోపణ ఎదుర్కొనవలయును. పన్ను ఎగవేతదారులకు 5 సంవత్సరాల వరకు జైలు శిక్ష మరియు అధిక మొత్తాన్ని జరిమానాగా విధించవచ్చును.

10th_Economics_Unit 04.indd 339 27-01-2023 13:35:19

2. కేసు విచారణ ఖర్చులను భరించమని ఎగవేతదారులను ఆదేశించవచ్చును.
3. పన్ను ఎగవేతకు విధించు జరిమానా నేర తీవ్రతను బట్టి కఠినంగా ఉండును.

4.7 పన్నులు మరియు ఆర్థిక అభివృద్ధి (Taxes and Development)

ఆర్థిక అభివృద్ధిలో పన్ను విధింపు యొక్క పాత్ర క్రింది విధముగా తోడ్పడును.

1. **ఆర్థిక వనరుల సమీకరణ (Resource mobilisation):** ప్రభుత్వమునకు అధిక మొత్తములో ఆదాయాన్ని సమకూర్చడానికి పన్నులు అధికంగా సహాయపడుచున్నవి. ముఖ్యముగా ప్రత్యక్ష పన్నులైన వ్యక్తిగత ఆదాయ పన్ను, కార్పొరేట్ పన్ను మరియు పరోక్ష పన్నులైన సుంకపు పన్ను, కస్టమ్ డ్యూటీ మొదలగు వాటి నుండి పన్నుల రూపంలో ఆదాయం లభించుచున్నది.

2. **ఆదాయ అసమానతలను తగ్గించుట:** పన్ను విధానం మూలంగా సమానత్వమును ఏర్పరచవచ్చును. ముఖ్యముగా ప్రత్యక్ష పన్నుల వసూలునందు ప్రగతిశీల పన్ను విధానమును అనుసరించుచున్నాము. అదేవిధంగా కొన్ని పరోక్ష పన్నులైన ఆడంబర వస్తువులపై విధించు పన్ను ప్రగతిశీల పన్ను స్వభావమును కలిగియున్నది.

3. **సాంఘిక సంక్షేమము:** పన్నులు సాంఘిక సంక్షేమానికి తోడ్పడుతాయి. మద్యపానం వంటి కొన్ని అవాంఛనీయమైన ఉత్పత్తులపై అధిక పన్నులు విధించుట ద్వారా సామాజిక సంక్షేమము ఏర్పరచబడును.

4. **విదేశీ మారకం:** పన్నులు ఎగుమతులను ప్రోత్సహించి, దిగుమతులను పరిమితం చేయును. సాధారణంగా అభివృద్ధి చెందుతున్న దేశాలకంటే, అభివృద్ధి చెందిన దేశాలు ఎగుమతులపై అధిక పన్నులను విధించుటలేదు.

5. **ప్రాంతీయ అభివృద్ధి:** ప్రాంతీయ అభివృద్ధిలో పన్నులు ముఖ్యమైన పాత్రను పోషించుచున్నాయి. వెనుకబడిన ప్రాంతాలలో పరిశ్రమల ఏర్పాటుకు పన్ను మినహాయింపులు, పన్ను శెలవులు (tax holidays) ఇచ్చుట ద్వారా, ఆ ప్రాంతాలలో పరిశ్రమలను స్థాపించుటకు, వ్యాపార సంస్థలను ఆకర్షించుచున్నవి.

6. **ద్రవ్యోల్బణ నియంత్రణ:** పన్ను అనునది ద్రవ్యోల్బణమును నియంత్రించడానికి ఒక సాధనముగా ఉపయోగించబడుచున్నది. ప్రభుత్వము వస్తువులపై విధించు పన్ను రేటును తగ్గించుట ద్వారా ద్రవ్యోల్బణాన్ని నియంత్రించవచ్చును.

పన్ను మరియు రుసుము చెల్లింపులకు మధ్యగల భేదములు

పన్ను		రుసుము చెల్లింపులు
పన్ను అనునది ఎటువంటి ప్రతిఫలము ఆశించకుండా తప్పనిసరిగా ప్రభుత్వమునకు చెల్లించునది.	1	రుసుము చెల్లింపులు అనగా సేవలను ఉపయోగించుకొనుటకు ప్రతిగా చెల్లించెడి రుసుము.
సాధారణముగా ప్రభుత్వానికి చెల్లించెడి ఒక ప్రముఖ ఆదాయ వనరు.	2	నిర్ణీత ప్రయోజనాల కొరకు ప్రత్యేక మినహాయింపులు పొందియున్ననూ, పౌర సంక్షేమమే విశిష్ట ఉద్దేశ్యముగా 'రుసుము చెల్లింపులు' ఉంటాయి.
పన్ను అనునది తప్పనిసరిగా చెల్లించవలసిన ఒకటి.	3	రుసుము చెల్లింపు (Fee) అనునది స్వచ్ఛంద చెల్లింపులు అగును.
వ్యక్తిగతంగా ఒకరిపై పన్ను విధించినచో దానిని వారు చెల్లించి తీరాలి. లేనిచో శిక్షార్హులగుదురు.	4	సేవలు వద్దనుకొంటే రుసుము చెల్లించాల్సిన అవసరంలేదు.
పన్ను చెల్లించువారు ప్రత్యక్షంగా ఎటువంటి ప్రయోజనాలను ఆశించుటకు వీలుకాదు. ఉదా॥ ఆదాయ పన్ను, బహుమతి పన్ను, ఆస్తి పన్ను మరియు విలువ ఆధారిత పన్ను.	5	రుసుము చెల్లించుట వలన వినియోగదారులు ప్రత్యక్షముగా ప్రయోజనాలు పొందవచ్చును. ఉదా॥ స్టాంపు రుసుము, డ్రైవింగ్ లైసెన్స్ రుసుము, ప్రభుత్వ నమోదు రుసుము.

10th_Economics_Unit 04.indd 340 27-01-2023 13:35:19

సారాంశము

- ప్రత్యక్ష పన్ను అనునది కేంద్ర ప్రభుత్వమునకు లేదా రాష్ట్ర ప్రభుత్వమునకు లేక స్థానిక ప్రభుత్వములకు ప్రత్యక్షముగా చెల్లించు పన్ను అగును. ఉదా॥ ఆదాయ పన్ను, ఆస్తి పన్ను
- ఆదాయ పన్ను అనునది వ్యక్తులు, పారిశ్రామికవేత్తలు మరియు వ్యాపారులపై, వారు సంపాదించిన మరియు సంపాదించని ఆదాయముల ఆధారంగా విధించబడును.
- స్థానిక పన్ను అనునది ఒక నగరం లేదా ఒక దేశ సరిహద్దులోపల స్థానిక ప్రభుత్వముచే విధించబడు పన్ను అగును.

A-Z పదకోశము

Levied	To impose taxes	పన్ను విధించుట
Fluctuation	To change	హెచ్చుతగ్గులు
Defray	Meet the expenses	ఖర్చులను భరించు
Proponents	Person who advocates theory	విధాన రూపకర్తలు
Progressive Tax	Happening or developing gradually or in stages	ప్రగతిశీల పన్ను
Regressive Tax	Taking a proportionally greater amount from those on lower incomes.	తిరోగామి పన్ను
Proportionate Tax	(of a variable quantity) having a constant ratio to another quantity.	నిష్పత్తి పన్ను
Evasion	The action of evading something	ఎగవేత

మూల్యాంకనము

WIEBV

I. సరియైన సమాధానమును ఎన్నుకొనుము

1. భారతదేశములో ఉన్న మూడంచెల ప్రభుత్వములు
   అ) కేంద్రం, రాష్ట్రం మరియు స్థానికం
   ఆ) కేంద్రం, రాష్ట్రం మరియు గ్రామం
   ఇ) కేంద్రం, నగరపాలక మరియు పంచాయితీ
   ఈ) ఏదియూ కాదు
2. భారతదేశములో విధింపబడు పన్నులు
   అ) ప్రత్యక్ష పన్నులు
   ఆ) పరోక్ష పన్నులు
   ఇ) ప్రత్యక్ష పన్ను మరియు పరోక్ష పన్ను
   ఈ) పైవేవియూ కావు
3. అభివృద్ధి పథకాలలో ప్రభుత్వము యొక్క పాత్ర ఏది?
   అ) రక్షణ ఆ) విదేశాంగ విధానము
   ఇ) ఆర్థిక నియంత్రణ ఈ) పైవన్నియూ
4. భారతదేశములో సాధారణంగా వ్యక్తులపై విధించెడి ముఖ్యమైన పన్ను
   అ) సేవా పన్ను ఆ) సుంకపు పన్ను
   ఇ) ఆదాయ పన్ను ఈ) కేంద్ర అమ్మకపు పన్ను
5. "ఒకే దేశము, ఒకే విధమైన పన్ను" నినాదమును సంకల్పించిన పన్ను రూపము
   అ) విలువ ఆధారిత పన్ను
   ఆ) ఆదాయ పన్ను
   ఇ) వస్తు సేవల పన్ను
   ఈ) అమ్మకపు పన్ను
6. భారతదేశములో ఆదాయపు పన్ను _____ సం॥ మొట్టమొదటగా పరిచయం చేయబడెను.
   అ) 1860 ఆ) 1870 ఇ) 1880 ఈ) 1850

10th_Economics_Unit 04.indd 341 27-01-2023 13:35:19

7. ఆస్తి యాజమాన్యం నుండి పొందు ప్రయోజనములకు _____ పన్ను విధింపబడును.
   అ) ఆదాయ పన్ను ఆ) ఆస్తి పన్ను
   ఇ) కార్పొరేట్ పన్ను ఈ) సుంకపు పన్ను
8. నల్లధనమునకు కారణముగా ఉండే అంశములేవి?
   అ) వస్తువుల కొరత ఆ) అధిక పన్ను రేటు
   ఇ) అక్రమ రవాణా ఈ) పైవన్నియూ

II. ఖాళీలను పూరింపుము

1. దేశము మరియు రాష్ట్రముల ఆర్థిక అభివృద్ధి కొరకు ప్రభుత్వముచే _____ విధించబడుచున్నది.
2. "పన్ను" అను పదము _____ పదము నుండి పుట్టినది.
3. _____ పన్నుల విధానములో పన్నుల భారాన్ని ఇతరులకు మార్చుటకు వీలుకాదు.
4. వస్తు సేవల పన్ను _____ సంవత్సరములో అమలుపరచబడెను.
5. పన్ను నిర్వాహకుల నుండి దాచబడిన, లెక్కల్లో చేరని డబ్బును _____ అంటారు.

III. సరియైన వాక్యమును ఎన్నుకొనుము.

1. క్రింద ఇవ్వబడిన వాటిలో GST గురించి సరియైనవి ఏవి?
   (i) GST ఒక ఏక రూప పన్ను
   (ii) ఇది కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వములచే వస్తువులు మరియు సేవలకు విధించు అన్ని ప్రత్యక్ష పన్నులను మార్చు ఉద్దేశమును కలిగియున్నది.
   (iii) ఇది 2017, జూలై 1 నుండి దేశమంతటా అమలుపరచబడినది.
   (vi) ఇది భారతదేశములోని అన్ని పన్నుల నిర్మాణమును ఐక్యపరుచును.
   అ) (i) మరియు (ii) సరియైనవి.
   ఆ) (ii), (iii), (iv) సరియైనవి.
   ఇ) (i), (iii) మరియు (iv) సరియైనవి.
   ఈ) అన్నియూ సరి

IV. జతపరుచుము

1. ఆదాయపు పన్ను	–	విలువ ఆధారిత పన్ను
2. ఎక్సైజు పన్ను	–	2017, జూలై1
3. VAT	–	అక్రమ రవాణా
4. GST	–	ప్రత్యక్ష పన్ను
5. నల్లధనము	–	పరోక్ష పన్ను

V. క్లుప్తముగా జవాబులిమ్ము

1. "పన్ను – నిర్వచింపుము.
2. ప్రభుత్వమునకు మనము ఎందుకు "పన్ను" చెల్లించవలెను?
3. పన్నులోని రకములేవి? ఉదాహరణలిమ్ము.
4. "వస్తు సేవల పన్ను" గురించి ఒక టిప్పణము వ్రాయుము.
5. ప్రగతిశీల పన్ను అనగానేమి?
6. నల్లధనము అంటే ఏమిటి?
7. పన్ను ఎగవేత అనగానేమి?
8. పన్ను మరియు చెల్లింపులకు మధ్య గల భేదములను వ్రాయుము.

VI. విపులముగా జవాబులిమ్ము

1. కొన్ని ప్రత్యక్ష మరియు పరోక్ష పన్నులను వివరించుము.
2. GST నిర్మాణమును గురించి వ్రాయుము.
3. నల్లధనము అనగానేమి? నల్లధనం ఏర్పడుటకు గల కారణములు తెలుపుము.

VII. ప్రణాళికా కృత్యములు

1. స్థానిక పన్నుల గురించి సమాచారమును సేకరింపుము. (విద్యుత్, నీరు మరియు ఇంటి పన్ను మొదలగునవి)
2. విద్యార్థులు కొన్ని వస్తువులను దుకాణము నుండి కొని తెచ్చి, వస్తువుల గరిష్ట చిల్లర ధర, కొనుగోలు ధర మరియు GST గురించి తెలుసుకొనుట.

పరిశీలనా గ్రంథాలు

1. Gaurav Aklani, *Role of Taxation in Developing Country in India.*
2. Sankaran, *Fiscal Economics.*
3. Dr.U.K. Sudha Nayak, B.P. Tygai, and Dr.H. Girija, *Public Finance.*

అంతర్జాల వనరులు

1. World Bank Report in 2018
2. www.GST.in

10th_Economics_Unit 04.indd 342 27-01-2023 13:35:19

అధ్యాయము - 5

తమిళనాడులోని పారిశ్రామిక సమూహాలు



అభ్యసన లక్ష్యాలు

- తమిళనాడులోని పారిశ్రామిక సమూహాల అభివృద్ధి చరిత్రను గురించి తెలుసుకొనుట.
- తమిళనాడు ప్రభుత్వ విధానాలు మరియు పారిశ్రామిక అభివృద్ధి సంస్థలను గురించి తెలుసుకొనుట.
- ప్రభుత్వ పారిశ్రామిక విధానాల వలన ఏర్పడిన ప్రభావాలను గ్రహించుట.
- పారిశ్రామిక వ్యవస్థాపకుల పాత్రను తెలుసుకొనుట

FUP8M

పరిచయము

సాధారణంగా ముడిపదార్థాలను వినియోగ వస్తువులుగా రూపొందించగల ఏదేని మానవ కార్యకలాపమును 'పరిశ్రమ' అని అంటారు. ఉత్పత్తిదారుడు మరియు వినియోగదారులకు అవసరమైన సరకులను భారీ స్థాయిలో ఉత్పత్తిచేయుట కొరకు, ఆధునిక సాంకేతిక పద్ధతులను వినియోగించుటను 'పారిశ్రామికీకరణము' అని అంటారు. పరిశ్రమలు దూరవాణి మరియు దూరదర్శిని వంటి వినియోగదారుల అవసరాలను తీర్చుటతోపాటు, ఉపకరణాలు మరియు విడిభాగాలను ఉత్పత్తి చేయాల్సిన ఆవశ్యకతను కల్పించుట ద్వారా ఉత్పత్తిదారుల ఆకాంక్షలను కూడా తీర్చుచున్నవి. ఒక దేశం యొక్క ఉత్పత్తి స్థాయి మరియు ఉత్పత్తుల పెరుగుదల దీర్ఘకాలిక చారిత్రక విధానముపై ఆధారపడి ఉంటుంది. దీనికి పలు కారణాలు కలవు. తమిళనాడులోని పరిశ్రమల స్వభావం, పారిశ్రామిక సమూహాల ప్రాధాన్యత, పారిశ్రామిక సమూహాల ప్రగతి, పారిశ్రామిక అభివృద్ధి కొరకు తమిళనాడు ప్రభుత్వం చేపట్టిన చర్యలు, భాగస్వామ్యం వంటి విషయాలను ప్రస్తుత పాఠంలో నేర్చుకొందాం.

5.1 పారిశ్రామికీకరణ - ముఖ్యత్వం

పారిశ్రామిక ముఖ్యత్వము గురించి తెలుసుకొనడానికి పూర్వం, వ్యవసాయ రంగ అభివృద్ధితో పాటు, ఆర్థికాదాయం మరియు ఉపాధి తగ్గడానికి గల కారణాలను గ్రహించవలెను. మొదటిది, ఆహార అవసరంతోపాటు ఆదాయం కూడా సమానంగా ఉండవలెను. కావున, ఒక దేశం యొక్క ఆర్థికస్థితి మరియు ఆదాయం అధికరించినపుడు, వినియోగదారులు వ్యవసాయ ఉత్పత్తుల కొరకు కొంత మొత్తాన్ని మాత్రమే ఖర్చుచేయుచున్నారు.

రెండవది, ఆర్థిక అభివృద్ధి వల్ల, ఆహారం కూడా పలు మార్పులను సంతరించుకున్నది. దీని వలన పలు ప్రాంతాల ప్రజల మధ్య వ్యవసాయరంగంలో శ్రమవిభజన జరుగుతున్నది. ఆహారపదార్థాలు సుదూర ప్రాంతాలకు తరలింపబడి, నిల్వ చేయబడుచున్నది. దీనివలన, వినియోగదారుల కొనుగోలు ధరల కంటే, రైతులకు పంట గిట్టుబాటు ధరలు తక్కువగా లభిస్తున్నాయి.

మూడవది, పంటల సాగుబడి సామర్థ్యం క్రమేపీ తగ్గుచుండడం వలన, వ్యవసాయ కూలీలను అమర్చుటలో కొన్ని పరిమితులను అనుసరించాల్సి వస్తోంది. తత్ఫలితంగా, వ్యవసాయరంగంలో శ్రామికుల ఉత్పత్తి సామర్థ్యమును అధికరించుటకు వీలగుటలేదు. ఎక్కువ మంది ప్రజలు తమ జీవనోపాధి కొరకు వ్యవసాయరంగంపై ఆధారపడి జీవించుట వలన, అధిక వ్యవసాయ వేతనాలు లభించకపోవుట వలన పేదరికం స్థాయి అంతకంతకూ అధికరిస్తూ ఉంది.

పై కారణాల చేత ఆర్థికరంగము వ్యవసాయ రంగం నుండి వైవిధ్యతను పొంది, ఉత్పత్తి మరియు సరఫరా ఆవశ్యకతను పెంపొందించుచున్నది.

10th_Economics_Unit 05.indd 343 27-01-2023 13:36:43

పారిశ్రామికీకరణ ఆర్థిక వ్యవస్థకు ఎలాంటి ప్రయోజనాలను కలిగిస్తుంది?

ముందుగా పేర్కొన్న విధంగా, ఆర్థిక వ్యవస్థలో ఇతర ఉత్పత్తిదారుల కోసం ఉత్పాదకతను (Inputs) కల్పించడం అవసరం. వ్యవసాయ ఉత్పత్తులను పెంచడానికి ఎరువులు, ట్రాక్టర్లు వంటి పారిశ్రామిక ఉత్పాదకతలు అవసరము.

రెండవది, ఉత్పత్తిదారులు మరియు వినియోగదారుల మధ్య విక్రయ సంత వసతులు ఉన్నాయి. అదేవిధంగా బ్యాంకింగ్, రవాణా మరియు వాణిజ్యం కర్మాగారాల ఉత్పత్తిపై ఆధారపడి ఉంటాయి.

మూడవది, ఆధునిక ఉత్పాదక పద్ధతుల ద్వారా పరిశ్రమలు మంచి ఉత్పాదకతను కలిగి ఉంటాయి. ఇది అన్ని వస్తువుల ఉత్పత్తి వ్యయమును తగ్గించును. ఈ కారణంగా తక్కువ ధరకు వస్తువులను కొనడానికి సహాయపడుతుంది. మరియు అధిక ఉత్పత్తి గిరాకీని (Demand) సృష్టిస్తుంది.

నాల్గవది, ఉత్పత్తిని పెంచడం ద్వారా పారిశ్రామికీకరణ వ్యవసాయంలో ఎక్కువ శ్రమ శక్తిని ఆకర్షించడానికి సహాయపడుతుంది. అందువల్ల ఉపాధిని సృష్టించడం పారిశ్రామికీకరణ యొక్క ముఖ్యమైన ఉద్దేశ్యం.

ఐదవది, పారిశ్రామికీకరణకు ప్రయోజనం కలిగించే ఏకైక విషయం సాంకేతిక పరిజ్ఞానంలోని మార్పు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం యొక్క అనువర్తనం పారిశ్రామికీకరణ విధానాలను మరియు దాని అభివృద్ధిని అర్థం చేసుకోవడానికి సహాయపడుతుంది. వాటి ఫలితంగా శ్రమ యొక్క ఉత్పాదకత పెరిగింది. అనగా శ్రమ అనెడి పెట్టుబడి కార్మికులకు అధిక ఆదాయాన్ని సంపాదించడానికి సహాయపడుతుంది.

ఆరవది, ఆదాయం పెరుగుట వలన వస్తువులు మరియు సేవలకు గిరాకీని కల్పిస్తుంది.

5.2 పరిశ్రమల రకములు

పరిశ్రమలను క్రింది విధంగా వర్గీకరించవచ్చును.

అ) వినియోగదారులు (Users) : ఉత్పత్తిని తుది వినియోగదారులు వినియోగిస్తే, దానిని వినియోగదారుల వస్తువుల రంగం అంటారు. ఉత్పత్తి వస్తువులు ఇతర ఉత్పత్తిదారులచే వినియోగింపబడినచో, దానిని "మూలధన సరకుల రంగం" అని చెప్పబడును. సిమెంటు మరియు ఉక్కు వంటి పరిశ్రమలు ఇతర పరిశ్రమలకు ముడిపదార్థములను ఉత్పత్తిచేయును. ఇటువంటి పరిశ్రమలను ప్రాథమిక వస్తువుల పరిశ్రమలు అంటారు.

ఆ) ఉత్పాదకత ఆధారిత పరిశ్రమలు (Type of Inputs Used) : ముడిపదార్థములను ఆధారము చేసుకొని కూడా పరిశ్రమలను వర్గీకరించవచ్చును. అవి: వ్యవసాయ ప్రక్రియ (agro-Processing) వస్త్ర రంగం, రబ్బరు ఉత్పత్తులు, తోలు వస్తువులు, మొదలగునవి.

ఇ) యాజమాన్యము : సంస్థలు ప్రైవేటు యాజ్యమాన్యములో ఉండవచ్చు, ప్రభుత్వ యాజమాన్యములో ఉండవచ్చు. (ప్రభుత్వం కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వములచే ప్రైవేటు మరియు ప్రభుత్వరంగ సంయుక్త యాజమాన్యములో ఉండవచ్చు లేదా సహకార యాజమాన్యములో ఉండవచ్చు.

ఈ) పరిమాణం : పరిశ్రమలు వాటి ఉత్పత్తి, అమ్మకాలు, పెట్టుబడి లేదా ఉపాధి పరిమాణం ప్రకారం పెద్దది, చిన్నది లేదా మధ్యంతర రకాలుగా ఉంటాయి. ఒక సంస్థ చిన్నది, మధ్యంతరమైనది. లేదా పెద్దది అని నిర్ణయించడానికి భారత ప్రభుత్వం సాధారణంగా పెట్టుబడి ప్రమాణాలను ఉపయోగిస్తుంది. చిన్న పరిమాణములో ఉండే సంస్థలను సూక్ష్మపరిశ్రమలు అంటారు. ఇలాంటి చిన్న పారిశ్రామిక సంస్థలను మెరుగుపరచడానికి ప్రభుత్వం పెద్ద మొత్తములో ఆర్థిక, మౌళిక సదుపాయాలు లేదా రాయితీలు అందిస్తుంది.

చిన్న పారిశ్రామిక సంస్థలు రెండు కారణాల వల్ల ముఖ్యమైనవిగా పరిగణించబడుతాయి. పెద్ద సంస్థల కంటే ఎక్కువ ఉపాధిని ఇస్తుందని నమ్ముట. పెద్ద సంస్థలు అత్యంత నూతన మరియు స్వయంచాలక యంత్రములను ఉపయోగించుట వలన, అధిక ఉపాధిని కల్పించుటలేదు. రెండవది, చిన్నతరహా రంగం తక్కువ రాయితీలను పొంది, పెద్ద సంఖ్యలో పారిశ్రామిక వేతనాలను రూపొందించుటకు అవకాశం కల్పిస్తుంది.

ప్రస్తుతం ప్రపంచములోని వివిధ ప్రాంతాలలో పారిశ్రామికీకరణ వలన, ఒక రంగంలో నైపుణ్యం కలిగిన చిన్న సంస్థలు భౌగోళికంగా నిర్దిష్ట ప్రదేశాలలో కేంద్రీకృతమై, ఉత్పత్తి మరియు శిక్షణ ద్వారా ఒకదానితో ఒకటి అనుసంధానించబడి ఉంటాయి. అవి పెద్ద సంస్థల కంటె సమర్థవంతముగా లేకున్నను, వాటికి సమానంగా పోటీ ఇవ్వగల సామర్థ్యం కలదని నమ్మబడుచున్నది. ఇలాంటి చిన్న సంస్థల సమూహాలను పారిశ్రామిక సముహాలు అంటారు.

5.3 పారిశ్రామిక సమూహాలు (Industrial Clusters)

పారిశ్రామిక సమూహాలు సాధారణంగా మార్కెట్లు, సాంకేతికత మరియు నైపుణ్య అవసరాలను పంచుకొనే

10th_Economics_Unit 05.indd 344 27-01-2023 13:36:43

విధంగా ఒకే భౌగోళిక చిన్న తరహా పరిశ్రమల సమూహం. పారిశ్రామిక సమూహాలు లేదా జిల్లాల యొక్క ప్రయోజనాలను ఆర్థికవేత్త ఆల్‌ఫ్రెడ్ మార్షల్, 1920లో ఇంగ్లాండులోని లోహ రంగం మరియు వస్త్ర ఉత్పత్తి ప్రాంతాలలో చిన్న సంస్థల సమూహాల పనితీరును అర్థం చేసుకోవడానికి ప్రయత్నించినప్పుడు గమనించారు. "పారిశ్రామిక జిల్లా" అనే భావన మార్షల్ చేత అభివృద్ధి చేయబడినప్పటికీ, 1980లో ఇటలీలోని చిన్న సంస్థలు విజయవంతమైన తరువాత మాత్రమే ఇది ప్రజాదరణ పొందింది. భారతదేశం వంటి అభివృద్ధి చెందుచున్న దేశాల విధాన రూపకర్తలు తమ దేశానికి ఇలాంటి చిన్న సమూహాలు అవసరమున్నాయని గ్రహించుట వలన, వాటిని తీవ్రముగా ప్రోత్సహించుటకు ప్రారంభించిరి.

విజయవంతమైన పారిశ్రామిక సమూహముల యొక్క ముఖ్యమైన లక్షణములు.

- చిన్న మరియు మధ్యతరహా సంస్థలు ఒక నిర్దిష్ట భౌగోళిక ప్రాంతాలకు సమీపములో ఉండుట.
- ఉత్పత్తి విభాగాల ప్రత్యేకత
- కంపెనీల మధ్య పరస్పర సంబంధం కలిగియుండును.
- ఆవిష్కరణల ద్వారా కంపెనీలు పోటీతత్వం కలిగియుండును.
- విశ్వసనీయమైన సామాజిక – సాంస్కృతిక గుర్తింపు.
- బహుళ నైపుణ్యం కలిగిన కార్మికులు.
- స్వయం సహాయక బృందాల ప్రమేయం.
- ప్రాంతీయ మరియు రాష్ట్ర ప్రభుత్వాల చేయూత.

కంపెనీలు ఒకదానితోఒకటి పోటీపడతాయని భావింపబడును. అదే సమయంలో, వారు పరస్పర సహకారం ద్వారా తమ సామర్థ్యమును విస్తరించవచ్చును. పరస్పర పోటీ ద్వారా వారు ప్రత్యేక సామర్థ్యం గలవారుగా మారుటకు బలవంతము చేయబడుదురు.

పారిశ్రామిక సమూహాలు ఎలా ఉద్భవిస్తాయి?

పారిశ్రామిక సమూహాలు అనేక కారణాల వలన ఉద్భవించవచ్చు. పారిశ్రామిక సమూహాలు రూపొందిన చోట కొందరు హస్తకళాకారులు కూడా ఆ ప్రాంతాల్లో అభివృద్ధి చెంది, శతాబ్దాల పాటు జీవించారని చరిత్ర తెలుపుచున్నది. చేనేత సమూహాలు ఈ అభివృద్ధికి ఒక ఉదాహరణము. కొన్ని సందర్భాలలో ఒక పెద్ద సంస్థ స్థాపించబడినప్పుడు వాటి పెట్టుబడి (input) మరియు సేవా అవసరాలను జాగ్రత్తగా చూసుకోవడానికి పారిశ్రామిక సమూహం ఉద్భవించవచ్చు. కొన్ని సమయాలలో ఒక ప్రాంతంలోని ముడిపదార్థములను ఉపయోగించి ఉత్పత్తిని ప్రోత్సహించాలని ప్రభుత్వం నిర్ణయించవచ్చు. ఈ కారణాల వలన కూడా పారిశ్రామిక సమూహాలు రూపొందవచ్చును.

5.4 తమిళనాడులో పారిశ్రామికీకరణ పురోగతి చరిత్ర

తమిళనాడులో వలస పాలనకు పూర్వం వస్త్ర, నౌకా నిర్మాణం, ఇనుము మరియు ఉప్పు తయారీ, మట్టి పాత్రలు తయారుచేయుట వంటి పారిశ్రామిక కార్యకలాపాలకు తగిన ఆధారములు లభించాయి. తమిళనాడు విశాలమైన తీరప్రాంతమును కలిగియుండుట వలన, పలు శతాబ్దములుగా ఆగ్నేయ మరియు పశ్చిమ ఆసియాతో వ్యాపార సంబంధం కలిగియుండెను. పారిశ్రామిక విప్లవం తరువాత ఇంగ్లాండు నుండి యంత్రాలను దిగుమతి చేసుకోవడం వలన, పోటీ తత్వం ఏర్పడి చేనేత పరిశ్రమ క్షీణించడానికి వలస పాలనా విధానాలు దోహదపడ్డాయి.

వలస రాజ్యముల కాలంలో పారిశ్రామికీకరణ

వలస రాజ్యాల కాలంలో పారిశ్రామికీకరణలో రెండు అంశాలు ప్రధాన పాత్రను పోషించాయి. పశ్చిమ మరియు దక్షిణ తమిళనాడులలో ప్రవేశపెట్టిన ప్రత్తి సాగుబడి కూడా చేనేత పరిశ్రమల ఆవిర్భావానికి కారణమైనది.

రెండవది, ఈ కాలంలోని వాణిజ్య అభివృద్ధి, చెన్నై మరియు తూత్తుకుడి ఓడరేవుల సమీప ప్రాంతాల్లో కర్మాగారాల పునాదికి కారణమయ్యాయి. చెన్నై పరిసర ప్రాంతాలలో ఆటోమొబైల్స్ మరియు తోలు పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందెను. దక్షిణ తమిళనాడులో "బెల్లం" తయారీ పరిశ్రమ అభివృద్ధి కూడా ఒక మంచి ఉదాహరణము. వలస రాజ్యముల కాలములో శివకాశిలో అగ్గిపెట్టెల పరిశ్రమలు ఏర్పరచబడెను. తర్వాత ఇది బాణసంచా ఉత్పత్తి మరియు ముద్రణా పరిశ్రమలకు ప్రధాన కేంద్రముగా మారినది. ఓడరేవు సంబంధిత పరిశ్రమలు వీరి కాలంలోనే అభివృద్ధి చెందినవి. తోలు ఉత్పత్తి పరిశ్రమలు దిండుక్కల్, వేలూరు, ఆంబూర్ ప్రాంతములలో జరిగినవి.

పశ్చిమ తమిళనాడునందు వస్త్ర పరిశ్రమల సాంకేతిక అభివృద్ధి, యంత్ర వినియోగ అవసరాలు కర్మాగారాల స్థాపనకు దారితీసినది. ఈ వస్త్ర కర్మాగారాలకు కావలసిన యంత్ర విడిభాగముల తయారీ, మరమ్మత్తు చేయడం కొరకు చిన్న తరహా పరిశ్రమలు వేగంగా అభివృద్ధి చెందాయి. 1930లో తమిళనాడు పశ్చిమ భాగములో జలవిద్యుత్తు ప్రాజెక్టు నుండి విద్యుత్తును ఉత్పత్తి చేయుట

10th_Economics_Unit 05.indd 345 27-01-2023 13:36:43

మరొక ప్రధానమైన పారిశ్రామిక అభివృద్ధి అగును. భూగర్భ జాలలను పైకి తోడడానికి చమురు తీయు యంత్రాలకు విద్యుత్ అందుబాటులో ఉన్నందున ఇది వ్యవసాయ పరిశ్రమను మరింతగా విస్తరించెను. మరియు చమురు యంత్రాల గిరాకీని పెంచినది. దీని ఫలితముగా చమురు యంత్రాల విడిభాగాలను మరమ్మత్తు చేయు చిన్న తరహా పరిశ్రమల సంఖ్య పెరిగినది. దీని వలన లోహ కర్మాగారములను ఏర్పాటు చేసి వ్యవసాయ యంత్రములను తయారుచేశారు.

స్వాతంత్ర్యానంతరం 1990 ప్రథమార్ధము వరకు

స్వాతంత్ర్యానంతరం పారిశ్రామిక అభివృద్ధి ఫలితంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలలో అనేక పెద్ద పారిశ్రామిక సంస్థలను స్థాపించాయి. చెన్నైలో రైలు పెట్టెలు తయారుచేయు పరిశ్రమ, తిరుచ్చిరాపల్లియందు బాయిలర్లు మరియు టర్బెన్‌ల తయారీకి కేంద్ర ప్రభుత్వము భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్ (BHEL) కంపెనీను ఏర్పాటు చేసింది. BHEL సంస్థకు కావలసిన అనేక చిన్న చిన్న పరికరముల కొరకు, పలు చిన్న సంస్థల ఆవిర్భావమునకు దారితీసింది. చెన్నై శివార్లలో ఆవడియందు యుద్ధ ట్యాంకుల తయారీకి భారీ వాహన పరిశ్రమ స్థాపించబడినది. స్టాండర్డ్ (Standard) మోటార్స్ చెన్నైలో కారుల తయారీని ప్రారంభించినది. అశోక్ మోటార్స్‌తో పాటు (అశోక్ లైలాండ్) స్టాండర్డ్ మోటార్స్ కలిసి చెన్నైలో వాహనాల తయారీకి సహాయపడినది. తరువాత ఇది వాహనాల విడిభాగాల ఉత్పత్తి నగరంగా మారినది. 1950లలో ఈ ప్రాంతములో గల అతి పెద్ద సంస్థలకు కావలసిన విడిభాగాలను సరఫరా చేయుటకుగాను, చిన్న మరియు మధ్యతరహా సంస్థలకు ఆధారంగా ఆవడిలో పారిశ్రామిక వాడ (Sipcot) స్థాపించబడినది. రాష్ట్రంలో జల విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా విద్యుత్ విస్తృతంగా ఉపయోగించుకొనుటకు ప్రాధాన్యత ఇవ్వబడినది. ఈ కార్యకలాపములు అన్నింటిలోను ప్రభుత్వము ప్రధాన పాత్రను వహించెను. 1973వ సం॥లో సేలంనందు ఇనుము ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయబడినది.

1970 మరియు 1980లలో కోయంబత్తూరులో వస్త్ర నేత పరిశ్రమ, తిరుప్పూరులో బనియన్ పరిశ్రమ మరియు కరూర్‌లో గృహోపకరణాల పరిశ్రమ స్థాపించబడినవి. రాష్ట్ర ప్రభుత్వం పలు ప్రాంతములలో పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేసి తద్వారా చిన్న, మధ్యతరహా సంస్థలను ప్రోత్సహించెను. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలకు పారిశ్రామిక వాడలు విస్తరించి పరిశ్రమలు అభివృద్ధి చెందినవి అనుటకు తమిళనాడులోని హోసూరు పారిశ్రామికవాడ (Sipcot) ను ఉదాహరణముగా చెప్పవచ్చును

తమిళనాడులో పారిశ్రామికీకరణ-సరళీకరణ దశ

పారిశ్రామికీకరణ యొక్క చివరి దశ 1990ల ప్రారంభములో ఆర్థిక సంస్కరణల అనంతరం రూపొందినది. ఈ సంస్కరణలు వనరులను సేకరించే బాధ్యతను రాష్ట్ర ప్రభుత్వమునకు అందించాయి. పారిశ్రామికీకరణకు ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించడానికి ఒకరితోఒకరు పోటీపడవలసిన అవసరము ఏర్పడినది. చౌకైన భూమి, పన్ను రాయితీలు మరియు ప్రభుత్వ రాయితీలు మూలంగా నాణ్యమైన వ్యాపార శక్తుల ద్వారా పెట్టుబడిదారులు ఆకర్షింపబడిరి. వాణిజ్య సరళీకరణ మరియు రూపాయి విలువ తగ్గింపు వంటివి ఎగుమతి మార్కెట్లను తెరవడానికి సహాయపడింది.

చక్కెర, ఎరువులు, సిమెంటు, వ్యవసాయ పనిముట్లు, ఇనుము మరియు ఉక్కు, రసాయనములు, ట్రాన్స్‌ఫార్మర్లు, కాగితాల తయారీ పరిశ్రమలు తమిళనాడులో చాలాకాలంగా ఉంటున్న ప్రధాన పరిశ్రమలు.

పై కారణాల వల్ల భారత దేశంలోని అన్ని రాష్ట్రాల కంటే తమిళనాడులో ఎక్కువ కర్మాగారములు ఉన్నవి. ఉత్పాదక పరిశ్రమలో అధిక కార్మిక శక్తి కూడా ముఖ్య పాత్రను పోషిస్తుంది. గుజరాత్ మరియు మహారాష్ట్ర వంటి అభివృద్ధి చెందిన రాష్ట్రాలతో పోలిస్తే తమిళనాడులో కార్మిక శక్తి ఎక్కువ అని చెప్పవచ్చును. ఆటోమొబైల్, తేలిక మరియు భారీ ఇంజనీరింగ్ యంత్రములు, ప్రత్తి, వస్త్రాలు, రబ్బరు, ఆహారపదార్థములు, రవాణా పరికరములు, రసాయనములు మరియు తోలు వస్తువులు మొదలగునవి తమిళనాడులోని ప్రధాన పరిశ్రమలు అగును. ఇతర రాష్ట్రములు వలే కాకుండా తమిళనాడులో అన్ని ప్రాంతములందు (13 జిల్లాలలో 27 పారిశ్రామిక సమూహాలు) పరిశ్రమలు విస్తరించి ఉన్నవి. వీటిలో చాలా పరిశ్రమలు ఎగుమతి ఆధారితమైనవి. రాష్ట్ర రహదారులు, రైల్వేలు, వాయు రవాణా మార్గాలు మరియు ముఖ్యమైన ఓడరేవు బాగా అభివృద్ధి చెందినవి.

10th_Economics_Unit 05.indd 346 27-01-2023 13:36:43

5.5 తమిళనాడులోని ప్రధాన పారిశ్రామిక సమూహాలు, వాటి ప్రత్యేకతలు

స్వయంచాలిత వాహన పరిశ్రమల సమూహాలు

చెన్నై నగరం భారీ వాహన పరిశ్రమలకు రాజధానిగా ఉండుటవలన "ఆసియా డెట్రాయిట్"గా పిలవబడుచున్నది. చెన్నై నగరము స్వయం చాలిత వాహన పరిశ్రమలను కలిగి, వాహనాల కూర్పు మరియు విడిభాగాలను తయారుచేయు రాజధానిగా పేరుగాంచినది. ఇంతకు ముందు టీవీఎస్; టీ.ఐ సైకిలు; అశోక్‌లేలాండ్ మరియు స్టాండర్డ్ మోటార్స్ వంటి దేశీయ కంపెనీలు ఉన్నాయి. ఆర్థిక మాంద్యము తరువాత ఈ ప్రాంతంలో ఫోర్డ్, హ్యుండాయ్, డైమ్లెర్ బెంజ్, రెనాల్ట్ మరియు నిసాన్ వంటి బహుళజాతీ సంస్థలు (MNC) ఏర్పాటు చేయబడ్డాయి. తద్వారా అనేక విడిభాగాలను ఉత్పత్తిచేయు విదేశీ ఉత్పత్తిదారుల యొక్క దృష్టి ఇక్కడకు ఆకర్షించబడినది. పలు దేశీయ సంస్థలు విదేశీ సంస్థలతో కలిసి విడిభాగాల ఉత్పత్తి అవసరాలను తీరుస్తున్నాయి.

హోసూరు మరొక స్వయంచాలిత పారిశ్రామిక సమూహం అగును. ఇక్కడ టీవీఎస్, అశోక్ లేలాండ్ లాంటి సంస్థలు నిర్విహించబడుచున్నవి. కోయంబత్తూరు ప్రాంతం కూడా స్వయంచాలిత పారిశ్రామిక సమూహంగా అభివృద్ధి చెందుచున్నది.

వాహన మరియు బస్సు నిర్మాణ పారిశ్రామిక సమూహాలు

తమిళనాడు యొక్క పశ్చిమ భాగంలో గల నామక్కల్ మరియు తిరుచ్చెంగోడు ప్రాంతములు వాహన నిర్మాణములకు పేరుగాంచినవి. కరూర్ 50 పారిశ్రామిక విభాగాలకు పైగా కలిగి మరొక ప్రధాన కేంద్రంగా ఉన్నది. చాలా మంది పారిశ్రామికవేత్తలు పెద్ద ఎత్తున వాహన నిర్మాణ పరిశ్రమలలో పనిచేస్తూ, వారే స్వయంగా సొంత విభాగములను ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు.



10th_Economics_Unit 05.indd 347 27-01-2023 13:36:44

వస్త్ర పరిశ్రమ సమూహాలు

భారతదేశంలో అతిపెద్ద వస్త్ర పరిశ్రమకు తమిళనాడు నిలయమైనది. వలసరాజ్యముల కాలము నుండి ప్రత్తి వస్త్ర పరిశ్రమ అభివృద్ధి కారణంగా కోయంబత్తూరు "దక్షిణ భారతదేశ మాంచెష్టరు"గా పిలువబడుచున్నది. ప్రస్తుతం చాలా వస్త్ర నేత పరిశ్రమలు కోయంబత్తూరు వ్యాపించి ఉన్నాయి. కాబట్టి మన దేశంలో ప్రత్తి నూలును ఉత్పత్తి చేయడంలో తమిళనాడు ముందంజలో ఉంది.

ఈరోడు మరియు సేలం ప్రాంతములందు అధిక మొత్తములో విద్యుత్ నేత విభాగములను కలిగియుండుట వలన, విద్యుత్ నేత పరిశ్రమలకు ఈ ప్రాంతం ప్రాముఖ్యత పొందినది.



వస్త్ర పరిశ్రమ

తిరుప్పూర్ నగరం బనియన్ తయారుచేయు పారిశ్రామిక సమూహాలను కలిగియుండుట వలన, ఇది ప్రసిద్ధి చెందిన ప్రాంతమగును. ఇది దేశములోని ప్రత్తి వస్త్ర (బనియన్) ఎగుమతులలో దాదాపు 80% వాటాను కలిగియున్నది. 1980ల చివరి నుండి 3 మిలియన్‌లకు పైగా ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించబడినది. దేశీయ మార్కెట్‌ల అతిపెద్ద తయారీదారులలో ఇది ఒక ప్రఖ్యాతిగాంచినదగును. ఈ అద్భుతమైన విజయం కారణంగా ప్రపంచ మార్కెట్ యొక్క దక్షిణార్ధ గోళంలో ఈ ప్రదేశం ఒక శక్తివంతమైన సమూహంగా పేరుగాంచింది. ప్రారంభములో స్థానిక పారిశ్రామికవేత్తలు పలు కంపెనీలను ప్రారంభించినారు. భారతదేశపు అతిపెద్ద ప్రముఖ బనియన్ల ఎగుమతిదారులు తమ పరిశ్రమలను ఇక్కడ ఏర్పాటు చేశారు.

ప్రపంచ దక్షిణదేశములు (Global South)

దక్షిణార్ధగోళంలోని దేశములను గ్లోబల్ సౌత్ కంట్రీస్ అని పిలుస్తారు.

వాహన నిర్మాణ పరిశ్రమతో పాటు బల్లపై పరచు వస్త్రాలు, పరుపులు, టవల్లు మరియు గృహోపకరణాలను ఎగుమతి చేయడానికి కరూర్ ఒక ప్రధాన కేంద్రముగా ఉన్నది. అదే విధంగా భవాని మరియు కుమారపాళ్యం దేశ విదేశ మార్కెట్లకు తివాచీలను సరఫరా చేయు ప్రధాన కేంద్రముగా వెలసిల్లినది.

ఈ ఆధునిక సమూహాలతో పాటు, పట్టు మరియు చేనేత చీరలకు ప్రసిద్ధి చెందిన మధురై మరియు కాంచీపురం వంటి సాంప్రదాయ హస్తకళా పరిశ్రమలు కూడా తమిళనాడులో ఉన్నాయి.

తోలు మరియు తోలు వస్తువుల ఉత్పత్తి సమూహం

భారతదేశం యొక్క చర్మ శుద్ధీకరణ ఉత్పాదకతలో 60 శాతం మరియు తోలుపాదరక్షలు మరియు తోలు వస్తువులు, విడిభాగాల ఉత్పత్తిలో 38 శాతమును తమిళనాడు కలిగియున్నది. వేలూరు చుట్టుప్రక్కల గల రాణిపేట, ఆంబూర్, వానియంబాడి వంటి నగరాలలో వందకు పైబడిన తోలు ఉత్పత్తి మరియు తోలు శుద్ధీకరణ పరిశ్రమలు ఉన్నాయి. భారతదేశములో తోలు వస్తువుల ఎగుమతిలో వేలూరు జిల్లా ప్రథమ స్థానమును పొంది, ప్రఖ్యాతి గాంచియున్నది. చెన్నైలో తోలు సంబంధిత ఉత్పత్తి మరియు ఎగుమతి కర్మాగారములు అనేకం కలవు. దిండుక్కల్ మరియు ఈరోడు జిల్లాలలో చర్మశుద్ధీకరణ మరియు ఉత్పత్తి సంస్థల సమూహములు ఉన్నాయి. తోలు ఉత్పత్తి పరిశ్రమలు ఉపాధి అవకాశములను అందించుటలో ముఖ్యపాత్ర వహించును.

బాణాసంచా, అగ్గిపెట్టెలు, ముద్రణా సంస్థల పారిశ్రామిక సమూహము

అగ్గిపెట్టలను ఉత్పత్తి చేయుటలో పేరుగాంచిన శివకాశి, ప్రస్తుతం బాణాసంచా మరియు ముద్రణ పరిశ్రమకు దేశంలోనే ప్రత్యేక నగరముగా పేరు పొందినది. ఇది భారతదేశమునందలి 90% బాణాసంచా ఉత్పత్తి, 80% సురక్షితమైన అగ్గిపెట్టెల ఉత్పత్తికి మరియు 60% ముద్రణా పనుల వాటాను కలిగియున్నది. ముద్రణా పరిశ్రమ ముద్రణ ప్రక్రియలో ప్రత్యేకతను పొంది ఉన్నత



బాణాసంచా పరిశ్రమ

10th_Economics_Unit 05.indd 348 27-01-2023 13:36:44

స్థాయిని కలిగియున్నది. ఈ పరిశ్రమ వలసరాజ్యముల కాలంలో ప్రారంభమై, ప్రస్తుతము అధిక ఉపాధి అవకాశములను కల్పించుచున్నది.

ఎలక్ట్రానిక్స్ మరియు సమాచార సాంకేతిక సమూహాలు

1990లో ఆర్థికమాంద్యం తర్వాత హార్డ్‌వేర్ మరియు ఎలక్ట్రానిక్ ఉత్పత్తి సంస్థలైన నోకియా, పాక్స్‌కాన్, మోటరోలా, సోనీ ఎరిక్సన్, సామ్సంగ్ మరియు డెల్ లాంటి సంస్థలు సెల్‌ఫోన్ బోర్డులు, సర్క్యూట్ బోర్డులు మరియు ఎలక్ట్రానిక్స్ వస్తువుల తయారీని ప్రారంభించాయి. ఈ కంపెనీలు ఎక్కువ స్థాయిలో చెన్నై పరిసర ప్రాంతాలలో స్థాపించబడెను.

సమాచార సాంకేతిక పరిజ్ఞానం యొక్క కొన్ని ప్రత్యేక ఆర్థిక మండలాలు :

అభివృద్ధిని పెంచడానికి కోయంబత్తూర్, మధురై, తిరుచ్చిరాపల్లి, తిరునల్వేలి, హోసూరు మరియు సేలం (Tier II) నగరములు సమాచార సాంకేతిక పెట్టుబడుల కోసం ఎంపిక చేయబడినవి. వీటిని సులభతరం చేయడానికి ELCOT సంస్థ 8 ప్రాంతాల్లో ELCOSEZ లను (సమాచార సాంకేతిక నిర్దిష్ట ఆర్థిక మండలాలు) ఏర్పాటు చేసింది. ఆ ప్రాంతాలు:

- చెన్నై – షోలింగనల్లూరు
- కోయంబత్తూర్ – విలాంకురిచ్చి
- మధురై – ఇలందైకుళం
- మధురై – వాడపాలాంజి, కిన్నిమంగళం
- తిరుచ్చి – నావల్‌పట్టు

రాష్ట్రంలో సాంకేతిక పారిశ్రామిక విభాగాలు ఏర్పాటు చేయడానికి సుముఖత చూపు సంస్థలకు ELCOSEZ ద్వారా సదుపాయాలు కల్పించబడును. అవసరము మరియు విశ్వసనీయత ఆధారంగా సాధ్యాసాధ్యాలను పరిశీలించి క్రొత్త ప్రదేశాలలో ELCOSEZ లు ఏర్పాటు చేయబడుతున్నాయి. (మ్యాప్ ఇన్ఫర్మేషన్ కమ్యూనికేషన్ టెక్నాలజీ పాలసీ – 2018-19)

- తిరునెల్వేలి – గంగైకొండాన్
- సేలం – జాగీర్ అమ్మాపాళ్యం
- హోసూర్ – విశ్వనాథపురం

5.6 తమిళనాడులో పరిశ్రమల విస్తరణకు తోడ్పడు సైద్ధాంతిక (విధాన) కారకాలు

విధాన కారకాలను మూడు భాగములుగా విభజించవచ్చును.

విద్య

కర్మాగారాలకు నైపుణ్యము కలిగిన మానవ వనరులు అవసరము. మన రాష్ట్రం ప్రాథమిక విద్యపై ఎక్కువ శ్రద్ధ వహించడమే కాకుండా, అక్షరాస్యుల సంఖ్యను మరియు, ప్రాథమిక గణిత నైపుణ్యాలను కూడా అభివృద్ధి చేస్తున్నది. అత్యంత అధునాతన సాంకేతిక నిపుణులను అందించడంలో మన రాష్ట్రం ఎక్కువ ప్రసిద్ధిగాంచినది. మన రాష్ట్రంలో అత్యధిక సంఖ్యలో ఇంజనీరింగ్ కళాశాలలు, సాంకేతిక కళాశాలలు మరియు పారిశ్రామిక శిక్షణా కేంద్రములు ఉన్నాయి.

మౌళిక సదుపాయాలు (Infrastructure)

విస్తృతమైన విద్యుత్ సరఫరా, చిన్న పట్టణాలు మరియు గ్రామాలలో పారిశ్రామిక విస్తరణను సులభతరం చేస్తుంది. విద్యుత్ సరఫరాతో పాటు అద్భుతమైన రవాణా సౌకర్యాలకు కూడా తమిళనాడు ప్రసిద్ధిచెందినది. గ్రామీణ రహదారి సౌకర్యముల ద్వారా, గ్రామాలు పొరుగున ఉన్న చిన్న పట్టణాలు మరియు నగరాలతో అనుసంధానించబడినవి. ప్రభుత్వ మరియు ప్రైవేటు భాగస్వామ్యంతో గ్రామీణ మరియు పట్టణ ప్రాంతాలను కలుపుతూ వేయబడు రహదారులు, చిన్న ఉత్పత్తిదారులకు వాణిజ్య సంతల సౌకర్యమును కల్పించి, వారికి ప్రయోజనాలను అందించును.

పారిశ్రామిక ప్రోత్సాహము (Industrial Promotion)

విద్య, రవాణా మరియు ఇంధనం వంటి మౌలిక సదుపాయాలలో పెట్టుబడులు పెట్టడం మాత్రమే కాకుండా, పారిశ్రామిక విస్తరణకు, ఉత్తమమైన పారిశ్రామిక ప్రాంతాలను స్థాపించడానికి ప్రయత్నం చేయాలి. ఇంతకుముందే ప్రత్యేకించి స్వయం ప్రేరిత వాహన పరికరాలు, బయోటెక్నాలజీ మరియు ఇన్ఫర్మేషన్ అండ్ కమ్యూనికేషన్ టెక్నాలజీ రంగాలు సంస్కరణల అనంతరం విస్తృతంగా స్థాపించబడినవి. అందువల్ల పెద్ద, చిన్న మరియు మధ్యతరహా రంగాలను మెరుగుపరచుట కొరకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందించడానికి దేశవ్యాప్తంగా అనేక ప్రదేశాలలో పారిశ్రామిక అభివృద్ధి సంస్థలను ఏర్పాటు చేయాలి.

10th_Economics_Unit 05.indd 349 27-01-2023 13:36:44

ప్రత్యేక ఆర్థిక మండలాలు (Special Economic Zones (SEZ))

దేశంలో ఎగుమతులకు ఆటంకం కలుగకుండా ఉండాలనెడి ఉద్దేశంతో ప్రత్యేక ఆర్థిక మండలాలను ఏప్రిల్ 2000వ సంవత్సరం ప్రవేశపెట్టారు.

దీని ప్రకారం ప్రభుత్వం క్రింది ప్రాంతాల్లోని ఎగుమతి ప్రాసెసింగ్ మండలములను ఏర్పాటు చేసింది.

నాంగునేరి సెజ్	–	బహుళ ఉత్పత్తుల సెజ్, తిరునల్వేలి
ఎన్నూర్ సెజ్	–	అణువిద్యుత్ వ్యవస్థ, వయలూరు
కోయంబత్తూర్ సెజ్	–	ఐ.టీ పార్కులు
హోసూర్ సెజ్	–	ఎలక్ట్రానిక్స్, రక్షణ, అంతరిక్షం, ఆటో ఇంజనీరింగ్
పెరంబలూర్ సెజ్	–	బహుళ ఉత్పత్తి సెజ్
ఆటో సిటీ సెజ్	–	మోటారు వాహన విడిభాగాలు, తిరువళ్ళూరు
ఇండియా–సింగపూర్ సెజ్	–	ఐటి/ ఐటిఈ, ఎలక్ట్రానిక్ హార్డ్‌వేర్, పారెల్ సర్వీస్ మరియు గిడ్డంగులు, తిరువళ్ళూరు జిల్లా
జీవ ఔషధాల సెజ్	–	వైద్య పరిశోధన సంస్థ, విష ప్రభావ నియంత్రణ కేంద్రం, పునరుత్పాదక ఔషధ కేంద్రం, వైద్య పరిశోధన

మద్రాసు ఎగుమతి కార్యకలాపాల మండలము (Madras Export Processing Zone (MEPZ))

మద్రాసు ఎగుమతి కార్యకలాపాల మండలము (MEPZ) ఒక ప్రత్యేక ఆర్థిక మండలము అగును. దేశంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన 7 ఎగుమతి మండలములలో ఇది ఒకటి. విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ప్రోత్సహించడానికి, విదేశీ మారకద్రవ్యమును ఆకర్షించడానికి మరియు ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించడానికి 1984వ సంవత్సరంలో దీనిని స్థాపించారు. MEPZ ప్రధాన కార్యాలయం

చెన్నై సమీపంలోని తాంబరం నందు కలదు.

తమిళనాడులో పరిశ్రమల విస్తరణకు తోడ్పడు కీలకమైన కొన్ని సంస్థలు

సిప్‌కాట్ (SIPCOT) (State Industries Promotion Corporation of Tamil Nadu).

పరిశ్రమల పురోగతి కొరకు పారిశ్రామిక వాడలను ఏర్పాటు చేయుట కోసం, 1971వ సంవత్సరం తమిళనాడు రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధి సంస్థ (SIPCOT) స్థాపించబడింది.



తమిళనాడు ప్రభుత్వ పారిశ్రామిక అభివృద్ధి సంస్థ

టాన్‌సిడ్కో (Tamil Nadu Small Industries Development Corporation).

మన రాష్ట్రంలో కుటీర పరిశ్రమల అభివృద్ధి కోసం తమిళనాడు రాష్ట్ర చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ (TANSIDCO) 1970లో స్థాపించబడింది. ఈ సంస్థ చిన్నతరహా పరిశ్రమలకు ఋణ సదుపాయాలు మరియు సాంకేతిక సహాయం కూడా అందిస్తుంది.

తమిళనాడు పారిశ్రామిక అభివృద్ధి సంస్థ TIDCO (Tamil Nadu Industrial Development Corporation), 1965)

మన రాష్ట్రంలో పారిశ్రామిక వాడల ఏర్పాటు మరియు పారిశ్రామిక సంస్థల సంఖ్యను పెంచడం కొరకు స్థాపించిన మరొక సంస్థ "టిడ్కో".

తమిళనాడు పారిశ్రామిక పెట్టుబడుల సంస్థ TIIC (Tamil Nadu Industrial Investment Corporation Ltd.), 1949)

క్రొత్త పారిశ్రామిక విభాగాలను స్థాపించడానికి మరియు పాత పారిశ్రామిక విభాగాలను విస్తరించడానికి,

10th_Economics_Unit 05.indd 350 27-01-2023 13:36:44

తమిళనాడు పారిశ్రామిక పెట్టుబడుల సంస్థ కొద్ది మొత్తంలో ఆర్థిక సహాయం అందిస్తుంది.

టాన్సీ (TANSI - Tamil Nadu Small IndustriesCorporation Ltd., 1965)

ఇది చిన్న తరహా పారిశ్రామిక సంస్థల కోసం పనిచేయుచున్న మొదటి పారిశ్రామిక సంస్థగా గుర్తింపబడినది.

పారిశ్రామికీకరణ వలన ఏర్పడు సమస్యలు

తమిళనాడు మన దేశంలో ఉత్తమ పారిశ్రామికీకరణ రాష్ట్రంగా ఉన్నప్పటికీ, కొన్ని సమస్యలను ఎదుర్కొనవలసి వస్తున్నది. రసాయనములు, వస్త్రాలు మరియు తోలు పరిశ్రమల నుండి వెలువడు ద్రవ వ్యర్థాలు ఆరోగ్యమునకు హాని కలుగజేయును. ద్రవ వ్యర్థాలు నీటి నిలయములనే కాక వ్యవసాయ భూములను కూడా కలుషితం చేయుచున్నవి. ఇది ఒక గుర్తింపదగిన ప్రధాన సమస్య. ప్రపంచవ్యాప్తంగా పోటీని ఎదుర్కొనడానికి ఉన్నతమైన సాంకేతిక పద్ధతులను వాడటం ద్వారా స్థిరమైన ఉపాధి అవకాశములు క్షీణిస్తున్నాయి. ఇటీవల కాలంలో చాలా మంది కార్మికులను తాత్కాలిక ప్రాతిపదికన నియామకం చేస్తున్నందున శ్రమ నాణ్యత లోపిస్తున్నది. ఈ సమస్యపై వెంటనే శ్రద్ధ వహించవలసిన బాధ్యత విధాన రూపకర్తలకు కలదు.

స్టార్ట్ అప్ ఇండియా పథకము (Startup India Scheme):

"స్టార్ట్ అప్ ఇండియా" అను పథకం 2016, జనవరి 16 న ప్రారంభింపబడెను. ఇది భారత ప్రభుత్వం యొక్క ఆదర్శనీయ పథకమగును. దీని ప్రాథమిక ఉద్దేశ్యం వ్యవస్థాపక ప్రయత్నమును సృష్టించడం, ఉపాధి అవకాశాలను కల్పించడం మరియు వనరులను సృష్టించడం.

స్టాండ్ అప్ ఇండియా పథకము (Standup India Scheme) (2016 ఏప్రిల్ 5న ప్రారంభం):

స్టాండ్ అప్ ఇండియా పథకము కనీసం ఒక షెడ్యూల్డ్ కులము (SC) లేక షెడ్యూల్డ్ ట్రైబ్ (ST) కులానికి చెందిన గ్రీన్‌ఫీల్డ్ ఎంటర్‌ప్రైజ్‌ను ఏర్పాటు చేయుటకు, 10 లక్షల నుండి ఒక కోటి వరకు ఒక బ్యాంకు పరిధిలో ఒక మహిళకు ఋణ సహాయం అందించుటకు ఏర్పాటు చేయబడిన పథకము అగును.

5.7 పారిశ్రామిక వ్యవస్థాపకుడు (Entrepreneur)

ఒక పారిశ్రామిక వ్యవస్థాపకుడు కొత్త ఆలోచనలు మరియు వ్యాపార ప్రక్రియల యొక్క ఆవిష్కర్త అగును. వీరు అద్భుతమైన నిర్వహణ నైపుణ్యాలు, బలమైన జట్టు నిర్మాణ నైపుణ్యాలు మరియు అవసరమైన నాయకత్వ లక్షణాలు కలిగి ఉంటారు. ఇవి వ్యాపారాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతాయి.

వ్యవస్థాపకత

వ్యవస్థాపకత అనేది ఒక వ్యాపారవేత్త తన సంస్థను స్థాపించడానికి తీసుకొనే చర్య. ఇది ఏదైనను క్రొత్తగా సృష్టించుటకు లేదా విస్తరించుటకు తోడ్పడు సామర్థ్యమును సూచించును.

వ్యవస్థాపకుని పాత్ర

ఒక దేశం యొక్క ఆర్థికాభివృద్ధి మరియు ఆర్థిక పురోగతియందు వ్యవస్థాపకుల పాత్ర అధిక ప్రాముఖ్యతను కలిగియుండును.

1. వ్యవస్థాపకులు గ్రామీణ మరియు వెనుకబడిన ప్రాంతాల్లో పరిశ్రమలను ప్రోత్సహిస్తారు. తద్వారా ప్రాంతీయ అసమానతలను తొలగిస్తారు.
2. స్థూల దేశీయోత్పత్తి మరియు తలసరి ఆదాయం పెంచడానికి సహాయపడుతున్నారు.
3. దేశ ఎగుమతులు మరియు పౌరుల పొదుపు మొత్తాలను మూలధనంగా ఉంచుటకు తోడ్పడుతారు.
4. వ్యవస్థాపకులు, హస్తకళాకారులు, సాంకేతిక నిపుణులు సాంకేతిక అర్హతలు కలిగిన కార్మికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశములను కల్పిస్తారు. సాంకేతిక పరిజ్ఞానం మారుతున్న వాతావరణంలో పనిచేస్తూ ఆవిష్కరణల ద్వారా లాభములను పెంచడానికి ప్రయత్నిస్తారు.
5. ప్రజలు తక్కువ ధరకు నాణ్యమైన వస్తువులను పొందడానికి తోడ్పడుట ద్వారా, ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి వ్యవస్థాపకులు తోడ్పడుతారు.

10th_Economics_Unit 05.indd 351 27-01-2023 13:36:44

సారాంశము

- సాధారణంగా మార్కెట్లు, సాంకేతికతలు మరియు నైపుణ్య అవసరములను పంచుకొనే విధంగా ఒక నిర్ణీత భౌగోళిక ప్రాంతంలో ఏర్పాటు చేసిన సంస్థల సమూహమును "పారిశ్రామిక సమూహాలు" అంటారు.
- పారిశ్రామిక సమూహాలను ఏర్పరచుటకు పలు కారకాలు కలవు. కొన్ని పారిశ్రామిక సమూహాలు ఏర్పడిన స్థలములలో, హస్తకళాకారులు చాలా కాలంగా స్థిరపడ్డారని చరిత్ర చెబుతోంది.
- కోయంబత్తూర్ ప్రాంతం వస్త్ర నేత యంత్రాలు, ఎలక్ట్రిక్ యంత్రాలు, భూగర్భజల పంపింగ్ యంత్రాలు మరియు వ్యవసాయ యంత్రాల తయారీలో వైవిధ్యీకరణ చెంది ఉన్నది.
- చెన్నై నగరం, అతిపెద్ద ఆటోమోటివ్ వాహన పరిశ్రమను కలిగి ఉన్నందున, దీనిని "డెట్రాయిట్ ఆఫ్ ఆసియా" అని పిలుస్తారు.

A-Z పదకోశము

agglomerations	a mass or collection of things	వస్తువుల సమూహము
Industrial Clusters	Relating to or characterised by industry.	పారిశ్రామిక సమూహాలు
Emergence	the process of coming into existence	ఆవిర్భావము
diffusion	the spreading of something more widely	విస్తరణ
Artisanal	relating to or characteristic of an artisan	చేతి వృత్తి సంబంధితమైన

మూల్యాంకనము

YRNVS

I సరియైన సమాధానమును ఎన్నుకొనుము.

1. డెట్రాయిట్ ఆఫ్ ఆసియా అని పిలువబడినది _____
   అ) తూత్తుక్కుడి ఆ) కోయంబత్తూరు
   ఇ) చెన్నై ఈ) మధురై
2. పంపు సెట్లు మరియు యంత్రములు ఎక్కువగా తయారగు స్థలం _____
   అ) సేలం ఆ) కోయంబత్తూరు
   ఇ) చెన్నై ఈ) ధర్మపురి
3. _____ అనునది ఒక దేశ అభివృద్ధిలో ముఖ్యమైన అంశము అగును.
   అ) వ్యవసాయం ఆ) పరిశ్రమ
   ఇ) రైల్వే ఈ) ఏదియు కాదు
4. తిరుప్పూర్ _____ నగరం అని పిలువబడుచున్నది.
   అ) చర్మశుద్ధీకరణ ఆ) బీగముల తయారీ
   ఇ) బనియన్ల తయారీ ఈ) అగ్రో ప్రాసెసింగ్
5. _____ నందలి విజయవంతమైన పారిశ్రామిక సమూహము తమిళనాడుచే స్థాపించబడినది.
   అ) హోసూర్ ఆ) దిండుక్కల్
   ఇ) కోవిల్‌పట్టి ఈ) తిరునెల్వేలి

II ఖాళీలను పూరింపుము

1. తమిళనాడులోని వందలాది తోట మరియు చర్మశుద్ధి కర్మాగారములు _____ జిల్లాకు చుట్టు ప్రక్కన గలవు.
2. ప్రత్యేక ఆర్థిక మండల సిద్ధాంతము పరిచయం చేయబడిన సంవత్సరం _____ .

III సరికాని దానిని ఎన్నుకొనుము.

1. క్రింది వాటిలో తోలు కర్మాగారము కానిది
   అ) రాణిపేట ఆ) ధర్మపురి
   ఇ) ఆంబూర్ ఈ) వానియంబాడి

10th_Economics_Unit 05.indd 352 27-01-2023 13:36:44

2. క్రింది వానిలో పారిశ్రామిక అభివృద్ధి సంస్థ కానిది.

అ) TIDCO ఆ) SIDCO

ఇ) MEPZ ఈ) SIPCOT

IV జతపరుచుము

1. వ్యవస్థాపకుడు – ఎగుమతి కార్యకలాపాల మండలము
2. MEPZ – కోయంబత్తూర్
3. TNPL – నిర్వాహకుడు
4. దక్షిణ భారతదేశ మాంచెష్టర్ – 1965

V సంక్షిప్త సమాధానాలు వ్రాయుము

1. వ్యవసాయ రంగములో వేతనాలు ఎందుకు తక్కువగా ఉన్నాయి?
2. పారిశ్రామిక సమూహము (Industrial Cluster) అనగానేమి?
3. పారిశ్రామిక సమూహాలను సృష్టించే మార్గాలేవి?
4. తమిళనాడులోని మూడు పారిశ్రామిక అభివృద్ధి సంస్థలను మరియు వాటి పాత్రను పేర్కొనండి.
5. తమిళనాడు పారిశ్రామికీకరణలో ప్రస్తుతం ఎదుర్కొంటున్న సమస్యలేవి?
6. వ్యవస్థాపకుడు అనగానేమి?
7. వ్యవస్థాపకత అంటే ఏమిటి?

VI క్రింది ప్రశ్నలకు వివరంగా సమాధానాలు వ్రాయండి.

1. విజయవంతమైన పారిశ్రామిక సమూహాల ముఖ్య లక్షణములను తెలుపుము.
2. తమిళనాడు ప్రభుత్వము అనుసరించి పారిశ్రామికీకరణ సిద్ధాంత కరములను
3. వ్యవస్థాపకుని యొక్క పాత్రను వివరించండి.

VII. క్షేత్ర పరిశోధన

1. ఆన్‌లైన్ పరిశోధన ఆధారంగా తమిళనాడులో ఒక పారిశ్రామిక సమూహమును ఎంచుకుని దానిపై ఒక పాఠ్య టిప్పణము వ్రాయండి.

VIII. ప్రాజెక్టు కృత్యము

1. మీ పాఠశాల / ఇంటికి సమీపంలో ఉన్న సంస్థను పరిశీలించి, దానిని గూర్చి ఒక పాఠ్య టిప్పణము వ్రాయండి.

IX. జీవిత నైపుణ్యాలు

1. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు కలిసి వ్యవస్థాపకులు మరియు వారి కార్యకలాపాలను గురించి చర్చించండి. మరియు "నేను ఒక పారిశ్రామిక వ్యవస్థాపకుడుగా ఉన్నట్లైతే .... " అను అంశంపై ఒక వ్యాసము వ్రాయుము.

పరిశీలన గ్రంథాలు

1. *Role of Entrepreneurship in economic development,* D.K.Sinha
2. *The Productivity Analysis of Industrial Clusters in India - Department of Industries & Commerce* (Government of Tamil Nadu)
3. State Industrial Profile - Tamil Nadu
4. Indian Industrial Clusters - Keshab Das

అంతర్జాల వనరులు

1. www.tn.gov.in
2. www.msmedi-chennai.gov.in
3. www.data.gov.in

అంతర్జాల కృత్యము

తమిళనాడులోని పారిశ్రామిక సమూహాలు

సోపానాలు

సోపానము 1 క్రింద ఇవ్వబడిన URL లేదా QR సంకేతమును ఉపయోగించి అంతర్జాల పుటకు వెళ్ళుము.

సోపానము 2 మెనూలోని ఎడమ వైపున ఉన్న Industrial area పై క్లిక్ చేయుము.

సోపానము 3 తెరపై ప్రత్యక్షమగు సిప్‌కాట్‌లను ఒక్కొక్కటిగా ఎంపిక చేసి వాటి వివరాలను అధ్యయనం

AWHI8

అంతర్జాల URL:
https://www.sipcot.com/guide_tour

10th_Economics_Unit 05.indd 353 27-01-2023 13:36:45

Class X - Social Science (Telugu Medium)
List of Translators

Academic Advisor

Dr. P. Kumar
Joint Director (Syllabus)
SCERT, Chennai

Co-ordinators

K. Chandrasekaran
Lecturer, DIET,
Chennai

Dr. M. Ethirajulu
Asst. Professor,
SCERT, Chennai-6.

History

Translators

Dr. K.V. Madhusudana Reddy
P.G. Assistant,
S.K.P.D.BHSS, Chennai.

M. Sukanya, B.T.Asst,
GHS, Nerigam,
Krishnagiri.

V. Krishnaiah,
P.G.Asst, GHSS,
Podatturpet, Tiruvallur.

Rangaswamy, B.T.Asst,
New Boys' Hr.Sec.School , Hosur,
Krishnagiri.

Murali, B.T.Asst,
GHS, Onnalavadi,
Krishnagiri.

V. Mohan Babu, B.T.Asst,
GHS, Keechalam,
Tiruvallur.

M. Prasanna Kumari, B.T.Asst,
GHSS, Nallur,
Krishnagiri.

C.Dhana Lakshmi, B.T.Asst,
GHSS, A. Setty palli,
Krishnagiri.

J. Nalini, B.T.Asst,
GHS, Bairamangalam,
Krishnagiri.

N.Saraswathi, B.T.Asst,
GHS, Venkatesapuram,
Krishnagiri.

V. Kalavathi, B.T.Asst,
GHS, Athimugam,
Krishnagiri.

K. Venkatesulu, B.T.Asst,
PUMS School, Ulibanda,
Thally Union, Krishnagiri Dist.

Geography

Translators

Dr.ShaikMahmad,
Asst.Professor,
Department of Geography,
Presidency College,
Chennai.

V. Iyappa,
S.G.Asst,
PUPS-Medumuthukota,
Thally Block, Krishnagiri.

M. Sukanya, B.T.Asst,
GHS, Nerigam,
Krishnagiri.

V.V. Neeraja,
B.T.Asst., Chennai High School,
Nammalwarpet,
Chennai-12.

T. Surekha,
B.T.Asst, CHS, C.B. Road,
Chennai.

Ravooru Chandra Sekhar,
B.T.Asst, PUMS, Agalakota,
Thally Block, Krishnagiri.

Civics

Translators

Dr. M. Ethirajulu,
Asst. Professor, SCERT,
Chennai.

V. Iyappa,
S.G.Asst,
PUPS-Medumuthukota,
Thally Block, Krishnagiri.

M. Sukanya, B.T.Asst,
GHS, Nerigam,
Krishnagiri.

N. Chandrappa,
B.T. Assistant, GHS,
Machinayakanapalli, Krishnagiri.

C. Jayapal,
B.T. Assistant, GHS,
Dasarapalli Dinna, Krishnagiri.

D.Sukumar,
B.T. Assistant, GBHSS,
Denkani kota, Krishnagiri.

Seenppa
B.T. Asst. G.H.S
Muthali,
Krishnagiri Dist.

N.Sivasankar,
B.T.Asst.,G.H.S
Bommathathanur,
Krishnagiri Dt.

ICT

Dr. Asir Julius,
Asst. Professor, SCERT, Chennai.

EMIS Technology Team

R.M. Satheesh
State Coordinator Technical,
TN EMIS, Samagra Shiksha.

K.P. Sathya Narayana
IT Consultant,
TN EMIS, Samagra Shikaha

R. Arun Maruthi Selvan
Technical Project Consultant,
TN EMIS, Samagra Shiksha

Economics

Translators

Dr. Sumabala
Asst.Professor,
Quaid –E-Millatcollege for women,
Chennai-02.

K. Penchil Rao,
P.G. Assistant, CGHSS,
Chennai.

V. Iyappa,
S.G.Asst,
PUPS-Medumuthukota,
Thally Block, Krishnagiri.

M. Sukanya, B.T.Asst,
GHS, Nerigam,
Krishnagiri.

Y. Nagappa,
B.T. Assistant, GHSS,
Berikai, Krishnagiri.

Venkatesappa,
B.T. Assistant, GHS,
Mudugurikki, Krishnagiri.

M. Hemadri,
B.T. Assistant, GHS,
Kothapalli, Krishnagiri.

Dr.N.Narayanappa,
B.T. Assistant,
GBHSS. Bagalur, Krishnagiri

M.Chandru,
B.T.Asst., GHS, Thally.

V.Jagadish,
B.T.Asst.,G.H.S
Balathotanapalli.

Art and Design Team

Layout

Kumaran Offset, Ammayarkuppam

M. Selvakumar
Santhiyavu Stephen
Vinoth Kumar
Ashok kumar
Yuvaraj
Balasubramani. R

Wrapper Design

Kathir Arumugam

In-House QC

Kamatchi Balan Arumugam
Rajesh Thangappan
Jerald Wilson
Yogesh

Co-ordinator

Ramesh Munisamy

This book has been printed on 80 GSM Elegant Maplitho paper.
Printed by offset at:

10th_Economics_Unit 05.indd 354 27-01-2023 13:36:45